TIGHT BINDING BOOK

UNIVERSAL LIBRARY
OU_206235
UNIVERSAL LIBRARY

శ్రీమహాఋషినిఘంటిత

యోగశాస్త్రము.

శ్రీపరమఋషిభ్యోన్నమః

శ్రీమహాఋషిసిద్ధాంతిత

యోగశాస్త్రము,

[illegible]విద్యాయాం ముముక్షుజనహితః

వేల్పూరునివాసినా బ్రహ్మశ్రీ

కాటూరిప్రలపల్లి

సూర్యనారాయణ యోగిని

విరచితమ్.

[illegible]

[illegible] బ్రహ్మశ్రీ [illegible]

సూర్యనారాయణ [illegible]

పరిష్కృతమ్.

[illegible] 1000.

కాకినాడ:
[illegible]ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.
1928

సర్వస్వామ్యసంకలితము] [వెల రు 5-0-0

హరిః ఓమ్ తత్సత్

ఓమ్ పరమఋషిభ్యోన్నమః

శ్రీం పరమజగద్గురుభ్యోన్నమః

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

ఉపోద్ఘాతము.

సమస్తోపనిషత్సార వేదవేదాంగ బ్రహ్మఋషి సాంప్రదాయార్థక గురుపరంపరాభి గమ్య బోధ్య బోధకసారస్య సమరసైక్యానుసంధాన పారీణ ధురీణ కాగ్రేసర గ్రైవేయ కమండల ముండన మండితానేక శ్రుతిస్మృతేతిహాసపూర్వపక్షసిద్ధాంత దృష్టాంత దార్ష్టాంతిక ప్రమేయ నిజపరేంగిత జ్ఞాన శిష్య ప్రశిష్యానుసార గుర్మండలి యందలి నొకడనై యుండుటంజేసి నీమహా ఋషినిఘంటితయోగశాస్త్రోపోద్ఘాతంబు నుద్ఘాటించ సమకట్టినాడ. ఈ గ్రంథనామ సార్థకసారస్య విచారణ ప్రథమకర్తవ్యంబు.

శ్రీ మ హా ఋ షి । ని ఘం టి త । యో గ । శా స్త్ర ము.

ఇది నాల్గు శబ్దంబులం గలిగి పదునేడక్షరములతో నిండియుండెను.

శ్రీసౌభాగ్య పంచదశి శ్రీవిద్య బ్రహ్మవిద్యోపాసన చతుర్వేద సాధన చతుష్టయ సంపదాధికారులకే గాక చతుష్షష్టి విద్యాకళా సారాంశసంభూత యనుట కెంతేని యుచితంబుగ నుండె.

అక్షరసాంఖ్యయోగతత్పరత్వ తత్త్వచింతాస్వాత్మానుభూత సంగ్రహగ్రాహ గ్రాహికాత్మచిత్త చైతన్యమాదర్శితాయత్తిదం బనుటకు నిస్సంశయంబు. రూపనామ కళాతీతాను భావానుగమ్య గురుపాదుకాదీక్షా దక్షత్వశిక్షా సౌభాగ్య పంచదశీ యోగాద్యక్షర సాంప్రదాయక శ్రుతిస్మృతేతిహాస వేద వేదాంత సమస్తోపనిషత్సారాంతర్ఖ్యాత బావబోధితంబై ఋషిపరంపరాభి గమ్యాగమకంబుల మంత్రమంత్రార్థ సాంప్రదాయక సాక్షీభూతామనస్కాచలపరిపూర్ణ తారక సాంఖ్యయోగ సామ్రాజ్యంబునకాకరంబై, మాతృ

కాకుక్షి నిక్షిప్త దక్షిణా శాస్త్రానువాదా భేదాను సంధాన మోదితంబై, సమస్తగుణ గణాద్యలంకృతమై యగణ్యంబై, సకలామనస్క రాజయోగ ప్రభా ప్రకటిత నిఘంటిత యోగశాస్త్రార్థా రేయుంత్మక నాపుభేదాను మాత్రవాదభేద వర్జితసంతతాభిలాష వేషాభాషా భూషితాంత ర్యానేకబుషి బోధాస్ఫురణ మానసంబై, సద్వస్తు సూచనా వివేక విజ్ఞానాజ్ఞాన పరిమాణాను పాదాన కారణకార్య రహస్య భేదనంబై, నిర్హేతుక గురు జాయమానకరుణా కటాక్ష నిక్షిప్త యాత్మకా గర్భజనిత పరిణామానుప్రమాద దోష నిర్దుష్ట జీవచైతన్య కళాస్వరూప స్వభావాను రక్తి యుక్తి శక్తి భక్తి ముక్తిదాయకంబై, సమస్తయోగ భోగజపతపస్నానపన్నతా మునిగణగుణ సేవితంబై, నిరాశ్రయంబై, నిగమాగమ గోచరంబై, నిత్య సత్య శుద్ధ బుద్ధ సదసద్వివేక సారాంశ సాధనాంతర బిందుబీజ సంస్కరణ సంసారార్ణవరహస్యోద్ధరణ తారక సారహంసావిశేషాయత్త శేషసాక్షికా చైతన్య నామోచ్చారణ మహిమాతిశయ మహాభారతేతిహాస పరాయణ పారీణ పఠనా చింతితాత్మనై, యోగిణ్యగణ గణాద్యలంకార భూషణభేషజంబై, జన్మకర్మచ్ఛేదనాకుఠారదామంబై, దనరారు నీమహాబుషినిఘంటితయోగశాస్త్ర నామాది సంఖ్యాభివర్ణనా తీతభావనా యోగారూఢ జనితంబై, నిరాలంబ పరమపావన క్షీర నీర న్యాయమార్గావలంబనధారియై, సమస్త ధరణీవర సుర దేవ పితృబ్రహ్మజ్ఞాన సంరక్షితానేక సాంప్రదాయకా దృష్టంబై, పండిత పామర జనానురాగయోగ భక్తి ముక్తిదాయకంబై, మూలాధార యనేక చక్ర ముద్ర లయ హఠయోగానుభవ సాధన సాధ్యంబై, సాక్షీభూతియై సమస్తోపనిషత్సారాంతర్భూతినై, గురువాక్యానుసార మంత్రార్థగాయత్రీదీక్షా పరాయణానుక్రమణానేక శ్రుతి యుక్తంబై, శ్రోత్రియ ప్రీతిపూర్వక యనేక జన్మపరిపాక విశేషామనీషా జిగీషత్వ మాహాత్మ్యచ్ఛేదితానేక మార్గావరోధాను దర్శిత దార్ష్టాంతిక దృష్టాంత పరవశతానుగమ్య సారాంశమే నీగ్రంథరాజ నామధేయ పర్యవసానము. తుదకది శాస్త్రమయ్యును శాస్త్రమన శాసించునది. శాస్త్రమొకటియముకొరకు పుట్టబడ్డది. ఇయ్యది గురుశాస్త్రము. సమస్తశాస్త్రములున్ను నిందిమిడియుండెను. శ్లో॥ అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవేనమః। నగురోరధికః గురోర్ముఖేన జ్ఞాతవ్యం అన్యథానోపలభ్యతే। గురువువినా పదార్థంబు లేనింజేసి గురువువలననే

సమస్తము తెలివిని జేలవలసియుండె, గాన నీగ్రంధము గురుశాస్త్రమాయెను. కాబట్టి దీనిని గురువనదగును. ఎన్ని శాస్త్రములు చర్చించినను నెన్నెన్ని మార్గము లనుసరించినను, నేమేకర్మ లెన్నెన్ని జేసినను, మెన్నెన్ని జన్మలెత్తినను తన్నుదా దెలియుటకొరకు తనజన్మ కర్మలను గురుశాస్త్రనియములను దెలిపొందు సాధనబోధనల కిదియే క్రియకట్టు గలిగినది. కాలానుసారిణులై కలకాలమును నిత్య సత్య ముక్తత్వమునకు గతిజూపుట కిది కరతలామలకంబు మానవశాస్త్రజ్ఞుల కిదిమరణశాస్త్రము. వేదశాస్త్రజ్ఞులకు విధికృత శాస్త్రము. అనుభవజ్ఞులకు ఆనందశాస్త్రము. సమస్తశాస్త్రములకును శాసనశాస్త్రము. సమస్తశస్త్రాస్త్రంబులకు శపథశాస్త్రము. గురుశిష్యులకు గురుశాస్త్రము. పామరులకు బరమార్థశాస్త్రము. పండితులకు డింభిమశాస్త్రము. పరమార్థులకు బరమానందశాస్త్రము. శాస్త్రులకందరికిని శస్త్రశాస్త్రము. శ్రీమహాబుసిద్ధిమంత యోగశాస్త్ర నామధారణాధ్యాన యోగ జపతప సంపన్నసాంప్రదాయ కానుభవమున కెంతయు నొప్పియున్నదని వేరె చెప్పనవసరము లేదు. కాక శ్రుతి॥ అనంతశాస్త్రం బహువేదితవ్యం అల్పశ్చకాలో బహవశ్చ విఘ్నాః॥ అనెడి స్మృతివ్యక్తతయా అల్పాయుష్యమనుజు లనేక గ్రంధపరిశోధక జ్ఞాన సంపాదనా భక్తిమార్గ ప్రవృత్తులకు నిది నేకగ్రీవంబుగ బహుస్వల్ప కాలంబున నతిసులభంబుగ బహుదుర్గభమాయామార్గంబుల వేరుజేసి యామహాత్ములరై తమ్ముదాదరించి తదితరుల దరింపం జేయునదే గురుశాస్త్ర సాంప్రదాయక రహస్యార్థకము. ఇక సాంఖ్యసూత్రనిఘటితయోగానుసరణంబున నక్షరతత్త్వ సాంకేతికంబున పదిరెండు పదునాలు గణనకు రాగా మొట్టమొదట ఒకటి యనుదానిని గ్రహించుటకున్న ఆధారాధేయమై ఆయొకటికి కుడినిచ్చేర్చిన లెక్కకు నిక్కలిమై యెడమను జేర్చిన దానికి విలువయే లేకపోయెను గాన సాంఖ్యుడు తన్నుదా దెలిసేవరకు లెక్కకు వచ్చెడి సాంప్రదాయికంబుపైనై యుండెను, గాన పదిరెండు అనగా అయిదు × అయిదు ॥ పది, రెండు, జీవుడు దేవుడు కలిపిన దానినే పెరుగుటచే దేహమనియు కృశించుటచే శరీరమనియు నామము లనేక యర్థభావ భేషజంబుల బ్రత్యక్షముగ బ్రకాశించుచుండె శూన్యవాదత్వేన యేమియు లేదను నాలుగును కలిసి పది × హేమైన నది పంచదశి దీన ననేక గంభీర భావ భేద వేదశాస్త్రంబులు ఘోషించుచున్నవి. దీనినే వాచార్థమని వాడెదరు.

ఈపంచదశయే సౌభాగ్య పంచదశి దేవియందగు నొక బీజభేదమే గాని వేరొండుకాదు.

పంచదశి పదునేను బీజంబులును, సౌభాగ్యపంచదశి విద్యకు (15) X (16).

దీనినే అనగా షోడశినే, దేవీగాయత్రిగాను అజపగాయత్రిగాను బ్రహ్మగాయిత్రిగాను రామగాయత్రిగాను, బీజసంపుటీభేదంబుల సద్వస్తు విచారణపరులగు వేదాంతశాస్త్రమునకు మంత్రిశాస్త్రమునకు సంబంధానుబంధములు గలిగి, అవాఙ్మానసగోచరంబైన యావస్తుతత్వనిర్దేశమునకుగాను సమస్తమైన ఋషులుభేదపడ వ్యాసనిఘంటితనామంబున యోగశాస్త్రంబు స్థిరపరచబడిన దానినే సులభోపాయంబున గొలదికాలమాత్రిల సద్వస్తుధర్శనమాతృకయే నీమహాఋషినిఘంటిత యోగశాస్త్రము.

గ్రంథకర్త స్వీయచరిత్ర.

హిందూదేశముయొక్క పుణ్యవశంబేమియోగాని యనేక యోగియోగినీమహాత్ములు, నిరాకాశ నిశ్శబ్దంబైన మహత్తత్వంబును, గ్రహించు తెలివిగలవార లెందరతోనో నిండియుండెననుట కీ గ్రంథకర్త్రి సూర్యనారాయణయోగినీ కవికవితాగ్రంధచారిత్రి యామె స్వీయచారిత్రమే చాటుచుండుటచే నామె యనుభవపఠనాపాటవం బవశ్యకర్తవ్యంబు.

మన హిందూదేశంబేలెడి మొదట జార్జి గారిపేర కట్టబడిన జాజిణపేట పూర్వకవి నొకతాళపత్రిగ్రంధంబున “సకియ నవరత్నములకోట జాజిణపేట, వేణుగోపాలు దేవె రావేలతాంగి”యను మకుటము గల శతకమొకటి నాకు లభించినది. ఆగ్రామము మదరాసురాజధాని గోదావరిజిల్లా ఫ్రేంచివారిదైన యానాందరినున్న దా మెగ్రామము. ఈమె జన్మస్థానము కౌండిన్యసగోత్రి వీరయ భాగమాంబా గర్భకనిష్ఠజనిత సూర్యోపాసనా, ప్రిభాప్రికటిత జన్మసార్థకనామధేయ షట్ద్విసోదర సోదరీ రమణావంశ పారంపర్యాయ పారమార్థిక చిత్తచైతన్య ధాగేయకామోద కాకినాడపురంబున బెరిగి ప్రైమరీ విద్యబోధినియై కాటాప్రిపులపల్లి వెంకటరత్నమునకు భార్యయై వయఃకాలంబున పూర్వసువాసినియై, తన తృతీయ సోదరుండనగు నావద్ద జగ్గంపేట కాపురస్తులు పింగళ లక్ష్మీనారాయణగారిచే భగవద్గీత కంఠపాఠంబుజేసి నూతన రూపలావణ్యాదుల సమానురాలై మిగుల మాధురీగరి

మంబున భక్తిమార్గ కీర్తనల బాడి పరమాహ్లాదమోదినురాలై, తీవ్రవేదనా
యత్తచిత్త మగ్నమానసంబునఁ దనతోఁబుట్టువు జ్ఞానోపదేశికురాలగుట, దన
కును నట్టి యుపదేశానురక్తిభక్తియుక్తురాలై యుండ, యూడిమూడిగ్రామ
కాపురస్థులు బ్రహ్మజ్ఞానసంపన్నులు వయోవృద్ధులు, నగు జాలిగం భీమదేశి
కురాలై, యనేకయోగయాగినీ భక్తసేవామృత మస్తురాలై, మంత్రహఠ
లయ రాజయోగంబు లనుభవ సాంప్రదాయంబుల బరమపావన చారిత్రయై
ప్రకృతిమయకల్పిత భావసంకులన్ న్యాయసభలం గలిచియు నవియన్నియు
ననిత్యములనియు దలచి ఇంతలో మాతృహీనయై, మహానుభావ సద్వ్యసనో
లమానసురాలై యుండెను. అంత దేవశాస్త్రిగారిచే, శ్రీజగద్గురు శం
కరాచార్యవిరచిత భజగోవింద శ్లోకంబుల పరాంతరము. నిజగురుభజగోవింద
శ్లోకములు దేవశాస్త్రి తత్త్వకీర్తనంబును ఆ 1912 సంవత్సరము ముద్రిత
మైనవి.

ఇట్లు ఆత్మానుభవజ్ఞాన భక్తివైరాగ్యాల వాదభేదనోపాయంబుల నోల
లాడుచుండ, అమలాపురంతాలూకా సాకుర్రుఅగ్రహారం కాపురస్థులును
ఉభయభాషాజ్ఞానాత్మానుభవ పండితాగ్రేసరులును నగు గుజ్జరపు సూ
ర్యనారాయణమూర్తిగారు, శాకలాశనావ్యాసంబున ద్రావిడ పురుషులలోనే
గాక స్త్రీలలోగూడ నింత నిర్భయత్వాంతాత్మజ్ఞురాలుండునే, వేదాంతకర్తయనూన
కరుణాకటాక్షంబుల శ్రీ గురుపాదుకా సౌభాగ్య పంచదశాక్షరీ మంత్ర
మంత్రార్థానుభవ చరణనియమాకులను సముగ్రంబుగ బోధించి, అపూర్వ
పుణ్య పరిపాకవశంబున సమస్తోపనిషత్సార బృహత్సాంప్రదాయక రహస్యా
ర్థబోధితంబగు వ్రాతప్రతి నిచ్చి, దీని మననించు మనగురు నాజ్ఞానుసారిణియై
దేవీకటాక్షంబున స్వప్నలబ్ధపరవశత్వమున నోగ్రంథరచన యు సముపోషనిష
త్తులనేగాక, కననాకల్పితమునదే నామె యూజ్ఞనడసి, తదారభ్యాగ్రంథరచనకు
లోకానుభవము లేమిం జేసి, దేశసంచారంబునకు వెడలి, హిమాలయదేశముంద
లి, ఉత్తరదక్షిణభాగ పుణ్యక్షేత్రమఠాలయంబులను సందర్శించి, యనేక
బ్రహ్మ ఆర్య, సనాతన నేక సమాజదేశంబుల ప్రశంసించి, తపోనిష్ఠయం
దారితేరి, ప్రపంచంబు మురచి, సన్మయత్వాంబుననుండ, తత్సోదరుండును,
నామె గురుపుత్రుండును, సార్థకనామధేయుండును, అంతేమతిస్సాగతిః॥ య
నున్యాయప్రతిష్ఠగాంచ, కాశీవిశ్వేశ్వరాలయంబున, బరలోక ప్రాప్తవంబ

లంకరించియున్న రెండవ శంకరుఁడో యన, శంకరయ్య బహుదేవాశ్రమలకోర్చి, నీమెను గలసికొని వెల్లడికిదీసికొని రా చిన్నబిడ్డవతు నన్నపానాదులనేర్పి నాల్గుమహావాక్యముబోధ బోధితులైన ననేక బుధుల సందర్శించి, స్వప్న వృత్తాంతంబున దేవీప్రసన్నతయును దెలుప, పెద్దలును గురువులును మఱికొందరు జ్ఞానులును, బోధిసహిత యన్నాదికముల వఱ్ఱించి, సుమారు సంవత్సరం, తదేకదీక్షాపరశత్వంబున, నీగ్రంధంబు బరిసమాప్తమయ్యెను, ముద్రిణాభృతికిదగు స్వద్రవ్యసాహాయ్యంబునవే మహాత్ముల నుపకరణములలో పని లేదను కృత్యర్థతః కాకినాపుర నివాసులు మండపాక రంగయ్యనాయుడు గారీ గ్రంధంబును విని యీయన ముద్రాక్షరశాలయందు దిది ముద్రింపించినాడంగ ముద్రిణాన్యాలిత్యంబుల భాషాసౌలభ్యతయును జేసి నాకుం జూపు నప్పటికి ముద్రింపబడిన మొదటి ప్రకరణమందలి 1-2 పై శోధంబులుంగలుగుటంజూచి వంతజాలించి దీనికుపోద్ఘాతంబును, వ్రాయుము, నాసేర్వాకొలంది, చెరకునకు నంకబోసేని చెమనేకిపి యున్నటుల సద్వస్తువిషయక జ్ఞానపూరితయగు, నీకవితకు తప్పులు యనితకింపుకొనక గురుకటాక్షంబున వ్రాయసమర్థితిని గాని, ముద్రణాభృతికినింకను నీకవితాకర్షక దగియున్నది.

ఈమె యోగినీనిరుదాంకితయై శ్రీమయమ్మను గున్నొవలిని నొకతెయైన స పూర్ణానుభవ సంచార సంకుచిత సామ్యానుభూతి, సర్వజనాదరణీయ సమ్మాన నైభవసామ్రాజ్య భోజ్యబావన పరమపావన పూతాత్మలగు పరమపతివ్రతా తిలకాంకిత శోభిత శుభదేవతా పాఠంగతలగు శ్రీలిహాపరసాధకబోధ్య బోధలై పతివ్రతలై పతితపావన పూతచరితలగు తెస్కశ్చిత్తమానసోల్లాసభాసురానుభవభక్తి జ్ఞాన యోగాభ్యాసధారణాధురీణులగుటను నీమె స్వానుభవమే దృష్టాంతభాజకము.

కృతి ॥మోక్షోపనిత్యా పై॥ సమస్తమైన కోరికలను వదలి కేవల నిష్కామ కర్మయోగమోక్షాపేక్షులై పరమవైరాగ్య పరులై బ్రహ్మాకారంతయనన్య భక్తిపూర్ణలై॥ త్రిగుణతీతయ మాపాటి, దేహః పాపానుపర్కమః॥ యను రీతిని కాశి, గయ, ప్రయాగ బృందావనము జగన్నాధము అయోధ్య, మొదలగు నుత్తర పుణ్యక్షేత్రంబులును దక్షిణాదిని, రామేశ్వరం, కంచి, కాళహస్త్రి, మధుర, శ్రీరంగము, పెద్దతిరుపతి, మొదలు గాగల దివ్యక్షేత్రములనే గాక, శివకేశవ భేదభావ బుద్ధిశూన్యతయా పోతులూరి వీరబ్రహ్మంగారి మ

రములను వారివారి చారిత్రిక చరిత్రలనే గాక, బ్రహ్మజ్ఞాన సాంప్రదాయకం బు లౌ యాశిష్య ప్రశిష్యులతో సంభాషించి కడప కర్నూలు బళ్లారి అనంతపురం కోయంబత్తూరు నీలగిరి, మొదలగు ప్రాంత సమాజికుల సమాదరణీయంబువడసి కేవల దేవీకరుణాకటాక్షంబుననే తోడు నీడజేసుకొని "ధనమూలం మిదం జగత్తను" న్యాయంబును నవలంబించి, కేవల గురువాక్య కరవాలంబు పదిలపరచికొని, తనమానమును తనుప్రమర్యాదను దగుపండిత పామర జనాసభా మధ్యంబున భాగవతపురాణోపన్యాసంబులకు తత్త్వార్థబోధినియై రాజయోగానుభోగినియై బ్రాహ్మణియై బ్రహ్మయై బ్రహ్మభావబోధక బోధినియై పరబ్రహ్మస్వభావ సమాధి యను యోగానుసంధాయినియై "ఆత్మవత్సర్వభూతాని" యను న్యాయంబున భక్తి జ్ఞాన వైరాగ్యానుభూతిచే గనుం గనునంధకారబంధురం బగు నరణ్యంబున నాహారపద్ధతి తెలియకనే "జ్ఞానాన్ ముక్తిః" అను శ్రుతిరీత్యా వింధ్యపర్వత గుహాయందు సుమారు పదమూడు మాసంబులు తపోయోగనిష్ఠ చిత్తాహ్లాద విశ్రాంతిం బొందియుండ, దనకు వినాపదార్థంబులేని దగుటచే నెవరు పిలిచినను దమ్మగారమ్మ టట, కేకాగ్రినాత్మ చిత్తస్థిగాన, శ్రుతి ఉదాసీనవదాసీనో గుణైర్యో నవిచార్యతే॥ అని యుండుటచే ననేకాత్మానుభవసిద్ధ దర్శనంబున యోగిని యను బిరుదంబును వడసినందులకు తార్కాణంబుగ తలయంతయు జడలుగలిగి నిస్పృహకిని యుండెను.

తరువాత కర్నూలులో, ధర్మ మహాలయంబున మూడునెలలు యాహారనిద్రాదేహేంద్రియ సర్వవ్యాపకములు మఱచి యోగసమాధి నిష్ఠనుండ లోకులు కాకులవంటి వారగుటచే రాలచేరువ్వబడియు, నగ్నిచే గాల్పబడియు త్రిమాస దీక్షానంతరంబున మేల్కాంచి నంత నందరును దాసోహమనిరి. బళ్లారి బ్రహ్మసమాజమందు త్రైమాసదీక్షితురాలై సుమారు నూట యాబదిమంది సన్యాసులతో గలిసి యాత్మానాత్మవిచారణ చేయుచుండ సాంఘిక సమాజాద్యుపతాహ్వానియై జీవబ్రహ్మ ప్రకృతి విచారణ విపులముగ నుపన్యసింప నందరును వారివారి యోగ్యతాశక్త్యనుసార సమ్మానితయాయెను.

తదనంతరంబున నీలగిరి గుహలపు తరుచ్ఛాయం దదేకాగ్రసమాధి నొక నెలయుండ సమస్త క్రూరమృగములును వచ్చి పొంచియుండు గాని, నేవిధమైన యపాయమును బొందలేదు; గాని నచ్చట కోదుకొండవారలు

సమాధి భగ్నోపాయంబులం బాధించ యచటి శీతోష్ణాదినైసర్గికములను సహించినంత నగ్నికుంపట్లను మీదబోసిరి గాని నగ్నియు చల్లనై స్వేచ్ఛగ యుండె; ఇది గాక యిక నొకస్వానుభవము బ్రహ్మగిరిప్రాంతమున నొకకోదు గ్రామముండెను.

ఆయూరి వెలుపల నొకకపిధ్ధ వృక్షచ్ఛాయను మూడుమాసములుండ మంత్రికోదుయొక్కం డావృక్షమును పరిసరపర్వతపంక్తు లఖండమంటలు వచ్చి కాలుచున్నట్లు గనబడుచు ననేక ఘాతుకక్రూరమృగములు తన్నుం బరివేష్టించియుండ నొకముని యదిజూచి స్త్రీ నవయౌవ్వన విలాసలావణ్య కళాకళ్యాణాత్మకా బ్రహ్మైక్యానుసమాధి నిష్ఠా గరిష్ఠ సమష్టి వ్యష్టి స్వరూపస్వానుభవ సిద్ధిదాయినిగ మనంబున శంకించి, పరీక్షించి చైతన్యమాత్రావశిష్టయైన నామె శిరస్సున నొక వటావృక్షంబుం దనమాయచే మొలపించె నంత నచటి జనులందరాశ్చర్య మగ్నమానసులై నిశ్చేష్టితులై జూచుచుండిరి.

అందు నింకొక కోయదొర సమాధినుండిమేల్కొలుప, సమస్తమును నదృశ్యమైపోయెను. శృతి॥ యదృశ్యతన్నశ్యం॥ బనునది ప్రత్యక్ష దృష్టాంత్యానుభవమాయె, నంత కైలాసగిరి నొకగుహాయందు పదుమూడునెలలుండెను. అందు మూడునెలలకే చీమలుపుట్టలుపోసెను. అచట సుమారు ముప్పదిమునులున్న యెనమండుగురు యోగినిలు, జటావల్కలధారిణు లైనందు నైదుగురు వల్మీకములలోనే గప్పబడియుండిరి, గాక దిగంబరులునుగలరు. వారలిద్దరి యోగినులను మొలవరకు బైలపరచిరి. అందొకతె నీమెయందు నిష్ఠాతుక జాయమానయై, యాపుట్టలందీసి పదునేనుదినములకు తెలివి దెప్పించి కందమూలాదు లాహారముగ నిచ్చి గాపాడిరి.

ఆపర్వతప్రాంతమున నొక మహారణ్యంబున పాండవగిరిగలదు. అచట సుమారు మూడేసిగజముల యెత్తుగలిగి నల్లరాతితో జెక్కిన పంచపాండవ విగ్రహములేగాక ద్రౌపదీ విగ్రహమునుగలదు. అచట కోదు కోయ గదబలందరు నేటేట యాద్రౌపదీ విగ్రహమున కుత్సవాదులు నలుపుచుందురు. అచటికి గవర్నమెంటు అధికారములతో యూనిఫారండ్రెస్సులతో సమస్తాయుధోపేతులై వచ్చుటగలదు. ఈమె యాకోయవాండ్ర మంత్రసామర్థ్యంబు దెలిసికొన సంకల్పించ వారలామెను నొకపాముపుట్టవద్ద నిలువబెట్టి, ప్రదక్షిణ నమస్కారంబులంజేయ నదృశ్యులైరి. ఈమెమాత్ర మాపుట్టయందుండెను.

ఇట్లొక పక్షందివసానంతరమున, కాగవర్ణమొంటు యుద్యోగస్థులు కైలాసగిరినిగల యోగినులునువచ్చి యామెవృత్తాంతంబు సర్వంబును ముచ్చటించనందు పెద్దధికారి వారల నెంతసామవాక్యంబులను లోంగకున్నందున, భేదపరిచియు కార్యకారిగాక తుదకు దండోపాయంబున వారలామెను బయటబెట్ట యోగినులును యుద్యోగస్థులును ఆశ్చర్య మగ్నమానసులై తిరిగి కైలాసగిరికిం దోడ్కొనిరి. అటనుంచి మహోన్నదరుడగు శంకర సార్థకనామధేయుండీమెను ప్రపంచాత్మకతా చిత్త్రచైతన్య తీవ్రవేదనాయుక్తుల దరించ బయటకు దీసుకొనిరా, నీగ్రంథ మారంభమయ్యెను.

ఓచనువరులారా లోక మెంతటితమమో, జ్ఞానసంపాద నేశ్చయం దెంతతీవ్రతయో భక్తిమార్గ ప్రపన్నత నెంతయావశ్యకమో సమాధినిష్ఠాగరిష్ఠ మెంతయోగ్యమో, మంత్రశక్తి బలమాహాత్మ్యం బెంతవరకో, స్త్రీపురుష వివక్షత నెంతవట్టో, బ్రహ్మజ్ఞానసంపత్తి దమెంత సాధనసాధ్యమో, ఆత్మానాత్మ వివేక విజ్ఞప్తి మెంతదుర్లభమో, సమస్త యోగ భోగ జప తపః సంపన్నసాదృశా ధ్యనుభవసిద్ధాంత సిద్ధిదం బీమె చారిత్రకపఠన పారంపర్యవసాన మని విరమించితి.

ఇట్టిప్రకృతి మాయా జగజ్జాల మహావిద్యానుభవ సిద్ధాంత దార్ష్టాంతికముగ సకలోపనిషదర్థక ప్రతిపాదితంబుగ ప్రకృతి పురుషజన్మ కర్మాభిరత్యంతాభిజరు లెల్లరును నిష్కామకర్మ ఫలత్యాగులై స్వకులోచితంబుల ధర్మార్థకామమోక్షాయత్తచిత్తాకులరై సత్సహవాసయోగ భావలక్ష్య లక్షణ శిక్షితార్థులరై సర్వసంశయ విపరీతభావన రహిత పరమపావన పారమార్థిక సిద్ధులై పంచపంచతత్త్వాతీత బ్రహ్మర్షానుసారులై ప్రబలవాక్య భయరహితులై నిజగురు సాంప్రదాయక సాక్షీభూతామనస్కరాజయోగసారులై చచ్చియు బ్రతికి జననమరణప్రవాహ దేహాదేవ జీవన్ముక్తులగుట కీమెచారిత్రమే శాస్త్ర మనందగును.

—। గ్రంథవిమర్శన ।—

సముస్తోప నిషత్సార వేదవేదాంత జ్ఞాన భక్తి వైరాగ్య ధర్మార్థ కామ మోక్షంబులకెల్ల సమస్త పామర పండిత మండనముండితులకును శ్రుతిస్మృతేతిహాస పురాణాదికములే యాధారాధేయ మనున దెల్లరకును, స్వానుభవంబని శెల్లంబుగదా. అట్టి శ్రుతిస్మృతులకెల్ల వేదంబు లాధారమైయుండెన

ముట సుప్రసిద్ధంబు, గాన నట్టి వేదంబును వినినవారు అనగా ఋషులు వారికి
స్మృతికివచ్చినవే స్మృతులు, ఇట్టి శ్రుతిస్మృతుల కాటపట్టు ఋషులు. అట్టి
ఋషులుచెప్పిన శ్రుతిస్మృతేతిహాస పురాణాదికములె ప్రకృతియందలి గ్రంథ
రాజములు. ఏయేగ్రంథంబులైనను వేదపారంగత పరిబోధనమే కవికవితాహృ
గ్రంథము. అట్టి వేధయు వేదములనే జెప్పెనుగాన బ్రహ్మమొదలు పిపీలికాది
పర్యంతమును బ్రహ్మపదార్థ భావననే సూచించుచుండును, గాని నిజప
రేంగిత జ్ఞానభక్తి వైరాగ్యోప నిషత్సారాధికారులగు ఋషివిచారణ ప్రధాన
కర్తవ్యంబు నీగ్రంథంబంతయు సుమారు 12 పదిరెండు ప్రకరణములును 32
యోగములు మొదలగు విషయములును నిండియుండెను.

ఇందొక్కొక్కదానినే చరిత్రచర్వణముగ చర్చించుటకు నధికారులె
వరు? కేవల నిజపరేంగిత జ్ఞానపారీణ ధురీణాత్మానుభవులగు ఋషులకేగాక,
తదితరుల కందరానియగాధము, పొందరాని ప్రోవునై యున్నయది. కాబట్టి
గ్రంథపరిశోధనాగ్రేసర పండిత పామర జ్ఞాన భక్తి వైరాగ్య యోగ భోగ జప
తప స్సంపన్నతా ముండితమండనగుర్మండలి బ్రహ్మఋషి సాంప్రదాయక
సిద్ధులారా! మున్ముందుగ కం ఋషియనుపదమున కర్థము, ఋషియక్కరము
లకేగాక ఋషికుత్పత్తికి। ఋషివాచ్యవాదభేదము। ఋషులై చర్చించవల
యు రూఢిగజగతిన్॥ సమస్తోపనిషత్తులును ఋషులవలననే కలిగెను. ఋషులే
సమస్తవేద ప్రకాశకులు, ఋషులే సమస్తశాస్త్రప్రణేతలు, ఋషులే కార్య
కారణగురువులు, ఋషులే యోగభోగజపతప స్సంపన్నులు ఋషులే జ్ఞాన
భక్తి వైరాగ్యభూషణులు, ఋషివినా పదార్థంబులేమి ప్రతిమానవునకును, ఆ
చండాలాది బ్రాహ్మణపర్యంతంబును ఋషిగోత్రము, వంశములేనివాడు లే
డుగాన, ప్రతిమానవుడును, ప్రతిలోకమందునను, ఆయా ఋషిగోత్రవంశీకు
లరే గాని తదితరమైనవారిని గానము. ఇట్లు మానవులకేగాదు, దేవతలకును
యక్షరాక్షస పిశాచగుహ్యకగంధర్వ సిద్ధసాధ్య విద్యాధరాదియెల్ల దేహధారు
లకును గలిగియుండుటచేతనే దేవుడెట్టివాడో జీవుడెట్టివాడో దెలియుటకే
నీభాషా పరిజ్ఞాన యోషిదరిత్రియెల్లయు ఘోషించుచున్నవి. కాబట్టి ప్రతి
మానవుడును మున్ముందుగ ఋషియాట బహుసులభంబుగ ననతికాలంబున
ననాయాసంబుగ న్యాయమార్గానుసార యనేకపూర్వజన్మ పరిపాక పుణ్య
విశేషంబున నాత్మ సాక్షాత్కార పరమఋషిదర్శనంబునకు జీవదేవు లిద్దరిని

వేశ్యారగగాని నరకము జేసిగాని కేనోపాయేన మానవశరీరంబున నీజీవుడుం డగ దేవుడనిగాని దెయ్యమనిగాని నేదోయొక గోల్పాయుంటును పరమావధిగ జేసుకుని దానియందు తీవ్రవేదనాయత్తచిత్తేకాగ్రతగ మార్గాన్వేషణ ప్రథమకర్తవ్యంబు ఇదియే దుర్లభంబని యనుకొనరాదు.

మ॥ ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై నారంభించి పరిత్యజింతు రుగ్రవిఘ్ననిహతులై మధ్యముల్ । ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై । ప్రారబ్ధార్థము లుజ్జగింప రుసుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్ ॥ ప్రతిమానవుడును ఋషిసాంప్రదాయక గోత్రవంశీకుండగుటచే ప్రతివాడును, ఋషియగుట కవశ్యకర్తవ్యంబు. అట్టి ఋషియగుటకు సర్వవాదత్వేన, భేదభావబుద్ధి చైతన్యమానసాంభోజ పరిణామాను పాదాను కారణ కార్యంబు లరయక మనోవాక్కాయ కర్మభిఃఋషికావలెనను తీవ్ర వేదనాచిత్తమగ్నతచే ఋషియైన నంతనె చతుష్షష్టి విద్యాపారంగతుడౌట కర్హుండగును, గాన ఋషియనుపదమున కర్థమునే కానర్థంబుల కేత్వంబు గాన వానినన్నిటిని వదలద్రోచి ఋషిని ఘంటితముందు చెప్పిన ప్రోప్పున ననగా వ్యాసో నారాయణో హరిః॥ అన్నట్లు వ్యాసప్రోక్తంబైన నిఘంటార్థంబు శ్రుతి॥ జ్ఞానేనజ్ఞానమాలోక్య పశ్చాజ్ఞానం పరిత్యజేత్ ॥ అనుప్రమాణతః నగురోరధికః యని యున్నది గాన నీగ్రంథమే గురువాభావించి, యమయోగ సాధనం, అనగా యములను నసురములకు భేదస్వల్పమాత్రం బగుటచే గురువులకిభేదభావమే యోగం గాన ప్రతియోగమునకును సాంఖ్యతారకా మనస్క-రాజయోగమే యమయోగము, అనగా క్రిందమీద కుడియెడమ, లావు, సన్నము, దీర్ఘముకురుచ, యిట్టిద్వంద్వ స్వభావక చాతురీమహిమా పాండిత్య ప్రకర్షితయేగాని సమస్త వేదాధారమై సమస్తమునకు ఋషికారణమెట్లయ్యెనో యట్లనే నోంకారంబు వినావేదంబులేదు గానవేదార్థమునుదెలియుటే ఋషి॥

అట్టి ప్రతిని అనగా సత్వరజస్తమో గుణాత్మకమైన నీశరీరమునకు మూలము జీవునిగా భావించియైనను తన కీదేహంబు గలదో లేదో లేకయుండు స్థితిని, ఉండి లేని స్థితిని నీయోంకారానుసంధానమే ప్రాధాన్యమై యున్నట్లు వ్యాసనిఘంటితమై యనేకోపనిషద్ఘోషమై గన్పట్టెడిని, ఇది యెవరంతటవారు తనుదా దెలియవలెను.

ఆకాశమొక భూతమై విచారణకు సావకాశమై స్పష్టముగ స్వల్ప కాలంబునతాను వేరై తనువును వేరుజేసి వేదాంతవిచారణకు నర్హులైనానాశ్రుతి స్మృతేతిహాసాదిపురాణ శ్రవణ మనన నిధిధ్యాసలచు ఋషిసాంప్రదాయకంబులను తాను తన తెలివిని తాదెలసితా సచ్చిదాయనందైకాత్మపరేంగిత జ్ఞానసంపాదనేచ్ఛాపరులకు పరమార్థదాయికంబై యుండును

అట్టి మానసిక సన్యాసులకు మణిమాణిక్యంబు లోకంబున ఋషికాని వాడుండడు. అనగా తన జీవితమున నేకారణకార్యములచేత నైనను భగవంతుని దలచనివా డుండడు. కాబట్టి వ్యాసుడు సమస్త జనోపయోగంబుగ సిఘుంటితమైన మార్గమొక్కటియే యేర్పాటుచేసి మాయను తొలగించి మనుజసంరక్షణార్థంబు మంత్ర మంత్రానుభవ మార్గంబుల మర్యాదలెరిగి పెద్దల వాక్యామృతసారమగ్నులై మాహాత్ములగు టతిసులభంబు ఋషిప్రోక్తంబులు ఋషులకే తెలియవలెను గాని యితరులకగాధబంధురంబై యుండుగాక నొకదాని గుణదోషవిచక్షణత ఫలాఫల ప్రిజ్ఞులకు గాని పారమార్థికత విచారణతకు ప్రతిమానవునకును మనోరాజ్యంబున మహదహంకారవ్యాప్తామృత జ్ఞానం బనాదిసిద్ధంబై యుండుటం జేసి తాను మనిషిని యను జనులందరును విచారణకర్తలే కావున శ్రుతి స్మృతులు వేనవేలై యుండుటం జేసి యొకదాని మించునొకటి యుండుట సుప్రసిద్ధంబు. అట్లుండుటంజేసి తర్కంబు తార్కికంబున వాదభేదోపాయంబులం గాలంబు వృథయగును. కాబట్టి ప్రథమమున తాను తరించు సాధనం బెద్దేశకద్దా యని విచారణ పెట్టుకొని దానిని తెలివొంది కలిసిన పిమ్మట యితరుల తరణోపాయంబులకు బ్రయత్నించుట పరోపకారపారీణతయగును. ఇందనుభవ జ్ఞాన భక్తి వైరాగ్య వాక్యరత్నంబమూల్యంబులు గుప్పలు గుప్పలుగ గుచ్ఛత్తబడి యున్నవి; జిహ్వాకొకరుచి పుఱ్ఱెకొకగుణమన్నట్లు యేజీవికేది రుచియో దానినే గ్రహించతగు రచనావివేచనమై యున్నవి; ఇట్లని యూరకున్న మాయవిడిపోదు. మార్గము సరిగాదు. భ్రాంతిమాత్రము ముందున నూయియు వెనుకను గోయియు మనసు వీట్లాడుచుండును గాని యీగ్రంథంబును చేతబట్టిన ప్రతివానికిని యాశాపాశా బంధశృంఖలంబై యుండు మహాత్ములారా! అంతటను దేవుడుండెను. అసిన మాత్రిన దన్ప్రారబ్ధకర్మానుభవము దప్పునా రవిగాననిచో కవిగాననులోకోక్తి కవనాకల్పనాపదయమకాలంకారయుక్తం బగు కవితను కరు

నాకటాక్ష వీక్షణంబుల యాదరించు వారలనేకులు గాని స్వచ్ఛమైన నిజస్వగుణగణాద్యలంకారయుక్తంబగు దానినందరు. గ్రంథము ఈదూషణ భూషణ తిరస్కారభావంబు లన్నియు శరీరంబునకే గాని ఆత్మకు లేవు గాన, పెద్దలెట్టులవిచారించినను, నీగ్రంథంబంతయు శుద్ధత్వానుభూతి పూతమయమై పుణ్యపాప విచక్షణీయమై విన గన నగణ్యగుణాద్యలంకార భూషితమై బహుమార్గావలంబన నాత్మబోధకమై ప్రకృతిద్వయదోషహరమై నిజపరేంగిత జ్ఞానబోధినియై యుండెను.

గ్రంథపరిశోధక మహాశయులారా ! ఈగ్రంథంబు లేహావబోధితములు గలవని తన గ్రాహ్యాగ్రహణ యూహలచేగద నిర్ణయించవలసినది. తనకు సర్వజ్ఞత్వాదిగుణ బ్రహ్మనిష్ఠాగరిష్ఠత్వమేగద సర్వాపరాధశోధనీ యాధికారి. ఇట్టి యధికారత్వాహంకారమమకారాస్పదితమైన నీదేహముండిన గదా ! గ్రంథముండిన గదా ! తప్పొప్పులేమట ఇట్టి దేహవిచారము లెవరకు జేయుననగా, జీవభ్రాంతి యున్నంతవరకు విచారమే వేదమును వచ్చేవరకు చెప్పించుకొనవలయు చచ్చేవరకు చదువవలయును.

కాబట్టి దేవజీవభ్రాంతి యుక్తమైన నీదేహంబు కాల్చినను, తిరిగి తిరిగి గలుగుచుండు నను శాస్త్రవినోదంబుల విచారణకట్టిపెట్టి, అహం బ్రహ్మాస్మి యను నాల్గు మహావాక్యార్థానుభవజంతువై, నీగ్రంథంబందు నిది తప్పనిన దానిని చక్కగదిద్ది సమర్పింప సమర్థులైన్యాను సంధానయోగ్యతానుసారముగనున్న దేతప్పు, ఈతప్పు అందరికిని గలదు. గాన ధీశాలురుధీయోయోనః యను, గాయత్రి త్రిపాదములనేగాక, సావసరజశ్చతుర్థోమ్మను నాలవపాదంబున ననుగ్రహించి శ్రీపంచదశి సౌభాగ్యపాదుక గాయత్రీ పూర్ణదీక్షా దక్షత్వ శిక్షితంబైయున్నయది. ఈగ్రంథము పండ్రెండు ప్రకరణములుగ విభజింపబడియున్నది. ప్రకరణశబ్ద సాయస్యంబు సరసంబుగ వనువర్తించబడెను. కృత్ ధాతువు చేయుట ప్ర అనునది ఉపసర్గకరణంచేయునది. పండ్రెండుభావములను ప్రకాశింపజేయుచుండెను. ఇదియు సార్థక సాంఖ్య యోగ తత్పరత్వమును బోధించుచుండుట విషయసూచికానుక్రమణికాగమనసుస్పష్టంబై యున్నది.

గ్రంథకర్త్రి స్త్రీ, గాక యోగినియైయున్నది. కాబట్టి ఈవిషయికానేకగ్రంథరాజములందు ప్రకృతిపురుషావివేచనమందును, మాయా యీశ్వర

సంవాదంబులను సమస్తద్వంద్వాద్వైతానుభవసిద్ధ సిద్ధమునిగణగణభూషణుం డగు పైలమహాఋషి వ్యాసశిష్యుండు నారాయణమహాఋషి యావిషయ ప్రబోధంబుబోధింప, కుమారస్వామికి పరమేశ్వరుండిట్లుచెప్పెడు. ఇది పంచమవేదమందును ప్రామాణ్యగ్రంధమందు 125 ఋషులకును, మహాశక్తిరూపంబులైనభార్యలు బోధించిరి. ఆప్రామాణ్యగ్రంధమందు 447 డుగురు ఋషులు యొక్క యుక్తి నొప్పియున్నది.

వేదవిధి నిర్ణయ ప్రకృత్యాగోణప నివారణార్థంబు అనగా బ్రాహ్మణుడు వేదకర్మవిధి ప్రేరేపణతయు స్త్రీలి వైవాహిక కర్మాచరణ ప్రకృతి పురుషపాప పుణ్యకర్మ సమారంభములు సముత్పన్నదోష నిర్ణయమునకు శ్రీశాంభ దేవీగాయత్రిత్రిపాద స్వరూపమైనందున త్రినేత్రమనే మనోనేత్రామృతస్థానం గాన దేవీదేవతల కమృతప్రదాయి నగుటంజేసి జ్ఞానస్వరూపిణియగు స్త్రీయిచ్ఛా క్రియాశక్తి త్రితయూం మహాఋషులకు బోధనాధికారము గలదై గర్మానుష్ఠానచరులగు పండితపామరులకెల్ల దివ్యజ్ఞాన భక్తి వైరాగ్యానుభవాత్మబోధ కథ కారిణి స్త్రీ యైయున్నట్లు నీక్రింది వివరణలచే స్పష్టీకరించబడి స్థిరీకృతమైనది.

జ్ఞానవాశిష్ఠమందు శిఖిధ్వజమహారాజునకు భార్య చూడాల ఆత్మజ్ఞానోపదేశమును జేసెను. వేదములన్నిటిలోన నెక్కడక్కడ బుక్కున కథకారులు స్త్రీలేయైయున్నట్లుగ గన్పడుచున్నది. ఋగ్వేదమందంతటను స్త్రీలే జ్ఞానభక్తి వైరాగ్యోపరత్యాధికారిణులైయున్నట్లు స్పష్టముగనుండెను. కాబట్టి స్త్రీశక్తిస్వరూపి మహామాయాప్రకృతి యిట్లనేక నామాంతరములచే బెక్కుస్వరూపములుగ సురూపులుగను జ్ఞానయిచ్ఛా క్రియాశక్తి త్రితయరూపోం దేవతలచే ధ్యానించబడినందున దీన మాయ మోహజాలంబుల పదునాలుగులోకంబులలోను బ్రహ్మమాయయేమియు శృతిప్రమాణముచే నాత్మను దెలియనందున స్త్రీయనగ నే తత్త్వంబని మహాత్ములైన ఋషులు వేదాధికార గురుమంత్రసిద్ధత్వంబును సాక్ష్యానుభూతిగా ఋషిగోత్ర వంశవృద్ధి పారంపరిముగ స్త్రీలు సర్వజ్ఞత్వాదిగుణమణినికరంబు లిప్పటికిని నిర్ణేతలైయుండిరి. అట్టి స్త్రీలలోనే గ్రంధకర్త యొకయోగినియై యుండుటంజేసియే నిట్టి శాస్త్రజ్ఞానాభివృద్ధి గ్రంధరాజీయంబును బ్రకటింప శక్తిమంతురా లగుటయే నిప్పటి స్త్రీబాల వృద్ధాదరణీయ ప్రమాణనిఘంటీతమై ప్రకాశించుచున్నయది.

ఓ మహాజనపాఠకులారా! పరమార్థ బోధోపరత్యంతానురాగమోద ఖేదసంతాప తాపాపనోదినియగు నీయోగినికి దగుప్రోత్సాహపాత్రితాపవి త్రితీర్ణులగుదురని నమ్ముచున్నాడ. శ్రీయని నిరసించినను విషయానుభవసిద్ధులగుదురు గాత. సంసారతరణ తారణో యత్తచిత్తచైతన్య మాదృశ మహాశయులగు జనులకందరికిని శ్రీచే మూలాధారముక్తి మోక్షసక్తి భక్తిజ్ఞానదాయినుంఖు శ్రీలేమైయున్నట్టును భవంబే గాన ప్రత్యక్షదృష్టాంత దార్ష్టాంతిక ఉపోద్ఘాత వివేచనా విజ్ఞానహేతుయుక్త ప్రతిపాదనప్రవచన ప్రకృతిద్వయాదోషనివార్థులు శ్రీచేయని నిర్ణయించవలసెను.

ఆయన తనశరీరమే యని నిశ్చితమానసులగు మానవులకెల్లరకును పంచభూతాత్మకమైన నీదేహమెల్లమార్గములకును మూలాధారమైయున్న దాని శ్రు॥ మూలాభావ మిదంజ్ఞాతుం నశరీరం నకిం స్తి॥

శరీరమేమియు లేదనుదానియందే సమస్తసృష్టిస్థితిలయములనుగలిగి యెట్లువచ్చెనో అట్లే యన్నియు నెచటనుండి వచ్చెనో నచటికే యనిచనుట సహజమాయెను గాన సుష్కతర్క వేదాంతులుగాక నిజపరేంగిత జ్ఞానోపయోగభక్తి వైరాగ్యబోధ్యులైతే ప్రకృతిద్వయదోషరహితులు శ్రీచేగాన నీ గ్రంధకర్త్రి యోగినియని శ్రీ యని నిర్ణీతభావభేదవాదములుగాక ఆత్మ శ్రీ కాదు పురుషుడునుకాదు గనుక పూర్వబిల్లెనైనను మరిబిల్లైనను ఆత్మైకరేంగితజ్ఞులగుదురుయని పెద్దలీసుద్దిని కట్టబ పరబ్రహ్మస్వరూపిణిసే యను దృష్టాంత దార్ష్టాంతిత్యానుభావసిద్ధులగుటసే కర్త కర్మ క్రియారూపమైన క్రియయే ప్రాధాన్యముగ నిశ్చితనిశ్చయ మానసోల్లాస భావబద్ధ మోక్షదాయిని యని ఎల్లరకును తెల్లంబని గ్రహించి గర్వించిన గగనమున కేమియు కొనుచలేదుగాన కుకవికుమాకబ్రహ్మంబులు పరబ్రహ్మభావనాసూచికయే యీయోగిపరలబ్ధావశేష మార్గమస్సిని యన నల్లెడల వేదమార్గానుసారవిశేషా శేషా సుకృతపానముత్తిఘోరయధుకీనాత్మకాట కెంతయు నిస్సంశయాత్మకంబగు నీశ్రీనామకధన సారసంగ్రహంబును వేదసార గ్రంధపరిశీలనా ప్రభావ ప్రకటితంబనుట నిశ్చయము.

ఆఖ్యాయికా వ్యాఖ్యానములు వ్యాసవాల్మీకాదులు మొదలగు మహాఋషులందరును సంస్కృతభాషయందే యుండుటచేతను నన్నయాదులును సంస్కృతాదులయందే వ్రాసియుంచిరి. పారాశర్య సర్వజ్ఞుడు॥ శ్రుతి॥ శ్రీ

శూద్రద్విజ బంధూనాంత్రయీ నశ్రుతిగోచరా॥ ఇతి భారతమాఖ్యానం కృపయాముని నాకృతమ్। ఎనిమిదివేల ఎనిమిదివందల వ్యాసఘట్టశ్లోకములు గణేశాదులు కించుక గ్రాహ్యముగ వ్రాయబడినవి. త్రిమతకర్తలును త్రైమతోద్ధారణాధికారులయ్యును భగవద్గీతాది గ్రంథములును యాత్మప్రబోధితములైనవి వ్రాసియుంచిరి. వాల్మీకి యిరువదినాల్గువేల శ్లోకములు రచించిరి గాని నొక్కపద్యమైన విడువలేదు. ఆత్మపరేంగిత జ్ఞానప్రకాశితకె నవరెవ రెట్టిగ్రంథంబులు రచించినను దేవుడుండెననుట జీవుడై యాధారుండై యొకరొకరిని యొక్కరొక్కరుగ నెవరంతటవారే విచారించిన తనయాత్మకు తానే సాక్షీభూతుడగుటకు నిదియే నిశ్చితజ్ఞానబోధిని యనంబడు. ఇది చదివిని యూరకున్న మాయవిడిపోదు. మార్గముదొరకదు. జనన మరణప్రవాహంబునబడి కొట్టుకొనిపోవుటయే గత్యంతరముగాని జన్మరాహిత్యమైన మార్గమునకు మరలుట వారివారి యనేక బూర్వజన్మ పరిపాక సంచితార్థంబని నిజంబు నిముసంబు వెల్లడియై తెలిసికొందుటకుగాను యీగ్రంథసారాంశము.

ఇట్లు,

వేమూరి శేషయ్యశర్మ పరిష్కృతం
కాలేజిమేష్టర్, పిఠాపురం.

పెదపర్తి శివరామదీక్షితులు,
షట్ శాస్త్ర పండిత పరిష్కృతం
కృష్ణాజిల్లా, వాసుదేవపురం.



కాట్రావులపల్లి సూర్యనారాయణ యోగినీ.

విజ్ఞప్తి.

ఆర్యులారా !

దిఙ్మాత్రదర్శనముగ వ్రాయబడిన యీయుపోద్ఘాతము నుద్దేశించి నంతకన్న గొప్పదయ్యె ననేకవిషయములు చర్చింపక విడచియు మిగుల సంక్షేపముగ నాకే సంతుష్టి నొసగకేదన,

శ్రీభాష్యకారులు, మహాఋషి ప్రోక్తమైనది గాన నీమాటచెప్పనేల, గ్రంథమాగొప్పది, కవియా, శ్రీమహాయోగిని, విద్యా, బ్రహ్మవిద్య, మర్మములా మెండు, భాషాంధ్రభాష, చదువుకొలది విశేషార్థము దోచుచుండును, ఇకనేనా కించజ్ఞతను దోషములా దండిగనుండవచ్చును, దానికి సవరణపట్టికయే సాక్షి., దీనిని మీరందరు కేవల పరమదయతో సాంగముగాజదివి చేకొని నన్నానందింప జేయవలయును.

జగత్సృష్టినిగూర్చి యనేకగ్రంథములయం దనేకవిధంబులుగ జెప్పంబడియున్నది. కావున శ్రుతిస్మృత్యాది ప్రమాణోక్తముగను న్యాయార్థసిద్ధముగను పరమేశ్వర సృష్ట్యాది ప్రబోధజనకమగు నొక గ్రంథరాజము సంస్కృతభాషచే రచియింపుడని సృష్టివిషయిక జ్ఞానేచ్ఛాస ముత్సాహావిద్వత్సంఘము వారు నన్ను బ్రోత్సాహపరప సంస్కృతకవిత్వమందసమర్థతనయ్యు వారి యాజ్ఞ నుల్లంఘింపజాలక సాహసించి నాశక్తికొలది నాసక్తిచే భక్తిముక్తి ప్రదంబగు, శ్రీమహాఋషినిఘంటిత యోగశాస్త్రమను నీయుద్గ్రంథము రచించితి నందు దోషంబులున్నం బరిశీలించి మన్నించగోరెదను.

క॥ తప్పైనను నొప్పైనను, దెప్పుచునో మెచ్చుకొనుచు దీనిన్ శ్రద్ధన్
దప్పక సకలము జదివెదు, నప్పుణ్యాత్మున కొనర్తు సాష్టాంగనుతుల్॥

మ॥ అపశబ్దంబుల గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వ పా
పపరిత్యాగము సేయు గావున హరిన్ భావించుచున్ బాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు నశ్రాంతంబు గీర్తించుచున్
తపసుల్ సాధులు ధన్యులౌదురుగదా తత్వజ్ఞ చింతింపుమా॥

తే॥ మృదుమధురరీతి శ్రీమహాఋషినిఘంటు
యోగశాస్త్రంబు నొనరించి యుండె జూవె

సంస్కృతంబున దానికి సార్థకముగ
నర్థ మొనరింపు మమ్మ నామ్నాయసుధీంద్ర॥

మ॥ అని నాతో విబుధోత్తముల్ దెలుపగా నాలించి తాత్పర్యబో
ధిని గావించితి పామరుల్ సుకవులున్ ధీవర్యులున్ మెచ్చరీ
తిని దీనిం గనుమానవప్రవరు లెంతే సత్కృపం దప్పులుం
డిన నిందింపక దిద్ది బాగుపరుపన్ డెందంబునన్ వేడెదన్.

ఇట్లు,

కా॥ సూర్యనారాయణయోగిసి,

గ్రంథకర్త.

గురుస్తోత్రం.

శ్లో॥ విశ్వవ్యాపినమాది దేవమమలం నిత్యం పరంనిష్కళం
నిత్యోద్బుద్ధ సహస్రపత్రకమలే లుప్తాక్షరే మంటపే
నిత్యానందమయం సుఖైక నిలయం నిత్యం శివంస్వప్రభం
ధ్యాయేద్ధంస పరంపరాత్పరతరం స్వచ్ఛంద తస్సర్వదా.

వ్యా॥ నిత్యో...కమలే-నిత్య= ఎల్లప్పుడును, ఉద్బుద్ధ =వికసించిన, సహస్రపత్ర= వేయిరేకులుగల, కమలే = పద్మమునందలి, లుప్తా = పోయిన, అక్షరే = అకారాదివర్ణములుగల, మంటపే = మంటమునందు, విశ్వవ్యాపినం-విశ్వ = సమస్తప్రపంచమునందు, వ్యాపినం = వ్యాపించినదియును, ఆదిదేవం = మొట్టమొదట దైవస్వరూపమైనదియును, అమలం = పరిశుద్ధమైనదియును, నిత్యం = శాశ్వతమైనదియును, పరం = బుద్ధిమొదలైనవాని కన్నిటికి వేరైనదియును, నిష్కళం = కళారహితమైనదియును, (ప్రాణము, శ్రద్ధ, ఆకాశము, వాయువు, జ్యోతి, ఉదకము, భూమి, ఇంద్రియము, మనస్సు, అన్నము, వీర్యము, తపస్సు, మంత్రములు, కర్మ, లోకములు, నామములు, ఈపదియారును కళలనంబడును. ఇవిమాయానిర్మితములు. యీకళలు లేనిది నిష్కళయనంబడును.) నిత్యానందమయం = ఆనందస్వరూపమైనదియు, సుఖై = సౌఖ్యమునకు, ఏక = ఒకటియై, ముఖ్యమైన, నిలయం = స్థానమైనదియును, సర్వదా = ఎల్లప్పుడు, స్వచ్ఛందతః-స్వతంత్రముగ, హంసపరంపరాత్-హం, స= హంసమంత్రముయొక్క, పరంపరాత్ = వరుసకంటె, పరతరం = మిక్కిలి వేరైయుండునదియు, నిత్యం = శాశ్వతమైనదియు, శివం = మంగళస్వరూపమైనదియుననగు, స్వప్రభం - స్వ = ఆత్మయొక్క, ప్రభం = తేజస్సును, ధ్యాయేత్ = ధ్యానించెదను, నమః = నమస్కరించెదను.

శ్లో. యదంఘ్రికమలద్వంద్వం ద్వంద్వతాప నివారకం
తారకంభ శింధోశ్చ శ్రీగురుం ప్రణమామ్యహం॥

శ్లో. ఆబ్రహ్మస్తంభ పర్యంతం పరమాత్మస్వరూపకం
స్తావరం జంగమంచైవ ప్రణమామిజగన్మయం॥

దేవతాస్తోత్రం.

శ్లో. శ్రీసింహాసన సంస్థితాం త్రినయనీం సౌభాగ్యరూపాంశివాం
సర్వాభీష్ట ఫలప్రదాం మణిమయీం మాణిక్యమాలోజ్జ్వలాం
బ్రహ్మేంద్రాది సమస్తదేవవినుతాం బాలార్కకోటిజ్జ్వలాం
త్వాంవందే త్రిపురాంత్రిలోకజననం దారిద్ర్యప్తో విచ్ఛేదినీం

గీతాభాష్యకథనమ్.

శ్రుతి॥ త్యక్త్వాకర్మ ఫలాసంగం నిత్యతృప్తోనిరాశ్రయః ।
కర్మణ్యభి ప్రవృత్తోపి నైవకించిత్కరోతిసః॥

టీక॥ కర్మమునందు అకర్మమును, అకర్మమునందు కర్మమును, జన్మమునందు కర్మమును, కర్మమునందు జన్మమును, విత్తనమునందు వృక్షమును, వృక్షమునందు విత్తనమును, శ్రుతి॥ అగ్నిదగ్ధం యథాబీజం, శాఖాపల్లవ వర్జితమ్ । జ్ఞానదగ్ధంతథా యోగి, పునర్జన్మంనవిద్యతే॥ శ్రు॥ ఆభీజం వృక్ష సంకీర్ణం శాఖాపల్లవవర్జితం । పుష్పం నాస్తిఫలంనాస్తి సంపూర్ణం వృక్షవర్జితమ్॥ సః॥ ఆపురుషుడు, కర్మఫలాసంగం = కర్తృత్వాభిమానమును, ఫలాభిలాషను, త్యక్త్వా = విడచి, నిత్యతృప్తః = సర్వకాలములయందును అగుచు స్వాత్మానందానుభవముచేత తృప్తుండైనవాడును, నిరాశ్రయ=ఆధారశూన్యుడును, కర్మణి = కర్మమునందు, అభిప్రవృత్తోపి = ప్రవర్తించినప్పటికిని, కించిత్ = ఒక్కదానిని, (ఏకర్మమును) నకరోత్యేవ = చేయుచున్నవాడే కాడు.

COM-భాష్యం.

యస్యకర్మాది దర్శీసో ఽ కర్మాదర్శనాదేవ నిష్కర్మా సన్యాసీజీవన మాత్రార్థ చేష్టస్సన్ కర్మణినప్రవర్తతే । యద్యపి ప్రాక్‌వివేకతః ప్రవృత్తః యస్తుప్రారబ్ధకర్మాసన్ ఉత్తరకాల ముత్పన్నాత్మసమ్యగ్దర్శనః స్యాత్ సకర్మాణి ప్రయోజన మపశ్యన్ ససాధనం కర్మపరిత్యజత్యేవ సకుచితశ్చిన్నిమిత్తాత్ కర్మపరిత్యాగా సంభవే, సతి, కర్మణి, తద్భలేచసంగరహితతయా, స్వప్రయోజనా భావాల్లోక సంగ్రహార్థం, పూర్వవత్, కర్మణి ప్రవృత్తే ఽ పినైవకించిత్ కరోతి జ్ఞానాగ్నిదగ్ధ కర్మత్వాత్ తదీయం కర్మాకర్మైవ సంపద్యత ఇత్యేవతదర్థం దర్శయిష్యన్నాహ ।త్యక్త్వేతి।త్యక్త్వాకర్మస్వాభి మానఫలాసంగంచ యథోక్తే జ్ఞానేనిత్యతృప్తోనిరాకాంక్షో విషయేషిత్యర్థానిరాశ్రయః

ఆశ్రయరహిత ఆశ్రయోనామ యదాశ్రిత్యపురుషార్థం సిసాధయిషతి। దృష్టాదృష్టేష్ట ఫలసాధన నాశ్రయరహిత ఇత్యర్థః తే నైవంభూతేన స్వప్రయోజనా భావాత్ ససాధనం,కర్మపరిత్యక్తవ్యం నైవేతి అప్రాప్తౌ తతో నిర్గమాసంభవః లోకసంగ్రహ చికీర్షయా శిష్టవిగర్హణా పరిజిహీర్షయా, వా, పూర్వవత్ కర్మణ్యభిప్రవృత్తోఽపి నిష్క్రియాత్మదర్శన సంపన్నత్వాన్నైవ కించిత్ కరోతి సః॥

తా. వివేకముగలుగుటకు పూర్వమునందు కర్మమునందు ప్రవర్తించినప్పటికిని వివేకముగలిగినపిమ్మట కర్మమునందు అకర్మమును అకర్మమునందు కర్మమును చూచు బ్రహ్మజ్ఞాని ఆత్మజ్ఞానము కలవాడై సన్యాసియగును వైదిక లౌకికకర్మములందు కర్తృత్వాభిమానుడై ప్రవర్తించక కర్తృత్వాభిమానము లేక జీవనమాత్రోపయుక్తమైన కర్మమునందు ప్రవర్తించును. ఆత్మజ్ఞానికి ఏదో కారణమువలన కర్మమును వదలుట సంభవింపకపోయినందుగా స్వప్రయోజనము లేదు గనుక కర్మమునందును తత్ఫలమునందును కర్తృత్వ భోక్తృత్వాభిమానములను వదలుకొని లోకసంగ్రహము కొరకుగాని శిష్టజనులవలన నింద పోగొట్టుకొనుటకు గాని వివేకము లేనప్పటివలెనే కర్మమునందు వాడు ప్రవర్తించినను జ్ఞానాగ్నిచే సకల కర్మములను కాల్చివేసినవాడగుటవలన దృష్టిచేత ఏకర్మమును చేయనివాడగుచున్నాడు. ఆతనికి కర్మము కర్మముగానేరదు. ఆత్మజ్ఞాని సర్వఫలాభిలాషను వదలి విషయోపభోగములను విముఖుడై స్వాత్మానందానుభవముచే తృప్తుడై దృష్టాదృష్టఫలప్రాప్తి సాధనములను ఆశ్రయించక కర్మప్రవృత్తుడైనను కర్మచేయుచున్నవాడుకాడు.

“సర్వం బ్రహ్మైవపశ్యతో విదుషః స్వార్థాపరార్థా వా ప్రవృత్తిర్నసంభవః క్వచిద్వాసనయా ఆపాదితా కర్మణి ప్రవృత్తోఽపి స్వయమకర్తైవ భవతి॥

శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం
బ్రహ్మైవ తేన గతవ్యం బ్రహ్మకర్మసమాధినా.

టీక. అర్పణం= (హోమసాధనమైన) స్రుక్స్రువాదికము బ్రహ్మ=బ్రహ్మస్వరూపమే, హవిః=(అన్నము, నేయి, మొదలుగాగల) హోమద్రవ్య సముదాయము, బ్రహ్మైవ=బ్రహ్మస్వరూపమే, బ్రహ్మణా=(బ్రహ్మస్వరూపున) యజమానునిచేత, బ్రహ్మాగ్నౌ=బ్రహ్మస్వరూపమైన అగ్నియందు

హుతం=(చేయబడు) హోమము, బ్రహ్మైవ=బ్రహ్మమే, బ్రహ్మకర్మసమాధి నా=బ్రహ్మమనియెడు కర్మమునందే చిత్తైకాగ్రతగల, తేన=ఆయజమానునిచేత గంతవ్యం=పొందదగినఫలమును, బ్రహ్మైవ=బ్రహ్మమే.

Com_ భాష్యం.

కస్మాత్పునః కారణాత్ క్రియమాణం కర్మ సర్వకార్యారంభమ కుర్వత్సమగ్రం ప్రవిలీయత ఇత్యుచ్యతే॥ బ్రహ్మార్పణమితి॥ బ్రహ్మార్పణం యేన కర్మణేన బ్రహ్మవిద్ధవిరగ్నావర్పయతి తద్బ్రహ్మైవేతి పశ్యతి తస్యాత్మవ్యతిరేకేణాభావం పశ్యతి యథాశుక్తికాయాంరజతాభావం పశ్యతి తథోచ్యతే బ్రహ్మైవార్పణమితి యథాయద్రజతం తచ్ఛుక్తికైవేతి బ్రహ్మార్పణమిత్యసమస్తే పదే యదర్పణబుద్ధ్యాగృహ్యతే లోకే తదస్య బ్రహ్మవిదో బ్రహ్మైవేత్యర్థః బ్రహ్మ విః తథాయద్ధవిర్బుద్ధ్యా గృహ్యమాణం తద్బ్రహ్మైవాస్య తథా బ్రహ్మాగ్నావితి సమస్తంపదం అగ్నిరపి బ్రహ్మైవ । యత్రహూయతే బ్రహ్మణా కర్త్రా బ్రహ్మైవకర్తేత్యర్థః। యత్తేహుతం హవనక్రియ తద్బ్రహ్మైవ యత్తేన గంతవ్యంఫలం తదపి బ్రహ్మైవ బ్రహ్మకర్మసమాధినా బ్రహ్మైవకర్మ బ్రహ్మకర్మ బ్రహ్మకరంణి సమాధిర్యస్యసః బ్రహ్మకర్మసమాధిస్తేన బ్రహ్మకర్మసమాధినా బ్రహ్మైవ గంతవ్యమేవం. లోకసంగ్రహంచికీర్షణాపి క్రియమాణం కర్మపరమార్థతో అకర్మ బ్రహ్మబుద్ధ్యుపమృదితత్వాన్నివృత్త కర్మణోపి సర్వకర్మసన్యాసినః సమ్యగ్దర్శన స్తుత్యర్థతాం యజ్ఞత్వసంపాదనం జ్ఞానస్యసుతరాముపపద్యతే । యదర్పణాది అధి యజ్ఞే ప్రసిద్ధం తదస్యాధ్యాత్మం బ్రహ్మైవ పరమార్థదర్శనఇతి । అన్యథా సర్వస్యబ్రహ్మత్వేసతి అర్పణాదినామేవ విశేషతో బ్రహ్మత్వాభిధానమనర్థకంస్యాత్ తస్మాద్బ్రహ్మైవేదం సర్వమితి జ్ఞానతః కర్మాభావః కారకబుద్ధ్యభావశ్చనహి కారకబుద్ధిరహితం యజ్ఞాఖ్యం కర్మదృష్టం సర్వమేవాగ్నిహోత్రాదికం కర్మసమర్పిత దేవతావిశేష సంప్రదానాదికారక బుద్ధిమత్కర్త్రభిమానఫలాభిసంధి మచ్చదృష్టం నోపమృదిత క్రియాకారక ఫలభేద బుద్ధి కర్తృత్వాభిమాన ఫలాభిసంధిరహితంవా ఇదంతు బ్రహ్మబుద్ధ్య సమృదితార్పణాది కారకక్రియాఫల భేదబుద్ధిమత్ కర్మఅతోఽకర్మైవతథాచదర్శితం కర్మణ్యకర్మయః పశ్యేత్ కర్మణ్యభి ప్రవృత్తోపి నైవకించిత్కరోతిసః । గుణాగుణేవర్తంతే నైవకించిత్ కరోమితియుక్తోమన్యేతతత్త్వవిత్ ఇత్యాదిభిస్తదాచదర్శయం స్తత్రతత్రక్రియాకారకఫల భేదబుద్ధ్యుపమర్దనం కరోతిద్ర

ష్ఠాచ కామాగ్నిహోత్రాగా కామోపమస్తే కామాగ్నిహోత్రాది హాని
స్తదామతిపూర్వకామతిపూర్వకాదీనాం కర్మణాం కార్యవిశేష స్యారంభకత్వం
దృష్టంతథేహాపి బ్రహ్మబుద్ధ్యుప మృదితార్పణాది కారక క్రియాఫలభేదబుద్ధేర్బా
హ్యచేష్టామాత్రేణ కర్మాపివిదుషః అకర్మసంపద్యతే। అత ఉక్తంసమగ్రంప
విలీయత ఇతి అత్ర కేచిదాహుః యద్బ్రహ్మతదర్పణాది బ్రహ్మైవ కిలఅర్ప
ణాదినా పంచవృధేవ కారకాత్మనావస్థితం సత్ తదేవకర్మకరోతి తత్ర వార్ప
ణాది బుద్ధినిర్వర్త్యతే। కింత్వర్పణాదిషు బ్రహ్మబుద్ధిరాధీయతేయథాప్రతిమా
దౌ విష్ణ్వాదిబుద్ధిర్యదా నామాదౌ బ్రహ్మబుద్ధిరేవమితి సత్యమేవముపి సా
ద్యదిజ్ఞాన యజ్ఞస్తుత్యర్థం ప్రకరణంనస్యాదత్రతు సమ్యగ్దర్శనం జ్ఞాన యజ్ఞశబ్దిత
మనేకాన్ యజ్ఞశబ్దితాన్ క్రియా విశేషానుపన్యస్య శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్
జ్ఞానయజ్ఞఇతి జ్ఞానయజ్ఞంస్తౌతి।అత్రచసమర్థమిదం వచనంబ్రహ్మార్పణ మిత్యా
దిజ్ఞానస్య యజ్ఞత్వసంపాదనే యేశ్వర్పణాదిషు ప్రతిమాయాం విష్ణాదిదృష్టివత్
బ్రహ్మదృష్టిః క్షిప్యతే నామాదిష్వివచేతి బ్రువతేన తేషాం బ్రహ్మవిద్యో
క్త్యేహవివక్షితా అర్పణాదివిషయత్వాత్ జ్ఞానస్యనచ దృష్టిసంపాద జ్ఞానేన
మోక్షఫలంప్రాప్యతే బ్రహ్మైవతేన గంతవ్యమితి చోచ్యతే। విరుద్ధంచ సమ్య
గ్దర్శన మంతరేణ మోక్షఫలం ప్రాప్యతఇతి ప్రకృతవిరోధశ్చ సమ్యగ్దర్శనంచ
ప్రకృతం కర్మణ్యకర్మయః పశ్యేదిత్యత్ర అంతేచ సమ్యగ్దర్శనస్యైవ ఉపసం
హారాచ్ఛ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః। జ్ఞానంలబ్ధ్వాపరాంశాం
తిమిత్యాది నాసమ్యగ్ దర్శనస్తుతి మేవ కుర్వన్నుపక్షీణోధ్యాయః ఇతి ను
పపన్నంతస్మాద్యథావ్యాఖ్యాతార్థఏవాయం॥

తాత్పర్యము.

చేయబడుచున్న కర్మము ఫలమును కలుగజేయకయే ఏరీతిగా నశించు
చున్నదనిన్ని బ్రహ్మవేత్త చేయుకర్మము ఏకారణముచేత కర్మము కాదనిన్ని అర్జ
నుడు అడుగునేమోయని తలచి కృష్ణుడు ఈశ్లోకములో సమాధానము చెప్పు
చున్నాడు. సర్వము బ్రహ్మమను జ్ఞానముకలుగగానే కర్మమునకు కారణమగు
అవివేకము నశించును. అందువలన వేత్తయగువాని కర్మము కర్మముకాదు. మరి
న్ని బ్రహ్మవేత్త లోకసంగ్రహము కొరకు కర్మమును చేయుచున్నను స్రుక్స్రువాది
కి మంతయును బ్రహ్మమే అను బుద్ధితో యజ్ఞకర్మమును చేయుచుండుట చేత అది
కర్మము కాదని కృష్ణుడు చెప్పుచున్నాడు. బ్రహ్మవేత్తయగు వాడు బ్రహ్మము

కంటె వేరైనది యేదియును లేదు గనుక హవిస్సు అగ్నియందు సమర్పించుటకు సాధనములగు స్రుక్స్రువాదులు బ్రహ్మమని తెలిసికొనుచున్నాడు. ముత్యపుచిప్పయందు రజతాభావమును ఏవిధముగా చూచునో ఆరీతిగానే బ్రహ్మవేత్త స్రుక్ స్రువాదులను ఆత్మకంటె భిన్నమైన పదార్థముగా జూడడు. బ్రహ్మార్పణము అను తసమస్త ప్రయోగమందు అర్థమేమనగా లోకదృష్టిని అర్పణముగా నూహింపబడిన పదార్థము బ్రహ్మవేత్తకు బ్రహ్మమే యగుచున్నది. హోమద్రవ్యములగు ఘృతాదులు బ్రహ్మమే, బ్రహ్మగ్నౌ అనునది సమస్తపదం అగ్నికూడా బ్రహ్మమే, బ్రహ్మస్వరూపుడైన యజమానునిచేత బ్రహ్మస్వరూపమగు అగ్నియందు చేయబడు హోమము బ్రహ్మమే. జ్ఞాననిష్ఠగలవానిచేత పొందబడదగిన ఫలముకూడా బ్రహ్మమే. ఈరీతిగా కర్మమునుచేయు బ్రహ్మవేత్తచేతను లోకసంగ్రహము కొరకు బ్రహ్మబుద్ధి చేయబడు కర్మము కర్మము కాజాలదు. సర్వకర్మ సన్యాసియగు బ్రహ్మవేత్త యొక్క బ్రహ్మజ్ఞానమునకు యజ్ఞసంపాదనము అనగా జ్ఞానయజ్ఞముగా చెప్పట బ్రహ్మజ్ఞానమును స్తోత్రము చేయుటకై యున్నదనుట యుక్తము. ఇట్లుకాదేని సర్వము బ్రహ్మమే అయియుండగా స్రుక్స్రుతములు, హవిస్సు, అగ్ని, యజమానుడు హోమకర్మము అనునది మాత్రము బ్రహ్మస్వరూపమని చెప్పట నిరర్థకముగును. దేవత, కరణము, రక్తము, అను భిన్నజ్ఞానము లేకయే లేదు. అయితే బ్రహ్మవేత్తచేయు జ్ఞానయజ్ఞమందు బ్రహ్మబుద్ధిచేత కర్తృకరణాది భేదజ్ఞానము నశింప బడుటచేత వానియొక్క కర్మము అకర్మ మగుచున్నది. బ్రహ్మవేత్తకు క్రియాంకారక ఫలభేద బుద్ధిలేదని గీతలలో "కర్మణ్యభిప్రవృత్తోపి" గుణాగుణే వర్తంతే" నైవకించత్కరోమితి" శ్లోకములలో, చెప్పబడినది. బ్రహ్మవేత్త మూఢునివలె కర్మమునందు ప్రవృత్తిగలవాడుగా నున్నను బ్రహ్మబుద్ధిచేత నశింప జేయబడిన ద్వైతబుద్ధి గలవాడగుటచేత వానికర్మము అకర్మమగుచున్నదనుటకు మరియొకనిదర్శనము కలదు. లోకములో కామాగ్ని హోత్రము చేయువానికి కామము నశించిన పిదప ఆఅగ్ని కామాగ్ని కాకపోవుచున్నది. మరియును బుద్ధిపూర్వకముగాను చేయబడు కర్మములకు ఫలభేదము గలిగియున్నది. ఈశ్లోకమునకు కొందరు వేరుగా వ్యాఖ్యానము చేయుచున్నారు, ప్రతిమాదులయందు బ్రహ్మబుద్ధి గలిగి విష్ణుబుద్ధియును రామాదినామములయందు బ్రహ్మబుద్ధియును కలిగియున్నట్లు యజ్ఞకరణాదులయందు బ్రహ్మబుద్ధి

గలిగికర్మము చేయవలయును. బ్రహ్మమునందు స్రుక్ స్రువాదిబుద్ధిగలుగుచుండ లేదనియును ఇచ్చట భేదబుద్ధిలేదనియును చెప్పుచున్నారు. ఈవ్యాసము సరికాదు, జ్ఞానయజ్ఞమును స్తోత్రముచేయుట శ్లోకము ప్రవర్తించినది, ఈప్రకరణములయందు అనేక యజ్ఞములను చెప్పి (అ, 4.33 శ్లోకములో) జ్ఞానయజ్ఞమును చేయవలయును. ఈఆత్మ యజ్ఞము వలననే సర్వకర్మ పరిత్యాగము జన్మకర్మ నివారణ మోక్షప్రాప్తి, బ్రహ్మైవాహం భవతి॥ ఇతిమోక్షః॥

శ్లో॥ గతసంగస్య ముక్తస్య, జ్ఞానావస్థిత చేతసః
3 యజ్ఞాయాచరతః, కర్మ సమగ్రం ప్రవిలీయతే॥

టీక: గతసంగస్య=అభిమానము లేనివాడును, ముక్తస్య=(కామక్రోధాదిమూలమగు సంసారమునుండి) విడువబడినవాడును, జ్ఞానవాస్థితచేతసః=బ్రహ్మజ్ఞానమందు నిలచియున్న చిత్తముగలవాడును, యజ్ఞాయ=విష్ణుప్రీతి కొరకు, ఆచరతః=(యజ్ఞాదికర్మమును) ఆచరించుచున్నవాడును (అయిన) అస్య=ఈబ్రహ్మజ్ఞానియొక్క, కర్మ=కర్మము, సమగ్రము=ఫలముతో గూడ, ప్రవిలీయతే=నశించుచున్నది.

COM_భాష్యం.

త్యక్త్వా కర్మఫలాసంగ మిత్యనేన శ్లోకేనయః ప్రారబ్ధకర్మాసన్ యథానిష్క్రియ బ్రహ్మాత్మదర్శన సంపన్నస్యాత్తథా తస్యాత్మనః కర్తృకర్మ ప్రయోజ నాభావదర్శినః కర్మపరిత్యాగే ప్రాప్తే కుత శ్చిన్నిమిత్తాత్త సంభవే సతి పూర్వవత్ తస్మిన్ కర్మణి అభిప్రవృత్త శ్యాపినైవకించిత్కరోతి స ఇతికర్మాభావః ప్రదర్శితః యస్యైవం కర్మాభావోదర్శిత తస్యైవం॥ గతసంగస్యేతి॥ గతసంగస్య సర్వతోనివృత్త సంగస్యయతేః ముక్తస్యనివృత్త ధర్మాధర్మాది బంధనస్య జ్ఞానవాస్థితచేత సఃజ్ఞాన ఏవావస్థితం చేతో యస్యసోయం జ్ఞానవాస్థితచేతాః తస్యయజ్ఞాయ యజ్ఞనివృత్త్యర్థ మాచరతో నిర్వర్తయతః కర్మసమగ్రం సహాగ్రేణఫలేన వర్తత ఇతి సమగ్రంకర్మతత్సమగ్రంప్రవి లీయతేవినశ్యతీత్యర్థః।

తాత్పర్యము.

లోకములో యేమానవుడు ప్రారబ్ధకర్మము కలవాడగుచు ఎప్పుడు నిష్క్రియ బ్రహ్మాత్మజ్ఞానము గలవాడగునో అప్పుడు ఆత్మకు కర్తృత్వకర్మము వలన ప్రయోజనము లేదని తెలిసికొనుచున్న యీబ్రహ్మజ్ఞానికి ఒకవేళ యే

దో యొక కారణముచేత కర్మపరిత్యాగము సంభవింపక పోవుచుండగా బ్రహ్మ జ్ఞానము కలుగునప్పటివలెనే కర్మమునందు ప్రవర్తించినప్పటికిని కర్మఫలాభిలాషను వదలుకొని ప్రవర్తించినయెడల ఏకర్మమును చేయనివాడే అగుచున్నాడని అ॥ 4 శ్లో॥ 20 త్యక్త్వాకర్మ ఫలాసంగం॥ అను శ్లోకముచేత తెలియజేయబడెననియును అట్లు కర్మఫలాభిలాషను వదలినవానిని గురించియే యీ శ్లోకమునుకూడ భగవంతుడగు కృష్ణుడు చెప్పుచున్నాడనియును తెలియవలయును అయితే జ్ఞానమునే కోరుచున్నవానియొక్క జ్ఞానమునకు భగవత్ప్రీతి కొరకు ఆచరించుచున్న కర్మముమాత్రము ప్రతిబంధకముకాదా అని శంకింపక భగవత్ప్రీతికొరకు చేయబడుచున్న యజ్ఞాది కర్మము ఫలముతోగూడ నశించిపోవుచున్నదని యెరుంగవలయును.

శ్లో॥ యదృచ్ఛా లాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః।
సమస్సిద్ధావసిద్ధౌచ కృత్వాపిననిబధ్యతే॥

టీక యదృచ్ఛా లాభసంతుష్టః = అయాచితముగా సంభవించిన యాహారపదార్థములలో తృప్తిపొందినవాడును, ద్వంద్వాతీతః = శీతము, ఉష్ణము మొదలుగాగల జంటలను అతిక్రమించినవాడును, విమత్సరః = మాత్సర్యము లేనివాడును, సిద్ధౌ = (ఆహారాదులు అప్రయత్నముగా) సిద్ధించుటయందును, అసిద్ధౌ = (ఆహారాదులు అప్రయత్నముగా) సిద్ధింపక పోవుటయందును, సమః = సమానమైన బుద్ధిగలవాడును, (అగువాడు) కృత్వాపి = (భిక్షాటనము మొదలుగాగల కర్మలను) చేసినను, నవిబధ్యతే = (సంసారముచేత) కట్టబడడు.

COM-భాష్యం

త్యక్తసర్వపరిగ్రహస్య యతేః అన్నాదేశరీరస్థితి హేతోః పరిగ్రహస్యాభావాత్ యాచనాదినా శరీరస్థితి కర్తవ్యతాయాం ప్రాప్తాయాం॥ శ్లో॥ అయాచితమ సంక్లిప్త ముపపన్నం యదృచ్ఛయేత్యాది నావచనేనాను జ్ఞాతం యతేఃశరీరస్థితిహేతోరన్నాదేఃప్రాప్తిద్వారంఆవిష్కుర్వన్నాహా యదృచ్ఛేతి యదృచ్ఛా లాభసంతుష్టః అప్రార్థితోపనతోలంభో యదృచ్ఛాలాభః తేనసంతుష్టః సంజాతాలయం ప్రత్యయః । ద్వంద్వాతీతః ద్వంద్వైశ్శీతోష్ణాది భిరభిహన్య మానోఽప్యవిషణ్ణ చిత్తఃద్వంద్వాతీత ఉచ్యతే। విమత్సరఃవిగతవిమత్సరః నిర్వైరబుద్ధిః సమస్తుల్యోయదృచ్ఛా లంభస్య సిద్ధావసిద్ధౌచయో హర్షవిషాదౌ

యతిరన్నాదేః శరీరస్థితిహేతోః లాభాలాభయోస్సమః హర్షవిషాద వర్జితః కర్మాదావకర్మాది దర్శీయథాభూతాత్మ దర్శీనవినిష్పన్న శరీరస్థితిమాత్ర ప్రయోజనే భిక్షాటనాదాకర్మణి శరీరాదినిర్వర్త్యే నైవకించిత్ కరోమ్యహం గుణాగుణేషు వర్తంత ఇత్యేవంసదా పరిసంచక్షాణః ఆత్మనః కర్తృత్వాభావం పశ్యన్ నైవకించిద్భిక్షాటనాదికం కర్మకరోతి లోకవ్యవహారసామాన్య దర్శనేనతు లౌకికైరేవ ఆరోపితకర్తృత్వే భిక్షాటనాదౌ కర్మణికర్తాభవతిస్వానుభవేనతు శాస్త్రప్రమాణజనితే నాకర్తైవస యేవం పరాధ్యారోపిత కర్తృత్వ శరీరస్థితిమాత్ర ప్రయోజనం భిక్షాటనాదికం కర్మకర్తృత్వాపిననిబధ్యతే।బంధహేతోః కర్మణఃసహేతు కస్యజ్ఞానాగ్ని నాదగ్ధత్వాదిత్యుక్తానువాదయేనైషః॥

యదృచ్ఛాలాభః అయత్నప్రాప్తోలాభః "ప్రారబ్ధవశాత్ స్వతయేవ ప్రాప్తః అసాధునావాసాధునావాదత్తః శుద్ధో ఽ శుద్ధోవా అల్పో ఽ నల్పోవా అన్నాది."।

తాత్పర్యము.

సమస్తవస్తు సంగ్రహము విడచిపెట్టిన యతికి శరీరస్థితికి కారణమైన అన్నాదికముయొక్క పరిగ్రహము లేకపోవుట వలన యాచనమొదలగు వానిని చేసి శరీరమును నిలుపుకొనవలసి యున్నది. అట్టి అన్నాదికములను గ్రహించు మార్గమును కృష్ణుడీశ్లోకములో చెప్పుచున్నాడు మరియును అప్రయత్నముగా లభ్యమైన దానితో తృప్తిపొందిన వాడును, శీతోష్ణాది ద్వంద్వములను అతిక్రమించిన వాడును, దేనియందును వైరబుద్ధి లేనివాడును అప్రయత్నముగా అన్నాదికము సిద్ధించినను సిద్ధింపక పోయినను సమబుద్ధి కలవాడును అయిన ముముక్షువు కర్మాదికమునందు అకర్మాదికము చూచువాడును, కూటస్థాత్మ నిష్ఠుడును అయి శరీరము నిలుచుట మాత్రమే ప్రయోజనము గాగలదియును శరీరాదులచే నెరవేర్ప దగినదియును అయిన భిక్షాటనాది కర్మమునందు అ 5 శ్లో॥ 8 "నైవకించిత్కరోమితి" "అ 3 శ్లో॥ 28 గుణాగుణేషు వర్తంతే" (నేను దేనిని చేయువాడను గాను, ఇంద్రియములు విషయములయందు ప్రవర్తించుచున్నవి.) అని సర్వకాలముల యందును స్పష్టముగ జెప్పుచు తనకర్తృత్వమును లేకపోవుటను చూచుచు, భిక్షాటనము మొదలగు కర్మములతో దేనిని జేయుచుండ లేదని యెరుగవలయును. ముముక్షువగు యతికి అవివేకులతో గూడ స్నానపూచ మన్నాది వ్యవహారము సమానముగానే కనబడుచుండుట వలన

దాని ననుసరించి అవివేకులచేత ఆరోపింపబడిన కర్తృత్వభోక్తృత్వములు కలవాడగుట వలన విద్వాంసుడు గూడ లోకదృష్టిచేత భిక్షాటనాదికమునందు కర్తృత్వము కలవానివలె గనబడుచున్నప్పటికిని శాస్త్రప్రమాణముచేత కలిగిన స్వానుభవముచేత అకర్తృత్వాది సంధానమే కలిగియుండుట వలన భిక్షాటనాది చేష్టలయందుగూడ కర్తృత్వము లేనివాడే అగుచున్నాడని యెఱుగవలయును. సహేతుకమును బంధహేతుకమును అయిన కర్మము జ్ఞానాగ్నిచేత కాల్పబడి యుండుటవలన కర్మముచేత బద్ధుడుకాడు

శ్లో॥ నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం॥

టీక. నిరాశీః=ఆశలు లేనివాడును, యతచిత్తాత్మా=నియమింపంబడిన చిత్తమును, దేహమును కలవాడును, త్యక్తసర్వ=పరిగ్రహః=విడువ బడిన సకల వస్తుసంపాదనము గలవాడును, శారీరం కేవలం=శరీరం నిలుచుటకు మాత్రము తగిన, కర్మ=కర్మమును, కుర్వన్=చేయుచున్న వాడును, (అయినవాడెవ్వడు) కిల్బిషం=(పుణ్యపాపములైన) సంసారమును (లేక) బంధమును, నప్రాప్నోతి= పొందడు..

Com.-భాష్యం.

యః పునః పూర్వోక్తవిపరీతః ప్రాగేవ కర్మారంభాత్ బ్రహ్మణి సర్వాంతరే ప్రత్యగాత్మని నిష్క్రియే సంజాతాత్మదర్శనస్సదృష్టాదృష్టేష్టవిషయాశీర్వివర్జితతయా దృష్టాదృష్టార్థే కర్మణి ప్రయోజన మపశ్యన్ ససాధనం కర్మ సన్న్యస్య శరీర యాత్రామాత్రచేష్టో యతిర్జ్ఞాననిష్ఠో ముచ్యత ఇత్యేతమర్థం దర్శయితుమాహ నిరాశీరితి। నిరాశీః నిర్గతా ఆశిషో యస్మాత్ స నిరాశీః యతచిత్తాత్మా చిత్తమంతఃకరణం ఆత్మా బాహ్యః కార్యకారణసంఘాతః తావుభావపియతౌ సంయతౌ యేన స యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః త్యక్తః సర్వపరిగ్రహో యేన సః శారీరం శరీరస్థితిమాత్రప్రయోజనం కేవలం తత్రాప్యభిమానవర్జితం కర్మకుర్వన్ నాప్నోతి న ప్రాప్నోతి కిల్బిషం పాపమనిష్టరూపం ధర్మంచ ముముక్షోరనిష్టరూపత్వాత్ ధర్మోపి కిల్బిషమేవ తస్మాత్తాభ్యాం ముక్తో భవతి సంసారాన్ముక్తో భవతీత్యర్థః। శారీరం కేవలం కర్మేత్యత్ర కిం శరీర నిర్వర్త్యం శారీరం కర్మాభిప్రేతం ఆహోస్విత్ శరీరస్థితిమాత్ర ప్రయోజనం శారీరం కర్మేతి కించాతః యది శరీరనిర్వర్త్యం శారీరం కర్మ యది వా శరీరస్థితిమాత్ర

ప్రయోజనం శారీరం కర్మేత్యుచ్యతే యదా శరీరనిర్వర్త్యం శారీరంకర్మాభిప్రేతంస్యాత్ తథా దృష్టాదృష్టప్రయోజనం కర్మప్రతిషిద్ధమపి శరీరేణకుర్వన్నాప్నోతి కిల్బిషమితి బ్రువతో విరుద్ధాభిధానం ప్రసజ్యేత శాస్త్రీయంచ కర్మదృష్టాదృష్ట శరీరేణకుర్వన్ నాప్నోతికిల్బిషమిత్యపిచ బ్రువతోఽప్రాప్తప్రతిషేధ ప్రసంగః శారీరంకర్మకుర్వన్నితి విశేషణాత్ కేవలశబ్దవాచ్యాకుర్వన్ నాప్నోతి కిల్బిషమిత్యుక్తం శాస్త్రతోఽపి వాఙ్మనోభ్యాం విహితానుష్ఠానపక్షే కిల్బిషప్రాప్తివచనం విరుద్ధమాపద్యేత ప్రతిషిద్ధ సేవాపక్షేపి భూతార్థానువాదమాత్ర మనర్థకంస్యాత్ యదాతు శరీరస్థితి మాత్రప్రయోజనం, శారీరకర్మాభిప్రేతం భవేత్తదా దృష్టాదృష్టప్రయోజనం కర్మవిధి ప్రతిషేధగమ్యం శరీరవాఙ్మనోనిర్వర్త్య మన్యదకుర్వన్ స్తైరేవ శరీరాదిభిః శరీరస్థితిమాత్రప్రయోజనం కేవలశబ్దప్రయోగాదహంకరోమిత్యభిమానవర్జితః శరీరాదిచేష్టామాత్రం లోకదృష్ట్యా కుర్వన్నాప్నోతి కిల్బిషమిత్యేవంభూతస్య పాపశబ్దవాచ్య కిల్బిషప్రాప్త్యసంభవాత్ కిల్బిషం సంసారం నప్రాప్నోతి జ్ఞానాగ్నిదగ్ధకర్మత్వాత్ అప్రతిబంధేన ముచ్యతఏవేతి పూర్వోక్త సమ్యగ్దర్శనం ఫలానువాదఏవైషః ఏవంశారీరం కేవలం కర్మేత్యస్యార్థస్య పరిగ్రహే నిరవద్యం భవతి।

తాత్పర్యము.

ఏమానవుడు కర్మములను ఆరంభించకముందే సర్వాంతరుడును ప్రత్యగాత్మస్వరూపుడును నిష్క్రియుడును అయిన బ్రహ్మము నేననియెడు జ్ఞానము కలవాడగునో అట్టివాడు ఇహముత్రార్థఫలభోగ విరాగుడగుటచేత, అట్టిఫలమును కలుగజేయు కర్మములను ప్రయోజనములేనివి తలచుచున్నవాడగుచు కామసంకల్పములతో గూడ కర్మములను విడచిపెట్టి శరీరమునిలుటకుమాత్రము తగినకర్మములను చేయువాడును, యతియును, జ్ఞాననిష్ఠుడును, అగుచు ముక్తుడగునని తెలియజేయుటకు కృష్ణుడు ఈశ్లోకమును చెప్పుచున్నాడు.

జ్ఞాని కామసంకల్పములతో గూడ కర్మములనువిడిచిపెట్టి శరీరమునిలుచుటకు మాత్రము తగిన కర్మములను జేయుచు అట్టికర్మములుచేయుచు అట్టికర్మములందు అభిమానమునుఅనగా ఆదరమునువదలి ఆత్మజ్ఞానమునందుమాత్రమే ఆదరమును కలిగియుండును. "శరీరం కేవలంకర్మ" అనుచోట శరీరముచేత నెరవేర్పదగినదని చెప్పినయెడల దోషముకలదు. శాస్త్రప్రతిషిద్ధకర్మముకూడ

శరీరముచేత నెరవేర్పబడవచ్చును. అట్టికర్మమును జేయుచు పాపమునుపొంద దని అర్థము వచ్చును. అట్లుచెప్పినయెడల నిషిద్ధకర్మము నాచరింపకూడదని చెప్పిన శాస్త్రమునకుహానివచ్చును. శాస్త్రసమ్మతమగు కర్మమును శరీరముచేత చేసినయెడల శాస్త్రవిహితకర్మమును చేయుచున్నవాడు పాపమును పొందడని చెప్పినట్లగును. ఇందువలన అప్రాప్తప్రతిషేధమను దోషముగలుగును. అనగా విహితకర్మముచేయుటవలన కిల్బిషములు గలుగునని యెక్కడను చెప్పబడక యుండగా చెప్పబడియున్నట్లు తలచుకొని అట్లుకాదుసుమీ అని చెప్పినట్లగును. 'కేవల' శబ్దప్రయోగము వలన, శరీరముచేత నెరవేర్పబడినది (శారీరమ్) అని చెప్పినయెడల ధర్మార్థములను పేరుగలశాస్త్రవిహితనిషిద్ధకర్మములను వాక్కు చేతను మనస్సుచేతను చేయుటవలన ముముక్షువగువాడు కిల్బిషమును పొందును అని చెప్పినట్లగును. వాక్కుచేతను మనస్సుచేతను విహితకర్మమును జేయుటవలన కిల్బిషప్రాప్తియగునని చెప్పుటవలన జపాదులను చేయవలసినదను శాస్త్రమునకు విరోధమును, ప్రతిషిద్ధకర్మమును చేసినయడల కిల్బిషప్రాప్తియగునని చెప్పినయెడల అప్రాప్తప్రతిదోషమును కలుగును. కాబట్టి శారీరమనగా శరీరముచేత నెరవేర్పదగినది అను అర్థము యుచితముగనుండ లేదు. మరియును శరీరము నిలచియుండుటకు మాత్రముతగినది (శారీరం) అని చెప్పిన, యతి శరీరముచేతను, వాక్కుచేతను, మనస్సుచేతను ఇహామూత్రిఫలకారణమగు శాస్త్రవిహిత నిషిద్ధములైయున ధర్మాధర్మ కర్మములను సాభిమానముతో చేయక లోకదృష్టికి శరీరవాఙ్మనస్సులయొక్క చేష్టామాత్రరూపమైన కర్మమును చేయుచున్నట్లు కనబడుచున్నను తనదృష్టికి ఏకర్మమును చేయుని వానివలెనే యున్నాడు. కనుక కిల్బిషమును పొందడు అని అర్థమిచ్చుచున్నది. అట్టివాడు జ్ఞానాగ్నిచేత కాల్పబడిన సర్వకర్మము కలవాడగుటవలన సంసారమును పొందడు. జననమరణకారణమగుట వలన ధర్మముకూడ ముముక్షుపునకు బాధకారణమై పాపమగుచున్నది.

COM—భాష్యము.

The having, renounced, egoism, in Karma (agency) and the desire for fruits of Karma (ఫలాసంగం) being every, content and seeking No, rest any where, does not really do any Karma, although engaged in it.

COM—1 భాష్యము.

Body devoid of all attachments and egoism in the form. I do does not incu sin since it is impossible that such a man can do evil acts known as sin he will not get into the sin of samsara he is said to be completely emancipated without any impedement as he has burnt up all. Karma by the fire of knowledge. So this verse simply reetuates the results of realisation already described. Thus the expression by mere bodily action as explained above becomes faultcess.

ఆశిషః — నైమయుక్త్యః కామనాః

దృష్టప్రయోజనం — శాకిర్యాదికంకర్మ

అదృష్టప్రయోజనం స్వర్గసాధనం జ్యోతిష్టోమాదికంకర్మ

If the expression కేవలంశారీరం is taken to mean "performed merely by means of the body" the sanyasins who do karma (జపాదికర్మ) by speech and mind would have to incur sin.

యతచిత్తాత్మా:—ఆత్మాదేహః యతౌ సంయతౌ చిత్తాత్మానౌ యేన i. e., one who has controlled the mind and body. (ఆత్మా) or ఆత్మా means the self యతసంస్థాపితంచిత్తం ఆత్మన్యేవ సర్వదినాత్మాయేన i. e., one who has centred his mind on the self alone.

COM—2 భాష్యము.

He who, unlike the one just spoken of even before engaging in action, has realised himself as identical with Brahma, the actionless and the resident in all as the Prathyagathma who having cast of all desires of the objects of pleasure visible and invisible and thereby finding no object to gain from doing karma intended to yield the visible and the invisible fruits abandons all karma with all its accessories except action necessary for the bare sustenance of the body, is liberated being a devotee of knowledge. To teach this the lord says "నిరాశీ నిరాశీః" is one from whom desires have gone away; చిత్త mind is the inner sense; ఆత్మ is the external body the aggregate of causes and effects; one who has controlled the mind and the body is. యతచిత్తాత్మా The vathi above spoken of doing karma for the bodily sustenance without any egoism in so doing does not incur sin in the shape of evil and Brahma. Even Brahma (good action) is equally a sin in the case of one desirous of moksha, as it is the cause of bondage what does the expression "శారీరంకేవలంకర్మ" "mere bodily karma" does it mean karma performed by the body only or karma performed for the mere bodily maintenance? One may say of what avail is the discussion whether bodily karma means karma performed by means of body only or karma performed for the mere bodily sustenance. The reply is as follows—If the word శా

bodily karma are taken to mean karma done by means of the body only this inconsistency would wise that he who performs, by means of the body the which is karma prohibited and is productive of visibls or invisible results would not incur sin. If the word bodily karma are taken to mean karma done by means of the body the fault of contradicting what is not necessary to do so would wise namely that he who performs by means of the body karma sanctioned by the sastra and productive of visible or invisible results would not incur sin the use of the attributive expression శారీరం doing bodily కర్మ and of the word mere కేవలం would imply that he who performs karma lawful and known as dharma and adharma, by speech and thought would incur sin. Here the inconsistency of incurring sin would arise in the case of performing the lawful karma by means of speech and thought. Again to say that he who performs unlawful karma by means of speech and thought would incur sin, is subject to the fault of unnecessarily reiterating what has already been said. If the expression bodily action is understood in the sense of action done for the mere bodily maintenance than the sense of the expression comes to this. He who does no other, act, enjoined as lawful or prohibited as unlawful by the sastra and productive of results visible and invisible by means of thought, word and deed and who deed speech and thought performs in the vicur of the world just those acts necessary for the mere sustenance of the Adharma whose mind is steadfast in the knowledge of the self and who does karma for the sake of yagna, his karma with its results will pass into nothing.

COM—3 భాష్యము.

అభిప్రవృత్తః engaged in action.

ధర్మస్యబంధకత్వ—Adharma being a bad karma is a bondage. How is the dharma or righteous karma sanctioned by the sastra a cause of bondage? For a man desirous of 'Moksha' good deeds also are the cause of bondage. Good karma yields good results and leads to good worlds. The performer of good karma must re-incarnate to experience the fruits of good karma. That which causes brathi and beath is a bondage and samsara; so to a literated man good deeds also are bondage, సమగ్రం—అగ్ర means the end ! the end of karma is its fruits the expression means with its results యజ్ఞాయ for the sake of Iswara (పర మేశ్వరారాధనార్థం ధర్మతో వారాయణస్వరూపత్వాత్ it is said యజ్ఞోవైవిష్ణుః yagna is verily Vishnu ప్రవిలీయతే attains the state of no action.

అకర్మత్వాభావాదితి—

It has been said in the verse having abandoned attachment for the fruit (ఫలాసక్తి) that a man who having first started with karma

subsequently realised the identity of the self with the actionless Brahma, and sees the absence of the distinctions of agency action and results in the self but who though competent to abandon karma would still continue to do it as before for some reason does nothing at all as shown in, he does nothing. It is about this man who has been described as doing nothing that the lord says in this verse, from whom attachment in all directions has gone away who is freed from the bondage of dharma and satisfied with what has been gained without effort having risen above the pairs of opposites being free from covetousness and remaining the same in success and failure one does not become bound thought engaged in action...........22.

COM—4 భాష్యము.

కర్మఫలాసంగం—This may be explained in two ways కర్మణితత్ఫలేచ ఆసక్తిం (కర్మయందును తత్ఫలమునందును) (2) కర్మఫలో దేహః తత్రాసంగం body is the fruit of karma; attachment for the body is అసంగం as కర్తా భోక్తా, వక్తా శ్రోతా, ద్రష్టాహమితి తృప్తః నిత్యతృప్తః—నిత్య may mean always; or నిత్యేన ఆనందైకరసేన స్వాత్మనా సాక్షాత్కృతేన తృప్తః.

దృష్టాదృష్టః—దృష్టఫలం is wealth prosperity &c., అదృష్టఫలం is the fruit of swarga &c., it by the force of past karma, the knower of self has to do the karma of begging he must not have egoism in the act. The difference between an enlightened man who engages himself in action and the ignorant man who does karma is the absence of egoism and attachment for the karma and its fruits in the case of the former experience as based upon the authority of the sastra he is not the agent at all. Although such a man thus does the acts of begging &c. With the mere object of sustaining his body in which agency is imputed to him others he is not really bound for he has burnt up in the fire of knowledge all karma with its cause which is the cause of bondage. All this is only a repetition of what has been said before.

అన్నాదేః—the term ఆది includes పాదుక, ఆచ్ఛాదనాని i. e., sandals umbrella &c.

లోకవ్యవహారసామాన్య—లౌకికైః అజ్ఞైః స్వవ్యవహారవ్యవస్థాయా సమః భోజనాది కర్తృత్వస్య విదుషాం సామాన్యదర్శనాత్ :—

The ignorant people impute agency to the acts of vathi for he seems to do such acts as eating i. e., like the generality of man kind.

యదృచ్ఛాలాభః—అయాచ్ఞప్రాప్తో లాభః ప్రారబ్ధవశాత్ స్వయమేవప్రాప్తః అసాధుర్వా సాధుర్వా భక్తః శుద్ధోఽశుద్ధో వా అల్పోఽనల్పో వా అన్నాదిః.

COM—5 భాష్యము.

As the sage who has given up all his possessions does not posses even things such as foods &c. Which are necessary for the sustenance of the body it follows that he has to maintain his body by begging &c, The lord points out to yathi the ways of acquiring food &c., which are necessary for the maintenance of the body as approved in the following text.

What is not begged for what is not previously secured what has been obtained without effort. He who has said to himself enough with what has been—acquired unasked who is not afficted in mind when troubled by the pairs of opposites such as heat cold &c., who is free from the feelings of envey and enmity and who is even both in the acquisition or loss of what he might get without efforts the vathi of description being free from joy or sorrow for success or failure in acquiring what is necessary for the sustenance of the body seeing inaction in action and vice versa being ever devoted to the realisation of the real self having engaged the body &c., in the act of begging with the object of mere sustaining the body with the notion of non-agency as in " I do nothing at all the senses act upon things and thus realising non-agency does not really act even in the act of begging. As he seems to be the kartha of the action of begging &c., as in the case of the generality of men agency is imputed to him by the ordinary people. But from his own point of.

The man who sees in-action in action becomes, liberated from karma by reason of the every realisation of in action, abandons, all karma, just exerting for the bare sustenance, of life and engages, in no karma although he had engaged himself in action before the said realisation on the other hand a man who has been performing karma may at any subsequent time attain the realisation of the self. He will then renounce all karma with its accessaries seeing no object to gain by that karma. He though unable to renounce karma for some reason and though engaged in action as before with a view to set an example to the world devoid of any attachment for the fruits and as such finding no object of his own to gain in the action does not really do any thing, His action is really as good as in action as all his actions are burnt up by the fire of knowledge. To show this sense the lord says "త్యక్త్వా" He who has given up egoism in action and attachment for the fruits by reason of his knowledge above referred to, who is ever content having no desire for the sensuous enjoyments, who seeks no reliance on anything whereby to gain any object of his own i.e., who seeks for no means of acquiring the desirable fruits visible and invisible for want of any selfish object in view who abandons all karma with all its

helps but who for some reason, finding it impossible to retire from action and with a view to benefit the world or avoid the censure of the pious men engages himself in work as before does not really do karms as he is endowed with (the wealth of) the realisation of the actionlesa self.

' It is here stated why the karma performed by the man of the above description is entirely lost without producing its results.

The knower of Brahma views the instrument with which the oblations are powered into the fire, as one with Brahma i. e., does not see it as having an existence distinct from that of the self, just as silver is not realised as having a separate existence from that silver in the above illustration is only the mother of pearl in the uncompounded expression బ్రహ్మార్పణం what is regarded by the ordinary people as the instrument of oblation is in the eye of the knower of Brahma only Brahma, Brahma is the oblation of the clarified butter &c. i. e., what is looked upon as the oblation is only Brahma to the knower of Brahma బ్రహ్మాగ్నౌ is a compound expression meaning that the fire in which oblations are offered is nothing but Brahma. The oblations are pouered by Brahma i. e., the agent who offers the oblations is no other than Brahma. The act of offering is no other than Brahma the result to be attained by him whose mind is centred in the realisation of karma as Brahma is nothing but Brahma. Thus the karma performed by one who does it that the world might follow him is really no karma as it has been effected by the realisation of karma as Brahma. This being so this treatment as 'yajna' on knowledge of one has who retired from action, who has abandoned all karma and has realised this self; with a view to erdogese the knowledge, is quiet appropriate here. The will non-auxiliaries such as the instrument &c. i. e., in the actual sacrifice are only Brahma to him who has realised the highest self which is Brahma; the individual self in him, otherwise it is objectless to mention specifically the auxiliaries or the sacrifice as Brahma therefore to the enlightened man who knower all this is Brahma, all action ceases to exist, by reason of the absence of the egoism of agents all so absence notion indeed no karma known as 'yajna' is possible in the absence. All karma such as the 'Aghnihotra' &c. sacrifice obliterated by reason of the accessories of sastric verses. కర్మణ్యభిప్రవృత్తోఽపి (Ad. 4 of 20) గుణాగుణేషు వర్తంతే (Ad. 3 of 28) నైవకించిత్ కరోమి (Ad 5 of 8) Thus showing the lord has tried to be such whome the desire disappear. Performed knowingly. Here also the karma of the enlightened man appearances become no by karma by the idea of their begging Brahma it is properly dissolves (Ad. 4 V 23). It is snch a man karma be found anything for like any Brahma perform whatever

things extolling deep anywhere though of any seium senaked for the commenced for any this verse is to be interpreted as commented upon.

Free from all desires having controlled the mind and body having abandoned the acquisition of all things doing only bodily action he does not incur sin.

The means by which the oblation are offered is Brahma the oblation is Brahma. The act of offering the oblation into the fire of Brahma by Brahma, the fruit to be reached by one intent upon Brahma karma is Brahma.

For him who has lost all attachment, who is liberated, whose mind rests on knowledge and who acts for the sake of sacrifice, all karma is wholly destroyed.

ఈగ్రంథముపై కొన్ని అభిప్రాయములు.

శ్రీమహాఋషి ప్రోక్తత్రిభాష్య మూలాభిప్రాయమును చక్కఁగ గ్రహించి యందలి యందములైన తత్త్వవిషయములన్నియు ఆంధ్రాద్వైత తత్త్వ గ్రంథములు నియమితము కావుననే నానికన్ననిది మేలుగానున్నది. మాతృభాషయందు నాగరలిపితోను ఆంధ్రలిపితోను తత్త్వసూక్ష్మములయందు వ్రాయబడియున్నది. సుఖకరమైన మాటలపొందికలవలనను గ్రంధము చదువుటకింపునున్నది. కఠినపదములు గాడంబరము దీర్ఘతరసమాసములు లేక గహోచితములగు పదములచే మనోజ్ఞమై భవబంధవిముక్తమై యున్నది. సంశయభావన విపరీతభావనలు విరుపులు కలకలు రసభంగములు లేక యలలులేనిసముద్రమున ప్రయాణముచేసినట్లుగా మృదువుగానున్నది. నైటు వేదాంతగ్రంథములనేకములున్నను మహాఋషిప్రోక్తమై త్రిభాష్యసారవంతమైన నీగ్రంథ వ్రాతప్రతిచూచితిని. ఈగొప్పగ్రంథము శ్రీమహాయోగినీగారు విస్తారమై అద్వైత విచారణ త్రిభాష్యతత్త్వమునకు కీర్తితెచ్చుచున్నది. ఇది యాంధ్రభాషా గ్రంథములలో శ్రేష్ఠమైనది.

సిద్ధాంతి శివశంకరశాస్త్రి.

ది 8-6-1927 సం॥

బెజవాడ.

శ్రీమహాఋషిని ఘంటిత యోగశాస్త్ర గ్రంథోపోద్ఘాతాయాం శాస్త్రావులపల్లి సూర్యనారాయణయోగినీ నిజాచార్యకృపాల బద్భజ్ఞానేన సకలజనానాం అద్వైతాబి ముఖ్యతయా తద్దేవగురుమంత్రాను సంధానేన కృతార్థతాం కర్తుం పరమశ్లోకమాసోపాన భూతాయాం సకలవేదవేదాంత శృతిస్మృతి ప్రమాణేతిహాసానాం అవిరోధత్వేన స్థితే సంశయభావేన అశేషహిమాచలాంతవర్తి సకలార్యపరిగ్రహిత ద్వాద్విద్వజ్జనహ్లాదకత్వేపి పురోభాగిపదంగతకు కవిజననిందితయా సదోషవరభాషత్వేపి సారాసారవివేక చతురైః క్షీరనీరవిభాగచ మరాళపాత్రైః సుజ్ఞై సర్వజ్ఞై విద్వత్తమై అత్యాదరణభూతేవ పరిగృహీతయాం సత్యాంపద బ్రహ్మణ నీవారసూకవత్తన్వీ పీతాభాస్వత్తంబూపమా తస్యశిఖాయాం మధ్యేపరమాత్మా వ్యవస్థితః స బ్రహ్మా సశ్శివస్సేంద్రస్సోక్షరః పతమస్స్వరాట్ ఓం తద్బ్రహ్మ ఓం తదీర్వాయుః ఓం తదాత్మా ఓం తత్సర్వం ఓం జ్ఞత్పరోన్నమః అంతశ్చరతి భూతాత్మేషు గుహాయాం విశ్వమూర్తిషు త్వంయరస్త్వం మింద్రస్త్వ రుద్రస్త్వం విష్ణుస్త్వం వషట్కారస్త్వమింద్ర స్త్వం రుద్రస్త్వం బ్రహ్మాస్త్వం ప్రజాపతినమోస్తుసంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరుబాహవే సహనామ్నే పురుషాయశాశ్వతె సహస్రకోటీయుగణేన్నమః. ఇత్యాది ప్రాణశస్త్రైః నామరూపేనేక సర్వేపితత్తముపాసకానాం తతన్నామ రూపేషు యథారుచ్యా ఉపాశితయోగ్యతా శిధ్యతిత్యేతచ్ఛాస్త్రం- ముఖ్యాభిప్రాయః అస్మిన్ స్థంత్తరీయ-

ది 8.1-1998 స॥
బ్రహ్మాపురం.

విశాఖపట్నంజిల్లా
సామీప్య వర్తమన్
షడ్శాస్త్ర పండితా యాంధవతి
బ్రహ్మాపురిం వాశీనాం
నరసింహ శాస్త్రిణాంనమః.

ఈగ్రంథమునుగురించి, షడ్శాస్త్ర పండితసార్వభౌములును, తెనాలి గారిను హైస్కూల్ సంస్కృత పాఠశాలోపాధ్యాయులునగు ఆకెళ్ళ వెంకట శాస్త్రిలవారొసంగిన యభిప్రాయము.

ఆద్యఖిలసనసమాధానేనచేత సాపరంపదం సమీహమానైర్ని రంత రంహ్యాపంగరే సమాతతోనిధి ధ్యాసితుముత్సుకైరారురుక్షుభిసంప్రార్థితేన వేదాంత శాస్త్రార్ణవ కర్ణధారాయితేన విద్వజ్జన సన్నుతేన శ్రీకాట్రావులపల్లి సూర్యనారాయణయోగినీ విరచిత, శ్రీమహాఋషినిఘంటిత యోగశాస్త్రవ్యా ఖ్యానుసారిణి మయాతత్రతత్రవ్యాలోకే ఇయమేతన్నిరంతరద్రష్టూణాం బాలానాం ముక్తవక్తవ్య వివదిష్యమాణాది భేదాభావవతయాంకరతలామలకవత్ప రాత్మ విద్యామాదధతీసతీయథా నిరపేక్షితబాయోగ్రంథ జాలం ముక్తిమా లాంతేతిమన్న్మనః॥

ఇట్లు,

ఆకెళ్ళ వెంకటశాస్త్రి

తెనాలి.

వలయువారు:—

వేల్పూరు శ్రీరాములుగారు,

వేల్పూరు

తణుకు తాలూకా

(ప॥ గోదావరిజిల్లా.)

అనివ్రాసినచో బడయగలరు.

విషయసూచిక.

1. ఉపోద్ఘాతము

2. అవతారిక

3. గురుస్తోత్రము

4. దేవతాస్తోత్రము

ప్రథమప్రకరణము.

విషయము.	పుట.
1. బృహస్పతి శ్రీశుకులవారికి దైవతాయోగమును బోధించుట.	1
2. శ్రీమన్నారాయణమూర్తి భూదేవికి బ్రహ్మజిజ్ఞాసబోధించుట.	11
3. ధృవమహాఋషి శారదకు కర్మజిజ్ఞాసబోధించుట.	48
4 గౌతమమహాఋషి కల్మషపావనకు జన్మజిజ్ఞాసబోధించుట.	83
5. వేదవ్యాసుడు ధృతరాష్ట్రునకు ఆత్మసూత్రముబోధించుట.	1·0

ద్వితీయప్రకరణము.

1. సనత్కుమారుడు నారదునకు అవస్థాపంచకయోగము జెప్పుట.	173
2 తక్షకుడనే భుజంగమహాఋషి చంద్రాంగదమహారాజునకు గాయత్రి త్రిగుణసాంఖ్యయోగము బోధించుట.	206
3. పంచశిఖిమహాఋషి జనకులవారికి పిండోత్పత్తి సాంఖ్యయోగము జెప్పుట.	227
4. త్రితలుడనేఋషి భాగీరథునకు షడాధారయోగము బోధించుట.	239
5. వ్యాసమహాఋషి మైత్రేయునకు అధ్యాత్మసాంఖ్యయోగము బోధించుట.	253

తృతీయప్రకరణము.

1. సనత్కుమారుడు శివునకు వివేకయోగము బోధించుట.	282
2. నారదమహాఋషి పుండరీకునకు దివ్యజ్ఞానయోగము బోధించుట.	297
3. విదురుడు ధర్మరాజునకు సుజ్ఞానయోగము బోధించుట.	309
4. విదేహుడను మహాఋషి కర్కటయను రాక్షసునకు జీవన్ముక్తియోగము బోధించుట.	319
5 గౌతమమహాఋషి హైమరథుండనేరాజునకు గురుతత్వయోగము బోధించుట.	30

విషయము. — పుట.

చతుర్థప్రకరణము.

1. శ్రీకృష్ణుడు సూర్యునకు జన్మసూత్రము బోధించుట. 345
2. అష్టావక్ర మహాఋషి వదాన్యుడను బ్రహ్మచారికి కర్మసూత్రము బోధించుట. 373

పంచమప్రకరణము.

1. శ్రీశుకమహాఋషి దేవకన్యకలకు ఆత్మయోగము బోధించుట 400
2. వాల్మీకమహాఋషి భరద్వాజమహారాజునకు మనోయోగము బోధించుట. 411

షష్ఠమప్రకరణము.

1. దేవకన్యక నీలవర్ణమహారాజునకు ఆత్మజిజ్ఞాస బోధించుట. 420
2. ఋషుండనే కాకులరాజు వశిష్ఠునకు చతుర్మహాయోగము బోధించుట. 432

సప్తమప్రకరణము.

1. భృగుమహాఋషి భరద్వాజులవారికి బ్రహ్మసూత్రము బోధించుట. 445
2. అంబికాదేవి ధర్మగుప్తమహారాజునకు జీవసూత్రము బోధించుట. 469

అష్టమప్రకరణము.

1. వసుదేవుడు అర్జునునకు విద్యాయోగము బోధించుట. 479
2. భీష్ములవారు ధర్మరాజునకు జీవుని స్థూల సూక్ష్మకారణయోగము బోధించుట. 488

నవమప్రకరణము.

1. పతంజలి మహాఋషి సుధర్మమహారాజునకు తత్వోపదేశంబునకు ముఖ్యకారణములు బోధించుట. 497
2. భృంగిమహాఋషి వీరసేనమహారాజునకు పంచముఖయోగము బోధించుట. 510

దశమప్రకరణము.

1. దూర్వాసమహాఋషి కళావతికి లక్షణత్రయయోగము బోధించుట. 515
2. వశిష్ఠమహాఋషి శ్రీరాములవారికి జాతిత్రయయోగము బోధించుట. 525

ఏకాదశప్రకరణము.

1. సూర్యుడు వైవస్వతమనువునకు లింగదేహయోగము బోధించుట. 535
2. సీతాదేవి ఆంజనేయులవారికి శ్రీరామహృదయమనే ఆత్మారామాయణమునకు అంతరార్థము బోధించుట. 541

ద్వాదశప్రకరణము.

1. వైవస్వతమనువు ఇక్ష్వాకునకు మనోసూత్రము బోధించుట. 553

తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	1	క	కి
	2	ఖం	ఘం
	3	రే	ద్రే
2	18	శ్ర	శ్య
3	16	వ	న
	17	శక్తుకును	శక్తులకును
	21	ద	దు
	21	సురు	సుర
5	4	అధిక్రి	అధికనిద్రి
5	9	కొరకక	కొరకగ
	12	శక్తివేడగ	శక్తినివేడగ
	24	టోపించి	దోపించి
7	3	ఇట్లు	ఇట్లుని
8	21	గ్దోదర	అగ్ఫోదర
9	1	ఆంటుయు	అంటుకయు
	5	ఖం	ఘం
	8	వాపిత్త	వాతపిత్త
10	14	ఖం	ఘం
12	29	గమాత్రిను	తన్మాత్రిలకును
17	12	మనటు	మనుటు
22	12	గమవాది	గమవాగమవాది
24	8	మంటి	మట్టి
	14	రాత్రినియు	రాత్రియుయును
	24	తకు	తనకు
25	4	అశ్వైర్యం	అయిశ్వర్యం
	7	దగిలి	దగినవి
	9	నటాది	నటువాది
	11	సూవుగు	సూలముగు
	20	సంకలవంశబున	సంకల్పవంశంబున
31	8	ప్రారడబ్దర్మవశా	ప్రారబ్ధకర్మవా శాత్తు
	12	శేష్మ	శ్లేష్మ
	14	శేషుడగు	శ్లేష్మండగు
37	21	ఆనిత్య	అనిత్య
38	8	రూపమైన	రూపమై
39	26	నిష్ణును	నిష్మును
48	1	ఖం	ఘం
	7	తాదెళి	తాదెలసి
52	8	కాక్తా	కాక్తో
588	12	వక	ఒక
	26	పూర్గ్న	పూర్ణ
	27	పూర్గ్న	పూర్ణ
63	8	యెటుసుభము	యెటులనులభము గా
94	8	చిత్రప్రిద	చిత్రప్రసాదరూప ము
100	22	అశియింట్కి	అయిదింట్కికి
124	7	కొ	కొని
126	23	తప్పు	వాసవానిరాసకం సుఖాసనపరిభాసకం
147	8		బ్రహ్మాదినామములు
157	10	ద్రుశి	ద్రుగ్గోచరః
164	28	బ్రహ్మమగు	బ్రహ్మముయొక్క
166	2	పూర్గ్న	పూర్ణ
186	11	పూర్ణ	పూర్ణ
187	15	గణహిత	రణరహిత
177	24	జెంది	బొంది
181	14	మళతి	మశ్యతి
1[illegible]	4	బికః	బకః
191	25	నవత్	నవత్
205	1	ఏవ	ఏక
206	12	మందు	మందు
207	24	సత్వ	సర్వ
227	8	పిఖి	శిఖి
229	4	చైతద	చైతన్య
231	7	ల్చిని	ల్చిన
233	4	దాంద	దాంత
249	7	స్నప్పము	స్నప్పుడు
182	8	వై	మై
296	14	నిలని	నిఖిల
296	13	పంద	నంద
281	2	చచ్చి	పచ్చి
288	9	గలి	గలిగిన
288	16	అప	అవ
285	17	త్రిసాక్షి	నత్రయసాక్షి
296	2	బోపనిషదితి	భోగోపనిషదితి
455	12	ఆత్మలా	ఆత్మాప
470	9	శంరా	శంకరా
480	20	తొబండ్	థావ్ జన్
379	18	జాయుతే	జాయతే

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
379	21	ససార	సంసార
379	25	మన	మనః
380	16	కర	కర్త
381	2[illegible]	ధీకు	ధీర్ఘు
382	16	పమా	పరమా
392	1	యీారముగా	యీాప్రకారము గా
405	2[illegible]	సర్వ	సర్వం
404	28	ఏవక్ష	ఏత్రక్ష
407	1	స్వర్యా	సర్వా
408	23	దొక్ష	దొగిక్ష
417	28	కియ	క్రియై
418	6	వివాగ	విరాగ
419	7	భోజ	భోజ్య
419	7	పర	వర
425	7	గురుపదం	రెండు క్తపదములు.
42[illegible]	6	జ్ఞాన,	రెండు క్తపదములు.
429	12	ఐత్మా	ఐమాత్మ
464	24	అనిన	అణిక
477	12	వాస	వాస్త
477	18	విరతి	నిరతి
477	21	చగాని	చితేగాని
484	13	చదము	చందంబు
504	9	రాతు	రాత్రి
508	6	వని	మని
512	2	ముఖంగ	అధోముఖంగా నున్నది
512	4	దస	వేదసవేద
525	7	దేహా	దేహాము
525	10	యాకరు	యావరు
525	12	జ్ఞామా	జ్ఞానమా
527	4	ముగల	మొదల
531	28	అనువించక	అనుభవించక
541	9	2 × 600	21600
542	22	బాహు	సుబాహు
544	26	మంతుచే	మంతునిచే
549	28	యుండియు	యుండియు
548	5	వెదక	వేదక
549	15	ఆశ్లోక	ఆకాశ్లోక
565	19	యాత్యారు	యాత్రార
585	14	ఉదగు	ఉగు

శ్రీరస్తు.

హరిః ఓం తత్సత్ శివః.

శ్రీ సద్గురవే నమః.

శ్రీ మహాఋషి నిఖంటిత యోగశాస్త్రము.

దైవతా యోగము

ప్రథమ ప్రకరణము.

—బృహస్పతి శ్రీశుకులవారికి దైవతాయోగమును బోధించుట—

శ్రీకృతినాయకయగు, శ్రీసౌభాగ్యవతి మహాత్రిపురసుందరీదేవి కరుణాకటాక్షముచేత మహాఋషినిఖంటితయోగశాస్త్ర మనెడి గ్రంథము నిర్విఘ్నముగ నెరవేరుట కొరకు, ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశరూపములను త్రివిధమంగళముల యందు వస్తునిర్దేశరూపమంగళముచేత గొనియాడబడుచున్నది. స్థావరములు, క్రిములు, జలచరములు, పక్షులు, పశువులు, మనుష్యులు, దేవతలు, అనెడు ప్రాణులయొక్క గణములు, రూపములు, నామములు, క్రియలు, ఆహారములు, మొదలగువాని భేదములు గల పదునాలుగులోకముల యొక్క సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రహము లనెడు పంచకృత్యములను జేయుచున్న బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివు లనెడు పంచకర్తల యొక్క ప్రజ్ఞలకు కారణస్వరూపమై, సత్యజ్ఞానానందనిత్యనిర్మలము లనెడు పంచలక్షణములు గల పరబ్రహ్మమునందలి చిన్మయస్వరూపమై వెలుగుచున్న శరీరము గలదానవును, పరాపశ్యంతి, వైఖరీ, రూపములు గలదైన సరస్వతీదేవి మొదలగు మహాచతుష్షష్టికోటియోగిను లనెడు పరిచారికాసమూహమునకు నెల్లప్పుడు శుభము నిచ్చుదానవును, పూర్ణచంద్రుడే కిరీటముగా గలదానవును, సన్నని నడుము గలదానవును, ఓ సౌభాగ్యమహాత్రిపురసుందరీదేవీ అనియును, కృతినాయిక యైన సౌభాగ్యపంచదశీమహాత్రిపురసుందరీదేవి బ్రహ్మ

విష్ణు రుద్రాదిసర్వదేవతలకంటె శ్రేష్ఠులగుట యెట్లనగ:—"సదేవసోమ్యేద గ్రిమాసీత్" అను శృతిచేత ప్రపంచసృష్టికి ముందు సత్తామాత్రమై నామ రూపములు లేనిదై యుండుపరబ్రహ్మము, "ఏకామేవాద్వితీయంబ్రహ్మ" అనుశృతిచేత జాతిత్రయశూన్యముగ నుండుటవలనను, నిరవయవుడవుటవలనను, నిష్క్రియుడును, నిర్గుణుండును, నిరుపమానుడును అగుటవలనను, ధ్యానించుటకు, స్తుతించుటకు అనువుపడడు. బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివాది సకలదేవతలన్ననో, "ఆర్వాగ్దేవాః" అనుశృతిచేత పరబ్రహ్మమును అవినాభావముగ నున్న చిచ్ఛక్తిచేత ఈవల కల్పింపంబడినవారు గనుక, అపరోక్షసాక్షాత్కారబ్రహ్మవేత్తలచేత ధ్యానింప, స్తుతింప, నర్హులు గారు. కాబట్టి, బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వరసదాశివాండములను, వానికి కర్తలను, పుట్టింప పెంప లయింప నాయికయు, చంద్రునియందలి చంద్రికవిధమున పరమాత్మయందె యుండునదియు, పరమాత్మ నెడబాయనిదియు, సత్యజ్ఞానానంద స్వరూపముగానే ప్రకాశించి సకలదేవాసురనరులచే నుపాదింపదగినదియు నగుటచేత, సచ్చిదానందాత్మశక్తియు నగు శ్రీసౌభాగ్యపంచదశీమహాత్రిపురసుందరీ యనుపేరుచేత సర్వోత్కృష్టురాలయ్యెను. మరియు, పూర్వము బండాసురుని వధించుటకై బ్రహ్మాదిదేవతలు విలక్షణత్వము గల పరమేశ్వరుని స్తుతించి, ఆయన చెప్పిన సర్వసంహారయాగమునకు లోబడిరి. అప్పుడా పరమేశ్వరుడు బ్రహ్మాదిపిపీలికాంతమైన సర్వబాహ్యదృశ్యప్రపంచమును సంవిత్తుగాను, తనదేహమందు గల రక్తమాంసమేదస్సు శల్యాదులనెడు మధ్యమదృశ్యములను చరుపురోడాశములుగాను, అంతఃకరణవృత్తులైన కామక్రోధాదులనెడి అంతర్దృశ్యములను ఆజ్యముగాను జేసి, మహాశ్మశాన మనుపేరుగల "కాశ్యాంహి కాశతే కాశీ సర్వం ప్రకాశతే, సా కాశీ విదితా యేన తేన ప్రాప్తాహి కాశికా" అను శృతిప్రమాణముచొప్పున, పరమాత్మస్వరూపమైన కాశి యనెడు హోమగుండమందు జాజ్వల్యమానముగ మండుచున్న చిదగ్నియందు హోమం చేసి, మాయాగ్ని కెదట సస్వరూపుడైన తానొక్కడే నిలిచి, ఆనందముతో నుండెను. అప్పుడు పునఃసృష్టికొరకు బ్రహ్మ విష్ణు రుద్రాండములను మూటిని యొడియందుంచుకొని, (దేవి శృతి॥ చిదగ్నికుండ సంభూతా దేవకార్యసముద్యతా॥ అని లలితోపాఖ్యానమున చెప్పినచొప్పున హోమగుండమందు బుట్టిన చిచ్ఛక్తి, ఆయండముల మూటిని బయట దీసి, అవి చూడగ, ఒకదాని

యందు బ్రహ్మయు, లక్ష్మీదేవియును, రెండవయండమునందు విష్ణువును, గౌరీ దేవియును, మూడవయండమునందు రుద్రుడును, సరస్వతీదేవియును ఉండిరి. పిమ్మట చిచ్ఛక్తి బ్రహ్మతోడ బుట్టిన లక్ష్మీదేవిని విష్ణువునకును, విష్ణుతోబుట్టువైన గౌరీదేవిని రుద్రునకును, రుద్రునితోబుట్టువైన సరస్వతీదేవిని బ్రహ్మకును యిచ్చి వివాహము చేసి సృష్టికృత్యము బ్రహ్మకును, స్థితికృత్యము విష్ణువునకును, సంహారకృత్యము రుద్రునకును నియమించి, మీర లుద్దేశించి తపస్సులును, యాగయోగములును, జ్ఞానధ్యాననిష్ఠలును, పూజలును చేయుచుండవలయును. ఇక మీరు మీకు నాదర్శనము లభింపదు. నాకళలును ఈగౌరీదేవియం దుంచుచున్నాను. నన్నుగూర్చి ఈవిడను ఆరాధించితిరేని, ఈవిడమూపముగా యిష్టసిద్ధులను గలుగజేసెదను. అని విలక్షణుండగు పరమేశ్వరునియందు ఐక్యమయ్యెను. అనంతరము, రుద్రుడు వైరాగ్యము, బోధ, ఉపరతి, సమాధి మొదలుగునవి గలిగి పరబ్రహ్మశక్తియొక్క ఆరాధనముచేతను, విష్ణువు యోగనిద్రాతపోనిష్ఠలచేతను, బ్రహ్మ సత్యనైమిత్తికయిష్టాపూర్తియాగాదికర్మములచేతను ఉపాసించుచుండిరి. మరియు, చిచ్ఛక్తి తొలుత శుద్ధసత్వప్రధానయు, త్రిగుణాత్మికయు సమష్టిరూపిణియునై, పరశివబ్రహ్మమునకు చిల్లక్షణముచేత అభిన్నయై పిమ్మట మలినసత్వప్రధానయై త్రివర్ణ, త్రిగుణ, త్రిపద, త్రికూట, త్రిపుర, త్రిలోకాత్మికయై త్రిమూర్తులకును, త్రిశక్తులకును, కారణమైయుండును. ఇదియే మాయ. విద్యావరణాత్మకశక్తి శ్రుతి॥ అజామేకాం లోహితశుక్లకృష్ణాంబహ్వీం ప్రజాః జనయంతీగ్ం సరూపాం। అజోహ్యేకో జుషమాణో నుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోన్యః॥ తైత్తిరీయము శ్లో॥ దైవీహ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా॥ అని భగవద్గీతకనుక బ్రహ్మవిష్ణురుద్రాదిసురులకును, అసురేంద్రబలిబాణాదిరాక్షసులకును, వసిష్ఠ, శక్తి, పరాశర, వ్యాస, శుక, వామదేవ, అంగీరస, భరద్వాజ, మాండవ్య, శాండిల్య, కశ్యప, గౌతమ, కపిల మైత్రేయాది మహాఋషులకును, శుద్ధాశుద్ధసత్వప్రధాన మైన యీచిచ్ఛక్తియే యుపాసింపదగినదగును.

(మరియు, ఆరక్షరములుగలమంత్రము బాల యనియు, పండ్రెండక్షరములుగలమంత్రము కౌమారి యనియు, పదియైదు పదియారు అక్షరములుగల మంత్రములు యౌవనియనియును, యిరువదినాలు గక్షరములుగలమంత్రము వృద్ధయనియు, మితిలేని అక్షరములు గలామంత్రమనియు, మంత్రశాస్త్ర

మందు చెప్పబడును.) కౌమారి, యౌవని యనుదేవతలు, చిత్తచలనమునకు కారణములు. అగుటచేత వృథయగు గాయత్రి. గాయత్రి మూడుపాదములు గలదియు, త్రిపురసుందరీదేవి లీలలో నొకలీలయు నగుటచేత ప్రథమోపాసనగా ఉపనయనకాలమందు దేవాసురులకును, బ్రహ్మ క్షత్రియ వైశ్యులకును, ఉపదేశింపబడెను. ఈగాయత్రిమంత్రోపాసనలచేతనే బ్రాహ్మణులకు బ్రాహ్మణత్వమును, శాపానుగ్రహసామర్థ్యత్వమును, అణిమాదిసిద్ధులును, సకలవర్ణస్థులలో అగ్రగణ్యత్వమును గలుగుటయు, క్షత్రియత్వము, దుష్టనిగ్రహ శిష్టపరిపాలనత్వమును, అస్త్రశస్త్రవిద్యానిపుణత్వమును, భూపతిత్వమును గలుగుటయు, వైశ్యులకు వైశ్యత్వము మొదలైనవియును గలుగుచున్నవి. కాని శైవ, వైష్ణవ, సౌర, గాణాపత్య, కాపాలికాది మతాంతర, దేవతాంతర, మంత్రానుష్ఠానాదులచేత పైన చెప్పిన బ్రాహ్మణత్వము మొదలైనవి లభింపవు. మోక్షవిషయమైతే, పరమాత్మసాక్షాత్కారజ్ఞానము లేక కలుగదు. పైన చెప్పిన దేవతాంతరనామము లన్నియు పరమాత్మనే ప్రతిపాదించును వానిని దేవతాంతరముమీద తీసుకొనిన సరిపడవు. ఆయర్థములు పరమాత్మయందు పోల్చుకొనిన, ఆయామతచిహ్నములు నిలువలేవు. అప్పుడద్వైతరూపమే యగును. కావున, శృతి॥ "నగాయత్ర్యాః పరం మంత్రం, నమాతుః పరదేవతా, నాన్నోద సమందానం, నతిథి ర్ద్వాదశీపరం॥" అని యున్నది గావున, గాయత్రిమాత్రను కంటె మించిన మహామంచిమంత్రము లేదని భావము. మరియు, బ్రహ్మ విష్ణు రుద్రాదులును, చక్రవర్తులును లోనగువారు సహితము సర్వవ్యాపకశక్తి కలిగినప్పుడే పుట్టించుట, పెంచుట, త్రుంచుట మొదలైన సర్వకార్యములును చేయ శక్తిగలవారగుదురు. శక్తి లేనప్పుడు యేపనులు చేయక యూరకుందురు. దీనినే, ఆత్మశక్తి యనియు, స్త్రీ యనియు, ప్రకృతి యనియు నందురు. ఇది పురాణములవలన తెలియబడుచున్నది. మరియు, శ్రీరామచంద్రునకు విశ్వామిత్రుడు, మహాత్రిపురసుందరీమంత్రములైన బల, మహాబల, అతిబలా అనెడు పంచదశాక్షరి, షోడశాక్షరి యను రెండువిద్యల నుపదేశించెను. వాని యుపాసనాబలముచేత లోకకంటకులైన తాటక, మారీచ, సుబాహులు మొదలైన అసురులను సంహరించెను. ఇదియునుగాక, పూర్వము బ్రహ్మ సృష్టిచేయదలచి, శృతి॥ కయితి బ్రహ్మణో నామ తేన తత్రాంచితో హరిః, తస్మాత్కాంచీతి విఖ్యాతా పురీ పుణ్యవివర్ధినీ॥ అను కాంచీక్షేత్రమందు

వేయుమహాయుగముల కాలము నొకయశ్వమేధయాగము చేయుచుండగా, ఆయజ్ఞమును రక్కసులు చెరుపకుండుటకై విష్ణుదేవుడు బ్రహ్మచేత నర్పితుడై విల్లు ఎక్కుబెట్టికొని ఆహారనిద్రలు మాని ఆ యజ్ఞమును రక్షించుచుండి అది నెరవేరిన వెనుక పట్టజాలని అధికనిద్రచేత విల్లెక్కు దించక, అట్టె తలక్రిందం బెట్టుకొని, నిలిచినచోటనే నిద్రపోవుచు యేనూరుమహాయుగములుదాక లేవకయుండెను. అప్పుడు బ్రహ్మాదులు, యితడు మనయజ్ఞమునకు సహాయము చేసి ఆహారము లేక నిద్రపోవుచు యింతమట్టుకు లేవకపోయెనే, నిద్రాభంగము జేయుట మేలుగాదే, నిద్ర లేపుట యెట్లని యోచనచేసి, చెదలు పుట్టించి పంపగ ఆచెదలు విష్ణువును కొరకక వింటినారిని కొరికివందున, అది తెగి దానివడిచేత విష్ణుదేవుని శిరము తెగి యెగిరి ఆహవనీయాగ్నిలో బడి మాడిపోయెను. దానిని చూచి, బ్రహ్మ హాహాకారము చేయుచు దుఃఖించి, పరాపరబ్రహ్మశక్తిని వేడగ ఆమె అశరీరవాక్కుచేత యజ్ఞార్థమై హింసించిన అశ్వశిరస్సును విష్ణుదేవుని మొండెమునకు నతుకుబెట్టితిరేని, ఇతడు జీవించి హయగ్రీవుడన ప్రసిద్ధికెక్కునని పలుకగా, బ్రహ్మ ఆప్రకారముచేసెను. అంతట విష్ణుదేవుడు, పునర్జీవితుడై తనసౌందర్యమును, నిల్వుటద్దమున చూచుకొని తనతల పోవుటకు దుఃఖించుచుండగ, ఈరూపముతో లెక్కన యేనూరుమహాయుగము లీకాముకోటినిలయమైన, కామాక్షీదేవిని ఆరాధించుచు, విద్యార్థులకు సకలవిద్యలనిచ్చుచు నుంటివేని, యుత్తమమైన శిరస్సు నీకు కలుగునని మహాత్రిపురసుందరీదేవి, అశరీరవాక్కుతో బలికెను. అంతట విష్ణుదేవుడు, పరాపరశక్తిచెప్పిన వామాచారముతో సౌభాగ్యపంచదశీమహాత్రిపురసుందరీదేవిని, అర్చనోపాసనచిత్తశుద్ధితో చేయుచుండెను. అర్చనయందు సువాసినీ పూజకు, అగస్త్యునిభార్యయైన లోపాముద్ర వచ్చుచుండెను.

ఈమె పూర్వమందు, బ్రాహ్మణుండుగానుండి మహాత్రిపురసుందరీదేవి యొక్క రూపమువంటిరూపము గలిగినందున, పురుషముద్ర లోపించి, ఈశ్వరాంశసంభూతుండైన అగస్త్యుని వివాహముజేసుకొని పునస్సంధానమునాడు, ఆయన తన్నంటరాగా నీవు నన్నంటకుము, అంటితివేని భస్మమౌదువు, నా శరీరము పరబ్రహ్మణీమంత్రానుష్ఠానముచేత గలిగినది. కనుక, నీవు నన్నంటి మృతినొందితివేని, నేను విధవనగుదును. కాబట్టి యీసువాసినీతనము నిలిచిన చాలుననెను. అందుకు అగస్త్యుడు మంచిదని కటకటంబడి నిన్ను పెండ్లాడినదానికి

ప్రయోజన మేమనిన నీవును మహాత్రిపురసుందరీదేవిని ఉపాసించి మంత్రశరీరము చేసికొంటివేని, మనము సుఖింపవచ్చునని, అగస్త్యుడు మంచిదని, శ్రీసౌభాగ్య పంచదశాక్షరీమంత్ర ముపదేశింపుమనెను. ఆమె నాకర్హతజాలదు కాంచీపురం బున హయగ్రీవస్వామియున్నాడు అతని సన్నిధానమునకు పొమ్మనగ, అగస్త్యుడు కాంచీపురమునకుబోయి ఆయగ్నిప్రాకారముననున్న హయగ్రీవుని దాపునకు పోజాలక, తిరుగవచ్చి లోపాముద్రతో జెప్పిన, ఆమె హయగ్రీవుని సన్నిధికివచ్చి ఆయనయుత్తరువునుపొంది ఆయగస్త్యుని, హయగ్రీవుని సన్నిధానమునకు గొనిపోయెను. పిమ్మట అగస్త్యుడు, హయగ్రీవునితో తనయభిప్రాయమును తెలుపగ, ఆయన చిత్తపరిశుద్ధికొరకు ఆతనికి త్రింశతి నుపదేశించి, వెనుక శ్రీవిద్యయు, లలితోపాఖ్యానము మొదలైనవానిని సర్వము తెలియజేసెను. ఇట్లని బ్రహ్మాండపురాణము. తర్వాత బ్రహ్మ శ్రీసౌభాగ్యపంచదశీమహాత్రిపురసుందరీదేవీకటాక్షమును పొంది, జగత్సృష్టిస్థితిసంహారములు నేనే జేసెదను, మీరు నాయాజ్ఞలో నుండు డని విష్ణురుద్రులతో జెప్పిన, వారు నీవశములో నుండము. ఆపరదేవత నియమించినపనులను మేమే జేసెదము. అనగ, బ్రహ్మ పకపక నవ్వి, మీరు నాశక్తి దెలియక పలుకుచున్నారు. నాలో దూరి నాగర్భములోని విచిత్రములు జూడుడు. అనిన, ఆవిష్ణురుద్రులు బ్రహ్మదేవుని కడుపులో జొచ్చి, సముద్రములు, నదులు, పర్వతములు మొదలగు వానితో జగత్తును జూచి, ఆశ్చర్యపడి దిక్కు తెలియక విష్ణు వరాహరూపముచేత మూలాధారకమలముగుండా వెలుపలికి వచ్చెరు. అందువలన విష్ణుదేవుడు అధోక్షజుడని ప్రసిద్ధి కెక్కెను. రుద్రుడు లలాటముగుండా వెలుపలికి వచ్చెను. శ్రు॥ ఊర్ధ్వరేతం విరూపాక్షం, విశ్వరూపాయ వై నమోనమః॥ శృతి॥ లల్లలాటా ద్భవే రుద్ర స్తస్మాజ్ఞాతో మహానసః॥ అని బ్రహ్మకైవర్తము. శివకేశవులు బ్రహ్మను జూచి, ఓయీ, నీకడుపులోని వింతలు జూచి వచ్చితిమి. నీవు మాగర్భములలో దూరి యందలివింతలను జూడుమన బ్రహ్మ ఆవిష్ణుగర్భములో ప్రవేశింతము రమ్మని మన రుద్రుని బిలువగ, నే నింక దూర పనిలేదు. నీవు దూరనివాడవు, దూరు మని పలికి రుద్రుడు తపస్సునకు వెళ్ళిపోయెను. అంతట బ్రహ్మ విష్ణుదేవుని వదనబిలములో దూరెను. ఆవిష్ణు క్షీరసాగరమందు వటపత్రమాకుమీద శేషతల్పమున పవళించి, యోగనిద్రారతి నున్నవాడాయెను. బ్రహ్మ ఆవిష్ణుగర్భమందు తన్నుబోలిన బ్రహ్మలనేకు

లుండగ చూచి, ఆశ్చర్యపడి దారి దెలియక యతని నాభికమలమునుండి వెలుపలికి వచ్చి, ఈప్రకారము రుద్రాగ్న్యములకు ననేకవిష్ణువు లున్నారని యెంచి సృష్టి చేయనారంభించెను. ఇట్లు దేవీపురాణ, మార్కండేయ, బ్రహ్మాండ పురాణములయం దున్నది.) కావున, ఇచట శ్రీమద్ శేష, చేతన, శరీరిణీ, యనుటయందు శోభాయుక్తమైన, మంగళదాయకంబైన, ప్రకాశమానంబైన, తెలివియని యర్థము గావున, (అది సర్వప్రాణులయందు, 1, 2, 3, 4, 5, తెలువులతో ప్రకాశించుచుండును. దేవతలు, మనుష్యులు, ఐదు తెలువులుగలప్రాణులు. పక్షులు, పశువులు, నాలుగు తెలువులుగల ప్రాణులు. మూడు తెలువులు గలప్రాణులు, క్రిములు, జలచరములు. రెండు తెలువులుగలప్రాణులు, సన్నజంతువులు, నత్తలు, శంఖులు. ఒక తెలివిగలప్రాణులు, వృక్షములు, సస్యములు, తృణములు. ఒక తెలివి లేనిప్రాణులు, రాళ్ళు, కొండలు, గుహలు గావున, అశేష చేతనము అని చెప్పబడినది. వానికి గలరూపభేదములు నామభేదములు, జాతిభేదములు, గణభేదములు, వృత్తిభేదములు, ఆహారభేదములు, విశేషభేదములుగా నున్నవి. వీనిలో ప్రాణికి ప్రాణియే ఆహార మగుటచేత, ఐదు తెలువులుగల ప్రాణులకు ఒక తెలివిగలప్రాణులే ఆహారము లగును. అట్టివానిని, మంత్రపూతముగ దేవతా, పితృ, భూత, ఆత్మ, అతిథులకు, పంచిపెట్టి భుజించనిప్రాణులు దేవతలైనను మనుష్యులైనను పశుప్రాయులై, భూత, భేతాళ, పిశాచ, రక్షస్సులలో జేరినవారగుదురు. ఇట్టి చేతనాచేతనవిశేషములచేత ప్రకాశించుచుండునని,) శ్లో॥ కామయిత బహుస్యాం ప్రజాయేయేతి॥ అను శ్రుతిచేత పరబ్రహ్మము జగత్తును పుట్టింపగోరి, స్వాతిరిక్తపదార్థము లేనందున, తానే తనస్వరూపమైన జగన్నిర్మాణ శక్తిచేత ఊర్ణనాభివలె జగత్స్వరూపమైనను ఉపాసకులగు జీవులకు తొలుత విలక్షణేశ్వరుడై పిమ్మట సృష్ట్యాదికృత్యములు చేయువారు తనచేత నిర్మితములైన ప్రుతులు పంచకర్తలుగా కలుగుటవలన, వారు సర్వోత్కృష్టులగుటవలన, లోకకార్యప్రవృత్తులనియు సర్వోపాస్యులనియు చెప్పబడుదురు. "ఏకవిజ్ఞానేన సర్వం విజ్ఞాతం భవతి, వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం" అను శ్రుతిచేత ఘటశరావాదినామములు వాగ్విజృంభణములైనను మృత్తికయే, శ్రుతి(బ్రహ్మావిష్ణూ రుద్రహుతాశౌ రవిచంద్రావింద్రో వాయుర్యజ్ఞ ఇతీర్థం పరికల్ప్యైకం సంతం యం, బహుధా మూర్తిభేదాత్తం సంసారధ్వాంతవినా

శంహారిణీనాడా॥ అని శంకరాచార్యులవారు చెప్పినారు. కావున, పురుషదేవతల లో శ్రేష్ఠులగు బ్రహ్మ, విష్ణు, రుద్రేశ్వరసదాశివాదులు వీరలే. ఈవిడకు సింహాసనమగుటచేతను సర్వోత్కృష్టముగ చెప్పబడినదైనను, స్త్రీదేవతలు సర్వోత్కృష్టులేమో యని, శంకించుకాని సరస్వతిమొదలగు యోగినులనివహము యనుటయుంను వారివారి భర్తలు, ఈమెనే ధ్యానించువారగుటవలన, వారందరు యోగులౌటవలన, వీరును యోగినులనియు, బ్రహ్మపత్ని సరస్వతి, విష్ణుపత్ని లక్ష్మి, రుద్రపత్ని పార్వతి, ఈశ్వరునిపత్ని ఉన్మని, సదాశివపత్ని మనోన్మని ఈప్రకారము దేవాసురనరులగు యోగులపత్నులందరు యోగినులై వారందరును పూజాస్తోత్రజపధ్యానమనోలయములు గలవారై సపరిచారికలగుటవలన, వారికి చెడని సౌమాంగల్యాదిసకలసంపదలు గలుగజేయునది యనుటచే వారికి సర్వోత్తమమైనదనుట. శృతి॥ స్త్రీరూపం వాస్మరే ద్దేవీం పురుషరూపం వాపిచింతయేత్। అథవా నిష్కళాం ధ్యాయేత్ సచ్చిదానంద లక్షణీం॥ అనుటచేత స్త్రీరూపముగాను, పురుషరూపముగాను, ఎవ్విధముగా ధ్యానించినను సకలధ్యానములును ఈమెకే చేరును. జగత్స్వరూపిణి యగుటవలన కొందరు బ్రహ్మవిదులు, నిష్కళముగా ధ్యానించినను, అప్పుడును ఆనిర్వికల్పత్వము, నిష్కళంకత్వము ఈమెకే యగును కావున, శృతి॥ లసత్సోమకళావిభూషిణీ॥ యనుటచేత సోమ యనగ చంద్రుడు. పదియారుకళలు గలవాడు. అండమునకు చంద్రుడైనట్లు పిండమునకు ఆచంద్రుడే యీమనస్సు. శ్రుతి॥ చంద్రమామనసోజాతః॥ అనియున్నది. ఈకళావిషయము పూర్వప్రకరణమందు విశదముగా చెప్పబడియున్నది ఆకళలే మనఃకల్పితములైన జాగ్రదాది షోడశావస్థలు. అట్టి అవస్థలను మహాత్రిపురసుందరీ చిత్రాంతరములుగా అవిలోమవిలోమములగా చెప్పబడును ఆకళలు వ్యావహారిక, పారమార్థికములయందు, పరమాత్మ ధరించుటవలన, అట్టిపరమాత్మయం దవినాభావసంబంధముండుటచేత తానును సోమకళావిభూషిణియును, విభూషణము కలిగినదియును అని చెప్పబడినది.

కావున అర్ధోదరము, పొత్తికడుపు, ఊర్ధ్వోదరముమీది కడుపు గావున, అనేకకోటిబ్రహ్మాండజననీదివ్యవిగ్రహా యని యుండుటవలన, బ్రహ్మాండ, విష్ణ్వండ, రుద్రాండములు అర్ధోదరమందును, ఈశ్వరాండ, సదాశివాండ విరాట్పురుషాండములు ఊర్ధ్వోదరమందును కలిగియుండుటవలనను, ఈయుభ

యోదరములకు మధ్యభాగము అంటియు, అంటకయును కలిగిన నడుము గల దాన యని చెప్పంబడినది.

కావున, ఈసౌభాగ్యపంచదశీమహాత్రిపురసుందరియను ఇష్టదేవతయగు కృతినాయిక, మంగళాదీని, మంగళమధ్యాని, మంగళాంతాని యను ప్రమాణమును బట్టి గొనియాడబడియున్నది. కావున (నిఘంటు) శ్రుతిరిస్త్రీ వేద ఆమ్నాయస్త్రయీధర్మస్తుతద్విధిః॥ ఋగ్యజుస్సామముల నెడు మూడు వేదములయందలి బ్రహ్మక్షత్రియవైశ్యులకు నిర్ణయింపంబడిన ధర్మములే స్వరూపముగా గలదాన. పంచభూతవికారశరీరము లేనందున, వాతపిత్తశ్లేష్మాదివ్యాధులు లేనిదానవనియు సూర్యచంద్రాగ్నిప్రకాశములును, వాగ్భవమహాత్రిపురసుందరీకామరాజశక్తికూటములును ఈకూటములును కాదివిద్యా, హాదివిద్యా, సాదివిద్యా యనియును, పంచదశాక్షరియందు చెప్పబడి యున్నది. గాయత్రియందలి మూడు పాదములును, స్వరూపముగా గలదానవనియును, ఆకాశము, పంచభూతవికారములవలన గలిగిన జగత్తుయొక్క జన్మమునకు హేతుభూతురాలదాన వనియు, సముద్రమునకు సమానమైన దయగల దానవనియు, అతిశయమైన మిథ్యాభూతమగు సమస్తస్థావరజంగమాత్మకప్రపంచస్వరూపమైనది మూలప్రకృతిని తెలియజేయుదానవనియును, దీపమును గనుటకు దీపమే సాధనమైనట్లు తన్ను గనుటకు తానే సాధనముగా దెలియజేయుదానవనియును, ప్రజ్ఞానఘనస్వరూపిణి యనియును, మనోన్మని యనియును పేరుగలదాన వనియు, గ్రంథప్రథమమందు కృతినాయిక సంబోధనపూర్వకముగ స్తుతింపబడుమన్నది. కావున, శ్లో॥ శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖపంకజా, కంఠాధః కటిపర్యంత మధ్యకూటస్వరూపిణీ, శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ॥ అని లలితాసహస్రనామమందు పంచదశీమహాత్రిపురసుందరీ మహామంత్రమందు ఆదివిద్య వాగ్భవకూటమని ఆశిరస్సు మొదలు కంఠమువరకును హాదివిద్య కామరాజకూటమని, ఆదికంఠము మొదలు నడుమువరకును సాదివిద్య శక్తికూటమని, అది నడుము మొదలుకొని పాదములవరకును యీమూడు కూటములయందును హ్రీంకారత్రయ ముండుటవలన యీమూడును భ్రూమధ్యములనియును, ఉత్పత్తిస్థితిలయములకు కారణభూతములైన బ్రహ్మగ్రంథి విష్ణుగ్రంథి, రుద్రగ్రంథు లనియు నెరుగదగినది, ఈపంచదశాక్షరీమహామంత్రమందు కకారత్రయము, హకారద్వయము చేరి శివబీజములు. మొదటికూట

మందు ఏ-ఈ-ల-అనియు, రెండవకూటమందు స-ల-యనియు, మూడవకూటమందు స-ల-యనియు చెప్పబడెను ఈవును శక్తిబీజములు. హ్రీంకారములు మూడును, ఉభయాక్షరములు, ఈపంచదశాక్షరి, త్రింశతినామములయందలి యిరువదినామములకు నొక్కొక్క-బీజముగాను, హయగ్రీవస్వామి అగస్త్యులకుపదేశించినట్లుగా లలితోపాఖ్యానమునందు చెప్పబడియున్నది. కాబట్టి, ఉపమానరహితమైన ఆత్మానందమే స్వరూపముగా గలదానవనియు, త్రికాలములయందును నశించని యాపరమాత్మతోడను, అగ్నియందు యుష్ణశక్తి అగ్నికి వేరుగా నుండునటుల గూడియుండుదానవనియు, శృంగారాదినవరసములతో గూడిన శాంతశమదమాదికళ్యాణగుణములచేత శ్రేష్ఠురాలవనియు నిర్మలహృదయముగల మహాఋషులకు అభీష్టము గలుగజేయుటయందు కల్పవృక్షమువంటిదానవనియు, విష్ణువునకును, రుద్రునకును తల్లియైనదానవనియును, పరమహంసమంత్రార్థమును తెలియజేయుదానవనియును, బ్రహ్మజ్ఞానముచేత ప్రకాశించుదానవనియును, తత్వజ్ఞానమును ప్రజ్వలింపజేసి సకలసందేహములను నివారణ చేయునట్టిదానవనియును ఈమహాఋషినిఘంటితయోగశాస్త్రము శ్రవణము జేయువారికి శ్రేష్ఠమైనఫలము నిచ్చుదానవనియును, భ్రూమధ్యస్థానమందు జ్యోతిర్మయాకారముగ ప్రకాశించుదానవనియును, ఆగమనిగమోపనిషత్సారామృతస్వరూపిణియును, పూర్ణదీక్షాకళాస్వరూపిణియును, త్రికూటనివాసినియును, విక్షేపశక్తియును, లక్ష్యార్థస్వరూపిణియును, మోక్షకాంతయును, శ్రీగురుపాదుకాస్వరూపిణియును, ఆశ్రితకల్పవల్లియును, కదంబవనవాసినియును, సర్వసంపత్కరియును, సర్వమంగళస్వరూపిణియును, సర్వజనమోహినియును, సర్వసుఖరంజనియును, సర్వసౌభాగ్యవతియును, సర్వకామ్యార్థసిద్ధిప్రదాయినియును, మోక్షసామ్రాజ్యప్రదాయినియు నైన పరాప్రకృతియనే ఆపోజ్యోతీరసామృతం బ్రహ్మస్వరూపమైన పరంజ్యోతిస్వరూపమై తానే పరబ్రహ్మస్వరూపిణియై జీవబ్రహ్మైక్యసంధానదాయినియై బ్రహ్మాండభాండాకారస్వరూపమై సర్వాంతర్యామియై తాను తానై బ్రహ్మకళాస్వరూపమైనదే పరబ్రహ్మము అని తా తెలియవలెను, తెలిసి తెలియనిచందమున తెలిసియుండవలెను.

సంపూర్ణమ్.

బ్రహ్మజిజ్ఞాస.

—♦శ్రీమన్నారాయణమూర్తి భూదేవికి బ్రహ్మజిజ్ఞాస బోధించుట.♦—

శ్లో॥ విశ్వతః పరమాన్నిత్యం
విశ్వం నారాయణం హరిమ్
విశ్వమే వేదం పురుష స్తద్విశ్వముపజీవతిః
పతిం విశ్వస్యాత్మేశ్వరం శ్శివ మచ్యుతమ్॥

అనగ ప్రపంచాతీతుడును ప్రపంచస్వరూపుడును ఏపులను మేపువాడును సర్వవ్యాపకుడును విశ్వమునకు ప్రభువును శాశ్వతుడును సుఖకరుడును నాశనరహితుడైన నారాయణునకు నమస్కారము.

శ్లో॥ నారాయణ మహాజ్ఞేయం విశ్వాత్మానం
పరాయణం నారాయణపరోజ్యోతిరాత్మానారాయణఃపరః
నారాయణపరంబ్రహ్మతత్వం నారాయణఃపరః
నారాయణపరోధ్యాతాధ్యానంనారాయణపరః॥

అని మహాపురుషులచేత విచారించి తెలిసికొనదగినవాడును అనగ సద్గురువులయుపదేశరహస్యములచేతవిచారించి తన్నుతాదెలిసికొనదగినవాడును అంతర్యామిస్వరూపుండును నారాయణుడే జ్యోతిర్మయాకారముగా ప్రకాశించునారాయణస్వరూపుండును నైన పరమాత్మస్వరూపుడు నారాయణుడే పరబ్రహ్మస్వరూపుడును, నారాయణుడే తత్వస్వరూపుడు నారాయణుడే ధ్యానముచేయదగినవాడును అట్టి ధ్యానగోచరుడైన పరమాత్మను సేవించుచున్నామని నమస్కరించుచున్నాను.

శ్లో॥ యచ్చకించిజగత్సర్వం దృశ్యతే సూయతేపివా
అంతర్బహితత్సర్వం వ్యాప్యనారాయణస్థితః
అనంతమవ్యయం కవింగ్ సముద్రేంతం విశ్వశం భువం॥

బ్రహ్మాండాకాశమందు అనగ పరబ్రహ్మమందు ఈస్వల్పజగత్తు ఘటాకాశమహాకాశములవలె జూడబడి వినబడుచున్నదో బాహ్యాభ్యంతరములయందుండు సర్వవ్యాపకుడై నారాయణుండు సర్వత్రనుండుచున్నాడు. ఆద్యంతరహితు

డై నాశనరహితుడైన దేవుడును ప్రపంచమునకు సుఖమునిచ్చువానికి నమస్కరించుచున్నాను.

లోకేతరులును తన్నుచూచి మాట్లాడించినను వారితోడ మాట్లాడక శృతి॥ మౌనంనిర్వాణనంచ తత్॥ అని మౌనముగానుండువాడగు మౌనవ్రతుండను రాజపుంగవుడు బ్రహ్మానందసుఖమునుం బొందుటకునై కోరి బదరికాశ్రమమునకుబోయి సాష్టాంగనమస్కారములం గావించి మహాత్మా నాకు తత్వోపదేశమును జేయుమని యేకాంతభక్తియుక్తుండై ప్రార్థించిన సద్గురుండు కరుణాయత్తచిత్తుండై యతని సమోచిత ఆదరణీయవివేకమును బరిశీలించి కరుణాయత్తచిత్తుండై అతనిని యేసంశయములుబొందనీయక తత్వోపదేశమును జేయదొడంగెను. ఎట్లనిన ఎన్నటికినిచావుపుట్టుకలు లేనటువంటిదగు పరమపదము గోరితివేని అట్టిశాశ్వతంబు నగుపదవికి నాధారంబగు శాంతియును యింద్రియనిగ్రహమును సాధుత్వమును జీవకారుణ్యమును గలవాడవై నిర్మలచిత్తుండవై యీవిషయాదులనెడు పాపుకార్యములజోరక సదా పరిశుద్ధుడవై యుండుము. కావున నీవు భూమికావు జలముకావు అగ్నిగావు వాయువుగావు ఆకాశమున్ను గావు. ఈచెప్పినపంచభూతంబులకు నతీతుండవు. అవాఙ్మనసగోచరుండవు జ్ఞానస్వరూపుండవు. సర్వసాక్షిస్వరూపమైన నీవని తెలియుము. అనగ తన్ను తాదెలియుము, ఇదె నస్వరూపావలోకనగావున పాంచభౌతికంబగు నీఅవ్యక్తశరీరాభిమానమును విడిచి చిత్కళాస్వరూపముల మనంబు లియ్యపరచి యేయొక్కతలంపులును లేనివాడవై యుండిన వెంటనే నీపీబంధమునుండి విడువబడినవాడవై సాటిలేనివాడవైనదియు నగుదువు కావున, నీవు బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులనెడు జాతులలో జేరినవాడవుగావు. నీకు జాతియును మతమును, కులమును, లేవు. నీవు జ్ఞానేంద్రియములకు కర్మేంద్రియములకు అగోచరుండవు, నిరాకారుండవు. అనగ స్థూల, సూక్ష్మకారణములను బొందక అణుత్వ మహత్వంబులుగాక ఏవికారములను బొందనివాడవు. దృశ్యపదార్థంబులనెల్ల చూచు సాక్షివి గావున నీవు నిర్మలమానసుడవు ధర్మాధర్మములును, సుఖదఃఖములును, కర్తృత్వభోక్తృత్వములును, నాదిగాగల ద్వంద్వము లనెడు జంటలను బొందక సదా ద్వంద్వములను విడచినవాడవై మనంబున ముముక్షుత్వమును బొందియుండుము. కర్మేంద్రియములకును, శబ్దస్పర్శరూపరసగంధములనెడు పంచతన్మాత్రలకును జ్ఞానేంద్రియములకును

ప్రాణాదిపంచవాయువులకును, అంతరింద్రియములకును, ప్రత్యగాత్మ యను అగు నన్నింటికి నెక్కుడగు ద్రష్టస్వరూపుడవైన సర్వసాక్షిస్వరూపమే నీవు. సదా ముక్తుండవైయున్న నీ విటుల మోహబుద్ధిమాని యెన్నటికిని బొంకక యుండుము. నీకంటె వేరే సర్వసాక్షిస్వరూపు డున్నాడని చెప్పుట అది నీకు బంధము అని తెలిసికొనుము. నీవు కర్తవనెడు యహంభావమును బొందిన యెడల నట్టి దురహంకారమనెడు పాముకాటునకు విషముగలవాడ వగుదువు. నీవు నే ననెడు అహంభావమును బొందకుండినయెడల సర్పము కరచెననెడు భయమెందుకు? ఏకాలమందును నేను కర్తను, సర్వసాక్షిస్వరూపుండ నని ఆత్మానుసంధానమనెడు అమృతపానమును జేయుచు నిత్యుండవుగమ్ము. కావున నిర్మలమగు స్వరూపమై వెలుగుచున్న ద్రష్టస్వరూపుండవు నే ననిన నిశ్చయమైన జ్ఞానాగ్నియందు జీవేశ్వరులనెడు ద్వైతారణ్యమును గాల్చి దుఃఖమును భయమును బోగొట్టుకో బడినవాడవై శాశ్వతసుఖము పొందుము. అనగ మోక్షసామ్రాజ్యసుఖము బొందుము. కావున, ఒక వస్తువునందు నీకుప్రపంచమనెడు తాడు పామువలె నెట్టుల కనుపించుచున్నదో అటువలెనే పరిపూర్ణస్వరూపుడవగు, నీయందు ప్రపంచము దోచుచుండును. కావున, నీ నస్వరూపమె కేవలానందంబై సర్వము నిండి ప్రకాశించుచున్నదని తెలసి సుఖానందమును బొందుము. కావున, ఏకాలమందు నేను నే ననెడు అహంభావమును బొందని యాపరమపురుషుడే ముక్తుండగును. అహంకారపరుడగు మానవుడు సదా బంధములయందే తగులుకొని యుండును. ఇది తప్పదు. ఏమనుజులకైనను యద్భావంతద్భవతియను వాక్యార్థానుసారముగ తన మనంబున నేది తలంచుచున్నాడో, అదియే ప్రాప్తమగును. కావున, ఆత్మపూర్ణుండు, ఆత్మస్వరూపుడు పూర్ణముగా నిండినవాడు, సర్వసాక్షిస్వరూపుండునగు దేవుండు, క్రియాశూన్యుడు, నిర్గుణుడు, దేశతోను సాంగత్యములేనివాడు, అధికశాంతుడు, ఆతనికి రెండవవాడు లేనివాడు, అనంతుడునై యుండియు మాయను నంటకుండియు లీలావిభూతియందు మాయను నంటియుండునటుల గనుపించుచుండును. కావున, నీవు చిదాభాసుండవైన జీవుండవనియు, భ్రాంతివలన యింద్రియంబులనెడు దుర్గంబులచేత బంధింపబడిన వాడవనియు యోచించవలదు. నీవు త్రివేణీసంగమంబున నివాసభూతుండవగు నద్వయపరబ్రహ్మ స్వరూపుండవు. భ్రాంతిరూపకమైన ప్రపంచముయొక్క రూపనామములను జూచునట్టు చూపును

విడచి లోదృష్టిని బొంది నిన్ను నీవు గాంచిన నీవె పరిపూర్ణబ్రహ్మంబువై నిండియున్నావు. నీవు శరీరాభిమాన మనెడు బంధముచేత బలీయముగా గట్టబడినవాడవైతివి. అనగ, వ్యవహారజీవుడవైతివి. ఇకమీదు బ్రహ్మజ్ఞానమనెడు ఖడ్గమనే ఆయుధముచేత అభిమానమనెడు త్రాడుదుం దెగగోసి, సుఖానంద పదవినిం బొందుమని చెప్పె. నీవు సదా యేయింద్రియములతోను పొత్తులేనివాడవు. ఎప్పుడును సాకల్పము లేనివాడవు, పరమశాంతుడవు, నీయంతట నీవె ప్రకాశించునట్టి సర్వసాక్షీస్వరూపుండవు, విశేషముగ జ్ఞానముచే నుందువు. ఇట్టి సవికల్పసమాధియందు నిన్ను నీ వెరుంగగోరిన, అదియును నీకు బంధమగును. కావున, నిర్వికల్పసమాధియందు నిన్ను నీవు తెలియుము. కావున ప్రబుద్ధుండవగు శిష్యా, పాంచభౌతికంబగు నీప్రపంచంబు నీవలనె నటించునదిగాను నీయందె నిలచియున్నట్టుగాను గనుపించును. నిజముగా నీయందు లేదు. నీవు కేవల పరిశుద్ధతత్వంబగు నాత్మస్వరూపుండవైన సర్వసాక్షివి. నీవలనె నిన్ను నీవు దెలియంబడుదువు గావున నీకు ప్రపంచక దేహాసంబంధులగు యితరచింతలతో పనిలేదు. కావున నీవు ఏకోరికలునులేక, ఏవికారరూపములును బొందకుండువాడవు. కావున భయమును విడచినవాడవై యుండుము. నీవు మిగుల నిర్మలుండవు గాన నీవు బ్రహ్మమందు బుద్ధిగలవాడవై, అట్టి జ్ఞానస్వరూపమగు నాత్మవాసననే గలవాడవై యుండుము. నీకు ప్రపంచముతోను దేహవాసనలతోను బనిలేదు. గావున, యిందుకు శృతిస్మృత్యుపనిషత్ ప్రమాణంబులచేత దృష్టాంత దార్ష్టాంతికానుభవంబుచేత చెప్పనైయున్నది. ఎట్లనిన:, సర్వత్ర- సమస్తములయందు, అసక్తబుద్ధి- తనదనెడి అభిమానరహిత బుద్ధిగలవాడును, జితాత్మా- అంతఃకరణ నిగ్రహముగలవాడును, విగతస్పృహః- ఆశలేని ఆత్మజ్ఞాని, పరమామ్- శ్రేష్ఠమైన, నైష్కర్మ్యసిద్ధిమ్- నిష్క్రియమైన శిద్ధిని, సన్యాసేన- సమస్తకర్మలను విడుచుటచేత, అధిగచ్ఛతి- పొందుచున్నాడు. కాబట్టి జ్ఞాననిష్ఠానుష్ఠానము గలవాడు యిట్టి ప్రకృత్తి గలిగియుండును. వానికి నైష్కర్మ్యసిద్ధి యెట్లు కలుగునను సంశయము యీ శ్లోకమునందు వివరింపబడుచున్నది. ఎట్లన, పుత్రమిత్రకళత్ర ధనధాన్యాది సమస్తములయందును తనదనెడు యభిమానరహితబుద్ధిగలవాడును, అంతఃకరణ నిగ్రహముగలవాడును, తనదేహమునందును, పుత్రాదులయందును బ్రదుకునందును భోగములయందును, ఆశలేనివా డెల్లప్పుడును స్వానుభవమనెడు

జ్ఞాననిష్ఠయందే మనస్సుస్థానముగాని స్వస్వరూపానుభవమునకు బ్రహ్మజ్ఞానమును బొంది, యవిద్యాభివృద్ధికి సాధనములగు సమస్తకర్మలను విడుచుటచేత నైష్కర్మ్యసిద్ధిం బొందుచున్నాడు. కాబట్టి—జ్ఞానస్య- బ్రహ్మజ్ఞానముయొక్క, పరానిష్ఠా- పరిసమాప్తి, యా-ఏదో, సిద్ధిమ్-వర్ణాశ్రమాచారవిహితమైన నిష్కామకర్మాచరణముచేత, తన దేహేంద్రియాదులకు జ్ఞాననిష్ఠాయోగ్యతయనెడు చిత్తశుద్ధియును సిద్ధిం, ప్రాప్తః- పొందినవాడు, యథా-యెట్టిజ్ఞాననిష్ఠచేత, ఆప్నోతి- బ్రహ్మమును స్వస్వరూపానుభవమును, తథా-పొందుచున్నాడో, సమాసేన ఏవ-సంక్షేపముగానె, మే-నావలన, నిబోధ-తెలిసికొనుము. అనగ, తనశరీరమును దెలిసికొనుటకు ప్రమాణాంతరగతమెట్లక్కరలేదో, అట్లె ఆత్మను తన్ను తెలుసుకొనుటకు ప్రమాణములక్కరలేదు. కాబట్టి, యాత్మజ్ఞానమును గురించి ప్రయత్న మక్కరలేదు. ఆత్మకాని దానిని నాత్మ యనుకొనుటకును, మానుటయందె ప్రయత్నమును జేయవలయును. కావున, శ్రుతి॥ నిష్ఠాజ్ఞానస్యపరా॥ జ్ఞానముయొక్క సమాప్తి యను నంశము దృష్టాంతపూర్వకముగ గొంత వివరింపబడుచున్నది. ఎట్లనిన, యీవస్తువు యీవిధముగా నున్నదని తెలుసుకొనుటయె జ్ఞాన మనియు, ఆజ్ఞానమువలన దెలియబడిన దేదో యావస్తువును తప్ప నితర వస్తువులను చింతింపక, అట్లు తెలియబడిన వస్తువుచే యెల్లప్పుడును ధ్యానించుట నిష్ఠయనియును చెప్పబడును. ఇందుకు దృష్టాంతము:—గడియారమనునదిట్టిదేయని యెఱుంగనివానికి గడియారమని చెప్పుటవలన, దానిరూపము యుపయోగము మొదలగునవి ఇట్టివని వాడెఱుంగజాలడు. అట్టిరూపమిట్టిదని అందు గొన్నిచక్రములు మొదలగునవి కలవు. వాని కదలిక వలన, కాలప్రమాణమును దెలియజేయుచున్నవి. అని యామొదలగు విశేషముల యందుగలుగు తెలివియే జ్ఞానమనబడును. ఆజ్ఞానమునకం దెవరకు నా గడియారమును చింతజేయుటయే నిష్ఠ యనబడును. ఇది విషయజ్ఞానమని చెప్పబడుచున్నది. అద్వైతసిద్ధాంతమందు సగుణబ్రహ్మజ్ఞానమనియు, నిర్గుణబ్రహ్మజ్ఞానమనియు బ్రహ్మజ్ఞానము రెండువిధములై యున్నది. తక్కిన ప్రపంచవిషయజ్ఞానముకన్న మిక్కిలి శ్రేష్ఠమైనది సగుణబ్రహ్మ మేదనగ, వ్యవహారదశయందు యుపాసకుల యనుగ్రహార్థమై శుద్ధతత్వమాయయందు ప్రతిఫలించిన బ్రహ్మచైతన్యమే. అదియే బ్రహ్మవిష్ణురుద్రరూపములుగా వ్యవహా

రింపబడుచున్న త్రిమూర్తులు. వీరలు మాయోపాధికులైనను మాయకు లోబడినవారలు కారు. మాయను స్వాధీనమునుంచుకొని దానిమూలముగా, సృష్టిస్థితిసంహారాది కార్యములను దుష్టనిగ్రహ శిష్టపరిపాలనార్థము రామ కృష్ణాద్యవతారములను జేసెడు అనంతకళ్యాణగుణశక్తిసామర్థ్యములను గల మలినసత్వమాయయను అవిద్యయందు ప్రతిఫలించిన బ్రహ్మచైతన్యము జీవులైరి. త్రిమూర్తులకుగల శక్త్యాదులు వీరలకు లేవు. కించిదజ్ఞులయ్యు నవిద్యకు నవిద్య లోబడినవారలయ్యు నున్నారు. ఇట్టిజీవులు త్రిమూర్తుల నుపాసించి, వారి యనుగ్రహమువలన చిత్తశుద్ధిఁబొంది పిమ్మట నిర్గుణబ్రహ్మజ్ఞానమును బొందవలెను. సగుణబ్రహ్మజ్ఞాన మేదియనగ యిట్టి త్రిమూర్తులయందు యెవ్వరు నుపదేశింపబడెనో ఆయనను గూర్చి స్మృతిపురాణాదులయందు చెప్పబడియుండు ఏవిధమైన రూపమును శక్తి మొదలగునవి యిట్టివని దెలిసికొనుటయే. అట్లు తెలిసికొను విధముగాని భక్తివిశ్వాసములతో నెడతెగక చింతించుటయే సగుణధ్యానమనబడును. ఈసగుణబ్రహ్మ ధ్యానమును గురించి, పురాణాదులయందు పలుచోట్ల చెప్పబడియున్నది. విష్ణుపురాణములో నారవహాంశమున, నారవ నేడవ అధ్యాయములయందు కేశిధ్వజ, ఖాండిక్య సంవాదమున నిది మిక్కిలి సవిస్తరముగా నుదహరింపబడియున్నది నిర్గుణబ్రహ్మమనగ నేదియనిన, సకలప్రపంచమున కతీతమయ్యును, ప్రపంచమందు గనబడునట్టిదియును, దోచునట్టిదియును నగు సమస్తవస్తువులను నేతినేతి ఇదికాదు నిషేధింపగ మిగిలియుండునదియును, రెండవదిలేక యొకటియైనదియును, త్రికాలములయందు నొక్కవిధముగా యుండునదియును అవాఙ్మనసగోచరమైనదియు, సకలమును వ్యాపకమైనదియును, సచ్చిదానందఘనమైనదియును, జ్ఞానము స్వరూపముగా గలదియును నగువస్తువై యిట్టివిధముగా బ్రహ్మమును స్వానుభవముచేయుట నిర్గుణబ్రహ్మజ్ఞానము. ఎవ్వడు అట్టిజ్ఞానముతో నుండుటయేనిష్ఠ. ఈనిర్గుణబ్రహ్మనిష్ఠగలవాడెవడో వాడె జీవన్ముక్తుడు. వానికి దేహాంతమున మోక్షసిద్ధియే, వాడె విదేహముక్తుడు, అనియు జెప్పబడును. అనగ స్థూలసూక్ష్మదేహాభిమానరహితుడు గనుక బ్రహ్మముం ఐక్యమగును. అదియెట్లనగా, మహాకాశమందు ఘటాకాశమును, జలమందు జలమును, పాలునందు పాలును, కలిసినట్లు భేదములేక పోవుటయే యని యెరుంగవలయును గావున, ప్రశ్న! బ్రహ్మమే జీవేశ్వరులయుచో, సంసారమును సుఖదుఃఖాదులు నా బ్రహ్మ

మనకేకదా కలుగునని చెప్పవలెను. అట్లు బ్రహ్మమునకు సంసారాదులు కలవని చెప్పదగదు గదా. కాబట్టి జీవేశ్వరులు బ్రహ్మముకన్న అన్యులని చెప్పవలసియేవచ్చినది. ఇందుకు సిద్ధాంతం సమాధానం యెట్లనిన:—అట్లుచెప్పుట శ్రుతివాక్యములనే యాధారముజేసికొని అద్వైతసిద్ధాంతమును స్థాపించిన మహాత్ములగు గౌడబ్రహ్మానందులు మొదలగువారి వాక్యములకును విరుద్ధమగునని, అజ్ఞానముండువరకును, ప్రపంచమును జీవేశ్వరాదిభేదమును, వాస్తవమువలె గనబడునేగాని, జ్ఞాననిష్ఠావశంబున సకలభేదములును మిథ్యలై బ్రహ్మమొక్కటియే సత్యమై మిగులును అని యాత్మబోధ తత్వార్థదీపికయందు చెప్పుచున్నది. అదియెట్లనగ—రజ్జువందు సర్పమును, ముత్యపుచిప్పయందు వెండియును, భ్రమయుండువరకును వాస్తవమువలె గనబడినను, భ్రమనివర్తించినపిమ్మట తత్వార్థదీపికయందు పైనచెప్పబడినట్లు, యేశ్రుతివాక్యములు, జీవబ్రహ్మము లేకమనుటను, బ్రహ్మమేజీవుడనుటను, ప్రపంచము మిథ్యయనుటను బ్రహ్మము తప్ప రెండవవస్తువులేదనుటను, ఘోషించి ప్రకటించుచున్నవో అందుకొన్ని యీక్రింద వివరింపబడుచున్నవి. అవియెట్లనిన,

ఈశావాస్యోపనిషత్తు 6-7 వ వాక్యములు.

శ్లో॥ యస్తుసర్వాణిభూతాన్యాత్మన్యేవానుపశ్యతి
సర్వభూతేషుచాత్మానంతతోనవిజుగుప్సతే॥ ౧॥

శ్లో॥ యస్మిన్సర్వాణిభూతాన్యాత్మైవాభూద్విజానతః ।
తత్రకోమోహః కశ్శోక ఏకత్వమనుపశ్యతః॥ ౨॥

కఠవల్ల్యుపనిషత్తు చతుర్థవల్లి ౧౦-౧౧ వ వాక్యములు.

శ్లో॥ యదేవేహతదముత్ర యదముత్రతదన్విహ
మృత్యోస్సమృత్యుమాప్నోతియ ఇహనానేవపశ్యతి॥ 3॥
మనసైవేదమాప్తవ్యన్నేహనానాస్తికించన
మృత్యోస్సమృత్యుంగచ్ఛతియ ఇహనానేవపశ్యతి॥ ౪॥

పంచమవల్లి 9 వ వాక్యము.

అగ్నిర్యథైకోభువనం ప్రవిష్టోరూపంరూపం ప్రతిరూపోబభూవ ఏకస్తథా
సర్వభూతాంతరాత్మా రూపంరూపం ప్రతిరూపోబహిశ్చ॥ ౫॥

ముండకోపనిషత్ ద్వితీయముండకం ప్రథమఖండం ౧ వ వాక్యం.

తదేతత్సత్యం యథాసుదీప్తాత్పావకా ద్విస్ఫులింగాః, సహస్రశః ప్రభవంతే స్వరూపాః, తథాక్షరా ద్వివిధాస్సోమ్య భావాః ప్రజాయంతే తత్రచైవాభియన్తి పురుషఏవేదం విశ్వంకర్మతపో బ్రహ్మపరామృతం॥ ౬॥

తృతీయముండకం ద్వితీయఖండం ౮-౯ వ వాక్యములు.

యథానద్యస్స్యందమానా సముద్రేస్తంగచ్ఛన్తి నామరూపే విహాయ తథావిద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥ ౭॥

సయోహవై తత్పరమం బ్రహ్మవేద బ్రహ్మైవ బ్రహ్మైవభవతి॥ ౮॥

మాండూకోపనిషత్ 2 వ వాక్యం

సర్వగ్ం హ్యేతద్బ్రహ్మాయమాత్మాబ్రహ్మసోయమాత్మా చతుష్పాత్॥ ౨॥

గౌడపాదకారికా.

స్వాగమప్రకరణం ౧౭ వ వాక్యము—ప్రపంచోయదివిద్యేత నివర్తేత నసంశయః। మాయామాత్రమిదం ద్వైతం వేదాంతేషు విచక్షణైః॥ ౧౦॥

ననిరోధో నచోత్పత్తిర్నబద్ధో నచసాధకః। నముముక్షుర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా॥ ౧౧॥

గౌడపాదకారికా.

వైతథ్యప్రకరణం 31-32వ వాక్యములు—స్వప్నమాయే యథాదృష్టే గంధర్వనగరం యథా। తథావిశ్వమిదం దృష్టం ఆత్మాహ్యాకాశవజ్జీవై ఘటాకాశైరివోదితః। ఘటాదివచ్చసంఘాతైర్జాతావేతన్నిదర్శనం॥ ౧-౨॥

గౌడపాదకారికా అద్వైతప్రకరణం 3-4-5-7 13-186-31 వ వాక్యములు.

ఘటాదిషుప్రలీనేషు ఘటాకాశాదయో యథా। ఆకాశే సంప్రలీయంతే తద్వజ్జీవఇహాత్మని॥ ౧3॥

యథైకస్మిన్, ఘటాకాశే రజోధూమాదిభిర్యుతే। నసర్వేసం ప్రయుజ్యన్తే తద్వజ్జీవాసుఖాదిభిః॥ ౧౪॥

రూపకార్యసమాఖ్యాశ్చ భిద్యన్తే తత్రతత్రవై ఆకాశస్యనభేదోస్తి తద్వజ్జీవేషునిర్ణయః। జీవాత్మనోరనన్యత్వమభేదేన ప్రశస్యతే నానాత్వం నిన్ద్యతే॥ యచ్చతదేవం హి సమంజసమ్। అద్వైతం పరమార్థోహి ద్వైతం తద్భేద ఉచ్యతే। తేషాముభయథాద్వైతం తేనాయంనవిరుధ్యతే॥ ౧౫॥

మనోదృశ్యమిదం ద్వైతం యత్కించిత్సచరాచరమ్ । మనసోహ్యమనీభావే ద్వైతం నైవోపలభ్యతే॥ ౧౬॥

ఐతరేయోపనిషత్తృతీయాధ్యాయము 1-2-3 వ వాక్యములు.

కోఽయమాత్మేతి వయముపాస్మహే కతరస్స ఆత్మా యేన వా రూపం పశ్యతి యేన వా శబ్దం శృణోతి యేన వా గంధానాజిఘ్రతి యేన వా వాచం వ్యాకరోతి యేన వా స్వాదుచాస్వాదు చ విజానాతి॥ ౧॥

యదేతద్ధృదయం మనశ్చైతత్ సంజ్ఞానమాజ్ఞానం విజ్ఞానం, ప్రజ్ఞానం మేధాదృష్టిర్ధృతిర్మతిర్మనీషా జూతిస్స్మృతి స్సంకల్పః క్రతురసుః కామోవశ ఇతిసర్వాణ్యేవైతాని ప్రజ్ఞానస్యనామధేయానిభవన్తి స్వమబ్రహ్మైష ఇంద్ర ఏష ప్రజాపతిరేతేసర్వే దేవఇమానిచపంచ మహాభూతాని పృథివీవాయురాకాశ, ఆపోజ్యోతీంషీత్యేతానీమానీచక్షుద్రమిశ్రాణీ వబీజానీతరాణి చేతరాణి చాణ్డజానిచజానిచ స్వేదజాని చోద్భిజ్జానిచాశ్వాగావః పురుషాహస్థినోత దేవనిష్కళం బ్రహ్మనిర్వికల్పం నిరంజనమ్॥ ౨॥

తద్బ్రహ్మహమితిజ్ఞాత్వా బ్రహ్మసంపద్యతే ధ్రువమ్॥ 3॥

నిర్వికల్పమనంతంచ హేతుదృష్టాంతవర్జితం అప్రమేయమనాద్యం తయ ద్జ్ఞాత్వాముచ్యతే బుధః॥ ౪॥

ననిరోధోనచోత్పత్తి ర్నబద్ధో నచసాధకః నముముక్షుర్నవైముక్తః ఇత్యేషాపరమార్థతా॥ ౫॥

ఏకఏవాత్మా మంతవ్యోజాగ్రత్స్వప్నసుషుప్తిషుస్థానత్రియ వ్యతీతస్యపున ర్జన్మనవిద్యతే॥ ౬॥

ఏకఏవహిభూతాత్మా భూతేభూతేవ్యవస్థితః, ఏకధాబహుధాచైవదృశ్య తే జలచంద్రవత్॥ ౭॥

ఘటసంభవమాకాశం లీయమానే ఘటేయథా ఘటోలీయేతనాకా శస్తద్వజ్జీవో ఘటోపమః॥ ౮॥

ఘటవద్వివిధాకారం భిద్యమానం పునఃపునః- తద్భేదేనజానాతి సజా నాతిచనిత్యశః॥ ౯॥

శబ్దమాయావృతోనైవతమసోయాతిపుష్కరే భిన్నేతమసిచైకత్వమేక మేవానుపశ్యతి॥ ౧౦॥

నిష్కళం నిశ్చలం శాంతంతద్బ్రహ్మాహమితిస్మృతమ్॥

నృశింహోత్తారపితాన్యుపనిషత్ 7 వ ఖండము.

నిరాత్మకమాత్మైవేదం సర్వం తస్మాత్సర్వాత్మాకి నకారణన ర్వాత్మక మాత్మానమన్విచ్ఛిద్బ్రహ్మైవేదం సర్వం సచ్చిదానంద రూపమిదం సర్వమ్—1.

(అష్టమఖండము)

అయంసర్వాత్మాయం హిసర్వం నైవాత్మోద్వయోహ్యాత్మైకఏవా వికల్పోనహివస్తునదయం హ్యాతఇవసద్ఘనోయం చిద్ఘనం ఏవైకరసోహ్యాయ మాత్మైకలఏవచిన్మయమిదం సర్వం తస్మాత్పరమేశ్వర ఏవైకమేవ తద్భవత్యే తదమృతమభయమేత ద్బ్రహ్మాభయం వైబ్రహ్మాభయంహివై బ్రహ్మాభవతియ ఏవం వేదేతిరహస్యమను జ్ఞాతాహ్యాయమాత్మవహ్యస్య సర్వస్యాత్మాన మనుజానాతి॥ చిన్మయమిదం సర్వం తస్మాత్ పరమేశ్వర ఏవైకమేవతద్భవత్యే వికల్పోనావికల్పోపినాత్రకాచన, భిదాస్తినైవతత్రకాచన బినాస్త్రత్రభిదామి వమన్యమాన శతధాసహస్రధాభిన్నో మృత్యోస్సమృత్యుమాప్నోతి—2.

మైత్రేయోపనిషత్తులోని 2 వ అధ్యాయము.

(1 దేహోదేవాలయప్రోక్తో జీవోదేవస్సనాతనః।
త్యజేదజ్ఞాననిర్మాల్యం సోహంభావేనపూజయేత్॥
2 అభేదదర్శనం జ్ఞానం ధ్యానం నిర్విషయం మనః।
స్నానం మనోమలత్యాగః శౌచమింద్రియనిగ్రహః॥
3 బ్రహ్మామృతం పిబేత్ భిక్షమాచరే దేహరక్షణే।
భావనామఖిలాంత్యక్త్వా ఉత్కృష్టం తన్మయోభవ।
ద్రష్టదర్శనదృశ్యాని త్యక్త్వా వాసనయాసహ।
దర్శనప్రథమాభావ మాత్మానం కేవలంభజ॥

3 వ అధ్యాయము.

1 అహమస్మిపరశ్చాస్మి బ్రహ్మాస్మి । ప్రభవోస్మ్యహమ్॥
సర్వలోకగురుశ్చాస్మి సర్వలోకేస్మి సోస్మ్యహమ్॥
2 అహమేవాస్మిసిద్ధోస్మి శుద్ధోస్మి పరమోస్మ్యహమ్।
అహమస్మిసదాసోస్మి నిత్యోస్మి విమలోస్మ్యహమ్॥
3 విజ్ఞానోస్మివిశేషోస్మి సోమోస్మిసకలోస్మ్యహమ్।
మానావమానహీనోస్మి నిర్గుణోస్మి సోస్మ్యహమ్॥

4 ద్వైతాద్వైతవిహీనోఽస్మి ద్వంద్వహీనోఽస్మి సోఽస్మ్యహమ్।
భావాభావవిహీనోఽస్మి భాసాహీనోఽస్మి భాస్మ్యహమ్॥

5 శూన్యాశూన్యప్రభావోఽస్మి శోభనాశోభనోఽస్మ్యహమ్।
శుభోఽస్మి శోకహీనోఽస్మి చైతన్యోఽస్మి సమోఽస్మ్యహమ్॥

6 తుల్యాతుల్యవిహీనోఽస్మి నిత్యశుద్ధస్సదాశివః।
సర్వాసర్వవిహీనోఽస్మి సాత్త్వికోఽస్మి సదాస్మ్యహమ్॥

7 ఏకసంఖ్యావిహీనోఽస్మి ద్విసంఖ్యావానహం న చ।
సదసద్భేదహీనోఽస్మి ఆధారరహితోఽస్మి సంకల్పరహితోఽస్మ్యహం॥

8 నానాత్మభేదహీనోఽస్మి, అఖండానందవిగ్రహః॥
నాహమస్మి న చాన్యోఽస్మి దేహాదిరహితోఽస్మ్యహం॥

9 ఆశ్రయాశ్రయహీనోఽస్మి ఆధారరహితోఽస్మ్యహం।
బంధమోక్షవిహీనోఽస్మి శుద్ధబ్రహ్మాస్మి సోఽస్మ్యహమ్॥

10 చిత్తాదిసర్వహీనోఽస్మి, పరమోఽస్మి పరాత్పరః।
సదావిచారరూపోఽస్మి నిర్విచారోఽస్మి సోఽస్మ్యహం॥

11 అకారోకారరూపోఽస్మి మకారోంకారోఽస్మి సనాతనః।
ధ్యాతృధ్యానవిహీనోఽస్మి, ధ్యేయహీనోఽస్మి సోఽస్మ్యహం॥

12 సర్వపూర్ణవిహీనోఽస్మి, సచ్చిదానందలక్షణం।
సర్వతీర్థస్వరూపోఽస్మి పరమాత్మాస్మ్యహం శివః॥

13 లక్ష్యాలక్ష్యవిహీనోఽస్మి లయహీనరసోఽస్మ్యహం।
మాతృమానవిహీనోఽస్మి మేయహీనశ్శివోఽస్మ్యహం॥

14 న జగత్సర్వద్రష్టాస్మి నేత్రాదిరహితోఽస్మ్యహం।
ప్రవృద్ధోఽస్మి ప్రబుద్ధోఽస్మి ప్రసన్నోఽస్మి పరోఽస్మ్యహమ్॥

15 సర్వేంద్రియవిహీనోఽస్మి, సర్వకర్మహితోఽస్మ్యహమ్।
సర్వవేదాంతతృప్తోఽస్మి సర్వదా సులభోఽస్మ్యహమ్॥

16 ముదితాముదితాఖ్యోఽస్మి సర్వమౌనఫలోఽస్మ్యహమ్।
నిత్యంచిన్మాత్రరూపోఽస్మి సదా సచ్చిన్మయోఽస్మ్యహమ్॥

17 యత్కించిదపిహీనోఽస్మి స్వల్పమప్యవినాస్మ్యహమ్।
హృదయగ్రంథిహీనోఽస్మి హృదయాంబుజమధ్యగః॥

18 షడ్వికార విహీనోఽస్మి షట్కోశరహితోఽస్మ్యహమ్।
అరిషడ్వర్గవిహీనోఽస్మి అంతరాదంతరోఽస్మ్యహమ్॥
19 దేశకాలవిముక్తోఽస్మి దిగంబరసుఖోఽస్మ్యహమ్।
నాస్తిబంధవిముక్తోఽస్మి నకారరహితోఽస్మ్యహమ్॥
20 అఖండాకార రూపోఽస్మి హ్యఖండాకార మస్మ్యహమ్।
ప్రపఞ్చముక్త చిత్తోఽస్మి ప్రపంచరహితోఽస్మ్యహమ్॥
21 సర్వప్రకాశ రూపోఽస్మి చిన్మాత్రజ్యోతిగస్మ్యహమ్
కాలత్రయవిముక్తోఽస్మి కామాదిరహితోఽస్మ్యహమ్।
22 కాయికాది విముక్తోఽస్మి నిర్గుణ కేవలోఽస్మ్యహమ్।
ముక్తిహీనోఽస్మి ముక్తోఽస్మి మోక్షహీనోఽస్మి హం సదా॥
23 సత్యాసత్యాది హీనోఽస్మి సన్మాత్రాన్నాస్మ్య హం సదా।
గన్తవ్యదేశహీనోఽస్మి గమనాది గమనాది వివర్జితః॥
24 సర్వదా సమరూపోఽస్మి శాంతోఽస్మి పురుషోత్తమః।
ఏవం స్వానుభవో యస్య సోఽహమస్మి న సంశయః॥
25 యః శృణోతి సకృద్వాపి బ్రహ్మైవ భవతి। స్వయం॥

పైనవ్రాసిన శ్రుతిస్మృత్యోపనిషత్తులయొక్క అనుభవమును
తెలిపెదను వినుమని యిట్లనియె—

సాకారస్వరూపమగు శరీరము సత్యము గాదనియు, నిరాకారుండగు నాత్మస్వరూపుడు సత్యమనియు నీమనంబున నిశ్చయభావము గలవాడవై, నీవు నట్టి యాత్మతత్వమును దెలిసికొనిన పిమ్మట, మరల జన్మమును గురించి యఘోరమగు దుఃఖపరితాపములను బొందవు. కావున, అద్దమునందు మన నీడ ప్రతిఫలించి గనుపించుచుండును. అద్దము ప్రతిఫలించిన బింబమునందును, తక్కిన యావత్తు ప్రదేశమందునను నిండియున్నటుల శరీరములనెడు ప్రకృతులలోపల పురుషుండగు పరమేశ్వరుండు సర్వము నిండియున్నవాడై, సదా కాలము నేయింద్రియముల సాంగత్యమును జేయక, తాను వేరుగానె యుండును. కావున, ఒంటిదియును సర్వము నిండినదియును నగు నాకాశము కుండ లోపలను వెలుపలను సర్వము నెటుల నిండియున్నదో అటుల పరమాత్మ స్వరూపుడగు దేవుండు సమస్తభూతకోట్లయందు అంతటలోపల వెలుపలను

సర్వదా నిండినవాడనై ప్రకాశించుచును. కావున, నేను నిర్మల జ్ఞానానంద స్వరూపుండను మాయను గడచినవాడను, శరీరమునకు వేరైన ఆత్మను, సర్వవృత్తులు రహితమైనవాడను, శాంతచిత్తుడను, అహంకారములేని పరబ్రహ్మస్వరూపుండనని తెలియక నేనిన్నిదినములు మోహపాశములలో దగుల్కొని బద్ధుండనై యుంటినని- అజ్ఞుండనైన నేనెక్కడనుంటినే. పాంచభౌతికంబగు శరీరంబును, యీప్రపంచమును శుద్ధచైతన్యరూపుండగు సర్వసాక్షి స్వరూపుండనై ప్రకాశింపజేయుచుందును. కావున, యీజగజ్జాలమంతయును నాదిగానె తెలియవచ్చుచున్నది అట్లుగాకుండిన, మరియెవరివల్లనైనదియని విచారణచేసిన సర్వము నేను గానయుండు, నన్ను మినహా సర్వము దబ్బర యనియును తెలుసుకొనుటే మిక్కిలి శ్రేష్ఠంబు. సర్వవాంఛలకును, సర్వబంధకములకును, మూలంబగు నీశరీరంబుతో కూడ నామరూపసహితంబగు నీ ప్రపంచమును విడచినవాడనై, చలనరహితుడనై, యేయింద్రియంబుల సాంగత్యమును పొందక, సద్గురుకటాక్షమును నేర్పుచేత పరమాత్మస్వరూపుండగు, సర్వసాక్షిని జూచుచు, అదె నా సద్రూపంబని భావించి, యేసంశయమును పొందక సర్వకాలమొకటే విధముగా శాశ్వతమైన సుఖానందయుక్తుడనై యున్నాడను. కావున, అలలును బుగ్గలును యోచించగా నుదకమునకు నుదకమునకు, ప్రత్యేకముగా నుండు నట్లుగానె కనుపించుచున్నవి. అటువలెనే పరమాత్మవలన కల్పితంబగు యీప్రపంచమున్ను పరబ్రహ్మముకంటెను వేరు గాకుండునట్లుగానె ప్రకాశించుచుండును కాబట్టి- సద్గురుకటాక్షమును బడసి బ్రహ్మమునకును, ప్రపంచమునకును వేరైన విధము తెలుసుకొనుము. కావున- విచారణచేసి చూడగ వస్త్రములన్నియు నూలుపోగులేయని తెలియవచ్చునట్లు యీప్రపంచరూపములగు సర్వమున్ను, యాత్మగానె తెలియవచ్చుచున్నది. ఇంతకంటెను వేరొండు విధమును దెలిసికొనుము. కావున- చెరుకు రసమువలన జేయబడిన పంచదార- ఆ చెరుకురసముగానె యెట్టుల పరిణమించుచున్నదో అటువలెనే, నాచేత బోధింపబడినది పూర్ణబోధయవెను- పరబ్రహ్మము యీప్రపంచమంతయు నిండి వెలుగుచున్నాడు. కాబట్టి- యీప్రపంచము తనయొక్క అజ్ఞానముచేతనే తెలియబడుచున్నది. గాని, జ్ఞానస్వరూపులైన మహాత్ములకు నిజముగా నీప్రపంచము గోచరబడదు. ప్రపంచ మున్నదను భ్రాంతి, రజ్జువు సర్పభ్రాంతిగానె యున్నది. ధ్యానిశయించు యొందు

పాము నిజముగా నున్నదిగాదు- భ్రాంతివలన దోచినపాము. త్రాడని తెలిసినపిమ్మట లేశమైనను పాము భయము గలిగి యుండదు. కాబట్టి- అండ పిండ బ్రహ్మాండములని చెప్పంబడి నామరూప సహితమగు నీప్రపంచము యెట్టుల వర్తించుచున్నదో, అదే ప్రకారము నేనును, సర్వము నేనుగాన ప్రకాశించుచున్నాను తనయొక్క-స్వప్రకాశమును విచారింపగ, తనకంటెను అన్యమనునది అధికమును లేదు. కావున, సర్వసాక్షిస్వరూపుండనగు నావలన నీయండ పిండ బ్రహ్మాండములన్నియును సృజింపంబడి యీప్రపంచంబంతయు నాయందే నిలచియున్నది. ఎట్లనగా- బంకమట్టివలననే కుండలు చేయబడునటుల యున్నను, బంగారమువలననే, కంకణములు భూషణములు చేయబడునట్లుగాను, జలమువలననే అలలుగలిగినట్లుగాను, నీప్రపంచము దానివలననేగలిగి నాయందే లయించిపోవును. కాబట్టి- ఈఆశ్చర్యమును దెలియుము. నావలన గల్పితంబైన యీసమస్త ప్రపంచమును త్రాటియందు సర్పమనియును భ్రాంతిని బుట్టించుచున్నట్లు బ్రహ్మస్వరూపంబగు తనయందు యీప్రపంచము భ్రాంతివలన శోభించుచున్నది. కాబట్టి- పగలనియును రాత్రియనియును దెలియంబడని నిద్రావస్థయందు నామరూపసహితమగు నీప్రపంచమంతయును లయించును. ఆబ్రహ్మ పిపీలికాంతములుగాగల సర్వశరీరములయందును సర్వసాక్షి మాత్రుండనై ప్రకాశించెడు పరమాత్మ స్వరూపుండనగు నాకు నేనే నమస్కారము చేయుచున్నాను. కాని- తనకన్నా అన్యమైనది రెండవది లేనిది గావున, సర్వసాక్షిస్వరూపుండనై ప్రకాశించెడు తనకు తానే వందనములు జేయుచున్నాను. ఆహా- ఇది ఏమి ఆశ్చర్యకరము, నేను దేహమును ధరించియుండియు ఏకాలమందును నాకు రాకపోకలు లేక సర్వవృత్తిరహితుండనై ప్రపంచమంతటను పుల్లు గ్రుచ్చినట్లైనను సందులేక సర్వమును గ్రమ్ముకొని యున్నాను. కావున, తొలుత తనకు తానే నమస్కారము జేసుకొనుచున్నాను. కావున- ఏడేడు పదునాలుగు లోకములయందును- తనకు సమానులు లేరు. నాయొక్క- సామర్థ్యమువలన శరీరములతోటి లేశమైనను సంబంధములేక, యీవిశ్వమంతయు నే నొకండనే ధరించి ప్రకాశించుచున్నాను. కావున ఆత్మస్వరూపుండనగు నేనే నిత్యముక్తుండను. నేనే పరబ్రహ్మస్వరూపుండను, ధర్మార్థకామమోక్షములలో నెద్దియును గోరక తాను గోరదగినది యేదియు లేక, తన్ను తా జూచి యానందించుచున్నాను. ఈప్రపంచమంతయును నేనే యని దృఢముతో నున్నాడను.

కాబట్టి- జీవసంబంధమగు జ్ఞానమున్ను తెలియుండగునట్టి నామరూపాత్మకమైన నీప్రపంచమంతయును దెలిసికొనునట్టి జీవుండును ఈమూడును రజ్జువునందు దోచిన సర్పభ్రాంతివలెనే దోచుచున్నవి గాని, నిజముగా లేవు. ఆత్మానుభవమందు నివి మూడును గలవని చెప్పుట యనుభవజ్ఞానము గాదు తనకన్న రెండవ వస్తువు వలె నీఅద్వయబ్రహ్మము తానే యని యెరింగి- తన్ను తా నెరిగి తాను తానై యున్నాను. కావున- జీవుడు వేరు ఈశ్వరుడు వేరు అని భేదబుద్ధియే ద్వైతుల యభిప్రాయము. ఈఅభిప్రాయమే అజ్ఞానము. ఇదియే జన్మము, పాపము. ఇదియే మహాదుఃఖము. ఇట్టి రోగులకు మందొకటి కలదు వినుము. అది యెట్లనగ- వివిధనామరూపములతో దృశ్యంబగు నీప్రపంచమంతయును దబ్బరగా నెంచి సకలదృశ్యములను మరచి సర్వసాక్షిరూపమైన దృక్కు- తానె యని నిశ్చయించి- తన్మయుండై చిన్మయుండై యుండుటే ద్వైతులనెడు యజ్ఞానులకుం దగు మైన మందు. బ్రహ్మము తప్ప మరి యేమియును లేదని నిశ్చయించుటె వారికి అనుభవము అయ్యో అట్టివారికి ఇట్టి చికిత్స జేయకయుండినవారిని జననమరణములు విడువవని చెప్పెను. కావున—తొలుత తత్వవివేకము గలుగనికారణంబున నేను జీవునిగాను, నాకు శరీరసంబంధములగు సర్వోపాధులును గలిగియున్నట్టుగాను అజ్ఞానముచేత భ్రమసి యుంటిని. ఇప్పుడు సద్గురుకటాక్షమువలన తత్వవివేకమున్ను అనుభవజ్ఞానమున్ను బొందుటచేత నే నేసంకల్పములను బొందక, నిర్వికల్పసమాధియందు నిలచి కేవలజ్ఞానమాత్రస్వరూపుడనై దేహత్రయంబునకు వేరైనవాడనుగాను. సమస్తయుపాధులు శరీరమునకె గాని తనకు లేకుండునట్లుగాను, తన నిజస్థితిని చక్కగా దెలిసికొంటిని కాబట్టి, అజ్ఞానమువలన నీప్రపంచమంతయును నాయందె యున్నదని భావించితిని బ్రహ్మజ్ఞానవిచారణ చేయుగా ఈప్రపంచము నాయందు నిజముగా లేదు. మరియు బంధమున్ను మోక్షమున్ను యదార్థముగా తనకు లేవు. కట్టు విడుపులున్ను భ్రాంతియును తనకు లేవు. ఇది ఏమి ఆశ్చర్యము. నేను మలినరహితుడనై ప్రకాశించుచున్నాను. కావున, యీయపవర్గమార్గమును గురించి నే నెంతని చెప్పుదును. ఈప్రవృత్తియును, ఈప్రపంచమును యదార్థముగా నాయందు కొంచెమైనను లేదు లేదు. కేవలపరిశుద్ధుండును, కల్పనయనెడు అజ్ఞానవృత్తులు గలుగనేరవని భావము గావున- ఆగామి సంచిత ప్రారబ్ధముల నెడు త్రివిధకర్మంబులలో సంచితకర్మంబువలన నీశరీరంబు

కలిగెను ఇట్టి దేహమునకు స్వర్గనరకంబులును, బంధమోక్షంబులును కలుగు చుండును మరియును—జన్మదుఃఖం జరాదుఃఖం జాయాదుఃఖంబులనెడు త్రివిధ దుఃఖములయొక్క మహత్తరమైన చింతయున్ను మరణం బనెడు దట్టమైన దుఃఖమున్ను ధనధాన్య అష్టైశ్వర్యంబుల వలనం గలిగెడు సుఖమున్ను యీకార్యము లన్నియును, కల్పనామాత్రంబులగు చిత్తవికారములె గాని నిజములుగావు. సర్వము తానొక్కడై ప్రకాశించెడు తనకు, యివి అన్నియును మెచ్చుకొనదగినవి కావు. అద్వయుండనై రెండవవస్తువు యున్నదని యెరుంగక జ్ఞానానంద స్వరూపకుండనై వెలింగెడు తనకు పదునాలుగు లోకములున్నను, వాటియొక్క లీలానటనాదికార్యముల నెరుంగక అడవియందుండు యాబోతువలె దేనిని లక్ష్యపెట్టక ప్రపంచవృత్తిని మరచి, గోరంతసుఖంబైనను గోరక కల్పనారహితుండనై యున్నాను కాబట్టి—స్థూలమగు నీదేహంబును తక్కిన సూక్ష్మకారణంబు లనెడు రెండు దేహంబులను తాను గాక యేకాలమందును తనకు మూడు శరీరములును లేవు గావున నేను జీవుండను ప్రతిబింబ చైతన్యుండనుగాను సదా జ్ఞానస్వరూపుండను అని కలిగెడు తెలివియును నేను గాను, అక్షరపరబ్రహ్మస్వరూపుండను గాన తుచ్ఛమగు జీవ భ్రాంతులను బొందకుండుడు. కావున- ఆనందమనెడు మహాసముద్రంబును నై నిండియున్న తనయందు, నీళ్లో సంభాషింపబూనిన నీకాలము నందు బుగుల విచిత్రంబుగా చిత్తమనెడు వాయువుచేత లోకములని చెప్పబడు అలలసమూహమును గల్పింపంబడి ఏ అనగ పరిపూర్ణ సముద్రమువలె నిండియున్న తనయందు సంకల్పవశంబున లోకములన్నియును సృష్టింపబడినవని చెప్పబడును. కావున- నిస్తరంగ సముద్రమువలె సర్వము నిండి యానందసాగరంబును నై సర్వమును వ్యాపించి వెలుగుచున్న నాయందు వాయువు సంబంధమగు మనస్సున్ను, వాయువు రూపంబగు హంసయున్ను లయమై పోవుచున్నవి. అ దెట్లనగా, సదా హానియును వృద్ధియును గల జీవుం డనెడు వర్తకుండు సర్వవ్యాపారములు జేయుటకొరకై ప్రపంచస్వరూపమగు, ఓడ నెక్కి యానసముద్రము మీదను గ్రమ్మరుచు నా సముద్రంబునను మునిగిపోవునటుల సర్వవృత్తులు గల జీవుడే పరిపూర్ణ సముద్రమునందు మునిగిపోవును. కావున- లోకంబులును లోకేశులును, లోకస్థులును లయమునొంది లోకంబైన చీకటియనెడు మాయను గడచి నిలచిన సర్వదృక్కు స్వరూపుండైన మహాసముద్రంబువలె

నిండియున్న తనయుందు, యిట్టిసమయంబున భ్రాంతివలన జీవుండనెడు అలలు గనుపించి యణగిపోవుచున్నవి. అట్టి అలలు గనుపించియును మరల గనుపించక పోవుటయును నివి జీవునియొక్క స్వభావధర్మంబులని దెలియుము వాటిని మనంబునం దలంచుటచేత బ్రయోజనమేమి? మాయను దలంచన కూడదు. తక్కినకూటికి వడిగట్టినట్లే యగును. తలంపె సంకల్పము సంకల్పము లేకుండుటె ముక్తి గాబట్టి—

సర్వసారోపనిషత్-ప్రత్యగాత్మకథనం భవతి

సత్యజ్ఞానమనంత మానందం, సర్వశరీరోపాధి వినిర్ముక్తం కటకముకుటాద్యుపాధి రహితం సువర్ణఘనవద్విజ్ఞాన చిన్మాత్రస్వభావమాత్మ చైతన్యం బ్రహ్మయదవభాసతే తదవిద్యోపాధిం త్వంపదార్థ స్సప్రత్యగాత్మా॥

(పరమాత్మ కథనం)

సత్యం జ్ఞానమనంత మానందం, సర్వశరీరోపాధి వినిర్ముక్తం। సర్వజ్ఞత్వాద్యుపేతం, మాయోపాధికం తత్పదార్థః పరమాత్మా॥

(కిం బ్రహ్మ) సర్వోపాధినిర్ముక్తం నిర్విశేష చిన్మాత్రం పదసద్వివేక మానన్దం మమాయ బ్రహ్మాద్యిత్వపదార్థాదౌపాధికాత్త తత్పదార్థాద్యోపాధిక భేదాద్విలక్షణ మభేదమధిష్ఠా నత్వోపలక్షితం శుద్ధం పారమార్థికం సత్తామాత్రమ వినాశి॥

కామాయా॥ అనాత్మమూలం మాయాసాచ బ్రహ్మణ్యాకాశే మేఘాదిరివదృశ్యతే మాయానామ అనాదిరన్తవతీ ప్రమాణా ప్రమాణా, సాధారణా, సాధారణానసతీ, నాసతీ, నసదస, త్యనిర్వాచ్యాధిష్ఠాన ఏవా విద్యమానాన్తర్వాశి వికల్పసరూప్య మాశోచ్చావచ వ్యవహారభేవవతియా, నవిద్యతే- వస్తుతస్సామాయా, తత్స్వరూపమజ్ఞానం తదేవమూల ప్రకృతి గుణసామ్యమసిద్యే త్యాద్యనేకాకారాజగదాకారేణాపరిణతా, తదేవం, బ్రహ్మవిజ్ఞానాత్యనుభవతిచ= నైవంభవామ్యహం దేహోనేంద్రియాణిదశైవ తును బుద్ధిర్మన ఉశ్ఛ్వాసాహంకార స్థదైవచ, అప్రశోహ్యమనాసు భ్రోబుధ్యాదీనాం హిసర్వదా, సాక్ష్యహం సర్వదానిత్యశ్చిన్మాత్రోహం సదాశివః

నాహంకర్తా నైవభోక్తా ప్రకృతైసాక్షిరూపకః
మత్సానిధ్యాప్రవర్తన్తేదేహాద్యా అబడాయివ।
స్థాణుర్నిత్యస్సదానంద శుద్ధోజ్ఞాన మయోమలః

ఆత్మాహం సర్వభూతానాం విభుస్సాక్షీన సంశయః॥
బ్రహ్మైవాహం సర్వవేదాంత వేద్యం నాహం వైద్యం
వ్యోమవాతాదిరూపం, నాహం దేహోజన్మ మృ
త్యుకుతోమే, నాహంకారః, క్షుత్పిపాసాకుతోమే॥
ఇతిమునీన, దృశ్యవాణ్యువాచ, సత్యమితి, మునీ
నసత్యవాణ్యువాచ సత్య మిత్యుపనిషత్॥
(నిరాలంబోపనిషత్)

కిం బ్రహ్మ॥ మహదహంకార, పృథివ్యప్తేజో వాయ్వాకాశాత్మకత్వేన బృహద్రూపేణాణ్డకోశేన కర్మజ్ఞానార్థ రూపతయాభాస మానమద్వితీయమఖి లోపాధివినిర్ముక్తంతత్సకలశక్త్యుపబృంహితమనాద్యంతం శుద్ధం శివం శాంతం నిర్గుణమిత్యాదివాచ్యమ నిర్వాచ్యం చైతన్యంబ్రహ్మ॥

కః ఈశ్వరః॥ కింలక్షణం బ్రహ్మైవస్వశక్తిః ప్రకృత్యాభిధేయ మాశ్రిత్య లోకాన్ స్సృష్ట్వాప్రవిశ్యాన్తర్యామిత్వేన బ్రహ్మాదీనాంబుద్ధీంద్రియ నియన్తృత్వా దీశ్వరః

కోజీవః॥ ఈశ్వరఏవ బ్రహ్మవిష్ణ్వీశానే న్ద్రాదీనానామరూపద్వారాస్థూలోహమిత్యధ్యాసవశాజ్జీవః- సోయమేకోపిదేహారంభక భేదవశాత్ బహుజీవః॥

కఃప్రకృతిః॥ బ్రహ్మణస్సకాశాన్నా నానావిచిత్ర జగన్నిర్మాణసామర్థ్య కబుద్ధిరూప బ్రహ్మశక్తిరేవప్రకృతిః॥

కఃపరమాత్మా॥ దేహాదేఃపరతరత్వాత్, బ్రహ్మైవపరమాత్మా సబ్రహ్మా, సవిష్ణు, స్సరుద్రస్స ఇన్ద్రస్సశమన, స్ససూర్య, స్సచంద్రస్తే అసురాస్తే పిశాచాస్తే- మనుష్యాస్స్త్రియుస్తే పశ్వాదయస్త త్స్థావరంతే బ్రహ్మాదయ సర్వం ఖల్విదం బ్రహ్మనేహ నానాస్తికించన॥

కిమజ్ఞానమ్॥ రజ్జౌసర్ప భ్రాంతిరివాద్వితీయే సర్వానుస్యూతే సర్వమయే బ్రహ్మణిదేవతిర్యఙ్నరస్థావర స్త్రీపురుషవర్ణాశ్రమ బంధమోక్షోపాధి నానాత్వభేదకల్పితం జ్ఞానమజ్ఞానం॥

కింతపః॥ బ్రహ్మసత్యం జగన్మిథ్యేత్యపరోక్ష జ్ఞానాగ్నిబ్రహ్మాద్యైశ్వర్యాశాసిద్ధి సఙ్కల్పబీజం సంతాపరూపం తపః॥

కస్సన్యాసః॥ సర్వధర్మాన్ పరిత్యజ్యనిర్మమో నిరహంకారో భూత్వా

బ్రహ్మైక్యం శరణముపగమ్య, తత్త్వమసి సర్వంఖల్విదం బ్రహ్మనేహనానాస్తికించన, ఇత్యాదిమహావాక్యార్థానుభవజ్ఞానా బ్రహ్మైవాహమస్మీతి నిశ్చిత్యనిర్వికల్పసమాధినాస్వతంత్రోయశ్చరతి సన్న్యాసీసముక్తస్సపూజ్యస్సయోగీశ పరమహంసస్సోవధూతస్స బ్రాహ్మణః॥

యిత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు, బ్రహ్మజగత్తు గురించి చెప్పుచున్నవి గావున—యెట్లనిన—ఆత్మస్వరూపుం డొక్కడుమాత్రమే, నాశనరహితుండు శాశ్వతుండై యుండుననని, సద్గురుకటాక్షంబున నెఱింగిన బ్రహ్మవేత్తయగును, వైరాగ్యపరుండవునగు నీకు, కనికిరాని యపవాదమొగాని, నీకు యేమాత్రమున్ను ధనాపేక్షము మొదలగువృత్తులు ఏకాలమందును గలుగనేరవు గావున తనయొక్క యజ్ఞానమును భ్రాంతివల్లనె సర్వకార్యములయందును బ్రయోజనములేని ప్రేమలుపుట్టును. అదియెట్లనగా భ్రాంతియనగు మాయవలననె, గుల్లయందు వెండియనెడు లోహముయొక్క భ్రాంతిని బుట్టించుగాన మాయమిగుల నాశ్చర్యముగానున్నది గావున, సముద్రమునందు దోచిన అలలు ఆసముద్రమునకు వేరుగానియట్లు—యేపరబ్రహ్మమునుండి యీప్రపంచము తోచెనో ఆపరబ్రహ్మమునకు ప్రపంచము వేరుకాదు. అనగ అట్టి పరిపూర్ణబ్రహ్మమే నీవుగానున్నావు. ఇట్లుండగ నీవు అజ్ఞానకార్యములయందు వర్తింపగూడదు గావున, పామరుండగు మానవుడు తాను మిగులమనోహరముగు శుద్ధచైతన్యమునైన ఆత్మస్వరూపుడై యుండియును గొందరివలన వినియును యుత్పత్తిస్థితిలయంబులనెడు పగ్గంబులం గట్టువడి కల్మషభావముగలవాడై, తనపిచ్చిని తాను దెలిసికొననేరక, అయ్యో వ్యర్థముగా నాశనము బొందుచున్నానుగదా యని అజ్ఞానుండగు పామరుండు- తనకు తెలివిలేని కారణంబున తాననెడు యాత్మస్వరూపుడు సర్వభూతకోట్లయందును, నిండియున్నాడని పిపీలికము మొదలుకొని బ్రహ్మపర్యంతముగాగల భూతకోట్లన్నియును తనయందే గలిగియున్నవనియును నెరుంగక, తానుబ్రహ్మమునకు పరుండని దలంచుచుండును. ద్వైతాద్వైతమార్గములలో అద్వైతమార్గమే మిగులశ్రేష్ఠంబని మనంబున యోచించియును, మోక్షమునందె కోరికగలవాడై యుండియును మానవుడు కామోద్రేకముగలవాడై సంసారబంధములం దగులుకొని అయ్యో సమస్తకష్టములలో గాశిబొందుచుంటిని గావున, శాంతిశమదమాది గుణములు లేనిమానవుడు అంగమే నిర్మలబిందువనియును, లింగమే నాదమని

యును, లింగాంగసంగమె కళయనియును భావించి యిట్టివిపరీత జ్ఞానమనెడి చల చిత్తమగు స్త్రీహితులింగూడుకొని, సదా కామమనెడు స్త్రీసంగమమునే గోరుచుండునుగావున, విజ్ఞానఘనుండగు యోగపురుషుడు అట్టివికారములను, మనంబునలేశముగా భావించి యేతలంపులును లేక యాత్మానందుండై యుండును- కాబట్టి- ఈలోకమందును, స్వర్గలోకమందును, తనకుగలిగెడు సుకర్మముల యొక్క- ఫలితార్థమును గోరికవిడచినవాడును మిగుల శాంతచిత్తుడును నగు, నిత్యానిత్య వివేకముగల జ్ఞానికి మోక్షచింతయును గలిగియుండకూడదు. అదియెట్లనగ—తన్నుతా నెరింగిన జ్ఞాని సదా మోక్షమునందె యుండును గాన, మోక్షమనెడు చింతయందును వృథాశయాసమేకదా ఏచింతలనుబొందక నేను కల్పవర్జితుండై యుండవలయును. ధీరుండగు సద్గురుపుత్రుండు- తాను విశేషములగు భోగములను అనుభవించువాడుగానుండినను, మిగులగొప్పవై భరింపగూడనికీడులు సంభవించినవాడుగా నుండినను, ఆరూఢదృష్టివలన శ్రేష్ఠమగు నాత్మనునెరింగి యాసర్వసాక్షియే తానని నిశ్చయమైన మహాత్ముడు ఏకాలమందును సంతోషమునుగాని దుఃఖమునుగాని, పొందడు గావున ఆత్మతత్వము నెరింగిన సద్గురుపుత్రుండు, చూచుటకు మిగుల రమ్యమైయుండెడు తనదేహమందు అభిమానము లేశమైనను లేక అన్యశరీరముగా జూచును. యితరులు తన్నుదూషించినను, భూషించినను, భూషించువారిమీద ప్రేమగాని, దూషించువారిమీద విరోధముగాని గలిగియుండదు గాబట్టి--జ్ఞానమాత్రుండగు సద్గురుపుత్రుండగువాడు, యాలోచించుచుండెడు నామరూపాత్మకమగు ప్రపంచమంతయును, భ్రాంతిరూపంబగు మాయయేగాని నిజముగానున్నది కాదని యమేధ్యపుంజముగాను నిస్సారముగాను భావించును మృత్యుదేవత ఆసన్నమై తనదగ్గరకువచ్చినప్పుడు కొంచెమైనను చలించక ఆత్మానందుండయ్యేయుండును- గావున- సద్గురుపుత్రుండగు ఆత్మజ్ఞాని మిగుల శ్లాఘనీయంబై సుఖదుఃఖములకును, ఆటపట్టుగానుండెడు యీప్రపంచమును మనంబున నెంచక, ఒకటిని విడువవలయును. మరివకటిని బట్టవలయుననియును, లేక, బద్ధముష్టి ప్రకటముష్టి భావములను బొందక సర్వకార్యములయందు సహజముగావర్తించునుగావున, చిత్తచలనము లేక, సంకల్పవర్జితుండై, జ్ఞానామృతమనెడు అమృతధారచేత, పరమతృప్తినిబొంది వర్తించెడు యాబుద్ధిమంతునకు సాటి యేలోకమందును లేరు. అతడు వివిధమైనవృత్తులు గలిగియుండినను సర్వత్రపూజ్యుడే

యగుచున్నాడు గావున—కోరికలన్నియును విడచి ద్వంద్వములనెడు పట్టువిడుపులును, సుఖదుఃఖములును పాపపుణ్యంబులును శూన్యమైయున్న విజ్ఞానశీలుండగు బ్రహ్మజ్ఞాని, తనంతటతానుగా ప్రారబ్ధకర్మవశాత్తు అయిశ్వర్యమునమితిలేనిభోగములును సంభవించినయెడల నామహాత్ముడు యిటులసంభవించెనేయన్న సంతోషమునుగాని యివి అన్నియు నేలసంభవించెనని సంతోషమునుగాని-యివి అన్నియు ఏలసంభవించెనన్న వాటియందు అసూయగాని దుఃఖమునుగాని, కలిగియుండక ఒకటే విధముగా నుండును—గాబట్టి- ఆత్మజ్ఞానియైన మహాత్ముడు తనకు విశేషములగు భోగములను కలిగియుండియును పామరజనులవలె సర్వకాలములయందును దగిలి ఘోరంబగు సంసారసముద్రంబునందగులంబడక, మిగుల జాగ్రత్తగలవాడై యుండును. అదియెట్లనగ, నీటిబిందువులు తామరపత్రంబులకు నంటనివిధంబున, అశ్చర్యంబుగా వర్తించుచుండునుగాబట్టి—బ్రహ్మయును, దేవేంద్రుడును మొదలగు శ్రేష్ఠులగు దేవతలందరు మిగులదీనులై యేపదవిని గోరుటకు సామర్థ్యులుగాకయుందురో అట్టిమోక్షపదవినింబొందిన, మిగులశ్రేష్ఠులగు ఏశివపదమును వేరొక ఏసంతోషమును బొందక, నిర్మలుండై యుండును ప్రకాశించుచుండెడు ఆకాశమునందు పొగయెటులగలయకుండునో అటువలెనే బ్రహ్మవేత్తయైన జ్ఞానికి పాపపుణ్యములయొక్కఫలములు ఏవిధంబుననైనను బొందనేరవు—గావున, యీప్రపంచమంతయును ఆత్మస్వరూపంబుగ భావించిన తత్వవేత్తయగు జ్ఞానికి నామరూపసహితమగు యీప్రపంచవ్యవహారమును, చక్కగా పూనిచూడకుగావున- శ్రద్ధగావినదు, మొద్దుమీద వానకురియునటుల యధేచ్ఛగా తిరుగుచుండును. అట్టిమహాత్మునకు, చూచి వినవలెనన్న విధియును జూడకూడదు వినగూడదు అన్ననిషేధమున్ను లేదు గావున—చతుర్ముఖబ్రహ్మ మొదలుకొని, చెట్టుపర్యంతముగా నుండెడు నాలుగువిధములైన భూతసమూహము అనగ పిండములు అండజములు స్వేదజములు ఉద్భిదములు యీనాలుగువిధములుగాగల చేతనకోట్లయందంతటను, ప్రేమయును, ప్రేమలేకుండుటయును, లేక యీకార్యములయందు వర్తించక బ్రహ్మజ్ఞాని యాత్మానందసుఖలీలలు యందె వర్తించును గావున—వాడు రెండవవస్తువు లేక ఏకముగానుండువాడనియును, సర్వలోకములకు నేనే దేవుండననియు నెరింగి దృఢమైన నిశ్చయజ్ఞానముగల మహాత్ముని విడువక వాక్రిముంచియుండెడు పుణ్యపురుషుని గురించి, విచారించగ నతనికి, జననమున్ను

బాధయున్ను భయమున్ను గలుగనేరదు గావున- మహానేమునవ్రియునందు, బుగ్గ లుగలిగినవని, చెప్పునట్లుగ నీవలననే యీప్రపంచమంతయును గలిగెను. తన్ను తానెరింగి- తానొక్కండనేయని భావించుచు పరతత్త్వమనకు- బ్రహ్మమునై క్యసమాధింబొందును — గాబట్టి — సత్యస్వరూపుండగు నీయందు యేదేశ మనునాలుగు భువనములు అసత్యరూపకంబులై ప్రత్యక్షముగా కంటికినగుపడు గా రూపనామములుగలిగి ప్రకాశించుచున్నవి అవి భ్రాంతిరూపకములేగాని, నిజముగానున్నవిగావు. అదియెట్లనగ ఉత్తరాత్రియందు భ్రాంతివలన పాము దోచినటుల దెలిసి సర్వభ్రాంతులు విడచి చిదాకాశస్వరూపుండగు సర్వసా క్షితో నైక్యమును జెందుటకై మనంబున ఆత్మైక్యజ్ఞానము పొందుచూ, నీమనంబునను గోరక తనంతట తామే సంభవించెడు సుఖదుఃఖంబుగ్గాని, అపేక్ష లేకయుండుము. మరియును, ఆశయుండును, సమీపించివచ్చిన మృత్యుదేవత యందును సమచిత్తుండవై ఏవికారములను బొందక సర్వసాక్షిస్వరూపుండగు నాత్మునితో నైక్యసమాధిం బొందుటకై చిత్తశుద్ధిగలవాడవై యుండుము- గావున, నేను ఆకాశంబువలె నిండియున్నాడననియు, శ్రుతి॥ ఆకాశవ్యగుశ్శబ్దో నిశ్శబ్దో బ్రహ్మముచ్యతే। అని యీప్రపంచంబు అలలవలె నాయందు గలిగి యున్నదనియును నిశ్చయముగల బ్రహ్మజ్ఞానవిచారణపరుండవైన నీవు విడుచు టయును, గ్రహించుటయును అనెడు పట్టువిడుపులున్ను నాశనము జెందుట యును లేక సర్వములేక యేవికారములను బొందక యున్నాడవని, నేను తరంగ ములు లేని మహాసముద్రమువలె నిండియున్నాననియు, యీప్రపంచము అలలవలె నాయందు గలిగియున్నదనియును, నిశ్చయముగల బ్రహ్మజ్ఞానవిచా రణపరుండవగు నీవు కొన్ని కార్యములను విడుచుటయును, కొన్ని కార్యములను గ్రహించుటయును మరణముజెందుటయును లేక సదా యాత్మానందుడవై యుండుము కాబట్టి తాను గుల్లలతో సమానుండనై సర్వము నిండియున్నాను అనియును, యీప్రపంచము నాయందు వెండివలె దోచుచున్నదనియును దెలి సికొనిన ఆత్మజ్ఞానిరతుండవగు నీవు విడుచునట్టి వృత్తులను, గ్రహించునట్టి వృత్తులను చచ్చిపోయెద మనుభయమును, లేక పరిపూర్ణుండనై యున్నాను. కావున- నేను సమస్త చేతనకోటియందంతటను నిలచి యున్నాననియును సమస్త భూతజాలమంతయును, నాయందు నిండియున్నదనియును, దెలుసు కొనిన బ్రహ్మజ్ఞానవిచారణపరుండవగు నీవును, విషయానందులను విడుచుట

యును, విషయములను విడుచుటయును, విషయములను గ్రహించుటయును, నాశనముబొందుటయును, యిట్టి విధినిషేధద్వయములను బొందక, అండపిండ బ్రహ్మాండములయం దంతటను నిండియున్నావు. కాబట్టి- యిందుకు శృతిస్మృతి త్యోపనిషత్ వాక్యములను దృష్టాంత దార్ష్టాంతికములను ముందు వ్రాయుచున్నవి.

శుకరహస్యోపనిషత్.

ఓం ప్రజ్ఞానం బ్రహ్మ॥ ఓం అహం బ్రహ్మాస్మి॥ ఓం తత్త్వమసి॥ ఓం అయమాత్మాబ్రహ్మ, తత్త్వమసీత్యభేదవాచకమిదం, యేజపన్తితే, శివసాయుజ్య ముక్తిభాజోభవన్తిస్సజీవబ్రహ్మైక్యార్థే జపే వినియోగః.

1 జీవోబ్రహ్మేతివాక్యార్థం యావదస్తి మనస్థితిః
ఐక్యం తత్త్వం లయేకుర్వన్ ధ్యాయేదసి పదంసదా॥
2 చతుర్ముఖేంద్ర దేవేషు మనుష్యాశ్వగవాదిషు,
చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి॥
3 పరిపూర్ణపరాత్మాస్మిన్ దేహేవిద్యాధికారిణి
బుద్ధిసాక్షితయాస్థిత్వాస్ఫురన్నహమితీర్యతే
4 స్వతఃపరిపూర్ణం పరాత్మాత్ర బ్రహ్మశబ్దేనవర్ణితః
అస్మీత్యైక్యపరామర్శస్తేన బ్రహ్మభవామ్యహమ్
5 ఏకమేవాద్వితీయం సన్నామరూపవివర్జితమ్
సృష్టేః పురాధునాప్యస్యతాదృక్త్వం తదితీర్యతే
6 శ్రోతుర్దేహేన్ద్రియాతీతం వస్త్వత్రత్వంపదేరితమ్
ఏకతాగృహ్యతే౽సీతి, తదైక్యమనుభూయతామ్
7 స్వప్రకాశాపరోక్షత్వమయ మిత్యుక్తితోమతమ్
అహఙ్కారాదిదేహాన్తం, ప్రత్యగాత్మేతి గీయతే
8 దృశ్యమానస్యసర్వస్యజగతస్తత్త్వమీర్యతే
బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మస్వప్రకాశాత్మరూపకం
9 అనాత్మదృష్టేః అవివేకనిద్రా అహమమస్వప్నగతింగతోహం
స్వరూపసూర్యేభ్యుదితేస్ఫుటోక్తైర్గురోర్మహావాక్య
పదైఃప్రబుద్ధః

10 కార్యోపాధిరయంజీవః కారణోపాధిరీశ్వరః
కార్యకారణతాంహిత్వాపూర్ణబోధోవశిష్యతే
తేజోబిందూపనిషత్తు.

దృష్టింజ్ఞానమయీంకృత్వా, పశ్యేద్బ్రహ్మమయంజగత్ చిత్తాదిసర్వ భావేషుబ్రహ్మత్వేనైవభావనాత్ నిషేధనంప్రపంచస్య, రేచకాఖ్యసమీరితః బ్రహ్మైవాస్మీతియావృత్తిః, పూరకేవాయురుచ్యతే తతస్తద్వృత్తినైశ్చల్యం కుంభకం ప్రాణసంయమః

౨ డవ అధ్యాయము.

అఖండైకరసోజీవః, అఖండైకరసోహ్యజః,
అఖండైకరసోబ్రహ్మ, అఖండైకరసోహరిః
అఖండైకరసోరుద్ర, అఖండైకరసోస్మ్యహం
అఖండైకరసోహ్యాత్మా, అఖండైకరసోగురుః
దృగ్దృశ్యాయదిచిన్మాత్రం, మస్తిచెచ్చిన్మయంసదా
సర్వైశ్చర్యచిన్మాత్రం, దేహంచిన్మాత్రమేవహి
లింగంచకారణంచైవ, చిన్మాత్రంనహివిద్యతే
అహంత్వంచైవచిన్మాత్రం, మూర్తామూర్తాదిచిన్మయం
బ్రహ్మమాత్రమిదంసర్వం, బ్రహ్మణోన్యన్నకించన
తదేవాహం సదానందం, బ్రహ్మైవాహం సనాతనం

౪ వ అధ్యాయము.

దేహత్రయాతిరిక్తోహం, శుద్ధచైతన్యమస్మ్యహం
బ్రహ్మాహమితి యస్యాంతస్సజీవన్ముక్తఉచ్యతే
అహంబ్రహ్మాస్మ్యహం, బ్రహ్మాస్మ్యహం బ్రహ్మేతినిశ్చయం
చిదహంచిదహంచేతి, సజీవన్ముక్తఉచ్యతే
బ్రహ్మైవాహం చిదేవాహ, మేవంవాపినచింత్యతే
చిన్మాత్రేణైవ యస్తిష్ఠేద్వైదేహీ ముక్తఏవసః

౫ దవ అధ్యాయము.

బ్రహ్మమాత్రజగదిదం, బ్రహ్మమాత్రం త్వమప్యహం, చిన్మాత్రంకేవలంచాహం। నాస్త్యనాత్మేతి నిశ్చను ఇదంప్రపంచనాస్త్యేవ, నోత్పన్నంనోస్థితంక్వచిత్, చిత్తంప్రపంచమిత్యాహుః। నాస్తినాస్త్యేవసర్వదా, నప్రపంచంనచిత్తా

దినాహంకారోనజీవకః । రతుకోఽప్యణురిత్యాది బ్రహ్మాస్సృష్టేస్తుకారణం, సంహారోరుద్రయిత్యుక్తం । సర్వంమిథ్యేతినిశ్చయం, స్థానంజపస్తపోహోమాస్స్వాధ్యాయోదేవపూజనం, మంత్రతంత్రంచ సత్సంగోగుణదోషవిజృంభణం । అన్తఃకరణసద్భావ, అవిద్యారయాశ్చసంభః । అనేకకోటిబ్రహ్మాణ్డాం సర్వంమిథ్యేతినిశ్చయం, యద్యత్కిఞ్చిత్సత్వేన సర్వమిథ్యేతినిశ్చయం । త్వమేవపరమాత్మాసి, త్వమేవపరమోగురుః త్వమేవాకాశరూపోఽసి, సాక్షిహీనోఽసిసర్వదా । త్వమేవ సర్వభావోఽసి త్వంబ్రహ్మాసినసంశయః ఇదంప్రపంచయత్కించత్ । యద్యజ్జగతి విద్యతె, దృశ్యరూపంచ, దుగ్రూపం సర్వశశవిషాణవత్ సంకల్పమేవ యత్కించి తత్వనాస్తితినిశ్చయ నాస్థినాస్థిజగస్సర్వం । గురుశిష్యాదికంనహి।

౬ వ అధ్యాయము.

సర్వంచైతన్యంమాత్రత్వా, త్సర్వదోషసదానహి । సర్వం చిన్మాత్రరూపత్వా, త్సచ్చిదానందమాత్మకం బ్రహ్మైవసర్వనాన్యోస్తి తదహంస్తదహన్తథా । తదేవాహం, బ్రహ్మైవాహంసనాతనం బ్రహ్మైవాహం ననసారీ బ్రహ్మైవాహనమేమనః । బ్రహ్మైవాహం నమేబుద్ధిః బ్రహ్మైవాహంనచేంద్రియః బ్రహ్మైవాహంనదేహోఽహం । బ్రహ్మైవాహంనగోచరః బ్రహ్మైవాహంనజీవోఽహం । బ్రహ్మైవాహం నవేదభూః బ్రహ్మైవాహంజడోనాహ మహంబ్రహ్మ నమేమృతిః । బ్రహ్మైవాహంనచప్రాణో బ్రహ్మైవాహం పరాత్పరః ఇదం బ్రహ్మపరంబ్రహ్మ । సత్యంబ్రహ్మ ప్రభుర్హిసః కాలోబ్రహ్మకలాబ్రహ్మ సుఖం బ్రహ్మస్వయంప్రభం । జీవఏవసదాబ్రహ్మ సచ్చిదానందమస్మ్యహం సర్వం బ్రహ్మమయంప్రోక్తం । సర్వంబ్రహ్మ మయంజగత్ స్వయంబ్రహ్మ నసందేహ స్స్వస్మాదన్యన్నకించన । ఆత్మనోన్యజగన్నాస్తి సర్వమాత్మమయంజగత్ నిత్యానందమయం । బ్రహ్మకేవలం సర్వదా స్వయం అనంతమవ్యయం శాన్తమేక రూపమనామయం మత్తోన్యదస్తిచేన్మిథ్యాయథామరుమరీచిః । వన్ధ్యాకుమారవచనే । భీతిశ్చేదస్తికించన శశశృంగేణనాగేంద్రో మృతశ్చేజ్జగస్థితత్ మృగతృష్ణజలంపీత్వా తృప్తిశ్చేదస్త్విదంజగత్ । అహంబ్రహ్మైనిశ్చిత్య అహంభావంపరిత్యజేత్ । సర్వమేవలయంయాతివస్తుహస్తస్థపుష్పవత్ నదేహోనచకర్మాణి సర్వంబ్రహ్మైవకేవలమ్ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పుచున్నవి. గాబట్టి అంతటను నిండినదియును, అపరిమితమైనదియును, అయిన నిస్తరంగ మహాసముద్రము అనిచెప్పబడు నాయందు, ప్రపంచాత్మకంబగు నీశరీరంబను ఓడ,

మనస్సనెడు గాలిచేతను దిరుగుచుండును. ఈమొదట భ్రాంతిరూపకమేగాని నిజముగా విచారించిన నాయందు ప్రపంచస్వరూపమగు ఓడ, యేకాలమందైన లేదు. సర్వమునకు మనస్సె కారణమని, తన్నుతా నెరింగి వాడుముక్తుడగును; గావున—అండపిండబ్రహ్మాండములన్నియును నిండి మహాసముద్రమువలె నుండు నాయందు, లోకములన్ని చెప్పంబడిన అలలుగలిగి అణగిపోయినను బోవు చుండునుగాని నిజస్వరూపుండైన నాకు, ఏకాలమందును తగ్గుటయుంమను హెచ్చుటయును బోవుచుండునుగాని నాకు గలుగనేరవు ఒక్కటేవిధంబుగా నుండెడు నాయందు నిజమెరుంగనిలోకులు భ్రాంతివలన లోకములున్నవని సాధించెదరు. ప్రపంచములేనలేదని భావముగాబట్టి పరబ్రహ్మముయొక్క సత్తా మాత్రముచేతనే బ్రహ్మమనెడు భావనయల్లరకును గలుగుచున్నది. నేను నిరంజనుండనై పుణ్యపాపంబుల గొడవలులేక సర్వమునిండియున్నాను అని యేకల్పములయందును, ఆసక్తుండునుగాక చిత్తవిశ్రాంతి బొందియున్నవాడరుగావున సామ్యములేనిదియును, అనంతమునునగు, నిస్తరంగసముద్రంబని చెప్పంబడిన నిజస్వరూపుండనగు నాయందు ప్రపంచమనునది కల్పనామాత్రంబెగాని ప్రపంచము నాయందులేదని యెరింగి పరమశాంతుండనై సదా ఏవికారములును లేనివాడనై యున్నాను గాబట్టి తాను కేవలజ్ఞానస్వరూపుండనగుదునని నాశ్చర్యమేమియునులేదు.* ఈప్రపంచము యింద్రజాలముభంగి తనయందు భ్రాంతి వలనని నితరులకు దోచుచున్నదేగాని, నిజముగా తనయందు ప్రపంచములేదు యేవృత్తియును లేని తనకు గ్రహించుట విడుచుట కల్పనజేయుటమొదలగు నీచవృత్తులు యెచ్చటనైనను గలుగనేరవు గావున—యవనియొక్క చిత్తము ఏకాలమందైనను చూపులయందు దగిలి నామరూపములుగల చిత్రవిచిత్రముల ను జూచునో ఆతడుణామె, ఆయామానవునకు, బంధముసంభవించును. ఎవని యొక్క చిత్తము నామరూపాత్మకమగు ప్రపంచ విచిత్రరూపములందు గలుగక యుండునో, అప్పుడే ఆమనుజునకు మోక్షము సంభవించును గాబట్టి.

కఠోపనిషత్ 3 వ వల్లి ౧౮ వ వాక్యము.

నసంద్రుశేతిష్ఠతి, రూపమస్య నచక్షుసాపశ్యతి కశ్చనైనం హృదా మనీషీమనసా భిక్లప్తోయ వేదం విదురమృతాస్తేభవన్తి॥

కఠోపనిషత్ 3 వ వల్లి ౧౮ వ వాక్యము.

ఉత్తిష్ఠత జాగ్రతప్రాప్యవరాన్నిబోధత క్షురస్యధారానిశితాదురత్యయా

దుర్గంధస్తపక్వ పరూా వదంతి॥

ప్రశ్నోపనిషత్

౪ వ ప్రశ్నము ౧౦ వ వాక్యము.

పరమేవాక్షరం ప్రతిపద్యతే సయోహవైతదచ్ఛాయ మశరీరం లోహితం శుభ్రమక్షరం వేదయతే యస్తుసోమ్యాస సర్వజ్ఞః సర్వోభవతి.

ముండకోపనిషత్

3 వ ముండకము- ౧- వ ఖండము- ౮ వాక్యము.

నచక్షుషాగృహ్యతే నాపివాచానైర్దేవై స్తపసాకర్మణావా జ్ఞానప్రసాదే నవిశుద్ధసత్త్వ స్తతస్తుతం పశ్యతే నిష్కళం ధ్యాయమానః॥

ఈపరబ్రహ్మమునకు, సత్తు- అసత్తను నదియు ఆనందమనునదియు, యిప్పు డుండునది కాదు, మునుపు లేనిదియు కాదు, మునుపు యుండునదియు కాదు. యిప్పుడు లేనిదియు కాదు. స్వతసిద్ధముగా తనకు తానే యున్నది, సరే గాని, దానిని తెలియుట యెట్లు అని విచారించవలసి వచ్చును. ఆవిచారమునకుఁ మూలములేదు. శృతి—"మూలాభావ ఇదం జ్ఞాతుం నశరీరం నకిమస్థి" మూలంలేని యీగుర్తు యెరిగి శరీరము ఏమీాలేదు, మునుపులేదు యిప్పుడు లేదు, ఆదిమధ్యాంత శూన్యమైనది, మొదలు తుదలేనిది, అనాదిమూల ప్రకృత్తి దీనినే సనాతనమైనదిన్ని అవ్యక్తనామరూపాత్మకమైనదియు, సమస్త వ్యవహారికములు గలిగినదియు, యున్నట్టుగా తోచబడునదియు నైన తను, తాను, అనగ దేహిదేహములు రెండున్ను, నేటికి దాన్ని ఆధారం దాన్నికినేయి ఆధారం కలిగియుండునట్లు, దేహిదేహములకుఁ అనగ యీమూలం లేని గుర్తెరిగ శరీరమునకు, తనకు తానే ఆధారమైయున్నది. కావున తనకు మూలములే దని చెప్పుటకు కారణమేమనగ తాను సృష్టికి రావడమునకు కారణములేదు. నిమిత్తకారణముగా వచ్చినది వచ్చి, కొంతకాలము సృష్టిస్థితిలయములకు కారణమై అవస్థాత్రయముల పాల్పడి, జననమరణ ప్రవాహరూపకమైన సంసార మహాసముద్రమునందు అలలవలె మూలాభావమై రాకపోకలకు కారణమై యున్నది. కాబట్టి దీనికి- అనిత్యమనియు, అనిత్యమనియు చెప్పుచురే గాని శం డోపతండములుగా నిండియున్న సముద్రమునందు అనగ తనలోపల అనేకమైన జీవరాసులు సృష్టిస్థితిలయములు అయివుంటూ యున్నవి. అట్టి వుత్పత్తి స్థితిల యములను, సముద్రము యెరుగును యెరగదు యెట్లనగ కేవల పరబ్రహ్మము

నందు తనయొక్క బలముచేత సర్వచరాచర ప్రపంచము జననమరణ ప్రవాహరూపకమై శోకమోహాలకు కారణమై ఆవరణ విక్షేపరూపములగు అనంతానంత కోటిరూపములై అంతటా యున్నది. కాబట్టి సర్వము తన స్వరూపమై పరిపూర్ణమైన పరబ్రహ్మము, తనయొక్క బలముచేత, సత్వరజోతమోగుణాత్మికమైన మాయాశక్తికి కాదూరాత్రి శరీరమనే, అనాదిమూల ప్రకృతి సుషుప్తియందు మెరుపువలె నున్న మేఘమందు మెరుపువలెనున్న తనంతట తానే, రజ్జువు సర్పభ్రాంతివలెగ తోచబడి, అంతా తానై తాన అంతామై, విశ్వరూపంబుగ దోచబడి యున్నది లేనిదిగానున్న లేదియున్నదిగానున్న తోచుచున్నది.

మాండూక్యోపనిషత్.

౭ వ వాక్యము.

నాన్తః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం నప్రజ్ఞానఘనం నప్రజ్ఞం నాప్రజ్ఞం అదృష్టం అవ్యవహారం అగ్రాహ్యం, అలక్షణం, అచిన్త్యం అవ్యపదేశ్య ఏకాత్మ ప్రత్యయసారం, ప్రపంచోపశమం శాన్తం శివం అద్వైతం చతుర్థం మన్యన్తే స ఆత్మా స విజ్ఞేయః॥

సన్యాసోపనిషత్.

౧. వ. అధ్యాయము.

నిరస్తమనవాసన్త, స్వచిన్మాత్రపరోస్మ్యహం మలం సంవేద్యముత్సృజ్యమనో నిర్మూల యత్పరం ఆశాపాశమనంభిత్వా వం చిన్మాత్రపరోస్మ్యహం॥

యిట్లు ఉపనిషత్సారములు మహాఋషులు చెప్పుచున్నారు. కేవల పరబ్రహ్మమైన తనకు ప్రజ్ఞానం నాస్తి లేదు. బాహ్యదృశ్యప్రపంచ దృక్కునకగోచరమైనది అవస్థాత్రయమందు వ్యవహారమునకు వేరైనది నాస్తి లేనిది, గ్రహించునది గానిది, లక్షణముగానిది, నశించనిది, వుపదేశముగానిది, తానొక్కటియై ప్రత్యక్షప్రమాణమైయున్నది. జననమరణప్రవాహరూపకమైన ప్రపంచం నాస్తి లేనిదే. సర్వమంగళప్రదమైన అద్వైతాత్మస్వరూపమైన విజ్ఞానమై స్వరూపకమైన నిర్విషయానందమైన బ్రహ్మమునందు శాశ్వతమైనదియు, ఆశాపాశావినిర్ముక్తమయినదియు, శృతి ఆశాపాశవినిర్ముక్తమైనదియునై అమలమై వేదవేదాతీతమై, అంతతానే సర్వం నిండియున్నదై పరమాత్మయందు, యితరమైన దంతయు తానే ఆరోపించుకొని, సుఖదుఃఖములను పొందుచున్నాడు. కాబట్టి, పరమాత్మమిక్కిలి

సమీపమునందు యుండె బుద్ధిని, చిత్తమును, మనస్సును, లేనిదైన యింద్రియములచేత, పరమాత్మను యింద్రియములు దెలియజాలవు. కావున, పరమాత్మ అహంకారాదులు మొదలైన యింద్రియములచేత దెలియబడకపోయి నప్పటికిన్ని అనగ, మనోనేత్రముచూడబడిన వివేకజ్ఞానముచేత తన్ను దా దెలియబడును. కాబట్టి ఆపరమాత్మ సస్వరూపమునకంటె మరివక జ్ఞానంలేదు. కాబట్టి పరమాత్మ బుద్ధ్యాదులంతో గూడిన అంతఃకరణాదులచేత, తన్ను దాదెలియబడకపోయినట్టయితే ఆపరమాత్మను యెట్లు తెలుసుకోబడును. శ్రవణమనన నిదిధ్యాసములచేత తన్ను దా దెలియవచ్చును. కాబట్టి, అట్టి పరమాత్మను దెలియుటకు, జడరూపకములగు పాధులను తోయబడర, అనగ స్థూలసూక్ష్మ కారణ మహాకారణములను త్రోయబడకపోయినట్లైతె పరమాత్మ తెలియబడదు. అది యేలాగంటె దృష్టాంతము త్రాటియందు తోచబడినపాము నిశ్చయమని, నమ్మిన వరకు, తననిజము తెలియక- అధ్యారోపణగా, ఆరోపించిన పామయనే దేహేంద్రియ భ్రాంతిని, గురువాక్యమనే, అనగ- అంతకుముందుగా తన్ను దా దెలుసుకొనిన వాడును- ఆత్మానాత్మ వివేకముచేత యిది పాముగాదని, తాడని నిశ్చయించి, పాముని భ్రమశినవాని మనస్సు దృఢపరచిన పిమ్మట, అది పాముగాదని వాడుకూడా ఆతనివలె తాడె యని దృఢముగలిగినవాడై యున్నట్లుగ తాను దేహేంద్రియముల చేజిక్కి- దేహేంద్రియ ప్రపంచకమే వానిని భ్రమించి, తన్ను తా దెలియక, అవిద్యాజ్ఞానంచేత తా నెవరో, నీ వెవరో తా దెలియక అరిషడ్వర్గములలోను యీషణత్రయములో జిక్కుబడి, తను తా దెలియనేరక యుండెను. కావున శృతి—"ఉల్కాహస్తో యథాకశ్చిత్ ద్రవ్యమాలోక్య తాంత్యజేత్" అనునట్లు దొంగవాడు కాగడాను వెలిగించుకొని, వస్తువునుచూచి, స్థాననిర్ణయము చేసుకుని, ఆకాగడాను విసర్జించినట్లును ఆలాగువనే, జ్ఞానమనే గురువాక్యముచేత, తన్ను తా దెలుసుకొని, తాను దేహేంద్రియములు కాదని గడద్రోచి, మిగిలినదే పరమాత్మయని, తన్ను తా దెలుసుకొని, తాను అంతానేయని తానే అంతాయని తెలివిచే దెలశినవాడు మహాత్ముడనియు బ్రహ్మనిష్ఠుడనియు మహాఋషులు చెప్పియున్నారు. కావున, దీప మున్నంతలోనే చక్కబెట్టుట యుచితము. అజ్ఞాన గాఢాంధకారమైన సంసారములో జిక్కి దారిగానక యుండుట పునరావృత్తికి కారణమైన గర్భయందు గూలుదురు.

ఛాందగ్యోపనిషత్.

8 వ ప్రపాఠకము- 14 గవ ఖండము.

ఆకాశోవై నామ నామరూపయో ర్నిర్వహితా తెయదంతరాతద్బ్రహ్మ తస్త్వాత్తేవహాపిదిన్మయః ఆత్మానాత్మవివేకోయం ముక్తైవక్రియతె బుద్ధైః సర్పత్వేన యథాజ్ఞానజితత్వేన శుక్తికా విసర్జితా విమూఢైవ, దేహత్వేన తథాత్మా, ఘుత్వేత యథాపృథ్వీజలత్వేన మరీచికా గృహత్వేన హిశాస్త్రాణి ఖడ్గత్వేనన్యైవ లోహతా తద్వదాత్మాని దేహత్వం పశ్యత్యజ్ఞానయోగతః॥

౮. దవ అధ్యాయము.

చిత్తైచలతి సంసారోనిశ్చల మోక్షుచ్యతె తస్మాశ్చిత్తం స్థిరీకుర్యాత్ ప్రజ్ఞయాపరామాపర చిత్తం కారణమర్థానాం తస్మిన్సతిజగత్త్రయం తస్మిన్ క్షీణె జగత్క్షీణం తచ్చికిత్స్యాత్ర యత్నతః॥ ఇత్యావ్యుపనిషత్ ప్రమాణము చెప్పుచున్నవి. మహాకాశమనే, పరమాత్మకు నామరూపక్రియలు రహితమై, ఆత్మనాత్మ బ్రహ్మసత్యం జగన్మిథ్యాయనే యుపనిషద్ వాక్యములు మహాఋషులు చెప్పియున్నారు బ్రహ్మమందు, జగద్భ్రాంతి ఆరోపితమైనది యెట్లనగ మరుమరీచికలు, యెండమావులలో నీరువలెను రజితత్వేనశుక్తికా ముత్యపు చిప్పలు వెండివలెను, దారువ పురుషుడుగాను దారువపురుషవద్ భ్రమ అట్టి పరమాత్మ తాదాత్మ్యమగు అజ్ఞానముచేత తోచబడినది. ఆకారణముచేత తన్ను తా విచారించిన ముత్యపుచిప్పయగు తన్ను తా దెలసిన యెండమావులలో నీరు ఏమియును లేదు గావున, లేనిదే వున్నట్టుగా తానైన పరమాత్మ యందు తోచబడినది.

శ్లో॥ శృతి॥ అవిద్యకం శరీరాధిదృశ్యం బుద్బుదవత్ క్షరమ్, ఏతద్ విలక్షణం విద్యాదహం బ్రహ్మేతి నిర్మలమ్॥ అనగ—దృశ్యం- అగపడుచుండెడు దృశ్యప్రపంచమంతయు, శరీరాది- దేహము మొదలుగా గల సర్వోపాధి చరాచర పిండరూప సమూహములున్ను, అవిద్యకం- అవిద్యవలన కల్పింపబడినదై, అజ్ఞానావ్యక్తముచేత, ఆరోపితా- కల్పితమైనదియునై, బుద్బుదవత్- నీటిబుగ్గవలెన, క్షరం-నశించిపొయ్యేది, తస్మాత్-ఆకారణముచేత, నంటువలన, యోగవ్యాలక్షణం- ఏతత్- ఈపైనిచెప్పిన దేహేంద్రియాదులకంటె, అనగ, పంచవింశతితత్వములకంటె, విలక్షణం- వేరైనటువంటిన్ని, నిర్మలం, జననమరణ క్షుత్పిపాసాదిరాగద్వేషా, ఈషణత్రయ, తాపత్రయములు లైన దూషము

మాలిన్యరహితమైనది పరబ్రహ్మ- సర్వపరిపూర్ణ స్వరూపమైనది తానేయని, తాను- తానైన పరబ్రహ్మమును, విద్యాత్- తన్ను దా దెలియవలసినది అనగ అపరబ్రహ్మను తెలియవలెను గాబట్టి దేహత్రయ స్థూలసూక్ష్మ కారణ శరీరములకు, అశ్యత్వాత్- విలక్షణ మాటవలన అనగ వేరపుట వలన, త్వం - నీకు, జన్మజరాకార్శ్యలయాదయః...జన్మ - పుట్టుటయున్ను, జరా- ముదిమిన్ని, పెరుగుట, ముసలితనయున్ను; కార్శ్య- చిక్కిపోవడమున్ను, శుష్కించడమును, చిన్నదియగుటయున్ను; లయ- నాశనమున్ను, నశించుటయు, లేకపోవుటయు; యదృశ్యం- తన్నశ్యం అనునట్లు దృశ్యమేవత ద్వినశ్యతి- నశించునదియు, ఆదయః- ఆదియైన మొదలైన, అస్తి- జాయతే వర్ధతే- పరిణమతే- అపక్షీయతే- వినశ్యతే- అను షడ్భావవికారములు, న- లేవు, నిరింద్రియతయా- ఇంద్రియములు లేకపోవుటచేత, విషయములు లయమవుటచేత, శబ్దాదివిషయైః - శబ్దాది అనగా శబ్దమే యిల్లుగా గల రూప రసగంధ స్పర్శములనే విషయములతో శబ్దమె - ఓంకారశబ్దం ఈ ఓంకారమే యిల్లుగాగలదియునై యున్నది. కావున, సంగః- అనుభవము స్నేహము, కూడుటయున్ను, న- లేదు, అనగా, పరమాత్మ జరామరణసంగ సంసారము నంటకయున్నదనుట. పరబ్రహ్మము దేహత్రయమునకంటె విలక్షణమైనది గనుక, దేహధర్మములు పరమాత్మకు లేవు ఇంద్రియములు లేకపోవుటవలన, యెట్లనగ, దేహము లేనందున యింద్రియములు లేవు, యింద్రియములు లేనందున విషయము వాని వాని గుణములు లేవు. కావున, యింద్రియ రహితుడౌట చేత అసంగుడుగనుక యింద్రియసంఘములతో కూడనివాడు గనుక యింద్రియ విషయాములవల్ల కలిగే పాపకర్మ పుణ్యకర్మలు తన్నంట నేరవు. అనగ భోగములు సర్వము తన్ను జెందవు. కావున, భోగములు యెంతమాత్రమున్ను తన్ను సంబంధించనందున, నిర్గుణబ్రహ్మమునిన్ని-"అహం బ్రహ్మాస్మి"యను పదమునకు సరిపడువాడనిన్ని మహాపురుషులు చెప్పుచున్నారు కావున, బ్రహ్మైక్యమును మనన నిధ్యాసలు చేయవలయును. పరబ్రహ్మమునకు మనస్సు లేనందున, సుఖదుఃఖాదికములు లేవని దృఢనిశ్చయమే గదా. కావున గురువుయొక్క అనుగ్రహమువలన, తనకు అనుభవసిద్ధమైనది యెట్లనగ—శ్రుతి॥ నిర్గుణో నిష్క్రియో నిత్యో నిర్వికల్పో నిరంజనః- నిర్వికారో నిరాకారో, నిత్యముక్తోస్మి నిర్మలం॥ కావున, అస్మి- అయితిని బ్రహ్మమైతిని, బుద్ధి లేకపోవుటవల్లను,

నిర్గుణః- త్రిగుణశూన్యుడు, యింద్రియములు లేకపోవుటవలన, క్రియాశూన్యుడు, యెప్పుడు అవస్థాత్రయమందు నశించనందుచేత, నిత్యః- ఎల్లప్పుడును యుండే వాడును, మనస్సు లేకపోవుటవలన, నిర్వికల్పః- వికల్పనలు సంకల్పములు లేనివాడు, ఒకదానికొకటి సంధించనందున, సంబంధము లేనివాడు, బంధవిముక్తి అయినవాడు, నిరంజనః- రంజనము లేనివాడు, సంతోషము లేనివాడు, యెక్కడ యెడతెగక నిండియున్నవాడు, షోడశకళలతో కూడిన లింగదేహాభంగమైనందున, నిరాకారః- ఆకారము లేనివాడు, రూపము లేని వాడు, యింత యంతయని యనరానివాడు, ఒక సంబంధమును తనయందు లేనందున, నిత్యముక్తః- యెల్లప్పుడు ముక్తిస్వరూపుడు బంధవిముక్తుడు, జీవ భ్రాంతి విడచినవాడు, అవిద్యా అజ్ఞానఅంతఃకరణవృత్తి శూన్యమైనవాడును, నిర్మలః- రాగాదివిషయములు లేనివాడు గావున, నిర్గుణసాక్షాత్కార పర బ్రహ్మమనియున్నది.

పరమహంస పరివ్రాజకోపనిషత్.

బ్రహ్మాస్మీతి తత్త్వమస్యాది వాక్యార్థస్వరూపాను సంధానం కుర్వన్ కృతీభూత్వా బ్రహ్మాహమస్మీతి భావయః సచ్చిదానందాద్వయ చిద్ఘనం సంపూర్ణానన్దః కభోధోబ్రహ్మాహమస్మీత్యనవరతం బ్రహ్మప్రణవాను సన్ధానేనయః కృతకృత్యోభవతి సపరమహంస పరివ్రాట్॥

అన్నపూర్ణోపనిషత్.

౧. వ అధ్యాయము

భ్రమపంచ విధోభాతి తదేవావేనముచ్యతే- జీవేశ్వరాభిన్న రూపా వతిప్రాథమికోభ్రమః ఆత్మనిష్ఠం కర్తృగుణం వాస్తవం వాద్వితీయకః శరీరత్రయ సంయుక్త జీవసంగీ తృతీయకః జగత్కారణరూపస్యవికారిత్వం చతుర్థకః కారణాద్భిన్నజగత్సత్యత్వం పంచమోభ్రమః పంచభ్రమ నివృత్తిశ్చ తదా స్ఫురతిచేతసి బిమ్బప్రతిబిమ్బ దర్శనేన భేదభ్రమోనివృత్తః॥ ఘటమఠాకాశ దర్శనేన సంగితి భ్రమోనివృత్తః- రజ్జుసర్పదర్శనేన, పారమార్థిక కర్తృత్వ భ్రమా నివృత్తః కనకరుచక దర్శనేన వికారత్వ భ్రమోనివృత్తః॥ తథా ప్రకృతి మచ్చిత్తం బ్రహ్మాకార మభూత్స్వయం సర్వవస్తు పరిత్యాగే శేష ఆత్మేతికథ్యతే ఆత్మావలోకనార్థంతు తస్మాత్సర్వం పరిత్యజేత్ సర్వం సన్త్యజ్య దూరేణ యచ్ఛిష్టంతన్మయోభవ సర్వంకించి దిదందృశ్యం దృశ్యతే చేజగద్గతం

చిన్నిష్పందాంశ మాత్రస్తు నాన్యత్కించన శాశ్వతం॥

౪ వ అధ్యాయము.

ప్రతిష్ఠా సర్వభూతానాం ప్రజ్ఞాన ఘనలక్షణః తద్విద్యావిషయా బ్రహ్మసత్యం జ్ఞానసుఖాద్వయం ఏకం బ్రహ్మాహమస్మీతి కృతకృత్యోభవేన్మునిః॥

౫ వ అధ్యాయము.

చిన్మాత్రమక్షయం శాంతం మేకం బ్రహ్మాస్మి నేతరత్ బ్రహ్మైవ సర్వమిత్యేవ భావితే బ్రహ్మవైపురుషః సన్తామిన చపన్దామి ఆత్మనోన్యన్నహి క్వచిత్ ఏకమాద్యంతరహితం చిన్మాత్రమమలం తతం ఖాద్యప్యతితరాం సూక్ష్మం తద్బ్రహ్మాస్మి సంశయః దిక్కాలాద్యనవచ్ఛిన్నం స్వచ్ఛం నిత్యోదితం తతం సర్వార్థమయ మేకార్థం చిన్మాత్రమమలం భవ సర్వమేకమిదం శాంతం ఆదిమధ్యాంత వర్జితం భావాభావ మజం సర్వ మితిమత్వాసుఖీభవ, నబద్ధోస్మి బ్రహ్మైవాస్మి నిరామయం ద్వైతభావ విముక్తోస్మి సచ్చిదానంద లక్షణః యావం భావయ యత్నేన జీవన్ముక్తో భవిష్యసి, యథాకాశో ఘటాకాశో మహాకాశో ఇతీరితః తథా భ్రాన్తైర్ద్వివిధాప్రోక్తోహ్యాత్మా జీవేశ్వరాత్మనా యదామనసి చైతన్యం భాతి సర్వత్రగం సదా యోగినో వ్యవధానేన తథా సంపద్యతే స్వయం యథా సర్వాణి భూతాని స్వాత్మన్యేవహి పశ్యతి సర్వభూతేషు చాత్మానం బ్రహ్మసంపద్యతే తదా యథా సర్వాణి భూతాని సమాధిస్థానపశ్యతి ఏకీభూతః పరేణాసౌ తదా భవతి కేవలః అలేపకో, పాపం జరో, నీరాగశ్శాన్తవాసనః నిరంశోస్మి చిదాకాశ మితిమత్వా నశోచతి అహం మత్వా విరహితః శుద్ధోబుద్ధోజరోమరః శాంతశమనమాభావ ఇతి మత్వా నశోచతి త్వణాగ్రేష్వంచరే భానౌ నరనాగామరేషు చ యత్తిష్ఠతి తదేవాహమితి మత్వా నశోచతి భావనాం సర్వభావేభ్యస్సముత్సృజ్య సముత్థితః అవశిష్టం పరం బ్రహ్మకేవలోసీతి భావయ మాభవగ్రాహ్య భావాత్మా గ్రాహకాత్మా చ మాభవ భావనామఖిలాంత్యక్త్వా యచ్ఛిష్టం తన్మయో భవ॥

అక్ష్యుపనిషత్.

అవిద్యాతిమిరాతీతం, సర్వాభావ వివర్జితం అనన్తమమలం శుద్ధం మనోవాచామ గోచరం ప్రజ్ఞాఘనమానన్దం బ్రహ్మాస్మీతి భావయ॥

అధ్యాత్మోపనిషత్.

ఘటాకాశమహాకాశ ఇవాత్మానం పరాత్మని విలాప్యాఖండ భావేన

తూష్ణీం భావన్నదాముని యత్త్రైవజగదాభాసో దర్పణాంతంపురం యథాత
బ్రహ్మమహమితిజ్ఞాత్వా కృతకృత్యోభవానఘ॥ సమాధినావికల్పేన యథాద్వై
తాత్మదర్శనం, అత్రోత్మత్వం దృఢీకృత్వన్నహమాది ఘనన్త్యజన్ ఉదాశీన
తయాతే షుతిష్ఠేద్ఘట ఘటాదివత్ బ్రహ్మాది స్థంభపర్యంతం మృషామాత్రా
ఉపాదయః తతః పూర్ణం స్వమాత్మానం పశ్యేదె కాత్మనాస్థితం స్వయం
బహ్మ, స్వయం విష్ణు, స్వయమిన్ద్రి, స్వయం శివః స్వయం విశ్వమిదం సర్వం
స్వస్మాదన్యనకించన॥

ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. కాబట్టి, అట్టి నిర్గుణ పరబ్రహ్మమే తానై స్వయమై ఏకమై ప్రకాశించునది. కామక్రోధాదిరహితమైనదియు, సర్వబంధ రహితమైనదియు, అఖండమై భేదరహితమైనదియు, శాశ్వతమైనదియు నిష్ప్రపంచ స్వరూపమైనదియు, సర్వచరాచరాదులయందు సర్వత్ర వ్యాపించియుండునదియు, శుద్ధమై, పుణ్యపాప రహితమైనదియు, నిష్కళస్వరూపమై నిష్క్రియాస్వరూపమై నిష్కళంకమై త్రిగుణరహితమైనదియు, సంకల్పవివర్జితమై నిర్వికారమై నిరాకారమై నిరతిశయమై, శరీరత్రయవిలక్షణమై జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయందు నశించనిదియు, శృత్యనుభవములచేత తన్ను తా దెలియనైయున్న నిర్గుణ సాక్షాత్కార పరమాత్మ, ఏవం- యీపైన జెప్పబడిన ప్రకారము, అహం- నేను, బ్రహ్మైవ- సర్వపరిపూర్ణమైన వస్తువే, అస్మితి- అయితిని, నిరంతరం కృతా- నిరంతర- మెల్లప్పుడు, కృతా- చేయుబడినవాడు వాసనా- సంస్కారము, అనగ వినినదానివల్లను తెలియరానిది గ్రహించరానిది అగోచరమైనది ఆవరణవిక్షేపశక్తి రహితమైనదియు, అవిద్యా- మాయవలన గలిగిన, విక్షేపాన్- ఆవరణవిక్షేపశక్తులందు అనగ తననుతాను చూచుచుండునప్పటికిన్ని దానిని తెలియలేకుండా చేసి భేదమును తనయందు లయపరచుకొని తిరుగా భేదమునకు కారణముగా నుండేది- ఆవరణశక్తి యిందుకు దృష్టాంతము నిద్రయె విక్షేపశక్తియనగ జాగ్రత్స్వప్నములయందు భేదబుద్ధిని గలుగజేసెడిశక్తి, హరతి - నశింపుచున్నది, బ్రహ్మాస్మీతి - పరబ్రహ్మమైతిననే తత్వమస్యాదివాక్యార్థము స్వస్వరూపానుసంధానం అనగ తన్నుద చూచుట, తానుతానాట, తానుబ్రహ్మమైతినని సచ్చిదానందాద్వయ స్వరూపమైనది పరిపూర్ణానందస్వరూపం, అనవరతం - ఎల్లప్పుడు బ్రహ్మకారవానందానుభవముచేత, బ్రహ్మానందముచేత

తానుతానౌటచేత, తాను కృతకృత్యుండగును గావున పంచవింశతి తత్వములు
భ్రమ, జీవేశ్వర్లుభ్రమ, కర్తృకార్యములు భ్రమ, కారణ కార్యములుభ్రమ, శరీ
త్రియముభ్రమ, జగత్కారణంభ్రమ, భ్రమనివృత్తి - యె - రహితం-బంధ
రహితం, తన్మోక్షం భవతి- తన్నివృత్తికొరకై, బ్రహ్మైవాహమస్మి- బ్రహ్మ
నైతిని జీవాత్మపరమాత్మ యనునది. బింబప్రతిబింబదర్శనేన భేదభ్రమోనివృత్తిః॥
నీవు నేను అనునది భ్రమ. ఘటాకాశమహాకాశ దర్శనంచేతను సంగతంచేతను
భ్రమఘటాకాశము భ్రమ మహాకాశము భ్రమ యీరెంటియొక్క సంగతం
భ్రమ వుపాధిద్వయదోషం భ్రమ రజ్జుసర్పవద్భ్రాంతివత్ తాడు పామని
భ్రమ ఇదేజగద్భ్రమ పారమార్థికమును కర్తృత్వముండుటభ్రమ తథా ఆప్ర
కారముగా సర్వవస్తుపరిత్యాగంచేసిన శేషించినదే పరమాత్మేతినిశ్చయః॥
ఆపరమాత్మను తెలుసుకొనే నిమిత్తమై తస్మాత్- ఆకారణమువలన, పరిత్య
జేత్-విడిచిపెట్టవలయును. పంచభూతములు కూడికచేసనే జీవాత్మకూడియున్నది
గావున తానొక్కడై బ్రహ్మస్వరూపమై యున్నది. సర్వం బ్రహ్మమే శాశ్వత
మైన యీచిన్మాత్రమే యున్నది. ఆపరబ్రహ్మస్వరూపమే సత్యమైనదియు శాం
తమైనదియు పరిపూర్ణమైనదియు స్వచ్ఛమైనదియు సర్వదా నిండియుండునది
యు యేకమైనదియు. ఇది అంతయు శాంతమైన బ్రహ్మస్వరూపము. ఆది
మధ్యాంతరహితమైనదియు, మూలములేనిదియు, భావాభావ వివర్జితమైనది
భేదాభేదవివర్జితమైనది బంధవిముక్తి అయినదియు బ్రహ్మైక్యమైనదియు నిరా
మయమైనది ద్వైతాభావతవిముక్తైనదియు సచ్చిదానందమైనదియు, గావున
జీవన్ముక్తికలుగును. ఘటాకాశమహాకాశములకు ఏకత్వం కలిగినటుల, జీవా
త్మపరమాత్మల ఏకత్వంకలిగి తానొక్కడైయున్నది.

ఏది వాక్కులచేత తెలియబడనిదో, ఏది ఆధారముచేత వాక్కులచేత
చెప్పబడుచున్నదో, అదియే బ్రహ్మము యుపాసించుచున్న యీకనబడు ప్రప
ంచముగాదు. ఈదృశ్యమైన తేజస్సులను యుపాసించుటకాదు పైవ్రాసిన
పరబ్రహ్మమును యుపాసించుట యుత్తమము. యుత్తమపురుషులే అపర
బ్రహ్మానుసంధానముచే బ్రహ్మనిష్ఠయందు యుందురు.

బ్రహ్మముకలదని తెలిసికొను తాను బ్రహ్మాహమస్మి బ్రహ్మమగును.
అనగ సత్పదార్థమైన బ్రహ్మమగును. అనగ శాశ్వతమైనది. బ్రహ్మణోనకించన॥
అనగ బ్రహ్మపదార్థముకన్న నితరమించుకయును లేదు. అహంబ్రహ్మాస్మి॥ ఈ

మహావాక్యము యజుర్వేదమందు బృహదారణ్యమునందు యున్నది. అహం అనగ కొందరు అవిద్యోపాసకులు దేహేంద్రియాదులన్ని పంచవింశతి తత్వము లచేతనాది అభిమానించువాడని తలంచెదరు గావున అటులతలంచుటచే అనగ దేహేంద్రియ సత్యశాశ్వతమైనదని తలంచుటయే జననమరణాది దుఃఖములకు కారణమగును. అనిత్యమగు దేహేంద్రియాదికము తానైన బ్రహ్మమెట్లగును. అహంశబ్దమగు దేహేంద్రియాదులను విడచి లక్ష్యార్థమగు అద్వితీయాఖండ పరిపూర్ణ సచ్చిదానంద కూటస్థచైతన్య ప్రత్యగాత్మయె తానని తెలియవల యును. బ్రహ్మమనగా కాలత్రయాబాధ్యమైనది. మూడుకాలములయందు యెండ వాన చలి మొదలైనవాటి బాధ లేనిదియునై యున్నది. అట్టిబ్రహ్మము సత్- శాశ్వతమైనది, యెల్లకాలములయందు యదార్థముగాయున్న శాశ్వత ముగాను జాగ్రత్స్వప్నసుషుప్తి తుర్యము యీనాలుగవస్థలు దేహమునకు గలవు గాని పరబ్రహ్మమునకు లేవు. ఒకఅవస్థలోనుంచి మరియొక అవస్థ మరి యొకఅవస్థలోనుంచి యింకొకఅవస్థ యీప్రకారము మారుచుండును.

దేహేంద్రియములకే అవస్థలు మారుచుండును. బ్రహ్మము ఏకాకారమై యుండును. ఇటుల బ్రహ్మమునకు వారములు, పక్షములు, దినములు, మాస ములు, అయనములు, సంవత్సరములు, యుగాదులు, మారుచున్నను పరబ్రహ్మ మెన్నడు మారదు. ఆనందమనగా, బ్రహ్మానందము ఇంద్రసభానందం, బృహస్ప త్యానందం, ప్రజాపతానందం, గంధర్వానందం, మనుష్యానందాదులు యెన్నెన్ని యైనను అనిత్యోపాధులుగాని నిత్యానందములుగావు. నిరుపాధికమై బ్రహ్మానంద ములకు సరిగావు. కాబట్టి అద్వితీయాఖండపరిపూర్ణ స్వరూప పరమాత్మయే బ్ర హ్మమనబడును. అస్మియనుపదమున కర్థము అయితిని అనగ వాచ్యార్థములగుఅహం బ్రహ్మపదములను విడచి లక్ష్యార్థముచే అద్వితీయాఖండ పరిపూర్ణ సచ్చిదానంద కూటస్థప్రత్యగాత్మయగు నేనే అద్వితీయాఖండ పరిపూర్ణ సత్యజ్ఞానానంద స్వరూపపరమాత్మ యనియు, ప్రత్యగాత్మయే పరమాత్మయనియు, పరమాత్మ యేప్రత్యగాత్మయనియు, అదియే బ్రహ్మమనియు ఐక్యానుసంధానము అస్మి అనుపదార్థము ప్రత్యగాత్మ స్వరూపుండనైన నేను పరమాత్ముండనగుచున్నా ను: "శ్రుతి॥ అహమస్మి- బ్రహ్మాహమస్మి॥ నేనేబ్రహ్మము బ్రహ్మమే నేను అని [illegible]యవలయును. ఎప్పుడు పరోక్షజ్ఞానముకలుగునో అప్పుడు సత్య [illegible]స్వరూపుడగును. అనృతజడదుఃఖాత్మకమగు ప్రపంచభ్రాంతి నశిం

చును. సత్యముచే అనృతము నశించును. చిత్తుచే జడము ఆనందముచే దుఃఖము నశించును. తుదకు పరబ్రహ్మమే యగును ఈప్రకారము తన్నుదా దెలిసి కొనినవాడే బ్రహ్మవేత్త, మృతిలేనివాడగును. వాడే మృత్యువును జయించిన వాడు గావున జననమరణభ్రాంతిరహితుడు. మోక్షముకొరకు యితరమార్గము లేదు. కావున ఆత్మస్త్రీగాదు, పురుషుడుగాడు, నపుంసకుడుగాడు, అట్టిపరమాత్మ పుట్టడు. చావులేనివాడు యెల్లజీవులు అనుభవించుచుండు జనన మరణాదులు ఆపరమాత్మకు లేవు. దేహము హరించునుగాని ఆత్మహరించదు.

శృతి॥ అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణస్థితః॥ ఆపరమాత్మ స్త్రీ గాదు. పురుషనపుంసకాదిభేదములు గలవానికేగాని ఆపరమాత్మకు లేవు. ఆ పరమాత్మలోనను బైటను సమస్తపదార్థములయందు నిండియున్నాడు పరమాత్మ పరబ్రహ్మమనియు, పరంజ్యోతియనియును, మంగళప్రదయగు మోక్షప్రదమనియు వశిష్ఠులవారు శ్రీరామచంద్రుని కుపదేశించెను ఓరఘురామా ఈదృష్టితోడను సంగరహితమగు చిత్తముతోడను సంసారమను అరణ్యమునందు విహరించుచున్నవాడవైనను ఖేదమునొందవు అనున గ్లూహింపుము. కావున బ్రహ్మజ్ఞాని పరపురుషునియందు మనస్సుగలస్త్రీ గృహకర్మలు జేయుచు లోపల పరపురుషుని ధ్యానించును గృహకృత్యములు చేయునటుల జ్ఞాని పరాత్పరుని చింతించుచు విహరించవలయును

సంపూర్ణమ్

శ్రీరస్తు.

హరిః ఓం తత్సత్ శివః.

శ్రీ సద్గురవే నమః.

శ్రీ మహాఋషి నిఖంటిత యోగశాస్త్రము.

కర్మజిజ్ఞాస

—: ధ్రువమహాఋషి శారదకు కర్మజిజ్ఞాస బోధించుట :—

కర్మజిజ్ఞాస భూతభవిష్యద్ వర్తమానకాలములయందు అనగ త్రికాలములయందు ఆత్మానాత్మవివేకపరులై తన్నుతాదెలియవలెను. ఈజన్మజిజ్ఞాస సద్గురుముఖ వివేకజ్ఞానముచేత నరకాల రాక్షసకాల దేవకాలములయందు తన్నుతా తెలిసిన బ్రహ్మవేత్తయైన పరమపురుషుడు తానెవరు తనకు జన్మ యేది అని తన్నుతా యెరుగుట ఎట్లనిన- జీవబ్రహ్మైక్యసమాధియందు స్వయంప్రకాశమానంబైన ప్రజ్ఞానస్వరూపంబైన తత్వంబు దాని అవలీలంగని అనగ తన్నుతాదెలిసి తరచి పూర్ణుడై పిదప తరువాత మాయాజడమైన సంసారమునందు జెందినను జెందక అతినిశ్చలమానసుడై తాను అకర్తయై అభోక్తయై, సర్వసాక్షియై, యున్నతాను తన్నుతాతరుచుట ఎట్లనగ- శ్లో॥ ఏకమద్వితీయ మానదీపకం జగద్ధితా, రూపవర్జితంవిశుద్ధ, రూపకం పరాత్పరం పాపకృద్భవాదతర్కసాధునైకపామకం- బ్రహ్మరూపకం స్వరూప. ప్రాపకం గురుంభజే॥ అట్టినిర్మలాత్మయందు, అవికారుడైయ్యు గనకము వివిధాభరణంబులైన విధమున నితడే భువియై రవియై కలియై సర్వాత్ముడై ప్రకాశించుదగన్ నిర్మలంబైన అనగ, పరమాత్మయందు త్రిగుణాత్మకమైన ప్రకృతి తన్ను తామరచి, తనయొక్క శక్తిబలమున ఆత్మశక్తి బలముచేత చంద్రచంద్రికా న్యాయంబున, క్షీరమందు దధిబిందువు ప్రవేశించి అనగ జఠరగర్భగోళమందు బిందురూపంబున ఆత్మ ప్రవేశించి, పంచవింశతితత్వములు చేకూడి, ఆవరణవిక్షేపరూపంబై, మాయాశబలిత బ్రహ్మంబై,

మాయా సమన్వితేశ్వరుడై, జగత్కారణుండై, విశ్వరూపుండై, అధో
ముఖవ్యాప్తియై మానుషజన్మంబు ధరించి, తన్ను తా మరచి దేహేంద్రియ
ములే తా నని, సర్వేంద్రియ సమన్వితమై, వ్యవహారికజీవుడై, నీవు నేను
అనేభేదాభేదములు గలిగి, అజ్ఞానజడమైన పెరుగు తోడుకుని యున్న తాను
తన్ను తా తరచుటకొరకు, అనేక జన్మపుణ్యపరిపాకవశమున సద్గురువుల
సాన్నిధ్యమందు చేరి, వివేక జ్ఞానమనే కవ్వముచే అనగ, సాధనచతుష్టయ
సంపత్తిచేతను, వేదప్రమాణమున, బ్రహ్మసత్యం జగన్ మిథ్యాయనే
ప్రమాణమును, శృతి॥ శాస్త్రస్పష్టా, గురోర్ వాక్య, తృతీయం ఆత్మనిశ్చయం॥
అనేప్రమాణముచేత తన్నుతాతరచి అనగ, అధ్యాత్మతత్వసాంఖ్యశాస్త్రము
విచారించి, తానుసాక్షియై, పాలుపెరుగై ' తరచంగ యానవనీతము, ఇక
యెన్నడైన చల్లలోగలయునా కలవదనుట యెట్లనగ తన్నుతాదెలిసి తాను
పంచవింశతి తత్వములుగానని- "ఆత్మపంచకం నాహం దేహో నేంద్రియాణ్యంత
రంగం నాహంకారః ప్రాణవర్గోనబుద్ధిః ధారాపత్యక్షేత్రవిత్తాదిదూరః సాక్షీ
నిత్యఃప్రత్యగాత్మాశివోహం" అద్వైతతారకో యుపనిషత్-"ప్రభాసూన్యం మన
సాసూన్యం బుద్ధిసూన్యం నిరామయం సర్వసూన్యం నిరాభాసం సమాధితస్య
లక్షణం॥ అన్యజ్ఞానం నాస్తిజన్మప్రివృధిర్ నాస్తి జ్ఞప్తిసర్వవాసత్యవాక్యం భక్తి
జ్ఞానాతీతం భక్తిజ్ఞానేనకర్మ శక్తినవాస్తి సర్వవ్యాప్తం సచ్చిదానందరూపం
ప్రకృతిపురుషోన కూటస్థానచాత్మా ఇత్యాదిహః పూర్వోనిరాఖ్యః సాధనాం
తరసిరపేక్షస్సర్వాగతఆపరిచ్ఛిన్నశ్శివపకోవశిష్యతె అవస్థాత్రియసాక్షీణాంప్రత్య
గ్భిన్నపరమాత్మన పంచకోశవినిర్ముక్తం పంచకోశవివర్జితం పంచభూతాది
సంగత్వంస ఏవపరమశ్శివః॥ శృతి॥ దేహో దేవాలయప్రోక్తోజీవో దేవసనాతనః
దేహమనేఘటమందు దేవుడువున్నాడు. దేహమే దేవాలయం దేహమందు
యున్న ఆత్మజ్యోతియె దేవుడు గావున దేహమనేఘటమందు దేవుడువున్నాడు
గనుక యీదేహమందు తరచవలెను యీఘటమందు తరచిన వెన్నయనే
నవనీతమనే ఆత్మ బైలుబడును కావున సద్గురువాక్యమనే వివేకజ్ఞానమనేకవ్వ
ముతో తరచిన నవనీతమనేసారము శేషించును. దీనినినే వేదశృతి ఆపోజ్యోతి
రసోమృతం బ్రహ్మ బ్రహ్మభూర్భువస్సువరోం॥ అని వేదశృతి॥ చెప్పుచున్నది.
కావున నిత్యానిత్యవివేకజ్ఞానముచేత సాంఖ్యశాస్త్రంఅధ్యాత్మతత్వమును తన్ను
తాతరచిన బ్రహ్మానందసారమనే అమృతముమిగులును. కావున మిగిలినదే

సర్వసాక్షి ప్రత్యభిన్నపరమాత్మయని వేదవేదాంతోపనిషత్తులు చెప్పుచున్నవి గావున పైనుపనిషత్ ప్రమాణములే సాక్షి గావున శృతి॥ అథాతో బ్రహ్మజిజ్ఞాస॥ అనున్యాయమున మిగిలిన తన్నుతా తెలియుట అథాతో బ్రహ్మజిజ్ఞాసనిత్యము చేయుటె జీవన్ముక్తి ఇట్టి జీవన్ముక్తులయొక్క అనుభవము శాస్త్రగురు ఆత్మనిశ్చయముచేత తా తెలియవలెను.

ప్రకృతిపురుషసంయోగంబున మదించగ అనగ తరచగ శేషించిన పదార్థం బ్రహ్మపదార్థమే. అనగ అనంతకోటి జీవరాసులకంటె మానవజన్మ గొప్పదైనందున సాంఖ్యశాస్త్రముకబట్టి 8400000 కోట్ల జీవరాసులకంటె అధికమైనజన్మ మానవజన్మ గావున శ్లో॥ ఆహారనిద్రాభయమైథునానిసమానమేతత్ పశుభిర్నరాణాం జ్ఞానం నరాణాం మధికో విశేషః॥ బ్రహ్మోపనిషత్॥ అనంతశాస్త్రం బహువేదితవ్యం అల్పశ్చకాలో బహవశ్చవిఘ్నాః యత్సారభూతం తదుపాసితవ్యం హంసోయథాక్షీరమివాంబుమిశ్రం॥ సమస్తశాస్త్రసారంబైనదే ఆత్మస్వరూపం. సర్వశాస్త్రములయందు చెప్పబడిన ధర్మమే సారమే మానవజన్మ. ఈజన్మలోనె తానెవరు అని తన్ను తాదెలియుట సారవంతమైన నిర్మలంబైన పాలు పరమాత్మస్వరూపం వివేకజ్ఞానమైన హంసయున్ను అజ్ఞానజడమైన పంచవింశతితత్వాత్మకమైన కొంగయున్ను అనగ అజ్ఞానజడమై దేహాభిమానియైన సంసారి జీవుడున్ను సర్వవిలక్షణ స్వరూపమైన ప్రత్యగ్భిన్నపరమాత్మస్వరూపమున్ను యీరెంటియొక్క భేదమును విడదీయుటకు హంసకే వివేకజ్ఞానముకలుగును గాని కొంగకు కలుగనేరదు. కావున ఆహారము నిద్ర భయము మైథునము అనంతకోటిజీవరాసులకు సమానమేగాని మానవ్యజన్మమునకుమాత్రం జ్ఞానం అధికం గాబట్టి శృతి॥ వజ్రం వజ్రేనభిద్యతె॥ వజ్రం వజ్రంచేతనే కోయవలెనేగాని యితర రాళ్ళచేత కోయబడదు గావున శృతి॥ జ్ఞానేనజ్ఞేయమాలోక్యపశ్చాజ్ఞానం పరిత్యజేత్॥ జ్ఞానముచేత విజ్ఞానమనే బ్రహ్మమును తెలియవలెను. గాబట్టి తన్ను తాతరచవలెను. తన్నుతా తరచుటతారకము. తన్నుతాతరుచుటచేత మిగిలిన నవనీతం అనగ పరమాత్మస్వరూపం ప్రత్యగ్భిన్నపరమాత్మె తానని తెలియుటే తారకం. ఘటము ఉచ్ఛ్వాసనిశ్వాసరూపమైన హంసయనేతాడు ప్రజ్ఞానస్వరూపమనే ఆత్మ యనే పాలు అజ్ఞానాత్మవివేకజ్ఞానమనే బుద్ధిచే తరచిన వెన్నయనే ప్రత్యగ్భిన్న పరమాత్మ యనే సాక్షియైన తాను వేరై కేవలపరబ్రహ్మమె నెయ్యిఅయి జీవబ్రహ్మైక్య

ఆరూఢనిర్బీజసమాధియందు తానుతానైయున్న పరమాత్మ పరిపూర్ణుండై యున్నది గాబట్టి తనలోతానే తరచవలెను. తన్నుతాదెలియవలెను గురుముఖ వివేకజ్ఞానముచేత తనలోన అమృతమున్నదిగావున మేధావియైన ధీమంతుడు తన్నుతాదెలిసి తానుతానై పునరావృత్తి రహితుండై చిత్తవిశ్రాంతికలిగిన పరమపురుషుడు తానే పరమాత్మయని ఎరింగి తన్నుతా తరచి శరీ రాత్మలు తాగాక వేరైనవిధమున బృహదారణ్యోపనిషత్తు చెప్పినప్రకారము జగత్ మిథ్యయనియు నిజమైన పరమాత్మస్వరూపమే తాననియు దృఢపడిన జీవన్ముక్తునియొక్క అభిప్రాయము యెట్టిదనిన- నిరంజనోపనిషత్ "సాధనాం తరని రపేక్షసప్రకాశమనామయం పదార్థభాసకత్వం చ నిత్యం వదతిసన్మాన శ్రవణం చ గురోర్ పూర్వంమననంతదనంతరం నిదిధ్యాసనమిత్యేత త్పూర్ణ బోధస్యలక్షణం" జీవన్ముక్తుని లక్షణముగాబట్టి స్వభావగుణమునందు చిత్స్వ రూపము మినహాగా వేరేవస్తువు లేకపోయినా వ్యవహారికజ్ఞానమందు మాయా కల్పితముగా జీవుడని ఈశ్వరుడని యిరువురు గలరని సాంఖ్యశాస్త్రము చెప్పు చున్నది. వీరిలో సృష్టిమొదలైనవాటిని చేయువాడు ఈశ్వరుడు. జాగ్రత్తమొద లు మోక్షపర్యంతము గలిగిన సంసారమును నిర్వహించెటివాడు జీవుడు. ఈ బృహదారణ్యోపనిషత్తునందు "క్షేత్రజ్ఞం చాపిమాం పురుషం" క్షేత్రజ్ఞండేపు రుషుడని చెప్పుచున్నది అధిష్ఠానచైతన్యముతోగూడిన జీవుని పురుషుడని చెప్పు చున్నది ఈఆత్మే అహం అనగ నేను అనేవ్యవహారశబ్దమునకు వ్యవహా రికజీవుడని కించజ్ఞుండని కార్యోపాధియని శృతి॥ కార్యోపాధిరయంజీవః కారణోపాధి యీశ్వరః॥ ఇత్యాదిగీతావచనములు చెప్పుచున్నవి. శృతి॥ అహంకారోజీవః॥ జీవశబ్దవాచ్యుండు "సవేషఆత్మైవపురుషః" యీఅహం కారియే పురుషుడు జీవుడు క్షేత్రజ్ఞుడు గావున యీజీవుడుని అధిష్ఠానమునకు కూడా చేర్చవచ్చునా అనగ అధిష్ఠానము మినహాగా ఆరోపితమునకు వేరే స్వరూపము లేనందువల్లన వ్యవహారమునందు యిరువురును నొక్కటిగా తోచుటవల్లను ముక్తియందు ఆరోపణము అధిష్ఠానమాత్రముగా పోవుటవల్ల ను యీజీవేశ్వరుల రెండిటినిచేర్చి చెప్పుచున్నవి. గీత "వుపాధిద్వయం క్షేత్ర క్షేత్రజ్ఞద్వయం క్షరాక్షరద్వయం" గీత "క్షేత్రక్షేత్రజ్ఞయోఃరన్యః నామరూప స్వరూపవత్" యిట్లు యీజీవేశ్వరద్వయం నొక్కటై వ్యవహరించుచున్నది. దీనినే వ్యవహారికజీవేశ్వరోపాధియని చెప్పుచున్నవి. ఈఆత్మ అధిష్ఠానప్రధాన

ముగ యటువలె వ్యవహరించును. ఆరోపితప్రధానముగ యటువలె వ్యవహరించును. అనగ శృతి॥ అధిష్ఠానచైతన్యం ఆత్మవై పురుషః॥ అదిష్ఠానము ఆరోపితమందు అణగియుంకు కాలములో, వొక్కటిగా నేను సంసారినియని చెప్పుచున్నది ఆరోపితముతోసి అధిష్ఠానమె తానుగా చూచునపుడు నేను అసంగుడను చిన్మాత్రిస్వరూపుండను అనేనామంకలిగినది ఎట్లనిన, బృహదారణ్యోపనిషత్తు "రజ్జుర్ సర్పభ్రాంతి వత్సర్వంజగత్" ఆత్మపంచకమందు "రజ్జుర్ జ్ఞానాత్ భాతిరజ్జుర్ యదాహిస్వాత్మజ్ఞానాదాత్మ నోజీవభావః ఆప్తోక్యాహిర్ భ్రాంతి నాశేసరజ్జుర్ జీవోనాహం దేశికాక్తాశివోహం దత్తాత్రియోపనిషత్ ఊషరెంబువత్సభూతరజ్జు సర్పవత్తథా యుహ్యామానమర్మదె భవారణం ప్రితారణం వాసవానిరాసకం సుఖాననప్రిభాసకం బ్రిహ్మామావకం స్వరూపం ప్రిపకం గురుంభజే" ఇది అధిష్ఠాన ఆరోపితంబైనది గావున అహం నేను అసంగుడను అకర్తను అభోక్తను అయిన నాకు అహంకారంకూడి వుండవచ్చును. ఎట్లనిన అహంకారం మూడువిధములై యున్నది. ఎవ్వియనిన-

1 ముఖ్యాంశఅహంకారమనియు,

2 అముఖ్యాంశఅహంకారమనియు,

3 ముఖ్యాముఖ్యా అహంకారమనియు మూడువిధములుగలవు. అందు అధిష్ఠాన అహంకారములను కంచిపెట్టిచూచక అజ్ఞాన మూఢులు వొక్కటిగా నేనువచ్చితిని నేనుపోతిని. నేనుకర్తను. నేనుభోక్తను నేను సుఖమును పొందుదురు. నేను దుఃఖమునుపొందుదను నేను జ్ఞాని నెను అజ్ఞానిని. అహం గురువు అహం శిష్యః బృహద్వాశిష్ఠ "యద్యద్వదతితత్సర్వత్సర్వం సూన్యం యదత్" అహంకర్తఅహంభోక్త అహంజ్ఞాని అహంఅజ్ఞాని అహంగురుః అహం శిష్యః అహందుఃఖ అహంసుఖ అని చిధాభాసులుగా వ్యవహారికవార్త మాటలాడుదురు. కావున ఇదిముఖ్యాఅహంకారము.

(2) ఉత్తుణావృత్తిచేతను తన్నుతానెరచిన జ్ఞాని తన్నుతాదెలిసినజ్ఞాని విచారించి చూచిన అహం నేను చిన్మాత్రుడను అని దేహేంద్రియ సమ్మన్వితుడను దేహాభిమానినైన అహం నేను చిదాభాసుడనసే అహంభావమ్ముచేత వ్యవహరించుచున్నానని వార్త మాటలాడుట అముఖ్యా అహంకారము.

(3) తాను చిన్మాత్రిస్వరూపముగానుండి వ్యవహారములో అహం నేను

వచ్చితిని నేను పోతిని అని చిదాభాసునివలె మాటలాడుట ముఖ్యాముఖ్య అహంకారము గాబట్టి,

జ్ఞాని- అజ్ఞాని అనే యిద్దరున్ను అహం నేను అనే చిదాభాసు లెట్ల యిరి. అనగ జ్ఞానాజ్ఞానములు రెండున్ను దేహాభిమానియైన చిదాభాసులే ఐనట్లయితే. తనకు అనగ క్షేత్రక్షేత్రజ్ఞులకు జ్ఞాన- అజ్ఞానులకు విలక్షణము గా నుండు ప్రత్యగాత్మ స్వరూపమైన సాక్షి తానని యెట్లు అనుకొనవచ్చును. ఆభాసముఖమునకు తనముఖమునకు దర్పణమునందు ప్రతిఫలించిన ముఖము అనగ ముఖము మాలిన్యంబైన అర్ధము మాలిన్యంబగును గావున ముఖము స్వభావముగా నిర్మలమైనదై యున్నది అట్టిముఖము అద్దమందు ప్రతి బింబించినప్పుడు స్వభావముగానే యున్నది కావున తనముఖము దర్పణము నందు ప్రతిబింబించిన చిదాభాసుడు గావున ఆభాసముఖమునకు దర్పణము నందు ప్రతిఫలించిన ముఖము స్వభావముగాక యెటువలె నైతే దర్పణమును చూచిన ముఖము యేస్వభావమో ఆప్రకారమే చిదాభాసుడుగా నుండు తాను మిధ్యయైనందువల్లను శృతి॥ అనిత్యాని శరీరాణి॥ అన్నట్లు సాక్షిగా మిగిలిన ప్రత్యగాత్మే స్వభావమైనందువల్లను తనయొక్క స్వభావ చైతన్యమునే నిజమైన పరమాత్మనేనని తెలియవలెను.

ఆచిదాభాసుడు మిధ్యయైన పట్ల ఆతనికి ఆచిదాభాస జీవుడుచేత అను సంధానము చేయబడిన జ్ఞానము కూడా మిధ్య కావలయును. కాబట్టి అది ఆచిదాభాస జ్ఞానము సంసారదుఃఖమును యెట్లు పోగొట్టును. పోగొట్టుటకు ఈజ్ఞానము మిధ్యయైరా యిందుచేత చిదాభాసునకు మునుపుండిన అనగ తన్ను తా తెలియకముందు వుండిన సంసారదుఃఖము మిధ్యయైనందున ఆసంసారదుఃఖము పోగొట్టుటకు యీ జ్ఞానమే చాలును గాని చిదాభాసుడైన జీవుడే వ్యవహారిక పరుడని యెరుగవలయును. ఇకను ఆత్మ నేనే యని యెరుగుట యెట్లనిన- సందేహ విపరీతములు లేక దేహమే తానని యెరిగిన రీతిగా సాక్షియైన ప్రత్యగాత్మయే తా ననెడు దృఢజ్ఞానమే కావున యీపరమాత్మే తాను అనే శబ్దము ప్రత్యక్షమే గదా. అనగ అపరోక్ష సాక్షాత్కారము శృతి॥ అపరోక్షం బ్రహ్మవిజ్ఞానం శబ్దం దేశికపూర్వకం బుద్ధిపూర్వ కృతం పాపం కృత్స్నం దహతివహ్నివత్॥ ఈ ఆత్మ తన్ను తా తెలియకపూర్వము పరోక్షముగా వేరుగా నుండును. శృతి॥ పరోక్షం బ్రహ్మ

విజ్ఞానం శబ్దం దేశికపూర్వకం బుద్ధిపూర్వాకృతం పాపం కృత్స్నం దహాని వహ్నివత్। అయితే యీ ఆత్మస్వరూపము గతమందు పరోక్షముగా నుండడ మెట్లు.

చిన్నకథ సామ్యము రీతిగా, పరమానందయ్యగారి శిష్యులలో పదియవ వాడైన దశముడుకి తనయందు తనకే ౧ అజ్ఞానము ౨ ఆవరణము 3 విక్షేపము ౪ పరోక్షము ౫ అపరోక్షము ౬ దుఃఖనివృత్తి ౭ ఆనందావాప్తి అని సప్త అవస్థలు చూచినరీతిగా ఆత్మయందు సప్తావస్థలును కూడియున్నవి. కాబట్టి దశమునియందు అనగ పదియవవాని యందు అనగ జ్ఞానమందు అనగ ఆత్మయందు సప్తావస్థలు అనుభవముగా వున్నట్లు చూచుట యెట్లు అనగా,

(1) పదియవవాడు తొమ్మండుగురు మనుష్యులను లెక్కపెట్టి పదియవవానిని గానక అదరిపడి భ్రమపొందినదె అజ్ఞానము.

(2) పదియవవాడు కానరాడు వాడు యెక్కడకు పోయెనో అనే విమర్శయే ఆవరణము.

(3) నదిలో పోయెనని రోదనముచేసి యేడ్చుటయే విక్షేపము.

(4) ఆప్తుని మాటవిని స్వర్గాదిలోకములవలె పదియవవాడు యున్నాడని యెరుగుటయె పరోక్షజ్ఞానము.

(5) నీవే దశముడు అని ఆప్తుడు లెక్కపెట్టి చూపగ నేనని తెలిసి కొనునదె అపరోక్షజ్ఞానము.

(6) మునుపు నదిలో మృతమై పోయినాడని రోదనజేసి దుఃఖపెట్టు నదే దుఃఖనివృత్తి.

(7) పదవవానిని తన్ను తా జూచిన సంతోషమే ఆనందావాప్తి. ఇటువలెనే,

(1) అంతరార్థం యెట్టులనిన- ఇట్లనె ఆదివాభాసుడన పంచవింశతి తత్వాత్మకుడన ఆభాస వ్యవహారిక జీవుడు అనాది సంసారదుఃఖమును మునింగి తన్ను తా దెలియనేరక తన స్వభావమును విచారించక దేహాత్మబుద్ధిచే తన్ను తా మరచి తెలియక వుపేక్షించినదే అజ్ఞానము.

(2) ఆమార్గమందు విచారించి ఆత్మయున్నట్టులైతే తోచడా లేదని చెప్పుట ఆవరణము. తాన పరమాత్మైతే తన్ను తా దెలియడా యనుట ఆవరణము.

(3) స్థూలసూక్ష్మ కారణ శరీరత్రయములను చిదాభాసజీవునిగా జూచినదే తన్ను తాన జీవునిగా చూచినదే విక్షేపము.

(4) సద్గురుండైన మహాదేవాచార్యుండైన నారాయణ స్వరూపుడైన ఆప్తునిచేత బ్రహ్మముగలదని తన్ను తా దెలిసినదే తాను వేరు బ్రహ్మము వేరు జీవుడు బ్రహ్మము అభేదభావముగా చూచినదే శాస్త్రం. గురువాక్యంచేత తెలిసినదె శృతి॥ శాస్త్ర దృష్టం గురోర్ వాక్యం- చేత బ్రహ్మమును తెలియడమే పరోక్షజ్ఞానం

(5) శృతి॥ తృతీయం ఆత్మనిశ్చయం॥ వేదాంత విచారణముచేసి ఆపర బ్రహ్మమే తానని తెలియుటమే తాను తానైనదే అపరోక్షము.

(6) నేను కర్తను నేను భోక్తను నాస్తి కర్తృత్వం నాస్తి భోక్తృత్వం లేకపోయినదే దుఃఖనివృత్తి.

(7) చేయవలసిన దంతయు చేసి తీరవలయును. పొందవలసిన దంతయు పొందబడెను. అను సంతోషమే ఆనందావాప్తి జీవబ్రహ్మైక్యజ్ఞానమే ఆనందము

ఇట్లు చిదాభాస వ్యవహారిక జీవునికి యీసప్తావస్థలు గలవని వేదాంతశాస్త్ర యుక్తిమత్ ప్రమాణములు చెప్పుచున్నవి.

ఈసప్తఅవస్థలలోను బాధములగు అవస్థలు యేవి మోక్షమునిచ్చు అవస్థలు యెవ్వి అవి సవిస్తరముగా చెప్పవలయును.

మొదట మూడవస్థలు బాధహేతువులు.

తరువాత నాలుగవస్థలు మోక్షహేతువులు.

(1) ఆత్మను నేను యెఱుంగను అనే ఉదాసీనము అనగా అజ్ఞానముచేత వచ్చిన అర్థము అనర్థము యీ అర్థమార్గమందు విచారించిచూడగ కూటస్థుడు వుండినయట్లు తోచకపోవును అన విపరీతార్థము ఆవరణముచేత వచ్చిన శరీరముతో వచ్చిన అనర్థము. ఇహపరలోకములను గూర్చి కాంక్షతో యుండి చేయుకార్యములన్నియు మనయొక్క వ్యాపారములు గనుక పుణ్యపాపములు చిదాభాసుడైన జీవుని విడువనేరవు అనేదిగులు విక్షేపముచేత వచ్చిన అనర్థం గనుక యీమూడు అవస్థలు అనర్థకములు కలుగజేయుచున్నవి. గీతావచనాత్ గురూణావర్ణ త్యాగో విక్షేపరహితం సదా శృతి॥ అజ్ఞానమూల కారణం జన్మకర్మ నివారణం॥ శృతి॥ అనేక జన్మసంప్రాప్తి జన్మకర్మవిదాహినః॥ అనునట్లు గీతావచన శృతివాక్యములు చెప్పుచున్నవి. అజ్ఞానము ఆవరణము

విక్షేపమునకు మునుపటి అవస్థలై నప్పటికి సప్తావస్థలు ఆచిదాభాస వ్యవహార జీవునకు యెట్లు చెప్పవచ్చును. చంద్రచంద్రికా న్యాయంబున విక్షేప శక్తి కార్యముగా పరిణమించుటకు మునుపు కారణరూపముగా పరబ్రహ్మము నందు ఆరోపించెను. ఆచిదాభాసునియందు మునుపటి రెండుఅవస్థలు వుండినవి గనుక సప్తావస్థలు చిదాభాస వ్యవహారిక జీవునకే గాని పరమాత్మయైనతాను సర్వసాక్షి ప్రత్యగ్భిన్న పరమాత్మ గావున తనకు లేవు పూర్వపుమహాత్ములందరు శ్రుతి స్మృతులు మొదలైనవి అన్నియు అజ్ఞానావస్థను ఆధారము చిదాభాసుడనే జీవుని చెప్పక బ్రహ్మమని యెందుకు చెప్పుచున్నవి ఆరోపితంబైన చిదాభాసునకు అధిష్ఠానము బ్రహ్మమైనందువల్ల అంతయు పరబ్రహ్మమునందు ఆరోపితము గావున శ్రుతి॥ రజ్జుసర్పభ్రాంతి వత్సర్వంజగత్ ॥ సర్వశాస్త్రానుభవము చేత అనగ శ్రుతి॥ శాస్త్రదృష్టం గురోర్వాక్యం తృతీయం ఆత్మనిశ్చయం॥ అను అనుభవముచేత జాగ్రత- స్వప్న- సుషుప్తి అవస్థలన్నియు చిదాభాసునకే గాని ఆత్మకు లేవు అని చెప్పియున్నవి ఈసప్తావస్థలు చిదాభాసుండైన జీవునియందు గలిగినవనిన్ని లేనివన్ని కూడా చెప్పియున్నవి. ఎట్లనిన నేను సంసారిని నేను పరోక్షజ్ఞానిని నేను విజ్ఞానిని నేను సుఖదుఃఖములు లేనివాడను నేను కృతకృత్యుండను అనే విక్షేపములు మొదలుగా గల అయిదు అవస్థలును చిదాభాసుడే అను అనుభవించెడి అనుభవము చూచితిమి. ఇఃపైగ నాలుగు అవస్థలు మోక్షమును యిచ్చే మార్గము గావున పరోక్షజ్ఞానముచేత సప్తా.రణములు నష్టమైపోవును. అపరోక్షజ్ఞానముచేత చిత్తు అనే ఆవరణము మూలాజ్ఞానముతో కూడా నశించినందువల్ల బ్రహ్మమే నేనని బట్టబైలుగా దోచును గావున ఆరోపింపబడిన జీవత్వము నష్టమగును కాగాన కర్తృత్వము మొదలైన సకలదుఃఖములున్ను సకలసంసారమున్ను నివర్తియగును పిదప నేను నిత్యముక్తుండననే గంభీరముచేత అత్యంతానందము వచ్చును. ఈప్రకారము మిగిలిన నాలుగు అవస్థలును మోక్షమును యిచ్చు క్రమ మెట్లనిన- బ్రహ్మ స్వయంప్రకాశమైతే పరోక్షజ్ఞానమునకు విషయము యెట్లు కనబడును అనగ బ్రహ్మము గలదనియు ప్రకాశించుటచేతను గావున స్వయంప్రకాశమైతే తానై ప్రకాశించును గాని బ్రహ్మము వేరైయున్నదని ప్రకాశించుటయెందుకు గనుక యీపరోక్షజ్ఞానము అనుభవ ప్రమాణముగాదు, ఈపరోక్షజ్ఞానము అప్రమాణము అని చెప్పుట కారణమేమనగ- యీపరోక్ష

మునకు నాలుగుదోషములు గలవు. అవి యెట్లనిన మొదట నిర్ణయము నకు నాశనము కన్నులారా చూడకయుండడము తారుమారుగా వినుటయున్ను ఏకముగా మాత్రము చూచుట యీనాలుగు దోషములలో ఒక్కటియైనా చూచినా అప్రమాణమని చెప్పవచ్చును. పరోక్షజ్ఞానమునకు యీనాలుగు దోషములు లేవు. ఈనాలుగు దోషములున్ను పరోక్షజ్ఞానమునకు లేవని చెప్పుట యెట్లు. కావున పరబ్రహ్మము లేదని యొక శృతి ప్రమాణమైనా లే నందువల్ల నిర్ణయమునకు నాశనము లేదు. నిరాలంబోపనిషత్- అకుతూ జగన్నాస్తి హ్యాతకుతూజగత్ నహి సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం నవి ద్యతే॥ కన్నులతో జూడనందున పరోక్షజ్ఞానము అప్రమాణమని అందురు. కాని అయితే స్వర్గాదిభోగములు లోకములును అప్రమాణము గావలెను. కావున ప్రత్యక్షము కానిది పరోక్షము అని చెప్పినందువల్ల భ్రాంతియని చెప్ప కూడదు గావున ఏకముగ చూచినందువల్ల అప్రమాణమని చెప్పినచో ఘట పటాది జ్ఞానముకూడా భ్రాంతియేకదా అనగ దృశ్యమంతయు భ్రాంతియే కదా. అట్లు కాదుగనుక పరోక్షబ్రహ్మసాక్షాత్కారమునకు కూడ భ్రాంతి లేదని చెప్పుచున్నది. కావున పరోక్షబ్రహ్మసాక్షాత్కారముకూడా భ్రాంతి ఆరోపణ లేదని కాదని చెప్పవచ్చును ఎట్లనిన దృశ్యము- దృక్కు- యీ రీతి విచారణచే తన్ను తా విచారించినయెడల పరోక్షబ్రహ్మసాక్షా త్కారముగలుగును గాన పరోక్షజ్ఞానమునకు ఏదోషమున్ను లేదు. కాబట్టి నిరంజనవస్తువయందు లేనికల్పన యెట్లు వచ్చును అనగ బ్రహ్మమందు భ్రాంతి యెట్లు కల్పింపబడును. శృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్ర కంచతే॥ శృతి ప్రమాణములు చెప్పుచున్నవి. స్వభావముగ లేకపోయినా తోచబడిన వుపాధివశమున రావచ్చును. ఎట్లనిన

శృతి॥ వంధ్యాపుత్ర వత్సర్వం జగత్॥ గొడ్డువానికొడుకు లేనే లేడు. ఒకప్పుడు పుట్టలేదు. ఒకప్పుడు పోనూలేదు. కావున లేనిదే వున్న తనయందు తోచబడెను.

శృతి॥ మృగతృష్ణజలం పీత్వాతృప్తిశ్చేద త్స్వదంజగత్॥ మృగతృష్ణికల యందు నిగనిగ దోచు నీరు జగదాభాసము గావున లేనిదిలేనట్లైవున్నది వున్నట్లై యున్నది గావున వున్న తానైన పరమాత్మయందు వున్నది లేనట్టుగ తోచ

బడిన వుపాధివశమున జగదాభానము సర్వారోపితమైన జగద్భ్రాంతి. కాబట్టి జీవబ్రహ్మలకు భేదములేదని సర్వశాస్త్ర సారాంశమైన వేదాంతోపనిషత్సారములు శృతి స్మృతులు ఘోషించుచున్నవి. కాబట్టి అయితే యీవుపాధి యెట్లునివర్తించును అనగ యీఅధ్యారోపోపాధియైన జీవభ్రాంతి యెట్లు నివర్తించును అనగ పరోక్షజ్ఞానం చేతను సత్వావరణము నివర్తియగును. యజ్ఞవరాహోపనిషత్ శృతి॥ పరోక్షం బ్రహ్మవిజ్ఞానం శాబ్దం దేశికపూర్వకం బుద్ధిపూర్వకృతంపాపం కృత్స్నం దహతివహ్నివత్॥ అపరోక్షం బ్రహ్మవిజ్ఞానం శబ్దం దేశికపూర్వకం సంసారకారకాజ్ఞానం తమస్చండ భాస్కరః॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు ఘోషించుచున్నవి. కాబట్టి యీసత్వావరణమునే వుపాధినివృత్తియైన యెడల అపరోక్షజ్ఞానమునకు భంగంగలుగును గదా యెట్టులనిన పైనవుదహరించిన ప్రకారము పరమానందాయగారి శిష్యులలో పదిమంది గంగాతీరమునకు పోయి అందులో నకడు నదిలో పడిపోయెననే భ్రాంతి దుఃఖం అపభ్రమ అనగ వున్నదే లేనిదనే అపభ్రమ లేని జగద్భ్రాంతి నిమిత్తమై దుఃఖించి కంగారుగా గాబారుపడుట అపభ్రమ అనగ శృతి॥ అపభ్రమ శానమస్తానాం జీవానాం భ్రాంతిచేతసాం॥ అని యిత్యాది శృతి ప్రమాణములు చెప్పుచున్నవి. కావున అపరోక్షజ్ఞాన బ్రహ్మసాక్షాత్కారమునకు అధ్యారోపోపాధి ఆరోపించిన అపభ్రమ హానిగలుగదా యనిన యెట్లనిన- పదియవవాడు తానైన వెనుక అనగ తన్ను తా దెలిసినవెనుక తానె బ్రహ్మమని జగద్భ్రాంతి మిధ్యయని సర్వమును బ్రహ్మమని చూచు శాంతివిధికి మునుపు చూచిన తొమ్మిది మంది మనుష్యులలోను తాను లేదని చూచినట్టుగ తన్ను మరచినట్టుగ అనగ తన్నుమరచి దృశ్యము చూచుచున్నట్టుగ జీవాత్మయే పరమాత్మయని దెలిసినట్లుగ తానె పరమాత్మయని దెలిసినట్లుగ అనగ ఆత్మే బ్రహ్మమని దెలిసినపిదప తాను బ్రహ్మమని తెలియకపూర్వము తన్ను మరచినప్పుడు మునుపు తన కన్యముగా చూచి ప్రకాశించిన అహంకారము తాను గాదని తోయబడును. కాని మహావాక్య రత్నావళియందు "నేతి, నేతీతి, నేతీతి శేషితం పూర్ణముచ్యతె పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం పూర్ణశ్యపూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతె" అని యిత్యాది ప్రమాణములు చెప్పుచున్నవి. సర్వము తాను గాదని కడవరిది శేషించిన పదార్థం బ్రహ్మమే యని ఆబ్రహ్మమే తానని తనకన్నా అన్యములేదని మరియు తన్నే తా

లెఖగా చూచుకుంటె మిగిలినది తానె బ్రహ్మమని శేషించినది శ్రుతి॥ యదృశ్య భావనానాస్తి దృశ్యమేవ తద్వినశ్యతి- యదృశ్యం తన్నశ్యం॥ అను నట్లు "యద్య ద్వదతి తత్తత్సర్వం నశ్యం" అనునట్లుగ తాను అనే జీవభ్రాంతి త్రోయ బడునే గాని తానే బ్రహ్మమనే అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారమునకు భంగ ము గలుగనేరదు. కాబట్టి యీప్రకారముగా పరోక్షజ్ఞానము అనగ పరోక్ష బ్రహ్మసాక్షాత్కారమునకు అవాంతర వాక్యముచేత వచ్చుననియు వున్న దాని యందు లేని సర్వారోపణమనే జగద్భ్రాంతి అవాంతరముగా తోచబడునని యు ఆవెనుక మహావాక్య విచారణచేత అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారము గలుగుననియు శ్రుతి స్మృతి వుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. కావున ఒక చిన్న యితిహాసము దృష్టాంతరముగా చెప్పుచున్నది. అప్రథమయనే అధ్యారోపజగద్ భ్రాంతి యెట్టిదనిన- కరచరణ విహీనుడనే అశరీరుడనే వంధ్యాపుత్రుడు శశవిషాణ ధనర్ధరుండై మృగతృష్ణలో నీరు ద్రావి, గంధర్వ నగరం మీదికి యుద్ధానకు పోయి గగనపుష్పము సాధించుకుని వచ్చి పుళ్ళ క్కనే స్త్రీకి యివ్వగ అంధుడగు గుడ్డివాడు చూచి వినపడని చెవిటివాడితో చెప్పగ తలలేని మొండిమెడవాడు శిరఃకంపము చేసి నవ్వినట్లుగ జగద్ భ్రాంతి తోచుచున్నది. కాబట్టి అధ్యారోపోపాధి తన్ను తా విచారించి చూడగ తానె బ్రహ్మమని అంతా తానేయని తనకన్నా అన్యము లేదని జీవబ్రహ్మైక్యజ్ఞానము నిత్యమై నిలచును ఎట్లనిన- ఉద్దాలకుడు శ్వేతకేతునకు ముందర పిపీలికా మార్గమనే పరోక్షజ్ఞానము బోధించెను వెనుక తొమ్మిదవసారి అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారము చెప్పినాడని సామవేదమందును చెప్పుచున్నది. వరుణుడు భృగువునకు ముందర పరోక్షజ్ఞానమును బోధించి అనగ శాస్త్రదృష్టం గురోర్వాక్యం తృతీయం ఆత్మనిశ్చయ మును బోధించి పిమ్మట అపరోక్ష సాక్షాత్కారమును బోధించెనని యజుర్వేదమందు చెప్పి యున్నది. దేవేంద్రుడు ముందుగా అవాంతర వాక్యమును అనగ అధ్యారోపాపవాదము ను బోధించి బ్రహ్మమును పరోక్షముగా తెలసెను. వెనుక అపరోక్ష సాక్షాత్కారమును తన్ను తా తెలిసినాడని ఋగ్వేదమందు చెప్పుచున్నది. ఈప్రకారమె శ్రీశంకరాచార్యులవారును త్రిభాష్యముల వ్యాఖ్యానుభవమునందు చెప్పియున్నారు. అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారముచేతను మహావాక్యార్థానుభవంబు చేతను గలుగునని చెప్పియున్నారు. అహంకారము

కూటస్థుడున్ను త్వంపదానికి అర్థము గావున పరోక్షమైన మాయోపాధికముగా నుండు, జగత్కారణ చైతన్యము తత్పదానికి అర్థము. కావున యీరెంటిలో అహంకారమైన కూటస్థుడు త్వంపదము పరోక్షమైన మాయోపాధికముగా నుండు జగత్కారణ చైతన్యము తత్పదమనియు చెప్పియున్నది ఈరెంటిలో విరోధాంశములను త్రోసివేసినవాడె వీడు- వీడె వాడు- అనే లక్షణముచేత అనగ కూటస్థుడే బ్రహ్మము బ్రహ్మమె కూటస్థుడు అని తన్ను తా తెలియగాన యిదివరకు నేను బ్రహ్మముగాదనిన బుద్ధియున్ను ఈశ్వర చైతన్యము పరోక్షమనే బుద్ధియునియు కనుపించకపోవును. ఆకారణమువలన అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారమునకు మహావాక్యములే ప్రమాణములు అని చెప్పియున్నారు. కాబట్టి వాక్యానుభవమువల్ల పుట్టిన తెలివి అంతయు పరోక్షమే గాని అపరోక్షసాక్షాత్కారముగాదు కావున పరోక్షజ్ఞానము పిపీలికా మార్గమనియు అపరోక్షజ్ఞానం విహంగ మార్గమనియు శాస్త్రవాక్యపద్ధతులు బోధించుచున్నవి.

ఒక చిన్న దృష్టాంతము గలదు ఎట్లనిన- వడ్డికి ఆశపడి మొదలు పోగొట్టుకొనెను అనునట్లుగ తాను బ్రహ్మము కావలయునని నిశ్చయించి ప్రత్యక్షముగా నుండు జీవునకు స్వతస్సిద్ధముగా నున్న ప్రత్యక్షము పోవును. అనగ జీవునియొక్క అజ్ఞానావస్థ పోవును నిజస్వరూపమైన బ్రహ్మమె తానై నిలచును. కావున జీవునికి అజ్ఞానావస్థ పోవడము ఆశ్చర్యకరముగా నున్నది. కాబట్టి నీవే దశముండముండవు అని ముందు తన్ను లెఖచూచుకోగా నిజముగా లెఖకు సరిపోవును గావున ముందు తన్ను తా తెలియవలెను.

అంతఃకరణోపాధియుండగ జీవుని ప్రత్యక్షముగా చూడవచ్చును. అయితే నిరుపాధికబ్రహ్మముగానుండు పరబ్రహ్మము ప్రత్యక్షముగ యెట్లు తెలియబడును. కావున ఇనుముతో చేయబడినసంకెళ్ళు బంగారముతో చేయబడిన సంకెళ్ళు అనే సంజ్ఞ పోనట్టుగ సంకెళ్ళు అనుమాట సంజ్ఞసమానమేగాని యినుముబంగారము అనుభేదమేగాని సంకెలసంజ్ఞ యొక్కటియేగావున జీవుడు బ్రహ్మము అను భేదమేగాని తన్నుతా విచారించి చూడగ అనుభవజ్ఞానదృష్టిచేత విచారించగ తానే బ్రహ్మము బ్రహ్మమే తాను అనే అభేదము ఒక్కటే గావున శుకోపనిషత్తు "భేదాభేదానపదిగళితా పుణ్యపాపేవిశీర్ణమాయామోహో శుక్రమతిగతా నష్టసందేహవృత్తిః శబ్దాతీతం త్రిగుణరహితంప్రాప్యతత్వా

పభోదాం నిస్త్రైగుణ్యేపథివిరచితాం కోవిధిఃకోనిషేధః" యిత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి కాబట్టి అంతఃకరణసంబంధమే జీవోపాధి యగును. ఆఅంతఃకరణజీవోపాధిని విడచియుండునదే బ్రహ్మోపాధియగును. నేను అనేయుపాధియంతయు, త్రోసివేసినవెనుక నేను బ్రహ్మముఅనే జ్ఞానము యెట్లు కలుగును. ఆత్మానాత్మవివేకజ్ఞానమున కలుగును అహంఅనే నేను అనే దానిని అంతయు త్రోయబడక వుపాధిమాత్రము త్రోసివేసి ఆబ్రహ్మచైతన్యము మాత్రము త్రోసివేయక యుండగ అహంబ్రహ్మాస్మి యని తెలివి రావచ్చును. కావున సాక్షిస్వయంప్రకాశమైనట్ల వృత్తికి విషయము కాకూడదు. కూడునని చెప్పుటవలన బ్రహ్మము వృత్తియందు చిదాభాసునిచేత తెలియబడి జడపదార్థమని యేర్పడదా? ఎట్లనిన- ఘటమునుచూచుటకు దీపమున్ను నేత్రమున్ను కావలయును. దీపమును చూచుటకుమాత్రము నేత్రముచాలును ఆరీతిగా ఆ ప్రకాశమైన విషయమును తెలియుటకు విషయముయొక్క అజ్ఞానమును పోగొట్టుటకు వృత్తియు తెలిసికొనుటకు చిదాభాసుడును కావలయును స్వయంప్రకాశమైన బ్రహ్మమును తెలియుటయందు అజ్ఞానమును పోగొట్టుటకు వృత్తిమాత్రముచాలును. కాబట్టి చిదాభాసుడు అక్కరలేదు. ఉన్నప్పటికిన్ని యెండలోనిదీపమున్న యట్లుండుననఘా యనునట్లు సూర్యప్రకాశమునందు దీపమువలె ప్రకాశించక బ్రహ్మమునందు నికృప్తమైయుండును. వృత్తికి వ్యాప్తికలదనియు చిదాభాసునికి ఫలవ్యాప్తిలేదనియు వేదములు చెప్పుచున్నవి. ఈ అపరోక్షజ్ఞానమే యితడేనేను అనే వేదమునకు అర్థముగావున శ్రీశంకరాచార్యులవారు విద్యారణ్యులవారు సర్వకాలములయందును శ్రవణముచేయమని చెప్పియున్నారు. అందువల్ల ప్రత్యక్షజ్ఞానము దృఢముకాదుగదా. అనగా శ్రవణమువలన శాస్త్రవిచారణవలన అపరోక్షబ్రహ్మసాక్షాత్కారముగాదు. కావున వేదభేదమున్ను కామభేదమున్ను అంగీకరించి కర్మభేదముచూచినటుల జ్ఞానికి భేదములేదనునది షడ్విధలింగములచేత సకలవేదాంతములయొక్క అర్థమును యేకరీతిగా చూచిన యీజ్ఞానమునకు విపరీతభావన పోవునట్లు మననముచేయమని చెప్పియున్నారు.

విపరీతభావన యేమియనగ, తనతండ్రియందు శత్రుభావము దలచినట్లు దేహమే నేను ప్రపంచమే నిత్యము అనునది విపరీతభావన గాబట్టి యీవిపరీతభావనకు ఏమికారణము అనగా శ్లో॥ అనేకజన్మసంప్రాప్తి కర్మ జన్మఫలం

భవేత్॥ బహుజన్మములు మొదలుకొని చేసిన జన్మాంతరవాసనే కారణము. నానాకర్మజవాసనాస్వీకృతమైన జన్మకారణము గావున విపరీతభావనకు బహుజన్మములనుంచి మొదలుకొని చేసిన జన్మాంతరవాసనే కారణముగావున విపరీతభావన యెట్లునశించిపోవుననగా శృతి॥ అనేకజన్మసంప్రాప్తి కర్మబంధవిదాహినే జ్ఞానానలప్రభావేన తస్మై శ్రీగురవేన్నమః॥ శృతి॥ అజ్ఞానమూలహరణం జన్మకర్మనివారణం జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం గురుపాదుకమహం భజే శృతి॥ త్వమేవాహం త్వమేవాహంనసంశయః॥ నేనేసత్యముగానుండు బ్రహ్మమనియు దేహాదిజడదుఃఖాత్మకమైన ప్రపంచము మిథ్యయనియు తత్వవివేకభావనచేత పోవునుగాబట్టి శృతి॥ ఉత్తమంతత్వచింతాచ మధ్యమం శాస్త్రచింతనం అధమం మంత్రచింతాచతీర్థభ్రాంతి అధమాధమః॥ కావున వుత్తమమైన తత్వభావన చేయుట యెట్లు అనగా-పరబ్రహ్మమును సర్వకాలములయందు శాస్త్రఉపనిషత్ ప్రమాణములచేత విచారించుటయును మరియొకరికి బోధించుటయును. శృతి॥ స్వయం తారతీతిపరాన్‌పరన్ తారయ॥ అనునట్లు తానుతరించి యితరులను తరింపజేయుటయును ఇది నిర్గుణబ్రహ్మోపాసనాభ్యాసముచేయు విధము గావున సర్వకాలము నిర్గుణబ్రహ్మోపాసన జేసినయెడల దేహనిర్వాహకము వ్యవహారికము యెట్లుజరుగును వేదశృతి॥ బ్రహ్మాకర్మసమారభే॥ అనునట్లు నిర్గుణబ్రహ్మోపాసనచేయు వానికర్మలంతయు బ్రహ్మార్పణముగా యీశ్వరార్పణముగా జేయునుగావున తాను యిహాముత్రార్థఫలభోగవిరాగుడై జీవబ్రహ్మైక్యసమాధినుండును. అయితే అట్టితత్వసమాధిభావనకు కారణమేమనగ తాను మనోమారుతదృక్కులు ఏకముచేసి తాను ఏకాగ్రచిత్తమునందు నిలచియుండును. ఏకాగ్రచిత్తము యెటులప్రాప్తించును. నిర్గుణబ్రహ్మోపాసనచేత ప్రాప్తమగును. నిర్గుణబ్రహ్మోపాసనచేయుటకు మంత్రజపమువలనగాని విగ్రహారాధన వలనగాని తత్వజ్ఞానముచేతగాని బ్రహ్మప్రాప్తిగలుగునా అనిన మంత్రజపము మొదలైన వాటికి దృష్టఫలములేనందున అనగ ప్రత్యక్షముగా త్వరలో ఫలము గనపడనందున నియామకముగా బ్రహ్మోపాసన చేయవలసివచ్చును. కావున నియామకము తప్పితే ప్రత్యవాయముగలదు. కావున బ్రహ్మోపాసన నియామకముగా మంత్రజపవిగ్రహారాధన పూర్వకముగా నియామకముగా చేయవచ్చును. నియామకము నిర్గుణబ్రహ్మైక్యసమాధికి నియామకము అక్కరలేదు. నిరాలంబోపనిషత్తు "నయోగోనతపోభ్యాసం నహిసాధనసంపదగి జ్ఞానాజ్ఞాన

విచారోపి నాస్తి సర్వత్ర సర్వదా। తైత్తిరీయోపనిషత్ - అయం ఘటో జగదాశ్రిత్య తత్ర ఘటో జగన్న హి సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం న విద్యతే। దత్తాత్రేయోపనిషత్॥ నహి పుణ్యపదం నహి పాపపదం నహి బంధపదం నహి మోక్షపదం కించిదపి న నాన సర్వసమం॥ కావున అన్నము భక్షించినందుచేత క్షుత్తుపోవురీతిగా జీవబ్రహ్మైక్యతత్వభావనానుభవముచేత విపరీతభావనపోవును. ఎట్లనిన పైవ్రాసిన ఉపనిషత్ ప్రమాణములచేత పోవును.

కావున బ్రహ్మోపాసనానుభవము సర్వకాలములయందు చేయుట ప్రయాసమైయుండునదిగదా అది యెట్లు సులభముగా దెలియును. అది ఆ నిర్గుణబ్రహ్మోపాసన ఆత్మానాత్మవివేకముగల బ్రహ్మవేత్తలకు అతిసూక్ష్మముగా దెలియును అజ్ఞానజడదుఃఖాత్మకమైన జీవులకు బహుకష్టముగా దెలియునుగాబట్టి సర్వకాలములయందు బ్రహ్మోపాసనచేయునది ప్రయాసపడి చంచలమైన మనస్సునకు నియమముగలిగిన జపమున్ను మరివకటిని మరివకటిని కించిత్ మాత్రములచే చెడిపోవును. మూర్తిధ్యానమున్ను ప్రయాసమున్న నదియేగాని నటనచూచేవారలకు బహువేషములు వేసుకుని సరసమైనకథలను చెప్పువారును వినోదముగా చూచినట్లు బ్రహ్మోపాసనకు ప్రయాసలేదని చెప్పుచు మనస్సునకు బహువినోదముగానుండును. కాబట్టి మనస్సు చంచలముగలది. అది యెట్లనిన శ్రుతి॥ మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః॥ అనియిత్యాది శ్రుతిప్రమాణములు. మనస్సే బంధకమునకు మోక్షమునకును కారణము గావున సమస్తలౌకికలకు సమస్తవేషభాషలకు యిహాముత్రార్థఫలభోగములకు స్వర్గాదిపదవులకు మనస్సే కారణము ఈమనస్సే నిశ్చలమైన మోక్షమునకు కారణము గాబట్టి యిందుకు ప్రమాణమేమనగా-తానుపోయినదే దోవగ చంచలమే స్వభావముగానుండు మనస్సు నిలుపడము వాయువును నిలుపుటకు సమానమని గీతావచనములున్ను సముద్రము పానముచేసినా అగ్నిని మ్రింగినా మేరువును పెకలించిన మనస్సును నిలుపకూడదు అనిన వాశిష్ఠమున్ను శ్రీరామహృదయమందు "అలయక సప్తవారిధుల నావలకీవలి కొక్కరీతిగా గలయగ నీదవచ్చును గంబుల నచ్చనగండ్లుగా గరంబుల గొనియాడవచ్చు నభమున్ గబళింపగవచ్చుగాని యిద్ధ్యలనమనస్కయోగము గ్రహింపగరాదు దలంప నేరికిన్" అనునట్లుగ ప్రమాణములున్నవి. ఈమనస్సు మనంబే స్థూలసూక్ష్ములన్ మాతృమానమేయముల్ మనంబే కామరాగరోషమత్సరాదివృత్తులున్ మనంబె

సర్వధర్మముల్ మనంబె బంధమోక్షముల్ మనంబె దృశ్యమాతయుక్ క్రమం
బుచేనెరింగినన్ అనునట్లు యీప్రకారముగా విక్షేపశక్తియనే మనస్సునకు
చిన్మాత్రమే ఆశ్రయమనియు మిగిలినదంతయు మిథ్యయనియు శ్రుతి॥ నాస్తి నాస్తి
జగత్సర్వం సర్వం నాస్తీతినిశ్చయం యదృశ్యభావనా నాస్తి దృశ్యమేవతద్వినశ్యతి
కావున నిధిధ్యాసము యట్లుచేయుటకు సాధ్యముగానుండును. కావ్యము తర్క-
ము వర్తకము వ్యవసాయము వీటియందు తగిలినమనస్సునకు నిధిధ్యాసము
సాధ్యముగానేరదు మనస్సు అన్యశబ్దదుఃఖాత్మకమైనదిగావున సంకల్పవికల్ప
నలకున్ను వ్యవహారమునకున్ను సుఖదుఃఖములకున్ను బంధమోక్షములకు దగి
లియుండుటచేత నిధిధ్యాససాధ్యముగానేరదు ఇట్లు చెప్పినందువలన భోజనా
దులు విక్షేపశక్తియనే మనస్సునకుగాదా, స్వల్పవిక్షేపమైన భోజనాదులు అను
సంధానమును చెరపనేరవుగనుక అవివిజ్ఞాపకములుగావు. తనవశముగా యీమన్సు
కానిపోవుతర్కమున్ను మొదలైనవి బ్రహ్మతత్వ విచారణ చెరుపుటచేత యివి
యే ఘనమైనవిజ్ఞాపములవును. కనుక యితరవిద్యలకు చోటు ఇయ్యరాదు. ఈ
ప్రకారముగ అన్నివిద్యలను పరిహసించిన పక్షమందు జీవించు వుపాయము
యెద్దియో తన్ను తాదెలియవలయును శ్రుతి॥ అనంతశాస్త్రం బహు వేదితవ్యం
అల్పశ్చకాలో బహవశ్చవిఘ్నాః యత్సారభూతం తదుపాసితవ్యం హంసోయథా
క్షీరమివాంబుమిశ్రం॥ శ్రుతి॥ కిమత్రబహునోక్తేన శాస్త్రకోటిశతైరపి దుర్ల
భాచిత్తవిశ్రాంతిర్వినాగురు పరంపరాం అనుప్రమాణముచొప్పున సర్వశాస్త్ర
సారమైనదే బ్రహ్మజ్ఞానం ఈబ్రహ్మజ్ఞానంవల్లనే చిత్తవిశ్రాంతి. హంస పాలు
నీళ్ళు కలిశియున్న పాలనువిడదీయునట్లుగ బ్రహ్మజ్ఞానసారమును తీయుటయే
ముఖ్యాంశము. అనుభవముగాబట్టి అశనమును విడిచిపెట్టుమని అనగ అన్న
మును విసర్జించమని చెప్పినప్పుడు జీవించడము కష్టమగును గాని యితర విచా
రమును విడచిపెట్టుమని చెప్పినప్పుడు జీవనము యెట్లు జరుగుననే దురా
గ్రహమును అనగ శోకము వదలుము. అహంకారమువదలుము. ఎట్లనిన-పుత్ర
మిత్రకళత్రమైమిత్రులు సంయమబ్రహ్మనిష్ఠవినమే కర్మమకుడై రాజధర్మమూని
చరించు జనకునివిజ్ఞానచర్యవినమే వాణిజ్యవృత్తి జీవనుడైన యల తులాధారు
ని పూర్ణబోధంబు వినమే కటికిగాయములచే గాలంబుగడుపుచు ధర్మవ్యాధుని
విజ్ఞానమహిమవినమే. వారిప్రారబ్ధమున నుండవలసి జ్ఞాను లెట్టి వ్యవహారమున
నున్న నేమి కాదువ. జ్ఞానవైరాగ్య నిశ్చలానంద పూర్ణులైనవారు జీవన్ముక్తు
లగుట నిజము.

జనకుడు- దృఢజ్ఞానముచేత రాజ్యభారమువహించి చేసెను. నీకును అంతటి దృఢజ్ఞానము గలిగితే ప్రారబ్ధవశముచేత తర్కవాదము మొదలైనవి చేసెన- జీవన్ముక్తుండ వగుదువు- ప్రారబ్ధమునె నెపముచేత- అనాచార కార్యములు చేయవచ్చునా చేయకూడదా- కర్మ ఎవ్వనిచేతను నిలుప రాదు- ఎట్లనగ- బ్రహ్మజ్ఞాని- అకర్త- అభోక్త- అసంగుడు- గావున- సంగములు సర్వమునుగలిగి సంగిగాడు- భోగములు సర్వమును జెంది భోక్తగాడు- కార్యములు సర్వమునుజేసి కర్తగాడు- విగతసంకల్పుడగు బ్రహ్మవేత్తయధిష- జ్ఞానాహంకృతు బాహ్యచేష్టల మనస్సంకల్పుడై చేయునె-

మైనం ప్రాకృతమట్లు వానిగని తా నాచేష్టలేచేయగా- బోనల్పజ్ఞుడు వంచనన్ మదితలంపుల్ మానకారూఢుడున్ ననుచున్ ఫలమేమిచేయడు నిశ్చింత లేకుండినన్-

కర్మరహితా- సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ- అహం త్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః- బ్రహ్మజ్ఞాని- సర్వకర్మములు న్ను బ్రహ్మార్పణముగాచేయుచు- ఆకర్మఫలమును తానుబొందక- అనుభవించక- స్వర్గాదిభోగములకు కోరక- కామిగాక- మోక్షగామిగాడు- అని- నిష్కామకర్మచేయుచు- నిర్గుణోపాసనా నిష్ఠాగరిష్ఠులై- యుందురు. అట్లా జరిగిన- జ్ఞానికి- ప్రారబ్ధ- మెట్లు అనుభవమగుచున్నది- అనగ (శ్రుతి) దగ్ధశ్చదహనం నాస్తి పక్వశ్చపచనం యథాజ్ఞానాగ్ని దగ్ధదేహస్య నచశ్రాద్ధం నచక్రియః- జ్ఞానికి- శ్రాద్ధకర్మాదిక్రియలు- న- చేస్తు- దహించినవస్తువ-తిరుగదహించను-తగలబడిపోయినన-వస్తువ- దానియందున్న చమురుపోయి-వస్తువ రూపము నిలచియుండును. పక్వమైన- అన్నము- తిరుగ పక్వమగున- వుడికిన అన్నముడుకున-అట్లనె-జ్ఞానాగ్నిచేత దగ్ధమైన లింగదేహం అనే అహంకారం- దహించిపోగా-తిరిగిమరివకసారి దహించునా? తక్కినఅన్నము తిరిగి-తినునా- అదిసహించున-వుడికిన అన్నముడుకున- దగ్ధమైన- పటలా- తిరిగిదగ్ధమౌన- (శ్రుతి) అగ్నిదగ్ధంయథాబీజం-శాఖాపల్లవవర్జితం- జ్ఞానదగ్ధంతథాయోగిపునర్ జన్మానవిద్యతే- (శ్రుతి) అజ్ఞానమూలహరణం జన్మకర్మనివారణం- (శ్రుతి-) గీతాభాష్యం- అభీజం వృక్షసంకీర్ణంశాఖా పల్లవవర్జితం పుష్పం నాస్తిఫలం నాస్తిసంపూర్ణం వృక్షవర్జితం గావున జ్ఞాని కర్మఫలము అనుభవించువాడుగాడు గావున జ్ఞానికి- అజ్ఞానికిభేదమా- ప్రారబ్ధఅనుభవము సమానమేగాని- వృత్తి

భేదముగలదు- (ఒక రహదారి మార్గమందుపోవు యిద్దరును- చేరవలసిన గ్రామము వక్కటిగానుండెనా- వుండదు. ఎట్లులనిన- చేరవలశినగ్రామము యెరిగినవాడు మార్గమెరిగినవాడు- యీరెండూ యెరగనివాడు ఒక్కటిగా నుండున- దోవ తెలియనివాడు యేమోయని పోవునట్లు- దోవదెలసినవాడు ధృఢముగా పోవునట్లు-గ- జ్ఞానాజ్ఞానులకు- భేదముగలదు- జ్ఞానికి- అజ్ఞానికి- ప్రారబ్ధము సమమైన- గాని- జ్ఞానినేను అకర్తను అని దృఢముగానుండును- అజ్ఞాని భయపడి చచ్చును. ఇదియే యిద్దరకు భేదము- గావున- ఈ బ్రహ్మమే నేను. అనే పరోక్షసాక్షాత్కార జ్ఞానము- యెవ్వరికొరకు- తన్ను తాదెలియుటకొరకే తనకొరకేగావున- యేభోగముకుగూర్చి యెవ్వడు శరీర పరితాపముపడును- అనగా యేమిఅర్థము. అపరోక్ష బ్రహ్మసాక్షాత్కారము గలుగువానికి- విషయము గాని- భుజించువాడుగాని- లేవని శృతులు చెప్పుచున్నవి- అకర్తవ్యమభోక్తవ్యం యని యున్నదిగావున- ప్రారబ్ధభోగ మనుభవించుచుండగ- విషయములున్ను- అనుభవించువాడున్ను లేవని- చెప్పుట యెట్లు- శృతి॥ ప్రారబ్ధం భోగతోనస్యేత్ తత్వజ్ఞానేనసంచితం- ఆగామిత ద్వివిధంకర్మత ద్విష్టోప్రియవాదినః- ఇత్యాదిశృతులు చెప్పుచున్నవి- ప్రారబ్ధమును భోక్తవ్యంకృతం కర్మశుభాశుభం- దుఃఖమాగంతుకము- సుఖము స్వాభావికముగావున- బ్రహ్మజ్ఞానికి- ప్రారబ్ధం అనుభవవించకతీరదు గావున- కామ్యవర్జితులై ఫలవర్జితులై- నిష్కామకర్మ ప్రారబ్ధం అనుభవించుము- వెంటనే తీర్మానం- యెట్లనిన- అప్పుతీరి- తలచించినపత్రివంటిది- గావున వడ్డీ పెరగనేరదు- గావున- అప్పుతీరి- తలంచిన పత్రివంటి ప్రారబ్ధ- బ్రహ్మజ్ఞాని- అనుభవించును గాబట్టి- యింద్రజాలకుడు- యింద్రజాలమందు- గంధర్వనగరమును చూచినవాడు ఒక భోగమును నిశ్చయించక, అపహసించి పోయిన రీతిగా బ్రహ్మసాక్షాత్కారము వచ్చినవారికి॥ శృతి॥ ప్రజ్వలత్పావకే కుందే పద్మమూలం ప్రజాయతే నానాలత సమాకీర్ణం పత్రపుష్పసమాకులంతా సాంవృధి యథాసత్యం జగసత్యం సనంశయః ప్రజ్వలత్ పావకాహృత పర్వతంబు నాశ్రయించునే మృగవిహంగాదికములు బ్రహ్మవిదుడై ప్రకాశించు బ్రహ్మవిదుని అంటునే పుణ్యపాపంబులాంజనేయా- అని- శ్రీరామహృదయమందు చెప్పియున్నది గావున॥ సర్వసారోపనిషత్॥ నాస్థి నాస్థిజగత్ సత్యంసర్వం నాస్తీతినిశ్చయః.

నిరావరణ భావార్థసూత్రములు- సర్వసారోపనిషత్.

ప్రమాణము- బ్రహ్మజ్ఞాని- ప్రారబ్ధం- దగ్ధపటల న్యాయమువంటిదిగా చూచును- అనగా- జగత్ మిథ్యా జ్ఞానం కలుగును. శేషించిన బ్రహ్మమే తానగును- గావున- పంచకోశ వినిర్ముక్తం పంచదేహ వివర్జితం పంచకోశాది సంగత్వం స ఏవ పరమశ్శివః- శృతి॥ వేదశాస్త్ర పురాణాని- యితిహాసాదికానిచ మంత్రయంత్రాది విద్యానాం స్మృతి రుఘ్చాటటనాదికం శైవశాక్తాగమా దీన్యహ్యాన్యేచ బహూమతాః అపభ్రమశ సమస్తానాం- జీవానాం భ్రాంతిచె తసాం-

జ్ఞానమానం దగం బ్రహ్మ యిత్యుక్తం మూఘ మానవైః- భ్రాంతి మూలమిదం జ్ఞానం జ్ఞానం భ్రాంతేతి నిశ్చయః- జ్ఞానాత్సం జాయతో నందో. ఆనందో భ్రాంతి లక్షణః- సత్యజ్ఞాన మనంతంచ మాయాగుణ మిదం శృణు- జ్ఞానమానం దగం నాస్తి యితి వేదాంతి నిశ్చయః- దేశకాలాభి శూన్యంసర్వశూన్యం సనాతనం శృతి॥ నారాయణపరోవస్తు తస్మి నాహం కదాచన- గుణత్రయాదిన విద్యంతా ప్రకార రహితం సదా- ఇదం వస్తు నారాయణాత్పరంవస్తు నారాయణాయేతి సమర్పయామి- యని- ఇత్యాది శృతి ప్రమాణములు- బ్రహ్మజ్ఞానియొక్క ప్రారబ్ధం యెటుల అనుభవించును అనగ- పరబ్రహ్మంబైన దాను- తానై యుండి తాను చేయునదంతయును- బ్రహ్మార్పణముగా చేయుచు- జగత్ మిథ్యావాక్యములు దృఢజ్ఞానపరుండై- శృతి॥ నభోగే నయోగే- నవా రాజ్యభోగే- నకాంతాముఖేనైవ విత్తేషు యుక్తః- యిత్యాది శృతి ప్రమాణములు బ్రహ్మజ్ఞానులయొక్క నడతను చెప్పుచున్నవి.

అపరోక్షబ్రహ్మ సాక్షాత్కారము గలవానికి- శృతి॥ తత్వమశ్యాది విద్యా చపరోక్షజ్ఞాన మేవహి- అహం బ్రహ్మాస్మీతిహ్యా పరోక్ష మితీర్యతే- ఇత్యాది ॥నిరాలంబోపనిషత్॥ సర్వమిత్యాకాశే తత్ప్రతిష్ఠేత్యుపాశీత్- తత్ప్రతిష్ఠావాన్ భవతి- తద్ బ్రహ్మేత్యుపాశీత్- బ్రహ్మవాన్ భవతి అను ప్రమాణముగ నామహాపదమును పొందిన- మహానుభావులయొక్క, అధ్యారోపోపాధికి- నొకవేళ యెప్పుడైనను- శృతి॥ పంచదశీయనె ప్రపంచవ్యాది- అనగ- అనాత్మదృష్టే అవివేక నిద్రా అహంమను స్వప్నగతిం గతోహం ఇత్యాది శృతులన్ను శృతి॥ అణిన మాలజ్ఞప్తి కళామాత్ర శరీరం నాస్తి

కేవలం- అనే- ప్రపంచవ్యాధిగను బడునట్లు వ్యాధిగను బడినతోడనే- ఆ అధ్యారోపాప వుపాధికి- ప్రారబ్ధం భోగతోనశేత్- వొకవేళ రోగము వచ్చినయెడల అనగ కర్మ సంప్రాప్త మైనయెడల- శృతి॥ గురోర్ ముఖేన జ్ఞాతవ్యం- అన్యధానో ఫలభ్యతే- గురుముఖ వివేక జ్ఞానముచేత తన్ను తా దెలసి- తాను తానై- సద్గురుం డిచ్చిన పదహారు మాత్రలను నెల్లప్పుడు- శ్రవణమును- మూటగట్టుకొని- దగ్గర నుంచుకొని యుండి- యామాత్రలను తప్పక- శ్లోకం॥ శరీరే జర్ఝరీ భూతే వ్యాధిగ్రస్తే కళేబరే- అవుషధం జాహ్నావీతోయం వైద్యోనారాయణో హరిః- పరమరసముంతో- అనుపానముబెట్టి బుచ్చుకొని ద్వాదశిని పత్యముగ దీసికొనిన ఆధ్యారోపోపాధి యనె- ప్రారబ్ధమనె రోగము నిరోగమౌను- కాబట్టి విషయమున్ను- అనుభవించుట యున్ను లేకపోవును అంతట తైలములేని దీపమువలె- ఆశాసంకల్పాదులంతయు- అణగిపోవును. నిరాసుడై యుండును- గాబట్టి-

శృతి॥ నక్రోధో నచమాత్సర్యా నలోభోనా సుభామతిః భేదాభేద వివర్జితం గుణహారం- నిష్ప్రపంచం ప్రపంచకే॥ ఆత్మోపనిషత్॥ వాచం యచ్చ, మనోయశ్చ ప్రాణం యేచంద్రియాణిచ- ఆత్మానమాత్మనా యచ్ఛన భూయకల్ప సిద్ధ్వనే, తస్మాన్ముక్తేంద్రియ గ్రామోయుక్తచిత్త మిదం జగతు- ఆతనీక్షస్వ మాత్మానం మయ్యధీశ్వరః- ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి.

॥నిరాలంబోపనిషత్॥ సాధనాంతర నిరపేక్షః సర్వాగతాపరిచ్ఛిన్నశ్శివ ఏకోవశిష్యతే-సర్వము అణగి లయమైయున్న బ్రహ్మవేత్తయొక్క- స్వభావము యెట్లనిన॥ నిరావరణోపనిషత్॥ నిరామయం, సర్వశూన్యం తదాత్మేతి సమాధితస్య లక్షణం- శూన్యభావిత భావాత్మ పుణ్యాపాపై ప్రముచ్యతే- శ్లోకం॥ ద్రష్టదర్శ నదృశ్యానాం విరామోయత్ర భావవేత్ దృష్టిస్తత్రైవ కర్తవ్యం నాసాగ్ర నవలోకనం-

గాబట్టి బ్రహ్మజ్ఞాని యైనవాడు- నిత్యానుష్ఠానము చేయునది యేమనగ- నిర్గుణ బ్రహ్మోపాసన అనుష్ఠానము చేయుచు వాసనత్రయములను విడచి- స్వజాతి విజాతి స్వగత భేదములను విడచి- సర్వకర్మములను ఈశ్వరార్పణముగా నిష్కామకర్మ జేయుచు- తాను తానై- చిత్తవిశ్రాంతి గల పరమపురుషుడు- సప్తవ్యసనములను విసర్జించి- స్వయంత్రాతీతి

పరాన్ పరంతారయ యను- తాను తరించి యితరులను తరింపజేయుచు- విదేహనిరాలంబ కైవల్యమోక్ష సామ్రాజ్యమును పొందును.

ప్రారబ్ధము అనుభవించుచునందువల్ల బ్రహ్మజ్ఞానికి- భాద యేమయినా యున్నదా- హాని యేమయినా గలుగునా హాని లేదుగాని- దోషదృష్టి చేత నిజముగా అనుభవించడు-గావున- యింద్రియ విషయములయందు యే దోషములు యున్నవి- అనగ- అర్థము- అనగ- ధనము సంపాదించునపుడు ను- కర్చుపెట్టు నప్పుడును ఆత్మబంధు- సంరక్షణ జేయుచున్నపుడున్ను- దుఃఖమే గాని- సుఖము లేదు. యీ యింద్రియదోషములను ప్రారబ్ధముచేత అనుభవించినా- దుఃఖముతోనే అనుభవించును గాని- సంతోషముతో అను భవించడు- అనుభవించుచుండగా దుఃఖం యెందుకు- బ్రహ్మజ్ఞాని యింకాకర్మ తొలగిపోలేదుగదా యనే దుఃఖము- కారాకులు డుళ్ళినట్లు కర్మముడుళ్లున్- కర్మరహిత మౌను- కర్మ రహితమే జన్మ రహితం- జన్మరహితమే- చిత్తవిశ్రాంతి- యీచిత్త విశ్రాంతియే- మోక్షం- బ్రహ్మజ్ఞానియొక్క- విచారమనె క్లేశము మూలమాయెను గదా- గావున- ఇది సంసారతాప విరక్తియగునె గాని- దుఃఖము కానేరదు- శృతి॥ సంసార రహితో విముక్తః- బంధోవిముక్తః- ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. విరక్తి యే కారణమువల్ల బ్రహ్మజ్ఞానికి కలుగును- అనగ ఈజగత్ భ్రాంతి- యనె- అధ్యారోపోపాధియనె- దృఢజ్ఞానముచేత వచ్చెను గాని- అందుచేత- జ్ఞాని దొరికినకొలది- సంతోషమును పొందును- గావున అజ్ఞాని- యన్నిభోగ ములు యనుభవించిన- తృప్తిపొందనేరడు- ఎట్లనిన అగ్నిలో పైపైగా ఆజ్య ము పోయుచుండగ- అగ్ని చల్లారినట్టులయితే- అజ్ఞానికి భోగములయందు-ఆశ అణగును- అటుల లేదుగనుక- ఆశలు వైరాగ్యముచేతనె అణగవలయును- గావున- ఆశలు వ్యర్థమాయె- వైరాగ్యం దృఢంబుజేసి పరతత్వజ్ఞాన మార్జించి- సర్వారంభోపరంబు గైగొని తురీయంబుది ఆరూఢస్థితి సర్వమున్ మరచి- సర్వావస్థలన్ జిన్సుధారాపాన సుఖాప్తి శుద్ధ బ్రహ్మమేనంచు శంకరాహిత్యముక్ మీాప్రాప్తియదియ మోక్షమాభూవల్లభా అని-యున్నది. గావున శృతి॥ జన్మాభావె కర్మం నాస్తి- కర్మాభావె ఫలం నహి ఫలాభావె- భయంకృత్వా- భయాభావె నసంశయః॥ జ్ఞానియైనవానికి కర్మవశముచేత- ప్రారబ్ధము లబ్ధమయిన భోగములను అనుభవించుట యందు మునుగుచుండక

పోవునా- గాబట్టి- ఖయిదు చేయబడిన రాజును- విడుదలచేసిన వెనుక- ఒక్క-
గ్రామ మిచ్చినను సంతోషించినట్టువలె- బ్రహ్మజ్ఞాని- యదృశ్చాలాభ సం
తుష్టిచేత సంతోషించును. ఆటలకుచేసిన దొంగతనము వినోదార్థమైనట్లుగ,
ఆభోగములను- ఉపరి- పుపరికామ సంకల్పములను గలుగచేయనేరవు గావు
న- ఆటలకు పిల్లలు దొంగతనముచేసి- నట్లు- బ్రహ్మజ్ఞానియైనవానికి- ప్రార
బ్ధకర్మ అనుభవమువల్ల వచ్చెడు- సుఖదుఃఖములను అనుభవించడని భావము-
గాబట్టి-

ఇశ్చాప్రారబ్ధము- అనిశ్చాపారబ్ధము- పరేశ్చాప్రారబ్ధము అని మూడు
విధములు- అయివున్నవి- గావున- యిశ్చామాత్రి ప్రభు శ్శృష్టిః- యని
యున్నది.

అపత్యము చేసేవానికి, దొంగిలించేవానికిని, రాజస్త్రీలతో సహవా
సము చేసేవానికిని- యీపనులు చేయరాదని తెలిసియుండియు, ఆశలు
యేల వచ్చుచున్నవి, గనుక యీఆశను యీశ్వరునకైన తప్పించుట
అడ్డగించుటకూడాకాదు- బ్రహ్మజ్ఞానము గలిగినవాని వానిని ప్రకృతి విడచి
పోజాలదు అని- గీతాశాస్త్రములు చెప్పుచున్నవి. ఈప్రకారము- పెద్ద
లైనవారు వారిసమిత్త- మపహరించి చెప్పితిరి- గావున- సామర్థ్యము గలిగి
తె- ప్రారబ్ధకర్మలను ఏల అడ్డగించకూడదు- అట్లయిన పక్షమునందు నలుడు
రఘురాముడు- ధర్మపుత్రుడు మొదలైనవారు- దుఃఖపడని, నిమిత్తము
లేదు, ఈశ్వరుడును- సృష్టిస్థితిలయము- తిరోధానము, అనుగ్రహముల
యందు పనిలేదు. అందుచేత యీశ్వరకల్పనలు యెవ్వరిచేతను త్రో
యబడునవిగావు- గావున- ఇది యిశ్చాప్రారబ్ధము అనిశ్చా ప్రారబ్ధము
అనగ- అందుకు ప్రమాణమేమి మనము మనస్సునందు చేయకూడ
దని యుండు కార్యములను, బలవంతముచేత, మనములను అపేక్షించు
కొని చేయించేవారెవరు, మనకు కావలసిన కార్యములను, చేయకుండాచేసే
వారెవరు- అని అడిగిన- అర్జునునకు వానివానికర్మ చేయించుచున్నదని చెప్పి
నశ్రీకృష్ణులవారి వాక్యమే ప్రమాణము-

గీతాశాస్త్రం నకర్మాణి, నకర్తృత్వం, కర్తృత్వం ధర్మసంగ్రహః- బ్రహ్మ
కర్మసమారభే- అనువేదవాక్యము- సర్వకర్మలున్ను, నిష్కామయ యా బ్ర
హ్మార్పణముగా చేయుచు తాను- యిహాముత్రార్థ ఫలభోగవిరాగుడై- నిజ

కర్మచేయుచు- కర్మజేయుచు ఫలకాంక్ష వర్జితుడై యున్న వానికి- కర్మహేతు వను జన్మరహితం గాపున- యిట్టివానికి పరేఛ్ఛాప్రారబ్ధమనగా నేమి- తనకు యిఛ్ఛయనియు- అనేఛ్ఛయనియు లేకయుండిన, ఆప్తులచేత గలుగు సుఖ దుఃఖములే పరేఛ్ఛాప్రారబ్ధమగును- గాపున- యిట్లయినపక్షమునందు దేనిని నిశ్చయింపబోవు మన్నాడను వేదవాక్యమునకు ఆశను విడచిపెట్టవలయును యని చెప్పుచున్నవి- గాపున వేదశృతులు- యిఛ్ఛను తోసివేసివేయుమని చెప్పలేదు ఆయిఛ్ఛ- వేచినవిత్తనమువంటిది- అని- శృతి స్మృతులు చెప్పు చున్నవి- శృతి గీత అభీజం వృక్షసంకీర్ణం శాఖాపల్లవవర్జితం- పుష్పంనాస్తి ఫలంనాస్తి సంపూర్ణం వృక్షవర్జితం- శృతి- అగ్నిదగ్ధం యథాబీజా శాఖా పల్లవవర్జితం- జ్ఞానదగ్ధం తథాయోగీ పునర్జన్మ నవిద్యతే- శృతి-క-

వాడించడమనగా ఏమి- వేయించినవిత్తనం మొలకలెత్తదు- యెత్త కున్నను- తినుటకు యోగ్యముగానుండును కాబట్టి- బ్రహ్మజ్ఞానియొక్క- ఆశదొరికినభోగరాగములయందు సంతోషించును గాని- ప్రపంచపైగ కపట ముగలిగి కామసంకల్పములు చేయడు గావున- బ్రహ్మజ్ఞానికి ఆశయెందుకు రాకూడదు- విషయములయందు ఆయనకు భ్రాంతి లేనందుచేత- ఆశయును లేదు- యింద్రియవిషయముల భ్రాంతికి- లక్షణములు యేమి-

గాబోవుకర్మములు- రాకయుండడములేదు- రానికర్మము రావడము లేదు- అనుబోధ ఏమి- భ్రాంతిని బోగొట్టును. జ్ఞానికిన్ని మధ్యస్తముగానుండు విషయములు ఒకనికి- భ్రాంతియివ్వవలసినదేమి మరియొకరికి భోగమివ్వవలసిన దేమికారణము- యివిరెండూ భ్రాంతులే-

తనకు ప్రాప్తి లేనిదానిని పొందవలెనని సంకల్పముచేసిన భ్రాంతునికి దుఃఖమునిచ్చును. యిది మాయామయముగాదా- జరగవలసినరీతిగ జరిగిన విధమునసే బ్రహ్మజ్ఞానికీసంకల్పము చేయనేరదు గనుక బ్రహ్మజ్ఞానికి దుఃఖ ము యెట్లు ప్రాప్తమగును- యీజగత్తు మాయామయమై నట్లు యుండగ వచ్చును. దీనియందు ఆసక్తి యెట్లుపోవును- శృతి మాయాకార్యమిదంనాస్తి మాయానాస్తి ఫలంవరా- అనున్యాయమున- శృతి స్వప్నమువలెను- ఆ నాత్మదృష్టె అవివేక నిద్రాఅహంమను స్వప్నగతిం గతోహం- ఇంద్రజాల మిదం సర్వం యథామరుమరీచికః అఖండితమనాకారం వర్తతే కేవలం శివం-

యింద్రజాలమువలెను- యున్నది- వచ్చును- పోవును- అని నిర్ణయింపబడక- తోచబడి- చూడబడి నశించుటవల్ల మాయామయమని యెరుంగవచ్చును. అప్పుడు జాగ్రత్తయును- స్వప్నమువంటిదేను- కలలోఁదోచిన శరీరము ఏలాగో ఆలాగె- అనిన మూలజ్ఞప్తికళామాత్ర శరీరం నాస్తి. నిశ్చయం- అనునట్లు- యీఅనుభవం గురుముఖతా- తన్ను తాఁదెలిసిన- గురి గలిగిన లెస్సగ తగిలితె ఆసక్తిపోవును- గావున- ఈతత్వజ్ఞానమునకు పట్టుదల దేనియందు- యీప్రారబ్ధకర్మమునకు పట్టుదల దేనియందు- గావున ప్రారబ్ధకర్మము- తత్వజ్ఞానమును చేర సదా జగత్తు సత్యముగా తోచినయెడల- ప్రారబ్ధకర్మభోగము కూడునపుడు- బ్రహ్మజ్ఞానమునకు విరోధము జగత్తు మిథ్యగాపోయినప్పుడు- వివేకమును చెరపక యుండును- స్వప్నయింద్రజాలమువలె సంతోషభోగము దర్శనము చూచుటమాత్రమెగాని యుండుటచేత ప్రారబ్ధము జ్ఞానమును చెరచదు గావున- బ్రహ్మజ్ఞానము ప్రారబ్ధమును చెరివేయదా యేమి- జ్ఞానమురాగానె- జగత్తు లేకపోయినందువలన ప్రారబ్ధకర్మమును చెడిపోవును. సర్వసారపూర్ణోపనిషత్॥ అపరిచ్ఛిన్నరూపాత్మా అణుస్థూలాది వర్జితః, నామరూపవిహీనాత్మ ద్వైతాద్వైత వివర్జితః. నిష్కలాత్మ నిర్మలాత్మ శుద్ధాత్మాబింధువర్జితః, సచ్చిదానంద హీనోయో యేష్యైవాత్మాసనాతనః సర్వానంద విహీనాత్మ- భావాభావ వివర్జితః, పాదాభావాద్గతక్ నాస్తి హస్తాభావాత్ క్రియానహి మృత్యుర్ నాస్తి జన్మభావాత్ బుధ్యాభావాత్సుఖాదికం ఆత్మాభావాజగన్ నాస్తి యితి వేదాంతడిండిమః—ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. బ్రహ్మైక్యజ్ఞానానుభవజ్ఞునకు- ఆగామిసంచిత ప్రారబ్ధములు నశించు గావున, అనృతజడదుఃఖాత్మకమైన- వుపాధినశించ గానె- సర్వసంశయము దానితోనే నశించుగాన- వున్న తానె బ్రహ్మమై యుండెను. అట్లు చెరచుట మాయామయమని తోచుటవలన బ్రహ్మజ్ఞానమునకును ప్రారబ్ధమునకును- విరోధము లేదు- ఎందుకుచేత ననగ,- దీపం వుండగ చీకటినుండు వస్తు వెతుకుటకున్ను- నేలవిడచిన సాము లేదు- గావున- యేఅవస్థయందు సర్వము ఆత్మగా పోవునో ఆ అవస్థయందు యెవడు యేయింద్రియములచే యేవిషయములను అనుభవించుచున్నాడని వేదములు చెప్పుచున్నవి- గావున- బ్రహ్మజ్ఞానము రాగానె సర్వము నశించును—

సర్వసారోపనిషత్ సద్రూపం నాస్తి సర్వత్ర యీవేదము సుషుప్తిని- విదేహకైవల్యమని చెప్పుచున్నదే గాని జీవన్ముక్తిని చెప్పలేదు. అని, వ్యాససూత్రములు చెప్పుచున్నవి- యస్యజ్ఞానం నాస్తి, జన్మప్రవృధిర్ నాస్తి, జ్ఞప్తి సర్వదా సత్యవాక్యా భక్తిజ్ఞానేన కర్మ శక్తిచ నాస్తి సర్వవ్యాప్తం సచ్చిదానంద హీనం- అవేద్యమసంగమ బాధ్య మబోధ్యమ లక్ష్యమ కర్మమ ప్రతర్క్యమ ప్రమేయమ నిష్క్రియం పరమాకాశమ చలం, సర్వదా భాతిపూర్ణం నిరాభాసేన కావరణా చిత్వాని రామయం నిరంజనం, పరమశివ మాలోక్యం నిరహంకారోభవ అనావృతేన జీవేశ్వర భావం విసృజ్య—

యాజ్ఞవల్క్యలు మొదలైన పూర్వాచార్యులవారు వారికి ద్వైత దృష్టి యుండుటచేత వారలకు- నిర్గుణబ్రహ్మోపాసన లేకయున్నారు- గావున- అట్లయిన పక్షమునందు శిష్యులగూర్చి- వారలు బ్రహ్మజ్ఞానము వుపదేశము చేయకనే యుండవలయును- అట్లు లేక వారలు వుపదేశముచేసిన శాస్త్రములు వున్నవి- అనగ- శాస్త్రములు బోధించిరి. గావున- వారలకు ప్రపంచము తోచక నిర్వికల్ప సమాధియందు- జ్ఞానముకలదని యేల చెప్పకూడదు. ఆకారణమున సుషుప్తియూ జ్ఞానమే యగును- అయితే సుషుప్తియందు అహం బ్రహ్మము అనె జ్ఞానము లేదుగదా. అట్లు గనుకనే నేను బ్రహ్మమునని జీవన్ముక్తి జ్ఞానము జగత్తు తోచకపోవును గాదుగదా- యీరెండూ కూడినదే జ్ఞానము కాకూడదు గదా- ద్వైతము తోచినదే జ్ఞానమనునదే యీపక్షము ఘటపటాదులకును గలదు. కావున నిర్వికల్ప జ్ఞానమునందు దోమలు లోపలికి వినుచుండగ అజ్ఞానము ఘటజ్ఞానానికి సరిగా చాలదు- అప్పుడు ఆత్మవిచారమె జ్ఞానమగును గాని ద్వైతము మరుగుపడునది గాదు యీసిద్ధాంతము దెలసినప్పుడే కృతకృత్యుండ వగుదువు- గావున మహాదుస్తరమైన మనస్సు నిలుపవలదా యనినచో తనకు తోచే విషయములను మాయామయముగా చూచుటే మనస్సును నిలుపడమగును- యేఅనుభవమును నిశ్చయించబోవుచున్నాడనేవాక్యమునకు అర్థము తెలియును. ఎవరికి అనుభవము అనుభవించేవా డెవడని చెప్పుచున్నది- గాని- యెందుకు అనుభవించేవాడు లేడు అనగ- కూటస్థుడు నిర్వికారుడైనందున సుఖదుఃఖ భోగవ్యవహారము వానికిలేదు, చిదాభాసుడు ఆరోపిత

మైనందున- వాడు సుఖదుఃఖ వ్యవహారము అనుభవించువాడుగాదు గావున- యిట్లు అగుటచేత అధిష్ఠానమును విడచి- ఆరోపితము వుండదు గనుక యిరువురుని- ఒక్కటిగా చూచి- తాదాత్మ్యముచేతను- వీడే అనుభవించువాడు అని- లోకవ్యవహారము చెప్పడమే గాని- వివేకముచేత అనుభవించెడు వాడున్ను లేడు—శృతి॥ నేతినేతీతి వైశ్యానిం నేతినేతీతి నేతీతి శేషితం పూర్ణముచ్యతే, పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణము దీరితం, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణ మేవావశిష్యతే- అను ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. గావున శేషించిన పదార్థమే బ్రహ్మపదము- తాను తానైనదే- బ్రహ్మము.

ఏలాగైనా ఆత్మ తానే అనుభవించేవాడని చెప్పగూడదా ఆత్మ యెవ్వరు అని విచారించునప్పుడు- శృతులు ఆత్మ- వ్యవహారకజీవుడు- ఆత్మ అనగ దేహము ఆనందమయకోశము పర్యంతముతోసివేసి కూటస్థునిగదా ఆత్మ యని చెప్పుచున్నది. ॥ఆత్మోపనిషత్॥ ఆత్మానాత్మ వినాశహేతుమనిశం సర్వాతిరిక్తంశుభం, పూర్ణాత్పూర్ణమనామయం సుఖతరం సర్వాపదధ్వంసకం సర్వజ్ఞాన వినాశకం గురుపదం, సర్వాత్మకం నిర్మలం సర్వభ్రాంతివివర్జితం గుణహరం సంపూర్ణంబోధమేత్పరం —

చిదాభాసుడు లేనివాడైన యిట్ల అజ్ఞానదశయందు యెట్లు అనుభవించే వాడు అగును- కూటస్థునియొక్క సత్తును తనయందు దీసికొని నాకు భోగము నిజమని భ్రమశి విషయములను కాంక్షించినవాడు చిదాభాసుడు యీ చిదాభాసుని విషయములో చేయవలసిన విషయమేమి- లోకమునందు యనుభవించేవాడు ప్రియముగానుండు విషయములకన్న తన్ను ప్రియముగా చూచినట్లు- వివేకజ్ఞానము గలవాడు- కూటస్థునికి- అన్యమంతయు అప్రియమని తోసివేసి కూటస్థునినే ప్రియముగా జూడవలయును. ఆకూటస్థుడు ప్రియము యెట్లు చూడవలయును ననగా పామరుండు స్వేచ్ఛందనము మొదలైన విషయాదులయందు చేసే ఇచ్చను- వివాదము చేయగోరినవాడు కావ్య నాటకాదులయందు చేసే విశ్వాసమును యోగియైనవాడు మనస్సును- నిలిపేటందుకు చేసే ప్రయాసను కూటస్థునియందు చేయవలయును- గావున- యిటువలె చేసినపట్ల గలుగు ప్రయోజనమేమిటియో భోగము విద్య- పుణ్యలోకము అణిమాది అష్టసిద్ధులు యీనలుగురికి ప్రాప్తమగును- కూటస్థుడు

గా నుండు తన్ను అవస్థాత్రయములకు అతీతునిగా- తాను వొక్కడుగా సచ్చిదానందునిగా సదా శివునిగా చూచినవానికి స్వప్నమువలెనే పుణ్య పాపకర్మములతోటి సంబంధము తెగి ముక్తిని పొందును- అట్లు చూచేవాడికి అనుభవించేవాడు యెవడు అజ్ఞానిగా నుండు చిదాభాసుడే అనుభవించును. వీడు సాక్షిని విడచియుండడు గనుక వీడిద్వారా సాక్షియందు- భోగము ఆరోపింపబడదా- చిదాభాసుడు యొక్క అవస్థయందు చూడబడినట్లు మరి యొక అవస్థయందు చూడబడనందున మాయామయానికి లోబడినవాడగును గనుక- తాను నష్టము బొయ్యేవాడుగా చూచినందున చచ్చేవాడు పెండ్లిచేసుకొనుటకు వాంఛ చేసినట్లు- తనకు లోబడిన భోగములను- నిశ్చయింపబడకయుండును- సుఖదుఃఖముల అనుభవించేవాడు అని చెప్పుటకు ముక్కు- పోయినవానికి గృహస్థాశ్రమభోగము అనుభవించుటవల్ల- దీనిని సాక్షియందు యెట్లు ఆరోపించును. అట్లు గనుక వేదములు అనుభవించేవాడు లేడని చెప్పుచున్నవి -అనుభముక్తికా- యొగదయ్యోనని చెప్పియున్నవి- గావున జ్ఞానికి శరీరానుతాపము లేదని వేదములకు అర్థము బ్రహ్మజ్ఞానికి శరీరత్రయములయందు- అధ్యాస అనురాగము పోయినందువలన- మూడు శరీరజ్వరములున్ను బ్రహ్మమును బ్రహ్మజ్ఞానిని తపింపజేయవు- గావున- ॥కైవల్యోపనిషత్॥ జాగ్రత్ స్వప్న సుషుప్తీనాం అవస్థాపంచకం నహి- నబహిర్ స్వప్నం నజాగ్రత్ సుషుప్తిః, నరాత్రి నకులం శూన్యం, శూన్యోక్తే నకంవదాతి కేనకం, పశ్చేత్ కేనకం- శృణోతి కేనకం- సర్వోపాస్తిః, నవిజానాతి భానాభాన వివర్జితః- పరమాకాశాది వాద్యన్యా నకించన అత్యంతవివర్జితశ్శివః ఆదిమధ్యాంతరహితం నిత్యం. సపకోనిత్యం అకారణ మద్వయః, వాచారంభణాం వికారోనామధేయం- కాలత్రయాబాధ్యస్స ఏకశ్శివః- అని ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి గావున- తానైన పరబ్రహ్మమునకు ఏమీలేదు- గావున తన్ను తా తెలియవలయును.

ఈ మూడుశరీరములయందు- ఏవ జ్వరములున్నవి అవి- యీబ్రహ్మమున కెట్లులేవు. స్థూలసూక్ష్మకారణములని మూడుశరీరములు చిదాభాసునికి గలవు గావున, ఇంక దోషాత్ పిత్త శ్లేష్మము మొదలైనవానిచే గలుగు- తలనొప్పి కడుపునొప్పి చచ్చువాయువు మొదలైన వ్యాధులు స్థూలశరీరజ్వరము- కామక్రోధలోభమోహమదమాత్సర్యములు లజ్జ భయము మొద

లైనవియు శమము దమము శ్రద్ధ భక్తి మొదలైనవియు సూక్ష్మశరీర జ్వరములు అనేకవివిధ శరీరకార్యములు గలుగజేయునది కారణజ్వరము (తంతువినాపటలమువలె నటులనె) వెండ్రుకలులేని కంబళమువలెనే- మృత్తి వినాఘటమువలెనే- దానికిని చెప్పిన జ్వరములు వినాఘటములెనటువలెనే- శరీరము లేనటువలెనే- దానికి చెప్పిన జ్వరములు వినాశరీరములు లేవు. ఈమూడుశరీరములుకు పైచెప్పిన జ్వరములకు యెట్లు స్వభావసిద్ధములో ఆప్రకారము చిదాభాసునికి ప్రకాశమే స్వభావముగాని వానికి జ్వరములేదు. స్వభావమైనా స్వభావముకాదు. ఇట్లు చిదాభాసునకే లేనిజ్వరములు- సాక్షికి ప్రశస్తి యెంతమాత్రములేదు. అందుచేతనే వేదము బ్రహ్మజ్ఞానికి శరీరానుతాపము లేదని వేదములు చెప్పుచున్నవి- ఈప్రకారముగా లేనితాపము జ్వరము ఇనుముయం దుక్కుతప్పింపచేసినది- అజ్ఞానముచేతను పుత్రదారాదులు తపింపగ- తాను తపించుచున్నాననే మూఢునివలె- శరీత్రయములను- సాక్షిని వొక్కటిగాకూర్చి- తనరూపముగా నెంచుకొని- తానే ప్రత్యక్భిన్న పరమాత్మయనిదెలసి- శరీరము తపింపగ- తాను తపించనియట్లు భ్రమించును —

శ్లోకం॥ భ్రమేణాహం భ్రమత్వంచ భ్రమేణోపాస కాజనః- భ్రమేశేశ్వర భావత్వం భ్రమమాలమి దంజగత్- అనియున్నది గావున- వివేకముచేత భ్రాంతిని త్రోసివేసి- తన్ను సాక్షిగా నెరిగిననెనుక- తన్ను దా దెలసిన వెనుక- మునుపటి- శరీరపరితాపము పోవును- యారజ్జువునుజూచి యెందుకు పరుగెత్తి గ్రిందపడి- పండ్లువిరిగి పోగొట్టుకొనియుంటిమి అన్నట్లుగా ఆరోపిత భుజంగమమరగ్ర పట్టునే స్ఫురదధిష్ఠానరజ్జువునిగనిన సంసారమును నేల పైనివేసికొంటిని- యేనుగు- మహాఘనమైన జంతువు అయినప్పటికి- తనముందరనున్న చెత్తతానే తొండముతో దీసి తననెత్తిననే వేసుకొనును- అనునట్లు- అనృతజడ దుఃఖాత్మకమైన సంసారమును తనపైనివేసికొని- నేను- నాది- అనే అహంకార మమకారములుగలిగి- అహంభావముతో- వ్యవహారించుచున్నది గావున లేనిసంసారమును నేల పైనివేసుకొంటిని- అని వైరాగ్యవివేక జ్ఞానముగలిగినదే- విరక్తి తాముగాని- శరీరతాపము నిత్యముగాదు- గావున- ప్రత్యగ్భిన్న పరమాత్మమైన సాక్షి తానని తెలసితే చాలునుగదా అప్పటప్పటికి చేయవలసినవి అడు గడుగు నకు దేహము నేను కాదని

భావించవలసిన కారణమేమనగ- శ్రుతి॥ మూలాభావ ఇదం జ్ఞాతుం నశరీరం నకి మష్ఠి- అనె గురువాక్యమును- అడుగడుగునకు దేహము తాగాదనే- గురు వాక్యం మరువకూడదు- మరచిన భ్రాంతిచేకూడదు. నీటిమీదనాచువలె- తిరిగి ఆవరింప బడుచుండును గాపున కాని సంసారమును- ఆత్మయందు ఆరోపించితిరిగదా ఆరోపణను క్షమించవలెనని- తన్ను తానే తెలియవలెననెడి గురువాక్యం- గాపున సాక్షిని శరణుపొందునట్టుల చేసిన పాపముపోవునట్లు ప్రాయశ్చిత్తము చేసికొనునట్టుల, సంచితకర్మమీడి పోవునట్టుల- ఆత్మానుసంధానము చేయడమగును. నీచజాతివానిచేతికి కొరికిన బ్రాహ్మణుడు అనగ- శ్రీశంకరులవారు ధండాలరూపముతో- యీశ్వరుడైన- చండాల రూపముతో- వచ్చి బ్రాహ్మణుడైన శంకరాచార్యులవారు ప్రాయశ్చిత్తము చేసికొని- బ్రాహ్మణులతో కూడినవాడు- మరల నీచజాతివానితోగూడితే పారిపోయినట్లు దేహము నేనుకాదని ఆత్మానుసంధానము చేయుటయగును- జ్ఞానియైనవాడు ముడుపటినలె ప్రపంచవ్యవహారము చేయకపోవుటకు కారణ మేమిటి అనగ- గుహ్యమందు కుష్ఠుగలిగి వేశ్య యెరింగినవానిముందట- న్యాయమాడుటకు సిగ్గుపడునట్లు చిదాభాసుడును- తన్ను మాయామయమని తెలిసినపిదప తానుకర్తయని చెప్పుటకు- సంకోచకయుండెనుగదా- అనగా సిగ్గు గాదా- బ్రహ్మజ్ఞానికి- సిగ్గుపడుట- భయము కోపముడు- యీమొదలైనవియుండున- యుండవు- బహుళసంకటములు ప్రాప్తంబులైనచో తల్లడింప డాత్మతత్వవిదుడు- వాయుశీతవహ్ని వర్షాతపంబుల యించుకైన గిరిచలించనట్లు యను న్యాయంబున్నది- యువరాజుగా నుండువాడు, రాజ్యనిమిత్తముగ, రాజును ఆశ్రయించినట్లు, బ్రహ్మమును తెలసినవాడు- బ్రహ్మమే- అగునని వేదవచనమువిని- బ్రహ్మమును గంభీరముగా- బ్రహ్మైక్యను సంధానము జేయుటయేగాని భీతిలేదు గాపున- బ్రహ్మజ్ఞాని- చిదంభాసుడైన జీవుని చంప వచ్చినందుచేత యెవ్వడైనా తాను చచ్చుటకు మందిరితినునా- కాబట్టి దేవత్వము వచ్చుననే సంతోషముచేత గంగాప్రవేశము చేయునట్లు బ్రహ్మము కావచ్చుననే సంతోషము చేత జ్ఞానము అభ్యసింప వచ్చును. గంగాప్రవేశము కాగానే దేవుడు అయినట్లు- జ్ఞానులు- జ్ఞానమువచ్చిన తత్క్షణమే- బ్రహ్మము గావలయును గాబట్టి ప్రారంభించి కర్మలుతీరి శరీరము నశించు పర్యంతము మనుష్యుడను సంజ్ఞ నిలిచినట్లు ప్రారబ్ధదేహము పడిపోవు పర్యం

తము- చిదాభాసజీవుడను పేరుపోదుగాబట్టి- ప్రారబ్ధావసానకాల పర్యంతము అనుభవించకతీరదు.

రజ్జువుసర్పము అని తెలియగానే, సర్పమనె భ్రాంతిపోలేదా- రజ్జువని తెలసినవెనుక సర్పభీతి క్రమముగాతీరినట్లు- దశముడు- అనగ పదియవవాడు దెబ్బతినినివెనుక, ఆదెబ్బయొక్క వేదనక్రమముగా తీరినట్లు, ప్రారబ్ధకర్మ భోగము క్రమముగా అనుభవించి తీరవలయును. జ్ఞానముగలిగియు ప్రారబ్ధ దుఃఖము వుండినంతట దుఃఖనివృత్తియనే ఆవస్థ యెట్లుకూడును- కావున- పదియవవాడు చావకయుండగ- తన్నుతాచూచిన సంతోషమువలనం దెబ్బయొక్క దుఃఖము తోచకపోయినట్లు, తానే బ్రహ్మమని ముక్తుడైన సంతోషము ప్రారబ్ధదుఃఖమును తెలియనీయదు గనుక ఆరవఅవస్థకూడను గావున చిదాభాసుడైన జీవునియొక్క- ఆరుఅవస్థలు తెలిసినవి- యెడతెగని ఆనందావాప్తిని విశదముగా చెప్పవలయును ఇహలోకపరలోకములను గురించి- చేయవలసిన కర్మఅంతయు చేసితీరినందువల్ల మోక్షమున్ను బ్రహ్మమే నేనని తెలిసినందుచేత మనస్సులో, యేకోదవయులేదని యెరింగినందువలన, యెడతెరిపిలేని బ్రహ్మానందమున్ను గలదు గావున, మంత్రిత్రియమునందు చెప్పబడిన అనుష్ఠానములలో ఒక్కటైనాచేయక యుండిన్ని యంతయు చేసితీరవలయునని చెప్పుచున్నది- గావున- అంతాతీరిన అప్పుపత్రమువలె- వీరేను, అన్నట్లు, బ్రహ్మజ్ఞాన సంధానముచేత తీరును గావున చేయవలసినది- తెలియవలసినది అక్కరలేకపోయెను- ఈ అను సంధానము యెట్లనిన, నేను దుఃఖిననియును, అజ్ఞానిననియును, అజ్ఞానికిభూమి, ధనము, పుత్ర, మిత్ర, కళత్రాదులు కావలెను అని యిహలోక సంసారమునందు తిరిగి శ్రమపడవలయును. బ్రహ్మానందము పరిపూర్ణముగా నుండుగాని, మాకు మాయామయముగా నుండువాటిని కోరలేదు గావున పరలోకమును పొందవలయును అని, కోరికగలవానికే అందుకు తగిన కర్మానుష్ఠానము చేయవలెను గావున, సకల లోకములను మాయామయముగా చూచుచున్న మాకు ఒక్కకర్మయూం నక్కరలేదు కర్మరహితమే జన్మరహితం—

॥నిరావరణోపనిషత్॥ ప్రమాణం॥ ద్వైతాద్వైత వినిర్ముక్తః పూర్వో బోధోవశిష్యతే- నిత్యాం సర్వగతం లింగం లీనగంమ్యానవిద్యతే- అచలం చా

వ్యయంపూర్ణం మనంతమ్మృతిశ్శివః- ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి- గాబట్టి——

బ్రహ్మలోకమును బొందుదుననె కోరికగలవానికి, వేదశాస్త్రములు అభ్యసించవలయునె గాని- నిరధికారిగా నుండువానికి నక్కర లేదు- కావున- బ్రహ్మ ప్రాప్తిగలవానిక అక్కర లేదు. కావున ఆత్మనిశ్చయం- గురువాక్యమే గావలయును గావున తత్వమును దెలిసినవానికి వేదాంతోపనిషత్ ప్రమాణములచేత శ్రవణము చేయవలెను గావున- యిట్టి శ్రవణము చేసినవానికి నక్కర లేదు. సందేహముగలవానికి మననముచేయవలయు దేహమునేన ఒకప్పుడు గానిపించక సందేహము తెగి బ్రహ్మైవాహమస్మియె, బ్రహ్మమె తానైయున్న మాకు మననము అక్కర లేదు. విపరీతభావన వానిక నిధిధ్యాసనము చేయవలయును. దేహాది విలక్షణముగానుండు తనకు నిధిధ్యాసయు నక్కర లేదు= యెట్లనిన ॥శృతి॥ (నిరాలంబోపనిషత్తు॥ శ్రవణమనవ నిధిధ్యాస సమాధి భ్రాంతిలక్షణం బ్రహ్మవిశ్వం ద్వయంమిధ్యా ఇతినిశ్చయమెవహి- శిష్యోర్నాస్తి గురోర్ నాస్తి నాస్తి జ్ఞప్తికదాచన, ఏతద్వాక్య విభోదోయం గురువాక్యే నలభ్యతే॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పుచున్నవి-గావున ॥శృతి॥ శ్రవణంచ గురోర్ పూర్వం మననంత దనంతరం-నిధిధ్యాస సమానేషు సమాధితస్యలక్షణం- గావున- విక్షేపము గలిగియుండువాని సమాధిగలిగియుండును. బ్రహ్మమాత్రమైన తనకు అక్కర లేదు- విక్షేపమున సమాధిన్ని అంతఃకరణమునకే గనుక చేయవలసినదంతయు చేసితీరవలయును గావున- వ్యవహారము గలిగియుండగ తనకు విపరీతభావన లేదని చెప్పవచ్చునకూడదనుట- యెట్లనగ- నిద్ర, భిక్ష, స్నానము, శౌచము, మొదలైనవి తానుచేయగ- తనకే స్వర్గాది భోగములు గలుగును.

అన్నృతజడ దుఃఖాత్మకమైన- సంసారమనే అవస్థాత్రయమునందు జీవుడు వ్యవహారము కులాలచక్రమువలె- అనగ కుమ్మరసానవలె- అవస్థాత్రయములనే వాసనలచేత నడుచుచున్నదెగాని- తనకు విపరీతభావనలేదు- అన్యుడు గురుగింజల రాశినిచూచి అగ్నియని చెప్పినమాత్రమున చెట్టును దహింపుచేయదు- ఈరీతిగా తాను కర్తయని అనుకొన్నమాత్రమున- దాను- అవస్థాత్రయము లందు నిద్రించు వాడుగాడు- గావున- ఇట్లు

వ్యవహారవాసనచేత గలిగిన వ్యవహారముకూడా పోవలదా-గాబట్టి, ప్రారబ్ధకర్మము తీరితేనేతప్ప వ్యవహారముపోదు. అయినా తనయొక్క వ్యవహారమునకు విధియెట్లనిన, లౌకిక వైదికాతిశయములు ప్రారబ్ధమున్నట్లుగ నడుచునదే విధిగానుండును- ఇట్లయినపక్షమునందు సకలజనులకు అప్రమాణబుద్ధి వచ్చును. మీారు పెద్దలనిమిత్తములను- జ్ఞానము అడిగేవారునులేరు.- తన జ్ఞానము తనకుమాత్రము ప్రయోజనమేగాని- అన్యులను రక్షించుటకుగాదు గావున- అయితే నేను కృతకృత్యుడయి నా లోకానుగ్రహార్థమై దేవతార్చనశౌచము మొదలగు కర్మములను- శరీరముచేయని- ప్రణవజపము వేదాంతఅధ్యయనము మొదలైన కర్మలను- వాక్కులచేత చేయనిమూర్తి ధ్యాన్నమును, బ్రహ్మధ్యాన్నమును, మనస్సుజేయని, నేను చేసినవాడనుగాను, చేయనివాడనుగాను, యని, యిట్లు తాను యుండినపక్షమునందు కర్మలను తనకు వివాదములేదు గావున- జ్ఞానము పరులకు వుపకారమే యగును గాబట్టి కర్మమునకు నిర్బంధము దేనియందుయున్నది జ్ఞానమునకు నిర్బంధము దేనియందుయున్నది- గావున, జ్ఞానికి ఒబద్ధమని తోచబడిన త్రివిధ కరణముల చేతను- అనగ- మనోవాక్కాయ కరణములచేతను- కర్మలను చేసినా తనకు హానిలేదు. తాను- సాక్షిఅవుట- లేదు- గావున- హానియు నతనికికూడా చెప్పవచ్చును- జ్ఞానమునకు నేను అసంగుడను- అనుటయందు నిర్బంధమెగాని త్రివిధ మనోవాక్కాయ కరణములయందు నిర్బంధము గాని త్రివిధకరణములకు కర్మలతోయనవసరములేదు గావున, జ్ఞానియైనవాడు- తాను బ్రహ్మమని తెలిసినందువల్ల కర్మచేత ఏమిహానియున్నది. నిష్కామకర్మ చేయువాడు బ్రహ్మజ్ఞాని- గావున- యిట్లు అందరు తెలియక- ఆత్మత్రికర్మములతోగూడా కర్తయని చెప్పు కర్మలున్ను, జ్ఞానముగాగాత్రివిధకరణములకు ఒకకర్మయు వలదనియుండు- బ్రహ్మజ్ఞానులు- ఒకరికొకరు వాదములను చేయవలసిన పనియేమి- వారలు అజ్ఞానముచేత- బధిరులు కథ విన్నట్లు వాదములు చేయుచున్నారు. జ్ఞానము గలిగినవానికి పరులను యపేక్షించియైనా కర్మప్రవృత్తి ఉచితముగాదు గాని- విధిపూర్వకముగా చేయవలయును. నివృత్తిసన్మార్గములయందుకూడా వుండవలయును. జ్ఞానికి, ప్రవృత్తివలన ప్రయోజనము లేనందువలన, నివృత్తియందు కూడా ప్రయోజనములేదు గావున నివృత్తియైనది జ్ఞానమునకు సాధము

తన్ను తా దెలిసినవెనుక యేసాధన నీకెందుకు వీసానికి పనికిగాదు గావున- ఆపరబ్రహ్మ స్వరూపుఁడైన తనయందు, తోఁచబడిన జగద్ భ్రాంతి, చేత, యిక జ్ఞానభ్రాంతి వచ్చిన, సాధనములు ననుష్ఠించినపట్ల యేమిలోప మున్నది. కావున బ్రతికియుండు, యెలుక, పిల్లిని చంపనేరదు అని యుండగ చచ్చినయెలుక పిల్లిని చంపెనన్నట్లు వలెను పాశుపతాస్త్రముచేత చంప కూడదని వానిని, దర్భపుల్ల చంపెనన్నట్లును, అనాదియందు, అజ్ఞాన తత్కార్యములంతయు కూడి చంపనేరక యుండు బోధయే. తానే దృశ్యజ్ఞానముచేత చంపబడిన అజ్ఞాన తత్కార్యములు నష్టమైపోయినా- జగత్తు తోఁచుచుండడము చూచి శ్రుతులు చెప్పుచున్నవి. కావున, తోఁచితే యేమాయెను, రణమందు హతమైన కళేబరములను చూచే రాజునకు- యితడు నేను గదా హతముచేసితిని అని తృప్తిమెగాని, భయములేదు- యిటువంటి బోధ నూరునకు- దేహాదులు చెడి ప్రవృత్తి నివృత్తిను- నివృత్తి కావచ్చును, అనే నిబంధనయెవరికి- పరమాత్మయైన తనకు- చిదాభాసునకు- భోగమోక్షములను గూర్చి యత్నముచేయు అజ్ఞానికి గావున, అటువంటి అజ్ఞానితో జ్ఞాని కూడి యుండునప్పుడు చేయగల కార్యము యేమియున్నది. ప్రియుండైన పుత్రుడు కొట్టినా తిట్టిన తండ్రి మనస్సునందు నూడక తిరిగి ముద్దులాడేటట్టు అజ్ఞానులు భూషించినా దూషించిన, తిరిగి తాను అట్లు వారలకు జ్ఞానమును బోధించవలయును గావున- జ్ఞానికి- జ్ఞానాభ్యాసము చేయువానితో కూడియుండునపుడు శ్లోకం॥ సత్సంగత్వే నిస్సంగత్వం- అను నట్లు, చేయు కార్యములు యెట్లు- జ్ఞానమును బోధించి, కర్మలను దూషించి తాను కర్మలను విడచి పెట్టునట్లు సేయవలయును- జ్ఞాని తానుమాత్రము యుండునప్పుడు చేయు కార్యములు యెట్లు చేయవలయును. తనయొక్క కృతకృత్యానందమును చూచి సంతోషించి- బ్రహ్మమె తా నని తానె బ్రహ్మమని- తన్ను తా దెలిసినందుకు- యేమిభాగ్యము చేసితినో- అజ్ఞానజడమైన జీవభ్రాంతి యెక్కడకు పారిపోయెనదో నేను చేసిన అదృష్టయత్నముచేత తనకు యే సంసారము లేకపోయెనుగదా. తనకు బ్రహ్మానందముయొక్క నిలకడ బట్టబైలుగా తోఁచేటట్లు దొరికెనుగదా ॥వేదశ్రుతి॥ అయం వ్యర్థ బాహ్యకోపిః భవతి అను నిజగురువాక్యం దొరికెను గదా యని- బ్రహ్మానందము- గావున- లోకమునందు పుదరిగి పట్టియుండు కర్తవ్యములు- తనకు అక్కర

లేకపోయిన భాగ్యము ఏదియో గదా- నాకు యింతభాగ్యమును- యిచ్చిన శాస్త్రమును, స్తోత్రముచేసిన పొగడింతునా- ఈశాస్త్రమును అనుభవానికి వచ్చునటుల జేసిన- గురువులు వారిని నుతిచేసితిని గదా- ఏపుణ్యముచేత యిటుల ఫలించినదో. ఆపుణ్యమునకును జ్ఞానమునకును- బ్రహ్మానందమునకును సమయము కానరాదని చూచి సంతోషించి- ఏకాలమందు తన స్వభావానందమునందు తాను తానైన బ్రహ్మానందమునందు అనుభవించునదే, చేయదగిన కార్యములగును.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

జన్మజిజ్ఞాస.

గౌతమమహాఋషి కల్మాషపాదునకు జన్మజిజ్ఞాస బోధించుట.

పరమేశ్వరుచే సృజింపబడిన అనంతకోటి సకలజంతుజాలములలో, మానుషజన్మము అన్నివిధములను శ్రేష్ఠుడు, తనకు మేలు గలుగజేయు దానిని స్వీకరించుటయు కీడు గలుగజేయుదానిని విడుచుటకును, దగిన బుద్ధి గలవాడే ధీనిధియైన బ్రహ్మవిద్వరిష్ఠుడు గావున ॥శృతి॥ విచిత్రాదేహ సంపత్తి, రీశ్వరాయ నివేదితుం పూర్వమేవ కృతారాజన్ హస్తపాదాది సంయుతా॥ అన్నట్లు, పరమదయాసముద్రుడగు పరమేశ్వరుడు, యీమనుష్యులు, తన్నారాధించి, తన్ను తా దెలిసకొని, ముక్తినిబొందుటకు, కర్మేంద్రియ వర్గముతో, గూడిన కళేబరమనె దేహము నొసంగెను, గాని, ద్వివిధవస్తువులైన యీనరులు, ॥శృతి॥ కిర్మపూరిత దేహానాం ధర్మశాస్త్ర మరోచకం- చర్మఖండన భక్ష్యానాం శ్వానం ఘృతమరోచకం॥ అను నట్లు యీ నరపశువులు అనగ, అజ్ఞానులు, కిర్మపూరిత దేహధర్మములయందు ఆసక్తి యుండి ధర్మశాస్త్రములయందు- మనస్సు చేరనీయక, అరోచకముగా చూచును. ఎట్లనగ, శ్వానం అనగ, కుక్క-, ఘృతం, అనగ, నెయ్యి అందుకు- కుక్కకు నెయ్యి యిమడదు- యిష్టముండదు. అజ్ఞానజడమైన మనుజునకు- ఆత్మానాత్మ వివేకమనె ధర్మం మోక్షమార్గమందు యిష్టముండదు. మాంసపు కండలు భక్షించు కుక్కకు- నెయ్యియందు- యిష్టముండదు గాబట్టి మనుష్యుడు నది దాటుటకు యియ్యబడిన, తెప్పతో సముద్రములో బడినట్లు, అనగ, దాటలేక సమిధలు గొట్టుటకు యిచ్చినకత్తిచేత గోవ్రమాంసమును ఖండించినట్లున్ను స్వధర్మోపకరణముగా పరమేశ్వరుడు, తనకు నిచ్చిన దేహ

మును దుర్వినియోపకరణముగా సాధనముచేసుకొని దేహేంద్రియ మనఃప్రాణముబుద్ధ్యాదులకంటె విలక్షణమైన, సచ్చిదానంద పరమాత్మయై యొప్పు ఆత్మ యొక్కటి యున్నదను, జ్ఞానము లేశము లేనివారై యుండుటయే గాక, మీదుమిక్కిలి శరీరమందు ఆత్మభ్రమ గలవారై అనగ, దేహభ్రాంతి గలవారై, నేను చిక్కియున్నాను- నేను బలిసియున్నాను- నేను, నాది యని వ్యవహరించుచు ॥శృతి॥ ఇదమద్య మయాలబ్ధ, ఇమం ప్రాప్స్యమనోరథమ్ ఇదమస్తీదమపిమే, భవిష్యతి ॥పునర్ధనం॥ ఇది నాకు లభించినది, నాకు దొరికినది, ఈకోరికను బొందుచున్నాను, పొందబోవుచున్నాను- యీవిధమున నాకు యున్నది- మరల నీది నాకు రాబోవుచున్నది—

॥శృతి॥ అసమయా హతశత్రు ర్హనిష్యే చాపరానపి, ఈశ్వరోహం, మసంభోగీ శిద్ధోహం బలవాన్ సుఖ॥ అనగా యీశత్రువు నాచేత జంపబడెను, యితరశత్రువులను వధించబోవుచున్నాను. నేను ప్రభువును నేను భోగిని, నేను బలవంతుడను నేను సుఖిని. కావున ॥శృతి॥ ఆఢ్యోభిజనవానస్మికోన్యోస్తి సదృశోమయా, యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞాన మోహితా॥ అనగ, నేను ధనికుడను, కులీనుడను, నాతో సమానుడెవడున్నాడు. నేను యాగములను జేయుచున్నాను జేయబోవుచున్నాను అని యజ్ఞానముచే మోహింపబడినవారై ॥శృతి॥ అనేక చిత్తభ్రాంతి, మోహజాల సమావృతాః, ప్రసక్తాకామభోగేషు పతంతి నరకే శుచౌ — నేక చిత్తవిభ్రాంతులతో గూడినవారై, మోహమనెడి వలచేత జుట్టబడినవారై కామభోగములయందు జిక్కువడి అశుద్ధమగు నరకమందు గూలుచున్నారు. ఎట్లన ఒకచిన్న యుదాహరణ- యెట్లనగ యేనుగ గొప్పజంతువై యుండియు, తనపాదముల క్రిందయున్న తాను త్రొక్కిన చెత్తను, తనతొండముచేత దీసి, తన కుంభస్థలమందుననే యీపెంటను చల్లుకొనును. దేహమంతటను అమేధ్యమును బూసుకొని బిందెలతో నీళ్లుదెచ్చి కడుగుకొనునట్లు—

శృతి॥ అమేధ్యపూర్ణం క్రిమిజాలసంకులం స్వభావ దుర్గంధమశౌచమధ్రువం కళేబరం మూత్రపురీషభాజనం, రమంతి మూఢానర మంతి పండితః॥ అనునట్లు యీనరకమందు- అశయనేగర్భనరకమందు గూలుచున్నారు. పునరావృత్తికారణమై పుట్టుచు చచ్చుచుందరు గావున, యీశ్లోకముల యందు చెప్పబడిన ప్రవృత్తిగలవారై॥ శృతి॥ నిద్రయా హ్రియతే నక్తం, వ్య

వాయేన నవంనయః, దివాచార్థేహా యారాజన్, కుటుంబకళేనచ దేహా పత్యకళత్రాది, ష్వాత్మసైన్యేష్వ సత్స్వపి తేషాంప్రమత్తో నిధనం పశ్యన్న పినపస్యతి, సద్యస్స్వదిత ఆదిత్యే, నన్ద న్త్యన్తు మితేరతౌ ఆయుఃపరిశ్రవతి భిన్న ఘటాదివాంద్భుః॥ అనునట్లు రాత్రికాలము నిద్రచేతను వయఃకాలమున గ్రామ్యకర్మాసక్తిచేతను, పగటివేళను, కుటుంబ భరణముకొరకు ధనార్జన శ్రమచేతను, గడుపుచు బొక్కెనుండలోని జలమువలె బ్రతిక్షణము, క్షీణించెడు నాయుఫు నెరుంగక, క్రొత్తసంవత్సరము వచ్చినదనియును సంతోషించుచు, తన దారపుత్రాదులు, దేహబాంధవులు, మిత్రులు, మృతినొందుటను- తాను కన్నులార అనుదినము జూచుచున్నను తనకుకూడ నట్లు అవస్థయెప్పుడో తప్పక సంభవించునని, ప్రమత్తతచేత తెలిసికొనజాలక, గృహారామక్షేత్ర విత్తాదులకై స్వజనమునుగూడ బరిమార్చుచు, ॥శృతి॥ సంసారతాపానఖిలానీ వాప్నొత్యతి సంతతాన్, అనునట్లు, అధ్యాత్మిక అతిదైవిక అతిభౌతికమును త్రివిధదుఃఖముల నొందుచు, జననమరణ ప్రవాహమునొందు అనగ జననమరణ ప్రవాహములలో మునుగుచున్నారు—

శృతి॥ ఏవంసంశ్రుతిచక్రస్థే భ్రామ్యమాణే స్వకర్మభిః, జీవే దుఃఖాకులే విష్ణోః, కృపా కాప్యుపజాయతే ఉద్ధర్తే చాత్రపాణినా హర్తుంతమస్సదసతీ చవిపేక్తు మితోమానం, ప్రదీప మివకారుణే కోదదాతి॥ అనునట్లు తనదుష్కృత కర్మములచే నెన్నటికిని దెంపులేని సంసారమందు బడి దుఃఖములను బొందుచున్న జీవులనుజూచి, పరమదయా సముద్రుండగు శ్రీమన్ నారాయణుండు అయ్యో పాపం యీప్రలందరును ॥శృతి॥ సుఖం మెభూయాత్ ॥ నాకు సుఖముగుగాక.

శృతి॥ దుఃఖం మాభూయాత్ ॥ దుఃఖము గలుగక పోవుగాక, యని గోరుచున్నను, నాత్మహిత మీరు గనిపిల్లలవలె విషయోప భోగజనితము క్షణికము దుఃఖ పర్యవసాయమగు, నాభాససుఖమును, నిజమైనసుఖముగాను దలంచుచు దానికొరకే యెల్లప్పుడు, ప్రయత్నించుచున్నవారై- అనంతము స్థిరము స్వకంఠద్వత మణివలె, నిత్యశిద్ధమునకు, నాత్మప్రాప్తి సుఖము, నపేక్షించుచున్నారు. పరమేశ్వరుడు అనేక జన్మసంచిత దుష్కర్మసంపాదిత అధ్యాత్మిక దుఃఖత్రయమునుండి విముక్తులై, పూర్వోక్తాత్మ ప్రాప్తి రూపానంతర సత్యసుఖము నొందువారు గావలయునని సంకల్పించి ॥శృతి॥ అజాయ

మానో బహు దావిజాయతే, సక శ్రేయాన్ భవతిజాయ మానః సంభవా మియుగేయుగే॥ అన్నట్లు రామకృష్ణాది రూపములతో నీలోకమందవతరించి, హనుమ, దుద్ధ, వార్జునులకు పరతత్వ ముపదేశించియు స్వాంశభూతులగు పరా శరీయమను, పారాశర్య, వాల్మీక, కపిల, పతంజలి జైమిన్యాదిమహాఋషుల నీజగములోన నవతరింప జేసియు శిక్షావ్యాకరణాద్యంగములతోను న్యాయ వైశేషిక సాంఖ్యయోగ పూర్వోత్తర మీమాంసా రూపారూపోపాంగముల తోను గూడినవేదమును, ప్రకాశింప జేసియు, చేతనోద్ధరణము గావించెను. ఈవేదమును యథాప్రకారముగా, బరిశీలించినచో, సకలప్రాణులకు ధర్మార్థకామమోక్షములను, చతుర్విధ పురుషార్థములు సిద్ధించుచున్నవి. ఇదియే సర్వశాస్త్ర జ్ఞానప్రసవభూమి ఆపాతముగా నాలోచించిన యీవేదమందు అచ్చటచ్చట గొన్ని పరస్పర విరోధములు కానవచ్చినను, మందబుద్ధులగు వారికి, మొట్టమొదట సూక్ష్మాంశములయందు బుద్ధిజొరదు గాన, క్రమముగా స్థూలసూక్ష్మ విషయముల యందు అధికారి తారతమ్యముచేత, జ్ఞానము కలగ వలెనని చేతనులు గ్రహించుటకు, సాంఖ్యయోగాదర్శన పరంపర సోపాన రూపముగా, నిర్మింపబడినది. ఈదర్శనములకు నీవాంతర విషయములలో, గొన్ని పరస్పర విరుద్ధాంశములు వున్నను పర్యవసానమందునవి, యన్నియు, చేతనులకు సకలదుఃఖములను, నశింపజేసి, నిరతిశయాహ్లాద లక్షణమగు మోక్షము నిచ్చుటలో, నైకమత్యము నొందుచున్నవి. మోక్షసాధనములు, అనేకములు, ఋషులచేత వక్కాణింపబడి యున్నవి. ఎట్లనగ ॥శృతి॥ సత్యం కేచిత్ప్రశంసన్తి తపశ్శౌచంత థాపరే, క్షమాంకే, చిత్ప్రశంసన్తి తథైవశమ మార్జవమ్ కే చిద్దానం, ప్రశంసన్ని, పితృకర్మతథాపరే, కేచిధర్మ ప్రశంసన్తి కేచి ద్వైరాగ్య ముత్తమమ్ అగ్నిహోత్రాది కంకర్మత థాకేచిత్పరం విదుః ఏవం బహూను పాయాంస్తాన్ ప్రవదంతి విముక్తయె॥

అనునట్లు కొందరు, సత్యము, శౌచము, తపస్సును, మఱికొందరు అగ్నిహోత్రాది కర్మములను, వేరొకకొందరు వైరాగ్యమును, యింకొక కొందరు ప్రతిపురుష వివేకమును, మోక్షసాధనము అని చెప్పుచున్నారు.

శృతి॥ ఆలోక్య సర్వశాస్త్రాణి, విచార్యః చపునఃపునః
ఇదంమేకం నిష్పన్నం యోగశాస్త్ర పరం మతమ్॥
యస్మిన్ జ్ఞాతె సర్వమిదం, జ్ఞాతం భవతి తత్వతః

తస్మిన్ప్రరిశ్రమః కార్యః కిమన్యాభాత్రిభాషితమ్॥
కులేమహతి జాతేన, స్వాత్మన శ్శ్రేయఇచ్ఛతా
ఆత్మజ్ఞానే శ్రమః కార్యాయజ్ జ్ఞాత్వామృత మస్నుతే॥
ఏతావాన్ సాంఖ్యయోగాఖ్యాం, స్వధర్మపరినిష్ఠయా
జన్మలాభః పరఃపుంసామ్॥
సగుణీసచ ధర్మిష్ఠసని వివేకీ సబుద్ధిమాన్ బ్రహ్మజ్ఞానే మతిర్యస్య
శేషాః పశుసమానరారి॥ ఇత్యాదిశ్రుతి ప్రమాణములు —

ఎవరెట్లు యభిప్రాయపడినను, సర్వశాస్త్రములను. విమర్శించి చూడగ ప్రకృతి పురుషవివేకమువలన, నాత్మ సాక్షాత్కారమును గలిగించు యోగముకంటె అధిష్ఠానమగు, ముక్తిసాధనము యింకొకటిలేదని, నిశ్చయముగా చెప్పనచ్చును. అది సర్వజ్ఞానప్రదము. వివేకియగువాడు మోక్షప్రదమగు, నాత్మజ్ఞానమును సంపాదించుటకు బాధ్యుడవలయును. సర్వవర్ణాశ్రమోచిత ధర్మాచరణమువలనను, సాంఖ్యయోగమువలనను గలుగు జ్ఞానమే పురుషుల కుత్కృష్టలాభకరము. ఎవ్వడు బ్రహ్మజ్ఞాన సంపాదనము దభిలాషగలవాడో, వాడె గుణవంతుడు. వాడె వివేకి. వాడె ధార్మికుడు. వాడె బుద్ధిమంతుడు. ఇతరులు పశుప్రాయులు. శ్రుతి॥ జ్ఞానం నరాణాం మధికోవిశేషః జ్ఞానేనహీన పశుభిస్సమానః॥ ఆత్మానాత్మ వివేకజ్ఞానము లేనిమనుజుడు, నరపశువని యిత్యాదిశ్రుతిప్రమాణములు చెప్పుచున్నవి. ॥శ్రుతి॥ తత్ జ్ఞాన, మజ్ఞాన, మతోన్యదుక్తమ్ సావిద్యాయాం విను క్తయే॥ అనునట్లు మోక్షసాధనమైనది. ఏజ్ఞానము యింతకంటె వేరైనది యజ్ఞానము, ముక్తికొరకు అగునది యేవిద్య- శ్రుతి అనంవాచోవిముంచథ నాంచోవిగ్లాపనంహితత్॥ తత్వశాస్త్రేతరవాక్యములను విడిచిపెట్టుడు. తత్వశాస్త్రే త్వనాగ్వ్యనహారము, కేవలము వాక్యములకు శ్రమకరము అని శ్రుతులు ఘోషించుచున్నవి. పైన వ్రాయబడి నశ్రుతిస్మృతి పురాణవచనములబట్టి వివేకుల కాత్మశాస్త్రమె అవశ్యాదరణీయము గాబట్టి ఆత్మస్వరూపము- పరమేశ్వర స్వరూపమును తెలుసుకొనుటయె జ్ఞానమునకు ముఖ్యప్రయోజనము ఆత్మస్వరూపము, నేను, నేను, అని అహంశబ్దవ్యవహార గోచరమై పండితపామరులు సామాన్యముగా నెల్లజనుల చేతను భాయమాన మగుచున్నదియైనను, శాస్త్రజ్ఞాన సహకృతమైన విమర్శ చేగాని తెలియబడదు. శరీరమే తానని పామరులు భ్రమజెందుచున్నారు.

కావుననే తన శరీరముపై నితరులు కొట్టునప్పుడు తాను వానిచేతం గొట్టబడెననుకొనుచున్నాడు. ఇట్టిభ్రాంతి ఆత్మానాత్మ వివేకముగల విద్వాంసులకుగూడ బాధితానువృత్తమై పుట్టుచున్నది. కాని వారలకు పునర్ విమల దర్శనమున నది పరిహృతమైనను, పూర్వవాసనా విధంబున నాపాత ప్రాంతంబై వెండియు, విమర్శనంబున నివృత్తమగుచుండును. పామరుల కట్టి ఆత్మవిమర్శనము లేదుగావున నది దృఢమైయుండును. కొందరు విమర్శించియు జన్మాంతర వాసనవశంబున, విపరీతజ్ఞాన బలాత్కారముగ చేతురు. వారు నాస్తికమతస్థులలో నగ్రేసరులు. వారే చార్వాకులనియును లోకాతిరిక్తులనియును జెప్పబడుచున్నారు. వారిమతములో దేహమే ఆత్మయని సిద్ధాంతము. వీరు వేదప్రామాణ్యముల నంగీకరించరు. ప్రత్యక్షప్రమాణము తప్ప బ్రమాణాంతరముల నొప్పరు. పృథివ్యాపస్తేజోవాయువులను నాలుగు భూతములనుమాత్రమె కలవందురు. ఆకాశమను భూతము లేదందురు. ప్రమాదకద్రవ్యములగు కణ్వాదులనుండి మదశక్తివలె, పూర్వోక్త భూతచతుష్టయ సమ్మేళనముచేసి చైతన్యము జనించుననియు నిట్లగుట స్వభావసిద్ధమనియు, జెప్పుదురు. దేహాతిరిక్తాత్మ సద్భావమందు ప్రమాణాభావమువలన చైతన్య విశిష్టదేహమే ఆత్మయని వీరియభిప్రాయము. అర్థము కామములే వీరికి పురుషార్థములు. కంటకశస్త్రపాతాది జన్యమైన దుఃఖమే నరకము. లోకముననుండు ప్రథిత యశుడైన భూపాలుడె భగవంతుడు. దేహనాశమె మోక్ష మనిచెప్పుదురు. బౌద్ధమతస్థులు దేహము, ఆత్మ, క్షణిక మనగ, ప్రతిక్షణము మారునని చెప్పుదురు. అర్హులు ఆత్మదేహ పరిమాణమని వచింతురు. అనగ, చీమ దోమ మొదలగు చిన్న జంతువులందుండు ఆత్మ చిన్నది. గజము మొదలగు పెద్దజంతువులయందుండు ఆత్మపెద్దది అని వారి సిద్ధాంతము. శరీరమే ఆత్మయనుట యనుచితము, శరీరమనే అవయవ సంఘాతమని పండితపామరులు సామాన్యముగా నందరు నెరుంగుదురు. ఇన్ని అవయవములును ప్రత్యేకముగా నాత్మలైనచో నొక్కొక్క శరీరములో ననేకాత్మలుండవనవచ్చును. బహురాజకరాజ్యమందువలె నీఅవయవసమూహమందు బరస్పర వివాదములు ప్రసక్తములగును. ఇందులో నొక్క అవయవమే ఆత్మయగుచో నట్టి అవయవంబులకు ప్రఘాతము సంభవించినయెడల చైతన్యము నశింపవలసివచ్చును. అట్లుగాక లోకములో బాణిపాద నేత్రాద్యంగవైకల్యము నొందినవారును జిరకాల

ము జీవించుట మనము చూచుచున్నాము. ఇంతియకాక సర్వశరీరమున వ్యాపించు సుఖదుఃఖానుభవంబుల అనుపపత్తి గలుగును. అవయవములు తప్ప నాది యనునది యొక్కటి వేరుగా గానరాదు. నాశరీరమని తనకును శరీరమునకును భేదవ్యవహారము స్వానుభవ సంబంధమును, సర్వానుభవ స్వభావసిద్ధము. అట్లు నాయాత్మయనియు, వ్యవహారము కలదేయని శంక పొడము. లెస్సగా విమర్శించినచో, నాశంక కవకాశము లేదు. ఆత్మశబ్దము సంస్కృతభాషలో శరీరస్వరూప స్వభావాద్యనేకార్థములం జెప్పుచున్నది. శృతి॥ ఆత్మాజీవేధృతౌ దేహేస్వభావే పరమాత్మని యత్నేర్కాగ్నిమతౌ వాతే॥ అని నిఘంటువు. కావున నాయాత్మ యనుచో దన శరీరమని కాని తన స్వభావమునిగాని, తలంచుటవలన గాని గలిగెడి వ్యవహారము అంతియకాని తనకంటె తాను వేరని తలంపునంగాదు. అట్లయినచో తాను నేను అని ఆంధ్రభాషలోగూడ వ్యవహారము గలుగవలసివచ్చినది. ఇంద్రియములు ఆత్మ యంటిమేని శరీరాత్మ వాదమందువలె నొక్కశరీరమున అనేకావస్థ లుండవలసివచ్చును. మరియు ఏనేను మునుపు దీనిని జూచితినో యిప్పుడా నేను దీనినిస్పృశించుచున్నాను అని జ్ఞానముకలుచుచున్నది. చూచుట, చక్షురింద్రియముపని, స్పర్శించుట త్వగింద్రియముపని, ఈచక్షుత్వగింద్రియములు రెండున్ను, భిన్నాత్మకములైనచో వేరు వేరైన యిద్దరుపురుషులకువలె నొక యింద్రియమే సంభవింపగూడదు. అట్లుగాక పైన నుదహరించిన వాక్యములో, వీక్షణక్రియాకర్తయు స్పర్శనక్రియాకర్తయును, నొక్కడే యని కర్తవ్యమే ప్రతీతి విషయమగుచున్నది. ఇదిగాక మున్ను కన్ను గలవానికి దురదృష్ట వశమున మాంద్యము సంభవించును. అట్టివాడు పూర్వము తానుజూచిన వస్తువులను, స్మరించుటయుం గలదు. ఇంద్రియములె యాత్మలైనచో జూచినయాత్మ నశించెనుగదా. ఆవస్తువులను స్మరించువా డెవడు. అయినను అంతఃకరణ మొకటిగలదు. అది అన్నిపనులకు బోవును గాన దానిని ఆత్మ యనవచ్చునని శంకతోచును. లోకములో నొక్కపనికి కర్తయు కరణంబువేరుగా నుండుటను జూచుచున్నారము గాని కర్తయు కరణంబును నొక్కటి గానేరవు. స్మరణాదికార్యములకు నంతఃకరణమే కర్తయైనచో కరణం బెయ్యది- ప్రాణం ఆత్మయనగాదు. అది యొక వాయువు. అది ఉచ్ఛ్వాసనిశ్వాసంబులచే లోనికి నడుచుచున్నది. అట్లు నడచు

నూర్పును తనచేతిమీదికి నడపి స్పర్శబలంబున నిది నాప్రాణమని, మనుష్యుడు తెలుసుకొనుచున్నాడు. కావున నిట్టి ప్రాణవాయువు ఆత్మతత్త్వ మెట్లు సిద్ధించును—కొందరు జ్ఞానమే ఆత్మయని చెప్పుచున్నారు కాని, యీపక్షము శ్రుతిచేతను, యుక్తిచేతను, బాధితము. ఎట్లన ప్రభాప్రభావ ద్రవ్యమున కెట్లు గుణభూతమో మాధుర్యము, చేదు, తెలుపు, నలుపు, మొదలుగునవి గుణము లెట్లు మరియొకవస్తువు నాశ్రయించి దాని ధర్మమై యుండవలయును. ఇంతియేకాక లోకములో సంవిత్తు, అనుభూతి, అవగతి, జ్ఞానము మొదలగు శబ్దములు సంబంధి శబ్దము లని శాస్త్రజ్ఞులు వాడుచున్నారు. సంబంధశబ్ద మనగ నింకొకదానితో సంబంధించిన సాకాంక్షమైయుండునది. ఎట్లన, పుత్రుడనగా నెవ్వరిపుత్రుడు జనకుడనగా నెవనికి అని యాకాంక్ష పుట్టినట్లు, జ్ఞానమనగా నెవనియొక్క జ్ఞానమని కర్తను, దేని నెరింగిన జ్ఞానమని కర్తను నాకాంక్షించుచున్నది. కావున జ్ఞానధాతునకు లోకమందుగాని, వేదమందుగాని, యకర్మకముగాను అకర్తృకముగాను, ప్రయోగము గానరాదు. జ్ఞానమునకు నుత్పత్తివినాశము లనుభవముచే దెలియబడుచున్నవి. ఇట్లు ప్రతిక్షణము పుట్టుచు నశించుచుండెడి జ్ఞానము నాత్మగా నంగీకరించినయెడల వెనుకటిదినమున తాను చూచినదానిం గూర్చి ఇది నేను నిన్నటిదినమున జూచినవస్తువే యని ప్రతిజ్ఞ గలుగగూడదు. ఈపక్షమున మరియొక ప్రతీతిబాధయు గలదు. అది యెట్టిదనిన, ఆత్మజ్ఞానము కాశ్రయమై యుండునది గాక కేవలము జ్ఞానమే యయినయెడల నేనే జ్ఞానమని తన్ను జ్ఞానమాత్రముగ వ్యవహరించుట తప్ప ॥శ్రుతి॥ అహ మిదం జ్ఞానామి॥ నేను దీని నెరుంగుచున్నానని, తన్ను జ్ఞానముగలవానినిగా చెప్పగూడదు. ఈఅర్థమును నేను తెలుసుకొనుచున్నాననుటచే విషయము నెరింగెడు నొక జ్ఞానమునకు తాను ఆశ్రయమను సంశయము తోచుచున్నది. కావున నిట్లాత్మయొక్క జ్ఞానాశ్రయత్వజ్ఞాతృత్వములు ప్రత్యక్షసిద్ధములు. ఈఅర్థము యీదిగువ నుదహరింపబడిన శ్రుతిస్మృతిపురాణవాక్యములు బలపరచుచున్నవి—

శ్రుతి॥ అథయోవె వేదం జఘ్రాణీతిస ఆత్మా॥ ఇక నెవడు దీనిని వాసన చూచుచున్నానని యెరుగునో వాడు ఆత్మ. ॥శ్రుతి॥ నపశ్యోమృత్యుం పశ్యతి॥ ఆత్మను జూచినవాడు మృత్యువును జూడడు. ॥శ్రుతి॥ విజ్ఞానవార మరేకేన, విజానీయాత్॥ ఓయీ జ్ఞానస్వరూపుడైనవానిని యెట్లు తెలుసుకొన

వలయును ॥శ్రుతి॥ అసఙ్గోహ్యయంపురుషః॥ ఈపురుషుడు అసంగుడు ॥శ్రుతి॥ ఆత్మాశుద్ధోక్షరశ్శాన్తో నిర్గుణః, ప్రకృతేః పరః ప్రవృద్ధ్యపచయానస్త ఏకశ్యాఖిల జన్తుషు పిండం పృథగ్యతః పుంసకేరః ప్రాణ్యాదిలక్షణః॥ ఆకాశ వాయ్వగ్నిజల పృథివీభ్యపృథక్స్థితె అనాత్మనాత్మభావంతు కః కరోతికశ్లే బగే కావున పూర్వోక్తశ్రుతి స్మృతిపురాణవచన ప్రామాణ్యముచే, నీయాత్మ దేహేంద్రియ మనఃప్రాణబుద్ధి విలక్షణము, ఆనందమయము, నిత్యము, అసంగము అని సమర్థత గలిగినది. పైనజెప్పినయట్లు నిత్య శుద్ధబుద్ధముక్త స్వభావుడగు నీజీవుని కీబంధ మెట్లు గలిగెనని విచారింపగా ॥శ్రుతి॥ నిత్యశుద్ధబుద్ధ స్వభావస్యతద్యోగస్తద్యోగాద్భవే అనుకపిలసూత్ర ప్రామాణ్యమును బట్టి, పురుషున కీబంధము ప్రకృతిసంబంధమువలన గలిగెను. అనగ పురుడనగ, పరమాత్మకు ప్రకృతి సంబంధమువలన గలిగెను గావున, ॥శ్రుతి॥ యదాహి కేవలోరక్తస్ఫుటికోలక్ష్యతే జనైః రఞ్జకాద్యుపధానేన, తథాసౌ పురుషోపిచ ప్రకృతేః క్రియమాణాని, గుణకర్మాణి సర్వశః అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే పురుషః ప్రకృతిస్థోహిభుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ కారణం గుణసఙ్గోస్యసదసద్యోనిజన్మసు॥ అన్నట్లు స్వచ్ఛమై యుండెడు స్పటికము కెజపాకుసుమాదిక ద్రవ్య సంపర్కము వలన దశ్చాయాపన్నమై, దానిభోగంబగు సుఖదుఃఖాదులకు, దానె భోక్తనని యు దలంచుచుండును. దానిచే చేయబడు పనులకు తానె కర్తననియు దలంచుచుండును. వాస్తవముగా కర్తయు, భోక్తయు గాదు — తాను సర్వసాక్షి ప్రత్యగభిన్న పరమాత్మ—

శ్రుతి॥ వాఙ్మాత్రం నతుతత్వం చిత్తం చిత్తస్థితేః, ప్రతిబింబించుటవలన అనగ ఘటమునందు ప్రతిబింబించుటవలన, స్పటికమునకు కాహిత్యమువలె బంధచిత్త గతమైనది గాని అంతఃకరణమలినముచేతనుండిన ఆత్మ అంతఃకరణయందు, మలినముగా, జీవస్యైవ్యవహార ప్రతిబింబస్వరూపుడు- గావున, పరమాత్మకు- అనగ, ఉత్తమపురుషునకు- ॥గీత॥ వుత్తమపురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృత॥ అనియున్నది గావున యీపరపురుషుడు సంసారబద్ధుడనుట వాగ్వ్యవహారముగాని వాస్తవముగాదు। శ్రుతి॥ బంధమోక్షౌసుఖం దుఃఖం, మోహాపత్తిశ్చ యాయయా, స్వప్నేయథాత్మనః ఖ్యాతిసంసృతిర్నతు వాస్తవి॥ బంధమోక్షములు, సుఖదుఃఖములు, మోహము మొదలగునవి, వృత్త

మపురుషుడైన పరమాత్మకు ప్రకృత్యుపాధిచే గలుగుచున్నవి గాని వాస్తవములుగావు. రజోగుణముచే నంతఃకరణము తపింపజేయగ నది, నీదిబుద్ధి రూపముగా బరిణమించును. అంతఃకరణము తపింపజేయబడగ, తమోగుణవశమున దానితోన భేదమునొందు, ఆత్మపురుషుడును తపింపబడును. ఇందులకు ॥శంకరభాష్య॥ సత్వం తప్యం బుద్ధిభావేన వృత్తంభావస్త్వేవారాజ పోస్తాపకాస్తత్ తస్యా భేదగ్రాహిణీ తామసీయావృత్తి స్తస్యాంతప్య। ఇత్యుక్తఆత్మా పతంజల భాష్యమందు యిట్లు చెప్పబడియున్నది. అపరిణామినీ హిభోక్తృశక్తిః అప్రతిసరిక్రమాచ, పరిణామిన్యర్థే పతిసంక్రాంతే తద్వృత్తి మనుపతతీతి॥

ఆత్మ పరిణమించు స్వభావముగ బుద్ధియందు ప్రతిబింబుబుగ బుద్ధిశ్ఛాయా పన్నమై బుద్ధివృత్త్యనుకారము గలదియగును. అందువలన, బరిశుద్ధుడనైన పరమపురుషుడు బుద్ధితోన భేదమునొంది బద్ధాత్మకుడుగా బ్రతిభాసించు దుఃఖత్రయము ననుభవించుచున్నాడు. మరియు పుట్టకుండ యీ దుఃఖత్రయము నశింపజేయగల యుపాయమేది లౌకికోపాయమువలన నీ దుఃఖత్రయము నివృత్తి సిద్ధించునంటివేని, సిద్ధించదు. కపిలసూత్రమునందు నదృష్టాత్తత్సిద్ధి కీర్నివృత్తి దర్భనాత్॥ ద్వివిధదుఃఖములను, నిరన్వయ వినాశమొందవు. ఒకవేళ తాత్కాలికముగా నివారితములైనను మరల నివర్తించుచుచున్నారము. శృతి అట్లేచెప్పుచున్నది. ॥శృతి॥ అమృతత్వస్యతు నాశాంతివిత్తేన॥ మోక్షధనముచే సిద్ధింపదు ॥శృతి॥ ఆపదర్థేధనం రక్షేత్॥ అను న్యాయము ననుసరించి, ధనాదులు దుఃఖములను దొలంగింపలేక, గజస్నానమువలె నిష్ఫలములైనచో ధనార్జనమందు ప్రకొత్రృష్ ప్రవృత్తి నిరర్థకరమగును అనగ, ॥శృతి॥ ప్రత్యేకత్యు త్ర్పతీకార తత్ప్రతీకారచేష్ట నాత్పురుషార్థత్వం॥ ప్రతిదినము మనకు గలుగుచుండెడి క్షుద్బాధయాహారముచే శమించి, మరల బుట్టుచున్నట్లు దృష్టసాధనమువలన దుఃఖ మెప్పటి కప్పుడు నివారింపంబడినను మరల బుట్టుచుండును, దృష్టసాధన జన్యమగు దుఃఖోపసంహృతి దుఃఖలేశసంబంధమై యుండునుగావున పరమాత్మకా రేదుఃఖవ్యవహారిక జీవాత్మయనే నామంకలిగినది గావున దుష్టసహాయమువలన మలినఘటనుండు ప్రతిబింబించుటచేత, దృష్టోపాయమువలన సిద్ధింపని దుఃఖప్రయా విఘాతము వేదవిహితమైన కర్మములవలన గలుగవచ్చును. అందులకు దార్ఢారణముగా శృతులు యెట్లు బల్కుచున్నవో జూడుము. ఎట్లనగ ॥శృతి॥ అ

పాను సోమమృతా అభూమ ఆగన్మజ్యోతి రవిదామదేవాన్కిం నూనమస్మాన్ కృణవదరాతిః కిముధూర్త్తి రమృతమర్త్యస్య॥ యిత్యాది శృతులు చెప్పుచున్నవి. ఎట్లన, తొల్లి యింద్రాది దేవతలు తమ కమరత్వము లభించినాదుకు గారణము నాలోచించి యిట్లుపలికిరి గావున —

సోమపానముచేసి అనగ అమృతపానము జేసి, మనమిట్లు మరణము లేనివారమైతిమి, దివ్యుల దెలసికొంటెమి. మనశత్రువులు మనను ఏమికొరుతచేయగలరు. ముదిమియును మనలను బాధింపనేరదు. వేదమునందు యింకొకచోటను యిట్లు చెప్పియున్నది గావున, ॥శృతి॥ సర్వాన్ లోకాన్ జయతి, మృత్యుం తరతి, పాప్మానంతరతి, బ్రహ్మాత్యాంతరతి, బ్రహ్మాత్యాంతరతియో, శ్వమేధేనజయతె॥అనగ, అశ్వమేధ యాగము, చేయువాడు సర్వలోకములను జయించును, మృత్యువును దాటును, పాపమును తొలగించును, బ్రహ్మహత్య నివారించును. సకలప్రమాణ మౌళిభూతమగు వేదమిట్లు పలుచోట్ల చాటిచెప్పుటచే, లౌకికోపాయమువలన నిరన్వయ దుఃఖాభిఘాతము సిద్ధించునంటివేని, అట్లు కానేరదు. ॥శృతి॥ దృష్టవదాను శ్రవికస్సహ్యా విశుద్ధిక్షయాం తిశయయుక్తః। వేదవిహితమగు యజ్ఞాదికర్మము పశువిశసనముచే నవిశుద్ధియుక్తమగుటవలనను కర్మసంపాదిత స్వర్గాదిపుణ్య లోకభోగములు క్షయింపవుటవలనను, లౌకికోపాయముగూడ దృష్టోపాయమువలె- నకించిత్కరము అనగ కొంచమైనను లేదు ఇట్లయినచో మరియేది, దుఃఖత్రయ బంధరహితము, భంజకము ॥శృతి॥ తద్విపరీత శ్రేయాన్ వ్యక్తావ్య క్తజ్ఞ విజ్ఞానాత్ ॥ అనునట్లు పూర్వోక్తమగు నుపాయద్వయముకంటె విలక్షణమైన సత్వపురుషాన్యథాఖ్యాతిచే, అనగ, ప్రకృతివేరు పురుషుడువేరు అనగ శరీరమువేరు, జీవుడువేరు క్షేత్రంవేరు, క్షేత్రజ్ఞుడువేరు అను జ్ఞానముచే అవిద్యాదిక్లేశ పంచకము నిర్మూలమగును ॥శృతి॥ నిర్మూలమే తథాజ్ఞావశ్చరీరం నాస్తికేవలం అనునట్లు అపుడు పురుషుడు పరమపురుషుడై స్వస్వరూపావస్థితి నొందును. అనగ తనునిజమైన బ్రహ్మమే యగును. ఈసస్వరూపానుభవము దెలియుటకు యోగమే ముఖ్యసాధనము, గాబట్టి యోగమనగ యెద్ది ॥శృతి॥ భక్తి యోగక్రియాయోగ కర్మయోగశ్చ వాయుభిఃలయయోగ గోమంత్ర యోగో లంబిక ఏవచ, జ్ఞానదిజ్ఞాన యోగశ్చరాజయోగ శకీర్తితః, తుర్యయోగః పూర్ణభూధోదశ సుఃపరికీర్తితః,

శృతి॥ యోగశ్చిత్తవృత్తి నిరోధయిత్యుచ్యతె॥ యోగమనగ చిత్తవృత్తి నిరోధకము. అనగ చిత్తశుద్ధికరము కొరకు యీశృతి యాజ్ఞవల్క్యమునందు చెప్పబడినది. శ్రీరామహృదయమనె అధ్యాత్మరామాయణమునందు సంతతముమీర చిత్తవిశ్రాంతికొరకు సతత మాత్మసమాధి గోరితివిగాన, అని యున్నది. ఇదియునుంగాక, నను యుజిర్యోగ ఇతిసంయోగార్థత యాపరిపఠితాద్యు జెర్నిష్పన్నోయోగశబ్దః సంయోగవచన ఏవస్యాన్నతు నిరోధవచనః అత ఏవోక్తం, యాజ్ఞవల్క్యేన॥

సంయోగోయోగ, ఇత్యుక్తో జీవాత్మ పరమాత్మనోరితి తదేవదార్తమ్ జీవపరయోస్సంయోగకారణ స్యాన్యతరకర్మాదెరసంభవాద జసంయోగస్య కణభక్షాక్షుచరణాదిబిః, ప్రతిసిద్ధస్యతస్యసాధ్యత్వాభావేన, శాస్త్రవైఫల్యాపత్తేశ్చధాతూనామనేకార్థత్వేన, యుజేసమార్థత్వేఽప్యుపపత్తేశ్చ, తదుక్తం॥ నిపాతాశ్చోపసర్గాశ్చధాతవశ్చేతితేత్రయః అనేకార్థస్మ్రతాస్సర్వే పాఠస్తేషాం నిదర్శనమితి॥

అతఏవకేచనయుజం, సమాధావపిపఠంతియుజ సమాధావితి॥ నాపి, యాజ్ఞవల్క్య వచనవాక్యోపః తత్రితస్యాపియోగశబ్దస్య సామర్థ్యత్వాత్॥

॥సమాధి సమతావస్థా జీవాత్మ పరమాత్మనెరాః బ్రహ్మణ్యేవస్థితిర్యాసాసమాధిః ప్రత్యగాత్మనయితి, తిసైవోక్తావ్యాశ్చ తదుక్తం భగవతావ్యాసేన, యోగస్సమాధిరితి, యద్యేవఅష్టాంగయోగేచరమస్యాఙ్గస్య సమాధిత్వయుక్తంపతంజలినా యమనియమాసనప్రాణాయామ, ప్రత్యాహారధ్యాన్నధారణసమధియోష్టాంగాని, యోగశ్యేతి, నచాంగ్యేవాఙ్గతాంగస్తుమితనిహతే, ఉపకార్యోపకారక, భావస్యదర్శపూర్ణమాస ప్రయాజాదాభిన్నాయతనత్వేనాంత్యంతభేదాదతస్సమాధిరపి నయోగశబ్దార్థోయుద్యత ఇతిచైతన్యయుజ్యతే యుత్పత్తి మాత్రాభిధిత్సహయా, తదేవార్థమాత్రనర్భా స్వాంస్వరూపశూన్యమివసమాధిరితి, నిరూపితచరమఙ్గావాచకేన సమాధిశబ్దెనాఙ్గినోయోగస్యాభేద, వివక్షయా వ్యపదేశోపపత్తేః, నప్యుత్పత్తి బలాదేవసర్వత్రశబ్దః ప్రవర్తతే తథాదేవదత్తస్యస్యాత్ ప్రవృత్తినిమిత్తంచ, ప్రాకృత్తమేవ చిత్తవృత్తినిరోధ, ఇతి తదుక్తం యోగశ్చిత్తవృత్తనిరోధ ఇతి, సర్వాదర్శనసంగ్రహము॥

సంయోగార్థమందు పఠితమైన యుజిర్ యోగె అను ధాతునుండి

పుట్టిన యోగశబ్దమునకు సంయోగమే అర్థము, గాని విరోధ మర్థముగాదు. అందుచేతనే, జీవాత్మ పరమాత్మల సంయోగము యోగము అని, యాజ్ఞవల్క్యుడు పలికియున్నాడు గాని జీవేశ్వరసంయోగమునకు కారణమైన కర్మాదులు, సంభవింపకపోవుట వలనను, కణాదుడు, నకుపాదుడు నట్టి జీవితేశ్వర సంయోగమును నిషేధించుట వలనను, మీమాంసకమతానుసారముగా, జీవేశ్వరసంయోగ మంగీకరింపబడినను, నిత్యసిద్ధుడైన పరమేశ్వరుడు కాడు గావున శాస్త్రమున వైఫల్యమును వాటిల్లుట వలనను యాజ్ఞవల్క్యుడు చెప్పిన యర్థము సరిగాదు గావున యుజ్ ధాతువునకు సమాధి యని యర్థము చెప్పుటయే, సమంజసము సమాధానము, సంతోషము, సమానము యేల ననగ నిపాతములు, వుపసర్గములు, ధాతువులు ననేకార్థములు యిందుకు ధాతుసాధమే నిదర్శనము. కావుననే కొందరు యుజ్ సమాధౌ అని యుజ్ ధాతువును సమాధ్యర్థమందుగూడా పఠించుచున్నారు. ఇందువలన, యాజ్ఞవల్క్యోక్త శ్లోకమందున్న యోగశబ్దమునకు, సమాధి యని అర్థమును చెప్పవచ్చునుగాన, విరోధము లేదు. జీవాత్మ పరమాత్మలయొక్క సమాధానమునకు జీవుడు బ్రహ్మమయుండుటకు, సమాధి యని పేరు. పాతంజలియోగభాష్యమందు శ్రీవేదవ్యాసులవారుగూడా యోగమునకు సమాధి యని యర్థము చెప్పిరి. ఇట్లయినచో, పతంజలి యమనియమ ఆసనప్రాణాయామ ప్రత్యాహారధ్యానధారణ సమాధు లను నివి అష్టాంగయోగమున యెని మిది అంగములని సమాధినిగూడా ఒక యంగముగా చెప్పియున్నాడు. అంగ మెట్లగును. ధర్మపౌర్ణమాసలు ప్రయాజాదులు, మొదలగువాని యందు వుపకార్యోపకారకభావము, భిన్నాయతన మగుటచే భిన్నమగుట వలన, అంగి యెప్పుడు అంగము కాజాలదు. కాబట్టి సమాధి, యోగశబ్దార్థమని చెప్పదగదని యంటివేని, వుత్పత్తి ననుసరించి, యిట్లు చెప్పవచ్చును. దోషము లేదు. ధ్యానమే ధ్యేయాకారముగ బ్రకాశించి, ప్రత్యయరూపం బగు స్వరూపముతో శూన్యమగుపోల్కి తన్ను తానుమరచి, ధ్యేయస్వభావావేశ మొందినయెడల, నది సమాధి యనంబడు నని, నిరూపింపబడిన చరమాంగమును జెప్పి, సమాధిశబ్దముచే అంగి యగుయోగమున, అభేదవివక్షత జేసి, యట్లు వ్యవహరించుట యుపపన్నము. నీవు చెప్పినయట్లెడల వుత్పత్తిబలముచేతనే శబ్దము ప్రవర్తించినయెడల నడచునది కావున

గోవని వ్యుత్పత్తి చెప్పినచో నిలువబడియున్నది. గోవు కాకపోవలెను. నడచుచుండెడి దేవదత్తుని కాపేరు చెల్లవలయును. యోగశబ్దమునకు, ప్రవృత్తి నిమిత్తము చిత్తవృత్తి నిరోధమని యిదివరకే చెప్పియుంటిమి కావున యోగము చిత్తవృత్తినిరోధకము అని చెప్పబడునది. చిత్తవృత్తులనిరోధమును యోగమనబడును. చిత్త మేవిషయముచే నుపకరణమగునో యావిషయము తెలియబడినదగును. దేనిచే నుపకరణముగాదో అది తెలియబడదు. కావున వస్తువు తెలియబడుటకు తెలియబడకపోవుటకు నుపరాగ అనుపరాగములే కారణములు. సధర్మక మగుచిత్తము పరిణామిక అనగ సూదంటురాయివంటిది. చిత్తము యినుమువంటిది. విషయము యింద్రియములద్వార చిత్తముతో సంబంధించి దాని కుపరాగము గలిగించును. కావున, వృత్తులు చిత్తధర్మములుగాని అసంగుడైన ఆత్మపరమాత్మ లవికావు శృతి చెప్పుచున్నది. ॥శృతి॥ కామసంకల్పోవిచికిత్సాశ్రద్ధా అశ్రద్ధాధృతిరధృతిర్హీర్ధీర్భీ రిత్యేతత్సర్వం మనఏవ అపరిణామినీభోక్తృశక్తిః॥ అని పరుషు అపరిణామి యని పంచశిఖాచార్యుడు పలుకుచున్నాడు ॥శృతి॥ సదాజ్ఞాతా చిత్తవృత్తయస్తత్ప్రభోః పురుషస్యాపరిణామిత్వాత్ ॥

పాతంజలమ్॥ చిత్తవృత్తులు సంతతము జ్ఞాతములై యుండును. అనగ చిత్తపరిణామంబులగు సుఖదుఃఖభయశోకరాగద్వేషాదులు తాము పొడమిన అనంగ వ్యవహారికజీవునకు తెలియబడకుండ నుండజాలవు. సుఖదుఃఖములు కొంతకాల ముండి యానల తెలియంబడును. సుఖదుఃఖాదు లున్నచో జ్ఞానగోచరములు కాకుండ నొక్క క్షణమేనియు నుండజాలవు. ఇది యెందువలన ననగ, చిత్తమునకు దేవుడైన పురుషాఖ్య చైతన్యమునకు బరిణామ గంధంబు లేకుండుటచే నయ్యెగాని, వేరొండుగాదు. అనగా చిత్తవృత్తుల నిరంతర జ్ఞాతృత్వమునుబట్టి పరమపురుషునకు అపరిణామము అనుమానింపబడునని, తాత్పర్యము. అనగ పరమాత్మకు పరిణామ అపరిణామములు లేవని తాత్పర్యము.

శృతి॥ యుగపద్ జ్ఞానానుత్పత్తి మనసోలిఙ్గం॥ యుగపద్ జ్ఞానానుత్పత్తి మనస్సునకు లింగమైనట్లు చిత్తవృత్తి సదాజ్ఞాతృత్వము అపరిణామి పురుష లింగ మగుచున్నదని యూహింపవలెను. చిత్తవృత్తుల యనుభవమును గూడ చిత్తమాత్రముచేతనే సిద్ధించుచున్నది. చిత్తాదిరిక్త శుద్ధచైతన్య ప్రత్యక్ పర

మాత్మ లేదని, వాదించువారికి వృత్తి సదాజ్ఞానతత్వము కుదరదు. ఏలనగ, సుఖదుఃఖాదివృత్తులు, చిత్తమునందుదయించును గాన, పుట్టినతోడనే ప్రకాశించుచున్నది. శబ్దాదులవలె నుండియును, ప్రకాశింపకుండ నుండవు. ఈసుఖాదివృత్తులు, చిత్తమునందు పుట్టును గాన, పుట్టినతోడనె, ప్రకాశించుచున్నవి. శబ్దాదులు బాహ్యములుగాన వెంటనే ప్రకాశింపవనుటయు జెల్లదు. ప్రకాశించుటచే గదా చిత్తవృత్తులకు స్వరూపసిద్ధి కలుగుచున్నది. ప్రకృతిచిత్తాగోచరములైనను శబ్దాదివిషయముల కితరశ్రోత్రాది యింద్రియములచే స్వరూపసిద్ధికలదు. చిత్తాగోచరములై యుండినందులకు, ప్రమాణము లేనందున, నీసుఖాది వృత్తులకు స్వరూపసిద్ధిలేదు. అనగ నిత్యత్వము లేదు. పరమాత్మకాదు- సంతతపరిణామియగు చిత్త ముపలబ్ధిపరిణామమును బొందుచో సుఖాదులలో నొక్క-వ్యక్తిని ప్రకాశింపజేయును. కాని పుట్టిన వానినెల్ల బ్రకాశింప జేయనేరదు. ఒక యుపలబ్ధిపరిణామముగ చిత్తమునకు వెంటనే తదుపలబ్ధి పరిణామ మెట్లుగలుగును. కలుగునన్నచో మూడవయుపలబ్ధి నాల్గవయుపలబ్ధియని యాక్రమంబున ననంతోపలబ్ధి పరిణామం బేకక్షణంబున గలుగవలయును. ఇట్లుదయించె యీయనవస్థా దురవస్థాయమెట్లు నివారింపబడును. చిత్తాతిరిక్త పురుషచైతన్య పక్షముదైనచో, పురుషునియందె యుపలబ్ధి చెప్పబడును. కావున, నవికారియగు, ఉత్తమపురుషునియందు అనగ ఆత్మయందు ప్రతిఫలమాత్రంబగు నుపలబ్ధి యుపపన్నంబై యీయనవస్థా దోషము బొందదు. ఇందువలన పురుషుండు అనగ ఉత్తమపురుషుడు పరమాత్మ అపరిణామి అనగ చిత్తసంకల్పములేనివాడు చిత్తసంకల్పమైన వ్యవహారికపురుషుడు పరిణామిచిత్తమునందు బొడమిన వృత్తులు నిరర్థకములు.

ఇట్టియోగము సంప్రజ్ఞాత యోగమనియు, అసంప్రజ్ఞానయోగమనియు రెండువిధములు. ఎవ్వియనిన ఏకాగ్రమైన, చిత్తమందు యదార్థమును ప్రకాశింపజేయుచు నవిద్యాదిక్లేశముల క్షీణింపజేయుచు, కర్మబంధముల శిథిలముజేయుచు ప్రకాశించు నేకాగ్రవృత్తియందు అనగ మనోమారుత దృక్కులు ఏకమైన కాలమందు, మనోలయకాలమందు బాహ్యములగు ప్రమాణాదివృత్తులు నిరోధము సంప్రజ్ఞాత మనంబడు. ఇది వితర్కము, విచారము, ఆనందము, అకస్మిత యని నాలుగువిధములు. స్థూలాలంబనములగు

విష్ణురూపములు చిత్తమునకు సాక్షాత్కారదశ నొందుట వితర్కణము. స్థూల భూతములగు పృథివ్యాదులకు గారణములగు తన్మాత్రలను సాక్షాత్కరించు దశ, విచారము; స్థూలములగు నింద్రియములను, నాభోగపర్యాయములగు లక్ష్యవ్యాప్తి, యానందము, స్వరూపసాక్షాత్కారముగల ప్రజ్ఞ కాభోగమని పేరు. ఇంద్రియములకు మూలము సత్వప్రధానమునగు నహంకారమునగు బుద్ధికిని, పురుషునకును, అవిభాగముగ నేకీభావ మొనరించియున్న యొక క్లేశము అస్మితయనంబడు సంప్రజ్ఞాతసమాధి యానాల్గింటిని గోచరించి యుండును. ॥శ్రుతి॥ విరామప్రత్య యాభ్యాస పూర్వస్సంస్కార శేషోన్యః॥ సర్వవృత్తి విరామము నాలంబనముగా జేసుకొని యభ్యసించునదియును, సంస్కారమాత్రము, శేషించియుండునదియును నసంప్రజ్ఞాతసమాధి. దీనికి పరమవైరాగ్యము సాధకము. విరామప్రత్య యాభ్యాసమనగ పరమవైరాగ్యము. ఇది యీసమాధికి ముఖ్యోపాయము.

సమాధి మరల నుపాయప్రత్యయ సమాధియనియు భవప్రత్యయ సమాధియనియు రెండువిధములు చెప్పియున్నది. ఎట్లనగ ॥బ్రహ్మసూత్రం॥ భవప్రత్యయోవిదేహప్రకృతిలయానాం॥ విదేహులగు దేవులకును ప్రకృతిలయులకును భవప్రత్యయమను సమాధియగును. విదేహులగు దేవులు నిజసంస్కారమాత్రముచే నుపయోగించు చిత్తముచే కైవల్య మనుభవించు పోల్కి తృప్తులగుచు, సంస్కారవిపాకమను నీభవప్రత్యయముచే వెళ్ళబుత్తురు. ప్రకృతిలయము యొక్క చిత్తము ప్రకృత్యుపాసనచే, ప్రకృతిలో లీనమగును. పిదప కైవల్యము ననుభవించునట్లుండును. ప్రకృతి లీనంబగు చిత్తము అధికారగర్భంబు నయధికారబలంబు గావున, మరల ప్రకృతి నుండి, వెలువడి, చితితో సంయోగించు నంతవరకు, అనగ అగ్నియందు ప్రవేశించేవరకు నీభవప్రత్యయఫలంబగు నీ స్వరూపప్రతిష్ఠ యుండునని యెరుంగునది. విదేహప్రకృతియులు, పొందెడు గతిపరిణామము వాయువ పురాణమందు యిట్లువక్కాణించుచున్నది॥శ్రుతి॥దశమన్వంతరాణీహతిష్ఠంతీంద్రియచింతకాః భౌస్తికాస్తుశతం పూర్ణం సహస్రంత్వాభిమానికాః బౌధాదశ సహస్రాణితిష్ఠం తివిగతజ్వరాః పూర్వం శతసహస్రం తుతిష్ఠంతవ్యక్తచింతకాః పురుషం నిర్గుణం ప్రాప్యకాలసంఖ్యానవిద్యతే॥ బ్రహ్మసూత్రం॥ శ్రద్ధావీర్యస్మృతి ప్రజ్ఞాపూర్వక ఇతరేషామ్॥ యోగులకగు నుపాయప్రత్యయము

శ్రద్ధయు, వీర్యంబు, స్మృతియు, ప్రజ్ఞయు, పూర్వముగా గలదియై జనించును. వివేకఖ్యాతి యందభిలాషచేనగు నోపిక శ్రద్ధయనంబడును. ఇది చిత్తసంప్రసాదరూపము. శ్రద్ధతో యత్నింపగ, చిత్తమునకు వీర్యము గలుగును. వీర్యమనగ నలసతపోయి ముందు ముందునకు జొరవను పుట్టించుశక్తి. ఈశక్తిరూపముగ దీనివలన స్మృతి పొడముచు. స్మృతియనగ ధ్యానము. ఏకాగ్రమగు నీధ్యానము పుట్టుటచే చిత్తమనాకులంబై పిదప సమాధినొందును. సమాహిత చిత్తునకు బ్రజ్ఞాలోకమనగ ప్రకృతిపురుషవివేకము సమీపించును. ఈసంప్రజ్ఞాత యోగమున పరమేశ్వరుడనియు, తత్వములనియు ధ్యానము ద్వివిధము. జడాజడ భేదముచే నవి రెండును, రెండువిధములు. జడములు ప్రకృతిమహదహంకారాది చతుర్వింశతి తత్వములు. అజడతత్వము పురుషుడు సంప్రజ్ఞాత యోగమునందు శిష్యమాణమగు, సాత్వికవృత్తిగూడ దేనితో నిరోధింపబడునో దాని కసంప్రజ్ఞాత యోగమని కూడ పేరు ॥బ్రహ్మసూత్రం॥ తధాద్రిష్టుస్స్వరూపె వస్థానమ్॥ చిత్తము సర్వవృత్తి నిరోధాత్మకమునగు, అసంప్రజ్ఞాతయోగావస్థనొందునప్పుడు, చితిశక్తికి కైవల్యంబును బోలె పరిణామరహితంబును అనగ అగ్నిసంస్కారమునకు తగిన యవస్థము బోలె గాన పరిణామము లేదు. ఇక్కడికి- వ్యవహారికం సరిపోయినది. ప్రతిసంక్రము సమాన్యంబును, ప్రదర్శిత దర్శనీయంబును, శుద్ధంబును, నంతంబును సత్వగుణ మాత్రము, నగుస్వరూపము సాక్షాత్కరించును. కొంతసేపటికి సమాధిశిథిలమై స్వరూప సాక్షాత్కారము తిరోహితమైనను అనగ గనబడకపోయినను మరల, స్వస్వరూపము గనుగొనుటకు రుచిపుట్టించుచుండును. కావున యోగమావృత్తిగ నభ్యసింపనగును—

బ్రహ్మసూత్రం॥ వృత్తిసారూప్యమితరత్ర॥ యోగవిరహితమైన, వ్యుత్థానదశయందు, కామసంకల్ప విచికిత్సాశ్రద్ధాశ్రద్ధ హ్రీభీధృతులగు వృత్తులచే జితిశక్తికి మనోవృత్తులతో నైక్యరూపము కలుగును. మశ్చిత్తాదిసంజ్ఞలచేవ్యవహరింపబడు సత్వమునంగలుగు శాంతఘోర మూఢ వికారంబులు స్వచ్ఛంబగు చితికెక్కుటయే, సారూప్యము, బుద్ధిసత్వము చేతనమైనది. పురుషసాన్నిధ్యమున చందనవృక్ష న్యాయముచే సచేతనంబగును. దానికివృత్తి దర్శనము సహజము విశుద్ధంబగు చితికిదర్శన వికారము లేకున్నను సత్వమందలి ప్రతిభ వలన బింబప్రతిబింబాభేదానుసంధానమున, సారూప్యము

భోదార్థ ముపదేశింపబడియె. ఈయర్థమునే పంచశిఖాచార్యు డిట్లు సూత్ర ముచెప్పియున్నాడు—సూత్రం ॥ఏకమేవదర్శనం॥

ఖ్యాతిరేవదర్శనం॥ అనగ సత్వమునకు జితిశక్తిన్ని వృత్తిదర్శనం బొక్కటియె, దర్శనమనగా, ఖ్యానము. ఖ్యానమనగ జిక్త్యుజ్జ్వలితబుద్ధి. గతవృత్త్యుదయము ఆయాత్మకు లేకున్న నున్నట్లు చెప్పబడును. చిత్తవృత్తి బోధయందు పరపురుషునకు, అనాది యగుటవలన, నొలుత నొక్కవృత్తిబోధము గలిగెనని, శంకించుట, కనకాశము లేదు.

బ్రహ్మసూత్రం॥ వృత్తయః పంచయః క్లిష్టాక్లిష్టాః॥ నిరోధింపవలసిన, వృత్తులు విద్యాదిక్లేశములతో అనుకూలముగ, సంబాధించిన యెడల నవి ఘోరమూఢంబులు అనంబడు. అదియె, కామసంకల్పభయాదులు, అవిద్యాక్లేశములకు బ్రతికూలములై, ప్రకృతిపురుష వివేకఖ్యాతికి సాధనంబులై యుండెడు నహింసాసత్యశ్రద్ధాదులు, శాంతరూపంబులు. ఇవి సంప్రజ్ఞాత సమాధితో సంబంధించి యుండును. అసంప్రజ్ఞాతసమాధిలో, నిరుద్ధములగును. నదీనిస్తరణానంతరము నౌకను పరిత్యజించినట్లు, నది దాటుటకు నోడ కావలసియుండి దాటుపిమ్మట ॥కార్యాంతే విసర్జయేత్॥ ఆనోడను విసర్జించినట్లుగను సత్వవృత్తులుగూడ బరిత్యాజ్యములగును. నిరవధికంబునగు చిత్తాభారభశూన్యంబై యాత్మకల్పంబై స్వచ్ఛమైయుండును. పూర్వోక్తములగు వృత్తులు అయిదువిధములు. ఎవ్వియనిన, ప్రమాణవృత్తి, విపర్యవృత్తి, వికల్పవృత్తి, నిద్రావృత్తి శ్రుతి స్మృతివృత్తి, వీనిలో బ్రమాణవృత్తి ప్రత్యక్ష అనుమాన గమనంబులని త్రివిధము. విపర్యయమనగ, ఆ భాసమాత్రంబగు మిథ్యాజ్ఞానము. ఇదియు నవిద్యయనంబడు. అవిద్య ఆశ్మిత రాగము, ద్వేషము, అభినివెశమునని నీఅయిదువిధములు. వీనికే క్లేశములని పేరు. ఈ అయిదింటికి క్రమముగా తమస్సుమోహము మహామోహము తామిశ్రము అంధతామిశ్రము అని, పూర్వమహర్షికృతములగు నామాంతరములు కలవు. అనాత్మయగు, నవ్యక్తమహదహంకార పంచతన్మాత్రముల యెనిమిదింటియందు నాత్మబుద్ధి జేయుట తమస్సనంబడును. ఈయెనిమిది విధములు యోగులకు ఆశ్రయరూపంబులగు నణిమాద్యష్టైశ్వర్యములను సంపాదించి, లౌకికభేదమున దశవిధములగు శబ్దాదులను, భోగించెదరు. మనోవృత్తారాగము; ఇదియే

మహామోహము. పదివిధములు. ఇట్టిభోగమున, యోగులశక్తిచేఁ బ్రీతి
బంధకము గలిగినచో జనించు క్రోధము, ద్వేషము, దీనికి తామిశ్రమని
పేరు. యోగసిద్ధాణిమాదులచే సిద్ధములగు, నుత్కృష్టభోగంబులు కల్పా
తంబున నశించు, నని, పుట్టి భయము అభినివేశము ఇదాంధతామిశ్ర
మనఁబడును. అణిమాదులెనిమిది, లౌకికాలౌకికములగు శబ్దాదివిషయ
ములు పది; కావున మిశ్రాంధతామిశ్రములు పదునెనిమిదిగా గణింపఁబడు
చున్నవి. ॥శ్రుతి॥ భేదస్తమసోష్టవిధో మోహస్యచదశవిధో మహామోహః తామి
స్రోష్టాదశధాతథాంధతామిశ్రః। తత్త్వకౌముదిసూత్రం ॥శబ్దజ్ఞానాను
పాతీవస్తుశూన్యోవికల్పః॥ అనునట్లు శబ్దభేదముచేనగు జ్ఞానము ననుసరించి
బొడమి, తనచే గోచరించుపదార్థము వికల్పవృత్తి వాస్తవముగానిది. ఇందు
లకు నుదహరణము పురుషునిచైతన్యము అని వ్యవహరింతురు గాని, పురుషు
నికంటె భిన్నముగ చైతన్యము అవాస్తవము. ॥సూత్రభాష్యం॥ అభావప్రత్య
యాలంబనావృత్తిర్నిద్రా॥ అనునట్లు అభావమనగ, జాగ్రదాదివిషయప్రకా
శాభావము. ఇది ప్రకాశవిరుద్ధంబగు నావరణాత్మకాంతస్థమనస్సు ॥సూత్ర
భాష్యం॥ అను భూతవిషయాసంప్రమోషస్స్మృతిః॥ అనునట్లు అనుభవారూ
ఢంబులగు శబ్దాదివిషయములయొక్క సంస్కారము చెడకుండుట స్మృతి
యనఁబడును. ॥సూత్రం॥ అభ్యాసవైరాగ్యాభ్యాంతన్నిరోధః॥ అనునట్లు అభ్యా
సవైరాగ్యములచే అప్రమాణాదివృత్తులు నిరోధింపబడవలె ననుచిత్తమనది
పుణ్యమునైపు పాపమునైపు కూడ బ్రవహించును. కావున, నుభయతోవా
హినీ యచిత్తానది విస్తారముగ గైవల్యోన్ముఖమై వివేకవిషయమందాసక్తి
గలదియైయుండునో యది కళ్యాణవాహినీయని చెప్పఁబడును. ఏచిత్తనది సం
సారోన్ముఖమై యవివేకవిషయమం దాసక్తమగునో దానికి పాపవాహిని
యని పేరు. వైరాగ్యముచే విషయస్రోతస్సు నశింపజేయబడుచున్నది.
కాబట్టి యభ్యాసవైరాగ్యములు రెండింటిచే వృత్తులను నిరోధింపవలెను.
॥సూత్రం॥ తత్రస్థితౌయత్నోభ్యాసః॥ అనునట్లు రాజసతామసవృత్తిరహిత
మైన చిత్తము ఏకాగ్రతను గలిగియుండుటకు స్థితి యనిపేరు. ఇట్టిస్థితిని సంపా
దించుటకు, యమనియమాదిసాధనంబుల నావృత్తిజేయుట యభ్యాసమన
బడును. ॥సూత్రం॥ దృష్టానుశ్రవికవిషయవితృష్ణస్యవశీకారసంజ్ఞావైరా
గ్యమ్॥ అనగ స్త్రీలు, అన్నపానములు ఆధిపత్యము, మొదలగు దృష్టభోగ

ములందును, విముఖులై దేహరహితేంద్రియలయంబును, నవస్థయు, ప్రకృతోపాసనజన్యమగు, ప్రకృతిలయానస్థయు దోషదుష్టములనియు, హేయములనియు, పరిత్యజించి, యభ్యాసపరుండై యుండువానికి జనించు వశీకారము వైరాగ్య మనబడును. ఇది పూర్వవైరాగ్యమనియు పరవైరాగ్యమనియును రెండువిధములు వశీకారము. సంజ్ఞాపూర్వవైరాగ్యము గుణవైతృష్ణము పరవైరాగ్యము సత్త్వ ముద్రేకించి, తమస్సుపోయినను, రజోలేశములచే గళంకముజెందియున్న చిత్తమందు జనించెడు నీపూర్వవైరాగ్యము తౌష్టిక, సంజ్ఞల, ప్రకృత్యుపాసకులకుం గూడ గలుగును. ఈపూర్వవైరాగ్యముచే దౌష్టికలు ప్రకృతిలయమను నుత్కృష్టపదము, నొందుదురు. ॥సూత్రం॥ వైరాగ్యాత్ప్రకృతిలయస్సంసారోభవతి రాజసాద్రాగాత్॥ అని తత్త్వకౌముదీ గుణవైతృష్ణరూపంబగు పరవైరాగ్యము జ్ఞానప్రసాదమాత్రస్వరూపంబుగాని, వెనుక దానివలె నొకదానిని విషయీకరించి రాజసమైయుండదు. ఈవైరాగ్యముదయించునపుడు యోగి, నేను బొందవలసినదానిని బొందితిని. అవిద్యాక్లేశములు క్షీణించినవి. అవిచ్ఛిన్నమైన జననమరణాదిభవప్రబాధ విరమించినది. అని సంతసిల్లును. ఇట్టిజ్ఞానముయొక్క, పరమావధియే పరమవైరాగ్యము. దీనికి స్వాభావికకైవల్యము పరవైరాగ్యప్రధానమగు సమాధిఫ అమోఘమని చెప్పబడును. ॥సూత్రం॥ వ్యాధిస్త్యాన, సంశయప్రమాదాలస్యావిరతి, భ్రాంతిదర్శనాలబ్ధ, భూమికత్వానవస్థితత్వాని, చిత్తవిక్షేపాస్తేంతరాయాః॥ అనునట్లు యోగాంతరాయములు తొమ్మిది. చిత్తవృత్తులంతోగూడ నివియు, గలుగుచున్నవి. ఈఅంతరాయములు లేకుండ బూర్వోక్తచిత్తవృత్తులుండవు. వాతపిత్తశ్లేష్మాదిధాతువైషమ్యము, వ్యాధి, చిత్తమునకు గర్మోత్సాహశూన్యవస్త్యానము ఉభయకోటిజ్ఞానము సంశయము యోగసాధనంబుల భావింపకునికి ప్రమాదము కఫాదులచే శరీరమునకు దమోగుణముచే చిత్తమునకు గలుగు గురుత్వమాలస్యము చిత్తమునకు దెంపులేని, విషయసంప్రయోగమవిరతి, విపరీతజ్ఞానము, భ్రాంతిదర్శనము సమాధిభూమిలభింపకునికి యలబ్ధభూమిత్వము లబ్ధమగుచు యోగభూమియందు జిత్తమునకు, స్థైర్యము లేకుంకుట యనవస్థితి. ఈతొమ్మిది చిత్తవిక్షేపములనియు, యోగప్రతిపక్షములనియు యోగాంతరాయములనియు జెప్పబడును.

॥సూత్రం॥ దుఃఖదౌర్మనస్యాంగమే జయత్వశ్వాసప్రశ్వాసావిక్షేపసహాభువః॥ అనునట్లు- ఆధ్యాత్మికాదిదుఃఖమును, ఇచ్ఛావిఘాతజనిత చిత్తక్షోభరూపంబగు దౌర్మనస్యంబును అంగకంపహేతువగు నశక్తియు, బాహ్యవావ్యాతరాకర్షణరూపంబగు శ్వాసంబును అంతర్వాయుబహిర్నిస్సరణరూపంబగు ప్రశ్వాసమానంబును నివిచిత్తవిక్షేపములతోఁగూడ నుండును. విక్షేపరోధియగు సమాధిసిద్ధిగల చిత్తమునందివి యుండనేరవు. చిత్తప్రసాదన, సాధనములు- ఎవ్వియనిన ॥సూత్రం॥ తత్ప్రతిషేధార్థమేకతత్త్వాభ్యాసః॥ అని చిత్తవృత్తుల నిరోధించుటకు విక్షేపముల నివారించుటకు చిత్తము నేకాగ్రముగా జేయవలయును. ॥సూత్రం॥ మైత్రీకరుణాముదితోపేక్షాణాం, సుఖదుఃఖ పుణ్యాపుణ్య విషయాణాం భావనాతశ్చిత్తప్రసాదనమ్॥

అనగ సుఖమునొందుచున్న సకలప్రాణములయందు మైత్రియును దుఃఖితులయందు గరుణయును, పుణ్యాత్ములయందు సంతోషమును, పాపులయందు యుపేక్షయును భావించినచో శుక్లధర్మ ముత్పన్నమగును. అందువలన చిన్నతన ముత్పన్నమగును అనియున్నది. చిత్తము ఏకాగ్రత జెందును. అనగ శాంతినొందును.

॥సూత్రం॥ ప్రచ్ఛర్దనవిధారణాభ్యాం వా ప్రాణస్య॥ అనునట్లు, కోష్ఠ్య వాయువును నాసాపుటములద్వారా ప్రయత్నముచే బైకిగ్రక్కుట ప్రచ్ఛర్దనము ఇదియే రేచకమని వ్యవహరింపబడును. విదారణంబన బహిర్వాయువు నాకర్షించి లోపలపూరించి నిలుపుట. ఇది పూరకకుంభకరూపము. ఈరెండింటిచేతనైనను, చిత్తము ప్రసన్నంబై అనగ, స్వాధీనమై చిత్తవిశ్రాంతిగలిగి ఏకాగ్రస్థితిపదము నొందును. అనగ బ్రహ్మపదము నొందును. ॥సూత్రం॥ విషయవతీ వాప్రవృత్తి రుత్పన్నామనసః స్థితిని బంధనీ అనునట్లు విషయవతి యగు ప్రవృత్తి పుట్టినయెడల మనస్సును నిలుపును. విషయములనగ గంధాదులు; నాసికాగ్రమందు జిత్తమును నిలుపగా దివ్యగంధానుభవంబులగు అదిగంధవతియగు ప్రవృత్తి జిహ్వాగ్రమందు రసవతి, తాలువునందు రూపవతి, జిహ్వామధ్యమందు సరస్వతి, జిహ్వామూలమందుశబ్దవతి, విషయ సంజ్ఞలుగల యీగంధాదులయొక్క- నాసాగ్రాదిధారణములచేనగు సంవేదనంబులవలన, నీఅయిదు ప్రవృత్తులవలనను చిత్తమునకు స్థితిపదము గలుగును.

ఈపరివృత్తి లుత్పన్నములై సంశయమును వారించును. ఇవి సమాధిపరిజ్ఞకు ద్వారములగును.

ఇట్లు పతంజలిచిత్తవశీకారమున, యనేకసాధనములు చెప్పి తుదకు, పతంజలి యందు ॥యథాభిమతధ్యానాద్వా॥ యొద్దికన కిష్టమగునో దానిని ధ్యానించిన, ధ్యానమనగ సమాధి. బ్రహ్మాత్మైక్యయోగ సమాధి, గావున, చిత్తము స్థిరమైన బ్రహ్మపదము నొందునని చెప్పెను.

సమాపత్తి చతుష్టయమనగ వివరంబెట్టులనిన ।సూత్రం॥ క్షీణవృత్తి రభిజాతస్యేవమణేర్గ్రహీతృ, గ్రహణగ్రాహ్యేషు తత్స్థతదంజన తాసమాపత్తి॥

ఎట్లనిన స్ఫటికమణి యుపాస్యములగు జపాకుసుమాదులచే నుపయుక్తమైన వానిలో హితశిలాదిరూపములనొంది ప్రకాశించునట్లు అభ్యాసవైరాగ్యములచే చిత్తము క్షీణించిన, రాజసతామస ప్రమాణాదివృత్తులు కలదియును దేనినిధ్యానించుచుండునో దానియాకారము నొంది బ్రహ్మమైతానై భాషించునట్లు చిత్తమునకుగలుగు తదాకారప్రవృత్తి సమాపత్తి యనబడును. సమాపత్తి జీవాత్మ పరమాత్మలకు అభేదవృత్తి సమాపత్తియని సూత్రభాష్యం చెప్పుచున్నది.

సవితర్కసమాపత్తి నిర్విచారసమాపత్తి యని యీసమాపత్తులు నాలుగువిధములు. ఎవ్వియనిన ॥సూత్రభాష్యం॥ తత్రశబ్దార్థజ్ఞాన వికల్పై సంకీర్ణావితర్కాసమాపత్తి॥ యని చెప్పియున్నది—

1 నిర్వికల్పసమాపత్తి 2 సవిచారసమాపత్తి 3 నిర్విచారసమాపత్తి 4 సమాపత్తి అని నాలుగువిధములు సూత్రభాష్యమందు చెప్పియున్నవి. అవి యెవ్వియనిన—

1 సూత్రం॥ తత్రశబ్దార్థజ్ఞాన వికల్పైసంపూర్ణా సవితర్కా సమాపత్తి॥

అనగ శబ్దము అర్థము జ్ఞానము అను నీమూడింటికి అభేదాధ్యాస రూపంబగు వికల్పముచే వ్యామిశ్రమగు చిత్తసమాపత్తి సవితర్కసమాపత్తి యనంబడును.

2 సూత్రం॥ స్మృతిపరిశుద్ధా స్వరూప శూన్యేవార్థమాత్ర నిర్భాసా నిర్వితర్కా—ఇది నిర్వితర్కసమాపత్తి.

అనగ శబ్దసంకేతస్మృతి నివృత్తముగాగ సాకారమేమియు లేనియుంబోలె, నాలంబనమాత్రజ్ఞానము గలదియైనచో, అసమత్తి నిర్వితర్కమనం

బడును. ఘటాది ధర్మాభివ్యక్తిగల భూతసూక్ష్మములందు దేశకాల నిమిత్తాను భవంబులతో మిశ్రితముగా బోధము సమాపత్తి సవిచార యనంబడును. నీల పీతాదిసర్వప్రకారములచే ననవచ్ఛిన్నంబులై భూతసూక్ష్మప్రకృతికంబులై తదభిన్నాభిన్నంబులగు నణువులందుగలుగు సమాపత్తి నిర్విచారమనం బడును.

సూత్రం॥ తా ఏవ సబీజస్సమాధిః॥ అని. ఎట్లనగ, యీనాలుగు సమాపత్తులు, బహిర్వస్తుబీజముగా జనించును, గాన, సబీజసమాధు లనంబడును.

సూత్రం॥ నిర్విచారవైశారద్యేఽధ్యాత్మప్రసాదః॥ వీనిలో నాల్గవది యగు నిర్విచారసమాధిలో చిత్తము సుధ్యావరణముచే విడింబడి, ప్రకాశించుబుద్ధి, సత్వమునకు, రజస్తమోలేశములేని, స్వచ్ఛమైనస్థితికి, వైశారద్యమని పేరు. అపుడు యోగియొక్కయాత్మ ప్రసన్నమగును. ప్రత్యక్చేతనాధిగమంబు సిద్ధించును.

సూత్రం॥ ఋతంభరాతత్రప్రజ్ఞా॥ అని. ఆసమాధిలో బుట్టి ప్రజ్ఞ సత్యగోచరమగుటచే ఋతంభర యని యోగులచే వ్యవహరింపబడుచున్నది.

సూత్రం॥ శ్రుతానుమాన, ప్రజ్ఞామన్య, విషయావిశేషార్థత్వాత్॥ అనగ ఆగమానుమానములచే గలుగు జ్ఞానములు, సామాన్యధర్మవిషయములు, అటువలెగాక యీఋతంభరచే గలుగు జ్ఞానము విశేషవిషయమై యుండును.

సూత్రం॥ తజ్జస్సంస్కారోఽన్యసంస్కారప్రతిబంధీ॥ అనునట్లు ప్రత్యయనిరోధముచే సమాధియు, సమాధిచే ప్రజ్ఞయు, ప్రజ్ఞచే సంస్కారాతిశయమును జనించును. ఈఋతంభరచే జనించు సంస్కార మితరసంస్కారముల నణచివేయును. కాబట్టి—

సూత్రం॥ తస్యాపినిరోధే సర్వనిరోధాన్నిర్బీజస్సమాధిః॥ అనగ ఇట్లు సకలేతరసంస్కారములను బుట్టించు నిర్విచారసమాధిసైతము విరుద్ధముకాగా, సర్వవృత్తులు విరుద్ధము లగును. కావున నిది నిర్బీజసమాధియని యున్నది. ఈసమాధిలో బ్రత్యక్చేతనాధిగమ మగును. దీనికే యసంప్రజ్ఞాతసమాధియని పేరు. ప్రథమకల్పకుడు, మధుభూమికుడు, ప్రజ్ఞాజ్యోతి, అతిక్రాంతభావనీయుడు అని యోగులు నాలుగుతెగలవారు. వీరిలో మొదటివానికి పరచిత్తాదులను గోచరించుజ్ఞానము వశమైయుండదు. రెండవవాడు

ఋతంబరప్రజ్ఞ గలవాడు. మూడవవాడు భూతములను, యింద్రియములను జయించినవాడు. నాల్గవవాడు పరమవైరాగ్యసంపన్నుడు. ఇట్లు సర్వవిషయములయందు విరక్తిగల పురుషశ్రేష్ఠునకు క్లేశబీజము లన్నియు నిర్దగ్ధశాలిబీజములవలె ॥శృతి॥ అగ్నితద్గ్ధంయథాబీజం శాఖాపల్లవవర్జితం జ్ఞానదగ్ధం తథా యోగీ పునర్జన్మ నవిద్యతే॥ అని యున్నది. నిర్దగ్ధమువలె మరల నంకురింపవు. మొక్కమొలవదు. పునరావృత్తి లేదు. కాబట్టి—

ఇవన్నియు, మనస్సుతోగూడ నస్తమించును. అపుడు నిరుపప్లవముగు వివేకఖ్యాతిపరిపాకమునొందుటచేత కృతకరణీయములు పురుషార్థశూన్యములు నగు గుణములకు స్వకారణమైన, ప్రధానమందు లయముగలుటయే కైవల్యము. ఇట్టి చిత్తశక్తియొక్క స్వరూపప్రతిష్ఠయే చిచ్ఛక్తియొక్క స్వరూపము శరీరముయొక్కప్రతిష్ఠయే కాని వేరుకాదు. చికిత్సాశాస్త్రము రోగమనియు, రోగహేతువనియు, ఆరోగ్యమనియు, భేషజమనియు చతుర్వ్యూహమైనట్లు యోగశాస్త్రము సంసారము సంసారహేతువు మోక్షోపాయమని నాలుగువిధములు. సంసారము దుఃఖమయము, ప్రధానపురుషసంయోగము, సంసారహేతువు దాని యాత్యంతికనివృత్తిమోక్షము. సమ్యక్దర్శనము మోక్షోపాయము.

పతంజలి యోగసూత్రమందు ప్రతిపాదించిన యోగమిది॥ సాంఖ్యయోగౌపృథగ్బాలాః ప్రవదంతినపండితాః॥ ఏకమప్యాస్థిత సమ్యాగుభయోర్విందతేఫలమ్। యత్సాంఖ్యైః ప్రాప్యతేస్థానం తద్యోగైరపిగమ్యతే॥ ఏకం సాంఖ్యంచ యోగంచ యపశ్యతిసపశ్యతి॥ అనగా, సాంఖ్యము, యోగము వేరని పండితులట్లనరు. ఒకదానియందు జ్ఞానముగలవాడు, రెండింటియొక్క ఫలమును బొందును. సాంఖ్యజ్ఞానముచే బొందదగు. పదవి యోగముచేగూడ లభ్యమగును. సాంఖ్యయోగ మొక్కటియని తెలిసికొనువాడు తత్వము నెరింగినవాడు. గీత॥ 5 వ అధ్యాయము॥ సాంఖ్యము యోగము నొక్కటియే, యోగమనగ కొంచెము మార్పునెంచబడినది. సాంఖ్యమనగ ॥సూత్రం॥ క్లేశకర్మవిపాకా శయైరపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః। క్లేశకర్మవిపాకాశయ సంపర్కరహితుడగు, పురుషవిశేషుడు ఈశ్వరుడనియు, ॥సూ॥ స్వయేవపూర్వేషా మపిగురుః! కాలేనానవచ్ఛేదాత్॥ అతడు పూర్వగురువులగు బ్రహ్మాదులకుగూడ గురువు కాలావచ్ఛిన్నుడు ॥సూ॥ తస్యవాచకః ప్ర

ణవః॥ అతనుచెప్పునది ఓంకారము ॥సూత్రం॥ తత్రనిరతిశయం, సర్వజ్ఞబీజం। ఆయీశ్వరునియందు అతీతానాగతీ ప్రత్యున్న ప్రత్యేకసముదాయాతీంద్రియంబులగు విషయములను, గోచరించు సర్వజ్ఞమగు జ్ఞానముగలదు. ।సూ॥ తపస్స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని, క్రియాయోగః। కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సుప్రణవ జపవేదాంతచింతా పారాయణాది రూపంబగు స్వాధ్యాయంబును ఈశ్వరునియందును, స్వకృత, సర్వకర్మార్పణమును యోగసాధనంబులగు క్రియాయోగంబు లనబడును. ఇట్లు పతంజలి, అవిద్యాగంధారహితుడు సర్వజ్ఞుడునగు నొక ఈశ్వరు నొప్పుకొని, యోగాభ్యాసపరుడగువాడు దానోనరించు, సర్వకర్మముల సమర్పించుట, యోగనిష్పత్తికి సాధనమని చెప్పబడెను ।సూత్రం ॥ఋషిం ప్రసూతం, కపిలం మహాన్తమ్।

శృతి॥ ప్రత్యయభిజ్ఞాయ మానమహాత్మ్యంబును, భగవదంశావతీర్ణుండును [illegible]ంద్రియ జ్ఞాననిధియు, నగు కపిలాచార్యుడు సాంఖ్యసూత్రమందు ప్రత్యక్షాది ప్రమాణముల లక్షణముల జెప్పుచు ।శృతి। యత్సంబద్ధం సత్ తదాకారోల్లేఖి విజ్ఞానం, తత్ప్రత్యక్షమ్। అని ప్రత్యక్షమును నిరూపించి ॥శృతి॥ యోగినామ బాహ్యప్రత్యక్షాత్వాన్న దోషః। ఇంద్రియైక ప్రత్యక్షమే యిచట మాకులక్ష్యము. యోగిప్రత్యక్షము బాహ్యమగుటచే దానియందు అవ్యాప్తిలేదని విచారించెను.

ఈప్రకరణమందు నిత్యుడైన యీశ్వరుని ప్రత్యక్షము, సన్నికర్షాజన్యము గాన్పున దానియందు అవ్యాప్తి సంభవించునని, పూర్వపక్షముచేసి ।శృతి॥ ఈశ్వరాసిద్ధేః॥ ఈశ్వరసద్భావమందు దోషములేదని, సమర్థించెను. తరువాత ॥సూ॥ ముక్తబద్ధ యోరన్యతరాభావాన్న తత్సిద్ధిః॥ భవమభిమతేశ్వరుడు, క్లేశాదిముక్తుడా తద్బద్ధుడా యెట్టివాడైన యీశ్వరుడైయుండుట కుదరదు. ॥శృతి॥ ఉభయదాప్య సత్కరత్వం॥ ముక్తుడయ్యెనేని ప్రయోజకరాగాభిమానాదులు లేనివాడగుటచే కేవలము సమర్థుడు అని ప్రతిపాదించెను. ఇందువలననే సాంఖ్యమునకు నిరీశ్వరసాంఖ్యమనియు యోగమునకు సేశ్వరసాంఖ్యమనియు వ్యవహారము కలదు. ఈశ్వర నిర్వ్యాపేక్షముగాం బ్రకృతియే జగత్తు సృష్ట్యాదులనొనర్చునని, సాంఖ్యుల సిద్ధాంతము. లోకములో నులి, బాడిత, మొదలగుపనిముట్లు చేతనాధిష్ఠితములైనచో పనిచేయనేరవు. అట్లే

యచేతనమగు, ప్రధానముచేత ననధిష్ఠితమై మహదాదికార్యముల జేయుట కెట్లు సమర్థమగును అని ప్రశ్నించితివేని, వినుము చెప్పెదను.

తత్వకౌముదికయందు॥ ॥శృతి వత్సవివృద్ధినిమిత్తం క్షీరస్యయథాప్రవృత్తిరజ్ఞస్యపురుషవిమోక్షనిమిత్తం యథాప్రవృత్తి ప్రధానస్య॥ యన్నట్లు జడపదార్థమగు క్షీరము శిశువృద్ధికొరకెట్లుమాతృస్తనమందు, యుక్తకాలములో ప్రవర్తించునో, అచేతనమగు జలము లోకోపకారముకొరకెట్లు ప్రవర్తించునో అట్లెయచేతనమగు, ప్రకృతిచేత తనధిష్ఠితమయ్యును, పురుషుని యొక్క పురుషార్థముకొరకు బ్రవర్తిల్లునని తెలుసుకొనవలయును. ప్రత్యగ్యధిష్ఠానమగు, నీశ్వరుండుండక తప్పదంటివేని, వికల్పానుపపత్తావలన నీశ్వరసద్భావము కుదరదు. ఎట్లనగ, అతడు సృష్టికంటె ముందు, కరుణతో బ్రవర్తించునా. సృష్టి యుత్తరకాలమందా మొదటివికల్పమందు, జీవులకు శరీరాద్యభావముచే దుఃఖప్రహాణేచ్ఛచే యుపపన్నముగాదు. రెండవవివేకమందు అన్యోన్యాశ్రయదోషము సృష్టికారుణ్యము చేతనమైనప్రధానముచేత నాధిష్ఠితమయ్యును మహదాదిరూపముగా, బరిణమించి పురుషునియొక్క భోగమోక్షములకొరకుఁ బ్రవర్తించును. నిర్వ్యాపారమగు అయస్కాంతము యొక్క సాన్నిధ్యమువలన, లోహమున కెట్లు వ్యాపారముగలుగునో యట్లె నిర్వ్యాపారుడగు పురుషునియొక్క సాన్నిధ్యమువలన జడమైన ప్రధానమునకు వ్యాపారముగలుగుచున్నది. ప్రకృతి పురుషసంబంధము గంధసంబంధమువలె పరస్పరాపేక్షనిబంధనము భోగ్యమగుటచే, ప్రకృతి భోక్తయగు పురుషు నపేక్షించును. పురుషుడును తనకు, ప్రకృతికిగల భేదమును తెలిసికొనజాలనివాడగుటచే బుద్ధిఛ్ఛాయాపన్నుండై తద్గతమగు దుఃఖత్రయమును వారించుకొనుచున్నవాడై కైవల్యమును గోరును. ప్రకృతి పురుషవివేకములేనిది. జడమైనది దేహము, గనుక కైవల్యము సిద్ధింపదు గావున, గైవల్యముకొరకు పురుషుడు- అనగ, ఆత్మప్రధానము నపేక్షించును. ప్రకృతిపురుషసంబంధము గంధసంబంధమువంటిది. ఒకసొట్టవాడు, నొక గుడ్డివాడును అధికసంబంధముతో మార్గమందు బోవుచు దైవవశమున సార్థకమునుండి తప్పిపోయి యిట్టట్టు మెల్లమెల్లగ సంచరించుచు యాదృశ్ఛికముగా, నుభయులు కలుసుకొనగ వారిరువురిలో గుడ్డివాడు, సొట్టవానిని వీపుపై నెక్కించుకొని నడువ సమకట్టగఁ గన్నులున్నవాడు అంధుని ఇటు తిరుగు అటుమరలుమని, చెప్పిచెప్పి నడిపింపగా

తుదకు ఇరువురు గంతవ్యస్థానమును పొందినట్లుగ జడమగు ప్రకృతి చేత నసంబంధమువలన, స్వర్గాదికార్యములను నిర్వహించును. ఈయర్థ మీసాంఖ్యకారికయం దుపపాదింపబడినది. ।శ్రుతి। పురుషస్యదర్శనార్థం కైవల్యార్థంతథా ప్రధానస్య పంగంధవదుభయోరపి, సంబంధస్తత్కృత స్సర్గః ప్రకృతి పురుషార్థముకొరకు అనగ స్త్రీపురుషులకొరకు క్షేత్రికొరకు ప్రవర్తించుట తగియున్నదిగాని కొసకు దాని నివృత్తి యెట్లు ప్రపన్నమగును. అని శంకించినచో భర్తృగుప్తదోషయగు స్వైరిణి మరల భర్తృసన్నిధికి రాజాలని భంగిని సభయందు నాట్యము జేసిన నర్తకి, కృతార్థురాలై సభను విడచి పైకి బోవునట్లును, ప్రకృతిగూడ పురుషునిచే జూడబడినదియై నివర్తించుననుటకు దిగువవ్రాసిన ప్రకారమే ప్రమాణము యెట్లనిన- ।శ్రుతి॥ రంగస్యదర్శయిత్వానివర్తతే నర్తకీ యథానృత్యాత్॥ పురుషస్యతథాత్మానం, ప్రకాశ్యవినివర్తతే ప్రకృతిః॥ ఇది సాంఖ్యసిద్ధాంతమందు, యీప్రకారముగ చెప్పియున్నది. ఇట్లు సాంఖ్యశాస్త్రము యోగము యీరెండిటిలో ఈశ్వరనిర్వ్యపేక్షముగా ప్రకృతిపురుష వివేకఖ్యాతివలననే, మోక్షమని సిద్ధాంతము. కపిలాచార్యుడు ప్రమాణచర్చలయందు ।శ్రుతి ఈశ్వరాసిద్ధేః॥ ఏప్రమాణముచేతను ఈశ్వరుడు సిద్ధింపడనెనుగాని విజ్ఞానభిక్షువు చెప్పినట్లు ।శ్రుతి॥ ఈశ్వరాభావాత్॥ అని సూత్రములు వ్రాయలేదు. పతంజలియోగమందు యీశ్వరు డిట్టివాడని నిరూపించి మన మొనర్చెడు సర్వకర్మలనతనియందర్పించుట యోగనివృత్తిసాధనమని జెప్పెను. ఇదియు కపిలపతంజలిసిద్ధాంతముల కన్న యీమత్తుభేదము. ఇట్లు న్యాయవైశేషికములందు పూర్వోత్తరమీమాంసలనుగూడ నీషద్వాంతరభేదము లున్నను పరస్పరసంబంధములైయున్నవి. వాఙ్మయచరిత్రమునుబట్టి యాలోచింపగ యీమత్తుదర్శనములు సూత్రరూపముగా, సంగ్రంథితములైన కాలమందె యుత్పన్నములైనవని మనము తలంపగూడదు. గౌతమునికంటె ప్రాచీనముగా న్యాయము, కణాదునికంటె ముందుగ వైశేషికమునట్లె యితరదర్శనము సూత్రకర్తలకంటె ముందుగా నితరదర్శన సిద్ధాంతములు అనాదికాలమునుండి, సంప్రదాయపరంపరాప్రాయములై లోకమందు, ప్రవర్తించుచున్నట్లు యీసూత్రగ్రంథములయందుదాహృతములైన, ప్రాచీనమైన తమ ఋషిమతములవలన దెలియబడుచున్నది.

ఈరీతిగా వాఙ్మయచరిత్ర విమర్శవలన నీయోగము కూడ అనాది గా లోకమందు ప్రవర్తించుచున్నట్లు గ్రంథనిదర్శనమువలన గానవచ్చుచు న్నది కాబట్టి యీసాంఖ్యయోగములు రెండున్ను సనాతమైనవి గావున- యిప్పటికి గూడా ప్రవర్తింపబడుచున్నవి

ఈ ఆతత్వశృతిస్మృత్యోపనిషత్ సూత్రపతంజలి గీతాయోగశాస్త్ర ములచే విచారించిన హంశమేమనగా,

నిర్గుణబ్రహ్మము యెట్టిదనిన

॥ శృతి ॥॥ అనంతప్రవిష్టాశ్శాస్తా జనానాం సర్వాత్మా ॥
తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్ ॥
తదనుప్రవిశ్య । సచ్చత్యశ్చాభవత్ ॥
సత్యంచానృతంచ, సత్యమభవత్ ॥
సత్యచానృతంచ, సత్యమభవత్ ॥

అను మొదలగు శృతులును జెప్పునట్లు సర్వప్రకారత్వమున నంతట ను నిండియున్నట్టియు, హేయగుణవర్జితుడు నగు, పరమాత్మ ॥ శృతి ॥ జగ త్సర్వం శరీరంతే స్థైర్యంతే వసుధాతలం ॥ ఏకమేవాద్వితీయం బ్రహ్మ ॥ అని యున్నది. పరమాత్మకార్యకారణ రూపములచేత, సమస్తము తానైయె యు న్నవాడు, నొక్కటియై పరమై హేయప్రత్యయనీకానేక కళ్యాణగుణ విశి ష్టుండై యుండుటచేత, సర్వోత్కృష్టమైనదియు అలౌకమైనది ॥ శృతి ॥ యస్యకించద్భహిర్నాస్తి కించదం ॥ తఃకియన్నచ, యస్యలింగం ప్రపంచం వా, బ్రహ్మైవాత్మానసంశయః ॥ యనుటచేశృతి ॥ ప్రపంచసంమంధమైన సు ఖదుఃఖాదులులేనిదియైనదని- తాత్పర్యము ॥ కేవలం, ఆనందం ॥ శృతి ॥ ఆ నందో బ్రహ్మ । తివ్యజానాత్ ॥ ఆన్యోంతర ఆత్మానందమయః ॥ అను మొ దలగు శృతులవలన, నిరతిశయానంద స్వరూపము, సంతతాస్పందమైయున్న ది ॥ శృతి ॥ స్థైర్యేణ హిమవానివా । యనుటచేత, స్థైర్యగుణముచేత యెన్ని యిడుములు వచ్చినప్పటికి చెలింపనిదియైయున్నది ॥ శృతి ॥ పద్మకందం- గురుం వందే ॥ శృతి ॥ యస్యనిశ్వతిం వేదాః, శాస్త్రయోనిత్వాత్ ॥ అను మొద లగు ప్రమాణములవలన, వేదములనియెడు తామరలనెడు కలవలకు దుంప మూలకందం మూలకారణం మూలదుంపయై యున్నది- గావున-

సారమై ॥గీతావచనాత్॥ ఉత్తమపురుషత్ స్త్వన్యః పరమాత్మేతు-దాహృతః॥ గీతావచనమువలన సర్వోత్తమమైనదియు నైయున్న పరబ్రిహ్మం తనకన్న వేరొండువస్తువ లేదయు, పరాత్పరమైన ఉత్తమ పరమపురుషస్వరూపమైనది- త్రికాలత్రయాబాధ్యమై ॥శ్రుతి సత్యం జ్ఞానమనంతం బ్రిహ్మా బను ॥శ్రుతి॥ వలన సత్యస్వరూపమైనదియు, మహాప్రళయకాలమున, సమస్తలోకములను తనలో వ్యక్తరూపమున నుండకపోవుటచేత నిష్ప్రపంచమనియు, అంతటను వ్యాపించిన దివ్యతేజోమయుండై యున్నది. ॥శ్రుతి॥ యతోవా ఇమానిభూతాని జాయంతే యేనజాతాని జీవంతి, యత్ప్రయంత్యభిసంవిశంతీతి॥ యను మొదలగు శ్రుతులచే సమస్తలయములకు మూలకారణమైనదియు మాయతనకు వశమైయుండుటచేత ఆమాయ యొక్క సంబంధము లేనిది గాపునే సంసారసంబంధము లేనిది సుఖదుఃఖములు లేని ఐశ్వర్యమయినదియు, నైష్కర్మ్య కర్మస్వాప్యవ్యనిర్గుణ బ్రిహ్మనుగును గాబట్టి ఆబ్రిహ్మము మాయాగుణసంబంధము లేనిది. ॥శ్రుతి॥ భీషాస్మాద్వాతః పవతే భీషోదేతిసూర్యః భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ॥ యను శ్రుతిచే సర్వనియంతయు స్వయంప్రకాశమనుటచేత తనకు ఆపరబ్రిహ్మమునకు వేరొకదానివలన వణుకుట లేనిదియు నిష్క్రియము, నిష్కాపము, నిష్కల్మషము ॥శ్రుతి॥ ఏకంఅద్వైతం నిష్కళంనిష్క్రియంశాంతం॥ అనుశ్రుతిచేత మాయాసంబంధమగు కపటము లేకపోవుటచే అనగ యిచ్ఛయనేసృష్టికోరిక లేక స్వార్థ్వరేఖో బిందుకళాస్వరూపమై ఆకళలోనిష్కళమై ఆనిష్కళతానై తానే ఆపరబ్రిహ్మమై నైష్కర్మ్యము కర్మరహితమై ఆకర్మమై . సృష్టియనే కోరిక లేనిదై-వుత్పత్తిస్థితిలయములు లేనిదియైయున్నచో నిష్కళ కళారహితమై ॥శ్రుతి॥ కళాస్యాత్కపటేపిచ అనునిఘంటువుచే కళాశబ్దమిచట కపటము అనగ కళయందు గుణసామ్యావస్థయుండుటచేతను మనోభింపునకూడియుండుటచేతను కపటవాచకమైనది, గాపున నిష్కళంకము త్రిగుణాతీతమైనదియు, మాయాకళంకము లేనిదై ॥సర్వంవిష్ణుమయం జగత్॥ యనుటచేత ఇదివికువనిగిఇదివిమువరానిది యనుభేదము లేనిది ॥శ్రుతి॥సత్యజ్ఞానమనంతంబ్రహ్మ ॥ఆనందోబ్రహ్మేతివ్యజానాత్॥ మొదలగు శ్రుతులచేత తనస్వరూపము ఆనందస్వరూపమగు పరబ్రిహ్మముయొక్క మూలప్రకృతివలన గలిగిన మహదాది కార్యకరణ సంఘాతమునకు మూలకారణమైన చైతన్యశక్తికి నియామకమగు ప్రకాశ

ము నగుటచేత మూలాధారమైనదినైన జీవులయట్లు అజ్ఞానావచ్ఛిన్నరూపమైన లింగశరీరములేనిదియు, కారణదేహోపాధికంబగుటచే సూక్ష్మశరీర విహీనమైనదియునై, నిఖిలజగద్వ్యాపారమునకు సాక్షియైనదియు సాధారణముగ జీవులకు, జాగ్రదవస్థయందు, స్వప్నావస్థయందును దెలివిగలుగుటయు సుషుప్త్యవస్థలో నేమియు దెలివిలేనట్లును, దోచబడుటయు గలదు. ఐతే సుషుప్త్యవస్థయందు సాక్షిచైతన్యము లేకపోవుట లేదు. నేను సుఖముగ నిద్రించితిని. అప్పుడు పనియేమియు నెరుగను అని గాఢనిద్రనుండి లేచినవాడనుకొనును. కావున సుషుప్తికాలీనమగు నేనేమియు నెరుగననే నజ్ఞానమునకును సుఖమునకును, సాక్షియగు చైతన్యము, అప్పుడున్నది లేదని దోచినప్పటి యజ్ఞానసుఖములు, స్మరణకురావు. అనుభూతముగాని దానిస్మృతి యెన్నడును గలుగదుకనుక సుషుప్తియందు సాక్షిచైతన్యమునకు సంసారదోషసంపర్కము లేనిదియు దేశకాలవస్తుకృత పరిచ్ఛేదనము లేక, సర్వవ్యాపకమైయున్నది. ॥ శ్రుతి ॥ కార్యోపాధిరయంజీవః । కారణోపాధి యీశ్వరః। కార్యకారణతాంహిత్వా పూర్ణబోధోవశిష్యతే॥ కారణశరీర ముపాధిగగలుగుటంజేసి లింగశరీరసంబంధము లేనిదియు తనకు తానెరుంగుచున్నది తనకు కానలసినదిగాని, కానరానిదియుగాని, లేదని చెప్పియున్నది—గాబట్టి శ్రుతి ॥ యతోవాచో నివర్తంతే అప్రాప్యమనసాసహ ॥ అని శ్రుతివలన యవాంగ్మానసగోచరమగు నాబ్రహ్మము, అనవధికాపరిమితవైభవోజ్వలమగుటచే నీవస్తువనిగాని యీవస్తువనిగాని దీనినిబోలియుండుననిగాని దానింబోలియుండుననిగాని యింతపరిమితనిగాని ఇంతపరిమితిగలదనిగాని, చెప్పుటకు వీలులేనిది. ఇట్లు ॥ శ్రుతి ॥ నతత్రచక్షుర్గచ్ఛతి నవాగ్గచ్ఛతినో మనోనవిద్మోనవిజానమః యస్త్వవిజ్ఞానవాన్ భవత్యమనస్కః సదాశుచిః నసతత్పదమాప్నోతి ॥ మొదలగు శ్రుతులను బట్టి యజ్ఞానోపహితమగు నాత్మకు బ్రహ్మస్వరూప మగోచరమైనను ॥శ్రుతి॥ యస్తువిజ్ఞానవాంభవతి॥ శ్రుతులవలన శమదమాది సాధనసంపత్తిగలిగిన యింద్రియనిగ్రహముగలవాడై శ్రవణమనననిదిధ్యాసనతత్పరుండైన జ్ఞాని భ్రమరకీటక న్యాయమున నిరంతరాభ్యాసవశమున పరమాత్మతాదాత్మ్యము నొందు ॥శ్రుతి॥ యస్సర్వజ్ఞ సర్వవిత్ అను శ్రుతి॥ ప్రమాణమువలన, సర్వజ్ఞత్వాది గుణములగు పరమేశ్వరుని యోగమున సర్వము నెరుంగుచుండును, అట్టి సర్వసాక్షి చైతన్యమే పరబ్రహ్మము

శ్రుతి॥ సర్వం ఖల్విదం బ్రహ్మ। శ్రుతులచేత సర్వం విష్ణుమయం జగత్॥ శ్మృతులవలన ॥శ్రుతి॥ విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేనస్థితో జగత్॥ శ్రుతినిబట్టి పరమాత్ముఁడే శరీర, శరీరిభావమున జగద్రూపుఁడైయున్నాఁడు గాబట్టి శ్రుతి॥ ప్రకర్షేణమహదాదికార్యకరణసంఘాతం। కరోతీతిప్రకృతిః॥ మహాతత్వము మొదలగు కార్యకరణసంఘాతమును జేయునదిగాన ప్రకృతియనబడు. ప్రవృత్తిచేత, ప్రకృతిశబ్దవాచ్యమగుమాయ యజ్ఞాన . అజ్ఞానమునకు విలక్షణమునైనది చెప్పబడుటచేత- యనాదిమూలమాయ ॥శ్రుతి॥ అహీనమూలజ్ఞప్తికళామాత్రశరీరంబనే మూలప్రకృతియనే మూలమాయకు ॥శ్రుతి॥ మూలాభావమిదంజ్ఞాతుంనశరీరం॥ బనిశ్రుతులు చెప్పుచున్నవి. అనాదిమూలమాయ మొదలు, లేనిమాయశక్తి తనకన్నాభిన్నముగానిది మాయ పరమాత్మకన్న మేలైనదియు పైజెప్పబడినరీతి తనుయెందుకు యెంచకూడదు గాబట్టి — యెంచవలయును. ఇదివరకే సర్వజ్ఞులైన మహాఋషులు పరమాత్మవిచారణచేయుచు మాయాస్వరూపము పరమాత్మకంటె వేరైనది వేరుగానిది నిర్ణయించుటకు శక్యముగానిది యని చెప్పిరి గాబట్టి తనసంబంధమైన మాయారూపమనగు తమస్సు సస్వరూపానుభవజ్ఞానలక్షణమగు చూడ్కిచే జూచిన జననమరణాది బహుదుఃఖభూయిష్టంబగుటచే గహుతుచ్ఛమై విడనాడదగియున్నది. అనేక పెక్కుయుక్తులనుబట్టిచూచినచో నిది యిట్టిదని నిశ్చయించుటకును, విలులేదనియును, లోకవ్యవహారమునుబట్టిచూచిన తుదిలేనిదియునై యున్నది. శ్రుతి॥ నిర్మూలమేతథాజ్ఞానశరీరం। మూలాభావః॥ కావున, బ్రహ్మదులకైనను నీ మాయాస్వరూపము అగమ్యము గావుననే మమమయాదురత్యయా యని యున్నది. మరియు మహాజ్ఞానులు విక్షేపశక్తినిమీరి అసంభావన విపరీతభావనలేక మిక్కిలిబలపడి భేదములేని స్వరూపానుభవజ్ఞానవిలోకనముచేత ॥శ్రుతి॥ పూర్ణమథఃపూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం। పూర్ణస్యపూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే॥ యన్నట్లు గుణత్రయాతీతమైనట్టియు బరబ్రహ్మమునైన తన్నుతా తెలిసి నిజమునుగ్రహించినతోడనే మాయనశించునో తనసంబంధమైన మహామాయాశక్తి అదియేయని ప్రమాణము లున్నవి.

ఇంతియేగాక యీమాయ ॥శ్రుతి॥ అజామేకాంలోహితశుక్లకృష్ణాం॥ అను మొదలగు ననేకసమూహావసమనియును నీళ్లయొక్కసమూహము కొలననియును బలుకబడునట్లు అనేకవిధములుగాతోచుచున్న జీవులయందలి యజ్ఞాన

మంతయు గలసినది. మూలప్రకృతికి శ్రామాత్రశరీరమనే అనాదిమూలమాయ శృతి॥ అజామేకా మొదలగుశృతిచే నుత్పత్తి స్థితిలయములులేని మహామాయప్రపంచమునకు వ్యక్తిగలిగినప్పుడు నుత్పత్తి స్థితినాశనములు గలదియునై యున్నది. కావున జననమరణాది షడ్భావవికారములులేక అద్వితీయమగు పరబ్రహ్మమునకే ఆవికృతిగలుగదోచునట్లు యున్నది. శృతి॥ ఊర్ణనాభిర్యథాస్వాంగతత్తూన్ శృజతివైతథా నిమిత్తోపాదాన। హేతుక్ జీగతః పరమేశ్వరః॥అనునట్లుసాలెపురుగు తన అవయవములనుండినన్ని దారములను శృజింపుచు నాదారములకు నిమిత్తకారణము నుపాదానకారణము దానెయగునట్లున్ను మరియును నీజగత్తునకు కార్యకారణహేతువై సంఘాతమెల్ల తానై యున్నది. కాబట్టి గురుస్వరూపం పరబ్రహ్మస్వరూపం ॥శృతి॥ అథపరాయయాత దక్షరమధిగమ్యతే అపరాయ ర్వేదో ఋగ్వేదోస్సామవేదోథర్వవేద శిక్షాకల్పోవ్యాకరణం నిరుక్తంఛందోజ్యోతిషమితి॥ అనుశృతిచే బ్రహ్మకాండ పరావిద్యయనియు, కర్మకాండ అపరావిద్యయనియు చెప్పబడుచున్నది గాన నీరెండువిద్యలకును అధిపతియగు పరమాత్మగాన మెరుంగవలయును. కొందరుమనుష్యులు గురుబ్రహ్మ గురుశ్శంభుః గురుర్దేవో జనార్దనః అనుటచేత మరికొందరు ॥శృతి॥ హిరణ్యాం స్వర్ణమయాండంగర్భస్యుత్పత్తిస్థానమస్య॥ అను వ్యుత్పత్త్యర్థమునుబట్టి బంగారు వికారమగునండము పుట్టుపుట్టగాగల వాడు గాన చతుర్ముఖబ్రహ్మ హిరణ్యగర్భుడనబడును గావున యిందుకు ॥శృతి॥ తదండమభవద్దైమం। సహస్రాంసుసమప్రభం తస్మిన్ జజ్ఞేస్వయం బ్రహ్మ సర్వలోకపితామహః॥ అనిమనువు మరియు ॥శృతి॥ హిరణ్యగర్భసమవర్తతాగ్రే॥ అనుశృతి హిరణ్యగర్భుడే యాదిదేవుడు అనికొందరభిప్రాయము. మహా విరాట్పురుషుడు ॥శృతి॥ భూఃపదౌయస్యనాభిర్ద్యౌయత్॥ అనుమొదలగు శృతి॥ సహస్రశీర్షాపురుష సహస్రాక్షసహస్రపాత్॥ అనుమొదలగు శృతుల వలన సమస్తప్రపంచస్వరూపుడగు విరాట్పురుషుడే పరదైవమునే గురువని కొందరు, ఈభుప్రభుడంచు కొందరు ॥శృతి॥ ఇంద్రోమాయాభిఃపురుషరూపఈయత॥ ఇతిశృతి ప్రమాణవాదముచే సాధింపుచుందురు. కొందరు గణాపత్యులనియందురు ॥శృతి॥ గణానాంత్వాగణపతింగ్ హవామహేకవిం, కవీనా॥ యని చెప్పుదురు. ఆయావుపాస్తినిబట్టి ఆయాదేవతను ఆచరింతురుగాబట్ట తానేగురుస్వరూపమైన పరబ్రహ్మమని తెలుసుకొనజాలరు గావున—

తన్నుతాదెలసి, తాను కేవల పరబ్రహ్మముగా నెరింగి, తనయందారోపిత మైన కేవల మూలప్రకృతి ॥శ్రుతి॥ ప్రాణాక్షేత్రజ్ఞరూపేణు ధారయత్ జీవవృచ్ఛతే యని జీవశబ్దవాచ్యమగు దేహాదికమునందు నభిమానముగల జీవుడనబడెనునా అవిద్యయందు, ప్రతిబింబించిన, ఆత్మ, అవిద్యావశుడై పంచీకృతభూతసంబంధమైన, రక్తమాంసమేధోమజ్జాస్థి భూయిష్టమయిన స్థూలశరీరముయొక్కయు అపంచీకృతభూతసంభవమై కర్మపాశబద్ధమగు సూక్ష్మశరీరముయొక్కయు, సంసారములచేత భావించి, నిత్యము, అత్యంత మోహావిశిష్టమగు వ్యాపారములతో నీసంసారచక్రమునుండి కడతేరలేక దిర్మ్మరుచుండును. కావున, వ్యక్తావ్యక్తరూపమ సమస్త ప్రపంచసృష్టికిని నామరూపాత్ములకును సాక్షియగుచు పరమాత్మ యొప్పుచుండును గాబట్టి సర్వద్రష్టయగు నా పరమాత్మ ॥శ్రుతి॥ భిద్యతే హృదయగ్రంధిశ్ఛిద్యంతే సర్వసంశయాః॥ అనునట్లు వికల్పములును లేనివాడును ప్రకృతి, వికృతి, రూపములగు సకలపదార్థములయొక్క సంపర్కము లేనివాడును జననమరణాదిక రూపములైన భావవికారములు లేనివాడును, స్వజాతి విజాతి, స్వగతభేదములు లేనివాడును, అపరిచ్ఛిన్నుండును, సర్వావస్థస్వరూపుడైన పరమాత్ముడనియు, సర్వాంతర్యామియగుటచే బ్రహ్మమనియు అఖండమై అంతటను నిండియున్న శుద్ధచైతన్యమైనదియు ప్రమాణములున్నవి ॥శ్రుతి॥ వాచారంభణం వికారో నామధేయః మృత్తికేత్యేవసత్యం॥ అనుటచే మూకుడు, కడవ, మొదలగు మృణ్మయపాత్రవిశేషముల యాయాపేరులను, నాకృతులను, విడచినచో మట్టియొక్కటియే కొరవడినట్లు అవిద్యాప్రతిబింబితమగు జీవచైతన్యముయొక్కయు మాయాప్రతిఫలితమగు, యీశ్వరచైతన్యముయొక్కయునైన, స్థూలసూక్ష్మకారణ శరీరరూపములగు పాధులను బరిగణింపక, పదసద్వివేచనాపూర్వకముగు, జ్ఞానదృష్టిచే విచారించినచో స్వయంప్రకాశమై సర్వాంతర్యామియై సర్వవ్యాపకమై మాయాసంబంధములేని, పరమాత్మ యొక్కటియే తన్నుతాగన్న మహాత్ములకు తాదెలియబడును. కూటస్థ చైతన్యమునకు పరమాత్మ చైతన్యమునకు ఛాందగ్యోపనిషత్తునందు తత్వమసి యనే మహావాక్యార్థము. అయిక్యము ఏకత్వామే అశిపదం తత్వమశియనె మహావాక్యార్థమునందలి అసియను పదమునకు నర్థము, త్వం=నీవు, తత్= ఆబ్రహ్మవు, అసి=అయితివి. అని మహావాక్యమునకు ప్రతిపదార్థము, జీవ

బ్రహ్మైక్యము, జీవునకును పరబ్రహ్మమునకు నేకత్వము నుపదేశించెను॥శ్రుతి॥ త్వమేవాహం, త్వమేవాహం నసంశయః॥ అభేదమైనది తానైనపరబ్రహ్మము తనకన్యమేమియు లేనిది యున్నది ॥శ్రుతి॥ నద్వితీయోహాస్తికశ్చన॥ మొదలగు ప్రమాణమువలన తనకంటె వేరొండు లేనిదియు నగు పరమాత్మయొక్క యదార్థమైన తననిజస్వరూపమును బోధించుచున్నవి గాబట్టి జీవాత్మయైన తాను ప్రజ్ఞానం బ్రహ్మంబన నైతరేయారణ్యమునందలి మహావాక్యార్థము యిల్లు వివరింపబడియున్నది గాన ॥ఏనవాపశ్యతి॥ అను తైత్తిరీయోపనిషత్తు ॥సర్వాణ్యేతాని ప్రజ్ఞానస్య నామధేయాని॥ తుదగల యవాంతరవాక్యాసందర్భము యిల్లెరిగింపబడినది ॥శ్రుతి॥ యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతిచ, స్వాదస్వా దూవిజానాతి తత్ప్రజ్ఞానముదీరితం॥ అనుటచే శ్రోత్రేంద్రియమునుండి వెలువడిన యంతఃకరణవృత్తియొక్క తాదాత్మ్యమునొందిన యేచైతన్యముచేత వాగ్రూపముగను ధ్వనిరూపముగ నున్న శబ్దజాలము వేర్వేర తెలియబడుచున్నదో యాచైతన్యమే నేను యాప్రజ్ఞానమే నేనైతిని. యింతియేకాక యాయంతఃకరణవృత్తు లుపాధివశముచేత సమస్తములైన సంకల్ప వికల్పములు యెరుంగబడుచున్నవో యాప్రజ్ఞానమే నేనైతినని చెప్పుచున్నది. సర్వపరిపూర్ణ పరబ్రహ్మము నేనేసుమీ అని యున్నవి గావున ॥శ్రుతి॥ నతత్ర, సూర్యోభాతి, నచంద్రా తారకం, నేమావిద్యుతో, భ్రాంతికులోయమగ్నిః తమేవభ్రాంతమనుభాతి సర్వంతస్యభాసా సర్వమిదం విభాతి॥ యనుశ్రుతినిబట్టి సూర్యుడు, చంద్రుడు, అగ్ని, నక్షత్రములు, మెరుపులు మొదలగు, ప్రకృతిసంబాధములైన, తేజస్సులన్నియు నేస్వయంజ్యోతిస్స్వరూపమును వెలిగింపజాలక, యాపరంజ్యోతిరూపముచేత బ్రకాశింపజేయబడుచున్నవోయట్టి స్వప్రకాశాత్మరూపుడనైన నేను, నిరంతరము యెల్లెడల ఒక్కతీరున ప్రకాశించును, గావున తాను సర్వసాక్షిప్రత్యక్బ్రహ్మచైతన్యమాత్రుండైన తనకు ॥నిరాలంబోపనిషత్తునందు॥ అణుస్థూల, అహ్రస్వమదీర్ఘం॥ బను శ్రుతులబట్టి తాను ప్రకృతిధర్మములను షడ్భావవికారములేనివాడగుటంజేసి పంచకోశవిలక్షణుండనై అట్లు నేనేమియుగాకయని, విమర్శింపుచున్న శుద్ధజీవునిసాక్షిరూపిణై తానెచూచుచున్నవాడనే అట్టికూటస్థచైతన్యమునకుగూడ, సాక్షినై యున్నవాడను తుదకు ఆత్మపంచకమందు॥ నాహందేహోనేం ద్రియాణ్యంతరంగం, నాహంకారః ప్రాణవర్గో నబుద్ధిః భా

లోపస్త్రిత్వత్త్ర విత్తాదివరార్థః, సాక్షీనిత్యః ప్రత్యగాత్మ శివోహం॥ యిట్లు చెప్పియున్నది —

తుదకు నేను సాక్షీనిత్యప్రత్యగాత్మశ్శివోహం" బగును. ఇవి యేవియు నేగానని వికారములులేని నవృత్తిరహితమై శుద్ధబోధస్వరూపుడను! అహంబ్రహ్మాస్మి" అహమస్మి బ్రహ్మాహమస్మి" జ్యోతిర్మహోస్మి॥ అను మొదలగు వాక్యములచే నన్నియు నేనైతినని; తన్ను తా దెలుసుకొని నాకే ప్రహ్మాస్మీయకుండు ॥శృతి॥ మన మేవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః॥ అనునట్లు ఆవిద్యకు పెద్దకొడుకగు నీమనసు పుణ్యకర్మగాని, పాపకర్మగాని, ఏది గావించినను, ఆరూపనులెల్ల తానే మొనరింపుచున్నాననను. భ్రాంతిచే సాధారణముగ పామరులందరు, ననుకొనుచున్నారు ఇట్టిమనఃకృత్యమును, తానుచేయుచుంటినని అనుకొనుట సచ్చిదానంద సాంద్రపరమాత్మ స్వరూపులమగుచు నొప్పుచున్న మనకు తనకు, నజ్ఞానకల్పితములుగాని, వాస్తవముగాదుసుమీ॥ అనేకశృతిస్మృత్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి- ఆత్మానాత్మవివేకము లేకపోవుటవలన పరిణామవిరసములగు స్వాచ్ఛందనాది విషభోగములయందు ప్రపనిషత్తులయందు ॥యదహరేవ॥ విరజ్యేత్తదహరేవ ప్రవ్రజ్యేత్ ॥ అను నుపనిషద్వచనములనుబట్టి వైరాగ్యము బొడమినతోడనే దేవోపనిషత్॥ యథదేహకర్మచితోలోకః క్షీయతే, ఏవమేవాముత్రపుణ్యచితో, లోకక్షీయతే యను శృతులచేత నైహికాముష్మికరూపములగు ప్రపంచమెల్ల నజ్ఞానకల్పితమగుటచేత వినశ్వరమైనదను దలంపుత్రో నామైవషయిక భోగములయందు కక్కిన కూటియందు నభిలాషను వదలి, జడములగు దేహాదిచైతన్యస్వరూపుడనగు నేనుగానను సర్వావస్థలయందు, నేను నేననియెడు, స్థితప్రజ్ఞయందు, స్ఫురింపుచున్న యఖండైకరసచిన్మాత్ర పరబ్రహ్మమే తానని యెంచి, మనోవాక్కాయకర్మాదులయందు నహంకార మమకారరూపమగు, సంస్కారమును బొందకుము.

కావున బ్రహ్మైక్యరూపమగు ముక్తిసామ్రాజ్యము నొందుదువు. అచ్ఛేద్యోయమదాహ్యోయ మక్లేద్యోశోష్యఏవచ, నిత్యంసర్వగతస్థాణు రచలోయం సనాతనః॥ గీతాద్వచనము నాశరహితుడగు పరమాత్మ జీవాత్మ తన్ను భగవన్మాయ ఆవరింపగ, సదసద్వివేచనాది హీనుడై వినశ్వరముగు, నీశరీరాదికమే తానని తలంచుకొనుచున్నాడు. కాని నిక్కముగ నీదే

హాదికము తానుగాడు. తానేస్వప్రకాశమైన తనకును, పరాత్మునకును, శేషశేషి భావములనుబట్టి భేదమించుకయులేక పోవుటవలన, బ్రహ్మజ్ఞానముచే మూలాజ్ఞానమును భేదించి యాపురుషోత్తముడే తానని తాదెలిసికొనవలెను — తట్టిపురుషోత్తమునియొక్క హంసమాత్రంబైన క్షేత్రమను రూపమును నిష్పన్నమైనదిగాన ॥శృతి క్షయతీతిక్షేత్రం॥ పరిణామమునొందునని, అని వ్యుత్పత్త్యర్థముచేత క్షయించునది క్షేత్రమనబడును, ॥గీత॥ భాష్య॥ ఇంద్రియాణి దశైకంచ పంచేంద్రియగోచరాః, ఇచ్ఛాద్వేషః సుఖందుఃఖం సంఘాతశ్చేదనాకృతిః ఏతత్క్షేత్రమితిజ్ఞేయం॥ అని చెప్పి పదహారించబడిన గీతావాక్యమువలన, నింద్రియంబులు పదునొకండును యింద్రియార్థములైదును, మొదలగునవి క్షేత్రశబ్దవాక్యములుగాన క్షేత్రమనియును, క్షరమనియును క్షయతీతిక్షరః॥ అను వ్యుత్పత్తిచే నశించునదిగాన, క్షరమనియు పరిణామముగ మహదాదిరూపమున జేయునదిగాన ప్రకృతియనియు ఆత్మకువిలక్షణమైనదిగాన అనాత్మయనియు యిట్టి అనాత్మ ॥శృతి॥ అనాత్మదృష్టి అవివేకనిద్రాఅహం మమ స్వప్నగతింగతోహం॥ అసత్తు-స్వప్నమువంటిది- అసత్యస్వరూపమగు నాపరికృతియె తానను, భావనచేత ప్రవర్తించు, సంసారయాత్రను జేయుచున్నట్టి॥ మత॥ నాసంబాధమైన, చైతన్యాంశమువలనగలిగినవాడైన జీవుడగునట్టి జీవాత్ముడు పంచవింశకుడు యనుబడుచున్నవాడగును. క్షేత్రజ్ఞుడు పూర్వోక్తక్షేత్రస్వరూపుడగు అపరాప్రకృతిని తెలిసికొనుచున్నవాడు గాన క్షేత్రజ్ఞుండనియును, అక్షరుడనియును॥ గీతాభాష్యే నైనంఛిందంతిశస్త్రాణి నైనందహతిపావకః। నచైనంక్లేదయంత్యాపోనశోషయతిమారుతః॥ భగవద్వచనమునుబట్టి ॥నక్షరతీత్యక్షరః। అనువ్యుత్పత్తిచేత నాశనములేనివాడుగాన, నక్షరుడనియు, పురుషుండనియు ॥పురిశేరతఇతిపురుషః। అను వ్యుత్పత్తిచేత, శరీరత్రయమును పురమునందుండువాడుగాన, పురుషుండనియు, ఆత్మ ॥శృతి॥ అతతితత్తచ్ఛరీరాదిషువ్యాప్నోతీత్యాత్మా॥ అను వ్యుత్పత్తిచే, నానాశరీరాదులయందు వ్యాపించియుండువాడు నాత్ముడనియును చెప్పుదురు. ॥శృతి॥ నిత్యత్వంసత్యత్వం తద్వశాద్యస్థితన్నిత్యాసత్యా॥ యనునభియుక్తవచనములను బట్టి నిత్యత్వమునకు వేరె నసించినది తనకుదావెలుగొందుచున్నది ఆత్మకు నిత్యము శృతి॥ సుఖంమ్మేభూయాత్, దుఃఖంమ్మేభూయాత్॥ అనగ, సుఖమే నాకు గలుగుగాత, దుఃఖమెపుడును గలుగకపోనుగాకయని ప్రతిప్రాణు

లకును దలంపుగలిగియుండుట యెల్లరకును ననుభవసిద్ధమేగాని, జీవాత్మ తానుచేసికొనిన, కర్మానుసారముగ తనకుగలిగిన యిడుములు నశించిపోవలయునని, కనిపెట్టుచు మిక్కుటమైన నిలుకడగల ఎలమినొందుటకై దలపోయుచుండును. ఆత్మసర్వాధికమగు ప్రియమునకు నాశ్రయభూతమై యుండుటచేత (నిరతిశయమగు సుఖము) స్వరూపముగలది ఆత్మయని అనుభవసిద్ధము జెప్పుచున్నవి. ॥శృతి॥ అణిమమూలజ్ఞప్తి కళామాత్రశరీరం॥

ఈఅనాత్మ మిథ్యామూలంలేనిదగు యెరిగెశరీరంబను నీప్రపంచంబు ఆత్మకాని యీజగత్తుమిథ్యాభూతమగుటవలన నిరయవంబై ॥నిరాలంబోపనిషత్॥ అశబ్ద, మరూపమస్పర్శమవ్యయం॥ బనుటచేత ఆత్మకు నామరూపాదికములు లేకపోవుటచేసి కాళ్లు, చేతులులోనగు నంగములు లేనియు వ్యాపకంబును శృతి॥ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీర్యతే॥ అనుమొదలగు శృతులచే సంతతము నిండియుండునదియు అసంగము యెట్టిసంసర్గమును లేనిదియు ॥శృతి॥ అసంగోహ్యయంపురుషః॥ అనుశృతిచేత నెట్టిసంసర్గమును లేనిదియు ఆత్మయగును. ఇట్లు నిరవయత్వాది ధర్మములుగలదియైన ప్రకృతి నిజధర్మమగుటవలన శశివిషాణంబునకు అనగా చెవులపిల్లికొమ్మువలనే అభావపదార్థమగును. ఈవస్తువు ఆత్మ యీవస్తువు ఆత్మకాదనియెడు భేదము లేకున్నది. ఈరీతిని దేశకృత, కాలకృత వస్తుకృతభేదములు లేకపోవుటచేసి ప్రత్యక్ భిన్నసాక్షి చైతన్యముకంటె వేరుగాని పరిపూర్ణసర్వవ్యాపకమగుబ్రహ్మ చైతన్యంబునగు పరమాత్మ నేనైతిని. ఇట్లు శృతిప్రమాణంబులు చెప్పుచున్నవి. ॥సర్వసారోపనిషత్॥ అణిమమూలజ్ఞప్తికళామాత్రిశరీరం॥ బను నమూలాజ్ఞానముచేతనే గ్రమ్ముకొనియుండు యింద్రియార్థములుగల ॥గీతాభాష్యం॥ మాత్రాస్పర్శాస్తుకౌంతేయ ॥శీతోష్ణసుఖదుఃఖదాః॥ భగవద్వచనముచేత యిచ్చట శబ్దాది విషయపంచకమని తెలియవలెను. నిమిషమాత్రమైనను గడచిన మహాత్మని బ్రహ్మాదులు మొదలగువారైనను యెన్న లేరనునపుడు క్షణము॥శృతి॥ త్రాస్తు త్రింశతక్షణః॥ యనుటచేత త్రింశత్కళాత్మకమగుక్షణమాత్రము అనృతజర దుఃఖాత్మకమగు ప్రపంచమునకంటె సచ్చిదానందమయమగుటచే వ్యతిరిక్తమగు పరబ్రహ్మమును గలసి యెట్టిమహాత్ముల కేనియు కలసి పట్టజాలగ ధీవృత్తిచేత కూర్పబడిన ప్రతిబింబించిన జ్ఞప్తి, కళా, జ్ఞానకళయొక్క చివరయే వునికిపట్టయినది. దేదీప్యమానమగు సముజ్వలమగు ఆత్మసంబంధమైన

వెలుగుచేత భాసిలజేయుచున్న పదునాలుగులోకముల గుంపునకును స్వాత్మభూతమగు తేజస్సును అపరోక్షసాక్షాత్కారముగ గనుగొనును. అట్టి బహ్మనాదమయ స్వరూపుడగు చిత్రపటమునవ్రాయబడిన విగ్రహమువడుపున చేష్టలుడిగి వ్యాపారము లెవ్వియులేక మేనిపైజ్ఞప్తిలేక కొంతసేపటికి యూరకయుండెను గాబట్టి జీవాత్మపరమాత్మైక్యస్వరూప నిరూపణము యెట్టిదనిన శ్రుతి॥ శబ్దస్పర్శాదయోవేద్య వైచిత్ర్యాజ్జాగరేపృథక్॥ తతోవిభక్తా తత్సంవిదైకరూప్యాన్నభిద్యతే॥ యనుటచేత జీవాత్మపరమాత్మలకు నైక్యరూపమగు ప్రధానవిషయమందు మనముదెలుసుకొనుటకు దోలుత జీవాత్మసత్యజ్ఞానానందస్వరూపమని యెరుగదగియున్నది. ఎట్లనినచో స్పష్టివ్యవహార, విశిష్టంబగు జాగ్రదావస్థయందు జ్ఞానమునకు గోచరమగుచున్న యాకాశము మొదలగు పంచభూతములును పంచభూతగుణములును శబ్దము, స్పర్శనము మొదలలగునవియు యెద్దలు, గుర్రములవలెబరస్పరవిరుద్ధములగుటవలన నొండొంటికి వేరువేరు కారణములున్నవి. ఆశబ్దాదులవలన దెలుసుకొనుజ్ఞానము ఆశబ్దాదులనుండి బుద్ధిచేత వేరుపరుపబడియుండినదై యేకాకారముగ వెలుగుచుండును. ఘటాద్యుపాదులు లేనప్పుడు ఆకాశమే యేకాకారముగ వెలుంగుచుండునట్లు శబ్దము మొదలగు నుపాధులసంబంధములేనపుడు యీప్రజ్ఞానమునకు యేకరూపత్వము సంభవించు గాబట్టి ॥శ్రుతి॥ తథాస్వప్నే త్రవేద్యంతు నస్థిరంజాగరేస్థిరం తద్భేదో తత్సయోస్సంవి ఏకరూపానభిద్యతే॥ అనుటచేత జాగరితమునందు శబ్దాదివిషయములకు నానాత్వమువలన భేదమును ప్రజ్ఞానమునకు నేకాకారత్వముచే అభేదమునుసిద్ధమైనట్లు స్వప్నమునందుగూడ విషయములే భిన్నములుగాని ప్రజ్ఞానబ్రహ్మంభిన్నముగాదు. దీనినే బ్రహ్మజ్ఞానమని గీతాభాష్యములయందు చెప్పబడియున్నది. స్వప్నమందు దోచబడ్డ పదార్థజాతము ప్రతీతిమాత్రశరీరం బగుటచేత స్థిరముగాదు. జాగరితనమునందు గన్పట్టు వస్తుజాతము కాలాంతరమునందు జూడదగియుండుటచే స్థిరముగాన స్వప్నమనియను ॥శృతి॥ మహావాక్యరత్నావళియందు అనాత్మదృష్టై అవివేకనిద్రా అహంమమస్వప్నగోచరాహం। జాగరితయనియు వ్యవహారభేదం గలుగుచున్నది. జాగ్రత్త పెద్దస్వప్నము. స్వమము చిన్నస్వప్నము. స్వప్నంవంటిదే జాగ్రత్తజాగ్రత్తయే స్వప్నము. ఇట్లు స్వప్నజాగరణములయందు జ్ఞానమునకు గల యేకత్వము సుషుప్తియందుగలదు. ॥శృతి॥ సుప్తోత్థితస్యసౌషుప్తతమో

బోధోభవేత్స్మృతిః । సాచావబద్ధ విషయాబోధో నబోధాత్స్వప్నబోధవత్ ॥ యనుటచేత నిదురబోయి లేచినవానికి గాఢనిద్రయందలి యజ్ఞానమునం దేమియు నపుడెరుగనను జ్ఞానముగలదు. అజ్ఞానము స్మృతియగునుగాని యను భవముగాదు. ఆస్మృతియు దెలియబడిన విషయముగలది. ఆసుషుప్తియందలి అజ్ఞానానుభవమునకు భిన్నమైనదిగాని జ్ఞానమునకు భిన్నముగాదు గాన నిట్లు అవస్థాత్రయమునందలి జ్ఞాన మేకరూపమగునట్లు ప్రతిదినమునందును గడిచి నట్టియు రాబోవునట్టియు మాసములు, సంవత్సరములు, యుగములు, కల్ప ములు మొదలగు సమస్తకాలములయందు నేకరూపమగును గావున, దీనికి నుత్పత్తి వినాశములు లేవు. కాన నిత్యమైనది ఇది స్వయంప్రకాశము యీచిద్రూపమగుజ్ఞానమే ఆత్మయనబడుచున్నది. ఇట్లు సంవిద్రూపమగు నాత్మ నిత్యమనియు, స్వప్రకాశమనియు సాధించుటచేత సత్యమనియు సాధిం పంబడియున్నది. ॥శృతి॥ నిత్యత్వం, సత్యత్వం, తద్వ్యస్యాస్తి, తన్నిత్యం, సత్యం॥ యని వేదాంతభామతియందు వాచస్పతిమిశ్రులు చెప్పిరి. కాన, నిత్యమున కువేరు సత్యత్వముగాదు. మరియు నీయాత్మ నిరతిశయంబగు ప్రేమకు పాత్రమగుటచేత ॥శృతి॥ మానభూవంహి, భూయాసం॥ అనగా నేను లేనన్న మాట లేక యెల్లప్పుడు నుండెదగాకయను ననుభవము ప్రమాణముగాన ఆత్మ తనయందలి యాప్రేమ నిరతిశయమైనదగుటచేత ఆత్మకు పరమానంద మును నిష్పన్నమైనదిగావున తత్వమశ్యాదిమహావాక్యములయందు త్వంపదా ర్థమగు ప్రత్యగాత్మ యిట్లు యుక్తిచేత సత్యమును చిత్తును నిరతిశయానంద మును స్వరూపముగలదని యున్నది. ఇకను పదార్థమగు ఆపరబ్రహ్మము సచ్చిదానందరూపమని శృతిశతకములచే ఘోషించుచున్నవి. ఇట్లు సచ్చి దానందస్వరూపులును తత్వంపదార్థములగు ప్రత్యగాత్మ పరాత్మలకు అఖం డైకరసత్వము తత్వమశ్యాది మహావాక్యములయందు నుపదేశింపబడినది. తత్ప్రక్రమం బెట్లనిన ॥శృతి॥ పరాపరాత్మనోరేవం యుక్త్యాసంభావితైకతా । తత్వమశ్యాదివాక్యేసా భాగత్యాగేన లక్ష్యతే॥ యనుటచేతబరమాత్మ జీవా త్మలకు సచ్చిదానందస్వరూపత్వసామ్యమును జూపుటయను అపాయముచేత నేకత్వ మొప్పింపబడియున్నది. ఆయేకత్వము తత్వమశ్యాదిమహావాక్య ములచేతగూడ స్పష్టముగ విరుద్ధాంశపరిపాకములచే బోధింపబడుచున్నవి. అందు తత్వమసియను మహావాక్యముయొక్క యర్థజ్ఞానము యావాక్యమునం

దలి తత్పదార్థము మొదలగు పదములయొక్క యర్థము. వాలుత తెలియనిది గలుగుగాని తత్పదార్థముయొక్క మొదలుపదముయొక్క యర్థ మెట్లనిన ॥శృతి॥ జగతోయదుపాదానం మాయామాదాయతామశీం నిమిత్తశుద్ధ సత్త్వాంతాముభ్యతే బ్రహ్మతద్గిర॥ యనుటచేత సచ్చిదానందలక్షణమగుటయే పరబ్రహ్మము తమోగుణప్రధానయగు మహామాయను వుపాదిగాజేసికొని చరాచరాత్మక మగుకార్యజాతము నకు నుపాదానభూతమగు అధ్యాసాధిష్ఠానమగుచున్నచో విశుద్ధసత్వప్రధానయగు నామాయను నుపాదిగాగైకొని నిమిత్తము వుపాదానకరణాదికము నెరింగిన కర్తయగుచున్నదో యిట్లు నిమిత్తాపాదానోభయాత్మకమగు ఆబ్రహ్మము తత్వమసి అను మహావాక్యమునందలి తత్పదార్థముచేత చెప్పబడుచున్నది. కావున ॥శృతి॥ మూలజ్ఞప్తికళామాత్రశరీరం॥ బనె యనాదిమూలప్రకృతి నట్టి ఆత్మారామపరబ్రహ్మమందు త్రిగుణాత్మయై యెల్లప్పుడును జగత్ స్వరూపమై ఉత్పత్తిస్థితిలయములుచేయుచున్న అనాదిమూలప్రకృతి నేనే యనుచుంటెని గనుక అధ్యాత్మరామాయణమునందు పరబ్రహ్మముయొక్కయు అనాదియైన మూలప్రకృతియొక్కయు కార్యకారణస్వరూపహేతువును గురించియున్నది. అదియెట్లనిన బ్రహ్మజగత్ స్వరూపకారణము. అధ్యాత్మరామాయణమందు ॥శృతి॥ షడ్భావవికారశూన్యమేవ మాదివిలక్షణః॥ అనుటచే జననమరణాదివికారములు లేనిదియు సదా పరిశుద్ధంబైనదియు ॥శృతి॥ అధ్యాత్మ శుద్ధంసూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనం॥ శృతిచే యెల్లప్పుడు పరిశుద్ధమును-బుద్ధంబు నైయున్నది.

గిత॥ ద్వేబ్రహ్మణివేదితవ్యే। శబ్దబ్రహ్మపరంచయత్
శబ్దబ్రహ్మణిస్నాతః। పరంబ్రహ్మదిగచ్ఛతి
తపస్విభ్యోధికోయోగీజ్ఞానిభ్యోపిమతోధికః
కర్మిభ్యశ్చాదికోయోగీ। తస్మాద్యోగీభవార్జున॥

బ్రహ్మ రెండువిధములుగనున్నదని తెలిసికొనవలయును. అందు శబ్దబ్రహ్మ మొక్కటి. రెండవది దానికంటె పరముగ నున్నది. నిర్గుణబ్రహ్మమని చెప్పబడియున్నది. శబ్దబ్రహ్మను బాగుగ నెరింగినపిదప దానికంటె పరమగు నిర్గుణబ్రహ్మ నొందును. అని యుపనిషత్తులును మహాభారతమునందును చెప్పంబడినది గావున జ్ఞానియగుపురుషునకు శబ్దబ్రహ్మయందున్న కామ్యకర్మలచే లోకసంగ్రహార్థమై చేయవలయునని చెప్పుకర్మయోగమిష్టమగును.

మరియు నీనిష్కామకర్మయోగము కొంచెమైనను మొదట నాచరించుట సంభవిల్లును. అనంతరము ॥స్వల్పారంభాః క్షేమకరాః॥ యను నిఘంటువుచే నీస్వల్పాచరణమే యామనుజునికి యీమార్గమునందు ముందుకు క్రమక్రమముగ జేర్చి యావల నిదానముగ పూర్ణమగు సిద్ధిఁబొందింపజేయును. కర్మయోగముచేయవలయునని నిశ్చయము కలిగినను వాడు శబ్దబ్రహ్మముకంటె పరమైనదానిని జేరును. అని చెప్పబడినదాని కిదియే తాత్పర్యము. కారణ మేమన యీజిజ్ఞాస కర్మయోగరూపమగు నిక్షుఖండమునకు మొదలగుచున్నది. మరియు నొకసారి యీయిక్షుఖండము మొదట దొరకునేని యీజన్మయందు కాకపోయినను మఱి దేజన్మమునందైనను పూర్ణమగు సిద్ధిని సంపాదించుకొని శబ్దబ్రహ్మముకంటె పరమైనట్టి బ్రహ్మము బొందకమానడు. జనకాదులు యీసిద్ధి నొకజన్మమునందే సంపాదించుకొనిరని చూచుచుండగనే తోచును. కాని యథార్థమును విచారించితిమేని వారికిసహితము యీఫలము అనేక జన్మలసంబంధమైన సంస్కారమువల్ల గలిగియుండునని తోచకమానదు. అట్లుండనిమ్ము.

శ్రుతి॥ మాయాహ్యేషామయాసృష్టా యన్మాంపశ్యతినారద॥ సర్వభూతగుణైర్యుక్తం నైవత్వం జ్ఞాతుమర్హసి యని శ్రీమన్నారాయణమూర్తి నారదులవారికి ఈప్రకారముగ చెప్పెను. ఓనారద, నీవుచూచుచున్నది నాచే కల్పింపంబడిన మాయ అయియున్నది. సర్వభూతములయొక్కయు గుణములతో నేను కూడుకొనియున్నానని నీవనుకొనుము. అని చివరకు చెప్పెనని యున్నది. ఆసిద్ధాంతమే యిప్పుడిక్కడ నైతము చెప్పబడినది. మాయయన నేమియో గీతారహస్యమున ౯॥ ౧౦॥ ప్రకరణముల నిరూపింపబడినది చూడుము. మాయచేనశించిన జ్ఞానముగలవారును మూఢులును దుర్మార్గులును నగు నరాధములు అసురబుద్ధికి లోబడినందున నారాయణుని శరణుజెందుదురు గావున మాయయందు మగ్నులగు లోకులు పరమేశ్వరుని మరచిపోదురనియు చెప్పబడినది. ఇప్పుడు పరమేశ్వరుని శరణుజొచ్చినవారు నన్ను జేరుదురు అని చెప్పెనుగావున బుద్ధిహీనులు నాయొక్క శ్రేష్ఠమైన నిజస్వరూపము నుత్తమోత్తమమైన అవ్యయమగు నిజరూపమును తెలిసికొనలేక యవ్యక్తుడనైన నన్ను వ్యక్తుడననుకొనుచున్నారు. నాయోగరూపమగు మాయచే ఆచ్ఛాదితుడనగుటచే నెల్లవారికిని సస్వరూపముతో గన్పట్టును.

నేను, అజుడను, అవ్యయుడను, అని మూఢులు తెలిసికొనలేరు. యోగమ నగ నవ్యక్తస్వరూపమును వదలివేసి వ్యక్తస్వరూపమును ధరించెడి యుక్తి. దీనిని గీతాభాష్యమందు చెప్పబడియున్నది. దీనినే వేదాంతులు మాయయని చెప్పుచున్నారు. మరియు నీయోగమాయచే పరమేశ్వరు డాచ్ఛాదితుడై యున్నాడని చెప్పుచున్నారు గాని, యిక్కడను నితరస్థలములయందును మాయాశబ్దమునకు వాస్తవము లేక విలక్షణమగు శక్తియేయని యర్థము చేసికొని, యనేకులు నీమాయ యసత్యమైనదికాదనియు పరమేశ్వరునివలె నే నిత్యమైనదనియు ప్రతిపాదించుచున్నారు. మాయయనునది పరమేశ్వరు నియొక్క యంశమే యనాదియు లీలయనియు అద్వైతవేదాంతులు నొప్పు కొనుదురు. కారణమేమనగ మాయయనునది యింద్రియములచే నుత్పాదింప బడినదియు దృశ్యమైనదిన్నీను యింద్రియములు పరమేశ్వరునియొక్క సత్తా చేతనే యీకార్యమును చేయుచున్నవి గాన, మాయ తుదకు పరమేశ్వరుని యొక్క లీలయేయని చెప్పవచ్చును. ఈమాయతత్వమునుబట్టి చూడగ సత్యమైనదా లేక మిథ్యాభూతమైనదా యనునది మాత్రమే యిక్కడ వివా దాంశముయైయున్నది. మరియు నీవిషయమైయ్యే నామరూపాత్మకమగు మాయచేత నవ్యక్తుడగు పరమేశ్వరుడు వ్యక్తుడుగ దలపబడుచున్నాడో యా మాయచేతనే దానిని యాలౌకికశక్తియనిగాని మరియొకటియనిగాని యన వచ్చును గావున మాయ సత్యమైనదిగాదనియు పరమేశ్వరుడొక్కరుడే సత్యమనియు యిందలిసారాంశము గావున ఈరీతిగ తన్నుదా దెలసిన జ్ఞానులకు జరామరణములనుండి ముక్తులగుటకు ప్రయత్నించువారు ఆబ్రహ్మమును అధ్యాత్మతత్వమును సమస్తకర్మలను తెలుసుకొనుచున్నారు. కావున మరణకా లమున తన్నుతాదెలసి ఆబ్రహ్మమేతానై తానేయు సర్వకర్మలును బ్రహ్మార్ప ణముగా జేయుచు శాస్త్రముయొక్కయు యుపనిషత్తులయొక్కయు సిద్ధాంత ము ననుసరించి సుఖదుఃఖాది ద్వంద్వమోహములచే నీసృష్టియందలి సర్వభూ తములును భ్రమజెందుచున్నవి గావున, తన్నుతాదెలసిన జ్ఞానులు సుఖదుఃఖ ములనుండి విముక్తులగుచున్నారు. కావున మాయనుండి విముక్తులైనపిదప వారియొక్కస్థితి॥ బ్రహ్మప్రాప్తి కరంస్థిరం"—కాబట్టి—

అధ్యాత్మ! శుద్ధోబుద్ధస్సూక్ష్మోముక్తః!" మొదలగు శృతులచే సస్వరూ పానుభవమువలన, దెలియబడునదియు అచింత్యము అధ్యాత్మ" అచింత్యమ

న్యపదేశ్యమేకాత్మ ప్రత్యయసారం, యన్మవసానముపతె॥ యను శ్రుతులచే బహిర్ముఖమగు మనస్సుచే చింతించుటకు వీలులేనిదియు, అవాచ్యంబు అధ్యాత్మ॥ యతోవాచో నివర్తంతె అప్రాప్యమనసాసహ యద్వాదానభ్యుదితం॥ మొదలగు శ్రుతులచే వాక్కులచే బుట్టిదని చెప్పుటకు, వలనుపడ నిదియు అతులం తనకు వేరొండు సాటిలేనిదియు, ॥అతీంద్రియం॥ అధ్యాత్మం॥ అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథారసం నిత్యమగంధవచ్చయత్ ॥ అనుశ్రుతిచే శబ్దాదివిలక్షణంబగుటచే శ్రోత్రాదీంద్రియములకు గోచరములుకానిదియు, సత్తామాత్రము, ॥అధ్యాత్మ॥ సత్యశుద్ధచిదానందస్సత్తామాత్రోహమవ్యయం॥ బను శ్రుతిచె, కాలత్రయాబాధ్యమానమైన సస్వరూపము స్వప్రకాశము ॥అధ్యాత్మ॥ సత్తామాత్రస్వప్రకాశైకప్రకాశభావనాతిగః॥ బ్రహ్మశబ్దేనతద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకం॥ మొదలగు శ్రుతులచే నొకదానిచే తాను ప్రకాశింపబడక యన్నింటియందు బ్రకాశింపజేయుచు తనను తానే ప్రకాశింపుచున్నది నిర్ద్వంద్వము నిరుపాధికముగావున, శీతోష్ణసుఖదుఃఖాదిద్వంద్వములు లేనిదియు, నిర్వికల్పము ॥అధ్యాత్మ॥ నిర్వికల్పస్వరూపాత్మా॥ యను శ్రుతిచే సంకల్పవికల్పాత్మకమగు మనస్సు మొదలగు అంతఃకరణ చతుష్టయములేనిదియు గావున, భేదవికల్పములును లేనిదియును ॥అజాయున్॥ అధ్యాత్మ॥ శాశ్వతోజస్వతంత్రః॥ అను శ్రుతిచేతఁ బుట్టుటకు కారణమగు కర్మలేదుగావున అనగ పుట్టుటయే కర్మజన్మరహితమైనదియు॥ సత్చిదానందరూపం॥ బ్రహ్మసూత్రః॥ బ్రహ్మసూత్రం చిదాకాశ సచ్చిదానందమద్వయం॥ బను శ్రుతిచే భూతభవిష్యద్వర్తమాన కాలములయందు నశింపనదిగాన, సద్రూపమును జడవిలక్షణమగుటచే సద్రూపమును, దుఃఖరహితమును నానందరూపమును నైనది, ॥ఆయాన్తః॥ అధ్యాత్మ॥ సంస్కృతమునందు॥ నిర్వికారం నిరాకారం॥ బను శ్రుతిచే కరచరణాద్యవయవవిశిష్టంబగు, మూర్తి లేనిది అనగ మూలంలేని గుర్తుమెరిగేశరీరంబేమియు లేదు ॥శ్రుతి॥ అహీన మూలజ్ఞప్తికళామాత్రశరీరంనాస్తి ॥కేవలమ్॥ అమూర్తము॥ అజిరం॥ అమూర్తంబగుటచే మలినములేనిదియు నగును॥ శ్రుతి॥ నిర్మాలమెతథాజ్ఞానస్వరూతం నాస్తికేవల ॥ అనుశ్రుతిచేత కేవలపరబ్రహ్మంబు॥ శ్రుతి॥ ఏకమేవాద్వితీయం బ్రహ్మంబనుటచే స్వప్రకాశమగు పరమాత్మయే యగును॥ అట్టిపరబ్రహ్మము, శ్రుతి॥ దివిభూమౌతథాకాశే, బహిరంతశ్చమోవిభుః ప్రవిభాత్యవ

భాసాతాతస్తస్మైసర్వాత్మనేనమః।

స్వయంబ్రహ్మస్వయంవిష్ణుః॥ స్వయమింద్రస్స్వయంశివః॥ స్వయంవిశ్వమిదంసర్వం। స్వస్మాదన్యన్నవిద్యతే॥ సర్వంఖల్విదంబ్రహ్మ యథాసౌమ్యైకేన, లోహమణినా, సర్వంలోహమయం, విజ్ఞాతంస్యాద్వాచారంభణం వికారోనామధేయం లోహమిత్యేవసత్యం అను మొదలగు శ్రుతిస్మృతులచే యర్థము యిందు అన్వయించుకొనునది ॥అధ్యాత్మ రామాయణమునందు తారకఘట్టమందు శ్రుతి స్మృత్యుపనిషద్భాష్యములు ఇట్లుచెప్పుచున్నవి. రామం విద్ధిపరంబ్రహ్మ సచ్చిదానందమద్వయం సర్వోపాధివినిర్ముక్తం సత్తామాత్రమగోచరం॥ ఆనందనిర్మలంశాంతం। నిర్వికార॥ నిరంజనం॥ సర్వవ్యాపినమాత్మానం। స్వప్రకాశమకల్మషం॥ మాంవిద్ధిమూలప్రకృతిం॥ సర్గస్థిత్యంతకారిణీం అధ్యాత్మరామాయణమునందు సీతావాక్యతారకఘట్టమునందు శ్రుతి చెప్పుచున్నది. ఈప్రకారముగా అనాదిమూలప్రకృతియే జగత్తునకు కారణమైనయెడల బ్రహ్మమేజగత్కారణమని చెప్పుచున్న తస్మాద్వా, ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః యతోవాఇమాని, భూతానిజాయంతే యేనజాతానిజీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశంతీతితద్బ్రహ్మేతి శ్రుతులకు విరోధముగలుగునేయని చెప్పుచున్నవి.

ఈయసంగుడైన రామునియందు యజ్ఞానముచేత కల్పింపంబడిన ఆరోపింపబడినది మరుమరీచికలయందు యెండమావులయందు ఉదకముపగిదిని రజ్జువునందు సర్పమువలెనుపున, ఆకసమునందు మాలిన్యమువలెనుపున ॥ఆత్మప్రపంచకమంగు॥ రజ్జ్వజ్ఞానాద్భాతిరజ్జుర్యథాహి। స్వాత్మాజ్ఞానాదాత్మనో జీవభావః ఆప్తోక్త్యాహిభ్రాంతినాశేసరజ్జుర్ జీవోనాహందేశికోక్త్యాశివోహం బ్రహ్మసూత్ర॥ ఊషరెంబువత్సభూతరజ్జు సర్పవత్తదా ముహ్యమానదుర్మదేభవారణం ప్రతారణం జ్ఞానమందనాస్వయంరభేదకోవిధర్వసం గోపరూపకం స్వరూపప్రాపకంగురుంభజే మృగతృష్ణజలంపీత్వాతృప్తిశ్చేదస్థిదంజగత్ గగనేనీలిమాభాతేభ్రాంతిమూలమిదం జగత్॥ భ్రాంతిచేత నారోపింపబడుచున్నదనుట.

॥శ్రుతి॥ తస్యసన్నిధిమాత్రేణ సృజామీగమత్రంద్రిత। తత్సాన్నిధ్యాన్మయాసృష్టం తస్మిన్నారోప్యతేబుధైః॥ అధ్యాత్మరామాయణ వాక్యార్థ

మునందు గాబట్టి యీయనాదిపరబ్రహ్మమునందు యజ్ఞానముచే నారోపింపబడినదని చెప్పుచున్నది

మరియు యిట్లింకాకాంత అనుభవము వక్కాణించుచున్నవి. ॥శ్రుతి॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచయేత్ ॥ అను న్యాయమున అధ్యారోపాపవాదములచే బ్రహ్మతత్త్వమును నిజమైన ఉపపన్నుడగు శిష్యున కుపదేశింపవలయును గాన యీశ్రుతులయందు తొలుత నధ్యారోపక్రమమును సూక్ష్మముగ సూచించుచున్నది. తద్వివరణం బెట్లనిన ॥శ్రుతి॥ అసర్పభూతాయాం రజ్జౌ సర్పారోపవద్వస్తున్యవస్త్వారోప అధ్యారోపః' యనుటచేత వ్యవహారికపదార్థముగ అంగీకరింపబడెను. తద్వివరం బెట్లనిన వాటియందు మిథ్యాభూతమగు పాముయొక్క యారోపణమనగ త్రాటియందుజూరబడిన చైతన్యమునందు నజ్ఞానము సర్పజ్ఞానముయొక్క యాభాసరూపమున బరిణమించినదై సర్పాకారముగమారును. ఈమాటుట త్రాటియందలి చైతన్యము నందున్న యజ్ఞానమే మూలముగాగలదగుటచేత నిది త్రాడుగాని పాముగాదను విశేషజ్ఞానము గలిగినపిదప బాడమెడు యధిష్ఠానభూతమగు రజ్జువుయొక్క సాక్షాత్కారముచేత వాటియందలి యజ్ఞానముపోగా పామను భ్రాంతి పోవును. కాన నీదృష్టాంతానుసారముగ ద్రష్టాంతికము యన్వయము చేసుకోవలయును. ఎట్లనిన సచ్చిదానందస్వరూపమగు నద్వితీయపరబ్రహ్మము ప్రపంచాధిష్ఠానభూతమగు వస్తువు తద్విలక్షణం బగు నజ్ఞానము మొదలుగాగల జడజాత మెల్లను మిథ్యాభూతమును దృశ్యమును, సావయమును వికారియను వస్తువు అజ్ఞాన మన్ననో వస్తువనిగాని యవస్తువనిగాని చెప్పుటకు వలనుపడదు. కుందేటికొమ్మువలె మిథ్యాభూతమగుటవలన వస్తువునుగాదు ప్రపంచమునకు హేతుభూతమగుటవలన నవస్తువునుగాదు. ॥శ్రుతి॥ తదాత్మశక్తింత్రిగుణైర్నిగూఢాం॥ శ్రుతివలన నేను అవజ్ఞుడను మొదలగు ననుభవమునుబట్టియు గుణత్రయాత్మకమును జ్ఞానమునకు విరోధము భావరూపమగుటచేత నిట్టిదని నిర్దేశించుటకు శక్యముగాకయున్నది. అజ్ఞాన మిట్లు ఘటితఘటనాపటీయమయ్యు ॥శ్రుతి॥ దేవీఎష్వాగుణమయీమమరు యాదురత్యయా ॥ మామేవప్రపద్యంతే మాయామేదాంతరన్తిత్తితే॥ భగవద్వచనాత్ భగవద్వాక్యముచేత పరమాత్మ సాక్షాత్కారముచేత నశించును. జ్ఞానముయొక్క అభావమే యజ్ఞానము యని తార్కికులు జెప్పెదరుగాని అదిపై నుదహరింప

బడిన శ్రుతిస్మృతులకు విరుద్ధముగావున పైనిచెప్పినవడువున నిర్వచనీయ అనాదిభావరూపమగు నజ్ఞానము కలదనుటకు నేను అజ్ఞుడను. నన్ను నే నెరుంగనను అపరోక్షాభావభాసమే ప్రబలప్రమాణము. వాస్తవముగ నీయ జ్ఞాన మొకటియయ్యు సమిష్టి అభిప్రాయముచే నేకముగను వ్యష్టి అభిప్రా యముచే అనేకముగను వ్యవహరింపంబడుచున్నది. ఎట్లనిన చెట్లయొక్క సమిష్టి అభిప్రాయముచేత వనమనియును నీళ్ళయొక్క సమిష్ట్యభిప్రాయము చేత గోలయనగ శబ్దమనియును వ్యవహరింపంబడునట్లు పలుదెరగుల దోప బడుచున్న జీవులయందలి యజ్ఞానము లన్నింటియొక్క సమిష్ట్యభిప్రాయముచేత ॥శ్రుతి॥ అజామేకాం॥ అనేశ్రుతినిబట్టి యాయజ్ఞాన మొకటియేయని చెప్పబ డును. ఈసమిష్టి అజ్ఞానము లన్నియు నొకటియగుట వెక్కులగు జీవులయొ క్క నికృష్టాంతరంగరూపములగు నుత్కృష్టోపాదియగుటచేత శుద్ధసత్వప్రధా నమైనది దీనియందు బింబించిన బ్రహ్మచైతన్యము చరాచరాత్మక ప్రపంచ మునకునెల్ల సాక్షియగుటచేత సర్వజ్ఞమనియు సర్వజీవులకు సస్వకర్మాను రూపఫలముల నిచ్చుచుండుటచేత నీశ్వరుడనియు సకలజీవులను బ్రేరేపణ జేయుటచే నియంతయనియు, సమస్తజీవులయొక్క హృదయములనుండి బుద్ధుల నెల్ల నియమించుచుండుటచేత నంతర్యామియనియు స్థావరజంగమాత్మకమగు టచేత ప్రపంచమునకెల్ల వివర్తాభిమానమగుటచే జగత్కారణమనియును శ్రుతి॥ యస్సర్వజ్ఞసర్వవి యత్యాది॥ స్మృతులయందు చెప్పబడుచున్నది. పర మేశ్వరునియొక్క యీసముదాయోపాధి సమిష్టియుపాధి సమస్తకార్యప్రపం చమునకును మూలప్రకృతియగుటవలన కారణశరీరమనియును ఆనందప్రచు రమగుటచేతను కోశమనియును, వడువున, నాత్మాచ్ఛాదకమగుటచేత ఆనం దమయకోశమనియును, స్థూలములు, సూక్ష్మములు, నగునిఖిలలోపాధులునగు వాటియందు లీనములగుటచేత, సుషుప్తమనియును, గావుననె, పంచీకృతభూ తకార్యమగుటచే స్థూలప్రపంచమునకు జాగ్రదవస్థావిసిష్టమనియును ఆపం చీకృతభూతకార్యమును, పరమసూక్ష్మము, నగు స్వప్నప్రపంచమునకు, ల యస్థానమనియును వ్యవహరింపంబడుచున్నది. ఇకవ్యష్టిరూపకమగు అజ్ఞాన స్వరూపమెట్లనిన.

శ్రుతి॥ ఇంద్రోమాయాభిః పురురూపఈయతే॥ అనుమొదలగు ప్రమా ణములు మరియు నీయజ్ఞానమును నజ్ఞానావిచ్ఛిన మగుచైతన్యమొక్కటియే

యయ్యును మట్టికుండలు, మట్టిపిడతలు, మట్టిదాకలు, మట్టిమూకుడులు, ననునట్లు భేదమును జెప్పునపుడు వ్యష్టియనియును ఘటాదికమెల్లను మట్టియేయైనట్లు అభేదము జెప్పునప్పుడు సమిష్టియనియును వ్యవహారము జీవులనుబొందియున్న యీవ్యష్టినికృష్టమగు నుపాధికలదగుటచేత మలినసత్వప్రధానమైనది॥ శృతి॥ లయేఫేనస్యతిధర్మాద్రవాద్యాస్సృ స్తరంగకే, తస్యాపివిలయే, నీరేతిష్ఠంత్యేతేయథాపురావ్యవహారిక దెహస్యలయస్వాత్ప్రాతిభాసికె తల్లయెసచ్చిదానందః పర్యవస్యంతిసాక్షిణః॥ యీమలకు నుదాహరణము ॥శృతి॥ నందభుక్చేతోముఖః ప్రాజ్ఞః॥ శృతివలనను నేను సుఖముగ నిద్రించునప్పుడు నేనేమియు దెలియకయుంటినని యని నిదురలేచినవానికి సుషుప్తికాలీన సుఖాజ్ఞానముల యనుభవపరామర్శమునుబట్టియు, స్వచ్ఛమగుటచే నంతఃకరణమునకు వృత్తినంగీకరించినట్లు చైతన్యముచే ప్రకాశింపబడు మరియు ॥శృతి॥ ఏషసర్వేశ్వర ఏషసర్వజ్ఞ ఏషోంతర్యామ్యేషయోని స్సర్వస్యప్రభవాస్యయోహి భూతానాం॥ అను మొదలగునవి పైనజెప్పినట్లు రెండువిధములగు నజ్ఞానములయందును నుపలక్షితులగు నీశ్వరప్రాజ్ఞులకు నిరువురకుగూడ భేదములేదు ॥శృతి॥ కార్యోపాధిరయం జీవః కారణోపాధియీశ్వరః కార్యకారణతాం తాహిత్వాపూర్ణబోధోవశిష్యతే॥ కార్యోపాధియైనజీవునకును, కారణోపాధియైన ఈశ్వరునకును నుపాధిభేదము తప్ప వాస్తవముగ భేదములేదు, అని పూర్వాచార్యులచే గూడ చెప్పబడినదిగాన, నజ్ఞానులు నిరంజనుడగు పరబ్రహ్మమందు మూలాజ్ఞాన కల్పితమునగు ప్రపంచమును భ్రాంతిచే నారోపించెదరని ప్రస్తుతానుసరణముగాబట్టి యీగ్రంథమునందు శృతిశృత్యుపనిషత్ వాక్యములను చేర్చి నాకు గోచరించినంతవరకు వ్రాసితిని. బుద్ధిమంతులగువారు మీదుమిక్కిలిగా నూహింపవచ్చును.

శ్లోకం॥ కాయేనవాచామనసేంద్రియైర్వా, బుధ్యాత్మనావాప్రకృతె స్వభావాత్కరోమియద్యత్సకలంపరస్మై నారాయణాయేతి సమర్పయామి॥ భాగవతమునందు చెప్పబడియున్నది. కాయము, వాక్కు, మనస్సు, ఇంద్రియములు, బుద్ధి లేక ఆత్మ దీని ప్రవృత్తిచే గాని లేక, స్వభావానుసారముగా మనముచేయునదంతయు పరాత్పరుండైన నారాయణునికే సమర్పింపవలయునను భాగవతమునందు ఆయర్థమే యున్నది. అధ్యాత్మశాస్త్రమునందు॥ బ్రహ్మకర్మసమారభే॥ యను వేదప్రమాణం దేనిని జ్ఞానకర్మసముచ్ఛయ

పక్షమనియు, ఫలాశాత్యాగమనియు బ్రహ్మార్పణపూర్వకమగు కర్మయనియు చెప్పుచున్నారో దానికే ఇదంకృష్ణార్పణమస్తు యని భగవద్గీతలయందున్న పైశ్లోకమువలెనే సర్వకర్మఫలత్యాగ ఆశానిర్మూలనముచేసి, యిహాముత్రార్థఫలభోగ విరాగుడై కర్మఫలాశను వదలి కర్మనుచేయుట యనునదియే దెలియవలెను.

ఇదంబ్రహ్మార్పణమస్తు.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

ఆత్మసూత్రము.

— వేదవ్యాసుడు ధృతరాష్ట్రునకు ఆత్మసూత్రము బోధించుట. —

మనుస్మృతి-6-46—సత్యపూతాం, వదేద్వాచం మనఃపూతం సమాచరేత్.

అతిభౌతికమార్గమేగాక- కర్మపరీక్షకు- నాధిదైవతమని సైతము మరియొకమార్గము గలదు. ఈమార్గావలంబనకు యీతీరున జెప్పెదరు. మానవుడు, కర్మాకర్మలను, నిర్ణయించు సమయమునందే కర్మవలన, నెవరికెంతసుఖమో, లేక దుఃఖమో కలుగుననిగాని దానిలోనగుటకు సుఖరాసియధికమా దుఃఖరాసియధికమా యని విచారింపడు. ఆత్మానాత్మ విచారమునందు సైతమెప్పుడును ప్రవేశింపడు. తాను సుఖదుఃఖములకు విలక్షణుడు, శ్రీరామ హృదయమునందు దుఃఖమాగంతుకము సుఖము స్వాభావికము నాకు సూరివర్యా! యున్నది—అనేకులగు జనులు యీకోలాహలము నెరుంగకయున్నారు. వేయేల ప్రతిమనుజుడు, నాత్మసుఖార్థమే ప్రతికర్మను జేయునను విషయమును లేదు—అతిభౌతికవాదులు యేయుక్తిజెప్పినను జెప్పుదురుగాక ధర్మాధర్మములు నిర్ణయించు మనుజుని మనస్సుయొక్క స్థితి యెట్లుండునని క్షణమాత్రము విచారించితిమేని మనుష్యుని మనస్సుననుండునవియు, స్వాభావికములు, నుదాత్తములు, నగు కారుణ్యము, దయ, పరోపకారము, మొదలగు మనోవృత్తులే యొక్కసారిగ నొకానొక కార్యము జేయుటయందు అతనినెప్పుడు ప్రేరేపణజేయునని మనకు స్పష్టముగ దోచును. వుదాహరణమేమియనగ- ఒకదరిద్రుని మనము చూచితిమేని ఏమియైనను ధర్మాచరణచేసినచో- జగత్తునకు- లేక- తనయాత్మకు- నెంతకళ్యాణమగును. సంతోషమ

గు ననుసంగతితోపకమునుపే, దయార్ద్రహృదయులమై, స్వశక్త్యానుసారము గా ధర్మాచరణ మొనరించిన ముక్తులగుచున్నారు. బాలుడేడ్చునేని యతని కి పాలిచ్చినచో నెందరికెంతహితవగునని యేమియు విచారింపక తల్లిపాలు యిచ్చుచున్నది. అనగా యీయుదాత్తమనోవృత్తి ఏకర్మయోగశాస్త్రమున కు ముఖ్యమగు మూలబంధనపునాదిగానున్నదని తాత్పర్యము. ఈమనో సద్గురుపుత్రుండగువాడు, ఆత్మను దర్శించినవాడుగానుండియును, దృఢజ్ఞానము లేకపోవుటచేత, మోహాంబుధింజిక్కి దుఃఖమును, కోరికయును, పశ్చాత్తాప మును, పట్టువిడుపులును, మనోవికారములును, కోపతాపములును వీటిని యెప్పుడైనను, గలిగియుండినయెడల వెంటనే యతనికి బంధము సంభవించు టకు కారణమవుచున్నది. కావున సద్గురుపుత్రుండగు బుద్ధిమంతుడగువాడు ఏకాలమందైనను, మనస్సునందు ఏకోరికలను గోరక, మిక్కిలి లోభగుణము ను బొందక, లేనివృత్తులను గ్రహించక, వున్నవృత్తులను విడువక, అజ్ఞానుల తో చెలిమిచేయక, తాపత్రియాది దుఃఖములను నంటక, చిత్తచలనము లేక, క్రోధముంచక, భయమును వదలి స్వయంప్రకాశమానుండై సమదర్శనము గలిగినప్పుడె ఆమహాత్మునకు మోక్షము కరతలామలకంబై తప్పక సంభవిం చును. కావున ఏకాలమందైనను దేహేంద్రియవృత్తులు నేనుగానని తెలిసికొ నుచున్నాడో అప్పుడెవానికి మోక్షంబు సంభవించును. అటులలేక భ్రాంతి నిబొంది దేహేంద్రియవృత్తులన్నియు తానుగానని యెప్పుడనుకొనుచున్నాడో అప్పుడె మోక్షము సంభవించును. అటుల లేక భ్రాంతినిబొంట దేహేంద్రి యవృత్తులన్ని తానేయని యెప్పుడనుకొనుచున్నాడో అప్పుడే బంధముగలి గినవాడగుచున్నాడు. నిరాకాశపరుండగు జ్ఞాని యీరెండువిధంబుల నెరింగిన వాడై ఏవిధమైనతప్పును గాని పట్టువిడుపులును గాని బొందడు గనుక దేహ వృత్తులను జరిగించినను, జరిగించకుండినను ప్రారబ్ధమువలన గలిగిన ద్వంద్వ ములు, సుఖదుఃఖములు పుణ్యపురుషునకు భావమునందు లేకయుండునో అట్టివిధమును నీవుదెలుసుకొని నీమనంబున సర్వవృత్తులను దెలుసుకొని విడ చినవాడవై ప్రతిదినము సర్వసాక్షీస్వరూపమే తానని, తన్నుదాదెలియవలె ను. ఈదేహము మిగుల నసహ్యమును అతిచంచలమును, సారములేనిది యును, అనిత్యమైనదియును గానున్నది. దీనికి తాపత్రియములు సదాగలిగి యున్నవి. అవి యెవ్వియనిన ఆధ్యాత్మికంబనియు అధిభౌతికంబనియును అధి

దైవికంబనియును మూడున్ను గలవు. అధ్యాత్మికంబనగ దేహమునకు రోగంబులును ఆయాసంబులును సుఖదుఃఖంబులును గలుగుట. అతిభౌతికంబనగా దేహమునకు, సర్పముకరచుట, తేలుకుట్టుట, పులికరవవచ్చుట, భూతప్రేతపిశాచములుపట్టి బాధించుట యివిమొదలగుదుఃఖములు గలుగుట. అధి దైవికమనగా దేహమునకు వర్షమువల్లను, వాయువువల్లను, అగ్నివల్లను పిడుగులుపడుటవలనను, సుఖదుఃఖములు గలుగుట యివియన్నియును మిగుల దూషితంబులనియు యీప్రపంచశరీరములు సకలదుఃఖములకు కారణములనియును బ్రహ్మవేత్తయైనవాడు తన్నుతానెలుసుకొని, సదా చిన్మాత్రస్వరూపుండైయుండి యీభూలోకవర్తనలన్నియు చక్కగచూచి యెఱింగిన, ఏపుణ్యాలు సుఖజీవనముబొందుటకు చింతయును సుఖభోగములనుభవించుటకై తలంపును యివిఅన్నియు పొందకుండునో అట్టిమహాత్ముని చరితము మిగుల యద్భుతము. ఈలోకంబున నానావిధములుగా వర్తించెడు అజ్ఞానమతములన్నింటిని యతీశ్వరులుగాని, యోగీశ్వరులుగాని మతదేవతలనుగురించిన భేదవాదములాడక, వేదాంతమే సర్వమతసమ్మతమని వర్తింతురు గాన ఏమసుజుండైనను, మతములయందు వర్తించుట సరికాదు. అన్నిమతములట్టివేగాని, సర్వమతములును మనంబునగోసి, వేదాంతయోగానుష్ఠానముజేయు యేచిత్తవిశ్రాంతి దేహతత్వమనగ యిరువదినాలుగు తత్వంబులును దెలుసుకొని చైతన్యస్వరూపుండగు, జీవునకు యిరువదియైదవదియగు జ్ఞానమే గురుస్వరూపముగానున్నదని యెఱిగిన జ్ఞాని, ఏదొకకాలమందైనను, తనకు మోక్షాపేక్ష కలిగి సద్గురువునుజేరిన, ఆమహాత్ముండాతని యాదరించి ఆత్మబోధ నెరింగించి ముక్తునిగాను జేయకుండునా? పంచమహాభూతంబులవలననే పిపీలకము మొదలుకొని, బ్రహ్మపర్యంతముగానుండు జీవరాసులన్నియును గల్పింపంబడినవి. ఇటులగల్పింపంబడిన సమస్తచేతనకోటి పంచభూత వికారంబులని మనంబునభావించి ద్వంద్వములగు సుఖదుఃఖములను విడచి, సస్వరూపమగు సర్వసాక్షియే తానని జ్ఞానదశ బొందినయెడల ఇప్పుడేవిదేహముక్తుండౌదువు- గాన యీసంసారము, యింద్రియసమూహము ప్రపంచము యొక్క సర్వవృత్తులకు కారణముగానున్నది. అట్టి ప్రపంచవృత్తులగు వాసనలను లేకయుండుటవలన, మోక్షమను పదవి విడువక వారిని యంటుకొనే యుండును. కాబట్టి ప్రపంచసంబంధములగు శరీరవృత్తుల

యందు యేవిధములైన వృత్తులయందును ఏవిధములైన కష్టములనుబొందక యథాస్థితిఃపొందియుండు మహాత్ముడే యీలోకంబున మహాప్రభుండగును. కావున సంసారమనగా యింద్రియసమూహములేగాని ధారాపుత్రాదివర్గంబులుగాదు. కావున ధనము సర్వవృత్తులకు మూలముగానున్నది. ద్రవ్యమే మాయాప్రపంచమునకు సహాయముగానున్నది. అన్నిటికి శ్రేష్ఠముగానున్నది ఐనను కామశత్రువనగ సర్వకోరికలకు మూలమైనచిత్తమును ధరింపగూడనిదిగానున్నది. అట్టిచిత్తమును నిరాకరించి ప్రయోజనములేదని విడచిపెట్టుము. అటులవిడచుటవలననే మోక్షప్రాప్తియగును. కాబట్టి-స్వప్నమును కల యింద్రజాలమువంటి మాయగానున్నదేగాని నిజముగా నున్నదిగాదు. భ్రాంతిరూపకంబులగు నీప్రపంచమంతయును తానుగానని తాను సర్వసాక్షిస్వరూపుండను నిత్యుండను శరీరమందును స్నేహితులయందును భార్యయందును, గృహమందును, ధనమందును, విశేషములగు వైభవములయందు మోహభ్రాంతులనుగలిగి వాటియందు సంతోషమును దుఃఖమునుబొందకుండుటే ముక్తి—ఏప్రదేశములయందు నామరూపసహితములగు చిత్రవిచిత్రములు భ్రాంతివలనందోచుచుండునో అట్టివస్తువులయందు ఆశాపాశములను గలిగియుండుటే సంసారబంధము.

అట్టిబంధమును విడిపించుకొనుటకు నొకయుక్తిగలదు. ఎట్లనిన వినుము. తాను దృఢవైరాగ్యమునుబొంది సర్వఆశాపాశములనువిడచి సస్వరూపసంధానముపొందుతూ తన్ను తాదెలిసియుండవలెను. సమస్తబంధములకును మొదటిదే ఆశాబంధము. దీనికి మితిమేరలులేవు. దీనివల్లనే జన్మ మాదిగా గల సమస్తదుఃఖములు గలుగుచుండును. ఇట్టి ఆశాబంధములేకుండుటే మోక్షంబని చెప్పంబడుచున్నది. ఎవనియొక్క మనంబున ఆశయనెడు బంధకము విడిచిపోవుచున్నదో అట్టిమహాత్ముడే సంతుష్టియనెడి ముక్తిపదమును బొందునుగాన తనయొక్క నిజస్థితి విచారించగ తానే సత్తామాత్రుండగు ఆత్మయనియు, శుద్ధచైతన్యుండనియు, ద్రష్టస్వరూపుండనియు దెలియవచ్చుచున్నది. ఈప్రపంచము అసత్తనియు కేవల జడస్వరూపమనియు దెలియవచ్చుచున్నది. కావున తనకు అవిద్యయనెడు మాయ లేనేలేదు. కేవలుండవై కోరికయనెడు గొప్పశత్రువును జయించినయెడల ముక్తుండవగుదువుగావున రాజ్యమున్ను, స్త్రీలున్ను, కొమాళ్లున్ను ప్రారబ్ధవశంబున సుఖదుఃఖములును

దేహముతోడనే పోవుచుండును. ఇవియన్నియును విశేషంబులని మనంబున దలంచిన అజ్ఞానులకు నివియన్నియు ననుభవనీయంబులై ప్రతిజన్మమునందు ను తప్పకకలుగును.

తనకు ధనధాన్య మైశ్వర్యంబు లింకచాలుననియును చిత్తసంకల్ప ము లగు కోరికలు నింకవద్దనియును పూర్వజన్మసుకృతకర్మంబు లింకచాలుచా లనియును విడచి మనంబున వాటివిధ మంతయు నెరింగి వీటివలననే యీసంసా రతాపత్రయములు గలుగుచున్నవని యోచించి వాటిని అమేధ్యపుంజమని రోసి విడచి చిత్తవిశ్రాంతిని బొందుము. కావున అజ్ఞాని అట్టిచిత్తవిశ్రాంతిని బొందనేరడు-గాబట్టి నీవు అనేకజన్మములనుండి వాక్కు-చేతను మనస్సుచేతను దేహముచేతను చేయంబడిన నానావిధకర్మములను వాంఛయనెడు సంకల్ప మువల్లనే నీకుసంభవించినవి. దుఃఖమే నానావిధములైన కష్టములకు తోడు నీడమైయున్నది. ఇదియే ప్రారబ్ధకర్మ మనిభావించి యీజన్మమునందేనను ఏవాంఛలులేక-నిత్యానందుడవై ఆత్మైక్యానందసుఖమునుబొందుము. కాబట్టి యిందుకు కొన్నిదృష్టాంత దార్ష్టాంతికములు వేదాంతోపని త్సారవాక్యము లు వ్రాయుచున్నవి. అవి యెవ్వియనిన—

నాదబిందోపనిషత్.

అధ్యస్తస్యకుతో జన్మ జన్మాభావేకుతస్థితిః। ఉపాదానం ప్రపంచస్య। మృద్భాణ్డస్యే వపశ్యతి అజ్ఞానంచేతివేదాంత్తై తస్మిన్నష్టైక్వవిశ్వతా యథా రజ్జుపరిత్యజ్య సర్పంగృహ్ణాతివైభ్రమాత్। తద్వత్సత్యమవిజ్ఞాయ జగత్పస్యతి మూఢధీః। రజ్జుఖండేపరిజ్ఞాతే సర్పరూపం నతిష్ఠితం। అధిష్ఠానే తథాజ్ఞాతే ప్రపంచేశూన్యతాంగతే। దేహస్యాపిప్రపంచత్వాత్ ప్రారబ్ధావస్థితిఃకుతః॥

ఆత్మబోధోపనిషత్తు.

వివేకబుద్ధియుక్త్యాహం। జ్ఞానామృతాత్మనద్వయం॥ తథాపిబాధమో హాదివ్యవహారప్రతీయతే నివృత్తోపిప్రపంచో మెసత్యవద్భాతిసర్వదా సర్పా దౌరజ్జుసత్తైవ బ్రహ్మసత్తైవ కేవలం ప్రపంచాధారరూపేణవర్తతేతోజగన్న హియథేక్షురస సంవ్యాప్తాశర్కరావర్తతేతథా అద్వయబ్రహ్మరూపేణ-వ్యాప్తోహం వైజగత్రయం బ్రహ్మాదికీటపర్యంతం ప్రాణినోమయి కల్పితా బుద్బుదాదివికారన్తా స్తరంగాసాగరేయథా॥

నారదపరివ్రాజకోపనిషత్ మూడవ వుపదేశము.

అధ్యాత్మతత్వనిష్ఠాశుభాశుభకర్మనిర్మూలనపరం సన్యస్యపూర్ణానం దైకబోధస్తద్బ్రహ్మాహమస్మీతి బ్రహ్మప్రణవమనుస్మరమ్ । బ్రమరకీటకన్యాయేనశరీరత్రయముత్సృజ్యసన్యాసేనైవదేహత్యాగం కరోతిసకృతకృత్యోభవతి॥

ఐదవ వుపదేశము.

చిన్తయస్ఫురమానన్దం బ్రహ్మైవాహమితిస్మరమ్॥

ఆరవ వుపదేశము.

అస్మద్వ్యతిరిక్తంసర్వం కృతకంనశ్వరమితిసత్యావిరక్తః । పురుషస్సర్వదాబ్రహ్మాహమితివ్యావహరేత్ ॥ నాన్యత్కించిద్వేదితవ్యం స్వవ్యతిరేకేణ జీవన్ముక్తోవసేత్కృతకృత్యోభవతి । ననాహంబ్రహ్మేతివ్యవహరేత్కింతు బ్రహ్మాహమస్మీత్యజస్రమ్॥

త్రిశిఖ బ్రాహ్మణోపనిషత్తు.

సర్వవస్తున్యుదాశీన భావమాసన ముత్తమం॥ జగత్సర్వమిదంమిథ్యా ప్రతీతః ప్రాణసంయమః॥ చిత్తస్యాన్తర్ముఖీభావః ప్రత్యాహారస్తుసత్తమః । చిత్తస్యనిశ్చలీభావోధారణాధారణంవిదుః । సోహంచిన్మాత్రమేవేతిచింతన ధ్యానముచ్యతే అహమేవపరంబ్రహ్మ బ్రహ్మాహమితిసంస్థితిః సమాధిస్సతు విజ్ఞేయసర్వవృత్తివివర్జితః॥

మణ్డలబ్రాహ్మణోపనిషత్.

ఉక్తవికల్పంసర్వమాత్మైవతల్లక్ష్యంశుద్ధాత్మదృష్ట్వావాయః పశ్యతిస యేవబ్రహ్మనిష్ఠోభవతి । జీవఃపంచవింశకంస్వకల్పిత చతుర్వింశతితత్వంప రిత్యజ్యషడ్వింశః పరమాత్మాహమితి । నిశ్చయాజ్జీవన్ముక్తోభవతి॥

ఛాందగోపనిషత్తు తృతీయపాఠకము చతుర్దశఖండము ఒకటవవాక్యం.

సర్వంఖల్విదంబ్రహ్మ నేహననాస్తికించన॥

షష్ఠప్రపాఠకము- ప్రథమఖండము ౧, ౨ వ వాక్యములు.

యథాసౌమ్యైకేనమృత్పిణ్డేన సర్వంమృణ్మయం విజ్ఞాతంస్యాద్వాచారంభణం వికారోనామధేయం మృత్తికేత్యేవసత్యం యథాసౌమ్యైకేనలోహమణి నాసర్వంలోహమయం । విజ్ఞాతంస్యాద్వాచారంభణం వికారోనామధేయం లోహమిత్యేవసత్యమ్॥ ౨.

షష్ఠమప్రపాఠకము-ద్వితీయఖండము ౧, 3 వ వాక్యములు.

సదేవసోమ్యేదమగ్రఆసీత్ । ఏకమేవాద్వితీయమ్ తదైక్షతబహుస్యాం ప్రజాయేయేతి 3॥

అష్టమఖండము ౭ వ వాక్యము.

ఐతదాత్మ్యమిదగ్ సర్వంతత్సత్యగ్ సఆత్మాతత్త్వమసిశ్వేతకేతో॥౭॥

సప్తమప్రపాఠకము-ఇరువదినాల్గవఖండము-౧, ౨ వాక్యములు.

యత్రనాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతినాన్యద్విజానాతిసభూమా అథయత్రాన్యత్పశ్యతి అన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పంయోవైభూమాతదమృతం । అథయదల్పం తన్మర్త్యంసభగవఃకస్మిన్ ప్రతిష్ఠిత ఇతిస్వేమహిమ్నియదివాన మహిమ్నీతి ౧।

ఇరువదైదవఖండము- ౧, ౨ వ వాక్యములు.

సఏవాధస్తాత్సఉపరిష్టాత్సపశ్చాత్సపురస్తాత్స దక్షిణతస్సఉత్తరతస్సఏవేదంసర్వం ఇత్యథాతోహంకారాదేశఏవాహమేవాధస్తాదహం ముపరిష్టాదహం పశ్చాదహంపురస్తాదహం దక్షిణతోహముత్తరతోపరిష్టాదాత్మా పశ్చాదాత్మాపురస్తాదాత్మా దక్షిణత ఆత్మోత్తరత ఆత్మైవేదంసర్వమితి ౧॥ సవాఏష ఏవం పశ్యన్నేవం మన్వానఏవంవిజానన్నాత్మరతిరాత్మక్రీడ ఆత్మమిథునఆత్మానంద స్సస్వరాట్ — భవతి —౨.

బృహదారణ్యకోపనిషత్ లో ౧-3 వ యధ్యాయము.

బ్రహ్మవా ఇదమగ్రఆసీతదాత్మాన మేవావేదాహం బ్రహ్మాస్మీతితస్మాత్తత్సర్వమభవత్ । తద్యోయోదేవానాం ప్రత్యబుధ్యత సఏవతదభవత్తథాఋషీణాంతథామనుష్యాణాం తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదేఽహం మనురభవం సూర్యశ్చేతితదిదమప్యేతర్హియఏవం వేదాహంబ్రహ్మాస్మీతిసఇదంసర్వంభవతి॥

నాలుగవ బ్రాహ్మణము- ౧౦ వ వాక్యము.

తస్యహానదేవాశ్చనాభూత్యా ఈశతఆత్మాహ్యేషాంసభవతి అథయోన్యాందేవతాముపాస్తేన్యోసావన్యోఽహమస్మీతినసవేదయథాపశుః॥

నాలుగవ అధ్యాయము-౧ వ బ్రాహ్మణము- ౨౦ వ వాక్యము.

సయథోర్ణనాభిస్తన్తునోచ్చరేత్ యథాగ్నేఃక్షుద్రా విస్ఫులింగావ్య

చ్ఛ్వైరస్యైవమేవాస్మాదాత్మనస్సర్వే ప్రాణాస్సర్వేలోకాసర్వేదేవాస్సర్వాణి భూతానిఉచ్చ్వరన్తి—౨౦.

నాలుగవ అధ్యాయము నాలుగవ బ్రాహ్మణము ౧౨, ౧౪ వవాక్యములు.

సయథాసైన్ధవఖిల్యఉదకేప్రాస్తఉదకమేవాను విలీయేతనాహాస్యోద్గ్రహణాయేవస్యాత్-యతోయతస్త్వాదదీతలవణమేవైవంవా అరఇదమహాద్భూతమనన్తమపారం విజ్ఞానఘనఏవ=౧౨=యత్రహిద్వైతమిభవతి తదితర, ఇతరం, పస్యతి, తదితర, ఇతరం, శృణోతి, తదితర, ఇతర, మభివదతి, తదితర, ఇతరం మనుతేతదితర, ఇతరం, విజానాతియత్రవా అస్యసర్వం ఆత్మైవాభూత్తత్కేనకం మన్మీతతత్కేనకం, విజానీయాత్, యేనేదంసర్వం విజానాతితం కేన, విజానీయాత్ విజ్ఞాతారమరేకేన విజానీయాదితి=౧౪.

౫ దవ బ్రాహ్మణము ౧ టన వాక్యము.

ఇయంపృథ్వీసర్వేషాం భూతానాం మధ్వస్యైపృథివ్యైసర్వాణిభూతాని, మధుయశ్చాయమశ్యాం పృథ్వ్యాంతే జోమయోమృతమయః పురుషోయ శ్చాయమధ్యాత్మం శారీరస్తేజోమయోమృతమయః॥ పురుషోయమేవస యోయమాత్మేదమమృతమిదం, బ్రహ్మేదం సర్వమ్ ॥ ౧ ॥

నారాయణోపనిషత్.

నారాయణఏవేదం, సర్వం, యద్భూతంయచ్చభవ్యం నిష్కళంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాతః శుద్ధోదేవ ఏకో నారాయణః, నద్వితీయోస్తి కశ్చిత్ యఏవం వేదసవిష్ణురేవభవతి-॥

కైవల్యోపనిషత్.

యత్పరం బ్రహ్మసర్వాత్మా విశ్వస్యాయతనంమహత్॥ సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యంతత్వమేవ త్వమేవతత్ జాగ్రత్స్వప్నసుషుప్త్యాది ప్రపంచం యత్ప్రకాశతే, తద్బ్రహ్మాహమితిజ్ఞాత్వా సర్వబంధైః ప్రముచ్యతే॥ యిత్యాదిద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పుచున్నవి. ఎట్లనిన—యీలోకంబున అనేకజన్మసుకృత సంసిద్ధిపరుండగు పుణ్యపురుషుడు సద్గురువును సేవించి యీమహాత్ముని కరుణవడసి, దేహతత్వమును ఆత్మోపదేశమును బొంది, పరమశాంతుండును, బుద్ధిమంతుండును, కృతార్థుండును నగుచున్నాడు. మరియును యనేకజన్మపాపసంసిద్ధిపరుండగు అజ్ఞాని మిగులమూఢాత్ముండునునై తాను చచ్చుపర్యంతము నాత్మతత్వము దెలియవలెనని యోచించుచుండునేగాని

తెలియుటకు నేరక గావున, బ్రహ్మనిశ్చయమైన అపవర్గమార్గమును విచారించగా, సర్వకోరికలకు మూలముగానున్న చిత్తమును నిరోధించుటే మోక్షమనియును చిత్తసంకల్పమువలననె బాధమనియును తెలియవచ్చుచున్నది. జ్ఞానమనునది యింతేగాని అధికమేమియును లేదని, తెలిసికొనుమా. ఇదియే శాస్త్రసమ్మతమును, యనుభవముగానున్నది. అట్టిశాస్త్రమునందు నీబుద్ధికి ఏమిగా తెలియవచ్చుచున్నదో అదేప్రకారము చేయుము. కావున, యీలోకంబున, నిశ్చయముగా సభలయందు మాటలాడునట్టి వాచాలకుడుగానుండినను, గొప్పచదువరిగానుండినను, బుద్ధిశాలిగానుండినను, యుద్యోగవృత్తులయందు సమర్థుడుగానుండినను, యిట్టివారు యీతత్వబోధను బొందినయెడల నోరులేని మూగవాడుగానుండినను, యేమియును తెలియని, అజ్ఞుడుగానుండినను, బుద్ధిలేని మనుజుడుగానుండినను, లోకవ్యవహారములయందు చొరవలేని మనుష్యునిగాను చేయుచున్నది. మరియును అజ్ఞానులైన లోకవాసులు అట్టి మహాత్ముని జ్ఞానియని తెలిసికోనేరక, పిచ్చివానిగా భావించి యిల్లువెడలంగొట్టుట, పరిహసించుట మొదలగు దుర్మార్గములను జేయుదురు గాబట్టి యీతత్వబోధ మిగుల చిత్రమైయున్నది.

పాంచభౌతికంబును మిగుల హేయంబును నగు నీశరీరము నీవుగావు, శరీరము నీకు ఏకాలమునందును లేదు. సర్వవృత్తులును జేయునట్టి యహంకారస్వరూపుండగు కర్తవున్ను నీవుగావు. అన్నింటిని యనుభవించునట్టి జీవుండగు భోక్తవు నీవుగావు సర్వసాక్షిస్వరూపుడైన, ఆత్మవే నీవు. సదా నిర్మల నిష్కళంకుండవైన పరమాత్మవుగావు. లోకంబున సామాన్యునివగిది వర్తించుము. అనగ, తెలసి తెలియని చందమున తెలపియుండవలెను. కావున కామక్రోధములనుగురించి విచారణచేయగా, నవి మనస్సుయొక్క గుణములుగా తెలియవచ్చుచున్నవి. నీవు ఏగుణములులేని నిర్మలుండగు నాత్ముండు సంకల్ప వికల్పములులేని శుద్ధ తెలివియే స్వరూపకముగా గలవాడవు. సర్వసంగపరిత్యాగి విజ్ఞానస్వరూపుండవుగావున, తానెను ఆత్మస్వరూపునియందు సమస్తజీవకోట్లయందున్ను తానెను ఆత్ముండుండునని తన్నుదా తెలిసికొని సదా అహంకార మమకారములును విడిచినవాడవై శరీరేంద్రియములే తానని దుఃఖమునుపొందక ఆత్మానందసుఖమునే పొందియుండుము. కావున, మహాసముద్రమందు అలలువలెనే యీప్రపంచము సాధారణముగా భ్రాంతి

వలనం దోచుచుండును. నీవు అట్టిఅలలవంటి ప్రపంచముగావు. నిజముగా తరంగములులేని, పరిపూర్ణాచలమహాసముద్రమనే బ్రహ్మమే నీవు.

ముమ్మాటికి, కొంచెమైనను, యేమొక్కసంశయములను బొందనివాడవై నాయందు మిగుల విశ్వాసముగలవాడవై నావాక్యములను చక్కగా నమ్ముము. నీవే శ్రేష్ఠమగు బ్రహ్మస్వజ్ఞాన స్వరూపుండవు; భగవంతుండవు. మాయయనిచెప్పఁబడు నీలతోయదమునకు నావల శుద్ధస్ఫటికరూపంబై తేజోమయంబై నీవాత్మదీపంబునుంబోలె ప్రకాశించెడు సర్వసాక్షిస్వరూపుండవేనీవు. నీకు రెండవవస్తువులేదు. తన్నుతాదెలియుము. కావున, యీశరీరమునకు జననమరణంబులు స్వభావజన్యంబులై యుండుటచేతనే జననమునొంది వచ్చుటయును, మరణమునెందుట పోవుటయును, యీరాకపోకలు సత్యములుగానే దెలియవచ్చుచున్నవి. కేవలాత్మనుగుఱించి విచారించగా దానికి రాకపోకలును, చావుపుట్టుకలును లేక సర్వకాలము స్థిరముగానేయున్నది. బుద్ధిమంతుడ వగునీవు ఈప్రకారము శరీరమునుగురించి మిగుల దుఃఖింపబనిలేదు. కావున ఏకమును నాశనమును లేనిదియును, చిదాకాశస్వరూపంబునునై సర్వమునిండి ప్రకాశించెడి కేవలాత్ముండవు. ఈదేహము అన్యృతజడదుఃఖములతో గూడుకొనిన మిగుల హేయముగాగలది. చూచుచుండగానే మటుమాయగాబోవును. అటులబోక యొకకల్పపర్యంతముండినను లేక యిప్పుడేపోయినను బోవునుగాక. ఈభ్రాంతిరూపకమైన శరీర మెంతకాలముండినను ప్రయోజనము——నీవు కేవలనిర్మలుండవు, నిష్కళంకుండవు గావున, తన్ను తావిచారించిచూడగ నీకు వృద్ధిక్షీణములులేవు. కావున ఆనందరసం బనుమహాసముద్రమువలె నిండియున్న నీకు సమస్తలోకములు తరంగములవలె నీయందు నావరించుకొని యున్నటులదోచుట భ్రాంతియేగాని నిజముగా నీయందు లోకములులేవు. ఒకవేళ అట్టిలోకములు నీయందుగలిగియున్నను, లేక నాశనముబొందినను నీకేమి. ఏకాలమందును పెరుగుటగాని, తరుగుటగాని, విరుగుటగాని యిట్టి యేవికారములునులేక సదా పరమాత్మవైయున్న నిన్ను సద్గురుముఖమున తత్వవిచారణచేయగ కేవల జ్ఞానస్వరూపుండగు తనకు యీదృశ్యమగు సమస్తప్రపంచము వేరుగాదు. సర్వము నీవేగాని నీకు అన్యమేమియునులేదు. నిజముగా లేదు అని తన్ను తాదెలియవలయును. తాను తానైన పరమాత్మస్వరూపుండవైన తనకు విధినిషేధములు జీవోపాధి ఈశ్వ

రోపాధులుగాని గలుగనేరవు. ఇవియన్నియు నిజముగా వ్యర్థపుభ్రాంతులు బొందుట నిష్ప్రయోజనముగావున ఏకమును, నాశనమునులేని తాను సర్వమునిండి ప్రకాశించెడు తనకు ఇకమీద జన్మమును, కర్మమునులేవు. తాను తా ననెడు జీవహంకారమును నీకులేవు. తా నొకండవే యేమియునులేక పరిపూర్ణుండవై నిండియున్నావు. నిర్మలాత్మ - యీలోకంబున బంగారమును విడచి కంకణములును, కిరీటాదిభూషణములును నెటులగనుపించకుండునో, అటువలెనే తన్నుమినహాగా లోకంబులులేవు. నీకు రెండవవస్తువు యేదియునులేక యెందుజూచినను నం దెల్ల సందులేక పూర్ణముగ నీవే నిండియున్నావు. కావున, వీడు, వాడు చెప్పకుందురు. వాడే తాను. తానే వీడు. వీడే తాను. తానే వాడు. ఇదియే తాను. తానే యిదియు. అని చెప్పంబడు యీ లోకవ్యవహారము లన్నియునువిడచి సర్వము పరమాత్మయైన తానే గాని పరమాత్మకు అన్య మేమియునులేదని మనోనిశ్చయమునొందినవాడై సమస్త కోరికలునువిడచి-నిష్కళంకుండవైయున్న తనకు యెరుకయనెడు శుద్ధతెలివి తానుకాని కారణముచేతనే భ్రాంతివలన నీకు ప్రపంచము దోచెనేగాని నిజముగా తనయందు ప్రపంచముదోచ నేలేదు. తన్నుతా ననే పరమార్థతత్వమును విచారించగ సర్వముతానై తా నొక్కండనైయున్న తనకు భ్రాంతిరూపకమైన సంసార మనెడు కలలులేనివాడు యీలోకంబున నొకడుండు లేడుగావున యీప్రపంచమును, సంసారమును, శరీరేంద్రియములును కలవంటి భ్రాంతిరూపకములేగాని, నిజముగాలేవు. కావున, యీప్రపంచము భ్రమవలనందోచినదేగాని నిజముగా తనయందు ప్రపంచములేదు. తననిజస్వరూపముతప్ప యితర మేమియునులేదు. కాబట్టి తా నొక్కండవై జననమరణప్రవాహ మనెడు మహాసముద్రముగా నిండియున్నావు. తా నాసముద్రంబునం దిప్పుడున్నావు. ఇక కొంత కాలమున్ను నుండగలవు. మూడుకాలములయందును నాశనరహితుండవు. అందువలన తనకు బంధమోక్షములు గలుగనేరవు. నీకు అనేకజన్మసుకృతమువల్ల సద్గురుకరుణకు పాత్రుడవైతివి. అండపిండబ్రహ్మాండము లన్నియు తానుతప్ప మరేమియులేదు. కావున నీచిత్తంబున నేకోరికలనులేనివాడవై అట్టి చిత్తస్వభావజన్యకార్యములను తలంపునంబెట్టక చిత్తవిశ్రాంతినిబొందియుండుము: తనయందు బుద్బుదంబుపగిది జనించెడు అహంకారమును దృఢవైరాగ్య మనెడుఖడ్గముచేత నాశనముచేయుము. నీమన

స్సందు జాగ్రత్తగాని, శరీరేంద్రియవృత్తులుగాని, నిలుపవలెను. నీవు సత్యముగా నాత్మస్వరూపుండవు. సదాముక్తుండవు. నీకుపైగా నేమియును లేదని సద్గురుకటాక్షమున నెఱింగిన నీవు మఱేమి తెలుసుకొనుచున్నావో నాకు చెప్పుమనిన యొందుకుబనికిరాని యీస్థూలజ్ఞకళామాత్రశరీరమందు జీవోపాధి ఈశ్వరోపాధు లనెడు జీవేశ్వరులయందును యెంతకాలము తలంపుగలిగి యుండునో అంతవరకు నెరుకకు మరణావస్థలు గలుగుచుండునుగాని యెరుకే యీఘోరమగు సంసారమునకు నాధారంబై మాయామయంబైయున్నది. కనుక యిట్టి ఘండాలమెరుకను విడుటచే అనగ తన్ను తాదెలసి తానుతానై జీవభ్రాంతిని విడచుటచేత జన్మరహితంబైన మోక్షసామ్రాజ్యమును పొందును గావున లోకంబునంగల మనుష్యులకు సాధారణముగా ప్రవృత్తికర్మయును, నివృత్తికర్మయును తనంతటతానే ప్రారబ్ధవశంబునంగలిగి హరించిపోవు చుండును. ధీరాత్ముండగు సద్గురుపుత్రుండు వీటివిధ మంతయునెఱింగి వాటి గొడవలంజిక్కక ఉన్మత్తునివలె ద్వంద్వములగు బంధమోక్షము లనెడు జీవభ్రాంతిని విడచియుండవలయును గావున అనురాగముగల యజ్ఞాని తనకుగలిగిన వివిధదుఃఖములను విడువవలెనని మనంబునగుందుచు పత్నిపుత్రవర్గంబులగు సంసారమును విడచిపోవలయునని దలంచుచుండును. అనురాగములేని జ్ఞాని అఘోరమగు దుఃఖసముద్రమును విడచియుండును గావున లోకంబున నేను మనుజుండనైనను తొలుత తనదేహమందును, పిమ్మట మోక్షమందును మమతగలిగియుండునో అట్టి మనుష్యుండు యోగిగాండు. జ్ఞానిగాండు. వాడే విశేషములగు దుఃఖముల ననుభవించు పామరుండు. జననమరణములనుబొందుచుండును. కాబట్టి యిందుకు యుపనిషత్ ప్రమాణంబులు వ్రాయుచున్నవి గావున—

స్కంధోపనిషత్తు.

సంవిన్మాత్రస్థితశ్చాహమజోస్మికిమతః పరం । వ్యతిరిక్తంజడంసర్వం స్వప్నవచ్చవినశ్యతి । సఏహిపరంబ్రహ్మతద్బ్రహ్మాహంనసంశయః । జీవశ్శివశ్శివోజీవస్సజీవః కేవలశ్శివఃతుషేణబాధోవ్రీహిస్స్యాత్తుషాభావేతుతణ్డులః॥ ఏవంబద్ధస్తథాజీవః కర్మనాశేసదాశ్శివః పాశబద్ధస్తదాజీవః । పాశముక్తసదాశ్శివః దేహోదేవాలయప్రోక్తో । జీవోదేవసదాశ్శివః త్యదజ్ఞాననిర్మాల్యమ్ సోహంభావేనపూజయేత్॥ అభేదర్శనంజ్ఞానంధ్యానం నిర్విషయంమనః॥

మహానారాయణోపనిషత్తు- ఒకటవ అధ్యాయము.

త్వమేవసర్వం త్వమేవసర్వం త్వమేవసర్వం త్వమేవమోక్షః స్త్వమేవ మోక్షత్వమేవఖిలమోక్షసాధనం నకించదస్తితద్వ్యతిరిక్తం యత్కించిత్ప్రతీయతేతత్సర్వంబాధితమిదినిశ్చితమ్॥ సగుణనిర్గుణరూపంబ్రహ్మ ఆదిమధ్యాంతశూన్యం బ్రహ్మసర్వంఖల్విదంబ్రహ్మ॥

రెండవ అధ్యాయము.

సచ్ఛబ్దవాచ్యం బ్రహ్మవిద్యాశబళంభవతి । తత్రితత్వాద్గుణాతీత శుద్ధసత్వమయోలీలాగృహీతనిరతిశయానందలక్షణో మాయోపాధికోనారాయణ ఆసీత్॥

మూడవ అధ్యాయము.

సంకోచవికాసాత్మక సుహామాయావిలాస ఏవసర్వోప్యవిద్యాప్రపంచః। పరమార్థతోనకశ్చిదస్తిలక్షణశూన్యానాదిమూలావిద్యావిలాసత్వాత్ । తత్కథమితి । ఏకమేవాద్వితీయంబ్రహ్మనేహనానాస్తికించన తస్మాద్బ్రహ్మవ్యతిరిక్తం సర్వబాధితమేవ అవ్యక్తం విశేద్బ్రహ్మణినిరింధనోవైశ్వానరోయథాతస్మాన్మాయోపాధిక ఆదినారాయణ స్థథాసస్వరూపంభజతి । సర్వేజీవాశ్చసస్వరూపం భజన్తె యథాజపాకుసుమ సానిధ్యాద్రక్తస్ఫటిక ప్రతీతిః॥ తదభావేశుద్ధస్ఫటిక ప్రతీతిః । బ్రహ్మణోపిమాయోపాధివశాత్సగుణపరిచ్ఛిన్నాదిప్రతీతిః వుపాధి విలయాన్నిర్గుణ నిరవయవాది ప్రతీతిః।

నాలుగవ అధ్యాయము.

కార్యకారణోపాధిభేదా జీవేశ్వరభేదోపిదృశ్యతే । కారణోపాధిరీశ్వరః కార్యోపాధిరయంజీవః బ్రహ్మచైతన్యంతేషు ప్రతిబింబితం భవతి॥ ప్రతిబింబా ఏవజీవా ఇతికథ్యంతె । అంతఃకరణోపాధికాసర్వేజీవాః॥

ఆరవ అధ్యాయము.

త్వంబ్రహ్మాస్మి అహంబ్రహ్మాస్మి అవయోరన్తరంనవిద్యతే । త్వమేవాహం అహమేవత్వం ఇత్యభిధాయేత్యుక్త్వాదినారాయణస్థిరోదధి॥

ఎనిమిదవ అధ్యాయము.

యథాభూమేః పర్వతవృక్షగుల్మలతాద్యనన్తవస్తుభేదః । తథైవాద్వైతపరమానందలక్షణం । పరబ్రహ్మణోమమ సర్వాద్వైతముపపన్నంభవత్యేవ

మత్స్వరూపమేవసర్వంమద్వ్యతిరిక్తమణుమాత్రం నవిద్యతె అహంబ్రహ్మేతి భావనయా యథాపరమతేజో మహానదీప్రవాహపరమతేజః పారావారే ప్రవిశంతి యథాపరమతేజః। పారావారతరంగాఃపరమతేజః। పారావారే ప్రవిశన్తి। తథైవసచ్చిదానందాత్మోపాసకసర్వపరిపూర్ణాద్వైతపరమానన్దలక్షణ పరబ్రహ్మణినారాయణేనయి సచ్చిదానందమాత్మకోమహజోహం పరిపూర్ణోహమస్మీతిప్రవివేశ॥ మదుపాసకస్తస్మాన్నిరతిశయాద్వైతపరమానంద లక్షణపరబ్రహ్మాభవతి। యోనైముముక్షుర నేనమార్గేణసమ్యగాచరతి సపరమానన్దలక్షణపరబ్రహ్మాభవతి॥

అద్వయతారకోపనిషత్.

జీవేశ్వరౌమాయికావితివిజ్ఞాయ సర్వవిశేషం నేతినేతీతివిహాయయదవశిష్యతె తదద్వయంబ్రహ్మ॥

రామరహస్యోపనిషత్.

రామమంత్రాణాం కృతపురశ్చరణో రామచన్ద్రోభవతి సదారామో అహమస్మీతితత్వతః ప్రవదంతియే నతేసంసారిణోనూనం రామఏవనసంశయః॥

రామపూర్వతాపిన్యుపనిషత్ - ఒకటవ వాక్యము.

రమంతెయోగినోనన్తే నిత్యానందే చిదాత్మని ఇతిరామపదేనాసౌపరం బ్రహ్మాభిధీయతె చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్య శరీరిణః—ఉపాసకానాం కార్యార్థంబ్రహ్మణో రూపకల్పనా॥

రామోత్తరతాపిన్యుపనిషత్తు.

తత్పదత్వత్పరంబ్రహ్మ రామచంద్రశ్చిదాత్మకం॥ సోహమోంతద్రామ.భద్రపరంజ్యోతీరసోహమోం ఇత్యాత్మానమ మాదాయమనసాబ్రహ్మణైక కుర్యాత్ సదారామోహమస్మీతితత్త్వతః ప్రవదన్తియే నతేసంసారినోనూనం రామఏవనసంశయః॥

శాండిల్యోపనిషత్తు- ఒకటవఅధ్యాయము.

అథధ్యానం తద్ద్వివిధం సగుణం నిర్గుణంచేతి, సగుణమూర్తిధ్యానం॥ నిర్గుణమాత్మయాథ్యాత్మం॥ ౧౧॥ అథసమాధిః॥ జీవాత్మపరమాత్మైక్యావస్థా త్రిపుటిరహితః, పరమానందస్వరూప శుద్ధచైతన్యాత్మికాభవతి॥ ౧౨ ॥ యిత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పుచున్నవి. కాబట్టి ఆత్మసమాధియందు మనోమారుతదృక్కులు లయముజేసి అనగ ఏకముచేసి తానొక్కడై పర

బ్రహ్మమే తానై ఆకళలో నిష్కళస్వరూపంబైన పరమాత్మను సగుణరూప మనిన్ని నిర్గుణరూపమనిన్ని రెండువిధములుగా నుపాసింతురు. ఎట్లనగ తనకన్న అన్యముగా ఆత్మయున్నదని ధ్యానింతురు. వారు సగుణధ్యానముచే నుపాసకులు ద్వైతవిశిష్టాద్వైతులు యిదిభావింతురు గావున, నిర్గుణోపాసకులు తానే పరమాత్మస్వరూపమనిన్ని తనకన్న అన్యములేదనిన్ని తానే అంతాయనిన్ని యనుభవజ్ఞానముచేతను శాస్త్రదృష్టముచేతను ఆత్మనిశ్చయముచేతను చెప్పెదరు గావున వికారరహితుడైన ఆత్మదేహాద్యుపాధులు నశించినప్పటికిన్ని దాను నశింపనివాడును ప్రత్యక్షాదిషడ్శాస్త్రములచేతను కాలదేశస్వరూపములచేతను తెలియఁబడనివాడు నగు దేహియైన ఆత్మయొక్క వ్యవహారదశలో వ్యవహారికజీవుడుగాను పారమార్థికదశలో బ్రహ్మముగాను యుండును. కావున, శరీరము నాశనముగలది. అజ్ఞానమని చెప్పబడియున్నది. కాబట్టి నిత్యుడును అవినాశియు— ప్రత్యక్షప్రమాణములచేత కొత్తగా సిద్ధింపజేసికొనదగనివాడు. అధ్యాసజన్యమగు నీదృశ్యప్రపంచమే శరీరముగాగలవాడు నగు పరమాత్మ ఆశ్రియమైనదియు అసత్తైనదియు నగు దేహాదిసర్వప్రపంచమును యెండమావులను మొదటచూచినతోడనే అదినిజమని జూచినపిమ్మట అదిజలముకాదని దెలసిన మరియొకప్రాజ్ఞునిమాట నమ్ముటవలనగాని, నమ్మి దగ్గరకుబోయి చూచినందువలనగాని అదిజలముగాదని నమ్మక మెట్లునశించునో యటువలెనే స్వప్నమందు యథార్థములైనవి గనబడు ॥శృతి॥ అనాత్మదృష్టే అవివేకనిద్రా అహంమను స్వప్నగతింగతోహం' బను విచిత్రపదార్థములు మేల్కొనినతోడనే యెట్లుకనబడునో యటువలె అవిద్యాసంబంధముండువరకున్ను సత్యముగాదోచును. గురూపదేశముచేత తత్వమస్యాదిమహావాక్యములచేత అహంబ్రహ్మస్మియను యనుభవమువలన అట్టిప్రపంచమంతయు మిథ్యామాత్రమనితోచును. కాబట్టి అట్టివివేకముగలవాడై అవిద్యాజన్యములగు నీదేహాదులయందు అభిమానమును యీదేహాదుల నాశనమునకున్ను దుఃఖమునుబొందకయుండును గావున, నిత్యుడు-అవినాసి యను రెండుశబ్దములకు అర్థమేమనగా అవినాశి, వ్యాధి మొదలగునవి కలుగుటయు అవి పోవుటయు మొదలగునవి లేనివాడున్ను నిత్యుడు, జన్మమరణములులేనివాడున్ను యని యర్థము గాబట్టి ప్రత్యక్షప్రమాణమనగ తాను స్వయముగాగాని మరియొకరుచూపినగాని చూచియునది యిట్టిపదార్థమని దెలసికొనుట, ఎట్లనగ కాశీ

పట్టణమున్నదని చెప్పినప్పుడు తాను స్వయముగాచూచి కాశీయున్నదని దెల సికొనుట ప్రత్యక్షము. అమూల్యరత్న మొకటియున్నదనిచెప్పి దానినొకరు చూపగచూచి అట్టిరత్నముకలదని దెలసికొనుట ప్రత్యక్షము. కాబట్టి అను మానప్రమాణ మనగా యెద్దియనిన ఒకవస్తువుతో సంబంధించిన మరియొక వస్తువునుజూచి అట్టివస్తువుగూడ అచ్చటనుండునని యూహించి తెలిసికొనుట. ఎట్లనగ అగ్నితోసంబంధ మగుపొగను యింటిమీదజూచి యింటిలోనిప్పున్న దని యూహించుట — అనుమానము. కాబట్టి ఉపమానమనగ ఒకవస్తువును బోలు మరియొకవస్తువును జూచి యావస్తువుగూడ యిట్లేయుండునని తెలసికొ నుట యెట్లనగ చంద్రునివలె ముఖమున్నదనివిని చంద్రునిజూచి యిట్లే ముఖ మును సంతోషముగానున్నదని తెలసికొనుట. కాబట్టి శబ్దమనగా మరియొక్క ప్రమాణమువలన దెలియబడుటకు వీలులేనివస్తు విట్టిదని తెలియజేయు ప్రాజ్ఞు నివాక్యమునుబట్టి యెట్టివస్తువును అట్టివస్తువును దెలసికొనుట. ఎట్లనగా యూర ఫుదేశమందుండి వచ్చి యొకపెద్దమనుష్యుడు ఆదేశ మిట్లున్నదనియు ఆదేశము అనేక యాపదార్థములున్నవనియును జెప్పిన వినినప్పుడు మరియు యితర ప్రమాణాగోచరమగు బ్రహ్మవస్తుస్వరూపమును బ్రహ్మ సాక్షాత్కారము గల ఋషివాక్యములనుబట్టి తెలసికొనుట. కాబట్టి ప్రకృతియును పురుషుడు ను అనగా జీవుడును వీ రిద్దరును అనాదిగానుండువారేగాని యొకప్పుడు క్రొత్త గవచ్చినవారుగారు. ఏది కలిగినదిగా వున్నదని చెప్పబడునో అది అంతయును ప్రకృతివలన గలిగినదే.

అట్టిప్రకృతిగూడ క్రొత్తగాపుట్టినదని కలిగినదని యొప్పుకున్నయెడల ప్రకృతినిబుట్టించుటకు మరియొక ప్రకృతియుండవలయునుగదా. దానినిగలుగ జేయుటకు మరియొక ప్రకృతియుండవచ్చునుగాన యిట్లు ప్రకృతి పరంపర నంగీకరించినచో అనవస్థాదోషము సంభవించును. కాబట్టి ప్రకృతికొత్తగబుట్టిన దిగాదనియు నిత్యమనియు అనాదియనియు అంగీకరింపవలెను. జీవుడోయనిన, బ్రహ్మముయొక్క హంశముగనుకను, బ్రహ్మము నిత్యముగనుకను, బ్రహ్మాం శమగుజీవుడును నిత్యుడనవలసివచ్చును. కాబట్టి జీవుడు అనాదియని అంగీక రింపబడును. జీవప్రకృతుల నిత్యమెట్టిది యనగ ప్రకృతియెన్నివిధములుగా మారుచున్నను, జీవుడుమారక యెన్నటికి నొక్కరూపునుండునుగాన, జీవునక నిత్యత్వమును ప్రవాహముతో నిత్యమును, గలుగవు. స్వతశిద్ధమైన నిత్యత్వమే

కలుగును. నామరూపములుగలదెల్ల ప్రకృతియనబడును. అయితే యొకప్పుడున్న నామరూపములు మరియొకప్పుడున్న లేకుండుటచేత ప్రకృతి అనిత్యమనియు, నామరూపము లేకుండుట కలుగకపోవుటచేత ప్రవాహరూపము నిత్యమనియు జెప్పబడును. జీవుడు, ఆత్మ, బ్రహ్మము, మొదలగు నామములును. బ్రహ్మవిష్ణురూపములును, ప్రకృతిసంబంధమైనవేయని యూహించునది, బ్రహ్మమునకు గూడ ప్రకృతిసంబంధముకలదా యనిన శ్రుతి॥ ఉపదేశాదయంవాదః జ్ఞాతేద్వైతం నవిద్యతే॥ అను మాండూకోపనిషత్ వాక్యప్రకారముగా బ్రహ్మ ఆదినామములన్నియు, శిష్యునకుపదేశించుటకై సంకేతముచేయబడినవిగాని పరబ్రహ్మమునకు, స్వతసిద్ధములుగాలేవు. కాబట్టి మాయ ఈశ్వరునికి అపరాప్రకృతియనియు- జీవు డీశ్వరునకు పరాప్రకృతియనియు అధ్యాత్మరామాయణమందు- గీతలయందును జెప్పబడియున్నది. ఇట్టిమాయాజీవులు ప్రకృతిపురుషులనియు, క్షేత్రక్షేత్రజ్ఞులనియు చెప్పుటయొకాక పైనజెప్పబడినట్లు, అనాదులనియు, నిత్యులనియు, యీగ్రంథమందు వివరింపబడియున్నది. ఈశ్వరుని అనాదిగ నంగీకరించు మనము అట్టి యీశ్వరుని, పరాపరప్రకృతులగు మాయాజీవులను నిత్యులుగా నంగీకరింపవలసినదే. ఈరెండుప్రకృతులమూలముగా ఈశ్వరునికి సృష్టిస్థితిసంహారకారణత్వము చెప్పబడుచున్నది కాబట్టి—

పైంగలోపనిషత్ - నాలుగవ అధ్యాయము.

అహమేవపరం సర్వం మితిపశ్యేత్పరంసుఖం॥ యథాజలేజలేక్షిప్తం క్షీరంక్షీరేఘృతంఘృతే॥ అవిశేషాభవేత్తద్వ జీవాత్మపరమాత్మనోః॥ యత్రయత్రమృతోజ్ఞానీ, యేనవాక్యేనమృత్యునా యథాసర్వగతంవ్యోమ, తత్రతత్రలయంగతః ఘటాకాశమివాత్మానం విలయంవేత్తితత్వతః స్వగచ్ఛతినిరాలంబ జ్ఞానలోకం సమంతతః॥ అహంబ్రహ్మేతినియతం, మోక్షహేతుర్మహాత్మనాం నాహంబ్రహ్మేతి జానాతి తస్యముక్తిర్నజాయతే॥

మహోపనిషత్ - రెండవ అధ్యాయము.

అహంబ్రహ్మైవాస్మినచేతరః॥ ౪ వ అధ్యాయము॥ బ్రహ్మైవాహమితిజ్ఞాత్వా వీతశోకోభవెన్మునిః॥ వినష్టదిగ్భ్రమస్యాపియథాపూర్వం విభాతి దిక్ తథావిజ్ఞానవిధ్వస్తం జగన్నాస్తీతిభావయ॥ మత్తైరావతోబద్ధస్సర్షపీకోణకోటరే మశకేనకృతంయుద్ధంసింహౌఘైరణుకోటరే పద్మాక్షే స్థాపితో

మేరుర్నిగీర్ణేభృంగసూనునా నిధాపువద్ధితాదృక్త్వం జగదేతద్బ్రిమాత్మకం॥ అహంహేతినియతం మోక్షహేతుర్మహాత్మనాం జీవేశ్వరాదిరూపేణచేతనా చేతనాత్మకం ఈక్షణాది ప్రివేశాంతాసృష్టిరీశేనకల్పితా జాగ్రిదాదివిమోక్షాన్త సంసారోజీవకల్పితః॥ మరుభూమా జలంసర్వ మరుభూమాత్రిమేవ తత్ జగత్రియమిదంసర్వం చిన్మాత్రం స్వవిచారతః।

ఎనిమిదవ అధ్యాయము.

నతదస్తినయత్రాహం నతదస్తినతన్మయం కిమన్యదపివాఛామి సర్వం సచ్చిన్మయంతతం। సమస్తంఖల్విదం బ్రిహ్మసర్వమాత్మేదమాతతం॥ అహమన్యదిదంచాన్యదితి భ్రాన్తింత్యజానఘ॥

సస్వరూపానుసంధానముగ యోగపురుషుడు బ్రహ్మనిష్ఠయందు నెట్లుండవలయునో వినుము. స్వానుభవశాలి సర్వభూతములు ఆత్మయే తానని యు తానెయని యెరిగియుండుటవలన తనకుకలుగజేసిన ప్రాణియందుగూడ ద్వేషబుద్ధిలేకయుండును. సమస్తప్రాణులకు మిత్రుడు అనగ నేస్తముగలవాడువలెనుండును. దుఃఖపడుచుండు సమస్తభూతములయందు గనికరముగలవాడై తనకు శక్యమైనమట్టుకు అట్టిసంసారదుఃఖమునుండి విడిపించుకొనుటకు ప్రియత్నముచేయునప్పుడును నేనుజేసితిననే కర్తృత్వము లేకయుండును. తన్ను యితరులు కొట్టినను తిట్టినను కోపగించక యోర్పుగలిగియుండవలయును. దేహధారణకుమాత్రిము తప్ప తగిన యల్పాహారము తటస్థించినను అంతటిచేతనే తృప్తిగలవాడై యట్లుతటస్థించిన పదార్థమైనను మంచిదైనను చెడ్డదైనను, యెల్లప్పుడు ఆనందించుచుండును గాన, తనచిత్తమును తాను లోబరుచుకొనియుండుటకు సాధనము కార్యకారణరూప సకలప్రిపంచకము ను మిథ్యయని, నిశ్చయించుకొని అందు ప్రివర్తింపకుండును. శాస్త్రజ్ఞానము వలన గలిగిన బ్రిహ్మ, సస్వరూపజ్ఞానమునకు తర్కవాదముల వల్ల చెడగొట్టుకొనక సద్గురూపదేశముద్వారా కలుగు లాభమువలన దృఢనిశ్చయము చేసుకొని సకలమైన యితరవిషయములయందు మనోబుద్ధిచిత్త అహంకారములయందు జొరనీయక స్వరూపానుభవమందు నిలుపును. అట్టివాడె నిజమైన అంతరసన్యాసియనబడును. లోకమందన్నివస్తువులకన్న తాను తనకు కర్తవ్యములేక ఆత్మకు ధర్మముతోడను సంయోగవియోగములు గలవనుటకు నెట్టిపీలు లేదు. కాబట్టి క్షేత్రిజ్ఞునకు ఈశ్వరత్వము నిత్యముగానున్నదే

యని తెలిసినది. ఈయర్థము॥ శ్లోకం ॥ అనాదిత్వాన్నిర్గుణత్వాత్॥ అని గీతలయందు చెప్పబడియున్నది. కావున పైనిచెప్పినప్రకారము సంసారత్వము లేనియెడల అనగ వ్యవహారికమందు ప్రకృతికృత్యములు లేనియెడల, శాస్త్రములు వ్యర్థములుగావలసివచ్చును గావున దోషముగలుగును. ఎట్లనగా నేలవిడిచిన సామున్ను, చేర్లులేని వృట్టియున్ను, యెగరవేయుబంతియును, సూత్రముతెగిన గాలిపడగయున్ను యిట్లు యాధారములేనిదేదియును యుండదుగనుక భూమిలేనిదే నివాసముయెక్కడగలదు. నాలుగుచేర్లులేనిదే వృట్టిమీద పాలకుండ యెట్లుపెట్టగలము. భుజబలములేనిదే బంతి యెగరవేయుటయెట్లు సూత్రములేనిదే గాలిపడగ యెట్లుండును. కాన సంసారత్వము లేనియెడల శాస్త్రము వ్యర్థములని చెప్పుట దోషముకాదా? కావున తన్ను తా విచారించినవెనుక- అనగ నిత్యానిత్య వివేకజ్ఞానము గలిగినపిమ్మట యెల్లమతస్థులును అంగీకరించిన హంశమేగాన, అంగీకరించిన దోషమును, బరిహరించబడిన బాధ్యత యెకనియందుండదుకదా. అందరు నెట్లు అంగీకరించినవారనిన, వినుము. ముక్తులకు సంసారిసంసారత్వము వ్యవహారములేదనుట ఆస్తికులందరు అంగీకరించిన హంశమే. వారికిశాస్త్రములు వ్యర్థములగుటవలన దోషముకలదా, లేదు. అట్లే క్షేత్రజ్ఞులమగు మనకు నీశ్వరునితో నైక్యమునుగలిగించు, బ్రహ్మజ్ఞానదశయందు శాస్త్రము నిరర్థకము గలిగిననేమి, అజ్ఞానదశయందు సార్థకములేకదా. శాస్త్రములు భేదవాదుల భేదవాదులకందరకును, బంధావస్థయందుమాత్రము, ప్రయోజనములగుటయు, ముక్తావస్థయందు నిష్ప్రయోజనములగుటచేత నెట్లో అద్వైతులకు నట్లే యగును—

భేదవాదులు శాస్త్రజ్ఞానమునేని బంధనగాజేసి శాస్త్రానుభవమును చెప్పుచున్నాడు. అద్వైతులు శాస్త్రసారాంశమనగా వేదసారాంశమును- యోగస్వానుభవమును బొందియుందురు, ఎట్లనగ॥ క్షీరనీరవిభాగే నహంసో హంసబకోభికః॥ అనునట్లు, పాలునీళ్లు కలిసినట్లు శాస్త్రానుభవములు కలిసినట్లుయున్నవి- గావున యెట్లనగ॥ శ్లోకం॥ అనంతశాస్త్రం బహువేదితవ్యం అల్పశ్చకాలో బహవశ్చవిఘ్నా, యత్సారభూతం తదుపాశితవ్యం హంసోయథాక్షీరయివాంబు మిశ్రమం॥ ఇట్లుచెప్పబడియున్నది. శాస్త్రములయందునసే సారమున్నది. దీనినే వేదసారమని అద్వైతానుభవము చెప్పుచున్నది.

కావున ఆత్మానాత్మ వివేకజ్ఞానులు యోగశాస్త్రానుభవమును, సస్వరూపావలోకముచేత, తన్నుతా దెలసి జీవబ్రహ్మైక్యానుసంధానముబొంది నిర్వికల్పసమాధిపరులై యుందురుగావున, ఆత్మకు బాధముక్తావస్థలు రెండును, పరమార్ధముగానుండునవి గాన నొకటి విడువదగినదనియు రెండవది యపేక్షింపదగినదనియు, నేర్పడియుండుటంబట్టి శాస్త్రములకు సార్ధక్యత కలుగ వచ్చును. ఇంక అద్వైతులకు పరమార్ధమగుటవలనను అవిద్యచేత గల్పింపంబడినదగుటను బంధావస్థయే యాత్మకు పరమార్థమగుటవలన శాస్త్రమునకు విషయమె లేకపోవలసివచ్చును. కనుక శాస్త్రమునకు విరోధమే గలుగును గావున, శాస్త్రమార్గేణ యనుభవమును బొందవచ్చును.

ఎట్లనిన, ఆత్మకవస్థాభేదము అంగీకరించుటకే వీలులేదు. అవస్థాత్రయ విలక్షణాం ఆత్మగావున అంగీకరించుటకు వీలులేదు. ఎట్లనగ అంగీకరించిన యెడల ఆత్మకు బాధముక్తావస్థలు ఒక్కమారుగానే కలుగునా లేక ఒకదాని తరువాత ఒకటియా? ఒకవస్తువునకు ఏకాలమందును నడచుటయు, నిలుచుటయు. నెట్లు సందర్భింపవో అట్లాత్మకు రెండవస్థలు వొక్కమారే కలుగుననుట సందర్భింపదు కదా. కావున ఒకదాని కొకటి సందర్భములేకుండగ ఒకటి తరువాత ఒకటి కలుగవలయును. అట్లయినయెడల బంధోవిముక్తః- బంధము తెగుటయేముక్తి.-అనగ సంసారబంధమునుండి విడువబడినవాడే ముక్తుడు గావునయిట్లు యుపనిషత్ ప్రమాణములు ఘోషించుచున్నవి.

యోగశిఖోపనిషత్ - ఒకటవ అధ్యాయము.

క్షేత్రజ్ఞః పరమాత్మాచతయోరైక్యం యధాభవేత్ ॥ తదైక్యేసాధితే బ్రహ్మన్ చిత్తంయాతివిలీనతాం పవనఃస్థైర్యమాయాతిలయయోగోదయేసతి లయాత్సంప్రాప్యతేసౌఖ్యం స్వాత్మానందంపరంపదం॥

నాల్గవ అధ్యాయము.

ఓంచైతన్యస్యైకరూపత్వాద్భేదోయుక్తోనకర్హిచిత్ । జీత్వంచతధాజ్ఞేయం రజ్జ్వాంసర్పగ్రహోయధా । రజ్జ్వజ్ఞానాత్క్షణేనైవయద్వద్రజ్జుర్హిసర్పిణి । భాతితద్వచ్చితిసాక్షాద్విశ్వాకారేణకేవలా । ఉపాదానం ప్రపంచస్య బ్రహ్మణోన్యన్నవిద్యతే । తస్మాత్సర్వం ప్రపంచోయం బ్రహ్మైవాస్తినచేతనరత్ । వ్యాప్యవ్యాపకతామిధ్యాసర్వమాత్మేతిశాసనాత్ ॥ ఇతిజ్ఞాతేపరేతత్త్వేభేద

స్యావసరః కుతః॥ బ్రహ్మణస్సర్వభూతాని జాయన్తే పరమాత్మనః । తస్మాదేతా
ని బ్రహ్మైవ భవన్తీతి విచిన్మయ బ్రహ్మైవ నామాని రూపాని వివిధాని చ కర్మా
ణ్యపి సమగ్రాణి భానస్తేవేతి భావయ । సువర్ణాజ్జాయమానస్య సువర్ణత్వం
చ శాశ్వతం । బ్రహ్మణో జాయమానస్య బ్రహ్మత్వం చ తథా భవేత్ । స్వల్ప
మప్యన్తరం కృత్వా జీవాత్మ పరమాత్మనోః॥ యస్తిష్ఠతి సమూఢాత్మా భయం
తస్యాపి భాషితం । యదజ్ఞానాద్భవేద్ద్వైతమితరన్తత్ప్రపశ్యతి । ఆత్మత్వేన,
తదా సర్వం నేతరత్తత్ర చాణ్వపి । అనుభూతోప్యయం లోకో వ్యవహారక్షమో
పి నః। అసద్రూపో యథా స్వప్నం । ఉత్తరక్షణబాధితః॥ స్వప్నే జాగరితం
నాస్తి జాగరే స్వప్నతా నహి । ద్వయమేవ లయే నాస్తి లయోలయోపి హ్య
నయోర్న చ । త్రయమేవ భవేన్మిథ్యా గుణత్రయ వినిర్మితః॥ అస్య ద్రష్టా
గుణాతీతో నిత్యో హ్యేష చిదాత్మకః । యద్వన్మృది ఘటభ్రాంతిశుక్తౌ హి రజత
స్థితిః । తద్బ్రహ్మణి జీవత్వం వీక్షమాణే వినశ్యతి । యథా మృది ఘటో నామ
కనకే కుండలాభిధా శుక్తౌ హి రజతఖ్యాతిర్జీవశబ్దస్తథా పరే । యథైవ వ్యోమ్ని
నీలత్వం యథా నీరం మరుస్థలే । పురుషత్వం యథా స్థాణౌ తద్వద్విశ్వం చిదా
త్మని । యథైవ శూన్యో వేతాలో గంధర్వాణాం । పురం యథా యథాకాశే ద్విచం
ద్రిత్వం తద్వత్సత్యే జగత్స్థితిః । యథా తరంగకల్లోలైః జలమేవ స్ఫురత్యలం ।
ఘటనామ్నా యథా పృథ్వీ । పటనామ్నా హి తన్తవః జగన్నామ్నా చిదాభా
తి । సర్వం బ్రహ్మైవ కేవలం యథా వంధ్యాసుతో నాస్తి । యథా నాస్తి మరౌ జలం
యథా నాస్తి నభోవృక్షః । స్తథా నాస్తి జగత్స్థితిః గృహ్యమాణే ఘటే యద్వన్మృ
త్తికా భాతి వైబలాత్ । వీక్షమాణే ప్రపంచే తు బ్రహ్మైవా భాతి భాసురం ।
సదైవాత్మా విశుద్ధోస్తి హ్యశుద్ధో భాతి వై సదా । యథైవ ద్వివిధా రజ్జుః జ్ఞానినో
జ్ఞానినోనిశం । యథైవ మృణ్మయః కుంహ్యైతత్పరమం బ్రహ్మ యో వేద వైము
నిః॥ బ్రహ్మైవ భవతి స్వస్థ సచ్చిదానందమాత్మకః॥ ఇత్యాద్యుపనిషత్ప్రమా
ణంబులు జీవజగత్తులగురించి దార్ష్టాంతికదృష్టాంతపూర్వముగా వ్రాయనై
యున్నదిగాన—

పైనచెప్పబడిన ప్రకారము సర్వము ఆత్మనిస్సంగస్థితియే జీవన్ముక్తి
యని చెప్పుచున్నది. ఎట్లనిన,

॥శృతి॥ జీవన్ముక్తిస్తు తద్విద్వాన్పూర్వోపాధి గుణాంస్త్యజేత్, సచ్చి
దానంద రూపత్వాభవేద్ భ్రమరకీటవత్॥

॥భావార్థః॥ విద్యాన్ బ్రహ్మైక్యానుభవశాలి పూర్వోపాధిగుణాన్, పైనచెప్పబడిన స్థూలసూక్ష్మకారణశరీరము లనెడు నుపాధులును సత్వరజస్తమోగుణములును ॥త్యజేత్॥ ఇతియత్॥ విడుచుననునది యేదికలదో ॥తత్తు॥ అదియే జీవన్ముక్తుడు అనేస్థితి ॥భవతి॥ అయియున్నది. సచ్చిదానందరూపత్వాత్ యీమాయోపాధివలన ప్రపంచరూపముగానాభాసించు తాను స్వతసిద్ధముగానే సచ్చిదానందస్వరూపుడు గనుక ॥సః॥ అట్టిజీవన్ముక్తుడు భ్రమరకీటకన్యాయముగ ॥భ్రమరకీటవత్॥ భవేత్॥ సస్వరూపావిర్భావము పొందినవాడగును. అనగా యనుభవజ్ఞానము గలవాడగును.

ఈజీవునికి యనాదిగా గలిగియుండు అజ్ఞానమే కారణస్వరూపము. అట్టికారణస్వరూపుడైన వ్యవహారికజీవుడని వ్యవహారికనామమును, తన్నుతా విచారింపక, తానుపరబ్రహ్మస్వరూపమగుటను మరచి, దేహాభిమానముగలవాడవై, స్థూలశరీరముద్వారా నానావిధతలంపులుగలవాడై లోకంబునందలి విషయంబులను స్మరించుటవల్లను, స్పృశించుటవల్లను, చూచుటవల్లను, మోహించుటవల్లను పుణ్యపాపకర్మములను చేయుచు ఆకర్మఫలంబులగు సుఖదుఃఖములను ననుభవించుటకుగాను, స్థూలశరీరంబును విడచిపెట్టి సూక్ష్మశరీరముతోడ స్వర్గనరకంబులనుండి సుఖమును నరకమునందలి దుఃఖమును ననుభవించి పూర్వకర్మానుసారముగా, ఆదేవతాశరీరమును విడిచిపెట్టి, సూక్ష్మశరీరముతోడ భూలోకంబునందు తల్లిగర్భంబునందు- తల్లిగర్భమే పూర్వజన్మకర్మఫలంబనబడును. స్థూలశరీరమునందు ప్రవేశించి శిశువుగా జన్మించును. ఇట్లుభూలోకంబునకును, స్వర్గలోకంబునకును, పలుమారు సంచరించుచు, జననమరణంబులుబొందుచు, దుఃఖించుచుండును. ఈజీవుడు స్థూలశరీరమును విడిచిపెట్టి సూక్ష్మశరీరముతోడ స్వర్గలోకమునకు బోవుటయె మరణమనబడును. మరలస్వర్గమునందుండి, సూక్ష్మశరీరముతోడ భూలోకంబున తల్లిజఠరగర్భంబునందు, స్థూలశరీరంబులోపల ప్రవేశించి, భూమిమీద శిశురూపంబుగ పుట్టుటే జననమనబడును. కాబట్టి జీవునికి కర్మానుసారముగా స్థూలశరీరములు వచ్చుచు పోవుచుండును. ఐతే సూక్ష్మశరీరముమాత్రము ఒక్కశరీరమేగాని యనేకములు లేవు. కాబట్టి శ్రద్ధగా తన్నుతావిచారించినయెడల జీవుడు సదా సూక్ష్మశరీరమును యెడబాయక జననమరణప్రవాహరూపమగు సంసారసముద్రమునందు మునుగుచుం

డును. కావున ఆసూక్ష్మశరీరమును యెడబాయక దానితో గూడియుండును. కావున జీవునికి సూక్ష్మశరీరమే సహజముగానుండును గాని స్థూలశరీరము సహజముగాదు. కావున, ఈసూక్ష్మశరీరము అగ్నిలో కాలదు. ఆయుధములచే ఖండింపదు. జలముచే చెమ్మగించదు. వాయువుచే చెలించదు. ఈసూక్ష్మశరీరము మహాప్రళయకాలములయందున్ను నశింపదు. ఐతే ఈసూక్ష్మశరీరము దీనికి కారణమైన యజ్ఞానమనెడి కారణశరీరము యెందాకనశింపకుండునో అందాకనశింపకుండును. కారణశరీరమనగా అజ్ఞానము జ్ఞానాగ్నివలన నశించిన యెడల తోడనే సూక్ష్మదేహము తనకుతానే నశించును. అట్లు సూక్ష్మశరీరము నశించినతోడనే జీవుడు జననమరణసాగరంబునుదాటి ముక్తినిపొందును. కాబట్టి లింగదేహభంగమే అనగా సూక్ష్మశరీరనాశనమే ముక్తనిపొందుటకు కారణముగానున్నది.

ధర్మనోపనిషత్తు-ఒకటవఖండము.

సర్వంసత్త్వం పరంబ్రహ్మనచాన్యదితియామతిః । తచ్చసత్యంపరం ప్రోక్తం వేదాన్తజ్ఞానపారగైః॥

నాల్గవఖండము.

విభేదజనకెజ్ఞానెనష్టెజ్ఞానబలాన్మనె । ఆత్మనోబ్రహ్మణోభేదమనన్తం క కరిష్యతి॥

ఆరవఖండము.

ఊర్ధ్వరేతం విరూపాక్షం । విశ్వరూపం మహేశ్వరం । సోహమిత్యాదరేణైవధ్యాయేద్యోగీశ్వరేశ్వరం । ఆత్మానం సచ్చిదానందం అనంతమవ్రిత అమస్మీత్యభిధ్యాయేత్ । ధ్యేయాతీతంవిముక్తయే॥

పదియవఖండము.

తస్మాదద్వైతమేవాస్తినప్రపంచోనసంసృతిః । యథాకాశోఘటాకాశో మఠాకాశఇతీరితః । తథాభ్రాన్తైర్ద్విధాప్రోక్తోహ్యత్మాజీవేశ్వరాత్మన నాహందేహోనచప్రాణోనేంద్రియాణిమనోనహి సదాసాక్షిస్వరూపత్వాచ్ఛివఏవాస్మికేవలః । ఇతిధీర్యామునిశ్రేష్ఠా । సాసమాధిరిహోచ్యతే । సోహం బ్రహ్మనసంసారీనమత్తోన్యఃకదాచన, యథాఫేనతరంగాది సముద్రాదుత్థితంపునః । సముద్రేలీయతేతద్వజగన్మయ్యనులీయతే । తస్మాన్మనఃపృథఙ్నాస్తిహి । జగన్మాయాచనాస్తిహి యథాసర్వాణిభూతాని । స్వాత్మన్యేవహిప

స్యతిఏకీభూతఃపరేణాసౌతథాభవతికేవలం । యథాపశ్యతిచాత్మానంకేవలం పరమార్థతః । మాయామాత్రంజగత్కృత్స్నందథాభవదినివృత్తిః॥

తారసారోపనిషత్తు.

ఓమ్ యోహవై శ్రీపరమాత్మానారాయణస్సభగవాౝతత్పరః । పరమపురుషః । పురాణపురుషోత్తమోనిత్యశుద్ధబుద్ధముక్తసత్యపరమానన్దానన్తాద్వయపరిపూర్ణః । బ్రహ్మైవాహంరామోస్మి॥

పంచబ్రహ్మోపనిషత్తు.

ఏకేనైవతుపిండేన మృత్తికాయాశ్చగౌతమ । విజ్ఞాతంమృణ్మయంసర్వం మృదభినంహికార్యకం । ఏకేనలోహమణినాసర్వంలోహమయంయథా । విజ్ఞాతంస్యాదథైకేననఖానాంకృన్తనేనచ । సర్వంకార్ష్ణాయసంజ్ఞాతం తదభిన్నంస్వభావతః॥ కారణాద్భిన్నరూపేణకార్యంకారణమేవహి । తద్రూపేణసదాసత్యంభేదేనోక్తిర్మృణాఖలు । తచ్చకారణంహి నభిన్నంనోభయాత్మకం భేదస్సర్వత్రమిథ్యైవ । ధర్మాదేవనిరూపణాత్ । అతశ్చకారణంనిత్యమేకమేవాద్వయంఖలు అత్రకారణమద్వైతం । శుద్ధచైతన్యమేవహి॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి.

నిర్గుణసగుణ-శుద్ధనిర్గుణతత్త్వములగురించి వ్రాయుచున్నారు.

అయితే సూక్ష్మశరీరము దీనికి కారణమగును. అజ్ఞానమనెడి కారణదేహము నశించనియెడల నశింపదు. అయితే అజ్ఞానమనెడి కారణశరీరము జ్ఞానాగ్నివలన నశించునుగాని తక్కినదానివలన నశింపదు. కాబట్టి ఒక్కొక్కమనుష్యుడున్ను తనకుగలిగియుండు అజ్ఞానమనెడి కారణశరీరమున్ను సూక్ష్మశరీరమున్ను నశించి తాను ముక్తిపొందుటకుగాను ముఖ్యముగ ప్రయత్నపడి బ్రహ్మజ్ఞానమును సంపాదింపవలయును. కాబట్టి శ్రుతి॥ పాకస్యవహ్నివద్ జ్ఞానంవినా మోక్షోనైవశిధ్యతే॥ అన్నట్లుబ్రహ్మజ్ఞానము లభింపనియెడల యెంతటివారికన్ని మోక్షము లభింపదు. కావున, అయితే బ్రహ్మజ్ఞానమనగ యెట్టిదనిన జీవుడువేరు, పరమాత్మవేరని భావించుట. అద్వైతము, భేదజ్ఞానమనియు చెప్పబడును. ఇట్టిభేదజ్ఞానమువలన జీవునికి జననమరణములుగలిగి దుఃఖించుచుండును. అయితే జీవస్వరూపియగునేను దేహేంద్రియములకు వేరుగానున్నాను గాన, దేహేంద్రియములు నేనుగాను. మరియు, జీవస్వరూపియగు నను పరమాత్మయొక్క అంశగాన నున్నాను గాన, నేనపరమాత్మ పరమా

త్మయే నేను అని తెలిసి యెల్లప్పుడు యభేదముగా జీవబ్రహ్మైక్యానుసంధాన
ము చేయుచుండుటే అద్వైతమనియు, బ్రహ్మజ్ఞానమనియు చెప్పబడును.
కాబట్టి యిట్టి అభేద అద్వైత బ్రహ్మజ్ఞానమువల్లనే జననమరణరహితమైన
మోక్షం అనగా జీవబ్రహ్మైక్యము సిద్ధించును. కాబట్టి జీవుడే బ్రహ్మమని
తెలియనివారికి యెన్నటికిని మోక్షముగలుగజాలదు. కాబట్టి కేవల కుంభక
ప్రాణాయామయోగ పంచముద్రాభ్యాసముచేతను సాంఖ్యతత్వవిచారణచేత
ను జపతపవ్రతదానయాగాదికర్మానుష్ఠానముచేతను వ్యాకరణ చందస్సు జ్యో
తిష్యము మొదలైన అరువదినాలుగువిద్యలచేతను మోక్షము సిద్ధింపదు.
అయితే నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను యని భావించి యెల్లప్పుడు జీవ
బ్రహ్మైక్యాను సంధానమును చేయుచుండుట వల్లనే మోక్షముసిద్ధించును.
లోకములో విద్యలు యెన్ని నేర్చినను ఫలములేదు. మోక్షములభింపదు.
అయితే జీవుడేబ్రహ్మము బ్రహ్మమేజీవుడని తెలసి యెల్లప్పుడు జీవబ్రహ్మై
క్యానుసంధానమనెడి బ్రహ్మవిద్యను అభ్యసించి తానుతానై తానుబ్రహ్మస్వ
రూపుడై యుండుటవల్లనే మోక్షములభించును. కాబట్టి యిట్టిసద్రూప మగు
బ్రహ్మమే ఆత్మయనబడుచున్నది. అనుటెట్లు యేదిసకలవస్తులయందు వ్యాపిం
చి తనకు రెండవదిలేక సర్వముతానై యున్నదో అదే ఆత్మయనబడును. మరి
యు ఒకదేశమందున్నది ఒకదేశమందు లేదు ఒకవస్తువయందున్నది ఒకవస్తువ
యందు లేదనియు, ఒక కాలమందున్నది ఒక కాలమందు లేదనియు చెప్పబడక
యేది సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందు యున్నదో అది పరిపూర్ణము
గా వ్యాపించి తనకు రెండవదిలేక సర్వము తానైయున్నదో, అదే బ్రహ్మ
మనబడును. బ్రహ్మము, ఆత్మయను శబ్దంబులుమాత్రమే భేదములుగానున్న
వి. కాని, యీరెండుశబ్దంబులకు అర్థములు ఒకవస్తువుననే తెలియజేయుచు
న్నవి గాన, బ్రహ్మమే ఆత్మయనబడును.

అట్టిపరబ్రహ్మమగు ఆత్మయొక్కటియేమాయావిద్యోపాదులవలనపర
మాత్మయనియు, ప్రత్యగాత్మయనియు రెండువిధములుగా చెప్పబడుచున్నవి
గాని, ఉపాధినివిడచి చూచినయెడల పరమాత్మ ప్రత్యగాత్మ భేదములేక
సర్వము యేకాత్మస్వరూపముగానే యున్నది. కాబట్టి ఆత్మయే పరబ్రహ్మమ
నబడును. పరబ్రహ్మమే యాత్మయనబడును. పరబ్రహ్మమగు ఆత్మకంటెను
యితరములైన వస్తువులన్నియు అనాత్మయనియు చెప్పబడును. అట్టి అనాత్మ

యగు వస్తువులన్నియు పరబ్రహ్మమగు ఆత్మయందుత్పత్తియగుచు మరల ఆత్మయందే లయించుచుండును. కాన, పరబ్రహ్మమగు ఆత్మనాశనములేనిదని యు, సత్యమైనదనియు, అనాత్మవస్తువులు నశించునట్టివనియును చెప్పబడును. శృతి। అనాత్మదృష్టై అవివేకనిద్రాఅహంమమ స్వప్నగతింగతోహం। అనగా కలలోతోచిన శరీరములు యేలాగో ఆలాగే అనిత్యమగును. కాబట్టి దేహేం ద్రియములు నేనుగాను. జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, మనోబుద్ధి చిత్తాహంకారములు, పంచప్రాణములు నేనుగాను. నేను ప్రాణములేనివాడను మనస్సులేనివాడను బుద్ధిమొదలగువానికంటె విలక్షణమైనవాడను పరిశుద్ధుడ ను దేహేంద్రియాదులకు సాక్షిగానున్నాను.

వేదాంతంబులనే యుపనిషత్తులచేత దెలియదగిన పరబ్రహ్మము నేనే. వేదశృతి। అహంబ్రహ్మాస్మి। ఆకాశము, వాయువు మొదలగు పంచభూతము లుకేతిగాను, పంచభూతమయంబగు ప్రపంచంబుకేతిగాను దృశ్యవస్తువును నేనుగాను, రూపము నేగాను, నామము నేగాను, కర్మనేగాను, నేనురూప నామక్రియలు లేనివాడను. నేను సచ్చిదానంద పరబ్రహ్మను. ఇట్లుభావిం చు ఆత్మను సంధానముపొందువాడె బ్రహ్మజ్ఞాని యని చెప్పబడును. పై చెప్పబడినట్లు బ్రహ్మమే ఆత్మయనియు అట్టి ఆత్మయే తాననియు తానే సర్వమనియు తనకన్యమేమియు లేదనియు తా తెలసి సంకల్పరహితుడై సదా ననుసంధానముజేయునట్టి బ్రహ్మజ్ఞాని తనకు యేకోరికలు లేనివాడుగావున ఆత్మనిష్ఠను తప్ప బ్రహ్మరుద్రేంద్రాది దేవతులను ఉపాసింపజాలరు. వారు ఐశ్వర్యములను కోరజాలరు. వారువరప్రసాదులను గోరి అన్నపానాదులను విడచి దేహమును కష్టపెట్టి జీవాత్మను పీడించి ఉగ్రమైన తపస్సులను చేయ జాలరు. అనగా బ్రహ్మనిష్ఠాగరిష్ఠులై నిర్బీజసమాధి నిష్ఠాగరిష్ఠులై యుందు రుగాబట్టి తన్నుతా దెలియుట ముఖ్యమైన మోక్షసాధనమని యుపనిషత్సా రములు ఘోషించుచున్నవి.

గోపాలతాపిన్యుపనిషత్.

పరంబ్రహ్మకృష్ణాత్మకో. నిత్యానందైకస్వరూపా, సోహమోంతత్సత్ గోపాలోహమేవపరం సత్యమబాధితం, సోహమిత్యానమాదాయమనసైక్యం కుర్యాదాత్మానం గోపాలోహమితిభావయేత్॥

యాజ్ఞవల్క్యోపనిషత్.

ప్రణమేత్కాంతథాత్మజ్ఞో న కార్యం కర్మణాతథా, ఈశ్వరో జీవకలయా ప్రవిష్టో భగవానితి, ప్రణమేద్దణ్డవద్భూమావాశ్వ ఛండాలగోఖరమ్॥

వరాహోపనిషత్ - రెండవఅధ్యాయము.

స్వపూర్ణాత్మాతిరేకేణ జగజ్జీవేశ్వరాదయః నసన్తి నాస్తిమాయాచ తేభ్యశ్చాహం విలక్షణః అజ్ఞానం తమోరూపం కర్మధర్మాదిలక్షణం స్వయంప్రకాశమాత్మానం నైవమాంస్ప్రష్టుమర్హతి సర్వసాక్షిణమాత్మానం వర్ణాశ్రమవివర్జితం బ్రహ్మరూపతయాపశ్యన్బ్రహ్మైవభవతిస్వయం భాసమానమిదంసర్వం భానరూపంపరంపదం పశ్యన్వేదాన్తమానేన సత్యఏవ విముచ్యతే చిన్మాత్రంసర్వగంనిత్యం సంపూర్ణంసుఖమద్వయం సాక్షాద్బ్రహ్మైవనాన్యోఽస్తీత్యేవం బ్రహ్మవిదాంస్థితిః॥ సస్వరూపంతుచిన్మాత్రం సర్వదా సర్వదేహినాం నైవదేహాదిసంఘాతో ఘటవద్దృశిగోచరః స్వాత్మనోన్యతయాభాతం చరాచరమిదంజగత్ స్వాత్మమాత్రతయా బుద్ధ్వాతదస్మీతివిభావయ స్వస్వరూపంస్వయంభుంక్తేనాస్తిభోజ్యం పృథక్స్వతః అస్తిచేదస్తితారూపం బ్రహ్మైవాస్తిత్వలక్షణం బ్రహ్మవిజ్ఞానసంపన్నః ప్రతీతమఖిలం జగత్॥ పశ్యన్నపిసదానైవపశ్యతిస్వాత్మనః పృథక్ అహంబ్రహ్మేతిచేద్వేదసాక్షాత్కారస్స ఉచ్యతే యస్మిన్కాలేస్వమాత్మానంయోగీ జానాతికేవలంతస్మాత్కాలాత్సమారభ్యజీవన్ముక్తోభవత్యసౌ॥ అహంబ్రహ్మేతినియతం మోక్షహేతుర్మహాత్మనాం ఘటాకాశమఠాకాశౌ మహాకాశేప్రతిష్ఠితౌ ఏవంమయిచిదాకాశే జీవేశౌపరికల్పితౌ యాచప్రాగాత్మనోమాయా తథాంతేచతిరస్కృతా బ్రహ్మవాదిభిరుద్గీతా సామాయేతి వివేకతః మాయాతత్కార్యవిలయేనేశ్వరత్వం నజీవతా బ్రహ్మత్వేయోజితేస్వస్మిన్ జీవభావోనగచ్ఛతి అద్వైతేబోధితే తత్త్వేవాసనావినివర్తతే ఆరబ్ధాంతే దేహహానిః మాయేత్యక్షీయతేఖిలా అస్తీత్యుక్తే జగత్సర్వం సద్రూపంబ్రహ్మ తద్భవేత్ భాతీత్యుక్తే జగత్సర్వం భానంబ్రహ్మైవకేవలం మరుభూమౌ జలం సర్వం మరుభూమాత్రమేవతత్ జగత్త్రయమిదంసర్వం చిన్మాత్రం స్వవిచారతః అజ్ఞానమేవనకుతోజగతః॥ ప్రసంగో జీవేశదేశికవికల్పకథాతిదూరే ఏకాన్తకేవలచిదేకరసస్వభావే బ్రహ్మైవకేవలమహం పరిపూర్ణమస్తి॥

బ్రహ్మము సర్వత్రనిండియున్నదని యుపనిషత్తులు చెప్పుచున్నవి. సత్యజ్ఞానందమనుటవలన, సత్యమును, జ్ఞానమును, ఆనందమును అని బ్రహ్మమునకు మూడుస్వరూపములున్నవే యంటే అట్లుకాదు. అగ్నిలోహితోష్ణప్రకాశము అనగ ఎఱ్ఱనిది, వేడిది, వెలుతురయినది అనుటవలన యెఱుపు వేరుగా వేడిమి వేరుగ వెలుతురు వేరుగ ఇట్లు మూడుస్వరూపములు అగ్నికిలేవు. ఇవిఅన్నియు అగ్నినే యెట్లుతెలియజేయునో నట్లు ।సత్॥ అనగ నన్రృతముగానిది॥ చిత్॥ అనగ జగడముకానిది. ఆనందమనగ దుఃఖముకానిదనియున్నది. మూడుకానిది బ్రహ్మమే. అనాత్మవస్తువును నిషేధించెడి ॥శ్రుతి। నేతి నేతీతి నేతీ, శేషితంపూర్ణముచ్చతే యనునట్లు ఇదికాదు ఇదికాదనెడివాక్యములనడు గురూపదేశపూర్వకముగా వేదాంతవిచారణచేయుటవలన అఖండానందమును ఏకమైయున్నదే బ్రహ్మమని తెలిసికొనవలయును. కాబట్టి చతుర్ముఖబ్రహ్మములయొక్క విషయసుఖములు, నిరతిశయసుఖములుగా శాస్త్రములయందు చెప్పంబడుచున్నవేయని ఆలోచించిన, అవియన్నియు లోకమందు ధనధాన్యాదులయందు సంపన్నుండైయున్న యొక గృహస్థుని మహారాజుని జెప్పునటులవలె నౌపచారికలగుటచేత, బ్రహ్మాదులు జననమరణరహితమై నిరతిశయసుఖములు కానేరవని చెప్పుచున్నారు. కాబట్టి బ్రహ్మాదులు పరమాత్మయొక్క హంశస్వరూపులుగనుక వారిఆనందములు పరమాత్మయొక్క ఆనందమనె హంశములోనివెగాని, నిరతిశయానందము గానేరవు. కాబట్టి దృశ్యప్రపంచభ్రమయనె చిదాభాసుడు జీవాత్మయనే భ్రమను అధిష్ఠానమైన పరమాత్మయందే కలిగినవిగనుక పరమాత్మకంటె నితరములేదు. కాబట్టి తనకన్నా అన్యములేదని సత్యమైన బ్రహ్మమేతానని తెలియవలెను. కాబట్టి ఏది అణుప్రమాణముగలదికానిదో, స్థూలపరిణామముగానిదో, పొట్టిదిలయినదికానిదో, పొడవైనదికానిదియో, జన్మవికారములేనిదో, మరణమునాశము వికారములేనిదో రూపము, సుగుణదుర్గుణములు, తెలుపుమొదలగు రంగులు జీవేశ్వరాదినామములులేనిదో, ఆవస్తుపరబ్రహ్మమని దృఢముగా తా తెలిసికొనవలయును. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, మాణిక్యము, దీపము మొదలగు ప్రకాశములన్నియు నేయాత్మప్రకాశమువలన ప్రత్యేకప్రత్యేకముగా దెలియబడి ప్రకాశించుచున్నదో తనచేత ప్రకాశింపజేయబడుటకు యోగ్యమైయున్న సూర్యాదులచేత ఇదియే ఆత్మవస్తువని తెలియబడునట్టిదేది

ప్రకాశింపబడదో, సూర్యాదిప్రకాశవస్తువులను ప్రకాశింపజేయు నేత్రేంద్రియమును, తత్ప్రవృత్తికి ముఖ్యసాధనమగు మనస్సును ఇదిమొదలగు బాహ్యాంతరప్రపంచములయియున్న సకలవస్తువులను ఏఆత్మవలన ప్రకాశించుచున్నదో అదియే బ్రహ్మమని, జ్ఞానినిశ్చయముగా తానుదెలిసికొనవలయును. శ్రుతి॥ స్వయమంతర్బహిర్వ్యాప్య భాసయన్నఖిలంజగత్॥ బ్రహ్మప్రకాశతే వహ్నిప్రతప్తాయసపిండవత్॥ అగ్నియినపముద్దను బాగుగ గాల్చి తానులోను వెలుపలను వ్యాపించియుండి, యాయినుపముద్దను ప్రకాశింపజేయుచు తాను ప్రకాశించునో నట్లు పరమాత్మ సమస్తమైన దృశ్యప్రపంచమునందును లోపలను, వెలుపలను వ్యాపించినట్లు ప్రపంచమును ప్రకాశింపజేయుచు తనకు దానుగూడ మరియొక ప్రకాశవస్తువుయొక్క యపేక్షలేక ప్రకాశించుచుండును. బ్రహ్మసత్యమైన పరమాత్మ మిథ్యయైన జగత్తుకన్న వేరైనది. బ్రహ్మసత్యం జగత్తుమిథ్యాయను వేదప్రమాణముబట్టి కాబట్టి సత్యమైనబ్రహ్మముకన్న మరియొకటి సత్యమైన వస్తువు ఏదియులేదు. వ్యవహారదశయందు బ్రహ్మముకన్న వేరైన సర్వమును సత్యమువలె నజ్ఞానికి తోచినయెడల, నీరులేనిప్రదేశమందు నీరువలెగనబడు నెండమావు లేప్రకారము భ్రమపడినవాని సమీపించి విచారణచేసినపిమ్మట అసత్యమగునో ఆప్రకారముగా జగత్తుయొక్క అసత్యత్వవిచారణగల బ్రహ్మజ్ఞానికి అసత్యమగును. ఏదేదిచూడబడుచున్నదో వినబడుచున్నదో అట్టిబాహ్యాంతరింద్రియములను వాటితో జేరిన విషయప్రపంచమును పరమాత్మకంటె వేరైనది ఏమియు అణుమాత్రమైనను లేదు. ఇటగాక సర్వప్రపంచభ్రమాధిష్ఠానమైనయట్టి పరమాత్మతత్త్వవిచారణరూపమైన యనుభవముచేత సచ్చిదానందస్వరూపముగను, ఏకముగను తానుగానే అనుభవశాలికి తెలియబడును. తన్నుతాదెలియబడును గాబట్టి దృశ్యప్రపంచమంతయు మిథ్య, పరబ్రహ్మమొక్కటియే సత్యమని గురూపదేశమువలన తన్నుతాదెలిసికొని ఇట్టిసంగతిని బరిశీలించి నిశ్చయించుకొను తత్త్వానుభవశాలి జ్ఞానమనదృష్టిచేత సర్వవ్యాపియై సచ్చిదానందస్వరూపిణియైయున్న ఆత్మ తానేయని తెలిసికొనును గాని దృశ్యప్రపంచమంతయు స్థిరమనే యభిప్రాయముతో బ్రహ్మస్వరూపవిచారముతో నేత్రములేని పామరుడు, గుడ్డివాడు సూర్యుని చూడలేనట్లు బ్రహ్మస్వరూపమును దర్శించలేడు. అనగ తన్నుదా దెలియలేడు గాబట్టి నిత్యముక్తబుద్ధశుద్ధపరి

పూర్ణానందపరబ్రహ్మవస్తువును విషయాకరించు తాత్పర్యముతోజేయబడిన శ్రవణాదులచేత లెస్సగానె ప్రకాశింపజేయబడిన యఖండాకారవృత్తి జ్ఞానమనెడి అగ్నిచేత జక్కగా దహింపంబడిన పరిశోధింపంబడినది. చిదాభాసుడు, సత్వరజస్తమోగుణములతో గూడిన సంసారమునకు హేతువైనయజ్ఞానము విడువబడినవాడై బాగుగ ప్రజ్వాలింపంజేయబడిన అగ్నియందు ఘృతము వేయబడి మాలిన్యమంతయు బోవుటవలన తనకు తాస్వయంప్రకాశమానమై పరిపూర్ణమై అచలమై బ్రహ్మమై అంతటా వ్యాపించి లోపల వెలుపల వ్యాపించి నిండియున్న బ్రహ్మమే తానై యున్నది.

వరాహోపనిషత్తు-మూడవ అధ్యాయము.

నహినానాస్వరూపంశ్యాదేకంవస్తుకదాచన । తస్మాదఖండం ఏవాస్తియన్నదన్నకించన, దృశ్యతే, శ్రూయతేయత్తద్బ్రహ్మణోన్యన్నతద్భవేత్ । నిత్యశుద్ధవిముక్తైకమఖండానందమద్వయం సత్యంజ్ఞానమనన్తంయత్పరంబ్రహ్మమేవతత్॥

హయగ్రీవోపనిషత్తు.

ప్రజ్ఞానంబ్రహ్మ అహంబ్రహ్మాస్మి తత్వమసి అయమాత్మాన్తర్యామ్యమృతః॥ అహంబ్రహ్మాస్మితి మహావాక్యైప్రతిపాదితమర్థంతవ తేమన్త్రాప్రతిపాదయన్తి॥

సరస్వతీరహస్యోపనిషత్తు.

మయిజీవత్వమీశత్వం కల్పితంవస్తుతో నహి ఇతియస్తువిజానాతి సముక్తానాత్రసంశయః॥

బృహదోపనిషత్తు.

ప్రజ్ఞానంబ్రహ్మేతివా అహంబ్రహ్మాస్మీతివా భాష్యతే అయమాత్మాబ్రహ్మేవాతివా బ్రహ్మైవాహమస్మితివా యోహమస్మీతివా వాసోహమస్మీతివాయోసౌసోహమితివాయాభాష్యతేసైషాషోడసీ శ్రీవిద్యాపంచదశాక్షరీః॥

ముక్తికోపనిషత్తు-రెండవ అధ్యాయము.

అనేష్టవ్యం ప్రయత్నేనమారుతేజ్యోతిరాన్తరం దర్శనాదర్శనహిత్వాస్వయంకేవలరూపతః యఆస్తేకపిశార్దూలబ్రహ్మణి బ్రహ్మవిత్స్వయమ్॥

ఇదివరకు నుదహరింపబడిన యుపనిషత్తువాక్యములయం దద్వైత

ప్రతిపాదనమునకు సాధనముగ అనేకవాక్యములుండినను గ్రంథబాహుళ్యమగు ననుతలంపుతో పైన నుదహరింపబడిన శ్రుతివాక్యములుమాత్రి మిచ్చట నుదహరింపబడినవి. కావున, జీవేశ్వర జగత్తు మొదలగునవి కల్పితములనియు బ్రహ్మమే సత్యమనియు అట్టిబ్రహ్మమునకు రూపాదికములేదనియు చెప్పంబడినను ॥శ్రుతి॥ ఆదివర్ణమ్ సువర్ణజ్యోతి మొదలగు శ్రుతులచేత బ్రహ్మమునకు రూపము చెప్పబడుచున్నదే యనిన—నందుకు సమాధానము అట్టిశ్రుతివాక్యములు బ్రహ్మమునకు అంధకారత్వములేదని తెలుసుకొనుటకై పుట్టిన వియోగాని రూపమును దెలియజేయుటకై గావని గ్రహించునది. ॥శ్రుతి॥ ఉమాసహాయం పరమేశ్వరం నీలకంఠం । ప్రశాన్తమ్। యను నీమొదలగు శ్రుతివాక్యములు రుద్రాదిరూపములను జెప్పుచున్నవే యంట యిట్టివాక్యములు వ్యవహారదశయందుండు పామరులను రక్షించుటకొరకై సగుణబ్రహ్మోపాసనయందు మనస్సు స్థిరపడినగాని నిర్గుణబ్రహ్మోపాసనయందు దగిలియుండదనితలచి అభ్యాసదశయందుండువారు అభివృద్ధినిబొంది నిర్గుణోపాసన జేయుటకు నుదరదనుతలంపుతో ఈశ్వరాదిరూపములను తెలియజేయుచున్నవని దెలసికొనవలసినది. ఈయర్థమునే పండ్రెండవ అధ్యాయమున ననేకస్థలములయందు జెప్పబడియున్నది. నిర్గుణోపాసన నందరికిని నసాధ్యముగనుక చిత్తముయొక్క నిలుకడకై సగుణోపాసనను శ్రుతులు విధించినవి. సగుణోపాసనయందు నిశ్చలతనుబొందినవాడే నిర్గుణోపాసనకు దగును. పైచెప్పబడిన ఈశ్వరాదులవలె రూపములేని బ్రహ్మవస్తువును దెలసికొనుట యెట్లు? తెలిసికొనినప్రకారము ధ్యానించుట యెట్లనిన వినుము. బ్రహ్మజ్ఞానమనునది బ్రహ్మముయొక్క ఆకారమును, రూపములను దెలసికొనుటగాదు. మరియు బ్రహ్మస్వరూపానుభవమే. ఆకారమనగా పొడుగు పొట్టి మొదలగునవి. రూపమనగా నలుపు, మెరుపు మొదలగునవి. మార్పులనుబొందక యేకరీతిగానుండునది. ఆకారము రూపముపొందదగినది. స్వరూపమో, మార్పును పొందనే పొందదు. ఎట్లనిన, జలాకారమే స్థానమున్నచోటునుబట్టి యాకారము పెద్దది చిన్నదని వ్యవహరింపబడును.

అయినను జలస్వరూపముమాత్రము మార్పునుబొందదు. స్థలము భూసంబంధము మొదలగు నుపాధులనుంచి విభజించి చూచు నెడల యెట్లుమార్పుండదో, అట్లే బ్రహ్మస్వరూపము స్వతస్సిద్ధముగా మార్పులేదని యెరుంగుము,

బ్రహ్మస్వరూప మెట్టిదియనగా నిర్మలతత్వమును సద్గురూపదేశమువలన బొంది ప్రపంచవిషయములను మరచి గురూపదేశప్రకార మెడతెగక ధ్యానించుట యే బ్రహ్మనిష్ట. సామాన్యముగా యీనిష్ట యందరిచేతను బొందుట యశక్య ము. ఏలననగా ప్రపంచమందుండువారెల్లను విషయజ్ఞానమును, తదాసక్తి యును గలిగియుండుటయే కారణము. అందువలన దేహమే యాత్మయనియు ను, ఇంద్రియములే యాత్మయనియును, ప్రాణమే యాత్మయనియును మనమే యాత్మయనియు, విజ్ఞానమే యాత్మయనియు, అవ్యాకృతమే యాత్మయని యు ఇట్లు పలువిధములుగా నజ్ఞానముచే నిజమును దెలిసికొనలేక విపరీతజ్ఞాన ముగలవారై విషయాసక్తిగలిగియుందురు. ఇట్లు చెప్పబడినవారు జ్ఞానాధికా రులుగారు. కావున జ్ఞానాధికారియగువాడు ॥గీతాభాష్యే॥ ప్రభుః- ఆత్మదేహీ, లోకస్య- దేవమనుష్య పశుపక్షిస్థావరాదిరూపములైనదియు, ప్రకృతిసంబాధ ముతోగూడుకొనునదియు నగు యీలోకమునకు వానివానికి ప్రత్యేకప్రత్యే కమున కర్తృత్వముగలుగజేయదు. వానివానికి ప్రత్యేకప్రత్యేక కర్మముల యందును దుల్యములేకదా. ఎట్లనిన ఒకయవస్థయందుండునప్పుడు రెండవది మిథ్యవలెదోచుచుండును. అను నీమొదలగు శత్రువులవలన జాగ్రత్స్వప్నా వస్థలు మిథ్యలను హంశములో సమానములనియే ఘోషింపంబడుచున్నవి. తనస్వరూపముచేతనే మిథ్యయగునట్టి జాగ్రదవస్థ మనోరథరూపమున నస త్యమగుటకు యేమిసంశయముగలదు. జగద్గురుడైన శ్రీకృష్ణస్వామి యుద్ధవు నకు నుద్ధరించి దెలియజేసెను. అట్టిమనోరథము సంభావితమనియు, అసంభా వితమనియు రెండుతెరంగులుగలది. అందు ప్రతిదినము తటస్థముగునుండు అన్నపానాదివిషయములు ననుభవించుటకుగలుగు మనోరథము, సంభావిత ము యనబడును. రాజ్యప్రాప్తి మొదలగు సకలభోగములచే మనస్సును రంజింపజేయుట అసంభావితము యనబడును. ఇట్టిమనోరథము మిథ్యయని యెరింగియు మనోరథపరంపరలను వృద్ధిచేసుకొనుచుందును. అవి లేకున్నప్ప టికి నీసంసారసముద్రమును దాటలేరనుట ఈసంశయమునుగూర్చి యుపనిష ద్భాష్యములు గీతాశాస్త్రము ఘోషించుచున్నవి.

భాష్యే॥ ఆత్మసంభావితాః॥ తాము సమస్తమైనగుణములతోగూడిన వారమైనట్లు తమ్మునుదామే గారవించువారును, ॥స్తబ్ధాః॥ పెద్దలయెడల మర్యా దలేనివారును, పెద్దలను నిరాకరించువారును, ॥ధనమానమదాన్వితాః॥ ధన

ముకలదను దురభిమానముతోను, ధనముగలుగుటవలన మదముతోనుగూడి నవారును. ॥అహంకారమ్॥ ఉన్నవి లేనివియు నగుగుణములను తమయందు ఆరోపించుకొని అవియున్నియుగలవారము మేమనితలంచుట యనెడు అహంకారముగలవారు. వీరలే అసురులు. వారల యభిప్రాయములు యెట్లనిన, గోభూహిరణ్యాదికము నగునీద్రవ్యము నాకు సంప్రాప్తమైనదనే అహంకారముగలను. నాకోర్కెల నీడేర్చుకొనియెద. మనస్సునకు సంతోషకరముగు నింతద్రవ్యము నావద్దనున్నది. మరియు నేకసంవత్సరములో యింకాధనము సంపాదించుకొనియెదననే అహంకారము. నాయంతధనికుడు యెచ్చటనులేడని ప్రసిద్ధిబొందెదను యనేడి అసంభావన. కావున, యితరులచేత జయింపబడని యిట్టిబలశాలియగు శత్రువును జయించితిని, దుర్బలులకు నితరశత్రువులనుగూడ తలంచినంతనే చంపగలను, యెన్నివిధములచేజూచినను నాకు సమానుడీలోకముయందు గలడా? నేనే సర్వమునకు సమర్థుడను. సమస్తవిధములైనవి ననుభవించువాడను నేనే. పుత్రపౌత్రాదిసంతాన సమృద్ధిగలవాడను. నేను యితరులవలె సామాన్యపు మనుష్యుడనుగాను. మరేమనిన, శరీరమునో దారుఢ్యముగలవాడను. రోగములులేక సకలసుఖములుగలవాడను. అన్యులు నావలె బుట్టినవారలుగారు. భూభారముకొరకు పుట్టినవాడను అని తలంచుచుండును. పామరుడు యిట్లు యనుకొనుచుండును. ఉత్కృష్టమైనకులమున బుట్టినవాడను; ఏడుతరములనుంచి శిష్టాచారముగల వంశమునందు బుట్టినవాడను అయియున్నాను. అన్నివిధములయందును నాతో సమానుడులేడనె దురభిమానాసంభావనమైనవాడు యితరుడు యెవ్వడున్నాడు నేనే యజ్ఞముజేసెదను. నేను యనేకమైన యాగమును జేసెదను. నావలె యజ్ఞములు, యాగములు, దానములు, జేసినవాడులేడు. చేయువారల యవమానపరచెదను. నన్ను పొగడినవారలను ధనమునిచ్చి సంతోషపరచెదను. అని యీవిధముగా యవివేకులైమె హితులైనవారు, యనేకవిధములైన చాంచల్యములతో గూడిన మనస్సుచేత భ్రమనుబొందినవారును, దారాపుత్రపౌత్రధన వాహన క్షేత్రాదులయందు అభిమాన మనెడివలచేత జిక్కుబడినవారును, విషయభోగములయందు అధికమైన యాశచేత తగులుకొన్నవారును యగుచు అపరిశుద్ధమైన నరకమందు పడుచున్నారు. కావున, ॥శ్రుతిః అసతః- లేనిదానికి, భావః- కలిమి, నవిద్యతే- లేదు, సతః- కలదానికి, అభావః- లేమి,

నవిద్యతే- లేదు, అనయోః యుభయోః అపి- యీరెంటియొక్కయు, అన్తస్తు- నిశ్చయమన్ననో, తత్వదర్శిభిః- జ్ఞానులచేత, దృష్టః- తెలిసికొనబడినది. ఎట్లనిన, ఏది ఉన్నదని యనుకొనినఁబిమ్మట లేనిదిగఁదోచునో యది అసత్తు. ఏదియున్నది ఉన్నట్లేయుండునో అదిసత్తు. ఎట్లనగా, కుండగలదు, చట్టిగలదు గూనకలదు, అభిన్నముగా చెప్పినప్పుడు, కుండ, చట్టి, గూన, అను మున్నాముల యందును కలదు అనువాచ్యమున్నది. ఐతే గూన, కుండ, చట్టి అను వ్యవహారమునకు యెప్పుడైనను నాశనముకలుగవచ్చును. అట్లు భంగముగలిగినచో పెంకులుగలవు యను వ్యవహారము (సంజ్ఞ) వచ్చును. అప్పుడు గలదనునదియున్నది. వానికిని భంగమువచ్చినయెడల మన్నుగలదు అను వ్యవహారమువచ్చును. అప్పుడును గలదనుటయున్నది. దానికిని భంగమువచ్చినప్పుడు అణువులుకలవను వ్యవహారమువచ్చును. అప్పుడుగలదు యనుమాటవచ్చును గనుక వస్తు వెన్నివికారములుబొందినను కలదు అను వ్యవహారముండును గాని లేకపోదు. ఇక మధ్యవచ్చిన కుండ, గూన, చట్టి, అను నీమొదలగు వ్యవహారములు మాత్రము పోవుచున్నవి. అవి మొదలే లేవు తుదకును లేకపోవును. కనుక కలదానికెన్నటికిని, కలిమియును, లేనిదానికెన్నటికిని లేమియును సిద్ధమగును. అట్టే వికారమైన జగత్తులేనిదే గాబట్టి శ్రుతి: అనాత్మదృష్టే అవివేకనిద్రా అహంమను స్వప్నగతింగతోసి త్వమ్

॥శ్రుతి॥ అణిశూన్యాంబరశూన్యాసర్వాన్నాస్తికేవలమ్. కాబట్టి యది అసత్తనమనబడును. అట్టి జగద్వికారమున కాశ్రయమైన సత్యమైన బ్రహ్మము మాత్రమేకలదు. కాబట్టి ఆత్మా, నాత్మా ॥సదసత్॥ వివేకరూపమగుతత్వమును దెలసికొని నీవును మధ్యవచ్చు శీతోష్ణాదిద్వంద్వములు అసత్తులు, మరుమరీచికలవలె, యెండమావులయందునీటివలె, మిధ్యలని దెలసికొని అందుచేతగలుగు శోకమోహములు జెందక స్థిరచిత్తుడై యుండుము. కావున, తత్వవేత్తలనినను, తత్వదర్శులనినను, బ్రహ్మజ్ఞాననిష్ఠుల కర్థము. ఎట్లనగా తత్వదర్శియను శబ్దమునకు అర్థము యెట్లనిన, తత్ యనునది సర్వనామశబ్దమంతయు బ్రహ్మస్వరూపము గనుక బ్రహ్మము తత్ అనిపేరు. తత్ అనుదానియొక్క యదార్థస్థితి తత్వమనబడును.

అనగ బ్రహ్మముయొక్క యదార్థస్వరూపము దానిదెలసికొని నిశ్చలతగలవాడు తత్వదర్శియని చెప్పబడును.

శృతి॥ ఇదంసర్వమ్॥ యీసకలప్రపంచమును ఏవస్తువుచేత యేబ్రహ్మముచేత వ్యాపింపంబడియున్నదో, యావస్తువును నాశనములేనిదనియు, నాశనములేనిదానికే, నాశనముగలుగజేయుటకు యెవ్వడును అర్హుడుకాడు. భ్రమజన్యమైన దృశ్యప్రపంచమందంతట నిండియున్నదియు భ్రమాశ్రయమైనదియు నగు పరబ్రహ్మము తనకుదానే నశించు స్వభావముగలదిగాదు. లోకములో ప్రతిమనుష్యుడును ధనలాభాదికారణములచేత బలియునట్లును, ధనాధిహానిచే కృశించునదియును, వృద్ధిక్షయములు బొందనియట్టి సద్వస్తువు అన్యులచే నశింపజేయబడదగినదియుగాను ఆసత్తయిన పరబ్రహ్మముయొక్కటియే యెల్లప్పుడును వృద్ధిక్షయనాశనములులేనిదియై స్వయంప్రకాశమై యుండును. కాబట్టి సూర్యుడు ప్రకాశించనప్పుడు సర్వవస్తువులు నెట్లుప్రకాశించవో అట్లు సర్వపరిపూర్ణుడైన పరమాత్మ ప్రకాశింపకున్న నేదియు ప్రకాశింపదు. అనగ నన్నియు పరబ్రహ్మాధిష్ఠానంగానె ఆభాశించును.

లోకములో నరుణోదయమగుటచేత ముందుగా జీకటి అంతయుబోయినను, గన్నుదెరచి చూచినగాని, సూర్యుడు కనబడని గురూపదేశమువలన సంశయవిపర్యయము లేకసిద్ధమై స్వానుభవమువలన గాని పరమాత్మానుభవము గలుగదు. కాబట్టి అహంకారాది సకలదృశ్యములకును సాక్షియైన యాత్మ బాల్య, యౌవన, కౌమార, వార్ధిక జాగ్రతస్వప్న సుషుప్తి తూష్ణి భావమూర్ఛామరణ స్వర్గనరకాది సకలావస్థలయందును బ్రత్యక్షముగా తనకు దానెయున్నవాడైనను దేహేంద్రియాధ్యాసరూపమైన యవివేకముచేత నప్రత్యక్షుడువలె తానున్నాడుగావున, అట్లుబహుకాలమువరకును, అప్రత్యక్షుడువలె గనబడినను, చిరకాలము యెడతెగక అభ్యశింపబడు శ్రవణ మననసిధిధ్యాసలవలన గలుగు బ్రహ్మపరోక్షజ్ఞానమువలన ఆ యవిద్యకు నాశనమువచ్చినప్పుడు ప్రత్యక్షముగా స్వయంప్రకాశముగా ప్రకాశించుచుండును. ప్రకాశించుటకు కారణమేమనగా అవిద్యయగు మాయయే కారణము. ఈమాయచేత జీవులకు, సప్తావస్థలు గలుగుచున్నవి. కాని తనకు స్వతసిద్ధముగా లేవు. తాను ప్రత్యగాత్మైక్య పరమాత్మనగ అకళలో నిష్కళాస్వరూపుండైన పరబ్రహ్మము. ఆపరబ్రహ్మమే తాను తానే సర్వము పరిపూర్ణం- బని ఇత్యాద్యుపనిషత్ప్రమాణంబులు చెప్పుచున్నవి.

ముక్తికోపనిషత్.

స్వాత్మన్యారోపితాశేషాభాసవస్తు నిరాసతః స్వయమేవ పరంబ్రహ్మ పూర్ణమద్వయమక్రియం అసంకల్ప్య వికల్ప్యయం విశ్వామిత్యేకవస్తుని నిర్వికారే నిరాకారే నిర్విశేషే భిదాకుతః ద్రష్టృదర్శనదృశ్యాది భావశూన్యేనిరామయే అల్పార్ణవఇవాత్యన్తః పరిపూర్ణే చిదాత్మని తేజసీవతమోయత్ర విలీనం భ్రాన్తికారణం। అద్వితీయేపరేతత్త్వే నిర్విశేషేభిదాకుతః ఏకాత్మకే పరేతత్త్వే భేదకంతత్కథం వసేత్ మాయావిద్యేవిహాయైవ ఉపాధీపరజీవయోః। అఖణ్డసచ్చిదానన్దంపరంబ్రహ్మ విలక్ష్యతే ఇత్థవాక్యైస్తదర్థానుసన్ధానం శ్రవణంభవేత్॥ అహంబ్రహ్మేతివిజ్ఞాత్కల్ప కోటిసమార్జితం సంచితం విలయంయాతి ప్రబోధాత్స్వప్నకర్మవత్॥ ఏకమేవాద్వయం బ్రహ్మనేహనానాస్తికించన స్వానుభూత్యాస్వయం జ్ఞాత్వాసమాత్మాన మఖండితం ససిద్ధసుఖంతిష్ఠ నిర్వికల్పాత్మనాత్మని॥ అసంగోహ మసంగోహం పరిపూర్ణశ్చిరన్తనః॥ అకర్తాహమభోక్తాహమవికారోహమవ్యయః శుద్ధబోధస్వరూపోహం కేవలోహం సదాశివహః॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పుచున్నవి. ఎట్లనిన- దృశ్యప్రపంచంబంతయు మిథ్య. పరబ్రహ్మమొక్కటియే సత్యమని గురూపదేశమువలన దెలిసికొని యట్టిసంగతిని, మననాదులచేత బరిశీలించి నిశ్చయించుకొని, తత్త్వానుభవశాలి జ్ఞానమనెడి దృష్టిచేత సర్వవ్యాప్తియై సచ్చిదానంద పరబ్రహ్మమైయున్న యాత్మ దానేయని తన్నుతా దెలసికొనినగాని దృశ్యప్రపంచమంతయు స్థిరమనే యభిప్రాయముతో బ్రహ్మజ్ఞాన విచారమనే నేత్రములేని అజ్ఞానుడు, గుడ్డివాడు, సూర్యసాక్షాత్కరింపలేనట్లు బ్రహ్మస్వరూపమును సాక్షాత్కరింపజాలడు. కాబట్టి యీదృశ్యప్రపంచమంతయు మాయాకల్పితమనియు, నిర్మలంబై నిష్కళంకంబై నిర్వికారమైన పరమాత్మమైన తానొక్కటియే సత్యమని తన్నుతా దెలసి, గురూపదేశముద్వారా శ్రవణమననాదులచేత తననిజమును దెలిసికొనినవాడు అనేకవిధములైన పేర్లను ఆకారమును రంగులును మొదలగు భేదములుగల దృశ్యప్రపంచమంతయు మిథ్యయని విడచిపెట్టి, దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యంబై తానొక్కటియై బ్రహ్మంబునైయుండెను. కాబట్టి ఎల్లప్పుడునుండువాడున్ను, శరీరత్రయవిలక్షణుండున్ను, బంధమోక్షరహితుడును, సర్వమాలిన్యరహితుడను అయితిని. కావున పుట్టుక, ముదిమి, చిక్కుట, చావు

మొదలగునవి లేవు. జ్ఞానేంద్రియ కర్మేంద్రియప్రాణాదులు లేనివాడనగుట చేత శబ్దాదివిషయభోగములతో తనకు సంబంధము లేదు. అవిద్యాకల్పితమగు నదియు, జడమైనదియు శరీరము మొదలగునది నీటిబుగ్గవలె నాశనము నొందున దట్టిది ఈశరీరాదులకంటె భిన్నమయినదియు, నిరుపాధికమైనదియునగు నిర్గుణ సాక్షాత్కారమైన బ్రహ్మమే తానని తన్ను తా దెలిసికొనవలయును. పరమాత్మ స్వతసిద్ధముగా వికారములు లేనివాడు. అతఃకరణమునకు వీమాత్రము జ్ఞానవాసన లేదుగావున అతఃకరణమునకు విలక్షణత్వము సంభవించినది గావున అంతఃకరణవిలక్షణుడు కాలత్రయాబాధ్యత్వము యెల్లప్పుడు విషయ జన్యమాలిన్య రహితమును, రూపనామరహితమైనట్టిదియు, త్రిగుణరహితమైనట్టిదియు, సర్వవచనీయమును ఆదిమధ్యాంత శూన్యమునైన పరమాత్మ స్వరూపమైనతానే సర్వత్రి నిండి, దేహత్రయ, గుణత్రయ, అవస్థాత్రయ తాపత్రయ, శక్తిత్రయ మొదలయిన త్రిపుటులు లేనివాడై అఖండసచ్చిదానంద పరమాత్మునిం దక్క తక్కినదంతయు మిధ్యగాజూచి- తాను అభేద అద్వైత బ్రహ్మజ్ఞానమువలననే తాను బ్రహ్మమై తానుతానై- ఇట్టిఅభేదాద్వైతబ్రహ్మైక్యానుభవమువల్లనే జననమరణ హితమై మోక్షసామ్రాజ్యమును పొందుదురు. సర్వోపనిషత్సారరహస్యార్థమగు ననుభవము సద్గురు ముఖమున తా దెలసి తానుతానైయున్న బ్రహ్మమె తానుగాబట్టి ఇత్యాద్యుపనిషత్తులు చెప్పుచున్నవి.

పాశుపదబ్రహ్మోపనిషత్.

వ్యావహారికదృష్ట్యేయం విద్యావిద్యానచాన్యథా తత్వదృష్ట్యాతునాస్త్యేవతత్వమేవాస్తికేవలంయథాబ్రహ్మాత్మకం సర్వం విభాతిస్వతఏవతు, తథా దుఃఖాదిభేదోయమాభాసోపిచభాసతే జగజ్జీవాదిరూపేణ పశ్యన్నపిరాత్మవిత్ నతత్పశ్యతిచిద్రూపం బ్రహ్మవస్త్వేవపశ్యతి బ్రహ్మవిత్ గ్రసతిజ్ఞానాత్సర్వం బ్రహ్మైవనైవతత్ అస్థిచేదస్థితారూపం బ్రహ్మైవాస్తిత్వలక్షణం అస్థితాలక్షణ సత్తాసత్తాసత్తాబ్రహ్మన చాపరానాస్థిసత్తాతిరేకేణనాస్థి మాయాచవస్తుతః। యోగినామాత్మనిష్ఠానాం, మాయాస్వాత్మవికల్పితా సాక్షిరూపతయాభాతి బ్రహ్మజ్ఞానేనబాధితా బ్రహ్మవిజ్ఞానసమత్పన్నః ప్రతీతమఖిలంజగత్॥ పశ్యన్నపిసదానైవపశ్యతి స్వాత్మనఃపృథక్॥

కఠోపనిషత్.

జ్ఞాత్వాబ్రహ్మాహమస్మీతి బ్రహ్మైవభవతిస్వయం సర్వాంతరేణ పూర్ణశ్చబ్రహ్మనాన్యేనకేనచిత్॥ సదాప్రపంపరమంబ్రహ్మతి పరిశ్చేద వర్జితం యదాహ్యే నైవవతస్మిన్నల్పమత్వన్తరంనరః। విజానాతితదాతస్య భయంస్యాన్నాత్రసంశయః ఇత్యాదిప్రమాణంబులు చెప్పుచున్నవి. ఎట్లనగ ఆద్యంవర్జితంబును, దృశ్యసంస్పర్శరహితంబును, ద్వైతాద్వైత రహితంబును, పుణ్యపాపవిహీనంబును, బాధమోక్షరహితంబును, కార్యకారణ విహీనంబును నైన బ్రహ్మంబొక్కటియె దక్క రెండవది లేనే లేదు. కావున సుఖదుఃఖములు లేనిదియు, ఆశాపాశములు లేనిదియు, జన్మకర్మములు లేనిదియు, తెలియబడనిదియు తెలియ నైయున్నది.

సద్గురూపదేశవాక్యార్థశ్రవణమనననిధిధ్యాసలచేత, "సోహంబ్రహ్మ" యను దృఢజ్ఞానసంపత్తి తనకుగలిగి, తనుపంచకోశ విలక్షణునిగాను, అసంగ చిదూప్రపుడుగాను, సకలప్రపంచవివర్తమున కధిష్ఠానముగాను తెలసికొని, జీవన్ముక్తుడైనను మరుమరీచికా (యెండమావులు) ॥శృతి। మృగతృష్ణజల పిత్వాత్వ ప్తిశ్చేదస్త్వదంజగత్॥ అనునట్లు ప్రపంచమును జూచుచు రజ్జుసర్ప భ్రాంతి స్వప్నములవలెనే, ప్రారబ్ధరూపకర్మానుభవమును జూచుచు, దగ్ధ పటన్యాయంబున అనగ మడతబట్ట కాలినను మడతవలెనేయుండి గాలివీచి నప్పుడు బూడిదవలె నెగిరిపోయినట్లు శరీరపతనముపర్యంతమును, సంసారి వలెనుండును. కాబట్టి బ్రహ్మైక్యానుభవమునొందు జ్ఞాని బహిర్ముఖదృష్టి చేత బ్రపంచమును, ప్రపంచమునకును తనకునుగల సంబంధమును సత్యము గనున్నట్లు వ్యవహరింపుచున్నను, అంతర్ముఖదృష్టిచేత నిదంతయు, ఆనంద విలాసరూపమనియు, అసత్యమనియును దెలియును. కాబట్టి యాగంతుక మైనభయమును ॥శృతి॥ మూలాభావఇదంజ్ఞాతుంశరీరంనాస్థి కేవలం॥ అనునట్లు భయమునువదలి నిర్భయుడైయుండును. ఐతే అట్టి భయాగమనమును తన్నివృత్తియు సత్యములుగావు. అవియు ఆత్మవిలాసమే కాబట్టి యాగంతుక మైన భయమునువదలి నిర్భయుడైయుండును.

అట్టిభయాగమనమును తన్నివృత్తియు సత్యములు కావు. అవియు ఆత్మవిలాసమే. కాబట్టి యజ్ఞానవివేకముచే గలిగిన బంధమోక్షములు కాల త్రయమందును, ఆత్మకుసంబంధింపవు. అవియు నాత్మకు స్వానందోల్లాస

విలాసమాత్రములే గనుక గురూపదేశప్రకారము అనుభవనిష్ఠులైన మహాత్ములకేగాని కేవల సంసారులకేగాని ఈరహస్యము దెలియుట దుర్లభము. కాబట్టి యట్టి మహాత్ములకు సకలవ్యవహారము లాత్మస్వరూపముగా నుండుటచేత నట్టి మిథ్యాబంధమోక్షములను నిర్వహించుటకు సత్యుడును అద్వితీయుడు నగు నాత్మకంటె అన్యముగా యొకచిదాభాసుని వ్యవహారదశయందంగీకరింపవలసివచ్చినది. పారమార్థికదశయందు యది యొంతమాత్రము నావశ్యకముగాదు. ఏవస్తువు- అనగా, ఏపరమాత్మమధ్యనుండు ప్రపంచమందును, ప్రపంచమునకు బైనను, ప్రపంచమునకు క్రిందుగను వ్యాపించియుండునో కాలత్రయాతీతమైయ్యును, సమానాధికరహితమైనదో, నాశరహితమైనదో, కాలత్రయములయందు శాశ్వతమైనదో, స్వజాతి, విజాతి స్వగతభేదములు లేనిదియో అట్టిది బ్రహ్మమని దృఢముగా దెలిసికొనవలసినది గాబట్టి ఏపరబ్రహ్మము నాశనరహితమైనదియునై, నిరతిశయానంద స్వరూపమయ్యు అద్వితీయమయ్యును, ప్రస్థానత్రయమునకు విలక్షణమైనదియునై, ప్రస్థానత్రయవాక్యములచేతను, గురూపదేశమువలనను, అనాత్మవస్తువులను, నిరసించు ప్రకారముచేత బాగుగా నూహించి అనుభవింపబడునో ఆవస్తువు పరబ్రహ్మమని దృఢముగా తెలిసికొనవలసినది. స్వరూపానుభవముగ బ్రహ్మజ్ఞానాజ్ఞాన మనెడు సముద్రమును, గురూపదేశమువలన జ్ఞాన మనెడి నిరపాయమైన తెప్పచే దాటి రాగద్వేషములు మొదలగు రాక్షసులను, ఆత్మయసంగు డనెడు విశేషజ్ఞానమను నస్త్రముచేత నాశనముచేసి శమదమాదిగుణములతోగూడి రాజయోగసమాధి నిష్ఠాసంపన్నుండైయుండును. సర్వకాలము తనయందు తానే రమింపుచున్న ఆత్మారామ పరబ్రహ్మమై యుండెను.

ఈపరమరహస్యఃమును శాస్త్రదృష్టం గురువాక్యం తృతీయం ఆత్మనిశ్చయం బనునట్లు తన్ను తా తెలియవలెను.

త్రిపురతాపిన్యుపనిషత్తు. నాల్గవ అధ్యాయము.

తదేవంనిష్కళంబ్రహ్మ । నిర్వికల్పంనిరంజనం । తద్బ్రహ్మమితిజ్ఞాత్వా బ్రహ్మసంపద్యక్రమాత్ ॥ ఏకఏవహిభూతాత్మ భూతేభూతేవ్యవస్థితః ఏకథా బహుధాచైవదృశ్యతే జలచంద్రవత్ ॥ ఘటసంవృతమాకాశం । నీయమానె ఘటెయథా । ఘటోనీయేతనాకాశం తథాజీవోనభోపమః॥ గవామనేకవర్ణానాం । క్షీరస్యాప్యేకవర్ణతాం క్షీరవత్పర్యతే జ్ఞానంలింగవసుగవాంయథా ।

జ్ఞాననేత్రం సమాధాయ । సముహత్పరమంపదం । నిష్కళం నిశ్చలంశాంతం బ్రహ్మాహమితిసంస్మరేత్ —ఇత్యాద్యుపనిషత్తు ప్రమాణంబులు బ్రహ్మసాక్షాత్కారమునుగురించి చెప్పుచున్నవి. బాహ్యోద్భవములయిన అనిత్యములై యున్న యిహపరవిషయములు, సుఖదుఃఖములయెడ గలుగు నాశనము సంపూర్ణముగా విడచివేయవలెను. నిరతిశయ నిర్విశేష నిష్కళంక, నిర్వికల్పం నిరంజనంబైన బ్రహ్మం బొక్కటియే బ్రహ్మానందముతో తానై పరిపూర్ణ సంతోషముతో ననుభవించుచున్నవాడై సత్యమైన పరమాత్మ మిథ్యమైన జగత్తుకన్న వేరైన దనగ జగత్తుమిథ్యా బ్రహ్మమే సత్యము. సత్యమైన పరబ్రహ్మకన్న మరియొక సత్యమైన వస్తువులేదు. వ్యవహారదశయందు బ్రహ్మముకన్న వేరైన రసము సత్యమువలె జ్ఞానికిదోచినయెడల యెండమావులయందు నీరులేనిదే వున్నట్టుగా దోచినప్రకారము నీరని భ్రమపడినవానికి సమీపించి విచారణచేసిన పిమ్మట అసత్యమగునో, ఆప్రకారముగా జగత్తుయొక్క యట్టి సత్యత్వము విచారణగల బ్రహ్మజ్ఞానికి అసత్యమగును. కావున, యేదేది చూడబడుచున్నదో, యేదేది వినబడుచున్నదో, అట్టి బాహ్యాంతర యింద్రియములును, వాటితోజేరిన విషయప్రపంచములును పరమాత్మకంటె వేరైనదిగాదు. ఏమియు అణుమాత్రమైనలేదు. ఇదిగాక సర్వప్రపంచ బ్రహ్మాధిష్ఠానమైన యట్టి పరమాత్మ తత్వవిచారణరూపమైన యనుభవముచేత తానే పరబ్రహ్మముగ అనుభవశాలి తన్ను తా దెలియవలెను.

బ్రహ్మమందు, జగద్భ్రాంతి, బ్రహ్మాంశమే. అది యెట్టియనిన, రజ్జువును జూచి సర్ప మనుకొనినట్లు ఆత్మస్వరూపమైన తనను కర్తృత్వాది కర్మసహితుడైన చిదాభాసునిగ తలంచి అనేక జననమరణ ప్రవాహరూపమైన దుఃఖసాగరమందు మునిగినవాడుగనుంచి భయప్రీతిని పొందుచుండును. తాను ఆత్మకంటె వేరైనవాడనుగాను. పరమాత్మస్వరూపుండును అని స్వానుభవముచేత తన్ను తా దెలిసికొనినట్టయితే పైనచెప్పిన జననమరణరూప సంసార భయప్రీతిలేనివా డగుచున్నాడు. కాబట్టి పరిపూర్ణమై అద్వితీయమగు, పరమాత్మయందు మాయాకల్పిత శరీరత్రయ పరిచ్ఛిన్నత్వ మవివేకముచే గలిగినదేకాని, పరమార్థ విచారదృష్టిచేగాదు. కాబట్టి తత్వవివేకముచే నవివేకమునకు నాశనము గలిగినప్పుడు మేఘావరణము పోయిన తక్షణమే సూర్య

డేలాగున ప్రకాశించునో, ఆలాగున ఆత్మ ప్రకాశింపుచున్నాడు. తాను సత్వరజస్తమోగుణములు లేనివాడును, ఇంద్రియవ్యాపారముల సంబాధము లేనివాడును, యెల్లప్పుడుండువాడును, ఉత్పత్తినాశనములు లేనివాడును, మనోసంబంధముతైన వ్యాపారములు లేనివాడు అసంగుడు, శరీరత్రయవిలక్షణుడు, బాధమోక్షరహితుడు, సర్వమాలిన్యరహితుడునైన తాను ప్రత్యక్షముగ నాదరిచేతను ననుభవింపబడు యీసంసారము కేవలము అసత్తని యేలాగు చెప్పనచ్చుననగ ఇచ్ఛాద్వేషాదులచే మిక్కిలి దట్టముగనుండు అహంకార మమకారములతోగూడిన జననమరణ ప్రవాహరూపకమగు సంసారము తా ననుభవించినప్పుడు నిజమువలె దోచి మేలుకొనిన తరువాత కల్పిత మనితోచు స్వప్నముతో సమానమగునది, ఎట్లనగా తనకు గారణభూతమైన యజ్ఞానము బలీయముగ నుండువరకు నిజముగనుండునట్లు తోచును. గురూపదిష్ట మహావాక్యార్థ శ్రవణాదిజన్య, బ్రహ్మాకార్యానుసంధానదశయందు లేనిదిగను, అవ్యక్తాదిస్థూలప్రపంచపర్యంతమైన యనాత్మవస్తువుల యారోపణకు స్థానమైనదియును, ఏకమైనదియు నగు పరబ్రహ్మమునందు యంతవరకు అవ్యక్తప్రపంచము నారోపించినది.

ఆత్మోపనిషత్తు.

ఆత్మసంజ్ఞశ్శివశ్శుద్ధ ఏక ఏవాద్వయస్సదా । బ్రహ్మరూపతయాబ్రహ్మ కేవలం ప్రతిభాసతే । జగద్రూపతయాప్యేత ద్బ్రహ్మైవప్రతిభాసతే । విద్యావిద్యాదిభేదేన భావాభావాదిభేదతః । గురుశిష్యాదిభేదేన, బ్రహ్మైవప్రతిభాసతే । బ్రహ్మైవ కేవలం శుద్ధంవిద్యతే తత్వదర్శనేన చవిద్యానచావిద్యా నజగచ్చనచాపరం । సత్యత్వేన జగద్భానం సంసారస్యప్రవర్తకం । అసత్యత్వేన భానస్తు సంసారస్యనివర్తకమ్ । లక్ష్యాలక్ష్యగతింత్యక్త్వాయత్తిష్ఠే త్కేవలాత్మనః శివఏవస్వయం సాక్షాదయం బ్రహ్మవిదుత్తమః । జీవన్నేవసదాముక్తః కృతార్థో బ్రహ్మవిత్తమః । ఉపాధినాశాద్బ్రహ్మైవసన్ । బ్రహ్మాప్యేతినిర్ద్వయం శైలూషో వేషసద్భావ భావయోశ్చయథాపుమాన్ ॥ తథైవబ్రహ్మవిచ్ఛ్రేష్ఠస్సదాబ్రహ్మైవనాపరః । ఘటేనష్టే । యథావ్యోమా వ్యోమైవభవతిస్వయం । తథైవోపాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్స్వయం । క్షీరంక్షీరేయథాక్షిప్తం తైలంతైలె జలంజలె । సంయుక్తమేకతాం యాతితథాత్మవిన్మునిః । అస్తీతి ప్రత్యయోయశ్చ యశ్చనాస్తీతివస్తుని బుద్ధై గుణావేతౌనతునిత్యస్యవస్తునః ।

అతస్తౌమాయయాక్లుప్తౌబన్ధమోక్షౌనచాత్మని । నిష్కళేనిష్క్రియే శాన్తేనిరవద్యే నిరంజనే । అద్వితీయే పరేతత్త్వేవ్యోవత్కల్పనాకుతః । ననిరోధోన చోత్పత్తిర్నబన్ధోనచసాధకః ముముక్షుర్నవైముక్త ఇత్యేషాపరమార్థతా॥

ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. ఇందు శ్లోకయభిప్రాయము వ్రాయడమౌను.

బంగారమునందు కడియములు మొదలగునవి యనేకరూపములు నామములు భేదాభేదములుగా దోచబడుచున్నవో యట్లనేక ఆభరణములవలెనే శాశ్వతమైనదియు సర్వవ్యాపకమైనదియు సకలాంతర్భూతమను నగు సచ్చిదానందస్వరూపకమగు నాత్మయందు నానావిధములైన సకలదేవతలను కనబడెడి మనుష్యతిర్యగాది నానావిధచరాచర రూపములును కల్పింపబడినవి గావున, బంగారం వక్కటె శృంగారములు యనేకభంగులయినట్లుగనే, తాపరమాత్మ యఖిలప్రపంచమయుడై భాసిల్లునట్లవుటచే, అనగ ప్రకాశించుచుండును. సకలాంతర్ భూతములగు సచ్చిదానందస్వరూపమగు నాత్మయందు నానావిధములయిన సకలదేవతలును కనబడెడి మనుష్యతిర్యగాది చరాచరరూపములును కల్పింపబడినవి, యీకల్పితనామరూప ప్రపంచము, మిథ్యాభూతమని శ్రుతులు వక్కాణించుచున్నవి, సర్వవ్యాపకమైనది నంతట నొక్కటిగానున్నది బ్రహ్మంబొక్కటియే యున్నది. ॥అచలః. చలములేనిది, పరిపూర్ణం- అంతటనిండినదియు, బ్రహ్మ- పరబ్రహ్మంబనియు, తన్నుతా దెలసిన తానే పరమాత్మయని – చెప్పుచున్నవి. అట్టి పరమాత్మ వాక్కులచే చెప్పశక్యముగానిదియు, ఆదిమధ్యాంతములు లేనిదియు నగు అజ్ఞానము స్థూలసూక్ష్మశరీరాది ప్రపంచభ్రమకు కారణమనబడు శరీరమని చెప్పబడుచున్నది. ఆత్మను స్థూలసూక్ష్మకారణములనే మూడుదేహముల కంటె వేరైనవాడుగా వివేకనిశ్చయముచేసి, ఆత్మానాత్మ వివేకనిశ్చయము వలన, తన్నుతా తెలిసికొనదగినది. ఈమూలంలేని గుర్తు మెరిగేయొరుకకు కారణమేమనగ, కలలోదోచిన శరీరములు యేలాగో ఆలాగే, తనంతట తానే, రజ్జువునందు సర్పభ్రాంతివలె ఆరోపింపబడినది. లేనిది యున్నట్టుగాను వున్నది లేనట్టుగాను, యెట్లన, గాఢసుషుప్తియందు మెళుకువ తనంతట తాను యెట్లు మెలుకువవచ్చినదో, నాలాగే పరబ్రహ్మమందు, సృష్టిశక్తి

ఆలాగుననే తోచబడినది. ఆరోపింపబడినది. తన్నుతా విచారించగా, తానే స్వతసిద్ధమైయున్నది. ॥శృతి॥ పరిపూర్ణం, పరమాత్మానం పరాకాశం పరం శివః, ఏకమేవాద్వితీయం బ్రహ్మ॥ తానొక్కడై అంతట నిండియున్నది.

రుద్రహృదయోపనిషత్.

ఘటాకాశ మఠాకాశౌ యథాకాశ ప్రభేదతః, కల్పితౌ పరమాజీవ శ్శివరూపేణకల్పితౌ తత్వతశ్చశివసాక్షాచ్చిజీవశ్చ స్వతస్సదాచిదేకత్వ పరిజ్ఞానేన శోచతినముహ్యతి అద్వైతం పరమానందం శివంయాతతు కేవలం అధిష్ఠానం సమస్తస్య జగతస్సత్యచిద్ఘనం అహమస్మీ నిశ్చిత్య వీతశోకోభవేః మునిః॥ ఆకాశమేకం సంపూర్ణంకుత్రచిన్నైవగచ్ఛతి తద్వత్స్వాత్మాపరిజ్ఞానీకుత్రచిన్నైవగశ్చతి॥

రెండవ బ్రాహ్మణము.

ప్రపంచస్యమనః కల్పితత్వా తతోభేదాభావాత్ కదాచిద్బహిర్గతో పిమిథ్యాత్వభావాత్ సకృత్ విభాతసదానందానుభవైక, గోచరోబ్రహ్మవిత్తదేవభవతి, శుద్ధాద్వైత బ్రహ్మాహమితిభిధాగంధంనిరస్య విగతప్రపంచగన్ధస్సర్వజగదాత్మత్వే నపశ్యన్ త్యక్తాహం కారోబ్రహ్మాస్మితిచిన్మయన్నిదం సర్వంయత్ అయమాత్మేతిభావయన్ కృతకృత్యోభవతి॥ నిత్యశుద్ధఃపరమాత్మాహమేవేతి తత్వమసీత్వ పదేశేనత్వమేవాహమహమేవత్వ మితితారకయోగ మార్గేణా ఖండానందపూర్ణః కృతార్థోభవతి॥ అట్టి మూలప్రకృతియనెడి మహామాయవలన గలిగిన ఆకాశాది పంచమహాభూతములయందు అంతర్యామిగాను అట్టి పంచమహాభూతములు అతిక్రమించినదిగాను సకలమైన ప్రపంచమునకు ఆధారభూతమైనదిగాను, నిష్కామకర్మముచేతను, అజ్ఞానముచేతను పొందదగినదిగా, తనకు రెండవదిలేక, స్వప్రను తానైనదిగా, సకలప్రపంచోపాధులు వాటిశక్తులతో గూడ తనయందు లయింపదగినదిగాను ఆద్యంతములు లేనిదిగాను హృదయాకాశమందు దయించిన, బ్రజ్ఞానమనెడి సస్వరూపానుభవమనెడి జ్ఞానసూర్యుడు అనాద్యవిద్యారూపమైన అజ్ఞానాంధకారమున, హరింపుజేయువాడున్ను, సర్వపరిపూర్ణుడును, సర్వాధిష్ఠానముగలవాడున్ను, సమస్తము ప్రకాశింపజేయువాడున్ను కాబట్టి బాహ్యాంతరమైన సమస్తప్రపంచము ప్రకాశింపచేయుచున్నది గాన పరమాత్మ

దృక్కు- చూపునకందనిదిన్ని, శ్రవణేంద్రియముచేత వినదగనిది, వాక్కుల చేత వచింపరానిదిన్ని మనస్సుకో దలంచచూడనలవిగానిదిన్ని, శ్రుతులు చెప్పుచుండుటచేత, అట్టి పరమాత్మను యట్టిదృష్టిగలవాడు చూచును. అట్టి దృష్టిగలవాడున్ను జూడడు. అనగ జ్ఞానమనేదృష్టికలవాడు గురూపదేశము వలన తాననుభవముగలవాడై సమస్తప్రపంచంబునందు వ్యాపించి నిండి యున్నదియు, పరబ్రహ్మమైనదియు నగు పరమాత్మను తన్నుతాదెలిసికొనును. జ్ఞానమనే దృష్టిలేనివాడు, గురూపదేశములేనివాడు, గుడ్డివాడు సూర్యునిచూడలేనట్టి, అపరోక్షసాక్షాత్కారమైన పరమాత్మను తెలుసుకొనజాలడు. అజ్ఞానమనే మేఘావరణము కప్పబడియున్నది గనుక బ్రహ్మపదార్థం మరుగు పడియున్నది. గావున ॥ నిరాలంబోపనిషత్తు ॥ పూర్ణమదః, పూర్ణమిదం, పూర్ణాత్పూర్ణముదీరితం, పూర్ణస్యపూర్ణమాదాయ, పూర్ణబోధో శిష్యతే ॥ ఓం శాంతిశ్శాంతిః ॥ అక్కడయిక్కడ యక్కడను అఖండ సచ్చిదానంద పరబ్రహ్మము పరిపూర్ణమె లోకమున, సూర్యుడు చంద్రుడు మొదలగునవి ఏద్ది యేది పరిపూర్ణమని చెప్పబడుచున్నదో దానికన్నిటికి ఈ అఖండపరబ్రహ్మము పరిపూర్ణమే శ్రేష్ఠమైనది. లోకములో ఏదియేది పరిపూర్ణవస్తువులో వానియందంతట ఈ సర్వపరిపూర్ణ బ్రహ్మమే నిండియున్నది గాబట్టి అజ్ఞానసహితులగు ఈపామరజనులకు సకలదుఃఖములు నివృత్తియగుటకొరకు, ఏదియేది చక్కగా తెలియగలదో అది తన్నుతా దెలియదగినది గావున తన్నుతా దెలియువరకు, తాను జీవుడనె వ్యవహారం నామధేయం గలిగినది. తన్ను దాదెలసిననో తాను పరమాత్మనామధేయంగలిగి తాను పరమాత్మయేమైనది. శ్రీగురుముఖ వివేకజ్ఞానముచే తన్నుదా దెలియవలెను. తన్నుతా దెలియుటకు యుపనిషత్ ప్రమాణములు ఘోషించుచున్నవి. కావున జీవబ్రహ్మల కభేదజ్ఞానము బోధించుచున్నవి.

ఛాన్దోగ్యోపనిషత్—6 వ పాఠము —12 వ ఖండము.

న్యగ్రోధఫలమతఆహరేతి ఇదంభగవఇతి భిన్ధీతి భిన్నంభగవఇతికిమత్రపశ్యసీతి అణ్వ్యఇవేమాధానాభగవఇతి ఆసామఙ్గైకాంభిన్ధీతి, భిన్నాభగవఇతి కిమత్రపశ్యసీతినకించన భగవఇతి తంహోవాచయంవైసోమ్యైతమణిమానం ననిభాలయస ఏతస్యవైసోమ్యైషోణిమ్న ఏవంమహాన్న్యగ్రోధ స్తిష్ఠతిశ్రద్ధత్స్వసోమ్యేతి సయేషోణిమైతదాత్మ్యమిదంసర్వం తత్సత్యం

సఆత్మాతత్త్వమశి శ్వేతకేతో ఇతి భూయఏవమాభగవాన్ విజ్ఞాపయత్వితి యథాసోమ్యేతిహోవాచ॥

13 వ ఖండము.

లవణమేతదుదకే వధాయాథమా ప్రాతరూపసీదథాఇతి సహతథా చ, కార తంహోవాచ, యద్దోషాలలవణముదకే, వాధా, అంగతదాహరేతి తద్ధావమమృశ్యనవివేద యథాలీనమేవాంగ అస్యాంతాదాచామేతి, కథమితి లవణమితి మధ్యాదాచామేతి కథమితి లవణమితి అభిప్రాస్యైన దథమోపశి దథాయితి, తద్ధతథాచకార తశ్చశ్వత్సంవర్తతే॥ తంహోవాచాత్రవావకిల సతోన్సత్వనభాలయసె, త్రైవకిలేతి॥

౧౪ వ ఖండము.

సయఏషోణిమైతదాత్మ్యమిదంసర్వం తత్సత్యంస ఆత్మాతత్త్వమశి, శ్వేతకేతో ఇతి భూయఏవమాభగవాన్ విజ్ఞాపయత్వితి తథాసోమ్యేతిహో వాచయథాసోమ్యపురుషం గన్ధారేభ్యోభినద్ధాక్షమానీయ తంతతో విజనే విశ్రృజేత్॥ సయథాతత్రప్రాఙ్వాఉదఙ్వా అధరాఙ్వా ప్రత్యఙ్వాఈతాభినద్ధాక్ష అనీతోభివద్ధోవిశృష్టః॥ తస్యయథాభినహనం ప్రముచ్యప్రబ్రూయాదేతాం దిశంగన్ధారాఏతాం దిశంవ్రజేతి, సగ్రామాత్ గ్రామం పృచ్ఛన్పణ్డితో మేదావీగన్ధారానోపసం పద్యేతైనమె వేహాచార్యవాన్ పురుషోవేదతస్య తావదేరచిరంయావత్ నవిమోక్షేధసంపత్స్యఇతి॥ సఏషోణిమైతదాత్మ్యమిదసర్వం తత్సత్యంసఆత్మాతత్త్వ మశి శ్వేతకేతో ఇతి॥

ఈ ఆత్మ తాను అయినూ ఆత్మాబ్రహ్మ ఈ బ్రహ్మమే తాను ॥శృతి॥ ఆయంవ్యర్థబాహ్యకోపినభవతి॥ ఈవృత్తపరిపూర్ణం అస్థివున్నది. తత్త్వమశి, ఈ ఆత్మేతాను, తానే ఈ ఆత్మ. ॥ జీవాత్మపరమాత్మనోః॥ జీవాత్మ పరమాత్మలకు అభేదముగా జెప్పుచున్నవి. ఎట్లనిన చక్కెరయును, లవణంబును నుదకమందు గరగినయటులనే, జీవాత్మ పరమాత్మలకు అభేదజ్ఞానం కలిగినది. తత్త్వమశీతి మహావాక్యమునుబట్టి విచారించగ ఘటాకాశ, మహాకాశములకు, అభేదజ్ఞానము గలిగినది. ఘటభిన్నంబైన అనగ ॥శృతి॥ నేతి నేతీతి నేతితిశేషితం పూర్ణముచ్యతే, పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాముదీరితం పూర్ణస్య పూర్ణస్య మాదాయపూర్ణబోధోవశిష్యతే॥ ఘటభిన్నంబైన ఘటా

కాశము మహాకాశమున నేకమైనపగిది పంచవింశతి తత్వములు తా గానని నిషేధించి మిగిలిన పదాదే బ్రహ్మపదార్థమని అదే తానైన పరమాత్మ ఆ కళలో నిష్కళతానైన పరమాత్మ ఈ పరమాత్మే తాను. లోపల, వెలుపల, పైన, లోపలను అంతట నిండి నిబిడీకృతమై యున్నతాను బ్రహ్మమై ఏకమై పరమై విశోకమై సుఖదుఃఖములులేనిదై, బాధమోక్షములులేనిదై, అజ్ఞానంబున దోచు సంసారసర్వ దృశ్యజడదుఃఖ ప్రపంచమంతయును॥

॥శృతి॥ అనాత్మదృష్టై అవివేకనిద్రా అహంమను స్వప్నగతింగతోహం కలలోదోచిన శరీరం యేలాగో, ఆలాగేశోచును గావున యీామూలంలేని గుర్తెరిగి శరీరం కలలోదోచిన శరీరం యేలాగో ఆలాగేశోచును. జడదుఃఖాత్మకమైన ప్రపంచమనే నజ్ఞానము ఆత్మజ్ఞానంబున నాశనంబగు గురుముఖ వివేకజ్ఞానము నాశనంబగు దదాత్మజ్ఞానము పరమేశ్వరానుజ్ఞనుగాని సంఘటింపదు. ఈశ్వరుడు సంతోషించు వేదోక్తపూానుగాన బ్రహ్మజ్ఞాని సద్వృత్తికి ఆకరైచేయు కర్మములు, కార్యములు, నిష్కామకర్మచేయుచు తా జేయు సర్వకర్మములు సర్వం బ్రహ్మార్పణముగా జేయుచుండును. కావున, ఫలకాంక్షు వదలి నిష్కామకర్మ విధివశమున ప్రారబ్ధకర్మ జేయుచుండును.

కేనోపనిషత్. ఒకటవ ఖండము మూడవ వాక్యము మొదలు

ఎనిమిదవ వాక్యమువరకును.

నతత్రచక్షుర్గచ్ఛతిపోమనః । నవిద్మో, నవిజానమో యథైతదనుశిష్యాత్ । అన్యదేవతద్విదితాదథో అవిదితాదధి । ఇతిశుశ్రమ । పూర్వేషాం యేనస్తద్వ్యాచచక్షిరే । యద్వాచానభ్యుదితం । యేనవాగభ్యుధ్యతే । తదేవబ్రహ్మత్వంవిద్ధినేదం యదితముపాసతే । యన్మనసానమనునుతే । యేనాహుర్మనోమతం దేవబ్రహ్మత్వం విద్ధినేదం యదిదముపాసతే॥ యచక్షుపాపాన పస్యతియేన చక్షూంశపశ్యతి । తదేవబ్రహ్మత్వం విద్ధినేదంయదిద, ముపాసతే యఛ్రోత్రేణ ననశృణోతియేనశ్రోత్రమిదంశృతం । తదేవబ్రహ్మత్వంవిద్ధి నేదం యదిదముపాసతె యత్ప్రాణేనన ప్రాణితియేనపాణః ప్రణీయతే తదేవబ్రహ్మత్వంవిద్ధి నేదం యదిదముపాసతే॥

రెండవఖండము.

యశ్యామతంతస్యమతం । మతంయశ్యనవేదనః॥ అవిజ్ఞాతం విజ్ఞానతాం విజ్ఞాతమ విజానతాత్

రెండవ ఖండము—ఐదవ వాక్యము.

ఇహచేదవేదీ దథసత్యమస్తినచేదిహా వేదీన్మహతీవినష్టిః భూతేషు భూతేషు విచిత్రధీరాః॥ ప్రేత్యాస్మాల్లోకాదమృతాభవంతి॥ యిహాముత్రార్థ ఫలభోగవిరాగుడై కోరికలులేనివాడై సంకల్పరహితుడై, మనోమారుతములను నేకముజేసి తాను, బ్రహ్మమందు ఐక్యమై తాను నిర్వికల్పసమాధి నిష్ఠాగరిష్ఠుండై తానుతానైయుండెనంత గురోర్ముఖేనజ్ఞాతవ్యం అన్యథానోపలభ్యతే॥ ఇతినిశ్చయమేవహి గురువాక్యం యథాతథా, గురువాక్యేనలభ్యతే, గురుముఖవివేకజ్ఞానముచేత, అంతర్ముఖత్వంబున అణిమమూలజ్ఞప్తి కళామాత్రశరీరం నాస్తి కేవలం॥ గురువాక్యం అణిసూన్యం బరసూన్యం సర్వబాస్థి కేవలం బని పరబ్రహ్మమేయున్నదని, నాస్థిస్థూలసూక్ష్మ కారణశరీరములు మూడుదేహములుగానిది లేనిది! మూలాభావఇదాజ్ఞాతుం శరీరం॥ త్రాటియందు సర్పభ్రాంతితోచినటులనే, బ్రహ్మమందు జీవభ్రాంతి ఆరోపితమైనది. ఇదియె అధ్యారోపాపవాదం॥శృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతే॥ లేనిదేవున్నట్టుగ వున్నదానియందు తనకు తానే లోచబడినది. నిర్మూలమె తథాజ్ఞానశ్చరీరం నాస్థికేవలం, గురువాక్యం యథాతథా ప్రకారం విదేహకైవల్య మోక్షసామ్రాజ్యంభవతి.

— గద్య. —

ఇతి శ్రీ భీమునిరంజన నిగమాగోచర గురువర కరుణాకటాక్ష వీక్షణాయత్త
చిత్తచైతన్య జాజ్వల్యమాన ప్రకర్షితాత్మతత్వనై, సచ్చిదానంద గుణగణా
తీత వేదవేదాంగ మంత్రమంత్రార్థశ్రీమద్గురు పాదుకాపూర్ణదీక్షాపక్ష
దక్షత్వశుద్ధనిర్గుణ నిజబోధపరాయణా పారీణ పారాయణధురీణ అజ్జ
రపు సూర్యనారాయణాఖ్య విరాజమాన ప్రభాశిత ప్రజ్ఞాప్రకర్షిత
ప్రబోధితనై, వేమూరివంశపయః పారావారరాకాసుధాకరస్య
కౌండిన్యసగోత్ర వీరయభాగమాంబా గర్భకనిష్ఠజనిత హరితస
గోత్ర సౌభాగ్యవతీ సామ్రాజ్యభోజ్య విద్యోపాసనా వర
ప్రసాద కవనకవిత సూర్యనారాయణ యోగినీ
ప్రణీతంబగు శ్రీమహాఋషినిఘంటిత యోగ
శాస్త్రబ్రహ్మవిద్యాయాం దైవతాయోగ
బ్రహ్మజిజ్ఞాస కర్మజిజ్ఞాస జన్మజిజ్ఞాసాత్మ
సూత్రము సంపూర్ణము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

ద్వితీయప్రకరణము.

అవస్థాపంచకయోగ సాంఖ్యయోగము.

—॥ సనత్కుమారుడు నారదునకు అవస్థాపంచకయోగ సాంఖ్యయోగము జెప్పుట. ॥—

అవస్థాపంచీకరణ విభాగము ఎట్లనగా,

5. జాగ్రదవస్థ॥ స్వప్నావస్థ। సుషుప్త్యవస్థ॥ తుర్యావస్థ। తుర్యాతీతం॥

1. జాగ్రదవస్థ॥ రక్తవర్ణం॥ పృథివిహంశ॥ స్థూలము.
2. స్వప్నావస్థ శ్వేతవర్ణం॥ అపహంశ। సూక్ష్మము.
3. సుషుప్త్యవస్థ కృష్ణవర్ణం॥ అగ్నిహంశ। కారణము.
4. తుర్యావస్థ। నీలవర్ణం॥ వాయువహంశ॥ మహాకారణము.
5. తుర్యాతీతం॥ సునీలం॥ ఆకాశహంశ॥ ఆత్మ.

1. రక్తవర్ణమైన పృథివితత్వము॥ జాగ్రదవస్థలో శ్వేతవర్ణమైన॥ జలతత్వాం స్వప్నావస్థ.
2. రక్తవర్ణమైన పృథివితత్వము। జాగ్రదవస్థలో కృష్ణవర్ణమైన॥ అగ్నితత్వ॥ సుషుప్త్యవస్థ.
3. రక్తవర్ణమైన పృథివితత్వము। జాగ్రదవస్థలో పృథివితత్వమైన॥ జాగ్రదవస్థ.
4. రక్తవర్ణమైన పృథివితత్వము॥ జాగ్రదవస్థలో నీలవర్ణమైన వాయువతత్వం తుర్యావస్థ.
5. రక్తవర్ణమైన పృథివితత్వము॥ జాగ్రదవస్థలో॥ సునీలమైన మహోబిందాత్మ కళాస్వరూపము॥ ఆకాశతత్వమైన తుర్యాతీతం.

1. శ్వేతవర్ణమైన జలతత్వము॥ స్వప్నావస్థలో॥ రక్తవర్ణమైన పృథివితత్వము జాగ్రదవస్థ.
2. శ్వేతవర్ణమైన జలతత్వము॥ స్వప్నావస్థలో॥ కృష్ణవర్ణమైన అగ్నితత్వము॥ సుషుప్త్యవస్థ.
3. శ్వేతవర్ణమైన జలతత్వము॥ స్వప్నావస్థలో॥ జలతత్వమైన స్వప్నావస్థ.
4. శ్వేతవర్ణమైన జలతత్వము॥ స్వప్నావస్థలో ॥ నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థ.
5. శ్వేతవర్ణమైన జలతత్వము స్వప్నావస్థలో సునీలమైన మనోబిందుకళాత్మ స్వరూపమె తుర్యాతీతము.

1. సునీలమైన మనోబిందుకళాత్మ స్వరూపమైన॥ ఆకాశతత్వము తుర్యాంతర్యములో రక్తమైన పృథివితత్వము జాగ్రదవస్థ.
2. సునీలమైన మనోబిందుకళాత్మస్వరూపమైన॥ ఆకాశతత్వము తుర్యాంతర్యము॥ శ్వేతవర్ణమైన జలతత్వము ॥ స్వప్నావస్థ.
3. సునీలమైన మనోబిందు కళాత్మస్వరూపమైన ఆకాశతత్వములో॥ కృష్ణవర్ణమైన తేజోతత్వము॥ సుషుప్తి.
4. సునీలమైన మనోబిందుకళాత్మస్వరూపమైన॥ ఆకాశతత్వములో ॥ నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థ.
5. సునీలవర్ణమైన మనోబిందుకళాత్మస్వరూపమయిన॥ ఆకాశతత్వములో॥ సూక్ష్మకళాత్మస్వరూపమయిన తుర్యాతీతము.

1. కృష్ణమైన అగ్నితత్వము॥ సుషుప్తిలో ॥ రక్తవర్ణమైన॥ పృథివితత్వము జాగ్రదవస్థ.
2. కృష్ణవర్ణమైన అగ్నితత్వము॥ సుషుప్తిలో శ్వేతవర్ణమైన స్వప్నావస్థ.
3. కృష్ణవర్ణమైన అగ్నితత్వము సుషుప్తిలో ॥ అగ్నితత్వమైన సుషుప్తి.
4. కృష్ణవర్ణమైన అగ్నితత్వము॥ సుషుప్తిలో ॥ నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థ.
5. కృష్ణవర్ణమైన అగ్నితత్వము॥ సుషుప్తిలో॥ సునీలమయిన మనోబిందుకళాత్మస్వరూపమై తుర్యాతీతము.

1. నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థలో ॥ సునీలమైన మనోబిందుకళాత్మతత్వమె॥ తుర్యాతీతము.

2. నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థలో॥ కృష్ణవర్ణమైన॥ తేజోతత్వము॥ సుషుప్త్యవస్థ.
3. నీలమైన వాయువతత్వము తుర్యావస్థలో॥ శ్వేతవర్ణమైన జలతత్వము। స్వప్నావస్థ.
4. నీలవర్ణమైన వాయువతత్వము॥ తుర్యావస్థలో॥ రక్తవర్ణమైన పృధివితత్వము జాగ్రదవస్థ॥
5. నీలవర్ణమైన వాయువతత్వము తుర్యావస్థలో॥ వాయువతత్వమైనతుర్యావస్థ॥ త్రినేత్రమందు, హృదయాకాశమధ్యమందు, ఈ పంచభూతములున్ను, వర్ణములున్ను, నివాసస్థానమైయున్నవి.

1. పృధివితత్వము, ఆత్రినేత్రమునందు, చుట్టూయుండె రక్తవర్నమై పృధివి హంశ॥ జాగ్రదవస్థ॥
2. జలతత్వము దానిచుట్టూయుండె శ్వేతవర్నమే॥ ఉపహంశ॥ స్వప్నావస్థ.
3. అగ్నితత్వం॥ దానిచుట్టూయుండె॥ నలుపువర్నమే॥ తేజోహంశ॥ సుషుప్త్యవస్థ॥
4. వాయువతత్వం॥ దానిచుట్టూయుండే। నీలవర్నమై॥ వాయుహంశ॥ తుర్యావస్థ.
5. ఆకాశతత్వం॥ దానిమధ్యనుండె. సునీలమైనజ్యోతి। బిందువనేమనస్సు॥ తుర్యాంతర్యము॥ యీ యిరువది ఐదుతత్వములు॥ అవస్థాపంచీకరణమన బడును.

ఈఅవస్థాపంచీకరణము పూర్వులు వారివారి పాండిత్యములచేత॥ కైవల్యనవనీతం॥ శీతారామాంజనేయం ఇంకా మొదలైన కొన్నిగ్రంథములలో వ్రాసియుంటేగాని, అవస్థాపంచకముయొక్క అంతరార్థము ఏగ్రంథముల యందును వ్రాసియుండలేదు. ఆకారణంబుచేత కొందరువేదాంతులు యీ సాంఖ్యమును విచారించక, దీనిని పూర్వపక్షంబుజేసిరి. కొందరు ఆత్మవిచారణపరులు ఎరుదుగ అవస్థత్రయమునే, వాచ్యార్థముగ విచారించుచుంటిరి. అంతటితోనే సంతుష్టినొందచుంటేగాని, ముందువ్రాయబోయే॥ అవస్థాపంచకముయొక్క॥ లక్ష్యార్థము, నాకు గోచరించినంతవరకు వ్రాసితిని. బుద్ధిమంతులగువారు మీదుమిక్కిలిగ నాయనుభవమునకు వ్యతిరేకార్థము గాకుండగ నూహింపవచ్చును.

ఈ అవస్థాపంచకము శ్రీ ఆదిశంకరులవారు అవస్థాత్రియంలో చెప్పియున్నారు. ఇది భాష్యనుందు నాగరలిపిలో మాతృభాషలోనున్నది. కాబట్టి దీనిని విచారింతము.

అవస్థాపంచకమునకు అంతర్లక్ష్యము.

1 రక్తవర్ణమైన జాగ్రతావస్థనగ—బాహ్యవ్యావహారికమందు ఉత్పత్తి స్థితిలయములు, యజ్ఞయాగాదిక్రతువులు మొదలయిన పుణ్యకర్మలు, కించత్ జ్ఞత్వాదిగుణములచే చేయబడిన పాపకర్మములు, కర్మేంద్రియ వ్యావహారికమున్ను, జ్ఞానేంద్రియ వ్యావహారికములు, ధర్మార్థకామ మోక్షములు ను దానధర్మవ్రతారాధన ఆవాహనాది షోడశకర్మ, షోడశదాన, షోడశపూజావిధానములును, పితృకర్మ, దేవకర్మ, శుభకర్మ మొదలయిన సర్వవ్యావహారికములున్ను కార్యోపాదిరయంజీవః॥ కార్యోపాధిరూపుండైన, కించజ్ఞుండైన పంచవింశతితత్వాత్మకుండైన వ్యవహారికజీవుడు యింద్రియమిత్రుండైన వ్యావహారికజీవునియొక్క అవస్థ, జాగ్రతావస్థ, విశ్వుడభిమాని, సృష్టికర్త.

2 రక్తవర్ణమైన పృథివిహంశ, జాగ్రదవస్థలో జాగ్రత్తనగ, తెలివి, జ్ఞానం, గుర్తెరిగే యెరుక, యెరుకలో యెరుక, తలివిలో తెలివి, యెరుకమరుపుల నెరిగెడియెరుక. అంతర్బాహ్యేంద్రియములనే విషయములు, వాటి వ్యవహారికములు గ్రహించేదే తన్ను తా గుర్తెరిగేదే లో జాగ్రతావస్థ. ఈయవస్థ సమస్తజ్ఞానములుకలది. పంచవింశతితత్వములయొక్క ఉత్పత్తి స్థితిలయములు వాటివాటి వ్యవహారములున్ను గ్రహించే గ్రాహ్యకశక్తే లోజాగ్రతావస్థ.

3 శ్వేతవర్ణమైన అపహంశ, స్వప్నావస్థనగ 17 తత్వములచేతకూడినదేస్వప్నం. 25 తత్వములలో ను 8 తత్వములు తగ్గుటచేత సూక్ష్మదేహ మనబడెను. ఈ 17 తత్వములచే వ్యవహరించుచున్నది. బాహ్యేంద్రియములు మరచినవాడు జ్ఞాత. ఈజ్ఞాతే తైజసుడు, అభిమాని. దీనినే లింగదేహమనికూడా చెప్పవచ్చును. అంతరింద్రియ వ్యావహారికము చేయునది స్వప్నము. పాన్పున బవ్వళించినను పెక్కుదేశములు దిరుగు కల గాంచుచున్న నిద్రితుని భంగి తాను సచ్చిదానందస్వరూపుడై జననమరణబాధలను జెందినట్లుండుట చేత సూక్ష్మదేహస్వరూపుడై మనోరూపంబున అనగా, వాయువేగ మనోవేగంబున అంతరసూక్ష్మలింగదేహ వ్యవహారమునకు అభిమానియై, తైజసుడై విష్ణుహంశగలవాడై వృద్ధిజేయుచున్నదే స్వప్నావస్థ.

4 శ్వేతవర్ణమైన అపహాంశ, స్వప్నావస్థ. లో స్వప్నమనగ, అంతరేంద్రియ వ్యవహారము చేయుచున్న లింగదేహం. ఇదే సూక్ష్మదేహం. ఈలింగదేహమే పంచవింశతితత్వమయిన ప్రజ్ఞానస్వరూపంబైన జ్ఞాత. ఈజ్ఞాతయనే జీవుడే ఆకాశాంశంబైన సునీలమయిన బిందువనే సూక్ష్మదేహమనే మనోబిందువే లింగదేహం. ఈస్వప్నమందునకూడ ఉత్పత్తి స్థితిలయములున్ను, సర్వవ్యవహారములున్ను తనంతట తానేవచ్చి తనంతటతానే మటుమాయముగా బోవుచుండెను.

॥శ్రుతి॥ అనాత్మదృష్టె అవివేకనిద్రా అహంమను స్వప్నగతింగతోహం॥ అనునట్లు తనకుతానే అనాత్మదృష్టిచేత అవివేకమయిన తనయందు తనకుతానే అనేక సంవత్సరములు సంసారపరిశ్రమలు బొందుతూ తుదకు తానున్న తానుచేసిన అంతరేంద్రియ వ్యవహారమున్ను యేమీ లేకయున్నది. ఈలింగదేహమే జననమరణములకు కారణబీజం. ఇదే మూలప్రకృతి, మూలమాయ. ఇదే ప్రజ్ఞానస్వరూపమయిన సునీలమయిన మనస్సనే బిందువనే జ్ఞాతే లోస్వప్నం.

5 సుషుప్త్యవస్థనగ, సుషుప్త్యవస్థ - నలుపువర్ణమయిన తేజోహంశ. దేహేంద్రియములు మరుచుట. జ్ఞానేంద్రియవ్యవహారము, అంతరేంద్రియ వ్యవహారము, కార్యకారణములు, కర్మేంద్రియ వ్యవహారములు, 25 తత్వముల వ్యవహారములున్ను మరచుట జడస్వరూపం, గాఢనిద్ర, అవ్యక్తం, మరుపు, స్థూలదేహేంద్రియ వ్యవహారం మరచుట, సూక్ష్మదేహ వ్యవహారం మరచుట. సుషుప్త్యవస్థ యెట్లనిన బీజమందు వృక్షము యిమిడియున్నట్టున్ను, జాగ్రత, స్వప్నములు, సుషుప్తియనే బీజమందు యిమిడియున్నవి. అనగా, నవరసపదార్థములు భుజించిన వాటిసారమున్ను, ఆహారనిద్రాభయమైథునములు సమానములుగా ననుభవించుచుండుటచేతను, దేహేంద్రియ వ్యవహారం మరచుటకు కారణం పంచతన్మాత్రలయొక్క విషయవ్యవహారమున్ను, కర్మేంద్రియములయొక్క వ్యవహారమున్ను, అంతరేంద్రియముల యొక్క వ్యవహారమున్ను సారాయితాగినవానివలె దేహేంద్రియముల వ్యవహారము మరచి అజ్ఞానాంధకారమయిన మరుపుయందున్నవి. దీనినే కారణదేహమని ఈశ్వరుడు, అభిమాని దీనినే ప్రాజ్ఞుడనిన్ని, యీప్రాజ్ఞుడు లయకర్త

యని యీలయకర్తయొక్క అవస్థ సుషుప్త్యవస్థయని అవ్యక్తుడని కళాస్వరూపము. ఈకళే బిందుకళ.

6 నలుపువర్ణమయిన, అగ్నిహంశమైన సుషుప్త్యవస్థలో సుషుప్తి. బిందుబీజములయందు యీడే ఉత్పత్తి స్థితిలయములు, కామక్రోధలోభమోహమదమాత్సర్యంబులచే కల్పింపబడి సృష్టికి కారణమై తిరిగి మెలుకువ వచ్చి వ్యవహరించును తిరిగి లయస్థానమునజేరి కూర్మము అవయవంగములు ముడుచుకొనియున్నట్లో తాను ఆలాగుననే దేహేంద్రియములను లోబరుచుకొని తాను హృదయాకాశమందు సూక్ష్మబిందుబీజకళారూపంబున యిమిడి యున్నది. సుషుప్తియందు సూక్ష్మబిందుబీజకళాస్వరూపము వకపరి లోపలికిని వకపరి వెలుపలికిని వుభయము తానై యున్నదే సుషుప్త్యవస్థ. ఇది కారణోపాధిలో సుషుప్త్యవస్థ.

7 నీలవర్ణమయిన వాయువహంశ, తుర్యమనగ జాగ్రత స్వప్న సుషుప్త్యవస్థలకు సాక్షి కూటస్థుడు. ప్రత్యగాత్మ, నిష్కళాస్వరూపము, తాను తానైన తత్వము బాహ్యత్రిపుటి, అంతరత్రిపుటి, అంతరాంతరత్రిపుటులకు విలక్షణమయిన ప్రత్యగాత్మ, హృదయాకాశమందు జ్యోతిర్మయాకారంబుగ స్వయంప్రకాశమాత్రంబైయున్నది. కూటస్థచైతన్యమాత్రంబైన యీప్రత్యగాత్మ బ్రహ్మచైతన్య నిర్గుణ సాక్షాత్కార పరోక్ష కేవలాత్మస్వరూపము. తాను మహాకారణ తత్వస్వరూపుండైన తుర్యావస్థయందు సాక్షిత్వమును బొంది అధర్వణవేదోక్తోపనిషత్తులో అయమాత్మా బ్రహ్మంబని పల్కినట్లు మౌననిష్ఠాగరిష్ఠ నిర్వికల్పసమాధినుండి తాను తానైన దృక్కుదృశ్యములకు విలక్షణుడై, తాద్రష్టయై త్రికూటమధ్యమందు ప్రకాశించే కళ ఆకళలో నిష్కళాస్వరూపంబైన ద్రష్ట పరిశుద్ధమెరుక. ప్రత్యగాత్మయే తానైనదే తుర్యము.

సూత్రభాష్య, గీతాభాష్య ఉపనిషద్ భాష్యములకు విలక్షణుడై విజ్ఞానమయకోశంబునుండి కులాలచక్రంబువలె శింశుమారచక్రంబనగ కుమ్మరసానవలె కాలచక్రంబు జాగ్రత, స్వప్న, సుషుప్త్యవస్థలయందు వ్యవహరించుతూ తాను మోక్షస్థానముచూచుచు విలక్షణుండైయుండు. ఇదే తుర్యావస్థ మహాకారణతత్వం నిర్వికల్పసమాధి తానుతానైన తత్వంతుర్యాతీతం.

8 సునీలవర్ణమయిన ఆకాశాంశ. ఇది శబ్దగుణాకాశము. ఎట్లనగ— కూటస్థచైతన్య మాత్రుండౌటచేత మహాకారణమౌటచేతను ప్రత్యగ్భిన్నపరమాత్మ కేవలాత్మస్వరూపం తుర్యాతీతం.

॥శృతి॥ ఆకాశస్యగుణశబ్దో నిశ్శబ్దో బ్రహ్మౌచ్యతే॥ ఇత్యాదిశృతులు చెప్పుచున్నవి. నిశ్శబ్దాకాశమే తుర్యాతీతము. తత్వమసీతి మహోపనిషద్వాక్యములు చెప్పుచున్నవి.

॥శృతి। తశ్యాశ్శిఖాయామధ్యే పరమాత్మావ్యవస్థితః॥ మేరుశిఖాగ్రమందు మహాకారణస్వరూపమయిన తుర్యావస్థయందు నివసించియున్న ప్రత్యగాత్మస్వరూపమయిన సాక్షి తేజోమయరూపంబైన నిష్కళాస్వరూపం తుర్యం. ఈతుర్యస్వరూపునకు ప్రత్యగ్భిన్న పరమాత్మే తుర్యాతీతం. ఈతుర్యాతీతము ఆకళలో నిష్కళ. యీనిష్కళాతీతమే కేవల పరిపూర్ణ శుద్ధచైతన్యస్వరూపం తుర్యాతీతం.

।శృతి సర్వాతీతం సమరసగతం శాంతినిర్వాణదీపం తుర్యాతీతం తత్వమశ్యతివాక్యం బ్రహ్మైక్యబోధ మన్వయం.

జాగ్రత, స్వప్న, సుషుప్తి, తుర్య, తుర్యాతీతములనే
పంచావస్థలకున్ను లక్ష్యార్థము.

1 జాగ్రతావస్థలో జాగ్రతావస్థనగ— ఇరువదియైదు తత్వములతో గూడి వ్యవహరించుచున్నవాడే వ్యావహారికజీవుడు. కార్యోపాధి కించిద్జ్ఞత్వాది గుణములుగలవాడు వ్యష్టిజీవాత్మ, విశ్వుడు, సృష్టికర్త జాగ్రత – మెరుక గ్రాహ్యశక్తిగలది—స్థూలశరీరములో జాగ్రతనగ, సర్వేంద్రియ విలక్షణం, పంచకోశవ్యతిరిక్తంబైన కూటస్థసాక్షి చైతన్యాలో మెరుక – మెరుకమరుపుల నెరిగెడిమెరుక, హృదయాకాశమధ్యమందు ప్రకాశించే కళాస్వరూపం లో జాగ్రత, ఆత్మానాత్మవివేకమైన నీసాక్షిస్వరూపం లో జాగ్రత.

తెలివిలో తెలివి, మెరుకలో మెరుక, జ్ఞానంలోజ్ఞానం, సత్యజ్ఞానానంద స్వరూపంబైన తానే జాగ్రతస్వరూపం. తన్ను తా గుర్తెరుగునది తెలివి, 23 వాడు —లోజాగ్రత.

2 స్వప్నం, స్వప్నములో స్వప్నమనగ, జాగ్రతావస్థ లేనిదే వున్నట్టుగ తోచబడినది స్వప్నభ్రమ. అనాత్మదృష్టిచేత తోచబడినదే స్వప్నము.

లింగదేహ వ్యవహారికము, ఇదే సూక్ష్మదేహ వ్యవహారికము, అధ్యారోపాప వాదము, రజ్జుసర్పభ్రాంతి. త్రాటియందు సర్పభ్రాంతితోచిన దానిపేరు స్వప్నం. దీనినే ఆభాసచైతన్యభ్రాంతి జాగ్రతే స్వప్నంబని భావించిసదే లోస్వప్నము.

3 సుషుప్తిలో సుషుప్తనగ, నిర్వికల్పసమాధి, అమనస్క రాజయోగము. ఈసుషుప్తియందు మనస్సు యున్నయెడల స్వప్నంలో జాగ్రత్తకూడా యున్నదేకదా. సుషుప్తియందు స్వప్నజాగ్రత్తలు, మరుమరీచికభ్రాంతివతుగా తోచబడినవి. జాగ్రత్త, లేనిది వున్నట్టుగా తోచినది స్వప్నం. వున్నది లేనట్టుగా తోచినది జాగ్రత్త. ఈరెంటుకానిది సుషుప్తిలో సుషుప్తి. సుషుప్తియందున్న తెలివి లోసుషుప్తి.

4 తుర్యా, తుర్యాతీతమనగ, హృదయాకాశమందు జ్యోతిర్మయాకారముగ ప్రకాశించే తేజస్సే ప్రత్యగభిన్న పరమాత్మస్వరూపము.

కళాస్వరూపం ప్రకాశించేదే కారణదేహము, సుషుప్త్యవస్థ. ఆకళలో నిష్కళేతుర్యం, తుర్యాతీతము, నిష్కళము, నిరంజనం, నిరామయం, నిర్గుణం, పరాత్పరం, కేవలాత్మ శుద్ధచైతన్యంబైనదే తుర్యాతీతము.

5 స్వప్నంలో స్వప్నమనగ, మనోసంకల్పం 17 తత్వములచేకూడినదే జ్ఞాత. లింగదేహము, సూక్ష్మదేహము, అపాృకృతముౖెన వ్యవహారిక జీవుడు, జీవకళాస్వరూపం, లోప్రపంచవ్యవహారకుడు, భ్రూమధ్యస్థానమందు కళాస్వరూపము, మూలజ్ఞప్తి, కళామాత్రశరీరము.

6 లోస్వప్నమనగ, హృదయాకాశమధ్యమందు సునీలమైన బిందువనే హంసయనే మనస్సు. యీమనస్సే ఇరువైయొక్కవెయ్యి ఆరువందల హంసల చేకూడిన మనస్సే లోపలివ్యవహారం చేయుచున్నది. ఇది సూక్ష్మశరీరవ్యవహారము.

7 సుషుప్త్యవస్థనగ, కారణశరీరం, కళాస్వరూపం, నిర్వికల్పం, మనోలయం, ఉత్పత్తి స్థితిలయకారణం, స్థూలసూక్ష్మలయం, అంతరింద్రియ లయము, వుపాధిలయము, బాహ్యేంద్రియ వ్యవహారలయము, ఇది లో సుషుప్తి.

8 తుర్యం లోతుర్యమనగ, హృదయాకాశమధ్యమందు స్వయంప్రకాశమైన తేజస్సు. వెలుగులకెల్ల వెలుగు, అఖండతేజోమయాకారముగా ప్రకా

శించే తేజస్సు, సాక్షి ప్రత్యగాత్మ, ఆకళలో నిష్కళ, నిర్బీజసమాధి, తాను తా నైనతత్వము, నిర్గుణసాక్షాత్కార ప్రత్యగ్భిన్న పరమాత్మ.

9 తుర్యాతీతమనగ, హృదయాకాశమధ్యమందు ప్రకాశించే కళ, ఆకళలో నిష్కళే తాను. తానే సాక్షి. ఈసాక్షే ప్రత్యగాత్మ. తుర్యా, యాతుర్యాతీతమైన ప్రత్యగ్భిన్నపరమాత్మ. ఈపరమాత్మే తాను. తానే సర్వాంతర్యామి. సుఖదుఃఖరహితం, బంధమోక్షరహితం, బీజరహితం, గురుశిష్యరహితం, జీవభ్రాంతిరహితం, నిష్కళాతీతం, అవాఙ్మానసగోచరం. ఇదే అమనస్కరాజయోగం. ఇది సద్గురుముఖవివేకజ్ఞానమున తన్ను తా తెలియవలెను.

అవస్థాపంచకముయొక్క లక్ష్యార్థము.

1 జాగ్రత్త లోజాగ్రత్తనగ, తెలివి, లోతెలివి.

2 స్వప్నం లోస్వప్నం, యెరుక లోయెరుక.

3 సుషుప్తి లోసుషుప్తి, జ్ఞానం లోజ్ఞానం.

4 తుర్యం లోతుర్యం, జీవాత్మ లోపరమాత్మ.

5 తుర్యాతీతం లోతుర్యాతీతం, ప్రత్యగాత్మ లోపరమాత్మ.

1 జాగ్రత్త లోజాగ్రత్తనగ, 25 తత్వములచేత కూడినదైన సునీల బిందువనే మనస్సు. జ్ఞాత, యాజ్ఞాత లోజ్ఞాతనగ, యాజీవాత్మే తానని తెలియుటే లోజాగ్రత్త.

2 స్వప్నం లోస్వప్నమనగ, భ్రూమధ్యస్థానమందు జ్యోతిర్మయాకారముగ ప్రకాశించే కళ లింగదేహం. ఇదే సూక్ష్మదేహము.

3 సుషుప్తి లోసుషుప్తనగ, సహస్రారమధ్యమందు ప్రకాశించే వెలుగు సుషుప్తి. అనేక చిత్కళాసమూహములు దశవిధనాదములు. పంచాకాశములు, పంచవర్ణములు, పంచబీజములు లయమై మనోలయమైనదే తాను తా నైన కూటస్థబ్రహ్మ సుషుప్తి.

4 తుర్యం తుర్యాతీతమనగ, హృదయాకాశమందు ప్రకాశించే కళే సర్వసాక్షితుర్యం. ప్రత్యగాత్మ; ఆకళలో నిష్కళే తుర్యాతీతం. తాను తానాట తుర్యం. తాను బ్రహ్మంబాట తుర్యాతీతము. తన్ను తా దెలియుట జాగ్రత్త. వ్యవహారికజీవుడు స్వప్నావస్థ.

1 తానే జాగ్రత్త. తానే స్వప్నం. తానే సుషుప్తి. తానే తుర్యా. తానే తుర్యాతీతంబైన పరమాత్మ.

2 తానే వ్యవహారికజీవుడు జ్ఞాత. తానే కూటస్థుడు. తానే ప్రత్యగాత్మ. తానే సాక్షి. తానే పరమాత్మ. తనకంటె అన్య మించుకైనను లేదు. అంతా తానే. సర్వం బ్రహ్మమయం జగత్తు.

॥శృతి॥ అన్యథాశరణంనాస్తి త్వమేవశరణంమమ॥ యని సద్గురునకు త్రికాలములయందు ద్వాదశశిరసాష్టాంగదండప్రణామంబులాచరించి యనవరతము మనోమారుతపుష్పంబులచే పూజించి నిరంతరం వకదళం యిస్తూయుండవలెను. పూసగబీజవతు గానున్ను, లతకూనవలెనున్ను, యనవరతము శ్రవణమనన నిధిధ్యాసములచే తన్నుదా దెలియవలెను. తనచేత నిరూపించిన వ్యష్టిస్థూలసూక్ష్మకారణశరీరములకంటె వానియందున్న జాగ్రత స్వప్న సుషుప్తవస్థారూపమయినట్టి రజస్తత్వతమోగుణాత్మికమైనట్టి అవిద్యకంటె వానియం దభిమానముగలిగియున్న విశ్వతైజసప్రాజ్ఞులనే జీవులకంటె వేరైన యీ వ్యష్టిప్రపంచకమునకు సాక్షియైనవాడే కూటస్థుడు. అతడే ఆత్మ.

2 తాను నిర్వికారుడగుటచే కూటస్థుడనియు, యింద్రియములకు గోచరుడుగాక లోపలనుండువాడగుటచేత ప్రత్యగాత్ముండనియు, నాశనరహితు డగుటచే నక్షరుండనియు, జ్ఞానస్వరూపుడై సర్వము గుర్తెరుగుటచేత సాక్షియనియు, పిలువబడుచున్న తానే పరమాత్మయనియు, దృష్టాంతమందు జూపబడిన ఘటాకాశ మహాకాశములకు భేదములేనట్టి సాక్షినైన తనకున్ను పరబ్రహ్మమునకున్ను భేదములేదని నిశ్చయమే నిరూపింపబడిన మహాకాశము వలెనే నిశ్శబ్దాకాశమువలెనే సమిష్టిస్థూలసూక్ష్మకారణములకంటె అందు యవస్థాత్రయములకంటె త్రిగుణములనే మాయకంటె అందు ప్రతిబింబించిన విరాట్టుహిరణ్యగర్భ అవ్యాకృతులకంటె విలక్షణమై సాక్షియై పరమాత్ముండు తుర్యాతీతుండై ప్రకాశించుచుండెడి.

1 జాగ్రదవస్థయొక్క మిశ్రమముల యేకభావసమిష్టి.

జాగ్రత్తలో జాగ్రత్త, విశ్వునిలో విశ్వుడు, రక్తవర్ణంలో రక్తవర్ణం, పృధివితత్వంలో పృధివితత్వం, అకారంలో అకారం, రజోగుణంలో రజోగుణం, జ్ఞానశక్తిలో జ్ఞానశక్తి, అండాండంలో అండాండం, నాదంలో నాదం

చిత్తంలో చిత్తు, తత్పదంలో తత్పదం, యిడలో యిడ, గంగలో గంగ, తనలో తాను.

ఈఅంతరత్రిపుటి అవస్థాత్రియ సాంఖ్యమని చెప్పబడును. దహరాకాశపంచకమధ్యమందు యీఅంతరత్రిపుటి విచారణ చేయవలెను.

స్వప్నంలో స్వప్నం, తైజసుంలో తైజసుడు, శ్వేతవర్ణంలో శ్వేతవర్ణం, జలతత్వంలో జలతత్వం, అకారంలో అకారం, సత్వగుణంలో సత్వగుణం, ఇచ్ఛాశక్తిలో ఇచ్ఛాశక్తి, పిండాండంలో పిండాండం, బిందువలో బిందువ, సత్తులో సత్తు, తత్పదంలో తత్పదం, పింగళలో పింగళ, యమునలో యమున, తానే తాను.

ఈరహస్యం యేకస్థానమందు తన్ను తా తెలిసి తెలియుంచందమున తెలిసియుండవలెను.

సుషుప్తిలో సుషుప్తి, ప్రాజ్ఞునిలో ప్రాజ్ఞుడు, కృష్ణవర్ణంలో కృష్ణవర్ణం, తేజస్సులో తేజస్సు, మకారంలో మకారం, తమోగుణంలో తమోగుణం, క్రియాశక్తిలో క్రియాశక్తి, బ్రహ్మాండంలో బ్రహ్మాండం, కళలో కళ ఆనందంలో ఆనందం, అశిపదంలో అశిపదం, సుషుమ్నలో సుషుమ్న, సరస్వతిలో సరస్వతి, తాను తానట.

అంతరత్రిపుటి వివరం. మిశ్రితత్వములు, పీఠములు.

1 పృథివిహంశమైన, రక్తవర్ణమైన, అకారంమాతృక, అవిద్యాపాదం, అజ్ఞానజడం, స్థూలదేహం, జాగ్రదవస్థ అభిమాని, విశ్వుడు, విరాట్టు, ఓత, సద్యోజాతముఖం, నకారం, నివృత్తికళ యీపండ్రెండున్ను చేరి బ్రహ్మపీఠ తారకము.

2 అపహంశమైన, శ్వేతవర్ణమైన, ఉకారంమాతృక, విద్యాపాదం, సూక్ష్మదేహం, స్వప్నావస్థ, తైజసుడు, హిరణ్యగర్భుడు, అనుజ్ఞాత, వామదేవముఖము, జలతత్వము, మకారము, ప్రతిష్టాకళ, దండము యీపదుమూడున్ను చేరి విష్ణుపీఠము.

3 అగ్నిహంశ, కృష్ణవర్ణము, మకారంమాతృక, ఆనందపాదం, కారణదేహం, సుషుప్త్యవస్థ, ప్రాజ్ఞుడు, అభిమాని, అవ్యాకృతుడు. అనుజ్ఞయికరసుడు, అఘోరముఖం, సికారం, విద్యాకళ, కుండలాకారం, యీపంద్రెండున్ను చేరి రుద్రపీఠము.

4 వాయువహంశ, నీలవర్ణము, అర్ధమాత్రం, తురీయవస్థ, మహాకారణదేహం, కూటస్థుడు, పరమాత్మ, అవికల్పుడు, తత్పురుషముఖం, వాయువతత్వం, వకారం, శాంతికళ, అర్ధచంద్రాకారం, యీపనునొకటిన్ని జేరి మహేశ్వరపీఠము.

5 ఈపైనచెప్పిన తత్వములన్నియు చేరి, సదాశివపీఠము. ఈశాన ముఖము- ఆకాశతత్వము సునీలవర్ణం, యకారం, శ్యాంత్యాతీతకళ బిందురూపం, ॥శృతి॥ ప్రథమంతారకాకారం, ద్వితీయం దండముచ్ఛతే, తృతీయం కుండలాకారం, చతుర్థం అర్ధచంద్రమం, పంచమం బిందుసంయుక్తం, ఓమితి జ్యోతిరూపకం॥ యివి యన్నియుజేరి శక్తితత్వములైనవి.

ఈశివతత్వములును, శక్తితత్వములును, మీరినదే తుర్యాతీతం, నిర్గుణపరబ్రహ్మము ఇదినిష్కళము, నిరీహవము, నిష్ప్రపంచము, నిర్మలము, నిరంజనము, నిర్వికారము, నిర్ముక్తము, నిత్యము, బుద్ధము, శుద్ధము, అవ్యయము, అనుపమానము, కేవలము, అఖండము, అప్రమేయము, అద్వంతరహితము, పరాత్పరం, అపరోక్షం, స్వయంజ్యోతి, సర్వవ్యాపకము, నిరతిశయానందము, ఇది తుర్యాతీతము.

వ్యష్టిసమిష్ట్యుపాధులనగ, జీవతత్వములు, ఈశ్వరతత్వములు. జీవోపాధి, ఈశ్వరోపాధులనగ, క్షేత్రక్షేత్రజ్ఞులను, కార్యకారణములు, క్షరాక్షరములు, ఆత్మానాత్మవివేకదృష్టిచేత నిరాకరించి, నేతినేతీతి మహావాక్యానుభవముచేత- నిరాకరించి- ఘటాకాశమహాకాశములు నొక్కటియైన తన్ను తాదెలసి, తానుతానై, నామరూపములు వేరైనంతమాత్రమున, యదార్థపదార్థమైన తానొక్కటియై యున్నదని తెలిసికొనవలెను. ఇందుకు వక దృష్టాంతంబు కలదు. ఘటము, కుండ, ముంత, మూకుడు, మొదలైనవానికి నామరూపములలో భేదమున్నను, నీవస్తుపదార్థములను బట్టి చూడగ, అవియన్నియు మృత్తికయేయని- మట్టి వకటిగానేచూచిన భేదమేమియులేదు కద, ఆత్మానాత్మ వివేకజ్ఞానముచేత యోచించిన మృణ్మయపాత్రములన్నియు మృత్తికయేయని తెలసికొనవలెను. ఇట్లె కుండలయందు, చెరువులయందు, నూతులయందు యున్న నీరు వకటియేయని దెలసికొనవలెను. రెండుదీపములయందుయున్న వత్తులు భేదమేగాని, దీపముయొక్క కాంతి వక్కటేయని తెలసుకొనవలెను. ఘటముయందు ఆకాశము, మహాకాశమునకు

న్ను- ఘటభేదమే కాని- ఆకాశమువక్కటిగానే- తెలసుకొనవలెను. యట్లే జ్ఞానదృష్టిచేత, ప్రకృతిజీవేశ్వర ప్రతిబింబములకు, పైసంబంధమువలెనే, వ్యష్టిసమష్ట్యుపాధులను వివేకదృష్టిచే దొలగించి, యదార్థస్థితిలో నవిలేనివే యని అప్పుడు ప్రతిబింబములు లేనేలేవు. కావున బుద్ధిమంతులగువారు పరబ్రహ్మమునకు, వికారమెప్పటికిని లేనేలేదు. తాను సర్వపరిపూర్ణుండని దెలసికొనవలెను.

అంతరమిశ్రమ త్రిపుటుల వివరం, అంతరార్థము.

(1 పృథివితత్వం, రక్తవర్ణం అకారం, జలతత్వం, శ్వేతవర్ణం ఉకారం అగ్నితత్వం కృష్ణవర్ణం, మకారం, ఈ మూడుమాతృకలున్ను కలిసి ఓంకారమైనది. ఈ ఓంకారమె బ్రహ్మప్రణవం.)

(2 జలతత్వం, శ్వేతవర్ణం, సత్వగుణము. పృథివితత్వం, రక్తవర్ణం, రజోగుణము. అగ్నితత్వం, కృష్ణవర్ణం, తమోగుణము. ఈ మూడుగుణములున్ను కలసి, త్రిగుణాత్మికమైన మూలప్రకృతి.)

(3 పృథివితత్వం, రక్తవర్ణం, జాగ్రదవస్థ. జలతత్వం, శ్వేతవర్ణం, స్వప్నావస్థ. అగ్నితత్వం, కృష్ణవర్ణం, సుషుప్త్యవస్థ. ఈ మూడవస్థలు కలసి కూటస్థుడు.)

(4 పృథివితత్వం, రక్తవర్ణం, విశ్వుడు. జలతత్వం, శ్వేతవర్ణం, తైజసుడు. అగ్నితత్వం, కృష్ణవర్ణం, ప్రాజ్ఞుడు. ఈమూడున్ను గలసి ప్రత్యగాత్మ.)

5 ఆకాశతత్వం, సునీలం, విరాట్టు. హిరణ్యగర్భ, అవ్యాకృతులు మూడుకలసి కారణోపాధి యీశ్వరుడు, ఆత్మతత్వము.

6 పృథివితత్వం, రక్తవర్ణం, అండాడం. సునీలవర్ణం, ఆకాశతత్వం, పిండాడం. కళాస్వరూపం, బ్రహ్మాడం. యీమూడున్నుకలసి హృదయకమలము.

7 వాయువతత్వం, నీలవర్ణం, ప్రణవం, నాదం- ఆకాశతత్వం, సునీలమైన బిందువ, ఆమధ్య ప్రకాశించేకళ, యీమూడున్నుకలసి జ్యోతిర్మయాకారం, తేజస్సు.

8 ఆకాశతత్వమైన సునీలమధ్యమందు జ్యోతిర్మయాకారంగ ప్రకాశించేదె సూర్యమండలం. వాయువతత్వం నీలవర్ణం, చంద్రమండలం.

అగ్నితత్వం, కృష్ణవర్ణం, అగ్నిమండలం. ఈమూడున్నుకలసి ఆత్మజ్యోతి స్వరూపము.

9 ఆకాశతత్వమైన సునీలమధ్యమందు ప్రకాశించే కళే సత్తు. పంచ భూత పంచవర్ణ సమన్వితమైన ప్రకృతి చిత్తు. సర్వసాక్షిస్వరూపమైన, సచ్చిదానంద స్వరూపమె, ఆనందము. ఇది సచ్చిదానందమయినది.

10 ఆకాశతత్వమైన సునీలమయిన మనోబిందువనే తత్పదం భ్రూ మధ్యస్థానమందు ప్రకాశించే తేజస్సు, త్వంపదం ఆకళలో నిష్కళే అసిప దం, యీమూడూకలసి శివజీవైక్యము.

11 వాయువతత్వం, నీలవర్ణం, యిఛ్ఛాశక్తి, ఆకాశతత్వం, సునీల వర్ణం, బిందువనేజ్ఞాత. ఇఛ్ఛాశక్తి, ఆమధ్యప్రకాశించే కళే, క్రియాశక్తి. ఈ మూడూకలసి, సృష్టికారణమైన కామకళాస్వరూపమయినది. ఇదియే జీవకళయనబడును.

12 వాయువతత్వం, నీలవర్ణం, యెడమనాసికరంధ్రం యీడ, సునీ లవర్ణం, ఆకాశతత్వం, కుడినాసికారంధ్రం, ఆమధ్య నీవారసూకంవలెను న్నది. భ్రూమధ్యస్థానమందువున్నది సుషుమ్నానాళం, యీ మూడుకలసి, బ్రహ్మరంధ్రమయినది. ముక్తిమార్గం మోక్షమార్గము.

13 వాయువతత్వం, నీలవర్ణం, గంగ, ఆకాశతత్వం, సునీలం, యమున, ఆమధ్య ప్రకాశించేకళ, సరస్వతి, యీమూడూ కలసి స్వయంప్ర కాశమయిన బ్రహ్మతేజస్సైనది.

14 పంచవింశతితత్వములు కలసి, జీవాత్మైనది. షడ్వింశతితత్వములు కలసి వేరై, అంతరాత్మైనది. సప్తవింశతితత్వములకు విలక్షణమయినది పర మాత్మ. ఈమూడూకలసి పరబ్రహ్మంబైనది.

—మిశ్రమతత్వములకు అంతరార్థం, ఇది బ్రహ్మప్రణవసాంఖ్యతారకము.—

(ఇది అకారమాతృకకు అంతరార్థం.)

1 అకారంలో అకారం, రక్తవర్ణంలో రక్తవర్ణం, పృథివితత్వంలో పృథివితత్వం, ప్రణవమునకు ప్రథమమాతృక.

2 అకారంలో ఉకారం, రక్తవర్ణంలో శ్వేతవర్ణం, పృథివితత్వము లో జలతత్వము, ప్రణవమునకు ద్వితీయమాతృక.

3 అకారంలో మకారం, రక్తవర్ణంలో కృష్ణవర్ణం, పృథివితత్వం లో అగ్నితత్వం, ప్రణవమునకు తృతీయమాత్రక.

4 అకారంలో అర్ధమాత్ర, రక్తవర్ణంలో రక్తవర్ణం, అజ్ఞానంలో అజ్ఞానం, ప్రణవమునకు అర్ధమాత్ర.

— అవిద్యాపదమునకు, అంతరార్థం. —

1 అవిద్యాపాదములో అవిద్యాపాదం, పృథివితత్వం, ఉపాధిలో-అజ్ఞానం, రక్తవర్ణంలో కృష్ణవర్ణం, జడంలో జడం.

1 అవిద్యాపాదమున విద్యాపాదము, రక్తవర్ణంలో సునీలవర్ణం, పృథివితత్వములో ఆకాశతత్వం, జ్ఞానంలో, అజ్ఞానము.

2 అవిద్యాపాదంలో ఆనందపాదం, రక్తవర్ణంలో, తేజోమయాకారము, అజ్ఞానంలో జ్ఞానము, పృథివితత్వంలో ఆత్మతత్వం.

3 అవిద్యాపాదములో తురీయపాదం, రక్తవర్ణంలో కళాతత్వం, పృథివితత్వంలో సాక్షితత్వం, అజ్ఞానంలో విజ్ఞానం.

—చతుర్దేహములకు-అంతరమిశ్రమతత్వములకు అంతరార్థం.—

1 స్థూలదేహములో స్థూలదేహం, జడంలో జడం, పృథివితత్వంలో పృథివితత్వం, రక్తవర్ణంలో రక్తవర్ణం.

2 స్థూలదేహంలో సూక్ష్మదేహం, పంచవింశతితత్వాత్మికమైనదే స్థూలశరీరం- జడం అజ్ఞానం, సూక్ష్మదేహం, లింగదేహం- జ్ఞాత, రక్తవర్ణం లో సునీలమైన మనోబిందువ యనే జీవుడు.

3 స్థూలదేహంలో కారణదేహం, పృథివితత్వములో ఆకాశతత్వం, రక్తవర్ణంలో సునీలమయినవర్ణం, పంచభూతమిశ్రమమైనదే స్థూలం, తేజోమయాకారంగా ప్రకాశించే కళే కారణదేహం.

4 స్థూలదేహంలో మహాకారణం, పృథివితత్వంలో ఆత్మతత్వం, రక్తవర్ణంలో స్ఫటికవర్ణం, పృథివితత్వమైన పంచభూతమిశ్రమతత్వముల కు విలక్షణమయిన సాక్షియే మహాకారణము.

— చతురవస్థల మిశ్రమతత్వములకు లక్ష్యార్థం. —

1 జాగ్రత్తలో జాగ్రత్త, తెలివిలో తెలివి, రక్తవర్ణంలో రక్తవ ర్ణం, పృథివితత్వంలో పృథివితత్వం.

2 జాగ్రత్తలో స్వప్నము, మెరుకలో మెరుక, పృధివితత్వంలో జల తత్వం, రక్తవర్ణంలో శ్వేతవర్ణం.

3 జాగ్రత్తలో సుషుప్తి, మెరుకలో మరుపు, పృధివితత్వంలో అగ్ని తత్వం, రక్తవర్ణంలో కృష్ణవర్ణం.

4 జాగ్రత్తలో తుర్యా, జ్ఞానంలో విజ్ఞానం, పృధివితత్వంలో ఆకాశ తత్వం, రక్తవర్ణంలో తేజోతత్వం.

జీవచతుష్టయ మిశ్రితతత్వములు, అంతరార్ధం.

1 విశ్వునిలో విశ్వుడు, సగుణంలో నిర్గుణం, పృధివితత్వంలో పృధ్వి తత్వం, రక్తవర్ణంలో రక్తవర్ణం.

2 విశ్వునిలో తైజసుడు, పంచవింశతితత్వాత్మకుడు, జ్ఞాత లో 17 తత్వములచేతకూడినవాడు, సూక్ష్మదేహమైన లింగదేహం. రక్తవర్ణంలో శ్వేతవర్ణం, పృధివితత్వములో జలతత్వం.

3 విశ్వునిలో ప్రాజ్ఞుడు, కార్యోపాధిలో కారణోపాధి, సగుణములో నిర్గుణం, పృధివితత్వంలో అగ్నితత్వం, రక్తవర్ణంలో కృష్ణవర్ణం.

4 విశ్వునిలో ప్రత్యగాత్మ, 25 పంచవింశతితత్వాత్మకుండైన వ్యవహారజీవునకు విలక్షణంబైన 26 రో వాడు సాక్షిప్రత్యగాత్మ, స్వయంప్రకాశం. పృధివితత్వంలో తేజోతత్వం, రక్తవర్ణములో స్ఫటికవర్ణం.

కారణచతుష్టయ మిశ్రితతత్వము, అంతరార్ధం.

1 విరాట్టులో విరాట్టు, 26 ప్రత్యగాత్మలో పరమాత్మ, ఆకాశతత్వములో నిశ్శబ్దాకాశం, స్ఫటికవర్ణంలో స్ఫటికవర్ణం.

2 విరాట్టులో హిరణ్యగర్భుడు, ప్రత్యగాత్మలో జీవాత్మ, ఆకాశ తత్వంలో ప్రతిబింబచైతన్యము, స్ఫటికవర్ణంలో సునీలం.

3 విరాట్టులో అవ్యాకృతుడు, తేజోమయాకారముగ ప్రకాశించే ప్రత్యగాత్మలో 25 దో వాడైన కించజ్ఞత్వాదిగుణములుగల కార్యోపాధి 26 రో తత్వంలో 25 దో వాడు, తేజోమయాకారములో సునీలమైన మనోబిందువనే జ్ఞాత.

4 విరాట్టులో పరమాత్మ, ప్రత్యగాత్మలో పరమాత్మ, కళలో నిష్కళ, తేజస్సు బ్రహ్మతేజస్సు.

జీవేశ్వరచతుష్టయ మిశ్రితతత్వములు, అంతరార్ధం.

1 ఓతలో ఓత, జ్ఞాతలో జ్ఞాత, తెలివిలో తెలివి, ఓంకారంలో ఓంకారం, శబ్దంలో శబ్దం ఓంకారం, ఆకాశంలో ఆకాశతత్వం, సునీలములో సునీలం.

2 ఓతలో అనుజ్ఞాత, జ్ఞాతలో సర్వజ్ఞాత్వాదిగుణములుగలవాడు, సర్వేంద్రియసమన్వితుడు. సునీలంలో కళ, ఆకాశంలో ఆకాశం.

3 ఓతలో అనుజ్ఞేకరసుడు, యీజ్ఞాతలో గ్రహించేవాడు మెరుక, మెరుకలో మెరుక, ఆకాశతత్వంలో ఆకాశతత్వం, 25 దింటిలో 26 వాడు.

4 ఓతలో అవికల్పుడు, సగుణంలో నిర్గుణం, సవికల్పంలో నిర్వికల్పం సంకల్పములేనివాడు సర్వసాక్షి నిర్గుణబ్రహ్మ. శ్వేతవర్ణంలో స్వయంప్రకాశము.

అకార ఉకార మకార మిశ్రమతత్వములు, అంతరార్థం.

1 మకారంలో అకారం, కృష్ణవర్ణంలో రక్తవర్ణం, అగ్నితత్వంలో పృథివితత్వం, ప్రాజ్ఞుడైన కారణోపాధిలో విశ్వుడైన కార్యోపాధి.

2 మకారంలో ఉకారం, కృష్ణవర్ణంలో శ్వేతవర్ణం, అగ్నితత్వంలో జలతత్వం, కారణదేహంలో సూక్ష్మదేహం, లింగదేహం.

3 మకారంలో మకారం, కృష్ణవర్ణంలో కృష్ణవర్ణం, అగ్నితత్వంలో అగ్నితత్వం, కారణతత్వంలో కారణతత్వం, పంచవింశతితత్వాత్మకుడు.

4 మకారంలో అర్ధమాత్ర, కృష్ణవర్ణంలో శ్వేతవర్ణం, అగ్నితత్వంలో జలతత్వం, సుషుప్తిలో స్వప్నం, లింగదేహం, జ్ఞాత.

అవిద్యా విద్యానందతురీయపాదముల మిశ్రమసమిష్టితత్వములు.

1 ఆనందపాదమున అవిద్యాపాదము అనగ, సచ్చిదానందబ్రహ్మమందు అజ్ఞానం జడమైనజ్ఞాతయనే జీవుడు, కించజ్ఞుడు కార్యోపాధి తానే వ్యవహారికుడు తానే ప్రత్యగాత్మలో తానే జీవాత్మ.

2 ఆనందపాదములో విద్యాపాదం, సచ్చిదానందపరబ్రహ్మమందు విద్యాజ్ఞానం, ప్రజ్ఞానం స్వరూపం మెరుకలో మెరుక, విజ్ఞానంలో జ్ఞానం, తెలివి.

3 ఆనందంలో ఆనందం, ప్రత్యగాత్మలో పరమాత్మ, విషయానందంలో బ్రహ్మానందం, శివజీవైక్యం తాను తా నాట.

4 ఆనందపాదములో తురీయపాదం, సవికల్పసమాధిలో నిర్వికల్ప సమాధి, తారకంలో సాంఖ్యం సాక్షి, ఆత్మతత్వములో పరమాత్మతత్వము.

స్థూలదేహ చతుష్టయ మిశ్రితతత్వములు, అంతరార్థం.

1 కారణదేహంలో స్థూలదేహం, జాగ్రత్తయందు వుత్పత్తిస్థితిలయములకు కారణంబైన పంచవింశతితత్వములచే కూడినదే స్థూలదేహం. సుషుప్త్యవస్థ. కారణదేహంలో పంచభూతములచే కూడినది స్థూలదేహము. 24 తత్వములచే కూడినది స్థూలదేహం. 25 తత్వములచే కూడినది కారణదేహం.

2 కారణదేహములో సూక్ష్మదేహం, సుషుప్తిలో స్వప్నం, ఆత్మతత్వములో జీవతత్వం, సుషుప్తిలో తెలివి, లింగదేహం, కళాస్వరూపం, మనోరూపం, జన్మకారణమైన బీజం.

3 కారణదేహంలో కారణదేహం, తనలోతాను జీవాత్మలో అంతరాత్మ, ఆత్మలో ఆత్మ, సుషుప్తిలో తెలివి, కారణదేహం, తమోగుణం, కార్యోపాధి వ్యవహారికజీవుడు.

4 కారణదేహంలో మహాకారణదేహం, జీవాత్మలో పరమాత్మ, తాను తా నాటలో కారణంలో మహాకారణం, ప్రత్యగాత్మే పరమాత్మ, కార్యకారణతత్వములకు మీరినదే మహాకారణం, ప్రత్యగ్బ్రహ్మచైతన్యం, సాక్షి, చైతన్యం, శుద్ధచైతన్యం.

అవస్థాచతుష్టయ మిశ్రితతత్వములు, అంతరార్థం.

1 సుషుప్తిలో జాగ్రత్త, కారణోపాధియందు కార్యోపాధి, కించిజ్ఞునిలో సర్వజ్ఞుడైన తెలివి, సమాధియందు మెలుకువ తనయందు ఆత్మశక్తి.

2 సుషుప్తిలో స్వప్నం, కారణదేహంలో సూక్ష్మదేహం, ఆత్మయందు సృష్టిశక్తి, మూలప్రకృతి లింగదేహం, జన్మాంకురబీజం స్వప్నం.

3 సుషుప్తిలో సుషుప్తి, జీవాత్మలో ప్రత్యగాత్మ, నిర్వికల్పంలో సవికల్పం, పరమాత్మలో ప్రత్యగాత్మ, యీయాత్మే తాను, తానే ప్రత్యగాత్మ.

4 సుషుప్తిలో తురీయం, కారణతత్వంలో మహాకారణం, ఆకళలో నిష్కళ, సర్వసాక్షి నిర్గుణతత్వం, తాను తానైనదే తారకం.

1 స్వప్నములో జాగ్రత, శ్వేతవర్ణంలో రక్తవర్ణం, జలతత్వంలో పృథివితత్వం, సూక్ష్మదేహంలో స్థూలదేహం, లింగదేహంలో స్థూలదేహం, మెరుకలో మరుపు.

2 స్వప్నంలో స్వప్నం, శ్వేతవర్ణంలో శ్వేతవర్ణం, జలతత్వంలో జలతత్వం, సూక్ష్మంలో సూక్ష్మం, తెలివిలో తెలివి, లింగదేహంలో లింగదేహం, కించజ్ఞునిలో కించజ్ఞుడు.

3 స్వప్నంలో సుషుప్తి, జలతత్వంలో అగ్నితత్వం, శ్వేతవర్ణంలో కృష్ణవర్ణం, జ్ఞానంలో అజ్ఞానం, సూక్ష్మదేహంలో కారణదేహం.

4 స్వప్నంలో తురీయం, శ్వేతవర్ణంలో తేజోవర్ణం, లింగదేహమునకు సాక్షి, వ్యవహారికజీవునకు సాక్షి, యీతురీయావస్థ, మహాకారణా సర్వసాక్షిచైతన్యం, జాగ్రత స్వప్న సుషుప్తి యీయీ డవస్థలు స్వప్నము వంటివే. వున్నట్టున్నదే లేనిదే, భ్రాంతి, భ్రమ, లేనిదే వున్నట్టుతోచిన ఆనాత్మదృష్టిచేత తోచబడిన స్వప్నభ్రాంతి.

జీవచతుష్టయ మిశ్రమతత్వములు, అంతరార్థం.

1 తైజసునిలో విస్వం, కించజ్ఞునిలో సర్వజ్ఞుడు, శ్వేతవర్ణమైన విష్ణుహంశలో, రక్తవర్ణంలో, బ్రహ్మ సృష్టికర్త, జలతత్వంలో పృథివితత్వం, తనలో తానే.

2 తైజసునిలో తైజసుడు, యెరుకలో యెరుక, తెలివిలో తెలివి, తనలో తాను, కార్యోపాధిలో చిదాభాసుడు, కళాస్వరూపం, శ్వేతవర్ణంలో శ్వేతవర్ణం.

3 తైజసునిలో ప్రాజ్ఞుడు, కార్యంలో కారణం, చిదాభాసునిలో కారణా స్వరూపం, జ్ఞాతలో జ్ఞానస్వరూపం, శ్వేతవర్ణంలో కృష్ణవర్ణం, జలతత్వంలో అగ్నితత్వం, చైతన్యంలో చైతన్యం.

4 తైజసునిలో ప్రత్యగాత్మ, సూక్ష్మంలో కారణంలో సాక్షి జ్ఞానంలో సత్యజ్ఞానానందప్రత్యగాత్మ.

— ఈశ్వర చతుష్టయ మిశ్రమతత్వములు, అంతరార్థం. —

1 హిరణ్యగర్భునిలో విరాట్టనగ, వ్యవహారికజీవునిలో పరమార్థకజీవుడు, కించజ్ఞునిలో సర్వజ్ఞుడు, 25 తత్వములచే కూడుకున్న జీవాత్మలో పరమాత్మ.

2 హిరణ్యగర్భునిలో హిరణ్యగర్భుడు, అనాత్మలో ఆత్మ, జీవాత్మలో పరమాత్మ.

3 హిరణ్యగర్భునిలో అవ్యాకృతుడు, గ్రాహ్యకశక్తిలో అగ్రాహ్యం, ఆభాసచైతన్యంలో చిదాభాసుడు.

4 హిరణ్యగర్భునిలో పరమాత్మ, సాక్షిలో సాక్షి, తనలో తాను, సర్వజ్ఞానంలో సత్యజ్ఞానం, జ్ఞానంలో జ్ఞానం.

— జీవేశ్వర చతుష్టయ మిశ్రమతత్వము, అంతరార్థం. —

1 అనుజ్ఞాతలో ఓతనగ, జ్ఞాతయందు ఓంఅనే శబ్దంపుట్టెను. ఆశబ్దమే ప్రణవం, యీప్రణవమె సోహంఅనే హంస.

2 అనుజ్ఞాతలో అనుజ్ఞాత, తెలివిలో తెలివి, తనలో తాను, జీవాత్మలో పరమాత్మ, జీవాత్మలో జీవాత్మ, పంచవింశతిలో పంచవింశకుడు, మెరుకలో మెరుక.

3 అనుజ్ఞాతలో అనుజ్ఞైకరసుడు, యింద్రియవిలక్షణుడు, అనుజ్ఞాత యింద్రియమిత్రుడు అనుజ్ఞాత.

4 అనుజ్ఞాతలో అవికల్పుడు, కార్యోపాధిలో కారణోపాధి, కల్పరహితుడు వికల్పనలేనివాడు, యింద్రియమిత్రుడు జ్ఞాత.

1 స్థూలప్రపంచంబు జాగ్రత్త వ్యష్టిసమిష్టిభేదములుగలది, జాగ్రదవస్థయైయున్నది. స్థూలశరీరంబునందు దానికి సంబంధించిన వ్యష్టిసమిష్టియను భేదములు జాగ్రదవస్థ. వ్యష్టిసమిష్టిభేదోపాధికుండు లింగదేహోపాధికుండయిన సూక్ష్మోపాధిగల తైజసుండైన జీవుడు. అభిమానించి చిదాభాసుండైన చిత్తుస్వరూపం యొక్క, పరబ్రహ్మముయొక్క లక్షణములు లేకయున్నను చిదాభ్రపుడుగాన, చిదాభాసుడనియు, నామధేయము. చిదాభాసుడనగ ఆభాస లేనిదే యున్నట్లు తోచినది. మూలాభావం ఇదంజ్ఞాతుం శరీరమునకు అభాసయని లేనిదే యున్నట్లు తోచినది. సకలవ్యవహారములు నిగ్రహించి వ్యవహారికుండని, విశ్వుండని, తనశరీరమునందేగాక ప్రపంచమంతట వ్యాపించి తన్నుదా వెలియుటయందభిమానము గలవాడై విశ్వుడని, జాగ్రత్తయని వ్యవహార నామధేయము.

— అకార ఉకార మకార అర్ధమాత్రి మిశ్రమతత్వములు అంతరార్థం. —

1 అర్ధమాత్రములో అకార మనగ, కించిజ్ఞునిలో సర్వజ్ఞుడు, 17 సూక్ష్మదేహములో స్థూలం.

2 అర్థమాత్రమున ఉకారము, జీవకళలో బ్రహ్మకళ, సూక్ష్మదేహంలో లింగదేహం.

3 అర్థమాత్రయందు మకారం, జీవకళలో కారణకళ, తనలో తానె.

4 అర్థమాత్రలో అర్థమాత్ర, జ్ఞాతలో జ్ఞాత, జీవునిలో సర్వజ్ఞుడు, జ్ఞానంలో జ్ఞానం, తెలివిలో తెలివి.

అవిద్యా విద్యానంద తురీయపాదముల మిశ్రమతత్వములు, అంతరార్థం.

1 తురీయపాదములో అవిద్యాపాదమనగ, ఆత్మయందు అజ్ఞానం, ప్రత్యగాత్మయందు అజ్ఞానజడమైన మాయ.

2 తురీయపాదములో విద్యాపాదము, సర్వసాక్షి స్వయంప్రకాశంబైన, ప్రత్యగ్బ్రహ్మ పరాత్మయందు జ్ఞానం తెలివి కలిగినది.

3 తురీయపాదములో ఆనందపాదం, జీవబ్రహ్మైక్యజ్ఞానం, నిర్విషయానందములో బ్రహ్మానందం.

— స్థూలాదిదేహ చతుష్టయ మిశ్రమతత్వములు. అంతరార్థం. —

1 మహాకారణదేహములో స్థూలదేహమనగ, యెరుకలో మరుపు, స్వయంప్రకాశమైన ఆత్మయందు, జడం.

2 మహాకారణదేహములో సూక్ష్మదేహం, కళయందు బిందువ, ఆ తేజస్సులో జీవకళ.

3 మహాకారణములో కారణం, సాక్షియందు జ్ఞానం, తెలివి.

— అవస్థాచతుష్టయ మిశ్రమతత్వములు- అంతరార్థం.

1 తురీయములో జాగ్రత్తనగ, ఆత్మయందు జ్ఞానశక్తి.

2 తురీయంలో స్వప్నం, ఆత్మయందు మూలప్రకృతి.

3 తురీయంలో సుషుప్తి, నిర్వికల్పములో సవికల్పము, యెరుకలో మరుపు.

— జీవచతుష్టయ మిశ్రమతత్వములు- అంతరార్థం. —

1 కూటస్థునిలో విశ్వుడనగ, సగుణబ్రహ్మయందు సృష్టిబ్రహ్మ.

2 కూటస్థునిలో తైజసుడు, నిర్గుణబ్రహ్మమందు, సృష్టిశక్తి.

3 కూటస్థునిలో ప్రాజ్ఞుడు, కూటస్థబ్రహ్మ ప్రజ్ఞానందబ్రహ్మయందు, త్రిగుణశక్తికల్పన.

— ఈశ్వరచతుష్టయ మిశ్రితత్వములు- అంతరార్థం. —

1 పరమాత్మలో విరాట్టనగ, పరబ్రహ్మమందు ప్రత్యగాత్మ.

2 పరమాత్మలో హిరణ్యగర్భుడు, పరబ్రహ్మమందు జీవాత్మ.

3 పరమాత్మలో అవ్యాకృతుడు, మహాతత్వమందు అవ్యక్తం.

— జీవేశ్వరచతుష్టయ మిశ్రితత్వములు అంతరార్థం. —

— బ్రహ్మణోరవ్యక్తః —

1 అవికల్పునిలో ఓతనగ, బ్రహ్మమందు అవ్యక్తం.

— రవ్యక్తాన్మహతః —

2 అవికల్పునిలో అనుజ్ఞాత, బ్రహ్మమందు మహత్తు.

— మహతోఅహంకారః —

3 అవికల్పునిలో అనుజ్ఞైకరసుడు, బ్రహ్మమందు అహంకారం.

— మిశ్రిమసమిష్టితత్వములు . అంతరార్థం. —

1 అర్థమాత్రంలో అర్థమాత్ర, ప్రతక్జీవునకు సాక్షి. ప్రజ్ఞానంలో విజ్ఞానం.

2 తురీయపాదంలో తురీయపాదం, భావాతీతము, పరతత్వము మనోలయం, తురీయాతీతం.

3 మహాకారణంలో మహాకారణం, క్షేత్రక్షేత్రజ్ఞులకు పరబ్రహ్మము, కళలో నిష్కళ.

4 తురీయములో తురీయము, పరాపరాప్రకృతికి విలక్షణం, కేవలాత్మ, నిష్కళాతీతం.

5 కూటస్థునిలో కూటస్థుడు, కూటస్థుడు జీవసాక్షి, జీవాత్మ పరమాత్మ.

6 పరమాత్మలో పరమాత్మ, క్షరాక్షరసాక్షి పరమాత్మ.

7 అవికల్పునిలో అవికల్పుడు, ఆత్మానాత్మలకు విలక్షణం, శుద్ధ నిర్గుణం.

ఈశివతత్వము శక్తితత్వములకు వేరైనదే నిర్గుణపరబ్రహ్మము. ఆపరబ్రహ్మము నిష్కళము నిరీహము నిష్ప్రపంచము నిర్మలము నిరంజనము నిర్వికారము నిరాలంబము నిర్ముక్తము నిత్యము బద్ధము కేవలము అఖండము అప్రమేయము ఆద్యంతరహితము పరాత్పరము అపరోక్షము

స్వయంజ్యోతి సర్వవ్యాపకము అవాఙ్మానసగోచరం అవ్యయం అనుపమానం అమలం నిత్యానందం అగోచరం అనంతం శుద్ధనిర్గుణం నిరుపమానం నిరంజనం నిగమాగోచరం నిర్మోహం స్వయంప్రకాశం పరిపూర్ణం నిర్భయం అచలం సాక్షాత్కారం సగుణాతీతం సంకల్పరహితం సర్వాంతర్యామి త్రిగుణాతీతం పరంధామం ప్రకృతిరహితం అమోఘం సాక్షాత్కారం కేవలపరబ్రహ్మమందు,

తనయొక్క బలముచేత అపరబ్రహ్మ సన్నిధానబలమువలన ఆత్మశక్తి అనాదిమూల జ్ఞప్తికళామాత్రశరీరంబనే జీవభ్రాంతి ఆరోపితంబై చంద్రచంద్రికన్యాయంబున ఘటప్రతిబింబచందమున ఆవరణ విక్షేపరూపంబులు అనంతకోట్ల రూపంబులు దాల్చి రూపనామక్రియలు వర్ణాశ్రమనిర్ణయ కర్మములచే నొప్పి సృష్టిస్థితిలయములకు కారణంబై కులాలచక్రంబువలె నవగకుమ్మరసానవలె అవస్థాత్రయములయందు సంసారచక్రము తిరుగుచుండె. దీనినే శింసుమారచక్రమని శాస్త్రములు చెప్పుచున్నవి. పంచవింశతి తత్వాత్మకుడైన జ్ఞాతయని వ్యవహారికజీవుడు కార్యకారణములకును నిమిత్తకారణము ఉపాధానకారణమునకు హేతువై సర్వారోపితంబని, జీవభ్రాంతి నారోపితంబై తనకుతానే లోచబడి తన్నుతాదెలసి, తాను పరమాత్మయని వివేకజ్ఞానముచే తెలియవలెను.

మరియొక విషయము విచారించెదము. లోకములో నెల్లవారికిని నిదుర నుండి మేల్కొనినపిదప నాకు నిదురయందేమియు దెలియలేదు. ఎంత నిదుర పోయిలేచితిని యని స్మరించుట అనుభవసిద్ధమైయున్నది గదా! పూర్వము అనుభవించని విషయము స్మరణకురాదనుట లోకము ప్రత్యక్షసిద్ధమేకదా. ఈస్మృతికి అనుభవసిద్ధమేలకలుగునో విచారింతము. నిదురయందు రెండవస్థలు అనుభవింపబడుచున్నవి గాన, అందు స్వప్నావస్థయందు బాహ్యేంద్రియములు లేకున్నను మనస్సుకలదు. అందుచేత దానినిగురించి అంతగయోచింపవలసిన పనిలేదు. సుషుప్త్యవస్థయందు మనస్సు నసించదుగాన సామాన్యముగ నందరు. మనస్సునె సాక్షిగా భావించువాడు, చూచువాడు యెవ్వడో వాడె సర్వసాక్షి. అతడె తానుతానైన బ్రహ్మము, ఈవిధముగా మనస్సుకూడ లేనప్పుడు, సాక్షియెక్కడనున్నాడనుట సిద్ధాంతముగుటచేత మనఃసంచారము జాగ్రదవస్థయందుఃకూడ తానే సాక్షిగనున్నా డనుట

నిశ్చయము. ఉత్పత్తి స్థితిలయములుగల తాను సాక్షియని చెప్పుట యసంభవమే. ఇప్పుడే పుట్టుచున్నది యిప్పుడే నశించుచున్నదని తెలుసుకొనువాడు లేకున్నను యీవస్తువునకు వుత్పత్తి నాశనములుకలవు గాన నిర్వికారుడనైన నేనే బ్రహ్మమునై సర్వావస్థలయందు సాక్షినైయుండె. ఇట్లుండుట తనకు స్వభావమేకాని క్రియకాదు. సర్వపదార్థములను సర్వావస్థలను సర్వకార్యములను కారణములను సర్వవ్యవహారములును తన్నాశ్రయించి వ్యవహరించుచున్నవేగాని తనకు వానిని ఆత్మానకేంద్రియ సర్వావస్థల సర్వపదార్థ వ్యవహారిక మవసరములేదు. వాట్లనుగూర్చి ప్రయత్నమైననులేదు. కార్యమునకును, కారణమునకును, వ్యష్టికిని, సమిష్టికి యీద్వంద్వములకు విలక్షణమైయున్న తనకు నేద్దియు లేదనుట సిద్ధాంతమే. జీవభ్రాంతివలన నొకవేళ జాగ్రత్స్వప్నములయందు సంకల్పముతోచినను సుషుప్త్యవస్థయందవి లేవనుట నిర్వివాదమైన విషయమే గనుక కర్తృత్వములేదు. కర్తృత్వాద్య వ్యవహారములకు తాను ఆశ్రయభూతుండైన వాడే కర్తనుట యనుభవసిద్ధము. ఇది వకవిమర్శము. ఈవిధముగనే జాగ్రితావస్థయందు వచ్చుచు బోవుచున్న తనయందలి సర్వపదార్థవ్యవహారములకున్ను సాక్షినై నొక్క దినమునందు వారములయందు, పక్షములయందు, మాసములయందు, సంవత్సరములయందు, ఋతువులయందు స్వయంప్రకాశంబునై నిష్కళానందంబై భవిష్యత్కాలములయందును, భూతకాలములయందు ఆదిమధ్యాంతములులేక తానై ఏకరూపమై ప్రత్యగ్భిన్నపరమాత్మ స్వరూపమై సర్వాంతర్యామియై తాను తానై ప్రకాశించుచుండె. సర్వప్రపంచసాక్షి నగుటచేత ప్రపంచోత్పత్తి వినాశంబులు కలుగవు. సర్వకాల సర్వావస్థలయందు ఏకమేవద్వితీయం బ్రహ్మ॥ యను శృతిప్రమాణంబుచేత స్వజాతి విజాతి స్వగతభేదశూన్యంబైన పరమాత్మ తానై ప్రకాశింపుచుండెను. తాను పంచవింశతితత్వాత్మకుండై వ్యవహారజీవోపాధి జాగ్రదవస్థ తానే 17 తత్వములచేత వ్యవహరించుచున్న స్వప్నదేహాభిమానియై యిరువది యారోవాడైన సాక్షి సుషుప్త్యవస్థాభిమానియై తన్ను తా దెలసి తాను తానై హృదయగ్రంథిరహితంబైన లింగదేహభంగమైన విదేహకైవల్యమోక్ష సామ్రాజ్యముపొందును.

అది యెట్లంటివేని శాశ్వతరూపంబై బ్రహ్మస్వరూపమునందు యీవిశ్వంబు యెట్లుదోచు? భ్రమించి తత్పరిత్యాగహేతుర్భూతంబులైన బ్రహ్మ

విచారణమాత్రము జేసి వాటినిం జెందక ప్రపంచభ్రమను జెంది పుత్రమిత్ర కళత్రాది సర్వబంధంబులం జిక్కి వాటివలన జననమరణాది భయంబులం జిక్కి వాటి నోర్వజాలక సర్వదుఃఖపాత్రుండై విచారం బిట్టి దని యెరుంగక తత్వజ్ఞాన ప్రకాశంబు లేక యజ్ఞానంబులం జెంది భ్రమింతురే గాక విలక్షణాద్వైత మార్గంబులనియు, యోగంబులనియు, భక్తిమార్గంబులనియు, తారకంబులనియు, యమనస్కంబనియు నానావిధంబులైన యనుభవమార్గంబులం జిక్కి సంకల్పరూపంబుల జిక్కి సంకల్పత్యాగంబు జేయంజాలక మాయలలో జిక్కి జనన మరణాదులయం దాశచేత ప్రజ్ఞానస్వరూపుండైన జీవుడు వలలో జిక్కుబడి యుండె. శృతి॥ గురోర్ముఖేనజ్ఞాతవ్యం అన్యధానోభలభ్యతే॥ అనునట్లు సద్గురుముఖ వివేకజ్ఞానంబున తన్ను తా దెలసినవాడే జీవన్ముక్తుండౌను. ఇన్నియు జెప్పనేల దేశాటనంబులం జేసి యనేక యాత్రంబులం దిరుగుచు యనేక శాస్త్రంబుల విచారించుచు సజ్జన సహవాసంబుల చేయుచు తీర్థయాత్రంబులు దిరుగుచు పుణ్యనదులయందు మునుంగుచు రమణీయంబులైన దేశంబుల యందు తపోనిష్టలు జేయుచు యుద్యానాదిపుణ్యస్థలంబులు గట్టించి సర్వవికారసూన్యంబైన శైవస్వరూపంబులే ముక్తికారణంబులని నానావిధ దివ్యస్థలంబుల సేవించి శైవశాక్తేయాది నానావిధ దైవభేదంబుల నాచరించి పలువాదంబులాడి తద్భక్తివలన దైవపూజాదు లాచరించి ప్రాణాయామాదులైన వాయువువలన బిగబట్టి కుండలాదిమర్మస్థాన భేదంబు జేసి భ్రూమధ్యనాసికాగ్ర లలాట ద్వాదశాంతంబులం దిరిగిన నన్నియు బంధకారణంబులే గాని నిర్వికార ప్రజ్ఞామాత్రంబైన బ్రహ్మస్వరూపంబు నం దెలియంజాలరు. వినుము ఖండాంతాదికర్మంబు లాచరించిన మధ్యపానంబులను జేసిన బ్రహ్మహత్యాది కర్మంబులం జేసిన పరదారాదిగమనంబు లాచరించిన పాపంబులన్ని భ్రాంతివాదంబు లింతియే గాక, పుణ్యములనియు, పాపములని యెచట. వీటి నన్నియుం దెలసి దాని నెరింగి ప్రజ్ఞామాత్రమున నుండెనేని నదియే పరమదివ్యసాక్షాత్కారము. ఇదియునుంగాక భోగములను జెంది సర్వభోగముల యనుభవముగనున్న జనులజూచి. యట్టికర్మముల వినుటయే గాక యన్ని దేహంబులు మృత్యువర్ణాశి ఘుటభేదంబులన్నిటియం దేకాకారమయియున్న గగనంబు చందంబున తాను పరిపూర్ణుడైయుండె. విచారించగ నెచ్చోట ఫలంబు దారిద్ర్యంబులన్న కష్టరూపములుగావు. భాగ్యములన్న సుఖరూపములుగావు.

వాటినిం దెలసి యనుసంధించెనేని అదియే పరమసుఖము. అట్టి అనుసంధాన శూన్యమై యుండెనేని అదియే స్వప్రకాశమైన సుఖరూపము. సర్వలోకాతీతంబైన బ్రహ్మస్వరూపంబునందు యఖిలవిశ్వములు యగుపడకయు సాక్షిభావము దోచకయుండెనేని నదియే శుద్ధాద్వైత పరమరహస్యము. గురురహస్యము. శృతి॥ గుహ్యాద్గుహ్యతమగుహ్యం చతుష్టానేషుతిష్ఠతి—గురోర్ముఖేనజ్ఞాతవ్యం అన్యథానోఫలభ్యతే॥

సర్వతుర్యాతీతంబైన పరబ్రహ్మస్వరూపమునందు నిర్వికల్పసమాధి జెందిగోరి వికల్పవృత్తిలేక సంకల్పములులేక మరచి కర్మములను మరచి కర్మములను విడచి ప్రకృత్యాదిధర్మముల నంటక నివాతదీపముచందమునయున్న నదియే పరమరహస్య నిర్వికల్పసమాధి. అట్టి నిర్వికల్పసమాధి యెవ్విధంబున సిద్ధించు. మనోవృత్తి సర్వావస్థల నంటక శుద్ధస్ఫటిక సంకాశంబు నుండుట యెవ్విధంబన్న, యాహారంబులను విడచి, రాజస తామసాదివృత్తులను మరచి స్థిరముగ దలచి యఖిల దృశ్యాదికార్యంబులం విడచి యవిద్యాకార్యవిరక్తుండై విద్యామాత్రమున నిలచి జలరేణున్యాయమున యవిద్యాభంగముజేసి దానిం దెలసి అధర్వణవేదోపనిషత్తులో అయమాత్మబ్రహ్మంబని పలికినట్లు పూనం నిర్వాకనంచతత్ యని శుద్ధకేవల పరమరహస్యమని చెప్పుచున్నవి.

మునోత్తమా ! వినుము. నీవంటి ప్రజ్ఞావంతునకు యట్టి పరమగురు రహస్యార్థంబు యుపదేశించుట కష్టముగా దది యెట్లంటివేని పాషాణంబుల జనించిన యతికఠినంబైన నీలాకారంబై యున్న అయఃపిండంబునకు స్పర్శవేది శోకినంతమాత్రంబున స్వచ్ఛంబైన స్వర్ణంబగుటమాత్రంబున విచిత్రంబుగాదె. సూకాగ్రహతంబైన కాంతంబు సాన్నిధ్యమువలన సూదియు ఆకాంతంబుజేరుట విచిత్రంబుగాదె. ఇది పరమదృష్టాంతంబు. ఇదియునుం గాక సర్వకర్మరహితంబైన ప్రజ్ఞానమాత్రంబై నందు మయిలన్ననేమి మడియన్ననేమి శుచియన్ననేమి మయిలంటివేని దేహంబునకుగాదు. అశుద్ధంబైన దేహంబు రక్తమాంస పురీషమూత్రసముదాయ పూరితంబైన దేహంబు సర్వకాలంబుల నుంచియుండి దానిని పోగోరుట పరభ్రాంతిస్వరూపంబు ఆత్మకంటె వేరుగాని పరిపూర్ణచిదాకాశరూపంబైన ఆత్మస్వరూపంబునందు సర్వవికారశూన్యంబైన పరమతత్వరహస్యంబని యెరిగి ప్రజ్ఞానమాత్రంబైన తానే పరబ్రహ్మమాత్రంబైయున్నది.

ఏయొక్కయుక్తివల్లనైన విచారించినయెడల స్వస్వరూపజ్ఞానశూన్యుండుగాక విచారజ్ఞానశీలుండునై మేధావియనబడు. దానిం దెలసెనేని సాక్షియనబడు. దాని యనుసంధించెనేని పంచవింశకుడు. మరచెనేని షడ్వింశకుండు. అట్టిభావంబు యోగాదిసాధ్యంబుగాదు. అన్నియు కర్మరూపంబులగుటవలన చిత్తశుద్ధికారణంబులేగాక జ్ఞానసాధనంబులుగావు. గురూపదేశంబంటివేని గురువులన్న బహుపదార్థంబులను దెలసి వాటిని నేరిగి ప్రసంగకుతూహలంబుచేత యుక్త్యాయుక్తవిచారంబు చేయువారు కారు. సర్వసంగకర్మత్యాగంబైన ప్రజ్ఞామాత్రంబున నిలచి యనుసంధానంబులేకయున్నవారియొక్క యుపదేశక్రమం బేరీతి నుపయోగించు గావున యవి యన్నియు మిథ్యాభూతంబులు. మరి యేదంటివేని గురూపదేశంబే కారణం బట్టిగురుండు స్వవివేకచాతుర్యంబువలన ప్రజ్ఞామాత్రంబున నిలచి సర్వవాదంబులాడి శేషించిన ప్రజ్ఞామాత్రంబున మౌనస్వరూపంబే యని నిలచియుండెనేని యట్టి శిష్యునకు నుపదేశం బదియే. పరమరహస్య జ్ఞానసాధనంబు. అట్టి బ్రహ్మజ్ఞానమే శుద్ధాద్వైతభావం బదియే సర్వోపనిషత్సార సంగ్రహము.

ఇవి యన్నియు జెప్పనేల, సర్వవిలక్షణంబన్న సర్వాతిరిక్తంబన్న కాదు. సర్వస్వరూపంబుగాదు. సర్వంబును దెలసిన తెలివిగాదు. దానిని మరచిన మరుపుగాదు. మరి యేదంటివేని సర్వవిచారంబులు మరచి మౌనమాత్రంబున నుండెనేని అదియే పరమపదకైవల్యమార్గము. లోకంబునందు జనులు శుభాశుభంబులు మెచ్చి శుభంబునకు ఆమోదించి యనుభవంబునకు దుఃఖించి పాపపుణ్యంబుల జెందుదురు. అది యెట్లంటివేని, సూర్యోదయకాలంబున పద్మంబులు వికసించి యస్తమయకాలంబున ముకుళీభవించెనేని వికాసముకుళీభావంబుల నేకాకారంబై పరిపూర్ణంబైన మాధుర్యంబు నిలచియున్న చందమున సుఖదుఃఖముల రెంటినిం దెలిసెనేని యదియే పరమచైతన్య స్వస్వరూపమోక్షసామ్రాజ్యంబు నొందుగాక—

సింధుతరంగన్యాయంబున అనుసంధానాదిన్యాయంబున కార్యంబులన్నియు ప్రజ్ఞామాత్రంబున జనించి యచ్చటనే వ్యవహారంబులనుదోచి అన్నియు లయించి ప్రజ్ఞామాత్రంబైన నదియే పరమరహస్య స్వప్రకాశంబు యెన్నివిధంబులయిన కార్యంబులు దోచెనేని యన్నియు బ్రహ్మస్వరూపంబు తోచకయుండెదనంటివేని దాని దెలసిన ప్రజ్ఞామాత్రంబు దానైయుండు

చింతయేమి. సూర్యచంద్రాది ప్రకాశంబున జగత్ప్రకాశంబు తోచినట్లు ప్రజ్ఞామాత్రంబున జగంబున వెలుగుచుండు సందియమేల. అద్వైతంబన్న ద్వైతాధీనంబుగాదు. అది యెట్లంటివేని సర్వలోకాతీతంబు పరమరహస్య తత్త్వార్థస్వరూపంబయిన బ్రహ్మమార్గంబు లగోచరంబు లయియు స్వానుభవైక్యంబులగుటవలన వాటిని దెలియఁజేయ గురుని యపేక్షించవలయును. అట్టిగురుఁ డెట్టివాఁడనిన స్వబోధమాత్రంబుననుండి మనోవాక్కాయకర్మాది రూపంబులయిన బాహ్యవ్యాపారాదు లన్నియు విడచి జ్ఞానమాత్రంబున శిష్యుల నందరిని ప్రజ్ఞామాత్రులుగా జేయువాఁడే గురుఁడు. అట్టి గురుఁడు యెవ్విధంబున నుండుననిన వైశానగ్రస్థ సురాపాన ప్రమత్తాది రూపంబులై యుండు కొంతకాలంబున బాలుంబోలు క్రీడాసక్తుండై యుండు మరికొంత కాలంబున దేహంబు మరచియున్న పిచ్చివానింబోలె ఆశభాషణచలనాదులం జెందకయుండు. అట్టిగురుని పరిహరించక చిరకాలసహవాసంబుసేయువారి వృత్తులన్నియు స్పష్టంబుగ దెలియఁబడు. అట్టిగురుని సహవాసంబుచేత పరమోపదేశంబు యది పరమరహస్యంబు. ఈపైవ్రాసియున్న అవస్థాపంచక సాంఖ్యము, అంతరదృష్టియొక్క అనుభవము, సద్గురు వివేకజ్ఞానమున తన్ను తా తెలియవలెను. తెలసి తెలియని చందమున తెలిసియుండవలెను. అంతర్ముఖులై తారకసాంఖ్య అమనస్క-రాజయోగానుభవంబులచే అంతరబాహ్య లక్ష్యంబులు సద్గురుముఖవివేకజ్ఞానముచే తన్ను తా తెలియవలెను.

సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

గాయత్రీ త్రిగుణ సాంఖ్యయోగము.

తక్షకుడనే భుజంగమహాఋషి, చంద్రాంగదమహారాజునకు గాయత్రీ త్రిగుణసాంఖ్యయోగము బోధించుట.

ఏకమేవ అద్వితీయంబ్రహ్మ॥ అనగ అదెట్టిదనిన అపరిచ్ఛిన్నంబును, ఆద్యంతరహితంబును, స్వజాతీయ విజాతీయ స్వగతభేద శూన్యంబును, సచ్చిదానంద స్వరూపంబునునై, శుద్ధచైతన్యంబైన, బ్రహ్మంబొక్కటియేటి వెలుంగుచుండు. ఆబ్రహ్మంబునందు, నవిద్యయై మిథ్యాభూతమై తచ్ఛక్తియై త్రిగుణాత్మికమై యనిర్వచనీయమై కలుగడోము మూలప్రకృతి, మూలజ్ఞప్తి కళామాత్రశరీరంబగు, అనాదిమూలప్రకృతి.

తన్నాశ్రయించుటచేత, తద్విషయత్వబలంబుచేత తద్వస్తువునుంబోలి ప్రకాశించుచు, నాత్మసత్తాస్ఫూర్తులవంటి స్ఫురద్రూపంబై, ఆవరణవిక్షేప రూపంబులు దాల్చియుండు, అమలసత్వప్రభావముగలిగి, చంద్రునియందు చంద్రికలవలె, మూలజ్ఞప్తికళామాత్రంబనే మూలప్రకృతి మలినసత్వప్రభావముచేత, సత్వరజస్తమోగుణ స్వరూపిణియై, జ్ఞానశక్తియై పంచవింశతి తత్వస్వరూపిణియై పరబ్రహ్మమునందు యభిన్నముగనున్నది. అనాదిమూలజ్ఞప్తి కళామాత్రశరీరంబనే మూలప్రకృతి, జలఘటప్రతిబింబమువలె, మలినసత్వప్రభావముచేత, తనఆత్మశక్తి ప్రభావముచేత సత్వరజతమోగుణమువలె, స్వరూపముగలదై, ఘోరవృత్తితోఁగూడిన రజోగుణముగల బ్రహ్మరూపముచేత, సృష్టించుచుండును. శాంతవృత్తితోఁగూడిన సత్వగుణముతోఁగూడిన విష్ణురూపముచేత లోకములను వృద్ధిజెందించును. ఘోరవృత్తితోఁగూడిన తమోగుణముగల రుద్రరూపముచేత లోకములను నశింపజేయును. అట్టి

అనాదిమూలప్రకృతియనే మూలజ్ఞప్తికళామాత్రశరీరంబైన యాజ్ఞానశక్తి నిర్గుణపరబ్రహ్మమందు శాంతమూఢఘోరవృత్తులు లేనివాడైన, అసంగుడు, అవికారుడు, త్రిగుణరహితుడైన ఆత్మయందు తన ఆత్మశక్తిబలముచేత, లోకములను వుత్పత్తిస్థితిలయములుజేయుచు— సగుణబ్రహ్మాది దేవతాజంగమస్థావరాంతమైన బ్రహ్మాండకోట్లను పుట్టించుచు, అవికారుడయ్యును, కనకము వివిధాభరణంబులైన విధమున ఇతడే భువియై, కవియై, రవియై, సర్వాత్ముడై ప్రకాశించునుగాన, త్రిగుణాత్మికయై యనిశము జగముల బుట్టింపబెంప సమయింపదగు మూలప్రకృతియే నేనగుదుగావున ఈ సత్యముగ మహాగుణశాలియనునట్లు, అమలుడగు ఆతనిసాన్నిధ్యమువలన సృజింతు జగమతండ్రి తనై ఇట్లమరజములచేత కల్పింపంబడు నీయసంగునియందు గావున,

తన రజోగుణముచేత జ్ఞానశక్తి జాగ్రదవస్థయందు గల్పించు సకల లోకములనెల్ల, తన సత్వగుణముచేత ఇచ్ఛాశక్తి స్వప్నావస్థయందు పోషించు నీసర్వభూతములను, తన తమోగుణముచేత క్రియాశక్తి సుషుప్త్యవస్థయందు జగములనెల్ల సంక్షయముచేయు, తాను శుద్ధసత్వప్రధానయైయే యాత్మవామాంకమున నజస్రమువసించునట్టి భువనైకమాత దయాసమేత సద్గుణవ్రాత వ్రాతనిర్మలస్వాంతపూత భక్తజనమానసోద్యాన పారిజాత సీత కరుణించు నన్ను రక్షించుగావున ॥శృతి॥ అసద్వా ఇదమగ్రమాసీత్॥ అను శ్రుతిచేత సృష్టికి బూర్వమునందు నిజగుణత్రయసంకోచావస్థచేత నవ్యక్తమైయుండ ॥శృతి॥ తదైక్షతబహుశ్యాం ప్రజాయేయ॥ యనుటచే సృష్టికాముగాగా సర్వేశ్వర సంకల్పశబలితంబగు నారజోగుణముచే నీకార్యకరణ సంఘాతమునెల్ల సృజించి పిదప దనదగు సత్వగుణము నవలంభించి, తనచే సృజింపంబడిన ప్రపంచమును గొంతకాలము వినోదార్థమునకు బోలె బాలింపుచు దరువాత.

శృతి॥ బాలోవాలుకకేళివత్॥ బాలుడు ఇసుకపోకలను బెట్టి కొంత దనుక క్రీడించి యాయిసుకపోకలన్నిటిని జెరుపునట్లు ప్రళయకాలమున నాయాలోకములనెల్ల తన తమోగుణముచే నుపసంహరించి వెనుక నీజగద్విరచనావననాశన రూపక్రీడచేత నలసటనొందినదియుంబోలె స్వాధిష్ఠానభూతంబగు పరబ్రహ్మముయొక్క అంకతలమున నిశ్చింతతోనున్న యాదిశక్తియగుత్రిగుణగాయత్రి దేవిపరబ్రహ్మాంశమైన విశ్వరూపిణి.

గాయత్రితిత్రిపాదములు త్రిగుణములయొక్క మిశ్రమసమిష్టి త్రిగుణ త్రియావస్థాత్రియాహృతిత్రియ సమేళనచేత తనయొక్క శక్తిబలముచేత సప్తవింశత్యైము ఇట్లు ప్రపంచోత్పత్తిస్థితిలయముల నొనరించు సత్వరస్తమోగుణాత్మిక యగు నాదిశక్తినిగైకొని తద్గుణాంశసంభూతులైన బ్రహ్మవిష్ణు మహేశ్వరులయొక్క హంశ ॥శృతి॥ సత్యాదుత్పద్యతే సర్వంసత్యే సర్వంప్రతిష్ఠితమ్॥ అనుటచే సమస్తసృష్టికి నుత్పత్తిస్థానమగునది.

— గాయత్రి త్రిపాదములు. —

(ఓంభూర్భువస్సువరోం॥ ఓంతత్సవిత్రువరేణ్యం॥ భర్గోదేవస్యధీమహి॥ ధీయోయోనః ప్రచోదయాత్॥

ఓంభూర్భువస్సువరోం॥ ప్రథమపాదం- రక్తవర్ణం.

జాగ్రదవస్థ, విశ్వాత్మ, రజోగుణం, సృష్టి, అకారంమాతృక, అండాడం, స్థూలదేహం, పృథివితత్వం, నాదం, చిత్తు, ఇచ్ఛాశక్తి, రేచకం, సోహం ఈ 16 రున్ను ప్రథమపాదం.

ఓంతత్సవిత్రువరేణ్యం ద్వితీయపాదం- శ్వేతవర్ణం.

స్వప్నావస్థ, తైజసాత్మ, సత్వగుణం, వృద్ధి, ఉకారం, మాతృక, పిండాండం, సూక్ష్మదేహం, ఆపఃతత్వం, బిందువ, సత్తు, క్రియాశక్తి, పూరకం హం, ఈ 16 రున్ను, ద్వితీయపాదం.

భర్గోదేవస్యధీమహి తృతీయపాదం- కృష్ణవర్ణం.

సుషుప్త్యవస్థ, ప్రాజ్ఞాత్మ, తమోగుణం, లయం, మకారంమాతృక, బ్రహ్మాండం, కారణదేహం, అగ్నితత్వం, కళ, ఆనందం, ఆదిశక్తి, కుంభకం, సోహం, ఈ 16 రున్ను తృతీయపాదం.)

తొలుతనొక్కటి, మాయదొరతనముబూని తలపమూలములేక తరలక నిలచె, యనునట్లు ॥ శృతి॥ అవ సదేవసౌమ్యేమి దమగ్రఆసీదేకమేవాద్వితీయమ్॥ అను శ్రుతిప్రమాణసిద్ధమగు, ఆపరబ్రహ్మమును శ్రేష్ఠదేవముగ భావించి పిమ్మట ॥శృతి॥ యతోవాఇమాని భూతానిజాయంతే యేన జాతాని జీవన్తి యత్ప్రయంత్యభిసంవిశంతి॥ అను శ్రుతిచేత ॥శృతి॥ జన్మాద్యస్యయవః॥ అను బాదరాయణశ్రుతిచేతను గోచరమగుచున్న శుద్ధసత్వప్రధానమాయోపాధికచైతన్య స్వరూపిణియు సృష్టిస్థిత్యన్తకారిణియు నగు ఆ యాదిశక్తిని బేర్కొని తరువాత నాసృష్టిస్థితిలయములకు నాదికారికపురుషు

లగు త్రిమూర్తులగా నొనియాడి ఇపుడా యాదిశక్తియొక్క యంశసంభూతలగుటంజేసి తమభర్తలకు సత్కృత్యములకుందగిన శక్తుల నొసంగుచు వారల నాక్రమించి యున్న తమ యావరణాదిశక్తుల నొసంగుచు వారల నాక్రమించియున్న తమ యావరణాదిశక్తుల దీసి వారికి మరలశుద్ధాత్మజ్ఞానము నొసంగు వాణీరమాభవానులచు వేడుకొనుచున్నారు.

25 వ తత్వం జ్ఞాత, సునీలమైన హంసయనే మనోబిందువనే జీవజ్ఞప్తి ప్రజ్ఞానస్వరూపం పంచవింశతి తత్వాత్మకుడు, కళామాత్రస్వరూపం హృదయాకాశమధ్యమందు జ్యోతిర్మయాకారంగా ప్రకాశించేకళ. ఇదే అజపబ్రహ్మ గాయత్రి త్రిగుణాత్మక మూలప్రకృతి, సోహహంసోహ.

దీనియొక్క సృష్టివివరము.

1 ఘోరవృత్తితోగూడిన రక్తవర్ణమైన జ్ఞానశక్తి పృథివిహంశమైన రజోగుణముగల విశ్వరూపముచేత పృథివితత్వంతో కూడుటచేతనైన సృష్టివివరం.

దేవతలు, మనుష్యులు, మృగములు, పశువులు, పురుగులు, జలచరములు, పర్వతములు, వృక్షములు, మొదలైన స్థావరజంగమ ప్రాణిబులుతోగూడి లోకములను సృష్టించుచు—ఇదివకముడి.

గాయత్రి ప్రథమపాదం —ఓం భూర్భువస్సువరోం.

శాంతవృత్తితోగూడిన, శ్వేతవర్ణమైన, అపహంశమైన, ఇఛ్ఛాశక్తిమైన సత్వగుణముగల విష్ణురూపముచేత, అప్పుతత్వముతో కూడుటచేతనైన సృష్టివివరం. గాయత్రి ద్విపాదం రెండోముడి. ఓంతత్సవితృవరేణ్యం.

ఘోరవృత్తితోగూడిన కృష్ణవర్ణమైన తమోగుణముగల అగ్నితహంశమైన ఆదిశక్తిమైన రుద్రరూపముచేత, తేజోతత్వముతోగూడి కృష్ణవర్ణమైన అగ్నితత్వముతోగూడి లయముపొందును. ఇదిత్రిపాదం భర్గోదేవస్యధీమహి-మూడో ముడి.

శ్వేతవర్ణమైన జలతత్వముతోకూడిన సత్వగుణమువలన ముప్పైమూడు కోట్లదేవతలు, చతుర్ముఖబ్రహ్మ మొదలగువారు పుట్టిరి.

రక్తవర్ణమైన పృథివితత్వముచేకూడిన రజోగుణమువలన మనుష్యులు, పశువులు, పురుగులు, జలచరములు లోనగు సకలజంగమప్రాణులు పుట్టెను.

కృష్ణవర్ణమైన అగ్నితత్వము తమోగుణమువలన భూమి, పర్వతములు, వృక్షములు, పాషాణములు మొదలగునవి స్థావరములన్నియుపుట్టినవి.

ఈత్రిగుణములు, త్రిపాదములు, ఒక్కొక్కటితో నొక్కొక్కటి గలసి 9 తొమ్మిదివిధములాయెను. అవియెవ్వియనిన—

శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణమునందు, సత్వగుణము.

2 శ్వేతవర్ణమైన, జలతత్వమైన సత్వగుణమునందు రక్తవర్ణమైన, పృథివితత్వముతో గూడుటచేత రజోగుణము.

3 శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన, సత్వగుణమునందు కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో గూడుటవలన, తమోగుణము.

4 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన, రజోగుణమునందు శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరుటవలన సత్వగుణము.

5 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరుటవలన రజోగుణమున్నుడిటో రజోగుణం.

6 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణమువలన కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో గూడుటవలన తమోగుణము.

7 కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో గూడిన తమోగుణమునందు శ్వేతవర్ణమైన జలతత్వముతో జేరుటచేత సత్వగుణము.

8 కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో చేరిన తమోగుణమునందు రక్తవర్ణమైన పృథివితత్వముతో గూడుటవలన రజోగుణం.

9 కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో గూడుటవలన తమోగుణమునందు డిటో తమోగుణం.

ఈవిధమున తొమ్మిది విధము లయ్యెను.

మూడుమూళ్లు తొమ్మిదిసూత్రములు తొమ్మిది జీవులైనవి.

మూడుమూళ్ళు తొమ్మిదిజీవులచేనైన సృష్టివివరం.

1 శ్వేతవర్ణమైన జలతత్వముతో కూడిన సత్వగుణములో డిటో సత్వగుణమువలన కలిగినవి.

విరాట్టు సూత్రేశ్వరుడు మొదలగువారు పుట్టిరి.

2 శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణములో రక్తవర్ణమై

న పృథివితత్వముతో కూడిన రజోగుణమువలన కలిగినవి. దేవతులు ఆరువది నాలుగుకోట్ల వాలఖ్యులు, వైఖానసులు మొదలగువారు పుట్టిరి.

3 శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణముతో చేరిన కృష్ణవర్ణమైన అగ్నితత్వమైన తమోగుణమువలన కలిగినవి.

యక్షులు, రాక్షసులు, విద్యాధరులు, లోనగువారు పుట్టిరి.

4 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణమువలన శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణమునందలి కలిగినవి—

జనసంఘము పుదయించెను.

5 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణమునందలి డిటో రజోగుణమువలన కలిగినవి—

నాలుగుకాళ్ళుగల పశువులు, మృగములు, మొదలగునవి పుట్టెను.

6 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణములో కృష్ణవర్ణమైన అగ్నితత్వము, తమోగుణమువలన కలిగినవి—

పైరులు, కసవులు, గడ్డి, పంటలు మొదలగునవి పుట్టినవి.

7 కృష్ణవర్ణమైన అగ్నితత్వమైన తమోగుణమునందలి శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణమునందలి కలిగినవి—

పైరులు, కసవు, గడ్డి, పంటలు మొదలగునవి.

8 కృష్ణవర్ణమైన అగ్నితత్వముతో చేరిన తమోగుణమువలన రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణమునందలి కలిగినవి—

చెట్లు, పొదలు, తీగలు, లోనగునవి పుట్టెను.

9 కృష్ణవర్ణమైన అగ్నితత్వమైన తమోగుణమువలన డిటో తమోగుణమువలన కలిగినవి—

భూములు, కొండలు, రాళ్లు పుట్టెను.

మూడుతో మ్మిదలు యిరువైయేడు భేదములైన త్రిగుణ గాయత్రి యొక్క సృష్టివివరం. 27 భేదములైన విధము.

1 జలతత్వము, శ్వేతవర్ణము, సత్వగుణములో అగ్నితత్వము, కృష్ణవర్ణము, తమోగుణము, యీతమోగుణము.

2 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణములో కృష్ణవర్ణమైన అగ్ని

తత్వముతోచేరిన యీతమోగుణమునందలి రక్తవర్ణమైవ పృథివితత్వమైన రజోగుణం.

3 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణములో కృష్ణవర్ణమైన అగ్ని తత్వముతోచేరిన తమోగుణములో సత్వగుణము.

4 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణములో రక్తవర్ణమైన పృథివితత్వమైన రజోగుణములో తమోగుణం.

5 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణములో పృథివితత్వమైన రక్తవర్ణములో రజోగుణములో రజోగుణం.

6 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణంలో పృథివితత్వమైన రక్త వర్ణమైన రజోగుణంలో సత్వగుణం.

7 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణములో సత్వగుణం. ఈసత్వ గుణములో తమోగుణం.

8 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణంలో సత్వగుణం. ఈసత్వ గుణములో పృథివితత్వమైన రజోగుణం.

9 జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణంలో సత్వగుణం. ఈసత్వ ములో సత్వం.

1 శ్వేతవర్ణమైన పృథితత్వముతోచేరిన రజోగుణములో కృష్ణవర్ణ మైన అగ్నితత్వమైన తమోగుణం. ఈతమోగుణం.

2 రక్తవర్ణమైన పృథివితత్వమైన రజోగుణంలో తమోగుణం. ఈత మోగుణములో రజోగుణం.

3 రక్తవర్ణమైన పృథివితత్వమయిన రజోగుణం కృష్ణవర్ణమైన తమో గుణంఅగ్నితత్వమయిన యీతమోగుణంలో శ్వేతవర్ణమయిన జలతత్వమయిన సత్వగుణం.

4 రక్తవర్ణమయిన పృథివితత్వము రజోగుణంలో రజోగుణం యీర జోగుణంలో తమోగుణం.

5 రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణంలో రజోగుణం యీరజో గుణంలో రజోగుణం.

6 రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణంలో రజోగుణం యీరజో గుణంలో జలతత్వమైన శ్వేతవర్ణమైన సత్వగుణం.

7 రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణంలో సత్వగుణం యీసత్వ గుణంలో తమోగుణం.

8 రక్తవర్ణమయిన పృథివితత్వంలో రజోగుణంలో సత్వగుణం యీసత్వగుణంలో రజోగుణం.

9 రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణంలో సత్వగుణంలో సత్వ గుణం.

1 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో తమోగుణం యీతమోగుణంలో తమోగుణం.

2 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో తమోగుణం యీతమోగుణంలో రక్తవర్ణమయిన పృథివితత్వమయిన రజోగుణం.

3 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణం ఈతమోగుణంలో శ్వేతవర్ణమయిన జలతత్వమయిన సత్వగుణం.

4 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో రజోగుణం ఈరజో గుణంలో తమోగుణం.

5 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో రజోగుణం ఈరజో గుణంలో రజోగుణం.

6 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో రజోగుణం ఈరజో గుణంలో సత్వగుణం.

7 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో సత్వగుణం ఈసత్వ గుణంలో తమోగుణం.

8 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో సత్వగుణం ఈసత్వగు ణంలో రజోగుణం.

9 కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో సత్వగుణం ఈసత్వ గుణంలో సత్వగుణం.

ఈ యిరువదియేడు భేదములైన జీవులయొక్క సృష్టివివరం.

— ఈత్రిగుణగాయత్రి 27 భేదములచేనైన సృష్టివివరం. —

1 శ్వేతవర్ణమైన జలతత్వముతోచేరిన సత్వగుణంలో కృష్ణవర్ణ మయి అగ్నితత్వమయిన తమోగుణం యీతమోగుణంలో తమోగుణంతో చేరుటవలన కలిగినవి-స-త.త.

శేషుడు, వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, శంఖుడు మొదలగు సర్పములు. ఆహాహహూహహూ మొదలగు గంధర్వులును, అశ్వముఖంబులును నరశరీరంబులునుగల కిన్నరులును, మణిభద్రుడును మొదలగు కింపురుషులును, కామరూపధరులును ముప్పదియార్వురు తుషితులు నైఋతులును మొదలగు రాక్షసులును అసురేంద్రుడు లోనగు అరువదిఆరుకోట్ల దైత్యులును, కుబేరుడు లోనగు యక్షులును మొదలగువారు పుట్టిరి.

2 శ్వేతవర్ణమైన జలతత్వముతో చేరిన సత్వగుణంలో కృష్ణవర్ణమయన అగ్నితత్వమయిన తమోగుణంలో రజోగుణంవలన కలిగినవి-స-త-త.

ముప్పదిమూడుకోట్ల దేవతలును, యముడు, అంగీరసుడు, అగ్నిష్వాత్తుడు, కవ్యహనుడు, ఆజానుజానులు మొదలగు పితృదేవతలు పుట్టిరి.

3 శ్వేతవర్ణమైన జలతత్వం సత్వగుణంలో కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంలో సత్వగుణం కలియుటచేత కలిగినవి-స-త-స.

భూలోకమునందలి జనులకును, అగ్నిష్టోమాది వైదికకర్మలుజేయు బుద్ధిపుట్టించుటకును వారికి తమ సారూప్యాదిపదవుల నిచ్చుటకును శక్తిగలిగి దేవలోకమునందుండు కర్మదేవతలును, సూర్యుడుమొదలగు నవగ్రహములును, వానిపరివారసమూహములును కల్పించు రూపములను పుట్టించును.

4 శ్వేతవర్ణమైన జలతత్వం, సత్వగుణంలో రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణమువలన, కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంకలియుటచేత కలిగినవి-స-ర-త.

అణిమాది సిద్ధులును గల విశ్వావసుపరావసు ప్రభృతిసిద్ధులును, మనుడు, అనుమంతుడు, విష్ణువు, ధర్ముడు, నారాయణుడు మొదలగు సాధ్యులును, బ్రహ్మఋషులును, సనకాదిమునులును మొదలైనవారు పుట్టిరి.

5 శ్వేతవర్ణమైన జలతత్వం, సత్వగుణం కృష్ణవర్ణమయిన అగ్నితత్వం, తమోగుణంలో రజోగుణం-స-త-త.

ఇంద్రుడుమొదలగు దిక్పాలకులును ముప్పదిమూడుకోట్ల వేలుపులును, బ్రహ్మవిష్ణురుద్రేశ్వర సదాశివులును, పుట్టిరి. బృహస్పతి విశ్వకర్మ నందికుమార గణనాథాదులును, దూర్వాస దత్తాత్రేయాది మహాఋషులను కాలాగ్నిరుద్రహాటకేశ్వరులును పుట్టిరి.

6 శ్వేతవర్ణమైన జలతత్వము, సత్వగుణంలో సత్వగుణమునందలి తమోగుణమువలన కలిగినవి-స-స-త.

విరాట్టుహిరణ్యగర్భ అవ్యాకృత స్థూలగణేశ్వరుడు సవికల్పకజ్ఞాన నిష్ఠులు పుట్టిరి.

7 శ్వేతవర్ణమైన జలతత్వం సత్వగుణంలో సత్వగుణమునందలి కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణమునందలి కలిగినవి-స-స-త.

సూత్రాత్మడు, సూక్ష్మనాయకుడు, నిర్వికల్పసమాధినిష్ఠులు బ్రహ్మవిదుడు, బ్రహ్మవిద్వరుడు, బ్రహ్మవిద్యాగరిష్ఠుడు, బ్రహ్మవిద్వరీయుడు మొదలగు జీవన్ముక్తులు పుట్టిరి.

8 శ్వేతవర్ణమయిన జలతత్వము సత్వగుణంలో సత్వగుణమునందలి రజోగుణమువలన కలిగినవి-స స-ర.

సర్వజ్ఞత్వము, సర్వేశ్వరత్వము సర్వాంతర్యామిత్వము, కర్వకర్తత్వము, సర్వనియామకత్వము లోనగు మహాగుణములును సృష్టిస్థితి సంహారములు, తిరోధానము అను గ్రహములనెడి పంచకృత్యములును గల పరమేశ్వరుడు పుట్టెను.

9 శ్వేతవర్ణమయిన జలతత్వము సత్వగుణములో రక్తవర్ణమయిన పృథివితత్వమయిన రజోగుణంలో రజోగుణంవలన కలిగినవి స-ర-ర.

నిత్యపవిత్రులును వశిష్ఠాగస్త్య, మరిచి, గౌతమ, భరద్వాజాది ఋషులును, శుక, వామదేవ, జాబాల్యాది మౌనులును- భగవన్నామపరాయణులును ప్రహ్లాద, పుండరీక నారదాంబరీష పరమభాగవతులును పుట్టిరి.

1 రక్తవర్ణమైన పృథివితత్వం రజోగుణంలో అగ్నితత్వం కష్ణవర్ణమయిన తమోగుణంలో తమోగుణంవలన కలిగినవి-ర-త-త.

అడవియీగలు, తేళ్ళు, కందిరీగలు, ఉశిళ్ళు, చీమలు, ఈగలు, చీమలు, పాములు, మిడతలు, మింటను, జంతువులు మిణుగురుపురుగులు, పట్టుపురుగులు ముఖముర్సుపురుగులు, చెమటవల్లపుట్టిన, పెనుఈగ, చీరపేళ్ళు, యర్రిలు, నల్లులు, దోమలు, లోనగునవి పుట్టెను.

2 రక్తవర్ణమైన పృథివితత్వముతో చేరిన రజోగుణంలో తజోగుణం, కృష్ణవర్ణమయిన అగ్నితత్వం తమోగుణంవలన కలిగినవి-ర-ర-త.

మొసళ్ళు, యెండ్రికాయలు, నత్తలు, గవ్వలు, కాకిచిప్పలు, ముత్తె పుచిప్పలు, సంకుచేపలు, నీటిపాములు, కప్పలు, జలగలు లోనగు జలజంతువులు పుట్టెను.

3 రక్తవర్ణమైన పృధివితత్వమయిన రజోగుణంలో సత్వగుణంలో తమోగుణంవలన కలిగినవి ర-స.త.

కాకులు, పిచ్చుకలు, చిలకలు, గోరవంకలు, నెమళ్ళు, హంసలు కొంగలు, చక్రివాకములు, చకోరములు, గండభేరుండములు, శరభములు, గరుడపక్షులు, గ్రద్దలు, కౌజులు, వానకోయిలలు, గువ్వలు, కోళ్ళు, పావురాళ్ళు మొదలగునవి కలిగినవి.

4 రక్తవర్ణమైన పృధివితత్వమయిన రజోగుణంలో రజోగుణమునందలి తమోగుణమువలన గలిగినవి ర.ర-త.

సింహములు, పులులు, అడవిపందులు, ఎలుగులు, ఊరపందులు, ఎలుకలు, పందికొక్కులు, కుక్కలు, నక్కలు, పిల్లులు, బల్లులు, చివగలు, తోడేళ్ళు, కుందేళ్లు, గాడిదలు, చిఱుతపులులు, వృడుములు.

5 రక్తవర్ణమైన పృధివితత్వమయిన రజోగుణంలో రజోగుణమందలి రజోగుణంవలన కలిగినవి-ర-ర.ర.

కోతులు, ఏనుగులు, గుర్రములు, మేకలు, గొర్రెలు, ఎనుములు, పునుగు, జవ్వాది, పిల్లులు, గస్తూరి, కస్తూరిమృగములు, ఒంటెలు, ఖడ్గమృగములు, మొదలగునవి పుట్టెను.

6 రక్తవర్ణమైన పృధివితత్వమయిన రజోగుణంలో రజోగుణమందలి సత్వగుణంవలన కలిగినవి-ర1ర-స.

కామధేనుకులమునబుట్టిన కపిలఆవులు, మొదలగు గోవులును, చమరీమృగములు, నల్లయర్రిలు, జింకలు, దుప్పులు మొదలగునవి పుట్టెను.

7 రక్తవర్ణమైన పృధివితత్వమయిన రజోగుణంలో శ్వేతవర్ణమయిన జలతత్వములో సత్వగుణంలో తమోగుణమువలన కలిగినవి-ర-స.త.

శూద్రులు, మంగల, చాకల, మాల, మాదిగలు, బోయ, ఎరుక, యానాది, ఎంచు, కుమ్మరి, సాలి, అగసాలి లోనగు జాతులువారును మద్యమాంసభక్షకులును, జనభయంకరులును, చోరులును, కటికవాండ్రును మరియు ఘాతకపనులుచేయువారలును మొదలగువారు పుట్టిరి.

8 రక్తవర్ణమైన పృథివితత్వమయిన రజోగుణంలో శ్వేతవర్ణమయిన జలతత్వముతోచేరి సత్వగుణములో రజోగుణమువలన కలిగినవి. ర-స-ర.

చదువుట, యిచ్చుట, పుణ్యకర్మలుచేయుట, దుష్టనిగ్రహ, శిష్టపరిపాలన, భూరక్షణలోనగు పనులుగల, రాజులును, దున్నుట, ఆవులగాచుట, బేరమాడుట లోనగుపనులు కోమట్లు బేరులును మొదలగువారు పుట్టిరి.

9 రక్తవర్ణమైన పృథివితత్వంలో రజోగుణంలో, రజోగుణమునందు సత్వగుణంవలన కలిగినవి ర ర-స.

బ్రాహ్మణులును, వేదశాస్త్ర విద్యాయనసంపన్నులును, బ్రహ్మచర్యాశ్రమాచారవంతులును నైన, ఆంధ్రకర్నాట ద్రావిడ, ఘూర్జర మహారాష్ట్రులనెడు పంచవిధద్రావిడులును, వుత్కలమైదులు, గౌడలు, సౌజలు, పారసత్వ శార్వర్యులనెడి పంచగౌడులును, వేరె దశవిధబ్రాహ్మణులును మొదలగువారు పుట్టిరి.

1 కృష్ణవర్ణమైన అగ్నితత్వముతోచేరిన తమోగుణములో తమోగుణమునందు తమోగుణమునందుగలిగినవి-త-త-త.

నీళ్లులేని భూములు, కొండలు, ముండ్లుచెట్లు, గుండ్లరాళ్లు గలిగినవి. జనులుపోగూడని మార్గములు, జనులసంచరింపదగని కొండలుమార్గములు, మెరకనేలలు, చవిటినేలలు, తృణకాష్ఠజలసమృద్ధులు, లేక దేవబ్రాహ్మణవర్జితములైన పరోపకారరహితులును, కేవలతమోగుణజనులకు నివాసములు. వగరు, చేదు, వుప్పుగల జలములుగలిగి భూతదయా పశ్చాత్తాపములేక, భూతభేతాళ బ్రహ్మరాక్షసాది దుష్టగ్రహనివాసములయిన తామసయాహారములు, తామసదానములు, తామసతపస్సులు, తామసశ్రద్ధలు, తామసయఘములు, ఉగ్రజంతునివాసములు, నివశించుగ్రామములున్ను గల దేశములు మొదలగునవి పుట్టెను.

2 కృష్ణవర్ణమైన అగ్నితత్వం తమోగుణంలో తమోగుణమువలన రక్తవర్ణమైన పృధ్వితత్వం రజోగుణమువలన కలిగినవి-త-త-ర.

సారవంతమైన పంటలకుదగిన తియ్యనితేట, చల్లని నీళ్ళుగలిగి రాజసాహారములు, దానములు, తపస్సులు, శ్రద్ధలు, యజ్ఞములు, జనసంచారములకు తగిన యోగ్యములయిన భూములు, మృదువైన జార చోర కంటక రహి

తములయిన మార్గములును, మేలయిన కొండలును, రేగటిమన్ను యఱ్ఱని మన్ను గల నేలలును, మృదువులైన మనుష్యకార్యములును, యోగ్యముల యిన రాళ్ళును, సామాన్యజనులచే పూజింపంబడిన దేవబ్రాహ్మణ నివాస ములైన యోగ్యములయిన యూళ్లుగల దేశములు మొదలగునవి పుట్టెను.

3 కృష్ణవర్ణమైన అగ్నితత్వం తమోగుణంలో తమోగుణమునందలి సత్వగుణమువలన కలిగినవి-త-త-స.

పుణ్యక్షేత్రములు, గంగాదిపుణ్యనదులు, పవిత్రజలములుగలిగి దేవతలచేత, బ్రాహ్మణులచేత, నెల్లప్పుడు సేవింపంబడెడు కాశి, కంచి, మధుర, అయోధ్య, ద్వారావతి, సింహాద్రి, అరుణాచలం, శ్రీశైలం, అగస్త్యగిరి, కైలాసం, హిమాలయం, మేరుగిరి, మంధరపర్వతములోనగు పుణ్యపర్వతములు, గోపీచందన, శ్వేతమృత్తికలు, ఫలపుష్పపత్రయోగ్యములగు చెట్లు గల నేలలు, సజ్జనసంసారమార్గములును, సాలగ్రామ, ప్రాణలింగ, సోణభద్రగణపతి, స్వర్ణవితుల, రాజావర్తములును, యమునారాళ్లులోనగు సిలలును, బంగారు వెండి మొదలగు లోహములును పుట్టెడుచోట్లును, వజ్రవైఢూర్యములులోనగు రత్నముల గనులనేకములును, బ్రహ్మవిద్వరీయ బ్రహ్మవిద్వరిష్ఠ బ్రహ్మవిద్వర బ్రహ్మవిదులు మొదలగు మహఋషులును, సంచారనివాసములకు తగినస్థలములును సాత్వికఆహార దానతపోయజ్ఞ శ్రద్ధలు గల జనులకు నివాసపాత్రములగు క్షేత్రములును మొదలగునవి పుట్టెను.

4 కృష్ణవర్ణమైన అగ్నితత్వం తమోగుణంలో రక్తవర్ణమయిన పృథివితత్వం రజోగుణంలో తమోగుణంవలన కలిగినవి-త-ర-త.

చేదు, ముండ్లుగలిగి నీడలు, పువ్వులు, పండ్లు లేక, నిద్రా ఆలస్యములు సోమరితనము లోనగు తామసగుణములుగల దుర్జనులకు తగిన ముష్టి వేప, తుమ్మ, బలురక్కసి, నాగజముడు, తాటి, యీత లోనగు నికృష్టచెట్లను దుర్గంధసహితములైన అల్పజలములుగల యేళ్లున్ను, పిశాచ దుష్టజనసంచారములకు తగినయూళ్ళును.

5 కృష్ణవర్ణమైన అగ్నితత్వం, తమోగుణంలో రక్తవర్ణమయిన పృథివితత్వమయిన రజోగుణంలో తమోగుణమువలన కలిగినవి-త-త-ర.

రాజసజనులకు యోగ్యములైన ఫలపుష్పపత్రములున్ను గలిగి ఔషధములున్ను, భక్షణములకుతగిన నిమ్మ దానిమ్మ, కానుగ, నేరేడు చింత

లోనగు తరువులు, మనుష్యులచేత సేవింపదగిన పుష్పములు, తీగలు, పొదలు, పొదరిండ్లు మొదలగునవి పుట్టెను.

6 కృష్ణవర్ణమైన అగ్నితత్వం తమోగుణంలో రజోగుణమునందు సత్వగుణంవలన కలిగినవి-త-ర-స.

సాత్వికజనులకు దగిన అరటి, పనస, మామిడి, వెలగ, రాగి, తులశి బిల్వము, మల్లెలోనగు చెట్లును, యజ్ఞములకుతగిన చంద్రి, మేడి, ఉత్తరేణి, దర్భ లోనగునవియును దేవఋషులు, బ్రాహ్మణులు లోనగు నుత్తములచేత పూజింపదగిన పద్మములు, కలువలు, కల్పకములు, పారిజాతములు, మందారములు, హరిచందనములు, సంతానములోనగునవి కల్పవృక్షములును, సురపొన్నలు లోనగునవి పుట్టెను.

7 కృష్ణవర్ణమైన అగ్నితత్వం, తమోగుణంలో శ్వేతవర్ణమయిన జలతత్వం సత్వగుణమందలి తమోగుణంవలన కలిగినవి-త స-త.

తమిదవ ప్రులవలు, జొన్న, కొర్రి, సజ్జ, ఆరిక, వరిగ మొదలగు క్షుద్రధాన్యములు ఆవాలు, మిరియాలు, మిరపకాయలు మొదలైనవిపుట్టెను.

8 కృష్ణవర్ణమైన అగ్నితత్వం, తమోగుణంలో రజోగుణమందలి సత్వగుణమువలన కలిగినవి-త-ర-స.

నల్లవరి, కంది, నువ్వు, మినుములులోనగు పైరులుపుట్టెను. జాజికాయలు, లవంగములు, యాలకాయలు, పసుపులోనగునవి 12 నేలలు పుట్టెను.

9 కృష్ణవర్ణమైన అగ్నితత్వం, తమోగుణంలో సత్వగుణమందు కలిగినవి-త-స-స.

తెల్లవరి, సన్నవరి, నివ్వరి, సన్నవరి, పెసలు, గోధుమలు, యవలు, చామలు, చెరకు, మేలగు కాయలు, పండ్లు, ఆకులు, పూవులు మొదలయినవి 12 నేలలు పుట్టెను.

ఈవిధముగ సమిష్టిరూపమైన మూలవిద్య, మలినసత్వప్రధానమైన కించజ్ఞుండు కార్యోపాధిమైనదె మూలజ్ఞప్తికళామాత్రమనే మనోబింబరూపము. అట్టి అనాదిమూలప్రకృతి తన త్రిగుణములచేత మొదట జ్ఞానశక్తి, యిచ్ఛాశక్తి, ఆదిశక్తి యీత్రిశక్తులుగదోచి వెనుక యీత్రిగుణ పరస్పర

సమ్మేళనమువలన నవవిధములై పిదప ఆనవవిధవిద్యా అన్యోన్యసమ్మేళనము వలన, సప్తవింశతియై 27 డు జీవులై తనత్రిగుణములచేతను, గుణసాంఖ్య సృష్టికల్పనచేయుచుండెను. నిర్గుణపరబ్రహ్మమందు, చంద్రునియందు చంద్రికలవలెను, తెల్లనివస్త్రమునందు చిత్రములుకల్పితములయినట్లు పైచెప్పబడిన 27 భేదములచేతనైన సృష్టికి కారణమై ప్రకృతిమయమగు మూలజ్ఞప్తి కళామాత్రి శరీరంబనె మూలప్రకృతి--గాయత్రి మూడుపాదములున్న-భూర్భువస్సువః వ్యాహృతిత్రయముకోడ 27 డు భేదములైనది.

ఈగాయత్రిని ద్విజాతులు బ్రహ్మక్షత్రియ వైశ్య తారతమ్యతచేత వుపాస్యముగ నిర్ణయించిరి. మరియు యోగాయత్రికి బాహ్యయజ్ఞోపవీతముడు ధరించి, సిఖాయజ్ఞోపవీతముడు ధరించుచుండిరి.

ఈ యజ్ఞోపవీతము మూడుసూత్రములుగలది. అందొక్కసూత్రమునకు మూడేసి అంతరసూత్రములు గలవు. ఆనూ అంతరసూత్రములయందొక్కొక్కటి మూడుమూడు పోగులుగలవు. మూడు పెద్దపోగులుగల యజ్ఞోపవీతము 27 పోగులుగలదయ్యెను. ఆతంతువులే యిరువదిఏడుభేదములుగల జగత్తు. ఆజగద్రూపమగు యజ్ఞోపవీతమునే గాయత్రియని ద్విజాతులుధరించి, సర్వకర్మములు జేయుచున్నారు. త్రిగుణగాయత్రిచేతనైన సృష్టి 27 డు భేదములై 27 సూత్రములై యజ్ఞోపవీతము. దీనినే దేవిగాయత్రియని యందురు.

హంసగాయత్రి 27 భేదములై 27 సూత్రములుగల యజ్ఞోపవీతమును హంసగాయత్రి యని యందురు.

ఇరవైయొక్కవెయ్యి ఆరుపందల హంసలచేత అవస్థాత్రయమునందు యిడాపింగళనాడులయందు సంచరించుచు యీ అంతరయజ్ఞోపవీతము ధరించినవాడే బ్రాహ్మణుడు. శ్రీసద్గురుకరుణచేత యీ అంతరయజ్ఞోపవీత సూత్రములు 27 డున్న దేవిగాయత్రియొక్క అంతరసూత్రములను తెలుసుకొని 27 డు భేదములైన అంతరహంసగాయత్రియొక్క అంతరసూత్రములను తెలుసుకొని బ్రహ్మజ్ఞాన సంపన్నుడై గాయత్రియజ్ఞోపవీత ప్రపంచ విచారణచే యీ అంతరయజ్ఞోపవీతమునందలి మూడుతంతువులకు యనగ మూడు అవస్థాత్రయములకు కూటస్థానమైన ముడియే బ్రహ్మముడి యని యట్టు యదియె అమలసత్వప్రధానయగు గుణసామ్యావస్థచేత ఛిద్రారించి అ

తరయజ్ఞోపవీతమునె పరిత్యజించుటే ఆంతరసన్యాసమని చెప్పుదురు. బాహ్య యజ్ఞోపవీతము పరిత్యజించుట బాహ్యసన్యాసమని చెప్పుదురు. బ్రహ్మజ్ఞానో పదేశంబున గురురహస్యార్థపూర్వకముగ తెలియవలెను. ఈత్రిగుణాత్మిక మైన మూలప్రకృతి అనగ అనాధిమూలమాయ. నాసన్నిధానబలమున వుత్ప త్తిస్థితిలయములు సకలప్రాణులకు అవస్థాత్రయమనే తాననే పరమాత్మయం దు తనత్రిగుణములచేత కల్పింపఁబడిన త్రిశక్తులును వానియందు క్రీడించు చుండును ॥శృతి॥ శ్రీమనోరామ శ్రీరామ, రామ, రామ, యనుచు రమియిం తురామునియందురామ' యనునట్లు తనయందు తా నేరమియించుచుండును. తనశక్తిబలముచేత సకలజగత్తును కల్పింపం జేయుచున్నది. ఈత్రిగుణాత్మిక మైన యనాదిమూలప్రకృతి స్వరూపిణి నాసన్నిధానబలమున సకలప్రాణుల ను నాయందు తనత్రిగుణములవలన కల్పించి నాయందు క్రీడించుచుండును. అస్మత్ ఆత్మస్వరూపుడనైన తన్ను తా తెలుసుకుని తన్నెరింగి పొందినవారు యీమాయ నతిక్రమింతురనిన్ని,

బాహ్యయజ్ఞోపవీతము పరిత్యజించుట. బాహ్యకర్మను విసర్జించుట సన్యాసముకాదు. అంతరబ్రహ్మయజ్ఞోపవీతమును ధరించి యీ 27 సూత్ర ములును తెలిసి విచారించుచు తన్ను తా దెలసి సర్వకర్మవిముక్తుండై జీవన్ ముక్తుడై యీకిటుకు తెటుకున తెలిసినవాడే మోక్షార్హుడని చెప్పబడును. పైనిచెప్పిన యీ యిరువదియేడు భాగములును సారెసారెకు ఒకటికొకటి గలయుగ అనేకవిధములైన సృష్టి కలుగజేసెను. ఇట్టిగుణత్రయ వివేకశా స్త్రమునుబట్టి నాకుగోచరించినంతవరకు వ్రాసితిని. బుద్ధిమంతులగువారు మీదుమిక్కిలిగ నూహింపవచ్చును.

మూలజ్ఞప్తికళామాత్రస్వరూపంబైన యనాదిమూలప్రకృతి సూర్య కాంతి సూర్యునకు వేరుకానిపగిది తన్నెడబాయక ఆత్మనెడబాయక తనస్వ రూపమాత్రముగ నుండెడు శుద్ధసత్వప్రధానమైన పరిశుద్ధమెరుకయనే జీవ జ్ఞప్తికళామాత్రస్వరూపంబైన గాయత్రి ఆసూర్యకాంతిని విడవకనే వెలపల లోపల వ్యాపించి చీకటిని తనయందు నణుచుకొని తనయందు ప్రకాశించు తీరున యీపరబ్రహ్మమును విడువకనే తన్నువిడువకనే బహిర్వ్యాపకముగ లడై సృష్టిస్థితిలయాలులేని పరమాత్మను తానావరించి అదితనయందుగలయు నట్లు దానికిసృష్టిస్థితిలయాములు కలిగినట్లుగను గనబడజేయుచు మలినసత్వ

ప్రధానమనెడి కించజ్ఞుడయిన, మూలజ్ఞప్తికళామాత్రస్వరూపంబైన త్రిగుణాత్మకమైన మూలప్రకృతి మలినసత్వప్రధానమాయాసమన్వితమై రక్తశ్వేతపీతనీలవర్ణముల కలదియై నానావిధరూపములతోగూడి బహువిధములయిన ప్రాణములను బుట్టించుచు పంచవింశతితత్వాత్మకంబై జాగ్రతస్వప్నసుషుప్త్యవస్థలయందు వుత్పత్తిస్థితిలయములుజేయును యింద్రియమిత్రసమ్మేళన వ్యవహారములతోగూడినది. జీవజ్ఞప్తి తన్నుతాదెలసి వివేకజ్ఞానముచేత తాను మూలజ్ఞప్తి ప్రజ్ఞానస్వరూపంబైన కార్యోపాధి తానని దెలసి బాహ్యయజ్ఞోపవీతమును పరిత్యజించి అవస్థాత్రయములకు విలక్షణమై అమలశుద్ధసత్వప్రధాన సత్వజ్ఞత్వస్వరూపంబైన స్వయంప్రకాశమానంబైన కారణస్వరూపంబైన అవస్థాత్రయములకు విలక్షణంబై స్వజాతివిజాతి స్వగతభేద శూన్యంబైయుండు సృష్టిస్థితిలయములు లేనిదై సర్వవిలక్షణమై సర్వాంతర్యామియై పరబ్రహ్మమే తానై ఆప్రకృతియందె ప్రవేశించి మగ్నమైయుండును. అనుభవించి విడచిన భోగములుగల యీప్రకృతిసంబంధము లేనివాడు సృష్టిశూన్యుడై ప్రకృతివిలక్షణుడైన స్వయంప్రకాశంబైన ప్రత్యగాత్మస్వరూపంబైన తానె ఆకళలో నిష్కళాస్వరూపం చైతన్యమాత్రంబైన ప్రతగ్భిన్నపరమాత్మ బ్రహ్మజ్ఞానియైనవాడు బాహ్యశిఖాయజ్ఞోపవీతమును ముండనము మొదలగు కర్మములను విడువకవిడచి అకర్తయై కర్మఫలముపొందకయే కర్మయాచరించుచు బాహ్యయజ్ఞోపవీతము ధరించి బాహ్యసంసారమునందు వ్యవహరించుచుండును. బాహ్యయజ్ఞోపవీతమునే అంతరయజ్ఞోపవీతముగా దెలసి పంచవింశతిహంసతత్వయజ్ఞోపవీతమును వ్యర్థముని ముక్తిమార్గమునకు అకార్యమని విడచిపెట్టి బాహ్యయజ్ఞోపవీతధారణ ధరించి తెలుసుకొని బాహ్యసన్యాసమువల్ల మోక్షప్రాప్తికానేరదని అంతరయజ్ఞోపవీతధారణ ధరించి 27 డు భేదములచేగల బ్రహ్మసూత్రమును ధరించి తన్ను తా దెలసి ఆత్మయజ్ఞోపవీతధారణజేయుచు హఠరాజయోగ అమనస్కబ్రహ్మయజ్ఞోపవీతము ధరించి పరమపదమని త్రికాలములయందు నిత్యం ఆత్మైక్యానుసంధానము జేయుచు ఆబ్రహ్మసూత్రమును ధరించినవాడే శృతి॥ బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః॥ బ్రాహ్మణుడు యని వేదార్థము నెరిగినవాడే.

త్రిగుణగాయత్రియొక్క వర్ణార్థము.

ఈదిగువ వ్రాయుచున్న వర్ణములచేకూడినదే గాయత్రి. య్రాభై

యూరు వర్ణములు చేకూడినదే గాయత్రియొక్క బీజములు.

అం ఆం ఇం ఈం ఉం ఊం ఋం ౠం ఌం ౡం ఎం ఏం ఐం ఒం ఓం ఔం అం అః కం ఖం గం ఘం ఙం చం ఛం జం ఝం ఞం టం ఠం డం ఢం ణం తం థం దం ధం నం పం ఫం బం భం మం యం రం లం వం శం షం సం హం ళం క్షం అం యిం తిం.

ఈ ౫౦ రు వర్ణములు అంతరయజ్ఞోపవీతము. అకారం మొదలు క్షకారపర్యంతంలో 21600 యిరవైయొక్కవెయ్యి ఆరువందల హంసలు. షడాధారములయందు అంతరసూత్రం హంసరూపంబున సంచరించుచున్నదే బ్రహ్మసూత్రం. ఇదే హంసగాయత్రి. 27 వు సూత్రములచేతకూడినదే అంతరవ్యాహృతిత్రిపుటులచేతకూడినదే ఆత్మసూత్రము. బ్రహ్మయజ్ఞోపవీతం ఓంమిత్యేకాక్షరంబ్రహ్మ. ఈబ్రహ్మప్రణవమే బ్రహ్మయజ్ఞోపవీతం. బ్రహ్మ కళాజ్ఞానం. త్రిపుటిమధ్యమందు హృదయాకాశమందు స్వయంప్రకాశమానం బైన ఓంమిత్యేకాక్షరంబ్రహ్మ ఓంభూర్భువస్సువః ఓంతత్సవిత్రువరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్.

ఈత్రిగుణగాయత్రి త్రిపాదములు వ్యాహృతిత్రయం । సత్వరజస్త మోగుణము ఓంభూః భువః సువః జ్ఞానశక్తి, యిచ్ఛాశక్తి, ఆదిశక్తి, రక్త, శ్వేత, కృష్ణవర్ణములు. జాగ్రత, స్వప్నం, సుషుప్తి, అవస్థలు. విశ్వ, తైజస, ప్రాజ్ఞులు, అకార, ఉకార, మకారములు, సోహం, హంసః, హంసోహం, గాయత్రి అంతఃసూత్రములు. దీనినే హంసగాయత్రియనిన్ని, బ్రహ్మగాయత్రియనిన్ని, రవిగాయత్రియనిన్ని వేదములు ఘోషించుచున్నవి.

ఈత్రిగుణగాయత్రి యొక్కపంచకళలుచేకూడినది.

5, నివృత్తికళ, ప్రతిష్ఠకళ, విద్యాకళ, శాంతికళ, నిష్కళ యీపంచ కళాతీతమే తుర్యాతీతం. గాయత్రి పరబ్రహ్మస్వరూపం, నిష్కళము, నిరంజనం, నిర్మలం, నిర్గుణం, స్వరూపం.

శృతి। మకారం మననంచైవ త్రకారం త్రాణముచ్యతే మననత్రాణ మిత్యాహు ర్మంత్రమిత్యభిధీయతే.

బ్రహ్మకళ, ఆత్మకళ, సూర్యకళ, చంద్రకళ, ప్రకృతికళ యీయైదున్ను బ్రహ్మగాయత్రికళలు. పరబ్రహ్మము పంచకళాతీతము స్త్రీగాదు పురుషుడుగాదు నపుంసకుడు గాదు మననమునకు అతీతము మంత్రమునకు

అతీతము తత్వాగంనకు అతీతము సర్వదేవతతీతము కళాతీతము అట్టి నిష్కళాతీతమైన పరబ్రహ్మము. అట్టి బ్రహ్మగాయత్రిస్వరూపంబైన పరమాత్మను శ్రీసద్గురువివేకజ్ఞానముచేత తన్ను తా దెలసినవాడే బ్రహ్మవేత్త, రాజయోగి, పరమహంస అని చెప్పబడును. యజ్ఞవరాహభగవద్గీతయందు॥ అహీరివ జనయోగం సర్వదావర్జయేత్కుణపమివసునారీంత్యక్తకా విరాగి విషమువిష మయాద్వీక్షా న్మమానోదురంతాః జగతిపరమహంసో వాసుదేవహమేవ॥ ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి.

ఇంద్రియాతీతుడు, యింద్రినిగ్రహుడు, అసంగుడు అయిన బ్రహ్మజ్ఞాని మనోనిగ్రహముగలవాడు.

ఓమ్ నాదమందు బిందువ, బిందువయందు కళ, కళయందు

1 అకార ఉకార మకారము యీమూడుమాత్రకళలుకలసి ఓంకారం. ఈఓంకారమే ప్రణవం.

2 జ్ఞానశక్తి, యిశ్చాశక్తి, ఆదిశక్తి. వీనిగుణములు-

3 రజోగుణ, సత్వగుణ, తమోగుణములు. వీనికి అవస్థలు-

4 జాగ్రత్త, స్వప్న, సుషుప్తి అవస్థలు. వీనికి అధిదేవతలు-

5 విశ్వ, తైజస, ప్రాజ్ఞులు. వీనికి అండత్రయములు-

6 అండ, పిండ, బహ్మాండములు. వీనికి కళలు-

7 నాదు, బిందు, కళలు. వీనికి తత్వములు-

8 ఆత్మతత్వ, జీవతత్వ, బ్రహ్మతత్వం. వీనికి ఆనందములు-

9 బ్రహ్మనంద, నిర్విషయానంద, విషయానందములు. సదసత్తులు-

10 సత్తు, చిత్తు, ఆనందములు. వీనికి జీవత్రయములు-

11 జీవుడు, ఈశ్వరుడు, ఆత్మ. వీనికి దేహత్రయములు-

12 స్థూలదేహ, సూక్ష్మదేహ, కారణదేహములు. వీనికి తాపత్రయములు-

13 అధ్యాత్మ, అతిభౌతిక, అతిదైవికములు. వీనికి కర్మత్రయము-

14 పుణ్యకర్మ, పాపకర్మ, మిశ్రమ, కర్మములు. కాలత్రయములు-

15 భూత, భవిష్యద్, వర్తమానకాలములు. వీనికి లోకములు-

16 స్వర్గలోకము, పాతాళలోకము, మర్త్యలోకము. వీనికి పదవులు-

17 సాలోక్య, సామీప్య, సాయుజ్యములు. వీనికిఈశ్వరత్రయములు-

18 విరాట్టు, హిరణ్యగర్భ, అవ్యాకృతులు. వీనికి భక్తిత్రయములు-

19 బాహ్యభక్తి, ఏకాంతభక్తి, అనన్యభక్తి. అని వీనికి దీక్షాత్రయములు.

20 గురుదీక్ష, మాత్రదీక్ష, పదదీక్షత్రయములకు స్థానములు-

21 నాభిస్థానము, హృదయస్థానము, త్రికూటస్థానము. వీనికి నేత్రములు-

22 వామనేత్ర, దక్షిణనేత్ర, నాసాగ్రములు. వీనికి లక్ష్యములు-

23 అంతర్లక్ష్య, బాహ్యలక్ష్య, అంతరాంతరలక్ష్యములు. వీనికి జ్ఞానత్రయములు-

24 సుజ్ఞాన, విజ్ఞాన, ప్రజ్ఞానములు. వీనికి మండలత్రయములు.

25 సూర్యమండల, చంద్రమండల, అగ్నిమండలములు. వీనికి ముక్తిత్రయములు

26 జీవన్ముక్తి, క్రమముక్తి, విదేహముక్తి, వీనికి కామత్రయములు-

27 ధర్మ, అర్థము, కామము. వీనికి బుద్ధిత్రయములు-

28 స్వాతిక, రాజస, తామసములు. వీనికి దేవత్రయములు-

29 వసు, రుద్ర, ఆదిత్యులు. వీనికి విరక్తిత్రయములు-

30 ఐహిక, ఆముష్మిక, వైరాగ్యములు. వీనికి మతత్రయములు-

31 ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతము. వీనికియోగత్రయములు-

32 తారకయోగము, సాంఖ్యయోగము, అమనస్కయోగము. వీనికి పదత్రయములు-

33 తత్పద, త్వంపద, అశిపదములకు చైతన్యములు-

34 చైతన్యము, చేతనములు, శుద్ధచైతన్యము. వీనికి ఆత్మత్రయములు

35 జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ. వీనికి సమాధులు-

36 సవికల్పము, నిర్వికల్పము, నిర్బీజసమాధులు. వీనికి ఆశ్రమములు-

37 సన్యాసము, గృహస్థు, బ్రహ్మచర్యము. వీనికి లక్ష్యములు-

38 ద్రష్ట, దర్శన, దృశములు. వీనికి దృష్టులు-

39 వెలిచూపు, లోచూపు, అంతరచూపు. వీనికి త్రివిధప్రసాదములు

40 గురుపాదోదకం, గురుసుప్రసాదం, గురుపుచ్ఛిష్టం. వీనికి నిదిధ్యాసములు-

41 శ్రవణ, మనన, నిధిధ్యాసములు. వీనికి గుణత్రయములు-

42 సగుణము, నిర్గుణము, శుద్ధనిర్గుణం. వీనికి శాంతత్రయములు-

43 సత్యము, శాంతము, మౌనము. వీనికి రతిత్రయములు-

44 రతి, వుపరతి, సమరతులు. వీనికి అయిక్యత్రయములు-

45 ఆత్మైక్యము, శివజీవైక్యము, జీవబ్రహ్మైక్యము. వీనికి యోగత్రయములు—

46 జ్ఞానయోగం, భక్తియోగం, ఆత్మయోగం. వీనికిఆత్మత్రయములు

47 ఆత్మ, అనాత్మ, కేవలాత్మ. వీనికి గుణత్రయములు-

48 సగుణము, నిర్గుణము, శుద్ధనిర్గుణము. వీనికి రేతస్సులు-

49 వూర్ధ్వరేతస్సు, అధో రేతస్సు, ఆత్మరేతస్సు. వీనికి కూటత్రయములు-

50 కూటస్తుము, సాక్షి, ప్రత్యగాత్మ. వీనికి పైని త్రయములు లేవు.

ఈబాహ్యాంతరత్రిపుటుల కతీతమే పరబ్రహ్మము. నాకు గోచరించినంతవరకు వ్రాసితిని.

ఈబ్రహ్మగాయత్రి, మూలజ్ఞప్తి కళామాత్రస్వరూపంబైన త్రిగుణాత్మికమైన గాయత్రి మూలప్రకృతి. బ్రహ్మ గాయత్రిస్వరూపం. ఈరహస్యం గురురహస్యార్థపూర్వకముగా తన్ను తా దెలియవలెను. తెలిసి దెలియని చందమున దెలిసియుండవలెను. సద్గురునకు తనుమఃప్రాణపుష్పంబులచే పూజించి నిరంతరం ఆత్మైక్యానుసంధానంబున నిర్వికల్పసమాధిపరులైయుండవలెను.

సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

పిండోత్పత్తి సాంఖ్యయోగము.

—: పంచశిఖమహాఋషి జనకులవారికి పిండోత్పత్తి సాంఖ్యయోగము జెప్పుట :—

అది యెట్లనిన—

1 ప్రశ్న—తచ్ఛరీర బంధమోక్షంబు లెవ్విధంబున ప్రాప్తించు-1.

2 ప్రశ్న – జీవస్సశరీరసంబంధం బెట్లుంగి ప్రవర్తించు-

3 ప్రశ్న—జీవస్వరూపంబన నెద్ది-

4 ప్రశ్న—దేహస్వభావం బెట్లు- వివరింపుమని ప్రార్థించిన- యా పార్థివోత్తము వాక్యంబులాకర్ణించి హర్షోత్కర్ష మానసుండై అడిగితివి. వేద శాస్త్రసారాంశమైనదియు మహాపరమరహస్యమైనదియు- నగు ధర్మము- అర్థము, కామములను- నడుగుదురుగాని- నీభంగి మోక్షవిద్య అధ్యాత్మ విద్య అడుగరెవ్వరనిన వినుమని పంచశిఖమహాఋషిట్లనియె. పరంజ్యోతి స్వరూపుడై శుద్ధసత్వుడఖిలజగత్ కల్పనారక్షక సంహారకారణుడై- చిదాకారుడై. ఆదిమధ్యాంత మంగళదాయకుండై- అప్రమేయుండు- అభవుండు- ఆత్మస్వరూపుండు- అష్టమూర్తియై- యామహాపరమపురుషుని- యనగ పరమాత్మశక్తివలన అవయవములు పూర్ణమై వెలుంగుచుండ- యీ సకలభూత ప్రపంచంబు స్థావరంబులు జగంబులు జీవసంచయంతోగూడిన జీవాత్మ. పరమాత్మ- భేదంబులైయున్నను- భేదంబుసేయుట మర్యాదగాదు గావున- జీవాత్మ పరమాత్మలకు తన్నుతాదెలియుపర్యంతంబు భేదంబులై దోచుగాని- తన్నుతాదెలిసిన తానుతానైనపిమ్మట జీవాత్మ పరమాత్మలకు యించుకైన భేదంబులేదని జెప్పినంత—

అట్లగుటం జేసి యమ్మహాదేవుడైన యఖండతేజో మయాకారంబైన-
కేవలాత్మయందు (వటబీజమునందు వృక్షంబు వృద్ధిఁబొందినట్లు వటబీజన్యా
యంబున వహ్నియందు స్ఫులింగంబులు పొడమిన రీతిని యనగ అగ్ని
యందు వుష్ణశక్తివలెనే- పరమేశ్వరుని యంశభూతంబులైన జీవులని దెలి
యుము. ॥శృతి॥ బ్రహ్మణోః రవ్యక్తః అవ్యక్తాత్ మహతః మహతో అహం
కారః అహంకారాత్ పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యో పంచభూ
తాని — పంచభూతేభ్యో నిఖిలంజగత్ ॥శంకరభాష్యే॥ యతిపంచకమునం
దు యతోవాఇమానిభూతాని జాయంతే॥ ఏపరబ్రహ్మమునుండి ఈభూతము
లు పుట్టుచున్నవో అను మొదలవేదవాక్యములు బ్రహ్మమె జగత్తునకు
కారణమని జెప్పుటచేతను జీవాత్మకు యట్టిశక్తి లేకపోవుటచేతను యిద్దరకు
ఐక్యమెట్లు సిద్ధించును. సమాధానమేమనగ- త్రిగుణాత్మక అవిద్యాప్రతి
బింబ రూపుడగు జీవుడు నిరుపాధికబ్రహ్మంబునందు మాయాసంబాధమున
జీవస్వభావము ప్రసిద్ధంబయ్యె యట్టిజీవుండు శాంభవియోగమాయా మో
హితుడై యనాదికర్మవశమున జీవునిచేత సృజింపబడిన స్వప్నచైతన్యము
లెటుల నశ్వరమో యట్లే ఈశ్వరకల్పితమగు ప్రపంచమున్నైతము నశ్వర
ముగావున జీవబ్రహ్మలకు ఏకత్వము చెప్పుటచేత దోషమేమియు లేదు
గావున యీవిషయమునుగూర్చి శృతి ప్రమాణమున్నది. ఎట్లనిన శంకరభా
ష్యమందు యథాస్వప్న ప్రపంచోయం మయిమాయావిజృంభితః ఏవంజాగ్ర
త్ప్రపంచోపి మయిమాయా విజృంభితః॥ ఇత్యాది ప్రారబ్ధ మెవ్విధంబున
బ్రవర్తించు నెవ్విధంబున సచరాచరశరీరములెత్తి సుఖంబులు ఆత్మకులేకు
న్నను మహదహంకారభూతంబులైన కామ క్రోధ లోభ మోహ మద మా
త్సర్యంబులం బ్రమత్తులై పురాకృతంబున సుఖదుఃఖములం మునుంగు దో
షంబు లాత్మకు గలగనేరవు. విద్వాంసుండైన భూసురోత్తముండు సురాపా
నంబుచేసి నోడలెరుంగని చందంబున దుర్జయంబైన మూలప్రకృతివలననైన
భ్రాంతిజేసి జీవకోట్లు యశ్వమేధాది స్వకృతవిశేషంబుల స్వర్గంబును బ్రహ్మ
త్య మహాపాతకంబులన్ జేసి గర్భనరకంబు ననుభవింతురు. ఇట్లు సర్వప్ర
పంచము మిథ్యాభూతంబనియు నెరిగి అని ॥తత్ సృష్ట్వాతదేవానుప్రావిశత్॥
శృతివాక్యమునకు ప్రపంచమును సృజించి యాప్రపంచమునే ప్రవేశించెను
గావున ప్రత్యగాత్మయు సాక్షాత్తుగ పరబ్రహ్మస్వరూపుడుగాని వేరుగాదు.

జీవాత్మకు పరమాత్మకు నభేదముకావుననే తత్వమసి మున్నగు వేదవాక్యములు జీవభావముజెందినవానికే స్వభావసిద్ధమైన బ్రహ్మభావమును చెప్పుచున్నవి.

శంకరభాష్యం॥ బ్రహ్మైవాహం మిదం జగత్సకలం చిన్మాత్రవిస్తారితం సర్వంచైతదవిద్యయా త్రిగుణయా సేశం మయాకల్పితం ఇత్థంయస్య దృఢామతిస్సుఖతరే నిత్యేపరేనిర్మలే ఇత్యాది చైతన్యముతో నిండియున్నట్టియు జీవేశ్వరాదిభేదములుగల ఈప్రపంచమంతయు సత్వరజస్తమోగుణాత్మకమగు నవిద్యచేత నావలన కల్పింపబడినది. నేను నిర్మలమై పరబ్రహ్మమును అని ఈవిధముగా సుఖరూపముయున్నట్టియు నాశనములేనట్టియు స్వచ్ఛమైనట్టియు పరబ్రహ్మమునందు కల్పింపబడిన నామరూపాది బహువిధభేదములుగల ఈప్రపంచమంతయు చిద్రూపమైన బ్రహ్మయందు ఆరోపింపబడినదిగాని వాస్తవముగ ఈప్రపంచమనునది లేదు. అంతకు నధిష్ఠానభూతమగు బ్రహ్మముమాత్రమే సత్యముగాని మరివకవస్తువుగాదు. సత్వరజస్తమోగుణాత్మకమగు అవిద్యను సాధనముగాగ్రహించి నేనే యీప్రపంచమును గల్పించినాడను. జగత్తునకు నధిష్ఠానభూతమగు పరమాత్మయే నేను యనునట్టిబుద్ధి నిరతిశయానందరూపుడగు పరమాత్మయందు మోక్షేచ్ఛగలవానికి నిరతిశయానంద నిత్యశుద్ధస్వప్రకాశబ్రహ్మ విషయమైక్యానుసంధానముచేత ధృఢముగు మన్నదో యట్టివాడు నిత్యశుద్ధస్వరూపముగల పరబ్రహ్మమేయయి యుండెను. కావున జీవబ్రహ్మముల కభేదముసిద్ధించుచున్నది. ॥శృతి॥ శుక్తిరజితవత్॥ కొందరు ముత్తెపుచిప్పలయందు భ్రమచేత ఆరోపింపబడిన వెండివలె జగత్తుగూడా భ్రమచేత ఆరోపింపబడినది. వాస్తవముకాదు యండ్రు చెప్పెదరు. ఆవిషయము ప్రమాణముకాదు. ఏలననగా లోకమందు సార్థకమైన వ్యవహారాదికము క్రమముగ జరుగుచున్నది కావున ముత్తెపుచిప్ప వెండియని శుక్తిరజితదృష్టాంతముగా చెప్పగూడదనుయనే పూర్వపక్షమురాగ యీప్రపంచము ద్రష్టయగు పరబ్రహ్మమునందె యారోపింపబడినది. అద్వైతపరబ్రహ్మమునందు ద్వైతప్రపంచము నారోపింపబడినది గావున దృశ్యము మిథ్యయగుటచేతను ప్రపంచమునకు మిథ్యాత్వము సిద్ధించుచున్నది.

కావున సత్యజ్ఞానానందరూపమగు పరబ్రహ్మమె మిగులుచున్నదను విషయము నిశ్చయము. ॥శ్రీశంకరమనీషాపంచకం॥ శశ్వన్నశ్వరమేవవిశ్వమఖిలం నిశ్చిత్యవాచాగురోః నిత్యంబ్రహ్మనిరంతరం విమృశతా నిర్వ్యాజశాంతాత్మన భూతంభావిచదుష్కృతం ప్రదహతా సంవిన్మయేపావకే ప్రారబ్ధాయ సమర్పితం స్వవపురిత్యేషామనీషామమ—

భావార్థం॥ దృగ్గోచరమగు యఖిలప్రపంచము అనిత్యమే యనువిషయమును బాగుగనెరింగి సద్గురువాక్యముచేత నిత్యుడగు పరమాత్మనుగూర్చి విమర్శనాపూర్వకముగ నిరంతరము విచారణము సల్పుచు దంభదర్పాద్యసురవాసనలులేని మనస్సుగలవాడై జ్ఞానరూపమైన యగ్నియందు సంచితాగామికర్మరూపమగు సుకృత దుష్కృత రూపఫలములను దహించుకొనియుండునట్టి బ్రహ్మవేత్త తనదేహమును ప్రారబ్ధఫలము ననుభవించునిమిత్తము ధరియించియున్నాడని చెప్పియుండిరి. ఈశ్లోకమునందు పరబ్రహ్మమును నిత్యునిగా విశేషించి చెప్పియున్నారు. నిత్యుడనగా కాలత్రయమునందు వుండువాడని యర్థము. ప్రపంచము కాలత్రయములయందు వుండునదిగాదు. కావున యనిత్యమని అర్థము. ఇట్టిపరమాత్మనుగూర్చి నిరంతరము విమర్శింపవలయునని చెప్పుటచేత ॥పతంజలీయోగసూత్రములు యోగములందు చెప్పియున్నది. సతుదీర్ఘకాలనైరంతర్యసత్కారాసేవితో దృఢభూమిః॥ యని సూత్రార్థము నిచటగ్రహించునది. కాలత్రయమునందుండునట్టియు ప్రపంచాతీతముయునట్టియు సప్రకాశమైనట్టియు జ్ఞానరూపమును సర్వకాలానందస్వరూపమగు పరబ్రహ్మమె నేనను భావన—సకలవిధకర్మములను విముక్తముగా విడచి చిరకాలము విడువకచేసిన కర్మచేతగాని ధ్యానముచేతగాని కలుగదనియు ఆచార్యులవారు సూచించియున్నారు. పరబ్రహ్మమునుగూర్చి ॥వుపనిషత్॥ మనీషాపంచక సూత్రభాష్యము చెప్పుచున్నది. గావున—జీవస్వరూపంబుయొక్క నిజస్వరూపం బ్రహ్మస్వరూపమని ప్రమాణంబులచే చెప్పియున్నది.

ఈప్రపంచమునందు దేహస్వభావం బెవ్విధంబున ప్రవర్తిల్లు. పుడమియందు యీమర్త్యలోకంబున జరాయుజ అండ స్వేదద్భిజంబులు, జంగమంబులందు, పశు పక్షి మృగాది తిర్యగ్జంతువులకు అభివ్యక్తి లేకుండుటంజేసి యాపుణ్యపాపంబులం పొందవు. చతుర్విధజన్మంబులలోన జరాయుజంబు,

అముఖ్యంబు. అందు మానుష్యదేహంబు దుర్లభంబు. ధర్మార్థకామమోక్షం బులకు మానుషజన్మంబు కారణంబు కావున క్షితిమీద మదవతులు ప్రకృతి పురుషులు రుతువైన నానాళ్ళ వెనుక మజ్జనమాడి పురుషునిముఖము చూచుట యుత్తమధర్మం బని తరుణికి అన్యులనుజూచి అట్టి రూపవంతుడౌ పుత్రు డవస్యంబు గావున రతులు సంభ్రదు రట్టి సద్వ్రతము పదియారు దిన ములకు మదవతులకు రుతుకాల మని పెద్దలు చెప్పుదురు. బేసిదినమునను గర్భ మొదవిన తెరవబుట్టుచుండు. సరిదినంబున నిల్చిని పురుషుడౌను. మిశ్రి మవేళల పొందుగావింప నందుబుట్టి నొక్కటైతో డ్తోడ నపుంసకుడు పుట్టు ను. పదియారవదినమున స్త్రీకి గర్భమైన మానవపతియై పురుషసింహుండు. ఇది పరమరహస్యమంచు మహాఋషులు చెప్పుదురు.

కావున సృష్టిప్రకారంబు చెప్పెద నాకర్ణింపుము.

మరియు పురుషసింహునియొక్క వీర్యంబు హెచ్చిన పురుషుడై జన్మిం చును. తరుణిశోణితం బెచ్చిన స్త్రీయై బుట్టును. ప్రకృతిసరియైన సిఖండియై బుట్టును. కావున కుడిప్రక్క పురుషుండు మెసలును. వామభాగమునందు స్త్రీకి యిరువుగానుండును. ఆనట్టనడుమ బృహన్నల స్థానంబు. మగవానిని గనబోవు మగువలకు మదిపొడమిన కార్యాదిభావములకు స్త్రీయైన భయ ము, లజ్జయు దోచు. అపగిదిని రెండుభాగముల మిశ్రమగుణములను ప్రబలి యుండును. పుట్టి ఆగర్భమున నపుంసకుడు కారణములేక కార్యము గలుగదు గావున పురుషుండు తెలియక ప్రకృతిబొందు సమయమున శుక్లము భావమ న్మధకారమలొ నజాఠ భిన్నమైన సుషిస్థిత రక్తముగూడ యొక్కటై జేరును. సూక్ష్మచర్మమున భయముచేత స్త్రీగర్భమందు బిందురూపుడై ప్రవేశించి వటబీజమున వటవృక్షంబు బెరగనట్టు గర్భమందు ప్రవేశించి పెరుగు చుండెను.

అస్థిసంధులు మున్నూటపదిగలవు. రౌరవనరకంబులు, ప్రసవంబులు, శేచనంబులు, నలూకఖండంబులు, సముద్గమంబులు, మండలంబులు, శంఖం బులు, ఘాతంబులు, వాయసతుండంబునం బేరుకొన్న కీకసంబులు, గూడుకొ ని మూడుకోట్ల పదిలక్షలు రోమకూపంబులు విలసిల్లు. భువనత్రయంబున నట్టి శరీరముకన్న సారంబైన, శృతి॥ జ్ఞానంనరాణాం మధిశోవిశ్లేషః॥ పదా ర్థం బెయ్యది దేహాభిమానంబునం బట్టువడి సాహంకారులై ప్రాలుమాలి

మహాపాతకోప పాతకంబులు సేయుచున్న వారలిట్టి దేహలక్షణంబులు మోక్షాపేక్షగల మాన్యులకు గాని యన్యులకు ధన్యు లుపన్యసింపబోరు. మహాత్మా! నీకతంబున నిమ్మహనీయ రహస్యంబు, పరమరహస్యంబు ప్రకాశంబయ్యె. ౧౧౦ జీవస్వరూపం బన నెయ్యదియో నెరింగింపవలయు మహాత్మా యని వేడగ ౦=౧— నిరావరణభావార్థ సూత్రములు. శంకర భాష్యం! ద్వైతాద్వైతవినిర్ముక్తం పూర్ణబోధావశిష్యతే॥ నతిథిః నచవారః ననక్షత్రం నయోగో నకరణో నదేవో నభక్తిః ననియమో నాదిష్ఠానం కామో నచరాచరం నచరణం నకుక్షిః నశరీరో నత్యాగో నగ్రహణం నజపః నప రాయణం నపూజా నహోమో నకార్యం నయాత్రావలోకనం నవిధిః నిషే ధో నాభిమానః నదృశ్యం నవిశ్వం నలోకో నబంధుః నశత్రు నమిత్రం నబం ధమ్ తర్ముక్తిః నభావః నబంధనం నరాజయోగో నపితృకార్యం నసంవత్సరం నమాసో నస్నానం నసంధ్యా నకర్తా నబోధో నక్షేత్రం నక్షేత్రజ్ఞః నప్ర త్యగాత్మ నకూటస్థో నసాక్షీ నప్రకృతి నపురుషో నస్థానం నతేజో నతపః నపర్ నశిష్యః నప్రకాశం నదృష్టం నాంతరం నబహిర్స్వప్నం నజాగ్రన్న సుషుప్తిః నగోత్రం నకులం నశూన్యం సూన్యోత్కేనకంవదంతి త్కేనకం పసేత్ పసేత్ త్కేనకం శృణోతి త్కేనకం సర్వోపాస్థి విజానాతి భావాభావ వివర్జితః పరమాకాశః శివాదన్యంనకించన అత్యంతవివర్థితశ్శివః ఆదిమధ్యాం తరహితః శ్శివహ సఏకానిత్యః అకాలసమద్వయం వాచారంభణం వికారో నామధేయం కాలత్రయాబాధ్యస్సఏకోశ్శివః॥

ఇట్టి శృతిప్రమాణములు చెప్పుచున్నవి. జీవాత్మయే పరమాత్మ. జీవాత్మయే తన్ను తా దెలసి తాను తానై తాను జీవుడుగాడని నేతినేతిత్త్వై శృతిః శృతి॥ నేతినేతీతినేతీతి శేషితంపూర్ణముచ్యతే పూర్ణమదః పూర్ణ మిదం పూర్ణాత్పూర్ణముదీర్యతే పూర్ణశ్యపూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే—ఇత్యాదిప్రమాణములు జెప్పుచున్నవి. కాబట్టి జీవాత్మయే పర మాత్మ. ఎట్టులనిన నిరహంకారుండు, చిన్మయాత్ముడు, సదానిర్వాణసంధా యకుండు, తేజోమయాకారుండు, మహాయోగానురక్తుండు, పరిపూర్ణానంద భావుండు, జగత్కళ్యాణపాలీనుడై యాడించువాడు దానై యాడెడువాడును దానేయై సకలార్థమునకు సర్వసాక్షియైన దానై సర్వము తానై యుండు పరమాత్మ జగముల యోనిబీజమాత్ర ప్రధానుడై అచ్యుతుడై అవ్యయుడై

శక్తిసహితుడై యఖిలలోకాధినాయకుండైన పరమేశ్వరుడు తనమాయ దాటగల శక్యమే మానవులకు గావున సుశీయాత్మునకు యెందునను మోక్షంబులేదు గావున దేహాభిమాన మెల్లయు వదలి తాను జీవుడుగాడని నిశ్చయించుకొని తా సర్వసాక్షియైన పరమాత్మనని తానే దలచిన వేదాంతశాస్త్రములుగల తత్వజ్ఞాన మొదవెనేని వానికే గల్గు మోక్షసామ్రాజ్యపదము.

సంసారబంధంబు సమసిపోయిన మనుజునకు విదేహకైవల్యప్రాప్తి గల్గునని దేహాభిమానకర్మబంధంబు డెగిపోయిన మానవునకు జీవన్ముక్తిగలుగుననియు సకల సంశయములును సమసిపోయినగాని దుఃఖప్రారబ్ధంబు దగ్ధమై లింగదేహభంగమగును.

తాపత్రయంబులు చల్లారితేగాని చిత్తవిశ్రాంతిమార్గము గలుగుచుండును. కాబట్టి నిర్మలాద్వైతభావన యనుభవముగలిగియుండు మోక్షేచ్ఛగలవారలకు కేవలానందభావనికేతనంబునొంది అరూఢనిర్వికల్పపూర్ణసమాధిపరుండైయున్న విదేహకైవల్యమోక్షప్రాప్తి గలుగునని శృతి స్మృతి ఉపనిషత్ భాష్యములు చెప్పుచున్నవి.

గర్భమందుండు జీవుని దేహాభివృద్ధి యెట్లులనిన—

ప్రథమమాసమందు పదునైన బుగ్బుదభాతిగనుండును. నాల్గవపక్షమునకు అనగ ద్వితీయమాసమునకు పిండరూపమగుచు పెంపొందుచుండును. తృతీయమాసమునకు అవయవములు పుట్టుచుండును. చతుర్థమాసమందు చరణంబులు, హస్తంబులు, గళంబులు, గర్ణయుగంబులు, జిహ్వయు, ముక్కును సంభవించును. ఆకాలములోన జీవులకు అప్పుడు కొంత విచారబుద్ధి దుఃఖాలయమైన గర్భగోళమందు నాపదబొందలుచు వేదనబొందుచుండ పంచమమాసంబున మనస్సు అధికస్ఫురణజెందు. షణ్మాసమున మాంసరక్తంబున నరములెముకలు, నఖములు, జనితములగు రోమములును గలుగును. సప్తమమాసంబున బలము, వర్ణము గలిగియుండును. ఈసప్తమమాసమందు వివేకముగలిగి గర్భనరక మనుభవించి వేదనలను బొందుచుండును. తల్లియొక్క జఠరాగ్నివలన యాతనువుదూలి పక్కటెముకలు రంపాలపగది సోకుచుండగ శోణితము జీము గోరులుచు సూక్ష్మమైన క్రిమిచయంబువలె ముండ్లవలె మేను నిశిగి నలిగి మలమూత్రపైత్యరసముల దులదూగుచు దుఃఖాంపుచు చేతులు మూసుకొని పదములసందున కేలుమోడ్చి మునుకుచునుండె.

ఎట్లనిన తాబేలువలె నుండును. తల్లిగర్భమునందుండి చదివిన చదువు ఆవేళ దలపోయు. పూర్వజన్మ వ్యాపారములు గొన్ని దుఃఖావేశంబున మున్నుబొందు గర్భనరకప్రారంభదుర్గంధబాధావిస్ఫూర్తి బాహుళ్యమై ఆమీఁద మహాఘోరమైన భారోపద్రవ మొందజేయుట, ప్రారబ్ధసంబంధంబులు, ప్రారబ్ధం భోగతోనస్యేత్ — యాగర్భగోళమందున్న జీవుడు ఆకాలంబున నీవు నేను మతిలో అన్యోన్యప్రీతిగా — జీవుడు దుఃఖప్రారబ్ధం యనుభవించుచుండుట, అని శోకింపుచు దైనమూభయాది దుఃఖ గర్భవేదన దుఃఖంబు మాన నుపాయంబైన గర్భంబునొదవ భద్రమైయున్న పానంబుజేయు రక్తంబు తజ్జీవునకు జీవనంబు తన్నిమిత్తమునగదా మాతృగర్భమందు జంచలత్వంబున ప్రాప్తించు. ఆకాలంబున బీడితాంగుడై మావిచేత బాదవంగబడి యంత మొదలులేక ప్రాణములులేనివానివలె వైభవముగాంచి జనని భక్షించుచున్న రసంబు హృదయనాడీముఖమున దిగజారి నాభిచెంత బొందుకతనమున అనగ తల్లి భుజించిన పదార్థములయొక్క సారమువలన బ్రతికి విస్ఫూర్తిగలిగి తెలివిగలిగి అంత నవమాసమున ప్రసూతిసమయంబున బవనవశంబున కకత్రియంబుల విముక్తుండై కుక్షిమార్గంబున వెలువడి మేధోరుధిరపిక్తాంగుడై దుఃఖింపుచు యధోముఖంబున సూక్ష్మద్వారంబున వెలువడి జంత్రపుసూత్రమువలన దప్పిజారిన బొమ్మవిధమున భూపతనంబైన పూర్వజ్ఞానం బంతయు మరచి సారమేయబిడాల జంతుసంతాన దంష్ట్రలబాలు పడకుండ దండహస్తులచేత రక్షితుండై తన్ను నెరుంగక దనుజుం గనుంగొని జనకుండని దలంచుచు మోహినీభూతుండై బొడగట్టిన జననియని భావింపుచు శోణితంబుల జ్ఞానము లపోలిక ద్రాపుటంజేసి దీర్ఘనష్టంబులని ఆర్యులు జెప్పుదురు.

దేహంబునందుగల నాడులు శ్లేష్మవిదితంబులైయుండు నట్లు గావున సుషుమ్నానాళమందు శ్లేష్మపూరంబు నిర్యాణంబగు నందొక్క సువ్రతము లాడ శక్తిలేదు. దానం జేసిగదా గర్భస్థుండగు జీవుండు గర్భగోళంబున రోదనముజేయ సమర్థంబుగాక యివ్విధంబున మూఢభావంబున బాల్యయౌవన కౌమారంబులు గడచినపిమ్మట యవ్వానెకనిద్రితుండై భద్రేభయానలను గాంక్షింపుచు మన్మథజ్వర విహ్వలుడై వృధాయాసంబున గొంతకాలంబు తరించినయంతరంబున సంసారమోహపాశములం గట్టుబడి యీషణత్రయబాధితుండై వ్యర్థంబులగు కుటుంబపోషణార్థంబుగ సకలమాయోపాయం

బుల సంశయంబుల బరిభ్రమించుచు గొన్నివత్సరంబులు జనినమీదట జరాభారంబువచ్చిన భ్రాంతికి మూలంబై సంతాపించుచు సర్వేంద్రియసాంద్రవిలాసంబుదప్పి శ్లేష్మవాతాది ఘోరరోగపీడితుండై ప్రాణావసానకాలంబున విహంగపుంగవుచేత గ్రహింపబడిన భుజంగంబు తెరంగున మృత్యువుచేత ప్రాణంబులు గ్రహింపబడి వృక్షంబాశ్రయించిన పక్షులు వృక్షములు విడచి తమతమ తోవలం బోవురీతి దేహంబుదిగనాడి పన్నగంబు కుబుసమువిడచిం మాట్కి స్వచ్ఛంబగుభాతి యాతన, తనువుదాల్చిన యాజీవునికి కర్మశేషవబున యమలోకమనే గర్భనరకంబులోనికి వచ్చి గర్భనరకంబు లనుభవించి ప్రాణంబులు దేహంబులబాయక కులాలచక్రంబువలె అనగ కుమ్మరసానవలె మగ్గములో కండెవలె శిథిలవస్త్రముల విడచి నూతనవస్త్రములు ధరించినట్లుగా తేజోబిందూపనిషత్॥ చిదేవదేహశ్చిదిమేవలోకాః చ్ఛిదేవభూతాని చ్ఛిదేంద్రియాణి కర్తాచిదంతః కరణంచిదేవ చ్ఛిదేవసర్వం పరమాత్మమేకం॥ యనునట్లు,

ఈజీవునకు సంజీవియనే గాలి యనగ పునరావృత్తియనే జన్మకు కారణంబై పూర్వజన్మవాసనకర్మ బనే సంజీవియనే గాలి తగిలి పునర్జన్మం బెత్తుచుండిరి. ఈజననమరణములు అనాదికల్పితంబులని తెలియందగును. దీనికి బీజము, జన్మము. జన్మమునకు బీజము, కర్మము. కర్మమునకు బీజము, కోరిక. కోరికకు బీజము, మరణము. మరణమునకు బీజము, వృద్ధిపొందుట సిద్ధంబగును. మహావ్యాఘ్రరూపమైన యనాది పరమేశ్వరుండైన జగద్గురుంను తప్ప తక్కినవారలు యెరుంగ శక్యంబుగాదు. పరమేశ్వరుండు తేజోమయాకారుండు యఖండజ్యోతిరానందస్వరూపుడైన సనాతనుండు బ్రహ్మమయుండు. అట్టి పరమాత్మ నిర్వికల్పు డనంతుండు నిర్లేపుకు యార్యుండు యప్రమేయుండు అమలభావుండు సచ్చిదానందవిగ్రహుండు.

శృతి॥ నిరాలంబసూత్రములు॥ అథతః నిరంజనం నిరామయం సర్వగత మస్థూల మణన్మ మదీర్ఘ మతిర్య గూర్ధ్వ మతర్క్య మనిర్వచనీయ పరమాకాశమలక్షణ మభవం శివ ఏకోవశిష్యతే॥ ఇత్యాది సూత్రములు.

బ్రహ్మసూత్రములు॥ అథ శివఏవసనాతనం బ్రహ్మభగవానచలఏవ సత్యం నిరంజనం నిర్వికల్పం నిరింద్రం పరాత్పరం బాహ్యముపైతివిద్వాక్ ఇత్యాది బ్రహ్మసూత్రాణి॥ భావార్థదీపికాసూత్రః॥ అవేద్య మసంగ మభా

ధ్య మబోధ్యమలక్ష్యమకర్మ మప్రమేయమద్వయ మనిష్క్రియ పరమాకా శమచలం సర్వదా భాతిపూర్ణం" ఇత్యాది సూత్రభాష్యములు॥ బ్రహ్మసూత్రములు భావార్థసూత్రములు మొదలైనవి పరబ్రహ్మనుగురించి చెప్పుచున్నవి. అట్టి పరబ్రహ్మమందు విద్యుచ్ఛక్తి ఆద్యస్ఫూర్తి యనగ అణిమూలజ్ఞప్తి కళామాత్రశరీరంబనే యనాది త్రిగుణాత్మికమైన మూలప్రకృత్తి శోభిల్లుచున్నది. ఆ దృష్టాంతము లన్నియు మునుపే చెప్పియున్నవి. అదిగాక పరమేశ్వరుని మాయవాగ్బద్ధుల కలవిగాదు. కావున పెద్దలైనవారు పెంపుగా జెప్పినట్టి రాజతారకసాంఖ్యసంధులన్ని రాజసంబును సత్వంబు తామసంబును వరుసగ యివిమూడు సంజ్ఞలను గుణములును వాటిలక్షణములను వరుసగ వినుమనిన సత్వగుణంబు విజ్ఞానంబునకు స్ఫటికవర్ణమై శుభ్రమై యాస్పదమై ప్రకాశించుచుండు.

తామసంబు జడప్రధానమై కోపోద్రేకమై యహంకారమై నలుపు వర్ణమై అనగ శ్యామలవర్ణమై ప్రబలియుండి సౌఖ్యసుజ్ఞాన భాస్వద్భాసనుందకజనము లజ్ఞానభాజనంబులు నిజముగా నొక్క పురుషుండు నియతిదప్పి చిత్ప్రకాశుడై మోక్షసామ్రాజ్యుడై ప్రకాశించె. రాజసంబు పాంచభౌతిక మఖిలప్రపంచమగుచు దాని నెరింగింతు ననిన దేహస్వభావం బెట్టులనిన తల్లిదండ్రులు భక్షింపందగిన యన్నపానరసమున శోణితపరవశముగ దేహము సృష్టిమై తండ్రియొక్క కితమున గలుగు మజ్జయును గ్రోలు యెముకలును.

ఎట్టులనిన శ్రోత్రతక్కు చక్షు జింహ్వ ఘ్రాణంబులు యైదును శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు యైదును వాక్కు, పాణి, పాద, పాయు, యుపస్థలు యైదున్ను, మనో, బుద్ధి, చిత్త, హంకార, జ్ఞాతలు యైదున్ను, వ్యానో, పాన, సమాన, ప్రాణ, వుదానములు యైదున్ను, ఐదైదులు యిరువది యైయిదు తత్వములున్ను కలసి కలదై ప్రపంచంబాయెను యనగ విశ్వరూపంబాయెను.

త్రిగుణభేదంబైన మూలప్రకృత్తియని జెప్పబడును. సత్వగుణంబున పరిశుద్ధగుణంబును ప్రసన్నత్వంబును నారోగ్యమును బుట్టెను. రాజసగుణమున రాజసభావంబు బుట్టెను. కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులు తామసభావంబున బుట్టెను. దీనివలననే ఆలస్యంబును, నిద్రయు బ్రమాదంబును, వంచనగుణము మొదలైనవి బుట్టెను. శరీరము పాంచభౌతి

కంబు గావున యందుబుట్టిన గుణంబులు అంతఃకరణముచేత పరితపింపంబడు చున్నవి. అవి కర్మేంద్రియములవలన వినంబడు శబ్దం, ఆకాశమువలన బుట్టెను. తద్బలముగూడుకొని ఆకాశమువలన వాయువు పుట్టెను. వాయువు స్పర్శముగావున అందు త్వగింద్రియము పుట్టెను. ఎగయుట, బడుట, చచ్చుట, పోవుట, మునుంగుట నివి వాయునగుణములు. ప్రాణాపాన వ్యానోదాన సమానసప్రాణములు. పంచప్రాణంబులు నాగ, కూర్మ, కుకుర, దేవదత్త ధనంజయము లనెడి మొదలైన దశవిధవాయువులందు. ప్రాణవాయువు ముఖ్యంబు యని చెప్పంబడు. కంఠగోళమునకు కింద, నాభి, ప్రదేశమునకు మీద సంచరించు నాశికారంధ్రములు. నాభికుహరమునందు హృత్పద్మమున వ్యాపించియుండునది గదా భాషాశక్తికి మూలకారణము నపానవాయువు గుదస్థానమునందు మేఢ్రస్థానమున కటిస్థలమున జంఘాయుగమున జఠరనాభి ప్రదేశమున వృషణముల నూరుప్రదేశంబుల హరించుచున్నది. మలమూత్ర వీర్య విసర్జనమునకు ప్రధానము వ్యానవాయువు. దృక్ఘ్రాణము కర్ణరంధ్రముల మెలంగి ప్రాణాపానవ్యాపారముల గూడియుండు. ఆమూడు వాయువులు నేకభాగముగ సమానవాయువు జఠరాగ్ని సహచరత్వము గైకొని యన్నపానాదిరసము దేహమందు సమముగా పంచిపెట్టును. సర్వనాడీరూపంబుల దిరుగాడు నుదానవాయువు కరచరణాద్యవయవములు జరించుచు తృష్ణా క్షుధావ్యధలు మొదలైనవి పుట్టించు చర్మరోమ రక్తమాంస మేధాస్థి మజ్జాది సప్తధాతువులుయందు నుపరివాయువులయందు విహరించియుండు పావకులవలన రూపవ్యక్తి దీప్తశక్తి ప్రకాశము శౌర్యరూఢి తేజోవిలాసము ధీవిశేషము సూక్ష్మభావము కోపము ప్రబలుచుండును. అకల్పితము జింహ్వాయును శైత్యమును శరీరద్రవమును ఘ్రాణంబు గంధంబు గౌరవధైర్యము లివి భూమిగణంబులని రెరుగవలయును. తత్వములలోన పృధివితత్వము ప్రధాన భూతం. అదిగదా సస్యములకెల్ల నాలయంబు. దానబుట్టిన సమస్తవస్తువులు మానవులకు జీవనోపాయములు సుమీ యని చెప్పంబడియె. కావున పృథ్వీ భూతము కేవలము ముఖ్యంబు. మహానుభావులు గీర్తింతురు. త్వగాదితావులు ఆవిర్భావంబు జెందు. పుడమిని జఠరవహ్నివలన జంతువులు భక్షింపబడియున్న అంత్యభాగమగుచుండ పక్వమై బరగుచుండు. పంకంబురీషమై గర్భగోళమందుండును. అన్నసారంబు మధ్యాంశమాయె. మాంసమువలన సూక్ష్మాంశ

మున మనంబాయెగాన యన్నమయమని మనస్సు బ్రఖ్యాతినొందును. ఆహారంబు మూత్రమైయుండు. అందు మధ్యాంశము రక్తమాయె. దాని సూక్ష్మభాగంబు ప్రాణమాయె కావున ప్రాణంబు భువనాత్మకంబనంగ మాన్యులు యెన్నుదురు. పెద్దల సమ్మతముగ అగ్నికనిష్టమాయె. నగశల్యములు మధ్యభాగంబులు మజ్జయొదవె. సూక్ష్మభాగమున వాస్ఫురణోద్భవంబయ్యె. అట్లుగావున తేజస్సు అఖిలలోకములకు భిన్నాత్మకమని చెప్పబడును. శోణితంబున కీకసములుగల్గె. అందు మజ్జయు బుట్టె. కొవ్వున సుసనంబున నరములయ్యె మరియు,

దేహస్వభావం బెట్లు ప్రవర్తిల్లు.

శరీరము పదిదోసిళ్ల జలంబును, 7 దోసిళ్ళ పురీషంబును, 6 దోసిళ్ళ శ్లేష్మంబును, 5 దోసిళ్ళ పైత్యంబును, 4 దోసిళ్ళ మూత్రంబును, 3 దోసిళ్ళ మజ్జయు, 2 దోసిళ్ళ మేధఃపంకంబును, సర్ద్రాజని శుక్లంబును గలదు. తద్వీర్యంబుగదా దేహంబునకు మూలంబు. అదియుంగాక జలంబు రుచికరంబులు దగుణంబులు నవకంబున చతుర్విధంబులైన షష్టిశతత్రయ శల్యంబులు గలిగియుండునని బుధోత్తములు చెప్పుదురు.

కాబట్టి యట్టి వివేకజ్ఞానసంపన్నులు తన్మధ్యమందు అనగా హృదయపీఠమునందు తేజోమయాకారమైన పరమేశ్వరుని ధ్యానానుష్టాన యోగధారణ ఆత్మవిచారణ జీవబ్రహ్మైక యమనస్కరాజయోగసంధానంబు జేయుచు జననమరణభ్రాంతి రహితనిరాలంబ చిత్తవిశ్రాంతి మోక్షకైవల్యపదమునొందుదురు. కావున ధీనిధులైన మహాత్ములు యీ ఆత్మతత్వము నెరింగి స్వయం తారతీతిపరాత్పరంతారయని తాను తరించి యితరులను తరింపుజేయు మహాత్ములు యిహపరసౌఖ్య విరాగములనుబొంది నిర్వికల్పసమాధినిష్టాగరిష్ఠులై యుందురు.

సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము

షడాధారయోగవివరము.

—(త్రితలుడనే ఋషి భాగీరథునకు షడాధారయోగము బోధించుట.)—

1 మూలాధారకమలం స్థూలశరీరమునందు గుదస్థానమునకంటె రెండంగుళములు మీదను, లింగస్థానమునకంటె రెండంగుళముల క్రిందను, అగ్రకోణము అధోముఖముగాగ △ మూడుకోణంబులతో శరీరమునకు మధ్యను మూలాధారచక్రమున్నది. అందు □ నాలుగుదళములుగల కమలముండును. వ శ ష స అనెడు నాలుగును బీజములు. ఈకమలమున కధిపతియగు గణపతికి అజపాగాయత్రిమంత్రజపమున 600 హంసలు సమర్పింపబడును. ఇది పృథ్వికి స్థానముగాన దీనికిని ముక్కునకున్ను సంబాధమున్నది. ఇది మలవిసర్జనకు గారణము. △ మనోనేత్రమును అనగ త్రినేత్రమందు మూలాధారం రక్తవర్ణం పృథివితత్వం గణపతి అధిదేవత.

2 స్వాధిష్ఠానకమలం మూత్రద్వారమునందు ఆరుదళములుగల కమలముండును. బ భ మ య ర ల అనెడు నారును బీజములు 6 కోణములు గలది. ఈకమలములకు నధిపతియగు సరస్వతితో గూడియుండు బ్రహ్మకు అజపాగాయత్రిమంత్రజపమున 6,000 హంసలు సమర్పింపబడును. ఇది జలస్థానము సృష్టిస్థానము గాన దీనికిని నాలుకకున్ను సంబాధమున్నది. ఇది మూత్రవిసర్జనకున్ను శుక్లశోణితములకున్ను విసర్జనకును కారణము దీనినే పద్మగర్భమని జెప్పబడును. దీనినే జఠరగర్భమనియు అధోమండలీయనియు జెప్పబడును

3 మణిపూరకకమలమ్ము నాభియందు పదిదళములుగల కమలముండును. డ ఢ ణ త థ ద ధ న ప ఫ అనెడు పదియును బీజములుండును. ఈకమలమున కధిపతియగు లక్ష్మితోఁగూడియుండు విష్ణువునకు అజపాగాయత్రి మంత్రజపమున 6,000 హంసలు సమర్పింపబడును. ఇది అగ్నికి స్థానము గాన దీనికి కన్నులకును సంబంధమున్నది. ఇందలి యగ్ని భుజించిన సమస్తపదార్థముల్లను జీర్ణము చేయును. ఇదియే చిత్తమునకు స్థానము.

4 అనాహత కమలము వక్షస్థలమునందు రొమ్ము యెముకకును వీణాదండమునకును మధ్యనుండెడి హృత్పద్మము. ఇది పన్నెండు దళములుగల కమలము క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ అనెడి పన్నెండు బీజములు యీకమలమున కధిపతియగుపార్వతితోఁగూడియుండు రుద్రునకు అజపాగాయత్రిమంత్రజపమున 6,000 హంసలు సమర్పింపబడును. ఇది వాయువునకు స్థానము గాన దీనికి త్వగింద్రియమునకును సంబంధమున్నది. ఇది ప్రాణవాయువు సంచారమునకును అహంకారమునకును స్థానము.

శృతి॥ తైత్తిరీయోపనిషత్తు। పద్మకోశప్రతీకాశం హృదయంచాప్యధోముఖం అధోనిష్ట్యావితస్త్యాంతు నాభ్యాముపరితిష్ఠతి హృదయం తద్విజానీయాద్విశ్వస్యాయతనంమహత్॥ అనగ కంఠమునకు క్రిందుగను బొడ్డునకు జానెడుమీదుగనుండి యధోముఖముగ వ్రేలాడు మాంసపిండమగు హృత్పద్మమందు పరమాత్మ యున్నాడు. ఉత్తరగీత॥ అనాహతస్య శబ్దస్య తస్యశబ్దస్య యోధ్వనిః ధ్వనేరంతర్గతం జ్యోతిర్జ్యోతి రంతర్గతంమనః తన్మనోవిలయం యాతి తద్విష్ణోః పరమంపదం కొట్టబడకయే మ్రోగుచుండెడు అనాహతమందు శబ్దము పుట్టును. ఆధ్వనియందు వెలుగును, ఆవెలుగునందు మనస్సును యున్నవి. మనోలీనమైనచో ముక్తిగలుగును. దీనినే అమనస్కమనియును చెప్పుదురు.

మనస్సు స్వాధీనము చేసుకొనుటకు మునుముందుగా అనాహతమందు దృష్టినిలిపినచో శబ్దమంతయు నణగి ప్రణవనాదము ధ్వని వినబడును. అట్లు అభ్యాసం చేయంజేయను ప్రణవనాదము తగ్గి స్వప్రకాశము కనబడును. దీనినే ఆత్మజ్యోతియని చెప్పుదురు. పిమ్మట హిరణ్మయకోశమగు మనస్సు యొక్క నిజమగు స్వరూపము తెలియును. అప్పటికిని స్వాతిశా అహంకారముండును. మనస్సు పరబ్రహ్మమును జూడలేకపోయినను పరబ్రహ్మముం దైక్య

మగును. ఈచక్రమందు గొట్టబడకయే దశవిధప్రణవనాదములు మ్రోగు చుండును గనుక యీచక్రము అనాహతచక్రమని శాస్త్రములు చెప్పుచున్న వి. ఈనాదానుభవము మూలాధారమునుండి హృదయమున బుట్టిన సంగీత ధ్వని పూర్ధ్వకుండలీయోగముచేత నాదబ్రహ్మమును లేపి యానందమును బొందవలయును. ఇది లోపాముద్రాయోగముచేత తనలో తానే చూడవల యును. ఇదే తారకయోగమని శాస్త్రము చెప్పుచున్నది.

5 విశుద్ధకమలము అనగ పదియారుదళములుగల కమలముండును. అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః అనెడి పదునారు బీజములు యీకమలమున కధిపతియగు నీశ్వరునకు అజపాగాయత్రి మంత్రజపమున 1,000 హంసలు సమర్పింపబడును. ఇది ఆకాశ హంసము గాన చెవులతో సంబంధము గలిగియుండును. ఇదియే మనస్సునకు స్థానము. సమస్తభూతములయందుండెడి ఆత్మస్వరూపమే శ్రీకృష్ణుడనియు, నాకృష్ణుడే సహస్రారమందుండుననియు విశుద్ధచక్రంబునందలి పదియారుదళంబులును వీక్షించుచుండుననియు పదహారుదళంబులే పదహారువేల గోపికలనియు నీవీక్ష ణమువలననే కృష్ణుడు గోపికలతో బొందెననియును నాకృష్ణుడు అస్ఖలితు డనియు బ్రహ్మచారియనియు సదోపవాసియనియు చెప్పుదురు. కావున ఇంద్రియములనెడి గోపికలకు తన జ్ఞానస్వరూపుడైన కృష్ణునియొక్క సాన్ని ధ్యముచే పరమానందమును గలిగించును. బ్రహ్మదండియనెడి వృక్షశాఖ నాశ్రయించియున్న మూలాధారము మొదలగు షట్కమలములనెడు కోయి లలు సంతోషముతో మారుపల్కునట్లు చేయుచు మూలాధారచక్రమునందు అధోకుండలియు గలదని యోగులు చెప్పుదురు. వీనినిగూర్చికూడ ముందు ముందు వివరింపబడును. ఇచ్చట మాత్రము కుండలీశబ్దమునకు సర్పమని యర్థము కావున యోగులుకూడ నీకుండలి సర్పస్వరూపము లేయని చెప్పి యుండుటచేతను కుండలీంద్రుండు అని సర్పరాజు అని కవి చెప్పియున్నాడు. పూర్ధ్వకుండలి యధఃకుండలియునను నాగేంద్రునకు స్వాయముగనే పడగ విప్పి యాడునంత ప్రమోదమును జనింపజేయుచు జ్ఞానరూపుడైన అనగా పర బ్రహ్మరూపమును శ్రీకృష్ణుండు భ్రూమధ్యభాగమనెడు బృందావనమునజేరి ప్రాణము మనస్సు అనెడు రెండుచేతులతో సుషుమ్నానాడియను వేణువును బట్టుకొని గానముచేసెనో యనునట్లు ప్రణవనాదము పిదప వేణునాదరూప

ముతో ప్రకాశించుచుండును. కావున —

6 ఆజ్ఞానచక్రమనగ భ్రూమధ్యమునందు రెండుదళములుగల కమల ముండును. హం క్షం అనునవి బీజములు. శ్రుతి॥ హం క్షం త్యక్షరసంయుక్తం వర్తతేవాయుమండలం॥ యీకమలమున కధిపతియగు సదాశివునకు నజపా గాయత్రిమంత్రజపము 1,000 హంసలు సమర్పింపబడును. ఇది బుద్ధికి స్థానము. మనస్సు కంఠము స్థానమైనను సకలేంద్రియవ్యాపారములు చేయుటయందు ఆజ్ఞాచక్రమునకు వచ్చును గనుక మనస్సునకు విషయములగు సంకల్ప వికల్పములే యీచక్రమునకు రెండుదళములని చెప్పబడును. మొదటి అయిదు చక్రములందు హఠయోగులు క్రమక్రమముగ మనస్సు నిలిపి వాయువు నిరోధము జేసి అభ్యసించెదరు. రాజయోగులు ఆజ్ఞాచక్రమున సహస్రారచక్రములందు అభ్యాసము చేసెదరు. ఇదియే ముక్తికాంతకు స్థానము. ఇచ్చట ముక్తికాంత లేక, జ్ఞానకాంత లేక, వాక్తికాంతతో సంయోగమే జీవన్ముక్తి. ఇదియే శివజీవైక్యము. దీనినే త్రినేత్ర మని చెప్పుదురు.

భ్రూమధ్య మనే త్రినేత్రమందు జ్యోతిర్మయాకారముగ ప్రకాశించే కళాస్వరూపమే ముక్తికాంత. ఆముక్తికాంత అనేక చిత్కళాసమూహముల చేత ప్రకాశించుచున్నదియు చంద్రోదయకాలమందు అనగ పున్నమవెన్నెల బైలుయందు యిట్లు చంద్రోదయకాలమప్పుడు నీవు సుషుమ్నయనెడు అంతఃపురమునుజేరి యచ్చట తురీయావస్థ మనోలయము యనెడు శయ్యపై బరుండును. అప్పుడు జీవరూపుడగు హంసయనే పక్షియే వాహనముగా గలిగి లేక హంస పక్షివలె గమనాగమనములు గలదియు ఇతరులు చూచుటకు గూడ నశక్యమైన దివ్యతేజస్సుగలదియు మూలాధారచక్రమనెడు నందియములతోను స్వాధిష్ఠానమనెడు వడ్డాణముతోను మణిపూరకమనెడు మొలనూలుతోను కంఠమందు విశుద్ధచక్రమనెడు మంగళసూత్రముతోను భ్రూమధ్యమునందు రెండుదళములుగల యాజ్ఞాచక్రమనెడు రావిరేకతోను ప్రకాశించునదియు ప్రత్యక్షములగు సూర్యచంద్రమండలములే కర్ణభూషణములుగాను గలదియును మిగుల ప్రకాశించుచున్న మెరుపుతీగవంటి దేహముగలదియు రజస్తమోగుణసంపర్కములేని శుద్ధసత్వమనెడు శుభ్రవస్త్రమును ధరించినదియు సత్యజ్ఞానానందములే స్వరూపములుగా గలదియును ముక్తికాంత భార్యయై నిన్ను జేరును. నీవు రాజయోగము జ్ఞానము అను హస్తములచేత

నాయువతిని గాఢాలింగనము చేసికొని దశవిధప్రణవనాదములే అంతరింద్రియములుగాను మొదలగు భూషణములు నాదములుగాను కంఠధ్వని మణితము మొదలగు నితరధ్వనులుగాను వెలుగుచుండును. బ్రహ్మవిచారణవలన జనించిన యపరోక్షానుభవమువలన కలిగిన బ్రహ్మానందమనెడు అధరామృతమును పానముచేయుచు రతిక్రీడలందేలుచు బ్రహ్మైక్యసమాధినుండును. అప్పుడు చిత్తశాంతియనెడు యొడలెల్ల చమట నాక్రమించును. మరియు మిగుల జాగరూకులై శ్రేష్ఠులగు ముహ్రిలక్ష్యుకుదు నానిజామదృష్టిని వాక్కును మనస్సును మనోగతములగు వాసనలను జ్ఞానమును వీని నన్నిటిని నొక్కటిగాజేసి యాముక్తికాంతయొక్క మనస్సును నీమనస్సును నొక్కటియై యొప్పారు నధికమై సాటిలేనిదైయున్న చిత్తశాంతియనెడు రతిసుఖము నీకు పరమానందకరమగును. సర్వభూతములయందును పరబ్రహ్మరూపము సమానముయ్యే యున్నదనుట నీకు సంతసము గలిగించును. ఏజీవులకుగూడ లేని సుఖము నీకు దొరకదుగదా. నీకప్పుడు సకలకర్మములును రహస్యములలో నెల్ల రహస్యమగు —శ్రుతి॥ గుహ్యాద్గుహ్యతమం గుహ్యం చక్షుస్త్రానేషుతిష్ఠతి। యనునట్లు బ్రహ్మము మన్మథకళాస్థానము, కామకళాస్థానమని చెప్పుదురు. అది గోచరములగును. బహువిధములగు విద్యామన్మథశాస్త్రముల జూపనవకాశము దొరకును. బుద్ధి లయమును నొందును. ఇట్లు చందో్రియమున పరమహంస ననుభవించును.

7 సహస్రారకమలము అనగ ఇది మనస్సును సహస్రారచక్రమంగు నిలుపవలసిన స్థానము ముఖ్యముగా మనస్సును విషయములనుండి మరలించి అభ్యాసమందు ఆజ్ఞాచక్రమనె భ్రూమధ్యస్థానమందు కలిపి పిమ్మట సహస్రార చక్రమందలి యూర్ధ్వస్థానమందు నిలుపుట అభ్యాసముచేయగ వృత్తిరహితమగును. ఆస్థితియందు విదేహముక్తిగలుగును. ఇది సహస్రారకకమలముయొక్క అగ్రమునన ఉండెడి కేసరములమధ్యను దుద్దుహంస. ఈదుద్దుపైనుండి స్వప్నావస్థయగును. ఇది హంసపద్మనాళమున దిగుటకు మార్గము యీనాళమునదిగిన సుషుప్తిఅవస్థయగును. యీపద్మమును విడచుటయే తురీయము. ఇదియే సన్న్యాసము.

సహస్రారము ఈకమల మాజ్ఞాచక్రమునకు మీదుగ గపాలకుహరమందుండును. ఈకమలమున 8 దళములుండును. ఒక్కొక్క దళమునం

దు 125 రేకులుండును. అట్లు కమలమునకు 1000 రేకులుగలిగియుండును. ఈచక్రాధిపతియగు పరమాత్మకు అజపాగాయత్రీమంత్రజపమున 1000 హంసలు సమర్పింపబడును 8 యెనిమిదిదళములు గలిగియుండుటచేతను అష్ట దళకమలమనియు 1000 వెయ్యిరేకులుగలిగియుండుటచేత సహస్రారమనియు ను చెప్పబడును. ఈయెనిమిది దళములందు రెనిమిదివృత్తులు గలవు. ఆ వృత్తులనుబట్టియే యెనిమిదిదళములని చెప్పబడును. ॥శృతి: జిహ్వాగ్రేపూర్వదిగ్భాగే త్రికోణాకారమండలె స్రవంతీ మమృతంపశ్యేనేత్రాభ్యాం సుసమాహితః।

త్రిపుటీంరసనముగుతరి పృషజిహ్వకు సూటినుండి స్రవయింపు మదా దపనుని పగిదిని బరగెడు నిపుణుంగనుగొన్నవాడు నిత్యుడు రామా॥

యీ మొదలగు ప్రమాణంబులు అనేకంబులు గలవు. అనుభవజ్ఞుల యొద్ద నీవిషయములను జక్కగ దెలిసికొని యోగానందము లేక బ్రహ్మానం దమనెడు అమృతమును గ్రోలి నిత్యసుఖము ననుభవింపవలయును.

తైత్తిరీయోపనిషత్తు। అంతరేణతాలుకే య ఏష స్తన ఇవావలంబతె సేంద్రయోనిః యత్రాసౌ కేశాంతో వివర్తతే వ్యపోహ్యశీర్షకపాలే

దాడంమధ్యను స్తనములవలెనే వ్రేలాడు మాంసఖండముండును. అదికపాలకుహరమును జీల్చుకొని వెలుపలికివచ్చి వేరుగా గనబడుచున్నది. ఇదియే బ్రహ్మస్వరూప ప్రాప్తికి మార్గము. దీనినే కొండనాలుకయని చెప్పుదురు.

సహస్రారమందు పరమాత్మస్థానములు స్థూలశరీరమునకు రొమ్మునెముకకును వీణాదండమునకును మధ్యను వ్రేలాడు మాంసఖండమునందుండును. అనాహతచక్రమందు సూక్ష్మశరీరమునకు నేత్రస్థానమందుండుననియు కారణ శరీరమందు దౌడలమధ్యను వ్రేలాడుమాంసఖండమునందుండుననియు మహాకా రణశరీరమునకు కపాలకుహరమందు సహస్రారచక్రమందుండును. శరీరరహి తమందు సర్వవ్యాపకమై అంతర్బాహ్యములయందు సర్వత్ర నిండి నిబిడీ కృతమైయుండుననియు పెద్దల అభిప్రాయము. తాలువులమధ్యను వ్రేలాడు చుండెడి మృదువగు మాంసఖండమందు నుండియె యోగానుభవముగలవార లకు సుధ అమృతము స్రవించుచుండును. ఆసుధాపానమందలి నిరంతర సుఖ

ము వారికే తెలియవలెను గాన ఇది పరమాత్మస్థానముగా నెంచబడినది. గ్రంథవిస్తరభీతిచే నింతట విరమించితి. అజ్ఞానచక్రమునకు మీద 12 అంగుళముల దూరమున సహస్రారచక్రముండుటచేత ఇది ద్వాదశాంతమని చెప్పబడును. ఆజ్ఞాచక్రమునకు పైన ఒక అంగుళమువరకు శక్తియని దాని పైన మూడు అంగుళములవరకు వ్యాపినియని నాలుగు అంగుళములదాక సమనయనియు ఆమీద నాలుగంగుళములవరకు ఉన్మనియనియు సుషుమ్నకు చేర్లు. ఈ అష్టదళపద్మమందు హంస పూర్వదళముమీద వ్రాలిన పుణ్యమతియై పుణ్యకర్మలను జేయు తలంపును హంస ఆగ్నేయదళముమీద వ్రాలిన నిద్రాఆలస్యములు సోమరితనమును కలుగును. హంస దక్షిణపుదళముమీద వ్రాలిన క్రూరపుబనులు జేయుతలంపును కలుగును. హంస నైరుతిదళముమీద వ్రాలిన పాపకర్మములు చేయును. పశ్చిమదళముమీద వ్రాలిన నాటపాటలయందు దలంపును వాయువ్యమున వ్రాలిన గురువుల యొద్దకు బోవలెననే కోరికయును గమనాగమనంబులును చేయు తలంపును గలుగును. ఉత్తరదళముమీద వ్రాలిన సభోగములయం దిచ్ఛయును వివిధపదార్థములను యనుభవించవలెనని తలంపును ఈశాన్యదళముమీద వ్రాలిన అన్నదానము ద్రవ్యదానము భూదానము మొదలుగాగల దానములు చేయుతలంపును గలుగును. కమలమధ్యమునందుండిన వైరాగ్యమును పరమోపశాంతియు శమదమ ఉపరతితితీక్షశ్రద్ధ సమాధానములనెడు మొదలగు సత్వగుణములు గల్గును. కమలము యొక్క అగ్రమున అనగ కేసరముల యందుండిన జాగ్రదవస్థయును ఆ కేసరములమధ్య మధ్యపైనుండిన స్వప్నావస్థయును పద్మనాళమున దిగిన సుషుప్తి అవస్థయును గలుగును.

ఈపద్మమును విడుచుటయే తురీయము. అదియే సన్న్యాసము. ఎట్లనగ మనస్సు ప్రాణవ్యాపనము జేసి మెల్లన మూలాధారంబు దాటుటవలన పృథివీతత్వము జయంబగును. పిమ్మట స్వాధిష్ఠానకమలంబున కెక్కిన యొక్కనిముషముండి అంతనదియు నతిక్రమించుటవలన జలతత్వంబు జయంబగును. అనంతరము మణిపూరక కమలమందు బ్రవేశించి యందుండెడి సమానవాయువునుగూడి యాకమలము దాటుటవలన తేజోతత్వంబు జనించును. అంత అనాహతకమలమందు జేరి యచ్చటి ప్రాణవాయువును గలిసి యాకమలమును దాటుటవలన వాయుతత్వంబు జయంబగును. విశుద్ధకమలంబు జేరి

న యుదానవాయువును జేరి యూకమలమును దాటుటవలన ఆకాశతత్త్వము జయింబగును.

పిమ్మట ఆజ్ఞాచక్రమందు చేరి అంకుస్థిరముగా నిలిచి మిట్టమధ్యాహ్న మందలి సూర్యునివలెనే నివాతస్థానం గాలిలేనిచోటు నందుండెడి దీపంబు బోలియుండి యదియు నతిక్రమించుటవలన మస్తతత్వంబు జయింబగును. అందుండి మెల్లన చంద్రమండలము దాటుటవలన సహస్రకమలవాసుండును గురుస్వరూపుండును నగు నాదబిందుకళల నతిక్రమించి సహస్రకమలమందు జేరి సుఖాసీనుండై అణిమాద్యష్టసిద్ధులును దూరశ్రవణ ఆకాశగమనముల సిద్ధియును గలిగి త్రికాలజ్ఞానియై సమస్తలోకములయందలి సమస్తవ్యాపారములును కరతలామలకముగా గనుగొనుచు సర్వజ్ఞుండైయుండును. ఇది సమస్తయోగులకును రాజుగా శ్రేష్ఠమైనదిగా నుండుటను గనుక, రాజయోగమని చెప్పబడును. అట్టి రాజయోగ మభ్యసించి కృతార్థులుగావలయునని చెప్పెను. సుషుమ్నానాడికామధ్యే విద్యుల్లేఖేవభాస్వరమ్॥ శ్రుతి॥ సుషుమ్నానాడిమధ్యమందు మెరుపుతీగ యున్నది యీ మెరుపుతీగయందలి కాంతికే కళయనియు నాకళలో నిష్కళయె పరబ్రహ్మస్వరూపమనియు శ్రుతులు జెప్పుచున్నవి.

ప్రత్యక్షముగ కనుబడెడు యీస్థూలదేహమందు మూలాధారమునందుండి కపాలకుహరమువరకు వీణాదండమువలె వెన్నెముక యుండును.

దేహస్యపశ్చిమేభాగే వీణాదండస్వరూపభృత్ దీర్ఘాస్థి మూర్ధపర్యంతం బ్రహ్మదండీతికథ్యతే॥ శరీరముయొక్క వెనుకభాగమున వీణాదండమువలె శిరస్సుపర్యంతమును వెన్నెముకయున్నది. దానిని బ్రహ్మదండియని చెప్పుదురు. ॥శ్రుతి॥ తస్యాంతేసుషిరం సూక్ష్మం బ్రహ్మనాడీతిసూరిభిః ఇడాపింగళద్వయోర్ మధ్యేసుషుమ్నా సూక్ష్మరూపిణీ॥ వెన్నెముకమధ్యను గొట్టమువలె సూక్ష్మరూపముగనుండు రంధ్రమును బ్రహ్మనాడియందురు. ఆ నాడి యిడాపింగళానాడులకు మధ్యనుండినదై సుషుమ్నయను పేర బరగుచున్నది. ఈ సుషుమ్నయే బ్రహ్మైక్యప్రతిపాదకమైనది. కనుక బ్రహ్మనాడియని చెప్పుదురు. ఈసుషుమ్నకంతర్గతముగ కుండలీశక్తి గలదు. ఈవీణాదండమునకు వీణమెట్లవలెనే యొకటిమీద నొకటిగ ముప్పదిమూడు పూసలుండును. అందు మొదటి యేడిటినే మెడపూసలనియును చెప్పు

దురు. ఈ వెన్నుయెముకకే బ్రహ్మదండి మెరుపు అనుపేరులు. ఈపూసలన డుమ నడినాళముండును. అదియే సుషుమ్నానాళము. ఈనాళముగుండ సుషుమ్న అధోముఖముగ మూలాధారమునకువచ్చి మనస్సును విషయములకు పోవునట్లుచేసి తాను తిరుగ యూర్ధ్వముఖముగ వ్యాపించుచు వెన్నుపూసలను మెడపూసలను దాటి పెద్దనాళములోగలియును. ఈపెద్దనాళమునకే బ్రహ్మరంధ్రమని పేరు. ఈసుషుమ్న సర్పాకారముగ నున్నందున వెన్నుపామని వాడెదరు. ఈసుషుమ్న కడుకోమలమైనదియు బహుమృదువైనదియు గావున యే అపాయమును గలుగకుండ శిరస్సునందలి కపాలకుహారమనెడి దట్టమైన యెముకలపెట్టెలో యిముడ్చబడి యతిజాగ్రత్తతో గాపాడవలసియున్నది. ఈసుషుమ్నయుండెడు స్థానము బ్రహ్మరంధ్రము. ఇదియే ప్రాణాధారము. సహస్రారము వెన్నుయెముకయందుండెడి ముప్పదిమూడుపూసలనె ముప్పదిముగ్గురు దేవతాపరులని శరీరమందు ముప్పదిమూడుకోట్ల రోమంబులె ముప్పదిమూడుకోట్ల దేవతలనియు ఆధ్యాత్మశాస్త్రమందు చెప్పబడియున్నది. ఇంద్రుడు, బ్రహ్మ, అష్టవసువులు 8, ఏకాదశరుద్రులు 11, ద్వాదశాదిత్యులు 12, మొత్తమున ముప్పదిముగ్గురు దేవతలనియు తెలియబడుచున్నది. శరీరమునందుండు ముఖ్యములైన నూరునాడులలోను ఒక్కొక్కదానికి నూరేసిశాఖానాడులును అందు యొక్కొక్క శాఖానాడికి 72000లు సూక్ష్మనాడులును గలవు. నాడులనేకముగా గలవు. అందు ముఖ్యములగు 10 పదినాడులు వుండును. అందు 1 సుషుమ్నానాడి అనగ అతికోమలమును సుకుమారమును యిడాపింగళా నాడులతో మూలాధారమునుండి యూర్ధ్వముఖముగా బోయి కుండలీశక్తియను పేరుతో గపాలకుహారమున ప్రవేశించి యచటనుండి నాలుకకొనకుజేరి సరస్వతియను పేరిట బ్రసిద్ధమగుచున్నది. ఈసుషుమ్నమూలాధారమునుండి సహస్రారమువరకు వ్యాపించుచు పశ్చిమాభిముఖమై భ్రూమధ్యమందు యిడాపింగళనాడులతో గలసియుండును. ఆస్థానమే త్రివేణీసంగమము త్రికూటము ఆజ్ఞాచక్రము అనిచెప్పబడును, సుషుమ్న తెల్లనిరంగుగలది గాన శుక్లనాడియని పరబ్రహ్మమును గురించిన జ్ఞానమునకును సాధకముగావున బ్రహ్మనాడియనియును చెప్పబడును.

ఉత్తరదేశమునందు కాశీమహాక్షేత్రమునకు సమీపమున ప్రయాగ

లో సరస్వతి గుప్తగామిగానున్నది. అటులనే సుషుమ్నయును గుప్తగామినిగా నున్నది. కావునే

2 ఇడ, యెడమముక్కునందుండి వాసనలను గ్రహించును. ఇదియే చంద్రనాడి. ఈనాడి ముక్కునుండి కపాలమువరకు పోవును గనుక వాసనలను గ్రహింపజేయును.

3 పింగళ, కుడిముక్కునందుండి వాసనలను గ్రహించును. ఇదియే సూర్యనాడి. ఈనాడి ముక్కునుండి కపాలమువరకు పోవును. కనుక యిదియు వాసనలను గ్రహించును. ఈ ఇడ పింగలనాడులు సుషుమ్నతోగూడ నాధారచక్రమునుండి యూర్ధ్వముఖముగాబోయి భ్రూమధ్యమందుజేరి గంగ యమున యను పేరులుగలవి యగును. వీనివలననే ప్రాణవాయువునకు సంచారము కలుగును. గంగ యమున సరస్వతులు కలియు స్థానము గనుక భ్రూమధ్యమునకు త్రివేణీసంగమము అను పేరుగలిగెను.

4 పూషాలంబనాడి, 5 అలంబసునాడి అను నాడులు రెండున్ను గన్నులలోనుండి కపాలమువరకును బోవును గనుక నిశ్శబ్దములను గ్రహింపజేయును. ఈనాడులు లేనిచో శబ్దములను వినజాలము.

6 గాంధారినాడి, 7 హస్తిజింహ్వానాడి అను నాడులు రెండును గన్నులలోపలినుండి కపాలమువరకును బోవును గనుక రూపములను గ్రహింపజేయును.

8 కుహూనాడి గుదస్థానము నుండి మలమును విడుచునట్లు చేయును.

9 సినీవాలికీనాడి గుహ్యస్థానము నుండి మూత్రమును వదలునట్లు చేయును.

10 రక్తాహ్వయనాడి గుహ్యస్థానమందుండి శుక్లశోణితములను వెడలగొట్టు. లింగలేపనము గలుగజేయును.

చెవులు, కన్నులు, ముక్కు, నాలుక వీనినుండియే నాడులు మేదస్సునందు మనస్సుతో గలియును. ఆ స్థానముననే బ్రహ్మరంధ్రమనియు సప్తపథ యనియును చెప్పుదురు. అచ్చటనే సహస్రారముండును శ్రోత్రచక్షుజింహ్వాఘ్రాణములనుండి పోవు నాడులు కలియుస్థానము గనుక దీనినే చతుష్పథమనియు శృంగాటకమనియుం జెప్పుదురు.

11 బ్రహ్మరంధ్రము భూపతనమైనతోడనే బిడ్డలకు నడినెత్తిన మృదువైన గుంటయొకటి యుండును. ఆగుంటకు దిగువతట్టున నొకకమలముండును. దీనికే సహస్రారకమలమని పేరు. శిశువు గర్భములో నున్నప్పుడు యీకమలము వికసించియుండును. ఆకారణముననే గర్భమునందుని బిడ్డలకు యేడవమాసము మొదలుకొని భూపతనమువరకు జ్ఞానము మెండై భూపతనమైనతోడనే అజ్ఞానమైన మాయ యావరించి యాకమలము ముకుళించుకొనిపోవును. గర్భములో నున్నప్పుడు శ్రోత్ర త్వక్కు చక్షు జిహ్వా ఘ్రాణములయందు ఆత్మ విసరించలేదు గావున ఆ యింద్రియములయొక్క విషయములయందున్ను లేవు. బ్రహ్మరంధ్రమునుండియే జ్ఞాననేత్రముద్వార శిశువు గర్భములోనుండియును సమస్తమును తెలిసికొనగలదు. నాభినద్దనుంచి వచ్చెడి తీగెగుండా తల్లి భుజించిన పదార్థములయొక్క రసమును అనుభవించగలరు. బ్రహ్మరంధ్రముగుండా ఆత్మ స్థూలశరీరములో ప్రవేశించును. మొదటనే ద్వారముననే తిరుగవెడలుటయే యుక్తమార్గమని పెద్దలు తలంచెదరు. భూపతనమైనది మొదలు బిడ్డలకు మాడున జమురుపెట్టి పసుపురాచుట యాచారమని సర్వత్ర దెలిసినవిషయమె. ఇట్లుదినదినమును జమురు రాయరాయ బిడ్డలకు నడినెత్తిననుండెడి గుంట పూడి కనుపడకుండును. పంద్రెండుసంవత్సరములకు యెముకలన్నియు నతుకుకొని తలగట్టిపడును.

సహస్రారకమలమునకె బ్రహ్మరంధ్రమనియు ఆకమలముయొక్క మధ్యనుండెడి నాళమునకె సుషుమ్నానాళమనియుం బేరులు. బ్రహ్మరంధ్రము పదియవద్వారమని చెప్పెదరు. ॥శృతి॥ పురమేకాదశద్వారమ్- కఠోపనిషత్॥ కన్నులు రెండును చెవులు రెండును ముక్కురంధ్రములు రెండును, నోరు మలమూత్రముద్వారములు రెండున్ను నాభిద్వారము బ్రహ్మరంధ్రము పదునొకండు ద్వారములు.

కఠోపనిషత్॥ నవద్వారంతు ప్రత్యక్షం దశమం, మనవుచ్యతే మనోద్వారేసితం గోప్యం గురువాక్యే నలభ్యతె గురోర్ముఖె నజ్ఞాతవ్యం అన్యథా గ్రంథకోటిభిః॥ నవద్వారములు కనుబడుచున్నవి. దశమద్వారమగు మనోద్వారముగనున్నది. గ్రంథములు చదివితె తెలియదు. సద్గురుపులవలన తెలియవలెను. తన్నుతాదెలిసిన తారకయోగమనబడును. పదిద్వారములని చెప్పినప్పుడు నవద్వారములును బ్రహ్మరంధ్రమును గూడి లెక్కకు వచ్చు

ను. మూలాధారంబునకు యెనిమిదిఅంగుళములమీదను సుషుమ్నానాళము ననుసరించి నాడీచక్రమున్నది. ఆనాడీచక్రమునుండి కుహూనాడి శినీవాలినాడి రక్తాహ్వాయనాడి యను మూడునాడులు నధోముఖవ్యాపకముగలవై యుండును. ఆనాడీచక్రమునుండి అనేకనాడులు వూర్ధ్వముఖవ్యాపకము గలవై యుండును. నాడులకు కుండలీస్థానమైనవానిలో గొన్నిటిని అధోముఖముగను కొన్నిటిని వూర్ధ్వముఖముగను వ్యాపింపజేయు మధ్యమస్థానముగను ఈ నాడీచక్రము (గనబడును.) చెప్పబడును. రొమ్ము యెముకకును వీణాదండమునకును మధ్యను అధోముఖముగాను వ్రేలాడు మాంసఖండమునే హృదయమని చెప్పుదురు. ఇదియే హృత్పుండరీకము. ఇందు జీవాత్మయుండును. మేధస్సునుండియే సుషుమ్నానాళద్వారమున యిక్కడికి నాడులువచ్చును. మరియు యీసుషుమ్న మూలాధారమునుండియె తిరిగి వెళ్ళునప్పుడు తనతోడనుండెడు యిడ పింగళ యను నిరుపురుచేడియల నిరుప్రక్కల నిడుకొని నూరునాడులతో అనహతమునకు వచ్చి యానూరునాడుల నక్కడ విడచి యూర్ధ్వముఖవ్యాప్తినియై శిరస్సునకు బోవును. మరియు పసిబిడ్డలు గర్భములోనున్నకాలమందు తల్లిభుజించిన యన్నపానాదుల రసమును దమ నాభియందుండెడు తీగెగుండ గ్రహించి అందువలన వృద్ధిబొందెదరు. భూపతనమయినతోడ్తోడన నాతీగెను గోయుదురు. గర్భమందున్న కాలములో వ్యాపారములేదు. నోటితో దినుటయును లేదు. ఈతీగెయె రసగ్రహణమునకాధారము. ఈ నాభినాళము యీ నవద్వారములకంటె మించిన యొక ద్వారమని చెప్పుదురు.

శ్రవణమననసిధిధ్యాసలును శమ దమ వుపరతి తితీక్ష శ్రద్ధ సమాధానములను షడ్గుణసంపత్తియును సర్వభూతదయాళుత్వమును యమనియమంబులును గలిగినచో సహస్రారకమలము వికసించి తోడ్తోడను విజ్ఞానము గలుగును. అందువలన ముక్తిగలుగును. ఇంద్రియసుఖమే పరమార్థము కాదు కనుక విషయములకు లోబడక విజ్ఞానమును సంపాదించవలయును.

కావున హంసయనగ యుచ్ఛ్వాసనిశ్వాసంబులు. దీనికెప్రాణమని చెప్పుదురు. హకారబిందు సకారములె హంస. హకారము శివబీజము. సకారము శక్తిబీజమును. ఈ రెంటిమధ్యను శివశక్తులకు ఐక్యస్థానమై బిందురూపముగు బుద్ధితత్వము ప్రకాశించుచుండును. హకారమే శుక్లము. సకారమె

రక్తము. ఈరెంటియొక్క సంయోగమే బిందువు. హకారమే సూర్యనాడి లేక పింగళయని చెప్పబడి కుడిముక్కున వాయువును పీల్చును. సకారమె చంద్రనాడి లేక యిడయని చెప్పబడి యెడమముక్కున వాయువును పీల్చును. మధ్యనుండెడి బిందువునకె తేజోనాడియని లేక సుషుమ్నయని చెప్పబడును. సకారము శక్తిబీజము గనుక బుద్ధి సకారము వైపున తిరిగినప్పుడు ప్రపంచవిషయజ్ఞానమును హకారమువైపున తిరిగినప్పుడు నిర్విషయజ్ఞానమును కలుగును. ఈమూడె నాదబిందుకళలు. ఈహంస ప్రకృతిమయమైనది. ప్రపంచజ్ఞానము శివమయమైన పరబ్రహ్మజ్ఞానము అనెడు రెండు రెక్కలతోఁచిద్రూపమున సకలప్రాణులయొక్క సహస్రారకమలములయందు సంచరించుచుండును. ఈహంస ప్రాణవాయురూపమున ప్రత్యక్షముగ కనబడును. ప్రాణము లోపలికిపోయి వెలుపలికివచ్చు శ్వాసము. దీనినె ఉచ్ఛ్వాసనిశ్వాసములని చెప్పుదురు. ప్రతిదినమునకు 21600 హంసలు దినమునకు తిరుగుచుండును. ఈహంసలు అజపాగాయత్రి మంత్రజపమున ఆధారచక్రమున కధిపతియగు గణపతికి 600 వందలు. స్వాధిష్ఠానచక్రమున కధిపతియగు బ్రహ్మకు 6000 వేలు. మణిపూరకచమున కధిపతియగు విష్ణుకు 6000 వేలు. అనాహతచక్రమున కధిపతియగు రుద్రునకు 6000 వేలు. విశుద్ధచక్రమున కధిపతియగు ఈశ్వరునకు 1000 వెయ్యి. ఆజ్ఞేయచక్రమున కధిపతియగు సదాశివునకు 1000 వెయ్యి. సహస్రారచక్రమున కధిపతియగు పరమాత్మకు 1000 వెయ్యి. మొత్తం 21600 హంసలు. ఈప్రకారముగ నిత్యము అజపాగాయత్రిమంత్రజపమున వారి వారికి 21600 హంసలు పంచిపెట్టగను తనకు కర్తవ్యము లేదు. తాను సర్వసాక్షి. జ్ఞాతయనే జీవుడు మనోబుద్ధి చిత్తహంకారంబు లనియెడి ఆకాశపంచకంబును సమానవ్యానోదానప్రాణాపానంబు లనెడి వాయువపంచకంబును శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబులనియెడు అగ్నిపంచకంబును శబ్దస్పర్శరూపరసగంధముల నెడు జలపంచకంబును వాక్పాణిపాదపాయుపస్థలనెడు పృథ్విపంచకంబును యీ యిరువైయయిదుతత్వములు సహస్రారమందుండెడు సుషుమ్నతో సంబంధమగుటచుబట్టి 25000 హంసలగును. అందులో 3400 హంసలు కుంభకమందుండును. అది యోగులకె అనుభవము కరతలామలకము నగును. కడమ 21600 హంసలు అజపాగాయత్రి మంత్రజపమున ఆయాచక్రాధిదేవతలకు

సమర్పింపబడును. ఈ హంస షడాధారములను జుట్టుకొనియుండి తిరుగుచుండును. ఆరోహణ అవరోహణములె సోహము గనుక నాదబ్రహ్మమును లేపి యానందించవలయును. రేచక పూరకములే ఆరోహణ అవరోహణములని తెలియవలయును. అజపాగాయత్రి మాత్రజపమున 21600 హంసలు ఆయాచక్రాధిదేవతలకు సమముగా పంచిపెట్టబడుటకు కారణంబేమని విచారించినచో ఆయాచక్రములయందు సుషుమ్నయొక్క సంచారము చక్కగ తెలియగలరు. సూర్యోదయము మొదలు తిరుగ సూర్యోదయమువరకు 21600 హంసలు సమర్పించబడును. దినమునకు 60 ఘడియలు 3600 విఘడియలు. పగలు ముప్పదిఘడియలు రాత్రి ముప్పదిఘడియలు సుషుమ్న 600 హంసల కాలము మూలాధారచక్రమందుండునని యు 6000 హంసలు స్వాధిష్ఠానమందుండునని యు 6000 హంసల కాలము మణిపూరకమందుండునని యు 6000 హంసల కాలము అనాహతచక్రమందుండునని యు 1000 హంసలు కాలము విశుద్ధచక్రమందుండునని యు 1000 హంసలు ఆజ్ఞాచక్రమందుండునని యు 1000 హంసల కాలము సహస్రారచక్రమందుండునని యు అనుభవమున అనగ యోగాభ్యాసపరులకు తెలియును గాని తదితరులు తెలియలేరు. కావున నిత్యము తారకరాజయోగము నభ్యసించి తన్ను తా తెలియవలెను. తన్ను తా దెలియుటే తారకము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత్ర యోగశాస్త్రము

అధ్యాత్మసాంఖ్యయోగము.

—(వ్యాసమహాఋషి మైత్రేయునకు అధ్యాత్మసాంఖ్య యోగము బోధించుట.)—

అనగ మొదట సృష్టికిముందు అనగ సనాతనంబై కేవలనిర్గుణపరబ్రహ్మము అపరోక్ష పరిపూర్ణసాక్షాత్కార స్వజాతి విజాతి స్వగతభేదరహితంబైన రూపనామక్రియారహితంబైన ఉపాధిద్వయదోషరహితంబైన ప్రకృతి పురుషద్వయరహితంబును క్షేత్రక్షేత్రజ్ఞరహితంబును క్షరాక్షరరహితంబును భేదాభేదరహితంబును ద్వంద్వాద్వంద్వరహితంబును శూన్యాశూన్యవిహీనంబును కర్మాకర్మ రహితుండును కారణకార్యరహితుండును సర్వద్వంద్వవినిర్ముక్తుండును సర్వానుభవవినిర్ముక్తుండును సర్వాభావవివర్జితుండును భావభావ రహితుండును ప్రపంచనిరసనుండును మాయాప్రకృతిరహితుండును జీవ భ్రాంతిరహితుండును జ్ఞానాజ్ఞాన విహీనుండును విద్యావిద్యారహితుండును అహంకారనిరసనుండును అంతఃకరణవిలక్షణుండును త్రిగుణాతీతుండును భ్రాంతిరహితుండును సచ్చిదానందరహితుండును ఆదిమధ్యాంతరహితుండును అవాఙ్మానసగోచరుండును ఆత్మాతీతుండును అవ్యయుండును అనుపమానుండును అఖండస్వరూపుండును అమలుండును అనంతస్వరూపుండును అచలుండును అశరీరుండును అగోచరుండును అనంతుండును అప్రమేయుండును అద్వితీయుండును అపరోక్షుండును అక్షరుండును అగోచరుండును నిర్వికల్పుండును నిర్గుణుండును నిరుపమానుండును నిరామయుండును నిరాకారుండును నిరీశ్వరుండును నిర్వికారుండును నిరంజనుండును నిగమాగోచరుండు నిర్ముక్తుండు నిష్ప్రపంచుండును నిరీహారుండును నిష్కళంకుండును నిర్మలుండును నిరాలంబుండును నిత్యుండును నిర్మోహుండును స్వయంప్రకాశుం

డును సహజామనస్కుండును సదానందుండును సాక్షాత్కారుండును సంప త్కరుండును సగుణాతీతుండును సంకల్పరహితుండును జగద్గురుండును పరాత్పరుండును సర్వసాక్షిస్వరూపుండును పరబ్రహ్మస్వరూపుండును పరమే శ్వరుండును పరంధాముండును ప్రకృతిరహితుండును ప్రపంచాతీతుండును పురాణపురుషుండును పురుషోత్తముండును పరమోపశాంతుండును ప్రవృ త్తిరహితుండును ప్రమేయాతీతుండును ద్వైతాద్వైతరహితుండును సంసా రత్రియరహితుండును భోగాభోక్తగరహితుండును అభోక్తయు అకర్తయు అసంగుడు త్రిపుటిరహితుండును అసాధ్యుండును అనంతుండును ఇంద్రియాగో చరుండును నిత్యసంతుష్టుండును నిర్బీజుండును పరబ్రహ్మ అపరోక్షుండును నైన కేవలాత్మస్వరూపుండును ప్రత్యగ్భిన్నపరమాత్మస్వరూపుండైన పర బ్రహ్మముందు —

శృతి॥ బ్రహ్మణోరవ్యక్తః అవ్యక్తాన్ మహతః మహతో అహంకారః అహంకారాత్ పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యో పంచభూతాని పంచ భూతేభ్యో నిఖిలంజగత్॥

నిర్గుణపరబ్రహ్మముందు చంద్రునియందు చంద్రికలవలె పరబ్రహ్మమం దు అవ్యక్తమనే మూలజ్ఞప్తి కళామాత్రమైన అనాదిమూలప్రకృతియనే ఆత్మశక్తి పుట్టెను.

ఆ యాత్మశక్తివలన మహత్తు పుట్టెను. ఆమహత్తుయందు అహం అన గ సోహం అనే అహం పుట్టెను. ఆ అహమందు పంచతన్మాత్రలు పుట్టెను. ఆ పంచతన్మాత్రలు శబ్దస్పర్శ రూప రస గంధములు పుట్టెను. వానివలన పంచభూతాని పృధివి అప్పు తేజస్సు వాయువు ఆకాశం పంచభూతములు పుట్టెను. వీనివలన జగత్తు పుట్టెను. ఈజగద్రూపమే విశ్వరూపము. ఈవిశ్వ రూపమే పరమాత్మకు ప్రత్యగాత్మ. అనగ ప్రతిబింబమని ఇత్యాదిశ్రుతులు పంచభూతములయొక్క సృష్టి స్థితి లయములు.

స్థూలసాంఖ్య పంచకరణం.

గాయత్రి త్రిగుణాత్మికమైన మూల ప్రకృతియనే విక్షేపశక్తి యనే ఆత్మశక్తి యందు—

1 సునీలమైన ఆకాశం గలిగెను.

2 దానివలన నీలవర్ణమైన వాయువు గలిగెను.

3 దానివలన కృష్ణవర్ణమైన అగ్నిపుట్టెను.

4 దానివలన శ్వేతవర్ణమైన జలముపుట్టెను.

5 దానివలన రక్తవర్ణమైన పృథివిపుట్టెను.

ఇందుకు శృతి। ఆకాశోద్వాయుః వాయువ్యోరగ్నిః అగ్నిర్వ్యాపః ఆపః పృథివి పృథివ్యో నిఖిలం జగత్॥

ఈపంచభూతంబులును మిశ్రమ మగుటచేత స్థూల సూక్ష్మ కారణ దేహంబులు నొంది బాహ్యప్రపంచవ్యవహారికం జేప్ర డాయెను.

ఈ అయిదు భూతంబులును ఒక్కొక్కటిని రెండుగా భాగించి యా రెంటిలో నొక్కొక్కటి రెండుభాగంబులై వానిలో నొక్కటి నిజాంశం బులగు.

జ్ఞానము, వ్యానవాయువు, నేత్రము, రసము, పాయువు, యీామొ దలయినవి పుట్టెను. ఈ అయిదింటిని వేరుగానుంచి తక్కిన నాలుగుభాగము లును నితరభూతములలో జేర్చి ఐదైదు లిరువది నైదు తత్వములును గలయ పంచిన పంచీకృతంబయ్యెను.

25 తత్వములుగలిగిన విధము.

1 సునీలమైన ఆకాశములో సగభాగము రెండుభాగంబులై అందు లో వకభాగము జ్ఞానం పుట్టెను. ఈజ్ఞాతే సునీలమైన ఆకాశతత్వంబైన వ్యష్టి భూతంబైనది

2 తక్కిన ఒక్కభాగము నాలుగు భాగంబులైనది. అవి యెవ్వియనిన

3 నీలవర్ణమైన వాయువు, కృష్ణవర్ణమైన అగ్ని, శ్వేతవర్ణమైన జలము, రక్తవర్ణమైన భూమినిం గూడుచున్నవి.

1 నీలవర్ణమైన వాయువునుం గూడుటచేత మనస్సు పుట్టెను.

2 నలుపువర్ణమైన అగ్నినిగూడుటచేత బుద్ధి పుట్టెను.

3 తెలుపువర్ణమైన జలముతో గూడుటచేత చిత్తము పుట్టెను.

4 రక్తవర్ణమైన పృథివితో గూడుటచేత అహంకారం పుట్టెను.

5 ఇటుల నాలుగు సమిష్టిభూతంబులును పుట్టెను.

6 ఈజ్ఞాత మనస్సు బుద్ధి చిత్త హంకారంబు లైదును అంతరింద్రియ ములనియును, నాకాశతత్వపంచకంబనియును చెప్పబడుచున్నది.

1 నీలవర్ణమైన వాయువతత్వంలో సగభాగం రెండుభాగంబులై—

2 అందులో నొకభాగం నీలవర్ణమైన వాయువహాంశమైన వ్యానవాయు వనెడు సమిష్టిభూతంబాయెను. తక్కిన యొకభాగము నితర నాలుగు భాగంబులైనవి

3 సునీలవర్ణమైన ఆకాశతత్వం, నలుపువర్ణమైన అగ్నితత్వం, తెలుపువర్ణమైన జలతత్వం, రక్తవర్ణమైన పృధివితత్వమున్ను గూడుకొనియున్నవి.

1 అందులో సునీలవర్ణమైన ఆకాశముతో సంబంధము చేయుటవలన ఆకాశాంశమైన సమానవాయువు పుట్టెను.

2 నలుపువర్ణమైన అగ్నితత్వముతో గలియుటవలన అగ్నిహాంశమైన నుదానవాయువు పుట్టెను.

3 శ్వేతవర్ణమైన జలతత్వముతో కలియుటచేత జలహాంశమైన ప్రాణవాయువు పుట్టెను.

4 రక్తవర్ణమైన పృధివితత్వముతో కలియుటవలన పృధివిహాంశమైన అపానవాయువు పుట్టెను.

ఈ నాలుగు సమిష్టిభూతంబులని జెప్పబడును.

వాయువుతత్వపంచకంబగు అయిదును పంచప్రాణంబులని చెప్పంబడుచున్నవి.

1 నలుపువర్ణమైన అగ్నితత్వములో నగభాగము రెండుభాగంబులై అందులో నొకభాగము నేత్రిమనెడి వ్యష్టిభూతంబాయెను. తక్కిన యొకభాగము నితర నాలుగుభూతంబులైనవి.

1 సునీలవర్ణమైన ఆకాశతత్వమున్ను,

2 నీలవర్ణమైన వాయువుతత్వమున్ను,

3 తెలుపువర్ణమైన జలతత్వమున్ను,

4 రక్తవర్ణమైన భూమినిం గూడుటచేత,

5 1 సునీలవర్ణమైన ఆకాశముతో గూడుటవలన చెవులు పుట్టెను. యందు——

2 నీలవర్ణమైన వాయువుతో గూడుటవలన చర్మము బుట్టెను.

3 శ్వేతవర్ణమైన జలముతో కలియుటవలన నాలుకపుట్టెను.

4 రక్తవర్ణమైన పృధివితత్వముతో కలియుటవలన ముక్కుపుట్టెను.

ఈ నాలుగున్ను సమిష్టిభూతంబులని చెప్పబడును.

ఈ యైదున్ను అగ్నితత్వపంచకంబులగు జ్ఞానేంద్రియములు.

ఇవి జ్ఞానేంద్రియములకు విషయముల సృష్టివివరము.

శ్వేతవర్ణమైన జలతత్వములో సగభాగము రెండుభాగంబులై అందులో నొకభాగము జలహంశమైన రసమనెడి వ్యష్టిభూతం బాయెను. తక్కిన నొక భాగము యితరనాలుగుభూతంబు లైనవి.

1 సునీలమైన ఆకాశతత్వము;

2 నీలవర్ణమైన వాయువుతత్వము,

3 నలుపువర్ణమైన అగ్నితత్వము,

4 రక్తవర్ణమైన పృధివితత్వము గూడుచున్నవి.

1 అందు సునీలమైన ఆకాశతత్వముతో గూడుటవలన శబ్దము పుట్టెను.

2 నీలవర్ణమైన వాయువుతో గూడుటవలన స్పర్శము గలిగెను.

3 నలుపువర్ణమైన అగ్నితత్వముతో గూడుటవలన రూపముపుట్టెను.

4 రక్తవర్ణమైన పృధివితత్వముతో గూడుటవలన గంధము గలిగెను.

ఈ నాలుగు సమిష్టిభూతంబులు బ్రసిద్ధంబులని చెప్పబడును. ఉదక పంచకంబగు నీ యైదును జ్ఞానేంద్రియములకు విషయములు. ఇవే పంచతన్మాత్రలు.)

కర్మేంద్రియముల సృష్టివివరము.

రక్తవర్ణమైన పృధివిలో సగభాగము రెండుభాగంబులై అందులో నొకభాగము వాయువనెడి వ్యష్టిభూతంబాయెను. తక్కిన ఒకభాగము యితర నాలుగు భూతంబులైన విధము.

1 సునీలవర్ణమైన ఆకాశతత్వము,

2 నీలవర్ణమైన వాయువుతత్వము,

3 నలుపువర్ణమైన అగ్నితత్వము,

4 శ్వేతవర్ణమైన జలతత్వమును గూడుచున్నవి.

1 అందు సునీలవర్ణమైన ఆకాశముతో గలియుటచేత ఆకాశ అంశమైన నోరు కలిగెను.

2 అందు నీలవర్ణమైన వాయువుతో కలియుటచేత చేతులు కలిగెను.

3 అందునలుపువర్ణమైన అగ్నితత్వముతో కలియుటచేత కాళ్లు కలిగెను.

4 అందు తెలుపువర్ణమైన జలతత్వముతో గూడుటచేత శిస్నము కలిగెను.

ఈ నాలుగున్ను సమిష్టిభూతంబులని చెప్పబడును. ఇది భూమిపంచకంబున మైదున్ను కర్మేంద్రియములు.

1 సునీలవర్ణమైన ఆకాశతత్వమైన జ్ఞాత.

2 నీలవర్ణమైన వ్యానవాయువు.

3 నలుపువర్ణమైన అగ్నితత్వముతో గూడుటవలన నేత్రములు కలిగెను.

3 శ్వేతవర్ణమైన జలతత్వముతో కూడిన రసనేంద్రియము కలిగెను. జింహ.

4 రక్తవర్ణమైన పృథివితత్వముతో కూడిన గుదము కలిగెను.

ఈ మైదు నిజాంశములవల్లనె అనగ సునీలవర్ణమైన ఆకాశము ఆకాశముతోను నలుపువర్ణమైన అగ్ని అగ్నితోను తెలుపువర్ణమైన ఉదకము వుదకముతోను రక్తవర్ణమైన పృథివి పృథివితోను గలియుటచేత ఇవి సమిష్టిభూతంబులాయెను. తక్కిన యిరువదిభూతంబులును, మిశ్రమభూతంబులతో గలియుటచేత సమిష్టిభూతంబులాయెను. యీ సమిష్టిభూతంబులె మొదట లయించి పిమ్మట వ్యష్టిభూతంబులై లయించును.

25 దు తత్వములు కూడినవిధము యెట్లంటేని,

1 ఆకాశపంచకం ఇవి అంతరింద్రియములు.

మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం, జ్ఞానం సునీలవర్ణం 5.

2 వాయువపంచకం ఇవి ప్రాణేంద్రియములు.

సమానవాయువు, వ్యానవాయువు, ఉదానవాయువు, ప్రాణవాయువు, అపానవాయువు నీలవర్ణం—5.

3 అగ్నిపంచకం జ్ఞానేంద్రియములు.

శోత్రము, త్వక్కు, చక్షు, జింహ్వ, ఘ్రాణం నలుపువర్ణం—5.

4 ఉదకపంచకం పంచతన్మాత్రలు.

శబ్దము, స్పర్శము, రూపము, గంధము, రసము_5 తెలుపువర్ణం.

5 పృథివిపంచకం కర్మేంద్రియములు.

వాక్కు, పాణి, పాద, గుహ్య, గుదము రక్తవర్ణం—5.

25 అయిదైదులు యిరువైయైదు తత్వములుకూడి పంచీకరణంబాయినది.

1 ఆకాశతత్వములు—5 దు.

సునీలవర్ణం, జ్ఞానం, సమానం, స్రోత్రం, శబ్దం, వాక్కు యీ 5 దున్ను,

2 వాయువతత్వములు —5 దు.

మనస్సు, వ్యానం, త్వక్కు, పాణి, స్పర్శ యీ 5 న్ను నీలవర్ణం.

3 అగ్నితత్వములు—5.

నలుపువర్ణం బుద్ధి, ఉదానం, చక్షు-రూ నలుపువర్ణం.

4 ఉదకతత్వములు —5.

చిత్తము, ప్రాణము, జిహ్వ, రసము, గుహ్యం 5 శ్వేతవర్ణం.

5 పృథివితత్వము —5.

అహంకారం, అపానం, ఘ్రాణం, గంధం, గుదం రక్తవర్ణం—5.

ఈ యిరువైయైదు తత్వములున్ను కూడి పంచీకరణంబైనది.

1 యిరువైయైదు తత్వముల వివరం—25.

1 అంతరింద్రియములు.

జ్ఞాత, మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం యీ 5 దున్ను ఆకాశతత్వములు.

2 పంచప్రాణములు.

సమాన, ఉదాన, వ్యాన, ప్రాణ, అపాన యీ 5 దున్ను వాయువతత్వములు.

3 జ్ఞానేంద్రియములు.

స్రోత్రం, త్వక్కు, చక్షు, జిహ్వ, ఘ్రాణం 5 దున్ను ఉదకతత్వములు.

4 జ్ఞానేంద్రియములకు విషయములు.

శబ్దం, స్పర్శ, రూప, రస, గంధం, 5 దున్ను ఉదకతత్వములు

5 కర్మేంద్రియములు.

వాక్కు, పాణి, పాద, పాయు, గుదం పృథివితత్వములు.

ఒకొక్కభూతములో ఒకొక్కభూతము కలసి చేయుపనులు వివరం.

1 ఆకాశతత్వం.

జ్ఞాత, అనగ, సునీలమైన హంసయనె బిందువనె జీవుడు అనగ తెలివి అనగ జ్ఞానం యెరుక.

25 దో తత్వమైన యీజ్ఞాతే ఆకాశతత్వమైన సమానవాయువుతోగూడుకొని చెవులద్వారా శబ్దము గ్రహించి నోటిద్వారా మాట్లాడుచున్నది.

2 యీజ్ఞాతె 25 దు తత్వమైన ఆకాశతత్వమైన సునీలమైన బిందువనె మనస్సనే జ్ఞాత మనోరూపంబున, ఆకాశాంశంబైన వ్యానవాయువుతో గూడుకుని చర్మముద్వారా స్పర్శనుగ్రహించుచు చేతులద్వారా యిచ్చి పుచ్చుకొనును.

3 యీజ్ఞాతె సునీలమైన ఆకాశతత్వమైన యీజ్ఞాతె బుద్ధిరూపకమై ఆకాశాంశంబైన ఉదానవాయువుతో కలసి అనగ నలుపువర్నమైన అగ్నితత్వమైన నేత్రముద్వారా రూపమును గుర్తెరిగి పాదముద్వారా నడుచుచుండును.

4 యీజ్ఞాతె సునీలవర్నమైన ఆకాశతత్వమైన యీజ్ఞాతె చిత్తరూపమై ఆకాశాంశమైన ప్రాణవాయువుతోగూడె శ్వేతవర్నమైన జలతత్వమైన నాలుకద్వారా రుచినెరింగి శిస్నముద్వారా ఆనందించుచున్నది.

5 యీజ్ఞాతె సునీలవర్నమైన ఆకాశతత్వముతో చేరిన అహంకారమునుబొంది నీలవర్నమైన వాయుతత్వముతో చేరిన అపానవాయువునుగూడుకొని ముక్కుద్వారా గంధము గ్రహించి గుదముద్వారా మలవిసర్జన చేయుచుండెను.

6 యీజ్ఞాతె కించజ్ఞత్వాదిగుణములతో గూడుకొని కార్యోపాధియైన కించజ్ఞుడైన జీవుడైనది.

7 యీజ్ఞాతె సర్వజ్ఞత్వాది గుణములతోగూడుకొని కార్యోపాధియైన యీశ్వరుడయినది.

8 యీజ్ఞాతె యిరవైఅయిదోవాడైన జీవకళ అయినది.

9 యీజ్ఞాతె జ్యోతిర్మయాకారమైన తేజస్సయినది.

10 యిాజ్ఞాతె జాగ్రిదస్థభిమాని బ్రిహ్మస్వరూపంబయినది.

11 యిాజ్ఞాతె స్వప్నావస్థఅభిమాని విష్ణుస్వరూపంబయినది.

12 యిాజ్ఞాతె సుషుప్త్యవస్థ అభిమాని ఈశ్వరుడయినది.

13 యిాజ్ఞాతె అవస్థాత్రియసాక్షియైనది.

14 యిాజ్ఞాతె జీవబిందుకళాస్వరూపమయినది.

15 యిాజ్ఞాతె నాదబిందుకళాస్వరూపంబయినది.

16 యిాజ్ఞాతె తేజోబిందుకళాస్వరూపమైనది.

17 యిాజ్ఞాతె మనోబిందురూపంబయినది.

18 యిాజ్ఞాతె ఆత్మబిందురూపంబయినది.

19 యిాజ్ఞాతె సాక్షియైన ప్రత్యగాత్మస్వరూపంబయినది.

20 యిాజ్ఞాతె జీవాత్మైనది.

21 యిాజ్ఞాతె విష్కళాస్వరూపంబయినది.

22 యిాజ్ఞాతె పరమాత్మైనది.

యిా జీవాత్మపరమాత్మలకు భేదం అభేదం ముందు వ్రాయనైయున్నది.

భూతముల కూడికచేత అధ్యాత్మలు పుట్టిన విధము.

1 రక్తవర్ణమయిన పృధివితో పృధివికూడిన వెంటనే గుదమనెడు అధ్యాత్మ పుట్టెను.

2 రక్తవర్ణమయిన పృధివితో శ్వేతవర్ణమయిన జలతత్వముతోగూడుటవలన గంధమనెడు అధ్యాత్మ పుట్టెను.

3 రక్తవర్ణమయిన పృధివితత్వముతో నలుపువర్ణమయిన అగ్నితత్వముతోగూడుటవలన ముక్కు యనెడు అధ్యాత్మ పుట్టెను.

4 రక్తవర్ణమయిన పృధివితత్వముతో నీలవర్ణమయిన వాయువుతో గూడుటవలన అపానవాయువనెడి అధ్యాత్మ పుట్టెను.

5 రక్తవర్ణమయిన పృధివితత్వముతో సునీలమయిన ఆకాశముతో గలియుటవలన అహంకారమనెడి అధ్యాత్మ పుట్టెను.

6 శ్వేతవర్ణమయిన జలతత్వముతో రక్తవర్ణమయిన పృధివికూడిన వెంటనే శిశ్నమనెడి అధ్యాత్మ పుట్టెను.

7 శ్వేతవర్ణమయిన జలముతో జలముకూడిన వెంటనే రసమనెడి అధ్యాత్మ పుట్టెను.

8 శ్వేతవర్ణమయిన వుదకముతో నలుపువర్ణమయి అగ్నిగూడుటచేత నాలుకనెడి అధ్యాత్మ పుట్టెను.

9 శ్వేతవర్ణమయిన వుదకముతో నీలవర్ణమయిన వాయువు కలియుటచేత ప్రాణమనెడి అధ్యాత్మ పుట్టెను.

10 శ్వేతవర్ణమయిన జలతత్వముతో సునీలవర్ణమయిన ఆకాశతత్వం కలియుటచేత చిత్తమనెడి అధ్యాత్మ పుట్టెను.

11 నలుపువర్ణమయిన అగ్నితో రక్తవర్ణమయిన పృథివిగూడుటచేత పాదమనెడు అధ్యాత్మ పుట్టెను.

12 నలుపువర్ణమయిన అగ్నితో శ్వేతవర్ణమయిన జలముగూడుటవలన రూపమనెడి అధ్యాత్మ పుట్టెను.

13 నలుపువర్ణమయిన అగ్నితోగూడుటచేత అగ్నిగూడిన నేత్రమనెడి అధ్యాత్మ పుట్టెను.

14 నలుపువర్ణమయిన అగ్నితో నీలవర్ణమయిన వాయువుకూడినవెంటనే వుదానవాయువనెడి అధ్యాత్మ పుట్టెను.

15 నలుపువర్ణమయిన అగ్నితో సునీలవర్ణమయిన ఆకాశముతో కలియుటచేత బుద్ధియనెడి అధ్యాత్మ పుట్టెను.

16 నీలవర్ణమైన వాయువుతో రక్తమైన పృథివితో గలియుటచేత చేతులనెడి అధ్యాత్మ పుట్టెను.

17 నీలవర్ణమైన వాయువుతో శ్వేతవర్ణమైన జలము కలియుటచేత స్పర్శ అనెడి అధ్యాత్మ పుట్టెను.

18 నీలవర్ణమైన వాయువుతో నలుపువర్ణమైన అగ్నితత్వం గలియుటచేత చర్మమనెడి అధ్యాత్మ పుట్టెను.

19 నీలవర్ణమైన వాయువుతో వాయువుగూడినవెంటనే వ్యానవాయువనెడి అధ్యాత్మ పుట్టెను.

20 నీలవర్ణమైన వాయువుతో సునీలవర్ణమైన ఆకాశం కలియుటచేత మనస్సనెడి అధ్యాత్మ పుట్టెను.

21 సునీలవర్ణమైన ఆకాశతత్వముతో రక్తవర్ణమైన పృథివితత్వముతో కలియుటచేత నోరనెడి అధ్యాత్మ పుట్టెను.

22 సునీలవర్ణమైన ఆకాశముతో శ్వేతవర్ణమైన జలతత్వముతో కలియుటచేత శబ్దమనెడి అధ్యాత్మ పుట్టెను.

23 సునీలవర్ణమైన ఆకాశముతో నలుపువర్ణమైన అగ్నితత్వముతో కలియుటచేత చేతులనెడి అధ్యాత్మ పుట్టెను.

24 సునీలవర్ణమైన ఆకాశముతో నీలవర్ణమైన వాయువుచేరుటచేత సమానవాయువనెడి అధ్యాత్మ పుట్టెను.

25 సునీలమైన ఆకాశముతో కలియుటచేత ఆకాశముచేరుటచేతనే జ్ఞానమనెడి అధ్యాత్మపుట్టెను.

—♦ జ్ఞానేంద్రియములకు విషయములు. ♦—

1 చెవులకు విషయము శబ్దము.

2 చర్మమునకు విషయము స్పర్శము.

3 నేత్రమునకు విషయము రూపము.

4 జిహ్వకు విషయము రసము.

5 ముక్కుకు విషయము గంధము.

కర్మేంద్రియములకు విషయములు.

1 నోటికి విషయము, వచనము.

2 చేతులకు విషయము, దానము.

3 కాళ్ళకు విషయము, నడుచుట.

4 శిస్నమునకు విషయము, ఆనందము.

5 గుదమునకు విషయము, మలవిసర్జనచేయుట.

అంతరింద్రియచతుష్టయములకు విషయము.

1 మనస్సు విషయము, సంకల్పము.

2 బుద్ధికి విషయము, నిశ్చయము.

3 చిత్తమునకు విషయము, చింతన.

4 అహంకారమునకు విషయము, నేను నేననెడి, అహంభావన.

అంతరింద్రియచతుష్టయమునకు అధ్యాత్మ, ఆదిభూత, అధిదేవతలు.

1 మనస్సునకు అధ్యాత్మ సంకల్పము ఆదిభూతము చంద్రుడు అధిదేవత.

2 బుద్ధికి అధ్యాత్మ, నిశ్చయం అదిభూతం బ్రహ్మ అధిదేవత.

3 చిత్తం అధ్యాత్మ చింతించుట అతిభూతం జీవుడు అధిదేవత.

4 అహంకారం అధ్యాత్మ, నేనని వాదించుటే. అధిభూతం రుద్రుడధి దేవత.

పంచప్రాణములకు అధ్యాత్మ అధిభూతం అధిదేవతలు.

1 నీలవర్ణమైన సమానవాయువు అధ్యాత్మ, విజయుడు అధిదేవత.
2 డిటో వ్యానవాయువు అధ్యాత్మ జయుడు అధిదేవత.
3 డిటో వుదానవాయువు అధ్యాత్మ విశ్వయోని అధిదేవత.
4 డిటో ప్రాణవాయువు అధ్యాత్మ విష్ణు అధిదేవత.
5 డిటో అపానవాయువు అధ్యాత్మ విశ్వకర్మ అధిదేవత.

జ్ఞానేంద్రియములకు అధ్యాత్మ అధిభూత అధిదేవతలు.

1 చెవులు అధ్యాత్మ శబ్దం అధిభూతం దిక్కులు అధిదేవత.
2 త్వక్కు అధ్యాత్మ స్పర్శ అధిభూతం వాయువు అధిదేవత.
3 నేత్రం అధ్యాత్మ రూపం అధిభూతం సూర్యుడు అధిదేవత.
4 జిహ్వ అధ్యాత్మ గంధం అధిభూతం అశ్వనీదేవతలు అధిదేవతలు.

కర్మేంద్రియములకు అధ్యాత్మ అధిభూత అధిదేవతలు.

1 నోరు అధ్యాత్మ వచనం అధిభూతం అగ్ని అధిదేవత.
2 చేతులు అధ్యాత్మ దానం అధిభూతం ఇంద్రుడు అధిదేవత.
3 కాళ్ళు అధ్యాత్మ నడుచుట అధిభూతం విష్ణు అధిదేవత.
4 శిస్నం అధ్యాత్మ ఆనందం అధిభూతం బ్రహ్మ అధిదేవత.
5 గుదం అధ్యాత్మ మలవిసర్జన అధిభూతం మృత్యువు అధిదేవత.

పంచకోశములకు వివరము.

1 అన్నమయకోశం అనగ ఆకాశపంచకంబైన సునీలమైన ఆకాశతత్వమైన అహంకారము వ్యష్టి సమిష్టి భూతములతోగూడినదే అన్నమయకోశము అనగ పృధివితత్వం శరీరం.

2 ఆకాశతత్వమైన సునీలమైన బుద్ధి నీలవర్ణమైన వాయువు తత్వమైన పంచప్రాణములతోగూడినదే ప్రాణమయకోశము ఉచ్ఛ్వాసనిశ్వాసరూపమైన హంసస్వరూపం ప్రాణం.

3 ఆకాశతత్వమైన సునీలవర్ణమైన మనస్సు రక్తవర్ణమైన పృధివితత్వమై కర్మేంద్రియములతో గూడి మనోమయకోశము అనగ యిరవైయొక్క

వెయ్యి ఆరువందల హంసలచేతగూడినదే మనస్సు. మనోమయకోశము 25దో తత్వం.

4 ఆకాశతత్వమయిన సునీలవర్ణమయిన నలుపువర్ణమయిన అగ్ని యున్నఅగ్నితత్వపంచకముతోగూడినదే విజ్ఞానమయకోశము. ఇదే సూక్ష్మాంగము—పంచవింశతితత్వమయిన జ్ఞానం—ప్రజ్ఞానం బ్రహ్మ— కళామాత్ర—తేజస్సు.

5 ఆకాశతత్వం సునీలవర్ణమయిన 25 దో వాడైన జ్ఞాతతోగూడిన ఆనందమయకోశం. ఇదే కారణాంగం నిష్కళానందం.

—। స్థూలశరీరముయొక్క క్రమము ।—

1 అంతరింద్రియములు 5

2 పంచప్రాణములు 5

3 జ్ఞానేంద్రియములు 5

4 పంచతన్మాత్రలు 5

5 కర్మేంద్రియములు 5

ఈ యిరువదైదున్ను కలసి స్థూలశరీరమయినది. నానావ్యవహారం చేయుచున్నది. ఇదే మానుషజన్మం. దీనికే సృష్టిబ్రహ్మయని పేరు. జాగ్రదావస్థ స్థూలశరీరం.

—। సూక్ష్మశరీరముయొక్క క్రమము

1 పంచప్రాణములు 5

2 జ్ఞానేంద్రియములు 5

3 పంచతన్మాత్రలు 5

ఈపదిహేను యింద్రియములలోను—మనస్సు బుద్ధి—యీరెండున్ను కలసి సూక్ష్మశరీరమయినది. ఈ పదిహేనుతత్వములతోగూడినదే లింగదేహం. సూక్ష్మదేహం విష్ణువు అధికర్త స్వప్నావస్థ.

—। కారణాంగముయొక్క వివరము ।—

1 చిత్తము—జ్ఞాతయనే జీవునిలోగూడి యీజీవేశ్వరసన్నిధియే కారణాంగము. ఇదే ఈశ్వరతత్వం. ఇతనిపేరే ఈశ్వరుడు. సుషుప్తి కారణాంగము.

—। మహాకారణదేహముయొక్క వివరము ।—

ఏకమయి అద్వితీయమయి స్వయంప్రకాశమయి ఆపోజ్యోతికళాస్వ

రూపమయినదే సర్వసాక్షి, ప్రత్యగాత్మ.—ఇదే తుర్యం—మహాకారణం.

—। పంచభూతములవల్ల పుట్టిన వివరం ।—

1 రక్తవర్ణమయిన పృథివితత్వంవల్ల పుట్టినవి...యెముకలు, చర్మము మాంసము, నరములు, రోమములు. ఈ యైదున్ను కలిగినవి.

2 నలుపువర్ణమయిన అగ్నితత్వంవల్ల పుట్టినవి—ఆకలి, దాహము, నిద్ర, ఆలస్యము, స్త్రీకూటము. ఈ యైదున్ను గలిగెను.

3 శ్వేతవర్ణమయిన జలతత్వమువలన బుట్టినవి—నెత్తురు, మూత్రము, యింద్రియము, కళ్ళె, మెదడు యీ మొదలైనవి కలిగెను.

4 నీలవర్ణమయిన వాయుతత్వమువల్ల పుట్టినవి—కదలుట, నడుచుటత్వరపడుట, సిగ్గు, భయము యీ యైదున్ను కలిగినవి.

5 సునీలవర్ణమయిన ఆకాశతత్వమువల్ల కలిగినవి—కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం యనెడు షడ్వర్గములు పుట్టినవి.

—। దశవిధనాడుల వివరము ।—

1 ఇడానాడి. ముక్కునకు యెడమభాగమందుండును. శివుడు అధిదేవత.

2 పింగళానాడి. ముక్కునకు కుడిభాగమందుండును. విష్ణువు అధిదేవత.

3 సుషుమ్నానాడి. ముక్కుకు పైభాగమందుండును. బ్రహ్మఅధిదేవత.

4 అస్థినీనాడి. జిహ్వయందు యెడమనేత్రమందుండును. వరుణుడు అధిదేవత.

5 గాంధారినాడి. కుడినేత్రమందుండును. ఇంద్రుడధిదేవత.

6 పూషానాడి. కుడిచెవియందుండును. దిగ్దేవత అధిదేవత.

7 పయస్విని నాడి. అనగ యెడమచెవియందుండును. బ్రహ్మ అధిదేవత.

8 అలంబసునాడి. అనగ శిస్నమందుండును. అగ్ని అధిదేవత.

9 కుహూనాడి. అనగ గుదస్థానమందుండును. భూమి అధిదేవత.

10 శంకిణీనాడి. అనగ నాభిస్థానమందుండును. చంద్రుడు అధిదేవత.

—। దశవిధవాయువులయొక్క స్థానవివరము ।—

1 నీలవర్ణమయిన వాయువుతత్వం సమానవాయువు యిది నాభిస్థానమందుండును. ఆపాదమస్తకపర్యంతము నాడులయందు వ్యాపించి అన్నరసము

మొదలగువాటియొక్క సత్తువను సమస్తనాడులకు పంచిపెట్టుచుండును.

2 శ్వేతవర్ణమయిన జలతత్వం వ్యానవాయువు సర్వాంగములను వ్యాపించి దేహమంతయును నిండియుండును.

3 నలుపువర్ణమయిన అగ్నితత్వమయిన వుదానవాయువు కంఠమందుండి తుమ్మును, దగ్గును బుట్టించును. రుచులుగోరును. అన్నరసము ఆత్మకు భావన చేయించును. కలవరించును కలలుకనును.

4 సునీలవర్ణమయిన ఆకాశతత్వం ప్రాణవాయువు. హృదయస్థానమందుండి అంగుష్ఠము మొదలగునవి వెన్నెముక మొదటివరకు వ్యాపించి ఉఛ్వాసనిశ్వాసములచేత అన్నం జీర్ణముచేయించును.

5 రక్తవర్ణమయిన పృథ్వితత్వం అపానవాయువు. గుదస్థానమందుండి మలమూత్రములను విడిపించి అధోద్వారమును బంధించి అన్నరసమును వ్యాపించి సకలరోమనాడులయందు పంచిపెట్టును.

6 నీలవర్ణమయిన వాయుతత్వం నాగవాయువు. గుదస్థానమందుండి చలనములేక గీతారాగాదులయందుండును పాడించును.

7 శ్వేతవర్ణమయిన ఉదకతత్వం కూర్మవాయువు. కంఠమందుండి ఆవలింతపుట్టించి యెక్కులుకూడా పుట్టించును.

8 రక్తవర్ణం పృథివితత్వం కుకురవాయువు. నాశికాగ్రమందుండును. తుమ్ము, దగ్గు మొదలగునవి పుట్టించును.

9 ఆకాశతత్వం సునీలవర్ణం దేవదత్తవాయువు. గుహ్యమందుగూడి నేత్రమందుండి తుమ్ము మొదలగు ధర్మములను బుట్టించును. ధర్మములను జేయించును.

10 నీలవర్ణమయిన వాయుతత్వం ధనంజయవాయువు. వాయుతత్వమయిన సహస్రమయిన బ్రహ్మస్థానమందుండి చెవులరంధ్రములలో ప్రవేశించి సముద్రము భంగి ఘోషించును. చిత్రములుగా నాదములనుబుట్టించును. మరణకాలమునకు ముందుగ సిద్ధోషమయిపోవును.

— । అంతరేంద్రియముల స్థానములు । —

1 జ్ఞాత చక్షుస్థానం.

2 మనస్సు కంఠస్థానం.

3 బుద్ధి ముఖస్థానం.

4 చిత్తం నాభిస్థానం.

5 అహంకారం హృదయస్థానం.

—॥ పంచాగ్నుల వివరము. ॥—

1 జ్ఞానాగ్ని ఆత్మయందుండును.

2 కాలాగ్ని పదములయందుండును.

3 క్షుదాగ్ని నాభియందుండును.

4 శీతాగ్ని హృదయమందుండును.

5 కోపాగ్ని నేత్రమందుండును.

—॥ జ్ఞానేంద్రియములకు విషయములు ॥—

1 శ్రోత్రేంద్రియము అనగ చెవులు ఆకాశతత్వం దిక్కులు అధిదేవతలు శబ్దమే విషయం క్షరం అక్షరం దీనిభేదములు.

2 త్వగింద్రియమనగ చర్మము వాయువుతత్వం రుద్రుడు అధిదేవత స్పర్శమే విషయం శీతం వుష్ణం కఠినం మృదువు యీనాలుగున్ను స్పర్శభేదములు.

3 చక్షురింద్రియం అనగ నేత్రము అగ్నితత్వం సూర్యుడు అధిదేవత. రూపమే విషయం శ్వేత పీత హరిత రక్త మంజిష్ట కృష్ణవర్ణములు ఇవి రూపభేదములు.

4 జిహ్వేంద్రియము అనగ నాలుక వుదకతత్వం వరుణుడు అధిదేవత. రసమే విషయం మధుర ఆమ్ల తిక్త కటు కషాయ లవణములు యీయారున్ను రసభేదములు.

5 ఘ్రాణేంద్రియం అనగ ముక్కు పృథివితత్వం అశ్వనీదేవతలు అధిదేవతలు. గంధమే విషయం సుగంధదుర్గంధములు యీరెండున్ను గంధభేదములు.

కర్మేంద్రియముల వివరము, అధ్యాత్మ, అధిదేవత, అధిభూతములు.

1 వాగింద్రియమనగ నోరు నాగవాయువు అతిభూతం అగ్ని అధిదేవత. వచనం విషయం సువాక్యం దుర్వాక్యములు రెండున్ను వచనభేదములు.

2 ప్రాణేంద్రియములు అనగ చేతులు కూర్మవాయువు అధిభూతం. యింద్రుడు అధిదేవత. దానమే విషయం దానాదానములు రెండున్ను దానభేదములు.

3 పాదేంద్రియము అనగ కాళ్లు కుకురవాయువు అధిభూతం విష్ణు వధిదేవత గుణమే విషయం గమనభేదములు.

4 గుహ్యేంద్రియమనగ ప్రజాపతి ధనుంజయవాయువు అధిభూతం మృత్యువు అధిదేవత మలవిసర్జనమే విషయము.

కర్మేంద్రియములు లయించు క్రమము.

1 రక్తవర్ణమైన పృథివితత్వముయొక్క కఠినాంశము సునీలవర్ణమయిన ఆకాశతత్వముతో గూడుకొనియున్న బయలాంశముతో కూడినయెడల వాక్కు లయించును.

2 రక్తవర్ణమైన పృథివితత్వముయొక్క కఠినాంశము నీలవర్ణమైన వాయువుతత్వముయొక్క చలనాంశముతో గూడినయెడల పాణిలయించును.

3 రక్తవర్ణమైన పృథివితత్వంయొక్క కఠినాంశము నలుపువర్ణమైన అగ్నితత్వముయొక్క తేజాంశముతో గూడినయెడల పాదములయించును.

4 రక్తవర్ణమైన పృథివితత్వముయొక్క కఠినాంశము శ్వేతవర్ణమయిన జలతత్వముయొక్క ద్రవాంశముతో కూడినయెడల గుహ్యములయించును.

5 రక్తవర్ణమయిన పృథివితత్వంయొక్క కఠినాంశముతో శ్వేతవర్ణమయిన జలతత్వముతో కూడినయెడల గుహ్యము లయించును.

పంచతన్మాత్రలు లయించు క్రమములు.

1 శ్వేతవర్ణమైన జలతత్వముయొక్క ద్రవాంశము సునీలవర్ణం ఆకాశతత్వముయొక్క బయిలాంశముతో కూడినయెడల శబ్దము లయించును.

2 శ్వేతవర్ణమైన జలతత్వముయొక్క ద్రవాంశము నలుపువర్ణమయిన అగ్నితత్వంయొక్క తేజాంశముతో గూడినయెడల రూపము లయించును.

3 శ్వేతవర్ణమైన జలతత్వముయొక్క ద్రవాంశము నీలవర్ణమయిన వాయువతత్వంయొక్క చలనాంశముతో గూడినయెడల స్పర్శలయించును.

4 శ్వేతవర్ణమైన జలతత్వముయొక్క ద్రవాంశముతో కూడినయెడల రక్తవర్ణమైన పృథివితత్వంయొక్క కఠినాంశముతో గూడినయెడల గంధం లయించును.

జ్ఞానేంద్రియములు లయించుక్రమము.

1 నలుపువర్ణమైన అగ్నితత్వంయొక్క తేజాంశము నీలవర్ణమయిన ఆకాశతత్వముయొక్క బయిలాంశముతో కూడిన యెడల శ్రోత్రంలయించును.

2 నలుపు వర్ణమైన అగ్నితత్వంయొక్క తేజాంశము నీలవర్ణమైన, వాయువు తత్వముయొక్క చలనాంశముతో కూడినయెడల త్వక్కులయించును.

3 నలుపువర్ణమైన అగ్నితత్వంయొక్క తేజాంశము నీలవర్ణమయిన వాయువతత్వముయొక్క చలనాంశముతో కూడినయెడల త్వక్కులయించును.

4 నలుపువర్ణమైన అగ్నితత్వముయొక్క తేజాంశము రక్తవర్ణమైన పృథివితత్వయొక్క ద్రివాంశముతో కూడినయెడల జిహ్వాలయించును.

పాదేంద్రియములు లయించుక్రమము.

1 నీలవర్ణమైన వాయువతత్వముయొక్క చలనాంశము సునీలవర్ణమైన ఆకాశతత్వముయొక్క బైలాంశముతో కూడినయెడల సమానవాయువు లయించును.

2 నీలవర్ణమైన వాయువతత్వముయొక్క చలనాంశము నలుపువర్ణమైన అగ్నితత్వముయొక్క తేజాంశముతో కూడినయెడల వుదానవాయువు లయించును.

3 నీలవర్ణమైన వాయువతత్వముయొక్క చలనాంశము శ్వేతవర్ణమైన జలతత్వంయొక్క ద్రివాంశముతో కూడినయెడల ప్రాణవాయువు లయించును.

4 నీలవర్ణమైన వాయువతత్వముయొక్క చలనాంశమువలన రక్తవర్ణమైన పృథివితత్వంయొక్క కఠినాంశముతో కూడినయెడల అపానవాయువులయించును.

అంతరింద్రియములు లయించుక్రమము.

1 సునీలవర్ణమైన ఆకాశతత్వమైన బైలాంశముతో రక్తవర్ణమైన పృథివి తత్వముయొక్క కఠినాంశముతో కూడిన అహంకారము లయించును.

2 సునీలమైన ఆకాశతత్వముయొక్క బైలాంశముతో శ్వేతవర్ణమైన జలతత్వముతో ద్రవాంశముగూడినయెడల చిత్తము లయించును.

3 సునీలవర్ణమైన ఆకాశతత్వంయొక్క బైలాంశముతో నలుపువర్ణమైన అగ్నితత్వముయొక్క తేజాంశముతో కూడినయెడల బుద్ధిలయించును.

4 సునీలమైన ఆకాశతత్వంయొక్క బైలాంశముతో నలుపువర్ణమైన అగ్నితత్వముయొక్క చలనాంశముతో గూడినయెడల మనస్సులయించును.

వ్యష్టిభూతములు లయించు క్రమము.

1 రక్తవర్ణమైన పృథివితత్వంయొక్క కఠినాంశముతో నీలవర్ణమయిన వాయువతత్వంయొక్క చలనాంశముతో శ్వేతవర్ణమైన జలతత్వంయొక్క ద్రవాంశముతో కలియుటచేత ఉదకములయించును.

2 శ్వేతవర్ణమయిన జలతత్వంయొక్క ద్రవాంశముయొక్క నలుపువర్ణమైన అగ్నితత్వంయొక్క తేజాంశము కూడినయెడల అగ్నిలయించును.

3 నలుపువర్ణమైన అగ్నితత్వంయొక్క తేజాంశముతో నీలవర్ణమైన వాయువుతత్వంయొక్క చలనాంశముతో కూడుటచేత వాయువు లయించును.

4 నీలవర్ణమైన వాయువుతత్వంయొక్క ద్రవాంశముతో సునీలమైన ఆకాశము బైలాంశముతో బైలాంశము కూడుటచేత ఆకాశతత్వము లయమయినది.

5 ఆకాశతత్వమైన జ్ఞాత ఆత్మలో గలియుటచేత తానేపరబ్రహ్మంబయినది.

ఈపంచవింశతి తత్వములు లయమై మిగిలిన పదార్థం బ్రహ్మ పదార్థం మాయ యెరుక అవిద్యలు॥ స్మృతి॥ అనాదిమూల జ్ఞప్తికళామాత్ర శరీరం నాస్తినిశ్చయం॥ అని యీమాయాశబలిత బ్రహ్మమునకు మూలాభావం తనంతటతానే వచ్చిన యట్లు వచ్చినది. పంచవింశతి తత్వాత్మకంబైన జ్ఞాతయనే హంసయనే మనోబింబువనే వ్యవహారికజీవుడు నిర్గుణపరబ్రహ్మమందు అనాదిమూలజ్ఞప్తి అవ్యక్తమూలప్రకృతిత్రిగుణాత్మకమాయాశక్తి నామరూపక్రియాత్మకంబై పంచభూతమిశ్రమజగత్రయంబయి పరమాత్మకు ఆరోపితంబైనది. ఎట్లనిన శ్రుతి. అనాత్మసృష్టె అవివేకనిద్రా అహంమనుస్వప్నగతింగతోహం॥ ఇత్యాదిశ్రుతిప్రమాణములు చెప్పుచున్నవి, కలలోదోచిన శరీరం యేలాగో ఆలాగే ఆప్రకారమే అనాత్మసృష్టిచేత తోచబడిన స్వప్నము తనంతటతానే వచ్చి తనంతటతానే మూలాభావమయినది. ఈమూల జ్ఞప్తికళామాత్రశరీరమె సుషుప్తియందు మెళుకువ యేలాగువచ్చి సృష్టిస్థితిలయములై జననమరణములకు గారణమయినది. లింగదేహం కలలోన నరుకులాడిన గలవె గాయములు మేలుకాంచినవెనుక దెలియక మునుపటి సంశృతి కలకలు విజ్ఞానికేలగలుగ దోచును శయ్యనుండియు పెక్కుదేశముల దిరుగ కలగాంచుచున్న నిద్రితునిభంగి దా సచ్చిదానందమయుడయ్యు దా

జననమరణబాధలను బొందినట్లుంట భ్రాంతిగాదే యనునార్యోక్తి చెప్పు చున్నది.

శృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం అపమృత్యుర్భవిష్యతి॥ శృతి। అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచ్యతే॥ ఇత్యాదిశృతిప్రమాణంబులు ఘోషించుచున్నవి. ఎట్లనిన,

అధ్యారోపాపవాదమనగ లేనిదేవున్నదని యున్నదే లేదని చెప్పవలసివచ్చెను. లేనిదానిని కలుగజేసి జెప్పుట అధ్యాఆరోపణము. ఎట్లనిన, మహావాక్యరత్నావళి। మృగతృష్ణజంపీత్వాత్మ ప్తిశ్చేదస్థ్వదంజగత్॥ గగనే నీలిమాభాతిశ్చేదస్థ్వదంజగత్॥

రజ్జౌసర్పభ్రాంతివత్సర్వం దారువపురుషవత్సర్వం సుక్తిరజతతత్సర్వంజగత్ వంధ్యాపుత్రవత్సర్వం విద్యుల్లభ్రమవిషవత్ స్వప్నభ్రాంతివత్ సర్వంజగత్॥

త్రాటియందు సర్పము ఆరోపితంబైనట్లున్ను దారువందు పురుషాధ్యారోపంబును ముత్యపుచిప్పలయందు రజితాధ్యారోపంబును యెండమావులయందు జలమధ్యారోపంబును ఆకాశమందు నీలపీతాధ్యారోపంబును గొడ్డువానికి పుత్రాధ్యారోపంబును మేఘమందు విద్యుల్లభ్రమధ్యారోపంబును స్వప్నమందు లేనిపదార్థములు యున్నట్టు వున్నది లేనట్టు తోచబడిన స్వప్నభ్రాంతి.

యదార్థస్థితియందు ఆజీవభ్రాంతియనే మనస్సు పరబ్రహ్మమందారోపింపబడినదే కావున పరబ్రహ్మము నెరింగినవారికి ఆజీవభ్రాంతియనే మనస్సు కనబడనే కనబడదు. రజ్జువందు సర్పభ్రాంతిబొందినవానికి యిదిరజ్జువని అధిష్ఠానమును దెలసికొనగానే ఆరోపితమగు సర్పము కానరానట్లు అధిష్ఠానమగు దారువందున మనుష్యుడు ఆరోపితమగునట్లు మనుష్యుడు తోపని విధమున నెండమావులని దెలసికొనినపిదప దానియందు ఆరోపితంబైన జలము దృష్టికి గోచరముగానిభంగి యిది ముత్యపుచిప్పయని యదార్థస్థితిని దెలసికొనగానే దానిపై భ్రాంతి నారోపింపబడిన వెండి మరల కానంబడని మాడ్కి ఇది ఆకాశముకాని నలుపుకాదు. అని గ్రహించినపిదప నానలుపు మరల గానరానిపగిది స్వప్నము మేల్కొనినపిదప స్వప్నపదార్థములు నిజముగానిపగిది గొడ్రాలికి బిడ్డ యెప్పుడూ పుట్టనేలేదు యని మేఘమందు

మెరుపుతీగ తానంతట తానేవచ్చి మరల క్షణమాత్రమైన కనపడనట్లున్న సర్వాధిష్ఠానమగు బ్రహ్మమైన తన్నుదా నెరింగిన పరమాత్మయందారోపింప బడిన మనస్సు భ్రాంతిగానే కానరాదు. కావున శ్రుతి॥ వుల్కాహస్తో యథా కచిత్ ద్రవ్యమాలోక్యతాంత్యజేత్ జ్ఞానేనజ్ఞేయమాలోక్య పశ్చాద్జ్ఞానం పరిత్యజేత్ ॥

చోరుడు కాగడాను వెలిగించి ఆవెలుగువలననే ద్రవ్యమును గ్రహించి ఆకాగడాను త్యజేత్ పరిత్యజించినట్లుగనే జ్ఞానమనే మనస్సుచేత జ్ఞేయమనే బ్రహ్మమును తాదెలసి నేను తెలిసితిననే అహంకారమును పరిత్యజించినటుల ఆరోపితంబైన జీవభ్రాంతిని అట్లనే విడచి వాస్తవస్థితిలో యితడు జీవుడు కాడని తలంపు. ఇది పాము అని త్రాటిని చూచుచున్నను భ్రాంతిచే గలిగిన తలంపువలె సర్వపరిపూర్ణబ్రహ్మైన తను దా జూచుచున్నను భ్రాంతిచే గలుగుచున్నదియె కదా గావున పైవిధముగ వ్యష్టినుండి నీస్వరూపమును విభాగించి కూటస్థబ్రహ్మమాత్రముగ దెలసికొనిన పిదప సమస్తదేహమనుష్యాది పంచకోశములను అట్టి వాని కారణములగు పంచభూతములను ఆత్మ కాదని నిషేధించి బ్రహ్మరూపమును వానికంటె వేరుగా నిర్ణయింపబడును.

శ్రుతి॥ శ్రవణమనన నిధిధ్యాసనసమాధిభ్రాంతిలక్షణం బ్రహ్మవిశ్వం ద్వయంమిథ్యా ఇతినిశ్చయమేవహి శిష్యోర్నాస్తి గురోర్నాస్తి నాస్తిజ్ఞప్తికథా చన ఏతద్వాక్యవిభేయం గురువాక్యే నలభ్యతే॥

శ్రుతి॥ వేదశాస్త్రపురాణాసహితిపరసాదికానిచ మంత్రయంత్రాది విద్యానాం శ్రుతిరుచ్చాటనాదికం ఉపభ్రమశ సమస్తానా జీవానాం భ్రాంతిచేతసాం॥ శ్రుతిప్రమాణములు చెప్పుచున్నవి.

ఏసమయమందు జీవభ్రాంతి అనగ అధిష్ఠానమగు బ్రహ్మము నెరుంగలేక నేను జీవుడను బ్రహ్మమునకు ప్రతిబింబమైన నాకు కామక్రోధాదులు గలవు అను భ్రాంతికలిగియుండునో అప్పుడు యీప్రపంచమంతయు ప్రపంచాకారమైన మనస్సు జీవుడు కానవచ్చును. చేతనుడగు జీవునకు జడమగు ప్రపంచమునకు పరబ్రహ్మమే సస్వరూపమే యాధారము గావున నేను జీవుడను అని తనకు జీవత్వమున్నదని తోచినటు యధిష్ఠానజ్ఞానముచే యిది ప్రపంచమనికూడ ప్రపంచభ్రాంతి కలుగును. ఇట్లుగాక యదార్థస్వరూపవిజ్ఞానము కలిగి బ్రహ్మమును అని భ్రాంతితోపగానే భ్రాంతిలేకపోవుటచే దృశ్యప్రపం

చాకారమైన మనస్సనే జీవుడు కానరాడు. యదార్థస్థితియందు బ్రహ్మమునకు ప్రతిబింబమనునదియే లేదుగదా యీకారణమువలన—శృతి॥ నారాయణోపనిషత్తు॥ నారాయణోపరోవస్తు తస్మిన్నాహంకదాచన గుణత్రియానవిద్యాంశై వికారరహితంసదా॥ ప్రమాణములు చెప్పియున్నవి.

ఈజగద్భ్రాంతి యెట్టిదనిన, ఒక చిన్నయితిహాసముకలదు. అది యెట్టిదనిన—

ఉశ్శృక్ఖ- యనే దేశములో కరచరణహీనుడనే వంధ్యాపుత్రుడుకలడు. అతను శశవిషాణములనే బాణములను ధరించి మహారణ్యమునకు వేటకువెళ్లుచుండగా దాహముగలిగి మృగతృష్ణలో నీరుద్రావి గంధర్వనగరం మీదికి యుద్ధమునకుబోయి గగనపుష్పము సాధించికొనివచ్చి యుశ్శృక్ఖనె స్త్రీకి యివ్వగా అంధుడగు గుడ్డివాడు చూచి వినబడని చెవిటివానితో చెప్పగా తలలేని మొండివాడు శిరఃకంపనము జేసి నవ్వినట్లుగ యీజగద్భ్రాంతి లేనిదే వున్నట్టుగ తోచబడినది. అసిన మూలజ్ఞప్తికళామాత్రి శరీరంబనే యనాదిమూలప్రకృతియనే జగద్భ్రాంతి తోచబడినది. మూలాభావముగ తోచబడిన జీవభ్రాంతి తన్ను తా దెలియక సర్వచరాచరప్రపంచమంతయు మూలజ్ఞప్తికళామాత్రస్వరూపమనే మలినసత్వప్రధాన మాయాసమన్వితమైనది. శృతి॥ మూలంభావం ఇదంజ్ఞాతుంసశరీరం నాస్తికేవలం॥ ఈజ్ఞాతయనే జీవభ్రాంతి పంచవింశతితత్వాత్మకుడైనవాడే క్షేత్రజ్ఞుడు క్షేత్రము క్షేత్రి క్షేత్రజ్ఞద్వయదోషం గమనాగమనములకు రాకపోకలకు కారణం. ఉపాధిద్వయదోష కళాస్వరూపమైన జీవాత్మ. ఈజీవాత్మే ప్రకృతిపురుషద్వయము క్షరాక్షరద్వయము క్షేత్రక్షేత్రజ్ఞద్వయము ప్రకృతీపురుషద్వయము కార్యకారణద్వయము జీవేశ్వరద్వయము ఆత్మానాత్మద్వయము యీద్వయదోషమే శరీరాత్మవై ప్రకాశించుచున్నవి. ఈశరీరాత్మలె లోకాలోకములు ఆదిమధ్యాంతములు లేక తనంతట తానై తనయందనగ పరమాత్మయందు—శృతి॥ రజ్జగ్నానాత్ భాతిరజ్జుర్యదాహి స్వాత్మజ్ఞనదాత్మనో జీవభావః ఆప్తోక్తాహిర్ భ్రాంతినాశేశరజ్జుర్. జీవోనాహందేశికాప్తోశివోహం॥ త్రాటియందు సర్పారోపణంబువలె తనయందు తానే తోచబడిన జీవభ్రాంతి జగద్భ్రాంతి కల్పింపబడినది.

అధ్యాత్మసాంఖ్యయోగము.

అది యెట్టులనిన — ఒక చిన్నకథ దృష్టాంతముగా చెప్పబడియున్న ఉళ్ళక్కి యనే దేశములో దబ్బర యను నొకపట్టణముగలదు. ఆపట్టణమును యేమీలేని ప్రభువు పాలించుచుండును. యాప్రభువుకే మంత్రులైన వంధ్యాపుత్రుడు, దారువపురుషుడు వీరిరువురిని రాజు పిలిచి మీరిరువురు బోయి ఆకాశపుష్పము తెమ్మని శెలవిచ్చిన యామిరువురు ప్రయాణమై బోవుచు నానామార్గమున వివిధవేడుకలను జూచుచు పోయిపోయి నొకప్రదేశమున రజతశుక్తికములు విశేషముగ నుండుటను జూచి యామంత్రులిరువురు వెండిగనియని మిగుల సంతసించి ఆహా తమ్ముడ ఓహో యన్న మనము లోలిజన్మమున యెంతటిపుణ్యము జేసితిమో తెలియదు. మన కీజన్మమున వెండిగని సంభవించినది. కృతార్థులమైతిమని యామిరువురు పైవస్త్రములను భూమిమీద బరచి యాగుల్లలను ప్రోగుచేసుకొని మూటకట్టుకొనిరి. ఆమూటలో వంధ్యాపుత్రుడు గట్టినమూట పెద్దదిగానుండుటను దారువపురుషుడు చూచి అన్నా మనమిద్దరము నక్కటిగగూడి వచ్చితిమి యేమిదొరకినను సమానములుగా పంచుకోవలయునే గాని వ్యత్యస్తపుభాగములుగా నుండకూడదు. నీమూట పెద్దదిగాను నామూట చిన్నదిగా నున్నది. నాకు పంచిపెట్టుమని యడిగిన వంధ్యాపుత్రుడు నేను నీకు పంచిపెట్టను అనెను. నేను జాస్తిగా ప్రోగుచేసుకున్నాను. నీవును ప్రోగుచేసుకోరాదా యనెను. దారువపురుషుడు పంచిపెట్టక విన్న బోనివ్వననెను. అతనిమాట బట్టుకొనెను. ఆవంధ్యాపుత్రుడు రోషించి అతనిని బిడికిటను బొడచెను. దారువపురుషుడు రౌద్రాకారుడై అతని రొమ్ముమీద గొట్టెను. అంత నాయిరువురు హస్తములతో బోరాడి ఆ యుద్ధము జేయుమని యోచించి శశివిషాణములను నూడబెరికి వాటితో యుద్ధముచేయుచు దేహములు గాయములుపడి రక్తములు గారుచుండగ మిగుల దప్పిగొని దాహముతీర్చుకొనినపిదప మరల యుద్ధము జేయుదమని యోచించి యెండమావులను చూచి నీళ్ళని భావించి అత్యంతదాహముచేత దప్పిగొని వారిరువురు పరుగుబారి బోవుచుండిరి. ఆ దారిలో గొప్పరజ్జుసర్పముగలది ఆసర్పవిషము తల కెక్కినవారలై వెంటనే ప్రాణవియోగము నొందిరి. ఇట్లు జరిగిన దృష్టాంతమంతయు యుళ్ళక్కి యెట్లనిన — దత్తాత్రేయోపనిషత్ ॥ బహుధా శ్రుతయః ప్రవదంతి తదావియదాదిమిదం మృగతోయసమం యదిచైకనిరంతర సర్వమిదం ఉపమేయమథో హ్యుపమాచకథం — ఇత్యాద్యుపనిషత్ ప్రమా

ణాంబులు చెప్పుచున్నవి.

త్వం నీవు ఏకనిరంతర సర్వశివం కేవలుండును నిత్యుండును ప్రపంచ స్వరూపుండును మంగళస్వరూపుండును యగు పరమాత్మ భవసి యనిచ యగుదువేని తథా యెప్పుడు ఇదం ఈవియ వాదిః ఆకాశాది పంచమహాభూత మయమైన ప్రపంచకము. మృగతోయసమం యెండమావులలో నీళ్ళవలె తవ నీక భవతి యగుచున్నది. బహుధా పెక్కుతెరంగుల శ్రుతయః వేదములు ప్రవదంతి చెప్పుచున్నవి. అట్లుండగ అంతహి అందువలననే తత్ ఆపరమాత్మ యొక్క ఉపమేయం మరియొకవస్తువుతో సరిపోల్చుటకు తగినదనిగాని లేక వుపమాంచ వుపమేయమునకు వుపమానమునిగాని తనతో సమానమైన వస్తువు మరియొకటి కలదనిగాని నాస్తి లేదనిగాని కథం వదామి యెట్లు చెప్పుచున్నారు. ఇత్యాద్యుపనిషత్॥ ప్రమాణతః ఆకాశస్య గుణశబ్దో నిశ్శబ్దో బ్రహ్మముచ్యతే॥ నిశ్శబ్దో కాశముబోలిన యాకారముగల పరమాత్మనైన నీకు విషయసంబంధం యెట్లుకలుగుచున్నది. పరతత్త్వస్వరూపమైన పరమాత్మకు రూపం అరూపం విరూపం కలుగనేరదు. పరమార్థ విచారమునందు కర్మను కర్మమువల్లగలుగు శరీరవిచారము నాస్తి లేదు. శ్రుతి॥ కర్మాభావే జన్మం నాస్తి జన్మాభావే ఫలం నహి ఫలాభావే భయంకృత్వా భయాభావే నసంశయః॥ శ్రుతులు చెప్పుచున్నవి. జీవబ్రహ్మైక్యజ్ఞానముగలవానికి కర్మను కర్మవలనగలుగు శరీరం నాస్తి కేవలం—శ్రుతి। మూలాభావ ఇదంజ్ఞాతుం శరీరంనకినుస్థి॥

జ్ఞాతయనే వ్యవహారిక జీవుడు॥ శ్రుతి॥ నజాయతే నమ్రియ్యతే యాజ్ఞాతయనె జీవుడు పుట్టనేలేదు లయముగాలేదు యాజ్ఞాతయనె ప్రజ్ఞాన స్వరూపమునకు ధర్మ॥ శ్రుతి। మాతానాస్తి-పితానాస్తి నాస్తిబంధు సహోదరః అర్థం నాస్తి- గృహంనాస్తి॥ తల్లిలేదు తండ్రిలేదు బంధువులులేరు. సహోదరులులేరు ధనంలేదు యిల్లులేదు.॥శ్రుతి॥ నిర్మలమేతథాజ్ఞాన స్వరూపమును గుర్తెరుగుట గురుద్రోహము. కక్కినకూటికి యాసించి మరల స్వీకరించినట్లె తిరుగ పునరావృత్తికి కారణము. ॥శ్రుతి॥ జన్మనాజాయతె కర్మం కర్మనాజాయతె జన్మం॥ గుర్తెరుగుట గురుద్రోహము. పునర్జన్మము దానివల్ల కర్మము పుట్టని చావనిది నీనిజస్వరూపము యాజ్ఞాతయనే ప్రజ్ఞానం అట్టిపరమాత్మయందు తనంతటతానే వచ్చి కొన్నిదినములుండి తనంతటతానే మటుమాయముగా బోవును॥ శ్రుతి॥ జన్మాభావె కర్మంనాస్తి కర్మాభావె ఫలంనహి ఫలాభావె

భయంకృత్వా భయాభావే నసంశః॥ తన్నుతా దెలసుకొనిన ప్రజ్ఞానస్వరూపమైన జీవభ్రాంతి యనే కర్మరహితమె జన్మరహితం జన్మరహితమె ఫలరహితం ఫలంనాస్తి బ్రమయనే జీవభ్రాంతిరహితమె తత్ మోక్షమ్ పునరావృత్తిరహితమ్ తననిజస్వరూపమే కేవలాత్మ. తననిజస్వరూపమే పరబ్రహ్మమ్ పరమాత్మ పరిపూర్ణం సద్గురుకటాక్షమున తన్నుతా దెలసి జీవభ్రాంతిరహితమై జననమరణప్రవాహమనే మహాసముద్రము దాటి తననిజస్వరూపమందు నిర్వివసమాధిపరుండై యుండె నంతయూ సర్వప్రపంచము జీవజ్ఞప్తియనే చిత్తసంకల్పము యీ చిత్తసంకల్పమే॥ శ్రుతి అనాత్మదృష్టే అవివేకినిద్రా అహంమను స్వప్నగంతింగతోహం॥ అనాత్మదృష్టిచేత తోచబడిన కలలోవచ్చిన శరీరములు మొదుండివచ్చెను. ఎచ్చటికిబోయెను. జీవభ్రాంతిచేత తోచెనేగాని నిజముగా రాలేను. నిజముగాబోలేదు. ఆహా ఇదియేమి ఆశ్చర్యముగానున్నది. ఈ మూలజ్ఞప్తియె ప్రజ్ఞానస్వరూపము జీవభ్రాంతి యెన్నివిధముల భ్రమింపజేయుచున్నది. ఈ మాయాశబళితబ్రహ్మమనె మాయావిద్యయనే అవ్యక్తమనె మొదలను విచారించిన కొద్ది చిత్తసంకల్పమనె జీవభ్రాంతి విస్తరించుచున్నది. ఈ సర్వచరాచర ప్రపంచకము ప్రజ్ఞానస్వరూపమె. జీవభ్రాంతియనె మూలప్రకృతి జీవేశ్వరులు ఆత్మానాత్మలు చిదాకాశము చిత్తు, సర్వసాక్షి, ద్రష్ట, ఐక్యము యీ మొదలయినవన్నియు సర్వధర్మాన్ పరిత్యజ్య అనుగీతావచనాత్ సర్వసంగపరిత్యాగమనె వైరాగ్యము తత్వమునకు దూరమైన అజ్ఞానప్రపంచ సంసారబంధమునుండి విడువబడిన జీవభ్రాంతి రహితమైనవాడైన జీవునకు జననమరణంబులును కలుగనేరవు. నీ నిజస్వరూపము కల్పనారహితమైన నిస్సంకల్పము నీ నిజస్వరూపమె కేవలాచలపరిపూర్ణ పరబ్రహ్మస్వరూపము.

నీ నిజస్వరూపము శాశ్వతము. నీ నిజస్వరూపము రెండవది కాదు. రెండవది లేదు. నిన్ను దర్శించిన తన్నుతా దెలసిన మహాత్ములకు జన్మరహితము. తన్నుతా దెలియుట॥ శ్రుతి॥ దత్తాత్రేయ వుపనిషత్ గురుశిష్యవివర్జిత సర్వసమం నహిజాగ్రసుషుప్తి తురీయపదం నహిపుణ్యపదం నహిపాపపదం ఛందోలక్షణ నహినహిసర్వం॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబు లున్నవి. గురుశిష్యవివర్జితమైన నీ నిజస్వరూపం జాగ్రత స్వప్నసుషుప్తుల విలక్షణము నీ నిజస్వరూపం పుణ్యపదమ్ము, పాపపదము నాస్తి. ఛందస్సు నాస్తి లేదు తన

కన్నా అన్యములేని నీ నిజస్వరూపమె నిజగురుస్వరూపమైన కేవలపరబ్రహ్మము॥ శృతి। సర్వసారపూర్ణోపనిషత్। సర్వాతీతం సాంప్రదాయేనబోధ్యం సర్వవ్యాప్త సచ్చిదానందరహితం అంతర్బహిశ్చయోర్విద్వాన్ అచలఏవ ససంశయః సర్వదాభాతిపూర్ణం నిర్వ్యజనం నిరామయం నిర్ద్వేశరహితం। ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబు లున్నవి. నిజస్వరూపమైన పరమాత్మ సర్వప్రపంచమునకు అతీతమున్ను బ్రహ్మవిద్యాసాంప్రదాయకమైన బోధయున్ను సర్వప్రపంచమంతా వ్యాపించినట్టిన్ని సత్తు చిత్తు ఆనందములకు విలక్షణమైనట్టిదిన్ని లోపల వెలుపలా మధ్యను॥అచలః॥ కదలనటువంటిది సంశయరహితమైనట్టిదిన్ని సర్వదా పరిపూర్ణముగ ప్రకాశించేటటువంటిదిన్ని ఆవరణరహితమైనట్టిన్ని వృద్ధేశ్యరహితమైనట్టి నీ నిజస్వరూపం॥ శృతి। అవధూతగీతాశాస్త్రము ఇంద్రిజాల మిదంసర్వం యథామరుమరీచికః అఖండితమనాకారం వర్తతే కేవలం సివం॥ మరుమరీచిక - దూరమునందుని యెండమావులు, యథా - యెట్లో, తథా - ఆప్రకారమె ఇదం - ఈసర్వం సమస్తప్రపంచమును, ఇంద్రజాలం - జాలము వంటిది. పరమాత్మా - పరబ్రహ్మము, అఖండితం భిన్నముగానిదియు, అనాకారః ఆకారములేనిదియు, కేవలః, అద్వితీయుడును శ్శివః - నిత్యమంగళస్వరూపమైనదియె పరబ్రహ్మం సర్వభూతాత్మైక్య రూపకముగు నిష్కామకర్మబుద్ధియే మోక్షమునకు మూలమగును. దీనినే అధ్యాత్మ తత్వవివేక జ్ఞానముచేత తన్నుతా దెలియవలెను. తన్నుదా దెలిసినబ్రహ్మాత్మైక్యజ్ఞానముప్రాప్తమగును. ఎట్లు ప్రాప్తమగును. ఆత్మానాత్మ తత్వవివేక జ్ఞానమున ప్రాప్తమగును. ప్రతి మనుజుడు సర్వధర్మానుసారము ప్రాప్తములైన సర్వకర్తవ్యములు నామరణాంతము ఏవిధముగా జేయవలసినదియు నింత పర్యంతము అధ్యాత్మ తత్వదృష్టిచే విచారింపబడినది. ప్రతిపాద్యమైనవిషయము అంతమాత్రముచే పరిపూర్ణముగాదు. ఇందుకుకారణ మేమియనగ బ్రహ్మాత్మైక్యజ్ఞానమనునది ఏనిజమైనదియుంసత్యమైనదియు, సాధ్యమైనదియునయి ఆత్మయోగము దానివంటిపవిత్రమైనదియు మోక్షకారణమైనదియు మరియొక వస్తువు లేదను విషయము నిస్సంశయముగ నుండినను యింతవరకు చేసిన విచారణయు తద్వారా ఆత్మయోగమును సాధించు బుద్ధిని సంపాదించుకో జెప్పబడినమార్గము బుద్ధికి యగమ్యములగుటచేత ప్రతిమనుజుడు యెవ్విధమున యేమార్గమువల్లను తా దెలుసుకొనవలయును. భక్తిజ్ఞానయోగమువలన కర్మయోగమువలన మోక్ష

మార్గము దెలిసికొనవచ్చును.

మరియు బుద్ధితీవ్రతలేనివాడు యన్నివిధములచేతను మునిగిపోవును గదా యనే శంక సామాన్యజనులకు కలుగుచున్నది. ఈ శంక యుక్తము గనే యున్నది. గొప్పగొప్పజ్ఞానులుసహితము అవ్యక్తనామరూపాత్మకము నగు మాయచే ఆరోపింపబడిన అమృతస్వరూపమగు పరబ్రహ్మమును వర్ణించుచు నేతినేతీతియనే మహావాక్యమును చెప్పి యూరకుందురేని పిదప మన వంటి సామాన్యులకది ఆయోగము నెట్లు తెలియును. కావున ఈబ్రహ్మజ్ఞానము మావంటి అల్పగ్రాహ్యకశక్తులమైనవారలకు సులభమార్గము కలదా యని యెవరయిన అడిగినను దోషమేమి. ఆత్మను ఆశ్చర్యముగా వర్ణించుచున్నారు. వినేవారు అనేకులుండినను అది యెవరికిని దెలియదని గీతలలో 2 అధ్యాయం. 29 శ్లోకం కఠోపనిషత్తులో ౨ అ॥ 7 శ్లో॥ ఈవిషయమై శృతి॥ యందు ఒకవిధము గలదు. అదెట్లనగా మహానుభావ నాకు బ్రహ్మజ్ఞానము నుపదేశింపుమని భాస్కరుడనువాడు బాహుళ్యుడనువానిని అడుగగా యతిడేమియు జెప్పక యూరకుండెను. ఇటుల నాలుగైదుమారులు యడిగినను నేమియు జెప్పక తుదకు ఓరి వెర్రివాడా నీ ప్రశ్నకు సమాధానము నేనింత వరకు నొకవిధముగ జెప్పుచునేయున్నాను. నీకది తెలియలేదు. నేనేమి చేయగలవాడను. బ్రహ్మస్వరూపము ఏవిధముగ జెప్పుటకును సాధ్యము కానేరదు.

మాట్లాడక కూర్చుండు యనునదియే బ్రహ్మకులక్షణమని యెరంగితివా? యని భాస్కరుని బాహ్వుడడిగెను. నోరుమూసుకొని చెప్పుటకు సాధ్యమగునదియు కనుదోయి మూసికొనినపిదప గనబడునదియు దెలియుట మానిన పిదప దెలియునదియు నని యిందలిసారాంశమున కేనకోయుపనిషత్ ॥౨ అ॥ ౧౧ శ్లో॥ దృశ్యశృష్టివిలక్షణము అనిర్వాచ్యమని అచింత్యము నగు నీపరబ్రహ్మమును సామాన్యబుద్ధిగల మనుష్యులు యెట్లు తెలుసుకొందురు గావున సద్గతియెట్లుకలుగును. సర్వభూతములయందును ఒక్కయాత్మయేయను పరబ్రహ్మస్వరూపముయొక్క యనుభవాత్మకము యదార్థమునగు జ్ఞానము గలిగి మనుష్యులెల్లవారికిని పూర్ణముగా యున్నస్థితి సంభవించుటకు తీవ్రమగు బుద్ధిదక్క మరియొక్కటిలేనియెడల ప్రపంచమునందున్న వేలకొలదిమనుష్యులు బ్రహ్మైక్యయోగమునుగూర్చి యాశ్వైనన జెందక స్వస్థముగ కూర్చుండ

వలసివచ్చును. కారణమేమియనగ బుద్ధిమంతులగు మనుష్యులు కొద్దిమంది గనేయుందురు. ఆత్మానాత్మవివేకముగల బుద్ధిమంతుడు జెప్పినదానిపై విశ్వాసముంచిన బ్రహ్మప్రాప్తికారణమని గ్రహించుననుకొన్నను ఈ బ్రహ్మవిచారణయందు బుద్ధిమంతులలో ననేకులు మతభేదములు స్పష్టముగ గాన్పించుచున్నవి. ఇంతియేకాక విశ్వాసముంచినయెడల బ్రహ్మప్రాప్తికి కార్యము నెరవేరునని జెప్పుదుమేని ఈపరమరహస్యమైన బ్రహ్మజ్ఞానము సంపాదించుటకు శ్రద్ధయును విశ్వాసమును వహించుటయును బుద్ధికంటె వేరగు మరియొక మార్గమున్నదని ముత్తమ్ముపై ప్రాప్తమగును.

మరియు నిజముగవిచారించితిమేని శ్రద్ధలేనిది ఆత్మానాత్మవివేకములేనిది బ్రహ్మజ్ఞానమునకు పరిపూర్ణత్వము సంభవింపనేరదు. ఇదియునుంగాక బ్రహ్మజ్ఞానమంతయు నిశ్చలజ్ఞానముచేతనే ప్రాప్తమగును. దానికి మరియొక మనోవృత్తిసహాయ్య మక్కరలేదు. యను నీ విచారణే ప్రధానముగాగల శాస్త్రమునందే జన్మమును వృథాజేయుట తర్కబుద్ధిగల పండితులయొక్క వృథాభిమానమై యున్నదిగాబట్టి—॥ శ్రుతి॥ క్లేశోధికతరస్తేషాం అవ్యక్తాసక్తచేతసాం అవ్యక్తాహిగతిర్దుఃఖందేహవద్భిరవాప్యతే॥ అనగా అవ్యక్తమునందు జిత్తము నేకాగ్రముగ జేయుట చాలాకష్టమగును. కారణమేమనగ దేహేంద్రియధారులైన మనుజులు నీయుక్తమగు గతిని బొందుట స్వభావముగ గష్టమగును యని యీసిద్ధాంతమే స్థిరమైనది. ఈప్రత్యక్షమార్గమునే భక్తిమార్గమనుచున్నారు. బుద్ధిచేత పరబ్రహ్మముయొక్క స్వరూపమును నిశ్చయించినపిదప ఆపరబ్రహ్మముయొక్క అవ్యక్తస్వరూపమునందు విచారణమాత్రముచేత మనస్సును స్థిరపరచుకొనుట యొకానొక బుద్ధిమంతునకు సాధ్యమగును. ఎవరికిని సాధ్యముకాకపోదు. కాక ఈతీరుననే అవ్యక్తమునందు మనస్సునడుపుటచేత ఏకార్యమైనను నమ్మకముచేతను శ్రద్ధాభక్తులచేతను ప్రేమచేతమాత్రమే సిద్ధించును.

కావున నిజముగ విచారించినయెడల నిర్గుణబ్రహ్మోపాసనను భక్తిశ్రద్ధాపూర్వకముగా చేర్పవలయును. అయినను యీజ్ఞానయోగమార్గమునందు గైకొనబడిన బ్రహ్మస్వరూపమునందు మొదటినుండియు వ్యక్తమును జ్ఞానగమ్యమును ప్రధానమగుటచే నీక్రియ యోగమునకు అధ్యాత్మవిచారణ నిర్గుణోపాసన లేక కేవలోపాసన లేక జ్ఞానమార్గమనుట పరిపాటి. మరియు

యుపాసించు బ్రహ్మము సగుణమూ, నిర్గుణమూ సగుణబ్రహ్మోపాసనచేయు చు తద్వారా నిర్గుణోపాసనయగును. కావున యీరెండుమార్గములయందు ఒక్క పరమేశ్వరునియందే బొందదగినవాడు తుదకు యొక్కసామ్యబుద్ధియే మనస్సునందు బుట్టును గాన తమతమ యధికారానుసారము ఒక్కమేడమీ ద కెక్కుటకు నీరెండును యనాదిసిద్ధములు వేరైయున్న నిచ్చెనలుగ గనబ డుచున్నవి. మార్గములు వేరగుటచే స్థానము వకటిగా స్పష్టముగ గానుపిం చును. ఐనను యీరెంటికి అధ్యాత్మయొక్క పేరే గీతలయందు చెప్పబడినది. భక్తివైరాగ్యములు నిష్ఠగాదు. జ్ఞానమనునదియే బ్రహ్మనిష్ఠయని చెప్పుదురు. కారణమేమనగ కడపటిదియైన బ్రహ్మాత్మైక్యస్థితియందు భక్తిజ్ఞానము వైరాగ్య ముగాని యితరమైన యేయుపాసనలు యుండనేరవు. బ్రహ్మాత్మైక్యము యొ క్క యపరోక్షానుభవమను విషయము నాజ్ఞానమే నిష్ఠ. కడపటిస్థితి కాగల దని సారాంశము.

సర్వభూతములందొక పరమేశ్వరుడేయని బ్రహ్మస్వరూపముయొక్క యదార్థము ననుభవాత్మకమయిన జ్ఞానము కలుగుటకు దేహేంద్రియధారు లైన మనుజులకు ముక్తి కరతలామలకమై యుండును.

— గద్య. —

ఇతి శ్రీభీమనిరంజన నిగమాగమగోచర గురువర కరుణాకటాక్ష వీక్షణాయత్త చిత్త చైతన్య జగజ్జేగీయమాన ప్రకర్షితాత్మీతనై చచ్చిదానందగుణగణాతీత వేదవేదాంగమంత్ర మూర్తి శ్రీసద్గురు పాదుకాపూర్ణ కటాక్ష వశీకృత త్వశుద్ధనిర్గుణ నిజబోధపరాయణా పారీణ పారాయణాధురీణ అజగవు సూర్యనారాయణాఖ్య విరాజమానప్రభాసితప్రజ్ఞాప్రకర్షిత ప్రబో ధితనై వేమూరివంశపయఃపారావార రాకాసుధాకరస్య కౌం డిన్యసగోత్ర వీరయభాగమాంబా గర్భకనిష్ఠిజనిత హరితస గోత్రి పవిత్రి సౌభాగ్యవతి సామ్రాజ్యభోజ్య విద్యో పాసనా వరప్రసాద కవనకవిత సూర్యనారాయణ యోగినీ ప్రణీతంబగు శ్రీమహాఋషినిఘంటిత యోగశాస్త్రి బ్రహ్మవిద్యాయాం అవస్థా పంచకత్రిగుణగాయత్రి పిండోద్పత్తిష డాధార అధ్యాత్మసాంఖ్యయోగ శాస్త్రము సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

తృతీయప్రకరణము

వివేకయోగము.

—। సనత్కుమారుడు శివునకు వివేకయోగము బోధించుట. ।—

మత్స్యలోకమందు నిశ్చయమైన వివేకయోగము తెలియవలయును. ఆత్మకు వివేకజ్ఞానముకంటెను నిజగురుప్రకాశమును నధికమగు వస్తువులేదు. నిత్యమంగళ స్వస్వరూపమును అమృతస్వరూపమునగు దేహాత్మస్వరూపము మానవజన్మము అనంతకోటిజీవరాసులకంటె యెక్కువయినది. ధర్మస్మృతి॥ ఆహారనిద్రాభయమైథునాది సమానమేతత్ పశుభిర్నరాణాం। జ్ఞానంనరాణామధికోవిశేషః జ్ఞానేనహీనః పశుభిస్సమానః॥ ఇట్లు వశిష్ఠమందు వశిష్ఠులవారు శ్రీరాములవారి కుపదేశించిరి గాన వివేకజ్ఞానములేనివారు ఆహారము, నిద్ర, భయము, మైథునము అనునవి పశువులకు మనుష్యులకు సమానమే. మనుష్యులకు జ్ఞానమే గొప్పవిశేషము. జ్ఞానముచే జ్ఞానహీనులయిన వారు పశువులతో సమానులని హితోపదేశము. వివేకయోగమునందు చెప్పుచున్నది. జన్మమెత్తిన ప్రతిమనుష్యుడు వ్యవసాయముగాని వర్తకముగాని,

శృతి॥ ఏతద్యోవేత్తి॥

శృతి॥ కార్యోపాధి రయంజీవః॥ కారణోపాధి ఈశ్వరః॥
కార్యకారణతాంహిత్వా పూర్ణబోధోవశిష్యతే॥

ఉద్యోగముగాని మరియేవిధమైన వృత్తిని గల్పించుకుని జీవించుటగలదు. ఇవి కార్యోపాధియైన జీవునియొక్క యుపాధిసాధనములు. కావున నివ్వ

తి మళ్లుపాటునుగూర్చి చింతించువా రరుదుగాయున్నారు. సంసారములో నుండియు కార్యోపాధియైన జీవుడు తత్సంబంధము లేక సుఖముగానుండు మహాత్ములు గలరు. అట్టివారి సహవాసమునుగూర్చి ప్రియత్నముచేసి నిత్య సుఖమును అనగ ఆత్మవివేకయోగానుభవమును తాదెలియవలయును. కాలము గడచిపోవుచున్నది. కార్యములు వ్యర్థమగుచున్నవి. ఆయువు క్షీణించుచున్నది. కాబట్టి కారణోపాధియైన ఈశ్వరుడు సర్వజగత్ కారణుడై యున్నాడుగావున కార్య కారణములను గురించి అనగ ఆత్మ అనాత్మల వివేకజ్ఞానము శృతి॥ బ్రిహ్మసత్యం జగన్మిధ్య॥ యనే వేదప్రమాణమును బట్టి యీదేహి దేహములు అనగ జీవాత్మలు కార్యకారణము. ఆత్మానాత్మలు బ్రిహ్మజగత్తులు యీరెంటియొక్క విచారణ సద్గురువివేకజ్ఞానముచే తా దెలియవలయును.

శృతి॥ యఏవంవేత్తిహన్తారం॥
పృకృత్తేక్రియమాణాని గుణైఃకర్మాణి సర్వశః॥
నాదం పాకస్యచిత్పాపం దధాకాలాహినాగ్రస్తో
లోకోభోగనశాశ్వతః!॥

ఇట్లు అధ్యాత్మరామాయణమందు అయోధ్యాకాండమందు చెప్పబడియున్నది. చతుర్థసర్గమునందు కాలము వ్యర్థముగా జరుపుకొనుట ధర్మముగాదనిన్ని ఏలననగా జరాయుజ మావివలన పుట్టిన మనుష్యాదులు అండజ గ్రుడ్డువలనపుట్టిన పాములు మొదలగునవి శ్వేదజ చెమటవలనపుట్టినవి దోమలు మొదలగునవి ఉద్భిజ భూమివలనపుట్టినవి కొండలు మొదలగునవి యీ నాలుగువిధముల సృష్టికలదు. ఇందు మానవజన్మము దుర్లభము. కావున పూర్వజన్మకృతకర్మహేతుకములగు మనుష్యత్వము మోక్షేచ్ఛగలుగుటయు పరమార్థజ్ఞానులగువారి సేవయు నను నీ మూడును బహుకష్టసాధ్యములు. దైవానుగ్రిహము లేక లభింప నేరవు. వివేకయోగచూడామణియను గ్రింథమందు కూడ యిట్టి జన్మము దుర్లభము అనియున్నది. ఏలనన,

ఏమనుష్యుడు వివేకజ్ఞానయోగము విచారణచేసి జీవించుచున్నాడో వాడే జీవించినట్లును వివేకయోగజ్ఞాన విచారణలేనివాడు మృగములు పక్షులు, వృక్షములు వీటితో సమానముగ జీవించువాడగుచున్నాడు. వివేకయో

గచూడామణియను గ్రంథమునందు తన్నుతా తెలియనందున విచారించవలసివచ్చినది. కస్తూరిమృగము తననాభియందున్న కస్తూరివాసనను తాను గ్రహించలేక చల్లని వాయువ వీచునప్పుడు మెచ్చుట,

శృతి॥ నహిదేహ భృతాశక్యమ్॥ భగవద్గీత పదునెనిమిదవ అధ్యాయములోని ౧౧ వ శ్లోకం.

శృతి సమాసేనైవకౌన్తేయనిష్టాజ్ఞానస్యయాపరా॥ పదునెనిమిదవ అధ్యాయములో ౫౦ వ శ్లోకం.

యథారోదతి పుత్రార్థం తదాత్మార్థమయంజనః॥ నుండియో సువాసనవచ్చుచున్నదని దానిని దెలిసికొనుటకు పరుగిడి శ్రమజెందినట్లు తనయందు యున్న యాత్మపదార్థమును తా దెలియనేరక మెచ్చోటనో దేవుడు తనకన్యా అన్యముగాయున్నాడని భ్రమించి శ్రమపొందుట కలదు. కావున అవిద్యోపాధికుడు జీవుడనియు మాయోపాధికుడు ఈశ్వరుడనియు యిట్టికార్యకారణ రూపమగు వుపాధిద్వయమును విడచినయెడల స్వానుభసిద్ధిగలుగుననియు నెరుంగనది గనుకనే భాష్యమందు ఈశ్వరునికి కర్తృత్వభోక్తృత్వములు లేవని యుపదేశించినారు.

గోవత్సన్యాయంబున తల్లి పిల్లకోసము రోదనము చేయునట్లుల ఈజనులాత్మకై రోదనము జేయుచున్నారు. ఇట్లు వాశిష్ఠము దెలుపుచున్నది. తన్నుతా దెలియకుండుటవలన సంసారములో బడి క్రిందనుండి మీదికి మీదినుండి క్రిందకు తిరుగుచున్నది. ॥శృతి॥ మాసంసారాఘట్టస్య చింతాజ్యాం ఘటీభవ॥ కావున,

తాను ఊర్ధ్వలోకమునందు అధోలోకమునకును అధోలోకమునుండి పూర్ధ్వలోకమునకును ॥శృతి॥ ఊర్ధ్వాదధ స్వదస్తశ్చ పునరూర్ధ్వం వ్రజంస్థిరం॥ యీప్రకారముగ చిరకాలము తిరుగుచు సంసారమను ఘటీయంత్రము యొక్క చింతయను త్రాటియందు ఘటముగా నందుండు కుండవలె క్రిందికి మీదికి భ్రమింపకుండుమని శ్రీరామహృదయమందు చెప్పియున్నది గావున,

గీతాభాష్యే 15 వ అధ్యాయం, 15 శ్లోకము.

అజ్ఞానేనావృతం జ్ఞానం తేనముహ్యన్తిజన్తవః॥

13 వ అధ్యాయము 19 వ శ్లోకం.

ఇహైవ తైర్జితస్సర్గో యేషాంసామ్యే స్థితంమనః॥

పరమపురుషునికళ, బ్రహ్మకళ, తాను పూర్వముఖముగా యున్నంత వరకు బ్రహ్మముగానే యున్నాడు. అజ్ఞానావస్థచేత ఇచ్ఛామాత్రంబున అవ్యక్తమై స్త్రీజఠరగర్భమందు ఆవరణయందు జీవబిందు కళాస్వరూపముగ ప్రవేశించి తన్ను తా మరచి వ్యవహారికజీవుడై సర్వేంద్రియ సమన్వితమైన మనోబిందుస్వరూపమై—దేహో దేహాలయప్రోక్తో జీవో దేవసనాతనః॥ దేహికి దేహమే ఆలయం. ఇదే ఆవరణ. జీవుడు సనాతనమైనవాడు. ఆదిమధ్యాంతములు లేనివాడు. కావున తన్ను తా మరచి శ్లోకం॥ పునరపిజననంపునరపి మరణం, పునరపిజననీజఠరేశయనం, యిహసంసారే బహుదుస్తారే కృపయాపారే పాహిమురారే॥ అని భజగోవిందయోగమందు చెప్పియున్నది. కావున జీవుడు అజ్ఞానవశంబున భావియందు గిలకవలెను శింశుమారచక్రము అనగ కుమ్మర సానవలెను ఊర్ధ్వభవతుగా తెంపులేక మెడతెగక జాగ్రతావస్థలోనుంచి స్వప్నములోకి స్వప్నములోనుంచి సుషుప్తిలోకి సుషుప్తిలోనుంచి స్వప్నములోకి యీప్రకారము కులాలచక్రమువలె గిరగిరతిరుగుచురాకపోకలకు కారణమై తెంపులేక అనంతకోటిజన్మము లెత్తుచు చచ్చుచు వృద్ధిబొందుచు ఆసులో కండివలె తిరిగి యిటు అటు తిరుగుచుండును.

శృతి॥ శ్రేయశ్చప్రేయశ్చ॥

శృతి॥ విద్యావిమానదపన్థానా॥

శృతి॥ ఇమాంద్వావేనపన్థానా॥

జీవుడు కార్యోపాధికుడై అవిద్యావశుడగుటచేత నిట్టి అనిత్యసంసారము సమకూడును. కావున అవిద్యయందు ప్రతిబింబించుటచేత ఈశ్వరచైతన్యమునకు జీవుడని పేరు. జీవుడు అజ్ఞానవశుడగుటచేత స్థూలశరీరము సూక్ష్మశరీరము కారణశరీరమనే తనువాసలచేత అనుభవించుచు సేవించుచు కేవలము మూంషప్రకృతితో మెలగుచుండెను. కావున ఆదిమధ్యాంతరహితంబును జగత్కారణుండును నగు యే యాత్మగలదో ఆ యాత్మయే అవిద్యతోగూడి జీవుడని చెప్పబడుచున్నది. ఆజీవుడు అజ్ఞానమునకు లోబడి స్థూలశరీర సంబంధములయిన, అహం బ్రాహ్మణః॥ అని అహంకారమనుకారము మొదలగు వాసనలచేతను ఆయాస్థూలలసూక్ష్మభోగముల ననుభవించుచు ఆ యనుభవ

మును దలపోయుచు అమితములైన మోహాలతలతో నీ సంసారచక్రమునబడి కడగానలేక దిరుగుచుండును. జీవుడనగ నవిద్యయు, అవిద్యయందు ప్రతిబింబించిన చైతన్యమును నీరెంటికిని యాధారభూతమై ఆత్మచైతన్యమును గలిసి జీవుడనబడును. జీవునకు ఆనందమయకోశమని పేరు. భిన్నమైన యజ్ఞానకారణశరీరము సుషుప్తియను నవస్థయగును. ఈ కారణశరీరమే సుషుప్త్యవస్థయగును. ఈ కారణశరీరమందు సుషుప్త్యవస్థయందును అభిమానముగల జీవుడు ప్రాజ్ఞుడని చెప్పబడుచున్నాడు.

శృతి॥ అథతస్యభయంభవతి॥

శృతి॥ అవిద్యాయామన్తరేవర్తమానాః॥

శృతి॥ సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం, నిర్మోహత్వే నిశ్చలతత్వం, నిశ్చలతత్వే జీవన్ముక్తిః॥

అనగ సత్పురుషుల సహవాసములచేత సంగరహితుడగును. అనగ సంగములు—శృతి॥ కళత్రం ధనం పుత్రపౌత్రాదిసర్వం గృహంబాంధవాత్తద్ధిమేతద్ధిజాతుం॥ ఈ మొదలయినవి యన్నియుగూడిన సంగమగును. ఇదియునుంగాక సంగమనగ అపంచీకృతభూతములవలన పుట్టిన సూక్ష్మశరీరము భోగసాధనమైనదిన్ని, ప్రాణాపాన, వ్యానోదాన సమానము లైదును నీవాయువులును, మనస్సు, బుద్ధియును, అంతరింద్రియములును, త్వక్కు, చక్షు, శ్రోత్ర జిహ్వా ఘ్రాణములను, జ్ఞానేంద్రియము లైదును వాక్కు, పాణి, పాద పాయువు, ఉపస్థములను కర్మేంద్రియము లైదును గలసి సూక్ష్మశరీరసంగము. ఇది జీవునకు భోగస్థానము. ఇట్టి శరీరముగలవాడై తైజసుడను నామముతో నొప్పుచున్నాడు. ఈ 17 తత్వసంగమచుతో నున్న నీసూక్ష్మదేహముతోనున్న గూడి లింగదేహసంగమము.

పంచబడిన పంచభూతములుగాను పృథివిజలము తేజస్సు వాయువు ఆకాశములను భూతములవలన బుట్టినదియు కర్మలోగూడిన శరీరము సుఖదుఃఖభోగములకు స్థానమని చెప్పబడుచున్నది. ఈభూతముల పంచీకర్ణణ పంపగ పుతమునందుగలదు. అదిచూడగనే స్థూలశరీరనిరూపణము చక్కగా బోధపడును. ఈస్థూలము జ్ఞానేంద్రియప్రపంచకము, కర్మేంద్రియప్రపంచకము, ప్రాణాదిపంచకము, శబ్దస్పర్శరూపరసగంధములయందును, మనస్సు, బుద్ధి, చిత్త, అహంకారజ్ఞాతయు కలిసి 25 తత్వములగును. ఇదియే స్థూలశరీ

రము. దీనియం దభిమానముకలజీవునకు విశ్వుడని పేరు. మలిన సత్వరజస్తమో గుణాత్మకమగు అవిద్యయే కారణశరీరము. ఇట్టి శరీ త్రియముతో గూడిన జీవుడు కించిదజ్ఞుడనియు అహంకార మమకార యుక్తుడగుచు భోక్తయనియు చెప్పబడియున్నాడు. స్థూలమునకు జాగ్రిత సూక్ష్మమునకు స్వప్నము, కారణమునకు సుషుప్తియను నవస్థాత్రియమున జీవుడు కల్పించుకొని పుణ్యము పాపము మిశ్రిములను కర్మత్రియబద్ధుడగుచు పంచకోశముల నాకర్షించుకొని అనగా నన్నమయకోశము, స్థూలశరీరము ప్రాణములయిదును, కర్మేంద్రియము లయిదును కలిసి ప్రాణమయకోశము, జ్ఞానేంద్రియము లయిదును, మనస్సు, చిత్తము కలిసి మనోమయకోశము, శబ్దాదు లయిదును బుద్ధియు కలిసి విజ్ఞానమయకోశము. ఈ మూడుకోశములును సూక్ష్మశరీరము కారణశరీరము ఆనందమయకోశము.

కారణశరీర మెట్లనిన, ప్రియము - ఇష్టవస్తువును జూచుట, మోదము - అది లంభించుటవలన గలిగిన యానందము. ప్రమోదము — అది యనుభవించుటవలన గలుగు సుఖప్రవృత్తి. మోహమువలన గలుగుచున్నది. అనాద్యవిద్యాంధకారపటలము, ఆనందమయకోశము. ఇట్టి పంచకోశకల్పనము గావించుకొని త్వక్కు, చర్మము, మాంసము, రుధిరము, మేదస్సు, మజ్జ అస్థి యను సప్తావరణములతో గూడి ప్రవాహపతితకీటకమువలె సంసారసాగరమున బడి తీరంబుగానక సుఖదుఃఖము లనుభవించుచు జననమరణములం జెందుచుండును. కాన సద్గురుసేవయు, సత్సాంగత్యమును సంపాదించి నిత్యసుఖముగు బ్రహ్మానందమును పొంది —శృతి। సమ్యక్సరతీతిసంసారం॥ అన్నగా ప్రవహించు సంసారసాగరమును దాటి యుండవలయును.

పై వ్రాసిన పంచవింశతితత్వములతో గూడినదియే సంగమము. సంగములు సర్వమునుగల్గి సంగిగాడు. నిస్సంగుడు అనగ సత్ శాశ్వతమైనది నశించనిది యైనదే సత్పదార్థం బ్రహ్మపదార్థం. అట్టి సత్పదమైన బ్రహ్మపదం

శృతి॥ త్వమేవంవిద్వానమృత ఇహభవతి।
నాన్యఃపంథావిద్యతేయనాయ॥

శృతి। ఆనందబ్రహ్మణోవిద్వాన్॥

మునందు సత్సాంగత్వే నిస్సంగత్వం బ్రహ్మైక్యమునుబొందుట మహాత్ముల సాంగత్యముజేయుట అనిత్యమైన సంసారసాగరమునందు మునుగుచు తేలుచు

న్న అజ్ఞానుల సంగమముకూడదని ఆ సహవాసమువలన జన్మకారణమైన హేతువుకలుగునని చెప్పుచున్నారు. కావున యట్టి సంగరహితమైన సద్గురువుల సహవాసముచేసి సంగరహితుడు గావలయును. స్వయంతరతిపరాం తారయ॥ తానుతరించి యితరుల తరింపుజేయు మహాత్ముల సహవాసము సత్సాంగత్వే సత్సాంగత్యము నిస్సాంగత్యము వైరాగ్యము దృఢబడుటయును పరతత్వజ్ఞాన మార్జించుటయును త్రిపుటినిరసనమైనదియును సంసారపరిత్యాగమాచరేత్ సర్వసంగపరిత్యాగమైనదియు నైనది సత్ అసంగత నిస్సంగతం గావున నిత్సంగత్వే నిర్మోహత్వం నిర్మోహత్వే॥ పై చెప్పిన నిస్సంగత్వమువలన నిర్మోహం కలుగుచున్నది. ఎట్లనగ నిర్మోహమనగ కామమువలన గలిన మోహం. మోహమనగ కోరిక. కావున సమస్తకోరికలను వదలుట నిర్మోహం. ఇహలోక కోరికలు, పరలోక కోరికలను వదలుట. నిష్కాముడైయుండుట నిర్మోహత్వమువలన నిశ్చలతత్వం సమస్తకోరికలును యెప్పుడైతే వదలునో ఆ వెంటనే నిశ్చలం చలనరహితమైన అనగ యింద్రియవిషయములను నిగ్రహించుట. కావున నిశ్చలతత్వమనగ ఆత్మతత్వమును దెలియుట. నిశ్చలతత్వేజీవన్ముక్తి తాను తానైన తత్వమును తా దెలసిన జీవన్ముక్తికలుగును. జీవన్ముక్తి అనగ పంచకోశవ్యతిరిక్తుడను పంచదేహవివర్జితం॥ అవస్థాత్రివిలక్షణమై ప్రస్థానత్రిసాక్షియై వుత్పత్తిస్థితిలయములకు సాక్షియై విశ్వతైజసప్రాజ్ఞులకు విరాట్టుస్వరూపమైయున్న తాను తానైన జీవుడు తన్ను తా దెలసిన జీవన్ముక్తియగును. కాబట్టి నిశ్చలతత్వమువలన బ్రతికియుండగనే ముక్తిగలుగును. ప్రకటముష్టివత్ ముక్తిః। విడిన లక్షణాం బంధం విడుచుట ముక్తి పిడికిడివిడుట. జీవన్ముక్తిః॥ అని శ్రీశంకరులవారు సత్ సాంగత్యమును గూర్చి చెప్పియున్నారు. దానివలన లాభ మెట్టిదనగ—

తొల్లి వాల్మీకమహాముని దారిబోవువారిని జంతువులను హింసజేయుచుండెను. ఇట్లు జేయుచు దారాపుత్రాదులను పోషించుచుండెను. ఇట్లుండగ అతనిపూర్వపుణ్యమువలన సమస్తమహాఋషులు వచ్చి యేమికారణమున నీవిట్టి జీవహింసయనే పాపపుకార్యములు చేయుచున్నావని యడుగగా అతడు నా కుటుంబజీవనార్థ మిట్టుల జేయుచున్నానని చెప్పెను. అప్పు డామహాఋషులు నీవు చేయుపాపములు

శృతి॥ బ్రహ్మవేద బ్రహ్మైవభవతి॥

శృతి॥ అన్యోసావన్యోహమస్మీతిన సవేదయథా
వసుదేవం సదేవానా మాత్మవిద్యాస్సఇదం సర్వం॥
భవతియథా చర్మవత్॥

నీ ధనము దినుచున్న దారాపుత్రాదు లనుభవించెదరో లేరో అడిగి రమ్మనిన అతడు అట్లేయని యింటికిబోయి దారాపుత్రాదులతో నేను దెచ్చిన ధనము అనుభవించుచున్న మీరు నే జేయు కార్యములవల్ల సంభవించు పాపములను గూడ పంచుకొనెదరాయని యడుగగ వారు ॥శృతి॥ పాపం దత్త్వైవ తత్సర్వం వయంతు ఫలభాగినః॥ యిట్లు చెప్పిరి. పాపం నీదియనియు నీవు దెచ్చుధనము మాదియనియు చెప్పిరి. అది విని అతడు వైరాగ్యము దిరిగి ఋషులయొద్దకు వచ్చి వందనము లాచరించి యీవృత్తాంతమంతయు జెప్పి తాను తరించుమార్గముపదేశించుమని ప్రార్థించెను. పిదప వారు ఉపదేశించి నరీతిగ అతడు ప్రవర్తించినందున పుణ్యశాలియై తపోనిష్ఠుడై ప్రసిద్ధుడయ్యెను ఇదివరకు దుష్టబుద్ధిగలవాడై యున్నను పెద్దల సాంగత్యమువలన జీవన్ముక్తిమార్గము లభించును. మహాత్ముల సహవాసమువలన తీ భక్తులుగలిగి మోక్షసామ్రాజ్యముగలుగును. సంసారమోచనమునకు జ్ఞానమే ప్రధానమై యున్నది. ఇట్టి వివేకయోగమువలన భక్తిజ్ఞానములు గలుగుచున్నవి. నాన్యత్తత్సాధనమస్తికించిత్॥ దీనికంటె నితరసాధనములేదు. శ్రీ భాగవతాధ్యాయనాం శాలకాండమందు చెప్పియున్నది. మోక్షసాధనమునకు వైరాగ్యము పశ్చాత్తాపము త్యమునే భక్తియే గురుత్వమైనది. కావున సద్గురూపాసనయే భక్తియని చెప్పుచున్నారు. ఇది ఏకాంతభక్తియని పూర్వులు లిఖించియున్నారు.

గురుపాదోదకము అవిద్యామూలనాశనముకొరకును జన్మకర్మనివృత్తికొరకును జ్ఞానవైరాగ్యసిద్ధికొరకును అట్టి సత్సహవాసమువలనను శ్రీమహాఋషుల మహాప్రసాదమువలనను అహంకారము నశించును అహంకారమువలననే అవిద్యావశుడగుచున్నాడు. తరువాత అభిమానము పెంచును. అభిమానమున్నంతవరకే దేహాత్మభ్రాంతి. అదిక్షీణించగానే ఆత్మజ్ఞానము లభించును. ఈ వివేకయోగజ్ఞానముచేత సద్గురుసాంగత్యముచేసి ఇట్టి గురువుచేత నుపదేశింపబడు దీక్షాత్రయవిధానం బెట్టిదనిన, దృగ్దీక్ష॥ మత్స్యకిశోరన్యాయము. స్పర్శదీక్ష॥ కుక్కుటకిశోరన్యాయము. ధ్యానదీక్ష॥ కూర్మకిశోరన్యాయము. ఇట్టి దీక్షాత్రయములును మర్కటకిశోరన్యాయము. పాదదీక్షయు॥

మార్జాలకిశోరన్యాయము. హస్తదీక్షయు॥ భ్రమరకీటన్యాయము. గురుదీక్షయు॥ గోవత్సన్యాయము. మంత్రదీక్షయు॥ ఈ నాలుగుదీక్షలు పై వ్రాసిన మూడుదీక్షలు, యీ యేడుదీక్షలున్ను సద్గురుసాన్నిధ్యమువలన నుండి అజపాగాయత్రివిధానమును మంత్ర మంత్రార్థ మంత్రానుభవములును గురునివలన దెలసి తనుమనఃప్రాణములు గురున కర్పించి బ్రహ్మార్పణముజేయుచు లింగదేహభంగముగాజేసి అస్తమస్తకయోగమును చక్కగ గ్రహించి గురూపదిష్ట మంత్ర మంత్రార్థములను దెలసి ద్వైతభ్రాంతి విడచి దగ్ధబీజమువలె నుండువాడు ధన్యుడగును.

శ్రుతి॥ సఏష నేతినేత్యాత్మా॥ బృహదారణ్యకోపనిషది
అ 6, బ్రా 4, వా 22॥

శ్రుతి॥ అస్థూలమవణు॥ బృహదారణ్యకోపనిషది॥
అ 5, బ్రా 8, వాక్యం॥
శ్రుతి॥ యతోవాచోనివర్తంతే॥

అగ్నిదగ్ధం యథాబీజం శాఖాపల్లవవర్జితం జ్ఞానదగ్ధం తథాయోగి పునర్జన్మనవిద్యతే॥ నేతీతిమహావాక్యములచేత తీసివేయగా మిగిలిన బ్రహ్మపదార్థం వాక్కుచేతను మనస్సుచేతను యిట్టిదని నిర్దేశింపరానిది గావున దగ్ధబీజవతుగానుండు బ్రహ్మజ్ఞాని ధన్యుడగును. కావున పైనజెప్పిన యంశము మిక్కిలి గోప్యము. జ్ఞానభక్తివివేకముగలవారలకు మహానుభావులుపదేశించిరి. కావున ఎంతపర్యంతము దేహము, మనసు, బుద్ధ్యాదులయం దభిమానముకలవాడో అంతపర్యంతము కర్తృత్వ, భోక్తృత్వములు, సుఖదుఃఖాదులు పొందినవాడగును. నేను దేహమనెడి యేబుద్ధిగలదో అది అవిద్యయని చెప్పబడుచున్నది. నేను దేహముగాను చిన్మయానందుడనుబుద్ధి విద్యయనబడును. కావున వివేకయోగము విమర్శించుటచే మోక్షము సిద్ధించుచున్నది.

శ్రుతి॥ అచ్ఛేద్యోయమదాహ్యోయ మక్లేద్యోయ శోష్యఏవచ నిత్యంసర్వగతస్థాణురచలోయసనాతనః॥ సనాతనమైన యీబ్రహ్మము ఛేదింపబడదు. దహింపబడదు. ఎండింపబడదు. నిత్యుడు అంతటనున్నవాడు చలనములేనివాడు సనాతనుడు యని తెలియవలెను అదియే ప్రకాశించుచున్నది. బ్రహ్మ మన్నిటికంటెను ప్రియమనుటకు ఒక చిన్నకథకలదు.

ఒకఁడు నది దాటుటకు ప్రయత్నించుచుండగ ప్రవాహ మధికముగా నుండును. తనవెంట దారాపుత్రధనాదులుండెను. ప్రవాహములో కొంతదూరమువరకు వెళ్ళియుండగ జల మధికమగుచుండెను. వారితో నదిని దాటబోవుచు తనను రక్షించుకొనుటకుగాను పుత్రునిపట్టుకొనినచో తనకున్న శ్రమ గలుగునని నదిలో పుత్రుని విడచెను. ఇంకను ప్రవాహ మధికమాయెను. అప్పుడు తనవద్దనున్న ధనమును విడచెను. ప్రవాహ మింకను మిక్కుటమాయెను. తనహస్తమును బట్టుకొనివచ్చెడి భార్యనుకూడ విడచెను. తీరమును జెందెను. శ్రుతి॥ అతతి తద్వస్తురూపేణవ్యాప్నోతీత్యాత్మా॥ యను శ్రుతి ఇట్లు చెప్పుచున్నది. వ్యాపన సర్వవస్తురూపముచే వ్యాపించియున్నది గనుక గన్పడు సమస్తమును పరమాత్మయనబడును. నామరూపములు కల్పితములు. అందువలననే అనామధేయుడని యందురు. వ్యవహారార్థమై నామముంచబడుచుండును పరమార్థతత్వముచే నాలోచించిన యెడల నామములేదు పేరు యూరులేదందురు. ఇవి యన్నియు కల్పితములు. ఇదిగాక నీపేరు యెవరని యడుగగా నాపేరు యుళ్ళక్కియని యనెదరు లేక స్వామి యనెదరు యని జవాబు చెప్పుచున్నారు. తనకు పేరు లేనివాడు గావున పేరు చెప్పుటెట్లు ? స్వామి యనెదరు అనుటచే కల్పితమని దెలియవలయును. రూపుమాపుయనుటగలదు. ఆత్మకు రూపులేదు. ఆత్మయేనీవు. రూపుమాపుము. అహంభావము నశింపుజేయుము. అప్పుడుకర్తృత్వముండదు. ఆత్మయే యుండునని బల్కును గావున—

శ్రుతి॥ అన్యదేవతద్విదితాదథోదవిదితాదధి॥ అని కేనోపనిషత్॥ ప్రథమఖండమందు మూడవవాక్యము మొదలగు శ్రుతులచేతి దెలియబడునవియు

శ్రుతి॥ నిష్కళం నిష్క్రియంశాంతం॥ నజాయతె నమ్రియ్యతెవాకదాచిన్నాయంభూత్వాభవితావానభూయః॥ అజోనిత్యంశాశ్వతోయం పురాణో నహన్యతే హన్యమానేశరీరే॥

పరమాత్మ పుట్టుచుండువాడుగాడు చచ్చుచుండువాడుగాడు. జనులందరు అనుభవించు జననమరణములు పరమాత్మకంటవు. ఆత్మపుట్టుక లేక లేనివాడుగాడు. పుట్టనివాడుగాడు. నాశనములేనివాడు స్థిరుడు. ఎప్పుడు యపూర్వవస్తువువలెనే యనుభవించదగినవాడు. దేహము హతమగుగాని పరమాత్మ హతముగాదు. స్త్రీవాచకనామమునకు ఆత్మయనుటకు బ్రహ్మము స్త్రీ, పురుష

నపుంసకాదిభేదములు వానికేగాని ఆత్మకులేవు. ఆత్మలోను బైటను సమస్త పదార్థములయందు ప్రకాశించుచున్నాడు. కావున ఆత్మ స్త్రీ కాదు. పురుషుడు గాడు. నపుంసకుడుగాదు. ఇందుకు శ్రుతి। నైవస్త్రీ నపుమానేషనచైవాయం నపుంసకః॥ యద్యచ్ఛరీరమాదత్తే తేన తేనసయుజ్యతే॥ ఇట్లుండగ పరబ్రహ్మము ఇంద్రియముల కగోచరమైనది వర్ణములేనిది గోత్రములేనిది జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు అంతఃకరణములేనిది గ్రహింపరానిది గాబట్టి—మైత్రేయోపనిషత్తు॥ దగ్ధబీజమునుగురించి అనగ తాను తానైన పరబ్రహ్మమును నుద్దేశించి చెప్పుచున్నది.

శ్రుతి। అపాణిపాదోజవనోగ్రహీతా పశ్యత్యచక్షుస్సశృణోత్యకర్ణః॥

శ్రుతి॥ అన్తోమునిమవిన్దల్॥

శ్రుతి॥ అపాణిపాదః॥

శ్రుతి। బ్రహ్మైవాహం సర్వవేదాంతవేద్యం నాహంవేద్యం వ్యోమవాతాదిరూపం రూపంనాహం నామనాహం నకర్మ బ్రహ్మైవాహం సచ్చిదానందరూపం॥ ఇత్యాద్యుపనిషత్తులు చెప్పుచున్నవి.

వేదవేదాంతవేద్యమైన బ్రహ్మము నేను తెలియబడు ఆకాశవాయువాదులుగాను రూపనామములుగాను కర్మయునుగాను సచ్చిదానందబ్రహ్మమే నేనని తా తెలియవలయును. ఇది సర్వసారోపనిషత్తులో యున్నది. పామరులవలె బహిర్దృష్టితో నుండక అంతరదృష్టిచేత చూడవలయును. శ్రుతి॥ అంతరదృష్టిచేతను తాను సత్యము జూచుచుండవలయును. తనలో ననగ ఆత్మలో తన దేహాత్మలో తను దా జూచుట అంతరదృష్టి. ఈ అంతరదృష్టిచేత తాను బ్రహ్మమని బ్రహ్మము తానని తెలియబడును. ఇదే స్వస్వరూపసందర్శనము యనిన్ని స్వస్వరూపావలోకన యనిన్ని ఆత్మావలోకన యనిన్ని తెలియవలెను గావున తన్ను దా దెలియుటే మోక్షము. మోక్షముకొరకు యితరమార్గము లేదు. శ్రుతి॥ భిద్యంతేహృదయగ్రంధి శ్ఛిద్యంతే సర్వసంశయాః॥ క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్దృష్టేపరావరే॥

శ్రుతి॥ ఆత్మావా ఇదంసర్వం॥

శ్రుతి॥ బ్రహ్మవాఇదగ్ంసర్వమ్॥

శ్రుతి॥ తదేజతితన్నైజతితద్దూరేతద్వన్తికే తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః॥

శృతి॥ ఏవణమ్॥ అ 4॥ శ్లోకం॥ 19॥
శృతి॥ శారీరం కేవలమ్ కర్మకుర్వన్॥ అ॥ 4 శ్లోకం॥ 21॥
శృతి॥ యదృశ్చాలాభసంతుష్టిః॥ అ॥ 4 శ్లో 22॥
శృతి॥ బ్రిహ్మార్పణం బ్రిహ్మహవిః అ॥ 4 శ్లోకం॥ 24॥
శృతి॥ కర్మజాన్విథితాన్ సర్వాన్॥ అ॥ 4 శ్లోకం 32॥
శృతి॥ సర్వకర్మాఖిలం బ్రిహ్మ॥ అ॥ 4 శ్లోకం 33॥
శృతి॥ జ్ఞానాగ్ని సర్వకర్మాణి॥ అ॥ 4 శ్లోకం 33।
శృతి॥ యోగసన్యస్తకర్మాణమ్॥ 4 అ॥ శ్లోకం 41 అనువరకు గల శ్లోకములచేత శ్రీకృష్ణస్వామి సర్వసన్యాసమును నుపదేశించెను.

తాను నిష్కామకర్మజేయుచు సర్వం ఆత్మమయమునిన్ని ఈసర్వము బ్రిహ్మమయమునిన్ని దేహం కర్మవలననే కూడియున్నది గావున సర్వం బ్రిహ్మార్పణముగా నిష్కాముడైనవాడు సర్వం కర్మలు కూడినదే జ్ఞానాగ్ని దగ్ధకర్మాణి॥ కామ్యకర్మములు దహించును. జ్ఞానాగ్నిచేత సర్వకర్మలు దహించి యెరిగి పునర్జన్మం నవిద్యతే॥ పునర్జన్మ లేదు గావున పరమాత్మునిజూడగానే హృదయగ్రింథి ఛేదించబడును. సమస్తసంశయములు నసించును. సమస్తకర్మములు క్షీణించును. బాల్యము నన్నప్పుడు తల్లిగారు నీకిందయంశమును నుపదేశించుచున్నారు. ఉయ్యాలయూచుచు ఈడోలాయంత్రమువలె క్రిందికి మీదికి ఊర్ధ్వలోకమునుండి యధోలోకమునకు సనత్కుమారుడు శివునకు నసత్నాసల్ అధోలోకమునుండి యూర్ధ్వలోకమునకు వెళ్లుచున్నారు. హాయి హాయి లులు లులు, హాయి హాయి, హుళక్కి హుళక్కి, హాయి యని యిది అబద్ధము. యీ ప్రిపంచమబద్ధము, దేహ మనిత్యము. నీవు నిజమును దెలుసుకుని హాయినిజెందుము. సుఖముపొందుమని పాడిన పాటయగును. బాల్యమగుటవలన గ్రిహించు తెలివి అప్పుడుండదు. కావున యిప్పుడు తెలివివచ్చినతరువాత తా తెలియవలెను. కావున నీరూపమె ప్రితిరూపము ప్రితిబింబము సుమా. ఈశ్వరుడు మాయచేత అనేకవిధములుగా జేసెను. ఆరూపమే నీరూపమని తెలియవలెను. అదేయుక్తము. ఉపనయనమున తండ్రిగారు బ్రిహ్మోపదేశము జేసెను. అదియు మరుగుపడెను గావున కనుము. ఉపనయనమనగ సమీపనేత్రము అనగ మనోనేత్రము. జ్ఞానదృష్టియని దెలియుము. తండ్రియగును గావున లోన సమస్తమైన ఆశలు వదలి వైరా

గ్యవంతుడవగు వాసనారహితుడవై లోకమునందు పైకి సమస్తకృత్యములు చేయుచుండుము. ఆత్మనిరాకారుండగుటవలన శూన్యంబనియును ఉపాదాన కారణమగుటవలన ప్రకృతియనియును విక్షేపహేతువగుటవలన మాయ యనియును బృహద్రూపుడగుటవలన బ్రహ్మమనియును.

గీతాభాష్యే॥ అ 5 ॥ శ్లోకం 3॥ తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మ యోగోవిశిష్యతే॥ అవినాశితుతద్విద్ధి॥ అ 2॥ శ్లోకం॥ 16;

యఏనం వేత్తిహన్తారం॥ అ 2। శ్లోకం 16॥

వేదావినాశినం నిత్యం॥ అ 2 శ్లోకం 21॥

యీ మొదలగు శ్లోకములయందాత్మ వేత్తకు కర్మములతో బనిలేదు యని చెప్పబడియున్నది.

సర్వధర్మనుపిచావెక్ష్య॥ అ 2। శ్లోకం 31।

తస్మాద్యుద్ధ్యస్వభారతః॥ అ 2॥ శ్లోకం 18॥

కర్మణ్యేవాధికారస్తే॥ అ 2॥ శ్లోకం 47॥

అని గీతాభాష్యమందు చెప్పబడియున్నది గాపున ఆత్మవేత్తకు గర్మ యోగము లేదని యెట్లు చెప్పవచ్చును.

జ్ఞానయోగెనసంఖ్యానాం॥

తస్యకార్యం నవిద్యతె॥

కర్మణామనారమ్భాత్.

సన్న్యాసస్తు మహాబాహోదుఃఖమాప్తుమయోగతః।

యోగారూఢస్యతస్యైవశమః కారణముచ్యతె॥

నైవకించత్కరోమీతియుక్తోమన్యేతతత్వవిత్॥

జ్యాయసీ చేత్కర్మణః॥

యచ్ఛ్రేయ ఏతయోరేకంతన్మె బ్రూహి॥

కాలాత్ సిద్ధింసమధిగచ్ఛతి॥

విజ్ఞానరూపుండగుటవలన విజ్ఞానమయమనియును కళ్యాణశీలుండగుట వలన శివుడనియును పూర్ణరూపుండగుటవలన పురుషుడనియును నియామకుం డగుటవలన నీశానుండనియు చెప్పబడుచున్నాడు. ఇట్టి బ్రహ్మస్వరూపమును యెవరు దెలిసికొనినను తరింతురు. అయితే స్త్రీలు దెలుసుకొనెదరా? తెలుసు కొనినచో దరించెదరా? యట్టి యధికారము వారికి గలదాయని యనెదరే

మో వినుడు. శృతి॥ స్త్రియస్సతీతా ఉమేపుంస ఆహుః పశ్యదక్షణ్వాన్నవిచేతదంధః॥ యని గురూపదేశప్రకారము సత్పదార్థమును విచారణచేసిన స్త్రీలు పురుషులని చెప్పబడుచున్నారు అటుల సత్పదార్థమును జూచువారె నేత్రములుగలవారు. లేనిచో నేత్రములున్నను గుడ్డివారగును యనిభావము. ఇట్టి ఆత్మను తెలియనివాడు గావున తనబుద్ధిచేత విచారించినమాత్రమున సాధ్యంబును సమస్త సకలాపత్తులును కలదియు నగు నీమోక్షవస్తువునందు యెవ్వడు మోహవశంబున ప్రవర్తింపడో ఆనరాధముడునిందార్హుడగును గనుక జన్మమెత్తిన నరుడు ఉచితమగు తత్వనిష్ఠబూనుటకు చింతనమగు నాసక్తిచే గలుగుచున్న దుఃఖములను రత్నముల కాటపట్టగు సంసార సముద్రమును దాటదలంచిన పురుషునకు నేనే యనెడు యీ జగమెట్లుగలిగినది పరమాత్మ యెవరు భోగములలో నేమిలాభమనెడు విచారము మోక్షమునకు అపాయమగుచున్నది. ఇటుండువారికి భేదముండదు.

జ్ఞాని యాశలేనివాడు. నిగ్రహింపబడిన మనస్సుగలవాడు. విడువబడిన మమతగలవాడు. నైశరముండువరకుండు కర్మమును చేయుచున్నవాడు. సంసారబంధరూపమగు పాపకర్మను బొందడు. తనంతట ప్రాప్తించినదానికి తృప్తినొందినవాడును సుఖదుఃఖాదులకు లోబడనివాడును మత్సరములేనివాడును ప్రాప్తియందు అప్రాప్తియందును సమచిత్తుడునైన పురుషుడు కర్మముల జేసినను సంసారబాధమును బొందడు. ఇట్టికర్మల నాచరించును. ముందువ్రాయుచున్న గీతభాష్యమునందు వ్రాయుచున్నవి. గావున వానియభిప్రాయమును చెప్పుచున్నారు గావున యిట్టికర్మల నాచరించును. కాన కామ్యాది కర్మలను విడచి శరీరయాత్రనడచుచు కర్మలను జేయవలయును. కావున నాకిది కావలెననే వాంఛ లేదు. నేను ఇది విడచెదననెవాంఛగూడా లేదు. ఏదిరానున్నదో అది రానిమ్ము. ఏదిబోవుచున్నదో దానిని బోనిమ్ము. భోగవశుడైనను దృఢముండవలయును. ఏది యెటులకాదలచినదో ఆటుల కానిమ్ము. కావున దుఃఖపడుటచేత కార్యము లేదు. దేహమునకెయ్యది వచ్చునో యది వచ్చుగాక. యాత్మ కవి యంటవు. నేను యాత్మస్వరూపుడనను నిశ్చయముతోనుండు భ్రాంతిని విడువవలెను.

సంతోషితాః॥ మంత్రారాధన తత్పరేణ మనసానీతా శ్శశానేనిశాః॥
ప్రాప్తగకాణవరాటకోపి సమస్త్యాత్మతృష్ణె సకామభవ॥

శృతి॥ యింద్రియేభ్యః పరాహ్యర్థాః॥

శృతివాక్యము॥ క్షమోనవాచశ్శిరసానశూలం చిత్తతాపానశూలం న చిత్తతాపోనతనోర్వి మర్దః॥

శృతి॥ నచాపిహింసాదిరనర్థయోగః శ్లాఘ్యాపరంక్రోధజయేహామేకా॥

శృతి॥ దేహోదేవాలయఃప్రోక్తో జీవోదేవస్సనాతనః॥ త్యజేదజ్ఞాననిర్మాల్యం సోహంభావేన పూజయేత్॥

శృతి॥ యజ్ఞాద్యం వర్ణధర్మోచితమపినియతం కర్మశర్మప్రదంస్యాన్న త్యాజ్యం కార్యమేతద్విగుణమపియతో కర్మణః కర్మశస్త్రం జీవన్ముక్త్యైః కదాచిత్కరచరణయుతో నైవతిష్ఠత్యకర్మాతస్మాచ్ఛ్రేయాన్ సధర్మోయనుష్ఠితిగదితాశ్శాస్త్రసన్నైత్యతీమే॥ ఇత్యాదిశృతులు చెప్పుచున్నవి బంధముగాని, మోక్షముగాని, భేదముగాని, యభేదముగాని దెద్దియును లేదు. జ్ఞానసారాంశము బ్రహ్మమేగలదు గాబట్టి జలముయొక్కటియే యనేకములగు తరంగములు గాబట్టి రూపములతో ప్రకాశించునట్లు చిత్తుయొక్కటియే నానారూపంబుల ప్రకాశించుచున్నది. ఇంతియేకాని దృశ్యము కొంచెమైనను లేదు. అట్లుగావున నీవు బాధమోక్షకల్పనను దూరముగ విడచి సంసారభయరహితుండవగుము. బ్రహ్మమే సారాంశముగాగలవాడవై స్వస్థతగలవాడవగుము. కావున ప్రారబ్ధమునుభవించవలెను. తత్వవిచారణచే సంచితమునసించును. ఆగామి రెండువిధములగు కర్మయు జ్ఞానిని భూషించువారికి పుణ్యము. దూషించువారికి పాపముయగును. కాన జ్ఞానికి యాగామిసంచితములు లేవు. ఇదిగాక ద్వైతభ్రాంతిలేని ఈబ్రహ్మవేత్త రోగములేక కూర్చుండి ప్రాణములువిడిచినను వ్యాధిపీడితుడై భూమియందు పొర్లాడుచు ప్రాణములువిడిచినను మూర్ఛపొంది ప్రాణములువిడిచినను అతనికి సర్వవిధములచేతను భ్రాంతిలేదని తెలియుము. ఇట్లు పంచదశయందు చెప్పబడియున్నది. కావున ఆద్యంతవర్జితంబును దృశ్యప్రపంచ స్పర్శరహితంబును కల్పాంతములయందు శేషించునదియు నగు బ్రహ్మంబేగలదని తాదెలియవలయును.

సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటి తేయోగశాస్త్రము.

దివ్యజ్ఞానయోగము.

—। నారదమహాఋషి పుండరీకునకు దివ్యజ్ఞానయోగము బోధించుట. ।—

ఈ దివ్యజ్ఞానయోగము, శాస్త్రానుభవదివ్యజ్ఞానయోగముచే తెలియవలెను. ఎట్లన, బోపనిషదితి॥ నిత్యశుద్ధం నిరాభాసం నిరాకారం నిరంజనం, నిత్యబోధంచిదానందం, గురుబ్రహ్మం నమామ్యహం॥

భావార్థం. నిత్యశుద్ధ - - ఎల్లప్పుడు పరిశుద్ధుడును,

నిరాభాసం—దూషణలేనివాడును,

నిరంజనం—పాపములేనివాడును,

నిత్యబోధం— ఎల్లప్పుడు బోధస్వరూపుడును,

చిదానందం— జ్ఞానానందస్వరూపుడును నగు,

గురుం—గురువు అనెడి బ్రహ్మ పరమాత్మనుగూర్చి,

అహం —నేను, నమామి—నమస్కరించుచున్నాను.

భావార్థం—నిత్యశుద్ధుండును, నిరాభాసుండును, నిరాకారుండును, నిరంజనుండును, యెల్లప్పుడు బోధస్వరూపుండును, జ్ఞానానందస్వరూపుండును నగు గురువునకు నమస్కరించుచున్నాను.

సర్వసారపూర్ణోహమితి॥ సకలభువనసృష్టిః, కల్పితాశేషసృష్టి, నిఖిలనిగమదృష్టి, స్వాత్మపదార్థైకసృష్టిః, అధగణపరమేష్ఠి, స్వాత్మపదార్థైకదృష్టి. భవగుణపరమేష్ఠి.రోమ్నికమార్గైకదృష్టిః, సకలభువనభంగస్థాపనాస్తంభయష్టిః, సకలరుచిరసవృష్టి స్తత్వమాలాసమష్టిః, సకలసమయసృష్టి సచ్చిదానందసృష్టిః, నివసతుమటునిత్యం శ్రీగురోర్దివ్యదృష్టిః॥

భావార్థం. సకలసృష్టిః- సకల—సమస్తములైన, భువన—లోకములను, సృష్టిః—సృజియించునదియును, కల్పిత-సృష్టిః-కల్పిత—రచింపబడిన, అశేష—సమస్తమును, సృష్టిః—సృజించునదియును, నిఖిలదృష్టిః- నిఖిల – సమస్తములగు, నిగమ—వేదములను, దృష్టిః—చూచునదియును సత్ప- సృష్టిః-సత్—శ్రేష్టములయిన, పదార్థ—వస్తువులను, ఏక—ముఖ్యముగ, సృష్టిః సత్—శ్రేష్ఠములయిన, పదార్థ—వస్తువులను, ఏక—ముఖ్యముగ, సృష్టిః—సృజించునదియును, అధగణపరమేష్టి-అధ—సాకల్యములగు, గణ—ప్రమధగణములకు, పరమేష్టిః—సృష్టికర్తయైనదియును, సత్ప- దృష్టిః-సత్—శ్రేష్టమైన, పదార్థ—పరమార్థవస్తువునందు, ఏక—ముఖ్యమైన, దృష్టిః—చూపుగలదియును, భవగుణపరమేష్టిః భవ॥ ఈశ్వరునియొక్క గుణ—గుణములకు, పరమేష్టి—సృష్టికర్తయైనదియును, మోక్షమార్గైకదృష్టిః॥ మోక్ష—ముక్తియొక్క, మార్గ—దారియందు, ఏక—ముఖ్యమైన, దృష్టిః—చూపుకలదియును, సక-యష్టిః- సకల—సమస్తములైన, భువన—లోకములయొక్క, భంగ—నాశము, స్థాపన—నిలుపుటకు, స్తంభయష్టిః॥ స్తంభ—స్తంభరూపమయిన కొయ్యయైనదియును, సకరుణావృష్టిః—దయారసముతోఁగూడుకొనిన వర్షముగలదియును, తత్వమాలాసమిష్టిః॥ తత్వ పరమాత్మస్వరూపములగు, మాలా—పూలదండయొక్క, సమిష్టిః—సమూహముగలదియును, సకలసమయవృష్టిః॥ సకల—సమస్తములయిన, సమయ-ఆచారములను, సృష్టిః—సృజించునదియును, సచ్చిదానంద దృష్టిః॥ సత్-పరమాత్మయొక్క, చిత్—జ్ఞానమువల్లనైన, ఆనంద—సంతోషముయొక్క, దృష్టిః—చూపుగలదియునగు, శ్రీగురోః—ప్రకాశమానుడగు, సత్—గురువుయొక్క, దివ్యదృష్టిః—స్వప్రకాశమానమగు చూపు, మై—నాయందు, నిత్యం—యెల్లప్పుడును, నివసతు—యుండునుగాక.

సమస్తలోకములను సృజించునదియును సమస్తవేదములయొక్క చూపుగలదియును శ్రేష్టములయిన వస్తువులను ముఖ్యముగా సృజించునదియు, సంపూర్ణులగు ప్రమథాదిగణములకు సృష్టికర్తయును పరమాత్మవస్తువునందు ముఖ్యమైన చూపుగలదియును ఈశ్వరగుణముల సృజించునదియును ముక్తిమార్గమునందు ముఖ్యమైన చూపుగలదియును సమస్తలోకములయొక్క నాశము నిలుపుటకు స్తంభమైనదియును దయారసముతోఁగూడిన వర్షముగల

దియును పరతత్వమనెడి పూలదండయొక్క సమూహముగలదియును సమస్తములయిన నియమములను సృజించునదియును సచ్చిదానందస్వరూపమయిన పరమాత్మయందు చూపుగలదియును నగు సద్గురువుయొక్క స్వప్రకాశమగు చూపు యెల్లప్పుడు నాయందుండుగాక, పరమాత్మయందుండుగాక యని యిప్పుడు దృఢపడడము నిమిత్తమై తన నిజస్వరూపమును చెప్పుచున్నవి యెట్లనగా—

శృతి॥ నిత్యశుద్ధవిముక్తైక॥ నిత్య — ఎల్లప్పుడు యుండే దివ్యజ్ఞానస్వరూపము,

శుద్ధ — పరిశుద్ధమైనదియును అనగ విముక్తమైనదియు నిజస్వరూపమైనదియు,

ఏకం— కేవలస్వరూపముగాను,

అఖండానందం॥ అఖండ— భంగములేని, ఆనందం— నశించనిది, వస్తుతత్వజ్ఞానమువల్ల కలిగే దుఃఖనివృత్తి రూపకమైన దుఃఖనివృత్తిపూర్వక సుఖ-శాశ్వతమైన స్వరూపముగలది ఆనందస్వరూపముగాను అమృతస్వరూపముగాను అమృతః- చావుపుట్టుకలులేని తన నిజస్వరూపమైన దివ్యజ్ఞానము అద్వయం- తానొక్కటై స్వయంప్రకాశముగా ఆత్మవ్యతిరిక్తములేదనుట తనకన్న అన్యములేదనుట, సత్యా — శాశ్వతమైనదియు. త్రికాలములయందు బాధింపబడనిదియును, జననమరణప్రవాహరూపకముగానిదియు, అనంతం — అంతములేనిదిగాను, ఆదిలేనిదిగాను, మితిలేనిదిగాను, యత్ — ఏస్వరూపము, ఏదివ్యజ్ఞానముగలదో, అస్తి — కద్దో, తత్ — అటువంటి, పరం — శ్రేష్ఠమైన, ఘనమైన — దివ్యమైన, బ్రహ్మ — సర్వపరిపూర్ణస్వరూపము తానై, అస్మి — అయితిని.

నిత్యమై కామక్రోధరహితమై సర్వబంధురహితమై అఖండమై అభేదమై అభేద్యమై అద్వితీయమై తానొకడైన దివ్యజ్ఞానస్వరూపము నిష్ప్రపంచకమై నిజస్వరూపమై సత్యమై చరాచర సర్వప్రపంచమునందంతట వ్యాపించియుండునదియై సర్వసమమై పరిశుద్ధమయి పుణ్యపాపరహితమయి క్రియారహితమయి త్రిగుణాతీతమయి సంకల్ప వికల్పవర్జితమయి నిరాకారమయి నిరవయవమయి అవయవములులేనిదియై శరీరత్రయవిలక్షణమయి జాగ్రత స్వప్నసుషుప్తులయందు నాశనములేనిదియునై అందుకు విలక్షణమయి సర్వసాక్షియై

వ ప్రత్యగాత్మస్వరూపమయిన బ్రహ్మశుద్ధచైతన్యమాత్రుండైన తాను దివ్యజ్ఞానయోగానుభవముచేతను శ్రుతులయొక్క అనుభవముచేతనున్ను తన్ను తా దెలియవలయును. కాబట్టి యీదివ్యజ్ఞానయోగము మననము బహుకాలము అభ్యసించుటవలన నిధిధ్యాసముఖముగా మోక్షము సంప్రాప్తమగుచున్నది. ఈమీద జెప్పబడిన ప్రకారముగ తాను బ్రహ్మైవ—సర్వపరిపూర్ణవస్తువే, అస్మీతి—అయితిని. ఎల్లప్పుడు యీదివ్యజ్ఞానయోగము వినుటవల్లను చూచినదానివలనను కలిగినదానివలనను శ్మృతిని పుట్టించడమునకు మనస్సునందు వుండే ధర్మము రసాయనం—మంచి అవుషధము, రోగానివ—వ్యాధులను పోగొట్టువిధముననే, అవిద్యావిక్షేపాః॥ అవిద్యా—మాయవలనగలిగిన, విక్షేపాః—ఆవరణవిక్షేపశక్తులును, జడములును, తనను తా చూచుచున్నప్పటికిన్ని దానిని దెలియకుండా తను దా దెలియకుండా చేసి భేదముచేత కూడియుండి తిరుగ భేదమునకు గారణముగా నుండేది.

ఇందుకు దృష్టాంతము నిద్రయనే గాఢసుషుప్తియే విక్షేపశక్తి. అనగ జాగ్రత స్వప్నములయందు భేదబుద్ధినిగలుగజేసెడిశక్తి హరతి—నశింపుచేయుచున్నది. కాబట్టి యీదివ్యజ్ఞానయోగమనే సర్వోత్తమమయిన ఔషధమును సేవించుటవల్లను అనుభవించుటవల్లను రోగములు నశించినట్లు యెల్లప్పుడును తానే బ్రహ్మమని కాని బ్రహ్మవ్యతిరక్తుడనుగాను అని యభ్యాసముజేయుటవల్ల కలిగిన సంస్కారరూపమయిన సద్వాసన ఆవరణవిక్షేపశక్త్యాత్మకమైన అవిద్యను బొత్తిగా లేదాగా బోగొట్టునని దృఢముగా నమ్మియుండవలయును. సారాంశము యేమనగా దివ్యజ్ఞానయోగమును విని గ్రంథముచూచి చదివిన మాత్రముచేతనున్ను శాస్త్రములు చదివినంతమాత్రముచేతను దివ్యజ్ఞానయోగమనే బ్రహ్మైక్యానుభవము గలుగనేరదు. కావున గురువాక్యమనే దివ్యౌషధమును సేవించినంతమాత్రమున జీవబ్రహ్మైక్యరాజయోగానుభవము యుత్తరక్షణమందుననే మోక్షసామ్రాజ్యము పొందవచ్చును. కాబట్టి యిపుడు యీదివ్యజ్ఞానయోగము మననముజేయడమునకుగాను కొన్ని నియమములు యున్నవి. ఎవ్వియనిన—శ్రుతి॥ వివిక్తదేశఆశీనో విరాగో జితేంద్రియః భావయేదేకమాత్మానం తమనంతమనన్యధీః॥ వివిక్తదేశే—జనసమర్దములేనిచోటను, ఆశీనః—కూర్చున్నవాడై, విరాగః ఆశలేనివాడై దారేషణ ధనేషణ పుత్రేషణములనే ఆశలేనివాడై, విజితేంద్రియః—ఇంద్రియము

లను జయించినవాడై, అనన్యధీ—ఆత్మ, వ్యతిరిక్త—వస్తువునందు బుద్ధిచొరనీయనివాడై, ఏకం—తా నొక్కడైనటువంటిన్ని, అనంతం—దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యుడైన, తం—అటువంటి, ఆత్మానం—దివ్యజ్ఞానస్వరూపునిగా తానే భవతి—అగుచున్నది. కాబట్టి జనసమర్దనలేని నిర్మలప్రదేశమందు పద్మాసనాశీనుడై—కూర్చున్నవాడై, ఈషణత్రయములు, వాసత్రయములు, తాపత్రయములనే యిహమూత్రార్థఫలభోగములనే సమస్త ఆశలను వర్జించి అంతరేంద్రియములను వ్యాపారములయందు ప్రవేశించకుండా అణచిపెట్టి మనస్సు చలింపకుండా ఉత్తరహరివంశమందు ఫల్గుణమాసము మొదలగు ఫల్గుణసఖుడతులతపః చరణముస౯ వర్గదరివర్గహాయఖుర భల్గుగానీక మన సుపదిలముజేసెన్। యనియు చెప్పియున్నది. గుర్రముయొక్క కళ్ళెమును అణచిపెట్టినటులనగ గుర్రముయొక్క తీవ్ర అహంకారమంతయు కళ్ళెముచేత అణచిపెట్టినటుల రాగద్వేషాదులనే యీషణత్రయములు తాపత్రయములనే అంతరింద్రియవ్యాపారములన్నియు అణచిపెట్టి ఫల్గుపుగానీక మనస్సు చంచలమునకు బోనీయక—చలించనీయక పదిలముజేసె౯—పదిలపరచవలయును. జాగ్రత్తగ బ్రహ్మమందు జేర్పవలయును. ఏవంకమనసునిలిపిన అవంకకే యింద్రియములు నన్నియునేగె౯। తానైన పరమాత్మయందు మనస్సు నిలిపిన యేవంకకున్ను యింద్రియములు చలించకుండాయుండును. కాబట్టి ఖండములుగాను భేదరూపకమయిన ప్రపంచము జాగ్రదవస్థయందుండునప్పుడు ఈదివ్యజ్ఞానబ్రహ్మైక్యయోగము యిట్లు ప్రాప్తమగును.

నిద్రయందు ప్రపంచమగపడక లయించినట్లు గాఢసుషుప్తియందుండునప్పుడు తాను పరమాత్మయై యుండగా అంతరేంద్రియవ్యావహారికము బాహ్యేంద్రియవ్యావహారికము అనగ జాగ్రతయందు వ్యవహారము స్వప్నమందుండు వ్యవహారము లయించినట్లుండగ యీ కనపడు నామరూపాత్మకమగు సర్వప్రపంచమును నిష్కళంకమైన బుద్ధిని ఆత్మయందు లయింపజేసి అనగ మనోలయముజేసి యెల్లప్పుడు తన్ను తా చూచుచుండుటనేత వెన్నెలచేత నిష్కళంకమైన ఆకాశమువలెనే ఆత్మను తన్ను తాగా తెలియ:వలయును. తను తా తెలియుట లోబైలు. ఈ లోబైలే వెన్నెలబైలు. ఈ బైలే తాను. తానే నిష్కళాస్వరూపంబైన మహాకాశంబైన పరమాత్మ. కాబట్టి నామరూపక్రియారూపమైన సమస్తప్రపంచమున్ను అవిద్యచేత గలుగజేయబడినందున లేదని

తోఁసివేసి అంతట నిండియుండెను. అఖండానందస్వరూపాత్మ తానే యని తను దా దెలియవలెను. కాబట్టి వస్తుతత్వయదార్థజ్ఞానముగలవాడు దివ్యజ్ఞానయోగశిద్ధినిబొందిన బ్రహ్మవేత్త. అవిద్యాకార్యమైన నామరూపప్రపంచమును ప్రపంచాధారభూతమైన పరమాత్మకంటె వేరులేదని నిశ్చయించి దివ్యజ్ఞానస్వరూపుడైన గాఢనిద్రయందు సుఖదుఃఖములు హెచ్చుతగ్గులు బంధముక్తులు పాపపుణ్యములు లేనందున యున్నవని విభాగించకూడదు. కావున భాగించకూడని అఖండానందభేద్యంబైన పరమాత్మయందు మనస్సులేని లేకపోయినమాత్రముచేత సమస్తప్రపంచమున్ను లేకపోవుచున్నది గనుక యిది అంతయు మనఃకల్పితమే గాని మనస్సె స్థూల, సూక్ష్మములు. మనస్సె కళత్రధనం పుత్రపౌత్రాది సర్వం సంసారము మనస్సె, మనస్సె కామరాగరోషమత్సరాది వృత్తులున్ను, మనస్సె సర్వధర్మములున్ను, మనస్సె బంధమోక్షములున్ను మనస్సె దృశ్యప్రపంచమంతయు గావున క్రమముగా తనుతాదెలిసి తానే బ్రహ్మమని మనస్సు నేది లేకపోయినమాత్రముచేత సమస్తజగత్తున్ను లేకపోవుచున్నది గనుక యిదియంతయు మనోకల్పితమేగాని యథార్థము గానేరదు. కావున జ్ఞాతృజ్ఞాన జ్ఞేయత్రిపుటి అనగ ద్రష్ట, దర్శ, దృశ్యములు ప్రత్యక్షముగా గనబడుచుండగా పరమాత్మయందు ఏకత్వభావము యెట్లుసమకూడును. అనగ జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలయందు జ్ఞాతృజ్ఞేయ జ్ఞానభేదములు పరమాత్మయందు దోచినప్పటికిన్ని ఈభేదము పరమాత్మయందు లేనందున అసత్యమైనట్లు అవిద్య కల్పింపబడి వ్యవహారికసత్తముగో ఈభేదము పరమాత్మయందు తోఁచుచున్నదేగాని శృత్యానుభవములచేత విచారించినట్లైతే పరమార్థమందు ఈభేదమందు యెంతమాత్రమున్ను సర్వాత్మనా పరమాత్మయందు లేదు. అది యెందుచేతనంటె అపరమాత్మకు బ్రహ్మానందస్వరూపమే గనుక తాను తానై ప్రకాశించుచున్నది.

శృతి॥ ఏవం ఆత్మోరణౌ॥ ఆత్మ॥అరణౌ॥

ఏవం॥ ఈపైననుదహరించిన

ఆత్మారణౌ॥ ఆత్మ—అంతఃకరణమనే

అరణౌ॥ కొయ్యయందు

ధ్యానమథనే॥ ధ్యాన.—ధ్యానమనే

మధనె॥ చిలకడము
సతతం॥ ఎల్లప్పుడును
కృతే॥ (సతి) చేయబడుచుండగ
ఉదితా॥ ఉదయించిన
అవగతిజ్వాలా॥ అవగతి- జ్ఞానమనే
జ్వాలా॥ తేజస్సు
సర్వాజ్ఞానేంధనం
సర్వ॥ సమస్తమైన
అజ్ఞాన॥ మూలాజ్ఞానమనే
ఇంధనం॥ కట్టెలను
దహేత్॥ శీదాగా కాల్చి నసింపజేయును.

అరణ్యామందు అగ్ని యెట్లుయున్నది. కట్టెలయందున యున్నది. ఆకట్టెలు ఒకదానికొకటి రాపాడి దానంతతానే ప్రజ్వలించి అరణ్యామంతయు నసింపుచేయును. ఆ అగ్ని యెచ్చటనుంచి వచ్చినదో అచటనే దహింపుచేసి తానుకూడా లయమైనది. అలాగుననే ఈదేహమనే అరణ్యామందు అనగ జడమైన దారువయందు॥ శృతి॥ చారుహృద్గతాంకురం విరాజితే యథాతథా॥ హృదయమందు జ్ఞానాగ్ని మనస్సును మనస్సుచేత తరచి ప్రజ్వలింపజేసిన తాను అజ్ఞానజడమైన కార్యములన్నియు నసింపుజేసి తాను కేవలదివ్యజ్ఞానానంద స్వరూపమై తానుతానై ప్రకాశించును. ఇంకొక చిన్నదృష్టాంతము వజ్రం వజ్రేనభిద్యతే॥ యను నార్యోక్తివలన వజ్రంచేత వజ్రమునే కోయవలయుగావున మనస్సుచేత మనస్సును తరచవలయును. తరచిన శేషము తానే మిగిలియుండును. ఎట్లనగ పాలు పెరుగై తరచంగ యా నవనీతము యిక చల్లలో గలియునా గలియదనుట. తానువేరై తానుకేవల సర్వసాక్షిస్వరూపమై మిగిలి తానై ప్రకాశించును. కాబట్టి జీవాత్మ పరమాత్మలయొక్క ఐక్యజ్ఞానము గలుగగా అవిద్యచేత కల్పింపంబడిన దేహేంద్రియవ్యవహారము అనగ దేహేంద్రియాదులు తాననే భ్రమ నిశ్శేషముగా బోవుచున్నది. అంతట దివ్యజ్ఞానస్వరూపమై తనకుతానే ప్రకాశించుచున్నది. కాబట్టి లోకమునందు సూర్యోదయమువల్ల చీకటి నశించిపోగానె సూర్యుడు తనకుదానే ప్రకాశించునట్లు జ్ఞానమువల్ల అజ్ఞానము నివర్తించిపోగానే ఆత్మ తనకు తానె ఆవిర్భ

వించి ప్రకాశించును. శృతి॥ స్థాణౌపురుషవద్భ్రాంత్యాకృతా బ్రహ్మణి జీవతా—జీవస్య॥ తాత్వికేరూపే తస్మిన్దృష్టే నివర్తతే॥ ప్రపంచమందు గాఢాంధకారములో ఒక మొద్దునుచూచి దొంగని భ్రమించినప్పుడు దానివలన భయకంపములు మొదలైనవాటిని పొంది దుఃఖపడినప్పటికిన్ని విచారించి దానియదార్థస్వరూపము తెలుసుకొన్నమాత్రముచేత ఆమొద్దునందు కల్పింపబడిన చోరత్వము నివర్తింపబడి దుఃఖరహితుడైనట్లు బ్రహ్మమందు కల్పింపబడిన జీవభ్రమయున్ను శృతిస్మృతులచేత విచారించినట్టయితే ఆజీవభ్రాంతి నివర్తింపబడి కర్తుత్వాదిరహితుడుగాను దుఃఖరహితుడుగానున్న తాను బ్రహ్మస్వరూపుడగుచున్నాడు. కావున ఆత్మస్వరూపము తాను గుర్తెరిగి అనగ తనుదా నెరిగినవాడు సమస్తము తానైన పరమాత్మకు వ్యతిరిక్త మెంతమాత్రము గాదని వివేకదివ్యజ్ఞానదృష్టిచేత దెలుసుకొనుచున్నాడు. కావున సంశయభావన విపరీతభావనారహితుడైన బ్రహ్మజ్ఞాని సమస్తప్రపంచకమున్ను తనయందే వుండుననిన్ని తనకన్నా వేరులేదనిన్ని దివ్యజ్ఞానదృష్టిచేత తాదెలసి॥ శృతి॥ ఆత్మైవేదం జగత్సర్వం మాత్మనోన్యన్నకించన మృదోయద్వద్ఘటాదీనిస్వాత్మానం సర్వమీక్షతే॥ ఇత్యాది శృతులు చెప్పుచున్నవి. ఎట్లనగ ముఖ్యకారణమైన మట్టిచేత యేర్పరచబడి వికారరూపములుగా తోచే కుండమూకుడు మొదలయినవాటిని విచారించినట్లయితే ఆమట్టికంటె వేరుకానట్లు పరమాత్మయందు కల్పితమైనటువంటిన్ని వికారరూపమైనటువంటిన్ని కార్యరూపమైన నామరూపాత్మక ప్రపంచమున్ను అత్యనుభవముచేత విచారించినట్టయితె యెంతమాత్రమున్ను పరమాత్మ ముఖ్యకారణము గావున ఇదియే జీవన్ముక్తి.

భ్రమరకీటవత్॥ దివ్యజ్ఞానయోగానుభవమును దెలసిన బ్రహ్మజ్ఞాని పూర్వమందుయున్న ఉపాధులు స్థూల సూక్ష్మ కారణోపాధులున్ను సత్వరస్తమోగుణములున్ను విడిచిపెట్టుచున్నాడ నేది ఏది కలదో అదిజీవన్ముక్తి జీవన్ముక్తి అనగ సత్తు, చిత్తు, ఆనందము అనే గుణములుగలవాడగుటవలన చచ్చిపోయిన పచ్చపురుగున్ను తుమ్మెదస్వరూపముబొందినదానివలె జీవాత్మ పరమాత్మనోః- జీవాత్మ పరమాత్మను బొందుచున్నాడు. కావున తన్నుతా విచారించగ జీవగుణములను విడచి నిర్గుణపరబ్రహ్మమును పొందుటయే జీవన్ముక్తి. కాబట్టి శ్రీరాములు అనగా ఆత్మారాముడు. శ్రీరామ పరబ్రహ్మము

సముద్రమును దాటి రాక్షసులను సంహరించి సీతనుబొందినవాడై తిరిగి అయోధ్యకువచ్చి ప్రకాశించుచున్నట్లు బ్రహ్మజ్ఞానమనే తెప్పచేత మోహమనే సంసారమనే వారధి దాటి కామక్రోధాదులనే రాక్షసులను జయించి శాంతినిబొందినవాడై సర్వకాలములయందు గాఢసుషుప్తియందుండు. పూర్ణ సమాధినిష్ఠుండైయుండు. ఆప్రకారముగా వృత్తిరహితుడై నివృత్తియనే జీవన్ముక్తిని బొందియుండును. సమస్తవిషయములను వదలి వాటివాసనలను వదలి జీవన్ముక్తుడు కుండయందుండు దీపమువలె గాజ గ్లాసులో దీపము వలె ప్రకాశించుచుండును. కాబట్టి జీవన్ముక్తుడు ప్రారబ్ధము నశించువరకు యుండవలసిన స్థితి యెట్లనిన,

శృతి॥ ఉపాధిస్థోపి- స్థూల, సూక్ష్మ కారణదేహములయందు సాక్షినైయున్నప్పటికిన్ని బ్రహ్మజ్ఞాని॥ వ్యోమవత్॥ ఆకాశమువలెనే, తత్॥ ఆయుపాధులయొక్క, ధర్మైః॥ స్థూలకృశత్వాది ధర్మములతో, అలిప్తః॥ చేరనివాడు తానేయని, భావయేత్॥ మననముచేయవలసినది. సర్వవిదపి॥ సమస్తమును న్ను గుర్తెరిగియున్నప్పటికిన్ని, మూఢవత్॥ తెలియనివానివలెనె, తిష్ఠేత్॥ ఉండవలసినది. ఆసక్తః॥ కోరక సంభవించిన భోగములయందున్ను ఆశలేనివాడై, చరేత్॥ సంచరించవలయును.

శృతి॥ యద్దృష్ట్వానా పరంద్రృశ్యంయద్భూత్వానపునర్భవః యజ్జ్ఞాత్వా నాపరంజ్ఞేయం తద్బ్రహ్మేత్యవధారయేత్॥ అనియు దేనినిచూచినవెనుక మరియొకటి చూడతగినదిలేదో ఏదితానుగానైన తర్వాత మరలపుట్టుకలేదో దేనిని తెలుసుకొన్నపిదప వేరుతెలుసుకొనదగినదిలేదో అది పరమాత్మయని తెలిసికొనవలయును. సర్వదిక్కులయందు॥ శృతి॥ పూర్ధ్వపూర్ణం అధఃపూర్ణం మధ్యపూర్ణం యథాత్మనః సర్వపూర్ణం తథాత్మేతి సమాధితస్యలక్షణంపైన క్రిందు మధ్యను వ్యాపించి నిండియున్నదియు నిర్గుణపరబ్రహ్మమైనదియు తనకంటె వేరువస్తువు లేనిదియు పరిమితిలేనిదియు శాశ్వతమైనదియు ఒక్కటియైనదియు ఏదికలదో అది బ్రహ్మమని తెలియవలయును.

బ్రహ్మ వ్యతిరక్తమైన దేహేంద్రియాదులు అసత్తని నిషేధించె. ఉపనిషత్తులచేత బ్రహ్మము చూపబడే మార్గము గాబట్టి దేహేంద్రియాదులను ఉపనిషత్తులు అసత్తని నిషేధించుటవలన మీాద చెప్పినప్రకారముగా శేషించిన బ్రహ్మస్వరూపమే యనుట. శృతి॥

అఖిలం— సమస్తమైన
వస్తు- పంచభూతాత్మకమైన ప్రపంచము
తదుక్తం—
తత్ - ఆ అఖండానందస్వరూపమైన బ్రహ్మముతో
యుక్తం- చేరియున్నది
వ్యవహారః- లౌకికవ్యవహారమున్ను
చిదన్వితః- జ్ఞానస్వరూపాత్మతో జేరియున్నది.
తస్మాత్ —అందువల్ల
బ్రహ్మ—బ్రహ్మము
అఖిలే—సమస్తమైన
క్షీరే—పాలయందు
సర్పిరివ—నెయ్యివలెనే

సర్వగతం—అంతట వ్యాపించియున్నది. కాబట్టి పాలు అంతటా సమస్తమైన నేతితో జేరియుండుటవలన మనకు యిష్టముగా దోచినప్పటికిన్ని తరచిన మాత్రముచేతనే దానియందుండి దొరికిన నెయ్యి మిక్కిలి ప్రియమైనట్లే దేహేంద్రియాదులున్ను పరమాత్మతో జేరియుండుటవల్ల యిష్టముగ తోచుచున్న వేగాని శృత్యనుభవములచేత విచారించినయెడల పరమాత్మకంటె ప్రేమాస్పదమైనది యేదన్ని లేదని తెలుసుకోవలసినది.

ఆత్మ అంతట వ్యాపించియున్నాడనడము యెట్లు తెలుసుకొనవలయును? ఆత్మకు వ్యతిరిక్తమైన దేహేంద్రియాదులను నిషేధించుటవలన శేషించిన తనస్వరూపమే పరమాత్మ. కాబట్టి అట్టి పరమాత్మ స్థూల సూక్ష్మత్వాది ధర్మరహితమైన సృష్టిస్థితి నాశనరహితమై నామరూపజాతిక్రియలులేనిదై అన్నిటిని తెలియజేయు ప్రత్యగ్బ్రహ్మ తానేయని తెలియవలయును.

శృతి॥ ఇదం— ఈసర్వము, యీయగుపడు దృశ్యప్రపంచమంతయు, సర్వం—సమస్తమున్ను, భాంతి—ప్రకాశించుచున్నదో, తత్—ఆస్వరూపము, బ్రహ్మేతి—బ్రహ్మమని, అవధారయేత్—నిశ్చయించవలసినది. ఎట్లనగ అర్కాది—సూర్యుడు మొదలైన సర్వమున్ను, భాస్యతే—ప్రకాశింపజేయబడుచున్నదో యట్లే ఆత్మయొక్క ప్రకాశమానముచేత సర్వేంద్రియములు ప్రకాశింపబడుచున్నవి. కావున—

శ్రుతి॥ తప్తాయఃపిండాంతర్ వ్యాప్తాలమండలంబువమువన మాయుంగుప్తసముద్దీప్తచిదాత్మకుడను నేను ధీవరేణ్యా అనునట్లు—

శ్రుతి॥ స్వయమంతర్బహిర్వ్యాప్య భాసయన్నఖిలంజగత్ బ్రహ్మ ప్రకాశతేవహ్ని ప్రతప్తాయసపిండవత్॥ యిట్లుచెప్పుచున్నది.

అగ్నిహోత్రము యినుమునకు లోపలను వెలుపలను వ్యాపించి దానిని ప్రకాశింపజేయుచు తాను మరియొక ప్రకాశవస్తువు నపేక్షించక ప్రకాశింపుచున్నట్లు ఆత్మయున్ను అంతట వ్యాపించి అన్నింటిని ప్రకాశింపజేయుచు తనకు తానే ప్రకాశింపుచున్నదని తెలియవలయును.

ఆత్మను ఆత్మజ్ఞానియే చూచుచున్నాడు. జ్ఞానచక్షుః" ఆత్మజ్ఞానమనే నేత్రముగలవాడవుటచేతనే సమస్తమందు వ్యాపించియుండే పరమాత్మ. అజ్ఞానచక్షుః॥ దేహేంద్రియాదులే ఆత్మయనే అజ్ఞాననేత్రముగలవాడు సూర్యుని చూడనేరనట్లు తన్ను తా చూడనేరడు. జ్ఞాననేత్రముచేత తన్ను తా చూడగలవాడగును. ఎట్లనగ బంగారం సమస్తలోహములయందున్ను వాటిమాలిన్యముచేత కప్పబడి తను దా తెలియకయున్నప్పటికిన్ని వాటికి చెందిన ఆమలినము పోగలందులకు జేయవలసిన పుటాదిసంస్కారములచేత వాటియందుండే మాలిన్యమును బోగొట్టబడి బంగారు తనకు దానే ప్రకాశించునట్లు జీవుడున్ను శ్రవణాద్యభ్యాసమువల్ల వాసనకపడి సంసారహేతుభూతమైన మూలజ్ఞానమువల్ల నివర్తింపబడినవాడై తనకు తానే ప్రకాశించుచుండును. కాబట్టి సూర్యుడు ఆకాశమందు అంధకారమును నివృత్తిచేసి అంతటను తాను వ్యాపించినవాడై తనకు తానే ప్రకాశించుచున్న నన్నింటినిన్ని ప్రకాశింపజేసి నట్లు ఆత్మయున్ను అజ్ఞానమును నివృత్తిచేసికొని అంతఃకరణమందు అఖండాకారవృత్తిస్వరూపుడై తాను ప్రకాశించుచు అన్నిటిని తనయందే ప్రకాశింపజేయుచున్నది. కావున లోకమునందు బాహ్యతీర్థములను ఉత్తరదిక్కు మొదలైన దిక్కులనున్ను అర్ధోదయాదికాలములనున్ను కాశీ రామేశ్వరం మొదలయిన క్షేత్రములనున్ను అపేక్షించి స్నానముజేసినంతనే శీతోష్ణాదిద్వంద్వ సుఖములుంగలుగజేయుచు స్నానఫలమును అనుభవించిన వెనుక తిరుగ జననమునకు హేతువగుచున్నది. ఆత్మతీర్థమన్ననో దేశకాలవస్తుపరిచ్ఛేద శూన్యముగానున్ను దుఃఖములేనిదిగానున్ను పరిపూర్ణముగానున్ను నిజస్వరూపముగానున్ను జననమరణములను లేకుండా జేయునదిగానున్ను వుండుటవల్ల యీ

తీర్థమునకు బాహ్యతీర్థము సమానమ్ముకానందున యీదివ్యజ్ఞానయోగమను గ్రంథార్థమును చక్కగా దెలుసుకొన్న ఆత్మతీర్థస్నాన పుణ్యపాపరహితుడు గానున్న జననమరణరహితుడుగానున్న కర్మరహితుగానున్న సర్వపరిపూర్ణుడుగానున్న నిత్యానందుడుగా నున్న నాడు దివ్యజ్ఞానయోగియని చెప్పబడును.

ఓం నమో బ్రహ్మాదిభ్యోబ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్యో వంశ ఋషిభ్యః పరమగురుభ్యః. సర్గోపప్లవరహితః ప్రజ్ఞానఘనః ప్రత్యగర్థో బ్రహ్మైవాహమస్మి॥

సమాప్తము.

శ్రీరస్తు

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

సుజ్ఞాన యోగము.

విదురుడు ధర్మరాజునకు సుజ్ఞానయోగము బోధించుట.

ఇది సర్వశాస్త్రోపనిషత్సార అనుభవమున్నతా తెలియవలయును.

శ్లోకం॥ ఆత్మానాత్మవినాశహేతుమనిశం
సర్వాతిరిక్తంశుభం
పూర్ణాపూర్ణమనామయం
సఖతరం సర్వాపదధ్వంసకం
సర్వజ్ఞానవినాశకం గురుపదం
సర్వాత్మకంనిర్మలం
సర్వభ్రాంతివివర్జితం
గుణహారంస్వపూర్ణబోధంనమః॥

సుజ్ఞానయోగమనునది 'సు' లెస్సైనటువంటిదియు ఘనమైనదియు గొప్పదైనదియు నైన జ్ఞానం. పరబ్రహ్మజ్ఞానమును దెలియునది యోగము 'సు' జ్ఞానము యోగము యీమూడున్ను ఘనమైన బ్రహ్మాత్మైక్యజ్ఞానయోగము. అనగ మనోలయము, చిత్తశుద్ధి, హృదయగ్రంధిరహితము, భ్రాంతిరహితము, బంధరహితము, లింగదేహరహితము, సంకల్పరహితము, జీవభ్రాంతిరహితము, ఉపాధిద్వయదోషరహితము, మనో, మారుత, దృక్కులు మూడున్ను అఖండతేజోమయాకారముగా స్వయంప్రకాశముగా పరబ్రహ్మమొక్కటియే సర్వపరిపూర్ణమైయున్నది. దీనినే సుజ్ఞానయోగమనబడును. అన్ని పూసలల్దారమున్న యన్నట్లు పరమాత్మ తానొక్కడై సర్వాంత

ర్యామియై లోపల వెలుపల ప్రకాశించునదియే యోగము. ఇట్టిసుజ్ఞానము గలవాఁడే యోగియగును. వాఁడు సర్వసుజ్ఞానసమబుద్ధితో లోకములో వర్తించును. ఇట్టి సుజ్ఞానయోగము సాధించుట యెట్లు, దేహేంద్రియ విషయ జ్ఞానముచే మనుష్యుని మనస్సు దేహేంద్రియ విషయసుఖపుంజములలోఁ జిక్కి క్షోభఁజెందుచుండు మనస్సు నిశ్చలముగ నుంచుటసులభముగాదా? ఈవిషయసుఖపుంజములు సుజ్ఞానయోగమునకు నడ్డమువచ్చును. తనయందు నిఖిలభూతములయందు సర్వసమత్వభావముగాంచి సర్వంబు నొక్కటియేయనియు యెఱుంగునది యోగము. ఈసుజ్ఞానయోగమునందు చంచలమగు మనస్సు సమముగా నిశ్చలముగా నిలిపికొనియుండిన యోగమునకు సాధనము. ఈసుజ్ఞానయోగమునకు మనస్సు చంచలంబగుటంజేసి దానిని స్థిరంబుగా నిలుపుట సాధ్యంబుగాదని తోచుచున్నది. మనంబు చంచలంబగుటంజేసి దేహేంద్రియవిషయసుఖపుంజముల క్షోభకరంబును, బలవంతంబును, దృఢంబును నైనది. అట్టి మనస్సును నిగ్రహించుట వాయువును నిగ్రహించుట దుస్తరంబని తోచుచున్నది. అటులనే యొక్కొక్కఁడు యోగసాధనగలవాఁడు. తనకుమాత్రము యీమార్గము బహుకష్టతరమని తలంచుచుండును. అట్టిమహాయోగులకే మనస్సుచంచలంబు నిగ్రహించుట కష్టసాధ్యముగనుండెఁ యితరులకు నెట్లుచెప్పుదురు.

శ్లో॥ యోయం యోగస్త్వయాప్రోక్తః॥ సామ్యేన మధుసూదన॥
ఏతస్యాహంనపశ్యామి చంచలత్వాత్॥ స్థితిస్థిరామ్।
చంచలం మనఃకృష్ణ॥ ప్రమాదిబలవద్దృఢం॥
తస్యాహం నిగ్రహంమన్యే॥ వాయోరివసుదుష్కరమ్॥

శ్లో॥ అసంశయం మహాబాహో॥
మనోదుర్నిగ్రహంచలమ్॥
అభ్యాసేన తుకౌంతేయ॥
వైరాగ్యేణచగృహ్యతే।
అసంయతాత్మనాయోగో॥ దుష్ప్రాపఇతిమేమతిః।
వశ్యాత్మనాతుయతతా॥ శక్యోవాప్తుముపాయతః॥
ఇతిభావార్థః॥

మనంబు చంచలంబును నిగ్రహింబునకు శక్యంబుగానిదియు ననుట
కు సందేహము లేదు. అనగ కళ్ళెమువదలిన అశ్వమువంటిది. అయినను వై
రాగ్యము దృఢంబుజేసి పరతత్వజ్ఞాన మార్జించి సర్వసంపూర్ణబ్రహ్మైక్య
యోగానందమును బొంది తురీయానందమునుబొంది ఆరూఢస్థితినుండి సర్వ
మును మరచి శుద్ధబ్రహ్మమే తానని సంశయరాహిత్యమై ఆమీద మోక్ష
ప్రాప్తి చేకూరు. కాన వైరాగ్యసుజ్ఞానయోగమువల్లను ఆరూఢబ్రహ్మైక్య
అమనస్కయోగానుభవములను చంచలమైన మనస్సు నిగ్రహింపవచ్చును.
చిత్తనిగ్రహము లేనివాడు ఈసుజ్ఞానయోగానుభవము బొందుటకు శక్తుడుగాడు.
చిత్తనిగ్రహముగల మహాయోగులు విడువక నిత్యము నిశ్చలమనస్కులైన
మహాపురుషులకే యోగానుభవము బొందుదురు. మనస్సు మహాచంచలమగు
టచేత మాటిమాటికి మనంబునిగ్రహించుట బహుదుస్తరంబుగదా యనిన
చో యోగీశ్వరేశ్వరులైన మహాపురుషులు మాటిమాటికి మనస్సు చంచలంబ
నియు దానిని నిగ్రహించుట సాధ్యంబుగాదనియును మనకందరకు దెలిసియే
యున్నదిగదా. దానిని గ్రహించుటకు యెంతప్రయత్నపడియెదమో అది
ఆమనస్సు అంతచంచలముగునట్లు గాన్పించుచున్నదిగదా. అట్లయినను మన
స్సు నిశ్చలము నిలుపసాధ్యంబగునని మహాపురుషులు వక్కాణించిరి. ఆసు
జ్ఞానయోగము రెండువిధములు. అవి సుజ్ఞానయోగము వైరాగ్యయోగము
అని రెండువిధములు అని మహాపురుషులు చెప్పియున్నారు.

శ్రుతి॥ యతోయతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్॥
తతస్తతో నియమ్యైతదాత్మన్యే వవసంనయేత్॥

చంచలమైన నిలుకడలేని మనస్సు తాను ఏకోరికలంగోరిపోయే విష
యేంద్రియంబులనుండి మరలించి ఆపరమాత్మయందే మనో, మారుత, దృ
క్కులు మూడూ స్థిరంబుగ నిలిపినదియే నిత్యమై సుజ్ఞానయోగమార్గము. ఈ
నిశ్చలమైన చలనరహితమైన సుజ్ఞానమార్గము లేనివానికి దుర్లభము. నానా
కర్మజవాసనానుయంబై అనేక జన్మములయందు మనుష్యుని మనస్సు అనేక
విధంబుల దేహేంద్రియవిషయ కోరికలచే కూడియుండి అశ్వమునకు కళ్ళెము
విడిచినట్లుగనే పరుగులెత్తుచుండునుగదా కావున ఈసుజ్ఞానయోగము బహు
కష్టమగుట యొకవింతకాదు. ఈవిధముగ దేహేంద్రియవిషయంబులయం
దు కోరికతో కూడియుండుటయె చంచలంబగు మనస్సునకు కొంతకాలము

జననమరణ ప్రవాహరూపకమైన విలాసమునకు హేతువగును. ఈమనస్సు కేవలము తొలుత విలాసములో వచ్చి కూడి తామసదశయందు యున్నది. ఆమనస్సు తామసగుణముచే నుండుటచేత అప్పుడు నిద్రాలస్యముల కునికి పట్టయి యున్నది. విషయేంద్రియసుఖములు గోరి గాఢస్పర్శాలింగనములచే జలించుచున్నది. మనస్సు బహిర్విషయేంద్రియసంగతంబై యుండుటచేత విలాసంబుగలుగుచుండును. దీనినే యానందమని చెప్పుదురు. కావున బాహ్యవిషయేంద్రియసుఖవిలాసమును జెందకున్న ఆనందముకలుగదు. మనస్సు చలింపకయున్న జీవాత్మకు సంతోషమెక్కడది. అట్టి చంచలత్వము జీవాత్మయనే పరమాత్మయనే యున్నతదశయందు ద్రష్ట, ధర్మ దృశ్యవిరామము జేసినవాడె ఆమనస్సును స్థిరపరచుకొనుటకు ప్రయత్నపడుటకు సమయము వచ్చును. అట్లగుటచేత విసువక, మరచియుండక మనస్సుచలింపకుండా యేనుగను అంకుశముచేత బంధించినటుల చంచలంబగు మనస్సు గురువాక్యమనే అంకుశముచేత బంధించి యింద్రియవిషయంబులలో జిక్కుటకు పారిపోనివ్వక పారిపోయినచో మాటిమాటికి మరల్చి గురువాక్యమనే అంకుశముచేత మరలించిన బ్రహ్మమందైక్యమునొంది తానుతానై యుండును. తానే బ్రహ్మమైయుండును. ఇదియే నిరంతరము సుజ్ఞానయోగము అభ్యాసముచేయవలయును. సుజ్ఞానయోగి కాగలవాడు సుస్థిరప్రజ్ఞునివలె మహాశ్రద్ధ పట్టుదల నిలకడచేత నిశ్చయజ్ఞానమును వదలక దృఢప్రజ్ఞగలవాడై సాధించవలయును. మహాకష్టము లెన్నివచ్చినను రాతిగుండెగలవాడై సందేహమనునది కొంచెమైనను నుండరాదు. ఇతరవేదకర్మకామ్యశాస్త్రములవలెనే ఈసుజ్ఞానయోగము నీతితప్పిన పద్ధతులకు లోబడునదిగాదు. నియతపద్ధతులకు లోనగునదిగాన దానిని దేహముండగనే సాధించవచ్చును. అది ఆసుజ్ఞానయోగము అనుష్ఠానములచేత ధ్యానావాహనషోడశపూజావిధానములచేత లోజిక్కదు. దాన, ధర్మ, స్నాన, జపధారణములగు సుగుణములు వృద్ధిచేయుచు నిరంతరము అభ్యాసమువలన శాంతచిత్తంబు గలుగునుగాని ఇది సుజ్ఞానయోగము క్రమక్రమముగ సుస్థితప్రజ్ఞునకు దీనింగాంచు మార్గంబులు అనేకంబులు గలవు.

ఒక్కొక్కనికి యొక్కొక్కమార్గమునందు సులభముగ నుండును. అనగా యేమార్గమును అవలంబించువానికి ఆమార్గము సులభముగా గనబడును.

ఆకారణముచేతనే మహాఋషులు,

శృతి॥ శృతియశ్చభిన్న, శృృతయశ్చభిన్న, మహాఋషీణాం మతయశ్చభిన్నః॥ అనునట్లు అనేకమార్గములు దెల్పిరి. ఇదియేగాదు- ఆమార్గములలో నొక్క దానికిని మరియొకదానికిని భేదము, స్పష్టముగ దెలుపక యుండుటయేగాక, యొకవిషయమును దెల్పుచు మరియొకదానిని తెల్పియున్నారు. ఒకశ్లోకమున నొకమార్గమును చెప్పి దానివెనుక మరియొక శ్లోకమునకు మరియొక అభిప్రాయమును దెల్పిరి. ఆకారణముచేత యంత మిక్కిలి తెలివితో సావధానముగా విచారించి చదివినగాని ఈసుజ్ఞానయోగమును గ్రహింపజాలరు. ఈసుజ్ఞానయోగమునందు, జేర్చుమార్గములు మూడుగలవు. ఎవ్వియనిన సన్యాసయోగము, బుద్ధియోగము, కర్మయోగములు యీమూడును యోగసాధనములు. ఒక్కొక్కటియు తత్పదవినిం జేర్చునవి. అనగ బ్రహ్మైక్యయోగపదవిని జేర్చునవి. ఈమూడుయోగములయొక్క అనుభవమార్గము యొక్కటియే. ఈమార్గములలో మనుష్యుడు యొక్కటియే అనుష్ఠించి అన్నిమార్గములు అనుష్ఠించకుండును. తత్పదవి అనగ బ్రహ్మపదవిని జెందును. అజ్ఞానులు యీ యోగములను వేరు వేరుగా భావింతురు. కాని బ్రహ్మజ్ఞాన నిష్ఠులకు అన్నియు నొక్కటియే యగును.

సంసారచక్రమునందు అనగ జననమరణ ప్రవాహరూపకమైన, సింశుమారచక్రము కుమ్మరిసానవలె సుషుప్త్యవస్థయందు, మెలుకువవచ్చి, జాగ్రత్త, స్వప్నము, సుషుప్తి ఒక్కొక్క అవస్థలో నుంచి మరియొక అవస్థకు మారుచున్నది. ఇదే జరామరణములకు కారణమైన సంసారచక్రము. దీనినే మనోమారుత కళాస్వరూపములు మూడింటిచేత కూడిన హంసోహమననే యుచ్ఛ్వాస నిశ్వాస రూపమై యిడాపింగళ నాడులయందు దినంవక్కంటికి 21600 లు హంసచోప్పున షధారములమీదను సంచరించుచున్నది. ఈహంసయోగము, హఠయోగశాస్త్రమందు, పతంజలిశాస్త్రమందును చెప్పియున్నది. ఈ హంస, మనస్సు కూడి, సుషుమ్నానాళిమందు జేరి, కళయందు లయమగుచుండును. కొంతతడవువరకు దేహేంద్రియములను మరచి, కొంతలో తానంతట అదిమెళుకువయనే, జన్మలోనికి వచ్చుచుండు. ఈప్రకారముగానే అవస్థాత్రయమందు సంచరించుచుండునని, ఇదె జన్మమునకు కారణమైన బీజ

మని, దీనినే యోగశాస్త్రములయందు, లింగదేహమని, సూక్ష్మదేహమని, చెప్పియున్నది. జన్మానికి కారణమెట్లనగ॥ శయ్యనుండియు పెక్కుదేశముల దిరుగుచు గలకాంచుచున్న నిద్రితునిభంగి తాను సచ్చిదానందమయుడైయ్యు తాను జననమరణ బాధలను బొందినట్లుంట భ్రాంతిగాదె॥ యని యున్నది. కాబట్టి సంసారచక్రమునందు పూర్వభాగము ప్రవృత్తిమార్గమనియు నుత్తర భాగము నివృత్తిమార్గమనియు, చెప్పెదరు. ఇవిరెండు రెండును ఆవశ్యకము లు. ఒక్కొక్కజీవుడు నీరెండుమార్గములును, విచారించవలయును. ఇవి జగత్తునకు శాశ్వతములైన మార్గములు. ప్రవృత్తిమార్గమున జరించు జీవుడు పూర్వపుప్రవృత్తి ప్రజ్ఞకు తనజన్మస్థానమునకు దూరమగుచున్నాడు. నివృత్తిమార్గము విచారించువాడు॥ తక మోక్షంభవతి॥ మోక్షమును పొందుచున్నాడు. అనగ బ్రహ్మపదమందు జేరుతున్నాడు. ప్రవృత్తిమార్గమున నరుడు తనకోరికలు నెరవేరుచోట్లకు మాటిమాటికి అనగ అడుగుదీసి అడుగు వేసి అతివేగముగా నడచినట్లున్ను శిథిలమైన పాతవస్త్రమును వదలి నూతన వస్త్రమును ధరించునటులనున్న అవస్థాత్రయమే రుజువుగా జీవుడు ప్రవృత్తిమార్గమందు త్రిలోకసంచారుడై తిరుగ జన్మకు కారణభూతమై యుండెను. కావున జీవుడు పుట్టుచు గిట్టుచు నొక్కొక్క జన్మమునందు కర్మబంధమును, భోగుచేసుకొనుచుండును. ఎటులనిన యేనుగు చెత్త తననెత్తిన వేసుకున్నట్టుల పూర్వకర్మబంధకము లన్నియు మూటగట్టుచుండును. నివృత్తిమార్గమున కర్మఋణము దీర్చుకొనుటకు జన్మించుచు కర్మబంధముల నొక్కొక్కటి తెగగోయవలయును. ప్రవృత్తిమార్గమునందు జీవుడు॥ శృతి॥ అనేకజన్మసంప్రాప్తకర్మధగ్మ విదాహినే। జ్ఞానానలప్రభావేన, తస్మైశ్రీగురవేన్నమః॥ శృతి॥ జన్మాభావే కర్మంనాస్తి కర్మాభావే ఫలంనహిం ఫలాభావే భయంకృత్వా భయాభావే సంశయః॥

శృతి॥ కర్మమధ్యే జగద్భ్రాంతి, పూర్ణమధ్యే జగన్నహి సదాజ్ఞానికం సర్వం కర్మనాస్తి నిశ్చయః॥

శృతి॥ జన్మనాజాయతె, కర్మం, కర్మణాజాయతే జన్మః॥ వేదాభ్యాసేన జన్మానాం బ్రహ్మాస్యం జ్ఞానశిద్ధితః॥

శృతి॥ కిమత్రబహునెరాక్తోన, శాస్త్రకోటిశ॥ తైరపిదుర్లభాచిత్త విశ్రాంతి స్వానాగరు రాంకరాం। ప్రవృత్తిమార్గమునందు, జీవుడు, ప్రకృతి

బద్ధుఁడై అవిద్యా అజ్ఞానమున మునింగి, కించిజ్ఞుండై ప్రాకృతపదార్థములయందు కోరికగలవాఁడై, ఆకోరికలకు ప్రయత్నముచేయుచు, కొంతకాలమునకు, బాహ్యదేహేంద్రియజ్ఞాన ముద్భవించినప్పుడు తెలివితోఁ ప్రవర్తింపజొచ్చి, తనయిష్టమువచ్చిన కోరికలనే కోరుకొనుచు ప్రకృతిసంబంధముచేతగలిగిన, యనుభవమువలన తనకుశక్తి యింతేయని యెఱిఁగియుండి తనగతి జననమరణ ప్రవాహమువలె యుండెనుగదా ఇహాముత్రార్థఫలభోగములయందు కోరిక గలిగియుండుటయేగదా యని తెలివితెచ్చుకుని యింద్రియవ్యవహారములకు స్థాననియమములుగయుండు అంతరింద్రియవ్యాపారములు క్రమక్రమంబుగ ప్రకృతిని వశపరచుకొని, యింద్రియగోళకములను కల్పించుకొనుచు ఆకారణముచేత యింద్రియవ్యాపారములు స్పష్టంబగు త్వక్కు, చక్షు, శ్రోత్ర, జిహ్మా, ఘ్రాణంబులను, పంచేంద్రియంబులును చక్కఁగ తెలియబడును. అప్పుడు సుఖదుఃఖరూపమగు ద్వంద్వములచే సంకల్ప ముద్భవించె.

దానంజేసి ప్రజ్ఞావిలాసంబు కనబడుచున్నది. ప్రకృతిజయింపగోరువారికి యివియెల్లయు గావలయునుగదా. జీవుడు ప్రవృత్తిమార్గమున బహుకాలము పరిభ్రమించి అనగ జీవుడు జననమరణ ప్రవాహరూపకమైన మహాసముద్రములోఁబడి దరిగానక బహుకాలము అనగ అనేకజన్మములనుండి గర్భనరకము ననుభవించుచు ఈషణత్రయములయందు జిక్కి దరిగానక సత్సాంగత్యమువలన సద్గురువుల వాక్యమువలన దేహేంద్రియవిషయసుఖంబులయందు విరక్తిగలిగి, క్రమక్రమంబుగ ఆత్మానాత్మ వివేకజ్ఞానసంపత్తిగలిగి, నిత్యము ఆత్మావలోకనముచేయుచు దేహేంద్రియంబులయందు విరాగముగలిగి శ్లో॥ నిర్మాలమేతథాజ్ఞాతుం నశరీరం నాస్థికేవలం॥ యని యున్నదిగావున అప్పుడు ఆత్మైక్యానుసంధానమునకు కాలముసమీపించి అంత జీవుడు నివృత్తిమార్గమునందు ప్రవేశించి, ప్రస్థానత్రయభాష్యంబులెల్ల విచారించి॥ క్షీరనీరవిభాగేన, హంసోహంసః బకోబకః॥ అనునట్లు పరమహంసవలె, పాలుయనే సారమును దీసికొని, ప్రవృత్తిమార్గమున ప్రవర్తించు జీవునకు అవి నిష్ప్రయోజనములు. కొంగకు పాలు నీళ్ళు విడదీసే నేర్పు లేనట్టులనే వానికవి కీడు వాటిల్లజేయును. నత్తగుల్లలుతినే కొంగకు పాలుయెందుకు. పాలుత్రాగే హంసకు నీళ్లు యెందుకు. కావున వాటికి వికటించును. జీవులలో గొందరు ప్రవృత్తిమార్గమున గొందరు. నివృత్తిమార్గమున గొందరు జరించుచుం

డుటవలన, జీవులనెల్ల రెండుతెగలుగా భాగింపవచ్చును. మొదటితరగతి వారు పృథగ్భావంబును గాంచుచున్నారు. అనగ దిగువభాగముచూచుచున్నారు. కామ్యమైన పునర్జన్మకోరికలు కోరుచున్నారు. రెండవతరగతివారు నిష్కామకులై బ్రహ్మైక్య భావంబుగాంచెదరు. లోకమందు సామాన్య జనులందరు మొదటతరగతి కామ్యప్రవృత్తిగలవారు. రెండవతరగతివారు లోకములో మిగుల స్వల్పముగానుందురు. ఒక్కొక్క అభిప్రాయముగలవారు, వారివారియభిప్రాయములచే, అనగ సహజగుణములచేత మూడుఅంతర్భాగములు గలవు. జీవునికి శక్తులు మూడు. వానికి యిఛ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి యనియుందురు. ప్రకృతికి సత్వము, రజము, తమముఅని మూడు గుణములుగలవు. ఈజీవశక్తులను ప్రకృతిగుణంబులు సమ్మేళనంబుగా గాంచునెడ నద్దానికిని, ప్రాకృతిస్వభావముగలుగునది సహజగుణముగును. ఈ బ్రహ్మాండమున నొక్కొక్కటియు త్రిగుణాత్మకంబైయున్నదిగదా ప్రకృతి మాత్రమేగాక ఈశ్వరతత్వముకూడా మూడుశక్తులతో కూడియున్నది. సగుణ బ్రహ్మము సచ్చిదానందస్వరూపము. ఇవి జీవునియందు త్రిశక్తులుగా పరిణమించుచున్నవి. అవిప్రకృతి గుణంబులగు రజ, తమ, సత్వము ఇవ్విధంబుగ నొక్కొక్కటియు లోకంబున మూడుతెరంగులుగ గాన్పించుచున్నవి. ఇంతియేగాదు యీమూడును అయిక్యభావంబున బాగుకొనియున్నవి. ఒకపదార్థమునందొక గుణము ముఖ్యముగ కాన్పించును. తక్కినగుణంబులు దానంతట దానే ప్రకాశించును. ఒక్కొకయణువునందు మూడుగుణంబులు పుట్టును. ఏఅణువును కేవలము సత్వమని గాని, రజస్సనిగాని, తపస్సనిగాని, చెప్ప సాధ్యంబుగాదు. అయినను ఆయణువు లనేకములుగ నొక్కొక్కటిగ సమ్మేళనముగాంచి అప్పుడొక్కగుణంబె ముఖ్యమైనది గాంచవచ్చును అప్పుడట్టి పదార్థమును సత్వగుణప్రధానమనిగాని, మరియొకటిగాని, చెప్పవచ్చును. నప్పుడును తక్కినగుణంబులు దానియందుండును. అదియు సమయమువచ్చి అప్పుడు తక్కిన గుణంబులు దానియందుండును. సమయమువచ్చినప్పుడు విలాసముగా సంచరించును.

కావున, యీ త్రిగుణములయొక్క సృష్టిన్ని వాటివాటి స్వభావగుణములును త్రిగుణగాయత్రి సాంఖ్యఘట్టమందు చూడవలయును. కావున, యీ సుజ్ఞానయోగమునందు యెప్పుడు మనస్సు పరిశుద్ధత గలిగిన పుణ్యపురు

షులు పరిశుద్ధులు పాపిష్టికర్మకులకును అపరిశుద్ధులకును ఈ సుజ్ఞానయోగమనే గుప్తవిద్య యనియు పరమపవిత్రమైనదనియు మహాఋషులు చెప్పినారు —

యోగములలో, నుత్తమయోగము, సుజ్ఞానయోగము. శ్రేష్ఠమైనదియు గుప్తమైనదియు, అనుపమానంబైనదియు, పవిత్రమైనదియు, అని చెప్పబడినది. ఇట్లు పవిత్రమైనది అపవిత్రత చేత యెట్లు ప్రకాశించును ప్రకాశించదనుట పవిత్రులెవ్వరు, అపవిత్రులెవ్వరు, సుజ్ఞానయోగమును దెలిసినవారు, పవిత్రులు జ్ఞానమును తెలియనివారు, అపవిత్రులు.

॥శృతి॥ యత్రజ్ఞానం మనాశం కాచరేయుర్ద్వితముత్సరాః॥ భలేత్తత్రవశేశ్చైవపుణ్యా శీలేషుసాధుషు। జ్ఞానధర్మ నిమిత్తం చచరేయుర్యత్రమానవాః॥ నతాన నరువసేజ్జాతు తే హి పాపకృతో జనాః।

సుజ్ఞానమును యెవరు నిస్సంశయముగ మత్సరము లేక అనుష్ఠించుచున్నారో అట్టి యుత్తమపురుషులగు సాధువులుండుచోట నుండవలయుననియు యెవరు ద్రవ్యనిమిత్తము తమధర్మమును అవలంబించి ఆచరించుచున్నారో వారు పాపముచేయువారనియు శ్రీమహాభారతమునందు శాంతిపర్వమునందు చెప్పబడియున్నది. తిరుగుగా నిప్పుడు యెక్కడ చూచినను సకల కర్మములు ధనమునిమిత్తమే ఆచరించుచుండుటయే గాక ధనమునకై యెట్టి పాపకృత్యమైనను జేసి జీవించుచున్నారు. ॥శృతి॥ ఎక్కడనైతే జీవనాధారమునకు పాపకర్మచేయుచున్నారో అక్కడ నివసించి యుండకూడదని చెప్పబడినది. జనులు ముఖ్యముగా బ్రాహ్మణులు వారి స్వకర్మ పుణ్యకర్మను వదలిపెట్టి పాపకర్మములు నడవడి నడుచుచుండుటచే బట్టి సుజ్ఞానమను గుప్తవిద్య వీరినుండి తొలగిపోయినది. బ్రాహ్మణులు బ్రహ్మజ్ఞానమనే కర్మను ఆచరించుట న్యాయముగదా అట్టి స్వభావకర్మను వదలి యితరకర్మల ననుష్ఠించుటచేత బ్రహ్మవిద్య తొలగపోయినది. కావున, వీరినుండి తొలగిపోవుటచేత బ్రహ్మవిద్య లేదని చెప్పవచ్చునా బ్రహ్మవిద్య స్వాధీనముగా నున్నది. దానినెవ్వరును నశింపుజేయజాలరు. వివేకజ్ఞానముగలవారు ఆబ్రహ్మవిద్యను పొందుచునే యున్నారు. ఆబ్రహ్మవిద్యను పొందినవారికి లోకాంతరములను అచ్చటనుండు నివాసులును చూచుచుండు శక్తి గలిగియుండును.ఆలోకభాషకూడ వేద్యమై యుండును. అనగ తెలిసేయుండును. మన కిప్పు

దు కర్మేంద్రియములు జ్ఞానేంద్రియములకును మనోబుద్ధులకును గోచరమగు తత్వవివేకము బాహ్యవిద్యకు చేరినదిగాని బ్రహ్మవిద్యకు జేరినదిగాను బహిః ప్రజ్ఞకు విషయమైన స్థూలప్రపంచమాత్రయు బహిర్విద్యకు జేరినది. సామాన్యజనులందరు పక్వముకాని అంతరింద్రియమునకు గోచరమగు తత్వవివేకము గుప్తవిద్యకు చేరినది ఆత్మవిద్య బ్రహ్మవిద్య యీరెండుగుప్తమనుగా యున్నవి. శ్రీకృష్ణుడు యీరెండువిద్యలను గుహ్యతమమని చెప్పినారు. ॥శృతి॥ సర్వగుహ్యతమం భూయశ్శృణు మే పరమంవచః॥ అనియు ॥శృతి॥ యఇదం పరమం గుహ్యం॥ అనియు ॥శృతి॥ గుహ్యద్గుహ్యంచక్షుస్థానేషు తిష్ఠతి॥ యని యు గీతలయందు రాజరాజేశ్వరియోగమందు చెప్పియున్నారు. అంతరింద్రియమునకు గోచరంబగు భువర్లోక, సువర్లోకంబులను ఆయానివాసులగు యక్షగంధర్వసాధ్యరాక్షసకిన్నరకింపురుషులను ఇంద్రాదిదేవతలును చూచుట యునా ఆయాభావను దెలసికొనుటకును ఏర్పడినవిద్య. గుహ్యద్గుహ్యతరము లనియు పరమోత్కృష్టమగు జీవాత్మ పరమాత్మలను తెలిసికొనుటకుగా నేర్పడిన ఆత్మవిద్య బ్రహ్మవిద్యలు గుహ్యతమములని దెలియవలెను. సామాన్యముగా గుప్తవిద్య అని చెప్పినప్పుడు గుహ్యతర గుహ్యతమ విద్యలన్నియు చేరినట్లు భావించవలెను. గుహ్యతమమగు ఆత్మవిద్య బ్రహ్మవిద్యలు తప్ప తక్కినవన్నియు అపరావిద్యకు చేరినవి. ఆత్మవిద్య బ్రహ్మవిద్య మాత్రము పరావిద్యకు చేరినవని ముండకోపనిషత్తునందు చెప్పియున్నది. ॥శృతి॥ తత్రాపరాఋగ్వేదో యజుర్వేదస్సామవేదోథర్వవేదశ్శిక్షాకల్పోవ్యాకరణం నిరుక్తంఛందోజ్యోతిషమితి॥ బ్రహ్మవిద్య అరువదినాలుగు విద్యలంలో నొక్కటిగా నున్నది. ॥శృతి॥ క్షుద్రాస్త్రిషష్ఠి విద్యాస్స్యుః తత్ఫలం నశ్వరం భవేత్॥ చతుష్షష్ఠితమీ విద్యా బ్రహ్మవిద్యాత్వమృతదాయినీ॥ అరువదినాలుగు విద్యలలో అరువదిమూడువిద్యలును వాని ఫలంబులును అశాశ్వతములుగా నుండుటను బట్టి క్షుద్రవిద్యలనియు అరువదినాలుగవ విద్యయగు బ్రహ్మవిద్య మృతత్వఫలంబు నిచ్చునది రాజవిద్యయనియు చెప్పియున్నారు. కావున సమస్తచేతనాచేతనములు బ్రహ్మమయమని భావించి యఖండపరిపూర్ణానందము ననుభవించుచుండెను.

సమాప్తము.

శ్రీమహాఋషి నిఘంటీత యోగశాస్త్రము.

జీవన్ముక్తియోగము.

—॥ విదేహుడనుమహాఋషి కర్కటయను రాక్షసునకు జీవన్ముక్తియోగము బోధించుట ॥—

ఈజీవన్ముక్తి యోగమును విచారించిన మనోనాశనము గలుగును. ఎట్లనిన యితరవృత్తులు మనస్సునందు పుట్టకుండ మనస్సును వశపరచుకొనుటయే అంతఃకరణపరిణామము. మనస్సునందు అప్పుడప్పుడుకలిగెడు సంస్కారములు బ్రహ్మభావనచేత తిరస్కరింపబడును. నిరోధలక్షణములగు వృత్తులతో మనస్సుతో చేరుటయే మనోనాశన మనబడును. మనోనాశనము లేనిసమయమందు చిత్తవృత్తులు కలుగుటయు బాహ్యనిమిత్తముచేత దంబాద్య సురవాసనలు కలుగుటయు కలదు. కావున వాసనాక్షయము లేదు. వాసనాక్షయము లేనప్పుడు మనోనాశనము లేదు. ఇదేవిషయమును గురించిన శ్లోకము యెట్లనిన. ॥శృతి॥ యావద్విలీనం నమనోనతావద్వాసనాక్షయః నక్షీణావాసనాయావత్తావత్తావ చిత్తం నశామ్యతి॥ మనోనాశనముయగునంతవరకు వాసనాక్షయము కాజాలదు. వాసనాక్షయము అయినగాని మనోనాశనము కాజాలదు. వాసనాక్షయమన్నను మనోనాశన మన్నను ఒకటియే యని గ్రహించవలయును. కావున ఈవాసనాక్షయ మనోనాశనములు జ్ఞానమునకు కారణములని ఉపనిషత్తులు మున్నగునవి స్పష్టముగా ప్రతిపాదించుచున్నవి. దైవవాసనలు కలగుటయే వాసనాక్షయము అని వెనుక చెప్పియున్నారము. కావున ఇచట దైవవాసనలు జ్ఞానసాధనములను శృతిస్మృతులు నుదహరించుచున్నవి. కావున ॥శృతిస్మృతులు॥ శృ॥ శాంతోదాంత ఉపరతస్తితిక్షు శ్రద్ధాసమాహితో భూత్వాఆత్మన్యేవాత్మానం పశ్యేత్॥

అనగ శాంతుడు దాంతుడు విషయములనుండి మరలినవాడు సుఖదుఃఖములు గలవాడు శ్రద్ధాయుతుడునై తనయందె ఆత్మను చూచుచున్నాడు.

శ్రుతి॥ అమానిత్వమదంభిత్వ మజ్ఞానంయదతోఽన్యథా॥ అనగ తనకంటె వేరైనదేహేంద్రియాదులందు నేననెడితలంపు అభిమానము ఇంతకంటె విలక్షణమైనది జ్ఞానమే కావున అభిమానరాహిత్యమునకు జ్ఞానమే సాధనము యగుచున్నది. శ్రుతి॥ తతస్తుతం పశ్యతిధ్యాయమానః॥ అధ్యాత్మయోగాధిగమేనదేవంమద్వా అనగ మనోనాశనమైనపిదప పరిశుద్ధుడగు పరమాత్మను ధ్యానించుచు జ్ఞానయోగముచేత స్వప్రకాశుడగు పరమాత్మను తెలుసుకొనుచున్నాడు గావున సుఖదుఃఖములను పొందడు। శ్రుతి॥ యంవినిద్రాజితశ్వాసాస్సం యత్తాస్సంయతేంద్రియాః జ్యోతిఃపశ్యన్తియుంజానా! యోగాత్మనేనమః॥ నిద్రారహితులును ప్రాణజయముగలవారలును నియమవంతులును జితేంద్రియులును యగు మహానుభావులు యోగసాధనముచేత యేజ్యోతిస్స్వరూపమును చూచుచున్నారో అట్టియాత్మకొరకు నమస్కరించుచున్నాను. కావున యింద్రియనిగ్రహము నిష్కామకర్మ జన్మరహితము అమనస్కరాజయోగసమాధిపరుండై పరబ్రహ్మస్వరూపజ్ఞానముగలవాడై జితేంద్రియుడై నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధములనెడు సమస్తకర్మములను కర్మలయందు అకర్మజ్ఞానమనెడు వివేకముచేతత్యజించి వాఙ్మనఃకాయవ్యాపారములులేనివాడై పరమార్థయతియై యాయాసము లేమియు లేనివాడై నిర్మలచిత్తముకలవాడై స్వానుభవముకంటె నితరప్రయోజనములేనివాడై తొమ్మిదిద్వారములతో గూడిన పట్టణమునందు తనపరిజనముతోనుండు ప్రభువవలె రెండుముక్కులును, రెండుచెవులు, రెండునేత్రములు, నోరు, గుధము, ఉపస్థయనెడు తొమ్మిదిరంధ్రములును, తొమ్మిదిద్వారములుగాగల శరీరమనెడు పట్టణమందాత్మయనెడు ప్రభువు ఆత్మనిమిత్తము సకలకార్యములను జేయు యింద్రియములను మనోబుద్ధులనెడు పరిజనముతో గూడి కర్తృత్వమూలమగు నహంకారమును ప్రవర్తకమూలమగు మమకారమును లేనివాడై సుఖముగానుండును. సన్యాసియెట్లు దేహమందు యున్నాడో అట్లె సమస్తప్రాణులును దేహమందె యున్నారుగదా. అట్టిసంగతిలో సన్యాసి, దేహమందున్నాడు అని చెప్పుటవలన విశేషమేమి యుందువేమో వినుము. యింద్రియములతో గూడిన దేహమే ఆత్మయనియు తలంచు అజ్ఞులు దేహులందరును,

గృహమందుగాని, భూమిమీదగాని యున్నామని తలంతురుగాని యట్టివారికి గృహమందువలె దేహమందున్నామనెడు తలంపునుగలుగదు. దేహేంద్రియాది సముదాయముకంటె ఆత్మ వేరుగనున్నదను జ్ఞానముకలవారికి దేహవ్యతిరిక్తుడనగు తానుదేహమందున్నానను తలంపుకలుగును. వివేకజ్ఞానముచేత పరమాత్మయందు అవిద్యాసంబంధముచేత నారోపింపబడిన కర్మములయొక్క త్యాగమును సందర్శించును కాబట్టి యట్టివివేకి సర్వకర్మపరిత్యాగము జేసినను ప్రారబ్ధఫలకర్మసంస్కారము శేషముగు వెంబడించుటచేత గలిగిన యీ దేహమందే విశేషవిజ్ఞానము పుట్టుటవలన తొమ్మిదిద్వారములుగల దేహమనెడి పట్టణమందు గృహమందువలె దేహపాదపర్యంతమును జీవన్ముక్తుడైయున్నాడని చెప్పుటయందు విశేషముకలదు. ఉండుటను వివేకియొక్కయు అవివేకియొక్కయు అభిప్రాయభేదమును బట్టి భేదముగానుండునని తెలిసికొనవలెను. అనగా ప్రారబ్ధమువలన దేహమందు దేహమునకంటె ఆత్మ వేరుగనున్నాడను నిశ్చయముతో వివేకిదేహపాతపర్యంతమును దగ్ధపటలన్యాయమున నుండును. అవివేకి దేహమే యాత్మయనియును నిశ్చయముతో కర్మబద్ధుడై యుండుననుట॥ శ్లో॥ శరీరస్థోపి కౌంతేయనకరోతి నలిప్యతే॥ అని చెప్పబడియున్నది. భగవద్ గీతాశాస్త్రమందు-.

13 డవ అధ్యాయములో 32 డవ శ్లోకము గాబట్టి యీ శ్లోకము చెప్పబడినవారు యీఅధ్యాయము మొదలుకొని ౨ 9-శ్లోకములవరకు చెప్పబడిన జ్ఞానాధికారి యని యెరుంగవలయునని చెప్పియున్నారు గావున యీ సంసార సముద్రమును దాటలేరనుట యీసంశయమును గూర్చి టీకయందు జెప్పబడియున్న శృతులు యెవ్వియనిన.

శ్రు॥ స్వాప్నంసుఖం దుఃఖమసత్యమేవథా పితస్యానుభవస్తదానమ్॥
తథైవసుక్తౌరజతస్తమిథ్యామనోరథో స్సంతువినానుభూతిమ్.
సర్వగతస్తనుభృతామఖిలోపిస్యాన్నోరథ మయోస్వ్యవహారః
యుక్తితస్త్వనుభవాదను వెలం తన్మృషాత్వాము దితంము వర్త్యః॥

వశీ॥ వశీకరము అనగ యింద్రియనిగ్రహముగలవాడు.

మనసా॥ ఆత్మానాత్మవివేకము గల మనస్సుచేత

నవద్వారే॥ తొమ్మిదిద్వారములు గల

పురే॥ ఇవ॥ పట్టణమునందు

దేహే। శరీరమందు.

సర్వకర్మాణి। సమస్తకర్మలను.

సన్న్యస్య॥ విడచిపెట్టి వానికది యగునట్లు చేసి

నైవకుర్వన్॥ చేయకున్నవాడును

నకారయన్॥ చేయింపకున్నవాడైనను

సుఖం॥ ఆనందమును కలుగునట్లుగా

ఆస్తే- ఉన్నాడు, పరిపూర్ణమస్థి- సర్వం నిండినవాడు, సర్వం బ్రహ్మేతి వ్యజానాత్- అహం బ్రహ్మేతి వ్యజానాత్- తాను సర్వం నిండియున్నవాడును, పరబ్రహ్మస్వరూపమును, నైయున్న తానే, పరబ్రహ్మమని। శృతి॥ త్వమేవాహం, త్వమేనాహం నసంశయః॥ త్వం నీవు, అహం- నేను, త్వం- నీవు, ఏవిధమైన సంశయము లేదు అని చెప్పుచున్నది. కావున యిట్టి బ్రహ్మమైన తనయందు జగద్భ్రాంతి తోచబడినదని ప్రస్థానత్రియమందు చెప్పబడియున్నది. యత్- ఏది, ఏబ్రహ్మము సాక్షాత్కారమై సర్వపరిపూర్ణమైనది అవధారవేత్- నిశ్చయింపవలసినది, యెట్లనగ॥ శృతి॥ బుద్ధేః పరమ్॥ బుద్ధికంటె వ్యతిరక్తమైనదియు, శ్రేష్ఠమైనదియు ఆత్మానమ్ ఆత్మను, అనగ తన్నుదాను తెలిసికొని ఆత్మనా నిశ్చమాత్మకమైన బుద్ధిచేత ఆత్మావమ్- మనస్సుచేత, సంస్థభ్య- నిశ్చలముగ జేసి, దురాసదమ్- జయింపనసాధ్యమైన కామక్రోధాదులనె అరిషడ్వర్గము, కామం- అనగ, కోరికను అశాశ్వతరూపమైనది శత్రువు కామమనేశత్రువు నశింపజేయవలయును. యుపనిషత్ —

శృతి॥ మనోరథానాం నసమాప్తిరస్తి వర్షాయు తైరప్యథవాపిరక్షై పూర్ణేషు పూర్ణేషు పునర్నవానా ముత్పత్తయస్సన్తిమనోరథానామ్॥

పద్మాభ్యంగత యావనతశ్చ జంతా దారైశ్చసంయోగమితాః ప్రసూతాః॥

దృష్టాస్సుతాస్తతన యప్రసూతిందద్రిష్ఠు పునర్వాఞ్ఛతిమేన్తరాత్మాః॥

యట్టీవతోనైవ మనోరథానామన్తోస్తి విజ్ఞాత మిదం మయాద్య మనోరథాసక్తి పరస్యచిత్తం సజాయతేనైవ పరమార్థ సజ్ఞతి॥

ప్రభుః-ఆత్మ, దేహే.

లోకస్య- దేవమనుష్య పశుపక్షిస్థావరాది రూపములైనదియు ప్రకృతి సంబంధముతో గూడుకొనునదియు నగు ఈలోకమునకు.

కర్తృత్వమ్- వాని వానికి ప్రత్యేక ప్రత్యేక కర్తృత్వమును.

న-సృజతి- గలుగజేయఁడు.

కర్మాణి- వాని వానికి ప్రత్యేక ప్రత్యేక కర్మలను చేయువారును.

ఆత్మసంభావితాః- తాను సమస్తమైన గుణములతోను గూడిన వాండ్రైనట్లు తమ్మును దామే గారవించువారును.

స్తబ్ధాః- పెద్దలయెడల మర్యాద లేనివారును పెద్దల నిరాకరించు వారును.

ధనమానమదాన్వితాః- ధనముకలదను దురభిమానముతోను ధనము కలుగుటవలని మదముతోను గూడువారును.

అహఙ్కారమ్- ఉన్నవియు లేనివియునగు గుణములను తమయందు ఆరోపించుకొని అవి యెల్లగలవారము మేమని తలంచుట యనెడు అహంకారమును.

అభిజనవాన్- ఉత్కృష్టమైన కులమున బుట్టినవాడనుగా ఏడుతరముల నుండి సిష్టాచారముగల వంశమునందు బుట్టినవాడను అయి,

అస్మి-ఉన్నాను,

మయా-అన్నివిధము లయందును నాతోటి,

సదృశః-సమానుడు,

అన్యః-ఇతరుడు,

కః-ఎవ్వడు,

అస్తి-ఉన్నాడు,

యక్ష్యే- యజ్ఞము చేసెదను నేను అధికమైన యాగములను జేసి వారలె యాగములను జేయనివారిని అవమానము జేసెదను.

దాస్యామి- తన్ను పొగడినవారికి అనగ తన్ను తా పొగడుకొను వారికి అనగ తన్ను తా తెలియనివారికి ద్రవ్య మిచ్చెదను సంతోషింపగలను.

ఇతి-అని ఈవిధముగా,

అజ్ఞానవిమోహితాః- అవివేకముచే మోహితులైనవారును,

అనేకచిత్తవిభ్రాంతాః- అవివేకములైన చాంచల్యములతో గూడిన మనస్సుచేత భ్రమనొందినవారును.

మోహజాలసమావృతాః దారాపుత్రపౌత్రధనవాహనక్షేత్రాదు లయందు అభిమానమనెడి వలచేత చిక్కుబడినవారును.

కామభోగేషు విషయభోగములయందు,

ప్రసక్తాః సన్తః- అధికమైన ఆశచేత దగుల్కొన్నవారును అగుచు,

అశుచౌ అపరిశుద్ధమైన,

నరకే-నరకమునందు,

పతన్తి- పడుచున్నారు,

అసతః- లేనిదానికి,

భావః కలిమి,

నవిద్యతే- లేదు,

అభావః- లేమి,

నవిద్యతే- లేదు,

అనయోః ఉభయోః- అపి- ఈరెంటియొక్కయు,

అన్తస్తు- నిశ్చయమున్ననో,

తత్త్వదర్శిభిః- జ్ఞానులచేత,

దృష్టః- తెలిసికొనబడినది. అనగ తన్నుతా దెలియునది, జఠరగర్భమె నరకమని॥ శ్రుతి॥ గర్భనరకంయూంత్రి॥ అని యున్నది గావున దేహాదివిషయ ములు దేహమును ప్రకాశింపజేయుచున్నవి. ఇంద్రియము దేహమునకంటె యెక్కువైనవి. అట్టియింద్రియములను, వ్యవహరింపజేయునదిగాన, సంక ల్పాంతకమైన మనస్సు, యింద్రియములకు, రాజు అనగ శ్రేష్ఠమైనది. అట్టి మనోసంకల్పము నిశ్చయించునదిగాన, నిశ్చయాత్మకమైన బుద్ధి మనస్సుకన్నా యెక్కువైనది. బుద్ధిమొదలగువానికి, ఆత్మ సాక్షిభూతుడు. ఆత్మయే బుద్ధి మొదలగువానికంటె యెక్కువైనవాడు. కాబట్టి అట్టియాత్మస్వరూపుడు అన గ, ఆత్మసమాధినిష్ఠను బొందినవాడు నిష్కాముడు. కోరికలేనివాడై కామ మును జయింపవచ్చును. ఆత్మతత్వము తెలిసికొనదగినవాడు బుద్ధ్యాదులకు సాక్షియైన ఆత్మను తన్నుతాదెలిసికొనవలయును. కావున బుద్ధిచేత, మన స్సుచేత ఆత్మనిశ్చయము జేసుకొని అసాధ్యమైన కోరికను శత్రువునసింపజే

యవలయును॥ శృతి: క్లమోనవాచ, శ్శిరసోనశూలం, నచిత్తతాపో, నతనో ర్విమర్థః సచాపిహింసాది అనర్థయోగః॥ శ్లాఘ్యాపరంకో్రధజమేహామేకా— అనగ కామమును తద్వారా క్రోధమునువిసర్జించు విషయములో, జింహ్మాదోషము లేదు. శిరస్సుయందుండు మెదడు చంచలముపొందదు మనస్సు పరితపించదు. దేహముశుష్కించదు. కావున దేహహింస యింద్రియములయొక్క విషయములకు అనర్థకమే కలుగబోదు గావున సోహంబ్రహ్మమను హంపదార్థమును ఆత్మైకజ్ఞానమునుపొంది బ్రహ్మనిష్ఠాగరిష్ఠుండై, ముఖ్యమైన శతృవులను జయించుట ముఖ్యసాధనము. మరియు॥ శృతి॥ దేహోదేవాలయప్రోక్తో, జీవోదేవస్సనాతనః॥ త్యజేదజ్ఞాన నిర్మాల్యసోహంభావేన పూజయేత్॥

కావున దేవునకు మన దేహమే దేవాలయము అనియు, జీవుడె పురుషోత్తముడనియు, పరమపురుషుడనియు, పరబ్రహ్మమనియు భావించి అజ్ఞాన జడమైన పాత్రలను తీసివేసి సోహంబ్రహ్మ॥ అహంబ్రహ్మాస్మి॥ బ్రహ్మనిష్ఠ యనే పుష్పంబులచే బూజించిన ప్రతిష్ఠ చేయవేయగా కామమనే కోరికలు తామంతట తామే విషయములను విడచియుండును. సమస్తజీవకోటులు॥ శృతి॥ అద్వేష్టా॥ సర్వము తానని యెరిగినప్పుడు తనకుదుఃఖము గలుగజేసినవానియందు యిష్టమును, వి ... యుండును. మైత్రః॥ తనతో సమానులయందు స్నేహబుద్ధి గలిగియుండును. దుఃఖపడువానియెడలను, సుఖపడువానియందును సమానమైన బుద్ధిగలవాడు॥ శృతి॥ దేహేంద్రియాదులయందును దేహసంబంధమైన పుత్రమిత్రకళత్రాదులయందును, మావారు అనెడి అభిమానములేనిదియు॥ శృతి॥ నిరహంకారః॥ దేహమే తానను నీమొదలగు కర్తృత్వాద్యభిమాన రూపమగు అహంకారము లేనివాడు॥ సమదుఃఖసుఖః॥ దుఃఖములుకలుగునప్పుడు, ద్వేషంబును సుఖముకలుగునప్పుడు అనురాగము లేనివాడును యితరులు తప్పు దిట్టినను॥ శృతి॥ తుల్యావ్యవహృతిస్సర్వాస్వప్న జాగ్రదవస్థయోః ఏకస్యావసతేన్వయస్మిధ్యా ... యతే సతతమ్॥ ఎల్లప్పుడును, సంతుష్టః యోగి యతాత్మా సం... ష్టః॥ దేహసంరక్షణకొరకు దొరికిన పదార్థములను భుజించునేగాని తానుకోరడు. తానుభుజించు పదార్థము యుక్తముగా భుజించును లేక తృప్తిగా ప్రాప్తమైన పదార్థములు శ్రేష్ఠమైనవైనను లేక ఒకవేళ ఏమియు దొరకకున్నను నిత్యసంతోషముగల

వాడైయుండును గావున విశేషమేమనగ కోరకు ఏపదార్థమును గోరకవచ్చిన రానివస్తువులు కోరకరాకపోయినను, వెలిలబొందక సజ్జనులు కోరరు ప్రాప్త ప్రాప్తములు కొందరు విచారింపరు. వస్తువుయొక్క హానివృద్ధులు చింతింపకయుందురు గావున లోకమందు నిష్కాముడై గతించిన కర్మనియోగమై నిష్కల్మషుడై, అవిద్యావరణంబు బాసి సముదంచితబోధను బొంది లీలావిధంబుచేత సకలంబును బ్రహ్మముగా నెరుంగును. తద్భావననిశ్చలంబైన బ్రహ్మముతానై నిర్విషయమునయుండైయున్న సర్వసంసారసంగములు గలిగి సంగిగాడు. సర్వసాక్షి గావున భోగములు సర్వమును పొంది భోక్తయును గాడు. సర్వకార్యములు జేసి కర్తయును గాడు. సంకల్పరహితమైన వాడు గాబట్టి,

శృతి॥ యః-ఎవ్వడు ఆత్మనః- తనయొక్క- సర్వద్వారాణి- సర్వేంద్రియ ద్వారములకు, సంయమ్యచక్క-నియమించి, మనస్సును హృది హృదయకమలమందు అనగ తనయందు సస్వరూపమందు॥ నిరుధ్యచ॥ అరికట్టియు నిచ్చలముగా నిలిపియు, మూర్ధ్ని శిరఃప్రాంతమైన భ్రూమధ్యమందు॥ ప్రాణం॥ ప్రాణవాయువును ఆదాయ ఉంచి యోగధారణామ్ అనన్యభక్తియోగమునకు ఆఖరుభక్తికి అనగస్థిని॥ అస్థితః॥ సః॥ పొందినవాడై॥ బ్రహ్మ॥ పరబ్రహ్మప్రతిపాదకమగు॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ॥ ఓంకారమనెడు ఏకాక్షరమును అనగ ముఖ్యమైన ఒకవస్తువను ఒకఅక్షరముచేత॥ అవ్రియ్యతే॥ గర్భః॥ గర్భమందుండెడు శిసువు ఉల్బేన మావిచేత॥ యథా॥ ఏలాగున అన్న తః॥ కప్పబడియుండునో॥ తథా॥ అలాగుననే॥ ఇదమ్॥ ఈజ్ఞానము సత్వగుణముచేత॥ తేన॥ ఆకామముచేత అనగ కోరికచేత। అన్వృతం॥ కప్పబడియున్నది గాబట్టి అది యెట్లనిన అగ్ని పొగచేతకప్పబడియున్నట్లు అద్దము మాలిన్యముచేత గప్పబడినట్లు గర్భములోని శిసువు మావిచేత జుట్టబడియున్నది. సత్వగుణమగు బ్రహ్మజ్ఞానము కామముచేత గప్పబడియున్నది. పైనవ్రాసిన యుదహరణములనుబట్టి ఆలోచించగ కామముచేత అనగ కోరికలచేత గప్పబడినవారు జ్ఞానముగలవారు మూడువిధములైయున్నవారు. వారు యెట్లుకనబడుచున్నట్లున్నారు అనగా ఆశయనే ధూమ్రముచేత గప్పబడిన బ్రహ్మజ్ఞానమనెడు అగ్నికలవారు కొందరు. వీరు ఆత్మజ్ఞానముగలవారలేగాని, నిష్కళంకముగా నాత్మజ్ఞానమందు నిలుకడలేనివారు. విషయాసక్తిని పూర్ణముగా విడువనివా

రు అయియున్నారు. అగ్నియందలి పొగ గాలిచేతగాని, అగ్నిజ్వాలలవలన గాని యెట్లుపోవునో॥ శృతి॥ గురోముఖేనజ్ఞాతవ్యం అన్యథానోభలభ్యతే॥ అను శృతిప్రకారము గురూపదేశమువలనను॥ శృతి॥ సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం, నిర్మోహత్వే నిశ్చలతత్వం, నిశ్చలతత్వే జీవన్ముక్తిః॥ అను ధర్మశాస్త్రము చెప్పుచున్నది. కాబట్టి సత్సంగమునకు వీరలకు కామమను కోరిక యెట్లుపోవునో అట్లునశించును. కావున వీరలు మొదటి తరగతిలోవారు గావున రెండవతరగతిలోవారియొక్క దృష్టాంతము యెట్లనిన, మాలిన్యమగు అద్దము మూయ బడియున్న అద్దము ముఖము వనగ ముఖము మాలిన్యమైన అద్దము మాలిన్యముగా గనుబడును. అద్దము మాలిన్యంబైన ముఖము మాలిన్యమగును. కావున ముఖము ప్రకాశముగాను మాలిన్యముగాను గనబడకున్నను ఈరెండుదృష్టాంతములు ఒకటే అర్థముగా దెలియవలెను, అయినను ముఖముప్రకాశము దెలియవలెనను తలంపుమాత్రముండును. అద్దము, ముఖము ఈరెండు మాలిన్యములు తుడిచివేసిన అద్దము ప్రకాశముగనే ముఖమును గనబడును. మాలిన్యమైన ముఖమును తుడిసివేసిన యట్లే కనబడును. కావున ఆలోచనయందు ఆప్రకారముగానే వీరలకు బ్రహ్మజ్ఞానము సంపాదించుట కుహేతుగలుగును. అయితే యీ ఆశను వదలుకొనినవెంటనే బ్రహ్మైక్యజ్ఞానమును బొందవచ్చునను నిశ్చయజ్ఞానము లేకయుండును. వీరలకు సద్గురుముఖవివేకజ్ఞానముచేతను, సత్సాంగత్యము నిర్మోహత్వముచెతను చిరకాలమునకు బ్రహ్మజ్ఞానముగలిగి ముక్తిప్రాప్తించును. వీరు రెండవతరగతివారు —

ఉపదేశదయంవాదః జ్ఞాతేద్వైతంనవిద్యతే॥ ఇతి మాండూకోపనిషత్ చెప్పుచున్నది. మావిలోనుండు శిశువు తానుగానుండి బయటికివచ్చుటకెట్లు శక్తిలేకయుండునో అట్లు బ్రహ్మజ్ఞానములేనివారు ఆత్మ యిట్టివాడనుట నెరుంగక ఆశయను వలలో జిక్కుబడియు నుందురు. కాబట్టి యాశనునివర్తింపజేసికొనుటకు శక్తిలేకయుండు నీతెగవారికి గురూపదేశముచేత నిశ్చలతత్వముచేతను సాధుసాంగత్యముచేతను బ్రయోజనములేదు గాబట్టి వీరు మూడవతరగతిలోవారు. ఈమూడుదృష్టాంతరములు ముగ్గురికి జెప్పబడియున్నది. కావున, సర్వమునిండినదియు, అశక్యమైనదియు, చెప్పుటకసాధ్యమైనదియు యన్నికట్టెపుల్లలచేత దహించినను తృప్తిపొందనిదియు, అగ్నివం

టిదియు, ఆశారూపమైనదియు ఆత్మజ్ఞానియొక్క వెనుకజెప్పబడిన యీఆశయ
ను శత్రువుచేత బ్రహ్మజ్ఞానము గప్పబడియున్నది గాబట్టి ఆశయింకాయెట్టిద
ని సవిస్తరముగ చెప్పబడియున్నది. ఎట్లనగా ఆలోచించుటకు అశక్యమైన
దియు, అనాదియైనదియు, అవ్యక్తమైనదియు, అగ్నిహోత్రమువంటిదియు ఆ
దిమధ్యాంతములులేనిదియు॥ శ్రుతి॥ అగ్నాకప క్షుద్రుతం సర్వమగ్ని రేవభవేద్య
థావిదితం, విదితం, విదితం, వేద్యం, సంవిదేవభవేత్తదా॥ కర్పూరోదీపసంప
ర్గాదీకపవభవేద్యథా వేద్యకదన, సంసర్గాత్సంవిదేవభవేత్తథా॥ సంవిదితం,
సంవిదితం, సంవిన్నమైవభవతిసంవేద్యమ్ అగ్న్యాహితమాహిత మగ్నిమయం
కింనజాయతే కాష్ఠమ్॥

ఆదిమధ్యాంతములు శూన్యమైనట్టి ప్రకృతియనె ఆశయనే నిత్యమైన
శత్రువుచేత బ్రహ్మజ్ఞానము కప్పబడియున్నది. ఈపదార్థము చాలునని సంతు
ష్టి గంగజేయనిది గావున కామమనే ఆశ తీర్పశక్యముగానిది. తాను కోరిన
పదార్థము సంప్రాప్తము కానియెడల అగ్నిహోత్రుడు తా నాశ్రయించిన
దారువ నెట్లు నశింపుచేయునో॥ శ్రుతి॥ దారుమధ్య సంజ్ఞాతోరు రుజ్వలత్ప్రమ
ర్థన చారుహ్యగ్రతాకురం విరాజితే యదాతథా జ్ఞానమందనాస్వయం రభేదకో
విధైర్యసంగోపరూపకం స్వరూపప్రాపకం గురుంభజే॥ అను శ్రుతిప్రకారీతిగా
చెప్పుచున్నది. అట్లు దురాశమనస్సును నసింపజేయును గాబట్టి అగ్నివంటిది
మూఢుడు వకవస్తువను గోరునప్పుడు తనకోరిక మంచిదనియే యూహించును.
ఆకోరిక అనర్థకమైనప్పుడు ఆశవలన నాకిట్టికష్టము సంప్రాప్తమైనదని తలంచు
కొను బ్రహ్మజ్ఞానియో అట్లుచేయడు అనుకొనడు యెప్పుడు ఆశకు లోబడ
కూడదని జాగరూకుడై యుండును గాన అనగ వివేకముగలవాడై యుండు
ను. కావున బ్రహ్మజ్ఞానికి ఆశయనే శత్రువు యనబడును. ఆశ తీర్చుటకు
శక్యము గాదనుటకు ॥శాతపథిశ్రుతియందు ॥ఏతావాన్వైకామోనేత్సాశ్చనా
తో భూయోవిన్దే తస్మాత్తపైతర్హ్యేకాకీ కామయతె జాయామేస్యాదథప్రజా
యేయాథవిత్తం మేస్యాదథకర్మ కుర్వీయేతి సయావదప్యే తేషామేకైకం నప్రా
ప్నోత్యకృత్స్నఏవతావన్ మ్మన్యతే తస్యోకృత్స్నతా॥ అర్థము॥ వెనుకటి శ్రుతి
చేత తెలియజేయబడిన కామమిట్టిది ఎట్టిదనగ కామము కోరిక ఆశ కర్మను
ఆశయాబద్ధతేలోకేకర్మణా బహుచింతయేత్॥ పైవ్రాసినవికలవాడు సత్పు
రుషుడుగాడు కాబట్టి ఆశాపాశములచేత కట్టబడినవాడు ఆశకంటె అధికము

లేదని తలంచును. అట్టివాడు తల్లిగర్భమునుండి మొదట దానొక్కడే జన్మించియు తనకు భార్య కావలయును. తరువాత ఆత్మావైపుత్రనామాసి॥ యెట్లనగ నీవె పుత్రుడవై పుట్టితివి. అనగ నీవె కుమారుడవై మారుపేరుగలిగి పుట్టితివి అను శ్రుతిప్రకారము సంతానము గలుగవలయును. కందును అట్టి భార్యాపుత్రుల సంరక్షించుటకొరకు ధనము నాకు కావలయును గాబట్టి అందునిమిత్తమై వ్యవసాయము మొదలగు వ్యవహారములు జేసెదను అనుకొనునదియే ఆశ యనబడును. వెనుక జెప్పబడిన ఆశలలో ఏది నెరవేరకున్నను తాను కృతార్థుడనుగానని తలంచును. ఇదే ఆశగలవాని కృత్యము. అకృత్యము అని చెప్పబడియున్నది. ఎట్లనగ॥ శ్రుతి॥ ఉత్ఖాతం నిధిశంకయా క్షితితలం ధ్మాతాగిరేర్ధాతవో నిస్తీర్ణస్సరితాంపతిః క్షితిభుజోయత్నేన సంతోషితాః మంత్రారాధనతత్పరేణ మనసా నీతాశ్మశానే నిశాః ప్రాప్తః కారణవరాటకోపి సమయాతృష్ణే సకామాభవ। అనగ పేరాసగల తనచేత పాత్రలు అనగ నిధులు దొరుకునను తలంపుతో భూమి అంతయు త్రవ్వబడి బంగారము వెండియు నుండునని తలంపుతో కొండలలో నుండు మంటి అంతయు మూసలుకట్టి వాటిలోవేసి గరగించి సముద్రములోని దీవులలో గనులు దొరకునను తలంపుతో సముద్రయానము జేయబడినది.

శ్రుతి॥ యద్జ్ఞాత్వామృత మశ్నుతే॥ ప్రభువులు బహుమతులిచ్చెదరని నమ్మకముతో సంతోషముతో వారు అనేక విధములుగా పొగడి సంతోషపెట్టెదరు. ధనము సంపాదనకొరకై మంత్రపునశ్చరణలు జేయుదురు. ఇట్టి యుద్దేశ్యముతో రాత్రులన్నియు సమాధులలోనె గడిపెదరు. ఇన్నికష్టములు బడినను గుడ్డిగవ్వయైనను దొరకలేదు. కొండత్రవ్వి యెలుకనుబట్టినట్లు యున్నది. ఓమనసా యికనైనను నీయాశ వదలవా, నీకోరిక నెరవేరనదా, గావున నన్ను జిక్కులలో బెట్టుటకు కాదాయని అభిప్రాయము. అనేకబాధలు పడితిని, ఇంకను జిక్కులుపెట్టెదవా, వదలిపోయెదవా విడిచెదవా యింకెంతకాలము వుండెదవు, యన్నిచిక్కులుపడుచున్న నాశమాత్రము తీరదు. ఇట్టి ఆశ ఆత్మానాత్మవివేకము గలుగనీయదు. కనుక ఆశనువదలినవాడు వివేకజ్ఞానియని చెప్పబడును. అనగ బ్రహ్మజ్ఞానియని చెప్పబడును.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత లోహగశాస్త్రము.

గురుతత్వయోగము.

—॥ గౌతమమహాఋషి హైమరథుండనే రాజునకు గురుతత్వయోగము బోధించుట. ॥—

ఈగురుతత్వయోగము గురుముఖంబున తా తెలియవలయును. శృతి॥ వందేగురూణాం, చరణారవిందం, సందర్శితస్వాత్మసుఖాంబుధీనాం, జనస్య ఏషాం, గులిక యమానం, సంసారహాలాహలమోహశాంత్యై॥

భావార్థము. జనస్య॥ జనులయొక్క
సంసారహాలాహల మోహశాంత్యై
సంసార॥ సంసారమనెడి
హాలాహల॥ విషమువల్లనైన
మోహ॥ మూర్ఛయొక్క
శాంత్యై॥ శాంతికొరకు
గులికాయమానం॥ మాత్రలుగానుండెడి
సందర్శధీనా॥ సందర్శిత॥ చూపింపబడిన
స్వాత్మ॥ సుఖ॥ తనఆత్మసుఖముయొక్క
అంబుధినాం॥ సముద్రములుగల
ఏషాం॥ ఈ॥ గురూణాం। గురువులయొక్క
చరణారవిందం॥ పాదపద్మములనుగూర్చి
వందే॥ నమస్కరించుచున్నాను.

మనుష్యులయొక్క జననమరణాదిస్వరూపమైన దేహమనెడి విషయములవల్లనైన అజ్ఞానస్వరూపమగు మూర్ఛయొక్క శాంతికొరకు మాత్రలై

న జ్ఞానబోధముచేత చూపింపబడిన పరమాత్మ స్వరూపమును సుఖసముద్రములుగల సద్గురువులయొక్క పాదపద్మములను గూర్చి నమస్కరించుచున్నాను.

సమస్తఉపనిషత్తులయందును చెప్పబడిన గురుస్వరూపమైన పరమాత్మస్వరూపమునకు స్థానమైనదియును- స్వర్గలోకము మొదలైన మూడులోకములకు, అనగ బ్రహ్మలోకము, విష్ణులోకము, యింద్రలోకము యీమూడు లోకములకు వేరైనదియునైన ఓంకారమనే సింహాసనమైనదియు, సమస్తవేదములయందు చెప్పబడినదియు చతుర్వేదములకు మూలకుంభమైనదియునైన గురుస్వరూపము మూలాధారాది షట్చక్రములయందు సంచరించునదియు, అనగ॥ హంసోహంసాయవిద్మహే। సోహంహంసాయధీమహి॥ తన్నో హంసగురుప్రబోధయాత్॥ అని వేదమంత్రము గురుపాదుకామంత్రము చెప్పియున్నది. కాబట్టి పరమహంసస్వరూపమైనదియు అద్వయబ్రహ్మమైనదియునై ప్రకాశించునట్టి తేజోమయమును, అద్వితీయమును, నిర్మలమును నిండియున్నదియు, స్వయంప్రకాశమైనదియు అఖండతేజోమయాకారంగా పరిపూర్ణమైనదియునైయున్న శ్రీసద్గురుపాదపద్మములకు నమః। నమస్కారము. అట్టిగురుస్వరూపం॥ శృతి॥ వందేగురుపదద్వంద్వం, అవాఙ్మానసగోచరం॥ అట్టిగురుపదము వాక్కుచేతను మనస్సుచేతను యిట్టిదట్టిదని నిర్ణయించరానిదియు॥ శృతి। యోస్థం యోగ, జీవ, బ్రహ్మైక్యమనెడి పీఠస్థ సింహాసనమునందుండు జగద్గురుం, జగత్తునకు ఆధారభూతమైన శ్రేష్ఠమైనగురువునకు శిరసా॥ శిరస్సుతో నమామి॥ నమస్కరించుచున్నాను. ప్రత్యక్షస్వరూపమైన, శివబ్రహ్మైక్యమైన సద్గురువును గూర్చి విచారించెదము. ఎట్లనగ సద్గురువు, అఖండానందతేజోమయాకారముగాను స్వప్రకాశముగాయున్నదియు, జననమరణ ప్రవాహరూపకమైన సంసారభయమును పోగొట్టునట్టి సద్గురుతత్వము —సర్వదేవతాస్వరూపములకు ఆదిదేవతయైనదియు॥ తస్య॥ ఆసద్గురువుయొక్క—జీవాత్మ--పరమాత్మయనెడు॥ హం। క్షం। అనెడు రెండుబీజాక్షరములనే జీవాత్మపరమాత్మలనే సద్గురుతత్వయోగము ముఖ్యసాధనము. తన్నుతాదెలియుటె గురుతత్వయోగము. సంసారాగ్నియందు పరితప్తులగు వారియొక్క తాపమును హరింపచేయునదియును శౌనకాదిమహామునులచేత స్మరింపతగినదియు, వినదగినదియు, చూడదగినదియు, తెలియదగినదియునైన సద్గురుస్వరూపతత్వయోగము బుద్ధి మొదలగువాని అంతరేంద్రియములకు

గోచరముగానివాడనియు, చూచుటకు శక్యమైన నామరూపములు లేకపోవుటవలన రూపములేనిదియు, అంతఃకరణకు విలక్షణమైనదియు, త్రిగుణములకతీతమైనదియు, అపరబ్రహ్మమైనదియు నైయున్నదిగావున,

జీవుడు-ఏమార్గముద్వారా పరబ్రహ్మస్వరూపమగును —అని ప్రశ్న-యెట్లులనిన—గురుతత్వమును తెలియజేయునట్టి గురువు పరబ్రహ్మముగాను, పరబ్రహ్మమే గురువుగాను, సమస్తానందములకు కారణమైనట్టిదియు, సమస్త సౌఖ్యములను యిచ్చునట్టిదియు, భుక్తిముక్తుల నిచ్చునట్టిదియు, వేదశాస్త్ర పురాణేతిహాసములలో సారమైనదియు, మంత్రతంత్రాదికములను షణ్మతములు, అనేకములగు సాంఖ్యాదిమతములు యివియన్నియు అవిద్యాజ్ఞానమువలన తననిజస్వరూపము తా దెలియక వాస్తవముగా దేహాదిప్రపంచమును జూచుచుండెడి జీవులయొక్క అవిద్యాజ్ఞానముచేత మనుజుడు గురుతత్వమును దెలిసికొనక జేసెడి జపమును, తపస్సును, నియమమును, గంగాదిపుణ్యతీర్థసేవయును, యోగమును, యజ్ఞ, షోడశమహాదానము మొదలైనవన్నియును, కామ్యకర్మ అనగ గురుతత్వమును దెలియకచేయుకర్మలు యవ్వటచేత నిష్ఫలమైనవేయగును. కాబట్టి సద్గురుజ్ఞానముచేత గురుతత్వమునకంటె అన్యమైనదేదియును లేదు ఇదిసత్యము. ఇట్టిగురుతత్వమును బొందుటకు బ్రహ్మజ్ఞాననిష్ఠాత్ములచే ప్రయత్నముచేయవలయును. సర్వప్రపంచకము అజ్ఞానకృతమై అతిరహస్యమైన ప్రకృతిగానున్నది. దేహేంద్రియములకు గురుతత్వజ్ఞానము లేకపోవుటవలన కలుగుచున్నది. అట్టి అజ్ఞాననాశనమైనతరువాత గురుతత్వయోగజ్ఞానము కలుగును. ఈగురుతత్వజ్ఞానము లేకపోవుటచేతనే దేహేంద్రియములు కలుగుచున్నది॥ శ్రుతి। దేహీబ్రహ్మ, భవేద్యస్మాత్ —
తత్కృపార్థం వదామితత్, సర్వపాపవిశుద్ధాత్మా శ్రీగురోః పాదసేవనాత్॥

భా॥వార్థ. దేహీ॥ జీవుడు, యస్మాత్॥ ఏకారణమువలన, శ్రీగురోః॥ ప్రకాశమానుడగు సద్గురువుయొక్క, పాదసేవానాత్॥ పాదములయొక్క సేవవలన, సర్వ॥........త్మా॥ స్వరూపముగలవాడగునో, తత్॥ దానిని త్వం॥ నీయందలి, కృపార్థం॥ దయకొరకు, వదామి చెప్పుచున్నారు—

జీవుడెందువలన సద్గురుపాదపద్మములు సేవనుండి సమస్తపాపకర్మములు నశించుటవలన పరిశుద్ధస్వరూపుడై, పరబ్రహ్మస్వరూపమైన గురుతత్వమగునో దానిని నీయందుండెడి దయచే చెప్పెదము— వినుము. పాపమనెడి

బురదను శుష్కింపజేయునదియు, పరబ్రహ్మమగు గురుతత్వమునకు ప్రకాశ మగు శ్రీగురుమంత్రానుష్ఠానము॥ శృతి॥ సంసారకారకాజ్ఞానం తమః ఖండ భాస్కరః॥ అనునట్లు అజ్ఞానాంధకారమైన సంసారమును సూర్యుడుయుదయ మైనతోడనే చీకటినశించునట్లుగ, వారధిదాటుటకు నావవలెను- సంసారసా గరము దాటించుటకు శ్రీగురుతత్వజ్ఞానము॥ శృతి॥ బుద్ధిపూర్వకృతంపాపం కృత్స్నం దహానివహ్నివత్॥ బుద్ధిపూర్వకముగా చేయు పాపకర్మములు అగ్ని హోత్రముచేత దహించునట్లుగ జ్ఞానముచేతదహించు గురుతత్వజ్ఞానముచేత దహించును వాడదాటించు చుక్కానినడుపువాడే సద్గురుతత్వమనె పరబ్ర హ్మమునుదెలియజేయు కారణములుగావున తానుతాననే రూపమును తన్ను దాదెలియుట యెట్లనగ,

శృతి॥ గురోర్వక్త్రే స్థితంబ్రహ్మ ప్రాప్యతేతత్ప్రసాదతః గురోర్ధ్యానం తథా కుర్యాత్పురుషంస్వైరిణీయథా॥ అని యుట్లు॥

భావార్థః. గురువక్త్రే—గురు-గురువుయొక్క, వక్త్రే-ముఖమునందు,

స్థితం॥ ఉన్నటువంటి॥

బ్రహ్మ॥ పరబ్రహ్మము

తత్ప్రసాదతః॥ తత్॥ ఆగురువుయొక్క

ధ్యానం॥ ధ్యానమును

కుర్యాత్॥ చేయవలయును.

మనుష్యులు గురుతత్వ జ్ఞానస్వరూపమైన పరబ్రహ్మస్వరూప మైనట్టి గురువనుగ్రహమువలన పొందబడిన రాజగుహ్యమైన బ్రహ్మైక్యామనస్క- గురుతత్వయోగమును నిత్యము చిత్తవిశ్రాంతి కలిగి గురుతత్వమనే పర బ్రహ్మము మనోమారుతమ్ములు ఏకముజేసి బ్రహ్మానందమును బొంద వలెను. ఇటుల బ్రహ్మైక్యసంధానము జేయు యుత్తముడు

శృతి॥ ప్రాప్యతె॥ పొందబడుచున్నది.

స్వైరిణీ॥ స్వేచ్ఛగా తిరిగెడి స్త్రీ విటకత్తె, పురుషం॥ అన్యపురుషుని యథా॥ యేప్రకారమో, తథా॥ అప్రకారము, గురోః॥ గురువుయొక్క, ధ్యా నం॥ ధ్యానమును, కుర్యాత్॥ చేయవలయును. కాబట్టి అట్టి బ్రహ్మజ్ఞాని- గురువును యెల్లప్పుడు యెడతెగకుండ వ్యభిచారియగు స్త్రీ, తనకొన్ని పను లుండియు పరపురుషునియందు మనస్సుంటవలెనే ఏకాగ్రచిత్తులై ధ్యానించ వలయును,

శ్రీకాయహృదయమునకు పరపురుషానురక్తి గల భామిని యెల్ల ఘనుల్ గృహంబునన్ బోరిబోరి జేయుచున్ ప్రియుని పొందు సుఖంబున బాచురీతి భాస్వరపరతత్వవేది నిజవర్ణ నిజాశ్రమయోగధర్మముల్ నిరతము సల్పుచున్ పరమనిర్మలసౌఖ్యము గాంచు నమ్మదిన్॥ అని శ్రీరాములవారు ఆంజనేయులకున్ను- ఈశ్వరుడు పార్వతికిని యిట్లు బోధించిరి. కావున॥ శ్రుతి॥ గురోః పరతరం నాస్తి, తస్మై॥ గురుతత్వయోగముకన్న తదితరమైన దించు కైనను లేదు. ఆకారణముచేత గురుముఖముయందున్న బ్రహ్మవిద్య॥ శ్రుతి॥ గురోర్ముఖేనజ్ఞాతవ్యం॥ అనునట్లు గురువుయందలి భక్తిచేత బొందవచ్చును గాని తదితరసాధనములవల్ల సాధ్యముకానేరదు. ఇట్లు పొందినవారు త్రిలోకములయందు నిశ్చలమైన బుద్ధిగలవారై గురువులకు గురువులై, వేల్పులకు ఆదివేల్పులై యుందురు. కావున గురు-అనే, రెండుబీజములకు అర్థమేమనగ గోచరించినంతవరకు చెప్పెదము --

శ్రుతి॥ గుకారశ్చాంధకారోహి రుకారస్తేజ ఉచ్యతే । అజ్ఞాన గ్రాసకం బ్రహ్మ । గురుదేవ నసంశయః॥

భావార్థం- గురువక్త్రే, గురువుయొక్క, వక్త్రే- ముఖమునందు, స్థితా- ఉన్నటువంటి, విద్యా- పరబ్రహ్మవిద్య, గురుభక్త్యా- గురువుయందలి, భక్తిచేతను, లభ్యతే- పొందబడుచున్నది, త్రై- రో- త్రైలోక్య- మూడులోకముల యందు, స్ఫుట-వక్తారః- పలుకునట్టి, దే...గాః- దేవ- దేవతలు, ఆది- మొదలుగాగల, అసుర- రాక్షసులును, పన్నగాః- పన్నగులును. భవంతి- అగుచున్నారు.

గురుముఖమునందున్న పరబ్రహ్మవిద్య గురువుయందున్న భక్తి పొందబడుచున్నది. ఇట్లు పొందినవారు యెల్లలోకములకు పూజ్యులై యుందురు.

పైశ్లోకమునకు అర్థము, వ్రాయబడుచున్నది.

భావార్థము॥ గుకారశ్చ- గురువర్ణము అంధకారోహి- గాఢమైన చీకటిగాను, రుకారః- రువర్ణము, తేజస్సుగాను, ఉచ్యతే- చెప్పబడుచున్నది, అజ్ఞానగ్రాసకం- అజ్ఞానమును, భక్షించునట్టి బ్రహ్మ- పరబ్రహ్మము, గురుదేవ- బ్రహ్మజ్ఞానోపదేశమును జేసిన, గురువే- భవతి- అగుచున్నాడు, నసంశయః- సందేహములేదు.

గుకారమే గాఢచీకటిగాను,

ఆ గాఢచీకటిని హరించెడి తేజస్సుగాను చెప్పబడుచున్నది. గనుక, అజ్ఞానాంధకారమును నశింపుచేసెడి పరబ్రహ్మము గురువే యగుచున్నాడు. దీనికి సంశయము లేదు.

శృతి॥ గుకారస్త్వంధకారస్తు- రుకారస్తన్నిరోధకృత్ అంధకార వినాశిత్వా- ద్గురురిత్యభిధీయతే।

భావార్థం॥- గుకారశ్చ- గుకారమును,

అంధకారస్తు కటికచీకటియును,

రుకారః- రుకారమును,

తన్నిరోధకృత్ -త్ - ఆయాంధకారమునకు,

నిరోధ- అడ్డును,

కృత్ - చేయునది,

అంధకారవినాశత్వాత్ -

అంధకార- చీకటిని,

వినాశిత్వాత్ - నశింపజేయుటవలన,

గురురితి గురువని,

అభిధీయతే- చెప్పబడుచున్నాడు.

శృతి॥ గుకారశ్చగుణాతీతో, రూపాతీతో రుకారకః గుణరూపవిహీనత్వా, ద్గురురిత్యభిధీయతే।

భావార్థం- గుకారశ్చ గుకారమును,

గుణాతీతః- సత్త్వాదిగుణము లతిక్రమించినది త్రిగుణాతీతమైనది.

రుకారః- రుకారము,

రూపాతీతః- ఆకృతిని నతిక్రమించునది రూపములకు అతీతమైనది.

గుణత్వాత్ - గుణరూప గుణరూపములతో,

విహీనత్వాత్ - శూన్యమౌటవలన,

గురురితి- గురువని,

అభిధీయతే- చెప్పబడుచున్నది.

సత్త్వాదిగుణముల నతిక్రమించి యుండునది గుకారమును కరచరణాద్యాకృతి లేనిది రుకారమును. యిట్లు గుణరూపములు లేకపోవుటవలన గురువని చెప్పబడుచున్నది.

శృతి॥ గుకారః ప్రథమోవర్ణో మాయాదిగుణభాసకం రుకారోస్తి పరం బ్రహ్మ మాయాభ్రాంతివిమోచకం॥

భావార్థం॥ ప్రథమః- మొదటిదియగు,

గుకారః- గుకారమనెడి,

వర్ణః అక్షరము,

మా-కం, మా- మాయాది, మాయాంమొదలైన దానియొక్క,

గుణ-గుణములను,

భాసకం- ప్రకాసింపజేయునదిగా,

అస్థి అగుచున్నది,

రుకారః- రువర్ణము,

మా- కం, మాయా- మాయవలనైన,

భ్రాంతి- చలనమును,

విమోచకం- విడుపించునట్టి,

వరం- శ్రేష్ఠమగు,

బ్రహ్మ- బ్రహ్మముగా,

అస్థి, వుండుచున్నది,

కాబట్టి గురుపదముల నందలి మొదటివర్ణమగు గుకారము మాయ మొదలైన గుణములను ప్రకాశింపజేయుచున్నది. రెండవవర్ణమగు రుకారము ఆమాయయొక్క భ్రాంత్యాదిగుణములను నశింపుజేసెడి పరబ్రహ్మమై యున్నది. ఇట్లు గురుపదమే మాయగాను పరబ్రహ్మముగాను ఉన్నది. కావున

శృతి॥ ఏవంగురుపదం శ్రేష్ఠం దేవానామపిదుర్లభం హాహాహూహూగణైశ్చైవ । గంధర్వాద్యైశ్చపూజితం॥

భావార్థం॥- ఏవం- ఈప్రకారము,

గురుపదం- గురువనుపదము,

శ్రేష్ఠ- అధికమైనదిగాను,

దేవానామపి- దేవతులకును,

దుర్లభం- పొందుటకు శక్యము కానిదిగాను,

గంధర్వాద్యైః- గంధర్వులు మొదలైన,

హాహాహూహూగణైశ్చైవ హాహాహూహూ లనువారియొక్క సమూహములచేతనున్ను,

పూజితం- అర్పింపబడినదిగాను,

భవతి- అగుచున్నది.

కాబట్టి ఇట్లు శ్రేష్ఠమైన గురుపదము దేవతలకును పొందుట కశక్యమైనదై హాహాహూహూ మొదలైన గంధర్వులచే పూజింపబడినదై యుండుచున్నది. అందరికిని గురుతత్వయోగమునకంటె నన్యమగు పరమాత్మ స్వరూపము లేదు. గురువునే పూజించవలయును. తన బ్రతుకునంతయు తాను జేయు సర్వకర్మలు గురుబ్రహ్మార్పణమని అర్పించవలయును. ఈగురుతత్వయోగమనే పరబ్రహ్మవిద్యను సాధించవలయుననెడి కోరికగలవానిచేత గురువునకు సంతోషము గలుగజేయునట్టి అంగ, స్థాన, అన్న, శుశ్రూషయనెడు చతుర్విధ శుశ్రూషలు చేయుచు గురుసన్నిధౌ-గురువుయొక్క సమీపమునందు, నిర్లజ్జః- దేహాభిమానము లేనివాడై, దీర్ఘదండం- పొడుగైన కొయ్యవలె అనగ నిశ్చలమైన మనస్సుగలవాడై సాష్టాంగముగా నమస్కృత్య, నమస్కరించి కర్మణా కర్మముచేతను, మనసా- మనస్సుచేతను, వాచా- వాక్కుచేతను, గురు- గురువును, సర్వదా- యెల్లప్పుడును, ఆరాధయేత్- పూజింపవలయును. కాబట్టి సద్గురునకు తనదేహేంద్రియములను ప్రాణము, మనస్సు, యీ మొదలయినవన్నియు పరమేశ్వరార్పణముజేయుచు నిత్యము నిష్కామకర్మ జేయుచు, ఆత్మారామ పరబ్రహ్మమును అంతరంగమున మానసపూజచేయవలయును గాబట్టి సమస్తమైనజనులకు గురుడుయొక్కడె. బ్రహ్మవిష్ణు శివాత్మకస్వరూపకమగుచున్నాడు. గురువుకంటెను శ్రేష్ఠమగునది ఏదియు లేదు. అందువలన సద్గురుస్వామిని పూజింపవలయును గాన సర్వోపనిషత్తులనెడి గొప్పరత్నముల కాంతులచేత మంగళీకృతమై ప్రకాశించు పాదపద్మములు గలవాడును, ఉపనిషత్తుల తాత్పర్యమును జెప్పెడువాడును నగు సద్గురువును మిక్కిలి పూజింపవలయును. కాబట్టి ఈదేహము అనేకపురుగులతోఁగూడినదియును చెడువాసనగలదియును, మలమూత్రముగలదియును, తెమడ, కళ్ళము, రక్తము, మాంసము ఈమొదలయినవాటితో కూడికొనినదయియున్నది. కావున ఈసంసారవృక్షమనె, వేదవృక్షమనె చెట్టునుయొక్క యున్న జీవులు, నరకసముద్రమునందు బడుచున్నారు. అటువంటివారలనందరిని గురుతత్వ

యోగజ్ఞానోపదేశముచేత రక్షించుచున్నాఁడో అట్టిసద్గురువుకొరకు నమస్కారము గావున ఏగురువుచేత అజ్ఞానమనెడు చీకటిచే గుడ్డివాఁడగు మనుష్యుని యొక్క జ్ఞాననేత్రము పరబ్రహ్మజ్ఞానమను, అంజనం- కాటుకయొక్క- కణికతో తెరవబడుచున్నదో అట్టిసద్గురువుకొరకు నమస్కారము గావున గురు తత్వయోగజ్ఞానముచేత అంతట వ్యాపించియుండెడి స్థావరజంగమాత్మకమగు చరాచరాత్మకముతో గూడుకొనిన యుష్మత్పదార్థమైన జీవస్వరూపమును జూపింపబడినదో అట్టిసద్గురువుకొరకు నమస్కరించెదను. కాబట్టి ఏపరబ్రహ్మము సమస్తజగత్తును వ్యాపించి నిర్గుణమును, నిర్మలమును, శాంతమును జంగమస్థావరాంతికమైనదో అట్టిపరబ్రహ్మస్వరూపమగు సద్గురుస్వరూపము కొరకు ఆత్మానాత్మవివేకజ్ఞానముచేత తొలఁదిలియువలయును. కాబట్టి ఏపరబ్రహ్మముయుండుటచేతనే ఈజగత్తంతయు నున్నదో గురుతత్వయోగానంద ముచేతనే జగత్తంతయు ప్రకాశించుచున్నదో, గురుతత్వజ్ఞానానందముచేతనే లోకులందరును ఆనందించుచున్నారో అట్టిపరబ్రహ్మస్వరూపమైన పరబ్రహ్మముకొరకు నమస్కారము. ఈగురుతత్వయోగానుభవమునందు ఈసమస్తజగత్తును ఉండి పరబ్రహ్మస్వరూపమైన తాను సూర్యునివలన ప్రకాశించుచున్నదియో, భ్రమరూపకమైన దారాపుత్రాదులు మొదలయినవారందరు ఏపరమాత్మయొక్క దయచేత కలుగుచున్నదో అట్టిపరమాత్మస్వరూపమైన గురువునకు నమస్కారము— కావున అనేకవిధములగు యోగములయొక్క యుపదేశములచేత శిష్యులయొక్క పారంపర్యము తరింపచేయబడినది. గురుతత్వజ్ఞానయోగసారము తెలిసికొనుటచేత గురుసంబంధమగు బ్రహ్మపదము నశించునది గావున, సంసారబంధమునుండి తొలగించి ఉద్ధరించెడువాఁడవును, భక్తులకార్యములను నెరవేర్చుటకు ముఖ్యమైన సమర్థుఁడవును జ్ఞానానందస్వరూపుఁడవును గురుతత్వజ్ఞానయోగస్వరూపుఁడవును, అవికారుండవును, త్రిగుణరహితుండవును బ్రహ్మవిష్ణుమహేశ్వరమంత్రస్వరూపుండవును నగు గురువునకు నమస్కారము—

శృతి॥ ఏత్- ఈశరీరము, క్రిమికోటిభిః- క్రిమి- పురుగులయొక్క, కోటిభిః- కోట్లచేతను, ఆకీర్ణః- గూడుకొనునదియును, దుర్గంధిః- చెడువాసన గలదియును, మలమూత్రములుగలదియును, శ్లేష్మరక్తకఫైః- శ్లేష్మ॥ తెమడ చేతను, రక్త- రక్తముచేతను, కఫైః- కఫముచేతను, మాంసైః- మాంసముచే

తను, నద్ధం-రూపమైయకవియుప, భవతి- అనుచున్నది. కాబట్టి, ఏగురుత త్వజ్ఞానముచేత సమస్తప్రపంచము పరిపూర్ణమై అఖండస్వరూపమైనట్లు, వ్యాపింపబడియున్నదో అట్టి గురుతత్వజ్ఞానయోగస్థానము ఏనిజగురువుచేత తిన్నగా దెలిసికొనబడినదో అట్టి సద్గురుతత్వజ్ఞానయోగమునకు నమస్కారము. కావున ఏగురుతత్వజ్ఞానముచేత జంగమస్థావరములతో గూడియున్న సర్వలోకములను వ్యాపింపబడినదై, పరమాత్మస్వరూపముగ జీవేశ్వరులయొక్క ఐక్యస్వరూపమగు పరమాత్మానుభవమును జూపింపంబడినదో అట్టిగురుతత్వమును,

శృతి। యద్వాక్యాత్॥ యత్॥ ఏగురువుయొక్క, కావ్యాత్॥ వాక్యమునుండి, నిమి......తాద్వా॥ నిమిష॥ నిమషకాలముయొక్క, అర్థ। సగములో, అర్థ॥ సగము, సాతాద్వా॥ గడచిపోవుటనుండియును, ఆత్మా॥ పరమాత్మస్వరూపము, విలోక్యతే॥ చూడబడుచున్నదో, స్థిరం॥ శాశ్వతమైన, స్వాత్మానం॥ స్వ॥ తనయొక్క, ఆత్మానం॥ ఆత్మస్వరూపమును, ఆదత్తే॥ గ్రహించుచున్నాడో, తస్మై॥ అటువంటి, శ్రీగురవే॥ ప్రకాశమానమైన సద్గురువుకొరకు, నమః॥ నమస్కరించుచున్నాను. కావున, ఏగురుతత్వము సమస్తజగత్తును వ్యాపించియున్నదో నిర్గుణము, నిర్మలము, శాంతము, జంగమస్థావరాత్మకమై యున్నదియో, అట్టిపరమాత్మమైన గురుతత్వమును ఇహాముత్రార్థఫలభోగవిరాగియై తన్నుతా దెలుసుకొనవలయును——కాబట్టి ఏగురుతత్వము యుండుటచేతనే ఈజగత్తంతయు యున్నదో, ఏగురువుయొక్క ప్రకాశమానముచేతనే జగత్తంతయు వెలుగుచున్నదో, ఏతత్వజ్ఞానముయొక్క ఆనందముచేతనే లోకమునందు జనులందరును ఆనందించుచున్నారో, ఆకారణముచేతనే ఈగురుతత్వయోగానందముచేత సర్వము ఆనందింపుచున్నారు కాబట్టి——చితనము చలనాదివ్యాపారము గలిగి చేతనముగ దానిని జేయుచున్నదో, ఏఆత్మయొక్క ప్రకాశముచేత నరుడు జాగ్రతస్వప్నసుషుప్త్యాది సర్వప్రపంచమును గూర్చి చలనాదివ్యాపారముగలవాడుగా చేయబడుచున్నాడో అట్టి ఆత్మస్వరూపుడైన సద్గురువుకొరకు శమాదిషట్కసంపత్తిగలిగి సాధించవలయును. కాబట్టి ఆత్మసంబంధమగు మెరుకయే సమస్తజగత్తునునై ప్రపంచమునందలి వేరువేరు వస్తువులయొక్కభేదమువలన తెలియబడకయున్నదో అటువంటి గురుతత్వయోగమును సాధించినవాడు యెల్లప్పుడు అద్వితీయస్వరూ

పుష్పునైన పరమాత్మస్వరూపము తానై ప్రకాశించును. అట్టిఆత్మజీవేశ్వర స్వరూపముచేత ప్రకాశించుచు తెలియవచ్చెడి ఈసమస్తము కేవలము గురుతత్వస్వరూపస్థితియై యున్నది. కావున తానైనపరమాత్మయొక్క నిజస్వరూపము తానైనమై తనకు వేరొకటిలేకపోవుటవలన తనకన్నా వేరుగా తెలిసికొనుటలేదు. కావున అద్వితీయుడగు తాను పరమపదస్వరూపమై ప్రకాశించును. కాబట్టి సర్వకారణుడగు భగవంతునికొరకు కార్యరూపమైన సమస్త ప్రపంచము ప్రకాశించుచున్నది. అట్టికార్యకారణ స్వరూపమైన భగవంతుడగు సద్గురుని కొరకు ముముక్షువులై విచారించవలయును. కావున నానారూపాత్మకమగు సమస్తప్రపంచకము తానైన పరమాత్మకు వేరుగాకయున్నదో అట్టికార్యకారణాత్మకమగు గురుతత్వము రాజయోగామనస్కులై తన్నుదా దెలియవలెను—

శృతి॥ గురుస్సకలధర్మాత్మా॥ సమస్తమైనధర్మములే ఆత్మస్వరూపముగాగలగురువే, బంధు॥ చుట్టము, భవతి। అగుచున్నాడు. విషమే॥ ఎక్కువతక్కువలు, ఆపద। సుఖము, సముపస్థితే॥ పొందబడుచుండగా, పరః॥ శ్రేష్ఠుడును, ఏకః। తానొక్కడైన, గురవే। ప్రకాశమానమగు గురుతత్వమునకు నమస్కారము—కావున ఈప్రపంచమంతయు శ్రీగురుతత్వమైయున్నది. గురువు ప్రపంచమైయున్నాడు. ప్రపంచమంతయు గురుతత్వమే. అట్టిసస్వరూపుడైన పరమాత్మ జననమరణప్రవాహరూపకమైన శరీరమునెడి యరణ్యమునందు ప్రవేశించి సస్వరూపజ్ఞానము మరచిపోవుటచేత చంచలాత్మమైన మనస్సుగలవానికి ఏగురుతత్వయోగముచేత సస్వరూప సాక్షాత్కారమగు జ్ఞానమార్గముచూపింపంబడునో, తన్నుతా దెలియబడునో అట్టిగురుతత్వయోగజ్ఞానకి జ్వరాదిరోగములవల్లనైన ఆధ్యాత్మికతాపము సర్పవృశ్చికాదులవల్లనైన అధిభౌతికతాపమును, పిడుగులు మొదలైన వానివలన కలిగెడు అతిదైవికతాపమును, యీమూడుతాపములనెడు అగ్నిచేత దగ్ధముచేయబడి శాంతము, ఓర్పులేని మానవునకు ఆతాపత్రియబాధలను బోగొట్టి సంతోషమునుగలుగజేయుటకు, ఆనందమునుగలుగజేయుటకు॥ శృతి॥ ఆనందోబ్రహ్మా। అనుశృతి ఏశాంతమనె సముద్రమందు స్నానముజేసిన తాపముచల్లారునుగాబట్టి, ప్రపంచమునందు జీవులు అజ్ఞానమను గొప్పసర్పముకరచి విషముతలకెక్కి ఆవిషబాధతాపము బడుచున్నారు. అటుల

విషబాధబడుచున్న జీవులనుగూర్చి అజ్ఞానమనేవిషహరణముచేయు మహాగొప్పవైద్యుడగువాడు॥ శృతి॥ వైద్యో నారాయణోహరిః॥

అటువంటిగురువు అనగ వైద్యుడు భగవంతుడైయున్న శ్రీమన్నారాయణమూర్తికి తప్ప తదితరులకు సాధ్యముకాదు. కావున॥ శృతి॥ జగతామె లోకములకు కారణుడు, సంసార॥ సంసారమనెడి, అర్ణవ॥ సముద్రమునకు, సేతవే॥ వారధియైనవాడు, సర్వవిద్యానాం॥ అన్నివిద్యలకును, ప్రభవే॥ జన్మకారణుడగు, గురుతత్వజ్ఞానయోగమును తాదెలుసుకొను విధమెట్లనిన,

శృతి॥ మధులుబ్ధోయథాభృంగః పుష్పాత్పుష్పాంతరంవ్రజేత్, జ్ఞానలుబ్ధస్తథాశిష్యో గురోర్గుర్వంతరంవ్రజేత్॥ మధులుబ్ధః॥ మధు॥ పూదేనెయందు, లుబ్ధః॥ ఆశగల, భృంగః॥ తుమ్మెద, యథా॥ ఏప్రకారము, పుష్పాత్॥ ఒక పుష్పమునుండి, పుష్పాంతరం॥ వేరొకపుష్పమునుగూర్చి, వ్రజేత్॥ పొందునో, తథా॥ ఆప్రకారము, జ్ఞానలుబ్ధః॥ జ్ఞాన॥ స్వాత్మజ్ఞానమునందు, లుబ్ధః॥ ఆశగల, శిష్యః॥ శిష్యుడు అనగ- అవిద్యాసంబంధమైన జీవుడు, గురోః॥ యొకగురువునుండి, గుర్వంతరం॥ వేరొకగురువును, వ్రజేత్- పొందవలయును, కాబట్టి॥ శృతి। తన్మాదాచెలియు: అనగ స్వయంతారతీతి పరమ్ తారయ॥ అనునట్లు తాను తరించి యితరులను తరింపుజేయు నిజగురువుని చేరవచ్చును. అట్టి నిజగురువు యెట్టివాడనగ [illegible] పులకు నగోచరుడును శివశక్తిస్వరూపము గలవాడును ఘనమైన గురుపాదద్వంద్వముగూర్చి విరళముగ విచారించెదము.

గు- అనగ, గువర్ణము- రక్తవర్ణము, పృథివితత్వము, అనగ దేహము, త్రిగుణాత్మికయా ప్రకృతిని దగిలియుండిన సగుణుడని యందురు. ఆ త్రిగుణములను విడచినచో గుణాతీతుడైన [illegible]నుడనియు అనగ- దేహము, దేహి యివిరెండును గుకారము గుణాతీతము, గుకారం అనగ చీకటి, అజ్ఞానం- అవిద్య- కించిజ్ఞుడు, దేహము, పంచభూతమిశ్రమమైన దేహేంద్రియ సమన్వితమైనది. పంచవింశతితత్వాత్మకుడు కార్యోపాధి- స్థూలదేహం, జాగ్రదవస్థ- ఇది గుకారశబ్దమునకు అర్థము ఇది [illegible]ముసకు ఆవరణ, దీనినే ఆవరణవిక్షేపశక్తి యనియును, చిచ్ఛక్తి గునియును చెప్పుదురు.

గుకార, మనగ రువర్ణం, రూపవర్జితం- అని యున్నది. రువర్ణం-అగ్నితత్వము, అగ్నిబీజము- నలుపువర్ణము, రూపవర్జితం అనగ, రూపములకు అతీతము- ఆకారముదేనిద్ధి. అరూపంచ, చరాచర చిజ్జడనామరూపములు

లేనిదియు నగు సస్వరూపము. యః- యెవ్వఁడు, దద్యాత్- ఇచ్చునో, సహ- వాఁడు, గురుః- గురువుగా, స్మృతః- చెప్పబడుచున్నాఁడు. కావున ప్రపంచమునందు జీవుఁడు దేనివలన ఆశ్చర్యమగు సంసారబంధమునుండి మోక్షమును బొందుచున్నాఁడో, ఆమోక్షము దయచేయవలయునని యడిగిన—

శృతి: మందభాగ్యాః- మంద- అల్పమైన, అవివేకమైన, భాగ్యాః అదృష్టముగలవారలు, అవిద్యాజ్ఞానముగలవారు అగ్రతః- ముందుగా, శ్రీగురోః-సద్గురువుయొక్క, అనఁగ, గురుతత్వజ్ఞానముయొక్క పరమంరూపం- శ్రేష్టమైన రూపమును, పరబ్రహ్మస్వరూపమును వివేకంచక్షుః జ్ఞాననేత్రముచేత, అంధః- గ్రుడ్డివాఁడు, సూర్యోదయం యథా- సూర్యునియొక్క, ఉదయం యథా- ఉదయమును వలెనే, నపశ్యంతి- చూడరు, కాబట్టి గ్రుడ్డివాఁడు, సూర్యుని యెదుటనున్నను, చూడలేనట్టుగనే అదృష్టఅవిద్యాజ్ఞానము గలవారు పరబ్రహ్మస్వరూపమైన సద్గురువుయొక్క నిజమైన రూపమును, దెలిసికొనజాలరు. కావున, శృతి॥ విశ్వస్థితి ప్రళయనాటక నిత్యసాక్షి॥ అని శృతి జగత్తుయొక్క ఉత్పత్తి స్థితిలయములనెడి ప్రళయనాటకములకు సాక్షియైన పూజ్యుఁడు గావున॥ శృతి॥ మోక్షం వినాముక్తి పదం లభ్యతే గురుభక్తితః॥ గురోః సామాన్యతో నాన్యత్ సాధనం గురుమార్గిణాం॥

మోక్షస్థానము జ్ఞానము లేకుండానే గురుభక్తివలన పొందబడుచున్నది. కనుక గురుతత్వయోగము గలవారలకు సామాన్యముగా గురునికంటె వేరైన యుపాయము లేదు.

శృతి॥ యస్మాత్పరతరం నాస్తి నేతి నేతీతివైశ్రుతిః॥
మనసావచసాచైవ సత్యమారాధ యద్గురుమ్॥—

॥నేతి నేతీయను శృతి॥ ఏగురుతత్వయోగజ్ఞానముకంటె నధికమైనది లేదని చెప్పుచున్నదో అట్టి సత్యమగు గురుతత్వయోగమును వాఙ్మనస్సులతో పూజించవలయును. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుఁడు, సనకసనందనాదులు మహాఋషులు మునీశ్వరుః మహా గొప్పవారైన విష్ణుహంశాసంభూతులైన, నవఖండాధిపతులైన మహారాజులు వారందరు గురుతత్వయోగమును దెలియుటచేతను గురుసేవ జేయుటచేతను అట్టి సామర్థ్యములను బొందిరి. కావున,

శృతి॥ మహాహంకార గర్వేణ। తపోవిద్యాబలేనచ॥
బ్రమంతిచాస్మిసంసారే। ఘటీయంత్రం యథాః పునః॥

భా- జనాః- జనులు, మహాహంకారగర్వేణ- గొప్ప అహంకారము యొక్క అభిమానముచేతను, తపోలేనచః- తపస్సుయొక్కయు, విద్యా- చదువులయొక్కయు, బలేనచ- బలముచేతనున్ను, అస్మిన్- ఈ, సంసారే- సంసారమునందు, పునః- మరల, ఘటీయంత్రమఘా- బావిగిలకవలెనే- నీళ్ళు తోడుటకు బావికి సర్పరచిన గిలక, భ్రమంతి- పుట్టుచున్నారు.

కాబట్టి, బ్రహ్మాదులయొక్కయు, గంధర్వులును, దేవకిన్నరగంధర్వులును, పితృదేవతలును, యక్షులును, వీరు అందరుగురుతత్వజ్ఞానయోగమును సద్గురుద్వారా దెలిసినవారు కారు. అనగా, తన్నుదా దెలిసినవారు కారు అని స్కాంధపురాణములు స్మృతి శృతియుపనిషద్ వాక్యములు, యోగశాస్త్రములు, శంకరభాష్య ప్రస్థానత్రియము మొదలైనవి ఒప్పుకోబడలేదు.

ఈపూర్వము చెప్పినవిధముగానే సద్గురుతత్వయోగము సాధించుట వలన పరమాత్మజ్ఞానము తానంతట తానే దెలియబడుచున్నది. అప్పుడు గురుముఖ వివేకజ్ఞానముచేత తన్నుదా దెలసి తా బ్రహ్మమైతినని అయమాత్మా బ్రహ్మమని శృతిప్రకారము తాను తానై, బంధరహితమైన మోక్షసామ్రాజ్య సుఖమును బొందును గాబట్టి గురుతత్వయోగముచేత చెప్పబడిన దశవిధయోగములుచేతను యీదశవిధయోగములలో జ్ఞానయోగమువలను మనస్సు పరిశుద్ధమైన మనోసంకల్పమగు నీసమస్తమును ఖండించవలయును. కావున, జీవాత్మయైన బ్రహ్మజ్ఞానమును పరమాత్మయై యున్నది. ఈరెండున్ను మనస్సుగాన చెప్పబడుచున్నవి. ఈజీవాత్మ పరమాత్మలు రెండున్ను గురుపదములు. ఈరెండున్ను భేదములుగాక యొకటి ఏకమేవాద్వితీయం బ్రహ్మమైన మొదల తాను తానై యున్నది. కాబట్టి అనేకశాస్త్రములయొక్క సారాంశముతోను మాటలతోను ప్రయోజనము లేదు. విశేషమై ఘనమై, శ్రేష్ఠమైన, సద్గురుతత్వజ్ఞానయోగము లేకుండా మనోవిశ్రాంతి అనగా చిత్త విశ్రాంతి గలుగనేరదు. గురు అనెడి వర్ణములయొక్క జంటయే మంత్రరాజము రాజగుహ్యము పరమరహస్యము పరమగుహ్యము శృతిస్మృత్యోపనిషద్ వేదార్థములయొక్క అనుభవవాక్యముల నుపదేశించెడి గురువే పరమపదము. అట్టి పరమగురుతత్వయోగమును దెలిసినవాడు సన్యాసిగాని సత్కారమానసపూజలకొరకు దండకాషాయములను ధరించెడివాడు సన్యాసియని

చెప్పగూడదు. జ్ఞానమునం దాసక్తిగలవారె సన్యాసియగును. గురుతత్వజ్ఞాన యోగమును యెవ్వరైతే గురుపాదపద్మముల సేవచేతను మహావాక్యముల చేతను తెలుసుకొనుచున్నారో వారె అంతర సన్యాసులని చెప్పబడుచున్నారు. సద్గురుతత్వజ్ఞానయోగముచేత తనలో తా దెలిసినవానికి తన్ను తా జూచు వానికి సర్వసమభావము మోక్షమార్గము ఆత్మజ్ఞానము గలుగుచున్నది. బ్రహ్మ మొదలుకొని తృణపర్యంతముండెడు స్థావరజంగమాత్మకము సద్గురుస్వరూప పరమాత్మనుగూర్చి యింతవరకు విచారించితిమి. కావున, బ్రహ్మజ్ఞాని రెప్ప పాటుకాలములో అతిసూక్ష్మముగ పరమాత్మయందు మనోలీనత బొందు చున్నాడు. కావున, అనేకజన్మములయందు యున్న కర్మము అప్పుడే నశించు చున్నది. కాబట్టి॥ శృతి॥ ఏకాక్షర ప్రదాతారం । యోగురుం నైవమన్యతే । శ్వానయోనిశతం గత్వా । ఛండాలేష్వభిజాయతే॥ అనగ- ఏమనుష్యుడు, తానొక్కడైన పరమాత్మ నాశరహితమె ప్రణవోపదేశమును జేసిన సద్గురువును దలంచడో వాడు నూరుసార్లు కుక్కయోనులయందు జన్మించి కడపటఛండాలురయందు పుట్టుచున్నాడు. కావున, సద్గురుతత్వజ్ఞానయోగము విడుచుటవలన మరణమును మంత్రము విడుచుటవలన దారిద్ర్యమును కలుగు ను గురువును మంత్రమును రెంటిని విడుచుటవలన రౌరవాది మహానరకము బొందును. సంసారసముద్రమునుండి దాటించి రక్షించుటకు ముఖ్యమైన మహా మంత్రము బ్రహ్మమొదలైన దేవతలచేతను ఋషులచేతను పూజింపంబడి విడచి సిద్ధి పొందింపబడిన గొప్పమంత్రము, దరిద్రదుఃఖములను సంసారరోగములను మాన్పెడు ఘనమైన మంత్రము, పుట్టుట చచ్చుట పెరుగుట యనే గొప్ప భయమును హరింపుజేయునదియు నగు ఈదివ్యగురురాజ మహామంత్రమును గూర్చి నమస్కరించెదను.

గద్య. ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర గురువరకరుణాకటాక్ష వీక్షణాయత్తచిత్త చైతన్య జగజ్జేగీయమాన ప్రకర్షితాత్మితనై సచ్చిదానంద గుణగణాతీత వేదవేదాంగమంత్ర మంత్రార్థ శ్రీసద్గురుపాదుకాపూర్ణ దీక్ష పక్షదక్షత్వశుద్ధ నిర్గుణనిజబోధపరాయణాపాణ పారాయణాధురీణ ఆజ్జంపు సూర్యనారాయణాఖ్య విరాజమానప్రభాసిత ప్రజ్ఞాప్రకర్షితప్రబోధితనై వే మూరివంశపయః పారావారరాకాసుధాకరస్య కౌండిన్యసగోత్ర వీరయభాగ మాంబా గర్భకనిష్ఠజనితహారితసగోత్ర సౌభాగ్యవతిసామ్రాజ్యభోజ్యవిద్యో పాసనావరత్రసాదకవనాకవిత కాట్రాపులపల్లి సూర్యానారాయణయోగిసీ ప్రణీతంబగు శ్రీమహాఋషినిఘంటితయోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం వివేక యోగము దివ్యజ్ఞానయోగము సుజ్ఞానయోగము జీవన్ముక్తియోగము గురుత త్వయోగము తృతీయప్రకరణము సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

జన్మసూత్రిము.

—। శ్రీకృష్ణుడు సూర్యునకు జన్మసూత్రిము బోధించుట. ।—

జీవన్ముక్తులయిన శ్రీసద్గురులైన మహాదేవాచార్యులవారికి నమస్కారము. జన్మసూత్రిమునుగురించి తెనుదావించుటకు- శృతి॥ నిత్యంనిరామయం పూర్ణనిరంజన మనామయం॥ నిద్వందనిర్వాయంలింగవస్తు మద్గ్రహితం నమః॥ వేదాంతార్థమును సవిస్తరముగ జన్మసూత్రవిచారణచేయుచున్నారము. మోక్షదాయకమైన మానవజన్మయొక్క సూత్రిము సూత్రిమనగా దారము. తననిజస్థితిని తెలసికొనుట బంధవిముక్తి మార్గమును తాదెలియుట యనియున్నది. ప్రకృతిపురుషుడు, క్షేత్రిము, క్షేత్రజ్ఞుడు, జ్ఞానము, జ్ఞేయము- యీ మొదలయినవన్నియు త్వంపదానకువాచార్థమున్ను, యేది-యెవరు లక్ష్యార్థము, యేదియెవరు, వీటియర్థమును తెలియుటకొరకున్ను పొందియుండుటకున్ను దృష్టాంతము తెల్పియనగ, త్వంపదమునకు- వాచ్యార్థము—చిదాభాసుడనె- క్షేత్రిమైన- జ్ఞానమనే ప్రకృతిక్షరుడు వాచ్యార్థము ప్రస్తానత్రియము చెప్పుచున్నది. త్వంపదార్థమునకు- లక్ష్యార్థము- కూటస్తుడు- క్షేత్రిజ్ఞుడైన పురుషుడు- అక్షరుడు- లక్ష్యార్థము. ఇందుకుదృష్టాంతము, దర్పణప్రతిబింబదీప్తియును- స్వభావదీప్తియును- ఏకముగా ఒకచోటున ప్రకాశింపజేయునట్లు కూటస్తుడైన చిదాభాసుడైన- క్షేత్రిము క్షేత్రిజ్ఞుడున్ను ఏకముగ నున్నారు॥ గీ॥ ఇదంశరీరంకౌంతేయ క్షేత్రిమిత్యబిధీ॥యతే, ఏతద్యో వేత్తిం ప్రాహుః క్షేత్రిజ్ఞ ఇతితద్విదః॥ యీదేహము క్షేత్రిము చిదాభాసుడు అని చెప్పబడుచున్నది. ఎవ్వడు యీదేహమును తెలసికొనుచున్నాడో ఆ తెలిసినవానిని క్షేత్రిజ్ఞుండని- గీతలు చెప్పుచున్నవి. కావున- అట్లయినపక్ష

మునందు వీరలిద్దరున్ను యేకముగాయుండుటచేత తోచుచున్నారు. వీరిరువురి ని- పృథక్కరించుకుని యెరుంగుట యేలాగుననో కదా—

సమస్తమైన క్షేత్రములయందు క్షేత్రజ్ఞునిగాను తెలియుము- క్షేత్ర క్షేత్రజ్ఞులయొక్క తెలియుటయేదో- అదిజ్ఞానమనిన్ని— అవివేకముచేత యిద్ద రు వక్కటిగాతోచుచున్నారు. అవివేకముచేత ఒక్కటిగా తోచుచున్నారు. ఒకొక్క అవస్థయందు ఏకదేశముగా మరుగుపడె చిదాభాసునికిన్ని నిత్యప్ర కాశముగానుండు కూటస్థునికిన్ని యేకదేశమునందు ఉపాధిచేతచలించు యెం డవలెను- ఖండముగాని ఎండవలెనున్ను గురుతుగా తెలియవలెను. ఆక్షేత్ర ముయేదో, ఎట్టిదో- యేవికారముగలదియో- యేకారణమువలన అదిపుట్టె నో- దానిని ఆక్షేత్రజ్ఞుడు యెవ్వడో యెట్టిప్రభావముగలదో ఆస్వరూపము ను సంక్షేపముగా తెలియవలయునని వేదవేదాంత శాస్త్రములు చెప్పుచు న్నవి గావున—ఘటజ్ఞానముగలుగునది చిదాభాసునికి ఘటవృత్తిజ్ఞానము గ లుగునది కూటస్థుడుగానుండు తనకు ఘటమని తెలియగానే అందున పొందిన వాడు చిదాభాసుడు- దానినిచూచువాడు కూటస్థుడు- గావున- క్షేత్రక్షేత్ర జ్ఞుల స్వరూపములు వసిష్ఠాదిమహామునులచేతను నానావిధములైన వేదము లచేతను- బహుప్రకారములుగా చెప్పబడును. మరియు సందేహాస్పదము లేని బ్రహ్మసూత్రముల వాక్యములచేతను చెప్పుచున్నవి గావున, ఘటజ్ఞానము గలుగుటకు పూర్వము వెనుక ఘటమునందు కూటస్థుడు వున్నందుకు ఏమి గురుతు. ఘటజ్ఞానమువచ్చుటకు మునుపు తెలివిలేకగాదు. వెనుక తెలిసిన ట్టుగాను చూచేతనయనుభవమే గురుతుగావున, పృథివ్యాదభూతములున్ను, అహంకారమున్ను, బుద్ధిన్ని మాయయును, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములు పదిన్ని మనస్సున్ను, యైదుశబ్దాదివిషయములున్ను, యివన్నియు యిరువది నాలుగుతత్వములచే కూడినదే క్షేత్రము. ఘటమును ఒక్కకాలమునందు తెలి సినట్టును, ఒకకాలమునందు తెలియనట్టును- సాక్షినందు రెండువిధములుగా తోచవలసినదేమి అనగ సర్వకాలసర్వావస్థలయందు, యెక్కడాయుండు స్వ భావచైతన్యమునందు కల్పింపబడిన ఘటము అజ్ఞానముతో కూడియుండ్నపుడు తెలసినట్టుగ తోచబడెనుగనుక- కోరికయును, ద్వేషమును, సుఖమున్ను, దుఃఖమున్ను దేహేంద్రియాది సమూహమున్ను మనోవృత్తిన్ని ధైర్యమున్ను అవికారములతో కూడినది క్షేత్రమనిసంగ్రహముగా శృతిప్రమాణములు చె

ప్పుచున్నవి. కావున—జ్ఞానాజ్ఞానములు అనగా నేమిటి. లోహాంతకుంతము వలెనే చిదాభాసాంతవృత్తియే జ్ఞానము. తోచకయుండుటయే అజ్ఞానము. అయితే వృత్తికిమునుపు చిదాభాసుఁడు లేఁడు- గనుక తెలియబడని ఘటమును సాక్షీతానెయని యెఱుఁగవలయునుకదా. వృత్తివెనుక తెలియబడిన ఘటమును, చిదాభాసునిచేతనే తెలియవచ్చును. కనుక సాక్షీ తెలిసికొనునని- ఏలచెప్పవలయును- గావున—గీతాభాష్యే॥ అమానిత్వ మదంభిత్వ మహింసాక్షాంతి రార్జవమ్- ఆచార్యోపాసనం శౌచంస్థైర్యమాత్మవినిగ్రహః॥ అనగా- తన్నుతా పొగడుకొనకయుండుటయు- తనధర్మమును ప్రకాశముచేసుకొనకయుండుటయు- హింసజేయకయుండుటయు- క్షమించుటయు- కపటములేకయుండుటయు- బాహ్యాభ్యంతరసుచిత్వంబును- చంచలములేకయుండుటయు- మనోనిగ్రహముగలుగుటయు- విషయములయందు ఆశలేకయుండుటయు- అహంకారములేకయుండుటయు- జన్మమరణ జరారోగదుఃఖములయందు దోషములనున్న- పుత్రదార గృహాదులయందు ఆసక్తిలేకయుండుట, అనన్యాత్మభావనాలక్షణమైన విశేషము లేకయుండుట యిష్టానిష్టప్రాప్తులయందు యెల్లప్పుడును సమబుద్ధిగలిగియుండుటయున్ను ఆపరమాత్మయందె- బ్రహ్మాంతరగతి లేదనెడి- రాజయోగముచేత వ్యభిచారమున్ను పొందనట్టి భక్తిన్ని, విజనస్థలనివాసమున్నగునవి జనసమూహమందు యనురాగము లేకయుండుటయు- ఆత్మజ్ఞానమందు- నిత్యభావమున్ను మోక్షజ్ఞానమునకు ప్రయోజనముగల దృష్టిన్ని- అనగ అంతరదృష్టిన్ని యివియన్నియు జ్ఞానమని, జ్ఞానయోగమని చెప్పబడును. ఈయోగమునకంటె యితరమునదేదియో- యదియజ్ఞానమని చెప్పబడును—సూత్రం॥ జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వామృతమశ్నుతే- అనాదిమత్పరం బ్రహ్మనసత్తన్నాసదుచ్యతే॥ అనగ తెలియదగినది యెద్దియో యదియున్న ఏబ్రహ్మముదెలసి మోక్షముపొందగలరో- యాబ్రహ్మము ఆదిలేనిదిన్ని, యుత్కృష్టమైనదిన్ని సత్తున్ను- అసత్తుకానివాడని- త్రైభాష్యములు బ్రహ్మమునుగురించి చెప్పుచున్నవి- ఎవ్వలనగ.—

ఘటమని తెలసినప్పుడే చిదాభాసుఁడు వృత్తితోకూడా నష్టమైపోయి నందువల్ల ఆయనసరమునందు కూటస్థునిమినహాగా వేరేచైతన్యములేదు. అందువల్ల వృత్తి మునుపుదెలియబడకయుండుదానిని తెలసికొనుచుండును. కూట

స్తుడు తానెవృత్తికి వెనుక తెలసికొనినాడని తోపింపచేయుటకు సందేహము పనిలేదు. కాబట్టి యీరెండుకాలములయందును ఘటమును తెలసినవాడు కూటస్థుడెయగునుగావున ఘటజ్ఞానముగాగానే చిదాభాసుడు నష్టమైనవానితోకూడ నష్టముగాకయుండు వృత్తిచేత ఘటము తెలియబడుననునది తోచవచ్చును. సాక్షిచైతన్య తోచబడునని చెప్పవలదా ఏమి- చిదాభాసుడు లేని వృత్తి ప్రకాశమైనా తైల్లమృత్తికవలె జడమైనందునవలన తెలియబడు దానిని తోపింపచేయ నేరదు. సాక్షి తానె తోపింపజేయుచున్నాడుగావున, సాక్షియందు కల్పింపబడిన ఘటము. అజ్ఞానముతో కూడిన వృత్తితోకూడి తెలియబడుననునది కూడకపోయినపక్షమునందు తెలియబడెను- కావున—చిదాభాసుడు ప్రతిఫలించినందుననే ఘటమని తెలియబడి తోచుచున్నదిగావున, తెలియబడుటకు చైతన్యసంగమమే మూలమైతె, మునుపుసాక్షిచైతన్యముతో కూడినందుచేత తెలియబడకూడదా యేమి. కాబట్టి వృత్తికి వెనుక ప్రతిబింబ చైతన్యమునకే ప్రయోజనము కావలయును గాని మునుపున్న కూటసునికి ప్రయోజనమని చెప్పకూడదు- గావున—యిట్లు యినపక్షమునందు- సాక్షి చిదాభాసునకు యేమిభేదమున్నదియోకదా- ఘటమమాత్రముచూచినవాడు చిదాభాసుని వృత్తిని, ఘటమును- యీమూటిని తెలుసుకొనువాడు కూటస్థుడుయని సాంఖ్యశాస్త్రము చెప్పుచున్నది- గాబట్టి—యిట్లైనపక్షమునందు సకలశాస్త్రకర్తలున్ను విషయజ్ఞానమునను రెండుచైతన్యములున్ను యేలవిభజించిచెప్పినారుగారు-. కావున॥ గీ॥ బహిరంతశ్చభూతానాంమచరం, చరమేవ చ, సూక్ష్మత్వాత్తద॥ విజ్ఞేయందూరస్థంచాంతికేచతత్॥ యని యిత్యాదిగీతావచనము. ప్రాణులయొక్క- లోపలనున్ను- వెలుపలనున్ను ఆబ్రహ్మము, స్థావరరూపముగానున్ను, జంగమరూపముగానున్ను, రూపులేకయుండుటవలనయున్ను, పొందదగినదిగానున్ను, సమీపముగాను యున్న- ఆబ్రహ్మము అపరిచ్ఛిన్నమైనదై సమస్తప్రాణులయందు పరిభిన్నమై భూతముల భరించునట్టిదిన్ని, హింసించునట్టిదిన్ని- బ్రహ్మము సూర్యాదితేజస్సులకున్ను ప్రకాశమైనదిన్ని, అజ్ఞానముకంటె వ్యతిరిక్తమైనదిన్ని, ప్రకాశమైనట్టిదిన్ని తెలియవలయును. జ్ఞానగోచరమైనదిన్ని సమస్తప్రాణులహృదయమందున్నదిన్ని మైయున్నది-గావున—ఈరీతిగ క్షేత్రమును జ్ఞానమును సంగ్రహముగా చెప్పియున్నది గావున కూటస్థుడని చెప్పక, వ్యవహారజ్ఞానమని పేరుపెట్టుకొని- విచారించి

యెఱుంగవలయును. వ్యవహారజ్ఞానమనగా నెట్టిది. మునుపు తెలిసికొనిన తెలివి వెనుకకూడా తెలుసుకొనె దేహమునకు వెలుపల అనువృత్తిని- అందుకు విషయమైన ఘటపటాదులును వాటి యొక్క యన్వయవ్యతిరేకములను దెలసినవాఁడె సాక్షియని తెలియవలెను. తన్నుతా తెలియవలెను. తెలిసినట్లు దేహములోపల అహమనవృత్తివిషయములైన కామక్రోధాదులను వాటి యన్వయవ్యతిరేకములను తెలిసినవాఁడే సాక్షియగునుగాబట్టి- లోపలచిదాభాసుముతోచడము సాక్షితోచడము యేలాగు॥ తత్ప్రాయఃపిండాంతరవ్యాప్తానలమండలమువమువ్రన మాయూఖభసము ద్రష్టచిదాత్మకుడనేను ధీవరేణ్యా॥ అనున్నట్లు, కాల్చిన ఇనపగుండునందు అగ్ని ఆయినుమును మాత్రము ప్రకాశింపజేయునేగాని మరియొకదాని ప్రకాశింపచేయనేరదు- కాబట్టి—అటువలెనే కామక్రోధాదులై అహంకృతియందు కూడియుండెను. చిదాభాసుడు తానుమాత్రమే తోచునుగాని అన్యము గానుండు దానిని తోపింపజేయనేరదు గావున--

శ్లోకం॥ కామక్రోధాచ లోభంచదేహేక్షితితస్కరః జ్ఞానరత్నాపహార్యేణాతస్మాజ్జాగ్రతజాగ్రితః॥ జాగ్రత్స్వప్నసుషుప్తియవస్థలయందు తోచే వృత్తులను- వృత్తులయొక్క గుణములను, సుషుప్త్యవస్థ మూర్ఛసమాధులలో తేమినితోపింపజేయు నిర్వికారచైతన్యమే కూటస్థుడు.

గావున శ్లో॥ ... బ్రహ్మైవ చ్యవతే॥ అను న్యాయమున కూటస్థబ్రహ్మంబు ... ॥ ఉపసమీపేయోవాసోపీవాత్మ పరమాత్మనోః॥ యని యున్నది గావున ... కూటస్థుడు—పరమాత్మబ్రహ్మము—యీ రెంటికి దూరములేని సమీపముగానే యున్నవి గావున యీరెంటికి అభేదమే గనుక శ్లో॥ ప్రకృతిం పురుషంచైవ విద్ధ్యనాదీ ఉభావపి। వికారాంశ్చగుణాశ్చైవ విద్ధిప్రకృతిసంభవాః యనగ క్షేత్రమున్ను క్షేత్రజ్ఞునిన్ని యీ రెంటిని అనాదులని తెలిసికొనవలయును. బుద్ధ్యాదివాక్యములును గుణములును ప్రకృతివల్ల ప్రకృతివలననే గలిగినవి గావున మాయ శరీరదుఃఖాదుల పుట్టించుట కారణమని చెప్పుచున్నవి. క్షేత్రజ్ఞుడు సుఖదుఃఖములయొక్క యనుభవించుటయందున కారణము గావున ఆత్మేతరపురుషుడు ప్రకృతిపురుషుడు ప్రకృతియందు యున్నాడు. ప్రకృతివలనబుట్టిన గుణములను యనుభవించుచున్నాడు. ఈయాత్మపురుషునకు సుఖదుఃఖాదులయందు ఆసక్తియుండుటచేత పుణ్యాపుణ్యరూపములుగల యోనులయందు జన్మించు

టకు కారణమగును గాబట్టి కార్యకారణవ్యాపారములయందు దగ్రిష్ట యైనది
న్ని ఆమోదించునట్టి భరించునట్టి యనుభవించునట్టి నియామకుడైనట్టిన్ని పర
మాత్మయని జెప్పబడును. అట్టిక్షేత్రజ్ఞుడు యీదేహమందు దుష్కృతమైన
వాడు యెవ్వడు? ఈప్రకారముగా క్షేత్రజ్ఞుని వికారములతోకూడా క్షేత్రి
మున్ను ప్రకృతిని యెరుంగుచున్నాడో వాడు సర్వవిధములచేత వర్తించినప్ప
టికిన్ని తిరుగపుట్టడు. కాబట్టి గీతాభాష్యం॥ యావత్సంజాయతేకించిత్సత్వం
స్థావరజంగమమ్। క్షేత్రక్షేత్రజ్ఞసంయోగత్తద్విద్ధిభరతర్షభ॥ గీతావచనము
చెప్పుచున్నది గావున స్థావరజంగమాత్మకమైన స్వల్పమైన వస్తువు యెన్నిమా
రులు పుట్టుచున్నవో ఆవస్తువు ప్రకృతిపురుషసంసర్గమువలన కలిగినదని తెలి
యుము. కాబట్టి వృత్తియైనది ఘటమువలెనే తనకు అన్యముగానందున ఒక
కాలమునందు జ్ఞానవ్యాప్తివచ్చినదని చెప్పకూడదు. అన్యపదార్థమునందుండు
నజ్ఞానమును పోగొట్టుటవల్ల యీవృత్తియందు నజ్ఞానవృత్తిరాబోదు గావున
యీప్రకారముగా లోపల వెలుపల నేనని తోచె చైతన్యము రెండువిధము
లని చెప్పుచున్నవి గావున యీరెండుచైతన్యములలోను కల్పితముగానుండు
వాడు జననమరణసంసారియును కూటస్థుడై స్వభావముగానుండు తనకు
యెప్పుడును సంసారములేదనుటయు చెప్పుచున్నవి. కాబట్టి బుద్ధియందు ఆరో
పించిన కూటస్థచైతన్యమునకే సంసారమునకేగాని చిదాభాసునికి లేక యుం
డకూడదా యేమి. కావున అసంగచైతన్యమునకు ఒకవుపాధిలో ఆవరించినం
దున సంసారమువచ్చినప్పటికి ఘటమునందు ఆవరించిన చైతన్యమునకుగూడ
సంసారము రావలయును. అట్లురాలేదని తాను చూచును గావున ఘటమువ
లెనే అంతఃకరణము మలినముగానందున స్వచ్ఛద్రవ్యమునందు వ్యాపించిన
పట్లు సంసారము రావచ్చును అని చెప్పుచున్నారు. కావున కంచుతూముతో
కొలిచినందుచేత ఒకటి రెండు మూడు కానేరదు గనుక స్వచ్ఛపదార్థమై
నందున యెక్కువలేదు గాబట్టి మాని, తూము, కంచుతూము, కొలలో సరి
యైన కంచుతూమునందు ప్రతిబింబము కనుపించినట్లు ఘటమునందు ప్రతిబిం
బించినదానికంటె బుద్ధిలో ప్రతిబింబించినదానికి యెక్కువ యేలకూడదు.
కావున యీప్రకారమైన పక్షమందు అప్రతిబింబుడుగదా చిదాభాసుకు
యీచిదాభాసునకే సంసారియని పేరున్నది. కావున ఆత్మకు సంసారములే
దు గాబట్టి వుపాధి వినాగా చిదాభాసుకి వేరు స్వరూపములేనందువల్ల

అంతఃకరణ ప్రతిబింబుడైన చిదాభాసునకే సంసారము రావలయును గావున శరీరము నశించిన బుద్ధి నశించ లేదని శాస్త్రములు చెప్పుచున్నవి. కావున శరీరము మినహాగా అంతఃకరణము వేరుగాదు. ఈపక్షమునకు బుద్ధిమినహాగా చిదాభాసుడు వేరుగాగలడని ప్రశ్నోపనిషత్తు చెప్పియున్నది. కాబట్టి చిదాభాసునకే సంసారముగాని అంతఃకరణమునకు లేదుగావున ప్రశ్నోపనిషత్తులో బుద్ధితోగూడినవానికే శరీరప్రవేశము చెప్పుచున్నది గాని బుద్ధికి అతీతుడైన సాక్షికి చెప్పలేదు గావున జడదేహమనే వాక్యమునందు తానులేకున్న శరీరము ఇంద్రియములు జీవించనేరవనియు ఆత్మ ప్రవేశించెననియు నందువల్ల అంతఃకరణమునకు అన్యుడుగానుండువానికే ప్రవేశము చెప్పుచున్నది గావున అసంగునికి ప్రపంచశృష్టిలేదనియును మాయాకల్పితునకు శృష్టియనియుగదా శృతులు చెప్పుచున్నవి. శృష్టించినవాడును ప్రవేశించినవాడును కల్పితులనుటయందు కారణమేమి? మాయ, అవిద్య యీరెండును జీవేశ్వరులనే ఆభాసుల కల్పించెనని వేదములు చెప్పుచున్నవి. వీరిరువురిని లెస్సగా విచారించిన పక్షమందు నష్టమైపోవును అనే తన అనుభవములోనే తెలియవలెను గావున గీ॥ క్షేత్రక్షేత్రజ్ఞయోరన్యనామరూపవివర్జితః । సదాత్రిపుటిరహితః సర్వద్వంద్వవివర్జితః॥ ఇత్యాది ప్రమాణములు చెప్పుచున్నవి. ఈప్రకారము జీవేశ్వరోపాదులు రెండున్ను మాయావిద్యలవలన కల్పితములనియు వీనికి అతీతమైనది ఆత్మయనియు గీ॥ క్షరాక్షరాభ్యాం విలక్షణః॥ చెప్పుచున్నవి. జీవేశ్వరులు భూతభవిష్యత్ ప్రకృతిచేగూడా తోచబడి నశించుచున్నారు. వీరికి అతీతుడైనవాడే అవినాశియనియు మైత్రేయికి యాజ్ఞవల్క్యులు చెప్పియున్నారు.

ఇట్లు శరీరము నశించిన జీవుడు నశించడని ప్రమాణము కొన్ని వేదములు భూతప్రకృతిమోక్షమును చెప్పుచున్నవి. అజ్ఞానావస్థయందు లోకాంతరముగ మనము చెప్పుచున్నారము. ఆత్మకు అన్యమంతయు అనిత్యమగును.

శృతి॥ యదృశ్యంతనస్యం యదృశ్యభావనానాస్థిదృశ్యమేవతద్వినశ్చతి॥ యని యున్నది.

ఈప్రకారము జీవుడు అనిత్యమైనందుచేత శృతి॥ గుణత్రియూనవిద్యాంతే వికారరహితంసదా॥ యను ప్రమాణతః నిత్యముగానుండు బ్రహ్మతో అహంబ్రహ్మాస్మి బ్రహ్మైవాహమస్మి॥ అను వేదప్రమాణములు చెప్పుచున్నవి.

నిర్గుణోపనిషత్॥ దారువదరుషవత్సర్వం జగద్భ్రాంతిః॥ ముఖ్యసామా న్యాకరణము కూడకపోయిన స్థాణువపురుషజ్ఞానమువలె బాధ సామాన్యాకర ణముకూడను యిట్లుయినపక్షమునందు వివరణాచార్యులువారు సామాన్యాధిక రణ్యమును ఖండించ పనియేమున్నది. నేను అనేశబ్దమునకు కూటస్థుని అర్థ ముచేసికొని ఖండించినారు గనుక యిట్లు కూటస్థుం శృతి॥ కూటస్థోబ్రహ్మే ముచ్యతే॥ అనునట్లు తన్ను తానుగా చూచితే తత్పదమునకు త్వంపదమునకు అర్థభేదమేమి గాబట్టి దేహేంద్రియములయందు గలిగిన జీవభ్రాంతికి అధిష్ఠాన మునకున్ను జగశ్శరీరములుగల యీశ్వరభ్రాంతికి అధిష్ఠానమని యర్థము. తత్పదమునందును త్వంపదమునందును ఒక్కబ్రహ్మమునే యేకముగా చెప్పి నట్లుగ ఆరోపితమైన శరీరమందునుంచి, మనుశృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచేతే॥ ప్రమాణమువల్లనైన జగత్తునుంచి భేదమేమనగ అధిష్ఠాచైతన్యమునుంచి భేదములేదు. ఆచైతన్యము యొక్కటియే యగును. కాబట్టి ప్రత్యక్షముగ నిర్ణయింపబడియుండు జీవేశ్వరులును భ్రాంతియని చెప్పుచున్నవి.

శృతి। కార్యోపాధిరయంజీవః కారణోపాధిరీశ్వరః కార్యకారణ తాం హిత్వాపూర్ణబోధోవశిష్యతే॥అనునట్లు చైతన్యమువలెనే యేకలక్షణము గా నిర్ణయముకానందువల్లను చిత్తుగాను జడముగానున్న నిత్యముగానున్న అనిత్యముగానున్న బహువిధములుగానున్న యున్నందుచేత భ్రాంతియనుట కు సందేహములేదు. ప్రపంచమునందు లౌకికరీతిగా వ్యవహరించుచున్న భ్రాంతికిని వివేకజ్ఞానికిని తారతమ్యమేమి? బుద్ధియనగనేమి? చిదాభాసుడన గనెవ్వడు? ఆత్మయనగనెద్ది? జగత్తు యెటువలెతోచును? యనే సంశయము లుగలవాడే యజ్ఞానము. వీనికే సంసారము. దానిస్వభావములతోడ పృథక్క రించి తాను జడబ్రహ్మమని నిశ్చయించినవాడే ముక్తుడగుననుటకు గురుతు అని వేదాంతశాస్త్రములు చెప్పుచున్నవి. తాను యెల్లప్పుడు బ్రహ్మమైయుం డుటకు యేమిగురుతు. మాయావృత్తులు, మనోవృత్తులు కలుగనందుకు వుం డినందుకు నశించునందుకు సాక్షిగానుండు ఆత్మ శాశ్వతమైన పదార్థం సకల మున్ను ప్రకాశింపజేసి యెరుంగుటవల్ల చిత్తనేదిగూడును. పంచకోశములతో టి సంబంధములు విడిచిన తన్ను విడువకూడదని వస్తువైనందువల్ల ఆనందము నుకూడును. అట్లుగనుక వీడు యీసత్యజ్ఞానం బ్రహ్మమను పురాణవచనములు

ప్రమాణములు గావున యీకూటస్థునికి అన్యులుగానుండు జీవేశ్వరులు మాయామయమైన భూతభౌతికములవలె జడములుగాక చైతన్యముగానుండు వారలకు మాయాకల్పితులులు గావున సకలభాండములు మృత్తికయందు పుట్టుత్తియైన స్ఫటికకుంభములు నిర్మలముగానుండునట్లు మాయావిద్యలయందు కల్పితములైన జీవేశ్వరులు స్వచ్ఛమైనవారగుదురు గావున అన్నమువలన బుట్టిన శరీరేంద్రియములలో మనస్సు బోధరూపముగానున్నట్టి మాయాకల్పితములలో జీవేశ్వరులు బోధారూపులుగా యుందురుగావున మాయాజడములనుమాత్రము కల్పించగలదు గాని చైతన్యములను కల్పించును. అనగ ఒక జీవునియందు నిద్రామోహము లనేక చేతనాచేతనములను కల్పింపగ జీవేశ్వరులను మహామాయ కల్పించుననుటకు యేమియాశ్చర్యమోగదా కించజ్ఞత్వము అనీశ్వరత్వము మొదలైన జీవగుణములను మాయకల్పించగలదుగాని సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ పంచకృత్యములు మొదలైన కళ్యాణగుణములను కల్పించుటకు మాయకు శక్తిగలదు. బిడ్డనికన్నవాడు పేరుపెట్టినట్లు యీశ్వరుని కల్పించినమాయ ఆయనకు కావలసినకార్యములను కల్పించుటకును కారణము యింతసామర్థ్యము గలిగిన మాయకు ఒక్కకూటస్థుని కల్పించుటకు శక్తిలేకపోవును. జీవేశ్వరులు కల్పితులని వేదప్రమాణమున్నట్టు కూటస్థుడు మాయాకల్పితుడని వేదప్రమాణమైనా యేమి యితడె నిజమైన ఆదిపరమాత్మస్వరూపమని సకలశ్రుతీతిహాసములు మొరబెట్టుచున్నవి కాబట్టి నీశంకకు అవకాశములేదుగదా- మాయకార్యములు విస్తరించేటట్లు చూచినచూపు మొదలైనవి సృష్టిలంతము వరకు ఈశ్వరకృతములగును- జాగ్రత స్వప్నసుషుప్తిపర్యంతము గలిగిన సంసారము జీవకృత్యమగును గావున యిట్లయినపక్షమునందు కూటస్థునియొక్క- కార్యములేమి అతడు అసంగుడె గాని ఆకూటస్థబ్రహ్మయందు ఏకృత్యములేదుగావున యీప్రకారము ఆత్మజిజ్ఞాసచేసినవాడు యెట్లుండును- బద్ధుడు, ముక్తుడు మోక్షముత్పత్తినాశనము మొదలయిన సకలము మాయాకల్పితములేగాని తమకు స్వభావముగా ఒక్కటియు లేదని తెలియవలయును గావున యిట్లుఒక్కటియూ లేనియట్లు- జీవుడు ఈశ్వరుడు జగత్తుయనే మర్యాదఅంతయు శ్రుతియందు చెప్పియుండవలసిన కార్యమేమనగ—అతిసూక్ష్మముగానుండు ఆత్మని చూపించునిమిత్తము- స్థూలారుంధతిన్యాయముగా చెప్పుచున్నది- ఇట్లు తెలసిన వివేకికి ప్రా

రబ్ధముతోఁచుచుండగ దానిని ఆప్రారబ్ధమును యెటులచూచుచునుండును-శాస్త్రము యెరుంగనివాడు సంశయించినట్లు సంశయములేక మాయయను మేఘము ప్రపంచమనే వర్షమును కానలసినట్లు వర్షించునా, చిదాకాశముగానుండు తనకు హానియెక్కడిది లాభమెక్కడిది అని సంశయములేకయుండును గాబట్టి గీ॥ యఏవంవేత్తిపురుషం ప్రకృతించగుణైస్సహ సరదావర్తమానో పిన సభూయోభిజాయతే॥ గీతావచనము చెప్పుచున్నది. ఎవ్వడు యీప్రకారముగ క్షేత్రజ్ఞునిన్ని వికారములతోఁకూడా క్షేత్రమును ప్రకృతిన్ని యెరుంగుచున్నాడో- ఆక్షేత్రజ్ఞుడు సర్వవిధములచేతను వర్తించినప్పటికిన్ని తిరుగ పుట్టడు గావున—

సూత్రం॥ అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాయమవ్యయం శరీరస్థోపి కౌంతేయనకరోతి నలిప్యతే॥ సూత్రములు చెప్పుచున్నవిగావున మొట్టమొదట లేకపోవుటవలనను, గుణములులేకపోవుటవలనను, నాశరహితుండైన యీపరమాత్మ శరీరమందున్నప్పటికిన్ని కర్మనుచేయడు. చేసినా నిష్కామకర్మ చేయునుగావున- కర్మములయందు అంటడు గాబట్టి సూత్రం॥ ఏప్రకారముగా ఆకాశము సర్వవ్యాపియైనప్పటికిన్ని సూక్ష్మమవుటవలన సంబంధించదో అప్రకారముగా క్షేత్రజ్ఞుడు శరీరమందు అంతటను యున్నవాడైనప్పటికిన్ని కర్మలను అంటడుగావున, శృతి॥ యథాప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమంరవిః క్షేత్రంక్షేత్రీ తథాకృత్స్నం ప్రకాశయతి భారత॥ ఇత్యాదిప్రమాణములు చెప్పుచున్నవి. ఏప్రకారమెక్కడైన సూర్యుడు సమస్తమైన యీజగత్తును ప్రకాశింపచేయుచున్నాడో అరీతిగానే క్షేత్రజ్ఞుడు సమస్తమైన శరీరములను ప్రకాశింపచేయుచున్నాడు. కావున శ్రీరామహృదయమందు భాను తేజము నాశ్రయించు స్వభావకర్మలందు నీమానవుల్ విహరించు కైవడి మత్ప్రకాశము నంట ధీమానసేంద్రియముల్ స్వకీయ సమస్తకార్యములొందగిన్ మానక జయించు నందధీమానపూర్వకవృత్తులన్॥ అనియున్నదని చెప్పుచున్నవి. ఈప్రకారము ప్రకృతిపురుషులయొక్క విలక్షణత్వమును- భూతములయొక్కయు మాయయొక్కయు అభావగమనము జ్ఞానదృష్టిచేత యెవరు యెరుంగుచున్నారో వారలు పరమబ్రహ్మమును పొందుచున్నారుగాబట్టి- యీప్రకారముగ ఆత్మ మాయాశక్తికి ఆధారముగానుండు అద్వైయానందచైతన్యము ఈఆత్మకు సృష్టికర్తత్వమెందుచేత ననగా—

ఆత్మనిర్వికారచైతన్యముగానుండు ఆత్మను తనయొక్క మాయోపాధిచేత వచ్చెను. జగత్తనేవస్తువు ఏదిరజ్జుసర్పన్యాయమువలె జగత్తుగా తోచుచున్నది గావున జీవుడన అంతఃకరణప్రవాహములో ప్రతిబింబించి శరీరములయందు ప్రవేశించి వ్యవహరించు చిదాభాసుడే జీవుడుగావున- సంసారబాధను చిదాభాసునకు మొదలైన జడమైన ద్వైతమే బాధను. ఈబాధమును విడదీయు ముక్తి విచారముచేత మాయనష్టమైనవెనుక సిద్ధించెడి అద్వైతమె ముక్తియగును. ముక్తికిసాధనము వేదాంతయోగవిచారణచేతను పుట్టిన జ్ఞానమేసాధనము. వేదాంతవిచారణయు యెవరికి అనేకజన్మములయందు యీశ్వరోపాసనగలవారికి గలుగును. గురువును ఆశ్రయించుట మొదలు కావలెను. దేహాభిమానిగానుండె చైతన్యమె విచారణకర్తయగును గావున గురుముఖముగా జ్ఞానముయిచ్చువారు యెవరు- జగదీశ్వరుడే గురుమూర్తి గావచ్చి జ్ఞానముదెలుపును. ఏమిచేసిన జ్ఞానమిచ్చును. నిష్కామకర్మ చేసిన యెడల ఏకాంతభక్తిచేత జ్ఞానముగలుగును. ఈశ్వరుడు అనగ సర్వోపాధిలో ప్రతిబింబించిన త్రిమూర్తిరూపముగా తోచిన చైతన్యమే గారణోపాధి గావున—మాయ అవిద్యలనెడి ఉపాధులు రెండుభేదములు. ఎందుకుకావలెనుగాని —ఆత్మచైతన్యమునుంచి గలిగినవి కావు. ఈచైతన్యము మాయవలన- సృష్టికికారణమేమి సర్వోపాధిచేత యీశ్వరుడు రాజసోపాదిచేత జీవులను తామసోపాదిచేత మనస్సును, మొదలైన భూతభౌతిక ప్రపంచమునకు సృష్టించెను ప్రకృతియొక్క గుణత్రయము సృష్టికి పరంపరసాధనము గావున నేను నాది యనువృత్తులె సాధకములుగావున సృష్టియన్నివిధములలో అణగియుండును. నేను అనెడి వృత్తిలో కర్తయైయున్నది. ఇది యనెడి వృత్తిలో విషయములుగా ప్రమటయందు సృష్టియణగియుండును. కావున యీవిధముగా తోచుచున్నది. ఆత్మలోపింపచేయునది. ఆత్మతానేయగును. నేను నేననెడు వృత్తి ఒక్కటైనకర్తను మాత్రము కల్పించవలసినదేమనగ, నేను అనెడు వృత్తి ఏకాగ్రమైనందుచేత తానొక్కడైన కర్తనుమాత్రము కల్పింపబడును. ఇది నేననెడు వృత్తి యింద్రియభేదములచేత నైను ఆకారములుగా భిన్నముతైనందువల్ల నైనువిషయములను కల్పించు గావున కర్త ఒకటెగలదనుటకు అదివృత్తియనుటకు ఆవృత్తికల్పితమనుటకును కారణమేమి. నాటకశాలయందు దీపమైనది రాజును పరిచారకులును- అంటించెస్త్రీ

ని తాళమద్దెలగాండ్లును తారతమ్యములేక తోపింపజేసినవారలులేని సమయములలోగూడ- దీపముతానే ప్రకాశించునట్లు కర్తమొదలైనవి కలిగిన వేళలందు సాక్షితానసే యనుభవము ప్రమాణము నాటకశాలయందుండు దీపమున్ను రాజుమొదలయిన దృష్టాంతములున్ను అంతరార్థముగ దేహమందు పంచిచూచుటలో తెలియవలయును. అహంకారమే రాజు, విషయాదులే పరిచారకులు. బుద్ధినటించు స్త్రీ యింద్రియాదులే తాళమద్దెలగాండ్లు. ఇన్నింటిని తోపింపజేయు సాక్షియే దీపము. ఇదియొకదృష్టాంతము. నాటకశాలయందు గోడయందు వ్రాసిన చిత్రపుప్రతిమవలెను ఆనాటకశాలయందు దీపమువలెను రాజుమొదలయిన దృష్టాంతములను శరీరపంచకం పంచిచూచుట యెట్లనగ- నాటకశాలయందుదీపము సాక్షి, చిత్రపుబొమ్మసాక్షి, రాజుసాక్షి గావున చలనములేకయుండుసాక్షికి చలనముగలిగిన దీపముయెట్లు దృష్టాంతమో అట్లనె శ్రీరామహృదయమందు ప్రస్థానత్రయవేద్యము, అవస్థాత్రయసాక్షి, ।।సర్వవస్తుస్థామాకస్తుంకు. అస్థిరభవస్థిత్యంతాదిమూర్తి నాయనకు నూరా యనిచెప్పియున్నది. ఎరుక మరుపులనెరిగెడు యరుకనేను. విధినిషేధములుగాంచు విభుడనేను. తర్కములనెల్ల తర్కించు తత్వనేను నేనని యెరిగెడి నేతనేను. ఔపాధికనామంబులు రూపంబులు లేవు. నాకు రూఢిగ సకలవ్యాపారములను చేసిన సర్వవ్యాపక చిన్మయుడనేను కీర్తాధీశా॥ గానంబున్ నటనంబు తాళగతులన్ గావించుచున్ జారువిన్యాసైపుణ్యము జూపుచున్ సిరసుమీందన్ గల్గుపెన్ దొంతరన్ బూనన్ గైకొని నాట్యమెలునిగతిన్ పుంఖాను పుంఖోజ్జ్వలన్ నానార్థానుభవజ్ఞుడయ్యు బుధుడానందాత్ము గాంచున్ మదిన్॥ సాతానివాడు సిరస్సుమీద యేడుదొంతర్లు చెంబులకు పట్టెనర్తనములు పూలదండలు ధరించి శిరస్సున యేడుదొంతర్లు సమముగా ధరించి పిమ్మట కుడిచేత చిడతలు యెడమచేత తంబురయు గాళ్ళకు గజ్జలును మద్దిలతాళములు పిడేలు మృదంగములు నోటితో పాట యీమొదలైన నాట్యనాటకమును వినోదముగా ప్రజలకు వినిపించుచు తాను ఆనందించుచు సంగీత తాళ మృదంగములకు సమముగా నాట్యము జరుపుచు తనయొక్క దృష్టియే దొంతికుండయందు నిలిపియున్నవాడు. కావున, తాను రాజయై యుండి బాహ్యాంతర సంసారముల చేయుచుండును. కాబట్టి, చలనము లేక యుండు సాక్షికి చెలనము గలిగియుండు దీపము యెట్లు దృష్టాంతముగను.

కాబట్టి చలనములేక నాటించిన పగలు వత్తి తానున్నచోటునుంచి నలు
దిక్కులు తోపింపచేయునట్లు అఖండపరిపూర్ణముగా కదలకయుండు ఆత్మ
యే లోపలను బయటను తోపింపచేయుచున్నది నిండియున్నది. కావున
॥బ్రిహ్మోపనిషత్॥ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదీరితం।
పూర్ణస్యపూర్ణస్యమాదాయపూర్ణబోధోవశిష్యతే॥ పూర్ధ్వశూన్యమధః
శూన్యం మధ్యశూన్యం యదాత్మకః। సర్వశూన్యం తదాత్మేతి సమాధితస్య
లక్షణం॥ లోపల అనగ దేనికి లోపల బైట అనగ దేనికి బైట లోపల బైట
అనునది శరీరమును గూర్చియే గాని సాక్షినిగూర్చి గాదుగదా. కాబట్టి లో
పల యుండునది యెద్ది బయటయుండునది యెద్ది అనగ నేను అను అహంకారి
లోపలనుండువాడు బైట నుండునవి విషయములు గావున లోపలనుండువాడు
చిదాభాసుడు బయటనుండునవి వానివిషయములు గాబట్టి లోపలను బైటను
సంచరించునది యేది లోపలను బైటను సంచరించినది బుద్ధి, లోపలను బైట
ను కదలక నిలచియుండువా డెవ్వడు లోపలను బైటను సంచరించునది బుద్ధి
అయినపట్ల అట్లు యెవ్వరు తెలిసికొనక నేను వచ్చితిని పోతిని అని వ్యవహా
రించుటకు కారణ మేమియున్నది. కావున,

గవాక్షరంధ్రముద్వారా కనుపించిన యెండలో చేసితిని. కదలించిన
ఘోష కదలినట్లున్ను కాలువలలో నుంచి వోడ వెళుతుంటె గట్టుమీదనున్న
చెట్లున్ను కూడా నడుచుచున్నట్లున్ను పిలనగ్రోలు వూదుచున్నదనియును
భేరి మ్రోగుచున్నదనియును, బాడి నడుచుచున్నదనిన్ని॥ శ్రుతి॥ అపభ్రమశ
సమస్తానాంజీవానాం భ్రాంతిచేత సాం॥ ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి.
ఇట్లు లేనిదే యున్నట్టు యున్నట్టుచెప్పెడి అపభ్రమవాక్యములు యెండ
కదలినట్లు తోచురీతిగా లోపలయుండు బుద్ధి యింద్రియద్వారముల మార్గము
లగా బయలుదేరి తిరిగి అలసిన తనయొక్క ఆలసటను తన్ను తోపింపజేసిన
సాక్షియందు ఆరోపించుచున్నది. ఐతే గాచున్నది. కాని పరమాత్మకు అల
సట యెప్పుడూ లేదు యిప్పుడు యీతత్వము యీస్థలమునందున్నది యని
పృథక్కరించి చూపి చినట్లు సాక్షియందు స్థలమును యెట్లు గాబట్టి బుద్ధి
మొదలైనవి యంతయు అణగియుండు సుషుప్త్యవస్థయందు సాక్షి యుండు
స్థలము చూడవచ్చును. ఎట్టి యవస్థయందు తనకు దేహము దేహేంద్రియ
ములు మొదలైనవి తోచడములేదు. కనుగ సాక్షి యుండు స్థలమును తానే

చూపవలదా యేమి భూమిపై నుండువాడు నీటిలో మునిగినట్లువలె బుద్ధి మొదలైనవి అణగియుండునప్పుడు సాక్షి యుండు స్థలము తెలిసికొన శక్యము గాదు. కావున సాక్షి యొక్క దేహము మాత్రము అనుసరించియుండువాడు కాడు దేహవిలక్షణుడు ॥ సాక్షి నిత్యః ప్రత్యగాత్మశ్శివోఽహం॥ యనునట్లు నతండు సకలజగత్ కల్పనకును అధిష్ఠానముగా నుండుటవలన అతండు సర్వ పరిపూర్ణుడని తెలియవలయును. సకలజగత్కల్పన చేయునది యేదియో కదా. స్వప్నమునందు అంతరసూక్ష్మప్రపంచమును జాగ్రత్తయందు బాహ్య ప్రపంచమును కల్పించునది బుద్ధి యగును. యీకల్పనలంతయు సాక్షియైన వాడు యేరీతిగా తెలియుచున్నాడు ఆసాక్షిని మనము ఎట్లు తెలిసికొన వచ్చును నతండు నీచేత తెలియబడువాడు గాడు. నీవే తానుగా శేషించు వస్తువు యేదియనగ యిటువంటి తెలివినప్పటకు వుపాయము యెద్దియో గురుముఖముగా వేదాంతవిచారము చేయుటయె ఉపాయము గాన తానుగా నుండు తెలివిని తెలియనీయక చేయు ప్రతిబంధ మెద్ది దేహాదులే నేను ప్రపంచము సత్యమని తోచుటయే ప్రతిబంధము యీప్రతిబంధము యెట్లని వర్తించును అనగ బుద్ధిచేత కల్పితమైన ప్రపంచమును చూచు తెలివిగా తాను ఉండుటయే నివర్తించుటకు మార్గము బ్రహ్మైక్యానుసంధానము చేయువానికి సాక్షి తానుగా నుండువానికి తనయందె ప్రకాశించును. గావున,

శ్రీధరవ్యాఖ్యాన తత్వఘట్టమందు
ఏతద్రూపంభగవతో, హ్యరూపస్యచిదాత్మనః
మాయాగుణైర్విరచితం, మహదాదిభిరాత్మని
యథానభసి మేఘౌఘో, రేణుర్వాపార్థివోనిలె
ఏవం ద్రష్టరి దృశ్యత్వమారోపితం, సుబుద్ధిభిః॥

వ్యాఖ్యానః, అరూపస్య, చిదేకరసస్య, ఆత్మనో, జీవస్య, ఏతత్, స్థూలం, రూపం, శరీరం, భగవతో, మాయాయాః, తస్యాః గుణైః, మహదాది రూపైః, విరచితం, కతం, ఆత్మని, ఆత్మస్థానే- శరీరం, కృతమిత్యర్థః- కథమిత్యపేక్షాయాం, స్వరూపావరణేన, తదధ్యాస ఇతి సదృష్టాంతమాహా, యథావా యాత్మీతో మేఘౌఘో, నభసి, ఆకాశే, అబుద్ధిభిః, అజ్ఞైః, ఆరోపితః, యథా వాపార్థివో రేణుః తద్గతధూసరత్వాదిః, అనిలె, ఏవ , ద్రష్టరి, ఆత్మని, దృశ్య

త్వం, దృశ్యత్వాదిధర్మకం, శరీరమారోపిత, మిత్యర్థః, తెనుగున వ్రాయు నది యేమనగ అరూపుండైన జీవుండు ఛిధాత్మకుండై పరగు జీవునికి పరమేశ్వరగుణంబులైన మహదాదిరూపములచేత నాత్మాధారాస్థానముగ విరచితంబైన స్థూలశరీరంబు గగనంబునందు బవనాశ్రిత మేఘసమూహంబును కాలియందును బాధ్గినఘూళిఘూసర్వంబును నెరీతి నట్లు దృష్టయగు నాత్మయందు దృశ్యత్వము బుద్ధియుంతురు గాని వారిచేత నారోపింపంబడు ఆత్మని అన్నందుకు ఆత్మస్థానే అని అర్థము. ఇట్లు ఆత్మాధారస్థానముగా అనుట యెట్లు స్థూలశరీరంబు అనుటకు క్రియయేది ఆరోపింపంబడినది స్థూలశరీరమా దృశ్యత్వమా అన్వయమేదియు గానరాదు. అంతగా మూలానుగుణ్యమును లేదు. కావున అరూపకుండైన యేకరసుండై యాత్మయనబరగు జీవునికి బరమే రూపంబులచేత నాత్మయందు విరచితంబైన స్థూలశరీరంబు దృశ్యత్వమై నారోపింపంబడును. కావున అట్లు నారోపింపంబడు చిదాభాసుడు రజ్జుసర్ప జగత్ భ్రాంత్యారోపణ అనాదిమూలమాయ మాయాకల్పిత జగద్భ్రాంతి గావున యీజగద్భ్రాంతిని గురించి విచారించెదరు. ఎట్లనిన, యీప్రకారము తెలివియైనది సమస్తకాలములయందు తానుగా యుండినపట్ల అజ్ఞానమనె జగద్భ్రాంతి కాలమందు తెలియక యుండవలసినదేమి సహాధ్యాయపాఠకులలో అధ్యయనముచేయనముచేయు తన కొమారునియొక్క కంఠధ్వని తెలియనట్టువలె నేను అనాదిసిద్ధమైన అజ్ఞానముతో కూడి కలిసియున్నందుచేత తోచకయుండును. కాబట్టి, అజ్ఞానసిద్ధమైన అజ్ఞానము యెద్దియో గావున అగ్నియందు ఉష్ణమువలెను జలమునందు శైత్యమువలెను బ్రహ్మమునందు జీవజగత్తును ఈశ్వరుని గలుగజేయు మూలప్రకృతియే అనాదిసిద్ధమైన అజ్ఞానము॥ శ్రుతి॥ మూలాభావఇదం జ్ఞాతుం నశరీరం నకిమస్తి ఇదంశరీరం జ్ఞాత్వా మూలాభావమిదంశ్రృణు శృణుమిదం శరీరత్వం క్షేత్రప్రకృతిత్వయాక్షరః క్షరం సర్వం ఇదం జ్ఞాత్వా అక్షరం శృణుతామిదం ప్రకృతి ధ్వయాదోషేన భవేభవః పునఃసంజాయతో పురుషః క్షరయేవప్రపాదిః క్షరసర్వాణి రూపాణి కూటస్థోక్షరఉచ్యతె వుత్తమః పురుషః స్థవ్యః పరమాత్మేత్యుదాహృతం॥ శృతిశ్మృత్యోపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి. కాబట్టి అజ్ఞానజడదుఃఖాత్మకమైన మూలజ్ఞప్తి కళామాత్రశరీరం దేనియందు గలిగినవి. రజ్జువందు సర్పము తోచినట్లు బ్రహ్మమునందు గలిగెను రజ్జువు సర్పభ్రాంతి వత్సర్వం

జగత్ యోతోచబడిన మూలజ్ఞప్తి కళామాత్రశరీరంబనె మూలప్రకృత్తి యనె జ్ఞానమునకు లక్షణమేమి అనగ సత్తుగాదు. అసత్తుగాదు. సదసత్తును గాదు. ఒక్కటి అయినదియు కాదు. అనేకముగాదు సావయముగాదు నిరవయముగాదు ప్రమాణముగా నుండును. బాగా తన్ను తా విచారించిచూచిన గాని నిరూపించిచూచినగాని లక్షణ శూన్యముగా పోవును గాన అని చెప్పుచున్నది. ఇదియే అజ్ఞానమునకు లక్షణము ఈలక్షణములు గల మూలజ్ఞప్తి కళామాత్రశరీరం ఇదే నాది ఆరోపితమూలమాయ. ఇది అజ్ఞానమునకు కారణము యీలక్షణముల ప్రకృత్తి తన త్రిగుణములచేత జీవుని జగత్తును యీశ్వరుని గలుగజేసెను. కావున యీ అనాదిమూలప్రకృతి దేనిచేత నివర్తింపబడు ననగ గురువాక్యా.

శృతి౹ మూలాభావమిదంజ్ఞాతుం నశరీరనకిమస్తి అణినమూలజ్ఞప్తికళామాత్ర శరీరంనాస్తికేవలం॥ అని, శృతి॥ అణిశూన్యాంబరశూన్య సర్వబాస్థికేవలం॥ ఇత్యాదిశృతిప్రమాణములు చెప్పుచున్నవి. శృతి॥ అజ్ఞానమూలహరణం జన్మకర్మనివారణం జ్ఞానవైరాగ్యశిధ్యర్థం గురుపాదోదకం పిబేత్॥ అని ఇత్యాదిశృతిప్రమాణములు చెప్పుచున్నవి. కావున వేదశృతి॥ అహం బ్రహ్మాస్మి॥ అను ప్రమాణమున బ్రహ్మమే నేను- నేనేబ్రహ్మమును బ్రహ్మైవాహమస్మి అను ప్రమాణమును అద్వైతజ్ఞానముచేతి నివర్తియగును గావున— తనత్రిగుణములచేత, జీవుని, జగత్తు యీశ్వరునిగలుగ జేసినవిధము యెట్లనిన, సూతసంహిత॥ సూతఉవాచ॥ నమో నంతాయసూక్ష్మాయ కూటస్థాయ విపశ్చితే॥ నానావాదానురోదాయ వాచ్యవాచ్యకశక్తయె॥ నను ప్రమాణము రూపయ కవయేశాస్త్రయోనయె.— ఋగ్వేదమునందు చెప్పబడినవాక్యమును ఏతెలివిచేత శబ్దమును మొదలయిన విషయములు, తెలియబడుచున్నవో ఆబోధయేబ్రహ్మమనియర్థము. ఇటువంటిబ్రహ్మము యను బహువచనములు యెన్నిగలవు. త్రిమూర్తులు మొదలయిన దేవతలందరును మనుష్యమృగాదులు మొదలయినవాటియందును చైతన్యమైన బ్రహ్మము యొక్కటియేగాని రెండవదిలేదని చెప్పుచున్నవి. కావున యిటువలె మొదట జ్ఞానంనిర్ణయమైనందుచేత మిగిలిన మూడువాక్యములకు అర్థమేమిటియో తెలియలేదు. పరిపూర్ణముగానుండు పరమాత్మయెగావున యీదేహమునందు బుద్ధికిసాక్షిగానుండు చైతన్యము యిటువలె తానుగానుండు బ్రహ్మమే

అనంతాయ, అహంకారాపరిచ్ఛిదాత్, అతః, సూక్ష్మాయ, అదృశ్యత్వాత్, అతఏవ, కూటస్థాయ, ఉపాధికృత, వికారాభావాత్, అతఏవ, విపశ్చితే, సర్వజ్ఞాయ, నానేతి, నానావాదానురోధాయ, అస్థి, నాస్థి, సర్వజ్ఞః, కించజ్ఞః, బద్ధః, ముక్తః, ఏకః, అనేకః, ఇత్యాద్దీనానావాదాన్, అనురుణద్ధి, మాయయానువర్తతే, యస్తస్మై, వాచ్యవాచ, కశక్తయె, అభిదానాభిదానాభిదేయశక్తి భేదాదీపి, నానాత్వేప్రతీయమానాయ, ప్రమాణమూలాయ చక్షురాదీనాం. చక్షురాదిరూపాయ, అతఏవ, కవయే, స్వయం, తన్నిరపెక్షాయ, జ్ఞానాయ, కుతః, శాస్త్రయోనయే, వేదాత్మకనిశ్వాసాయ, ఇత్యాదిప్రమాణములు చెప్పుచున్నవి గావున, అనగ, మూడహంకృతులచే త్రిగుణములచేతను చిక్కబడక అనంతుండైన, దర్శనీయ, అపరోక్షసాక్షాత్కారమైనవాడవు, గాక నిర్వికారమహిమతోఁగూడి కూటస్తుడన, సమస్తంబునెరిగి నిన్నుదెలియు దనగను తన్నుదెలియుదు విశ్వమని శౌనకాది మహామునులకు సూతమహామునీంద్రుడు చెప్పుచుండె గాబట్టి మఱియు కలదు లేదు సర్వంబునెరుంగు కించత్తుయెరుంగు బద్ధుండు ముక్తుండు నివి మొదలగు కార్యాధియగు కించజ్ఞుడు మాయావలన ననురోధింపుదువు నానావాదాను రోదన శబ్దములుతోఁ కూడియుండియు, సభిదానాభిధేయశక్తిభేదంబులువలన బహుభావప్రతీతుండు వయ్యును చక్షురాదిరూపంబులవలన ప్రమాణమూలకుండ వయ్యు నిరపేక్షజ్ఞానంబుగలిగి యెరుకగలిగి వేదస్వరూపంబువలన ఉశ్వాస నిశ్వాసత్వంబువలన శాస్త్రజ్ఞానివయ్యుండె గావున త్రిగుణాత్మికమైన మూల ప్రకృత్తియొక్క సాత్వికగుణమైన శుద్ధమాయయందు ప్రతిఫలించిన యతండు ఈశ్వరుడు శృష్టి స్థితి సంహారము రోభావము అనుగ్రహము అను పంచకృతపరుండుగానుండు ఈ అంతర్యామిని గలుగజేసిన మాయ అతనికి కారణశరీరము గావున రాజసగుణమైన శుద్ధమాయమైన అవిద్యయందు ప్రతిఫలించిన చైతన్యము జీవుడు యీప్రాజ్ఞునకు కారణశరీరమైన అవిద్య తారతమ్యముగలిగినదై బహువిధము లైనందుచేత చిదాభాసులు అనంతులైరి గావున—

తామసగుణ ప్రకృత్తిలోనుండు జీవులకు భోగభోగవిధులను గలుగజేయుటకొరకు యీశ్వరాజ్ఞచేత ఆకాశము వాయువు అగ్ని అప్పుపృధివి అని త్రిగుణములతోఁగూడిన అయిదు సూక్ష్మభూతములను గలిగెను యీభూతా

దులయొక్క స్వాత్వికాంశమునందు భూతమునకు ఒక్కొక్కమాత్రమెత్తి ఒక్కటిగాకూర్చినది అంతఃకరణమాయెను. ఇది చంచలవ్యాపారముచేత మనస్సనియు నిశ్చయవ్యాపారముచేత బుద్ధియనియు రెండువిధములుగా నుండును గావున మరియు స్వాత్వికాంశమునందు భూతమునకు ఒక్కొక్క మాత్రగ్రా ప్పున ప్రత్యేకముగానుంచినది వాగాది కర్మేంద్రియములగును. అందు పదియే డుతత్వములచేత గూడినదే లింగశరీరమనియు సూక్ష్మశరీరమనియు భోగసాధనమనియు చెప్పబడును యీ సూక్ష్మశరీరముతో గూడిన అవిద్యాప్రతిబింబమునకు ప్రాజ్ఞుడనే పేరుమారి తైజసుండనే పేరుగలిగెను. సకలజీవులయొక్కయు సూక్ష్మశరీరములను సూక్ష్మభూతములనుకూడి సమిష్టిబుద్ధిచేత హిరణ్యగర్భుండనియును యీశ్వర సూక్ష్మశరీరమనియును చెప్పబడును యీ సూక్ష్మశరీరముతో కూడిన మాయాప్రతిబింబమునకు అంతర్యామునకు పేరుపోయి సూత్రాత్మయని పేరుగలిగెను. అంతటను తాదాత్మ్యముగా నుండుటచేతయీ హిరణ్యగర్భునకు యీయనకు సమిష్టియని చెప్పబడును. వానివాని శరీరము మాత్రముతాదాత్మ్యముగానుండుటచేత జీవులు వ్యష్టియనియు చెప్పంబడును. జీవులకు భోగములకునికియైన స్థూలశరీరములు గలుగజేయుటకై తామసగుణముగానుండు ఆకాశాదులు పంచీకరణము చేయవలయును. పంచీకరణమునగ పంచభూతములను ఒక్కొక్కటిని రెండుభాగములుచేసి మొదటిభాగమును నిలిపి రెండుభాగములును నాలుగుభాగములుగాపంచి పంచిన నాలుగుభాగములను యితర నాలుగుభూతములతో కూర్చునది. యీప్రకారము పంచకరణముచేసిన స్థూలపంచభూతములవల్ల అండము భువనములును నాలుగు విధస్థూలశరీరములును భోగములను మొదలుగాగల వస్తువులుగలిగెను. యీస్థూలభూత భౌతికములన్నియు ఒక్కటిగా యీశ్వరస్థూలశరీరమనియు విరాట్టనియు చెప్పంబడును. దీనితో కూడిన యీశ్వరునకు సూత్రాత్మయను పేరుపోయి వైశ్వానరుడని పేరుగలిగెను. కావున తైజసులందరు స్థూలశరీరములతోగూడి విశ్వులై దేవతలనియు మనుష్యులనియు తిర్యక్కులనియు నామములు గలవారైరి. యీశ్వరవాక్యములైన కర్మ భక్తి జ్ఞానములను ప్రతిపాదించి అనుష్ఠానముచేసి అంతర్ముఖ ముఖులైరి. అందరు రాగద్వేషపరులై చేసిన కర్మవశముచేత నదిలో సుడిమార్గములో పడి సంచరించు పురుగులవలెను జన్మబంధములలో బడి భ్రమించుచున్నారు.

దయాళుడైన పరమాత్మ ఆపురుగులను మెత్తినది వోడను ఎక్కించగ చెట్టు నీడ చేరి సుఖముపొందినట్లు సత్కర్మపరిపాకముచేత గురురూపముగా దర్శనమిచ్చిన యీశ్వరునియొక్క జ్ఞానోపదేశముచేత అపూర్వముగా ఒకానొకడు పంచకోశవివేకముచేసి ఆత్మకాదని నిశ్చయించి తాను పరమాత్మే యని నిశ్చయించి జీవన్ముక్తిని పొందును. కావున అయితే పంచకోశములనగా నేమి —1 అన్నమయ-2 ప్రాణమయ-3 మనోమయ-4 విజ్ఞానమయ-5 ఆనందమయములనెడి పంచకోశములు —

1. అన్నమయకోశమనగ స్థూలశరీరము అన్నమయం
2. ప్రాణములు కర్మేంద్రియములు కూడి ప్రాణమయం
3. మనస్సు జ్ఞానేంద్రియములు కూడి మనోమయం
4. బుద్ధి జ్ఞానేంద్రియములు కూడి విజ్ఞానమయం
5. కారణశరీరము ఆనందమయకోశము

ఈపంచకోశములతో ఆత్మకు తాదాత్మ్యము యెట్లనగా నలుపువస్త్రము మొదలైనవాటితో కూడి ఆయావర్ణాకృతిగా తోచిన స్ఫటికమువలె ఆత్మగనుండు తాను పంచకోశములతో కూడి అవి తానుగా తోచుటయే తాదాత్మ్యము. కావున యీపంచకోశములను తాను గాదని తోచుట యెట్లనగ- యుపనిషత్॥ పంచకోశ వినిర్ముక్తం పంచదేహ వివర్జితం పంచభూతాది సంగత్వాన ఏకపరముక్తిషః॥ అన్వయవ్యతిరేకములే వీటిని తోసివేయు వివేకములు గావున అన్వయ మనగా నేమి వ్యతిరేకమనగా నేమి ఆత్మానాత్మవివేకముచేత పంచకోశములను ద్రోసి అతీతముగా నుండు పరబ్రహ్మమును నేనని తెలియుట తానది వ్యవహరించిన స్థూలశరీరము తోచకనే స్వప్నావస్థయందు తాను తోచునది అన్వయము తాను తోచియు స్థూలశరీరము తోచకపోవుట వ్యతిరేకము సూక్ష్మశరీరము తోచకనే సుషుప్తి అవస్థయందు తాను తోచునది అన్వయము తాను తోచియు లింగశరీరము తోచకపోవుట వ్యతిరేకము స్థూల సూక్ష్మశరీరములు త్రోయగానే నాలుగు కోశములు త్రోసివేయబడెను. సుషుప్తికూడా తోచని సమాధిలో తాను తోచుట యెట్లు యన్వయము తాను తోచియు సుషుప్తి తోచకపోవుట వ్యతిరేకము పూంజీకసూపై ఆకులు వంచివేయగా నడిమిదంటుమిగినట్లు అన్వయ వ్యతిరేకము యుక్తిచేత తాను జీవుడని వ్యవహరించుచున్న పంచకోశముల

తోసివేసి అతీతముగా నుండు బ్రహ్మమే నేనను దృఢబుద్ధిగలవాడు తా దెలియును. కావున జీవునికి పరమాత్మకు యిటువలె యేకత్వము సాధించుటకు శాస్త్రప్రమాణము లున్నవనిన తత్వమసియను సామవేద మహావాక్యము ప్రమాణము. అది యెద్దియనిన వేదశృతి॥ నేతినేతీత్యైశృతిః నేతినేతీతి నేతీతి శేషితం పూర్ణముచ్యతే పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం పూర్ణశ్చపూర్ణమాదాయ పూర్ణబోధోవశిష్యతే॥

ఆమహావాక్యమునకు ఏమి అర్థమనిన మునుపు స్వయంపాకిగా నుండువానికి కాలాంతరమునందు దొరతనము గలిగి అందలములో వచ్చు వానిని చూచునప్పుడు వాడే, వీడు అనునట్లు అనగ శ్రీరామహృదయమందు॥ రాజత్వ మమరినంతనె భోజనములు వానిజేరి పూజ చేగలిగి రాజిలు సర్వము దనుగా యోచించినయపుడె గలుగు నుత్తమగుణముల్॥ అను నార్యోక్తి చొప్పున అని వ్యవహరించుటయందు వాడె అనునపుడు ఉపాధిలక్షణములను వీడు అనునప్పుడు అందలము మొదలైన వుపాధిలక్షణములును పరిహరించి రెండువార్తలలో శరీరమును మాత్రము భావనచేసికొని వాడె వీడు వీడె వాడు అని శృతి॥ త్వమేవాహంత్వమేవాహం ననంశయః॥ అనునట్లు అని ఒక్కనినే సందేహములేక తెలిసినట్లు జగత్తుకు ప్రధానకారణమైన బ్రహ్మమును మాయాశబళితమైన యీశ్వరుని అతని శరీత్రయమును చూపించును. తత్ పదమునకు మలినసత్వమైన అవిద్యను అవిద్యాప్రతిబింబుని వాని శరీరోపాధియందు అధిష్ఠాన కూటస్థునిగా చూపించును. త్వంపదము వీరిరువురిని ఒక్కం డనునదియే మహావాక్యము యీరెండు స్థలములయందును ఉపాధులతో కూడిన చైతన్యములను విడచి అఖండముగా నుండు సచ్చిదానందము ఒక్కటియే అని సందేహములేక చూపించుటయే విభాగత్యాగలక్షణమైన జహదజహల్లక్షణము గావున,

ఇటువంటి జ్ఞానము గలుగుటవలన గురుసన్నిధానమునందు చేయదగినకార్యమే మిట్టి- తత్వజ్ఞానసాధన చతుష్టయ మహావాక్య శ్రవణాదులు చేయవలసియున్నది. ఆశ్రవణాదులు యెన్నివిధములు వివరం యెద్దియో తెలియవలెను గావున, శ్రవణాదులు నాలుగువిధములు. అవియెవ్వియనిన, సకలవేదములకు ఆరులింగములుచేత అర్థము విచారణచేసి పరబ్రహ్మతాత్పర్యపదముగా చూచుకొనుట శ్రవణము. యుక్తిచే అనవరతము చింతచేయుట

మననము. మనస్సుఏకాగ్రిమౌట నిధిధ్యాసము ధ్యాన్నముచేయువానిని ధ్యాన్నమును ధ్యానింపబడిన వస్తువ మాత్రిముగానుండు చిత్తము సమాధి-యిట్టి సమాధికి ఏమిఫలముయున్నది. అనాదికాలమునుండి చేయబడిన సంచితకర్మ నాశనము తన్ను నిర్ణయముచేయు ధర్మము వాసనాక్షయము అపరోక్షజ్ఞానమని ఫలము.

కావున, మహావాక్యములవలనగాని, అపరోక్షజ్ఞానము గలుగునుగావున- యీచతుర్ మహావాక్యములకు చతుర్వేదములయందు- తేలినవస్తువును, ప్రితిపాదించి చెప్పుటకువాక్యములు మహావాక్యములగును. ఆవాక్యములెవ్వి. జ్ఞానస్వరూపముగా నుండునదియే బ్రిహ్మమని ఋగ్వేదవాక్యము ప్రిజ్ఞానం బ్రిహ్మ- అనియున్నది. నేనేబ్రిహ్మమని యజుర్వేదవాక్యము- అహం బ్రిహ్మాస్మి అనియున్నది. నీవును అదియేనని సామవేదవాక్యము యీ ఆత్మయే బ్రిహ్మమని అధర్వణవేదము చెప్పుచున్నది. అయిమాత్మబ్రిహ్మయను అధర్వణ వేదవాక్యము. ఋగ్వేదమునందు, చెప్పబడినవాక్యమును, ఏ తెలివిచేత శబ్దమును మొదలైనవిషయములు, తెలియబడుచున్నవో ఆబోధయే బ్రిహ్మమనియర్థము. ఇటువంటి బ్రిహ్మముయందు బహోచనములు యన్నిగలవు, త్రిమూర్తులు మొదలైన దేవతలందరును మనుష్యమృగాదులు మొదలైనవాటియందును చైతన్యమైన బ్రిహ్మము యొక్కటియేగాని రెండవదిలేదని చెప్పుచున్నవి. గావున, యిటువలె మొదట జ్ఞానం నిర్ణయమైనందుచేత మిగిలిన మూడువాక్యములకు అర్థమేమిటియో తెలియలేదు. పరిపూర్ణముగానుండు పరమాత్మయె గావున, యీదేహమునందు బుద్ధికిసాక్షిగానుండు చైతన్యము యిటువలె తానుగానుండు బ్రిహ్మమె అహమనియు ఋగ్వేదము చెప్పుచున్నది గావున జీవునియొక్క దేహేంద్రియములకు అతీతముగానుండు వస్తువు బ్రిహ్మమైనందువల్ల నీవెజగత్కారణరహితమైన బ్రిహ్మమని సామవేదము చెప్పుచున్నదిగావున యిట్లు స్వయంప్రికాశముగానుండు ఆత్మ తానే బ్రిహ్మముగాని మరియొకటిగాదు అని అధర్వణవేదము చెప్పుచున్నది గావున యీవాక్యములకు అర్థము తన్నుతాదెలియుట తానుతానౌట తానె బ్రిహ్మమౌట అంతా నౌట పెద్దలసాంగత్యంచేసి యీవాక్యములు గురుముఖతా తెలిసి విచారణచేసి యనుసందానము అనగ బ్రిహ్మైక్యాను సంధానం చేసినయెడల బ్రిహ్మమేయగును, గాబట్టి—

త్రిభాష్యాసూత్రములు॥ ఏకోవశీసర్వభూతాంతరాత్మ॥

ఏకంరూపంబహుధా యఃకరోతి తమాత్మస్థం యేనుపశ్యంతిధీరా స్తేషాంసుఖం శాశ్వతన్నేతరేషాం॥

ఏకోదేవసర్వభూతేషు గూఢసర్వవ్యాపి సర్వభూతాంతరాత్మా॥

కర్మాధ్యక్షా సర్వభూతాధివాస సాక్షీచేతా కేవలోనిర్గుణశ్చ॥

ఏకోనారాయణో నద్వితీయోస్తికశ్చిత్।

ఏకఏవోసిత్వ స్తతోన్యత్సకలంమృషా।

బహునాత్రికిముక్తేన సర్వబ్రహ్మమయంజగత్॥

అనేకభేదభిన్నస్తు క్రీడితేపరమేశ్వరం॥

ఇట్లుప్రమాణములు అనంతంబులు ఆమ్నాయంబులును పురాణేతిహాసస్మృతులును చెప్పంబడుచున్నవి. కాబట్టి,

శ్లో॥ యావన్మనోరజసా। పూరుషస్య సత్వేనవా। తమసా వానురుద్ధం చేతోభిరాకూభిః రాతనోతినిరం। కుశలంకుశలం వేతదంవా। సవాస నాత్మా విషయోపరక్తాగుణప్రవాహో। వికృతశ్శోడశాత్మా॥—

వ్యా॥ పురుషస్య, కుశలం, ధర్మమితర, మధర్మంవా, ఆత్మనోతిశ్చైః, చేతోభిః, జ్ఞానేంద్రియై, ఆకూతిభిః, కర్మేంద్రియైశ్చ, తతశ్చధర్మాధర్మవాసనాయుక్తం తదేవానేకదేహాదిన్నై, చిత్స్యాంకరోతిత్యాహ, సఇతి తన్మనఇత్యర్థం వాసనాయుక్తం ఆత్మోపాధిత్వాదాత్మా॥

తెనుగుఅర్థంమెట్లనగ పురుషునిచిత్తంబుత్రిగుణములను చెంది యెంత కాలముండునోమరి అంతకాలమువరకు కలియుగ విజ్ఞానకర్మేంద్రియములచేత మరగికూడిధర్మంబునుమరియధర్మంబుచునట్లుతగిలిపుట్టించుచుండు తనఅత్యంత మహిమచేత గావున ధర్మాధర్మవాసనాయుక్తంబు చిత్తంబుగావున అద్వైతపర ముగా పైశ్లోకము ఉపనిషత్తులు చెప్పియున్నవి, కాబట్టి మనోవృత్తుల నతి క్రమించిన జీవుండు, పరంజ్యోతియైన నారాయణస్వరూపంబుగా అనగ బ్రహ్మస్వరూపంబుగా నెరుంగవలయును. కారణోపాధికుండైన ఈశ్వరుండు సర్వభూతాంతర్యామియై యగుచు కార్యోపాధికుండైన జీవాత్మస్వరూపం బుననుండు. యిట్లుఅద్వైతపరముగా తత్వఘట్టములయందు చెప్పబడియున్నది. కాబట్టి—స్థాలీపులాకన్యాయంబున కొన్నిఉదహరణములు చెప్పుచున్నది.

శ్లో॥ ఇంద్రియార్థభ్రమో, జాగ్రతస్వప్నాంతఃకరణభ్రమః సుప్తం॥ తద్వాసనాబీజం॥ తుర్యామూర్తిస్తదన్మితః॥

ఇంద్రియార్థభ్రమణంబుచేసెడు దుర్మదులకు, సుషుప్త్యాద్యవస్థలు, వరుసనకలుగుటంజేసి పరబ్రహ్మము బొందరామియున్నైన- నాలుగోఅవస్థయు గలుగును- గాబట్టి ఆత్మమాయాకల్పిత మాయారూపం బగుటచేసి యెరింగియు యెరుంగని తెరంగునజేసియుండ్రు గావున శ్రీధరవ్యాఖ్యాన అద్వైతతత్వఘట్టములయందు చెప్పబడియున్నవి. ఇ. కాకొన్ని సూతసంహితయందు కొన్ని పైయుదహరణలగురించి చెప్పుచున్నారు. ఎట్లనిన —

శ్లోకం॥ బుద్ధేజాగరణుస్స్వప్నం, సుషుప్తిరితిచోచ్యతే, మాయామాత్రమిదం రాజనానాత్వం, ప్రత్యగాత్మని, యధాజలధరావ్యోమ్ని భవంతినభవంతిచ, బ్రహ్మణేదంతథావిశ్వమవయస్యుద్యయావ్యయాత్, అన్యోన్యాశ్రయాత్సర్వమాద్యంతనవవస్తుచ, నానాత్వంఛిద్రయోర్యద్వజ్జ్యోతిషో, ర్వాతయోరపి, యధాహిరణ్యం, బహుదానమేయతే, నృభిక్రియాభిగర్వ్యవహారవర్తసు ఏవంచోభిరగవానధోక్షజోవ్యాఖ్యాయతే లఘ్రుకికనైడిత్రైజ్ఞనైః ॥

ఇట్లు బహుప్రకారంబుల- యామ్నాయశ్రుతిస్మృతిపురాణేతిహాసంబులు చెప్పుచున్నవి. ఎట్లనిన స్వప్న, జాగరణ, సుషుప్త్యవస్థా, భేదం, బాత్మమయంబై- బుద్ధియుక్తంబై మాయమై, యోగంబునం బరిణమించు, ప్రాణిజాతంబున, కారణోపాధియైన- ఈశ్వరునందు లయోదయంబులగు, ఈజగంబు అన్యోన్యాశ్రయంబై యాద్యంతవస్తువై వర్తించు, ఒక్కతేజంబు, బహురంధ్రంబుల గానంబడు తెరంగున, ఒక్కపరమాత్మను, పెక్కువిధంబులుగా భావింతురు. హాటకంబు పెక్కురూపంబులైయ్యు బంగారం వక్కటయ్యు అనేకంబులైన తెరంగున- పరమాత్ముం డఖిలప్రపంచమయుడైన పరమాత్మను నొక్కటిగా భావింతురు.

ఇంకాకొన్ని అభిప్రాయములు చెప్పుచున్నారు. ఎట్లనిన- జాగ్రత, స్వప్నసుషుప్త్యవస్థలు బుద్ధిధర్మంబగు ప్రత్యగాత్మయందు- నానాప్రకారంబులఁదోచు- నీదృశ్యప్రపంచంబంతయు మిధ్యయని దెలియుము. ఒక్కతేజంబు బహురంధ్రమ్ముల గానంబడు తెరంగున నొక్కయాత్మయై పెక్కువిధంబులదోచుచుండు హాటకంబు పెక్కురూపంబులు గలదైన నేకంబైన తెరంగున పరమాత్మ వివిధచేతనాచేతన శరీరములయందు బెక్కువిధంబులం గనబడిన నేకంబుగా భావింపవలయును గాబట్టి- యీఅభిప్రాయము సువ్యక్తముగా అద్వైత- తత్వఘట్టములయందు చెప్పబడియున్నది. కావున

శ్రీకృష్ణుండు- యుద్ధవునకు- హంసరూపియై చేసిన, తత్త్వోపదేశమునందున్న శ్రీధరవ్యాఖ్యానములయందు సూతసంహిత తత్వఘట్టములయందును చెప్పచున్నవి గావున నాకు గోచరించి నంతవరకు వ్రాయబడుచున్నది.

శ్లోకం॥ మనసా, వచసారదృష్ట్వాకదృశ్యతె, న్యైరపీంద్రియైః అహమేవనమత్తోన్య, దితిబుధ్యత్వమంజస॥

అను యీశ్లోకము పంచేంద్రియంబులకు దృష్టంబైన పదార్థంబు అనిత్యంబు అది నిత్యదృష్టిని బ్రహ్మంబని తెలియవలయును- అని తెనుగున చెప్పియున్నదిగాబట్టి—యింకొక శ్లోకంబును చెప్పచున్నారు యెట్లనిన—

శ్లోకం॥ తస్మాత్త్వముద్ధవోత్సృజ్యబోధనాం, ప్రతిబోధనామ్, ప్రవృత్తించ, నివృత్తించ, శోత్రివ్యం, శ్వతమేవచమామేకమేవశరణ మాత్మానం సర్వదేహినామ్॥

శంకరభాష్య, రామానుజభాష్యములయందు ఈశ్లోకములకే సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణంవ్రజ, అహంత్వాసర్వపాపేభ్యోమోక్షఇష్యామిమ్మాశుచః॥యిత్యాదులు నాలుగుపంక్తులు చెప్పి పిదప విశిష్టాంశమును గొంతయు గొన్నిశ్లోకములయందు చెప్పబడియున్నవి. ఇరువదినాల్గవదానియందలి సాంఖ్యవిధియు సప్తవింశతియందలి బ్రహ్మతత్వంబును చెప్పబడియున్నది. అద్వైతోపనిషత్తు॥ గచ్ఛేదవమైయాధిష్టౌ బ్రిదరాక్యం మమాశ్రిమం॥ ఇత్యాదులు అద్వైతపరముగా గానుపించుచున్నది. విశిష్టాద్వైతపరముగా గానిపింపబడుచున్నది గాబట్టి, సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం.శరణం వ్రజ॥ యను యుపనిషత్తుత్యంబుగ గీతావచనప్రకారంబునయున్న యీశ్లోకమునకు విశిష్టాద్వైతపరముగ స్పష్టీకరించి మిక్కిలి ప్రాధాన్యముగ చెప్పచున్నారు గావున మరియు జీవాత్మభేదంబు మొదలైనవి యెరింగించి విజ్ఞానవంతునిగా జేసి మన్నించితి యిట జీవాత్మభేదంబు ప్రతిపాదించుచున్నారు గావున విశిష్టాద్వైతపరము యెట్లనిన దేవాంతర మతాంతర సాధసాంతరంబులు వర్జించియుండనేని వైకుంఠవాసియైన అర్థము వీరవైష్ణవత్వము సూచకముగా కొందరు చెప్పచున్నారు.

ప్రత్యగాత్మయందు నానాప్రకారంబులందోచు నీదృశ్యప్రపంచంబంతయు మిథ్యయని దెలియవలెను. ఇట్లాత్మైక్యాను సంధానంబు ఆత్మస్వరూపునిగా తన్ను తా దెలసి తానుతానైయున్న బ్రహ్మంబుదక్క తక్కినదంతయు

మిథ్యావాక్యంబులు ప్రసిద్ధంబైయుండెఁ గావున—

శృతి॥ శ్రీధరవ్యాఖ్యానతత్వఘట్టములయందు॥ ద్రవ్యంకర్మచ, కాలశ్చ, స్వభావో, జీవఏవచ॥ వాసుదేవాత్పరోబ్రహ్మన్నత్వన్యోర్థోస్తితత్వతః॥ సవ్యాఖ్యానః॥ ద్రవ్యం, మహాభూతాని, ఉపాదానరూపాణి కర్మజన్మనిమిత్తం కాలః। తత్క్షోభకః॥ స్వభావస్॥ తత్పరిణామహేతుః॥ జీవో- భోక్తా॥ వాసుదేవాత్పర- అన్యోర్థోనాస్తి—

మరియు దేహంబునకు ద్రవ్యంబులైన మహాభూతంబులును జన్మనిమిత్తంబులైన కర్మంబులును కర్మక్షోభకంబులైన కాలంబును కాలపరిమాణహేతువు అయిన స్వభావంబును- భోక్తయైన జీవుంఁడును పరబ్రహ్మంబైన వాసుదేవుంఁడుగా సర్వము నెరుఁగుము —నిరాకాశపరబ్రహ్మం నిశ్శబ్దాకాశతత్వం- శృతి" ఏవఆత్మాన, మాత్మస్థ, మాత్మనైవాప్మృశప్రభో॥ యిట్లాత్మనాత్మస్తుతిగా- తన్ను తానుగా నెరుంగుము. కావున మనంబునందలంచుచుండుము. కాబట్టి- శృతి అర్థేహ్యావిద్యమానేపి, సంశృతిర్నినివర్తతే, మనసా లింగరూపేణ, స్వప్నేవిచరతోయథా —ననుత్పత్తి అజ్ఞాన విలసితత్వేన, సంసృతిహేతోర్దేహాదేరప్రసత్యత్వాత్కింతర్హితన్నివర్తన ప్రయాసేనతత్రాహ॥ అర్థేహేతి॥ లింగరూపేణ- ఉపాధిభూతేన—వినుము స్వప్నంబు చందంబున- నజ్ఞానవిలసితంబగుటఁ జేసితిరి గావున మిథ్యాభూతదేహాదికమునకు- అరయఁగ- నివర్త్తిప్రయాసమేటికి, నర్థంబులేకున్న నర్థసోపాధికంబునైన మనము ఆత్మాధీనంబులైన సంకల్పాధీనంబులైన శరీరంబులయందు ప్రవేశించియున్న జీవసమూహంబు తనకు శేషభూతంబని తా తెలియవలయును.. కొందరు సచరాచరవస్తుజాతంబులకు నంతర్యామివై సర్వంబు నీవయగుటందెలియలేక అనిత్యంబని విపరీతబుద్ధిం దెలియుదురు- కావున కొందరు జగద్భరితుండవుగావున జగద్రూపకుండైన తన్ను గటకమకుటకర్ణికాది వివిధభూషణభేదంబులు గనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించుచందంబున జగదాకారానుగతుండైయ్యును నిఖిలహేయప్రనీయక కళ్యాణగుణాత్మకుండవై యుందువని ఆత్మవిధులైనవారు తా తెలియుదురు—

అట్టిజీవులు దేవతిర్యఙ్మనుష్యాది స్థావరాదిశరీరంబులు సొచ్చి అణురూపులైయుందురు. అందు తానుయుండు తదంతరాత్మవగుచు- మాయావిశిష్టుండవగుచు కార్యకారణాత్మకుండవై కార్యోపాధిరయంజీవః, కారణో

పాధిరీశ్వరః, కార్యకారణతాం హిత్వాపూర్ణబోధోవశిష్యతే॥ ఇత్యాది జీవ బహుత్వాణురూపత్వశేషత్వములు యీశ్వరుని జగదాశ్రితత్వములు. చిదచిద్విశిష్టము- శేషిత్వము శరీరభూత చిదచిదాత్మకత్వము సర్వశబ్దవాచ్యత్వము ఈశ్వరునియందు శ్రుతులయొక్క ముఖ్యాభిప్రాయము. విశిష్టపరముగాగూడా కొన్నిచోట్ల వుదహరించుచున్నవి.

ఇదియునుంగాక యిట్లు బ్రహ్మముగాక బ్రహ్మమునకు అన్యముగాక మాయాశక్తికలదనుటకు కారణమేమి. బ్రహ్మమునకు అనంతశక్తికలదని చెప్పువేదములును వాసిష్ఠమున్ను మొదలైనవి చెప్పుచున్నవి. వాసిష్ఠమునందు రామునకు వశిష్ఠులవారు చెప్పియున్నారు ఎట్లనిన, బ్రహ్మమునందు అనంతశక్తికలదు. ఆశక్తివలన బ్రహ్మము తానె శరీరాదులందు చిచ్ఛక్తియు ఆకాశమునందు నిరవయశక్తియు వాయువందు చలనశక్తియు, అగ్నిలో ఉష్ణశక్తియు, జలమునందు శైత్యశక్తియు, పృధివియందు కఠినశక్తియు ఈరీతిగా అనంతశక్తి బ్రహ్మమునందు కార్యముచేత కనుపించుచున్నదనియును- సృష్టికి పూర్వము ఈశక్తి గుప్తమునందు సర్పమున్నట్లుగ, బీజమునందు వృక్షమున్నట్లుగ కనుపించక- బ్రహ్మమునందుండుననియు వటబీజముకురగర్భన్యాయముగ బ్రహ్మమందుండుననియు, దేశకాలవిచిత్రములచేత భూమియందు పైరుమొలచినట్లు బ్రహ్మమునందు శక్తియైనది ఒకానొక కాలమందు జగత్తుని కార్యరూపకముగా ప్రకాశించును. మొదట మనస్సుకలిగెను. వెనుక బంధమోక్షములు కలిగెను. అటువెనుక ఆకాశాదిసృష్టి కలిగెననే క్రమమంతయు, బాలులకు కథజెప్పినట్లుగనే, మూఢులకు చెప్పినదేకాని నిజముగాదని వశిష్ఠులవారు చెప్పియున్నారు. ఎట్లనగ,

అసత్తనేపట్టణమునందు ముగ్గురురాజకుమాళ్ళు గలరు. వారిలోయిద్దరు ఇకమీదపుట్టబోవుచున్నారు. ఒకడు యికమీదట గర్భమునందు ప్రవేశించబోవుచున్నాడు. పుణ్యశాలులైన యీ మువ్వురురాజపుత్రులు వేటకు పోయినచోట ఆకాశమునందు మంచితోపు ఒకటియున్నదని మూకలుమంది చెప్పగ విని ఆకాశమునకుపోయి ఆతోపునుచూచిరి. అచ్చట కుందేటికొమ్మును నరికి సింహనాదముచేసి ఇకమీదకలుగబోవు పట్టణమునందు నేడు ప్రవేశించినారని పాలుయిచ్చుచున్న దాది చెప్పిన కథనువిని విచారములేని శిశువునమ్మియుండును. ఎట్లనిన హుళక్కి- హాయి. లొడలొడ హుళ్ళక్కి-

హాయి యని పాడుచూయున్న దాయిపాట విచారములేని శిశువువిని నమ్మి యుండెను. అటువలెనే యీసంసారకల్పనయంతయు విచారములేని మూఢు నకునిజమువలెచెప్పియున్నదనియు ఇదిమొదలైన ఉపకథలలోకూడ మాయా శక్తియొక్క విస్తారమును వశిష్ఠులు రఘురామునకు చెప్పిరి. మేమున్ను ఆ మాయాశక్తిని నిరూపించి చెప్పియున్నారు. వేరువేరుగా జలప్రవాహములు నదీనాం సాగరోగతిః॥ అనున్యాయంబున వచ్చినప్పుడు మధ్యయుండు పెద్ద బండ కదలకయున్నటువలె నామరూపములు వేరువేరుగా పరిపాకమై తోచి నను ఏకరీతిగానుండు బ్రహ్మమేతానని తెలియవలయును. కావున దర్పణము ను చూడకనే ప్రతిబింబముతోచనటువలె సచ్చిదానందబ్రహ్మముతోచకనే నామరూపములు తోచవు. కనుక మొదట తోచిన సచ్చిదానందమును చూచి అటుపైనతోచిన నామరూపములయందు బుద్ధిని వ్యాపింపనీయక నిలిపిన పట్ల ద్వైతముచెడి అద్వైతమునిలచును. అనగ, బ్రహ్మముయొక్క నిలకడ తానుగానె శేషించును.

ఎట్లనగ సర్వత్ర సమముగానుండు తెల్లనివస్త్రము సత్యమనియు అం దులో వేరువేరుగా కనుపించు చిత్రములు మిథ్యయనియు తెలసినట్లు సర్వత్ర సమముగా తోచు సచ్చిదానందము సత్యమనియు అందు వేరువేరుగ తోచిన నామరూపములు మిథ్యయనియు చూచి ఉపేక్షించవలయును గాబట్టి—

కార్యములతో కూడినవాడే తానుగాతోచుచున్నందువల్ల తాను అసం గుడని తెలిసికొనుట యెట్లనగ—కూపములో తనరూపము తలక్రిందుగా తోచినను దానిని తానుగాదని త్రోసి గట్టుమీదనుండు తన్నుతానుగా చూ చి సందేహములేక చూచినట్లు మూడవస్థలయందు కర్తగ వ్యవహరించుచు తన్నుతానుగాదని నేతినేతిమహావాక్యమురీతిగా నుపేక్షించి అందుకుసాక్షిగా నుండు ప్రత్యగభిన్నపరమాత్మే తానని సందేహముడిగి చూడవలయును. ఇదే అంతర్లక్ష్యమని శృతులుచెప్పుచున్నవి. కాబట్టి మనస్సులో ఘట్టిగపట్టి యుండు ప్రపంచకార్యముపేక్షించుట యెట్లు. క్షణక్షణమువరకు వేరువేరుగా వచ్చు మనోరాజ్యమనగ, శృతి॥ అనాత్మదృష్టె అవివేకనిద్రాఅహంమను స్వప్నగతింగతోహం॥ కలలోతోచిన శరీరములు యేలాగో అలాగే, స్వప్న మనోరాజ్యమును సకలజనులు అంతమట్టులోనే ఉపేక్షచేయునట్లును బాల్య మందు యవ్వనముకావలెనని కోరినా రాకయున్నందువల్లను యవ్వనమునం

దు వార్ధికముకావలసి రాకయున్నందువల్లను నిన్నటిదినము మృతమైపోయిన శిశువునేడు రావలెనని కోరినా రాకయుండుటచేతను నిన్నటిదినము నేడు రావలెనని కోరినారాకయున్నట్లును మనోరాజ్యమువలె అక్కడక్కడ చూచినది అక్కడక్కడ నశించిపోవునట్లును నామరూపములు తోచినవాటిని అబద్ధమేనని నుపేక్షించవలయును. ఈతత్వఘట్టమునందు నాకుగోచరించినంత వరకు యామ్నాయములలోనివిన్ని శృతిస్మృతీతిహాసపురాణోపనిషత్ ప్రమాణంబులు వ్రాయబడినవి.

శ్రీ మహాఋషి నిఘంటువిశ్వ లహాగశాస్త్రము.

కర్మసూత్రము.

—। అష్టావక్రమహాఋషి నధార్మ్యుడను బ్రహ్మచారికి కర్మసూత్రము బోధించుట. ।—

కర్మసూత్రమునుగురించి బ్రహ్మజ్ఞానప్రధానములును, యోగప్రధానములును, అనన్యప్రధానములును నైనయుపనిషత్తులు శ్రుతిస్మృతులు గీతార్థరహస్యభాష్యములు మొదలగునదియు బ్రహ్మసూత్రములతో గీతలను నిజముగ యుదాహరణచేత చూచినయెడల యొక్కటియేయభిప్రాయము నిచ్చునుగావున దీనియందు కర్మ, మాయ పరబ్రహ్మము అను నీరెండువర్గములేయున్నవి. కారణమేమనగ, ఆయాయుపనిషత్తులలో ఆయాఋషీశ్వరులచేత వేరు వేరు విధముగ జెప్పబడినయట్లు॥ మహాఋషీణాం మతయశ్చభిన్న॥ యనునట్లు వారివారి అభిప్రాయము నుదహరించి వారివారి యనుభవమును వేదసారాంశమును అధ్యాత్మతత్వసిద్ధాంతముయొక్క పద్ధతినే వివేచనచేయుటకై బాదరాయణులు బ్రహ్మసూత్రములు చెప్పుట ప్రకాశింపచేసిరిగాన, ఆబ్రహ్మసూత్రములయందుపనిషత్తులలోనున్నదానికంటె వేరుగా విచారణచేయుటకు వీలులేదు. కావున భాష్యమునందు బ్రహ్మసూత్రములయందు భేదము యించుకయినను దోచలేదు. గీత॥ ఋషిభిర్బహుదాగీతం ఛందోభిర్వివిధైపృథక్ బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః॥

క్షేత్రక్షేత్రజ్ఞులు అనేకప్రకారములు అనేకరూపములు మొదలగు వివిధములగు ఛందస్సులచేతను అనేకములగు ఋషులచేతను వేర్వేరగు హేతుయుక్తములుగను పూర్ణమైననిశ్చయాత్మకములును నగు బ్రహ్మసూత్రపదములచేతను వివేచనచేయబడిరని స్పష్టముగ చెప్పబడినవి. మరియు నీబ్రహ్మసూత్రములును ప్రస్తుతమందున్న వేదాంతసూత్రములును వేరుకావనియుం

దురేని, ప్రస్తుతమందున్న వేదాంతసూత్రముల యనంతరము గీతలుపుట్టినవని చెప్పవలసివచ్చును. కావున శ్రీబ్రహ్మసూత్రములేవని గీతాకాలదృష్టితో దప్పక విచారింపవలసివచ్చును. కారణమేమనగ ప్రస్తుత మందున్న వేదాంత సూత్రములుగాక బ్రహ్మసూత్రములను పేరుగల మరియొక గ్రంథమిప్పుడు గనబడదు. అట్టిగ్రంథ మున్నయటుల గనబడ లేదు. మరియు, ప్రస్తుతమునందు బ్రహ్మసూత్రములకు వెనుక గీతలు పుట్టినవని చెప్పుటయు కారణమేమనగ గీతలు పూర్వమని పరమని చెప్పుటకు నొక కారణమున్నది. ఎద్దియనిన గీత బ్రహ్మసూత్రములకంటె ప్రాచీనములని పరంపరాగతముగ దెలియున్నది. ఈయభిప్రాయమును మనస్సునందుంచుకొని శంకరభాష్యమునందు బ్రహ్మసూత్రపదైః యనుదానికి శృతులయందు లేక యుపనిషత్తులయందుగాని యున్న బ్రహ్మప్రతిపాదకములగు వాక్యములని నర్థములు వ్రాసిరి. శంకరభాష్యమునకు వ్యాఖ్యానముచేసిన యానందగిరియు, రామాజాచార్యులును మొదలగు నితరభాష్యకారులును బ్రహ్మసూత్రపదైశ్చైవ యనునట్లును కర్మసూత్రపదశ్చైవ యనునట్లును పదముచే అథాతోబ్రహ్మజిజ్ఞాసా మొదలగు బాదరాయణులయొక్క బ్రహ్మసూత్రములే యిక్కడ సిద్ధములని శంకరభాష్యమునకు విరుద్ధముగ నర్థము చెప్పుచున్నారు. శ్రీధరస్వామి యీరెండు అర్థములును చెప్పవచ్చునని చెప్పెను. ఇప్పుడీశ్లోకమునకు సత్యమగు నర్థమేదియో స్వయముగ తన యనుభవముచేతి నిశ్చయించి చూడవలయును. ఎట్లనిన క్షేత్రక్షేత్రజ్ఞవిచారము ఋషులచేత యనేకవిధములుగా వేరువేరుగా పృథక్ చెప్పబడియున్నది. అదిగాక చైవహేతుయుక్తములును వినిశ్చయాత్మకములును నగు కర్మసూత్రపదములచేత సహిత మీయర్థమే చెప్పబడినది. ఈప్రకారముగ చైవ మరియు యనుపదముచే నీశ్లోకమున క్షేత్రజ్ఞవిచారము చేయబడిన రెండు భిన్నాభిన్నస్థలములు లిఖింపబడినవని యర్థమగుచున్నది. ఈ రెండుస్థలములను వేరుగనుండుటయేగాక వీనిలో మొదటిదనగ చిన్నచిన్నవియు యనేకవిధములును నగుటచేతనే ఋషిభిః అనుపదముచేత అనగ అనుతృతీయాంతబహువచనపదముచేత నవి యనేక ఋషీశ్వర్లచేత జేయబడినవనియు బ్రహ్మసూత్రములయందున్న రెండవ వర్ణన హేతుయుక్తమును కర్మసూత్రమును నిశ్చయాత్మకమునైనదనియు యీరెండువర్ణములలోను విశేషభేద మీశ్లోకమందే స్పష్టీకరింపబడినది.

ఈహేతుమచ్ఛబ్దము మహాభారతమున ననేకస్థలములయందుండుటచేత నైయాయికరీతిగ కార్యకారణభావము నేర్పరచి చేయబడిన ప్రతిపాదనమని యాశబ్దమునకు అర్థమగును. జనకులవారియెదుట సులభముచేయబడిన సంభాషణమునుగాని శిష్టాచారము తప్పకుండగను గౌరవమునకై కౌరవసభకు పోయినప్పుడు శ్రీకృష్ణమూర్తిచే చేయబడిన సంభాషణమునుగాని యుదాహరణముగ గైకొందము. మొదటిసంభాషణ హేతుమంతమును అర్థవంతమును రెండవది సహేతుకముగను అని మహాభారతములో చెప్పబడియున్నది. దీనినిబట్టి సాధకబాధకములగు కర్మసూత్రప్రమాణములను చూపించి తుదకు నిస్సందేహముగ అనుమానముచేయబడిన ప్రతిపాదకమునకే హేతుమద్భిర్వినిశ్చితైః॥ యను విశేషణముచు సంబంధించును. ఒకచో నొకటి మరియొకచో నింకొకటియు నీయుపనిషత్తులయందు సంకీర్ణముగ ప్రతిపాదించుట కీశబ్దములు పనికిరావని సిద్ధమగును. కావున నొకవైపున ఋషిభిః॥ బహుధావివిధైః పృథక్॥ యను పదములకును వేరొకవైపున హేతుమద్భిర్వినిశ్చితైః॥ యను పదములయొక్క విరోధాత్మకమగు సారస్యము దృష్టపరుపవలసినచో గీతలయందున్న పూర్వోక్తశ్లోకములో ఋషులచే వివిధఛందస్సులయందును చేయబడినదియు ననేకవిధములైనదియు వేర్వేరైనదియు నగు విచారమేమనగ ఆ యుపనిషత్తులయందున్న సంకీర్ణములను వేర్వేరైన వాక్యములను మరియు హేతుయుక్తములును నిశ్చితాత్మకములును నగు బ్రహ్మసూత్రపదములను శబ్దములచే సాధకబాధకప్రమాణముల నిరూపించి తుదకు నిస్సందేహముగు సిద్ధాంతముగ నిశ్చయింపబడిన కర్మసూత్రగ్రంథమందున్న విచారమనేకులగు ఋషీశ్వరు లనేకవిధములుగ బొంకగట్టినట్టులేచనగ విస్కలితమగు తీరుననే చెప్పబడియున్నది గాన దానిని విచారించి యేకవాక్యముచేసినగాని యుపనిషత్తుల భావార్థము బాగుగ దెలియలేదని మనంబున నిడికొనవలయును. కావున నుపనిషత్తులవలెనే వాని కార్యకారణభావములను నిరూపించి యేవాక్యముచేతను బోధించు వేదాంతసూత్రములను సహితము విచారింపవలెను. కావున —

జీవాత్మపరమాత్మల సంబంధమేమియని విచారించుచు సృష్టియందున్న యితరపదార్థములవలె జీవాత్మ పరమాత్మవల్ల పుట్టలేదని బ్రహ్మసూత్ర॥ నాత్మాశ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః॥ అను సూత్రముచేత నిర్ణయించి

జీవాత్మ పరమాత్మయొక్క హంశమని అంశో నానావ్యపదేశాత్॥ బ్రహ్మసూత్రి మనుమాత్రిమున చెప్పిన పిదప మంత్రివర్ణాశ్చ॥ శృతి నాధారముగ జేసికొనుచు అపిచస్మర్యతే॥ అనగ శృతియు నటులేయున్నది. ఈస్మృతి గీత మమైవాంశోజీవలోకె జీవభూతస్సనాతనః" గీతలయందున్న వచనమని భాష్యకారులును చెప్పుచున్నారు. కాని వీని యన్నిటికంటె కడపట చెప్పిన యుదాహరణము మిక్కిలి నిస్సందేహముగ నున్నది. దేవయాన పితృయానములను రెంటియందును నారుమాసములు ఉత్తరాయణమును ఆరుమాసములు దక్షిణాయణమని చెప్పుదురు. ఆరెండుశబ్దముల కర్థము కాలపరముగాజేయక బాదరాయణు లీశబ్దములకు నాయాకాలాభిమానినులగు దేవతలే యర్థమని యెన్నుచున్నారని సూత్రిభాష్యం పూర్వమున చెప్పబడియున్నది. దక్షిణాయణోత్తరాయణములకు కాలమను నర్థము యెప్పుడును చెప్పగూడదాయను సందేహముగ నున్నది. బ్రిహ్మసూత్రిం॥ యోగినః ప్రితిచస్మర్యతే యత్రికాలెత్వనావృతిమావృత్తిం చైవయోగినః॥ గీతావచనములో నీకాలము యోగులకు విహితమని స్పష్టముగ చెప్పబడినది. దీనింబట్టి భాష్యకారులు చెప్పిన పక్షమందైనను బ్రిహ్మసూత్రి కర్మసూత్రిములలోనున్న శబ్దములు గావున,

బ్రిహ్మసూత్రిములు.

1. స్మృతేశ్చ.
2. అపిచస్మర్యతే.
3. ఉపపద్యతేచాప్యుపలభ్యతేచ.
4. అపిచస్మర్యతే.
5. దర్శయతిచాథో అపిస్మర్యతే.
6 అనియమః సర్వాసామవిరోధః.
శబ్దానుమానాభ్యాం.
7. స్మరంతిచ.
8. యోగినః ప్రితిచస్మర్యతే.

ఈ యెనిమిదిన్ని బ్రిహ్మసూత్రిభావార్థమే కర్మసూత్రార్థః గావున ముందుగీతలయందు సూత్రార్థమునేయున్న ప్రితిపాదిత శ్లోకములు.

కర్మసూత్రిములు గీతాభాష్యే.

1. ఈశ్వరః సర్వభూతానాం.

2. నతద్భావయతేసూర్యా.
3. నరూపమస్యే తిథోపలభ్యతే.
4. మమైవాంశో జీవలోకే జీవభూతః.
5. క్షేయం యఃత్రిప్రవక్ష్యామి.
6. శుక్లకృష్ణేగతీహ్యేతే.
7. శుచౌదేశే.
8. యత్రకాలేత్వనావృత్తిమావృత్తించైవయోగినః.

ఇత్యాది బ్రహ్మసూత్రము లెనిమిది. గీతాసూత్రము ఇతికర్మసూత్రములు యెనిమిది. ఈ మొదలైనవాటియందు జీవాత్మ పరమాత్మల భేదాభేదములును వివరము చెప్పుచున్నవి.

త్రిభాష్యములు బ్రహ్మసూత్రములు ఋషిసూత్రములు అభేదార్థము పొందుబడియున్నది గాన బ్రహ్మసూత్ర కర్మసూత్రములు గీతలకంటె ముందుపుట్టినవని చెప్పుచున్నవి. పైనచెప్పి నిశ్చయింపబడిన కర్మసూత్రములు మొదలగునవి క్షేత్రక్షేత్రజ్ఞవిచారమునందే చేయుటకును మరియొక ప్రబలవాక్యమున్నదని కారణముగలదు. గీతలయందలి వాసుదేవభక్తియొక్క తత్వము మూలభాగవతధర్మములనుండి కాని లేక పాంచరాత్రధర్మములనుండిగాని గ్రహింపబడినను వాసుదేవునివలన సంకర్షణుడును అనగా జీవుడు, సంకర్షణునివలన ప్రద్యుమ్నుడును మనస్సు, ప్రద్యుమ్నునివలన అనిరుద్ధుడును అహంకారము బుట్టిరను చతుర్వ్యూహపాంచరాత్రధర్మములయందు మొట్టమొదట జీవునియొక్కయు మనస్సుయొక్కయు నుత్పత్తివిషయమై చెప్పబడిన మతము గీతకు సమ్మతముగాదని పూర్వప్రకరణమున చెప్పియున్నారు. జీవాత్మ యితరమగు నేవస్తువునందుండియు పుట్టలేదని వేదాంతసూత్రములయందున్నది. సూత్రభాష్యమందు కర్మసూత్రమందు సనాతనపరమాత్మయొక్క నిత్యమగు నంశమేయని కర్మసూత్రములయొక్క సిద్ధాంతము. దానినిబట్టి కర్మసూత్రములయందలి రెండవ యధ్యాయమునందలి రెండవపాదమందు వాసుదేవునివలన సంకర్షణుడు పుట్టెనను నీభాగవతధర్మీయమునగు జీవోత్పత్తియసంభవము బ్రహ్మసూత్రమని దూషించెను.

జీవునకు మనస్సు నదియొక యింద్రియము గాన జీవునివలన ప్రద్యుమ్నుడు మనస్సు పుట్టుటకును వీలులేదు. సూత్రమునందు కారణమేమనగ

లోకవ్యవహారము జూచితిమేని కర్తవలన కారణము లేక సాధనముగాని పుట్టి నటుల స్పష్టముగ దెలియునని భాగవతధర్మముల యుత్పత్తిక్రియమునే బాదరాయణులవారును సయుక్తికముగ ఖండించిరి. దీనికి భాగవతధర్మములవారు నేను వాసుదేవుడను ఈశ్వరుడను సంకర్షణుడను జీవుడను ప్రద్యుమ్నుడను మనస్సు అనిరుద్ధుడను అహంకారమును యీనలుగురును సమానులే యని జ్ఞానియగుచున్నాడనియు మరియు వారిలోనొకరినుండి మరియొకరియుత్పత్తిలాక్షణికమందె చెప్పుదురు. కాని యిట్లొప్పుకొన్నను నేకమనుష్యుడగు పరమేశ్వరునికి మారుగ, నలుగురిని చెప్పవలసివచ్చును. గావున నీసమాధానమును సరియైనదిగాదని బ్రహ్మసూత్రములయందు చెప్పబడినది. తుదకు బరమేశ్వరుని పిదప జీవుడుపుట్టినాడనే మతము వేదములకు అనగ యుపనిషత్తులకు విరుద్ధముగావున, నొప్పుకొనదగినదిగాదని బాదరాయణులవారు స్థిరపరచిరి. బ్రహ్మసూత్రము కర్మసూత్రమునందు, భగవద్గీతయందు భాగవతధర్మములలో కర్మపరముగు భక్తితత్వము పాదింపబడినదను మాట సత్యమే అయినను, జీవుడు వాసుదేవునకు బుట్టినవాడుగాడు. నిత్యమగు పరమాత్మయొక్క (అంశమే) యని గీతలలో సైతము సిద్ధాంతముచేయబడినది. గీతలయందు జీవునిసంబంధమైన ఈసిద్ధాంతము మూలభాగవతధర్మములలో లేదు. కావున ఆసిద్ధాంతమునకు ప్రమాణమేదియో చెప్పవలయును. కారణ మేమనగా, అట్లు ప్రమాణముచెప్పనిచో జనవ్యవహారరూపములగు భాగవతధర్మములయందున్న ప్రవృత్తిపరమగు భక్తితత్వమువలెనే జీవుని యుత్పత్తి విషయమైన కల్పనయును గీతలకు సమ్మతమని పొరబాటుబడుట నవకాశముండును—

కావున క్షేత్రక్షేత్రజ్ఞ విచారమందున, జీవాత్మయొక్క స్వరూపము చెప్పవలసివచ్చినప్పుడే క్షేత్రజ్ఞునియొక్క అనగ జీవునియొక్క స్వరూపవిషయమైన యభిప్రాయము భక్తి భాగవత ధర్మానుసారముగ నిరూపింపబడలేదనియు నుపనిషత్తులయందున్న ఋషులయొక్క మతానుసారముగనే నిరూపింపబడినదనియు సిద్ధాంతమగును. మరియు నానాఋషులచే, నానాయుపనిషత్తులబట్టి వేర్వేరుగ నుపపాదింపంబడిన విషయముల కన్నింటికిని బ్రహ్మసూత్రములయందు చేయబడిన ఏకవాక్యతయే సూత్రములయందు సమ్మతమని సిద్ధాంతమగును. ఇట్లు విచారించితిమేని భాగవతధర్మములపై బ్రహ్మ

సూత్రి కర్మసూత్రములు చేయబడిన యాక్షేపములు నీరీతిని భాగవతధర్మ ములయందున్న భక్తిమార్గము మాత్రము నీకర్మసూత్రములయందు చేర్పబడి నట్లు కాన్పించుచున్నది. రామానుజాచార్యుడు తనభాష్యములయందు పూర్వోక్తములగు సూత్రములయొక్క యర్థమును మార్పుజేసిరి. కాని యాయర్థము మాకుగాని మరికొందరికిగాని క్లిష్టమగుటచేత, సమ్మతముకానేరదు. గావున మహాభారతమునందు శాంతిపర్వమునందు కడపటచెప్పబడిన నారాయణీయములైన, లేక భాగవతములైన ధర్మములలో సైతము వాసుదేవునకు (జీవునకు) అనగా సంకర్షణుడు పుట్టినాడని చెప్పక ఆవాసుదేవుడే (సవివ) ఆ సంకర్షణు నగ జీవుడు, లేక క్షేత్రజ్ఞుడని మొదట చెప్పియున్నది. మరియు సంకర్షణునకు పిదప ప్రద్యుమ్నుడను నీక్రమనుమాత్రము చెప్పబడియున్నది. మరియు కొన్నిస్థలములయందు భాగవతధర్మములయం దనేకములు వప్పుకొనక వానిలో క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క పరస్పరసంబంధమైన యుపనిషత్తులకు గ, కర్మసూత్రములనుదు ముల్లేఖింపబడవలసివచ్చుటకు కారణము బాగుగ స్పష్టమగును. వేమేల మూలగీతలయం దీసంస్కారము యొక్కటే చేయ వచ్చునని చెప్పెను——

కావున, మహాభారతమునందు శాంతిపర్వమునందు సర్వేషాం యస్సుహృన్నిత్యం, సర్వేషాంచహితేరతః॥

కర్మణా మనసా వాచా సధర్మవేదజాజలే॥ యనియున్నది. బ్రహ్మజ్ఞానముగలిగి బుద్ధియాస్యంతము, సమము నిష్కామము నైనపిదప మనుష్యునకు కేవిదముగు కర్తవ్యమున వశిష్టమె యుండదు. అందువలన క్షణభంగురమగు సంసారము నున్న దుఃఖములు, సుఖములు వ్యవహారములు కర్మములు నివి విరక్తిచే పూర్తిగ వదలవలయునని చెప్పుమతమునందలి పండితులకు కర్మ యోగమునగ గృహస్థాశ్రమమునందున్న వర్తన యనునది యొకవిచారాస్పదముగు శాస్త్రముగనున్నదని లేకుంట యెప్పటికిని సంభవింపదు. సన్న్యాసాశ్రమున ప్రవేశించుట సయుతము చిత్తశుద్ధియు, జ్ఞానము నుండవలయును. కాన నారును సంసారము జేయునప్పుడు చిత్తశుద్ధినిగలుగజేయం ధర్మముల నాచరించవలయునని యొప్పుకొందురు. కాని యప్పుడైనను సంసారమునందే యెల్లప్పుడునుండుట వైరితనమగుటచే ప్రతిమనుజుడును శక్యమగునంత త్వరలో కర్మసన్న్యాసమును గైకొనుటయే జగత్తునందు పరమమగు కర్తవ్యమని యంగీక

రింతుమేని కర్మయోగమునకు స్వతంత్రముగు మహిమ యుండనేరదు. గావున సంసారమెట్లుచేయవలసినదియు విచారింపనవసరమే లేదు. ఒకవేళ విచారించి నను నాయాసందర్భములను కనుగుణముగునటుల స్వల్పముగ విచారించి మన్వాదిశాస్త్రకారులు చెప్పిన చతురాశ్రమధర్మములను సోపానమార్గములుగ పైపయికి బోవుచు శీఘ్రముగ సన్న్యాసమార్గమును తుదమెట్టుపైకి బోవలయును. గావున గార్హస్థ్యధర్మమందలి ధర్మాధర్మవిచారరూపమగు విషయమున కర్మసన్న్యాసమార్గమునందలి పండితులు విశేషముగ బ్రవేశింపరు. కర్మసన్న్యాశి ఈమార్గమునకు బురస్కారకర్తయగు శ్రీశంకరాచార్యులవారు భాష్యమునను గీతలలోనగు కర్మపరమగు వచనములు నుపేక్షించికాని, కేవలము ప్రశంశాపరము అర్థవాదము లని కల్పించికాని కర్మసన్న్యాసధర్మమే గీతలన్నింటిలోను ప్రతిపాద్యముగనున్నదని గీతలఫలితార్థమును తుదకు నిర్ణయించుటకును ననేకులగు టీకాకారులు నివృత్తిపరముగ కేవలము భక్తిపదముగను లేక పాతంజలిపరయోగముగను నిర్ణయించుటకును యీమోక్షమార్గమునే భగవంతుడు నిర్ణయించుటకు రణభూమియందు అర్జునునకు నుపదేశించెనని, తమతమ సంప్రదాయానుసారముగ గీతలరహస్యమును వర్ణించుటకును కారణమిదియే కరసన్న్యాసమార్గమునందున్న అధ్యాత్మజ్ఞానము దోషశూన్యమైనదియగుటచేత దానిమూలమున బొందదగు సామ్యబుద్ధిలేక నిష్కామబుద్ధిచేత సర్వకర్మలను చేయును- అసంగుడై వ్యవహరించువాడు గావున బ్రహ్మజ్ఞానముచే సిద్ధించు వైరాగ్యముతోడను, సమత్వముతోడను జ్ఞానిజ్ఞానముకలిగినపిదప నైతము సర్వవ్యవహారములు జేయువలయుననుట జగత్తుజ్ఞానయుక్తమగు కర్మను వదలితిమేని, జగత్తుగుడ్డిదియై నసించును. మరియు యీతీరుననే భగవంతుండు అర్జునునకు చెప్పియున్నాడు. కావుననే జ్ఞాని సకలప్రపంచిక కర్మలను నిష్కామబుద్ధితో నొనర్చుచు సామాన్యజనులకు సద్వర్తనయను భారమును ప్రత్యక్షముగ జూపవలయును. యీమార్గమే మిక్కిలి శ్రేయస్కరమైనది. గావున జ్ఞానియొక్క ప్రవర్తన యెట్టిదనిన అనగ లోకులతనిచేత జెప్పబడినవిషయము యెద్దియనిన ధర్మాధర్మములు కార్యాకార్యములు లేక కర్తవ్యాకర్తవ్యములను వాని నిర్ణయించుటకు మనము సాధించుచున్న సాధనములు, యుక్తులును స్వయముగనే ప్రాప్తమగును. కర్మసన్న్యాసమార్గముకంటె కర్మయోగమార్గమందున్న విశేషమిదియేగావున, వప్పు

రుషునియొక్క వ్యవహారబుద్ధి యింద్రియనిగ్రహముచే స్థిరమై సర్వభూతముల యందు నొక్క యాత్మయే యనుసామ్యముయొక్క పరిచయముచేసికొనుటకు సమర్థమైనదో వానియొక్క వాసనయు పరిశుద్ధముగ నుండవలయును. మరియు వాసనాత్మకబుద్ధి ఈరీతిని శుద్ధము, శుభము, నిర్మలము, పవిత్రము నగు నేని యితనిచేతినుండి ఏపాపముచు లేకయే మోక్షప్రతిబంధకమగును. కర్మయు సంఘటిల్లుటయే యశక్యమగును. కారణమేమనగ, మొదట వాసనయు ననంతరము తదనుకూలముగు కర్మయునియు నని క్రమముగలదు. పరిశుద్ధమైన వాసనచేతనే కాబోవు కర్మశుద్ధముగనే యుండవలయును. యేది శుద్ధమో అదియే మోక్షానుకూలమగును. కావున సాకల్యకీక కళ్యాణమున కాటంకము లేక యీసంసారమున మనుష్యమాత్రుడెల్ల ప్రవర్తింపవలయునని మనము చేసిన కర్మాకర్మలయొక్క చికిత్సయొక్కగాని, కార్యాకార్య వ్యవస్థితియొక్కగాని, వికటమగు ప్రశ్నకు తననడతచేతనే నుత్తరవుయిచ్చు గురువు లభించును. అని తాత్పర్యము. అర్జునునకు యటుల నిట్టిగురువు శ్రీ కృష్ణరూపముగ నిలువబడియుండెను మరియు నాజ్ఞాని యుద్ధాదికర్మలను బంధకములని వదలవలయు కాబోలునని యర్జునునకు బొడమిన సంశయము నీగురువు తీర్చివైచి జగత్తునందున్న వ్యవహారములనే యుక్తిచే జేసిన పాపము తగులదో దానినధ్యాత్మశాస్త్రానుసారముగ నర్జునునకు బాగుగ బోధించెను.

తత్వజ్ఞానికి ప్రశస్తమగు శోభనకర్మయే సుభాకరము న్యాయమగును. సామాన్యుల కీధర్మము తెలియనేరదు. జ్ఞానియొక్క నిర్ణయము యెప్పుడును తప్పులేనిదియై యుండును. అతనికిని తత్వము తెలియుటయే దానికి కారణము. తన్ను తా దెలియుటయే దానికి కారణము. మరియు జ్ఞానియొక్క నిర్ణయమే లేక ప్రవర్తనమే యితరులకు ప్రమాణభూతమునగునని చెప్పెను. అట్టి పరమతత్వజ్ఞుడు శాంతుడు సమబుద్ధిగలవాడును వేమేల పరమేశ్వరునివలె నెల్లప్పుడును ఆనందస్వరూపుండునై యుండును. కావున లోకులకు అజ్ఞానికి లోకులవలనను భయము లేదు మొత్తమాత్రము నడు యిట్లు చెప్పియున్నారు. స్థితప్రజ్ఞునియొక్క లేక బ్రహ్మజ్ఞాని త్రిగుణాతీతునియొక్క పరమభక్తునియొక్క లేక బ్రహ్మభూతుడైయున్నవానియొక్కయు వర్ణనలో యీవర్ణనన యెంతసామ్యముండునదియు ధీమంతులైనవారికి తెలియును. గీత॥ యస్మాన్నోద్విజతేలోకా లోకాన్నోద్విజతేచయః॥ యవరివలన లోకులకు దిగ్నులు

కారో లేక యెవరికి లోకులను జూచినను ద్వేషము దోచదో యనియు ఎవడు నిత్యసంతుష్టుడును, హర్షము, ఖేదము, భయము, విషాదము సుఖము, దుఃఖము మొదలగు ద్వంద్వములనుండి ముక్తుడై యెల్లప్పుడును తనయందే సంతుష్టుడగునో ॥ఆత్మన్యే ఆత్మనాతుష్టః॥ యనియు త్రిగుణములచేయని మనస్సు చంచలము కానేరదో ॥సూత్రం॥ గుణైర్యోనవిచాల్యతే॥ అనియు స్తుతినిందలుగాని మానావమానములుగాని యెవరికి సమానములో యనియు సర్వభూతాంతర్గతములకు నాత్మైక్యము నెరింగి సామాన్యబుద్ధితో నాసక్తివదలి ధైర్యముతో సంతోషముతో నుండువాడు స్థితప్రజ్ఞుడని సూత్రములయందు చెప్పుచున్నది.

ఈసిద్ధావస్థస్థితినే యోగవాసిష్టమందు యీస్థితినే జీవన్ముక్తియని చెప్పుదురు. ఈబ్రహ్మస్థితి ప్రాప్తమగుట అతిముఖ్యమును గావున నటులే ప్రత్యక్షానుభవము నైనను ప్రసిద్ధమై యున్నది ఐన నీవిషయము సామాన్యము కానందున వేయింటిలో నొకానొకడె దానింబడయుటకు ప్రయత్నించుచున్నాడు. మరియు నిట్టి ప్రయత్నముచేయు వేయుమంది మనుజులలో నొకానొకడే యనేకజన్మముల యనంతరమునందు పరమావధియగు నీస్థితిని తుదకు బొందునని త్రిభాష్యములయందు స్పష్టముగ జెప్పబడినది. కావున స్థితిప్రజ్ఞావస్థ లేక జీవన్ముక్తావస్థయు దుష్ప్రాప్యమైనను నీపరమావధియైన పరమార్థమైనసిద్ధి బ్రహ్మైక్యసిద్ధి యొకపరి ప్రాప్తమైనవానికి కర్మయోగముయొక్క లేక నీతిశాస్త్రముయొక్క నియమములో నేమియు పని యుండదని చెప్పెను. ఎట్లనగ స్థితప్రజ్ఞులైన పురుషులకు నీతి నియమములును సంబంధింపజేయుటయనది యెట్లనగ సూర్యునియొద్ద నంధకారమున్నదని కల్పించి యాయనకు దివిటీ చూపించుటవలె సమంజసముగను. ఏపురుషుడు యీపూర్ణావస్థ పొందునా లేదా సంశయము వుండవచ్చును. కాని యేరీతిచేతనైనను పూర్ణావస్థ నొందినాడని యొకప్పుడు నిశ్చయింపబడినవానియొక్క పాపపుణ్యముల విషయమై అధ్యాత్మశాస్త్రమున పైనచెప్పబడిన సిద్ధాంతముకాక వేరొండవకల్పన జేయుటకు యేవీలు నుండనేరదు. అతని మనస్సునందు యేకామ్యబుద్ధియు నుండదు కావున కేవలము శాస్త్రముచే ప్రాప్తించిన కర్తవ్యములు చేయునే కాని యితరహేతువులచే కర్మల నొనర్చుట నతడు ప్రవర్తింపడు. ఆకారణముననే పాపము, పుణ్యము, నీతి, అనీతి అనుశబ్దము లత్యంతము నిర్మలము

శుద్ధమునగు సువాసనగల యాపురుషునియొక్క ప్రవర్తనకు నెప్పుడు సంబంధింపవు. పుణ్యపాపములు రెండింటికిని పరమమగు గమ్యస్థానము అనగ బ్రహ్మపదమును బొందియున్నాడు.

సుకోపనిషత్ ॥ భేదాభేదాః సపది గళితాః పుణ్యపాపే విశీర్ణే మాయామోహే ॥ క్షయమధిగత నష్టసందేహవృత్తిః శబ్దాతీతం త్రిగుణరహితం ప్రాప్య తత్త్వావబోధాన్ నిస్త్రైగుణ్యే పథి విచరతాం కోవిధిః కోనిషేధః ॥

అనిన త్రిగుణాతీతులైనవారికి విధినిషేధరూపములైన నియమములు బాధింపనేరవు. అని శ్రీశంకరాచార్యులవారు చెప్పియున్నారు. ఉత్తమమైన రత్నమునకు నానబెట్టుట యనావశ్యకమైనట్లే నిర్వాణమునకధికారులైన వారి వారికర్మలను విధినియమరూపములయొక్క యాటంకములు గలుగజేయ నవసరము లేదు. కౌషీతక్యుపనిషత్తునందు ఆత్మజ్ఞానికి మాతృహత్య పితృహత్య భ్రూణహత్య మొదలగు పాపములు సైతముగలవు. అని యింద్రుడు ప్రతర్దనునకు చెప్పినాడు. ఎవరహంకారబుద్ధి సర్వదా వదలిపోయెనో అతడు లోకులను చంపినను పాపపుణ్యములచేత లిప్తుడు కాడు. అని గీతలయందుగూడ యిదే యర్థము చెప్పియున్నది. కావున బ్రహ్మాత్మైక్యజ్ఞానమును సంపాదించుకొని కర్మయోగివలె వ్యవహారాత్మకము బుద్ధియు తప్పక శుద్ధము నిర్మలము పవిత్రము నగును. కావున కర్మలయొక్క బంధనములు సంఘటిల్లినను అది గీతలయందు అర్జునునకు జేయబడిన సర్వోపదేశముయొక్కయు సారమై యున్నది. మరియు నీకారణమునే మనస్సుచేతను వాక్కుచేతను కాయముచేతను చేయు కర్మయోగము నిష్కామకర్మగా బ్రహ్మార్పణముగా జేయుచున్న వాడే జ్ఞాని స్థితప్రజ్ఞుడు గావున ఫలాశను త్యజించి కర్మలను జేయుటయే బ్రహ్మప్రాప్తికి కారణమగును. భారతమందు తులాధారుడు జాజలికి నిష్కామకర్మయోగమున్ను బ్రహ్మైక్యజ్ఞానయోగమున్ను సాంఖ్యయోగమున్ను ధర్మతత్త్వమును వాక్కు మనస్సులకు ప్రాధాన్యములను నిర్దేశించినట్లే యీవాక్కు మనస్సులకంటె ముందుగ గర్మల సైతము ప్రధానములుగ నిర్దేశించెను. కావున అతడు జీవన్ముక్తుడనగ స్థితప్రజ్ఞుడతడు తనంతనే స్వయం ప్రకాశుడు గావున కర్మలను వదలివేయుదునని వ్యర్థమగు భ్రమలలోబడక స్థితప్రజ్ఞుడైన జీవన్ముక్తివలె బుద్ధి నిశ్చలతత్వము నిల్పి బుద్ధిసామ్యమున నిల్పి స్వధర్మానుసారముగ ప్రాప్తములయిన సర్వసంసారికకర్మలను జేయుము.

అనుదానికంటె ఆతనికి విశేషముగ నుపదేసింపవలసిన యావశ్యకతయుండదు. అయిన నీసామ్యబుద్ధిరూపమగు యోగమందరకు నొకజన్మమునందే ప్రాప్తమగుటకు శక్యముకానేరదు. కావున సామాన్యజనులకొరకు స్థితప్రజ్ఞునియొక్క ప్రవర్తనము యింకను కొంత పరీక్షింపవలయునని పైన చెప్పబడియే యున్నది. కాన సర్వభూతములయందు నొకయాత్మయే కలదని తన్ను తా దెలిసికొనుటయే దీనికి శ్రేయస్కరమగు విషయము గావున గీతయందు కర్మయోగమనే నొకతత్వమునే యుపదేశించిరి. కాని పూర్వమైన సామ్యబుద్ధియే సదాచరణమునకు బీజమైనది. కావున సర్వభూతములయందు నొకటే యాత్మ. కాని "సర్వంఖల్విదంబ్రహ్మ" అను నద్వైతబుద్ధితో బరోపకారముతో జేయుటకు బ్రవృత్తులైనవారికి యీశంకయే యుండగూడదు. సర్వభూతాత్మైక్యబుద్ధిచే నిష్పన్నమగు సర్వభూతహితముయొక్క యీఅధ్యాత్మతత్వము నొప్పియుండును. కావున సూర్యుడు ప్రకాశము నిచ్చుటకు సూర్యుని కెట్లు స్వభావమై యున్నదో సర్వభూతాత్మైక్యరూపమగు బ్రహ్మజ్ఞానముచే మనస్సున పూర్ణమగు జ్ఞానము పరిణమించినందున యీసాధువులకు దేహస్వభావములై పోవును. కావున దేహస్వభావ మీరీతిగ పరిణమించెనేని సూర్యుడితరపదార్థములను మరియు ప్రకాశింపజేయుమనే స్వయముగ ప్రకాశించునటుల స్వయముగ సిద్ధములగును గావున బ్రహ్మాత్మైక్యబుద్ధితో సాధువులు తమ యుద్యోగమును మానకయేయుందురు. మరియు సమయమువచ్చెనేని దేహమును వదలుటకునైతము వెనుకదీయరు. కాని స్వార్థపదార్థములను భిన్నములుగా నెన్ని వానినితక్కెడలో బెట్టి పిదప వాల్లుయేమూలకు వంగునో చూచి అనగ వ్యవహారసమాధులు సమానముగచూచి- ధర్మాధర్మములను విచారించుటను ఆత్మానాత్మవివేకము విచారించుటను నేర్చుకొనినవారికి తీవ్రమైనలోకకళ్యాణేశ్చ పుట్టుట కెప్పుడును వీలులేదు. కావున సర్వభూతహితముయొక్క తత్వము భగవద్గీతకు సమ్మతమైనది. గావున వ్యాసులువారు దానియందున్న రహస్యమును వ్యాపకమైన అర్థమును స్పష్టము జేసిరి. యిందుకు వుదహరణము వుపనిషత్తులయందు గీతలయందును సంక్షేపముగ జేర్పబడిన యాత్మానుభవమును- యీబ్రహ్మతత్వమేయని వుదహరించియున్నారు. గావున బృహస్పతి యుధిష్ఠిరునకు జెప్పెను. భారతం శాంతి నతత్పరస్యసందధ్యాత్ప్రతికూలం యదాత్మనః॥ అనునీశ్లోకము విదురునీతియందు గూడా చెప్పబడినది.

ఉద్యోగపర్వమందు శాంతిపర్వమందు మరల విదురుడీతత్త్వమునే యుధిష్ఠిరునకు జెప్పెను. కాని లోకులకు ఇది దుఃఖమునిచ్చునదిగాదు. కారణమేమియనగ నీకు నేవిదుఃఖకరములగుచున్నదో లోకులకు అవి దుఃఖాకారములగుననునది యీ ఆత్మనిర్ణయములో నొక భాగము నీకేది సుఖకరమని తోచునో యదియే లోకులకును సుఖకరమగును. కావున, లోకులకు సుఖకరములగు విధమున వర్తిల్లుమని దానినుండి నిశ్చయాత్మకమైన యనుమానము వెలువడదని యెవరికి నెప్పటికిని దీర్ఘశంక గలుగకపోదు. కావున భీష్ముడు యుధిష్ఠిరునకు ధర్మలక్షణములను చెప్పుచు నింతకంటె బాగుగ వివరించెదరు. శ్రుతి॥ తస్మాద్ధర్మ ప్రధానేన, భవితవ్యం యతాత్మనా తథాచ సర్వభూతేషు వర్తితవ్యం యథాత్మని॥ శాంతిపర్వం॥ అని ఇంద్రియములు నిగ్రహించి ధర్మానుసారముగ నుండవలయును. మరియును తన యందువలెనె సర్వభూతముల యందు బ్రవర్తింపవలయునని విదురుడు చెప్పెను. కారణమేమనగ శ్రుతి॥ సుకాను ప్రశ్నలో వ్యాసులు యోవానాత్మని వేదాత్మాతాదానాత్మాపరాత్మనియ ఏవం సతతం వేద సోమృతత్వాయకల్పతే॥ అనగ, తనయొక్క శరీరమునం దెంతయంత యాత్మయున్నదో యంతయాత్మయే యితరుని శరీరమందును కలదు. దీని నెప్పుడెవడు తెలిసికొనుచున్నాడో వాడె అమృతతత్త్వమును (అనగ) మోక్షమును నొందుటకు సమర్థుడగును అని చెప్పిరి. బుద్ధుడు ఆత్మయున్నదని యొప్పుకొనువాడు గాడు. యెప్పటికి ఆత్మవిచార మను యల్లరిలోపడకూడదని యాతడు స్పష్టముగ వక్కాణించే యుండెను గావున యీ మార్గమును యీతత్త్వమును ధృతరాష్ట్రునకు విదురుడు చెప్పినవెంటనే యుద్యోగపర్వమునందు శ్రీకృష్ణుండు యుధిష్ఠిరునకు బ్రహ్మైక్యజ్ఞానము చెప్పెను. గీత॥ ౧౮-౬౬-సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజ అహంత్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మాశుచః॥ అని యున్నది. సర్వభూతాత్మైక్యరూపమగు నిష్కామబుద్ధియే కర్మయోగమునకును మోక్షమునకును మూలమగుటచే నీపరిశుద్ధబుద్ధి బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే నెట్లు ప్రాప్తమగునదియు నీ పరిశుద్ధబుద్ధిచే ప్రతిమనుజుడు సర్వధర్మానుసారములుగ ప్రాప్తములైన కర్తవ్యముల నామరణాంతమేల చేయవలసినదియు యింతపర్యంతము అధ్యాత్మదృష్టిచే విచారింపబడినది. కాని భగవద్గీతయందు ప్రతిపాద్యమైన విషయము అంతమాత్రముచే బూర్ణమగు కానేరదు. కారణ మేమియనగ బ్రహ్మాత్మై

క్యజ్ఞాన మనునదియే నిజము, సత్యము, సాధ్యము, నగుటచే దానివంటివి పవిత్రమగు మరియొకవస్తువు జగత్తున లేదు. అను విషయము నిస్సంశయముగ నుండినను యింతవరకు చేసిన విచారణయు తద్వారా సామ్యబుద్ధియు దీనిని సంపాదించుకొనుటకు జెప్పబడిన మార్గమును బుద్ధిగమ్యములగుటచే వానిని పూర్ణము నావరించువట్టి తీవ్రబుద్ధిని ప్రతిమనుజుడు యెచ్చోటనుండి గైకొనిరావలయును. మరియు బుద్ధితీవ్రతలేనివా డన్నివిధములచేతను మునిగిపోయె వని తాత్పర్యమా అనుశంక సామాన్యజనులకు గలుగుచున్నది. ఈశంకయు యుక్తముగనే యున్నది. గొప్పగొప్ప జ్ఞానులు సైతము వినాసియు నామరూపాత్మకమగు మాయచే నాశ్ఛాదింపబడిన యమృతస్వరూపమగు పరబ్రహ్మము తానే నేతి నేతి అని చెప్పి యూరకుందురేని పిదప మనవంటి సామాన్యుల కది యెట్లు తెలియును. కావున నీగహనమైన బ్రహ్మజ్ఞానము మాయొక్క అల్పగ్రాహకశక్తి కధీనమగుట కేమైన సులభమార్గము కలదా యని యెవ్వరైన నడిగినను దోషమేమి. ఆత్మ యనగా బ్రహ్మమును యాశ్చర్యచకితులై వర్ణించువారు వినువారు ననేకు లుండినను అది యేరికిని దెలియదని గీతలయందును కఠోపనిషత్తుయందును జెప్పబడినది. ఈవిషయమై శృతియందు యొకకధ కలదు. అ దెట్లనిన మహానుభావా బ్రహ్మజ్ఞానము నాకు నుపదేశింపుమని భాష్కలుడు బాహ్వ్యుడను వాని నడుగ నత డేమియుం జెప్పక యూరకుండెను. భాష్కలుడు మరల నట్లే యడిగెను. కాని యెప్పటికిని బాహ్వ్యుడు పూరకయుండెను. ఇట్టుల నాలుగైదుమూరులు అడిగినను నేమియు జెప్పక తుదకు ఓరీ నీప్రశ్నకు సమాధానము నేనింతవరకు నొకవిధముగనే చెప్పుచున్నాను. నీకది తెలియలేదు. నేనేమి చేయగలవాడను బ్రహ్మస్వరూప మేవిధమునను సాధ్యము కానేరదు. మాటలాడక కూర్చుండుట యనునదియే బ్రహ్మవేత్తలకుల క్షణమని యెరింగితివా యని బాస్కలుడు బాహుళ్యు నడిగెను. కావున నోరుమూసుకొని చెప్పుటకు సాధ్యమగునదియు కనుదోయి మూసికొనినపిదప దెలియునదియు నని యిందలి సారాంశము దృశ్యసృష్టి విలక్షణ మనిర్వాచ్యము అచింత్యము నగు నీపరబ్రహ్మమును సామాన్యబుద్ధిగల మనుష్యులు యెట్లు తెలిసికొందురు. తద్వారాసామాన్యవస్థయు సద్గతియు నెట్లు కలుగును. సర్వభూతములయందును నొకయాత్మయే యను పరమేశ్వరస్వరూపముయొక్క యనుభవాత్మకమగు యదార్థము

నగు జ్ఞానము కలిగి మనుజు లెల్లవారికిని పూర్ణమగు యున్నతస్థితి సంభవించుటకు తీవ్రమగు బుద్ధిదక్క మరియొకమార్గ మేమియు లేనియెడల జగత్తునందున్న లక్షలకొలది మనుజులు బ్రహ్మప్రాప్తిని గురించి యాశనైన జెందక స్వస్థముగ కూర్చుండవలసివచ్చును. కారణ మేమియనగ బుద్ధిమంతులగువారు మనుజులు కొద్దిమందిగనే యుందురు. బుద్ధిమంతులు చెప్పినదానిపై విశ్వాసముంచిన కార్యము నిర్వహించుననుకొన్నను బుద్ధిమంతులలోను మతభేదములు స్పష్టముగ గాన్పించుచున్నవి. ఇంతియేకాక విశ్వాసముంచినయెడల కార్యము నెరవేరునని చెప్పెను. కాన జ్ఞానమంతయు బుద్ధిచేతనె ప్రాప్తమగును. దానికి మరొక ఇతిహాస మక్కరలేదు. శ్వేతకేతువునకు తండ్రి మర్రికాయను దెచ్చి దానిలో నేమియున్నదో చూడుమని చెప్పెను. శ్వేతకేతువు అపుడును పగలగొట్టి చూచి లోపల చిన్నచిన్న పెక్కు బీజములున్నవని చెప్పెను. వానియందలి ఒక బీజమును గైకొని దానిని పగలగొట్టి చూచి లోపల నేమియున్నదో చెప్పుమని తండ్రి చెప్పగా శ్వేతకేతువు వానిలో నొకబీజమును పగిల్చి చూచి లోపల నేమియు కాన్పింపలేదనెను. పిదప తండ్రి ఓరీ లోపల నీకు కాన్పింపనిదాని నుండియే యీవటమను గొప్పవృక్షము పుట్టియున్నదని చెప్పి తుదకు శ్రద్ధత్స్వ—దీనిమీద విశ్వాస ముంచుము. అనగ విషయమును విన్న మాత్రమున నోటితోమాత్ర మగునని చెప్పక యీతత్వమును హృదయములో నుంచుకొని నీయొక్క యాచరణమునందు ప్రవేశపెట్టుమని తండ్రి యతని కుపదేశించినట్లు చాందగోపనిషత్తునందు జెప్పబడెను. సూర్యుడు రేపుప్రాతః కాలమునందు వుదయించునని నిశ్చయాత్మకములగు జ్ఞానము గలుగుటకు సైతము నమ్మక మావశ్యకమైనదో సర్వసృష్టికిని మొట్టమొదట నుండునట్టి మూలతత్వము అనాదిగ అనంతముగ నున్నదని పూర్ణముగ నెరుగుటకు సర్వకర్తత్వముగను సర్వజ్ఞత్వముగను స్వతంత్రముగను చైతన్యరూపన్యముగ నున్నదని పూర్ణముగ నెరుగుటకు బుద్ధియను యిరుకుదారిగుండ శక్యమైనంతదూరము పోయినపిదప నాదారి ననుసరించియైనను దానికంటె పరమందైనను కొంత నమ్మకమును ప్రేమయు ప్రేమయనెడు కాలిత్రోవనె వెళ్ళవలయుననునది నిర్వివాదమై యున్నది. మరియు! గీత॥ అచింత్యాఃఖలుయే భావాః నతాంస్తర్కేణ చింతయేత్॥ అని యింద్రియాతీతములగుటచే నేపదార్థముల చింతించుట సాధ్యము గానేరదో వానియొక్క స్వరూపనిర్ణయము కేవల తర్కమూల

మునేనే చేయగూడదని పూర్వమునందు చెప్పినరీతిన నధ్యాత్మశాస్త్రమునందును సిద్ధాంతము చేయబడినది. నిర్గుణపరబ్రహ్మము సామాన్యమనుజులు దెలిసికొనుట కష్టమనునది మాత్రమే యాటంకమైనయెడల విశ్వాసముచే బోగొట్టవచ్చును. ఎట్లనిన యీప్రకారముగ బ్రహ్మ మెట్లున్నదనిన యెవరైన యడిగినయెడల నిర్గుణముగ నున్నాడనియు నుత్తరమిచ్చుట కభ్యంతరమేమి. అది నిర్గుణముగ నున్నదా లేదా యని పూర్తిగా బరిశీలించి దానియొక్క సాధక, బాధక, ప్రమాణములను విచారించునంత బుద్ధి సామాన్యజనులకు లేకపోయినను నమ్మకమను మనోధర్మము కేవల మహాబుద్ధిమంతులగు పురుషులకే లభ్యమగును. నమ్మకము మనోధర్మము; నియమము లేదు. కేవల అజ్ఞానులకు సైతము నమ్మకముండకపోదు. మరియు నమ్మకముచే నజ్ఞానికి తన వ్యవహారములగుటకు నేమియు నభ్యంతరము లేదు. మోక్షధర్మము యొక్క యితిహాసములు బాగుగ విచారించినయెడల జ్ఞానబ్రహ్మస్వరూప విషయమై చర్చజేసి యది నిర్గుణమని నిశ్చయింపకమునుపే సృష్టికి మూలకారణమనియు సృష్టియందున్న నశ్వరములున్ను అనిత్యములయిన పదార్థములకంటె విలక్షణమైనదియు నొకానొక పదార్థము అనాద్యంతము అమృతము స్వతంత్రము సర్వశక్తియుతము సర్వజ్ఞము సర్వవ్యాపియు నయిన తత్వమని తన నమ్మకముచేతనే తెలిసికొని యాబ్రహ్మమేదో యొకరూపముచే యుపాసనచేయుచున్నయెడల గన్పట్టుచున్నది. ఈజ్ఞానమునకు నుపపత్తియాసమయమునం దతనికి సాధ్యముకానిమాట సత్యమే. కాని యాధిభౌతశాస్త్రమునందు సైతము మొదట ననుభవము ననంతరము దానికి నుపపత్తియు ననియే క్రమము. ఉదాహరణము భాస్కరాచార్యులవారు కీ పృథివియొక్కయు తుదకు న్యూటననువానికి సమస్తము నగుప్రపంచము నందలి వస్తువులగురుత్వాకర్షణముయొక్కయు కల్పనతోచుటకు మున్నె వృక్షమునుండిపండు క్రిందికి జారిపడునను విషయము యెల్లవారికి తెలిసినదియే అధ్యాత్మశాస్త్రమునకును యీన్యాయమే వర్తించును. నమ్మకము ప్రాప్తమైన జ్ఞానమును పరిశీలించి దానికి నుపపత్తిని జేర్చుకొనుట బుద్ధియొక్క కార్యమే కాని సర్వదా యోగ్యమయిన యుపపత్తి చెప్పలేకపోయినంతమాత్రముచేతనె నమ్మకముచే ప్రాప్తమైన జ్ఞానము భ్రమయే యనుటకు సాధ్యము కాదు. భక్తిఅనగ ॥ సా భక్తి రక్తి రీశ్వరె ॥ అని యీశ్వరుని యందలి నిరతిశయమగు ప్రేమనే భక్తియని చెప్పుచున్నారని భక్తిలక్షణము శాండిల్య

సూత్రములయందు వ్రాయబడినది. పరమనగ, కేవలము నిరతిశయము నను నదియే కాక నిర్హేతుకమనియు నర్థమే కాన, ఆయసుర క్తి నిష్కామముగను నిరంతరముగ నుండవలయును. శ్రుతి॥ అహైతుక్య వ్యవహితాయాభ క్తిః। పురుషో త్తమే అని భాగవత పురాణమునందు చెప్పబడినది. కారణమేమి యనగ, ఓపరమేశ్వరా నాకది కావలయు నీకు కావలయునని ప్రార్థింపుచుండు భ క్తి సహేతుకమగును. కావున, కామ్యములగు యజ్ఞయాగాదికర్మలవలె దీనికి కొన్ని హంశముల నెందైనను క్రియాస్వరూపము సంభవించును.

మహాఋషులు యెట్లుచెప్పిరి. అనగ, ఆత్మస్వరూపమును దెలియజెప్పిరి. పంచకోశములలో అన్నమయకోశమునకు వ్యతిరి క్తమగు, ప్రాణాదికోశములును, సూక్ష్మేంద్రియములును, పంచతన్మాత్రలును, ననువానిని వేదాంతులు లింగశరీరమనియును సూక్ష్మశరీరమనియును చెప్పుచున్నారు. కాని, యొక యాత్మకు వేర్వేరు యోనులయందు జన్మ మెటులగలిగెనను ప్రశ్నకు బుద్ధికి ననేకభాగములు గలుగుటవలన నెట్లుగలిగెనని, సాంఖ్యులు చెప్పిన సమాధానమునకు మారుగ, ఇదంతయు కర్మవిపాకము, కర్మఫలము యొక్క ఫలమని వేదాంతులు చెప్పుచున్నారు. ఈకర్మ లింగశరీరముయొక్క ఆశ్రయముచేత ఆధారముచేత నిలుచున్నది. మరియు నాత్మ స్థూలదేహమును విసర్జించి యేగుచుండెనేని యీకర్మయును లింగశరీరముద్వారా దానితోనే పోవును. ఈఆత్మను మరల, వేర్వేరు జన్మముల నెత్తునటుల చేయునని గీతలయందు వేదాంత శాస్త్రములయందు, యుపనిషత్తులయందును, స్పష్టముగ జెప్పబడినది. కావున నామరూపాత్మకములగు జనన మరణములను బొందుతూ యెత్తుచు నిత్యమైన పరమాత్మ స్వరూపము నొందుటకు బంధరహితమైన మోక్షమును సంపాదించుకొనుటకు పిండమందుండు 'నాత్మ ఆటంకమేమనిన యోచించునప్పుడు లింగశరీరమును లింగశరీరమనే క ర్తను విచారింపవలసివచ్చును. ఈరెంటిలోను అధ్యాత్మ విచారణయందు సాంఖ్యదృష్టిచేతను యోగదృష్టిచేతను, ఆత్మానాత్మ వివేకజ్ఞానదృష్టిచేతను, లింగశరీరమును బూర్వమువలెనే విచారించుటచే దానిని మరల విచారించుట ననవసరము. ఏకర్మమునందుండి బ్రహ్మజ్ఞానము లేకపోవుటయేగాక అనేకజన్మములనెడి సుడిలో నాత్మబడవలసివచ్చునో యాకర్మయొక్క స్వరూపవెట్టిదియైనను, అందుండి తప్పించుకొని, యాత్మయమృతత్వము నొందుటకు మనుజుడీజగంబున

నెటుల పరివర్తింపవలసినదియు తన్నుతా దెలియునదియు ఈఘట్టముల యందు వివరింపబడియున్నది.

మానవుడు సంసారదుఃఖమునుండి, విడువబడిన వాడగువరకును నెప్పుడైనను తా నొనరించు పుణ్యము తనఫలము అన తనకోరిక ప్రకారము ఫలము నిచ్చునట్లుగ మార్గము నాలోచించుచుండును. కాన, తన పుణ్యఫలము ఏఫలము నిమిత్తమై స్థిరపడియుండునో—ఆఫలమునే ప్రాప్తమగును. అంతేమతిస్సాగతిః॥ యనునట్లు దేహాంతమున నేకోరికగలదో ఆకోరిక ప్రకారమే- ప్రాప్తమగునని భారతమునందు పరాశరగీతలలో చెప్పబడియున్నది. అట్లనే సంచిత పాపకర్మ సహితము తనబలము నిచ్చువరకు- మనస్సు నిలచియేయుండును. సంచిత కర్మభోగము ఒక్కజన్మమునందే సరికాక పోవుటచేత నీసంచితకర్మలలో బ్రారబ్ధకార్యములని కొన్ని తప్పక మిగిలేయుండును. మరియు యీజన్మమందు జేయబడు కర్మలన్నియు పూర్వోక్తమగు యుక్తిచే జేయబడినను మిగిలిన యప్రారబ్ధకార్యము లన్నియు కొన్ని తప్పక మిగిలియే యుండును. యీకార్యములను భోగించుటకు మరల జన్మమెత్తక తప్పదు. కావున, పూర్వోక్త మీమాంసకులయొక్క- సులభముగాయుండు మోక్షయుక్తి యసత్యమనియు, భ్రాంతిమూలకములని, వేదాంతుల సిద్ధాంతమే యుపనిషత్తునందును కర్మబంధమునుండి వదలించుకొనుటకు ఈమార్గము చెప్పబడలేదు. కేవలము తర్కములమీదనే చెప్పబడియున్నది. ఆతర్కమైనను దుదవరకు స్థిరముగా నుండలేదు-కర్మచేత, కర్మనుండి విముక్తుడగుట- సిద్ధాంతము. ఎట్లనగ గ్రుడ్డివానికి గుడ్డివాడు దారిజూపి తరింపుజేయు ఆశవలె వ్యర్థమని- సారాంశము. అటులేయగునుగాక. కారణమేమనగ, ప్రారబ్ధములగు కర్మఫలమును అనుభవింపదగిన యిప్పటికిన్ని కొన్ని మిగిలేయుండుటయే గాక కర్మను వదలివేయుట యనే ద్దేశ్యము- బ్రహ్మజ్ఞానులు యీయుక్తిని విశ్వసింపక విరాగముచే నిఖలకర్మలను త్యజించి నిరుద్యోగిగ కూర్చుండుటచే గర్మబాధములు వదలిపోవునని వచించిరిమేని, యీరీతిగ గానేరదనే యనుమానము. కారణమేమనగ, ప్రారబ్ధములగు కర్మఫలము లనుభవింపదగిన విప్పటికిని కొన్ని మిగిలేయుండుటయేకాక కర్మను వదలివేయుట- అనామకము- యేలనగ- నిష్కామకర్మ చేయుట యుచితము. అందువలన మోక్షప్రాప్తి కారణమగును. మోక్షప్రాప్తియుకూడా- భ్రాంతికారణము కొందరు వేదాంతుల

యొక్క సిద్ధాంతము. ఏయుపనిషత్తులయందును కర్మ-నిష్కామయా చేయు నెడల మోక్షప్రాప్తికి కారణమని చెప్పుచున్నవి గావున, కర్మబంధకములు జన్మకారణములు గాన జన్మమెత్తక తీరదని, శాస్త్రములు-యుపనిషత్తులు-మహాఋషులు చెప్పుచున్నారు గనుక, తప్పదు. ఇంతియేకాక దేహమున్నం తవరకును శ్వాసనిశ్వాసములుగాని లేక శయనించి నిద్రించునప్పుడుగాని, కూర్చుండునప్పుడుగాని మొదలగు కర్మలు జరుగుతునేయున్నవి. అందుచేత సర్వకర్మలను వదలవలయు ననేవృత్తికూడా వదలవలయును. ఏమనగ యీ జగత్తునందు యెవరైనను ఒకక్షణమైనను గర్మ వదలలేదనియు గీతాశాస్త్రములలో చెప్పియున్నది. కర్మ మంచిదిమైనను చెడ్డదిమైనను దానిఫలమును ననుభవించు భోగించుటకు మనుష్యు డేజన్మమున్నైనను యెత్తుటకు సిద్ధముగ నుండవలయును. కర్మజన్మములు అనాదియగుటచేత, అజన్మ కర్మలయొక్క అఖండవ్యాపారికము నందు ఆపరమేశ్వరుడైనను స్వతంత్రించి చెప్పలేడు. కావున, సర్వకర్మలను త్యజించుట శక్యముగాదు. ఎందుచేతననగ, ప్రారబ్ధ కర్మము యనుభయము తప్పదు. ప్రారబ్ధక్షయాంతమువరకున్న- గాన జ్ఞాని-నిష్కామకర్మ చేయుచునే యుండవలయును. ఉన్నంతలో- క్రమక్రమముగ-కర్మవిముక్తి క్రమముగా కర్మలను త్యజించుట శక్యముగాదు. మరియు, కొం దరు వేదాంతశాస్త్ర మీమాంసకులు- కొన్నికర్మలను ద్యజించి, కొన్నికర్మలు జేయుటచే గర్మబంధమునుండి విమోచనము కానేరదని సిద్ధించినపిదప కర్మాత్మకమగు నామరూపములను విశ్వమనే చక్రమునుండి విముక్తుడై యాశిం సుమారచక్రమునకు ఆధారభూతమును నగు అమృతమును నాశనము లేనిది యు నగుతత్వములలో గలసిపోవలయునను మనుష్యునికి స్వాభావికము నెర వేరుటకు మార్గము ఏదియనగ, ప్రశ్నకు చోటుయున్నది. ఇందునుగురించి వేదములలోను స్మృతులలోను గీతలలోను లౌకికములగు యజ్ఞయాగాదులు ను చేయుటకును మొదలైన సాధనములు చెప్పబడినవి. మోక్షసాధనదృష్టిచేత నవన్నియు క్రిందిమెట్టుననున్న యేయగును. కారణమేమియనగ, యజ్ఞయాగా ది పుణ్యకర్మలచే స్వర్గప్రాప్తియైనను పుణ్యకర్మఫలము సమాప్తమైనపిదప చిరకాలమునకైనను యెప్పుడో యొకప్పుడైనను క్రిందనున్న కర్మభూమియందు పడితీరవలయును. అనగ, మాతృగర్భమందు బిందురూపంబున అవ్యక్తనామ రూపాత్మకమైన మర్త్యలోకంబునకు వచ్చును. అనగ, జన్మకువచ్చును- తప్ప

దుగాను- ...కముగ భారతమునందు గీతలయందు స్మృతులయందును చెప్పబడును. ఇందువలన-కర్మయను పట్టకారునుండి పూర్తిగవిముక్తుడై అమృతతత్వమునందు గలసిపోవుటకును అనృతజడదుఃఖాత్మకములైన జననమరణ రూపకమగు స్థిరమైన కల్లోలమును- శాంతిజేయుటకును కామ్యకర్మమార్గము తగుమైన మార్గము కానేరదని స్పష్టముగా గన్పట్టుచున్నది. ఈజననమరణ ప్రవాహకల్లోలమును శాంతిజేయుటకు మోక్షమును జెందుటకు నధ్యాత్మ శాస్త్రానుసారముగా బ్రహ్మజ్ఞానమనునది యొక్కటియేమార్గము. జ్ఞానమన గా వ్యావహారికజ్ఞానము లేక నామరూపాత్మకమగు సృష్టిశాస్త్రముయొక్క- జ్ఞానము సర్వేంద్రియ సమన్వితమైన వ్యవహారికంబైన జ్ఞాతయైన జీవాత్మ- సర్వవేదశాస్త్రవ్యవహార జ్ఞానము గావున ఈజ్ఞానమే బ్రహ్మాత్మైక్యజ్ఞానమె యని యర్థము. దీనినే జ్ఞానము యెరుక విద్య బ్రహ్మవిద్య బ్రహ్మజ్ఞానమని యెదరు. మరియు శృతి॥ కర్మణాబద్యతేజంతుః విద్యయాచప్రముచ్యతే॥ అను నట్లు మానవుడు కర్మచే బద్ధుడగుచున్నాడు. అనగ బ్రహ్మవిద్యచే విముక్తు డగుచున్నాడని గీతాశ్లోకమునందు చెప్పబడినది కావున, విద్యాశబ్దమునకు- బ్రహ్మవిద్యాయను జ్ఞానమను నామధేయం గావున విద్యశబ్దమున కీబ్రహ్మైక్య జ్ఞానమైన నర్థమే నిశ్చయమైయున్నది- కాబట్టి గీత॥ జ్ఞానాగ్ని సర్వకర్మాణి భస్మసాత్కురుతేర్జున జ్ఞానారూపమగు నగ్నిచే నిఖిలకర్మలు భస్మములగు చున్నవి. అని భగవంతునిచే నర్జునునకు జెప్పబడినది. గీత॥ బీజాన్యగ్న్యుపద గ్ధానినరోహంతియధాపునః జ్ఞానదగ్ధైస్తథాక్లేశైర్నాత్మాసంపద్యతేపునః॥ యను న్యాయమున వేచబడిన గింజలేతీరున మొలకలెత్తవో ఆతీరుననే జ్ఞానముచే కర్మలయొక్క దుఃఖములును దగ్ధములగునే, ఆత్మనుజెందవు. ఆత్మసర్వసాక్షి గనుక అంట నేరవు. అని రెండు శ్లోకములయందు జెప్పబడినది. ఉపనిష త్తులయందుల నిటులనే॥ శృతి॥ యఏవంవేదాహం బ్రహ్మాస్మీతిస ఇతంసర్వం భవతి! నేనే బ్రహ్మననియెడు తెలివి తెలిపెనో నెవడు తెలిసికొనుచున్నాడో వాడె అమృతస్వరూపమగు బ్రహ్మమగుచున్నాడు. బృహదారణ్యోపనిషత్తు నందును చెప్పియున్నది. తామరాకునకుదకమంటనటు లెవరికిఁ బ్రహ్మజ్ఞాన ముగల్గినదో వారిని కర్మదోషము లంటనేరవు. అని ఛాందగోపనిషత్తు లో చెప్పియున్నది. ౪-౧౪-౩౭ బ్రహ్మమును దెలిసికొనినవారికి మోక్షు ప్రాప్తియగును. తెత్తిరీయతిమందు ౨-౧-౭ సర్వము నాత్మసుయముగ నున్న

దని యెవడు తెలిసికొనునో వానికి పాపబాధ లేదు. బృ-౪-౪-౨౩ జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః॥ పరబ్రహ్మజ్ఞానము గలిగినపిదప సర్వకర్మ పాశములయందుండియు, విముక్తుడగును. శ్వే॥ గీ-౧౩-౬ ౧౩ "క్షీయంతే యాస్యకర్మాణితస్మిన్ దృష్టే పరావరే" పరబ్రహ్మజ్ఞానోత్పత్తైనపిదప వాని యొక్క సర్వకర్మములు నశించును. ముండకోపనిషత్ ౨ ౨-౮ "విద్యయా మృతమశ్నుతే" విద్యచే నమృతతత్వము సిద్ధించును. ఈశావాస్యోపనిషత్ ౧౧ మైత్రేయోపనిషత్తు ౭-౯ "తమేవవిదిత్వాతి మృత్యుమేతినాన్యః పంథావిద్యతేయనాయ" పరమాత్మను దెలసుకొనినయెడల తానే పరమాత్మ యగును. దీనికంటె మోక్షప్రాప్తికి వేరుమార్గము లేదు. శ్వే॥ ౩-౮; ఈ తీరున బ్రహ్మజ్ఞాన మహాత్వమును బ్రతిపాదించు వాక్యము లనేకములున్నవి. మరియు, "శాస్త్రదృష్టం గురోర్వాక్యం తృతీయం ఆత్మనిశ్చయం" యనునది యే దృఢసిద్ధాంతము. కారణమేమనగ నామరూపాత్మకమగు దృశ్యప్రపంచం బునందున్న పదార్థములన్నియు గర్మమయములైనను నీసృష్టికి ఆధారభూత మగును. పరబ్రహ్మముయొక్క లీలావినోదము లేమైనను ఏకర్మయు పరబ్రహ్మ మును బాధింపనేరదు. అన్నివిషయము లొనర్చినను బరబ్రహ్మము నిర్వికారుడై నిర్లిప్తుడై నిర్విశేషుడై నిష్కళంకుడై యున్నాడని స్పష్టముగ గాన్పించుచున్నది. అధ్యాత్మతత్వ శాస్త్రానుసారముగ యీజగమునందుండు పదార్థములన్నియు కర్మ, మాయ, పరబ్రహ్మము నను నీరెండుభాగములుగనే యున్నవని, యీ ఘట ప్రారంభమునందే చెప్పబడియున్నది. కావున, నెవరికైనను మొదటి భాగమునుండి యనగ, కర్మయందుండి విముక్తికాలమని, కోరిక యుండినయెడల వారు రెండవభాగమునందు ననగ, బ్రహ్మస్వరూపమునందు ప్రవేశింపవల యును. ఇందుకు మరియొక మార్గము లేదు. కారణమేమియనగ, మూల కారణమునందు రెండుభాగములుగా నుండుటచే గర్మమునందుండి విముక్తి యైనచో బ్రహ్మస్వరూపముదప్ప, యేదియు నుండనేరదు. బ్రహ్మస్వరూపము యొక్క యీయవస్థ ప్రాప్తమగుటకు బ్రహ్మస్వరూప మేదియో మొదట నిశ్చయముగా దెలియవలయును.

అది తెలియనియెడల శ్రుతి "వినాయకం ప్రకుర్వాణోరచయామాస వానరమ్"- అనునట్లు, ముక్తుడగుటకుమారుగ, వేత్తయగును. కావున, పర బ్రహ్మస్వరూపము యొక్కయు, బ్రహ్మైక్యముయొక్కయు, బ్రహ్మము

యొక్క- అవ్యక్తముయొక్కయు, జ్ఞానముత్పన్నమగునేని దానినే మరణకాలమువరకు "అంతేమతిస్సాగతిః" స్థిరముగ నిలుపవలయును. ఇదియే కర్మపరిపాకమునుండి విముక్తుడౌటకు సత్యముగ ముఖ్యసాధనమై యున్నదని అధ్యాత్మతత్వశాస్త్రమునందు చెప్పుచున్నది. ఎవరు నిష్కామకర్మచేయుచు కర్మలోపము లేదని గర్వము యెవరికిగలదో వారు కర్మపాశమునందుండి విముక్తులగుదురు. గీతాశాస్త్రము చెప్పుచున్నది. కర్మబంధమునుండి విముక్తుడగుటకు, కర్మనువదలుట మార్గముగాదు. బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే బుద్ధిని నిశ్చయపరచుకొని, కోరికలను విడచి- నిష్కాముడై పరమేశ్వరునివలె, బ్రహ్మకర్మ నాచరించుటచే, మోక్షము సులభముగా లభించును. కర్మపరిత్యాగము కేవలము భ్రమ మూలము. (అనగ) బాహ్యసన్యాసము భ్రమకారణము. అంతర సన్యాసము నిష్కామకర్మ గావున, ప్రారబ్ధకర్మ వారికి యనుభవించక తీరదు. ఈప్రకారముగ, కామ్యకర్మ నిష్కామ్యకర్మ యీ రెండువిధములు నామరూపాత్మక ప్రకృతి యధీనమైయున్నది. కామ్యకర్మ మోక్షప్రాప్తికి కారణంబైనదిన్ని-కర్మవిముక్తి యైనదిన్ని- గావున, యీరెండు మార్గములు ప్రవృత్తి మార్గము. కామ్యకర్మ, నివృత్తిమార్గము. నిష్కామకర్మ యీ రెండున్ను ప్రారబ్ధావసాన పర్యంతి మనుష్యము తప్పదుగాని, యీ రెంటికి భేదమేమనగ, బ్రహ్మప్రాప్తికి కారణము నిష్కామనివృత్తి కర్మవిముక్తియున్ను జననమరణ ప్రవాహరూపకమైనటు ప్రవృత్తి కామ్యకర్మమార్గమున్ను నై యున్నది. కాబట్టి, శృతి॥ ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కింకరిష్యతి॥ నిగ్రహము ఏమిచేయును; ప్రాణులు స్వప్రకృత్యమునె జేయుచనుండును. గీత 3-33 మిథ్యైషవ్యవసాయస్తె ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి॥ తనయొక్క ప్రయత్నము వ్యర్థము. ఏమనగ, తనకు అక్కరలేని పనులలోనికే ప్రయత్నమంతయు ప్రకృత్తిలోనికే లాగుచున్నది. గీ- ౧౮ ౫౯- మరియు ౨-౬౦ చూడవలెను. అని భగవానులుచేతను, "బలవానింద్రియగ్రామో విద్వాంసమపికర్షతిః"- మహాబ్రహ్మజ్ఞానినైనను యింద్రియములు యీడ్చుకొని పోవును. మనుశృతి॥ ౨-౨౧౫ యనిమనుశృతి మనువుచేతను జెప్పబడినది. మరియు కర్మవిముక్తియొక్క నిష్కామ్యవృత్తియు నటులనే యున్నది.

కారణమేమియనగ, మనుజునిమనస్సునందున్న సర్వకోరికలును, పూర్వ

జన్మ కర్మమూలముగనే గలుగుచున్నవి. ఆకర్మల నవలంబించిన కారణమున మరియొకకర్మ దానినుండి మరియొక్క కర్మమునకి యంత్రపుసూత్రము వలెను లాగుకొని పోవుచున్నది. కావున, ఈవిధముననే మనుజుడు జనన మరణమనే భవచక్రమనే శింసుమారచక్రమునందు ఉండవలసివచ్చును. కావున వేయేల కర్మయందుండి యావలికి దాటి పోవుటకునై జననమరణ మనే భవసాగరము దాటిపోవుటకునై విముక్తిగలుగుటకునై తాను జేయు నట్టి ప్రయత్నము కర్మయు ననుసరింపరాద విరుద్ధముగా యుండునని చెప్పినను యుక్తముగాయుండును. ఇది సత్యమైన యెడల జ్ఞానము సంపాదించుకొనుటకు నెవ్వరైనను, బాధవిముక్తి గలుగుటకు సద్గురుసాంగత్యము శాస్త్రచింతను స్వానుభముచేతను సాధించవచ్చును.

నామరూపాత్మకమగు సర్వదృశ్యసృష్టికి నేతత్వము ఆధారభూతమైన దో అదియే మానవదేహమైన జడదేహమునందు నాత్మరూపముగ, నివసించి యున్నది. కావున, మనుజుని సంబాధములగు ప్రకృతి వ్యవహారములు దేహ మొ ఆత్మయునను నీరెంటి దృష్టితో యొనరింపవలయునని, అనగ, దేహాత్మలు రెండింటితో సర్వ కర్మకార్యములు యొనరింపవలయును గావున, యీశంక అధ్యాత్మ తత్వశాస్త్రమునందు యున్నది. నాత్మస్వరూపమె బ్రహ్మము. ఏక విధముగానున్నది ఏకమగుటచే ఆపరబ్రహ్మ మెప్పుడును, పరమగుటకు, అనగ, వేరగుటకు రెండవది యగుటకు వీలులేదు. ఎందుచేతననగ, యొక పదార్థము మరియొకపదార్థములో యంటుట కదియొకటియు నిదియొకటియు యనుభేదములు స్థిరముగ నుండవలయును. ప్రకృతియందు నామరూపాత్మక మగు ప్రకృతి కర్మ యనునది మొకటి వేరొక పదార్థముగ నున్నది.

మరియు నీకర్మ నిత్యమైనదియు ఆదిమూలము దన్న పరబ్రహ్మము యొక్క లీలయె. ప్రకృతి నిర్మాయగుటచేతను పరబ్రహ్మముయొక్క యొక భాగ మనగ, పరబ్రహ్మముగాను ఖండాంశ గావున దాని యావరణమును పరబ్రహ్మమనునది యెన్నడును దాస్యము చేసుకొననేరదు. అనగ, రెండవ దానితో సహవాసము చేసుకొననేరదనే విషయమునకు వివాదముగానే యున్నది. ఇంతియేకాక ఏయాత్మ కర్మసృష్టియందలి వ్యావహారముల యొక్క టిగ నొనర్చి సృష్టిజ్ఞానమును బుట్టించుచున్నదో అది కర్మసృష్టికంటె భిన్న ముగ నుండవలయును. అనగా, బ్రహ్మసృష్టియందున్నదే పరబ్రహ్మము. దాని

విచారణ కావలయునని విచారించిన సృష్టికి పూర్వంబు సృష్టికిపరమందు సృష్టి యున్నప్పుడు సృజనలేకయున్న, ప్రాగ్దక్షిణంబుల పశ్చిమోత్తరముల, నాల్గుమూలలమీద నడుమక్రిందను యున్నదిగాబట్టి, పరబ్రహ్మము ఆనిమూలము. ఆపరబ్రహ్మాంశమగునట్టియు, దేహమైనట్టియు, నాత్మయు యీదేహాత్మలు రెండును మొదటినుండియు అనాదులై స్వతంత్రులై కర్మాత్మకమగు ప్రకృత్తికి అధీనములుగావు. అవి నిష్ఫల మగుచున్నవి. పీఠో పరమాత్మ యనంతమునై యున్నది.

ఇంతకంటె మనుష్యునకు నధికముగ పరమాత్మజ్ఞానము గోచరము గానేరదు. కాని యీపరమాత్మ హంశమగు జీహాత్మ అనాదియాదు సస్వరూపుడగుటచేత ఆదికాలము మొదలు ఆదిగ అంత దేహవర్ణగోత్రనామరూపనాఖ్యాగుణధర్మపాపకోటులన్నియు వినాశ మొందుచుండుటచేత వీనిని జూచుచుండు అనాదిసస్వరూపుడైన పరమాత్మ ఈప్రకారముగా మహాఋషులు చెప్పుచున్నారు. అట్టి పరమాత్మ హంశమగు జీవాత్మ అనాదియు అవినాసియు, నిర్గుణము, అకర్తయు నైనను దేహము బుద్ధీంద్రియములనే బంధనములో బడియుండుటచేత అది మనుజునియొక్క మనస్సు యెప్పుడు స్ఫురణమనే సంకల్పమును బుట్టించుచున్నదో అప్పుడు దాని ప్రత్యక్షరూపమగు జ్ఞానమునకు గలుగును. బట్టబైలునందుండు యీవిరియొక్క వేగమేమియు గనబడకున్నను దాని నొక్కకుండయందున దానిపైని గాన్పించుచుండును. ఆప్రకారముగనే అనాది పూర్వజన్మకర్మార్జిత జడదేహముచేతను నింద్రియములచేతను పరమాత్మయొక్క హంశభూతుండగు జీవుడు గీతలయందు ౧౫-౭- బాధింపబడినప్పుడు యీ బద్ధావస్థయందుండిన జీవుని విముక్తునిగ జేయుటకై మోక్షార్థమగు కర్మను జేయుటకు దేహేంద్రియాదులు ప్రవర్తింపుచున్నవి. మరియు దీనినే యీయింద్రియములు చేయు పుణ్యకర్మయె బ్రహ్మకర్మ. బ్రహ్మార్పణముగా జేయునది యీ ఇంద్రియములప్రకృత్తియే. వ్యావహారికదృష్టిచేత ఆత్మయొక్క స్వతంత్రప్రకృత్తియని చెప్పుచున్నారు. వ్యావహారికదృష్టిచే యని చెప్పినందుకు హేతువేమనగ అజ్ఞానావస్థయందు లేక సాత్వికదృష్టిచే నాత్మసంకల్పశూన్యమును యిచ్ఛాశూన్యమును అకర్తయు నగుటచే సర్వకర్తృత్వములు ప్రకృత్తివి గనుకనే యున్నవి. గీతలయందు ౧౩-౨౮ సూత్రభాష్యమందు శాంతిభారతమునందు ౨-౩-౪౦. కాని యీ

కర్మసూత్రము.

మూలప్రకృతి స్వయముగనే మోక్షానుకూలమగు కర్మ యొనర్చునని సాంఖ్యులు వేదాంతులు చెప్పుదురు. కారణ మేమియనగ పరిశుద్ధాత్మ స్వతంత్రప్రకాశముువలన చేయునది మనుష్యుడు ప్రవర్తింపుచున్నాడు. దీనినే నిజమైన యాత్మజ్ఞానమని బ్రహ్మనిష్ఠ యని చెప్పెదరు. ఈప్రకారముగ ఆత్మప్రేరేపణమువలన మనుష్యుడు సంచరించెనేని నతడు తాను జేయు వ్యవహారమంతయు మోక్షానుకూలముగానే యున్నది.

భారతం శాంతి ౩౦౮-౨౩-౩౦ యీసాంఖ్యయందు సూచుము.

శ్లో॥ విశుద్ధధర్మా, శుద్ధేన, బుద్ధేనచ, సబుద్ధిమాన్ విమలాత్మాచభవతి॥ సమేత్యవిమలాత్మనా స్వతంత్రశ్చ స్వతంత్రేణ స్వతంత్రత్వమవాప్నుతే॥ యిత్యాది ప్రమాణములు చెప్పుచున్నవి. స్వతంత్రుడగు నాత్మ మొదటినుండియు నిత్యుడును, శుద్ధుడును, బుద్ధుడును, నిర్మలుండును, స్వతంత్రుడునగు పరమాత్మయందే కీభవించు చుండును. జ్ఞానముచే మోక్షము సిద్ధించుచున్నదని వెనుక చెప్పబడినదానికి విరుద్ధముగనే జడమగు దేహేంద్రియములయొక్క ప్రాకృతధర్మము లనగ కర్మ సృష్టియందుండు ప్రేరణలు ప్రబలమగునేని మనుష్యునకు అధోగతిప్రాప్తి గలుగును. పునర్జన్మస్థితి గలుగును. దేహేంద్రియములను మోక్షానుకూలములగు కర్మలలో బ్రవేశపెట్టి బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే మోక్షమును సంపాదించవలెనని యిచ్ఛగలిగిన శరీరాత్మయొక్క స్వతంత్రశక్తిని మనస్సునందు నిడికొని గీత. ౬-౫ ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ఆత్మైవహ్యాత్మనోబంధు రాత్మైవరిపురాత్మనః॥ యనునట్లు మనుజుడు స్వయముగనే తన్ను తాదెలియవలయును. తనకుతానే అజ్ఞానమున నశించిపోరాదు. కారణ మేమియనగ ప్రతిమనుష్యుడును తానే తనకు బంధువుడును తనకు హితమైనకర్మ తనకుతానే శత్రువై నాశనకర్మ చేయువాడున్నాడు యని ఆత్మ తనయొక్క స్వతంత్రముయొక్క స్వానుభవముచేత తత్వము అర్జుననకు యుపదేశించెను. మరియు నీకారణముచేతనే యోగవాసిష్ఠమందు బ్రహ్మపదమును నిరాకరించి ప్రకృతముయొక్క పౌరుషహంకారముచు చెప[redacted]ను న్నది. యోగవాసిష్ఠమందు ౨-సర్గ-౮-౮. సర్వభూతములయ[redacted]ర మాత్మయే యున్నదనేతత్వమును తాదెలిసికొని యిట్లు ప్ర[redacted]టయే యెల్లప్పుడు ఆచరణమనియు మోక్షాచరణమని చెప్పుదురు. ఈవిధముగ ఆచరించుటచే దేహేంద్రియములు వ్యవహరింపబడుచున్నవి. కావున బద్ధుడగు జీవా

త్మకు స్వతంత్రప్రవృత్తిన దురాచారుడగు మనుష్యునియొక్క అంతఃకరణము మెల్లప్పుడు ఆచరణ చేయుటకు అనుకూలముగా నున్నది. ఆకారణముననే దురాచారుడు దా జేసినదానినిగురించి పశ్చాత్తాపము పొందుచున్నాడు. కాబట్టి సాత్త్వికదృష్టిచే విచారించితిమేని బుద్ధీంద్రియములు జడప్రకృతియొక్క వికారములే యగుటచే అవి కర్మలయొక్క నియమములోనుండి స్వయముగ విముక్తులగుటకు వీలులేదు. కావున బుద్ధియును మనస్సును గర్మానుగతమగు జడప్రకృతియొక్క అవ్యక్తము అసంవేద్యము. తను దానెరుగనిది వికారమేయగును. కావున నది స్వయముగ కర్మయనెడి పట్టుకారునుండి విముక్తము కానేరదు. కావుననే సత్యమగు స్వాతంత్ర్యము ఆత్మకు నెవ్వరు నియ్యనక్కరలేదు. ఎవరును బోగొట్టలేరు. స్వతంత్రమగు స్వయంప్రకాశమగు పరమాత్మయొక్క హంశమగు జీవాత్మబాధమగు దేహములో బడియుండి స్వతంత్రరీతిని ప్రవర్తించును. ఆత్మయొక్క హంశముచేత దేహేంద్రియములకు స్వాతంత్ర్యము గలిగినది.

శృతి॥ ఆత్మనా ఆత్మనా చోద యాత్మానం॥ తాను తన్ను స్వప్రయత్నముచే మంచిమార్గమున బ్రవేశపెట్టుకొనవలయును. అనగ తన్ను దా దెలియవలయును. శృతి॥ ఆత్మా ఆత్మ హి ఆత్మనోగతి తస్మాత్ సంజ్ఞమయత్తణం అస్వం అశ్వం బద్ధ వహాణిజో॥ యని యున్నది. తానే తనకు రాజు అగుటచే తన యాత్మతప్ప తన్ను మరియొక డేదియును తరింపుచేయునది లేదు. ఎట్లనగ ॥వజ్రం వజ్రేన భిద్యతే॥ అనగ వజ్రంచేత వజ్రమునే కోయబడును. కావున నొకరొకడు తన మంచిగుర్రమును తానే స్వాధీనపరచుకొనవలయును. ఆగుర్రమును రౌతు [illegible] స్వాధీనపరచుకొనునట్లు మనల మనమే బాగుగ మనస్సును స్వాధీనపరచుకొనవలయును. కర్మపాశమునుండి విముక్తుడై సర్వభూతములయందు నొకయాత్మయే కలదని యెరుంగుట అధ్యాత్మతత్వశాస్త్రమునందు పూర్ణముగా చెప్పబడియున్నది. కావున మోక్షప్రాప్తికి బ్రహ్మైక్యజ్ఞాన మనునదియే యొక ప్రబలవాక్యము. గీత ౫-౭ సర్వకర్మఫలత్యాగంకురు॥ సర్వకర్మఫలములను వదలుము. అని గీతలు చెప్పుచున్నవి. సంసారచక్రమునందుండినవాడు ముక్తుడౌనని చెప్పవచ్చును. ఈ సిద్ధాంతమే శృతి॥ అపిచేత్ సుదురాచారో భజతే మామనన్యభాక్॥ మిక్కిలి దురాచారుడైనను మనుష్యుడు అనన్యభావముచేత పరమాత్మను లేక పరమే

శ్వరుని సేవించెనేని మోక్షమును బొందును. కావున సగుణోపాసనచే గాని లేక యితరకారణములచే గాని బ్రహ్మము జీవాత్మయు ద్వైతరూపమగు యీరెండు వేరనుసరిచో అప్పుడు జెర మనస్సునందు దేహమాత్రమును లేనివారు నిశ్చయముగ బ్రహ్మరూపులే యగుటచే యిట్టి మనుష్యులు బ్రహ్మప్రాప్తిని మిత్యమై మరియొక ప్రదేశమున కేగవలసిన యవసరము లేదని స్పష్టముగనే కన్పట్టుచున్నది. కావున పరిశుద్ధమగు బ్రహ్మజ్ఞానము పూర్ణము నిష్కామమైనవాడు శ్రుతి॥ తస్యప్రాణాఉత్క్రామంతి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి॥ బ్రహ్మమయునియొక్క ప్రాణము లెక్కడికిపోవు. నతడు నిత్యమైనవాడు బ్రహ్మస్వరూపుడు నట్టి బ్రహ్మమునందే లయమౌను. అని బృహదారణ్యోపనిషత్తునందు చెప్పుచున్నది. శ్రుతి॥ అత్ర బ్రహ్మసమశ్నుతే. ఎచ్చోట నున్నవాడచ్చోటనే యుండి బ్రహ్మైక్యము ననుభవించుచున్నాడు. ॥కఠోపనిషత్తు॥ ౬-౧౪. యని బృహదారణ్యము. ఈ రెండు యుపనిషత్తులయందును జెప్పబడినది. ఈశ్రుతి ఆధారముచేతనే మోక్షముకొరకు గ్రామాంతరమున కేగవలసిన యవసరము లేదని శివగీతలలో చెప్పియున్నది పరమాత్మ ఒకచో నుండునది యు వేరొకచో నుండనిదియు నని చెప్పుటకు సాధ్యముకాదు. చాందగోపనిషత్తునందు ౭-౨౫ ముండకోపనిషత్తు ౩-౨-౧౧. కాని యెప్పుడైనను సంపూర్ణముగ బ్రహ్మైక్యప్రాప్తి కలుగుటకు పరిపూర్ణజ్ఞాని యగువాడనగ ఉత్తమపురుషుడని యున్నది.

ఉత్తరాయణము సూర్యలోకము స్వర్గలోకము మొదలగు మార్గముల యందు వెళ్ళవలయును. "బ్రహ్మవేద బ్రహ్మైవభవతి" బ్రహ్మము నెరింగినవారు ఇహలోకమునందే బ్రహ్మమగుదురు. ముండకోపనిషత్॥ భూతపృథగ్భావమేకస్థమనుపశ్యతి॥ సర్వభూతములయందున్న నానాతత్వరూపమునశించి అవి అంతయు నొవనికి నేకస్థముగ పరమేశ్వరరూపముగ గాన్పింపనారంభమాయెనో గీత ౧౩-౩౦ నతడు బ్రహ్మసంపద్యతే॥ బ్రహ్మమె యగుచున్నాడు. అని పరమజ్ఞానియగు బ్రహ్మవేత్త చెప్పబడుచున్నాడు.

గద్య. ఇతి శ్రీ.................కాట్రావులపల్లి సూర్యనారాయణయోగినీ ప్రణీతంబగు శ్రీమహాఋషినిఘంటితయోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం జన్మసూత్రముకర్మసూత్రము చతుర్థప్రకరణముసమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

ఆత్మయోగము

—: శ్రీశుకమహాఋషి దేవకన్యకలకు ఆత్మయోగము బోధించుట :—

ఆత్మయోగమును దెలియుటకొరకు తపోయోగ మంత్రయోగము మొదలైన యోగములు యెవ్వియనగ హఠయోగప్రదీపిక "భక్తియోగక్రియా యోగ కర్మయోగశ్చ వాయుభిః, లయయోగో మంత్రయోగో హఠయోగో లంబికఏవచ, జ్ఞాన విజ్ఞాన యోగశ్చ రాజయోగశ్చకీర్తితః॥ తుర్యయోగః పూర్ణ బోధో దశమః పరికీర్తితః" ఈదశవిధయోగములలోను రాజయోగము తుర్య యోగము. ఇదే అమనస్క రాజయోగము. భక్తియోగము క్రియాయోగము కర్మయోగము వాయువయోగము లయయోగము మంత్రయోగము హఠ యోగము లంబికయోగము జ్ఞానయోగము విజ్ఞానయోగము రాజయోగశ్చ కీర్తితః యనియున్నవి. కావున, తపోమంత్రయోగాదులచేత జ్ఞానమును కలుగ జేసి ఈజ్ఞానముద్వారా మోక్షమును సంపాదించవచ్చునుగాని, జ్ఞానసాధనము వంటివిగావు. రాజయోగమునందుయుండి జ్ఞానయోగము సాధించవచ్చును. కావున, పైదశవిధయోగములును, జ్ఞానమును నిచ్చునవిగావు. కాబట్టి ప్రత్య క్షా పరోక్షమోక్షైకసాధనం మోక్షమనగ, సంసారబంధ విమోచనమునకు ముఖ్యమైన సాధనం పనిముట్టు యిందుకు దృష్టాంతం తపోమంత్రయోగా దుల వైనయితరసాధనములకంటె సాక్షాత్ మిక్కిలి సమీపమైనది. ఎట్లనిన ఏకారణమువలన అత్రిశ్మృతి॥ పాకస్య వహ్నివద్ జ్ఞానం వినామోక్షనశిధ్యతి॥ కావున, పాకముచేయుటకు వంటచేయుటకు అగ్నిహోత్రమువలె ఆత్మ స్వ రూపయోగజ్ఞానము లేక మోక్షము బంధవిముక్తి గలుగనేరదు. అనగ తన్ను దా దెలియనేరదు. దుఃఖనివృత్తి కలుగనేరదు. ఆయా వేదవిదితములైన కర్మ లకు స్వర్గాదిఫలదాతృత్వాది ధర్మగుణము లనేకములుగా యుండుటవలన ఆకర్మములే జన్మకారణమైన కర్మలు లేక, అజ్ఞానమును నశింపజేయజాలనివి.

గావున, ఆత్మజ్ఞానయోగమువలన ప్రయోజనం బేమనిన, కర్మయోగమునకు
ఆత్మజ్ఞానయోగమునకు, విరోధము లేకపోవుటంజేసి, కర్మజ్ఞానమును నివర్తిం
పజాలదని శ్రుతిస్మృతులుచెప్పుచున్నవి. కాబట్టి, కర్మయోగము యాగాది
రూపమైన క్రియయనగ, యనేక జన్మసంప్రాప్తమైన కర్మ జన్మకారణమైన
కర్మయోగాదిరూపమైు క్రియ అవిరోధితయా అవిద్యాతో దనకు ననగ, ప్రకృ
తికర్మతో కూడుకొని యుండుటచేత అవిద్యా అజ్ఞానమనెడి చీకటిని మళ్ళింప
జేయజాలదనగ, పోగొట్టనేరదు. ఆత్మజ్ఞానమన్ననో ఉశనస్మృతి॥ తేజః-వెలుగు,
తిమిరసంఘవత్ తిమిర-అంధకారముయొక్క, సంఘవత్-రాశివలెనే, అనగ
గుంపువలెనే, అవిద్యాం-అజ్ఞానముచేత, నిహంత్యేన-కొట్టివేయును. ఆత్మ
యోగజ్ఞానము ప్రకృతిజన్యముగాదు. స్వయంప్రకాశరూపముగావున, తేజః
పుంజము తిమిరపుంజములను హరింపుజేయును. అట్లు అవిద్యను హరింపుజే
యును. అనగ, సంవర్తస్మృతి॥ అనేకజన్మ సంప్రాప్తి కర్మజన్మ విదాహినే
జ్ఞానానల ప్రభావేన। తస్మై శ్రీగురువేనమః॥ కావున, గురుముఖ వివేకజ్ఞాన
మనే ప్రకాశముచేత కర్మజన్మ కారణమైన అవిద్యయనే అజ్ఞానము హరించి
పోవును. జ్ఞానోదయము కాగానే చీకటి నశించును.

ఆత్మజ్ఞానముయొక్క తేజంబు ప్రకాశించినతోడనే తనయొక్క మాన
సేంద్రియంబుల చేష్టలన్నియెడ విడచియుండును. ఎట్లనగ, యేనుగు సింహము
స్వప్నమందు గనబడిన భయమునందే నశించును. కావున, సింహము తన
స్వప్నమునందు వచ్చునేమోయని వకకంటినిచూచి కొంచెము తెలివితో ని
ద్రించునుగాని, కేవలము గాఢమైన నిద్రను జెందనేరదు. కాబట్టి, సింహము
స్వప్నమునందు వచ్చునని, బహుజాగ్రత్తతో తనయింద్రియములు చెలించ
కుండగనే యొదిగి, చెదరక యూరకుండును. కావున, సింహమును గన్న
గజముభంగి అవిద్యతో కూడిన దేహేంద్రియములు ఆత్మజ్ఞానోదయము కాగా
నే యింద్రియములయొక్క విషయములయందు బోనీయక షడ్వర్గములను
జయించి, గుర్రముయొక్క కళ్ళెమును బట్టినట్లుగా మనస్సు చెదరనీయక పది
లపరచవలయును. కాబట్టి, ఆత్మ ప్రతిదేహమునందు యుండి, చిన్నాత్మలై
భిన్నుడుగానే యట్లు కనబడుచుండగ, ఆత్మకు ఏకత్వము యెట్లు సంభవించు
ననగ శ్రుతి॥ అజ్ఞానాత్ అవివేకమువల ఆత్మా పరమాత్మ అపరిచ్ఛిన్నఇవ
కప్పుబడినవాడువలెనే దృశ్యతే తోచబడుచున్నాడు. ఆయవివేకమువలన అవి

ద్వయనే అజ్ఞానమువలన వినాశము గలుగుచుండును. శృతి॥ ఏకమేవా ద్వితీయంబ్రహ్మ॥ మనునట్లు తాను ఏకముగా తానొక్కడై ప్రకాశించునప్పుడు అంగీరసస్మృతి॥ మేఘాపాయే- మేఘము వదలిపోయినప్పుడు, అంశుమానివ- సూర్యునివలెనే, స్వయం- తానుగానే ప్రకాశించుచున్నాడు. కావున, అఖండ తేజోమయంబై ప్రకాశించే పరమాత్మ తానొక్కడై వెలుగుచుండగ అవిద్యాజ్ఞానమనే మేఘావరణమనే ప్రకృతి ఆరోపించినది. కావున, యట్లనే అవిద్యాజ్ఞాన ప్రకృతి అధ్యారోపవాదముగ శృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతే॥ యనునట్లుగ, లేనిది యున్నట్లుగా తోచబడినది. ఆరోపితమైనది గావున, ఈఅనాది అవిద్యాజ్ఞానమూల ప్రకృతి ఆదిమధ్యాంతశూన్యమైనట్టి ప్రకృతి ఆదిమధ్యాంత శూన్యరహితమైన అద్వైతాత్మునకు ఆదిమధ్యాంతములు గల్గినావరించెను గాన, వున్నది లేదనియు లేనిదివున్నదని యూహింపవచ్చును. శృతి॥ మూలాభావ ఇదంజ్ఞాతునశరీరం నకిమస్థి॥ శృతి॥ అణినమూలజ్ఞప్తి కళామాత్రశరీరం నాస్థికేవలమ్॥ అణిశూన్యాంబరశూన్యం సర్వనాస్థికేవలమ్॥ లేక భాస్థికేవలం॥ శృతి॥ నిర్మూలమె తథాజ్ఞానశ్చరీరం నాస్థికేవలమ్॥ లేక భాస్థికేవలమ్॥ ఇత్యాదిశృతిప్రమాణంబులు జెప్పుచున్నవి. పరమాత్మయందు వేరుగానుండు అవిద్యాకల్పితములైన యనేకవిధములగు దేహములయొక్క ఆభాసచేత నారోపణచేత కలిగినదేగాని, ఆత్మయోగజ్ఞానాంతరదృష్టిచేత లేదు గాని, వివేకజ్ఞానముచేత నవివేకజ్ఞానమును త్రోయబడిన పక్షమందు పరమాత్మ యొక్కడుగానే యుండును. అవిద్యాజ్ఞానమనే మేఘావరణము వదలిపోగానే సూర్యుడు యెట్లు ప్రకాశించునో అలాగె పరమాత్మ స్వయంప్రకాశంబై తానంతటతానై ప్రకాశించును. కాబట్టి యిప్పుడు ఆత్మయొక్క దేయని తెలియజెప్పితిరిగదా. పరమాత్మను తెలియుజ్ఞానమను మరియొక్క వస్తువయుండగ పరమాత్మ అద్వితీయ పరబ్రహ్మ మెట్లగుననగ శృతి॥ జ్ఞానం, పరమాత్మ స్వరూపమిట్టిదని తెలిసికొను తెలివి.

శృతి॥ సత్యం, జ్ఞానమనంతంబ్రహ్మ.॥

అజ్ఞానకలుషం॥ కర్తృత్వాద్యహంకారాభిమానములచేత కార్యోపాధియై కించజ్ఞుడైన వ్యవహారికుడు పంచవింశతితత్వాత్మకుడు.

కలుషం॥ మలిన, సంసారకారకాజ్ఞానాంధకారం, అవిద్యాజ్ఞానజడమైన జఠరకోశమందు జన్మించుటచేత జీవాత్మను, జ్ఞానాభ్యాసాత్॥ జ్ఞాన- పరమాత్మ

స్వరూపముయొక్క, అభ్యాసాత్ - నిరంతరము చింతచేయుటచేత యెల్లప్పుడు ఆత్మానాత్మ వివేకముచేత మనోమాయాకృత దృక్కులు ఏకముజేసి పరమాత్మయందు లయముచేయుట నిర్మలం కర్తుత్వాద్యహంభావముచేత నేను నీవు భేదభావముచేత దోషరహితమై, కృత్వా- చేసి యనగ, జీవాత్మను పరమాత్మగా తన్ను తానుగా తా దెలసుకొనితానుతానైశృతి॥ జలంకతక రేణువత్॥ జలం-బురదతో కలసిననీరు మలిన సత్వప్రధానమైన అవిద్యతోగూడిన పంచవింశతి తత్వాత్మకమైన కార్యకారణాత్మకమైన క్షేత్రక్షేత్ర ద్వయదోషముతోకూడి జననమరణప్రవాహరూపకమైన అవస్థాత్రయములో జిక్కియున్న అనగ, తన్నుతామరచియున్న తాను దా దెలియక దేహేంద్రియములే తాననుకొనియున్న బురదనీటిని శృతి॥ కతక రేణువత్॥ కతక-చిల్లగింజయొక్క, యిందుపగింజయొక్క రేణువత్-గంధమువలెనే, జ్ఞానం- జ్ఞానము అనగ తెలివి, స్వయమపి- తాను, నసేత్-నశించును, ఆత్మయందు లీనమగును. అనగ, యిందుపగింజయొక్క గంధమువలన నీటియందున్న బురద నశించును తాను దేహేంద్రియములకు వ్యతిరిక్తుడనని, సర్వము నేతీతిమహావాక్యముల చేత శృతి॥ నేతి నేతీతి నేతీతి సేషితం పూర్ణముచ్యతే॥ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం పూర్ణస్యపూర్ణమాదాయపూర్ణమే వావశిష్యతే॥ అని ఇత్యాదిశృతిప్రమాణముల చేత తాను దేహేంద్రియ సమన్వితమైన వ్యవహారికజీవుడనే అవిద్యాజ్ఞానమనే చీకటిని నశింపుచేయునది నేతీతి మహావాక్యమనె యిందుపగింజయొక్క గంధం అనే గురువాక్యం॥ యథాతథా॥

ఈప్రకారముగానే గురువాక్యమనే యిందుప గంధముచేత యనేక జన్మసంప్రాప్తమైన కర్మజన్మనివాహినః॥ అజ్ఞానమూలహరణంజన్మ కర్మనివారణంనానా కర్మవాసనామయంబైనమనస్సుయొక్క మలినము హరించి, పరమాత్మయందు లీనమగు ననగ, బ్రహ్మైక్యభావము పొందును. తన నిజరూపమును తన్ను తా దెలియును. తాను తానైన దేవ నమాత్మ. అట్టి పరమాత్మ యిపుడు స్పష్టముగా గనపడుచున్న నామరూపప్రపంచమంతయు నెల్లవారిచేత వ్యవహరింపబడుచున్న యీమూలం లేని గుర్తెరిగే శరీరమనే సంసారము మిక్కిలి అసత్తని అనగ సత్తుగాదని చెప్పుటకెట్లు నాలోచించవచ్చును. స్వప్నదృష్టాంతరముచేత దీని నసత్యము దెలియజేయుచున్నారు. యెట్లనిన శృతి। అనాత్మదృష్టే అవివేకనిద్రా అహంమమస్వప్నగతిం గతోహం॥

శృతి॥ సంసారస్వప్నతుల్యోహి, రాగద్వేషాదిసంకులః సర్వకాలే సత్యవ ద్భాతి ప్రబోధే సత్యవద్భవేత్ ॥ యని ఇత్యాదిశృతిప్రమాణములు చెప్పు చున్నవి. అనగ కలలో దోచిన శరీర మేలాగో ఆలాగేమూలంలేని యీ గుర్తెరిగి శరీరం ఏమీ లేదని గురువాక్యంచేత నసత్తైన నజ్ఞానము నసించును, కాబట్టి ఎట్లనగ,

రాగద్వేషాదిసంకులః॥ రాగద్వేషాదు లెవ్వియనిన కామ, క్రోధ లోభ, మోహ, మదమాత్సర్యములలో జేరిన దారేషణ, ధనేషణపుత్రేషణముల చేత చిక్కుబడి మెట్టులనిన యేరుగ, యంపలకంపలలో జిక్కునట్లుగ జీవాత్మ తన్ను తామరచి రాగద్వేషాదులతో జిక్కి సంకులః- మిక్కిలి కలతిజెంది అనగ సుఖదుఃఖముల ననుభవించుచు అహంకర్తుత్వాదులతో గూడి యీ షణత్రయములనే బంధకమనే లతలచే చిక్కుబడి ॥సంసారః- జననమరణప్రవాహరూపకమైన సంసారమును ॥స్వకాలే- తన అజ్ఞానకాలమందు అజ్ఞానావస్థయందు బాల్యావస్థయం దనగ, తన్ను దా దెలియకపూర్వమునం దనగ తనకు కారణభూతమైన యవిద్యాజ్ఞానము బలిష్టమై యున్నకాలమందు ॥సత్యవత్ - శాశ్వతమైనదిగానే తోచుచున్నది. లేనిదే యున్నట్టుగ తోచుచున్నది. ॥ప్రబోధేసతి॥ శృతి॥ ఉపసమీపే జీవాత్మపరమాత్మనోః॥ సమీపముగా నుండు జీవాత్మ పరమాత్మ తాదాత్మ్యజ్ఞానము గలిగినపుడు ॥అసత్యవత్॥ లేనిదిగానే ॥భవతి॥ యగుచున్నది. యిందుకు దృష్టాంతము ఎద్దియనిన ॥స్వప్నతుల్యోహి॥ అనగ, సంసారము స్వప్నతుల్యమైనది. శృతి॥ అనాత్మదృష్టే అవివేక నిద్రా అహంమను స్వప్నగతిం గతోహం॥ అనగ కలలో దోచిన శరీర మేలాగో ఆలాగె మూలంలేని యీగుర్తెరిగి శరీరం ఏమీ లేదని శృతులు చెప్పుచున్నవి. గావున స్వప్నావస్థ యెంతకాలమువరకు నిద్రావస్థను నిత్యమని యనుభవించబడుచున్నదో అంతవరకు తాను యసత్యమైనను సత్యమువలె కనబడుచున్నదో నిద్రనుండి యరుకగలిగిన పిమ్మట యనగ జ్ఞానమనే తెలివిగలిగిన పిమ్మట మిక్కిలి నబద్ధమై యసత్యమై నసత్తై కనబడుచున్నదో ఆలాగె సంసారమును తనకు కారణమైన నజ్ఞానదశయందుండు నంతవరకు సత్యముగానే తోచబడుచున్నది. ఆత్మజ్ఞానోదయము కాగానే తనకు తా దెలివి కలుగగానే తన్ను దా దెలియగానే శ్రీసద్గురువాక్యముచేత మేలుకొనగానే లేనిదిగానే తోచుచున్నది. శృతి॥ నిర్మూలమేతథా జ్ఞానశరీరం నాస్తికేవలమ్॥ ఏవం మి

ధ్యాశుద్ధవియత్ కించం నాస్తీతినిశ్చయః॥ అణిసూన్యాం బరసూన్యం సర్వం నాస్తి నిశ్చయం॥ యిత్యాదిశృతి ప్రమాణంబులు చెప్పుచున్నవి. కాబట్టి జగద్భ్రాంతి యసత్యమని మరియొక దృష్టాంతముచేతను విచారింతము. ఎట్లు లనిన, శృతి॥ శుక్తికారజితం యధా, సుక్తిరజితవత్సర్వం జగత్॥ అనగ ముత్యపుచిప్పయందు వెండియను యదార్ధజ్ఞానమే గలుగుచున్నది. కాని తన్ను దావిచారించిచూడగ ముత్యపుచిప్పలే యగును. కాని వెండి గానేరదు. కావున లేనిది లేనట్టున్ను వున్నది వున్నట్టున్ను తన్ను దాదెలియు జ్ఞానము గురువాక్యముచేత మేలుకొనినవానికి నిజమైన వెండిగానే కనబడును. ॥తావత్ పర్యంతము॥ అంతవరకు ॥జగత్॥ అనగ ॥జ॥ పుట్టివదియు ॥గత్॥ అనగ నశించునదియు జగద్రూపకమైన సంసారము ముత్యపుచిప్పలు వెండివలె గనబడును. అట్లు గనబడినది. ॥ఏ॥ జగద్భ్రాంతి॥ వివేకజ్ఞానముచేత తన్ను దాదెలసిన సత్యయదార్ధమైనదిగానే ప్రకాసించుచుండును. ఆప్రకారముగానే సర్వప్రపంచకమునకు యాధారమైనదియు ఏకస్వరూపమైనదియు స్వయంప్రకాశమైనదియు పరమాత్మ ప్రత్యక్షాపరోక్షానుభవసిద్ధము కాలేదో అంతపర్యంతము తన్ను దాదెలియు పర్యంతను నామరూప ప్రపంచాకారముగ పరిణమించుచున్న ప్రకాసించుచున్న యీసంసారమనే జగద్భ్రాంతిచేత సత్యముగా కనబడుచున్నది. కాబట్టి యీకనబడుచున్న జగజ్జాలమంతయును పరమాత్మయందే నజ్ఞానముచేత కల్పింపబడియున్నదని మహాఋషులు చెప్పుచున్నారు. ఎట్లనగ, శృతి॥ భ్రమేణాహం భ్రమత్వం చ భ్రమేణోపాసకాజనాః భ్రమేణేశ్వరభావత్వం, భ్రమమూల మిదంజగత్॥

శృతి॥ ఇంద్రజాలవదం సర్వ యధా శుక్తిరజితవద్భ్రాంతికారణం॥ ఇత్యాదిశృతులు జెప్పుచున్నవి. అట్టి పరమాత్మయందు యెట్టిదనిన,

నిర్వచనస్మృతి॥ అధతం, నిరంజకనం, నిరామయం సర్వగత- మస్థూల- మనణ్వా- దీర్ఘమతీర్య- మగూర్ధ్వ- మతర్క్య- మనిర్వచనీయ పరమాకాశ- మలక్షణ- మభవం- శివఏకోవశిష్యతే।

శృతిః అధఏవసనాతనం- బ్రహ్మ- భగవాన్- నచలయేవసత్యం- నిరంజనం- నిర్వికల్పం- నిరింద్రం- పరాత్పరం- బాహ్యాముపైతివిద్వాన్-౨-

శృతి। అస్యజ్ఞానంనాస్తి- జన్మప్రవృద్ధిర్నాస్థ, సర్వదా సత్యవాక్యం- భక్తిజ్ఞానేన- కర్మశక్తిచనాస్తి- సర్వవ్యాప్తం సచ్చిదానందహీనమ్- 3-

శ్రుతి॥ అవేద్యమ, సంగ, మబాధ్య, మబోధ్య, మలక్ష్య, మకర్మ- మ ప్రమేయ- మద్వయ- మక్రియం- పరమాకాశమచలం- సర్వదాభాతి- పూర్ణం- ౮-

శ్రుతి॥ నిరాభాసేన, చిజ్జడాత్మకావరణంభిత్వా, నిరామయం- నిరంజనం- పరమశివమాలోక్య- నిరహంకారోభవ- అనావృతేన- జీవేశ్వరభావం విశృజ్య- సస్వరూపమాత్ర నిర్వికారచేతన్య. చింతసంకుర్యాత్- ౯

శ్రుతి॥ నిర్వికారనిగ్రేహ- బోధోవాచ్య- సర్వకాలసర్వావస్థాసుహంకారపదార్థ వ్యాపారరహితం- కుర్యాత్- ౬

శ్రుతి॥ నప్రకృతి- నః పురుషో- నకూటస్థో- నచాత్మా ఇత్యాహుః- పూర్ణోనిరాఖ్యాః- ౭

శ్రుతి॥ అస్థూల- మనణ్వ- దీర్ఘ- మహ్రస్వ- మవర్ణమలక్ష్య- లక్ష్య లక్షణ- విలక్షణా వాఙ్మానస- గోచరశ్శివవకోవశిష్యతే- తంపూర్ణ- మచల- మఖండ- మద్వయమనంత- సర్వాతీతస్సవకశ్శివః- ౮

శ్రుతి॥ నిత్యనిరంతర- పరమాకాశ- సర్వానుభవవినిర్ముక్తః స్సవకశ్శివః- ౯

శ్రుతి॥ అణవ్వ- స్థూల- మహ్రస్వమదీర్ఘ- మజ- మవ్యయ- మరూప- గుణవర్ణాఖ్యాంతద్బ్రహ్మేత్యవధారయేత్- ౧౦

శ్రుతి॥ రూపం- యత్ర- త్వాహురవ్యక్తమాద్యం- బ్రహ్మజ్యోతిర్ నిర్గుణం- నిర్వికారం- సత్తామాత్రం నిర్విశేషం- నిరీహం- సత్వంసాక్షాత్ ద్విష్ణురధ్యాత్మదీపః॥ నష్టేలోకే, ద్విపరార్ధావసానే- మహాభూతేష్వాది భూతం గతేషు- వ్యక్తేవ్యక్తంకాలవేగేనయతే- భవానేకశ్శిష్యతే- శేషసంజ్ఞః- గురోర్ ముఖేన జ్ఞాతవ్యం- అన్యధానోపలభ్యతే॥ యని జగద్గురువాక్యం పరబ్రహ్మగురించి సూచించుచున్నది. ॥గురువాక్యం యథాతథా గురువాక్యేన లభ్యతే నగురోరధికం- తత్వం- నగురోరధికం- తపః- తత్వజ్ఞానాత్ పరం నాస్తి- తస్మైశ్రీగురవేనమః॥ ఇత్యాదిశృత్యోపనిషద్ వాక్యములు బోధ చేయుచున్నవి. పరమాత్మనిరూపణము యిట్లు చెప్పుచున్నవి. కాబట్టి అట్టి పరబ్రహ్మమునందు నామరూపాత్మకమగు ప్రపంచమంతయు నజ్ఞానముచేత కల్పింపబడియున్నది. కావున యెట్లనగా బంగరమనేక భూషణములై కనబడు చున్న విధమున పరమాత్మునకు అఖిలప్రపంచమయుడై ప్రకాశించుచుండును.

శృతి॥ నిత్యేవిష్ణౌపరికల్పితాః॥ వ్యక్తయోవివిధాస్సర్వాహ్యాటకే కటకాదివత్ యిట్లు పరమాత్మ జగద్రూపుండై, విశ్వరూపుండై, విశ్వాకారుడై, జగదాకారుడై, బంగారంవక్కటై, శృంగారము లనేకరూపములైనట్టుగ పరమాత్మ తానొక్కడై ఖండములుగా గనుపించు నామరూపాత్మకమగు ప్రపంచమంతయు శృంగారములు వేరైనట్టుగనే తాను వేరు. ప్రపంచము వేరుగ నజ్ఞానకల్పితముచేత తోచబడునే గాని వేరు గాదు. యెట్లనగ, పంచమహాభూతములలో మహాభూతమైన సమిష్టిభూతమైన ఆకాశము తానొక్కటియై యుండి ఘట, మఠ, యుపాధులయొక్క భేదముచేత నానావిధములైనదిగ నేప్రకారము గనబడుచున్నదో అఘటమఠాద్యుపాధులయొక్క లయము కలిగినప్పుడు యీఘటాకాశము మహాకాశమునందు లయమవును. అతీరుననే మనోసంబంధములైన సర్వేంద్రియములకు నియామకమైన జీవాత్మపరమేశ్వరుడు తన మాయాకల్పితములైన నానావిధశరీరముల యందు ననగ అంతఃకరణమందు ప్రతిఫలించినవాడగుచు యనేక జీవరూపములుగా గనబడుచున్నాడు. బ్రహ్మాత్మైక్యజ్ఞానముచేత ననగ తన్ను తాదెలియుటచేత మాయాకల్పితములైన శరీరముల నాశనము గలుగుచున్నది. కాబట్టి తానొక్కడె మిగిలియుండును. ఎట్లనగ ఘటాకాశమహాకాశములకు ఏకత్వంబు గలిగినటుల ఘటభిన్నంకాగానే జీవాత్మ మహాకాశమైన పరమాత్మయందు లయమవును.

దృశ్యప్రపంచమంతయు పరమాత్మయందె యుత్పత్తిస్థితిలయములు కలుగుచున్నవియని శృతులు చెప్పుచున్నవి. కాబట్టి, పరబ్రహ్మమునందు జగతి-బ్రహ్మాండములన్నియు, వారిణి-యుదకమునందు, బుద్బుదావవ-బుగ్గలువలె, సృష్టిస్థితిలయం- వుత్పత్తిస్థితిలయములు కలుగుచున్నవి. అచలసముద్రవత్-సముద్రమనే పరబ్రహ్మమునందు బుద్బుదములు కలిగినటుల సర్వబ్రహ్మాండములు పరమాత్మయైన తనయందు తోచబడుచున్నవి. వచ్చి, హెచ్చి, చచ్చుచున్నవి గాని, అయచలసముద్రమునకు ననగ అపరబ్రహ్మమునకు వేరుగాని పగిది యున్నవి. తన సంబంధమైన బుద్బుదములుతనయందుదున సృష్టి, స్థితిలయములగుచున్నవి. కావున, తనకన్నా నన్యము యించుకైనను లేదు. అనేకకోట్ల బ్రహ్మాండములు యుత్పత్తిస్థితి నాశనములు పొందుచున్నను వేరు పదార్థములుగా గనబడుచున్నప్పటికి పరమాత్మయైన తనకంటె వేరుగాదు. గాబట్టి అగ్నియందుండు యుష్ణశక్తియొక్క ప్రకాశమున్ను పుష్పాదులయందుండు

వాసన మొదలైనవిన్ని, తనకన్నా వేరుగానిదిన్ని, చెప్పగూడదన్నట్లు అనాదిగానుండె, మాయాస్వరూపమైన అవిద్యోపాధిన్ని చిన్మాత్రస్వరూపమైన ఆత్మకంటె వేరనిన్ని వేరుగాదనిన్ని చెప్పగూడనందున యనిర్వాచ్యమని చెప్పి తర్వాత మీంద చెప్పిన వుపాధిరూపమైన దేహత్రయముకంటె వేరుగానున్న ఆ ప్రత్యగాత్మ స్వరూపమైన సర్వసాక్షిని తన్నుతాదెలియుట యట్లనగ, మోక్షముకావలెనని తన్నుతా విచారించువారికి ఒకదాని యందున్ను సంబంధము సర్వసాక్షియైన తనకు లేదనే వివేకజ్ఞానము దెలియుటకుగాను విశదముగా వ్రాయుచున్నది. యట్లనగ లోకములో మనుష్యులు ధాన్యము బియ్యమునకై దంచడముచేత పొట్టు తవుడు మొదలైనవాటిని వేరుపరచి బియ్యమును నుగ్గుతీసి తాను నేతినేతీతి మహావాక్యములచేత నామరూపాత్మకముగు ప్రపంచమును గడద్రోచి శేషించిన పదార్థము బ్రహ్మపదార్థముగావున ప్రత్యక్ బ్రహ్మశుద్ధచైతన్య స్వరూపముగనుక ఆ శేషించిన బియ్యమును వండి అన్నము పచనముచేసి అన్నం బ్రహ్మేతివ్యజనాత్ అన్నమే బ్రహ్మస్వరూపమై జీవులకాధారమైయుండును. కాబట్టి శుద్ధనిర్గుణ బ్రహ్మమె తానైయుండెను. ఇపుడు ఆత్మసర్వాంతర్యామియై నట్లాయెనా అనగ వ్యావహారికుడాయెనా యందుకు చేత సమస్తమైన వారికి నగపడడని శంకకలగవచ్చునుగదా ఆత్మ-పరమాత్మ సర్వద-యెల్లప్పుడు, సర్వగతోపి- సమస్తమందు వ్యాపించియుండిన్ని, సర్వత్ర- అంతటను, భావభాసతే- అంతటను ప్రకాసింపదు.

స్వచ్ఛేషు-నిర్మలమైన అందము మొదలైనవాటియందు ప్రతిబింబవత్-ఛాయవలెనే బుధ్యావేవ-రాగమోహాదులు రహితమై అవ- ఇపుడు భాసతే ప్రకాసించుచున్నాడు. కావున దేహమందుండె ఆత్మకు సాక్షిత్వము యెట్లు సంభవించు ననగ దృష్టాంతము యెట్లనగ శృతి॥ దశాకాశవిరాహిత్య దశేంద్రియ వివర్జితం దశప్రాణవినిర్ముక్తం దశయోగేన గశ్ఛతి పంచకోశవినిర్ముక్తం పంచదేహ వివర్జితం పంచకోశాది సంగత్వం స ఏవపరమశ్శివః॥ సర్వోపాసన రాహిత్యం సర్వబంధ వివర్జితం యత్రమోహాదికం నాస్తి యత్రినాస్థి తనుత్రయం.

యత్రిజ్ఞానాదిరాహిత్యం స ఏవపరశ్శివః॥ అస్మిన్ నర్థేనసందేహం సత్య సత్యం పునః పునః ఇత్యాద్యుపనిషద్ ప్రమాణములు చెప్పుచున్నవి.

శృతి॥ యనగ ఒక దృష్టాంతం. ఒక పట్టణమందు రాజుగలడు. ఆరాజునకు మంత్రులు మొదలైనవారు పనులు చేయుచున్నప్పు డారాజు వారివ్యవహారములకు సంబంధములేకుండా యెట్లు చూచుచుండునో ఆప్రకారముగానే తాను సాక్షీభూతుడై దేహేంద్రియములు మొదలైనవి ఆయాత్మసన్నిధానబలమువల్ల వ్యవహరించుచుండగా తాను వాటికి విలక్షణమై సర్వసాక్షిగా చూచుచుండును. అట్టి ఆత్మ సర్వసాక్షియై సర్వకాలములు యింద్రియవ్యాపారములు గలవానివలె తోచినను అట్టి ఆత్మనిర్వికారుడు నిర్గుణుడు యనినట్లు చెప్పవచ్చును. ఎట్లనగ ఆకాశమందు చంద్రునిపై చేరియుండె మబ్బుమేఘములు పారిపొయ్యే వేగము చంద్రునియందు తోచినట్లు గనబడును గాని నిజముగా చంద్రుడు నడుచుటచేదు. కావున శృతి స్మృతిరిక్తనుభవములు లేనివారికి జీవాత్మతో దేహేంద్రియాది రూపములగు నుపాధులు తమ వ్యాపారములను ఆత్మయందు తోపింపజేయుచున్నవి గాని యదార్థముగా నేతితిమహావాక్యములచేత వేరువేరుగ విడదీసి మిగిలిన శేషసంజ్ఞయే ప్రత్యగాత్మయైన సర్వసాక్షియై యున్నది. చంద్రునియందు మేఘసంబంధమైన సంచలము లేనట్లు వాటివాటి వ్యాపారములు లేవని మోక్షాపేక్ష గలవాడు విచారించును. కాబట్టి యిందుకు ఒక దృష్టాంతరము కలదు. ఎట్లనగ దేహేంద్రియమనోబుద్ధులు ఆత్మవలెనే చేతనములుగా యెందువల్ల నగుపడుచున్నవో తెలియవలయును. శ్రీరామహృదయంబునందు శివగీతలయందు ఈశ్వరుడు, పార్వతికిన్ని నిట్లు బోధించెను. శృతి॥ ఆత్మచైతన్య మాశ్రిత్య దేహేంద్రియ మనోర్ధియః స్వకీయార్థేషు వర్తంతే సూర్యాలోకం యథాజనాః॥

భానుతేజము నాశ్రయించు స్వభావకర్మములందు నిమానవులు విహరించు కైవడి మత్ప్రకాశము నంటి ధీమానసేంద్రియములు స్వకీయసమస్తకార్యములం దొ. న్ మానః జరియింపు నెం దభిమానపూర్వక వృత్తులన్॥ యనునట్లు మనుష్యులందరు సూర్యునియొక్క ప్రకాశమువలన నేలాగున చైతన్యము గలవారలైరో అనగ యజ్ఞయాగక్రతువులు సర్వవ్యవహారికములు ఎట్లు గలుగుచున్నవో ఆప్రకారముగా ఆత్మయొక్క ప్రకాశమువలన సత్తామాత్రమువలన దేహేంద్రియములకు చైతన్యము కలిగియుండును. లేక విషయములు కలిగి వ్యవహరించుచుండును. కావున నాత్మయొక్క ప్రకాశమే లేనిపొడల దీపములేని లాంతరువలె నుండును. కావున జడములైన దేహేం

ద్రియములకు స్వతస్సిద్ధమైన ప్రకాశమానము లేదు. అటుగ కదలికయును వ్యవహారికజ్ఞానము లేదు.

శ్రుతి॥ అరూపగుణవర్ణాఖ్యత్ద్బ్రహ్మాత్మేత్యవధారయేత్॥ యని యున్నది. కావున అరూపమైన నిరవయవమై అవయవములు లేనిదైన ఆకాశమునందు పిల్లలు అజ్ఞానముచేత ఆరోపించి పేర్లు చెప్పెదరు. అట్లనె ప్రత్యగాత్మయందు సమస్త యుపాధులున్ను వాటివాటియొక్క వ్యవహారములున్ను శ్రుతియుక్త్యానుభవములు లేకపోవుటచేత తోచబడుచున్నవే గాని వాస్తవముగా విచారించినట్టయితే ఆకాశమందు రూపములు లేనట్లు ఆత్మయందును ఆవ్యాపారములు లేవని మోక్షాపేక్షగలవారు చెప్పెదరు. కావున పరమాత్మయందు విచారించి చూడగ తన్ను తావిచారించి చూడగ పరమాత్మకు కర్తృత్వభోక్తృత్వములనే యనుభవము తోచుచుండునే గాని యదార్థముగా పరమాత్మకు లేవని మహాఋషులు చెప్పుచున్నారు. కాబట్టి శ్రుతి॥ అంబుగతః- నీటియందు ప్రతిఫలించిన, చంద్రే- చంద్రునియందు, అంభసః- నీటియొక్క చలనాదికదలిక మొదలైనవి, యథా- యేతీరుననో, తథా- ఆప్రకారముగానే, అజ్ఞానాత్- అజ్ఞానస్వరూపకమైన, మానసోపాధేః- మనస్సనే యుపాధివలన, కర్తృత్వాదీని- కర్తృత్వభోక్తృత్వాదిధర్మములు, ఆత్మని- ఆత్మయందు, కల్పంతే- కల్పితములగుచున్నవి. కాబట్టి సర్వకల్పనానామరూపాత్మక ప్రపంచము సర్వకర్తృత్వాద్యహంకారానుభవములు తానైన పరమాత్మయందు కల్పితములైనవి. లేనివే యున్నట్లు యున్నవి. కనుక నసత్యమే సత్యముగా తోచబడును. కాబట్టి రాగద్వేషాదులు మొదలైన సుఖదుఃఖాదులు ఆత్మధర్మములని చెప్పుదురే గాని శ్రుతివాక్యానుభవములచేత యొప్పునవిగావు. ఆత్మ సర్వసాక్షిత్వముగుటచేత నవినంటవనుట శ్రుతి॥ జ్ఞానం వినాముక్తిపదం లభ్యతె గురుభక్తితః గురోః సామాన్యత్ సాధనం గురుమార్గిణాం॥ ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. పరమాత్మ యహంకారాదులచేతను తన్ను దా దెలియకపోయినను బ్రహ్మజ్ఞానముచేత దెలియచేయబడుచున్నది. పరమాత్మ స్వరూపమునకంటె వేరె బ్రహ్మజ్ఞానము లేదు. శ్రుతి॥ అన్యథా జ్ఞానంనాస్తి॥ యని యున్నది గావున యన్యబోధేచ్ఛ మరియొక బోధజ్ఞానము కావలెననే కోరిక యక్కరలేదు. గాబట్టి సద్గురుముఖవివేకజ్ఞానముచేత తన్ను దా దెలియవలయును. ఇదియే ఆత్మయోగమని మహాఋషులు చెప్పియున్నారు.

సమాప్తము.

శ్రీ మ హా ఋ షి ని ఘం టి త యోగ శా స్త్ర ము.

మ నో యో గ ము.

—: వాల్మీకమహాఋషి భరద్వాజమహారాజునకు మనోయోగము బోధించుట. :—

మానవజన్మ మెత్తినవాడు చేయవలసిన దేమనగ మనముందరము విచారించతగిన విషయమేను విచారించతగిన యేమనుష్యుడైన పుట్టినందుకు ముఖ్యప్రయోజనము మనుష్యునకు పశుపక్ష్యాదిక్షుద్రజంతువులకును గలభేద మే యిది. పూర్వోత్తరసందర్భములను విచారించి సరియని తోచునట్టి మార్గ మునందు నడచుటకు శక్తి కలిగినవాడు ఉత్తమమైన మనుష్యుడు. పశుపక్ష్యా దుల కట్టి సమర్థత లేదు. అవి తాత్కాలికమున కేది యనుకూలమని తోచునో యాపనిని చేసి సుఖమునో దుఃఖమునోననుభవించును. దీర్ఘాలోచన చేయు శక్తిగలవానికి లేను. మనుష్యుడు ఈజన్మమునందలి సందర్భములను యోచిం చుటయే కాక మునుపటి జన్మముల సందర్భములను వెనుకటి జన్మముల సం దర్భములను సహితము నాలోచనచేసిన వానికి తగినట్లుగ యిప్పటికి తన కర్త వ్యములను నిర్ణయించును. మానవుడుగా పుట్టినవాడు సాధించవలసినది పురు షార్థమని పరమపురుషార్థమని శిష్టాచార్యులు చెప్పియున్నారు. పురుషార్థ మనగ పురుషుడపేక్షించదగినది. పురుషుడనగ దేహమందు నివసించును దే హముతో పనులుచేయుచు సుఖదుఃఖముల ననుభవించుచున్నవాడు. ఇందు వలన పురుషుడన్న పేరుగలిగినది మనుష్యుడన్న పేరు యుత్తమప్రాణికోటికే చె ల్లును. తాను దేహమాత్రుడనుగాను దేహమునిమిత్త కారణమైన దనగ ఉపకర ణమాత్రమైనది. దేహియైన తాను తా నిచ్ఛానుసారముగ నడపు శక్తిగల వాడను నాకు కర్తవ్యం తోచునట్టి కార్యములను నేను చేయుట కుపయుక్త మైన సాధనము దేహము నని తన్ను దాదెలిసికొని పనిచేయువానిని ఆత్మపు రుషుడని చెప్పుదురు. అనగ క్షేత్రజ్ఞుండు పురుషుడు మనుష్యులయందు అట్టి

జ్ఞానము ననేకముగా యుండుట లేదు యని యుపదేశించినను నాతత్వానుభవ మును దెలసికొనదగిన శక్తియు వారికుండుట లేదు. అట్టివారికి మనఃపరిపాక ము గలవారు కారనిన్ని ఉత్తమపురుషులని యెంచతగినది కాదు. అట్టివారు మానవులు కారని యెంచవచ్చును. ॥జ్ఞానేనహీనపశుభిః సమానః॥ అట్టివానికి నుపదేశించుటవలన ప్రికృతమున యోచనలేదు. కావున దేహవ్యతిరిక్తుడును తాను దేహమునకు ప్రభువును ఆత్మ పరమపురుషుడు తాను చెప్పినటుల వినదగినది దేహము యెవడు తన్ను దా దెలిసికొనుచున్నాడో యెవడు ఈ తత్వానుభవమును చెప్పినతోడనే తన్ను దా దెలియుటకు శక్తికలిగియున్నా డో నతడే పూర్వార్జ్డుడు నట్టివాడు నపేక్షింపతగినదియే పరమపురుషార్థము. పురుషార్థచతుష్టయమనగ ధర్మము అర్థము, కామము, మోక్షమని నాలుగు విధములు. పురుషార్థములను మనవారు విచారింపుచున్నారు. వీనిని రెండు భాగములుగా భావించియున్నారు. ధర్మార్థకామముల నొక్కటిగ చేర్చి దానికి చతుర్వర్గమని పేరు. త్రివర్గములను నపేక్షించువారెవరు యను సంగతి విచారింతము.

ధర్మమనగ, యిహలోకమం దనుభవించతగిన సుఖాతిశయములకు సాధనమైన శాస్త్రములవలననే తెలియవలయును.

అర్థమనగ, సుఖదాయకమైన పశుపుత్ర కళత్ర హిరణ్యాది ద్రవ్య సంపత్తు.

కామమనగ, సుఖప్రదమైన మనోవృత్తి- మోక్షమనగ, బంధమునుం డి విడుదల అనగ, దేహసంబంధమువలన విడుదలను పొందుట మోక్షమని శాస్త్రమువలన దెలియుచున్నది. దేహబంధము తప్పించుకొని, తన నిజరూప మునందు స్థిరదృష్టి నిలిపి అనంతమైన బ్రహ్మానంద మనుభవింపగోరువాడుచతు ర్వదవుల నపేక్షించును. మోక్షమనుదానిని తెలియనివాడనగ, నజ్ఞానుడు. ఒకవేళ పూర్వజన్మ పుణ్యోదయమున తనుదా దెలసినను దేహేంద్రియముల ద్వారా రాదగిన సుఖదుఃఖముల నపేక్షించి, దానికి కావలసిన ధర్మార్థకామ ములను నపేక్షించును గాబట్టి యీ త్రివర్గములను సంపాదించుటకు వ్రితదాన పూజ ధర్మయజ్ఞయాగాదిమొదలైన సాలోక్య సాయుజ్య సారూప్య సామీ ప్య స్వర్గాదిపదవులు గోరుటకు త్రివర్గములను నపేక్షించి యుందురు గాన, క్షేత్రజ్ఞుండైన వ్యవహారికజీవునకు పునర్జన్మ కారణమని శృతి స్మృతులు

వేదాంతశాస్త్రములు బోధించుచున్నవి. కాబట్టి, ముముక్షువుడైననో తనకు సహజముగానుండు సుఖము నపేక్షించి దేహసంబంధమువలన కలిగిన సుఖదుఃఖములను తప్పించుకొనుట యనగా, నిష్కామకర్మకుడై కోర్కెలేనివాడై ఇహాముత్రార్థఫలభోగ విరాగుడై, దేహసంబంధములైన జన్మకర్మములను తప్పించుకొనుటకు ప్రయత్నించును. అతడు ఆముముక్షువు నిష్కామకర్మ చేయుచు బంధవిముక్తియైనవాడు మోక్షసామ్రాజ్యసుఖము ననుభవించును. ఈరెండుతరగతులవారును బంధరహితమైన సుఖము నపేక్షించినవారైనను వారికి లభించు మోక్షసుఖమునందు తారతమ్యమున్నది. త్రివర్గముల వారికి ప్రకృతిపురుషునకు లభించు మోక్షసుఖము అనిత్యమనగ కొంతకాలముమాత్రమే యుండును. వానికి ఆప్రకృతి పురుషుడు నుపాసించు వర్గమును దానికి నాశనముకలదు. మోక్షమునుదానికి నాశనము లేదు. కావున మోక్షసుఖకాలమందు దుఃఖమును బీజముండును. ఈదుఃఖబీజమే జననమరణములకు కారణము. ఒకయింద్రియముద్వారా సుఖము ననుభవించునపుడు మరియొక యింద్రియముద్వారా దుఃఖము కలుగుటకు సిద్ధమైయుండును. కావున యీసుఖదుఃఖ సంబంధమైనదే జన్మగాన దేహేంద్రియములు పుణ్యపాపకర్మములు చేయుచుండును. ఈపుణ్యపాపములు ప్రకృతి పురుషుని నాశ్రయించియున్నవి. ఇట్టిమోక్షసుఖము బాహ్యవిషయములచే కలుగుటవలన ఆయింద్రియములుండువరకు ఆసుఖమునుండును. విషయేంద్రియ సంపత్తి తక్కువైనప్పుడంతయు తక్కువౌను. విషయేంద్రియ ప్రకృతివ్యవహారికము మగుట చూచి మనస్సునందు దుఃఖము కలుగును. విషయేంద్రియ ప్రాకృతమున కనగ దేహము శుష్కించకమునుపే యింద్రియప్రతిహతి లేకమునుపే ప్రాణవిరాగము కాకమునుపే పండితుండైన బ్రహ్మజ్ఞాని నాచరింపదగిన ప్రయత్నముముక్తికి యిల్లుకాలుచుండగ నుయ్యిత్రవ్వకుని యగ్నిచల్లారునన్నట్లు చల్లారదు. కాన నీరు నిలవయున్న నగ్నిచల్లారును కావున ప్రకృతి పురుషుడు త్రివర్గములను నాశ్రయించి యిహఫల భోగములు నపేక్షించి విషయేంద్రియ సంయోగమువలన కలిగెడు భోగములు యవి అన్నియు దుఃఖమునకు కారణములే నవినశించునవి గాన మోక్షకాముడైనవాడు నిష్కామకర్మాచరణ చేయుచు కామరహితుడై బ్రహ్మసత్యం జగన్మిథ్యాయనే ఆత్మానాత్మ వివేకముగల పరమపురుషుడు కామ్యకర్మాచరణ విరక్తుడై మనోనిగ్రహు

విషయభోగ సుఖదుఃఖములవలన తృప్తుడుగాక శ్లో॥ అనిత్యాని శరీరాణి విభవో నైవ శాశ్వతః। నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః॥ యని చెప్పినను, ధర్మశ్రుతి॥ అమేధ్యపూర్ణం క్రిమిజాల సంకులం స్వభావ దుర్గంధమశౌచమధ్రువం కళేబరం మూత్రపురీష భాజనం రమంతిమూఢా విరమంతి పండితాః। యనునారదోక్తినిబట్టి శ్రుతి॥ మూఢాభావ ఇదం జ్ఞాతుంనశరీరం నాస్తికేవలమ్। యనిత్రిప్రమాణములు చెప్పుచున్నవి. కాబట్టి దేహేంద్రియ విషయములయందు కోరికలేనివాడై యిహాముత్రార్థఫలభోగ విరాగుడై మోక్షార్థి అయినవాడు ధర్మార్థకామములను సాధించినను తన్నుతాదెలియు బ్రహ్మజ్ఞానికి మోక్షసుఖము నిత్యము నాశనము లేనిదియునై దననిజస్వరూపమనగ స్వస్వరూపజ్ఞానానుభవము తాదెలసి బ్రహ్మైక్యభావము పొందియుండును. ఆత్మ యింద్రియవిషయముల యందులో బడియున్నందున ఆత్మయందు సహజమైన సుఖము లభించదు.

అపరమపురుషుడు బ్రహ్మమునందు స్థిరముగా మనస్సునిలిపి మనస్సు మాయతను మాపు మూడు ఏకముచేసి బ్రహ్మైక్యసుఖమునందు దనంతమైన నిర్విషయానందసుఖమును పొందును. ఇట్టి బ్రహ్మానందమె పరమపురుషునకు లాభము. (మనుష్యులలో) ప్రకృతిపురుషు లపేక్షించు ఐహికాముష్మిక సుఖములకు తగిన సాధనములును శాస్త్రము విధించియున్నది. జ్ఞానవిహీనులైనవారు తమ బుద్ధికి తోచినట్లుగ నడతురు. వారికి శాస్త్రాపేక్షలేదు. ధర్మార్థకామములయం దపేక్షకలిగినవారు శాస్త్రము ననుసరించి ననుష్ఠించతగిన కర్మములకు కామ్యకర్మములనిపేరు. అట్టి కర్మమువలన నైహికఫలములైన పసుపుత్ర హిరణ్యాదులను అముష్మికములైన సువర్ణాది సుఖములు లభించును. కాంతా కనకాపేక్షగలవాడై యుండును. మోక్షకాములైనవారు సహితము నిష్కామకర్మ జేయవలసినవారని శాస్త్రములు విధించియున్నవి. ఐనను శాస్త్రవిహితకర్మలను ఐహికాముష్మికఫలములం దపేక్షయుంచి కర్మచేయువారు కారు. దేహాబంధకములో చేరినవి. జననమరణ ప్రవాహరూపకమైనవి. గమనాగమనములకు కారణమైనవి. కాబట్టి ముముక్షువులుచేయు నిష్కామకర్మవలన దేహసంబంధమనే అభిమానము విడిచిపోగలందులకు సాధనమైనవి. అందువలననే నిష్కాముడని యకర్తయని అభోక్తయని అసంగుడని చెప్పబడును. నిష్కామకర్మ చేయువారు కామ్యకర్మ చేయువారని

యెట్లు తెలియబడును. శారీరప్రరు వకటే విధముగా నుండురుగాన కామ నిష్కామకులు వారిమనస్సునందు భేదము గలిగేయుండును. ఫలాపేక్షయందు వారికి కర్మము కామ్యమౌను. అనగ, తనకోరిక చెల్లును. తానుచేయు కర్మ ఫలము తనకు చేరవలెననే అపేక్షలేనివానికి కర్మము నిష్కామమగును. అట్టి వాడు చేయు కర్మఫలము లోకమునకు చేరుగాని తనకు చెందదు. వానికి దేహబంధకము చెందదు. కాన యీరీతిగా శాస్త్రవిధిప్రకారము తాను జేయ దగిన కర్మలన్నియు యీశ్వరునికి వినియోగపరచి లోకోపకారార్థమై బ్రహ్మ కర్మ సమారభేయుని బ్రహ్మార్పణంబు చేయుటవలన (నసగ) తన్ను దాదెలి యుటవలన తనకు గలదేహబంధకము క్రమక్రమముగా శిథిలమై నిజమైన బ్రహ్మైక్యజ్ఞానమనే సహజానందమును పొందును. శృతి: ఆనందో బ్రహ్మ తివ్యజానాత్॥ యనునట్లు బ్రహ్మనందమైయుండును.

శృతి॥ ఇహచ వేదీదథసత్యమస్తిన చేదిహావేదీన్మహతీవినష్టిః॥ ఇత్యాది శృతులు చెప్పుచున్నవి.

ఈవిధముగ మనుష్యులు మూడుతరగతులవారు గలరు. కేవలము నజ్ఞానులై దేహముమాత్రమే తానని భ్రమించి దేహముయొక్క యోగక్షేమ మునకే సర్వప్రయత్నములుజేసి సుఖదుఃఖముల ననుభవించువారు అధములు కొందరు దేహముమాత్రము తానుకాదని దేహమునకు జేరిన యొకయుపకర ణమని భావించి దేహేంద్రియములద్వారా తగిలి యింద్రియసుఖము నపేక్షిం చి యిహలోకమందు యనుభవించతగిన యింద్రియసుఖములు సాధనములైన కర్మలను శాస్త్రములద్వారా తెలిసికొని యీ కర్మములనే జేయుదురు. అట్టి కర్మానుష్ఠానమువలన ననుకూలమైన అర్థకామములే నపేక్షించి సేవించెదరు. వీరు మధ్యమజాతివారు. ఉత్తమజాతివారు దేహేంద్రియములద్వారా లభించ తగిన ఐహికాముష్మిక సుఖముల నిత్యము దుఃఖమిశ్రమములని దెలసికొని దానినపేక్షించక నిత్యమైన బ్రహ్మైక్యాను సుఖమునందే మనోమారుత దృ క్కులునిలిపి, దానిని పొందుటకు శాస్త్రోక్తమైన మార్గమునందే నడతురు. ఈమూడుజాతులవారును త్రివర్గములను నపేక్షించువారైనను వారి వారు ననుష్ఠించు మార్గములు వేరువేరుగానుండును. ఉత్తమజాతి మనుష్యుడు మోక్షము నపేక్షించి లోకహితముకొరకే త్రివర్గములను నపేక్షించు మధ్య ముడు తనయొక్క ఐహికాముష్మిక సుఖములకొరకే వానిని స్వీకరించుదురు.

ధర్మమునందు యుత్తమమధ్యము జాతులవారికి మాత్రమే నివృత్తి గలుగును. మధ్యముడు కామ్యకర్మములజేసి వాని ఫలము యిహపరలోకములయందు కొంతకాల మనుభవించి తీర్చుకొనుచుండును. ఉత్తముడుచేయుకర్మలు లోకహితార్థముగా పరిణమించుచుండును. వానిబంధకము ను విడిపించి నిత్యమైన బ్రహ్మైక్యానుభవమనేసుఖము వాని ననుభవమున నుండునట్లుచేయును. ఇట్టి యమనస్క రాజయోగ బ్రహ్మైక్యానుభవమే ముఖ్యధర్మము. అందువలననే మహాఋషులందరు యిట్లు చెప్పిరి.

అమనస్క రాజయోగ బ్రహ్మైక్యానుభవముచేత ఆత్మ దర్శనము చేయుటయే యోగాదిధర్మములలో పరమధర్మము. పరమాత్మ దర్శన స్వరూపదర్శనమే ఆత్మలాభము. స్వలాభము దాని సారమను యోగము.

యోగమునకు అంగమైనది నిష్కామకర్మ. అట్టి కర్మానుష్ఠానమువలననే మోక్షమనెడు పరమపురుషార్థము సిద్ధించును. గీతలయందు॥ ఉత్తమపురుషస్త్వపరమాత్మేత్యుదాహృతః క్షరాక్షరాభ్యాం విలక్షణః॥ యని శ్రీకృష్ణభగవానులు చెప్పియున్నారు. కావున యోగస్వరూపమనగ విచారింతము. సర్వాంతర్యామియై అన్నిప్రాణులయందుదానిట్లుగనే సర్వంబు నొక్కటియైనదని యెరుంగుట యోగము. వేదశృతి॥ శివాయవిష్ణురూపాయశివరూపాయవిష్ణవె సర్వం పరిపూర్ణమస్తి॥ అంతః పూర్ణబహిర్ పూర్ణం పూర్ణంకుంభ ఇవాంబరే॥ అంతర్ బహిశ్చ యోత్సర్వం నారాయణోహరిః॥ యని శృతిప్రమాణంబులు చెప్పుచున్నవి. ఇట్లు నిశ్చయజ్ఞానము గలవాడె యోగియగును. వాడు సర్వసమబుద్ధితో లోకమున వర్తించును. దేహేంద్రియ విషయంబులచే మనుష్యుని మనంబు సుఖదుఃఖంబున బొందుచుండుటచేత నిశ్చలముగా నుండుట దుర్లభముగాదా దుర్లభమైనయెడల సర్వసమత్వభావము గాంచిన మనస్సు చలింపకుండా యుండునేమో. ఇది యిట్టిదగుటచే మహాఋషులు యివ్విధమున మొదలిడిరి. ఏయోగంబున జంచలతలేని మనంబు సమముగా నిలిచియుండవలయునని ఋషిపుంగవులు చెప్పియుండిరో ఆయోగంబునకు మనంబు చంచలంబగుటజేసి దానిని స్థిరంబుగా నిలుపు టనగ మనస్సు హంసదృక్కు యీమూడున్ను ఏకముచేయుట సాధ్యముగాదని తోచుచున్నది. కావున మనస్సు చంచలంబును దేహేంద్రియక్షోభకరంబును బలవంతంబును దృఢంబును నైనది. కావున శృతి॥ మనమేవ మనుష్యాణాం కారణం బంధ

మోక్షయో॥ ఇత్యాదిశ్రుతిప్రమాణంబులు చెప్పుచున్నవి. అట్టి మనస్సుని గ్రహించుట మహాదుస్తరంబని చెప్పిరి. వాయువును బంధించుట యెంత దుస్తరమో అట్టిమనస్సు బంధించుట దుస్తరంబని తలంచెదను. మహాఋషులు ఇట్లు చెప్పుచున్నారు. మనంబు చంచలంబును నగుటచేత నిగ్రహించుటకు శక్యంబుగానిదియు ననుటకు సందియము లేదు. ఐనను నభ్యాసయోగము వలనను వైరాగ్యమువలనను నిగ్రహింపవచ్చును. నిశ్చలమైనచిత్తము నిలుపనివాడు యోగంబుజెందుటకు శక్తుండుగాడని నాయభిప్రాయము. నిశ్చలచిత్తముగలవానికిన్ని విమల ప్రయత్నముచేయువానికి యోగంబు సూక్ష్మంబుగ బొందనగును.

శ్రీరామహృదయమందు శ్రీఆంజనేయులవారికి శ్రీసీతాదేవి తారకయోగము యుపదేశించినది. ఈశ్వరుడు పార్వతీదేవికి తారకయోగము బోధించెను. శ్రీరాములవారు సాంఖ్యయోగము అమనస్కయోగము సాధించుటకు కారణములు యుపదేశించెను. తారకయోగము చిత్తవిశ్రాంతియు చిత్తశుద్ధియు, మనస్స్థిరియు, నగునని యోగములందు చెప్పుచున్నారు. యోగంబు ముఖ్యసాధనంబు గావున బ్రహ్మజ్ఞా నిష్కామకర్మయోగము ననాయాసంబున సాధించవచ్చును. శ్లోకం॥ నిష్కారణము నీరీహము నిష్కంపము నిష్క్రియంబు నిష్కల్మషము నిష్కళము నిష్కళంకము నైష్కర్మ్యప్రాప్య నిర్గుణబ్రహ్మమగును॥ శ్రీరాములవారు చెప్పిరి. కావున ఇట్లనే ఈశ్వరుడు కూడా చెప్పియున్నారు. కాన మనమనాయాసంబున గ్రహింపవచ్చును. పుష్పము గోయుట కెంతసులభమో కనురెప్ప మూయుటకెంతను నతిసూక్ష్మంబుగ యీయోగము నైష్కర్మ్యనిర్గుణబ్రహ్మ సాక్షాత్కారయోగము ఆత్మానాత్మవివేకము గలవారు ననాయాసంబున సాధించవచ్చును. మూఢాత్మునకు గాఢదుర్లభముగా తోచబడును. ఆంజనేయులు సప్తవారిధుల దాటి లంకాపట్ణం అనాయాసంబున దాటెను అతి సూక్ష్మబుద్ధిగలవాడికి యెంతకఠినమో అంత నతిసూక్ష్మముగ దెలియబడును. సప్తపర్వతములు యుచ్చనగాయలవలె యెగరవేయుట వారధి గట్టుటకు యెంత కఠినమో అంత సులభముగాయుండ యుచ్చనగాయలవలె యాడుట యెంత యనాయాసమో అట్లనే మహాకఠినముగాను వివేకజ్ఞానము గలవానికి అతిసులభముగా తెలియబడును. కాబట్టి యోగమనగ మనోనిగ్రహమనిన్ని చిత్తవిశ్రాంతియనిన్ని బంధవిము కిమైనదే

మోక్షమనిన్ని యోగాభిప్రాయము గావున యోగమనగ కర్మయోగము నిష్కామకర్మయోగము జ్ఞానయోగము తారకయోగము అనియోగములు చెప్పియున్నవి. నిష్కామకర్మయోగము ఆత్మవిచారణ ఇదే జ్ఞానయోగము ఆత్మానాత్మవివేకము తారకయోగము తన్ను తా దెలియుట తారకమనగ జీవుడా, పరమాత్మా యని తన్ను దా దెలియుట తారకయోగము. నిష్కామకర్మ యోగమే యిహాముష్మార్థ ఫలభోగవిరాగము, తారకము, గావున యింద్రి యనిగ్రహమే గాక మనోనిగ్రహము విరాగమేగాక యనుభవము సంకల్ప వికల్పనలతో యున్న మనస్సున్ను, హంసయున్ను సర్వప్రపంచస్వరూపం బైన దృక్కున్ను యీమూడున్ను పరమాత్మయందు లీనముచేయుట యోగ మనబడును. దీనినే అంతర్ యోగమని నిష్కామయోగతారకయోగ జ్ఞానయోగమని మహాఋషులు చెప్పియున్నారు. కాబట్టి, మూఢాత్ములకు గ్రాహచారయోగము, ప్రారబ్ధయోగము, కర్మయోగము, సంకల్పయోగము యని యీనాలుగువిధముల యోగములకు పాటుపడుదురు. యీనాలుగు యోగములు మానవులకు ప్రధానమై యున్నవి. కావున నిత్యవిధిగా ననుభ వించక తీరదని నాయభిప్రాయము భారతమందు భీష్ములవారు భక్తియోగమని ఏకాంతయోగమని, అనన్యయోగమని మూడుభాగములుగా చెప్పియున్నారు. యీమూడుయోగములు చిత్తశుద్ధి, మనోనిగ్రహము, బ్రహ్మైక్యమని చెప్పిరి.

శృతి॥ ఏకద్వైతదక్షరంగార్గి బ్రాహ్మణాఅభివదని॥

శృతి॥ వాక్యం॥ అస్థూలమనణ్వహస్వమ్॥

శృతి॥ యోహవైతద్భగవన్ మనుష్యేషు ప్రాయణాన్తమోంకారమ భిధ్యాయీతకతమం వావసతేనలోకం జయతీతితస్మైస హోవాచ ఏతద్వై సత్యకామ పరంపచాపరంచా బ్రహ్మయదోంకారః॥

శృతి॥ అప్రాణాత్ త్వాపిహిద్రుష్టమ్॥

శృతి॥ యఃపునరేతంత్రి మత్రేణామిత్యేతేనై వాక్షరేణపరం పురుషమ భిధ్యాయీత॥

శృతి॥ అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మా॥

శృతి॥సర్వవేదాయ త్పదమామనన్తితపాగ్ంశిసర్వాణిచయ ద్వదన్తియ దిచ్ఛన్తో బ్రహ్మచర్యంచరన్తి తత్తేపదగ్ం సంగ్రహేణ బ్రవమ్యోమిత్యేతత్॥

గీత॥ కవింపురాణ మనుశాశితారమ్॥ అ ౮ శ్లో—౯—

గీత॥ యదక్షరం వేదవిదావదంతి॥

శృతివాక్యం॥ ఏతావాన్వై కామో నేచ్ఛంశ్చ నాతో భూయో విందేత్తస్మాదప్యేతర్హ్యేకాకీ కామయతే జాయామేస్యాదథ ప్రజాయేయాథ విత్తం మే స్యాదథ కర్మకుర్వీయేతి సయావదప్యేతే షామేకైకం నప్రాప్నోత్య కృత్స్న ఏవతావన్మన్యతే తస్యోకృత్స్నతః॥

శృతివాక్యం॥ ఆత్మావైపుత్రనామాసి॥

ఉత్ఖాతం నిధిశఙ్కయా క్షితితలం ధ్మాతాగిరే ర్ధాతావో నిస్తీర్ణస్సరితాం పతిః క్షితి భుజోయత్నేన॥

శ్లోకం॥ మనోద్వివిధం ప్రోక్తంశుద్ధం చాశుద్ధమేవచ అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామవివర్జితం మనఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయోః॥ మనస్సుద్ధమనియును నపరిశుద్ధమనియును రెండువిధములు. కామసంబంధము నపరిశుద్ధమనియును కామవిహీనం శుద్ధమనియు చెప్పియున్నది. మనస్సేజీవునకు బంధమోక్షములకు కారణము. మనస్సువిషయములయందు నాసక్తికలిగినప్పుడు బంధకారణమగును. నిర్విషయమైనచో అనగ విషయములయందు విరక్తిని బొంది విషవిముక్తుడైనపుడు పరమేశ్వరాయత్తమైనపుడు మోక్షకారణమని యును శృతులుచెప్పుచున్నవి. ఇట్లు జీవునకు బంధమోక్షముల రెండింటికిని, కారణమైన మనస్సువిషయమై విచారింతము అనగ తన్నుతా విచారింతము. తాను యెవరోదెలిసికొనుట జీవన్ముక్తియని మహాఋషులు చెప్పుచున్నారు గావున ఈమనోయోగము నిత్యము నిర్మలమైనయోగముచేత ననుష్ఠించవలయును.

గద్య. ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర గురువర కరుణాకటాక్షవీక్షణాయత్త చిత్త చైతన్యజగజ్జేగీయమాన ప్రకర్షితాత్మీతనై సచ్చిదానంద గుణగణాతీత వేదవేదాంగమంత్రమతార్థ శ్రీమద్గురు పాదుకాపూర్ణదీక్షాపక్షదక్షత్వ శుద్ధనిర్గుణ నిజబోధపరాయణాపారీణ పారాయణధురీణ అజ్జరపుసూర్యనారాయణాఖ్య విరాజమానప్రభాసిత ప్రజ్ఞాప్రకర్షితప్రబోధితనై వేమూరివంశపయఃపారావారరాకా సుధాకరస్య కౌండిన్యసగోత్ర వీరయభాగమాంబా గర్భకనిష్ఠిజనిత హరితసగోత్ర సౌభాగ్యవతి సామ్రాజ్యభోజవిద్యోపాసనా పరప్రసాదకవనాకవిత కాట్రపులపల్లి సూర్యనారాయణయోగినీ ప్రణీతంబగు శ్రీమహాఋషి నిఘంటితయోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం ఆత్మయోగము మనోయోగముపంచమ ప్రకరణంసమాప్తము.

శ్రీమహాఋషినిఘంటీత యోగశాస్త్రము.

షష్ఠప్రకరణము.

ఆత్మజిజ్ఞాస.

—। దేవకన్యక నీలవర్ణమహారాజునకు ఆత్మజిజ్ఞాస బోధించుట ।—

ఈఆత్మజిజ్ఞాసయోగమునందు, జీవ, పరమాత్మతాదాత్మ్యంబును జగన్మిథ్యాత్వంబును ప్రతిపాదితంబు లగుటంజేసి ఈప్రకరణము అద్వైతపరముగా వ్రాయడమగును. శ్రీధరోపనిషత్ వ్యాఖ్యానమునందు ॥ యదేతి యథా మనస ఉపరామః సమాధిః తథా నామరూపే రూప్యతే యేనతత్తథా తస్య ఉపరమే హేతుః దృష్టం దర్శనం, శ్మృతిశ్చ త్రియోసం ప్రమోషాత్ నాశాత్ తదా యః కేనవేన స్వరూపజ్ఞానేన ప్రతీయతె తస్మైహంసాయ శుద్ధాయశుచిః, శుద్ధం, మనః, సద్మ, ప్రతిష్ఠానం యస్యతస్మైనమః ॥ మరియు, ననేకవిధ నామనామరూప నిరూప్యంబగు మనంబునకు దృష్టస్మృతుల నాశనంబువలన గలిగెడు నుపరామంబగు సమాధియందు కేవల స్వరూపజ్ఞానంబు నదోచు నిర్మల ప్రతీతిష్ఠానంబైన పరమహంస స్వరూపమునకు నమస్కారము. ఈతత్వఘట్టమునందు అద్వైతపరముగ చెప్పబడును. వ్యాశోపనిషత్తు॥ భాష్యం॥ పురుషస్య-కుశలం- ధర్మమితర- మధర్మంవా- ఆతనోతి కైః- చేతోభిః జ్ఞానేంద్రియైః- ఆకూతిభిః- కర్మేంద్రియైశ్చ- తతధర్మాధర్మవాసనాయుక్తం- తదేవానేకదేహాదివైచిత్ర్యం కరోతీవ్యాహ- సఇతి తన్మన-ఇత్యర్థః వాసనాయుక్తం- ఆత్మోపాధిత్వాదాత్మా॥

పరమపురుని చిత్తంబు- త్రిగుణముల జెందెనేని యంతకాలము జరిగినధర్మంబు నిజమును అధర్మము, అనిత్యమనునట్లు ఆప్రకారము- విజ్ఞాన కర్మేంద్రియములచే జిక్కి- మరగి- తగిలి- పుట్టించుచుండు అత్యంతమహిమ గావున పంచతన్మాత్ర విజ్ఞానకర్మేంద్రియములలో జిక్కి సృష్టించుచుండు అత్యంతమహిమలు చిత్రవిచిత్రములగు వుత్పత్తి స్థితిలయములు గావున

మనోవృత్తుల నతిక్రమించిన జీవుండు పరంజ్యోతి యైనపరబ్రహ్మ స్వరూపంగా నెఱుంగవలయు. ఈశ్వరుండు సర్వభూతాంతర్యామి యగుచు జీవాత్మ స్వరూపంబుననుండు అనగ- ఆవరణ విక్షేపరూపంబులు యనేకంబులుదాల్చి వ్యవహారిక జీవాత్మస్వరూపంబున నుండు నంత॥ బ్రహ్మసత్యం జగన్మిథ్యా॥ బ్రహ్మంబొక్కటియే సత్యంబు జగత్తసత్యం- యిట్లువ్యాసోపనిషత్తునందు చెప్పంబడియున్నది. సంస్కృతభాగవతంబున యిట్లు వక్కాణించుచున్నది.

బుద్ధేర్జాగరణం స్వప్నం- సుషుప్తి రితిచోచ్యతే మాయామాత్రమిదం రాజన్నానాత్వం ప్రత్యగాత్మని యథా జలధరా వ్యోమ్ని భవంతి నభవంతిచ బ్రహ్మణీదంతథా విశ్వమవయ వ్యుదయాప్యయాత్॥ అన్యోన్యాపాశ్రయాత్సర్వమాద్యంతవ దవస్తుచ- నానాత్వం ఛిద్రయోర్యద్యజ్యోతిషోర్వాతయోరపి-యథా హిరణ్యంబహుధా సమీయతే- నృభిక్రియాభిర్వ్యవహారవర్త్మసు- ఏవంవచోభిర్భగవానధోక్షజో వ్యాఖ్యాయతే- లవుకిక వైదికైర్జనైః॥ స్వప్నజాగరణ- సుషుప్త్యవస్థా భేదం॥ ఆత్మనుయాబై- బుద్ధియుక్తంబైన మాయయై- యోగమాయయై యోగంబనంబరిణమించు- ప్రాణిజాతంబున ఈశ్వరునందు లయోదయంబులగును. ఈజగం బన్యోన్యాపాశ్రయంబై- యాద్యంతవస్తువై వర్తించు ఒక్క- తేజంబు బహురంధ్రంబుల గానంబడు తెరంగున నొక్క పరమాత్మను పెక్కు విధంబులుగా భావింతురు. హాటకంబు పెక్కురూపంబులయ్యు ఏకంబైనతెరంగున పరమాత్మ నొక్కటిగా భావించి- అనగ- బంగరంవక్కటైశృంగారము లనేకములైనభంగి పరమాత్మండు అఖిల ప్రపంచమయుండై భాసిల్లునట్లవుటచే తానొక్కడై పరబ్రహ్మంబు నిత్యమని బ్రహ్మసత్యం జగన్మిథ్యాయనె వేదప్రమాణంబులు బల్కుచున్నవి.

కాబట్టి జాగ్రిత స్వప్నసుషుప్త్యవస్థలు బుద్ధిధర్మంబులగు ప్రత్యగాత్మయందు నానాప్రకారములన్ దోచు నీదృశ్యప్రపంచమంతయు మిథ్యయని తెలియుము. ఒక్క తేజంబు బహురంధ్రంబులం గానంబడు పడుపున నొక్కయాత్మయే పెక్కువిధంబుల దోచుచుండు. హాటకంబు పెక్కురూపంబులు గలదైనబంగారం వక్కటైశృంగారము లనేకములైనభంగి ఏకంబైన తెరంగున పరమాత్మండఖిలప్రపంచమయుండై పరమాత్మ వివిధచేత నాచేతన శరీరములయం

దు పెక్కువిధంబులం గనంబడిన నేకంబుగ భావింపవలయును. ఈయభిప్రాయ ము సువ్యక్తముగ అద్వైతపరముగ చెప్పుచున్నది.

సూతసంహితయందు శ్లోకం॥ మనసావచసాదృష్ట్యా దృశ్యతేన్యైరపీంద్రియైః- అహమేవ-నమత్తోన్యదితి బుద్ధ్యధ్వమంజసా॥ అను యీశ్లోకమందు-పంచేంద్రియములకుదృష్టంబైన పదార్థం బనిత్యంబు గావున గీతాభాష్యం॥ సర్వధర్మాన్ పరిత్యజ్య॥ గీతావచనాత్॥ నేతి, నేతీతి, నేతీతి, శేషితంపూర్ణ ముచ్యతే॥ నేతీతి మహావాక్యానుసారము సర్వము తాను గానని మిగిలిన శే షము తానేయని తాను పరమాత్మయనిన్ని చెప్పుచున్నవి. ఎట్లనిన ప్రత్య గాత్మయందు నానాప్రకారములుగ దోచు నీదృశ్యప్రపంచ మంతయును మి థ్యయని తెలియును. ఇట్లు ఆత్మస్వరూపునిగా సర్వము మిథ్యయని సర్వము తాగానని పంచవింశతితత్త్వములు నిషేధించి సర్వధర్మమర్మకర్మములు పరిత్య జించి తాను ఆత్మస్వరూపునిగా భావించట విశేషము బ్రహ్మైక్యానుసంధా నము సూతసంహితయందు॥ ఏవమాత్మాన మాత్మస్థ మాత్మనైవామృశప్రభో॥ శ్రీమన్ నారాయణమూర్తిమైనవాని ఆత్మస్వగా జేసి స్వఆత్మానం-భవతి-తానే ఆత్మస్తుగాదెలసి తన నిజాకారమును మనంబునతాదెలసి—

శ్రీధరవ్యాఖ్యానః తత్త్వఘట్టమందు శ్లోకం॥ ద్రవ్యంకర్మచ కాలశ్చ స్వభావోజీవఏచ॥ వాసుదేవాత్పరో బ్రహ్మసత్వాన్యోర్థోసతత్త్వతః॥ వ్యాఖ్యానః॥ ద్రవ్యం-మహాభూతాని- వుపాదాన రూపాణి- కర్మజన్మ నిమిత్తం-కాలః- తతః క్షోభకః స్వభావః॥ తత్పరిణా మహేతుః॥ జీవోభోక్తా వాసుదేవాత్పర అన్యో ర్థోనాస్తి॥

మరియు ద్రవ్యంబులైన మహాభూతంబులును దేహమునకు ప్రధానమై ఆధారమై హేతువై కారణమైన మహాభూతంబులు జన్మనిమిత్తంబులైనకర్మంబు లును గర్మక్షోభకంబైన కాలంబును ఆపరిణామహేతువైన స్వభావంబును భోక్త యైన జీవుండును వాసుదేవుండుగా నెరుంగుము. వాసుదేవుండు నారాయణుండు గా నెరింగి॥ నారాయణాత్పరంవస్తు తస్మిన్ నాహం- కదాచ॥ అట్టి నారా యణస్వరూపుండైన ఆత్మవ్యతిరక్తంబు లేదు. శ్రీధరవ్యాఖ్యానః॥ శ్లోకం॥ శశ్వ రూపమహాసైవః పిద్ధభేదమోహాయ- బోధదిషణాయ- నమః- పరస్మై- విశ్వో ద్భవస్థితిలయేషు-నిమిత్తలీలారసాయతేనమః॥ఇదం, చక్రమేశ్వరాయ- సవ్యా ఖ్యానః॥ స్వరూపమహాసైవ- స్వరూపచైతన్యనైవ- బోధః- విజ్ఞానం ఏవదిషణం

ఆశ్రియం యస్య విశ్వస్య సృద్భవాదిషు నిమిత్తం మాయా తస్యాః లీలావిలా సః తయాసహ ఇతిరాజక్రీడా భాగవతః సంస్కృతః తవిలిశశ్వత్స్వరూపచైతన్య భూరిమహిమచేత నపాస్తసమస్తభేదమోహుండవు నఖిలవిజ్ఞానమునకు నాశ్రి యుండవగు నీకు మ్రొక్కెద నోపరేశా॥ జనన స్థితి లయములు అనయం బును హేతుభూతమగు మాయాలీలచు జెందినట్లున సలిపెడు పరమాత్మకు నీకు నభివాదనముల్॥ శ్రీధరవ్యాఖ్యానః- సంస్కృతభాగవతః॥

శ్లోకం॥ అద్ధేహ్యావిద్యయానేపి సంసృతి-ననివర్తతే-మనసాలింగరూపేణ స్వప్నే విచరతోయథా। సవ్యాఖ్యానః॥ ననుతహి। అజ్ఞానవిలసితత్వేన సంసృతి హేతోర్దేహే రస్యసత్యత్వా కింతత్త్వాతన్నివర్తన ప్రియానేననతత్రాహ అద్ధే హీతి లింగరూపేణ వుపాధిభూతేన॥

హే రాజేంద్ర వినుము. స్వప్నంబుచందంబున నజ్ఞానజాతమై విలసితం బగుటజేసి తివిరి- మిథ్యాభూతదేహాదికమునకు నరయ- నివర్తనాయా సమేటికని యంటివేని యు నస్థంబు లేకున్న నధ్యాసోపాధికంబైన మనము దేహా భవదీయసంకల్పాధీనంబులైన శరీరంబులందు బ్రవేశించియున్న జీవ సమూహంబు నీకు శేషభూతంబని తన్ను తా దెలసి కృతార్థులగుదురు. సచరాచరవస్తుజాతంబులకు నంతర్యామివై సర్వంబు నీవయై యుండుట దెలియలేక అనిత్యంబని విపరీతబుద్ధిని దెలియుదురుగాని, కొందరు జగద్ భరితుండవనిన్ని జగద్రూపుడవనిన్ని నైకురవాసుడనిన్ని గటకముకుట కర్ణికాదివివిధభూషణ భేదంబులచే కనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించు చందంబున జగద్వికారానుగతుండయ్యును. అనగసర్వేంద్రియసమన్వితుండును, నిఖిలహేయకల్యాణగుణాత్మకుండవై యుండువని ఆత్మవిదులైనవారు తెలియుదురు కాని, ప్రాకృతులు తన్ను తా తెలియజాలరు. అట్టి జీవులు దేవ తిర్యఙ్మనుష్యస్థావరాదిశరీరంబులలో జొచ్చి శ్రుతి। అణోరణీయాం మహతో మహీయాం॥ అనునట్లు, అణురూపులై యుందురు. అందును తాను యుండి తదంతరాత్మవై యుందువు. కావున సకలచేతనాచేతనాంతర్యామివైన సర్వే శ్వరుండు సర్వశబ్దవాచ్యుడు సకలబ్రహ్మాండనాయకుండైన తన యందు శ్రుతులు ముఖ్యవృత్తిగా ప్రవర్తింపుచున్నవి. కాబట్టి శ్రుతి। మాయాత్మవిశిష్టుండవై యున్న గార్యకారణాత్మకుండవై॥ శ్రుతి॥ కార్యోపాధిరయం జీవః కారణోపాధి యీశ్వరః॥ కార్యకారణములకు విలక్షణుండవైయున్న నీవు—ఇట్లు జీవర్బహు

త్వాణురూపత్వ శేషత్వములు॥ శృతి। కార్యకారణతాం హిత్వా పూర్ణబోధో వశిష్యతే గీతాభాష్యే॥ యీశ్వరుని జగద్రూప తత్వము చిద చిద్విశిష్ఠము శేషిత్వము విలక్షణత్వము సాక్షిత్వము శరీరభూత చిదచిదాత్మకత్వము సర్వ శబ్దవాచకత్వము ఈశ్వరతత్వమందు విశిష్ఠాద్వైత తత్వమును శృతులు చెప్పు చున్నవి. కాబట్టి, సకలకర్మత్యాగ సరణినొప్పి ఆత్మతత్వజ్ఞానమునందు సాక్షి తత్వము శేషించియున్నది. కర్మబద్ధులైన జీవునకు జన్మకర్మకారణంబగును. కాబట్టి సర్వకారణంబగు పరబ్రహ్మము చతుర్వేదములయందును ననేక భంగుల నెన్నబడియున్నది. ఇందులకు ప్రమాణములు శృతులు ననేకంబులు జెప్పుచున్నవి. ఎట్లనిన యీమాడ్కి ననేక ప్రమాణంబు లనంతంబులు ఆమ్నాయంబులు పురాణేతిహాసస్మృతులందును గానంబడుచున్నవి. ఈ అభిప్రాయము ప్రాకృతజనులకు దురవగాహంబై యున్నది. కాబట్టి గొన్ని దృష్టాంతరంబులు శృతిస్మృత్యుపనిషద్ భాష్యసూత్రములు ఆత్మనిరూపణ జేయుచున్నవి.

శృతి॥ ఏకోవశీ సర్వభూతాంతరాత్మ ఏకం రూపం బహుధా యఃకరోతి తమాత్మస్థం యేనుపశ్యంతిధీరా స్తేషాం సుఖం శాశ్వతన్నేతరేషాం ఏకోదేవస్సర్వభూతేషు గూఢ సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా కర్మాధ్యక్ష సర్వభూతాదివాస సాక్షీచేత కేవలోనిర్గుణశ్చ ఏకోనారాయణో నద్వితీయోస్తి కశ్చిత్ ఏకవవశ్శివో నిత్యస్తతోన్యత్సకలం మృషా బహునాత్రకిముక్తేన సర్వం బ్రహ్మమయం జగత్॥ ననేక భేదభిన్నస్తు క్రీడతే పరమేశ్వరః॥ కావున ఆత్మజిజ్ఞాస కలిగి తన్ను తా దెలసిన జిజ్ఞాసాపరులకు తత్వోపదేశమును యొనర్చుచుంటిరి. యాజ్ఞవల్క్య జనకసంవాదమందు, బృహదారణ్యోపనిషత్ నందు చతుర్థాధ్యాయతృతీయ బ్రాహ్మణమునందు ఆ ఉపనిష వాక్యముల నుదహరించుచున్నవి. కాబట్టి ముందు వ్రాయబోవునవి ఏమనగ ఆత్మజిజ్ఞాసయు జీవజిజ్ఞాసయు బృహదారణ్యోపనిషత్॥ భావాభావద్వయంత్యక్త్వానిరాకాశస్థితిర్భవ॥ సర్వేంద్రియ వినిర్ముక్తం॥ జ్ఞానయత్రవిలీయతే॥ తత్ప్రజ్ఞాన విశృజ్యే సమాధితస్యలక్షణం॥ నిత్యం నిరామయం పూర్ణం॥ నిరంజనమనామయం॥ నిర్ద్వంద నిర్వయం లింగం వస్తుమద్రహితంనమః॥ భేదాభేదవివర్జితం॥ నిజనాద మోదవినాశకం॥ అప్రమేయమనంత మప్రతర్క్య మకల్మషం॥ సాధ్యసాధకవర్జితం పరిపూర్ణమద్వయమవ్యయం॥ కార్యకారణహీనమచ్యుతమాది దైవమనా

మయం॥ పంచకోశవినిర్ముక్తం పంచదేహవివర్జితం॥ పంచభూతాది సంగత్వం సవ్వపరమశ్శివః॥ యత్రివ్యోమాదికం నాస్తిత్రియమాయాన విద్యతె తత్రిజ్ఞానాదికం నాస్తి తల్లింగమచలంభవేత్॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణములు బల్కుచున్నవి. కాబట్టి యింకా కొన్ని శృతిప్రమాణములు వ్రాయనైయున్నవి. నిరాలంబోపనిషత్॥ ఆత్మానాత్మవినాశహేతుమనిశం సర్వాతిరిక్తం శుభం పూర్ణాత్పూర్ణ మనామయం సుఖతరం సర్వాపదధ్వంకం సర్వజ్ఞాన జ్ఞాన వినాశకం గురుపదం గురుపదం సర్వాత్మకం నిర్మలం॥ సర్వసర్వభ్రాంతి వివర్జితం గుణహారం సంపూర్ణబోధం నమః।

ఈశ్లోకమునందు పరబ్రహ్మమును నిత్యునిగా విశేషించి చెప్పియున్నారు. నిత్యుడనగ కాలత్రియములందు యుండువాడని అర్థము. ప్రపంచము కాలత్రియములయందు యుండునదిగాదు. కావున యనిత్యమని యర్థము. ఇట్టి పరమాత్మను గూర్చి నిరంతరము విమర్శింపవలయునని చెప్పుటచేత ఆత్మజిజ్ఞాస నిరంతరము విమర్శింపవలయును. కావున పతంజలియోగశాస్త్ర సూత్రయోగములయందు చెప్పిన బ్రహ్మసూత్రమ్॥ సతుదీర్ఘ కాలనైరంతర్య సత్కారాసేవితో దృఢభూమిః॥ యను సూత్రార్థము నిచట గ్రహించునది. కాలత్రియములయందుండునట్టియు ప్రపంచాతీతమైనట్టియు స్వప్రకాశమైనట్టియు ఆత్మజ్ఞానరూపమును సర్వకాలానంద స్వరూపమగు పరబ్రహ్మమె నేనను భావన సకలవిధకర్మలను విద్యుక్తముగ విడిచి చిరకాలము విడువక చేసిన జిజ్ఞాసచేత గాని కలుగదనియు మహాత్ములైన పెద్దలు సూచించియున్నారు. పరబ్రహ్మనుగూర్చి జిజ్ఞాస చేయవలసిన విధి యెట్లనిన, వాసనాక్షయాంతరము గాని బ్రహ్మనిష్ఠ గలుగదు. వాసనాక్షయమనగ- మరియుపాయాంతరములను వివరించుచున్నారు. ఎట్లనగ దంబము- దర్పము- కపటము మున్నగు నసురవాసనలు లేక నసించిన మనస్సు కలవాడై సుఖదుఃఖముల ననుభవించుచుండును. ముందువెనుకటి సందర్భముల జ్ఞాపకములేకనే త్వరగ కలిగినది. దంబము దర్పము మొదలైన చిత్తవృత్తులకు కారణమై మనస్సునందుండు సంస్కారవిశేషము వాసనయని యెరుంగవలయును గదా జన్మాంతర కర్మానుభవముచేత మనస్సునందు వసియించియున్నది. కావున, వాసన యను పేరుగలిగినది. ఇట్టి వాసనకు నాశన మనునది అమానిత్వము దంబత్వము మున్నగు దైవవాసనలు గలుగుటయే ఆత్మానాత్మ

జ్ఞానముచేత దైవవాసనలు జనించును. వానివలన బాహ్యనిమిత్తమువలన కలిగెడి దమమున్నగునవి కలుగజాలవు. ఇదియే వాసనాక్షయము. మనోనాశంబుగాకున్న బ్రహ్మానందానుభవంబు గలుగునే. అనాయాసంబుగ ఈ యానందాంబుధి నోలలాడకయె కలుగునా కలదనుట. అద్వైతాత్మవిజ్ఞానము జ్వలసర్వేంద్రియమానసోపరతియును సంపూర్ణమైయున్న మనోనాశంబు గాకున్నె యితరవృత్తులు మనస్సునందు పుట్టకుండ మనస్సును వశపరచుకొనుటయే యంతఃకరణపరిణామము. మనస్సునందు నప్పుడప్పుడు కలిగెడి సంస్కారములు బ్రహ్మభావనచేత తిరస్కరింపబడును. విరోధలక్షణములగు వృత్తులు మనస్సుతో చేరుటయె మనోనాశన మనబడును. మనోనాశనము లేని సమయమందు చిత్తవృత్తులు కలుగుటయు బాహ్యనిమిత్తముచేత దంబాద్యసురవాసనలు కలుగుటయు కలదు. కావున వాసనాక్షయము లేదు. వాసనాక్షయము లేనప్పుడు మనోనాశనము లేదు. ఇదేవిషయమును గురించిన శ్లోకము నీక్రింద వ్రాయుచున్నారు. ఎట్లనిన, శ్రీరామహృదయ మందు శృతి॥ యావద్విలీనం నమనో నతావద్వాసనాక్షయః నక్షీణావాసనా, యావత్తావ చ్చిత్తం నశామ్యతి॥ మనోనాశన మగునంతవరకు వాసనాక్షయము కాజాలదు. వాసనాక్షయము మైనగాని మనోనాశము కాజాలదు. వాసనాక్షయ మన్నను మనోనాశన మన్నను ఒక్కటే యని తెలియవలయును.

ఈ వాసనాక్షయ మనోనాశనములు ఆత్మజ్ఞానమునకు కారణములని వుపనిషత్తులు మున్నగునవి స్పష్టముగ ప్రతిపాదించుచున్నవి. దైవవాసనలు గలుగుటయే వాసనాక్షయమని వెనుక చెప్పియున్నది. కావున ఇచ్చట దైవవాసనలు ఆత్మజిజ్ఞాససాధనములు నుదహరించుచున్నవి. స్మృతి॥ శాంతో దాంత ఉపరత స్తితిక్షు శ్రద్ధా సమాహితో భూత్వా ఆత్మన్యేవాత్మానంపశేత్॥ శాంతుడు దాంతుడు విషయములనుండి మరలినవాడు సుఖదుఃఖసహనములు గలవాడు శ్రద్ధాయుక్తుడై తనయందే ఆత్మను చూచుచున్నాడు. శృతి॥ అమానిత్వమదంభిత్వా మజ్ఞానం యదతో న్యథా॥ యనునట్లు తనకంటె వేరైన దేహేంద్రియాదులందు నేననెడి తలంపు నభిమానము యితరకంటె విలక్షణమైనది ప్రత్యగభిన్న పరమాత్మే. కావున అభిమానరాహిత్యమునకు ఆత్మజిజ్ఞాస సాధనము గలిగియున్నది గావున, శృతి॥ తతస్తుతం పశ్యతి ధ్యాయమానః అధ్యాత్మయోగాధిగ మెనదేవం మత్వా॥ మనోనాశనమైనపిదప పరిశుద్ధుడగు

పరమాత్మను తెలిసికొనువాడు సుఖదుఃఖములను పొందజాలడు. శృతి॥ యం వినిద్రాజితశ్వాసాస్సం యత్తాసంయతేంద్రియాః జ్యోతిః పశ్యంతియుం జానాః తస్మైన్మయోగాత్మనేన్నమః॥ యనునట్లు నిద్రారహితులును ప్రాణజయము గలవారును నియమవంతులును జితేంద్రియులును నగు మహానుభావులు యోగసాధనముచేతను అఖండజ్యోతిస్వరూపమును తన్ను తా అంతర్యోగదృష్టిచేత చూచుచున్నారో అట్టి పరమాత్మకు నమస్కారము. అట్లయిన ఇదివరకు వాసనాక్షయమువలన ఆత్మతత్వజిజ్ఞాసము గలుగునని శృతులు నిరూపించుచున్నవి. యికను ఆత్మతత్వజ్ఞానమువలన గలిగెడి ననుభవమునే ఫలము యెట్లనిన సంచితప్రారబ్ధరూపములగు పుణ్యపాపకర్మఫలమును శృతి॥ జ్ఞానాగ్నిదగ్ధదేహస్య॥ యనునట్లు జ్ఞానానలప్రభావేన బ్రహ్మజ్ఞానాగ్నియందు కాల్చివేయును. దగ్ధమౌను. కాలిపోవును.

శృతి॥ అగ్నిదగ్ధం యథాబీజం- శాఖాపల్లవవర్జితం. జ్ఞానదగ్ధం తథాయోగీ- పునర్జన్మం నవిద్యతే॥

శ్మృతి॥ అభీజం వృక్షసంకీర్ణం శాఖాపల్లవవర్జితం- పుష్పం నాస్తి ఫలం నాస్తిసంపూర్ణం వృక్షవర్జితం॥

శ్మృతి॥ ప్రజ్వలత్యావకేకుండే- పద్మమూలం ప్రజాయతే నానాలతసమాకీర్ణం- పత్రిపుష్పసమాకులం- తాసాంవృథియథాసత్యం జగసత్యం నసంశయః॥ యిత్యాది ప్రమాణంబులు చెప్పుచున్నవి.

శృతి॥ ప్రారబ్ధాభోగతోనసేత్॥ సంచితప్రారబ్ధరూపములగు పుణ్యపాపకర్మఫలములను- జ్ఞానాగ్నిచేత కాల్చివేయవలెను. అనగ కాల్చినబీజమువలన నంకురము యెట్లులపుట్టదో యట్లెజ్ఞానాగ్నియందు ఆగామిసంచితకర్మములవలన రాబోనట్టిఫలములను- కాల్చివేయుటచేత ఆకర్మలవలన ననుభవించవలసిన సుఖదుఃఖములను జన్మమరణములు గలుగజాలవని భావము. ముల్లోకములయందు దుష్కృతమని యకపాపమునేచెప్పినను పుణ్యపాపములు రెండును, అచట గ్రహింపవలయుననియె సద్గురువులైన మహా ఋషులయొక్క యభిప్రాయము. బ్రహ్మవేత్తలకు సంచిత కర్మవున్న వుండవచ్చును గాని- ఆగామి కర్మమాత్రం యటులకలుగును అని యందురేని బ్రహ్మసాక్షాత్కారము దేహేంద్రియా దివ్యాపారములవలన కలుగబోయెడు పుణ్య పాపకర్మములని గ్రహించవలెను. బ్రహ్మజ్ఞానికి పుణ్యపాపకర్మఫల

ములయందు నపేక్ష లేకయుండును. గాబట్టి దేహేంద్రియాది ప్రపంచము నకు విలక్షణమైన ఆత్మకుమాత్రము సచ్చిదానంద స్వరూపత్వము చెప్పినవి గాని నేను మనుష్యుడనని వ్యవహరించునపుడు మనుష్యుడైన నేననిగదా యని యర్థము. ఇచ్చట సచ్చిదానందత్వము మనుష్యునకున్ను నేనను ఆత్మకున్ను నుభయత్ర సాధారణముగా ప్రాప్తించుచున్నది నాశరీరము నా కన్న ఆత్మ యింద్రియభిన్నుడుగా దోచినను నేను మనుష్యుడనను వాక్య ములోమాత్రము నేననునది దేహసంబంధమగుటచేత పూర్వాపర విరోధము లు సంభవించును. శరీరాదికములు బ్రహ్మచైతన్య సహాయమువలన ప్రకా శించునవిగాని స్వయంప్రకాశమానములు గావు. అనగ- దేహేంద్రియము లు ఆత్మయొక్క- ప్రకాశమానమువలన ప్రకాశించుచున్నవిగాని తనంతట తాము ప్రకాశింపనేరవుగావున భానుని యొక్క- తేజమును నాశ్రయించు స్వభావకర్మములందు ఈమానవులు వ్యవహరించుచుండిరి గావున మత్ ప్రకాశమునంటి ధీమానసేంద్రియములు స్వకీయములైన సమస్త కార్యముల యందు మనుష్యులు జరించునం దభిమానవృత్తులతో గూడియుందురు గావు న- శరీరమున్నగు హానియందు ఆత్మబుద్ధి కలుగుట జీవభ్రాంతిగాని యథా ర్థముగాదు. దీనినే అధ్యాసయని- ఆభాసయని- భాష్యమందు చెప్పియున్నా రు. ఐతే ఆత్మ నెరుంగుటకు ఆత్మస్వయంప్రకాశుడేగదా అట్టిఆత్మ నెరుంగు టకు అంతఃకరణ సహాయమేల. ఆత్మను- అజ్ఞానమను నావరణము నావరిం చియున్నది. తెరచాటున నుండు పదార్థములు సాక్షాత్కరించవో అట్లు అజ్ఞానావరణముచేత బ్రహ్మచైతన్యము స్ఫురించుట లేదు. స్వప్రకాశమైన బ్రహ్మచైతన్యమే నేను యనుదృఢజ్ఞానము గలుగుటయే నజ్ఞానావరణము నకు విచ్ఛేదము కలుగుట యగుచున్నది. నజ్ఞానావరణము నాశనమునకు (నేను) యని చెప్పబడును. అంతఃకరణవృత్తి యావశ్యకము.

అట్టి అజ్ఞాననాశనమే బ్రహ్మచైతన్య స్వరూపమనియు చెప్పబడుచున్న ది. జీవభ్రాంతిరహితమే జన్మరహితం- జన్మరహితమె కర్మరహితంబైన తు ర్యాతీతంబైన పరబ్రహ్మస్వరూపమునందు నిర్వికల్పసమాధి జెందగోరి విక ల్పవృత్తి లేక సంకల్పములనుమరచి కర్మములను నిష్కామయాబ్రహ్మార్ప ణంబుగా జేయుచు బ్రహ్మకర్మసమారభేయను వేదశృతిప్రమాణములను బట్టి విచారించి సర్వకర్మ పరిత్యాగంబు జేయుచు యిహాముత్రార్థఫలభోగ

విరాగుడై ఫలకాంక్షగోరక తానుతానై బాహ్యసంకల్ప కర్మలనువిడచి ప్రకృతి ధర్మములనంటక తానునై పరబ్రహ్మమైతానై అకర్త- అభోక్త- అసంగుడై బ్రహ్మ నిష్ఠాగరిష్ఠుడై నివాతదీపచందమున నున్నదియే పరమ రహస్యనిర్వికల్పము. అట్టి నిర్వికల్పం బెవ్విధంబున నెరుంగబడును. గాలిలేని దీపకళికచందంబున- అలలునిశ్చలేని జలధిరీతి- నిశ్చలాత్మయున్న నిర్వికల్పం బని యందురుబుధులు. మనోవృత్తి సర్వావస్థలనంటక శుద్ధస్ఫటిక సంకాశంబు ననుండుట నదియెవ్విధంబన్న బ్రహ్మవేత్తయొక్క యోగాభ్యాసలక్షణ నాహార నియమములు ఆహారంబులనువిడచి నవిద్యాకార్యవిరక్తుండై, విద్యాయాత్రిమున నిలచి- జలరేణుకాన్యాయంబున నవిద్యాభంగముజేసి దానిందొలసి అనగ జలంకతకరేణువత్॥ అనగ, యిండువతీసిన నీటివలె అనగ అవిద్యాజ్ఞానమను దేహాదిద్రియాభిమానమును జీవభ్రాంతినివిడచి అధర్వ ణవేదోక్తోపనిషత్తులో ఐతత్మబ్రహ్మయని పల్కుచున్నదిగావున యీ ఆత్మ బ్రహ్మమే యనిన్ని- నేను బ్రహ్మనుయితిని యనగ తానుతానైతి ననే ననుభవమున తాను కేవల శుద్ధాద్వైత పరమతత్వరహస్యార్థంబు వినుమని ఇట్లనిన- బ్రహ్మనిష్ఠాగరిష్ఠుడు తాజేయు సర్వకర్మలున్ను నిష్కా మయా ఆమ్నాయవిధిపూర్వకంబుక ఫలకాంక్ష వివర్జితుడై- సంసార సంగ మములు సర్వమునుగలిగి సంగిగాక తాను సర్వసాక్షియై మృత్కుటకచంబు న మెలంగుచుండుకార్యములు సర్వమునుజేసి తానుకర్తగాక తామరాకు యందు నీటిబిందువవలె నున్నవాడు- గావున, భోగములు సర్వమునుజెంది భోక్తగాడు. అద్దమందు రూపమంటని యట్లు యున్నవాడున్ను విగత సంకల్పు డై యుండు బ్రహ్మవేత్త కాబట్టి నట్టి బ్రహ్మ నిష్ఠాగరిష్ఠుండైనవాడు వనము నున్ననేమి గృహవాసముజేసిననేమి ఆత్మభావనయునసంగవృత్తి యరిష డ్వర్గంబును జయించినవాడు యెక్కడనున్ననేమి- అరిషడ్వర్గములు జయిం చనివాడు వనముననున్నను గృహవాసముజేసిననేమి- నిర్మలజ్ఞాననిష్ఠగల బ్రహ్మజ్ఞానియొక్క నడత యెట్టిదనిన- బాహ్యమునకు బైలసంరంభి లోపన సంరంభియై కార్యతంత్రంబులు గడిపెనేని- చింతపండు గుల్లచింతపండు నంటినట్లుగ గుల్లకున్ను పుట్టుకున్నులోను గింజకున్ను ఏమిసంబాధములేన ట్టుయెట్లనిన సంబాధంగలిగియున్నది. పండినచింతకాయ ఆచింతకాయపం డినవెనుక విచారించి విప్పి అనగ అధ్యాత్మతత్వవిచారణచేయగ తనకున్ను

ప్రకృతి సంబంధమైన ప్రపంచవ్యవహారమునకును పంచవింశతితత్వముల కున్ను అవస్థాత్రయములకున్ను సాక్షియై పంచకోశవ్యతిరక్తుడై॥ పంచ భూతాది సంగత్వం సమమగమశ్శివః॥ ప్రస్థానత్రయమునకు విలక్షణమై వుత్పత్తి స్థితిలయమునకు విలక్షణమైన విరాట్టుస్వరూపమై సర్వసంగపరిత్యా గియైయున్న సఫల ప్రయత్నంబు విఫలప్రయత్నంబు తనకు తుల్యంబుగా దలచెనేని ఆగత అనాగతములనగ వచ్చినది రాబోవునది. సుఖదుఃఖములు సుఖము స్వాభావికము దుఃఖమాగంతుకము తనకు వేరుగాభావించి అనగ తాను బ్రహ్మమెయని తాదెలసిన అంటక తాగాక యున్నవాడు నని వార్యమై కర్మమునవచ్చు సుఖమువర్జించి యట్లుభోగించెనేని. నేతినేతీతిమహా వాక్యములచేత. సర్వము తాగాదని గడద్రోచి ఆద్యంబు జిహ్వాయందు నంటనట్లు నెయ్యి జిహ్వాకు జిడ్డునంటనియట్లుతాను జాగ్రస్వప్నసుషుప్తి అవస్తలకు విలక్షణమైన తుర్యావస్థయందు ప్రత్యగాత్మ తానని దెలసి తెలి యని చందమున తెలసియుండవలెను. సౌఖ్యంబు దుఃఖంబుసంప్రాప్తమైనచో నుబ్బుస్పృక్కుటు లేకనుండెనేని. సుఖదుఃఖములు సంప్రాప్తమైనయెడల ఒక ప్పుడు దుఃఖము. ఒకప్పుడుసుఖము. యీరెంటియందు యనురాగము లేని వాడై ఒకప్పుడు గొప్ప ఒకప్పుడు కొద్దియనె ఆశలేనివాడై. సుఖదుఃఖము లైనివాడై చిత్రభానుండును చీకటంటని యట్లు ఆకాశమున వాయువంటనట్ల నగ సూర్యుడు చీకటిని అంటనట్లుగను ఆకాశమున వాయువంటనట్లుగను. బ్రహ్మవేత్తలు యీ మాయాప్రపంచమునందు నఖిల వ్యవహారములుజేసి యంటక॥ ప్రారబ్ధా భోగతోనశ్యేత్॥ ప్రారబ్ధ వున్నంతవరకు తనంతటతాను వచ్చి తనంతటతాను మటుమాయముగా బోవును. జీవపరమేశ్వరైక్యసత్సి త్సుఖానుభూతి నిస్సంశయాత్ముడై యుండెనేని బ్రహ్మజ్ఞాని ప్రారబ్ధవశము న వ్యవహారియైన ముక్తిసామ్రాజ్య పట్టాభిషిక్తుడగును. జీవబ్రహ్మైక్యజ్ఞానస మాధి నిష్ఠాగరిష్ఠుడై. అమనస్కారూఢ రాజయోగ మోక్షసామ్రాజ్యపదము జెందుగాక. సద్గురుముఖవివేకజ్ఞానమనే దర్పణంబున, తన్ను తా తెలియవలె ను. ముఖము మాలిన్యంబైన అద్దము మాలిన్యంబుగా గనబడును గాబట్టి బ్రహ్మవేత్త మాయాసంసృతియందు, చెప్పితె వినుట విని గ్రహించుట గ్రహిం చి ధారణజేయుట ధారణజేసి నమ్ముట, నమ్మి మననముజేయుట, అందు లీన మౌట, పిదప నిధ్యాసనుపొందుట, పిదప బాలోన్మత్త పిశాచవత్తుగా నుండు

ట, బ్రాహ్మణేగ విహస్థిని॥ సునిచైవసుపాకేచ, పండితసమధర్శినాహా॥ యనునట్లు, బ్రహ్మవేత్త, తెలసి తెలియకయుండును. అట్టి నిర్వ్యాసనుని సాటియందైన గలరేయనిన, ఉప్పుయున్ను కప్పురమున్ను ఒక్కపోలికగానే యుండును గావున, చూడచూడగ, రుచులు జాడవేరుగ నుండును. కాబట్టి, పురుషలలో పుణ్యపురుషులు వేరుగానే గనబడుదురు. కావున చిత్త విశ్రాంతి బొందుదురు.

శ్రీ మహాబుషి నిఘంటిత రాగ శాస్త్రము.

చతుర్మహాయోగము.

—♦ భుశుండనే కాకులరాజు వసిష్ఠునకు చతుర్మహాయోగము బోధించుట ♦—

మహావాక్యయోగము మహాబుషులచే విచారించబడినది ఎట్లనిన,

1 ప్రజ్ఞానం బ్రహ్మేతి-వ్యజానాత్,

2 అహంబ్రహ్మాస్మి వ్యజానాత్-

3 ఐమాత్మాబ్రహ్మేతి వ్యజానాత్-

4 తత్వమసీతి-

5 నేతినేతీతి-

6 సత్యజ్ఞాన మనంతం బ్రహ్మేతివ్యజానాత్-

7 సర్వఖల్విదం బ్రహ్మేతివ్యజానాత్-

8 ఆనందో బ్రహ్మేతివ్యజానాత్-

ప్రజ్ఞానంబ్రహ్మేతి- వ్యజానాత్ ప్ర-జ్ఞానం- బ్రహ్మ ప్ర- ప్రకృత్తి- జ్ఞానం- అనగ- తెలివి- గ్రాహ్యశక్తి- మెరుక- యిరువైఅయిదోతత్వం- జ్ఞాత- ప్రజ్ఞానం- వ్యవహారీక రీజీవుడు- శరీరోపాధ్యమైన కించజ్ఞుడు- ఆకాశహంశమైన సునీలమైన హంసయనే- మనస్సనేబిందువ- జీవకళ- ప్రజ్ఞానం.

ఇరువదినాలుగు తత్వములచేతకూడినది- చతుర్వింశతితత్వములుతోకూడినదే ప్రకృత్తి. యీచతుర్వింశతితత్వములను గ్రహించినదే 25 దో తత్వంజ్ఞాత- ప్రజ్ఞానంబ్రహ్మ ॥శ్రుతి॥ ఏనేతుతేశ్రృణోతీదం- జిఘ్రతీవా-కరోతిచ- స్వాదస్వాదువిజానాతి- తత్ప్రజ్ఞానమితీర్యతే ॥ ఇత్యాదిబుగ్వేదవాక్యం॥ స్వాధిష్ఠానచిదాభాసుడైన జీవుడు కన్నులనుండివెడలిన అంతఃకరణవృత్తితోగూడుకొన్న యేజ్ఞానముచేత నేత్రమునకు విషయములగు- తెలుపు- నలుపు- పసుపు- ఆకుపచ్చ- మెరుపు- మిశ్రము లావు- సన్నము- పొట్టి- పొడుగు

లనెడు దశవిధరూపంబులును జూచుచున్నాడో శోత్రిమునుండి వెడలిన విజ్ఞాన ముచేత శోత్రిమునకు విషయములగు అకారాది శోడశస్వరూపశబ్దంబులను వినుచున్నాడో నాసికాద్వారములనుండి వెడలిన విజ్ఞానముచేత నాసికకు విషయములగు సుగంధదుర్గంధములను గ్రిహించునో జిహ్వనుండి వెడలిన విజ్ఞానముచేత నాలుకకు విషయములగు వగరు తీపు వుప్పు కారము చేదు పులుసు ననెడు షడ్రసములను గ్రిహించునో త్వగింద్రియమునుండి వెడలిన విజ్ఞానముచేత త్వగింద్రియమునకు విషయములగు-శీతఉష్ణ-మృదుకఠిన స్పర్శంబులును గ్రిహించునో వాక్కుగుండా బయలువెడలిన అంతఃకరణవృత్తితో గూడుకొన్న విజ్ఞానముచేత మాట్లాడుచున్నాడో విజ్ఞానముచేత చేతులతో యిచ్చి పుచ్చుకొనుట గ్రిహించునో విజ్ఞానముచేత కాళ్లతో నడనడమును గ్రిహించునో విజ్ఞానముచేత పాయురింద్రియముద్వార మలవిసర్జనను తెలసికొనునో విజ్ఞానముచేత వుపస్థేంద్రియమందలి విషయానందమును గ్రిహించునో అదిప్రిజ్ఞానము. అనగ సమస్తభూతములయందు అంతరాత్మగానుండు తెలివి అనగ ప్రిజ్ఞానం బ్రిహ్మయనగ సృష్టిబ్రిహ్మ సగుణబ్రిహ్మ పంచవింశతితత్వములతో కూడి వ్యవహారించుచున్నది. ప్రిజ్ఞానం బ్రిహ్మయనునది సమస్తభూతములయందును మనుష్యులయందు ఖండాఖండములుగా ప్రికాశించెడు ఆత్మస్వరూపమే బ్రిహ్మస్వరూపము. చైతన్యమనినను ప్రిజ్ఞానమనినను బ్రిహ్మమనినను పరబ్రిహ్మమనినను పేర్లుమాత్రిమే వేరుగాని వస్తువయొక్కటియె యని తెలియునది. ఆప్రజ్ఞానము బ్రహ్మస్వరూపమేగానిపరబ్రహ్మమునకు అనన్యమైనదియని. యీ వాక్యమువల్ల తెలియగలదు. ఇది ఋగ్వేదవాక్యము. జాగ్రిదవస్థస్థూలశరీరము అన్నమయకోశము. పంచవింశతితత్వాత్మస్వరూపము. హృదయాకాశమందు త్రినేత్రిమధ్యమందు సునీలమైన హంసయనె మనస్సనే బిందువనే పావ ప్రజ్ఞానంబ్రిహ్మమని వేదముపల్కుచున్నది. దీనినే మహాకాశబళితబ్రిహ్మమని చెప్పుచున్నవి. గాబట్టి-

శృతి॥ చక్షోర్మధ్యేస్థితంగుహ్యం అంగుష్ఠంపరమాత్మకమ్ తస్మాగ్రి సూక్ష్మకంధృవం॥ ఈప్రిజ్ఞానము నేత్రిమధ్యమున గోప్యముగ అంగుష్ఠమాత్రి పురుషుడగు పరమాత్మయున్నాడు—॥తైత్తరీయోపనిషత్తు॥

నీలతోయదమధ్యస్థ విద్యుల్లేఖేవభాస్వరా నీవారశూకవత్తన్వీపీతాభాస్వత్తనూపమా తస్యాశిఖాయా మధ్యేపరమాత్మావ్యవస్థితః॥

భావార్థః॥ నేత్రిస్థానమందుండెడు నల్లగుడ్డునకే నల్లకలువయని చెప్పెదరు. అందుమధ్యను నివ్వారిధాన్యపు ముల్లువలెనే నతిసూక్ష్మమగు రంధ్రమున్నది. అందు విద్యుల్లేఖయనెడు మెరుపుతీగె ప్రకాశించుచుండును. అదియే కళ, ఆకళే ప్రజ్ఞానం, ఆకళలో నిష్కళయే పరమాత్మస్వరూపం, యీ నేత్రిస్థానమే పరమాత్మస్థానమని చెప్పెదరు. ఈకళయే ముక్తికాంత యనియు ఆపోజ్యోతియనియు ప్రజ్ఞానమనియు స్వప్రకాశమనియు చెప్పుదురు. ఈప్రకాశము వల్లనే సూర్యునికి ప్రకాశము గల్గినది. సూర్యుని వలన చంద్రునికి ప్రకాశముగలిగినది. ప్రకాశమునకు కారణము ప్రజ్ఞాన స్వరూపమైన కళయేయని తెలియునది. ఇదియే హిరణ్మయకోశము. సూర్యునియొక్క కాంతి తెలుపు. సర్వత్రి తెలిసినవిషయము. అదిపి శుద్ధసత్వప్రధానము సూర్యునికాంతి ప్రత్యక్షముగ తెలుపురంగైనను నిజముగ విచారించి చూడగ వివిధరంగులయొక్క చేరికయని తెలియవలెను. సూర్యకాంతి ముక్కోణపద్దముచేత భాగించబడి వివిధరంగులయినట్లు నేత్రిస్థానమందును 7 రంగులుగలవు. 1 మెరుపు నారింజపండువలె వర్ణము మెరుపు పసుపురంగుకలసిన వర్ణము పసుపుపచ్చవర్ణము అకుపచ్చవర్ణము నీలవర్ణము దీనికే నల్లగుడ్డుయని చెప్పెదురు. సునీలవర్ణము ఇదియే పాపయనె ఇంద్రనీలవర్ణం కళ ప్రజ్ఞానం బ్రహ్మ అద్దముదెచ్చి నందులో ప్రతిబింబమును చూచినచో అన్నిరంగులు తెలియగలవు. ఈ ఏడురంగులు సప్తచక్రింబులనియు అందలి కళయె సుషుమ్నయనియు ప్రజ్ఞానమనియు ఆకళలో నిష్కళయె పరబ్రహ్మమనియు శృతులు చెప్పచున్నవి కేశోస్కలనాదులు ఆస్థానమునందె గలుగును. కావుననే కేశోస్కలనమప్పుడు నీరసమును నిస్త్రాణయును నిద్రామోహములు నేత్రిములయందు బహుపును గలుగును. ఇది స్వానుభవమువల్లనే కలుగును. తైత్తిరీయోపనిషత్తు॥ అణోరణీయాం మహతోమహీయాం॥ నాత్మా గుహాయాం నిహితోస్యజన్తోః॥ ఇత్యాద్యుపనిషత్ ప్రమాణంబులు చెప్పచున్నవి. అతిసూక్ష్మములగు అణువుకంటె అణువును నతిసూక్ష్మమైన మహత్తుకంటె మహత్తును నగు పరమాత్మ జంతువులయొక్క బుద్ధి గుహాయందుండును. తైత్తిరోపనిషత్॥ జాలసూర్యమరీచస్థం యత్సూక్ష్మం పరంరజః॥ తస్యష్టాష్టమోభాగః అణురిత్యభిధీయతే॥ భృవోస్థానే అధఃపద్మంద్విదళంతత్రి శోభితం హంక్షాత్యక్షరసంయుక్తం వర్తతే వాయుమండలమ్॥ రెండు కనుబొ

షులమధ్యను సోహంయనే హంసస్వరూపము ఇంటికప్పులోని సందులగుండా
తాలెను సూర్యకాంతిలోని నలుసులుయొక్క ఆరోభాగమునకు లేక ఎనిమిదో
భాగమునకు అణువనిపేరు—నేత్రిమందుయున్న పపయనే బిందువనె కళకు
ప్రిజ్ఞానమని పేరు—ఆమధ్యను నివ్వరిముల్లువంటి అతిసూక్ష్మమగు రంధ్రిము
న్నది. ఇక్కడనుంచి యేనాడులు కపాలమునకు బోవును. ఆబ్రిహ్మరంధ్రి
మధ్యమందు ముక్తికాంతయున్నది. ఈనాళమే నడినాళమనియు బ్రిహ్మరంధ్ర
మనియు మేరుశిఖరమనియు సుషుమ్నానాళమనియు చెప్పుదురు. అందుండె
డు ముక్తికాంతయె కళ ప్రిజ్ఞానం జీవతత్వం జ్ఞాత ఆపోజ్యోతియని చెప్పుదురు.

రక్తశ్వేతకృష్ణనీలవర్ణముల మధ్యను బ్రికాశించు ఆపోజ్యోతినే ప్రి
జ్ఞానబ్రిహ్మ నీలతోయదమధ్యస్థమైన విద్యుల్లేఖయనియు అణురుండనియు చె
ప్పుదురు. క్షేత్రజ్ఞుండనియు దేహియనియు ఆత్మయనియు ఇదియే అంతర్
లక్ష్యము. ఇదియే గగనమందిరి మేరుశిఖరస్థానం. ఇదియే మేరువగిరియనియును,
ఆశిఖ చిన్మయనేత్రిస్థానం కైలాసం సత్యలోకవైకుంఠములకు స్థానమైనదియు
అధిప ఇది మర్మమంగధరాగ్రిమధ్య వార్ధినడుమను కృష్ణాశ్రియద్వారవతిని
యాత్మమున్నాడు. సూక్ష్మదృగ్వ్యాప్తిచేత జ్ఞాతగలవాడవై కనుసంజ్ఞచేత
ఇంద్రియవిషయంబులం దొక్కొక్కటి ప్రిజ్ఞానమనె తెలివిచే గ్రిహింపంబడి
యుండ నా తెలివి యావిషయంబు విడచి మరియొకవిషయమునకు పోవునప్పు
డు పూర్వముపొందియున్న విషయములను వదలుటచేతను యితరవిషయంబు
లను గ్రిహించకుండుటచేతను యీమధ్యకాలంబున విషయముల నటకుండ
ఆప్రిజ్ఞానంబనే తెలివి తన్నుతాదెలసిన తెలివికి యేరూపంబో అదియె చిదా
కాశంబు. స్థూలంబునుచూచువాడురు గ్రిహించువాడు ప్రిజ్ఞానస్వరూపమైన
జ్ఞాత. ఈజ్ఞాతే తన్నుతాదెలసి తాను సర్వసాక్షి ప్రిత్యగాత్మ. ఇదే సాక్షి
చైతన్యస్వరూపమైన సాక్షియనియు చూచువానికి మనస్సుసాక్షియనియు మన
స్సుక క్రిమక్రిమముగ బుద్ధియనియు బుద్ధిక్రిమక్రిమముగ ఆత్మయనియు ఆత్మ
క్రిమక్రిమముగ పరమాత్మయనియు పరమాత్మ క్రిమక్రిమముగ పరబ్రిహ్మ
మనియు మహాఋషిప్రోక్తములున్నవి.

జీవశృతి॥ పంచీకృత మహాభూతసంభవం కర్మసంచితం॥ శరీరంసుఖదుః
ఖానాం భోగాయతనముచ్యతే॥ పంచీకరణముచేయబడిన పంచమహాభూత
ములవల్ల నేరుపడిన ఆగామిసంచిత ప్రారబ్ధములు గలిగినట్టి స్థూలశరీరమే సు

సుఖదుఃఖానుభవమున కునికిపట్టు. దీనినె ఓతయని జ్ఞాతయని చెప్పుదురు. ఇదియే ప్రబ్రజ్ఞానము. అత్రశ్రుతి॥ పంచప్రాణమనోబుద్ధి దశేంద్రియ సమన్వితం అపంచీకృత భూతోత్థం సూక్ష్మాంగం భోగసాధనం॥

సమానవ్యానోదాన ప్రాణాపానంబులనెడు పంచప్రాణంబులును మనోబుద్ధులును శ్రోత్రచక్షుజిహ్వాఘ్రాణంబులనెడు జ్ఞానేంద్రియంబులును వాక్పాణిపాదపాయుపస్థలనెడు కర్మేంద్రియంబులను యీపదునేడింటితోనుగూడినది లింగదేహం. ఈలింగదేహమె ప్రజ్ఞానఘనస్వరూపము. ఇదేచిద్ఘనానందస్వరూపం. ఇదేప్రజ్ఞానం. ఆపంచీకృత పంచమహాభూతములవల్ల నేర్పడినదియైనగు యీసూక్ష్మశరీరమనేదే ప్రజ్ఞానము. సుఖదుఃఖములవల్ల ననుభవించునది సాధకము. ఈప్రజ్ఞానమునుదెలసిన తెలివియే హిరణ్మయగర్భుడు ప్రజ్ఞానమే అనుజ్ఞాత యనియు అందురు. మలినసత్వ ప్రధానసత్వ రజస్తమోగుణాత్మకమైన అవిద్యయే మహదహంకారములతో కూడినదే ప్రజ్ఞానం.॥ విద్యాశ్రుతి॥ అనాద్యవిద్యానిర్వాచ్యాకారణోపాధిరుచ్యతే॥ ఉపాధిత్రితయాదన్యమాత్మానమవధారయేత్॥ వాక్కులచేత చెప్పనలవిగానిదియును ఆదిలేనిదియును నగు జ్ఞానమే ప్రజ్ఞానము. ఆత్మ ప్రజ్ఞానము — యీప్రజ్ఞానమునకు సాక్షి నిష్కళాస్వరూపమైన పరమాత్మ ఆదికల్పుడు శరీత్రయవిలక్షణుడు అవస్థాత్రయసాక్షి హిరణ్మయకోశము. ఇదేప్రత్యగ్భిన్నపరమాత్మ తుర్యావస్థ. యీప్రత్యగ్పరమాత్మే నేను గావున, (2) అహంబ్రహ్మాస్మి—అహం-నేను, బ్రహ్మ- పరబ్రహ్మము, అస్మి- అయితిని, అనగ నేనయనెడి అహంభావం పోయి పరబ్రహ్మమునైక్యమగుచున్నాను. ఇచట జీవుడైన ప్రజ్ఞానంబనే ఆహంశబ్దముచేత చెప్పబడియున్నాడు. ఇదియజుర్వేద వాక్యం॥ స్వప్నావస్థ సూక్ష్మదేహం ప్రాణమయకోశం॥ శ్రుతి॥ పరిపూర్ణపరాత్మస్మి దేహే విద్యాధికారిణీ బుద్ధిసాక్షితయాస్థిత్వా స్ఫురన్నహమితీర్యతే॥

(21600) యిరువైయొక్కవెయ్యి ఆరునందల హంసలు ప్రతిదినము సోహం హంసోహం అని యిడాపింగళనాడులయందు సంచరించుచున్నదే అహంయనే జీవజ్ఞప్తి. ఇదే జ్ఞానస్వరూపమైన తానే పరబ్రహ్మము గావున యిరవైయొక్కవెయ్యి ఆరువందల హంసలు లయమైన నిష్కళే తానైన పరమాత్మ అహంబ్రహ్మాస్మి॥ నేను పంచవింశతితత్వములుగాను నేను పరబ్రహ్మమునే గాని అహంసోహమనే జీవుడుగాను. నేనే బ్రహ్మమని తన నిజరూపమును తాను

దెలియుట తాను తా నౌటయే అహంబ్రహ్మాస్మి నేను పరబ్రహ్మనైతినని తన్ను తా దెలియుట కాబట్టి తత్వమసియనగ—తత్—త్వం అసి యనగ తత్—పదార్థమైన—పరబ్రహ్మము—త్వం—నీవు—అసి అయితివి. తత్పదార్థమై పరబ్రహ్మము నీవైతివి యనునట్లు తత్పదార్థము ఆపరబ్రహ్మ స్వరూపమే. త్వం—నీవు అనగ దేహేంద్రియాదులకు విలక్షణమై అతీతమై తాను తానై ఆపరబ్రహ్మమే నీవు యని శ్రుతి చెప్పుచున్నది.

సర్వసారోపనిషత్॥ ఏకమేవాద్వితీయం స్యాన్నామరూపవివర్జితమ్॥ సృష్టేఃపురాతునాప్యస్యతాదృక్త్వతదితీర్యతే॥ ఇత్యాద్యుపనిషత్। భావార్థః॥ సృష్టికి పూర్వంబు సృష్టికి పరమందు సృష్టియున్నప్పుడు సృజనలేక పూర్వదక్షిణంబుల పశ్చిమోత్తరముల నాల్గుమూలల మీద నడుమ క్రింద యచలమై సత్యమై యాద్యంతశూన్యమై పరిపూర్ణమై బట్టబయలుగాను యేకమైయుండు యేబాధ లేకనుండునట్టి వస్తువు కేవలాత్మనగబడును అని శ్రుతివాక్యము లున్నవి.

సృష్టికాలంబునను అనగ ఆ కాలంబునను వుపదేశకాలమందుగను తత్పదార్థమైన పరబ్రహ్మము అసి అయితిని. అసిపదం అనగ బ్రహ్మపదము పూర్ణపదము పరమపదం నేనైతిని. అనగ జీవబ్రహ్మైక్యమై తాను తానై తాను బ్రహ్మమై యున్నదే అసిపదము.

శ్రో॥ త్రేంద్రియాతీతంచిత్తత్వత్రిత్వంపదేరితామ్॥ ఏకతాగ్రాహ్యతే సీతిత ద్రైక్యమనుభూయతాం॥ అని మనుశ్రుతి.

వినునటువంటి శిష్యునియొక్క దేహేంద్రియాదులకు అతీతమైన చైతన్యబ్రహ్మము త్వంపదముచేత చెప్పబడును. ఇదే జీవబ్రహ్మైక్యము. గురుశిష్యైక్యము అశిపదము అని చెప్పుచున్నవి. మనస్సు-మారుతము-దృక్కు యీ మూడున్ను పరబ్రహ్మమందు లయము కావడమే అశిపదము. ఇదే యోగము. తాను తానైనదే అశిపదము.

తత్.—ఈశ్వరస్వరూపము పరమాత్మస్వరూపము.

త్వం—జీవస్వరూపము ప్రత్యగాత్మస్వరూపము.

అసి—జీవేశ్వరైక్యము ప్రత్యగాత్మ పరమాత్మైక్యము.

ఇది సామవేదవాక్యం—సుషుప్త్యవస్థ మహాకారణము తుర్యము తుర్యాతీతమే అసిపదము.

సర్వసారోపనిషత్॥ భావాభావద్వయం త్యక్తనిరాకాశస్థితిర్భవ॥ ఆకాశస్యగుణశ్శబ్దోఽసశ్శబ్దోబ్రహ్మముచ్యతే॥ భావర్థః॥ భావము అభావము గానిది నిరాకాశము-నిరామయము- గుణశబ్దాకాశముగానిది- జీవాత్మగానిది- నిశ్శబ్దము శబ్దము గుణములేని నిరామయము నిర్భయములు.

అయమాత్మాబ్రహ్మమనగ— అయం-స్వయంప్రకాశమైన నిత్యమై అపరోక్షమైయుండు యీయాత్మ బ్రహ్మస్వరూపమే.

బ్రహ్మము పరబ్రహ్మము యిది అథర్వణవేదవాక్యము తుర్యాతీతము తుర్యము ఆత్మస్మృతి.

స్వప్రకాశపరోక్షత్వాద్వయమిత్యుక్తితోమతః।

అహంకారాదిదేహాంతా త్ప్రత్యగాత్మేతిగీయతే। దృశ్యమానస్యసర్వస్యజగతస్తత్వమీర్యతే। బ్రహ్మశబ్దేనతద్బ్రహ్మస్వప్రకాశాత్మరూపకమ్॥ అఖండతేజోమయాకార సచ్చిదానంద ప్రత్యక్షసాక్షాత్కారమైనది నేననెడి అహంకారరహితమై జీవభ్రాంతిరహితమై ద్వైతదోషరహితమై యున్నది. తానైన పరమాత్మ అట్టి ఆత్మను దెలియుటకు—శృతి॥ వజ్రంవజ్రేణభిద్యతే॥ జ్ఞానేనజ్ఞేయమాలోక్యః॥

తన్ను తా దెలియుటయు ముంటిచేత ముల్లుతీయునట్లును పుష్యరాగము మొదలగు రాళ్ళన్నియు రత్నముచేతనే కోయబడును గాని యితరరాళ్ళచేత కోయబడవు. రత్నము రత్నముచేతనే కోయబడును గాని వజ్రం వజ్రంచేతనే కోయబడును గాని యితరరాళ్ళచేత కోయబడవు గావున మనస్సుచేతనే బ్రహ్మమును దెలియవలెనే గాని యింద్రియములు పరమాత్మను దెలియజాలవు. జ్ఞానమనే తెలివిచేతనే జ్ఞేయమనే బ్రహ్మపదార్థమును దెలియవలెనే గాని తదితరమైన యింద్రియములవల్ల తెలియజాలవు. తన్ను తానే దెలియవలెను. తనకన్న నన్యమైన పదార్థములేదు గావున తన్ను తానే దెలసి తాను తానై యుండవలయు నని భాష్యకారులు చెప్పుచున్నారు.

సర్వంఖల్విదంబ్రహ్మ' సర్వము బ్రహ్మస్వరూపము. తుర్యాతీతము- శరీరరహితము-పంచకోశరహితము-దత్తాత్రేయోపనిషత్॥

జీవాత్మ పరమాత్మైక్యావస్థ త్రిపుటిరహితః॥

పరమానందస్వరూప— శుద్ధచైతన్యాకారసనా మాధిః॥

మనోశృతి॥ జీవబ్రహ్మైక్యం- త్రిపుటిరహితం- ఆనందస్వరూపం- కేవ

ల శుద్ధచైతన్యస్వరూపంబైన పరబ్రహ్మము సుఖముగాదు దుఃఖముగాదు యీరెంటియొక్క సంతోషము వ్యసనము యీరెండూ కానివాడు అంటనివాడు సృష్టిస్థితిలయములు శరీరధర్మంబులు గనుక వాటిని అంటనివాడు పొందనివాడు లేనివాడు ఆదిమధ్యాంతములు లేనివాడు అంతట పరిపూర్ణమై బ్రహ్మమైయున్న తానే గావున జీవాత్మ పరమాత్మ లైక్యమును జేయవలయును: నేననెడి యేరుపగు అహంకారమే జీవాత్మ. తాను యనునదియే పరమాత్మ. ఈజీవాత్మ పరమాత్మల నైక్యమైనమొదల సాక్షిత్వంగూడ లేదు. తానే బ్రహ్మమైనప్పుడు సాక్షి యెవరికి గావున తాను తానైనప్పుడు సాక్షి గూడా లయమయినది. అనుభవజ్ఞానముచేత విచారించగ పరబ్రహ్మమందు నైక్యమగును.

గీత॥ ఆత్మవత్సర్వభూతాని యపశ్యతిసపశ్యతి॥

సర్వాంతర్యామియై తానే నంతట నిండియున్న పరమాత్మను సద్గురుముఃఖవివేకజ్ఞానముచేత తన్ను దా దెలియవలెను.

సత్యజ్ఞానమనంతంబ్రహ్మ మనగ సత్తు-చిత్తు-ఆనందం యీమూడుగలసి సచ్చిదానందంబ్రహ్మమని యున్నది. సత్యం—యదార్థస్వరూపమైనది. జ్ఞానం బ్రహ్మజ్ఞానం పరబ్రహ్మమే తా నని తెలుసుకొనునది. అనంతం సనాతనమైనదిన్ని ఆనందం రూపనామరహితమైనదిన్ని సచ్చిదానందం సత్యజ్ఞానమనంతంబ్రహ్మ. ఈసత్యమైన యనాదియైన జ్ఞానమనే జీవుడే పరబ్రహ్మము. అట్టిపరబ్రహ్మమే తాను తాన అనాదియై సనాతనంబై ఆదిమధ్యాంతములు లేక అంతటను నిండి తాను తానైయుండగ ఆదిమధ్యాంతములు గలిగి నావరించి మాయాశబళితబ్రహ్మ నావరణవిక్షేపశక్తి యనాదిమూలప్రకృతి విద్యచ్ఛక్తి నావరణవిక్షేపశక్తి త్రిగుణశక్తియనంబడును.

గురుణావర్ణత్యాగోనిరావరణపుత్తమః॥ పరిపూర్ణపూర్ణమేవపూర్ణబోధో వశిష్యతే॥ పూర్ణాచలసముద్రవత్॥ శ్రుతిగీత॥ ఆవరణరహితమైనదిన్ని వుపాధిద్వయదోషరహితమైనదిన్ని నిరావరణం ఆవరణములేనిదిన్ని పరిపూర్ణం నిండియున్నదిన్ని యైయున్న పరబ్రహ్మం బొక్కటియే వెలుంగుచుండును. ఖండాఖండములుగానిది యింత యంతయను మితిలేనటువంటిది కొంచెము గొప్పకానటువంటిది సర్వత్ర నిండి నిబిడీకృతమైనదియు పూర్ణమథఃపూర్ణమిదం పూర్ణాత్పూర్ణమిదీరితం॥ పూర్ణశ్యపూర్ణమాదాయ పూర్ణబోధోవ

శిష్యతే॥ లోపలవెలుపలమధ్యను అంతట నిండి ఏఖిడీకృతమైనదే పరిపూర్ణంబా చెప్పుచుండురు.

ఆనందోబ్రహ్మ యనగ ఆనందం రూపము నామములేని కర్తకర్మక్రియలులేనిది నిర్మలమైనది.

శృతి॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం॥ విశ్వాతీతం గగనసదృశం తత్వమశ్యాదిలక్ష్యం ఏకంనిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం భావాతీతం త్రిగుణరహితం నిశ్చలం నిర్వికారం కార్యాకారణహీనం జ్ఞానమానందగం బ్రహ్మనందో బ్రహ్మముచ్యతే॥ జ్ఞానమానందగంబ్రహ్మ ఇత్యుక్తంమూఢమానవైః॥ భ్రాంతిమూలమిద జ్ఞానం జ్ఞానంభ్రాంతేతునిశ్చయం॥ సద్రూపంనాస్తిసర్వత్ర చిద్రూపంనాస్తిసర్వద ఆనందరూపకంనాస్తి అచలన్నాస్తిసర్వదా॥ పాదాభావాద్గతిర్నాస్తి హస్తాభావాత్ క్రియానహి॥ మృత్యుర్నాస్తి జన్మభావాత్ బుద్ధ్యాభావాత్సుఖాతికం॥ ఆత్మాభావాద్ జగం నాస్తి యిది వేదాంతడిండిమహ॥ సర్వసారపూర్ణోపనిషదితి గాబట్టి బ్రహ్మనందము యేమియులేని యేమియుగాని శృతి॥ అనువ్యర్ధబాహ్యోపినభవతి॥ ఈయుక్తపరిపూర్ణం యేమీ లేదు.

శృతి॥ మూలాభావమిదంజ్ఞాతుం నశరీరంనకిమస్తి॥ మూలములేని యీ గుర్తు యెరిగే శరీరం యేమిలేదు. సర్వంబ్రహ్మానందంభవతి॥ యిట్లు శృతిస్మృతిద్యుపనిషత్తులు చెప్పుచున్నవి.

నేతినేతీతి- వైశృతిః॥ నేతినేతీతి నేతీతిశేషితం పూర్ణముచ్యతే॥ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం. పూర్ణస్య పూర్ణమాదాయా- పూర్ణమేవావశిష్యతే॥ భావార్థః॥ హేప్రభో బాహ్యాభ్యంతరగ యః సర్వత్ర సర్వదాభవతి సః త్వమేహం అస్మి సంయోగశ్చ తతస్తతః త్వం జగత్ న ఆత్మ జగత్ న సంయోగశ్చ వియోగశ్చ మే న తే న త్వే న అహం న త్వం న ఇదం జగత్ న సర్వం కేవలం ఆత్మైవ భావార్థః॥ హే ప్రభో-ఓరాజా, బాహ్యాభ్యంతరః-లోపల వెలుపగలవాడు, న-కాదో, యగ-ఎవ్వడు,సర్వత్ర-అంతటను అనగ ఆపరమపురుషుడు,సర్వదా,ఎల్లప్పుడు-భవతి-వున్నాడో,సః-పరమాత్మ, త్వం-నీ,అని అగుచున్నావు తే-నీకు,సంయోగశ్చ-కూడికయును, వియోగశ్చ-ఎడబాయుటయును, నవర్తతే-కలుగదు,తతస్తతః-పలుమారును, సః-ఆపరమాత్మ, త్వం-నీ,జగత్-జగత్తును, న-కాదు, అహం-

నేను జగత్, న-కాదు, సర్వం- సమస్తమైనజీవకోటి కేవలము అద్వితీయుడగు పరబ్రహ్మమె, సంయోగవియోగశ్చ-కూడికయు యెడబాటును మే-నాకును, న-లేదు తే నీకును, న-లేదు, త్వం-నీకును న లేదు సర్వం సమస్త ప్రపంచమును కేవలం అద్వితీయుడగు ఆత్మైవ పరమాత్మ పరబ్రహ్మమేను అస్య ఈ శబ్దాదిపంచకస్య శబ్దగుణకమాకాశమును వాక్యమునుబట్టి యాకాశాది పంచమహాభూతములయొక్కయు సముదాయః అధ్యావృతము సముదాయము త్వం నీవు నైవాశి కానేకావు పునః మరల తె నీకును న లేదు పరమం ఉత్కృష్టమైన తత్వంజ్ఞానము త్వమేవ నీవె నైవాశి కానేకావు పునః మరల తే నీకును న లేదు. పరమః పరమోత్కృష్టమైన తత్వం పరతత్వము త్వమేవ నీవే అతః యిందువలన కిం యెందుకు పరిత్యజేత్ విసర్జింతువు విడిచి పెట్టవలెను. ఓరాజా నీవెబాహ్యాభ్యంతరములులేనివాడు గానివాడవు సర్వత్ర సర్వకాలములయందు నుండువాడును నిత్యమంగళస్వరూపుడునైన పరమాత్మ వ్యాపకుడనియు అవ్యాపకుడనియు యిచ్చట సర్వత్ర యనుటచేత పరమాత్మ పారములేనివాడనియు సర్వదా యనుటయందు కాలమునతిక్రమించినవాడనియు స్నేహము విరోధములు రెండున్ను లేవనగ జీవాత్మకు పరమాత్మకు భేదములేదనియు చెప్పుచున్నది. జగత్తు మిథ్య నీవు నేను సమస్తమైన జీవకోటులు కేవలుండగు పరబ్రహ్మమగుచుండగ బలుమారును భ్రాంతినొందినవాడవై యట్లు పిశాచమువలె తిరుగుచున్నావు. బ్రహ్మమొక్కటి దక్క తక్కినవియెల్ల కల్ల. అట్టిపరబ్రహ్మమునకు జీవభ్రాంతిలేదని యభిప్రాయము. సంయోగవియోగములు నీకులేవు. నాకును లేవు. నీవును లేదు. నేనునులేదు యీజగత్తునులేదు. సమస్తము కేవలుండగు పరమాత్మయే—నీకు ఆకాశ మహాపంచభూతములుయొక్క సముదాయముకాదు. నీకు ఆకాశాది పంచ మహాభూతములయొక్క సంబంధము లేదు. నీవును వుత్కృష్టమైన పరమాత్మ స్వరూపుడవు—

గీత॥ వుత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః॥ ఆపరమాత్మ వుత్తమపురుషుడు గావున తన్నుతాదెలసిన తానుపరమాత్మేగాబట్టి తాను తానైనతత్వమును దెలియవలెను—

జ్ఞానవాశిష్ఠం॥ వదంతిమునయస్సర్వే నిర్గుణంశుద్ధమవ్యయం అశరీరం సమంతత్వం తన్మాంవిధినస్సంశయః॥

భావార్థః॥ నిర్గుణం సత్వరజస్తమోగుణములు లేనివాడును శుద్ధం పరిశుద్ధమైనమైనవాడును అవ్యయం నాశనములేనివాడు అశరీరం దేహములేనిదిగాను సమం సమస్తజీవరాశియందు భేదములేక సమముగానుండునదిగాను యత్ ఏజ్యోతిస్వరూపము శ్రుతయః వేదములు సర్వే సమస్తములు వదంతి చెప్పుచున్నారో తత్ అజ్ఞానస్వరూపము మాం నన్నుగా విధియెరుగుము. సంశయః సంశయము న లేదు సమస్తవేదములే పరమాత్మను సత్వరజస్తమోగుణములుగలదిగాను మలినములేనిదిగాను నాశనములేనిదిగాను దేహములేనిదిగాను సమస్తజీవులయందు సమముగలదిగాను చెప్పుచున్నవో నట్టిజ్ఞానస్వరూపము నేనే యుందుకు సంశయములేదు. రూపముతోగూడిన పృథివ్యాది సమస్తపదార్థములు నబద్ధములు. ఆకారములేనట్టి పరబ్రహ్మమొక్కటియే స్థిరమయినదనే జ్ఞానోపదేశంబున పునరావృత్తిరహితమగుచున్నది. అనగా జీవన్ముక్తి గలుగుచున్నది —

ఆత్మసమాధి అనాత్మసమాధి విశిష్టసమాధి యివి మొదటకు. సమస్తప్రపంచకోటియు నొక్కటియేయని నిశ్చయించినట్టులయిన ముక్తిస్వరూపము తానేయగును. శరీరములేనిదియు నుత్పత్తినాశనము లేనిదియు భేదములేనిదియు నగు పరిశుద్ధుండవు — తత్వమసియను మహావాక్యం దత్తాత్రేయోపనిషత్తు॥ తత్వమస్యాదివాక్యేన హ్యాత్మాహిప్రతిపాదితః॥ నేతినేతీతి శ్రుతిర్ భూయాదనృతం పాంచభౌతికం॥

భావార్థః॥ తత్వమస్యాదివాక్యేన తత్వమసియను మొదలగు మహావాక్యములచేత, ఆత్మాహి-జీవాత్మయే బ్రహ్మస్వరూపమని ప్రతిపాదితః- స్థాపింపంబడినది. తదాహి అదియుక్తమేను. శ్రుతి- వేదము అనృతంః- అబద్ధమైన పాంచభౌతికంపంచభూతాత్మకంబునగు జగత్తు నేతినేతి- కాదు కాదు యని భూయాత్ పలుకును — తత్వమసి। అహంబ్రహ్మాస్మి సర్వంఖల్విదంబ్రహ్మ ప్రజ్ఞానంబ్రహ్మ మొదలగు మహావాక్యములచేత జీవాత్మయె పరమాత్మయని చెప్పబడినది. ఇదే అభేదజ్ఞానము యనిత్యంబయిన శరీరము నేనుకాదని వేదములు ఘోషించుచున్నవి — బృహదారణ్యోపనిషత్॥ విశుద్ధోఽసిసమంతత్వం విదేహమజమవ్యయం విభ్రమంకథమాత్మార్థే విభ్రాంతోహం కథంపునః —

(భావార్థః॥ త్వం నీవు విశుద్ధః పరిశుద్ధుడవు అసి అగుచున్నావు. త్వం నీవు సమం భేదములేని తత్వం జ్ఞానస్వరూపమును అసి అగుచున్నావు. త్వం

నీవు విదేహం శరీరము లేనివాడవు. త్వం నీవు అజం పుట్టుక లేనివాడవు. త్వం నీవు అవ్యయం నాశనము లేనివాడవు ఆత్మార్థే పరమార్థమునందు విభ్రమం భ్రాంతిపడినవాడవు. అసి అగుచున్నావు. భవతి కలుగుచున్నది. నీవు పరిశుద్ధుడవు. జీవబ్రహ్మ భేదము లేని తత్వస్వరూపుడవు. దేహము లేనివాడవు. పుట్టుక లేనివాడవు. నాశనము లేనివాడవు. అగుచుండగ నీ వెట్లు భ్రాంతిపడుచున్నావు. పొందుచున్నావు. కాబట్టి జీవభ్రాంతి తనయందు ఆరోపింపబడినది గాని నిజముగా లేనే లేదు. ఘటేభిన్నం ఘటాకాశం స్వలీనం భేదవర్జితం శివేన మనసాసార్ధం నభేదః ప్రతిభాతిమే దత్తాత్రేయగోరక్షుల సంవాదమందు.

భావార్థః ఘటే ఘటమునందు భిన్నం బిన్నమయిన ఘటాకాశం ఘటాకాశము స్వలీనం తనయందులీనమునొందిన మహాకాశము కథం యెట్లు మనస్సు మనస్సుతో సార్ధం కూడుకొని యుండు జీవాత్మయు శివంచ మంగళస్వరూపుడైన పరమాత్మయును మె నాకు భేదం భేదము గలదిగా నతిప్రభాతి తోచ లేదు.

కుండ నొక్కచోటనుంచిన యడల అందు ప్రతిఫలించి యుండు ఆకాశమగు ఘటాకాశమునకును మహాకాశమునకును యట్లు భేదము లేదో నట్లె మనస్సుతో గూడి యుండు జీవాత్మకును పరమాత్మకును మే నాకు భేదం భేదము గలదిగా నప్రతిభాతి తోచ లేదు. విచారించగ తోఛ లేదు. తన్నుతా దెలసిన తోచ లేదు. దత్తాత్రేయోపనిషత్తు నఘటేన ఘటోకాశో నదేహే నచ జీవకః కేవలం బ్రహ్మసంవిద్ధి వేద్య వేదక వర్జితమ్ వ్యాఖ్యానః కథం ఎట్లు ఘటేన ఘటముచేత ఘటాకాశః ఘటాకాశము న లేదు. తథా అట్లు దేహే నచ దేహముచేతను జీవకః ఆ జీవాత్మ న లేదు. వేద వేదకవర్జితం తెలియదగినదియు తెలుపదగినదియు ననువానిచేత వదలబడిన విడువబడిన కేవలం అద్వితీయుడగు బ్రహ్మ బ్రహ్మము సంవిద్ధి చక్కగ నెరుగుము.

ఘటముతోటి సంబంధము గాని ఘటమువలన గలుగుట గాని యింకయు యేవిధమైన సంబంధము ఘటాకాశమునకు లేదో అదెట్లనగ నాకు సమస్త ప్రపంచకము నిండియున్నది. కాబట్టి మనము కుండ బెట్టినచో కుండయందు గాన్పడు నాకసము ఘటాకాశము ఘటముపగిలి నవెంబడినే ఘటాకాశము మహాకాశమగును. ఆలాగే వ్యాపకుడయిన పరమాత్మకు దేహముతోడి యేవిధమయిన సంబంధము లేదు. దేహము నసించినను జీవాత్మకు నాశ

నము లేదు. కాబట్టి జ్ఞాతృజ్ఞేయములు లేని కేవలాత్మయగు పరబ్రహ్మమే యగును.

ప్రపంచ మబద్ధము జీవుడు సత్యము జీవుడు ప్రపంచ స్వరూపుడు నిత్యమైనవాడు చలనము లేనివాడు జీవుడే పరమాత్మ ప్రపంచ స్వరూపుడును భేదము లేనివాడును పరిపూర్ణపదం కొరతలేని పదం వెలితిలేనిపదం వేదైః వేదములచేత గదితం చెప్పబడుచున్నది. ఉల్లేఖమాత్రం కొంచమయినను న లేదు, పరమాత్మ కన్నానితరమైన పదార్థమంతయు తానే తనకన్నా ఇతరం యించుకైనను లేదు.

గద్య ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర గురువర కరుణాకటాక్ష వీక్షణా
యత్తచిత్త చైతన్యజగజ్జేగీయమాన ప్రకల్పితాత్మతత్వ సచ్చిదానంద గుణ
గణాతీత వేదవేదాంగమంత్రమంత్రార్థ శ్రీసద్గురు పాదుకాపూర్ణదీక్షాపక్ష
దక్షత్వ శుద్ధనిర్గుణ నిజబోధ పరాయణా పారణపారాయణాధురీణ అజ్జరపు
సూర్యనారాయణాఖ్యవిరాజమాన ప్రభాసి ప్రజ్ఞాప్రకల్పితప్రబోధితనై
వేమూరి వారిపయః పారావారరాకాసుధాకరస్య కౌండిన్యసగోత్ర వీర
యభాగమ్మాంబాకుక్షి జనిత హరితసగోత్రి సౌభాగ్యవతి సామ్రా
జ్యభోజ్య విద్యోపాసనావీర ప్రసాదకవనాకవిత కాశ్రీపులపల్లి
సూర్యనారాయణ యోగిప్రణీతంబగు శ్రీమహాఋషి
నిఘంటిత యోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం ఆత్మ
జిజ్ఞాస చతుర్మహావాక్య యోగము
షష్ఠమప్రకరణం సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటితో యోగశాస్త్రము.

సప్తమప్రకరణము.

బ్రహ్మసూత్రము.

— భృగుమహాఋషి భరద్వాజులవారికి బ్రహ్మసూత్రము బోధించుట. —

అద్వితీయుండగు పరబ్రహ్మముయొక్క విచారణమునందలి తలంపు, సృష్టిస్థితిలయములు గలిగి యొప్పుచున్న మహాప్రపంచికభయమును దొలంగించి రక్షింపగల నిత్యానందుండగు పరమేశ్వరుండైన మహాదేవగురుడైన నారాయణమూర్తిని ధ్యానించువారలకు అజ్ఞానము తొలగిపోవును. కర్మవశంబునం గలిగిన ప్రపంచకంబునందు రక్షకమపేక్షించు పురుషులకు బ్రహ్మ సత్యం జగన్మిథ్యా యనువాక్యము చెప్పిన ఆత్మజ్ఞానములేని అజ్ఞానులకు తపోభిః॥ తపఃపూజాధ్యానాదుల పాపచయంబు దొలంగించుకొని యోపు పుకలికి ప్రపంచంబునం దాసక్తి వదలి మోక్షేచ్ఛగలవారలకీ ఆత్మబోధను చెప్పుచున్నారు. సగుణబ్రహ్మోపాసన జపపూజాధ్యానదానాదులగు సత్కర్మాచరణంబున సమస్తపాపంబుల దొలగి ప్రపంచసుఖంబులయందు కోరికలుడిగి పరమార్థము నెరుంగగోరు ముముక్షువులకే యద్వైతవిచారణమందలి తలంపు పొడముచున్నది గాని యితరులకు గలుగనేరదు.

ఆంగీరసస్మృతి॥ ఏన-ఏ, ఆత్మన- పరమాత్మచేత, ఇదమ్- ఈ, సర్వం- సమస్తప్రపంచమును, పూరితమ్- నిండింపబడియున్నదో, అభిన్నం- భిన్నములేనిదియు, అవ్యయం- నాశనములేనిదియు, నిరాకారమ్- రూపములేనిదియు, తమ్- ఆపరమాత్మకు, కథం-యెట్లు, ఆత్మ మనః- మనస్సుచేత వందేహి, నమస్కరించెదను. యీ చరాచరప్రపంచమంతయు నిండియున్నవాడును భిన్నముగానివాడును పరమాత్మనుగూర్చి చిత్తముచేత నమస్కరించెదను. కావున తనచిత్తమునందు పరమాత్మను మనస్సుచేత తెలియబడును.

సంవర్తస్మృతి। కస్య- యెవ్వనికి, పంచభూతాత్మకం-పృథివ్యాపస్తేజో వాయురాకాశములను, విశ్వం- ప్రపంచము, మరీచిజలసన్నిభం- యెండమావులయందు నీళ్ళవలెను, భవతి- అగుచున్నదో, తస్యాపి- వానికే, అహం నేను, ఏకం- ఒక్కడనై, నిరంజనః- నాశరహితుడనై, నమః- నమస్కరించుచున్నాను, పంచభూతములచేత గలిగిన ప్రపంచ మెవ్వనికి గిరణములయందలి జలముభంగి నగుచున్నదో అట్టి పరమాత్మకు నేనొక్కడనై నమస్కరించెదను. శాతాపతస్మృతి॥ సర్వం- సమస్తప్రపంచమును, కేవలం- ఒక్కడనై, ఆత్మైవ- పరమాత్మమే, తస్మిన్- ఆబ్రహ్మమునందు, భేదా- భేదః- భేదాభేదములు, నవిద్యతే- లేదు, తత్- ఆపరబ్రహ్మము, అస్తి- కలదనిగాని, నాస్తి లేదనిగాని, కథం- యెట్లు, బ్రూయాం- చెప్పెదను. సమస్తచరాచర ప్రపంచమంతయు నద్వితీయుండగు పరమాత్మయె పరమాత్మకన్న భిన్నంబైన వేరుపదార్థ మొక్కటియులేదు. కావున అతనియందు భేదము అభేదము లేదు. కాబట్టి పరమాత్మయందు భేదాభేదములు గలదనిగాని లేదనిగాని యెట్లు నిర్దేసించి చెప్పెదను. ప్రచేతస్మృతి॥ హిరణ్యగర్భాదిస్థావరాంతేషు శరీరేషుచయద్యైకం చైతన్యా మస్థితదేవాహమస్మీతి దృఢజ్ఞానసిద్ధి భూయాత్॥ బ్రహ్మమొదలగు సమస్తస్థావరణములయందు గాని శరీరములయందు గాని యేచైతన్యముగలదో ఆచైతన్యంబే తానని దృఢజ్ఞానము గలుగుగాక యని యీస్మృతియందు పరమాత్మ యద్వితీయుండనియు వ్యాపకుండనియు చెప్పబడెను. బ్రహ్మైక్యపరిపూర్ణసమాధిః- యెట్టిదనిన ,యిందుకు స్మృతియుపనిషత్। ప్రమాణంబులు చెప్పుచున్నవి.

శ్లోకం॥ చిత్తాకాశం, చిదాకాశం, మహాకాశం చ తృతీయకం ద్వాభ్యాం శూన్యతరంవిధి- చిదాకాశం మహామునే॥

శ్లోకం॥ చిదాకాశం, మహాకాశం ఆకాశంచ తృతీయకం సూన్యాం కృత్వాచిదాకాశం మహాకాశం మవాప్నుయాత్॥

శ్లోకం॥ భావాభావద్వయంత్యక్త్వా, నిరాకాశస్థితర్భవ సర్వేంద్రియవినిర్ముక్తం జ్ఞానం యత్ప్రవిలీయతె తత్ప్రజ్ఞానవిశ్వజ్యసమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ వ్యోమాతీతం తమాత్మానం ఆత్మమధ్యేని రామయం వ్యోమానమాత్మకురీత సమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ ఆకాశం మానసంకృత్వా మనఃకృత్వానిరాస్పదం నిశ్చలంతం విజానీయాసమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ పూర్ధ్వపూర్ణ, మధఃపూర్ణ మధ్యపూర్ణ యదాత్మకం-సర్వపూర్ణతదాత్మేతి సమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ పూర్ధ్వసూన్యమధః సూన్యం మధ్యసూన్యం యదాత్మనః సర్వ సూన్యంతదాత్మేతి సమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ ప్రభాసూన్యం- మనసాసూన్యం- బుద్ధిసూన్యం, నిరామయం సర్వసూన్యనిరాభాసంసమాధితస్యలక్షణం॥

శ్లోకం॥ శూన్యభావితభావాత్మాపుణ్యపాపైః ప్రముచ్యతే యిత్యాది సమాదివాక్యము చెప్పుచున్నవి. యీఉపనిషత్ ప్రమాణములు నిర్గుణబ్రహ్మమునుగురించి చెప్పుచున్నవి.

సమాధిలక్షణములు యిదివరకు అనేకములు చెప్పియున్నవి గాని యీ యుపనిషత్తు వాక్యములనుబట్టి విచారణచేయగా కేవల నిర్గుణపరబ్రహ్మము ను గురించి చెప్పుచున్నవి. అట్టినిర్గుణపరబ్రహ్మమునుగురించి గోచరించినంత వరకు వ్రాయడమైనది.

బ్రహ్మంబన నెట్టిదనిన—

ప్రచేతస్మృతి॥

సంయోగశ్చ-కూడికయును, వియోగశ్చ-యెడబాటును, మే-నాకును న-లేదు, తే-నీకు, న-లేదు, త్వం-నీవును, న-లేదు, అహం-నేను, న-లేదు, ఇదం-ఈజగత్తును, న-లేదు, సర్వం-సమస్తప్రపంచమును, కేవలం-అద్వితీయుండైన, ఆత్మైవ-ఆపరమాత్మే తాను, తానే పరమాత్మ. ఈపరమాత్మే ఆకళలోనిష్కళ. ఈనిష్కళే పరబ్రహ్మం. సంయోగవియోగములు నీకు లేవు. నాకు లేవు నీవును లేదు నేనును లేదు యీజగత్తును లేదు యీసమస్తము కేవలుండనైన పరమాత్మయే.

అస్య-ఈ-శబ్దాదిపంచకస్య- శబ్దగుణకమాకాశపంచకమను వాక్యము బట్టి ఆకాశాదిపంచమహాభూతములయొక్క సముదాయః-సముదాయమును, త్వం-నీవు, నైవాసి-కానేకావు, పునః-మరల, తే-నీకును, న-లేదు, పరమం-పుత్కృష్టమైన, జన్మ-పుట్టుకయు, మృత్యుః-చావును, తే-నీకు, న-లేదు, చిత్తం-బుద్ధియు, న-లేదు, బంధమోక్ష-కట్టువిడుపులును, న-లేదు, శుభాశు

భా-మేలు కీడును, న-లేదు, తే-నీకును, నామ రూపం-పేరును, రూపమును, న-లేదు, అహో చిత్రం-ఆశ్చర్యము, కథం-యట్లు, భ్రాంతః-భ్రాంతినినొందిన వాడవై యున్నావు, అభిన్నం భేదములేని, ఆత్మానం-పరమాత్మను, పశ్య-చూచి, రాగత్యాగాత్-ఆసక్తిని వదలుము. తాను ఆకాశాదిపంచమహాభూతములయొక్క సముదాయముకాదు. తనకు ఆకాశాదిపంచభూతములయొక్కయు సంబంధము లేదు. జననమరణములు బుద్ధి బంధమోక్షములు మంచి చెడుగులు శరీరమనే పేరు తనకు లేదు. తాను యేల భ్రాంతినొందినవాడవై పిశాచమువలె తిరుగుచున్నావు. అఖండస్వరూపుండైన పరమాత్మ తానై ఆసక్తి వదలుము.

హారితస్మృతి॥

త్వమేవ-నీవే, తానే వికారవర్జితః-వికారమునుండి విడువబడినదియు, నిష్కంపం-వణుకులేనిదియు, అనగ చలనములేనిదియు, విమోక్షవిగ్రహం-మోక్షస్వరూపమైన, ఏకం-ఒక్కటియగు, తత్వంహి-జ్ఞానస్వరూపమైన, తే-నీకు, రాగశ్చ-అనురక్తియు, న-లేదు, నిర్గుణం-సత్వరజస్తమోగుణములు లేనివాడు గాను, శుద్ధం-పరిశుద్ధమైనదిగాను, సమం సమస్త జీవరాశియందు భేదము లేక సమయముగా యత్-యేజ్యోతిస్వరూపమును, శ్రుతయః-వేదములు, సర్వే-సమస్తములు, వదంతి-చెప్పుచున్నవో, సంశయః-సంశయము లేదు, సాకారం-రూపముతో కూడినది, అనగా కనుల కగుపడునవి, అనృతం-అబద్ధమని, విద్ధి-యరుగుము, నిరాకారంతు-రూపములేని నేత్రములకు గోచరముగాని-పరమాత్మయే, నిశ్చలం-చలనములేనిది, స్థిరః స్థిరమైనది, ఏతతత్వోపదేశేన- ఈజ్ఞానోపదేశముచేత, పునర్భవసంభవః మరలపుట్టుకయొక్క కలుగుట, న-లేదు, సమం-భేదములేని, తత్వం-ఆజ్ఞానము, ఏకమేవ-ఒక్కటియేయని, విపశ్చితః-పండితులు, వదంతి- చెప్పుచున్నారు.

అనాత్మరూపస్య-అసద్రూపముయొక్క సమాధిః-బ్రహ్మనిష్టయొక్కయు కథ-యందుకు ఆత్మస్వరూపస్య-సస్వరూపముయొక్క సమాధిః బ్రహ్మనిష్ట అస్తీతి-వున్నదిగాని నాస్తీతి-లేదనిగాని సమాధిః-బ్రహ్మనిష్ట సర్వం-సమస్తమును ఏకం-ఒక్కటియగు మోక్షస్వరూపం ఖలు-ముక్తిస్వరూపం గదా అటువంటిముక్తిస్వరూపంబనె బ్రహ్మస్వరూపం విదేహం-శరీరములేనిదియు అజం-పుట్టుకలేనిదియు అవ్యయం-నాశనములేనిదియు సమం-భేదములేనిదియు

విశుద్ధః-మిక్కిలి పరిశుద్ధుడైన ఆత్మానంపరమాత్మ. తత్వమస్యాదివాక్యైన-తత్వమసిమొదలగు మహావాక్యములచేత ఆత్మాహి- జీవాత్మయే, బ్రహ్మ-బ్రహ్మస్వరూపమని, ప్రతిపాదితః- స్థాపింపబడినది, తదాహి- అదియుక్తమేను, శ్రుతః- వేదము, అనృతం- అబద్ధమయిన, పాంచభౌతికం- పంచభూతాత్మకంబగు. జగత్తు- నేతినేతీతి- కాదుకాదు, అసి- బ్రూయాత్- పలుకును, తత్వమసి- అహంబ్రహ్మాస్మి సర్వంఖల్విదం బ్రహ్మ! ప్రజ్ఞానం బ్రహ్మమొదలగు మహావాక్యములచేత జీవాత్మయే పరమాత్మ యనిచెప్పబడినది. ఇదే అభేదజ్ఞానము, అనిత్యంబైన శరీరము నేనుకాదని వేదము ఘోషించుచున్నది. ఇట్లు నేతినేతీతి నేతీతి నేషితం పూర్ణముచ్యతే పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదీరితం పూర్ణస్యపూర్ణమాదాయ పూర్ణమేవశిష్యతే॥ అవశిష్టం-పుట్టుకలేనివాడును, అవ్యయః- నాశనములేనివాడును, త్వం-నీవు ఏకం- ఒక్కడవై, ఏవంహి- యిందువలన, సర్వేషు- సమస్తప్రాణులయందును, సమం- సమముగా, సదా- ఎల్లప్పుడు, స్థితః- ఉండువాడును, అసి- అగుచున్నావు, దివాచ- పగలును, నక్తంచ- రాత్రియును, న- లేదు, నిరంతరం-శాశ్వతుండు, సర్వం- సమస్త ప్రపంచస్వరూపమును, ఏకం- ఒక్కడను, అనగ అద్వితీయుండను అగు, ఆత్మానం- పరమాత్మను, సంతతం- యెల్లప్పుడును, అభిన్నం- భిన్నంగానివాడును, మృతః- చచ్చినవాడవు, నాస్తి- లేవు, కావు, జాతః- పుట్టినవాడవు- నాస్తి- లేదు కావు, సర్వం- సమస్తప్రపంచమును, బ్రహ్మ- బ్రహ్మస్వరూపమును, ఇతి అసి విఖ్యాతం- ప్రసిద్ధమైనదని, శ్రుతిః- వేదము, బహుదా- పెక్కువిధములుగా, బ్రవీతి- బలుకుచున్నదిః.

ఆత్మ- పరమాత్మ, అవిభక్తం- భాగింపబడినదియును, న- కాదు, విభక్తం- భాగింపబడునదియుకాదు, ఆత్మ. పరమాత్మ, దుఃఖసుఖేనచ- సుఖదుఃఖములతో, సహితః- కూడినది, నహి- కాదు, త్వం-నీవు, ఆత్మానం- పరమాత్మనుగా, అవ్యయం- నాశరహితునిగా, విద్ధి- యెరుగుము. నాకన్నభిన్నంబైనకర్మయొక్కటియులేదు- నేనుచేయువాడనుగాను- నాకంటె భిన్నంబైనదెద్దియులేదు- కావున, శ్రుతి॥ నాహంకర్తానభోక్తాచ నమేకర్మపురాతనం నమెదేహో విదేహోవ నిర్మమేతిమమేతికిమ్॥ నేను అనుభవించువాడనుగాను- నాకు గార్యములేదు గావున సంచితకర్మయులేదు. నేను నిత్యుండను. ఇట్లుండ-నాకనురాగవిరాగము లెక్కడివి గావున నాకుదేహములేదు. నేనువ్యాప

కుండ గావున దేహములేనివాడనుగాను. అనగ- నేను ఆపస్తంభస్మృతి॥ అ వాఙ్మానసగోచరః- మనస్సునకు గోచరుండను అగోచరుండను గాబట్టి-

గౌతమస్మృతి॥ దుఃఖదేహాదికం- దుఃఖముతోఁగూడిన శరీరము మొద లుగాగలది. త్వం- నీవు, నహి- లేవు, ఆత్మానం- పరమాత్మగా, అహం- న న్ను, విద్ధి- యెరుగుము, శృతి॥ ఇదం- ఈ, సర్వం- సమస్తమైన జగత్తున్ను, శృతి॥ అనాత్మదృష్టె అవివేకనిద్రా అహంమను స్వప్నగంగతోహం॥ అనగ కలలోన నరుకులాడి కలవెగాయములు మేలుకాంచినవెనుకన్ దెలియకము నుపటుసంశృతి కలకలువిజ్ఞాని కేలగలుగందోచున్॥ ఉశనస్మృతి॥ ఇదం- ఈ, సర్వం- సమస్తమైనజగత్తున్ను, స్వప్నభ్రాంతివత్- తత్సర్వంజగత్తు గావున సారభూతం. ముఖ్యాంశమైనదో, తత్- ఆ, త్వమేవ- నీవే, ఆత్మానం- పర మాత్మవు, అసి- అగుచున్నావు, అనిమయా- నాచేత, తే- నీకు, ధితం- చె ప్పబడినది, ఆశ్లాయనస్మృతి॥ జ్ఞానం సంప్రాప్తసమయే విగతాశయః॥ తద్దే వా అథవా గేహే నష్టస్మృతి పరిజేత్ అసౌః ముక్తం భవతి॥ ఇత్యా దిశృత్యర్థః- జ్ఞానం సంప్రాప్తసమయె॥ శృతి॥ గురోర్ముఖె నజ్ఞాతవ్యం-అన్య దానోఫలభ్యతె॥ అనునట్లు గురుముఖవివేక జ్ఞానోపదేశముచేత, తన్ను తా తె లిసిన- బ్రహ్మాత్మైక్యసమాధి నిష్ఠాగరిష్ఠులైన ఆసూచనకాలమందు- విగతాశ యాః- వదలినయభిప్రాయములు గలవారై, తీర్థేవా- పుణ్యతీర్థమునందుగాని, అథవా- లేక, గేహే- యింటియందుగాని, నష్టశ్మృతి- పోయినశ్మృతిగల శ రీరమును, పరిత్యజేత్- వదలవలయును, అసౌః- యిట్లుచేసినవాడు, ముక్తః- విడువబడినవాడు, భవతి- అగుచున్నది. స్మృతి॥ ధర్మార్థకామమోక్షాశ్చ, వి యదాదిసచరాచరం మన్యంతె యోగినస్సర్వం మరీచి జలసన్నిభమ్॥

అహం- నేను, మంత్రం- మంత్రమును, నహివిందతి- యెరుగలేను, చందోలక్షణతంత్రం- చందస్సుయొక్కయు లక్షణముయొక్కయు తంత్రమును, నైవవిదామి. యెరుగనేయరుంగను, అహం- నేను, సమరసమగ్నః- కామాది శత్రువర్గములతోఁగూడి యుద్ధమునందు చక్కగ మునుంగనివాడను, భావితపూ తః- భావింపబడిన పరిశుద్ధుడైన, ఏతత్- ఈబ్రహ్మజిజ్ఞాస, మయా- నాచేత, ప్రలపితం- ప్రలాపింపఁబడినది, అహం- నేను, కథం- యెట్లు, ఆత్మానం- ప రమాత్మను, అస్మి- అగుచున్నాను, యః- ఎవ్వడు ప్రణవమంత్రమును, నహి విందతి- నహివిందతి- యెరుగనేయెరుగడో, సః- వాడు, చందోలక్షణతంత్రం-

వేదములయందు చెప్పబడినలక్షణములుగల బ్రహ్మముయొక్క రహస్యార్థమునునైన యెరుగనేయెరుగడు. సమరసమగ్నః- అభేదమైన బ్రహ్మముయొక్క పరమానందమున మునింగినవాడై, సర్వం- సమస్తము, శూన్యం- లేనిది,న-కాదు, అశూన్యంచ- వున్నది, న- కాదు, సత్యాసత్యం- నిజమును అబద్ధమును, నవిద్యతే- లేదు, స్వభావభావతః తనయభిప్రాయ ప్రకారంగాను, శాస్త్రసంపత్తిపూర్వకం- వేదాంత శాస్త్రముయొక్క సమృద్ధిపూర్వకముగా, మయా- నాచేతచెప్పబడినది గావున అట్టిబ్రహ్మంబైన సద్గురుండు యెట్టివాడనగ, ఆశ్లాయనస్మృతి॥ బాలస్యవానిఖిలభోగరతస్యవాపి మూర్ఖస్య సేవకజనస్యగృహస్థితస్య, యేతద్గురోః కిమపినైవవిచింతనీయం, రత్నం పరిత్యజతి కోప్యశుచౌ ప్రతిష్ఠం॥ ఇత్యాదిస్మృతోక్త పనిషత్॥

బాలస్యవా- బాలునియొక్కయు, నిఖిలభోగరతస్యవాపి- సమస్తములైనభోగములయందు ఆసక్తుడయినవానియొక్కయు, మూర్ఖస్య- మూర్ఖునియొక్కయు, సేవకజనస్య- పరిచారకులయొక్కయు, గృహస్థితస్య- ఇంటనుండువాని యొక్కయు, యేతత్ గురోః- ఇట్టిగురువుయొక్క, ఉపదేశః- ఉపదేశము, కిమప్యేవ- యెంతమాత్రము, న- కూడదు, గురోః- గురువుయొక్క, గుణం- గుణమును, విచింతనీయం- మిక్కిలి ఆలోచింపదగినది, కోపి- యెవ్వడయ్యును అనగ ప్రతివాడును, అశుచౌ-అమేధ్యమునందు, ప్రతిష్ఠం- వుండునట్టి, రత్నం- రత్నమును, అనగ మేలైనపదార్థమును, పరిత్యజతి- దలచుచున్నాడు, కావున లోకంబున నెవ్వండును నేప్రకారము అమేధ్యంబుననుండునట్టి మేలయినపదార్థమును గ్రహింపక వదలుచున్నాడో అట్లే గురువు వేదాంతశాస్త్రసంపత్తి గలవాడయ్యును ఆతండు బాల్యము, సమస్తభోగాసక్తి, మూర్ఖత్వము, సేవకత్వము, గృహాసక్తి గలిగియుండెనేని అతనియొద్ద నుపదేశము జేసికొనరాదు. కావున, ఆచార్యునివిషయమైఅనగ వుపదేశించు గురువువిషయమై విచారింపదగినది అనగ, నిజగురువులను వెదకి విచారించవలెను.

మనుస్మృతి॥ అత్ర- ఇచ్చట, అనగ విషయములయందు, చిత్రకరణాది- చిత్రములైనకార్యములు మొదలైనవి. విచింతనీయం-ఆలోచింపదగినది, నైవ- కానేకాదు, పరం- ఉత్కృష్టమైన,' గుణావత- గుణములుగలదానిచేత, సారమేవ- ముఖ్యాంశమునె, గ్రాహ్యంఖలు- గ్రహింపదగినదిగదా,

భువి- భూమియందు, సింధూరచిత్రరహితా- యెఱ్ఱనైనచిత్రము లేనిదియు, రూపరూపాన్యా- రూపము లేనిదియునగు, చిత్తం-చిత్తమును, గంతు కామాః- పొందుటకుతగినకోరికలును, పారం- సముద్రపుగట్టును, నౌరివ- ఓడ వలె, పారం, సముద్రపుగట్టును, పారం- సంసారముయొక్కగట్టును, నయతి కిం న- పొందింపలేదాయేమి అనగ వేదాంతగ్రంథమునందలి చిత్రమైన యలంకారాతిశయములు చింతింపదగినదిగాదు. అందులోనుండు సారమునే గ్రహింపవలెను ఎట్లనగ, శ్రుతి॥ అనంతశాస్త్రం బహువేదితవ్యం॥ అల్పశ్చ కాలో బహువశ్చవిఘ్నా యత్సారభూతం తదుపాసితవ్యం॥ హంసోయథాక్షీర యివాంబుమిశ్రం॥ పాలు నీళ్ళు కలియబోసిన వివకుత హంస కొంగ యీ రెంటిలోవిభాగించె నేర్పు హంసకుయున్నదిగాని కొంగకు లేనేలేదు కాబట్టి ఓడ యెట్లు సముద్రముగట్టును బొందుచున్నదో అట్లె సంసారమనే గట్టును ముక్తిని పొందుచున్నది. శాస్త్రసారమును గ్రహించవలెను. చరాచరప్రపంచ స్వరూపంబును, స్వభావముగ శాంతమైనదియు, నిరాకాశమైనదియు నగుపరమాత్మ నెవ్వడును తత్వవిచారంబున తెలుసుకొనుచున్నాడో ఇక నెట్లును దెలుసుకొనదరముగాదు. కాబట్టి, తనకన్న భిన్నంబైన వేరొక్క పదార్థము లేదనియు, జంగమస్థావరాంతకమైన ప్రపంచము తానే యనియు సర్వాత్మకంబైన ప్రపంచము ఒక్కటేయనియు ప్రయత్నముచేయుకనే యెఱుగుచున్నాడు.

అట్టి ప్రపంచరూపంబైన పరమాత్మ యెల్లప్పుడును-కాలత్రయములు లేనిదియునై సమస్తమును బొందినదియు నెప్పుడును భేదములేనిదియు నద్వితీయంబునునై వర్తిల్లుచున్నది.

ఆనందస్మృతి॥ యస్మాత్-ఏకారణమువలన, సారాత్- సారమునకంటె అనగ ఆనందమునకంటెను, సారితం- శ్రేష్ఠమును, సారమే- యుత్కృష్టమైన బ్రహ్మానందమై, తస్మాత్- ఆకారణమువలన, అహమేవ-నేనే, ఆత్మానం-పరమాత్మ, యత్- ఏది, సర్వావయవ నిష్క్రాంతం- సమస్తఅంగములచేతను, ఆక్రమింపబడినదియును, భవతి-అగుచున్నదో, తత్-ఆపరమాత్మను, అహం-నేను, భవతి- అగుచున్నాను. సంపూర్ణత్వాత్- నిండినదియగుటవలన, త్రిదశాదికం- స్వర్గలోకము మొదలగు సమస్త ప్రపంచస్వరూపంబైన, ఆత్మానం-పరమాత్మను, యథా- యట్లు, జలే- నీళ్లయందు, బుద్బుదాః- నీటిబుగ్గలు,

ఉత్పద్యంతే- పుట్టుచున్నవై, విలయంతేచ- కలసిపోవుచున్నవో, తథా- ఆ ప్రకారము, వృత్తివాంశ్చ- సంసారవ్యాపారముగలవాడు, ప్రమాదేవ- మరుపుచేత, ఉత్పద్యంతే-పుట్టుచున్నాడు, విలీయంతే- చచ్చుచున్నాడు, సంశయః- సంశయము, న-లేదు, కావున అహం- నేను, మరుపుచేతపుట్టుచున్నాను ఇత్యాచమాత్రప్రభుశ్రుపిః. సుషుప్తియందు మెళుకువ వచ్చినట్లుగనే నీటియందు బుద్బుదప్రాయంబుగ పుట్టుచున్నదిగావున- ఆకస్మికముగా పుట్టుచున్నది. అనగ, నీళ్లయందు నీటిబుగ్గలు పుట్టుచును గలసిపోవుచున్నవో ఆ ప్రకారము సంసారవ్యాపారముగలవాడు, ప్రమాదవశంబువం బుట్టుచును చచ్చుచున్నాడు. ఇందుకు సంశయములేదు. అనగ, వృత్తి యిచ్ఛ గలవానికే జననమరణములు గలవు. వృత్తి యిచ్ఛలేనివానికి పుత్పత్తినాశనములు లేవు. గావున యెట్లనగ—

మేధాస్మృతి॥ మహదాదీని- మహాతత్వము మొదలైన, భూతాని-భూతములను, సదా- యెల్లప్పుడును, మయి-నాయందు, స్థితాన్యపి- వున్నవియైనను, బహి- వెలుపల, స్థితాని- ఉన్నవి, భవంతి- అగుచున్నవి, యథా- యే ప్రకారము, జలం- నీళ్ళు, మృదాద్రిషు- మెత్తని పదార్థములయందును, కఠుకేషుచ కారమైన పదార్థములయందును, స్థితం- వున్నదో, ఏవం- యీ ప్రకారం, స్థితాని- వున్నది గావున కారముతోగూడినజలము, మెత్తనితనముతోగూడినజలము చల్లదనముతోగూడిన జలము యెట్లు శుద్ధజలముకన్న భిన్నము గలదో, అట్లు ప్రకృతికన్న అనగ పరమాత్మకన్న, పురుషుడు అనగ, జీవాత్మ భిన్నముగాదని నాకు దెలియవచ్చుచున్నది. నామరూపప్రపంచము లేనిదియు అనగ, శృతి॥ మూలాభావఇదంజ్ఞాతుంనశరీరం నకిమస్తి॥ అని వుపనిషద్వాక్యము. సూక్ష్మముకన్న సూక్ష్మమైనదియు, శృతి॥ అణోరణీయాన్ మహతోమహీయాం॥ అనునట్లు, పరమాణువైనదియు పరమశ్రేష్ఠమైనదియు, మనస్సు, బుద్ధి, ఇంద్రియములు, వీనికన్న నధికరించినదియు, విలక్షణమైనదియు, గలకలులేనిదియు ప్రపంచమునకు ప్రభువును అనగ సర్వాధారంబైన పరమాత్మ—పంచేంద్రియ వినిర్ముక్తం, పంచకోశవిలక్షణం, పంచభూతాదిసంగత్వ- నపవపరమశ్శివః॥ ఇత్యాద్యుపమత్ ప్రమాణతః॥

అదృశ్యం సహజంయస్య తత్రచలనంతుకథంభవేత్ త్వమేవ హికథంతత్రచరాచరం॥ యత్ర- యందు పరబ్రహ్మమునందు, అదృశ్యం-

జ్ఞానధామి, సహజం- స్వభావమో, తత్రతు ఆపరబ్రహ్మమునందు, త్వమేవ- నీవే, కథం- యెట్లు, తత్రి- ఆపరబ్రహ్మమునందు, చరాచరం- స్థావరజంగ మాత్మకమైన ప్రపంచము, కథం- యెట్లు- ఆపరబ్రహ్మము నేత్రేంద్రియము లకు గోచరము గానిదియు, గావున దానికి చలన మెట్లు కలుగుచున్నది. నీవు ను, చరాచర ప్రపంచమెట్లు పరబ్రహ్మమగును. శ్రుతిస్మృతి॥ ఆకాశస్యగు ణశ్శబ్దోనిశ్శబ్దో బ్రహ్మముచ్యతే। ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. నిశ్శబ్దా కాశముతో సమానమైనట్ట స్వయంప్రకాశము అయిన, శుద్ధచైతన్యమే నిశ్శ బ్దాకాశముతో సమానమైనది నిర్దిష్టమైనదియు సమస్తము నెరుంగునదియును నిండియుండునదియును ఘటమునందలి యాకసమునకు యెట్లు ఘటమునకు గలుగు వుపాధులు ఆనిశ్శబ్దాకాశంబైన పరమాత్మకు లేవో అట్లె పరమాత్మ కు దేహాద్యుపాధులులేవు. కాబట్టి చరాచరప్రపంచము పరమాత్మ నీవు పర మాత్మ గాబట్టి- ఆపరమాత్మ భూమియందు గదలిక కలదియుగాదు. దాని గాలి తాకుడుతగలదు. నీళ్ళచేత తడియునదికాదు. తేజోమధ్యంబున జ్యోతి స్వరూపముగా వెలుగుచున్నది అనిఅగ్నివలన దహించునదిగాదు. గీత॥నయనం ఛిదంతిశస్త్రాణినయనందహతిపాకః నచైనంక్లేతయంత్యాపోన శోషయతిమారు తః॥ పృథివ్యాంచలనంనైవ మారుతేనచవాహితం వారిణాహితంనైవ తేజో మధ్యేవ్యవస్థితం। వసుధలోనణగదు- వార్ధిలోమునుగదు- గాఢాగ్నిచేత దగ్ధం బుగాదు- గాలికికూలదు. కలుముంజిక్కదు- పాషాణములనైన పగిలిపోదు- యెండకుయెండదు- యెండనీడకురాదు- ఘనపాశములనైన గట్టుపడదు. చలికి వణకదు, భయముల కులికిపడదు. బ్రహ్మమైయుండు-పరిపూర్ణ మమలచరిత॥ ఇట్లు చెప్పుచున్నవి. కావున, తత్- ఆపరబ్రహ్మము, కేనచిత్- ఒక్కనిచేత నున్ను,అవ్యాప్తం- వ్యాపించ డలేదు, సః- ఆపరబ్రహ్మము, బాహ్యాభ్యంత గం- లోపలను, వెలుపలను, స్థితి- వున్నది. అవిచ్ఛిన్నం- భేదింపరానిది నిరంతరం- శాశ్వతమైనది. శ్రుతి॥ అనినమూల జ్ఞప్తికళామాత్రి శరీరం నా స్తికేవలం। ఇత్యాది ఆపరబ్రహ్మము సూక్ష్మముగుటవలనను గానరానిదియగు టవలనను, గుణత్రియములు లేనిదియగుటవలనను మాయాస్వాధీనము కాద ని యెంచి మాయను వదలవలయును.

కృతేయుగస్మృతి॥ మనస్మృతి॥ యదా- ఎప్పుడు, సతతాభ్యాసయు క్తః- సంతతము అభ్యాసముచేయువాడు, నిరాలంబస్తు- ఆధీనముగానివాడును,

భవేత్ - అగునో, తధా - అప్పుడు. అంతర్గుణదోషవివర్జితం - అంతస్సునం దు గుణదోషములచేత విడువబడినవాడై, తల్లయాత్ - బ్రహ్మమునందు లీనమగుటవలన - లీయతేన, కలిసిపోవును.

ఎప్పుడు ఆత్మవిచారము సార్వకాలముచేయువాడు మాయకు లోబడనివాడు నగునో అప్పుడు అంతస్సునందు గుణదోషములు విడిచినవాడై అ బ్రహ్మమునందు లీనముచేత కలసిపోవుచున్నాడు. గావున త్రేతాయుగ స్మృతి॥ గౌతమస్మృతి। రౌద్రస్య - తామసనంబంధమైన, మోహమూర్ఛాప్రదస్య - వలపుమూర్ఛలచేత నిండినదగు, విషవిశ్వస్య - విషస్వరూపమైన ప్రపంచముయొక్క, వినాశాయ - నసించుటకొరకు, అమోఘం - దోషరహితమైన, సహజామృతం - స్వభావమైనదియు నాశములేనిదియు నగు బ్రహ్మజ్ఞానమనెడు అమృత మొక్కటె ప్రసిద్ధముగా నొక్కటె యున్నది.

ఆత్మోపలాపనిషత్॥ సాకారం - స్వరూపముతోగూడుకున్నది, అనగా - (సాలభంజిక,) దృష్టిగోచరం - చూపునకుదెలియునది అనగ కండ్లకుకనబడునది, నిరాకారం - స్వరూపములేనిది, అనగ - పరమాత్మ, భావగమ్యాం - మనస్సుచేత బొందదగినది అనగ మనస్సుచేత నెరుంగదగినది, భావాభావవినిర్ముక్తం - కలిమిలేములచేత విడువబడినదై, అంతరాళం - మాయకుస్వాధీనముగాక యంతరాళముగా నుండునదని, తత్ - ఆపరమాత్మ, ఉచ్యతే - చెప్పబడును.

ఆకారముగల పదార్థములన్నియు కండ్లకుగనబడుచున్నవి. స్వరూపములేని యాపరమాత్మ మనస్సుచేతనే యెరుగదగినది. స్థూలసూక్ష్మకారణ శరీరములను శరీరత్రయములకు విలక్షణుడు పరమాత్మకాబట్టి - అట్టిపరమాత్మ కండ్లకు గానబడదు. మనస్సుచేతనే యెరుగదగినవాడు ఆపరమాత్మ భావాభావములను విడిచినవాడు ఆపరమాత్మమాయకు స్వాధీనముగాక అనగ మాయాసంబధములేక అంతరాళముగా నుండువాడు గావున - బాహ్యాభిప్రాయము భార్యాపుత్రులు మొదలగునవి ప్రపంచమగుచున్నది. ఆభార్యాపుత్రులు మొదలగువానిని మనస్సునదలచుటయె సంసారమని చెప్పబడుచున్నది. ఈసంసారముయొక్క వాసన టెంకాయలోని నీళ్ళతెరంగున దెలియనగులేక ప్రపంచమునందలి పరమాత్మ టెంకాయలోని నీళ్ళతెరంగున దెలియనగును. ఇందుకు ద్వాపారస్మృతి॥ శంకవిహితస్మృతి॥ బాహ్యాం - భావం - విశ్వం - భవెత్ - అంతః - ప్రకృతిఉచ్యతె - అంతరాత్ - అంతరం - నారికేళఫ

లాంబువత్ - ఉచ్యతే॥ ఇత్యాదిశృతులు పైన్రాసినయర్థంబునకు అన్వయము-

బాహ్యే- ప్రపంచమునందు, భ్రాంతిర్జ్ఞానం- భ్రమరూపమైన వివేకము, స్థితం- ఉన్నది, సమ్యక్ - రూఢిగా, మధ్యగం- మనస్సును బొందునట్టి, జ్ఞానంచ- జ్ఞానమును, స్థితం- ఉన్నది, మధ్యాత్ - నడిమికంటె మనస్సుకంటె, మధ్యతరం- నడితరము, శ్రేష్ఠమైన హృదయకమలమునందు పరమాత్మ, నారికేళఫలాంబువత్ - టెంకాయలోని నీళ్ళతెరంగున, జ్ఞేయం- తెలియుదగినది—ఎట్లనగ, ప్రపంచమునందు భ్రాంతిరూపమైన వివేకమువున్నది. మనస్సున్ను బొందునట్టి రూఢజ్ఞానమున్నది. మనస్సుకన్న నగోచరమైనజ్ఞానము అనగ ప్రపంచజ్ఞానము భ్రాంతిరూపకమైనది. ఈశ్వరు డున్నాడని నిశ్చయించజ్ఞానము మనస్సును బొందినది. మనోగామికన్న అధికమైన తత్వస్వరూపము టెంకాయలోని నీళ్ళతెరంగున తెలియదగినది. కావున, కలియుగపారశరస్మృతి॥ ఏవంజ్ఞాత్వాత్వము మార్గంయోగినాం నైవకల్పితం వికల్పవర్జితం తేషాం స్వయంసిద్ధం ప్రవర్తతే॥ అముం- యిట్టిమార్గము, మార్గం- మోక్షమార్గమును, ఏవం- యీప్రకారము, జ్ఞాత్వా- తెలసికొని, యోగీనాం- నడుచుజ్ఞానులకు, నైవకల్పితం- ప్రపంచము కల్పింపబడనేలేదు, వికల్పవర్జితాం, సంకల్పములనుండి విడువబడిన, తేషాం- వారలకు, సిద్ధికి- ముక్తి స్వయం- తానే, ప్రవర్తతే- ఉన్నది. మోక్షమార్గ మిట్టిదని యెరింగిన జ్ఞానులకు ప్రపంచము కల్పింపంబడలేదు. కోరికలులేనివారికి స్వయముగానే ముక్తి గలుగుచున్నది గావున కర్మకులకు ముక్తిమార్గము గలదని చెప్పుమాట మాత్రమేగాని, ఇది తథ్యముకాదు. చిత్తవృత్తులు వదలిన యోగులకు చెప్పబడినమార్గము సంసారమును వదలుటె మోక్షమని- ముక్తియని చెప్పబడును. కావున కర్మజన్మ రహితమే మోక్షం బంధరహితమేమోక్షం గావున తన్ను తాదెలియుటె ముక్తి. చిత్తవృత్తులను వదలిన యోపుణ్యతీర్థములయందు మృతిబొందినప్పటికిన్ని- లేక మరెక్కడ మృతిజెందినప్పటికిని- పరమాత్మప్రష్టమైన బ్రహ్మమునందు లీనమవుచున్నాడు. ఆయోగి మరల జన్మించడు గావున ఎవ్వడైతే పుట్టుకలేనిదియు, తలంపనశక్యమైనదియు నగు పరబ్రహ్మమును ఏకాలమందు సహజముగా జూచునో అప్పుడు ఆపరమపురుషునకు మనస్సు నిశ్చయముజేసికొని యీ అహంకారమును విడుచుటవలన, కొంచెమైనను కార్యము చేయడు. ఆపరమపురుషుడు సంసారముయొక్క నిర్బంధముల

గట్టబడినవాడుగాడు కాబట్టి ఆపరమపురుషుడు తపస్వియని చెప్పబడును. అట్లెయుండును. సమస్తకర్మంబులు విడచిన విరాగియు బ్రహ్మనిష్ఠయందు యుండు పరమశ్రేష్ఠుండు వృషాధిరహితుండు. ఈడు లేనివాడు స్వరూపము లేనివాడు నివాసము లేనివాడు శరీరము లేనివాడు అధిపుడుగానివాడు ప్రజ్ఞలేనివాడు సుఖదుఃఖములు లేనివాడు కోరికలు లేనివాడు సంపూర్ణసామర్థ్యముగలవాడు సమస్తప్రపంచము నిండినవాడు నైన పరబ్రహ్మమును పొందుచున్నాను. కావున జీవబ్రహ్మములకు భేదములేదనే ఆరూఢఅపరోక్షబ్రహ్మైక్యజ్ఞానమును పొందియున్నవాడు యోగి—

వేదము పరబ్రహ్మముగాదు. దీక్షయును పరబ్రహ్మముగాదు. సన్యాసము పరబ్రహ్మముగాదు. కర్మయు పరబ్రహ్మముగాదు. గురువును పరమాత్మకాదు. శిష్యుడును పరమాత్మకాదు. మంత్రసిద్ధియు పరమాత్మకాదు. మణ్ముఖమొదలగు పంచముద్రలు పరమాత్మకావు. కాబట్టి ఏపరమపురుషునియందు అభేదజ్ఞానం గలుగుచున్నదో జీవాత్మపరమాత్మలకు అభేదజ్ఞానము కలుగుచున్నదో ఆపరమయోగి జననమరణభ్రాంతిరహితమైనవాడు అట్టిపరమాత్మయందు లీనమగుచున్నాడు. ఆపరమాత్మ శివసంబంధమయినది కాదు. శక్తిసంబాధమైనదికాదు. మనుష్యసంబంధమైనదికాదు. శరీరము కాదు. కాళ్ళుచేతులు మొదలైన అవయవములు లేనిది. ప్రయత్నముగాదు. అప్రయత్నముగాదు కాబట్టి ఆపరమాత్మ యది పరమజ్యోతిస్వరూపంబైన నిష్కళాస్వరూపం అదిస్థిరమైనది. నిరాలంబోపనిషత్। అచలమచలవర్ణం వర్ణహీనం విహీనం నిఖిలనిగమ గుహ్యా గుహ్యామేకం సుసూక్ష్మం అమలవిమలతత్వం దేవపశ్యంతి ఏమాం హృదయకమలమధ్యే జీవముక్తోభవంతి॥ సర్వసారోపనిషత్॥ చైతన్యంపరిపూర్ణ మేకమచలంజ్యోతిర్మయం వ్యాపకం నాదుబిందుకళాతీతం బ్రహ్మరూపం నమామ్యహం॥

సర్వసారపూర్ణోపనిషత్। అపరిభిన్నరూపాత్మ అణుస్థూలాది వర్జితం॥ నామరూపరూపవిహీనాత్మ ద్వైతాద్వైతవివర్జితః॥ నిష్కళాత్మా నిర్మలాత్మ శుద్ధాత్మబిందువర్జితః॥ సచ్చిదానందహీనోయో ఏషైవాత్మా సనాతనః॥ పాదాభావాద్గతర్నాస్తి। హస్తాభావాత్క్రియానహమృత్యుర్నాస్తి జన్మభావాత్ బుధ్యాభావాత్సుఖాదికం ఆత్మాభావాజగన్నాస్తి యితివేదాంతడిండిమః॥ యిత్యాద్యుపనిషత్ ప్రమాణములు చెప్పుచున్నవి.

నిరాలంబోపనిషత్తు॥ సర్వద్వంద్వవినిర్ముక్తం సర్వానందమయఃపరః॥ సర్వానుభవవినిర్ముక్తం సర్వాభావవివర్జితః॥ ఆత్మానాత్మవివేకాది భేదాభేదవివర్జితః॥ మహావాక్యార్థతోమారః॥ అహమస్మీతివర్జితః॥ గురోర్ముఖేనజ్ఞాతత్వం॥ అన్యదానోఫలభ్యతే॥ అనియు నిరంజనోపనిషతి॥ సర్వనిగమగుహ్యం శాశ్వతం సర్వకాలం॥ సకలదివిజవంద్యం సర్వదిక్పూర్ణమచలం నిఖిలనిగమసారం, నిర్మలాకాశరూపం సకలలోకపూర్ణం సచ్చిదానందగహితం॥

బ్రహ్మోపనిషత్ - పయోవికారాత్॥ నీళ్ళయొక్క - చంచలమువలన, ఫేనబుద్బుదాయివ - నురుగుబుగ్గలవలె, యస్య॥ ఏమహాపురుషునియొక్క - స్వరూపాత్ - ఆకారమువలన, చరాచరం - స్థావరజంగమాత్మకమైన, జగత్ - ప్రపంచము, ఉత్పద్యతే - పుట్టుచున్నదో, తిష్ఠత్యపి॥ వర్తిల్లుచుండినను, లీయతే - కలసిపోవుచున్నదో, తం - అట్టి, ఈశం - సమస్తప్రపంచమును శిక్షించునదియు, శాశ్వతం - నాశనములేనిదియు, ఆత్మానం - పరమాత్మను, యోగీ - బ్రహ్మజ్ఞాని, ఉపైతి - పొందుచున్నాడు—

జలాశయములోని నీళ్ళయొక్క చలనమువలన ఫేనములయొక్క బుద్బుదముల సృష్టిస్థితిలయముల చొప్పున స్థావరజంగమాత్మకమయిన ప్రపంచము పుట్టుచు వర్తిల్లుచు కలసిపోవుచున్నదో అట్టిశాశ్వతంబైనదియు జగన్నియామకంబైనదియు బ్రహ్మమును జ్ఞానిపొందుచున్నాడు గావున అట్టిజ్ఞానికి జీవన్ముక్తోభవేభవ॥ గాబట్టి గురుముఖమున తన్నుదా దెలియవలెను. తన్నుతా దెలిసినవాడే ఆరూఢయనుభవజ్ఞాని—

ఎవ్వనికి దేహాద్యుపాధులు ఆఘ్రాణము దృష్టి ఆసనము జ్ఞానాజ్ఞానాజ్ఞానములు నాడీప్రచారములు లేవో అట్టిశాశ్వతంబైన జగన్నియామకంబగు పరమాత్మను పొందునుగావున ఏది ఒక్కటియును రెండును అనేకమును యితరమనియును వివక్షతలేక కేవలముగానున్నదో ఆశుద్ధచైతన్యమే జగన్నియామకమైనదియు శాశ్వతంబును నగునదే పరమాత్మ. కాబట్టి మనుస్మృతి॥ సః॥ - ఆపరబ్రహ్మము, మనః - మనస్సు, న - కాదు, బుద్ధి న - కాదు, శరీరం - దేహము, న - కాదు, యింద్రియం - యింద్రియము, న - కాదు, తన్మాత్రభూతాని - తన్మాత్రప్రాణులును, న - కాదు, భూతపంచకం న - కాదు, పంచమహాభూతములు న - కాదు, అహంకృతిశ్చ - అహంకారమును, న - కాదు, వియత్స్వరూపకం - భేదస్వరూపకమును, న - కాదు, ఈశం - జగన్నియామకంబును, శాశ్వతం - స్థిరమైనది

యునగు, తం-అప్రసిద్ధమైన, ఆత్మానం-పరమాత్మ, విధా-రీతియైనదియు, నిరోధేన-వశముగాజేయుటదియు, భేదవర్జితే-ద్వైతమునుండివదలబడినదియునగు, చేతశి-చిత్తము, పరమాత్మాత్మాం గతే-పరబ్రహ్మమగుటను, బొందుచుండగ యోగినః-చిత్తవిశ్రాంతిగల జ్ఞానికి, శౌచంవా-పరిశుద్ధియైనను, న-లేదు, అశౌచం-యపరిశుద్ధత లేకుండుట యును, న-లేను, అలింగభావన గురుతులేని స్వభావమైనను లేదు. సర్వం-అంతయు, నిషిధ్యతే విడువబడియున్న, ఇత్థం-ఈవిధము, విధేయం-తెలియదగినది గావున,

యత్ర-ఏపురుషునియందు, మనః-మనస్సును, వచః-మాటయును, మీారితుం-దాటుటకొరకు, నశక్తః సామర్థ్యములేదో, తత్రి-ఆపురుషునికి, గురూపదేశతా-దేశికులయొక్క యుపదేశము, కథం-యట్లు, ఇమాం-ఈ, కథాం-ప్రసిద్ధమైనబ్రహ్మమును, ఆత్మ్యక్తస్య-మిక్కిలిపొందియున్నదో, గురోః-అజ్ఞానము, లేనివానికి, తత్వాంహి-పరబ్రహ్మమె, సమం-భేదములేక, ప్రకాశతే-వెలుగుచున్నది, సుగుణనిర్గుణములు భేదాభేదములు లేకయుండగ అనగ జీవాత్మపరమాత్మలకు భేదములేకయుండగ, ఏవం-ఈప్రకారము, అహంచ-నేనును వికల్పరహితః-మాయావిహీనుండను, అలం-ప్రసిద్ధుడనై, స్వాత్మానం-పరమాత్మ, అస్మి-అగుచున్నాను, సదా-యెల్లప్పుడును, ఉదితః-ప్రకాశించుచున్న మే-నాకు, నిశ్శోకశోకపదవీ-దుఃఖములేమియొక్కయు దుఃఖముయొక్కయు స్థితి, మే-నాకు, న-లేదు. వికల్పం-చంచలము, మే నాకు, న-లేదు, కదాచిత్-ఒకప్పుడును, సంతోషసంతతి సుఖం-సంతోషసమూహముయొక్కయు సుఖమును, మే-నాకు, న-లేదు, స్వధర్మజనకం-తనయొక్క స్వభావమువలన గలిగిన, సత్వం-సత్వగుణవికారః-వికారము, మే-నాకు, న-లేదు, సంతాపదుఃఖజనకం- సంతాపమనెడు దుఃఖమువలన గలిగిన, విధిః- చేయవలసిన ప్రకారము, మే- నాకు, కదాచిత్- ఒకప్పుడును, న- లేదు. సంతాపయోగ జనితం- సంతాపము వలన గలిగిన మనస్సు, మే- నాకు, న-లేదు. తస్మాత్- ఆకారణము వలన నిష్కంపక నిధనం- అవ మానముల యొక్క చావు లేక ఉనికి, మే- నాకు, న- లేదు, వికల్ప కల్పం- సంకల్ప వికల్పములు అనగ మనస్సుయొక్క కార్యము సంకల్పము మనస్సు యొక్క కార్యముకానిది. వికల్పము స్వప్నబోధనిధనం నిద్రాజాగ్రత్తల యొక్క చావు లేక యునికి, మే- నాకు, న- లేదు. హితా హితంచ- మిత్రత్వ

శత్రుత్వములు, మే- నాకు, న- లేదు. ఇదం- యీబ్రహ్మస్వరూపము, అవేద వేదకం- వేదము సంబంధించినది కానిదియు వేదము సంబంధించినదియు, హేతుతర్క్యంచ- కారణమైన వాదసంబంధమైనదియు, ఇదం- యీబ్రహ్మ స్వరూపం, వాచాం- వాక్కులకు, అగోచరం- గోచరముగానిదియు, భవతి- అగుచున్నది. ఇదం- యీబ్రహ్మస్వరూపం, ఏవంహి- యీప్రకారముగా, పరమార్థతత్వం- వుత్కృష్టమైన మోక్షమునకు ప్రయోజనమైనదియు పర మార్థతత్వం వుత్కృష్టమైన మోక్షమునకు ప్రయోజనమైనది.

కించత్ - కొంచమైనను, వస్తు- వస్తుపదార్థం, మే- నాకు, న- లేదు, ప్రస్థానత్రయముల నెడి నేతియది- లేదనినట్లయితె, తురీయంచ- తురీయాశ్రమము, కథం- యట్లు, భవేత్ - అగును. అనగా తురీయాశ్రమము లేదనుట. కాలత్రయం- భూతభవిష్యద్వర్తమానకాలములు, నేతియది- లేదనినట్లయితే, దిశశ్చ- దిక్కులు, కథం- యట్లు, భవేత్ - అగును. హి- ఏకారణమువలన, నిర్గుణంభవేత్ - నిర్గుణంత్రిగుణరహితమగుటవలన, భవేత్ - అగుచున్నది.

దత్తాత్రయోపనిషత్తు॥ పౌర్ణమాశ్యాంయథాచంద్రఏకఏవాతినిర్మలం తేనతత్సదృశ్యాపశ్యేద్విదాదృష్టి విపర్యయః॥

పౌర్ణమాశ్యా-పౌర్ణమియందు, చంద్రః- చంద్రుడు, యథా-ఎట్లు, భాసతి- ప్రకాశించుచున్నాడో, తేన-ఆచంద్రునితో, సదృశం-సమానమైన, తత్- ఆబ్రహ్మస్వరూపము, యేకయేవ-ఒక్కడై, అతనిర్మలః మిక్కిలి మలిన ములేనివాడై, భాసతి- ప్రకాశించుచున్నాడు. యః-యెవ్వడు ద్విదాదృష్టి- విపర్యయః ఐహికాముష్మికము లనురెండువిధములుగా జూచుటచేత విడువ బడినవాడై, సః-అతడు తత్ -బ్రహ్మస్వరూపమును, పశ్యేత్ - చూచును.

పౌర్ణమాస్యలయందు చంద్రుడు ప్రకాశించునట్లు ప్రపంచమునకు సాక్షిగాను ప్రపంచమంతయునిండి ప్రకాశించుతెరంగున నాచంద్రునితో సమానముగా పరమాత్మ కేవలుండై మిగుల పరిశుద్ధుడై ప్రకాశించుచు న్నాడు గావున యెవ్వడు ఇహపరములయందు ఆశవదలి వైరాగ్యము గలిగి యున్నాడో అట్టివాడే కేవలాత్మయు పరిశుద్ధుడును నగు బ్రహ్మస్వరూపం గాబట్టి పైశ్లోకమునందు చెప్పిన ప్రకారమే చంచలబుద్ధిగలవాడు భేదబుద్ధి గలవాడు సమస్తస్వరూపుడైన పరమాత్మను బొందజాలడు. ధీరతగలవార లో లదాత అనగ ప్రపంచమునందలి యాశను వదలుటయందు స్థిరబుద్ధిగల

వారలలో భేదబుద్ధిలేక సర్వసమత్వబుద్ధి గలిగి యతరులకు ప్రాపంచిక సుఖమునొసంగువాడు సర్వస్వరూపుడగు బ్రహ్మమును బొందగలడని ప్రసిద్ధులైన మహాత్ములచేత చెప్పబడుచున్నది.

కాబట్టి దేవ్యోపనిషత్॥
మనోవచోయత్రనశక్తి మీరితుం
నూనంకథం తత్రగురూప దేశతా
ఇమాంకథాముక్తవతోగురోస్త
దత్యుక్తస్యతత్వంహిసమంప్రకాశతే।

యత్ర-యేపరమపురుషయందు, మనః-మనస్సును, వచః-మాటయును, మీరితుం-దాటుటకొరకు, నశక్తః- సామర్థ్యములేదో, తత్ర- ఆపరమపురుషునికి, గురూపదేశాత్ దేశకులయొక్క యుపదేశము, కథం-ఎట్లు, ఇమాం ఈకథాం- ప్రసిద్ధమైన బ్రహ్మమును, అత్యుక్తస్య-మిక్కిలి పొందియున్న, గురోః- అజ్ఞానములేనివానికి, తత్వంహి- పరబ్రహ్మమే, సమం-భేదములేక, ప్రకాశతే-వెలుగుచున్నది.

ఏపరమపురుషునకు మనస్సును మాటయు వదలుటకు శక్తిలేదో వానికి గురూపదేశము పనికిరాదు. అట్టివాడు మరివకనికి యుపదేశించుటకు బనికిరాడు. ఇట్టిమాటలు చెప్పినట్టి ప్రసిద్ధమైన బ్రహ్మమును బొందియుండు నజ్ఞానము వదలిన సుజ్ఞాని. అనగా ఓంకారమనే బ్రహ్మప్రణవమును ధ్యానించుటకు నూమటకు సర్వకాలము పరమాత్మయందు మనస్సును స్థిరముగా నిలిపినవాడై యజ్ఞానకార్యముల వదలిన సత్పురుషులకు పరబ్రహ్మమునకు భేదములేక కేవలంబై ప్రకాశించుచుండును. అనగ తానే పరబ్రహ్మమై పరబ్రహ్మమే తానై యుండును. ఎల్లప్పుడు ప్రకాశించుచున్న తానే ఆద్యంతములులేనివాడును గనుక ఘూమాఘూమంబులు లేనివాడు జంగమస్థావిర్యస్థావరమ యంబగు ప్రపంచభేదములేనివాడు యెల్లప్పుడు ప్రకాశించువాడు చీకటి వెలుతురు లేనివాడైన తనకే మోహవిమోహములు తనకు గలుగనేరవు. నాశనములేనివాడు గావున నాకు దేహాదిసంబంధములైన సుఖదుఃఖములు గలుగనేరవు. తాను అద్వితీయుండును గావున పైనజెప్పిన ప్రాపంచికసంబంధము తనకులేదు. తనకు శరీరసంబంధించిన సుఖదుఃఖములు లేవు. తనకు సుఖదుఃఖములతోగూడిన సమూహములతోగూడిన మాయలేదు. తాను అమృతస్వ

రూపుడగుటచేత పొడుగు కురుచ బరువు చులకతనములేదు గావున విస్తారము కఠినము మొదలైన భేదములు లేవు గనుక తనకు మరణములేదు. తనకు తల్లితండ్రియు గుమారులును లేరు. తనకు చావుపుట్టుకలు లేవు. మనస్సులేదు. ఈవుత్కృష్టమైన మోహోద్ధమగు వ్యాకులములేనిదియు స్థిరమైనదియు నైన పరమాత్మ తానే ఆపరమాత్మకన్న తదితరం కించిత్-కొంచమైనను లేదు గావున రాకపోకలులేవు. గమనాగమనములతోగూడిన ఉచ్ఛ్వాసనిశ్వాసములు గాని లేవు.

శృతి॥ యత్-యేది, శుద్ధం-పవిత్రమైనదో, విశుద్ధం-పవిత్రములేనిది యో లేక మిక్కిలి పవిత్రమైనదియు, అవిచారం-విచారములేనిదియు, తత్-అది, అనంతరూపం-తుదలేని స్వరూపముగలది, యత్-యేది, నిష్కండఖండం-భేదింపనిదియు భేదించునదియు, తత్-అది, అవిచారం విచారములేనిదియు నైన పరమాత్మయైన తనకంటె నీలోకంబునందు తనకన్న భిన్నులగు బ్రహ్మాదిదేవతలు స్వర్గాదిస్థానములు లేవనివుపనిషద్వాక్యములు గావున—

తనకు సంసారముగాని ప్రపంచముగాని కార్యముగాని కారణముగాని పరిపూర్ణుడననిగాని పుల్లింగ స్త్రీలింగ నపుంసకలింగములు తనకు లేనివాడు తాను గానివాడుగావున మాయాసంబంధమైన కార్యములులేనివాడను గాబట్టి తాను ఏకమేవాద్వితీయంబ్రహ్మ యనువేదప్రమాణములు చెప్పుచున్నవి. కావున నిత్యమైనదియు శృతి॥ అయంవ్యర్థబాహ్యాంబాస్థికేవలం॥ అత్యద్భుతమైనదిన్ని నగుబ్రహ్మస్వరూపము కార్యముగాదు కారణము గాదు.

గీతాభాషే॥ కార్యకారణతాంహిత్వాపూర్ణబోధోవశిష్యతే॥ కావున క్షరముగాదు అక్షరముగాదు. గీతాభాష్యే॥ క్షరాక్షరాభ్యాంవిలక్షణః అక్షరమునకు క్షరమునకు విలక్షణమైన పరమాత్మే తానైన పరబ్రహ్మం దేహములేనిదియుగాదు దేహముకలదియుగాదు. వికారః-వికారము, న-లేనిది.

మాయాప్రపంచరచనాచమేవికారః॥ మాయాప్రాపంచికసంబంధమునగు యేర్పాటునను వికారః-వికారము, న-లేదు, సత్యానృతేతిరచన-నిజము అబద్ధములను ప్రాశస్త్యమను వికారము లేదు. నిరాకులం-వ్యాకులములేని పరమాత్మ, నిశ్చిత్తచిత్తరహితం-చిత్తములేనిది చిత్తముచేత వదలబడినదియునైన తాను చిత్తశుద్ధిగలపరమాత్మ, సర్వవిగతం-సమస్తమునుంచి విడువబడినవాడు, అఖిలం-సమస్తము, అద్వైతరూపం ఒక్కటే ఆకారముగలదని,

హి-ప్రసిద్ధముగా, కథం-యిట్లు అవదామి..చెప్పెదను. అఖిలం-సకలము సమస్తము, అద్వైతస్వరూపం అఖిలం-అంతయు నిత్యం-శాశ్వతమైనదిన్ని, తు-తిరుగా, వృషమం-అపరబ్రహ్మముతో సాటియైనది, న-లేదు, హి-ఏకారణమువలన, స్థూలం-పరబ్రహ్మము లావు అని అర్థం. నో-కాదు, కృశం-జీర్ణమైనది కాదు, గతాగతంనహి-చావుపుట్టుకలుకాదు, అపరంపరం- హెచ్చుతక్కువలు, నహి-కాదు, ఆది అంత్య మధ్యరహితం-మొదలు నడుము కొనమొదలైనవిలేని దనగ పరిపూర్ణమైనది, సత్యం-శాశ్వతమైనది, ఖలు-నిశ్చయమైనదియునైన తానే పరమాత్మ సర్వకరణాది మనస్సు బుద్ధి, చిత్తము- అహంకారము ఈ అంతఃకరణము లన్నింటిని, సంవిద్ధి-తెలిసికొనుము, చ తిరుగ, సర్వవియాః-సమస్తవిషయములను, చ- సంవిద్ధి-చక్కగ తెలిసికొనుము. ఏకం-వక్కడై, అమలం-నిర్మలమైన, బంధముక్తం-బంధములనుండి విడువబడినదైన, పరమాత్మ హి-ఏకారణమువలన, నిర్బంధబంధదహనః-విడుపుకట్టులను దహించుచున్న, హుతాశనః-అగ్నిహోత్రుడనగ జ్ఞానాగ్నియనే హుతాశనుడు, చే-దహించును.

కావున తాను భావాభావరహితః- భావాభావములచేత విడువబడినవాడు, ఆత్మా-పరమాత్మ నాశనములేనివాడును అభేదస్వరూపుడును కాబట్టి నాకిది కోర్కెలేనిస్థానమనియు కోర్కెగలస్థానమనియు సందేహములేదు. తనకిది దుఃఖస్థానమనియు దుఃఖములేనిస్థానమనియు తనకు ఆశగల స్థానమనియు ఆశలేనిస్థానమనియు తనకు వికల్పములేదు. తనకుభేదములేదు. వికల్పకల్పం-సంశయనిశ్చయములు, మే-తనకు, న-లేదు, తనకు నిద్రయులేదు. జాగ్రత్తయును లేదు. తనకు హితములేదు. అహితములేదు. రుచి అరుచి లేదు. తనకు జంగమస్థావరాంతకమైన భేదము లేదు. ఇదం- ఇది, నోవేద వేదకం-వేదసంబంధముగానిది వేదసంబంధమైనది, మే-తనకు, న-లేదు, హేతుతర్క్యం-వాదమునకు గారణమైనది, ఇయం-ఇది, మే-తనకు, న-లేదు, ఇదం-ఇది, వాచాం-వాక్కులకు, అగోచరం-గోచరముగానిది, ఇయం-ఇది మనస్సు, న-లేదు, ఇయం, ఇదిబుద్ధికాదు, ఏవం, ఈప్రకారము-స్థితే సతి, ఉండగ, భవతః-తనకు కాబట్టి, పరమార్థతత్వం-ముక్తికిప్రయోజనమయిన పరమాత్మ, అంతర్బహిః-లోపల వెలుపల గలది, కథం-యెట్లు, నహి- కాదు

ప్రాక్సంభవం-పూర్వముగలిగిన, రతంచ-ఆసక్తియు, న-లేదు-కాబట్టి వస్తుప దార్థము కించిత్-కొంచెమైనను, నహి-లేదు.

తాను తాపాదిదోషరహితం- తాపత్రియములను దోషములనుండి విడువబడినది. అనగ విలక్షణమైనది. తత్వంతు బ్రహ్మస్వరూపముగదా సంసారశోకరహితం సంసారదుఃఖముచేత వదలబడిన, అహమేవ-నేనే; తత్వంతు- బ్రహ్మస్వరూపము, సమరసం-అభేదస్వరూపుడను, సంసారదుఃఖమునుండి వదలిన పరమాత్మ, భవతిచ- ఉన్నదనియు, స్థానత్రియం- మూడవస్థలు, నఇతిచ-లేవనియు, తురీయం- నాల్గవయవస్థ, భవతి- వున్నదనియు, కథం- యెట్లు, యదియెప్పుడైతే కాలత్రియం- మూడుకాలములయందు, నఇతి- లేవనియు, దిశశ్చ-దిక్కులు, భవతిచ-వున్నదనియు, కథం- యెట్లు, వదామి- చెప్పుచున్నారు, హి- ఏకాకారణమువలన, శాంతం- శాంతమైనట్టియు, పరమార్థతత్వం- మోక్షజ్ఞానమైన, పదం- ముక్తియగును గాబట్టి, ఇహ- యీలోకమందు, దీర్ఘః- పొడుగైనదియు, పునః- మరల, లఘుః-పొట్టిది, ఇతి- అని తనకు, విభాగః- భేదము, న-లేదు. యిహ- యీలోకమందు, విస్తారసంకటం- అధికం కొంచెము, ఇతి- అని తనకు, విభాగః- భేదము, న- లేదు, కోణం- వంకరైనది, వర్తులం- గుండ్రమైనది, మే-తనకు, న-లేదు. హి- ఏకారణమువలన, దుఃఖములేనికారణమువలన, అనగ సంసారమనే దుఃఖములేనికారణమువలన, స్థిరతం- శాశ్వతమైనదై పరమార్థతత్వం మోక్షమునకు బ్రయోజనమగు తత్వస్వరూపం తానైనపరమాత్మ. ఆపరమాత్మే తాను తానే చింతతులేనివాడు శాశ్వతమైనవాడు. శృతి॥ అణీనజ్ఞప్తి కళామాత్రిశరీరం నాస్థికేవలం॥ అనునట్లు యీమూలంలేని గుర్తెరిగెశరీరం బేమీలేదని గురువాక్యం యథాతథా మాతాపితాచ తనయాచకదాచిత్ తల్లిదండ్రికొమాళ్లు ఒకప్పుడును, మే- నాకు, న- లేదు, జాతం- పుట్టుకను, మృతంచ- చావును, మే- తనకు, న- లేదు. శృతి॥ గీత॥ నజాయతేమ్రియ్యతే వాకదాచిన్నాయంభూత్వాభవిత వాసభూయః అజోనిత్యంశాశ్వతోయంపురాణో నహన్యతేహన్యమానేశరీరే యస్మాక్షరమతీతోహమక్షరదపిచోత్తమః ఉత్కృష్టతమః అక్షరాదపిచ అమోఘోత్తమః క్షరాక్షరాభ్యాంవిలక్షణః ఉత్తమపురుషస్వన్య పరమాత్మేత్యుదాహృతః ఇత్యాది ప్రస్థానత్రియ యుపనిషత్ భాష్యములు చెప్పుచున్నవి.

శుద్ధం- పవిత్రమైన, అసుద్ధం- పవిత్రములేనిదియునైన పరమాత్మ తానే, ఇతి- అని, విచారం- విచారములేనిది, అనంతరూపం- తుదలేని బ్రహ్మస్వరూపం, నిర్లేపలేపం- పూతలేనిది, పూతగలదియు, న- లేదు, నిష్ఖండఖండం- తునకలుగానిదిలేనిది, అనంతరూపం- తుదలేని బ్రహ్మస్వరూపం, ఏకరూపం- కేవలుండైన పరమాత్మ, అహం- యది, నేనైతినేని బ్రహ్మాదయః-పరమేష్ఠి మొదలుగాగల, సురగణాః- దేవసమూహములు, అత్ర- ఈ ప్రపంచమునందు, కథం- యెట్లు, సంతి--ఉన్నారు. స్వర్గాదయః- స్వర్గము మొదలైన, వసతయః- ఉన్నతస్థానములు, కథం- యెట్లు, సంతి-వున్నవి. హి- ఏకారణమువలన, విమలః- మలినములేనిది, నిర్నేతి- అవును, నేతి-కాదు, వదామి- చెప్పుచున్నవి. నిర్లింగలింగః-లింగములేనిది, లింగమనియు, న-లేదు. లింగభంగః- లింగభంగమే, జన్మరహితః. పునర్జన్మలేదని, వదామి- చెప్పుచున్నవి. తత్-ఆకారణమువలన, భవామి- అగుచున్నది. సంతతం- యెల్లప్పుడు, కరోమి- చెప్పుచున్నారు. నిస్సంగసంగరహితం- సంగతిలేమిసంగతినుండి వదలబడినవాడై, సాంగత్యః- సాంగత్యమును, సంతతం. యెల్లప్పుడు, విషు- విషయములను, మే-నా, న-లేరు. తనకు మాయారూపమైన ప్రపంచ సంసారములేదు. శృతి॥ నిర్మూలమె తథాజ్ఞానశ్చరీరం నాస్థికేవలం॥ అని గురువాక్యం. తనకుకుటిలత్వము, డాంబికములేదు. తనకు సత్యాసత్యములులేవు ఇదం- ఇది, కాంతారమందిరం- అడవియనియు, దేవాలయమనియు, హి- ప్రసిద్ధముగా, కథం- ఎట్లు, వదామి- చెప్పుచున్నారు. శృతి॥ దేహోదేవాలయప్రోక్తాజీవో దేవస్సనాతనః॥ ఇదం- ఇది, సంసిద్ధసంశయం- నిశ్చయమనియు, సందేహమనియు, హి- ప్రసిద్ధముగా, కథం- ఎట్లు, వదామి- చెప్పుచున్నారు. హి- ఏకారణమువలన, నిర్జీవజీవరహితం- ప్రాణమునుండియు, ప్రాణములేమినుండియు, విడుబడిన ప్రత్యక్షభిన్నపరమాత్మ, విభాతి- ప్రకాసించుచున్నది. నిర్బీజబీజరహితం- విత్తనము లేమినుండియు, విత్తనమునండియు విడువబడినది. గీతాభాష్యే॥ అభీజంవృక్షసంకీర్ణం। శాఖాపల్లవవర్జితం। పుష్పం నాస్థిఫలం నాస్థిసంపూర్ణం వృక్షవర్జితం- యథానాహతథాశుధంతస్మాచ్ఛుద్ధే నిర్ణయః। ఆత్మాతీతం కేవలాత్మ దేహోనాస్థికదాచన సర్వశూన్యమయం రూపం జన్మశూన్యం స్వభావతః। జన్మాభావేనమృత్యుశ్చ పరిపూర్ణం స్వభావతః। ప్రజ్వలత్ పావకేకుండే పద్మమూలం ప్రజాయతె నానానలతసమాకీర్ణం।

పత్రపుష్పసమాకులం తాసాంవృధియథాసత్యం జగసత్యం నసంశయః। అగ్నిదగ్ధం యథాబీజం శాఖాపల్లవవర్జితం। జ్ఞానదగ్ధం తథాయోగీపునర్జన్మనవిద్యతే। అశరీరం సర్వదాస్థిశరీరరహితం సదా। యియమేవసదాముక్తిఅన్యథాభ్రమకారణం॥ లక్ష్యాలక్ష్యములు వదలినదియు, లేనిదియు సమర్థాసమర్థము లేనిదియు, గానిదియు, కర్మాకర్మములు లేనిదియు గానిదియు కార్యాకార్యములుగానిదియు, లేనిదియు, కారణకార్యములు లేనిది గానిది— కాబట్టి నిరంజనస్వరూపుడును తర్కాతర్కములు లేనివాడు గానివాడున్ను గావున, ఆశాపాశవినిర్ముక్తః- ఆశాపాశములు విడువబడిన ముక్తస్వరూపుడును, శౌచాశౌచవివర్జితముక్తః- ఆచారానాచారములు విడువబడినవాడు, ముక్తస్వరూపుడగును. సర్వవివర్జితః- సమస్తమునుండి విడువబడినదియునైన పరమాత్మ, ఏవం- ఈప్రకారం, సంతః- ఉండువాడును, శుద్ధనిరంజనవంతః- పరిశుద్ధమయినదియు, నిరంజనము- పరమాత్మ, భవతి- అగుచున్నది. నిర్మల నిశ్చలో నిత్యో నిర్వికల్పో నిరంజనః। నిష్కళంకం నిరామయం నిర్వికల్పసమాధిః॥ స్వయం- తానుగా అనగా నితరసహాయములేకయె ప్రకాశించుచుండగ, ఇహ- ఈ లోకమందు, దేహావిదేహావిచారః- శరీరాశరీరములయొక్క విచారము, కథం- యెక్కడిది, ఇదం- ఈలోకమందు, రాగవిరాగవిచారః- అనురాగవిరాగములయొక్క విచారము, కథం- యెక్కడివి, న- లేదు. పరమోత్కృష్టమైన పరమాత్మ, విందతి- పొందుచున్నదో, అక్కడ విషయ సబంధమైనకర్మ యెట్లు కలుగుచున్నది. ఎక్కడ పరమాత్మయున్నదో అచ్చట రూపము అరూపము ఎట్లు కలుగుచున్నదనగ, పరమార్థ విచారమునందు కర్మ కర్మవలనగలుగు శరీరములేదు. కావున, సః- ఆపరమాత్మ, ఏవం- ఈప్రకారం, ఇతి- అని తెలిసికొనినట్లయితే. ఇహ- యీలోకమందు, భిన్నాంవిభిన్నం- భేదాభేదములు, కథం- యెట్లు, భవతి- కలుగుచున్నవి.

సమస్తస్వరూపుడును, అద్వితీయుండును నిత్యుండును నిర్మలుండును-నిరాకారుండును, ఏవం- ఈప్రకారము, సర్వం- సమస్తమయిన, సః- తాను, కేవలతత్వనిరంతర సర్వం, ఇహ- యీలోకమందు, యోగాయోగాచ- సుయోగదుర్యోగములు, కథం- యెట్లు- కలుగుచున్నవి. ఏవం- ఈప్రకారం, సః- తాను, ఉత్కృష్టమైనదియు, నిత్యమైనదియు ప్రపంచస్వరూపమైనదియు నగు పరమాత్మయనియు, తెలుసుకొనునట్లయితె, ఇహ-యీలోకమందు, సారాసారం-

రసవిరసములు, కథం-ఎట్లు, భవతి-కలుగుచున్నవి, ఏవం- ఈప్రకారం, సః- అపరమాత్మ, యిహం- యిచ్చట, సంగవిసంగం-సాంగత్యాసాంగత్యములు, కథం- యెట్లు, సత్యాం- నిజము, భవతి- కలుగుచున్నవి, రహితః- విడువబడిన వాడు తానే, భోగి- సుఖానుభవుడు, సః- తానే, ఏవంచ- ఈప్రకారముగా, యః- యెవ్వడు, జ్ఞాత్వా- తెలిసికొని, మందమందం- తిన్నతిన్నగా, చరతి- సంచరించుచున్నాడో, సః-అతడు అనగ తాను, మనసా- మనస్సుచేత, కల్పిత సహజానందం- కల్పితమయిన స్వాభావికమగు ఆనందమును, విందతి- పొందు చున్నాడు, సహజః- స్వాభావికముగలవాడు, సంతతం-యెల్లప్పుడు, యుక్తః- కూడినవాడు, ద్వైతాద్వైతైః- భేదాభేదములచేత, ముక్తః- విడువబడిన, సః- తాను పరమాత్మ, కథం-ఎట్లు, భవతి- అగును, సహజః- సహజముగా శుద్ధనిరంజనం- పరిశుద్ధమైనది, భవతి- అగుచున్నది. సర్వం-సమస్తప్రపంచ ము, శ్రుతి॥ నాస్తినాస్తిజగత్సర్వం సర్వనాస్తీతినిశ్చయః॥ శ్రుతి॥ అణిశూన్యాం బరశూన్యసర్వం భాస్తినిశ్చయం॥ పరమాత్మ-పరబ్రహ్మము, అఖండితం- భిన్న ముగానిదియు, ఖండముగానిదియు, అనాకారః- ఆకారములేనిదియు, కేవలః- అద్వితీయంబును నైన, సః- తానె, ధర్మప్రభృతిమోక్షపర్యంతము యెల్ల ప్పుడును తానుకోరికలేనివాడై అనగ తనకంటె అన్యమైన అనగ భిన్నమై నదియు నొక్కటియులేను, కాబట్టి సంకల్పములేదు. ఇట్లుండ పండితులెట్లు తాను అనురాగవిరాగములతోగూడినవారిని చెప్పుచున్నారనగ సంకల్పము లేనప్పుడు, అనురాగవిరాగములుగలవని యెట్లుచెప్పుదురు. వేదైః - వేదముల చేత, గలితం- చెప్పుచున్నది. సః- తాను, జ్ఞానారూఢుడై బాహ్యచేష్టలు, మనస్సంకల్పముచేతచేయడు. ఆత్మానం సః తాను, పరమాత్మవుటచేతనైనను, ప్రాకృతమట్లు వానిగని, సః- తాను నాచేష్టలేచేయును. అజ్ఞుడు సర్వమును మరచి, చిత్సుకసుధారాపానము చేయుచు, శుద్ధబ్రహ్మమేనంచు శంకరహిత మై, సః- తాను, మోక్షప్రాప్తిపొందును గాబట్టి ఇహ- ఈసంసారమునందు, తత్వనిరంతరతత్వం-పరమార్థమునందు నిత్యుడై, సర్వవివర్జితసర్వసమం-యది సమస్తమునుండి విడువబడినవాడునగుచు వేసి, అకర్తవై, స్థాననిర్ణయములేని వాడవై సంగములు సర్వమునుగలి సంగిగాడు కార్యములు సర్వమునుచేసి కర్త గాడు, భోగములు సర్వమునుజేసిభోక్తగాడు విహతసంకల్పుడగు బ్రహ్మవేత్త యని ప్రస్థానత్రయభాష్యసూత్రకారులు చెప్పియున్నారు; అసత్యమితి, శ్రుతి॥

అనాత్మదృష్టౌ అవివేకనిద్రాఅహంమనుస్వప్నగతింగతోహం॥ అథద్ధమనియు, వైదే- వేదములుచెప్పుచున్నవి.

శృతి॥ గురుప్రజ్ఞాప్రసాదేన, మూర్ఖోవాయదిపండితః యస్తుసంబుద్యతే తత్వం విరక్తోభవసాగరాత్॥

శృతి॥ గురుప్రజ్ఞాప్రసాదేన- శ్రీదేశికులవారియొక్క- యుపదేశము చేతనైనను, అనుగ్రహముచేతనైనను, మూర్ఖోవాయది- తెలివిలేనివాడైనప్పటికిన్ని, పండితః- జ్ఞానపురుషుడు, భవతి- అగుచున్నాడు, యస్తు- ఎవ్వడైతే తత్వం- ప్రసిద్ధమైన బ్రహ్మస్వరూపమును, సంబుధ్యతే- యెరుగుచున్నాడో సః-వాడు, భవసాగరాత్- సంసారసాగరమను సముద్రమునుండి, విరక్తః- విడువబడినవాడు, భవతి- అగుచున్నాడు. శ్రీదేశికులవారి యనుగ్రహము చేత మూర్ఖుడైనను పండితుడగుచున్నాడు. ఎవ్వడీ ప్రశిద్ధమైన పరమాత్మను చక్కగదెలుసుకొన్నాడో నట్టివాడు సంసారసముద్రమునుండి విముక్తుడై మోక్షమును దరిగానగలడు.

సమాప్తము.

శ్రీ మహా ఋషి నిఘంటి త్ర యోగ శాస్త్రము.

జీవసూత్రము.

—। అంబికాదేవి ధర్మగుప్తమహారాజునకు జీవసూత్రము భోదించుట ।—

జీవసూత్రమనగ తన్నుతా దెలియుటకు ఆర్యులవారి శంకరాభాష్య మందు ఆత్మపంచకం॥ నాహం దేహో నేంద్రియాణ్యాంతరంగం నాహంకారః ప్రాణవర్గో నబుద్ధిః ధారాపత్యక్షేత్రవిత్తాదిదూరః సాక్షీనిత్యః ప్రత్యగాత్మాశివోహమ్। వ్యాఖ్యానః। నేను దేహముగాను ఇంద్రియములుగాను మనస్సనేగాను అహంకారమునేగాను ప్రాణసమూహమునేకాను బుద్ధినేకాను భార్యలు పుత్రులుక్షేత్రమునేకాను, ధనముమున్నగువానితో సంబంధించిన ప్రపంచము నకు దూరమునుండి సర్వసాక్షియై కాలత్రయాభాగ్యుడైన పరమాత్మరూపుడనగుశివుడనగు నేనేను. నిరావరణోపనిషత్తు। భేదపాడవివర్జితం గుణహారం నిద్వంద్వంనిర్వాయం రహితం భేదవాదవివర్జితం సాధ్యసాధకవర్జితం - కార్యకారణహీనం పంచకోశవినిర్ముక్తం పంచదేహావివర్జితం పంచభూతాదిసంగత్వం। యత్రవ్యోమాదికంనాస్తి యత్రనాస్తితనుత్రయం। యత్రమాయానవిద్యతే తత్రజ్ఞానాదికంనాస్తి స ఏవపరమశ్శివః।

భేదాభేదవివర్జితం- తాను, సమం- భేదము, న- లేదు, అభేదం-లేదు, త్వం- నీవు, అహం- నేను, నీవనేభేదము నేననేభేదము, న- లేదు, గుణహారం- త్రిగుణరహితమైన, నాది నీది అది యిది అనగ, వేద్య- వేదకవర్జితం- తెలియునది తెలుపునది, వర్జితం- వదలబడిన, అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయముల విడువబడినది. స్థూలసూక్ష్మ కారణమహాకారణ హిరణ్మయములనే పంచదేహములు విడిచిబెట్టినటువంటిన్ని పంచభూతములచే కూడినది, నాస్తి- లేనిదే, తస్మాత్- ఆకారణము వలన, యత్ర- యెక్కడ, వ్యోమం- ఆకాశం, ఆకాశస్యగుణశబ్దోగుణశబ్దాకాశము లేని గాని, గగనోపమః- ఆకాశముతో సమానమయిన, అనగ, నిశ

ఙ్గోబ్రహ్మముచ్యతే- ఆకారముగలవాడు, అనగ, నిశ్శబ్దాకాశము మహాకాశం పరమాత్మనే- పరమాత్మ అనగ, పరబ్రహ్మస్వరూపము. యత్రనాస్తి తనుత్రయం- యేస్థూలసూక్ష్మకారణత్రయతనువులు, నాస్థి-లేని, యత్రమాయానవిద్యతే- ఏమాయాస్వరూపమైన అవిద్యలు, న- లేనివే, తత్రి- జ్ఞానాదికం నాస్థి సవివపరమశ్శివః- నిత్యమంగళస్వరూపమైన, సమరసం- అభేద స్వరూపముగల పరమాత్మమంగళ స్వరూపమైన బ్రహ్మము. కృష్ణాష్టకం॥ పూషరెంబువత్సభూతరజుసర్పవత్తథా ముహ్యమానదుర్మదె భవారణం ప్రతారణం। వాసవానిరాసకం సుఖాసన ప్రభాసకం గోపరూపకం స్వరూపప్రాపకం గురుంభజే!—శంరాష్టకంలోని శ్లోకం॥ ఆత్మపంచకమందు శంకరవిరచితం॥ రజ్జ్వజ్ఞానాద్భాతిరజ్జ్వుర్యదాహిః స్వాత్మజ్ఞానాదాత్మనోజీవభావం ఆప్తోక్త్యా హిర్ భ్రాంతినాశేశరజ్జుర్జోనాహం దేశికాక్త్యోశివోహమ్॥

ఆత్మయే తానని యెరుంగకపోయినప్పుడు ఆత్మనే జీవునిగా భావించును. పిదప వస్తుతత్వము నెరింగిన జీవుడుగాడు ఆత్మస్వరూపుడె నేనని తెలుసుకొనుచున్నాడు. అది యెట్లనిన ఒక చిన్న దృష్టాంతము చెప్పెద వినుము. శృతి॥ అధ్యారోపాపవాదాభ్యాం అపమృత్యుర్భవిష్యతి అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతే॥ లేనిది వున్నదని వున్నది లేదని లేనిదానిని గలుగజేసి చెప్పడము యెట్టులనిన, తొల్లి వకరహదారీవీధిలో యొకత్రాడు లావుగాను నిడివిగాను. పడియుండెను. దానిఁజూచి పెక్కండ్రు మనుష్యులు సర్పమని భయపడి కొందరు ప్రాణవియోగముపొందిరి. కొందరు మూర్చిల్లిరి. కొందరు భయముచేతం బడి గాయములు గొట్టుకొని కొందరు ప్రాణభీతిని పరగుశారిపోయి పట్టణమున చెప్పుకొనిరి. ఆపట్టణముననుండు జనులందరు కలవరపడి గుంపుగుంపులుగా గూడి పెక్కువిధముల యోచించుచుండిరి. ఇట్లుండగ నొకబాటసారి యామార్గమున వచ్చుచు నారజ్జువునుం జూచి సర్పమని భ్రాంతినొంది కొంతదూరము వెనుకకుంబోయి నిదానించి యీరహదారీబాటలో నీసర్పము గదలక మెదలక యుండుటకు కారణమేమని చేతులు దట్టి సందడిచేసెను. రాళ్ళు రువ్వి కొట్టెను. అందువల్ల అది చలించనందువలన మెల్లమెల్లగా బోయి కర్రతో కదలించి చూచి త్రాడని తెలుసుకొని సర్పభ్రాంతిని విడచి యాత్రాడు హస్తమునందు బట్టుకొని వోహోత్రాడా నాకెంత భయోత్పాదము బుట్టించితివి. ఆహా శరీరాత్మలు లేనిదానవు ఏకాల

మందును నీవు కోరికైయుండవు ఏమీాలేని నీయందు సర్పభ్రాంతి పుట్టుచున్నది. ఛీఛీ నీయందు ఏదోషమున్ను లేదు. నిన్ను నీవు యెరుంగవు యితరులును యెరుంగరు. ఏజోలి నీకు పుట్టదు. ఆహా యెంతమంది భ్రమజెందిపడిరి. యిందుకు నీవె కారణము కార్యము నీవె కార్యకారణములు యెరుంగవు యీారెండున్ను భ్రమ నీకుం దెలియకనే నీయందు మాయ కల్పితమైనది పండితపామరులు యిది తెలియనేరక యీజీవభ్రాంతిని నీవు కల్పించినటుల చెప్పుదురు. ఏకాలమందును భ్రమను నీవు పుట్టించలేవు. మూలాభావంగ వచ్చినది మేఘమందు మెరుపుతీగవలె వచ్చినది. నీవు యెమీాలేని త్రాడువని యచట దూరముగ బడవైచి భ్రాంతి యెంతమాత్రమును లేక పట్టణములోనికి వచ్చి అచట గుంపుగుంపులుగా గూడియున్న సమాచారమును జూచి గాబారేలపడెదరు యేమీాలేని యుత్తరాడు సర్పభ్రాంతినిబొంది బహుమంది జనులు పడిపోయిరి. అది సర్పముగాదు నిజముగా త్రాడు. నేను చక్కగ పరిశీలించిచూచియే భ్రాంతిని బొందించని ఆయుత్తరాడును బట్టి దూరముగ బడవైచి వచ్చితినని యదార్థమును చెప్పిన యీాభ్రాంతికులు యతని నిజవర్తమానము దబ్బర యని తలచి చాలుచాలు నిలుపు నీమాటలు నూర్గురుమంది మరణించిరి. మున్నూర్గురు మూర్ఛిల్లిరి. బహుమంది గాయములు గొట్టుకొనిరి. పట్టణపు జనులు బహుమంది భయముచేత పరగుబారివచ్చిరి. ఇంతమంది సర్పమని చెప్పుచుండగ నీవు వక్కడవు త్రాడని చెప్పుటెట్లు పోపొమ్మని పరిహాసించిరి. జీవభ్రాంతిగలవారికి యెన్నిజెప్పినను యెన్ని దృష్టాంతములు జూపినప్పటికిన్ని వారు నమ్మరు. వారికి సర్పభ్రాంతియే పట్టియున్నది నిజమెరింగి వచ్చి త్రాడని చెప్పిన యీాపుణ్యపురుషుడు సర్పమని కోట్లకొలది జనులు చెప్పి పెక్కు దృష్టాంతరములు చెప్పినను అతడు త్రాడని యెంచునే గాని సర్పమని భ్రాంతిబొందడు. కాబట్టి నిజముగా నీనిజస్వరూపమైన కేవలాత్మస్వరూపమును దర్శించినవారికి దప్ప యితరులకు నీజీవభ్రాంతి విడువదు. భ్రాంతిచేతనే పండితపామరులు వేదశాస్త్రములను గల్పించిరి. నీనిజస్వరూపకేవలాత్మయందు జీవభ్రాంతివలన ప్రపంచము కల్పింపబడును. నిజగురుకటాక్షముచేత గాని తన్ను తా దెలియదు. చీకటి వెలుతురుగానికాలమందు మార్గమధ్యమున త్రాడుపడియున్నది. అది త్రాడని ఎరుంగక దానినే పామని భ్రాంతిజెంది కళవళబడినటుల ఆత్మయే తానని యెరుంగకపోయినప్పుడు

ఆత్మనె జీవుడుగా భావించును. పిదప వస్తుతత్వము నెరింగిన తను తానెరింగిన ఆప్తుడగు జనుడు వచ్చి అనగ సద్గురుడు హరుడు గురుడైవచ్చి ధరణీలోపల నారారుతత్వములకు నవ్వాలైయున్న తత్వంబు నెవ్వడెరుగు శివుడు గురురూప మున వచ్చి చెప్పకున్నె యనునట్లు, ఆసద్గురుడు వచ్చి భయపడకుమని ఇది త్రాడుకాదు పాము సుమీ యని చెప్పినప్పుడు వెనుక పాము సుమీ యని చెప్పినప్పుడు వెనుక పామని చెందిన భ్రాంతి ఎట్లు నాశనమగుచున్నదో యట్లె ఆప్తశ్రేష్ఠుడగు ఆచార్యుని అనగ గురువుయొక్క సదుపదేశమువలన నేను జీవుడనుగాను ఆత్మస్వరూడపునే యని శృతి॥ నేతినేతీతి వైశృతిః॥ అను న్యాయంబున నేను అని తెలసుకొనుచున్న తాను తానైన పరమాత్మమై యుండును. శ్లోకం॥ ఆత్మపంచకం ఆభాతీతం విశ్వమాత్మస్యసత్యం సత్యజ్ఞానా నందమోహేవిమోహాత్ నిద్రామోహాత్స్వప్నవత్తన్యసత్యం శుద్ధపూర్ణోనిత్య ఏకశివోహం॥ వ్యాఖ్యానం॥ కలలోన నరుకులాడిన గలవే గాయములు మేలు గాంచినవెనుకం దెలియక మునుపటిసంస్మృతి కలకలువిజ్ఞానికేల గలుగం దోచుఁ; తలపన్ గాఢవిరక్తియుఁ స్ఫుటరాద్వైతవిజ్ఞానము జ్వలసర్వేంద్రియ మానసోపరతియుఁ సంపూర్ణమై నిత్యముఁ వెలయంగదనుగాంచు కేవలు నకుఁ విశ్వంబు చూపట్టునే కలలో గన్న గజంబు మేలుకొనినన్ గఁపట్టు నె మారుతి శ్రీరామహృదయమందు చెప్పియున్నది. కావున మహావాక్య రత్నావళియందు శృతి॥ అనాత్మదృష్టె అవివేకనిద్రా అహామనుస్వప్నగతిం గతోహం॥ సచ్చిదానంద స్వరూపుడగు పరమాత్మయందు యీప్రపంచమం తయు అజ్ఞానవశమున అన్నాత్మదృష్టివలన వున్నదానివలె గనంబడుచున్నది. గాఢనిద్రయందు స్వప్నమునందు దోచిన ప్రపంచమువలె పైని గనబడిన ప్రపంచము సహితము వాస్తవముగాదు. నిర్మలుడును అట నిండియుండు వాడును కాలత్రయములయందు ప్రకాశించువాడు అద్వితీయుడు శివస్వరూ పుడనైన మంగళస్వరూపుడనైన నేనే పరబ్రహ్మమును నామరూపజడదుఃఖా త్మకమైన ప్రపంచము స్వప్నమువంటిది. అనగ లేనిదే వున్నట్టుగ తోచబడి నది. ఆరోపింపబడిన అధ్యారోపాపవాదము కృష్టాష్ణకం॥ ఇంద్రజాలవజ్జగత్స తోతిరిక్తమావహాత్ శబ్దదర్శనం యథావి మూఢముగ్ధదర్శనం భ్రాంతిమాత్ర కారణం విత్వకృద్వినాశనం॥ అని యిత్యాదిదృష్టాంతములు. తత్రాత్రియోప నిషత్॥ ఇంద్రజాలమిదం సర్వం యథామరుమరీచరికః అఖండితమనాకారం

వర్తతే కేవలం శివం॥

వ్యాఖ్యానః॥ మరుమరీచికా- దూరములోని యెండమావులు, యథా- ఎట్లో, తథా- ఆప్రకారముగా, ఇదం- ఈ, సర్వం- సమస్తప్రపంచమును, ఇంద్రజాలం- జాలమువంటిది, పరమాత్మా- పరమాత్మను, అఖండితం- భిన్నముగానిదియు, అనాకారః- ఆకారములేనియు, కేవలః- అద్వితీయుంబును, శివః- మంగళస్వరూపుడును, భవతి- అగుచున్నది. దూరములోని యెండమావులు దగ్గరకుబోయినయెడల నెట్లు నబద్ధమగుచున్నవో యట్లె యీప్రపంచమంతయు తత్త్వవిచారంబున నింద్రజాలమువలె మిథ్యయగుచున్నది. అఖండస్వరూపుడగు పరమాత్మ ఆకారములేనివాడున్ను అద్వితీయుడును నిత్యమంగళస్వరూపుడును నగు పరమాత్మ యెప్పుడు యున్నవాడు. అవధూతోపనిషత్తు। సతతం సర్వవినిర్ముక్తః సతతం సర్వవివర్జితముక్తః ఏవంతథమిహ జీవితమరణం॥ భావార్థః॥ అహం- నేను, సతతం- ఎల్లప్పుడును, సర్వవివర్జితయుక్తః- సమస్తమునుండి విడువబడినదానితో గూడినదియు, సర్వం- సమస్తస్వరూపుడను, తత్త్వవివర్జితముక్తః- జ్ఞానమునుండి విడువబడిన యజ్ఞానప్రపంచసంసారమునుండి విడువబడినదియు, పరమాత్మ- ఇతి- అని, ఏవం- ఈప్రకారము, జ్ఞాతః- తెలిసినవాడు అగుచుండగ, ఇహ- ఇచ్చట, మమ నాకు, జీవితమరణం- పుట్టుచావులు, నాస్తి- లేవు, కథం- యెట్లు, భవతి- కలుగుచున్నవి, మమ- నాకు, ఇచ్చట ధ్యానాధ్యానైః ధ్యానముచేతను, ధ్యానము లేకపోవుటచేతను, కరణం- కలుగునట్టి కార్యములు, యెట్లుకలుగును గావున తనకంటె అన్యమైనది యొక్కటియులేదు — శ్లోకం॥ ఆత్మపంచకం మత్తోనాన్యత్కించిదత్రాస్తివిశ్వం- సత్యం బాహ్యంవస్తుమాయోపక్లుప్తమ్॥ ఆదర్శాంతర్భాసమానస్యతుల్యం మయ్యద్వైతేభాతి- తస్మాచ్ఛివోహం.

త్వంమేవ- కదాచిదపి- హంతః నహి- నీవు ఒకప్పుడును చంపబడువాడవు కావు, కులజాతివిచారః- కులముయొక్కయు జాతియొక్కయు, అసత్యమిది- యబద్ధమనియు, అహమేవ- నేనే, పరమాత్మా- పరబ్రహ్మమును, ఇతి- అనియు, వదంతి- చెప్పుచున్నారు. శ్రుతి- యీప్రపంచము, శృతి॥ వంధ్యాకుమారవత్- గొడ్డుదానికుమారునివలెనే అనగ గొడ్డుదానికి సంతతి యెన్నడూలేదు యికముందు రాదుగావున లేనిది లేనేలేదు, అనగ నీకునునాకును భేదములేదని యభిప్రాయము అనగ. నాకంటెభిన్న

ముగ సత్యముయినట్టి ప్రపంచమను వస్తువే లేదు. బాహ్యమునకు గోచరంచునట్టి ఈవస్తుసమూహము మాయాకల్పితముగాని యదార్థముమాత్రము గాదు. నిర్మలమును ఛిద్రహితమును నగునద్దమునందు గనంబడు ప్రతిబింబము సత్యముకాక యధిష్ఠానమాత్రమె ఎట్లుసత్యమగుచున్నదో అట్లే స్వజాతి విజాతి స్వగతభేదశూన్యుడైనట్టి నాయందు ఈప్రపంచము ప్రకాశించుచున్నటుల తోచునుగాని వాస్తవముమాత్రముగాదు. కనుక ఆత్మస్వరూపుడనె నేను. అనగ పరబ్రహ్మమేను. బృహదారణ్యోపనిషత్॥ త్వం ఏకనిరంతరసర్వసమం విజ్ఞాశిచ ఇదం వియదాదిః మృగతోయసమం యతః భవతి సర్వసమం॥ శృతి॥ మృగతృష్ణజలంపీత్వా తృప్తిశ్చేదస్త్విదం జగత్॥ మృగతృష్ణికలయందు సిగగలుగ దోచుచున్న జగదాభాసమును భావార్థః॥ త్వం- నీవు, ఏకనిరంతరసర్వసమం- కేవలుండును నిత్యుండును భేదములేనిదియు నగుపరమాత్మయని విజ్ఞాశిచ- తెలుసుకొనునట్లయితె, ఇదం- ఈ, వియదాదిః- ఆకాశము మొదలైన పంచమహాభూతములయొక్క సమిష్టియగు ప్రపంచము, మృగతోయసమం- యెండమావులయందలి నీళ్ళవలె, యతః- అంతవలెననే, భవతి- అగుచున్నది. సర్వసమం- ప్రపంచస్వరూపుడును భేదములేనివాడునగుదువు గావున శృతి॥ యత్ర- పరబ్రహ్మమునందు, యః- ఏమనస్సైతే, నహివిందతి- నహివిందతి పొందదో పొందదో- తత్ర- ఆ మనస్సుగలవానికి, చందోలక్షణం- వేదచోదితములైన లక్షణముటుగల పరమాత్మ, నహివిందతి- నహివిందతి పరమాత్మపొందదు- పొందదు సమరసమగ్నః- అభేదస్వరూపమైన బ్రహ్మానందమునందు మునిగినవాడై, భావితపూతః- తలంపుచేత పరిశుద్ధుడై అనగా సంకల్పములేనివాడై ఆహరమాత్మ తానై తానుతానై, ఆత్మపంచకం॥ నాహంజాతో నప్రబుద్ధో ననష్టః దేహస్యోక్తాః ప్రాకృతా సర్వధర్మాః కర్తృత్వాదిశ్చిన్మయస్యాస్తినాహం కారస్యైవహ్యాత్మనో మె శివోహమ్॥ నేనునొకప్పుడును పుట్టలేదు, ఒకప్పుడు మేల్కొని లోకవ్యవహారములతో ప్రవేశించలేదు. ఒకప్పుడు నశించలేదు. ప్రకృతిసంబంధములగు యీధర్మములన్నియు దేహమునకుచేరినవి గాని నాకుసంబంధించినవిగావు. చిత్స్వరూపుడనగు నాకు కర్తృత్వభోక్తృత్వములులేవు. అహంకారరహితుడగు జీవాత్మకే నేను శివస్వరూపుడనైన మంగళస్వరూపుడను. శృతి॥ తత్వమస్యాదివిద్యాచ పరోక్షజ్ఞానమెవహి

అహంబ్రహ్మాస్మీతి అపరోక్షమితీర్యతే॥—మైత్రేయుపనిషత్॥ దశాకాశవిరాహిత్యం దశేంద్రియవివర్జితం- దశప్రాణవినిర్ముక్తం దశయోగేనగచ్ఛతి సర్వోపాసనరాహిత్యం సర్వబాధవివర్జితం యత్రవ్యోమాదికంనాస్తి యత్రనాస్తి తనుత్రయం॥ శృతి॥ అకుత్రోజగంనాస్తి హ్యతకుత్రోజగన్నహి- సదాజ్ఞానాదికంసర్వం జ్ఞానంనాస్తీతి నిశ్చయః॥

శృతి॥ మందాధికారిణామనాత్మనైవ నిష్ప్రపంచబ్రహ్మాత్మప్రతిపత్తా సిద్ధయే అధ్యారోపపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతే॥ మూఢబుద్ధి చేత అనగ అజ్ఞానవశమున యీనామరూపాత్మప్రపంచము పరమాత్మ యందు ఆరోపింపబడినది గాని స్వాభావికముగాదు కావున తనకన్నా అన్యమైన దొక్కటియును లేదు గావున తన్నుదా దెలియవలెను. తెలిసినవాడు అంతా తానె. తానె అంతాయని శాస్త్రదృష్టంచేతను గురువాక్యంచేతను ఆత్మనిశ్చయంచేతను తన్నుతాదెలియవలెను. తెలిసినవానికే జీవభ్రాంతి రహితంబై పరమాత్మే తానై పరిపూర్ణుడై అంతాతానే యైయుండెను.

ఆత్మపంచకం॥ శంకరవిరచితం॥ నాహంజాతో నప్రవృద్ధో నష్టః దేహస్యోక్తా ప్రాకృతాస్సర్వధర్మాః కర్తృత్వాదిశ్చిన్మయస్యాస్తినాహంకారస్యైవహ్యాత్మనోరమే శివోహం॥ కాబట్టి ఇత్యాదిప్రమాణంబులు జీవాత్మ పరమాత్మనుగురించి చెప్పుచున్నవి. భావార్థం॥ నేను ఒకానొకప్పుడు పుట్టలేదు. ఒకప్పుడు మేల్కొని లోకవ్యవహారములులో ప్రవేశించలేదు. నశించలేదు. ప్రకృతిసంబంధములగు యీధర్మములన్నియు దేహమునకు చేరినవిగాని నాకనే తనకు ఆపరమాత్మకు సంబంధించినవికావు. సస్వరూపునగు తనకు కర్తృత్వభోక్తృత్వములు లేవు. అహంకారహితుడగు జీవాత్మయె తానైన కేవలాత్మయె మంగళస్వరూపమైన శివస్వరూపుడు.

మనీషాపంచకం॥ నాహంజాతో జన్మమృత్యుః కుతోమే నాహంప్రాణః క్షుత్పిపాసా కుతోమే నాహంచిత్తం శోకమోహౌ కుతోమే నాహం కర్తాబంధమోక్షౌ కుతోమే॥ భావార్థం॥ నేను పుట్టలేదు. ఇకనాకు జననమరణము లెక్కడనుండిరాగలవు. నేను ప్రాణస్వరూపుడనుగాను. ఇక నాకు ఆకలిదప్పి యెక్కడిది. నేనుచిత్తముకాను నాకు శోకమోహములు యెక్కడనుండివచ్చును. నేనుకర్తనుగాను గనుక బంధమోక్షములు యెక్కడనుండిరాగలవు. కాబట్టి శంకరభాష్యం॥ అవస్థాపంచకం శృతి॥ యతోవాయి

మానిభూతాని జాయంతే॥ అని ప్రశ్న యెట్లనిన—ఏపరబ్రహ్మమునుండి ఈ భూతములుపుట్టుచున్నవో అను మొదలుగాగల వేదవాక్యములు బ్రహ్మమె ఆజగత్తునకు కారణమని చెప్పుటచేతను జీవాత్మకు అట్టిశక్తిలేకపోవుటచేత యిద్దరకు అనగ జీవాత్మ పరమాత్మలకు ఐక్యమెట్లుకలుగును. కావున—సమాధానమెట్లనిన, శృతి॥ బ్రహ్మణోఽవ్యక్తః అవ్యక్తాత్ మహతః మహతో అహంకారః అహంకారాత్ పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యః పంచభూతాని పంచభూతేభ్యోనిఖిలంజగత్॥ ఇందుకుసమాధానమెట్లనిన- త్రిగుణాత్మకమై అనిశము జగములబుట్టింప నేర్పసమయింపంగాదగు మూలప్రకృతి నేనగుదుజుమీ సత్యముగ మహాగుణశాలీ అన్నట్లు త్రిగుణాత్మక అవిద్యాప్రతిబింబరూపుడగు ఘటముపోలిశినతద్ఘటాకాశమున జెందుకరణి విజ్ఞానప్రవృష్టికరము నెడబాసి నిర్మలకరుడు నన్నుబొందికరిమ్మరబారయును. పూర్వసంజ్ఞాఅన్నట్లు జీవునుచేత సృజింపంబడిన స్వప్నచైతన్యమేటుల నశ్వరమో అబద్ధమో నిజముగాదో అట్లె యీశ్వరకల్పితప్రపంచము స్వప్నమువలె నెట్లునబద్ధమో కాదో గావున జీవబ్రహ్మలకు ఏకత్వముచెప్పుటచేత దోషమేమియులేదు. ఈవిషయమునుగురించి శృతి॥ అనాత్మదృష్టే అవివేకనిద్రా అహంమనుస్వప్నగతింగతోఽహం॥ శృతి॥ యథాస్వప్నప్రపంచోఽయం మయిమాయావిజృంభితః। ఏవంజాగ్రత్ప్రపంచోఽపి మయిమాయావిజృంభితః। కలలోఁదోఁచిన శరమేలాగో ఆలాగె అని- శృతి॥ సృష్ట్వాందేవానుప్రావిశత్॥ అను శృతివాక్యమునకు ప్రపంచమును సృజించి ఆప్రపంచమునే ప్రవేశించి యని యర్థము. కావున ప్రత్యగాత్మయు సాక్షాత్తుగ పరబ్రహ్మస్వరూపుడుగాని వేరుగాదు. తనకన్నా వేరుగాదు. జీవాత్మకు పరమాత్మకు భేదముకావుననే తత్వమసి మున్నగువేదవాక్యములు జీవభావముజెందినవారికేగాని స్వభావసిద్ధమైన బ్రహ్మభావమును చెప్పుచున్నది. అనువిషయము యీశ్లోకమందు చెప్పబడియున్నది. చైతన్యముతోనిండియున్నట్టియు జీవేశ్వరాదిభేదములుగల యీప్రపంచమంతయు క్షేత్రక్షేత్రజ్ఞస్వరూపమైన యీప్రపంచము- గీత॥ క్షేత్రక్షేత్రజ్ఞయోరన్యః నామరూపవివర్జితః॥ సదాత్రిపుటిరహితః సర్వద్వంద్వవివర్జితః॥ అనుగీతాశాస్త్రప్రమాణతః పరమాత్మ- గీత॥ ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః నామరూపవివర్జిత॥ యను ప్రమాణముచొప్పున పరబ్రహ్మము, గీతావచనాత్॥ క్షేత్రక్షేత్రజ్ఞులుగానిదియు లేనిదియు నామ

రూపములు లేనిదియు గానిదియు నెల్లప్పుడుండునదియు త్రిపుటి త్రిగుణరహితమైనదిన్ని శబ్దగుణాతీతమైనదిన్ని ద్వంద్వములు కార్యకారణము క్షేత్రక్షేత్రజ్ఞులు దేహిదేహములు క్షరాక్షరములు మొదలగునవి లేనిదియు గానిదియు సర్వోత్కృష్టమైన ఉత్తమ పురుషుఁడు పరబ్రహ్మస్వరూపుడు జడదుఃఖాత్మకమైన నామరూపప్రపంచకము లేనిది గానిదిన్ని జీవేశ్వరాదిభేదములుగల యీప్రపంచమంతయు సత్వరజస్తమోగుణాత్మకమగు అవిద్యచేత నావలనకల్పింపంబడిన కేవలనిర్మలమయిన పరబ్రహ్మమును యీవిధముగా సుఖరూపకమైనట్టియు నాశనములేనట్టియు స్వచ్ఛమైనట్టియు పరబ్రహ్మమునందు—యెవనికి బుద్ధిస్థిరమైయున్నదో అట్టివాఁడు చండాలుడైనను బ్రాహ్మణుడైనను గురువుగాని శిష్యుఁడుగాని బుద్ధినిదెలసి తన్నుతాదెలసినవాఁడు యేజాతివాడైనను బ్రహ్మైక్యమును పొందవచ్చును.

నామరూపాది బహువిధభేదములుగల ప్రపంచమంతయు పరమాత్మమైన తనయందు ఆరోపింపబడినది. కాని వాస్తవముగా యీప్రపంచమనునది లేదు. శ్రుతి॥ నాస్తినాస్తిజగత్సర్వం నాస్తికశ్చయః॥ అని యంతయు అధిష్ఠానభూతమగు పరబ్రహ్మముమాత్రమే సత్యముగాని మరిఏకవస్తువుగాదు. సత్వరజస్తమోగుణాత్మకమగు అవిద్యను సాధనముగా గ్రహించి నిమిత్తకారణముగా భావించి నేనే యీప్రపంచమును కల్పించినాడను. ఈజగత్తునకధిష్ఠానభూతమగు పరమాత్మనే నేననునట్టిబుద్ధి నిరతిశయానందరూపుడగు పరమాత్మయందు మోక్షేచ్ఛగలవానికి నిరతిశయానంద నిత్యశుద్ధస్వప్రకాశ బ్రహ్మనిష్ఠైక్యానుసంధానముచేత దృఢమగుచున్నదో అట్టివాఁడు నిత్యశుద్ధస్వరూపముగల పరబ్రహ్మమే యగుచున్నాఁడు గావున జీవబ్రహ్మలకు భేదము సిద్ధించుచున్నది. కాని తన్ను తా విచారించిగా భేదము లేదు.

శ్రుతి॥ శుక్తిరజితవత్సర్వజగత్॥

కొందరు ముత్యపుచిప్పయందు భ్రమచేత ఆరోపింపబడిన వెండివలె జగత్తుకూడ భ్రమచేత, శృతి॥ భ్రమేణాహంభ్రమస్త్వంచ భ్రమేణోపాసకాజనాః॥ బ్రహ్మణేశ్వరభావత్వం భ్రమమూలమిదంజగత్॥ భ్రమచేత ఆరోపింపబడినది గాని వాస్తవముగాదు. కాని ఆవిషయము ప్రమాణము చెప్పరాదు. ఏలననగ లోకమందు సార్థకమయిన వ్యవహారాదికము క్రమక్రమముగ జరుగుచున్నది గావున ముత్తెపుచిప్ప వెండియని శుక్తిరజితదృష్టాంతముగా యీ

ప్రపంచము ద్రష్టయగు పరబ్రహ్మమందే ఆరోపింపంబడినది. అద్వైతపరబ్రహ్మమునందు ద్వైతప్రపంచము ఆరోపింపబడినది గావున దృశ్యత్వముగలది మిథ్యయగుటచేతను ప్రపంచమునకు మిథ్యాత్వము సిద్ధించుచున్నది. కావున సత్యజ్ఞానానందస్వరూపమగు పరబ్రహ్మమే మిగులుచున్నది. దృగ్గోచరమగు అఖిలప్రపంచము అనిత్యమైనదను విషయము బాగుగా నెరిగి నిత్యుడగు పరమాత్మ తా నని దెలిసి తెలియనిచందమున దెలసియుండవలెను.

గద్య.

ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర గురువరకరుణాకటాక్షవీక్షణాయత్తచిత్త
చైతన్యజగజ్జేగీయమాన ప్రకర్షితాత్మితనై సచ్చిదానంద గుణగణాతీత వేద
వేదాంగమంత్రతంత్రార్థ శ్రీమద్గురుపాదుకాపూర్ణదీక్షా పక్షదక్షత్వశుద్ధ
నిర్గుణనిజబోధ పరాయణాపారీణపారాయణాధురీణ అజ్జరపుసూర్యనారా
యణాఖ్య విరాజమానప్రభాసిత ప్రజ్ఞాప్రకర్షితప్రబోధితనై వేమూరివం
శపయఃపారావార రాకాసుధాకరస్య కౌండిన్యసగోత్ర వీరయభాగ
మాంబాగర్భకనిష్ఠజనిత హరితసగోత్ర సౌభాగ్యవతీ సామ్రాజ్య
భోజ్య విద్యోపాసనావరప్రసాదకవనాకవిత కాట్రపులపల్లి
సూర్యనారాయణ యోగినీ ప్రణీతంబగు మహాఋషినిఘం
టితయోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం బ్రహ్మ
సూత్రము జీవసూత్రము
సప్తమప్రకరణం

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత్ర యోగశాస్త్రము.

అష్టమ ప్రకరణము.

విద్యాయోగము.

— వసుదేవుడు, అర్జునునకు విద్యాయోగము బోధించుట —

విద్యయనగ బ్రహ్మవిద్యయనియు, కామ్యవిద్యయనియు రెండువిధములు. బ్రహ్మవిద్య, నిష్కామవిద్య, అనగ బాధవిముక్తియైన మోక్షవిద్య. దీని నేక నేక నామములుగా వాడేరు. పరమవిద్యయనియు, జ్ఞానవిద్యయని, గురువిద్యయని మోక్షవిద్యయనియు, ఆత్మవిద్యయనియు, పరమరహస్యమైనదియనియు యని శృతులు చెప్పుచున్నవి. విద్యయనగ జ్ఞానం, తెలివి, యెరుకగలిగియుండుట జ్ఞాపకశక్తి గలిగియుండుట, గ్రాహ్యకశక్తి, గ్రహణశక్తియని. శృతి॥ సత్యం జ్ఞానమనంతం బ్రహ్మబ్రహ్మవిద్యాసాంప్రదాయః॥ సత్యం-శాశ్వతమైనదియు, జ్ఞానం-గ్రహించునదియు, అనంతం-అత్యంతశూన్యమయినదియు, బ్రహ్మ-పరబ్రహ్మస్వరూపమైన విద్యయే మోక్షవిద్యయనబడును. బ్రహ్మ, విద్య, బ్రహ్మయనునది అవాఙ్మానసగోచరమైనది. అనగ వాక్కుచేతను మనస్సుచేతను గ్రహించుటకు గోచరముగానిదియు పలుకుల కందనిదియు భావమున కందరానిదియునైన బ్రహ్మము స్వయంప్రకాశముగాయున్న పరిపూర్ణము తానే యగుచున్నది. పిలిచిన పలుకనిదియు పలుకుయున్నదనే జ్ఞాపకమున్ను యేతలపులున్ను లేకయున్నదియు నిరంతరము నిర్మలమైనదియు, మౌనంనిర్వాసనంచతత్॥ మౌనస్వరూపమయినదియునైనది రేబ్రహ్మ యిట్టిబ్రహ్మను తెలియునది విద్య అనగ పంచవింశతితత్వాత్మకుడు, వ్యవహారికుడు, జ్ఞాత, విద్య, జ్ఞానం, తెలివి యెరుక యనునది విద్య. ప్రజ్ఞానం, బ్రహ్మప్రకృతి, జ్ఞానం, బ్రహ్మ అనగ చతుర్వింశ

తిచేకూడినదియే స్థూలదేహము. జ్ఞానం దేహేంద్రియములను గుర్తెరుగునది ప్రజ్ఞానం. ప్రకృతిని గ్రహించునది ప్రజ్ఞానం. ఈజ్ఞానమే బ్రహ్మమనగ యిరవై అయిదోవాడు జ్ఞాత యనేజీవాత్మ. ఈజీవాత్మే పరబ్రహ్మ. బ్రహ్మ, విద్య, అనగ జీవాత్మయని పరమాత్మయని. ఉపసపేయోవా హోజీవాత్మ పరమాత్మ వాః॥ ఈరెండు సమీపముగానేయున్నవి.

యజ్ఞవరాహభగవద్గీతయందు చెప్పియున్నది. విద్యకన్న ధనమువెం దైనగలదా. జననమరణప్రవాహరూపకమయిన సంసారవారధిదాటించునది నానాకర్మజవాసనామయంబైన నజ్ఞానము నశింపజేయునదియు యిదియే మూలవిద్యయనియు, ఆదివిద్యయనియు యీవిద్య మహఋషులు యుపనిష ద్వాక్యంబులచే బోధించునదియునైయున్నది. కాబట్టి విద్యయనగ వేదమని యు యీవేదమును విచారించిన బ్రహ్మమేయగును. ఈవేదస్వరూపమే బ్రహ్మ మని చెప్పియున్నది. కామ్యవిద్య దేహేంద్రియసమన్వితమయి యీషణత్రి యములకు బాల్పడి వాసనాత్రియములకులోనగుచు అష్టమదములకు చిక్కు పడి యరిషడ్వర్గములకు దగులుపడి, యదునిమిత్తో బహుకృతవేషః॥ యను నార్యోక్తిచొప్పున మెలంగుచ,

ఫస్టు, సెకండు. థర్డు, ఫోర్తు, ఫిఫ్తు, స్కూలుఫైనల్, మెట్రిక్యులేషన్, యింటర్మీడియేట్, బియె బియల్, ఎమ్యే, ఎల్టి మొదలయిన క్లాసుపరీక్ష లు చదువుకొని యేవిధంబుననైన ధనమార్జింపంగవలయు. ధనమూలమిదం జగత్॥ అనెడి నార్యోక్తివలన విద్యను సంపాదించి ఫైవ్ హండ్రెడ్సు, త్రి హండ్రెడ్, తవ్‌జండ్స్ అని జీతములు. గవర్నమెంటువారికి కావలసిన వుపకృ తులను చేయుచు నెలాఖరు ఒకటవతేదీనాట్కి జీతములు తెచ్చి పుత్రమిత్ర కళత్రబాంధవుల యుదరపోషణార్థమయి బహుశ్రమదమాకల పొంది సంపా దించి తనదేహసంరక్షణార్థమయి సంపాదించు విద్యాధనము కామ్యవిద్యయని చెప్పబడును. కామ్యమనగ కోరికగద. విద్యయనగ ధర్మము, అర్థము, కాము లు, మూడుకోరికలను యిచ్చునది. కామ్యవిద్య యిహపరసాధనంబైనది. బ్రహ్మవిద్యయే మోక్షసాధనంబైనవి. అకారాది క్షకారాంతపర్యంతము యాబైయారక్షరములుతోగూడినదే కామ్యవిద్య. అకారం క్షకారం యీరెం డుబీజములు గలసి అక్షరతత్వమయినది. ఈఅక్షరతత్వమే బ్రహ్మతత్వము. ఇదే బ్రహ్మవిద్య. కామ్యవిద్యయందు భక్తిరసమున్నది. బ్రహ్మవిద్యయందు

మోక్షసామ్రాజ్యము ప్రాప్తమగును. కావున కామ్యవిద్య యనగ కోరికల నిచ్చునది. ధర్మము, అర్థము, కామము, మోక్షమును నిచ్చునది. కామము, రోషము, దుష్టశత్రువర్గపరితాపసాధనముయినదియు జన్మపరంపరాసంపాదితానేకముయినదియు ఘనముయిన కర్మజాలమునయినదియు కైవల్యసంప్రాప్తమయినదియు కారణవైరాగ్యమైనదియు ధర్మమార్గమైనదియు సకలమైనగుణపుంజములచేత కూడినదియు సంశయరూపకమైనదియు దాగుణమైనబాధకమైనదియు గలిగి గర్వంబు దుఃఖంబు మదికిదోచుచుండి యజ్ఞానాంధకారమైన ధనము ధనము గావున బ్రహ్మవిద్యకు తల్లి తండ్రి భార్య సుతులు వరుసనయ్యును సంసారంబువదలకుండు వశముగాకున్న వారల వదల మేలని చెప్పియున్నది. కావున సంసారకూపమునందు గూల్చునదియు సంసారకూపమునందు గూలనదియు నైన బ్రహ్మవిద్య జీవబ్రహ్మైక్యజ్ఞానము నిచ్చునదియు నైనదియే విద్యాయోగము రెండుభాగములుగా వాడెదరు.

బ్రహ్మవిద్యాయోగము, పుట్టుట, గిట్టుట, లనెడి అలలుగల సంసారమను సముద్రమును దాటించునదియును సనకసనందనసనత్కుమారాదులచేతను బ్రహ్మవిష్ణురుద్రాదులనుచేతను వసిష్ఠాది మొదలైన మహాఋషులచేతను పొగడదగినదియును పొందదగినదియు సేవించదగినదియు విచారించతగినదియు నై యున్నది. బ్రహ్మహత్యాదిమహాపాపకర్మలనే నానాకర్మజవాసనామయంబైన కామక్రోధలోభమోహమదమాత్సర్య డంబాదిదుర్గుణములను సంహారముచేయునదియు నేను జీవుడ ననెడి అజ్ఞానమును తొలంగించునదియు నైనది బ్రహ్మవిద్య. పరబ్రహ్మజ్ఞానమనెడి దివ్యజ్ఞానము నిచ్చునదియు నిరతిశయానందము నిచ్చునదియు వేదమనెడి వృక్షమునకు ఆదియైనదియు నైనది బ్రహ్మవిద్యాయోగము.

కాబట్టి కామ్యవిద్యాయోగము వేదాంతవాక్యార్థములను ప్రతిపాదించుచు స్వేచ్ఛగా వాదించి ప్రవర్తించుచు సంసారదుఃఖరూపమునందపేక్ష గలుగజేయుచు, శ్రవణమననిదిధ్యాసములుచేత వాదుకచేయుటకు బద్ధకించి, వేదాంతశాస్త్రములయందలి కొన్నియుక్తులను నేర్చుకొని, సభలయందు ప్రసంగించుచున్నను, బ్రహ్మవిద్యాయోగము అనగ, దుఃఖరహితమైన బ్రహ్మాత్మైక్యయోగము సంప్రాప్తముకానేరదు. అనంతరము కామ్యవిద్య, కామక్రోధాదులనెడు వర్గములయొక్క కలకలధ్వనులను ప్రచురముచేయుచు, స్తూ

లశరీరత్రయాభిమానియగు, జీవుడు అజ్ఞానమనే, ప్రాపంచక శాంత, ఘోర, మూఢ వృత్తిత్రయముతో గూడుకొనియుండుట అంతఃకరణ చతుష్టయము నందు జేరి బ్రహ్మవిద్యయనే, సన్స్వరూపావలోకనమందు నిలవక అనగ తన్ను దా దెలియనేరక తననిజస్వరూపమును తాదెలియక, జననమరణప్రవాహ రూపకమైన ప్రాపంచకవ్యవహారములయందు మోహముంచి శబ్దాదితన్మా త్రరూపముగ ఆవరణవిక్షేపములతోకూడిన కర్మేంద్రియ జ్ఞానేంద్రియముల నెడు పద్మములన్నియు ముకుళించియుండగా బ్రహ్మజ్ఞానాఖండాత్మాకారము న విజ్ఞానమైనట్టి బ్రహ్మమేతానై ప్రకాశించియుండగ కామ్యవిద్య కాయిక, వాచిక, మానసిక వ్యాపారరహితమై పరిపూర్ణమైన బ్రహ్మవిద్యానందమనెడు అమృతమును పానముజేసిన చిత్తము బ్రహ్మవిద్యాకారముగ పరిణమించి అధిక సంతోషమునుపొంది ఈబ్రహ్మవిద్యకు సమానములేనటువంటి యాకారమై యఖండస్వరూపుడై బ్రహ్మవిద్యాధురంధరుడై కామిగాక మోక్షకామిగాడు యను నార్యోక్తినిబట్టి ముక్తికామినితో క్రీడించుచుండు గావున బ్రహ్మవిద్యా దురంధరుడు మహాభోగియై, విరాగియై నిత్య నిర్గుణపరిపూర్ణసచ్చిదానందస్వ రూపమైన బ్రహ్మవిద్యయందు ఆపరబ్రహ్మయందు సంప్రీతితో విద్యాభ్యాస ముచేపొంది అనగ పర, బ్రహ్మ, విద్యయందు తనకు అనగ కామ్యవిద్యతో కూడిన ప్రపంచవ్యవహారికజీవునకున్ను అభేదైక్యానుసంధానముచే జనించిన, బ్రహ్మవిద్యయనే సుఖమునునుభవించును. క్రమక్రమముగ కామకుడైన జీవు డద్వైనసిద్ధ నిష్కాముడైన పరబ్రహ్మమైన ఆత్మవిద్యయందు అభేదముగ గూడి యున్నదను పూర్ణబోధవలన గలిగిన బ్రహ్మవిద్యయనే యానందముచేత ప్రకా శించు బ్రహ్మజ్ఞానమునే పరమాత్మకును, కామ్యవిద్యయనె జీవాత్మకును భేద ములేదను బ్రహ్మజ్ఞానము ఆనందోబ్రహ్మమనుటచే, నిరతిశయానందమును పొందియుండును. ఎట్లనగ గాలిలేని దీపకళికచందంబునను, అలలు నీళ్ళు లేని జలధిరీతిగాయున్ను, శాఖలు కొమ్మలు ఆకులుమొదలైనవిలేని స్థాణువ వలెనున్ను యున్నది. బ్రహ్మవిద్య ఇహపరలోకఫలానుభోగములయందు అభి లాషలేకున్నదియు, బ్రహ్మ విద్యయనెడు పరమాత్మకున్ను, కామ్యవిద్యయనె డు జీవాత్మకున్ను, ఐక్యానుసంధానము గలుగజేసెడు విద్యయనే జ్ఞానస్వరూ పియై తన్నాశ్రయించి తనకంటె యితరములేనట్టి ప్రత్యక్షబ్రహ్మవిద్యాస్వరూ పమైన, ఈపరమాత్మయందు శుద్ధజీవుడవైన తాను తీక్షణమైనయొందయం

దుంచబడిన దీపమువలె, విద్య కర్మేంద్రియములకును, పంచవాయువులకు అంతఃకరణవృత్తులనెడు విద్యకులయముగలుగునటుల బహిరింద్రియదృశ్యములగు తనకంటె యితరములగు వస్తువులయొక్క రూపనామాదికములును, అంతరింద్రియములకు గోచరములగు కామక్రోధాదిరూపములను మరచి, అసమానమైన రాజయోగమనే బ్రహ్మవిద్యయనే సమాధిని పొందవలయును. ఏలాటివిద్యాయోగము, బ్రహ్మవిద్యాయోగము, కామ్యవిద్యాయోగముచేత నయినను, తన్నుదా దెలియవచ్చును. అనగ బ్రహ్మ, విద్యా యోగమువిడదీయుటకు ఆత్మానాత్మవివేకజ్ఞానసంపన్నునకేగాని యెట్లని క్షీరనీరవిభాగేన హంసోహంసబకోబకః॥ హంసోయథాక్షీరమివాంబుమిశ్రితం॥ బ్రహ్మమనెడు పాలను అనగ నైష్కర్మ్యప్రాప్య నిర్గుణబ్రహ్మమనే పాలతోకలసిన నీళ్ళను పాలనుండి విభజింపనేర్చిన హంసవలె ప్రపంచముయొక్క, విద్యయొక్క చావుపుట్టుకలు మొదలైనవాటికి కారణభూతుడైన, పరబ్రహ్మస్వరూపముగల విద్య నిస్సారమైన ప్రపంచమును ప్రపంచవిలక్షణమైన బ్రహ్మమునందు నివసించినదై దానితో ఐక్యమైయున్నది. ఏవిద్యాయోగము బ్రహ్మ విద్యయనెడు వాస్తవమైన శబ్దార్థమును యెవడుతెలుసుకొనుచున్నాడో నట్టివాడు సంసారదుఃఖమునుండి తొలగింపబడుచున్నాడు. గనుక అట్టిదుఃఖములను బోగొట్టినదియె బ్రహ్మవిద్యాయోగము. గాబట్టి—

శ్లోకం॥ పంచభూతాదిసంయోగ జ్ఞాయతే నాదసంజ్ఞకం హృచ్చిత్త బుద్ధిసంయోగ జ్ఞాయతేబిందుసంజ్ఞకం॥ క్షేత్రజ్ఞజీవచైతన్యం కళానామ్నేతి విశ్రుతః॥ బిందునాదకళాతీతం ప్రణవంమోక్షదాయకం॥ ఇట్లని రాజయోగ సిద్ధాంతమందు చెప్పియున్నది. విద్యయనగ బిందువ. బిందువనగ స్థూలశరీరమందుయుండెడు ఉచ్ఛ్వాస నిశ్వాసరూపమైన ప్రాణవాయువుయనే మనస్సు వీటియొక్క అగ్రభాగమునందుయున్న అనగ శృతి॥ తస్యాశ్శిఖాయామధ్యే పరమాత్మేవ్యవస్థితః- శ్లోకం॥ చక్షోర్మధ్యేస్థితంగుహ్యం, అంగుష్ఠపరమాత్మకం తదర్థంచాపిసర్వార్థం, తస్మాగ్రేసూక్ష్మకంధృవం॥ ఇత్యాదిశృతి ప్రమాణములు చెప్పుచున్నవి.

విద్యాజ్ఞానమె నిశ్చయాత్మకమగుబిందువ. ఆబిందుస్వరూపమైన విద్యాజ్ఞానమె విజ్ఞానమయకోశమునందు ప్రకాశించుచున్నది. విద్యాయోగమనే బ్రహ్మవిద్య పరమాత్మయొక్క ప్రతిబింబమె కళయనబడును. దీనినే

విద్యాకళయని, బ్రహ్మకళయని, జీవకళయని, ఆత్మకళయని, ప్రకృతికళయని మహాఋషులుచెప్పుదురు. ఈపంచకళాతీతమే పరబ్రహ్మము. పూర్వము చెప్పబడిన బ్రహ్మవిద్యాధికారైన పరమాత్మయొక్క ప్రతిబింబమై జీవకళతోడ కలసిన మాయంతఃకరణముయెల్లప్పుడును కదలకుండునటుల జేయుటయే బ్రహ్మవిద్యాయోగము. బ్రహ్మజ్ఞానస్వరూపమైన బ్రహ్మవిద్యారూపమైనదియు పరబ్రహ్మమనే జ్ఞానబిందురూపమైనదియునైన జ్ఞానకళయును మరియు దీనిచేతనే జగత్ ప్రారంభముచేయబడుచున్నది — శృతి। ప్రకరోతిపురుషాపభోగార్థం, శబ్దాదిభోగ్యానితివాప్రకృతిః॥ పురుషభోగముకొరకు శబ్దస్పర్శాది భోగ్యవస్తువులజేయునదిగాన ప్రకృతియనబడును. విచారింపగా ప్రకృతిలేనిది (దీనికే అవిద్యయని పేరు) తానైన పరబ్రహ్మమే యునికిపట్టుయైనదిగాని వేరైనయునికి లేనిదిగనుక తనకన్నా భిన్నమైనదిగాదు. సనాతనమైన యీ మాయ ప్రకృతియనియు, అజ్ఞానమనియు చెప్పబడుటవలన తనకంటె వేరు కాదనియున్నది. శృతి॥ రజ్జువునం సర్పారోపితంబైన చ ద బున అనిగ తాటియందు సర్పభ్రాంతికోచినట్లుగనే బ్రహ్మమందు జగద్భ్రాంతికోచబడినది.

ఈప్రకారముగాచెప్పిన ఆప్రకృతిమొదటను, నడుమను, అంత్యమందును లేనిదయ్యును, మొదటను, నడుమను, కడపటను యున్నదానివలె కనబడి జన్మస్థితిలయములులేని బ్రహ్మకు జన్మస్థితిలయములు గలుగునటుల ఆక్రమించునది విద్యయనే ప్రకృతి ఈప్రకారముగ క్రమ్మకొని మూలవిద్యయనే ప్రకృతి మాయయనియు, యవిద్యయనియు రెండువిధములయినది. అందులో మొదటిదియగు మాయసత్వగుణమైన నిర్మలమైనదియునై యున్నది. అవిద్య మాలిన్యమైనదియునై యున్నది. ఆలోచించిచూడగ సత్వగుణస్వరూపిణిమైనదే విద్య యనియు ఈరీతిని నిర్మలమైన సత్వగుణము ముఖ్యముగాగల మాయయనెడు కారణోపాధిగలది సమస్తప్రాణికోట్లకు ఆధారమైయున్నది లోకములను సృజించుశక్తిగలదినై యున్నది. జీవోపాధియైన అవిద్యరాజసగుణ స్వభావముగాగలదియైనట్టి త్రిగుణసహితమైనట్టి మూలవిద్యయనే ప్రకృతికి ఆధారంబైన బ్రహ్మంబొక్కటియే యున్నది. ఈప్రకారముగా మలినసత్వ ప్రధానమైన అవిద్యయు ఆ అవిద్యయందు ప్రతిఫలించిన బ్రహ్మచ్ఛాయయును జేరి జీవుడని చెప్పబడును. కావున సర్వప్రాణులకు స్థానమైనట్టి విద్యయతిశయమైన ప్రపంచస్వరూపమైనట్టిదియునై యున్నది. ప్రపంచమే స్వ

రూపముగాగలవిద్య అఖండసచ్చిదానందపరబ్రహ్మమై యున్నదిగాబట్టి సమస్తలోకములకు ఆధారమైనట్టి అంతటవ్యాపించునదియు సర్వాంతర్యామియు స్వజాతి విజాతి స్వగతభేదములు లేనిదై పరిపూర్ణాద్వితీయ బ్రహ్మవిద్యాచైతన్యమాత్రింబునై యున్నది. కావున వేదములచేతనున్ను తెలియబడని దాటచేత ఋగ్వేదము యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము అని వేదములు నాలుగు. ఈనాలుగువేదములచేతను బ్రహ్మవిద్య శ్లాఘింపదగినదియున్ను వేదస్వరూపమైనదియున్ను, ఋషిప్రోక్తమైనదియున్ను, వేదాంతశాస్త్రములచేత వాప్సికమైనదియున్ను యుపనిషత్తులయందలి యదార్ధమును తన్ను దాదెలిసికొనినవారివలన దెలిసికొనదగినదియునై యున్నది. ఇదియునుంగాక ఆరుశాస్త్రములున్ను అరువదినాలుగు విద్యలలో ఆదివిద్యయైనదియు వేదాంతశాస్త్రజ్ఞానము గల దేశికులయొక్క బోధవలన గలిగిన సారమైన బ్రిహ్మవిద్యను దెలిసినదియునై ప్రకాశించుచున్నది. విద్యాజ్ఞానస్వరూపమైనదియు జ్ఞానము చేత యెరుగదగినదియు బ్రహ్మైక్యజ్ఞానము నిచ్చునట్టిదియునైన తాను- అహం బ్రహ్మాస్మియను వేదప్రమాణము చెప్పుచున్నది. కావున తానేబ్రహ్మము అహం- నేనే బ్రహ్మము, అస్మి- అయితిని అనునట్లు అనంగచంద్రిక్షాద్రిలోపాముద్రిసౌభాగ్యషోడశమహావిద్య శ్రీవిద్య, బ్రహ్మవిద్యా, అవిద్యా, అగస్త్య, మహావిద్య, ఆదివిద్య, సాదివిద్య లనెడు చతుర్దశమాత్రివిద్యలచేతను నెరుగదగినది. అరువదినాలుగు విద్యలకు ప్రభువైన బ్రహ్మవిద్య సర్వవిద్యాస్వరూపమైనదియు అపరోక్షసాక్షాత్కారమైన బ్రహ్మవిద్యాస్వరూపమైనది గాయత్ర్యాది సప్తకోటిమహామంత్రములకు మహాతత్వమైనదియునై మహామంత్రివిద్యలకు ఆధారభూతమైన బ్రహ్మవిద్యాస్వరూపమైనదియు గురుస్వరూపమైన సర్వపరిపూర్ణ పరబ్రహ్మతత్వ మాత్రుండగు—

గీత॥ క్షరాక్షరాభ్యాం విలక్షణః ఉత్తమపురుష స్స్య పరమాత్మేత్యుదాహృతః క్షరాక్షరాభ్యాం విలక్షణః। గీతావచనములు చెప్పుచున్నవి కావున ఇరువదిఅయిదవవాడైన జ్ఞాత, విద్య, జీవుడు ఈజీవప్రకృతికి పరమైనవాడు ఇరువదిఆరవవాడు పరమాత్మయు తన సాన్నిధ్యంబువలన తన దివ్యతేజస్సును పొందియు బ్రహ్మమును పొందియు పరబ్రహ్మమైన, తన్ను తాదెలియలేక తానగు జీవుని నామరూపములు గలవానినిగ తలంచుచు, సంసారచక్రిముందు తిరుగుచుండును. ఈలాగు బహుకాలము సంచరించి కొంతకాలము

నానాకర్మజవాసనామయుండై యనేకజన్మములయందు ఆర్జింపబడిన సుకృత పుణ్యఫలముచేతను పరిపక్వమైన తన యనుగ్రహము శ్రీమహాదేవగురుడైన పరమాత్మయొక్క యనుగ్రహమువలనను స్వచ్ఛమైన మనస్సుగలవాడవై, సాధనచతుష్టయసంపత్తిగలవాడు సాధనచతుష్టయ మనే నుపకరణముయొక్క సంపత్తితో గూడి, శృతి॥ గురోర్ ముఖేనజ్ఞాతవ్యం అన్యథా నోపలభ్యతె సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజ॥ సద్గురుపాదముల నాశ్రయించి ఆజగద్గురువులవలన ఇది పరబ్రహ్మము, ఇది ప్రకృతియని నిత్యానిత్యవస్తు వివేకము నెరుగనగి బ్రహ్మసాక్షాత్కారము నెరుగదగినవాడును నైన జీవు డు, స్థూలముమొదలు అహంకారమువరకు గల అనగ యిరువదియైదు తత్వ ములు లేక, ముప్పదియారుతత్వములు లేక, తొంబదియారుతత్వములును, ఆత్మకానిది యంతయు తాను గానని నిరాకరించి నాహం దేహో నేంద్రియా ణ్యాంతరంగం నాహంకారః ప్రాణవర్గోనబుద్ధిః దారాపుత్రక్షేత్ర విత్తాది దూరః సాక్షీనిత్యప్రత్యగాత్మాశివోహం॥ సర్వవస్తుదృశ్యజాల మంతయు తా పని తన్ను దా దెలసి తాను గాదని నిరాకరించి, శృతి॥ యదృశ్యభావనానాస్తి దృశ్యమేవతద్వినస్యతి॥ యని యదృశ్యం తద్వస్తు యదృశ్యం తన్నశ్యం బని ఇత్యాదిశృతి ప్రమాణములు చెప్పుచున్నవి. కావున నేతి నేతీతి మహావాక్య ములచేత వక్కాణించిన నిరాకరించి సర్వము తానై విశ్వాకారమై, విశ్వరూపమై, జగదాకారమై జగద్రూపమై, సర్వాంతర్యామియై సర్వ పరిపూర్ణమై, పరబ్రహ్మమై, సర్వసాక్షియై, దేహమును ప్రాణములను జ్ఞానేంద్రియ కర్మేంద్రియములును తనను తాను తెలుసుకొన నేరవు. తనను తాను దెలసికొనజాలనివి యితరము యెట్లు దెలుసుకొనును. ఆయింద్రి యములు యితరమును దెలసికొనవు గావున పైచెప్పిన సర్వసాక్షియైన తానే దేహేంద్రియములయొక్క వ్యాపారములనున్ను అసత్యముగాను పరమాత్మ యైన తాను సత్యమనియు తను తా తెలసి జూచును. కాబట్టి యెట్లనగ యనే కరంధ్రములుగల భాండములో నున్న దీపము వెలుపలి లోపలివస్తువులను తెలియజేయునట్లు మనస్సుచేతను బుద్ధిచేతను దశవిధప్రాణములచేతను జ్ఞానేం ద్రియ కర్మేంద్రియములచేతను కూడిన శరీరమునందు తాను యెల్లప్పుడు, నిష్కారణమైన యవివేకముచేత ఆరోపింపంబడిన వెలుపలలోపలను నుండెడు నామరూపములయొక్క సమూహములను లోకోక్తి విలాసముగా చూచుచు

ప్రకాశింపజేయుచుండును. ఋగ్యజుస్సామాథర్వణము లనెడు నాలుగు వేదములచేతను వ్యాకరణము మొదలగు ఆరుశాస్త్రములుచేతను కామికము మొదలుకొని వాతూలాదివరకు నుండెడు యిరువదియెనిమిద మహాగమములచేతను తన్నుదా దెలియదగిన పరమాత్మగాను సమస్తము దెలసినమహాత్ములు గాయత్ర్యాదిజపములయొక్కయు కృచ్ఛ్రచాంద్రాయణాది నిత్యనైమిత్తిక శమదమాది మొదలగు అష్టాంగయోగములచేతను గోదానము మొదలుగాగల షోడశమహాదానములు యజ్ఞముల యొక్కయు సమూహములచేత చక్కగ తన్నుదా దెలసి పూజింపదగిన పరమాత్మ గావున సమస్తమునకు సాక్షియై స్థూలసూక్ష్మశరీరములయందు ప్రవేశింపక కారణశరీరము నే ననెడు భ్రమ లేనందున నిష్కారణమైన నైష్కర్మ్య కర్మజ్ఞానముగలదియై యున్నది. కాబట్టి సాక్షాత్కారమైన బ్రహ్మజ్ఞానులందరును అట్టి పరబ్రహ్మస్వరూపమైన జగద్గురునకు అప్రాకృతమైన పాదారవిందములకు ఉరసా, శిరసా, దృష్ట్యా వచసా, మనసాతథా, కరాభ్యాం, కర్ణాభ్యాం, ప్రణామోష్టాంగముచ్యతే॥ యని సాష్టాంగదండప్రణామంబు లాచరించి వినయము, భక్తి, దృఢము, వివేకముగలిగి జగద్గురువర్యా, నిజస్వరూపము బాహ్యభక్తి, ఏకాంతభక్తి, అనన్యభక్తిచేత తెలియదగినదియో లేక త్రిగుణములతో గూడినదియో లేక త్రిగుణాతీతమో తన్ను దానెట్లు దెలుసుకోబడునో అనగ ఏకాలమందు యెట్టియాచారములను గలిగియో వాక్కమౌన, అక్షరమౌన, కాష్ఠమౌనము లనెడు మౌనమాత్రము గలిగియో యెట్లు తన్నుదా దెలిసుకొనునో శృతి॥ మౌనం నిర్వ్యాసనం చ తత్॥ యని యున్నది. కావున ఇది విదితంబుగ దెలియ చెప్పవలయునని యడిగిన గురువిధేయుంబు నడిగిన మాయయొక్క వికారములగు పుత్రమిత్రకళత్రాదులు శరీరేంద్రియములు మనోబుద్ధిచిత్తఅహంకారములు మొదలగువాటిని విడుచుటకు తగిన యనుభవజ్ఞానయుక్తిచేత లౌకికమయయుక్తిచేత శాస్త్రయుక్తిచేతను తన్నుదా దెలసుకొని తాను గాదని సర్వము తానయై ఏస్థలమందైనను ఏకాలమందైనను ఏపనులు చేయుచున్నను మరి యేవిధముచేతనైనను, సమస్తవికారములు అవిద్యాకల్పితములనియు తాను వికారరహితమైనదియు ప్రపంచశూన్యమై కల్పనారహితమైనట్టి సంపూర్ణమైనట్టి కదలనట్టి పరిశుద్ధమైనట్టి నాశనములేనట్టి నిత్యస్వరూపమైనట్టి బ్రహ్మవిద్యాస్వరూపమై సంసారదుఃఖము పోగొట్టునదియు నిత్యసుఖ

స్వరూపమై ఆకారహితమైనదియు అంతట నిండియున్నది త్రిగుణాతీతమైనది కూటస్థునికంటె వేరు గానిదియు నగు బ్రహ్మము తానని యెల్లప్పుడు ఆత్మావలోకనము జేయుచు సమయమందు సత్పురుషునకు సప్తకోటిమహామంత్రములన్నియు నిరర్థకములు అవియన్నియు కామ్యకర్మములు త్రివర్గముల నిచ్చునవి అనగ స్వర్గాదిభోగముల ననుభవించునవి. కావున నిష్కామకర్మచేయు బ్రహ్మ విద్యాధికారికి కామ్యకర్మము లన్నియు నిరర్థకములు. కావున లింగ దేహము అనగ సూక్ష్మదేహము సమస్తకోరికలకు ఆధారమైనది అజ్ఞానమైనది యునై యున్నది. పరబ్రహ్మము, అజ్ఞానరూపమైన లింగదేహము నంటక ప్రకాశించుచుండును. అట్టి పరబ్రహ్మమే తానైన వానిని ప్రకృతి వికారములు అంట నేరవు. కావున కేవలాత్మయగు తానే బ్రహ్మవిద్యానిష్ఠునకు అన్యుడను గాను ఆబ్రహ్మవిదుడు బ్రహ్మమైన నాకంటె నన్యుడుగాడు బ్రహ్మ విద్యాజ్ఞానమనునది అజ్ఞానమైన నన్ను విజ్ఞానుడనైన తన్ను తాదెలిసికొన నేరదు. కాబట్టి త్రిగుణాత్మకమైన ప్రకృతిని తగిలియుండిన అనగా ప్రకృతితో గూడియున్న తన్ను సగుణస్వరూపునిగా జూతురు. ఆప్రకృతిని విడిచినప్పుడు నిర్గుణుడని యందురు. కావున శ్రీజగద్గురు కటాక్షమున తన్ను దా దెలియవలయును.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

జీవుని స్థూలసూక్ష్మకారణయోగము.

భీష్ముల వారు ధర్మరాజునకు జీవుని స్థూలసూక్ష్మకారణయోగము బోధించుట.

ఆ- స్వయంప్రకాశంలో బ్రహ్మంలో అహం స్ఫురణ అయినది. ఆ- స్ఫురణ పేరు మాయ. శృతి॥ యంమాసామాయ యని శృతి. అంతఃకరణ- దీని పేరే- అవిద్యాజ్ఞానం ఆబ్రహ్మ- బాధమోహాలు లేనిది- ఆమాయ పేరు జ్ఞానం- ఇదే ప్రజ్ఞానం- యెరుక- చిచ్ఛక్తి చిత్కళ- బ్రహ్మకళ పూర్ద్వరేతస్సు త్రిగుణాత్మికమూలప్రకతి॥

శృతి॥ అణిన మూలజ్ఞప్తి కళామాత్రశరీరం- అనాదిమూలప్రకృతి- త్రిగుణగాయత్రి- సర్వార్ధధాత్రి- సావిత్రిమావాహయామి- సరస్వతిమావాహయామి- ఛందసుషిమావాహయామి శ్రియమావాహయామి- బలమావాహయామి- శృతి॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ- అగ్నిర్దేవత- బ్రహ్మయిత్యా ఋషిః॥ గాయత్రింఛందం పరమాత్మ స్వరూపం శృతి॥ నశృతిః శశ్మృతిః నప్రకృతి నపురుషః నభవతి॥ శృతి॥ సత్యజ్ఞానానంద మనంతం బ్రహ్మ ఇది మాయాశబలితబ్రహ్మ అనాదిమూలమాయ యిదివిద్యగనుక॥ శృతి॥ అణిన మూలజ్ఞప్తికళామాత్రశరీరనాస్థవిశ్వయః॥ ఆదిమధ్యాంతశూన్యమైనది. నమాతనపితూర్ - ఈయిదంజ్ఞాతుంశరీరం వేరేగాబ్రహ్మశక్తి యనేయెరుక స్మరణ దీపం అనగ జ్యోతి,నీడ - యీనీడపేరు అజ్ఞానం- అవిద్య జడం అనేదే స్ఫురణపుట్టినది. ఇదే అర్ధమాత్రి పంచవింశతి అధ్యాత్మ 25 దో తత్వ జ్ఞాతశుద్ధసత్వ అహంకారం సర్వసాక్షిణ్యావస్థ, ప్రాజ్ఞుడభిమాని, విశిష్టం, సుషుప్త్యవస్థ, అక్షరతత్వం॥ శృతి॥ హృదయకమలమధ్యేజ్యోతిరానందరూపం హృదయకమలమధ్యే సూర్యబింబానరూపం, భృగియవిదళమధ్యే హంసమార్గానరూపం, సకలవిధమయం బ్రహ్మమార్గానరూపం బని ఇత్యాదిశృతిప్రమాణంబులు చెప్పుచున్నది. మాయాయుక్తచైతన్యం పేరు, ప్రాజ్ఞుడు యీప్రాజ్ఞునకు సర్వ

జ్ఞత్వ అవస్థాత్రయ సాక్షి స్వప్రకాశత్వం సర్వవ్యాపకత్వం సర్వనియంతృత్వమైయున్నది. ఈమాయాత్యాగంత్యాగంచేస్తే ఆచైతన్యానకు యీశ్వరత్వం నాస్తినిశ్చయం.

ఆఅవిద్యాయుక్తచైతన్యం పేరు జీవుడు. ఈజీవచైతన్యానకు కించజ్ఞుడు అవస్థాత్రయసాక్షిత్వం అవస్థాత్రయ వ్యాపకత్రయం అవస్థాత్రయానకు ప్రకాశత్వం యున్నది. ఇతనికి దేహత్రయతాదాప్యం అయినది. ఈతాదాప్యం పేరు బంధనం. ఈబంధనం విచారణచేత పోతుంది. బంధనం విడుచుటే మోక్షం. దేహత్రయతాదాప్యంచేత బద్ధత అనిపిస్తుంది గాని జీవునిశరీరం చిన్మాత్రం చిదాకాశం అక్కడ దేవతతాదాప్యమున్నది. దేహంయొక్క తాదాప్యంనాస్తినిశ్చయం. తనస్వరూపవిచారణచేత దానిపేరు మోక్షం. బంధరహితంమోక్షం ఆచైతన్యానకు బంధత్వంలేదు. ముక్తత్వంలేదు. బంధమోక్షములు కల్పనామాత్రములు. శ్రుతి॥ మనఏవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః॥ జీవస్వరూపములో యేమిలేదు. జీవస్వరూపం స్వప్రకాశం చిద్రూపం కేవలచైతన్యం. శ్రుతి॥ అణిశూన్యం బరశూన్యం సర్వంబాస్తికేవలం॥ కల్పనారహితంమోక్షం. ఈజీవుడు అవిద్యాత్యాగంచేస్తే ఆచైతన్యకు జీవత్వంనాస్తి. స్థూలసూక్ష్మకారణదేహత్రయమూలం అంతఃకరణ దానిపేరు హృదయకమలం శ్రీశంకరుడు రాజరాజేశ్వరియోగంబున చక్షోర్మధ్యేస్థితం గుహ్యం అంగుష్ఠంపరమాత్మకం తదర్థంచాపిసర్వార్థం తస్మాగ్రేసూక్ష్మకం ధ్రువమ్. ఆహృదయాకాశమందు తనస్వరూపం స్వప్రకాశం చిద్రూపం ఆనందరూపం. శ్రుతి॥ సత్యజ్ఞానానందో బ్రహ్మ ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. పరిపూర్ణచైతన్యఘనం చిదాకాశం చిన్మాత్రం అవినాశనం నిర్వికారం అసంగం తన నయేకరూపం అస్తి. శ్రుతి॥ గీతావచనాత్॥ నయనంఛిదంతిశస్త్రాణి నయనందహతిపావకః॥ సీ. వసుధలో నణగదు వార్ధిలోమునగదు- గాఢాగ్నిచేత దగ్ధంబుగాదు, గాలికిగూలదు కలుములజిక్కదు పాషాణములనైన పగిలిపోదు, యుండకుమొండకు మొండనీడకురాదు ఘనపాశములనైన గట్టుపడదు, గీ. చలికివణకదు భయమున కులికిపడదు, బ్రహ్మమైయుండు పరిపూర్ణమమల చరిత॥

శ్రుతి॥ స్వఆత్మప్రైవ స్వప్రకాశంభవతి॥ ఈజీవబ్రహ్మైక్యవిచారణచేయవలెను. ఈప్రైప్రకారం తన్ను తా తెలియవలెను. పంచవింశతితత్వములు

చేకూడిన జీవునకు జాగ్రత్స్వప్నసుషుప్తి తురీయాతీతం యీఅయిదున్ను జీవుని గుణాలు స్థూలసూక్ష్మకారణమహాకారణదేహములు నాలుగున్ను వాటివివరం వ్రాయనైయున్నది.

—♦ జీవునిత్రిగుణముల వివరం వాక్యార్థలక్ష్యార్థములు ♦—

1. సత్వగుణం బుద్ధినుంచి యుద్భవించినది. దీనిపేరే బాహ్యజ్ఞానం. దీనినుంచి దేవలోకప్రాప్తిభవతి అదే అన్యథాజ్ఞానబుద్ధి. దీనినే దేవయోనిప్రాప్తి దీనిధర్మం స్వప్నావస్థ, నిత్యనైమిత్తికకర్మం, వైరాగ్యశాంతి, ఔదార్యంకలది, సౌమ్యంజ్ఞానం, మానం, హర్షం, క్షమం, సత్సహవాసం, నిశ్చయం, శ్రద్ధ, ధైర్యం, వివేకం. ఈదశగుణములు దీనివే. దయ, ధర్మం, కృప, భక్తి ఇవి దీనిగుణములే. ఎరుక, యివిజీవుని సత్వగుణం.

—♦ రజోగుణ వివరము ♦—

2. రజోగుణం. మనస్సునుంచి రజోగుణము పుట్టినది. దీనిపేరే విషయాశక్తి. దీనినే మనుష్యలోకప్రాప్తి. దీనిధర్మం జాగ్రదవస్థ. కామ్యకర్మ కామక్రోధలోభాదులుగలది. దర్పం, మదం, అహంకారం, విషమవాదం, అప్రియవాక్యం, వుద్యోగం, మత్సరం, కోపం యీతొమిదిన్ని రాజసగుణములు. దానం, భోగం, శృంగారం, వస్తుగ్రహణం, స్వార్థం యివియన్నియు కలది ఎరుకమరుపులు కలది రజోగుణం.

—♦ తమోగుణవివరం ♦—

3. తమోగుణం అహంకారమునుంచి పుట్టినది. తమోగుణం, ఆలశ్యము, మోహం, నిద్ర, చాపల్యం, హీనవృత్తి, పరనింద, హింస, సాంప్రిష్టం, వాదం, శోకం, కలహం, వధ, వంచన యివి తమోగుణములు. ఈతమోగుణము పేరే మోహభ్రాంతి. దీనినే అధోలోకప్రాప్తివని ధర్మసుషుప్తి తామసకర్మ, ఆలస్యం, భ్రాంతి, తొందర, మొదలయిన వికారములు కలది తామసగుణం మరుపు.

—♦ ఈశ్వరదేహచతుష్టయం ♦—

1. మహాకారణం, ఈశ్వరుని మహాకారణదేహం, మాయ, మూలప్రకృతి, స్వరాట్టు, అనాహతం, పంచబ్రహ్మమయం, పంచభూతగుణలకు హేతుర్భూతం, దీనికి సర్వసాక్షిణ్యావస్థ, ఈశ్వరుడభిమాని, శుద్ధసాకారం, జ్ఞానశక్తి, బ్రహ్మాండస్థానం, సర్వకర్తృత్వసర్వపాలకత్వ సర్వ

కత్వ, సర్వనియామకత్వ, సర్వభోక్తృత్వ, సర్వేశ్వరత్వాది షడ్గుణైశ్వర్యభోగం ఓంకారంమాతృక, మహాత్మనిరంజనస్థానం, అష్టమాతృక యిదే అంతటికిమూలం. ఇదే మూలజ్ఞప్తికళామాత్రశరీరం, అనాదిమూలప్రకృతి, సునీలగత, స్ఫటికవర్ణం విద్యావిద్యాచస్వయమేవభవతి.

—। ఈశ్వరునికారణశరీర వివరం లక్ష్యార్థం ।—

2. ఈశ్వరునికారణశరీరం, అవ్యాకృతమాయ, ఇదేజ్ఞానం. మహాతత్వం మకారంమాత్ర, విస్ఫురణ, ప్రళయావస్థ, రుద్రుడభిమాని, తామస అహంకారం. ఈఅహంకారమువలన తాపత్రయాదులు పుట్టినవి. దీనికి ద్రవ్యశక్తి అగ్నిస్థానం, సర్వసంహారభోగం, శుద్ధాత్మ దీనియందు మహదహంకారాదులు పుట్టినవి. త్రిగుణగర్భం, బిందూత్పత్తి, పంచభూతాలకుకారణం. దీనిక పార్వతిశక్తి, కైలాసస్థానం, కృష్ణవర్ణం, గత శ్యామలవర్ణం, యిదిప్రణవతృతీయపాదం, అజ్ఞానం కేనభవతీతిచేత్, న కేనాపిభవతి.

—। ఈశ్వరుని సూక్ష్మశరీరం వివరం ।—

3. ఈశ్వరుని సూక్ష్మశరీరం హిరణ్యగర్భం, ఉకారమాత్ర, స్థిత్యవస్థ విష్ణుఅభిమాని, స్వాత్వికాఅహంకారం, యీఅహంకారమువలన సూర్యాదిదేవతలు పుట్టిరి. దీనికి దిక్కులు శ్రోత్రంబులు, వాయువు త్వగింద్రియం, సూర్యుడు నేత్రం, వరుణుండు జిహ్వేంద్రియం, అశ్వినీదేవతలు ఘ్రాణేంద్రియం, వహ్ని త్వగింద్రియం, ఇంద్రుడు కరంబులు, ఉపేంద్రుడు పాదంబులు, బ్రహ్మ గుహ్యంబు, మృత్యువు గుదం, జ్ఞానం అంతఃకరణంబు, మనంబు చంద్రుడు, బుద్ధి బ్రహ్మక్షేత్రజ్ఞుడు, చిత్తం అహంకారం, రుద్రుడు దీనికి చంద్రస్థానం, సర్వపాలనభోగం, లక్ష్మిశక్తి, వైకుంఠస్థానం, శ్వేతవర్ణం, గతకర్బురవర్ణం, నీలమేఘమందు యుండేస్థానం, మెరుపువన్నె ఇదిమూలజ్ఞప్తి, విద్యుల్లేఖ, ఇతనికి సప్తధాతువులు ప్రాణాలు ఇది ప్రణవద్వితీయపాదం, ఈశ్వరుని సూక్ష్మదేహం.

—। ఈశ్వరుని స్థూలదేహవివరం ।—

4. ఈశ్వరుని స్థూలశరీరం విరాట్టు యిందుకు అకారం మాతృక సృష్టి అవస్థ బ్రహ్మ అభిమాని రాజసఅహంకారం పృథివ్యాపస్తేజో వాయురాకాశములు సూర్యచంద్ర ఆత్మలనె అష్టమూర్తులు ఈశ్వరునియొక్క విరాడ్రూపంబగు స్థూలదేహం దీనికి క్రియాశక్తి సూర్యస్థానం సర్వకర్తృత్వభోగం యిందు

లకు ఆత్మ భూతాత్మ యితనికి ధరణి పాదములు వితలం మస్తకం అంతరిక్షం నాభి యిట్టి విశ్వశరీరునకు అతలంబు పాదంబులు వితలంబు గుల్ఫంబులు సుతలంబు జంఘంబులు, రసాతలంబు జానువులు, మహాతలం బూరువులు, తలాతలంబు కటిప్రదేశంబు, నాగలోకం, నాభ్యధోభాగం, భూలోకం నాభి, భువర్లోకం జఠరం, మహర్లోకం, కంఠం జనర్లోకం, ముఖం తపోలోకం, భ్రూమధ్యం సత్యలోకం, సహస్రారం దీనికి సావిత్రి శక్తి సత్యలోకస్థానం, రక్తవర్ణం గత పీతవర్ణం జీవుని నాలుగో శరీరం యితనికి స్థూలశరీరం. ఇది ప్రథమప్రణపాదం సముద్రములు కుక్షి నదీనదములు, నాడులు పర్వతంబులు శల్యంబులు వృక్ష లతలు రోమంబులు.

—। జీవదేహచతుష్టయవివరం ।—

1 జీవునికారణశరీరం- ఇదె మూలమాయ- మూలజ్ఞప్తి ఇది- అంతఃకరణ- అర్ధమాత్రం- స్ఫురణరూపం- ధ్వనిరూపం- జ్ఞానం- స్ఫురణ- 25 దో తత్వంతుర్యావస్థ- ప్రత్యగాత్మాభిమాని- శుద్ధసాత్వికగుణం అక్షరస్వరూపం- కూటస్థం- పంచభూతోత్పత్తికి హేతువైన- సద్యోజాత వామదేవ అఘోర- తత్పురుష యీశాన పంచబ్రహ్మలుగలది ఆదిశక్తి- పరాశక్తి- జ్ఞానశక్తి- యిచ్ఛాశక్తి- క్రియాశక్తులుగలది. ప్రేరేపకంబులైన- పంచప్రాణంబులు- పంచాక్షరములు- పంచేంద్రియములుగలది. బ్రహ్మవిష్ణురుద్రయీశ్వర- సదాశివులును- పంచకర్తలంతఃకరణంబులుగలది- దీనికి మూర్ధస్థానం- ఆనందం- ఆభాసభోగం హ్రీంకారం- మాతృక- నిర్మలాత్మ- ఇది బ్రహ్మను సంధానంచేసేది- అణుమాత్రప్రమాణం- మేఘకాంతి- అతసీపుష్పసంకాశం- సునీలవర్ణం- ధూమ్రవర్ణం- ఇది ప్రణవచతుర్థపాదం- అంతఃకరణ- ప్రతిబింబచైతన్యంఅధిష్ఠానచైతన్యంబు జీవుడైనది- బ్రహ్మానుసంధానమునకు- ఏమంటె- పరమ జడమైనస్థూలదేహంనేగాను- గమనాగమనములుగల ప్రాణములు నేనుగాను- జ్ఞానకర్మలక్షణంబులుగల యింద్రియంబులు నేనుగాను- వాగింద్రియము నేనుగాను- స్ఫురణగల అంతఃకరణ నేనుగాను- సంకల్పవికల్పాత్మకమైన- మనస్సు నేనుగాను నిశ్చయగుణంబుగల బుద్ధినేగాను- చింతచేసెచిత్తంబునేగాను- దేహాన్ని నెత్తె అహంకారమునేగాను- గుణత్రయం నేనుగాను- నేనభోక్తను- అర్ధమాత్రకు ఆవలివాడను. శక్తిత్రయాతీతుడనని ఘోరుగునది.

శ్రుతి॥ నాహందేహో నేంద్రియాణ్యాంతరంగం నాహంకారః ప్రాణవర్గో నబుద్ధిః- ధారాపత్యక్షేత్రవిత్తాదిదూరః సాక్షీనిత్యఃప్రత్యగాత్మాశివోహం॥

—♦ జీవుని కారణశరీరం వివరం ♦—

2. జీవుని కారణశరీరం- అజ్ఞానం- గుణసామ్యమాయ. దీనిపేరే మహతత్వం మకారంమాత్రి విస్ఫురణ-. సుషుప్త్యవస్థ- ప్రాజ్ఞుడభిమానితమోగుణం దీనందువాయువరూపమైన పుశ్వాసనిశ్వాసం వున్నది. గనుక ఇది తిరిగేటందుకు ఆకాశం వున్నదనవలెను. యిది అన్ని యుండేటందుకు భూమిగావలెను. అది కూడా వున్నదని అనుకోవలసినదె. యీబీజరూపమైన పంచభూతాలు కలసినదానిపేరె కారణశరీరం దీనికి స్థానం హృదయం చిత్తాహంకార జీవాత్మ సంగమమె కారణతనువు. ఆకాశాఅహంకారములు- కారణతనువు దీని హృదయస్థానమె ద్రివ్యశక్తి ఆనందభోగం- పరమాత్మ పారమార్థకుడు, ఇది ఆభాస అవ్యాకృతం- దీనికి అంగుష్ఠప్రిమాణం కృష్ణవర్ణం- పస్యంతివాక్కు, ఆనంద భోగం- మకారమాతృక. ఇది ప్రిణవతృతీయపాదం. ఇది సత్తుకాదు అసత్తుగాదు ఆత్మకు భిన్నంకాదు అభిన్నంకాదు సావయముకాదు నిరవయవము గాదు వుభయంకాదు ఇది ఆనందమయకోశం.

—♦ జీవుని సూక్ష్మశరీరం వివరం ♦—

3. జీవుని స్థూలశరీరం- ఉకారంమాతృక- స్వప్నావస్థ- తైజసుడభిమాని- సత్వగుణం- ప్రాణపంచక- జ్ఞానేంద్రియపంచక- కర్మేంద్రియపంచక- మనస్సుగలసి షోడశవిరాత్మకమైన సూక్ష్మశరీరం బని కొందరన్నారు. బుద్ధిని గలిపి 17 పదిహేడవది యని కొందరన్నారు. ఇంకులోనె అంతఃకరణను విషయపంచకొన్నికలిపి యిరువదిఅయిదవది యని కొందరన్నారు. కొందరు విషయపంచకాని తీసివేసి భూతపంచకాన్ని తీసివేసి కర్మపంచకాన్నికలుపుకొన్నారు. దీనికి కంఠస్థానం అగ్నివాయువులు కలసి సూక్ష్మశరీర మనబడును.

జ్ఞానేంద్రియపంచకం కర్మేంద్రియపంచకం మానసాద్యంతఃకరణ చతుష్టయపంచకం తత్కర్మకాలం భూతపంచకం దశప్రాణములు గలది. దీనికి యిచ్ఛాశక్తిస్వేచ్ఛాభోగం అంతరాత్మ ప్రాతిభాతికుడు యీదేహవాసనకు బిడారమైనది. దీనికి వివిక్తభోగం ప్రాణధర్మాలు మనోధర్మాలై క్షుత్పిపాస- శోకమోహాములు- వూర్మిచతుష్టంగలదు- అంధ, బధిర- మూక, ఖంజ-

పంగు, క్షీబజ్యాది- ధర్మాధర్మ స్వర్గనరకబంధమోక్షాలు గలది. ప్రాణమనో విజ్ఞానకోశత్రియాత్మకమైనదిఅంగుష్ఠపరిమాణంగలదిశ్వేతవర్ణంఇదివిశేషశక్తి.

—॥ జీవుని స్థూలశరీరం వివరం ॥—

4. జీవుని- స్థూలశరీరం, యీదేహాత్మస్వరూపంకాదు. ఆత్మ సాక్షిగ యున్నది. జీవాస్వరూపం వేరే దేహం- పంచభూతాకారం- అది యెట్లా గంటె పంచభూతాలనుంచి ధ్యాన్నం నిర్మాణమైనది యీదేహంపేరు అదిష్ఠానం దీనికి అకారం మాత్రిక జాగ్రదవస్థ విశ్వడభిమాని రజోగుణం ఆకాశాంశమైన రాగద్వేషభయలజ్జ మోహాదులున్ను వాయువహాంశలైన చలన-వళన-ధావన- అకుంచన- ప్రసరణాలు- అగ్నిహాంశలైన క్షుత్తు- పిపాస- నిద్రా- ఆలస్య- సంగమాదులు- వుదకాంశలైన- లాలమూత్ర- శ్వేద- రక్త- శుక్ల- శుక్లమనగ బీజము కర్థము. పృథివిహాంశమైన అస్థిమాంస- తన్నాడి- రోమాదులున్ను కలసి యీపంచవింశతి తత్వములచేత కూడినదే స్థూలదేహం- తొంభైఆరు అంగుళాలు పొడవు నాలుగుజానలు వెడలపు దీనిలో డెబ్బది పెద్దయెముకలు యెనిమిదిఫలాలు గుండెలు నూటతొమ్మిది మర్మస్థానాలు డెబ్బదిరెండు సంధులు మూడిఅరుపిడికెళ్ళ మాంసము ముప్పదియారుకోట్ల రోమంబులు డెబ్బదిరెండువేల నాళ్లు ముప్పదిమూడుమూళ్ళ పెద్దపేగు అర్ధశేరు రుధిరం- సోలడు పైత్యం- అరసోలడు శ్లేష్మం వుండును. దీనికి యుక్తభోగం క్రియాశక్తి వ్యవహారికజీవాత్మ యీదేహం లింగశరీరానకుబిడారమైనది. దీనిపేరు భూతకర్దమం దీనికి స్థూలభోగం- ప్రాణవప్రథమపాదం- అన్నమయకోశం- ఆపరణశక్తి- స్థూలకృశ- హ్రస్వ- దీర్ఘ- పుత- దేవదత్త- యజ్ఞదత్త- ధనంజయులు నామరూప వర్ణాశ్రమ కులగోత్రాదులు గలది పితృసంబంధమైన మజ్జనాడ్య అస్తులనె కోశత్రియమున్ను కలసిన షట్కోశాలది. అస్థితే- జాయతే- వర్ధతే- పరిణమతే- అపక్షీయతే- వినశ్యతేఅనెడు షడ్భావవికారములు గలది. అంగుష్ఠం- నరపరిమాణం- రక్తవర్ణం- దీనికి జననమరణాదులనేడూర్మిద్వయం గలది. శ్లోకం॥ అస్థిరం జీవనంలోకే అస్థిరం యవ్వనం ధనం అస్థిరం దారపుత్రాది ధర్మకీర్తిద్వయం స్థిరం॥ శృతి॥ నాస్తినాస్తి జగత్ స్సర్వం యథా మరుమరీచికః యదృశ్యభావనానాస్తి దృశ్యమేవతద్వినశ్యతి। యిత్యాది శృతిప్రమాణంబులు చెప్పుచున్నవి. కాన దీపం వుండగానె వస్తువును తెలుసుకోవలెను.

ఏకమేవ- అద్వితీయం, బ్రహ్మ- వేదప్రమాణంబులు చెప్పుచున్నవి.
౧౧= స్వయంప్రకాశమానంబైన- నిర్గుణసాక్షాత్కార కేవల పరబ్రహ్మ.
౧= స్వజాతి- విజాతి- స్వగభేద- శూన్యంబై- అద్వితీయం- రెండవది కానిది- ఏకమేవ- తానొక్కటైనదియు- నైవ-౦- బ్రహ్మంబునందు నధ్యస్థమై మిథ్యాభూతమై. త్రిగుణాత్మకమై గలుగదోచు- అణిమమూలజ్ఞప్తి కళామాత్రశరంబనె మూలప్రకృతియనె- మాయాశబళిత బ్రహ్మంబనె- అనాదిమూలప్రకృతి- ఆ- బ్రహ్మంబునందు- శృతి- బ్రహ్మణోరవ్యక్తః- అనెశృతి ప్రమాణంబున- యిట్టి అనాది అత్యక్త నామరూపాత్మయై- మూలజ్ఞప్తి కళామాత్ర శరీరంబై- అనిర్వచనీయమై- ఆవరణవిక్షేపరూపంబైన మూలప్రకృతి- అవ్యక్త్యజీవభ్రాంతి- శృతి. అబ్రహ్మనుంను- అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచతె- బ్రహ్మమందు ఆరోపింపంబడిన- మూలప్రకృతి- చంద్రచంద్రికా న్యాయంబున- అబ్రహ్మసన్నిధానబలమున-

బీజమందు వృక్షశక్తియున్న- అగ్నియందు- వుష్ణశక్తియున్న జలమునందు- చమ్మగించు శక్తియును- వాయువునందు. చలించుశక్తియును- శుక్లశోణితములయందు- తనువయ్యె శక్తియును- శరీరమందు- చైతన్యశక్తియును- మృత్తికయందు భాండమయ్యె శక్తియును- పృథివియందు కంపశక్తియును- బంగారమందు అనేకరూపములైన భూషణములయ్యెశక్తియు- పరమాత్మునందు అఖిలప్రపంచమయుడై- ప్రకాశించుచందంబున- బ్రహ్మాండంబు సృజింపబెంపలయుం- పంగల్గుచందంబునన్- త్రిగుణాత్మకంబైన మూలప్రకృతి- యనె జీవభ్రాంతి- ఆరోపితంబైనది. అదియెట్లనిన- మృగతృష్ణికలయందు.నిగనిగతోచునీరు- జగదాభాసము- దగులరజ్జువందు- ఉరగముతోచిన- నత్తెరగున- మాయాభాసము- దామవందు దోచిన మనుష్యరూపమాభాసమున్న శుక్తియందుదోచిన-రజితాభాసమున్న యిందుకు-శృతి॥ మృగతృష్ణజల పీత్వాతృప్తిశ్చేదం స్త్వందంజగతే- మరుమరీచికరజిత భ్రాంతివత్సర్వంనాస్తి- దారువపురుషవత్సర్వంభాతి- నాస్తి రజ్జుసర్పవత్సర్వం జగత్తు- నాస్తి। పరమాత్మయందు- తన్నిధానబలమున- శృతి॥ గీతాశాస్త్రం॥ అస్తినాస్తితికో వెద; నిర్ణయానాస్తి సర్వదా॥ అనిగీతావచనాత్॥ రజ్జువందు సర్పభ్రాంత్యారోపణం భవతి. ఆదిమధ్యాంతశూన్యంబునై- మూలజ్ఞప్తి కళామాత్ర శరీరంబనె మూలప్రకృతి యనె జీవభ్రాంతి- ఆరోపితంబైనది- తన్నుతా విచారించగ బరబ్రహ్మసత్య

మని- తాన బ్రహ్మమని- అయమాత్మ బ్రహ్మంబని- తాన బ్రహ్మయని- తాన యందు- తోచబడిన- జీవచైతన్యభ్రాంతి- ఆరోపణ- అసత్యమని శృతి॥ బ్రహ్మసత్యం జగన్మిథ్యా॥ అనిశృతిచెప్పుచున్నది. ఇంక- ఉపదేశంబువల్ల భూతరజ్జుసర్పవత్తథ- మహ్యమానమర్మదే భవారణ్య ప్రతారణం- వాసనా నిరాసకం సుఖాసన ప్రభాసకం బ్రహ్మరూపకం స్వరూపప్రాపకం గురుంభజే॥

శృతి॥ రజ్జ్వజ్ఞానాత్ ద్భాతిరజ్జుంయదాహి స్వాత్మజ్ఞానాదాత్మనో జీవభావః ఆప్తోక్త్యాహిభ్రాంతినాశే శరజ్జున్ జీవో నాహం దేశాకాక్త్యా శివోహమ్॥

జగద్భ్రమం పకంపైన భ్రాంతి- నాస్తినిశ్చయం జగదూపింపైన తాను బ్రహ్మం సర్వం బ్రహ్మమయం జగత్- సర్వం విష్ణుమయంజగత్॥ శృతిః శివాయవిష్ణురూపాయశివరూపాయవిష్ణవె- శృతి॥ అసావాదిత్యో బ్రహ్మ- సర్వాబ్రిహ్మేతివ్యజానాత్॥ బ్రిహ్మఇత్యాఋషిః గాయత్రీంఛందసాపరమాత్మాస్వరూపంఅస్థితి॥ తాను తానైనతత్వంబు తెలియదరమె అనునటుల మోక్షసామ్రాజ్యము.

గద్య.

ఇతి శ్రీభమనిరంజన నిగమాగోచర గురువరకరుణాకటాక్షవీక్షణాయత్తచిత్త
చైతన్యజగజ్జేగీయమాన ప్రకాశితాత్మతనై సచ్చిదానందగుణగణాతీతవేద
వేదాంగమంత్రిమంతార్థ శ్రీమద్గురుపాదకాపూర్ణదీక్షాపక్షదక్షత్వ శుద్ధ
నిర్గుణనిజబోధపారాయణాపాఠణపారాయణాభుక్తఅజరపు సూర్య
నారాయణాఖ్య విరాజమాన ప్రభాశితప్రజ్ఞాప్రకాశితప్రబోధితనై
వేమూరివంశ పయఃపారావారరాకాసుధాకరస్య కౌండిన్యసగోత్ర
వీరయభాగమాంబాగర్భశుక్తిజనిత హారితసగోత్రి సౌభాగ్య
వతీ సామ్రాజ్యభోద్యవిద్యోపాసనా వరప్రసాదకవనాక
లిత కాటూరిపులపల్లి సూర్యనారాయణయోగినీ ప్రణీ
తంబగు శ్రీమహాఋషిఘంటితయోగశాస్త్రి బ్రహ్మ
విద్యాయాం విద్యాయోగ జీవుని
స్థూలసూక్ష్మకారణయోగము
అష్టమ ప్రకరణము
సమాప్తము.

శ్రీ మహా ఋషి నిఘంటీత రోగ శాస్త్రము.

నవమ ప్రకరణము.

తత్వోపదేశము.

—: శ్రీపతంజలిమహాఋషి సుధర్మమహారాజునకు తత్వోపదేశంబునకు ముఖ్యకారణములు బోధించుట :—

తత్వోపదేశంబుజేయుటకు ముఖ్యమైన కాలనిర్ణయములు గురుశిష్యులయొక్క యదార్థస్థితుల వివరము.

1. బ్రహ్మవిదునకు నిత్యానిత్యవివేకముగలవానికి వుత్తమునకు ప్రధమకాలంబున ఆత్మజిజ్ఞాసతత్వచింతన ఆరుమాసములకు కారణగురువులసన్నిధిజేరిన ఆరుమాసములకు అహంబ్రహ్మాస్మి యను మొదలుగాగల వాక్యములను బోధించి జీవేశ్వరైక్యమును తేటతెల్లముగ దెలిపి జీవన్ముక్తియనుభవమును గలుగజేయును. ఎట్లనిన, సూక్ష్మబుద్ధిగలవానికి వుత్తరక్షణమందు తక్షణమే జీవన్ముక్తిగలుగును.

2. బ్రహ్మవిద్వరునకు ఇహాముత్రార్థఫలభోగ విరాగముగలవానికి మధ్యమునకు ద్వితీయకాలంబున బ్రహ్మజిజ్ఞాసతత్వచింతన చిత్తచలనముగల మహాత్మునకు ఒక్కసంవత్సరమునకు రాజయోగసిద్ధిగలుగును. సద్గురువుల సాన్నిధ్యమందు జేరిన ప్రజ్ఞానంబ్రహ్మాయను మొదలగు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబులనెడి జ్ఞానేంద్రియంబులయొక్కయు వాక్పాణిపాదపాయుపస్థలనెడి కర్మేంద్రియంబులయొక్కయు మనోబుద్ధిచిత్తాహంకారంబులనెడి అంతరింద్రియములయొక్కయు విషయములగు శబ్దస్పర్శరూపరసగంధములయొక్కయు వచనదానగమన విసర్జన ఆనందములు సంకల్పవికల్ప నిశ్చయ చంచల కర్తృత్వములు వీటియందు వైరాగ్యమును గలిగించి శిష్యుని అంతఃకరణ నిర్విషయ

మగునటుల చేయుచు మహాత్ముడైన వాచకగురువు అట్టిబోధయందే మనస్సు పూర్ణ్వముఖవ్యాప్తిమై నిర్విషమై యుండును. ఇట్టివానికి ఒక్కసంవత్సరమున కు మనస్సు బ్రహ్మజిజ్ఞాసయందు స్థిరచిత్తముగలుగును.

3. బ్రహ్మవిద్వరీయునకు శమాదిషట్కసంపత్తిగలవానికి తృతీయకాలంబున అధమునకు జీవజిజ్ఞాసతత్వచింతనగల కేవలమూఢాత్మునకు మందప్రజ్ఞునకు ఆరుసంవత్సరములకు చిత్తవిశ్రాంతి గలుగును. యీలోకమందుండు స్త్రీలు వస్త్రములు నగలు పుష్పములు చందనము అత్తరువు పన్నీరు మొదలుగాగల గంధద్రవ్యములు మేడలు మిద్దెలు యిల్లు వాకిళ్లు తోటలు ధనము ధాన్యము ఆలుబిడ్డలు మొదలగువాని భోగములయందును పరలోకమందు యింద్రపదవి మొదలుగాగల పదవుల భోగములయందును రంభాసంభోగాదులయందును స్వర్గవైకుంఠకైలాసాదులయందును కోరిక లేకయుండుట మనస్సు బుద్ధిచిత్తము అహంకారము అంతరింద్రియములును వానివృత్తులకు బోనీయక పరబ్రహ్మమందు ఐక్యముచేసియుంచుట మనస్సు వేదాంతశ్రవణమునకంటె వ్యతిరిక్తమైన విషయాదులకు బోవుచుండెనేని దానిని మరలించి వేదాంత శ్రవణాదులయందు నిలుపుట మనస్సు తొందరబెట్టి చెదరగొట్టక నెమ్మదిగా స్వాధీనముచేసుకొనవలెను. దీనినే అంతరింద్రియనిగ్రహమని చెప్పిన శృతి॥ యతో యతో నిశ్చరతిమనశ్చంచలమస్థిరం॥ తతస్తతోనియమ్యైతదాత్మన్యేవ వసంనయేత్॥ అనగ చంచలమైన మనస్సు యేయేవిషయములయందు సంచరించుచున్నదో ఆయావిషయములనుండి దానిని మరలించి ఆత్మయందు వశపరచుకొనవలయును గావున యీమూఢాత్మునకు ఆరుసంవత్సరములకుగాని మనోచాంచలమడగదని పెద్దలు చెప్పుచురేగాని పిపీలికాన్యాయంబున ఆరు సంవత్సరములకు ప్రయత్నపూర్వకముగా శిద్ధించును. కావున యీమందప్రజ్ఞను సద్గురుసహవాసము విడువకచేయుచు నిత్యము ఆత్మవిచారణచేయుచుండెనేని ఆరు సంవత్సరములకు చిత్తవిశ్రాంతి సిద్ధించును.

4 బ్రహ్మవిద్వరిష్టునకు ముముక్షువునకు అధమాధమునకు 12 సంవత్సరములకుగాని జీవబ్రహ్మైక్యయోగసిద్ధి గలుగనేరదు.

5. మేధావియైన బ్రహ్మజ్ఞానికి వుత్తరక్షణములోనె ఖట్వాంగునివలె రెండుఘడియలకు మోక్షమిచ్చినట్లునుదక్షప్రజాపతికి ఏడుఘడియలకు మోక్షమిచ్చినట్టుపురాణంబులుచెప్పుచున్నవి. కావునసద్గురుసన్నిధానమునుండి

శృతి॥ శాస్త్రదృష్టం గురోర్వాక్యం తృతీయం ఆత్మనిశ్చయం॥ యనునట్లు యీమూడింటిచేత బ్రహ్మజిజ్ఞాసన జేసి మోక్షేచ్ఛగలవాడై సూక్ష్మబుద్ధిచేత భక్తిజ్ఞానవైరాగ్యతత్త్వ విచారణచేత సద్గురుసన్నిధాన మందుండి చతుర్విధ శుశ్రూషలజేయుచు సాధనచతుష్టయ సంపత్తిగలిగి తారకసాంఖ్యఅమనస్క రాజయోగమును నిత్యము సాధించుచు యింద్రియ నిగ్రహుండై యింద్రియ ములను తాబేలువలె తన స్వాధీనములో వుంచుకొని—యెట్లనిన శబ్దములను గ్రహించునట్టి శ్రోత్రేంద్రియము చెవుల స్పర్శను గ్రహించునట్టి త్వగింద్రియ ము చర్మము రూపమును గ్రహించునట్టి చక్షురింద్రియము కన్నులు రుచుల ను గ్రహించెడి జిహ్వేంద్రియము నాలుక సుగంధదుర్గంధములను గ్రహించెడి ఘ్రాణేంద్రియము ముక్కు అనెడి జ్ఞానేంద్రియములైదింటిని. వచనములు గల వాగింద్రియములు నోరు దానప్రతిగ్రహములు గల పాణీంద్రియములు చేతు లు గమనాగమనములు గల పాదేంద్రియములు కాళ్ళు విసర్జనముచేయు పాయువింద్రియములు మలద్వారము ఆత్మానందముగల వుపస్థేంద్రియము మూత్రద్వారము ననెడు కర్మేంద్రియము లైదింటికిని వానివాని వ్యాపారము లకు బోనియ్యక పరబ్రహ్మమునైక్యము జేసియుంచుట ఇంద్రియములు వేదాంతశ్రవణమున కంటె భిన్నమైన విషయములకు పోవ యత్నించుచుండ వానిని మరలించి వేదాంతశ్రవణాదులయందు మనస్సు నిలబెట్టవలెను. దీనినే బాహ్యేంద్రియనిగ్రహమని చెప్పుదురు.

ఏవంక మనస్సు నిలచిన ఆవంకనె యింద్రియములన్నియు నిలచును. శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబు లనెడు జ్ఞానేంద్రియములచేత అజ్ఞుల కందరకు మనస్సు సంచరించును. జ్ఞానులకు అజ్ఞానేంద్రియముల సహాయము లేక మనస్సు విహరించుచున్నది. యోగాభ్యాసము గలవారలు జ్ఞానేంద్రియముల సహాయములేకనే జ్ఞానమనో నేత్రమువల్లనే సమస్తమును లోపల వెలుపల తనయొక్క స్వస్వరూపమును యోగజ్ఞానదృష్టిచే లోచూపు వెలిచూపును కూడా చూచెదరు. కనగలరు వినగలరు గ్రహించగలరు. కావున,

గీతాభాష్యం॥ 2 అధ్యాయం 58 శ్లోకమందు—యదాసంహరతే చాయం కూర్మోఙ్గానీవ సర్వశః ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞాప్రతిష్ఠితా॥ తాబేలు తన కరచరణాద్యవయవములను వెలుపలనుండి తనలో కిముడ్చు కొన్నునట్లు యోగివరుడు విషయములను మరలించి మనస్సును ఆత్మయందే యిము

ద్భుకొని యున్నవాఁడో అతనియొక్క బుద్ధియె మిక్కిలి స్థిరమైనది. కావున సకల పాపకర్మంబులను విడచి సకలపుణ్యకర్మంబులు శ్రీమన్నారాయణ మూర్తియైన బ్రహ్మార్పణంబుగా జేయుచున్నవాఁడే ముముక్షువు. అట్టి మోక్షేచ్ఛగలవానికి అతిసూక్ష్మముగా గురురహస్యము గ్రహించి బ్రహ్మపదార్థమునందు లీనమై పరబ్రహ్మమే తానై తాను తానై అతిసూక్ష్మముగ అతిసులభముగ సూచనను గ్రహించును. అట్టివానికి ఖట్వాంగునివలె వృత్తరక్షణములోనే జీవన్ముక్తి నొందును. కాబట్టి, శ్రుతి॥ మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః॥ యనునట్లు సమస్తప్రాణులకు మనస్సు స్త్రీగా నెంచబడియున్నది. అట్టి మనస్సు ఊర్ధ్వముఖవ్యాప్తి యగునేని విషయములను విడచి నిర్గుణసాక్షాత్కార పరబ్రహ్మమునందే నిలచియుండును. కావున సర్వకాలసర్వావస్థయందు మనస్సునకు పూర్ధ్వముఖ వాక్యమునకు నభ్యాసము చేయవలెను. అట్టియెడ నది క్రమక్రమముగ పరమేశ్వరునియందే నిలచి విషయలోలత్వము మానును. ఇదియే జీవేశ్వరైక్యము గాబట్టి అట్టి అభ్యాసము నొందిన మనస్సునకే జీవుడని పేరు. సుజ్ఞమనస్సును క్రమక్రమంబుగ వృత్తులకు పోకుండ నిలుపుట అభ్యాసము చేయగ మనస్సు నిలుచును. మనస్సు నిలచినప్పుడనే స్వప్రకాశమనెడి శుద్ధతెలివి జ్ఞాననేత్రమునకు కనబడును ఆ తెలివికే ఆత్మజ్యోతియనియు చిత్ప్రకాశమనియు పెద్దలు చెప్పుదురు. అదియే మూలప్రకృతి సర్వసాక్షి. ఇట్లు మున్ముందు మనస్సును స్వాధీనము చేసుకొనవలెను. పరమార్థమందు మనస్సు స్త్రీగాను ఆత్మ పురుషుడుగాను. తన్ను తాఁదెలిసి అభ్యాసమందు మనస్సును అనాహతచక్రమందు నిలిపి పిమ్మట ఆజ్ఞాచక్రమున జేర్పవలయును. దాని కిటుకు తనకున దెలసిన వెనుక సుషుమ్నానాడిక్రమముగ సహస్రారమునకు జొప్పించి నిరంతరంబు సౌఖ్యమును ననుభవింపవచ్చును. అంగడిలో చక్కెర యున్నదని చెప్పినమాత్రమున విని యోగము గల్గునా? చక్కెర కొనితెచ్చితి ననినచో గదా దాని మధురము తెలియగలము. అట్టిదే యిదియు ననుభవవేద్యమై యుండును. కాబట్టి కామక్రోధలోభమోహమదమాత్సర్యంబు లనెడు అరిషడ్వర్గమును దగ్గరకు జేరనీయక యే పాపకృత్యములకును బోక ప్రతిఫలము నపేక్షింపక భగవదార్పితంబుగ పుణ్యకర్మంబులు మాత్రమే చేయుచు నుండుటయే శివజీవైక్యా దీనినే సామాన్యముగ అరిషడ్వర్గములను జయించవలెను. శ్లోకం॥ కామః

క్రోధశ్చ- లోభశ్చ- దేహేతిష్ఠంతిసత్కరః జ్ఞానరత్నాపహారేణ తస్మాత్ జాగ్రత జాగ్రత॥ కామము- కోరిక, క్రోధము- కోపము, లోభము- పిసిని గొట్టుతనము, మోహము- స్త్రీమీదనైనను ధనముమీదనైనను గలిగెడి కోరిక. మదము ధనమువలననైనను విద్యవలననైనయుగ లిగెడి అంధకారము, మాత్సర్యము- ఓర్వలేనితనము, ఇవి శరీరమునందలి అంతఃశత్రువులు. అనగ లోపలిదొంగలు. ఇవి జ్ఞానమనెడి రత్నమును హరించును. గనుక జాగ్రత్తగ యుండవలెను. అరిషడ్వర్గములను జయించవలెను.

గీతాభాష్యః॥ శ్లోకం॥ యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్యశుభాశుభం నాభినందతి- నద్వేష్టి- తస్యప్రజ్ఞాప్రతిష్ఠితా॥ యెవడు దేహప్రాణాదులగు సర్వవిషయములలో దేనియందు నభిమానముంచక తనకు గలిగిన శుభమును గూర్చి సంతోషముగాని యశుభమును గూర్చి గాని విచారమును గాని యెవడు పొందకుండునో వానియొక్క మనస్సు బుద్ధియే మిక్కిలి స్థిరమైనది. వేదాంతశాస్త్రములయందు గురువునందు పరమేశ్వరునియందు బ్రహ్మవేత్తలగు పెద్దలయందు నుండు అచంచలములగు భక్తిశ్రద్ధలే ముఖ్య సాధనములు. అట్టివాని సద్యోముక్తిఫలము సంప్రాప్తమగును. పెద్దలవలన రహస్యములను దెలసికొనునప్పుడు మనస్సును యింద్రియములును విషయములకు లోబడనీయక నిలకడగ నిశ్చలసమాధినిష్ఠయందు నిలుపవలయును. అనగ మనస్సును చెదరనీయక మహాత్ములు చెప్పెడి రహస్యములను దెలిసికొనుటయం దాసక్తితో నుండునట్లు నిలుపుటయని యర్థము. పెద్దలవలన దెలసికొనిన సంగతులన్నియు ఒక్కటే యని శృతియుక్తి యనుభవములచేత మనస్సునందు సమాధానపరచుకొనుటయే నిశ్చలయోగ మనబడును. కాబట్టి అగ్నిలో బడినవాడు జలమును జూచుటయు తొందరపాటుచందమున యీసంసారారణ్యమునందలి తాపత్రయంబులను దవానలకీలలకు కమలినవానికి మోక్షసామ్రాజ్యసుఖము యెచ్చట- నెచ్చట యని అతి ఆసక్తిచేత గలిగిన తీవ్రము యిల్లు గాలుచనుండు యింట్లోనివాడు తల్లడింపుచునుండి తాబైలు వెళ్లెననునట్లుగనే తీవ్రము సంసారతాపంబులను దొలంగించు సద్గురువు లెవరని సాధనము లెవ్వియని చింతించుచుండును. యీనాలుగు సాధములు గలవారే మోక్షాధికారులు. యీనాలుగుసాధములే మనస్సు అనెడి పెద్దపులిని ఆశయను కృష్ణసర్పముగ గరచి అనగ కామక్రోధలోభమోహమద

మాత్సర్యంబు లనెడి దొంగలను బారదోలును. ఈసాధన సంపత్తి లేనివానికి శ్రవణాదులచేత విజ్ఞానము అనగ బ్రహ్మజ్ఞానసిద్ధి యెన్నటికిని గలుగనేరదు. కావున యీసంసారతాపత్రయములను సద్గురుముఖవివేకజ్ఞానమున తన్ను దాఁదెలసుకొని యిది శరీరేంద్రియములకు గాని దీనికి సాక్షియైన తనకుగాని లేదని తన్ను తాదెలసుకొనినవాడే జీవన్ముక్తుడు గావున దీనిని దెలసుకొని ప్రారబ్ధవశమున గలిగెడు సుఖదుఃఖములకు వ్యసనబడక సంతోషింపక సర్వకాలసర్వావస్థలయందు నిర్గుణసాక్షాత్కార పరబ్రహ్మస్వరూపమునందే మనస్సు లగ్నముచేయుచుండవలయును. మరియు నీషణత్రయములు తాపత్రయములకు లోబడక తన్ను తాదెలసి తెలిసెత్రియుండు చందమున దెలిసియుండవలెను.

బృహదారణ్యకోపనిషత్. తయోరేషసగ్గ్స్తావోయ ఏషోన్తర్హృదయ ఆకాశః॥ 6-అ-2- బ్రాహ్మణమునందు 3 అన్తరహృదయమందలి చిదాకాశము జీవేశ్వరులనెడు స్త్రీపురుషులకు సంభోగస్థానము. అట్టి స్థానమందే రమించిసుఖము ననుభవించవలయును గాని అన్యస్త్రీ అనగ ప్రకృతియందు భ్రాంతి విడువవలయును గాబట్టి అట్టి పరబ్రహ్మానుసంధానము చేయుటవలననే ఎడతెగని సుఖముకలుగును. కట్టెయందు నిప్పువలెనే పుష్పములయందు వాసనవలెనే పాలయందు నేతివలెనె సమస్తభూతములయందు ఆత్మస్వప్రకాశముగా నున్నది. అట్టి ఆత్మావలోకన లేకనే జీవన్ముక్తి గలుగదు. యీకలియుగమునందు పాపభూయిష్ఠమున బడియుండుటవలన ననేకులు దుర్మార్గములు చేయుదురు. దొంగిలింతురు. హింసచేయుదురు శూద్రులకు సేవచేయుదురు ధనాపేక్షచేత నీచులకు బోధచేయుదురు. సత్యముగుదానిని అసత్యమని నసత్యముగుదానిని సత్యమనియు వాదించెదరు. విద్యావిహీనులైయున్నను సమస్త విద్యలు దెలసినట్లుగ నటించెదరు. శూద్రులు వండిన అన్నమైనను తిందురు. ద్రవ్యముకొరకు కన్యకను విక్రయించెదరు బ్రాహ్మణశబ్దమునకు యర్థముదెలియక జంధ్యము వేసుకొనినమాత్రముననే బ్రాహ్మణులమని చెప్పుదురు. సన్మార్గులను నిందింతురు నీచజాతితో సంభోగముకోరుదురు రోగపీడితులై యుండెదరు మదగర్వముచేతను అమితకోపముచేతను దుఃఖముచేతను నిండి యుండెదరు మోసముచేయుటయే ప్రజ్ఞావిశేషమని తలంచెదరు.

ఇది యేమికాలమహిమ- పూర్వము దుర్మార్గములేకపోవుటవలన సద్గు

ణసంపత్తిగలవారలై యనేకసంవత్సరములు జీవించెదరు. ఇప్పు డట్లుగాక నల్పాయుష్యముగలవారలై కొద్దివయస్సులోనే యమితమగు పాపమునుచేసినవారలై చచ్చుచు బుట్టుచుండెదరు. కాబట్టి బుద్ధిమంతులు యీమద్మార్గములు మొదలగు దుర్గుణముల కిరవివ్వక సద్గురువును వెతుకవలెను. గురువులేనివిద్య కూడదు. ఎందులకైనను తల్లిదండ్రులులేని బిడ్డలవలెను, భర్తలేని పడుచువలెను, కళాహీనమైయుండును. నొసటవ్రాత తుడిచి భస్మముతో రేఖలుగీసి హస్తమస్తకసంయోగము చేయగ తెలివి శిరస్సునందు నిలచును. ఆతెలివియే నీవని గురువు చెప్పును. సూర్యుడు కిరణములతో యెట్లు హస్తమించునో అట్లే మనస్సున్ను వృత్తులతో నణగి తనయందే నిలచును. పక్షులు రాత్రులయందు చెట్లయందు నిద్రించురీతిని జీవుడు పరమాత్మయందు నిద్రించును. గోవులు వేరువేరుగాని అనగ నల్లగోవు తెల్లగోవు కర్రిగోవు పచ్చగోవు యనిభేదమే గాని పాలంతయు తెల్లగానుండి మధురముగలవియగును. అట్లే భూతములు వేరువేరైనను పరమాత్మ యొక్కటియే యని తెలియవలయును.

కౌశికుడను బ్రాహ్మణుడు ఒకయొరుకవానివద్ద సమస్తధర్మములను తెలుసుకొనెనని భారతమందు చెప్పియున్నది వినలేదా. బుద్ధిమంతులగు ఆత్మానాత్మవిచారణచేయు మేధానిధులు యేజాతివారైనను బ్రహ్మజిజ్ఞాసచేయుట సందేహమేల.

శ్లోకం॥ మనఏవజగత్సర్వం మనఏవమహారిపుః మనఏవహిసంసారో మనమేవజగత్రియమ్॥ ఋభుగీత॥ 2 అధ్యాయం 34 శ్లోకం॥

భావార్థమేమనగ, మనంబే సర్వప్రపంచము మహాశత్రువు మహాసంసారము లోకత్రియము నగును. మనస్సే సర్వము కల్పింపబడును. మనంబుచేతనే సర్వము పరిపాలింపబడును. మనంబుచేతనే సర్వము స్మరింపంబడును. కనుక మనంబే సంసారకారణమైనది. మనస్సువలననే దుఃఖమును పాపములును సంకల్పములును జీవుని చిత్తము, అహంకారము, మహాబంధము, అంతఃకరణపంచభూతములు, పంచతన్మాత్రలు, పంచవిషయములు, పంచకోశములు అవస్థాత్రియములు కలిగెను. కావున ప్రపంచమంతయు మనోవికారమేగాని యన్యముగాదు. కావున శృతి॥ నకర్మణా నప్రజయా ధనేనత్యాగేనైకే అమృతత్వమానశుః పరేణనాకాం నిహితం గుహాయాం విభ్రాజతే యద్యతయో విశంతి॥ అనగ భావార్థః॥

స్వర్గమునకు మీదుగా పరమాకాశమందుండెడు మోక్షపదము కర్మ చేతను, సంతానముచేతను, ధనముచేతను పొందదగినదికాదు. మనస్సన్యాస ముచేతను పొందదగినది. అదియేముక్తి. మరియు సత్యవాక్యపరిపాలనమువల ననే ముక్తియని కొందరును తపస్సుచేతనే ముక్తియని కొందరును అంతరింద్రి యనిగ్రహమువలననే ముక్తియని కొందరును దానకర్ణునివలె దానముచేయుట వలననే ముక్తియని కొందరును ధర్మమువలననే ముక్తియని కొందరును బ్రహ్మ చర్యనియమమే ముక్తిమార్గమని కొందరును వైశ్వదేవము మొదలుగాగల కర్మలచేతనే ముక్తియని కొందరును యజ్ఞములచేత ముక్తియని కొందరును ఆధానములచేత ముక్తియని కొందరును పలువిధములుగ చెప్పుదురు. దేనివల నను ముక్తిగానము. బ్రహ్మైక్య అమనస్క-రాజతారకయోగమునగాని జీవ నముగలుగనేరదు. అన్నమయమువలన ప్రాణమునకు బలముగలుగును. అన్నం బ్రహ్మేతివ్యజానాత్॥ అని-ప్రాణం బ్రహ్మేతివ్యజానాత్॥ బలముచేత తప స్సును తపస్సువలన ఆస్తిక్యబుద్ధియును అందువలన వేదాంతశ్రవణమును తద్వా రా మననమును పిమ్మట నిధిధ్యాసయును నిధిధ్యాసవలన పరబ్రహ్మమందు జ్ఞప్తియును గాక భగవంతునియందు జ్ఞప్తియున్న అందువలన ఆత్మజ్ఞానమును కలుగుచున్నది. పిమ్మట అపరోక్షజ్ఞానమును ముక్తియును కలుగును. మనో వాక్కాయములచేత త్రికరణశుద్ధిగ సద్గురువుల సేవజేసి గురుమంత్రమంత్రా ర్థమంత్రానుభవములను తెలసి అనగ తన్ను తా దెలసిన ముక్తిగలుగును.

శృతి॥ ద్రష్టదర్శనదృశ్యానాం విరామోయత్రభావవేత్ దృష్టిస్తత్రైవ కర్తవ్యా నాసాగ్రావలోకనం॥ ఇత్యాది శృతులు ఇట్లు ద్రష్ట దర్శ దృశ్యము లు అనగ చూచువాడు చూపు చూడబడునది యను మూడును విశ్రాంతిని పొందు స్థలము అనగ లయమగు తావుననే మనస్సు నిల్పవలెను. కాని భ్రూమధ్యమందు నిలుపకూడదు. అభ్యాసులకు భ్రూమధ్యమందే నిలుపునది గ్రమక్రమముగ నిలకడ చిక్కినతరువాత నియమస్థలము వదలి బ్రహ్మమం దైక్యమగును. లీనమగును. కాబట్టి మనోలయం ఏక్షణమందు ఏకాలమందు లయమగునో ఆకాలమందే జీవన్ముక్తి కలుగును. చిత్తవిశ్రాంతి గలవాడు పుత్త్రరక్షణములోనే గురూచనను గ్రహించును. గురుదీక్షాత్రియ కాలంబుననే సద్యోముక్తి నొందును. అట్టివానికి చిత్తవిశ్రాంతి గలవాడు అతిసూక్ష్మముగా గ్రహించి విదేహముక్తి నొందును. శ్లోకం॥ గురుగీతలు॥ గురుసన్నిధిసాలోక్యం

సామీప్యం హస్తమస్తకం దీక్షామాత్రేణ సారూప్యం సాయుజ్యం సమరసైక్యతాం॥ యెట్లన గురువుచెంతకు బోవుటయె సాలోక్య మనియు హస్తమస్తక సంయోగమె సామీప్యమనియు త్రివిధదీక్షలు తెలిపినంతనే సారూప్యమనియు సమరసైక్యము గలిగియుండుటె సాయుజ్యమనియు నది ఐక్యమనియు పెద్దలు చెప్పుదురు.

శ్లోకం॥ నీతిశాస్త్రం॥ జన్మదుఃఖం, జరాదుఃఖం, జాయాదుఃఖం, పునః పునః సంసారసాగరందుఃఖం, తస్మాత్ జాగ్రత జాగ్రతః॥ పుట్టుకయును ముదిమియును భార్యయును దుఃఖములకు కారణములని గుర్తెఱిగి నిత్యానిత్యవస్తువివేకము కలిగి సంసారసాగరమును దాటుటకు మార్గమును పెద్దలవలన దెలిసికొనజాలక కపటసన్యాసులు తనభార్యలను వదలి పరదారపరధనములను గ్రహింపగోరి తనలోని కపటమును దెలియనీయక తిరుగుచుండగ వారిని జూచి నిరాశకులుగదా యని పూజించుదురు. గురివిందగింజ దానిముక్కునందు నలుపుగలిగి యుండురీతిని కపటసన్యాసులు వెలుపలికి యోగ్యులవలెనే కనబడుదురు. సహజామనస్క రాజయోగులును బ్రహ్మనిష్ఠాగరిష్ఠులును నగు పెద్దలు దొరకుటకు దుర్లభము. అట్టిపెద్దలు లభించినను శిష్యునియొక్కయనేక జన్మములయందు చేసిన పాపమువలన కపటసన్యాసులుగానే గనబడుదురు. అనేక జన్మార్జితపుణ్యమువలననే నిజమైన పెద్దలని తెలియగలరు. కోతికి కుంకాయదొరికినను మధురమును గ్రహించలేదు. షండుండు రంభ సరసనుండినను రతిక్రీడసుఖమును దెలసికొనజాలడు. ఆవు చంటికి పిడుదులు కప్పియుండి రక్తమును పీల్చును గాని క్షీరమునుత్రాగి మధురమును గ్రహించలేవు. అట్లె పెద్దలసాన్నిధ్యమం దుండినను శిష్యుడు పాపకూపారమున బడియుండుటవలన వ్యక్తి గలుగదు. కావున కపటసన్యాసులు గురువులు సంసారమునందుయుండు యుపద్రములకు నోర్వలేకుండుటచేత సన్యసించును గావున యిట్టి కపటసన్యాసివేషములు వేసి—భజగోవిందశ్లోకం॥ జటులోముండీ లుంచితకేశః కాషాయాంబర బహుకృతవేషః వుదరనిమిత్తో బహుకృతవేషః భజగోవిందం మూఢమతే॥ యనునట్లు వుదరనిమిత్తమై కర్మబద్ధులై యనేకవేషములువేసి తలలు బోడులైతే తలపులు బోడులా యన గావున ముక్తిని బొందనేరరు. క్షీణె పుణ్యే మర్త్యలోకే విశంస్తి॥ యను న్యాయముచొప్పున భూలోకమునకు వచ్చి స్వప్రయత్నమువలన మోక్షాపేక్షగలవాడు ఆజన్మమందు

గాని మరియొక్క జన్మమందుగాని మోక్షము జేగువ జేరునంతకు నట్లు గావున ఈనరజన్మమునందు ధీనిధియైన మేధావి బ్రహ్మవేత్త యీజన్మమునందే విదేహకైవల్యమోక్షసామ్రాజ్యము నొందగలడు. కావున అట్టివారు మనోలయము, స్వరూపలయము, అరూపలయము, మూడువిధములు అనగ మనస్సు మారుతము దృక్కులు మూడున్ను లయమునొందినవారే జీవన్ముక్తులు. వీరు దగ్ధపటలన్యాయముగ స్వరూపలయము నొంది అరూపలయము నొంది మనోలయమునొంది వారు యెవరనగ స్వరూపలయము మనోలయము నొందినవారు జీవన్ముక్తులు అరూపలయము నొందినవారు విదేహముక్తులు మనోలయము నొందినవారు చిత్తవిశ్రాంతిగలవారు. కావున వీరలే ఆగామి సంచిత ప్రారబ్ధనాశనములు గలవారు వీరలే శృతి॥ అగ్నిదగ్ధం యథాబీజం దగ్ధస్యదహనంనాస్తి పక్వస్యపచనంయథా జ్ఞానాగ్ని దగ్ధదేహస్యనచ శ్రాద్ధం నచక్రియః' అగ్నిచేత తగలబడిన బీజమునెన్నటికి మొక్కమొలవదు. తగలబడినవస్తువ తిరిగి తగలబడునా, వుడికిఅన్నము తిరిగి పచనమగునా? ఆలాగుననే జ్ఞానాగ్నిచేత తగలబడిన దగ్ధశరీరం లింగదేహం తిరిగి జన్మమునకు రావు. కాబట్టి నిర్గుణోపాసనచేయు మహాత్ములు వీరాసనమునందుండి చేతులు తొడలమీద నుంచుకొని నేత్రంబులు మూసుకొని అహం.బ్రహ్మాస్మి॥ యను న్యాయముచొప్పున పరబ్రహ్మస్వరూపమే తానని నిర్వికల్పనిష్ఠగలిగియుండి స్థూలసూక్ష్మకారణశరీరములు తాను గాననియు పంచప్రాణములు వుపవాయువులు తాను గాననియు పదునాలుగింద్రియములు తానుగానని నేతి నేతీతి నేపీతి శేషితం పూర్ణముచ్యతే। యని యిత్యాదిశృతులు చెప్పుచున్నవి. కావున సర్వేంద్రియములు తానుగానని సర్వేంద్రియములకు తాను సాక్షియై తాను సాక్షిత్వమును వృత్తియె గనుక పరబ్రహ్మరూపమే తాననియు సర్వదా బ్రహ్మనిష్ఠయందే యుండుట యిట్లు నిర్గుణోపాసనజేయుచున్న ఆత్మజ్యోతి దర్శన మిచ్చును. సత్యజ్ఞానానంద నిత్యనిర్మలాఖండ స్వరూపమగు పరబ్రహ్మమే తాననెడి నిశ్చయము స్వానుభవేద్యమగుదాక సర్వకాల సర్వావస్థలయందు ప్రారబ్ధనాశనపర్యంతము దేహావ్యవసాన పర్యంతము నిర్వికల్ప బ్రహ్మనిష్ఠగలిగియుండుటె నిర్గుణోపాసన గావున తాను విలక్షణుడ ననెడు వృత్తియున్ను లేక తానే పరబ్రహ్మస్వరూపమై తాను తానై యుండుట ననుభవమువలననే తెలిసికొననగును. కావున శృతి। యతోవాచో నివర్తంతె అప్రా

ష్యమనసాసహ॥ మనస్సుతోగూడ పరబ్రహ్మమునందే మనస్సును మగ్నము చేసియుంచుట మనస్సు పరబ్రహ్మమును జూడనేరదు గాని పరబ్రహ్మముం దైక్యమగును అనగ పరబ్రహ్మమే తానగును. సర్వకాలసర్వావస్థలయందును సత్యమై నిర్మలమై శ్రేష్ఠమై సచ్చిదానందస్వరూపమగునదియును పెద్దలచేత తెలియదగినదియు అవాఙ్మానసగోచరంబునగు పరబ్రహ్మము తెలియునో నట్టి ప్రదేశమే యుపదేశము ఏకాంతస్థలము నని చెప్పుదు గావున ప్రపంచవ్యవహారమందువలె గాలనియమములు లేక యఖండముగా బ్రకాశించు పరబ్రహ్మమే కాలమందు లేకపోలేదు. కావున పరబ్రహ్మస్వరూపము తానై యుండుట షడ్వికారములులేని పరబ్రహ్మమును అపరోక్షజ్ఞానదృష్టిచేత జూచి దానియం దైక్యమైనతోడనే తాను తానై యుండును. సముద్రమునందు సమస్త నదులు మురుగుకాల్వలు మొదలుగున వన్నియు గలసి యభేదముగ నున్నట్లు బ్రహ్మానందమనే సముద్రమునందు నింద్రియములు వాని విషయములు షడ్వర్గములు మొదలుగాగలవన్నియు జేరి వానిరూపములం బాసి పరబ్రహ్మముం దైక్యమగుచున్నవి. అప్పుడు స్థూలసూక్ష్మకారణ మహాకారణములనెడి శరీరభేదములు లేక రూపనామక్రియారహితమైన పరబ్రహ్మము అంతట నిండియుండును. కావున నాకు గోచరించినంతవరకు వ్రాసితిని. బుద్ధిమంతులగువారు మీదుమిక్కిలిగా నూహింపవచ్చును.

యజ్ఞవరాహగీత॥ ఇదం సర్వం దేహాదియథా అనృతం జాయతే తథాహి॥ శుద్ధాద్వైతం పరాత్పరం బ్రహ్మ సంవేత్తి భాష్యే॥ చెప్పుచున్నది. భావార్థః॥ ఇదం- ఈ, సర్వం- సమస్తమైన, దేహాది- దేహము మొదలైన, సమస్తపదార్థసముదాయమును, యథా- యెప్పుడు, అనృతం- అబద్ధమని, జాయతే- తెలుసుకొనుచున్నారో, తథా- అప్పుడు, హి-అందువలనను, శుద్ధాద్వైతం-పరిశుద్ధమైనదియు, అద్వితీయంబును పరాత్పరం మిక్కిలి యుత్కృష్టమైన, బ్రహ్మ- బ్రహ్మస్వరూపమును, సంవేత్తి- చక్కగ నెరుగబడును, నెరుగతగినదియు, ఈదేహము మొదలగు సమస్తములైనపదార్థములంతయు నబద్ధమని యెవ్వడెరుగుచున్నాడో అతడు పరిశుద్ధుండును, పరాత్పరుండైన బ్రహ్మస్వరూపమును- జక్కగ నెరుంగుచున్నాడు- ఈసమస్తమైన ప్రపంచాకారము ఆకారములేని పరబ్రహ్మముగా నెరుగుము. ఈప్రపంచమంతయు నాకృతిగలిగియుండగ ఆకారములేని పరమాత్మయనుటచే జగము మాయాకల్పితము. శ్రుతి।

అనాత్మదృష్టే అవివేకనిద్రా అహంమమ స్వప్నగతింగతోహం॥ అనునట్లు అనాత్మదృష్టిచేత జూడబడిన తోచబడిన స్వప్నముతోచినట్లుగ యీ స్వప్న ప్రపంచము కానంబడు. ఆకారముతోడం గూడిన పదార్థములు యెల్లయు యనిత్యము. నిరాకారుడైన ఆత్మారామపరబ్రహ్మము ఒక్కటియే యనిత్యము. సమస్తప్రపంచము వికారములేని పరమాత్మగా తెలిసికొనుము అనగా ప్రపంచమునందలి వికారములన్నియు పరిశుభ్రమైన దేహము గల పరమాత్మగా ఆత్మారామపరబ్రహ్మముగ అంతరాత్మగ నెరుగుము. అనగ, చరాచరప్రపంచము యావత్తు మలినరూపములుగానున్నవి. కాబట్టి మలినములేక శరీరముకలుగదు గావున, యిచ్ఛామాత్రప్రభుస్సృష్టిః అవ్యక్తః బ్రహ్మణోరవ్యక్తః॥ గావున శరీరములు అనిత్యము అశరీరం. శరీరము లేనిపరమాత్మ నిత్యము సమస్తప్రపంచము పరమాత్మస్వరూపమైయున్నది. కేవలము ఆత్మారామబ్రహ్మము నిత్యమంగళ ప్రజ్ఞస్వరూపంబైన పరమాత్మ యని యెరుగవలయునని అష్టదశపురాణములు శ్రుతి స్మృత్యుపనిషత్సారములు ఘోషించుచున్నవని బల్కెను.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

పంచముఖయోగము.

శృంగిమహాఋషి వీరసేనమహారాజునకు పంచముఖయోగము బోధించుట సద్యోజాతమనగ : —

1. సద్యోజాతముఖం — రక్తవర్ణమైన పృథివిహంశ జ్ఞానశక్తి
2. వామదేవముఖం — శ్వేతవర్ణమైన అపహంశ ఇచ్ఛాశక్తి
3. అఘోరముఖం — కృష్ణవర్ణమైన తేజోహంశ క్రియాశక్తి
4. తత్పురుషముఖం — నీలవర్ణమైన వాయువహంశ ఆదిశక్తి
౫. ఈశాన్యముఖం — సునీలవర్ణమైన ఆకాశహంశ పరాశక్తి

ఈపంచముఖములున్ను మహాశక్తియొక్క - హంశములు. ఈపంచముఖములు పంచశక్తులకు ముఖములు జ్ఞానశక్తి ఇఛ్ఛాశక్తి. ఆదిశక్తి పరాశక్తి అపరాశక్తి పంచశక్తి పరేనిత్యం మహాపతక నాశనం యీపంచశక్తులు పరబ్రహ్మ స్వరూపమైన విరాట్టుస్వరూపమునందు రక్త శ్వేత కృష్ణ నీలసునీలములతో గూడిన పంచభూతములతోగూడి ఆవరణవిక్షేప శక్తియైన- జ్యోతిర్మయాకారంబైన- మహాశక్తి త్రిగుణాత్మికమైన మూల ప్రకృతి- యీమూలజ్ఞప్తి కళామాత్రశరీరంబనే అనాదిమూలప్రకృతి- మూలాభావం ఇదంజ్ఞాతుంనశరీరం॥ బనె. మాయాశబలితబ్రహ్మం- ఆవరణ విక్షేపశక్తియై-యనేకరూపనామాదికప్రపంచంబైన పరమాత్మయందు శృతి॥ రజ్జుర్ సర్పభ్రాంతివత్ తత్సర్వంజగత్॥ త్రాటియందు-సర్పము ఆరోపణవలె- పరబ్రహ్మమైన తనయందు ఆరోపింపబడినది- అట్టిమూలజ్ఞప్తి కళామాత్ర శరీరమనే ప్రజ్ఞానం సనాతనమై అనాదియై ఆదిమధ్యాంతములులేనిదై ఆది మధ్యాంతములుగలదై మూలాభావమై పరబ్రహ్మ సన్నిధాన బలమున అధో రేతోస్కలుడైన పంచవింశతి 25 దోవాడైన సునీలమైన హంసయనే మన స్సనేబిందువనేక కళ-జీవకళాస్వరూపమై శృతి॥ ఇఛ్ఛామాత్ర ప్రభుసృష్టిః॥

అనునార్యోక్తివలన- గుణసామ్యావస్థతోఁగూడి- అవరణవిక్షేపశక్తి యనే వృక్షముసర్వేంద్రియసమన్వితమైన దేహమనే- వేదవృక్షం- వటవృక్షం- అనగ, అశ్వత్థమనేవృక్షం- నారాయణవృక్షం- అనగ, శ్రీమన్నారాయణుడైన పరమాత్మయొక్క- హంశమైన తదాకారమైన వృక్షం- వేదః- అనగ తెలివి ప్రజ్ఞానస్వరూపం- బ్రహ్మకళ జీవజ్యోతి- కళామాత్రం-శరీరంబైన అశ్వత్థనారాయణవృక్షం- శృతి॥ బిందుబీజం తథావృక్షం శాఖాపల్లవ వ్యవస్థితం పుష్పంఅస్థి ఫలం అస్థి-సంపూర్ణం వృక్ష రుచ్యతే॥ అని జీవబిందుకళాస్వరూపం- తథా ఆప్రకారమె ఆబిజమందు యున్నశక్తి- వృక్షమయ్యే శక్తి అనగా- శరీరమైయ్యేశక్తియే ఆదిశక్తి- ఆవరణవిక్షేపశక్తియై- కొమ్మలు ఆకులు పుష్పములు ఫలములు మొదలైనవన్నింటితో- సంపూర్ణముగా యీశరీరమనే వేదవృక్షం- సర్వేంద్రియ సమన్వితమై- సంపూర్ణముగా ఈ అశ్వత్థము- ఆవరణవిక్షేపరూపమై పరిశుద్ధమైన- ఆత్మస్వరూపమై- జీవాత్మస్వరూపమై- యెరుకయనే జ్ఞానస్వరూపమై- స్థూల సూక్ష్మ కారణదేహములు అవస్థాత్రయమునందు కాలచక్రం సృష్టిస్థితిలయకారణంబై- ఆహారనిద్రభయమైథునములకులోనై-దారేషణ ధనేషణ పుత్రేషణములయందు కామక్రోధలోభమోహమదమాత్సర్యములతోఁగూడి- వ్యవహారికకించిజ్ఞుండైన కార్యోపాధియైన వ్యవహారకజీవుడైయున్న యీవృక్ష మునకుమూలం- అభావం తనకుతానెమూలం తనకుమూలం పరబ్రహ్మమె గావున, యీవృక్షం భగవద్గీత ఊర్ధ్వమూల మధఃశాఖః మశ్వత్థం ప్రాహురవ్యయం- ఛందాంసియస్యపర్ణాని- యస్తంవేద, సవేదవిత్॥ ఇత్యాదిగీతాశాస్త్రము చెప్పుచున్నవి- భావార్థం మొదలు మీదుగను- కొనలుక్రిందుగను- మొలచియున్నది- అశ్వత్థమనే, నారాయణవృక్షః చతుర్వేదములు శాఖలుగాను- ఆచతుర్వేదములయందు పుష్పములు- ఆకులు- పిందెలు- కాయలు- మొదలైనవియు విణములు- యీవేదవృక్షం- 25 దుతత్వములు పంచభూతములు 5 జ్ఞానేంద్రియములు 5 పంచప్రాణములు 5 పంచకోశములు 5 అంతఃకరచతుష్టయం 4 యియిరవైనాలుగు తత్వములచేతను- జ్ఞాతయనె పురుష కూడాకలుసుకొని వేదవృక్షమైనది. ఇదే- క్షేత్రక్షేత్రజ్ఞద్వయం అధశ్చమూలం- అధోముఖమే మూలం- శృతి॥ పద్మకోశః ప్రతీకాశం- హృదయం చాప్యధోముఖం- గీతాభాష్యః నాభికమల మధ్యేజ్యోతిరానందరూపః॥ అధశ్చ- అధోముఖముగ-

మూలం వృక్షమూలం పద్మకోశం- నాభికమల మధ్యమందు తామరమొగ్గ వలె నాభికమలం అధోముఖమంగనున్నది. ఆనాభికమలం చివళ్లు దిగువు గాను- మొదలుపైగానున్నది. వూర్ధ్వమూల అధఃశ్శా- అశ్వర్ధం- ప్రాహు అవ్యయం- ఛందాంశి యస్య- పర్నాని యస్తం వేదసవేదవిత్- మొదలు మీదుగ- తలలుక్రిందుగ మొలచియున్నది. వృక్షముమోదములో- హృదయాకాశమధ్యమందు- మింటిమీదను ఆకాశం అనగ- శిరస్సుయందున అనగ- హృదయాకాశమద్యమందు- శృతి॥ హృదయకమల మధ్యే సూర్యాబింబాసరూపం భృగియవిదళమధ్యే హంసమార్గానరూపం సకలమిదమయం స్థూలసూక్ష్మాదిరూపం సహాతరపరం బ్రిహ్మా మార్గాన రూపం భావార్థం॥ హృదయకమధ్యమందు వూర్ధకుండలీమార్గం అనగ - వూర్ధ్వభాగమందు యీవృక్షమునందు - తన్మధ్యే జ్యోతిరానందరూపం- భ్రూమధ్యస్థానమందు జ్యోతిర్మయాకారంగా - స్వయంప్రకాశమానంబై- తానుతానైనవేదపరమపురుషుడు అనగ - పరమాత్మ ప్రకాశించుచున్నాడు. ఆహృదయాకాశమధ్యమందు కోటిసూర్యప్రకాశమానంబై - కోటిచంద్రతేజోతుయాకారమై- తనమనస్సు ఏకముఖముచేసి త్రికూటమందు అంతరదృష్టి నిలచి- అక్కడ ఆత్మ స్వప్రకాశుడై యున్నాడు. ఆపరబ్రిహ్మా కళాస్వరూపుడైన పరమాత్మ అధోముఖవ్యాప్తియై జఠరగర్భమందు జీవబిందుకళాస్వరూపుడై- యీ అశ్వర్థమనె ఆవరణ విక్షేపరూపమనే నారాయవృక్షంబనే యీశరీరమందు భృగియ విదళమధ్యే హంసమార్గానరూపం యిడపింగళానాడులయందు- హంస- సోహం- హంసోహంబని వుచ్ఛ్వాసనిశ్వాసరూపమై- భ్రూమధ్యస్థానమునందు మొదలై మూలాధారంవరకు అధోముఖమై- మూలాధారం మొదలు- భ్రూమధ్యస్థానంవరకు వూర్ధ్వభాగమై- మొదలై ఉన్నది. యీవేదవృక్షం- గుణసామ్యావస్థచేతనున్ను అంతఃకరణవృత్తులచేతనున్ను- యీగుణత్రియములచేతను- అరిషడ్వర్గములచేతనున్ను - సర్వవిషయములయందు- సర్వకార్యకారణములయందు- కర్మజన్మముకు కారణమై- మానుష్యజన్మమనే శరీరమనే వేదవృక్షమె విశ్వరూపమైనది. పిండోత్పత్తికి కారణంబైనది- మొదలు మీదుగను పురుషునియొక్క వూర్ధ్వరేతస్సు రేతోస్కలనాదులచేతను జఠరగర్భమందు అధోముఖమై స్త్రీలజఠమందు బిందురూపముగ ప్రవేశించి వేదవృక్షమనే శరీరమైనది. ఇది యో

నిశాటముద్వారా మొదలుమీదుగ తలముందు కాళ్లు వెనుకకు నాఖ్రికార ముగ సృష్టియయ్యెను. ఆత్మనివాసస్థానం శృతి॥ సర్వేంద్రియాణాంనైనం ప్రధానం సర్వశ్యగాత్రస్య శిరః ప్రధానం॥ అని యిత్యాదిశృత్యర్థతః॥ శిరస్సు సహస్రారం ఆమధ్య త్రినేత్రం ఆమధ్య పరమాత్మప్రకాశించుచున్నాడు గావున- శృతి॥ తస్యాశిఖాయామధ్యే- పరమాత్మేవ్యవస్థితం॥ ఇత్యాది శృత్యర్థతః॥ ఆమేరుశిఖరాగ్రమందు పరమాత్మ నివాసంగాయున్నాడు గావున- వూర్ధ్వమూలం అధఃశాఖః॥ అశ్వత్థం ప్రాహంరవ్యయం॥ పరమాత్మ- మేరు శిఖరాగ్రమధ్యహృదయాకాశమందు వుండునని వేద వేదాంత సూత్రభాష్యములు చెప్పుచున్నవి. కావున యీవృక్షం తలక్రిందుగను కాళ్ళు పైకిన్ని మొలచియున్నది. ఈవేదవృక్షము విశ్వరూపమైన జీవస్వరూపము జగద్రూపం తత్పోద్వయం బైన జీవాత్మ సూత్రభాష్యః॥ త్వా ఏకః సకలః భవతి ప్రత్యక్షంవా పరోక్షంవా ఆత్మానం వ్యాప్యవ్యాపకవినిర్ముక్తః కథం భవతి॥ ఇతి సూత్రభాష్యః॥ భావార్థః॥ వ్యాప్యవ్యాపకవినిర్ముక్తం- వ్యాపించెడుదిన్ని వ్యాపింపదగినదిన్ని వ్యాపించునదియైనది, త్వం- నీవు, ఏకః- ఒక్కడవును, సకలః- సమస్తస్వరూపుడును, భవతి- అది అగుదువేని, ప్రత్యక్షంవా- నాప్రతిబాధ ప్రత్యక్షమైన, పరోక్షంవా- పరోక్షమనిగాని, ఆత్మానం- పరమాత్మను, కథం- యెట్లు, గీతాభాష్యః॥ అద్వైతం కేచదిచ్ఛంతి ద్వైతమిచ్ఛంతిచాపరే సమతత్వం నవిందంతి ద్వైతాద్వైతవివర్జితః ఇత్యాది సూత్రభాష్యః॥ ఉచ్యతే- చెప్పబడుచున్నది.

భావార్థః॥ కేచిత్-కొందరు, అద్వైతం-అద్వైతమతమును, ఇచ్ఛంతి కోరుచున్నారు, అపరే-ఇతరులు అనగ మరికొందరు, ద్వైతం-ద్వైతమతమును, ఇచ్ఛంతిచ-కోరుచున్నారు, ద్వైతాద్వైతవివర్జితః-ద్వైతాద్వైతములచేత విడువబడిన, సమం-భేదములేనిదై, తత్వం-పరమాత్మను, వదంతి-యెరుంగుము అనగ నిచ్చట రామానుజాచార్యాది- ప్రభువులచేత నేర్పరుపబడిన విశిష్టాద్వైతమతము- అనగ జీవాత్మకును పరమాత్మకును భేదముగలదనియు జీవాత్మ జప పూజాధ్యాన కీర్తనాదులచేత భక్తిమార్గము నవలంబించి పరమాత్మను సంతుష్టిగావించిన- ఆపరమాత్మ కరుణాసముద్రుడుగావున జీవాత్మను తనయందే లీనంబు జేసికొనును. ఇది విశిష్టాద్వైతమతాభిప్రాయము. అప్పుడు జీవాత్మ పరమాత్మ యందే కలిసిపోవును. ఇందునుబట్టి ప్రపంచముగూడ- సత్యముగానే గనబ

డును. ఇంకయు ననేకములైన భిద్రములు యీమతమునందుండును నవియెల్ల ను యిచ్చట నావశ్యకముగాదు గావున నవియెల్ల వ్రాయుటకు గ్రంథబాహుళ్యమునకు క్లుప్తపరచనైనది.

గద్య.

ఇది శ్రీభీమపురంజన నిగమాగోచర గురువర కరుణాకటాక్ష వీక్షణాయత్త
చిత్త చైతన్య జగజ్జేగీయమానప్రకర్షితాత్మితనై సచ్చిదానంద గుణ
గణాతీత వేదవేదాంగ మంత్రయంత్రార్థ శ్రీమద్గురు పాదుకా పూ
ర్ణదీక్ష పక్షుదక్షత్వ శుద్ధనిర్గుణ నిజబోధపరాయణాపారీణ పా
రాయణాధురీణ అజ్జరపు సూర్యనారాయణాఖ్య విరాజ
మానప్రభాసిత ప్రజ్ఞాప్రకర్షిత ప్రబోధితనై వేమూరి
వంశపయః పారావార సుధాకరస్య కౌండిన్యస
గోత్ర వీరయ భాగమాంబా గర్భకోష్ఠ జనిత
హరితసగోత్ర సౌభాగ్యవతీ సామ్రాజ్య
భోజ్యవిద్యాపాసనావరప్రసాదకవనా
కవిత కాట్రావులపల్లి సూర్యనారా
యణ యోగినీప్రణీతంబగు శ్రీ
మహాఋషినిఘంటితయో
గశాస్త్ర బ్రహ్మవిద్యా
యాం తత్త్వోపదేశం
బునకు మఃఖ్యకా
రణాః పంచముఖ
యోగము
నవమప్రకరణము
సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటితె
ంవెహాగ శాస్త్రము.

దశమప్రకరణము.

లక్షణత్రియయోగము.

—। దూర్వాసమహాఋషి కళావతికి లక్షణత్రయయోగము బోధించుట. ।—

లక్షణత్రియమనగా జహార్లక్షణ అజహార్లక్షణ జహాదహార్లక్షణ మని మూడువిధములు. జహార్లక్షణమనగ పుట్టినలక్షణము జీవునిలక్షణము అవిద్య లక్షణం యిందుకు దృష్టాంతః—గంగాయాంఘోషః ప్రతివసతి॥ అనగా గంగయం దు గ్రామంలోవున్న ధ్వని యక్కడనుంచి యిందున దోచుచున్నది. ఈగం గకు వద్దున నొకగ్రామముగలదు. దానిధ్వని యిందున గలిగియున్నట్టువలెఁ ఆ విమర్శబుద్ధి కలవడములో కూర్చున్నవానికి తోచుచున్నది. ఇది దృష్టాంతంవా చ్యార్థం. ఇక ననుభవార్థం గంగయనగా సాక్షిస్వరూపమై సచ్చిదానందరూప మై అతీతమై ప్రత్యగాత్మనే చైతన్యమనుట, గ్రామమనగా, ఉపాధిత్రియమన గా చతుర్ వింశతికమైన పంచకోశమై అనృతజడదుఃఖాత్మకమైనది. పడవ అనగా లింగదేహమై అవిద్యయైన అజ్ఞానమిది. పడవలోవాడు ప్రతిబింబచైత న్యరూపులైన గుణత్రియ అహంకారరూపుడై కించజ్ఞత్వ గుణవిశిష్టుడైనవాడు యీనాలుగింటిని గురుమూలముగా దెలిసి యిందులో అహంకారుడు పడవను పోగొట్టుకొని గ్రామమునువిడిచి జ్ఞానమనే నేత్రముగలిగిన నేను అనేదాన్ని శూన్యముచేసుకొని మనోబ్రహ్మేతి అని గంగయనేసాక్షియైన ప్రత్యగాత్మగా వుండుటఁ జహార్లక్షణ మనుభావార్థం ఆజహార్లక్షణమనగా పుట్టనిలక్షణం। ఈశ్వరలక్షణం మాయాలక్షణం యిందుకు దృష్టాంత శోణాంధువతి అనగ నడవనిది. మహాత్వరగానడుస్తూవున్నదనే ప్రతీతికలదు అసివారించితె వాయు వేగమున, నిమ్నోన్నతభావమున వుదకమే నడచెను గాని ఎడిచిననడవలేదు. నడవనిదినడిచెనని యెట్లాతోచెనంటె తోవతప్పి చిక్కుపడియున్న ఆవిమర్శ తెలివిగలవానికి తోచుచున్నది. ఇది దృష్టాంతవాచ్యార్థం॥

ఇకననుభవార్థం అనగా పూర్ణమై సచ్చిదానందమై వేదాతీతమై భూతలక్షణమై పరమాత్మయైన తానే చైతన్యమనుట వుదకమనగా సమిష్టి శరీరత్రియమైన చతుర్వింశత్యధిదేవతాత్మకమై జ్ఞానశక్తి నడిచెతోవలోవారు అనగా, ప్రతిబింబచైతన్య స్వరూపుడైన గుణత్రియమహదహంకారుడై సర్వజ్ఞతగుణవిశిష్టుడైనవాడు యీనలుగురిమూలముగ దెలిసి యింకు వ్యష్టియంకు ప్రత్యగాత్మయైన యిందులో వ్యష్టియైన ప్రత్యగాత్మయై వున్న సాక్షిచైతన్యానకు ఆధారమైన బింబచైతన్య మనతగిన మహదహంకారుడు తోవను దెలసి తొలగించుకొని వుదకగమనమును లేకచేసుకొని విజ్ఞానమనే అతీతదృక్కు గలిగి నేను నేననే మహామాయను సర్వసూన్యము చేసుకుని సత్యజ్ఞానమనంతర బ్రహ్మేతి అనిపూర్ణమైన పరమాత్మగావుండుట అజహల్లక్షణం అనుభవార్థం జహదహల్లక్షణమనగ పుట్టిపుట్టని లక్షణం గురులక్షణం పరమాత్మలక్షణం అనగ యిందుకు దృష్టాంతం తేజోబిందూపనిషత్॥ ఛత్రిసంయుక్తజనసమాయాస్మృతి॥ అనగ జనముగొడుగు లేక నడుస్తూవున్నప్పటికిన్ని ఒకడు ధరించినందున సర్వము ధరించినది అనివిచారించితే గొడుగధరించినవానియందె గొడుగున్నదని దానివల్ల రాబడె ఆనందమునున్నది. తద్వ్యతిరిక్తజనమందు ఆరెందున్ను లేనట్టు తోచుచున్నది. ఈరీతివుండగా జనము ఛత్రిము జనసంయుక్తమని యెట్లుతోచెనంటె దూరదేశమందు వెనుకబడినట్టి యిప్పుడు ఛత్రిధారణచాయనట్టి అవిమర్శాబుద్ధి కలిగినవాడికి తోచుచున్నది. ఇదిదృష్టాంతవాచ్యార్థం యిక అనుభవార్థం ఛత్రిమనగ పూర్ణ రహితమైన సర్వసూన్యమై లక్షణలక్ష్యరహితమై అద్వైతమైన కేవలాత్మ ధరించినవాడు అనగా ప్రకృతిద్వయదోషరహితుడై అహంకారరహితుడై భ్రాంతిరహితుడైన గురువుఅనుట దూరదేశమనగా మూలమాయయైన సర్వకార్యకారణరూపియైన ముక్తరూపిణియైన జీవేశ్వరాది చైతన్యులకు ఆధారరూపిణి అను వెనుకబడియున్నవాడు అనగ సప్తావరణబద్ధుడై అజ్ఞానమాత్రుండై అహంకారకుడై మోక్షేచ్ఛగలశిష్యుడు యీనలుగురుని గురుమూలముగా తెలిసి ఇందులో పూర్ణమైన బింబమైన చైతన్యమునే నిరహంకారుడు దూరదేశమునువిడచిమహదహంకారమును పోగొట్టుకొని గొడుగువేసుకొనిన దానిని గలుసుకొని శిష్యులనే వాదులమై దృక్కులకు దృక్కుయైన దృక్కుకాని దృక్కుకలిగిన మేవైమానసభూతె అనుశ్రుతి॥ అనిగొడుగు ధరించితే ధరించని జనమున్ను వ్యతిరిక్తముగాలేదు. అప్పు

డంతా తనవలెనే ఏకవిధమున శాంతమైన నిర్వాసనమానమై తానుపోయిన తానే మహాశ్చర్యముపున్నది. ఈలక్షణం గురుస్వానుభవంబునదెలిసి నిశ్చయారూఢుడై తన్ను తానుండ చూచుకునేది ఇదిలక్షణత్రియవిమర్శ॥ మాయఅనగా అవిద్యామాయ. ఇవి వొకవిధమూ రెండువిధములా రెండు విధములు. అనగా అవిద్యలో అవిద్య. అవిద్యలో విద్య యితను యవరుషురుడు రెండుమాయలకు ఏమి ఆయివున్నాడు. ఆధారుడైయున్నాడు. యీరెంటికిఅలను ఏమి అయివున్నాడు సాక్షి అయివున్నాడు. ఈరెంటిచేతను అతనికి ఏమివచ్చినది. జీవుడనే నామము ఒకటినుంచి మూడునామములు. ఏరీతున వచ్చినవి. సూక్ష్మకారణ మహాకారణములు ఒకటిలో నొకటి అంతర్భూతమై యున్నందున యీప్రత్యగాత్మ యెక్కడయున్నది. ఇతనికి మూలమేమి సమిష్టిలో ప్రతిబింబము ఆబింబము ఏమిటైయున్నది. వ్యష్టిమహాకారణదేహమున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యములున్నవి. వ్యష్టిమహాకారణదేహ మహాజ్యోతిర్మయాకారమైన ఆకాశమందు ప్రణవస్వరూపముగ నున్నది. ఇది జడమూ అజడమూ జడము. ఇది స్వజాతా విజాతియూ విజాతియందు నవి జాతి సమిష్టియైన ఈశ్వరదేహమందున వ్యష్టిమహాకారణదేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి కలిగిన సత్తామైన శుద్ధసత్వగుణమైన పరిశుద్ధాత్మ చైతన్యమును కప్పుకొనియుండడము ఆతదాత్మయనుట కార్యకారణములనే ద్వయముగలదు. కారణమనగ వ్యష్టిమహాకారణదేహమందు ప్రతిబింబించిన ప్రత్యగాత్మనే చైతన్యమనుట కార్యమనగా హిరణ్మయకోశస్వరూపమైన వ్యష్టిమహాకారణమనుట క్రియఅనగా వ్యష్టిమహాకారణదేహమందు ప్రతిఫలించినప్రతిబింబచైతన్యమునుంచికలిగినసత్తామైన తెలివియనుటఆప్రత్యగాత్మయనేచైతన్యము ఏమిఅయివున్నది. వ్యష్టికారణదేహమందుప్రతిబింబించినప్రతిబింబచైతన్యమైయున్నది. వ్యష్టికారణదేహమనగా అవిద్యతోగూడిన ఆకాశస్వరూపమైయున్నది. ఇది జడమూ అజడమూ జడము. ఇది స్వజాతా విజాత విజాతియైనందున విజాతివ్యష్టి మహాకారణదేహమందు ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యము ఆదేహమునకు ఏమివచ్చినది సత్తావచ్చినది. ఈదేహము నుంచి ఆచైతన్యమునకు యేమివచ్చినది. కర్మజన్మతాదాత్మయమున్ను ప్రాజ్ఞడనేనామమున్ను తదాత్మయమనగా, వ్యష్టికారణదేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యానుంచి కలిగిన సత్తాఅయిన తమోగుణమైన తెలివి ఆచైత

న్యమును కప్పుకొనియుండుట అనుట కార్యకారణములనే ద్వయంకలదు. కారణమనగా వ్యష్టికారణదేహమందు ప్రతిబింబించిన ప్రాజ్ఞుడనెచైతన్యమనుట, కార్యమనగా అవిద్యాతోఁగూడిన ఆనందస్వరూపమైన వ్యష్టికారణదేహమనుట కర్తకర్మక్రియలనే త్రిపుటికలదు. కర్తఅనగ వ్యష్టికారణదేహమందు ప్రతిబింబించిన ప్రతిబింబచైతన్యమను। కర్మఅనగా, అవిద్యగూడిన అజ్ఞానస్వరూపమైన వ్యష్టికారణదేహమనుట క్రియఅనగా వ్యష్టికారణదేహమందు ప్రతిబింబించిన ప్రతిబింబచైతన్యమునుంచి కలిగినసత్తాఅయిన తెలివిఅనుట ప్రాజ్ఞుడనే చైతన్యం యేమి అయివున్నదివ్యష్టిసూక్ష్మదేహమందు ప్రతిబింబించినచైతన్యమైయున్నది. వ్యష్టిసూక్ష్మదేహమనగా అవిద్యతోఁగూడిన వాయువాగ్ని జలస్వరూపమైయున్నది ఇదిజడమూఅజడమూజడము ఇదిస్వజాతవిజాతవిజాతీయంనవిజాతివ్యష్టికారణదేహమందును వ్యష్టిసూక్ష్మదేహమందును ప్రతిబింబించిన ప్రతిబింబచైతన్యమునుంచి ఆదేహమునకు ఏమివచ్చినది. సత్తా యీదేహమునుంచి ఆచైతన్యానకు యేమివచ్చినది. కర్మజన్మతాదాత్మ్యయమువచ్చినది. తైజసుడనె నామమున్ను తదాత్మ్యయనగా సూక్ష్మదేహమందు ప్రతిబింబించిన చైతన్యానకు కప్పుకొనివుండుట అనుట, కార్యకారణమనే ద్వయంగలదు. కారణమనగ వ్యష్టిసూక్ష్మదేహమందు ప్రతిఫలించిన తైజసుడనే చైతన్యము అనుట కార్యం అనగ అవిద్యతోఁగూడి ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ కోశస్వరూపనవ్యష్టిసూక్ష్మదేహమందు ప్రతిబింబించిన విశ్వుడనే చైతన్యమనుట కర్మఅనగ అవిద్యతో గూడిన అహంకారస్వరూపమైన వ్యష్టిస్థూలదేహమనుటక్రియఅనగా వ్యష్టిస్థూలదేహమందు ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి కలిగినసత్తాఅయిన తెలివిఅనుట ఆప్రత్యగాత్మమైన చైతన్యముయొక్క మాయలో ప్రతిబింబించిన స్వరూపమైయున్నది. అట్లావున్నది అంటిఅంటనట్టున్నది. యీచేసెవ్యాపారములు మాయవా చైతన్యానివామాయవిరెండూకూడినప్పుడు ఆచైతన్యపమైయున్నది. కూడీకూడనప్పుడు శబలబ్రహ్మము, శుద్ధము, అంటె యిందుకు నిజమేమిచైతన్యము చైతన్యమునే ప్రత్యగాత్మ, వాక్యార్థలక్ష్యార్థమైన్న స్వరూపవిధంయేరీతు వాక్యార్థమనగా జీవుడుఅనగా అంతఃకరణ అంతఃకరణప్రతిబింబచైతన్యము తథాధిష్ఠానచైతన్యము అంతఃకరణమనగా అవిద్యతోఁగూడిన ఆకాశమందు ప్రతిఫలించిన విశ్వతైజసప్రాజ్ఞులనే చైతన్యం తదధిష్ఠానచైతన్యంఅనగాః జోతిర్మ

యాకాశమైన ప్రణవమందలివున్న చైతన్యా, యీమూడు కూడితె జీవుడు. ఇది త్వంపదవాచ్యార్థస్వరూపము ప్రత్యగాత్మ అనుట ప్రత్యగాత్మ చిదానందస్వరూపమునకు చెప్పుట ఏరీతి సత్తుచిత్తు ఆనందము, సత్తుఅనగా కాలత్రయాబాధ్యమై తనలో తానిండియుండుట. చిత్తుఅనగా కాలత్రయాబాధ్యమై సర్వప్రకాశమైయుండుట తనలోతానే ప్రకాశిస్తూ స్వయంప్రకాశమానమై వున్నది. ఆనందమనగా కాలత్రయాబాధ్యమై సర్వానందకరమై తనలోతానే ఆనందమై నిరతిశయానందమున్నది అనుట ఆప్రత్యగాత్మ పంచకోశవిలక్షణమనిన్ని చతుర్వింశతితత్వాతీతమనిన్ని, అవస్థాత్రయసాక్షియనిన్ని చెప్పడమేవిధంఅనగా, పంచకోశవిలక్షణమనగా అన్నమయ, ప్రాణమయ, మనోమయవిజ్ఞానమయఆనందమయ కోశములకు విలక్షణమైయుండి తనకు ఆలక్షణముతో పనిలేక తనకు తానే లక్షణమైయున్నందున విలక్షణమను చతుర్వింశతితత్వాతీతమనగా, కర్మేంద్రియ విషజ్ఞానేంద్రియప్రాణాంతఃకరణచతుష్టయముతో సరియైన యిరువదినాలుగు తత్వములకు తాను తత్వమైయుండి తనకు ఆతత్వముతో పనిలేక అభేదతత్వమైయున్నందున తనకు తానేయనుట అవస్థాత్రయసాక్షియనగా జాగ్రతస్వప్నసుషుప్తులనే తనకుతానే సాక్షియైయుండి తనకు ఆసాక్షిత్వము లేక తాను ఆసాక్షియై సాక్షిగావున్నందున సాక్షిఅనుట యీవిధము ననిలిచిన చైతన్యంయెవరు నేను అనగా జ్ఞానమాత్రుణ్ణిఅనగా ఇదివరకు అజ్ఞానమాత్రుణ్ణిఅయివున్నప్పుడు గురుకటాక్షమువల్లను జ్ఞానమాత్రుణ్ణిఅయివున్నాను. యీవిమర్శచేసినది యెవరు జ్ఞానమాత్రుడనైన నేను యిట్లాయీమాయ తెలివిలుకొండూ మాయగాదెలసి చైతన్యమును నిశ్చయించి జ్ఞానమాత్రుణ్ణిఅయిన నేను కేవలంగా చైతన్యమాత్రుణ్ణిఅయి యున్నాను. ఇక్కడ ఐక్యంయెవరికి చైతన్యముతోటి జ్ఞానమాత్రుణ్ణిఅయిన నేను పోయిన తనకు అనుట ఇది సంపూర్ణ. సమిష్టిమహాకారణదేహమనగా జ్యోతిర్మయాకారమందు మహదాకాశమందు ప్రణవస్వరూపమైవున్నది ఇది జడమూ అజడమూ అజడము. ఇదిస్వజాతవిజాత విజాతి యందునమూలమాయలో నున్నది. సమిష్టిమూలకారణదేహమునకు సహజన్యవదాత్మ్యయమున్న సూత్రాత్మయనే నామము వచ్చినది. తాదాత్మ్యయమనగా సమష్టిమహాకారణ దేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి కలిగిన సత్తాఅయిన మహాశుద్ధసత్వగుణమైన ఈశ్వరరూపమైన ప్రజ్ఞానం చైతన్యముడు కప్పుకొనియుండుట కార్యకార

ణము ద్వయుంగలదు. కారణమనగా సమష్టిమహాకారణ దేహమందుం ప్రతిఫలించిన సూత్రాత్మచైతన్యమనుట కార్యమనగా విద్యతోగూడిన పరాపర శక్తిస్వరూపమైన సమష్టిమహాకారణదేహమనుట కర్తకర్మక్రియలనే త్రిపుటి గలది. కర్తఅనగా సమష్టిమహాకారణదేహమనుట క్రియఅనగా సమష్టికారణ దేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి కల్గినసత్తాఅయిన పూర్ణ తెలివిఅనుట సూత్రాత్మయేమైయున్నది సమష్టికారణదేహమందు ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమై యున్నది. సమష్టిసూక్ష్మదేహమనగా విద్యతోగూడిన అఖండవాయువాగ్ని జలస్వరూపమైవున్న, ఇదిజడమూ, అజడమూ, జడము, ఇదిస్వజాత విజాత, విజాతి అయినందున సమష్టికారణదేహమందున సమష్టిసూక్ష్మదేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి సమష్టిసూక్ష్మదేహమునకు ఏమివచ్చింది సత్తా యీదేహమునుంచి ఆచైతన్యమునుంచి సమష్టిసూక్ష్మదేహమునకు ఏమివచ్చింది సత్తా యీదేహమునుంచి ఆచైతన్యమునకు ఏమివచ్చింది కర్మజన్మదాదాత్మయమున్ను, హిరణ్యగర్భుడనే నామమున్ను వచ్చినది తదాత్మయమనగా సమష్టిసూక్ష్మదేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి కలిగిన సత్తాఅయిన మహతత్వగుణమైన విశ్వరూపమైన తెలివిఆచైతన్యమును కప్పుకోయుండుట కార్యకార్యకారణములనేద్వయుంగలదు. కారణమేమనగా సమష్టిసూక్ష్మదేహమందున ప్రతిఫలించిన హిరణ్యగర్భుడనే చైతన్యమనుట కార్యమనగా విద్యగూడినయిశ్చాశక్తి స్వరూపమైన సమష్టిసూక్ష్మదేహమనుట, కర్మక్రియ నేత్రిపుటిగలదు. కర్తఅనగ సమష్టిసూక్ష్మశరీరమందు ఫలించిన హిరణ్యగర్భుడనే చైతన్యము. కర్మఅనగా విద్యతో గూడిన స్థితిశక్తిస్వరూపమైన సమష్టిసూక్ష్మశరీరమందు ప్రతిఫలించిన హిరణ్యగర్భుడనే చైతన్యమునుంచి కల్గిన సత్తాఅయిన పూర్ణతెలివి అనుట హిరణ్యగర్భుడనే చైతన్యమైయున్నది. సమష్టిస్థూలదేహప్రపంచము ప్రతిఫలించిన ప్రతిబింబ చైతన్యమైయున్నది. సమష్టిస్థూలదేహమనగ విద్యతోగూడి అఖండస్వరూపమై యున్నది ఇదిజడమూఅజడమూజడము. ఇదిస్వజాతాదిజాతాదిజాతిఅయినందున సమష్టిస్థూలదేహమందునప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యమునుంచి సమష్టిస్థూలదేహమునకు ఏమివచ్చినది సత్తా యీదేహమునుంచి ఆదేహమునకు యేమి వచ్చినది భ్రాంతి జన్యతాదాత్మయమున్ను విరాట్టు అనేనామమున్నువచ్చినది. తదాత్మఅనగా సమష్టిస్థూలదేహమందున ప్రతిఫలించిన ప్రతిబింబచైతన్యము

నుంచి కల్గినసత్తా మహారజోగుణమైన బ్రహ్మస్వరూపమైన ప్రజ్ఞానం ఆచైతన్యము కప్పుకొనియున్నది. కార్యకారణద్వయం కారణమనగా సమిష్టిస్థూలదేహమందున విరాట్టనే చైతన్యము కార్యమనగా విద్యతోగూడిన క్రియాశక్తిస్వరూపమైన సమిష్టిస్థూలదేహమనుట కర్తకర్మక్రియలనే త్రిపుటిగలదు. కర్తఅనగా సమిష్టిస్థూలదేహమందు ప్రతిఫలించి ప్రతిబింబచైతన్యం. కర్మ అనగా విద్యతోగూడిన ఉత్పత్తిశక్తిస్వరూపమైన సమిష్టిస్థూలదేహమనుట. క్రియ అనగా సమిష్టిస్థూలశరీరమందు ప్రతిఫలించిన ప్రతిబింబచైనమునుంచి కల్గిన సత్తా అయిన పూర్ణ తెలివిఅనుట॥ పరమాత్మనే పరమాత్మనే చైతన్యం యెక్కడయున్నది. మూలమాయ అనగా మూలజ్ఞప్తికళామాత్ర శరీరంలో ప్రతిబింబమైయున్నది. ఎట్లాయున్నది అంటిఅంటనట్లున్నది. ఈచేసీజత్వావ్యాపారములుమాయవా చైతన్యానివా యవిచైతన్య॥ యరుగునాయరుగదు. మాయకుస్వతంత్రమూ లేదు. రెంటికి రెండూలేకుంటే వ్యాపారములు యట్లా అవుతూయున్నవి. చైతన్యంయొక్క సత్తావల్లను అనుట అయితే రూపనామక్రియలు మాయవా చైతన్యానివా మాయవి యీరెండూకూడినప్పుడువమైయున్నది శబలయీశ్వరుడై వున్నది. కూడనప్పుడు యేమయివున్నది. శుద్ధయీశ్వరుడైయున్నది. కూడినప్పుడు శబలము శుద్ధము. అంటే నిజమేమి? చైతన్యమనే పరమాత్మ వాచ్యార్థలక్ష్యార్థమై యున్నవిధం యేరీతున వాచ్యార్థమనగా ఈశ్వరుడు ఆయీశ్వరుడనగా మాయ. మాయాప్రతిబింబచైతన్యం మాయయనగా విద్యతోగూడిన అఖండాకాశస్వరూపమైయున్నది. మాయాప్రతిబింబచైతన్యం అనగా విద్యగూడిన ఆకాశమందు ప్రతిఫలించిన హిరణ్యగర్భవిరాట్టు అవ్యాకృతులనే చైతన్యమనుట తదధిష్ఠానచైతన్యమనగా జ్యోతిర్మయాకారమైన మహదాకాశప్రణవస్వరూపమందు నివశించిన చైతన్యమనుట యీమూడూకూడి ఈశ్వరుడు. ఇది తత్పదవాచార్థం లక్ష్యార్థం. విరాట్టు హిరణ్యగర్భఅవ్యాకృత సూత్రాత్మలనే చైతన్యమునుంచి దేహములయందు కల్గిన బ్రహ్మ విష్ణు చంద్ర ఈశ్వరుడు అనే నాలుగు తెలివిలు ఆచైతన్యమును విడిచి యీదేహములయందు లయమైనప్పుడు ఒక్కచైతన్యం వున్నది. గనుక ఆచైతన్యం తత్పదలక్ష్యార్థం ఇదే పరమాత్మ. సచ్చిదానందస్వరూపమై యున్నదిట్లు. తత్వమసి అనగా త్వంపదం తత్పదం అశిపదం వ్యష్టిసమిష్టికానిది. యీరెండూగాని అపరోక్షం పరోక్షం రెండూకానిది వాచార్థలక్ష్యార్థ భావా

ర్థ జహదహ అజహల్ల జహదహల్లక్షణ మొదట మూడూ విడిచి అనగా తత్వమశి అనుట నాలుగుమూళ్ళు పన్నెండున్ను మొదటి ఆమూడుక్రింద వుండ చూచుకునేది. త్వంపదమనగా వ్యష్టిదేహేంద్రియ విషయబుద్ధి అంతఃకరణవృత్తి సాక్షితోకూడి త్వంపదమనుట త్వంపదం మూడువిధములు. అనగా త్వంపదంలో త్వంపదం త్వంపదంలో తత్పదం త్వపదంలో అసిపదం యి రీతిని అర్థత్రియ లక్షణత్రియాలను చెప్పుకునే తతుమాయాఅవ్యక్త చైతన్యమున్ను త్వం అంతఃకరణవృత్తిచైతన్యమున్ను దానియందుండె తత్పదార్థమందుండి సర్వజ్ఞత్వాదులున్ను త్వం పదార్థలయందుండెషి కించజ్ఞత్వాది ధర్మములున్ను విడనాడి చూచిన రెండూ వకటె అగును.

త్వంపదంలో తత్పదమనగా వ్యష్టిసప్తధాతులైన దేహమనుట త్వంపదములో తత్పదమనగా యింద్రియఅంతఃకరణ బుద్ధివృత్తియై కార్యకారణములను యెరుగుతూ యెరిగింపజేస్తూవున్న ప్రజ్ఞానంఅనుట త్వంపదములో అశిపదం అనగా వ్యష్టిదేహమందు జాగ్రిత, సుషుప్తులను యరుగుతూ యరిగింపజేస్తూవున్న ప్రజ్ఞానమను యెరిగే తెలివి అనుట ఆదేసాక్షి. అదే నేను. అదే జీవుడు. అదే కూటస్థుడు. యీత్రియము యక్కడవున్నది. వ్యష్టి జీవుని యందు. ఈవ్యష్టి జీవుడు యెక్కడ వున్నది. వ్యష్టి దేహమందు యీమూడూకూడి యేమైనది. విడినామములు కల్గి యేడు అర్థములతో కూడు త్వంపదమన బడినది. యీత్వంపదం తిరిగి యేమయినది. వ్యష్టి దేహం తెలివి సాక్షీలు అని త్రివిధములైనవి. యీత్వంపదమునకు పూర్వపీఠిక యీత్రివిధములో ఒకటిసాక్షినివుంచి యిందుకు వేరు అయిన యీరెండు మిడిమాయ తత్పదమనగా సమిష్టిపిపీలికాది బ్రహ్మాండపర్యంతంబైన దేహేంద్రియ అంతఃకరణబుద్ధివృద్ధిపూర్ణముతోకూడుకున్నది అనుట.

ఇది మూడువిధములు. తత్పదంలో త్వంపదం త్వంపదంలోతత్పదం తత్పదంలో అసిపదం యీరీతిని అర్థత్రియలక్షణత్రియాలను చెప్పుకునేది. తత్పదంలో తత్పదం అనగా సమిష్టి పిపీలికాది బ్రహ్మపర్యంతమైన ఇంద్రియవిషయ అంతఃకరణబుద్ధి వృత్తికార్య కారణములను యెరుగుతూ యరిగింప చేస్తూయున్న ప్రజ్ఞాన స్వరూపంబైనది అనుట. తత్పదంలో అసిపదమనగా సమిష్టి పిపీలికాది బ్రహ్మపర్యంతం దేహిమైనదేహమందుజాగ్రితసుషుప్తులందాయర్. జాగ్రిత సుషుప్తులను యరుగుతూయున్న ప్రజ్ఞానము యరిగేలో యరుకమైన

తాను అనుట. ఇదేపూర్ణం ఈశ్వరుడు ఇదే తాను యీత్రయం యెక్కడ వున్నది. సమిష్టిదేహమందునకూడి యేమిఅయివున్నది. అందు నామములు కూడి ఏమిఅర్థములై తత్పదమైయున్నది. ఈ తత్పదం తిరిగి ఏమయివున్నది. సమిష్టి దేహి దేహీపూర్ణములనే మూడువిధములైయున్నది తత్పదమునకు పూర్వపీఠిక యీమూడువిధములలోను ఒకటిపూర్ణమును వుంచి యిందుకు వేరైన రెండూ యేమిటి మాయఅనగా విద్యామాయ ఇది వకవిధమా. రెండువిధములా. రెండు విధములు. అనగా విద్యలో అవిద్య విద్యలోవిద్య. ఇతడె పరమపురుషుడు రెండుమాయలకు ఏమైయున్నాడు ఆధారుడైయున్నాడు. పూర్ణమైయున్నాడు. యీరెంటిచేతను యితనికి ఏమివచ్చినది ఈశ్వరుడనే నామము సమిష్టిస్థూల దేహమునుంచి ఏమివచ్చినది విరాట్టనే నామమువచ్చినది సమిష్టి యెందుకు వచ్చినది. ఏమివచ్చినది హిరణ్యగర్భసూత్రాత్మ అవ్యాకృతులనే నామములు ఒకటినుంచి మూడు యేరీతునవచ్చినవి. సూక్ష్మకారణమహాకారణములు ఒకటిలోవకటి అంతర్భూతమై వున్నదనుట సూత్రాత్మ యెక్కడవున్నది. మాయలో ప్రతిబింబమైయున్నది. ఆబింబము ఏమైయున్నది. సమష్టిమహాకారణ దేహమందు ప్రతిఫలించిన ప్రతిబింబ చైన్యమైయున్నది.

దేహాః యరుకచైతన్యములను మూటిని అనుభవమార్గమున విచారించితె ఒకటిలో నొకటి సంబంధమున్ను స్థాయిన్ని ప్రేరేపకకర్తృత్వమున్ను అనుకూలమున్ను ఉత్పత్తిస్థితిలయములున్ను పృథివిన్ని అభిమానమున్ను లేనట్టి నిశ్చయముగనుక అమూటికి యీ ఎనిమిది ఆరోహణభావన చెప్పేది దేహం యెరుకచైతన్యములైన మూటిలో దేహమునకు దేహితోటి దేహికి దేహము తోటి ఏమి నిమిత్తములేదు. కాన దేహము లేనెలేదు. తెలివికి చైతన్యము తోటి ఏమీ నిమిత్తములేనందున తెలివి లేనేలేదు. ఈరీతిని యీరెండూలయమైనప్పుడు ఏమియులేక ఒక్కచైతన్యము మాత్రం తనకుతానే స్వతసిద్ధమైయున్నది. అనుట గురుపుత్రుడైనవాడు యీమహదనుభవమును ఎరిగి పరమగుడు కటాక్షమును ఎరిగి పరమగు కటాక్షమునుంచి ఆశివపదస్వానుభవమునుపొంది నిర్వాసనమానమైయుండుట రాజయోగి అఖండభావమై యుండుట ఈవిమర్శసూత్రమనే గ్రంథమందు కలసంబంధత్రయ లక్షణత్రియ పాదత్రయములకు ప్రశ్నవిధాయకముగా స్వానుభవక్రమానపండిత పామరులకు అనుకూలమానట్టుగా వాక్యవృత్తిచేత శృతి॥ దృష్టదగ్ధదృశ్యానాంవిరామో

యత్రిభావయేత్॥ దృష్టి పవన మనస్సు లయము హృదయాకాశమందు జీవ బ్రహ్మైక్యమగును. మృదుభాషగలదిగాన సర్వానుభవములకు సాపుటమన దగిన శ్రీగురుచరణారవిందాధ్యాన్న అనుభవముచే సిద్ధిపొందిన శ్రీభీమాజ్జరపు సూర్యనారాయణ రాజయోగీంద్ర విరచితంబైన విమర్శానూత్రం.

॥శ్రుతి॥ శరీరంవావసంతం, నప్రియాప్రియయన్వ్యశతఇతిసహవై శరీరస్య సతఃప్రియప్రియోరపహితిరస్థియన్మనసామనుతే యేనార్మనోన్మతం తదేవ బ్రహ్మత్వంవిధినేదం యదిద ముపాసతే॥ ॥శ్రుతి॥ నతత్రసూర్యోభాతిన చంద్ర తారకం నేమావిద్యుతో భాంతికుతోయమగ్నిః। తమేవభాంతమనుభాతి సర్వం తస్యభాసాసర్వమిదం విభాతి॥ యత్రయత్రకుతో జీవో తత్రతత్రసదాశివః అని యున్నది. త్వంపదతత్పదావైన రెంటియొక్క రెండుముళ్ళు ఆరెంటికి వ్యష్టిసమిష్టిసంబంధములనిన్ని ఈశ్వరసంబంధములనిన్ని చెప్పేది. వ్యష్టిదేహంసమిష్టిదేహమందు అంతర్భూతమైయున్నది గనుక లేనేలేదు. లేకపోతే సమిష్టి ఒకటి లేక దేహంమాత్రం వున్నది. వ్యష్టిసమిష్టియందు కలను విచారించి చూడగ వ్యష్టి తెలివి సమిష్టి తెలివియందు అంతర్భూతమైయున్నది గనుక వ్యష్టి లేనే లేదు. లేకపోతె సమిష్టియనేది ఒకటి లేక యేమాత్రంవున్నది. వ్యష్టి సమిష్టియందు జీవఈశ్వరులనే సాక్షిపూర్ణములను విచారించితే పూర్ణమందు చైతన్యములో సాక్షిచైతన్యం అంతర్ భూతమైయున్నది గాన వ్యష్టియనే చైతన్యమనేది లేనేలేదు. లేకపోతే సమిష్టియనేపూర్ణచైతన్యం అనేది ఒకటి లేకచైతన్యంమాత్రంవున్నది. అనగ, జీవేశ్వరదేహములు అయిక్యమైన దేహం జీవేశ్వర తెలివి అయిక్యమైన తెలివి జీవేశ్వరులు అయిక్యమైన విరాట్టు అనగా, బ్రహ్మాండదేహం, బ్రహ్మాండతెలివి, శబలబ్రహ్మ, అనగా విరాట్ద్దేహం విరాట్టుకక విరాట్టు ఈరీతిని వ్యష్టిసమిష్టులు అయిక్యమైనవని చెప్పేది విరాట్టనే శబలచైనములు ఈసంబంధమైన దేహి దేహములను ఈరెండును మాయ అనగ మూలమాయ మూలజ్ఞప్తి కళామాత్ర శరీరం ఇది వకవిధమా రెండువిధములా, రెండువిధములు. మూలమాయలో అవిద్య మూల మాయలోవిద్య. ఇతను యవరు పురుషుడు యీరెండు మాయలకు ఏమిఅయివున్నాడు ఆధారుడైయున్నాడు. ఈరెంటికి యితను ఏమిమైయున్నాడు పూర్ణమైయున్నాడు. ఈరెంటిచేత ఇతనికి ఏమివచ్చినది. విరాట్టనే నామమువచ్చింది స్థూలదేహమునుంచి ఏమివచ్చినది హిరగర్భఅవ్యాకృత సూ

త్రాత్మలకే నామములు ఒకటినుంచి మూడు ఏవిధమున వచ్చింది సూక్ష్మకారణములు ఒకటిలోవొకటి అంతర్భూతమైనందున అనుట యీవిరాట్టుచైతన్యం యెక్కడనున్నది. మూలమాయలో బింబమైయున్నది యట్లావున్నని అంటె అంటనట్లున్నది బ్రహ్మాండవ్యాపారములుచేసెడి యవరుమాయ అనే చైతన్యము యెరుగునా యెరుగదు అయితే మాయకు స్వతంత్రమూ లేదు. రెంటికీ రెండూ లేకుంటె వ్యాపారములు ఏరీతున అవుతూయున్నది. చైతనము యొక్క సత్తువల్ల అనుట ఈరూపనామక్రియలు మాయాచైతన్యానివాయ వేయీదేహా తెలివి రెండుకూడినప్పుడు ఏమిఅయివున్నది, బ్రహ్మచైతన్యమైయున్నది. కూడీకూడనప్పుడు శబలము శుద్ధము. అంటె యిందుకు నిజమేమిచైతన్యము యీచైతన్యము యసరు, నేను అనగనిరుపాధిక జ్ఞాన మాత్రుని ఈవిమర్శచేసిదియవరు అనెను యట్లా, యీదేహిదేహములు రెండూ మాయగాదెలసి చైతన్యమును నిశ్చయించి నిరుపాధిక నిరుపాధిక జ్ఞానమాత్రుణ్ని అయితే చైతన్యమాత్రుణ్ణి అయివున్నాను. యట్లా చైతన్యమునుచూచితె నావలెనే నిరుపాధికమైనట్టివలెనున్నది. నున్ననేను చూచితె నిరాకారియైన చైతన్యమువలెనున్నాను. యీ స్థలమందు అయిక్యాం యవరికి చైతన్యముతోటి నిరుపాధికమైన తానుఅయిన నాకు అనుట.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

జాతిత్రియ యోగము.

వశిష్ఠమహాఋషి శ్రీరాములవారికి జాతిత్రియయోగము బోధించుట.

1. స్వజాతీయ మనగ- మఱ్ఱివృక్షమునకు- రావివృక్షము స్వజాతీయ భేదము.

2. విజాతీయభేదమనగ- మఱ్ఱిచెట్టునకు- శిల- విజాతీయభేదము.

3. స్వగతభేద మనగ- ఆవృక్షమునందుగలభేదములు-పూవులు, పిందెలు, కాయలు, పండ్లు మున్నగునవి. ఈమూడుభేదములు- పరమాత్మకు లేవని పెక్కుశ్రుతులు బల్కుచున్నవి. పరమాత్మయందు కించత్ భేదమైనను గనబరచువాడికి అనగ- జీవునకు మృత్యురూపమైన సంసారమునుండి మరల జననమరణ రూపకమగు సంసారమునె పొందును అనగ (స్వజాతీయభేదము మఱ్ఱివృక్షమునకు రావివృక్షము స్వజాతి భేదము- అనగ మఱ్ఱివృక్షమునకు మఱ్ఱివృక్షమె స్వజాతిగా- మరివకజాతివృక్షమునకు స్వజాతియని చెప్పుటకు వీలుకాదుగదా యట్లనిన యేవిత్తనమునకు ఆవిత్తనమె స్వజాతి. ఇతరజాతి విత్తనములు వృక్షములు విజాతీయము. కావున యేవిత్తనము యేజన్మమునకు ఆజన్మమె స్వజాతి. అనగ మనుష్యజన్మమునకు మనుష్యుడె పుట్టును. చతుష్పాదజన్మమునకు చతుష్పాదజంతువులె పుట్టును. మృగములకు మృగములె బుట్టును. పక్షులకు పక్షులేబుట్టును పిపీలకమునకు పిపీలకములె పుట్టును. వృక్షమునకు వృక్షమె మొలచును. గావున ఏజాతికి ఆ జాతికి స్వజాతి. యీస్వజాతి అనగ (అంతరార్థం) స్వజాతి అనగ ఆత్మ. స్వజాతి ఆత్మకు పరమాత్మె. స్వజాతి తనకు తానె స్వజాతి శృతి॥ దీపందీపాంతరంవ్రజేత్॥ ఒకదీపముచేత ననేకదీపములు ప్రకాశించునటుల తనకు తానె స్వజాతియని చెప్పుచున్నవి.

2. విజాతీయభేదమనగ మఱ్ఱిచెట్టునకు శిల విజాతీయము. అనగ వృక్షమునకు శిలపర్వతములు విజాతీయములు. వృక్షములకు పుష్పాలు, పిందెలు, కాయలు, కొమ్మలు మొదలైనవి గలవుగావున పర్వతములకు అట్టి శాఖలు మొదలయినవి లేవుగాన వృక్షముకు పర్వతములు విజాతీయములు-

3. స్వగతభేదము అనగ వృక్షమునందుగల పుష్పాలు, శాఖలు, కాయలు, పిందెలు మొదలైనవి. స్వగతభేదము అనగ- ముందు యింకా కొన్ని హంశములు వ్రాయనైయున్నవి—

స్వజాతీయ మనగ పరమాత్మ స్వజాతీయము. ఈపరమాత్మకు యింద్రియములు విజాతీయములు. ఈ ఇంద్రియములయొక్క విజాతీయములు స్వగతభేదములు. స్వసాక్షి స్వరూపమైన ప్రత్యగాత్మ స్వజాతీయము. యీఆత్మచేత ప్రకాశింపబడిన యింద్రియములు విజాతీయములు. యింద్రియములయొక్క విషయములు స్వగతభేదములు గావున

స్వజాతి విజాతి స్వగతభేదములు మూడు భేదములు పరబ్రహ్మమునకు లేవు. యీమూడుభేదములకు విలక్షణమైన పరబ్రహ్మము అనగ జాగ్రత్త- స్వప్నసుషుప్తి అవస్థలకు విలక్షణమై ద్రష్ట స్వజాతీయము. ఈద్రష్టకు దృశ్యము విజాతీయము. దృశ్యమును గ్రహించేది స్వగతము. అనగ చూచేవాడు స్వగతము- చూపు- విజాతి- చూడబడేది చూడబడేదే- దృశ్యప్రపంచకము. సర్వచరాచరప్రపంచమంతయు స్వగతము. గావున 25 దు యింద్రియములు వ్యవహారికం స్వగతము. యీపంచవింశతితత్వములకు విలక్షణమైన ఆత్మ స్వజాతీయము. పంచవింశతితత్వములయొక్క విషయములు స్వగతము గావున-

శంకరభాష్యం॥ ప్రత్యగ్వస్తుని నిస్తరంగసవజానందానభోదాంబుధౌ॥ విప్రోయం శ్వపచో యమిత్యపి మహాన్ కోయం విభేదః భ్రమం కింగం గాబుని బింబితే బరీమణౌ॥ ఛండాలవిధీపయః- పూర్వేవాంతర మస్తి కాంచనఘటీ- మత్కుంభయోర్వాంబరే. ఇట్లు శ్రీశంకరులవారు చెప్పియున్నారు. ఇందుకుభావార్థం- అనృత, జడదుఃఖ రూపములగు అహంకారాదికముకంటె భిన్నమై విలక్షణముగా ప్రకాశించునట్టియు సంకల్పవికల్పాత్మకములగు అలలు లేకపోవుటచేత నిశ్చలమయిన పరిపూర్ణమైన జ్ఞానానందనిధియగు పరబ్రహ్మయందు పీనుబ్రాహ్మణుడు. శృతి॥ బ్రహ్మజ్ఞానానంతు

బ్రాహ్మణః- వీడు శ్వపచుడు అనుభేదబుద్ధిలేనివాడు. కుక్కలను వండుకు తినువాడు సంకల్పరహితమైనవాడు సంశయరహితమైనవాడు. యిందుకు దృష్టాంతము.

గంగోదకము లందును చండాలజాతులుండు వీధులలోనుండు జలముల యందును బ్రతిబింబించిన సూర్యునకు బంగారుకుండయందున్న ఆకాశమున కును మట్టికుండయందున్న ఆకాశమునకున్ను భేదము యెట్లులేదో అట్లే ఆత్మ కు గుణదోషములు లేవు. ఆత్మప్రత్యక్ పరమాత్మ సర్వసాక్షి అభేదరి భేదము లేనివాడు గావున వివరముగా విచారించెదము. పరమాత్మను సచ్చిదానంద స్వరూపునిగ వేదమువర్ణించుచున్నవి. ఈశ్లోకం అనగ అనృతజడదుఃఖాహం కారాదికముకంటె విలక్షణముగా ప్రకాశించెడి ప్రత్యగాత్మయని చెప్పుటచేత పరమాత్మయొక్క సద్రూపము పేర్కొన బడినది. సంకల్ప వికల్పాదికములు లేక శాశ్వతానందరూపమను బ్రహ్మజ్ఞాన సముద్రమనుటచేత పరమాత్మయొ క్క బ్రహ్మానందమనె చిదానందరూపము గ్రహించుటచేత పరమాత్మను సత్య జ్ఞానానందరూపునిగ చెప్పుటయు వుపాధినిమిత్తముచేత గాని వాస్తవముగాదు గావున పరమాత్మజ్ఞానానంద స్వరూపుడని శృతి సత్యజ్ఞాన మనంతం బ్రహ్మం ఆనందో బ్రహ్మేతివ్యజానాత్ మున్నగు శ్రుతులు ప్రతిపాదించి చెప్పుచున్నవి. అట్టి ప్రత్యగాత్మయందు బ్రాహ్మణ చండాలాదిభేదములు లేవు. మరియు పర మాత్మ ఏకమేవాద్వితీయం బ్రహ్మ అను శృతిచేత స్వజాతీయ విజాతీయ స్వ గతభేదశూన్యుడై యుండునని శృతులుబలుకుచున్నవి ఈమూడుభేదములు పరమాత్మకు లేవు. పరమాత్మయందు ఈషద్ భేదము యించుకైనను లేదు. స్వ జాతివిజాతి స్వగతభేదములకు అతీతము=జాగ్రత స్వప్నసుషుప్తవస్తలకు అతీ తుడు. మృత్యురూపమైన అనిత్యమైన సంసారమునుండి మరల జన్మమరణము లకు రూపమైన సంసారమునే గోరుచున్నారు పొందుతున్నాడు. పునర్జన్మ మునకు కారణమాను. శృతి॥ మృత్యోస్స- మృత్యు మాప్నోతి॥ యాదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరంకురుతె- అథరతస్యభయంభవతి- శృతి॥ ప్ర మాణములు నిందించి చెప్పుచున్నవి. కావున పరమాత్మయందు భేదబుద్ధిని గనంబరచవలదని చెప్పుచున్నవి. ఉచ్చనీచస్థితులుగల శరీరోపాధులయందు గలచైతన్యము ఆయాపుపాధులననుసరించి శ్రేష్ఠమనియు నింద్యమనియు క ల్పించుట తగదనుటకుగాను దృష్టాంతముగా పరిశుద్ధమైన జలములోను అవి

త్రమైన గంగోదకములయందు అనగ అవిత్రమైన మనుష్యులయందు అతినీచ
మైన ఛండాలునియందు వశించు వీధియందు అపవిత్రవస్తువులతో- మిళితమై
యుండు జలముల జలములయందు ప్రతిబింబించిన సూర్యునిదృష్టాంతము
గాగనంబరచుచున్నవి- మంచిచెడ్డలు భేదాభేదములు- సూర్యునిప్రకాశము
నకు నెట్లు అంటవో నట్లె- పరమాత్మ తానులక్షణుడై సర్వసాక్షియైయున్నది.
జ్ఞానిహృదయమందు- అజ్ఞానిహృదయమునందు సమానముగానే తానువిలక్ష
ణుడైయుండె. మలినమైన గ్లాసుయందు నిర్మలమైన గ్లాసుయందు జ్యోతి
ర్మయాకారమైన ఆత్మతేజస్సు వక్కటైయున్నట్లుగ ఆయుపాధి ననుసరించి-
ప్రతియుపాధి ననుసరించి ప్రతియుపాధియందును భిన్నాభిన్నముగా పరమే
శ్వరుండైన ఆత్మ గనంబడునుగాని అతడొక్కడె యనియు ఆయా యుపాధుల
యందు ననుసరించి భేదమున్నట్టుల తోచుచున్నవని ముందుశ్రుతులు బోధిం
చుచున్నవి గావున శ్రు॥ ఏక ఏవహి భూతాత్మా భూతే భూతేవ్యవస్థితః ఏక
ధాబహుధాచైవ దృశ్యతే జలచంద్రవత్ భావార్థం. సర్వభూతములకు ఆత్మ
యగుపరమాత్మతా నొక్కడైనను- ప్రతిభూతమునందు వ్యాపించియున్నవా
డై తానొక్కడైనను ఆనీళ్ళయందు ప్రతిఫలించుచంద్రునివలె అనేకవిధము
లై గనబడుచున్నాడు. మరియొక్కదృష్టాంతము చెప్పెదవినుము. అంతటవ్యా
పించియున్న ఆకాశము సర్వత్ర ఒకేవిధముగ వ్యాపించి యుండును. ఒకచో
టగలదు. ఒకచోట లేదనిలేదుగదా అయినను సువర్ణకలశము మట్టికలశము
దేనియొక్కసంబంధముచేత వానియందు వేర్వేరుగా ఉన్నదానివలె చూడ
బడినను వాస్తవమునకు మాత్రము దేశకాలాద్యుపాధులందున్న ఆకాశము
నకు భేదముమాత్రము లేదని తెలియవలెను- శ్రీరామహృదయమందు ఘట
ముపొలిశిన ఘటాకాశమునజెందు కరణి విజ్ఞానదృష్టి ఘుకమునెడబాసి నిర్మల
క్షుడు నన్నుబొంది క్రిమ్మరబారయుడు పూర్వసంజ్ఞ. ఘటాకాశమనగ జీవున
కున్ను మహాకాశం పరమాత్మకున్ను అభేదజ్ఞానమును బోధించుచున్నవి. ఘట
ము నశించునుగాని ఆకాశము మహాకాశమందు లీనమయ్యేనేగాని- ఆత్మయ
న్నదూనశించదు. తన్ను తాదెలిసినతర్వాత జీవాత్మ పరమాత్మయగును. తా
నుతానౌను- జీవబ్రహ్మైక్యజ్ఞానమును బోధించుచున్నవి- కొన్నిశ్రుతిస్మృతులు
బోధించుచున్నవి.

శ్రుతి స్మృతులను వుదాహరణములు బోధించుచున్నవి.

1 శ్లో॥ శాంతోద్దీపిత సగుణనిర్గుణాతీత శుద్ధనిర్గుణతత్వం త్వమేవాహం త్వమేవాహం నసంశయః.

2 శ్లో॥ శాంతో- దాంత- ఉపరత- స్తితిక్షు- శ్రద్ధాసమాహితో- భూత్వా ఆత్త- న్యేవాత్మానం- పశ్యేత్.

శాంతుడు, దాంతుడు- విషయములను మరలినవాడును- సుఖదుఃఖములను- సమానముగ జూచువాడును- శ్రద్ధాయుతుడునై తనయందె ఆత్మను జూచుచున్నాడు గావున-

3 శ్లో॥ అమానిత్వ- మదంభిత్వ- మజ్ఞానం- యదతో న్యధా- తనకంటెవేరైన- దేహేంద్రియాదులందు నేననెడి- తలంపు అభిమానము ఇంతకంటె విలక్షణమైనది. ప్రజ్ఞానమేగనుక అభిమానరాహిత్యమునకు జ్ఞానసాధనమగుచున్నది. గావున-

4 తతస్తు- తంపశ్యతి- ధ్యాయమానః అధ్యాత్మయోగాధిగమేనదేవంమత్వా- మనోనాశనమైన పిదప పరిశుద్ధుడగు పరమాత్మను ధ్యానించుచు జ్ఞానయోగముచేతను ప్రకాశించువాడగు పరమాత్మను తెలుసుకొనువాడు సుఖదుఃఖములను పొందజాలడు. జీవబ్రహ్మైక్యయోగానుభవము గలవానికి- దుఃఖమాగంతుకము- సుఖము స్వాభావికము అయియుండును-

5 యంవినిద్రా- జితశ్వాసా- స్సాయత్తాస్సంయతేంద్రియాః జ్యోతిః- పశ్యతి త్తి యుంజానాః తస్మై యోగాత్మనేనమః॥ నిద్రారహితులును ప్రాణజయముగలవారలును నియమవంతులును- జితేంద్రియులును అగుమహానుభావులును యోగసాధనముచేత యేజ్యోతిస్స్వరూపమును చూచుచున్నారో అట్టిఆత్మకొరకు నమస్కారము. జ్ఞాని అనగ ఆత్మానాత్మవివేక జ్ఞానంగలవాడు. సంచితప్రారబ్ధరూపములగు పుణ్యపాపకర్మలఫలమును బడబానలమైన బ్రహ్మజ్ఞానమనే అగ్నియందు కాల్చివేయును. శృతి॥ అగ్నిదగ్ధం యథాబీజం శాఖాపల్లవవర్జితం జ్ఞానదగ్ధంతథాయోగీ- పునర్జన్మం నవిద్యతే. ఇత్యాది అనగ కాల్చినబీజమువలన- అంకురము యెటులపుట్టదో అట్లే బ్రహ్మజ్ఞానమనే బడబానలమనే అగ్నియందు ఆగామి సంచితకర్మములవలన రాబోవునట్టిఫలమును కాల్చివేయుటచేత ఆకర్మవలన అనుభవించవలసిన సుఖదుఃఖములు- జననమరణములు- కలుగజాలవని భావము. ఈశ్లోకమునందు దుష్కృతం అని ఒకపాపమునుమాత్రమె చెప్పినను పుణ్యపాపములురెండును అచ్చట గ్ర

హింపవలయును. పాపం అనుశబ్దము దగ్గరనె పుణ్యంవున్నది. ఇవిరెండు సుఖ దుఃఖములవంటివే గావున ఆర్యులు అనగ పెద్దలయొక్క అభిప్రాయము లైయున్నవి- బ్రహ్మవేత్తకు సంచితకర్మ వున్నా వుండవచ్చునుగాని ఆగామి కర్మయెటుల గలుగును అని అందురేని బ్రహ్మసాక్షాత్కారము దేహేంద్రియాది వ్యాపారములవల్ల కలుగబోయెడి పుణ్యపాపకర్మ లని గ్రహింపవలయును, ఒకవిధమైన పూర్వపక్షము చేయనగుచున్నది. యెట్లనగ శృతి॥ నాభుక్తం క్షీయతే కర్మ. చేశినట్టి పుణ్యపాపరూపమైన కర్మ అనుభవించిన గాని నశింపదు అని ప్రమాణమున్నది. గావున- బ్రహ్మజ్ఞానికికూడ పుణ్యపాపరూపమగు కర్మఫలానురూపము తప్పదు గావున ప్రారబ్ధంభోగతోనశ్యేత్ అనునట్లు బ్రహ్మవేత్తకు ప్రారబ్ధం అనుభవించకతీరదు కాబట్టి శృతి॥ నాభుక్తం క్షీయతెకర్మ అనిచెప్పిన ప్రమాణవచనము బ్రహ్మజ్ఞానము లేనివానిని గూర్చి చెప్పబడినది గాని బ్రహ్మజ్ఞానము గలవానివిషయమై చెప్పబడినది గాదు. బ్రహ్మజ్ఞాని భూతభవిష్యద్ వర్తమానకాలములయందు నాకు కర్తృత్వ కర్మత్వము లేదనియు నేను బ్రహ్మస్వరూపుడనని తలంచువాడికి పుణ్యపాప కర్మ ఫల మంటనేరదు. ఈవిషయమును అందరెరుంగుదురు శృతి॥ ఏవం విది- పాపం- కర్మ- నశ్లిష్యతే- ఇత్యాది శృతిప్రమాణములు ఈప్రకారం బ్రహ్మజ్ఞాన మెరుంగువానికి- పుణ్యపాపరూపమైన కర్మఫలము అంటదు అని బ్రహ్మజ్ఞానానాంతరము సంభవించెడి కర్మఫలమంటదు అని శృస్మతి॥ తదృథే షీకా ఏవంహాస్య సర్వేపాప్మానః ప్రదూయంతే ఆశ్మృతి వలన సంచితమగు పుణ్యపాపరూపమగు కర్మఫలము నశించుననియు తెలియవలయును- కావున సంచితకర్మ అనేకజన్మములనుండి పుణ్యపాపకర్మలయొక్క రాసులు ఇది మే. ఇదిబీజవతుగ జన్మమునకు కారణము. ఈసంచితకర్మయే యీమానుషజన్మయే ప్రారబ్ధజన్మకర్మ అనుభవము. ఈప్రారబ్ధకర్మము ముందురాబోవు అగామికర్మ యీమూడున్ను మొదటికర్మసంచితం ప్రారబ్ధం కర్మస్సంచితం ఆగామి యీలాగుననె అనేకజన్మములు యెత్తుచుండును. ఆగామి ఈజన్మయందు బుద్ధితెలిసినపిమ్మట చేశినపుణ్యపాపకర్మ ఇదియె ముందుజన్మకు కారణము ప్రారబ్ధమును అగును.

ప్రారబ్ధముయొక్క కర్మ యీజన్మయందు అనుభవించుట కేర్పడిన కర్మఫలము. ఏవారికిని ప్రారబ్ధము అనుభవించక తీరదనియెడు లోకోక్తిని చెప్ప

లారవినుచున్నాము. ప్రారబ్ధము స్వేచ్ఛాప్రారబ్ధము పరేచ్ఛాప్రారబ్ధము అని యిచ్ఛాప్రారబ్ధమని మూడువిధములు. (శ్లోకం ప్రారబ్ధా భోగతో నశ్యేత్ తత్వజ్ఞానేనసంచితం ఆగామి ద్వివిధం కర్మతద్వేషీ ప్రియవాదినోః శ్లోకం (హరిణాపిహరేణాపి బ్రహ్మణాపి సురైరపి లలాటలిఖితేరేఖే పరమేష్ఠి నశక్యతే

చేసికొనిన వారికి చేసినంత అనుభవించక తీరదు. యెట్లులనిన ఘట్యాంగునియొక్క అనుభము పురాణములయందు వినుచుంటిమి గదా యెట్లులనిన బట్టతలవాడు ఒకడు యెండదెబ్బవలన పరుగెత్తిపోయి యొకతాటిచెట్టుక్రింద నిలువగ నాతాటిపండొకటి తటాలున తలపైనపడి తలబ్రద్దలయ్యెను. కనుక విధినిదాట నెవరితరము గాబట్టి ప్రారబ్ధము అనుభవించక తీరదు.

బ్రహ్మజ్ఞానికి పుణ్యపాపకర్మ ఫలలేశము లేదు. జ్ఞానియగు వానికి బ్రహ్మప్రాప్తికాలమందు జ్ఞానోదయకాలమందు అజ్ఞానము నశించిన వెంటనే సంచితాగామికర్మలు నశించిన విధముగ ప్రారబ్ధకర్మఫలము కూడా జ్ఞానోదయకాలమందు ప్రారబ్ధము మాత్రమువేల నశింపదు. అని ఆశించుకొని ప్రారబ్ధముమాత్రము ఏల నశించదనియు అట్టిప్రారబ్ధము ననుభవించుటకొరకు తన దేహము నర్పణజేసి తత్వవేత్తయగువాడు తత్ఫలానుభవ సమయమునందు సుఖదుఃఖముల నంటకయుండునని శృతి స్మృతులు చెప్పుచున్నవి.

ప్రారబ్ధఫలమగు కర్మము బ్రహ్మజ్ఞానముచేత నశింపదనియు అనుభవించుటచేతనే నశించు ననియు శృతియుక్తి అనుభవములు మూడును స్ఫుటముగా గానంబడుచున్నవి. శృతి॥ తస్య తానీ దేవ చిరం యావన్నవిమ్యే యుక్తిః యట్లనిన ధనస్సువల్లనుంచి విడువబడిన బాణము తనవేగము క్షీణించిన పిదప తనంతటి తాను యెట్లు క్రిందపడిపోవునో ఆక్రిందపడుటకు పూర్వ బాణము ప్రయోగించిన వాడు ఆ బాణము పోగూడదు. దాని వేగము నిలిచిపోవలయు నని ప్రయత్నించినను సాధ్యమెట్లు గాదో ఆప్రకారముగా బ్రహ్మజ్ఞానము సహితము (ప్రారబ్ధకర్మఫలమును పోగొట్టజాలదు.) అనుభవించి తీరవలయును. అనుభవము యెట్లులనిన బ్రహ్మవేత్తలయొక్క అనుభవము గూడ యిట్లే గనబడుచున్నది. ఇట్లు ప్రారబ్ధకర్మము ఆఫలము అనుభవించు బ్రహ్మవేత్తయగు ఆరూఢ అనుభవము గలవాడు గురుస్వరూపుడు అని వుపనిషత్తులు శృతిస్మృతులు చెప్పుచున్నవి. కాబట్టి జీవబ్రహ్మలకు యేకత్వము చెప్పిన యెడల అహంభావము గానబడుచున్నది. నేను కుంటివాడను గుడ్డివాడను

సుందరుడను ఉదారుడను (వ్యవహారములందు అహం అనగ నేను అని వ్యావహారికనామము ప్రయోగింపబడును. నేను అని నామవాచకము ఆత్మవాచకముగా యుపయోగింపడుచున్నది గదా నేను అని నామవాచకము (దేహేంద్రియాది ప్రపంచరూపముగు అనుభవము నందున్న) ఆత్మకు బ్రహ్మభావము చెప్పి పొందబడి యున్నది గదా అహంభావము దేహేంద్రియాది రూపముగు ప్రపంచము అహంకారముతో కూడి వ్యవహరించుచున్నది గావున యిట్లు అనగూడదు. ఇది నాశరీరము యిది నాకన్ను ఇది నాముక్కు ఇది నాప్రాణము ఇది నాబుద్ధి ఇది నామనస్సు అని చెప్పునపుడు దేహేంద్రియాదులను ఇది ఇది యని చెప్పునపుడు అనుభవములో అందఱకు ఆదేహేంద్రియాదులను ఇది ఇదియని వేరుగ చెప్పుటచేత అనుభవములో అందఱకు ఆదేహేంద్రియాదులు ఆత్మకంటె వేరైన పదార్థములని స్పష్టపడుచున్నది. ఆత్మమాత్రము నేను అని చెప్పుకొనునపుడు దేహేంద్రియ మనోబుద్ధులకంటె వేరైన వకవస్తువని దేహమనుష్యాది సకలవిధ జంతువులకు ప్రత్యక్షానుభవ సిద్ధమైయున్నది. ఘటము మొదలగు బౌతికపదార్థములును ఇది అది అని మనము వాడుటచేత అవి ఆత్మకంటె భిన్నములగుట యెట్లు యెట్లు సిద్ధించుచున్నదో అట్లాగే దేహేంద్రియాదికము సైతము ఆత్మకాదు. కావున నేను అని వ్యవహరింపబడు ఆత్మ సచ్చిదానంద రూపముగు పరబ్రహ్మము అనియు నేను కానని అనాత్మలనియు నిశ్చితములైనవి.

కాబట్టి దేహేంద్రియాదివిలక్షణమైన ప్రత్యగాత్మకు మాత్రము సచ్చిదానంద స్వరూపత్వము నని జెప్పిరి గాని అహం నేను మనుష్యుడను అని వ్యవహరించు నపుడు మనుష్యుడైన నేనని గదా యని యర్థము యిక్కడ సచ్చిదానందత్వము మనుష్యునకున్ను నేను అను ఆత్మకున్ను ఉభయత్ర సాధారణముగా ప్రాప్తించుచున్నది. నాశరీరము నాకన్ను అనువాక్యములో ఆత్మ యింద్రియభిన్నుడుగ దోచినను నేను మనుష్యుడను అనువాక్యములో మాత్రము నేను అనునది దేహసంబంధ మగుటచేత పూర్వాపరవిరోధము సంబంధము సంభవించుచున్నది. కావున శరీరాభిమానములు బ్రహ్మచైతన్య సహాయము వలన ప్రబలమౌనే గాని వ్యవహరించునే గాని స్వయం ప్రకాశములు గావు శరీరము మున్నగు వానియందు ఆత్మబుద్ధిగలుట భ్రాంతిగాని వాస్తవముగాదు. దీనిని శ్రుతి అధ్యారోపమని శంకరభాష్యములయందు చెప్పియున్నారు. ఈయు

తే యిందుకు ఒకవిషయము విచారించెదము. ఎట్లనిన నేను అనునప్పుడున్నూ నాకన్ను అనునప్పుడు నాశబ్దను అని ఆత్మనె చెప్పుచున్నదని పలికి యున్నారు గద ఆత్మనె చెప్పుచున్నదని పలికి యున్నారు గదా ఆత్మయనునది నేను అనెడి జ్ఞానముచేత తెలియబడునని చెప్పుదురు గదా అప్పుడు ఆత్మకాత్మకు స్వప్రకాశత్వములేదనియు నేను అనెడి జ్ఞానముచేత తెలియబడునని చెప్పబడును. ఈఅహంకారమువలననే నేననేఆత్మకు స్వప్రకాశత్వము లేదు నేను అనెడు ప్రజ్ఞానమువలన గోచరించుచున్నదని చెప్పబడును. ఇది సత్యమే అయినయడల ఆత్మప్రకాశుడని చెప్పునట్టి శృతులకు విరోధముగదా గాబట్టి అహం అనే ఆత్మ ప్రజ్ఞానం కార్యోపాధియైన కించజ్ఞుడు పంచవింశతిం తత్వాత్మకుడని యున్నది.

గద్య. ఇతిశ్రీభీమనిరంజన నిగమాగమగోచర గురువర కరుణాకటాక్షవీక్షణా యత్తచిత్తచైతన్య జగజ్జేగీయమానప్రకర్షితాత్మికనై సచ్చిదానందగుణగణాతీత వేద వేదాంగమంత్ర మంత్రార్థ శ్రీసద్గురుపాదుకాపూర్ణదీక్షాపక్షదక్షత్వశుద్ధ నిర్గుణ నిజబోధపరాయణాపారీణ పారాయణాధురీణ అజ్జరపు సూర్యనారాయణాఖ్య విరాజమాన ప్రభాషిత ప్రజ్ఞాప్రకర్షిత ప్రభోదితనై వేమూరివంశపయః పారావారరాకాసుధాకరస్య కౌండిన్యసగోత్రి వీరయభాగమాంబా గర్భకనిష్ఠజనిత హారితసగోత్రసౌభాగ్యవతి సామ్రాజ్యభోజ్య విద్యోపాసనా వరప్రసాదకవనాకవిత కాట్రావులపల్లి సూర్యనారాయణయోగిస్త్రీప్రణీతంబగు శ్రీమహాఋషినిఘంటీరయోగశాస్త్రే బ్రహ్మవిద్యాయాం.

లక్షణత్రయము జాతిత్రయయోగము.

దశమప్రకరణం.

సంపూర్ణము.

శ్రీ మహాఋషి నిఘంటిత యోగశాస్త్రము.

ఏకాదశప్రకరణము.

లింగదేహవివరము.

—: సూర్యుడు వైవస్వతమనువునకు లింగదేహయోగము బోధించుట :—

లింగదేహమనగ - సూక్ష్మదేహం స్వప్నావస్థ అభిమాని - తైజసుడు ఈ తైజసుడనే జీవుడు 17 పదిహేడు తత్వములచే కూడినవాడు అంతరవ్యవహారముచేయుచున్నవాడు యీ అంతరేంద్రియవ్యవహారికుడైన జీవుడే జ్ఞాత సునీలమైన హంసయనే మనస్సనే బిందువనే పాప ఆమధ్య ప్రకాసించే కళే లింగదేహం. ఈ లింగదేహమే జీవకళ. ఈ జీవకళే సర్వచరాచర ప్రపంచమునకు బీజమైనది, యీ బీజమే జన్మాంకురబీజం యీ బీజం పూర్వజన్మమునకు యుత్తరజన్మమునకు యీ మానుషజన్మమునకున్ను ననేకజన్మవాసనామయమైనదియు లింగదేహం పంచవింశతితత్వములచేతకూడిన జ్ఞాతయనే బిందువనేకళ, లింగకళ పూర్ధ్వరేతస్సు - బిందుకళారూపమై మాతృ జఠరగర్భమందు రేతోస్ఖలనాదులచేతను - నిద్రామోహాసంగమాదులచేతను కైవల్యోపనిషత్ ఆహారనిద్రాభయమైథునానిసమానమేతత్ పసుభిన్నరాణాం జ్ఞానం నరాణాం మధికో విశేషః । జ్ఞానే నహీనః పశుభిః సమానః॥ ఆహారము నిద్రాభయము మైథునము ఈ నాలుగున్నూ సన్నిజీవులకు సమానమేగాని మానుషజన్మమునకు జ్ఞాన మధికమైయున్నది. అనంతకోటిజన్మములకు అధికమైనజన్మ మానుషజన్మము విశేషమైన జ్ఞానము ఇది కడసారజన్మము. గావున, యీ మానుషజన్మమునకు జ్ఞాన మధికం యీ జన్మములో ఆత్మానాత్మవివేకబ్రహ్మజ్ఞానముగల మనుష్యజన్మమే నధికమైన జన్మ. ఇదె ధర్మక్షేత్రమని, కురుక్షేత్రమనియు, మోక్షదాయకమైనదియుగా మనము నజ్ఞానాంధకారజడమైన మానుషజన్మ పసువుతో సమానమేకదా - అనాదిబీజమైన లింగదేహమె వ్యవహారికజీవుడై పేంద్రియములే తానని భ్రమించి నవస్థాత్రయమునందు సంచారముచే

యుచు సింశుమారచక్రంబువలె కులాలచక్రమనగ, కుమ్మరసానవలె ఆసులోకండివలె జననమరణప్రవాహమునకు కారణమై - జన్మాంకురబీజమై - ఆవరణ విక్షేపనామరూపంబు లనేకంబులుదాల్చి చరాచరాత్మకమైన ప్రపంచమునందు యభిమానముంచి తానే కర్తయై - శయ్యనసుండియు పెక్కు-దేశముల దిరుగఁగల గాంచుచున్న నిద్రితుభంగి దానయ్యసచ్చిదానందమయుడాజననమరణబాధలబొందినట్లుంట - భ్రాంతిగాదే యని నారదపురూరమందు చెప్పియున్నది.

వేదశృతి॥ మంత్రపుష్పం పద్మకోశప్రతీకాశం । హృదయం చాప్యధోముఖం అధోనిష్ట్యావితస్త్యాంతు నాభ్యాముపరితిష్ఠతి॥

కంఠమునకు అధోభాగమున నాభి కూర్ధ్వభాగమునకు మధ్యను ద్వాదశాంగుళపరిమాణభాగమందు అధోముఖమై ముకుళితమై తామరమొగ్గవలె హృదయకమలమున్నది. ఆహృదయకమలమందు జీవాత్మయున్నది. ॥రాజరాజేశ్వరియోగము॥ భృగోస్థానే. అధఃపద్మం - ద్విదళంతత్రశోభితం - హంసమంత్రకురసంయుక్తం॥ యనియు ॥రాజరాజేశ్వరీయోగం॥ చక్షోర్మధ్యేస్థితం గుహ్యం - అంగుష్ఠ పరమాత్మకం - తదర్ధం చాపి సర్వార్ధం తస్మాగ్రేసూక్ష్మకం ధృవం॥ ఉచ్యతే చెప్పుచున్నవి. భ్రూమధ్యస్థానమందు నధోముఖముగ హృదయకమలమున్నది. ఆకమలమధ్యమందు హంసంబనే రెండు జీవాకురములున్నవి. త్రినేత్రమధ్యమందు రహస్యమైనది అంగుష్ఠపరిమాణమందు - పరమాత్మ నివసించియున్నది. తన్మధ్యను - సూక్ష్మమైన బ్రహ్మరంధ్రమున్నది ఆబ్రహ్మరంధ్రమధ్యను - బ్రహ్మకళాస్వరూపమైన ఆత్మయున్నది. అట్టిఆత్మ - జీవబిందుకళాస్వరూపమై లింగదేహమై వ్యవహారకుడై దేహేంద్రియాభిమానియై నుత్పత్తిస్థితిలయములకు కారణమై జననమరణప్రవాహమునకు హేతువై యున్నది. ॥వేదశృతి॥ మంత్రపుష్పం॥ జ్వాలమాలా కులంభాతి విశ్వశ్యాయతనం మహత్ - సంతతగ్ం శిలాభిస్తు లంబిత్యాకోశసన్నిభం తస్యాతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్‌త్సర్వప్రతిష్ఠితం తస్యమధ్యేమహావహ్ని ర్విశ్వార్చిర్విశ్వతోముఖః ఇత్యాదివేదప్రమాణంబులు చెప్పుచున్నవి గావున ఆహృదయపుండరీకపురమధ్యస్థిరముగ నాశ్రయించి ననేకమైన చిత్కళాజాలావళులచే ప్రకాశించు-ననేకమైన నాడీసమూహములతో గూడుకొని లింగదేహియనేజీవునకు ముఖ్యస్థానమై ॥శంకరహృదయం॥ హృదయకమలమధ్యేజ్యోతిరానందరూపం భృగియ

విదళమధ్యే హంసమార్గానరూపం॥ యనియున్నది. ఆహృదయకమలం వికశిత
మైన-సూక్ష్మమైన-యొకకనులమున్నది. ఆహృదయపుండరీక కమలమధ్యమందు
సర్వాంతర్యామియైన ఆత్మప్రతిష్ఠింపబడియున్నది. దానినడుమ ఆజీవాత్మ
పైచెప్పిన ఆహార, నిద్రా, భయ, మైథున, మోహ- రేతోస్ఖలనాదులచేత
అధోముఖమై శృతి॥ శంకరవిజయమందు, నాభికమలమధ్యేజ్యోతిరానందరూ
పం॥ యనియున్నది. నాభికమలమనే పద్మకోశమందు జఠరగర్భమందు సర్వత్ర
ప్రజ్వలించే జఠరాగ్నియున్నది. యీజఠరాగ్ని వైశ్వానరుడుయనే యగ్నితత్వ
మున్నది. ఆజఠరగర్భమందు జీవాత్మయనేలింగదేహి బిందుబీజమై పూర్వరేత
తస్కుడైన నాత్మఅధో రేతోబిందురూపుడై ఆజఠరాగ్నియందు తానుభుజించిన
యన్నము నాయాభాగములలో విభజించుచు పూర్ధముగను నడ్డముగ క్రిందుగ
నున్నది. అధోముఖముగ యీనాభికమలం తామరమొగ్గవలె నధోముఖముగ
నున్నది. యీనాభికమలమధ్యనున్న వైశ్వానరుడనే అగ్నిహోత్రము యొక్క
కిరణములు పాదాదిశిరఃపర్యంతం వ్యాపకన్యాసముచేత యోగాభ్యాసము
చేయు మహాయోగులు యోగధ్యానాదిసత్కార్యములు జేయువారును యో
గసిద్ధిగలిగి యీహఠరాజయోగమర్మధర్మములు దెలసి కొందరు స్వర్గాదిపదవు
లను గోరి వుత్తమజన్మము కోరుదురు. ఆజన్మములయందు భోగరోగాదుల
యందు ఆశచేత యీజీవాత్మయొక్క స్థానమర్మమునకే ఆశించి జననమరణ
ప్రవాహములకు లోనగుచుందురు. రాజతారకహఠరాజయోగులు యీజీ
వాత్మనే పరమాత్మ-జీవాత్మయొక్క స్థానమర్మధర్మ నిజనివాస స్వరూపముల
ను తన్నుతా దెలిసి జీవబ్రహ్మైక్యజ్ఞానమును దెలసి జరామరణవర్జితులై దే
హకాంతిగలిగి కాయసిద్ధులై యోగసిద్ధులై స్వనాత్మానుభవమున సమాధి
పరులై యుందురు. వేదశృతి॥ తస్యమధ్యే-వహ్నిశిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః॥
నీలతోయదమధ్యస్థా- విద్యుల్లేఖేవభాస్వరా॥ కాబట్టి ఈజఠరాగ్నికి మధ్యను
ఊర్ధ్వముఖముగా- నతిసూక్ష్మములైన నగ్నిజ్వాలలు అనగ యనేకములైన
చిత్కళలు నూర్ధ్వముఖముగ ప్రజ్వలించుచున్నవి. అవినల్లని మేఘములోని మె
రుపువలె ప్రకాశించుచున్నవి. అనగభ్రూమధ్యస్థానమందు యీకాశహంశమైన
సునీలమైన హంసయె మనోబిందువమధ్య ప్రకాశించేదేమెరుపుతీగ. ఆమెరుపు
తీగనే విద్యుత్తులేఖయనియు, విద్యుశ్శక్తియనియు వేదశృతి॥ నీవారసూకవ
త్తన్వీ పీతాభాస్వత్యణూపమా తస్యాశ్శిఖాయా మధ్యేపరమాత్మే వ్యవస్థితః

సబ్రహ్మ సశివస్సహరిస్సేంద్రస్సోక్షరః పరమస్స్వరాట్. ఇత్యాది వేదప్రమాణంబులు చెప్పుచున్నవి. నీవారధాన్యములముల్లువంటి సూక్ష్మమైన నీలవర్ణమై అణువుతో సమానమైయున్నది. దాని శిఖామధ్యమందు పరమాత్మ యున్నాడు. ఆపరమాత్మయే బ్రహ్మయు రుద్రుడు విష్ణువు ఇంద్రుడును-నాశరహితుడు కూటస్థుడు సర్వసాక్షి ప్రత్యగాత్మ ఆకళలోనిష్కళౌ పరమాత్మ. అన్నిటికిని కారణుడు స్వతంత్రప్రకాశుడు ఇద్యాదివేదవేదాంగములు ఘోషించుచున్నవి. వేదశృతి॥ ఓంతద్బ్రహ్మ - వర్ణత్రయాత్మకమైన అకార ఉకార మకారములు మూడూ కలసి బ్రహ్మప్రణవమైనది. ఈహోంకారమే॥ శృతి॥ ఓంతద్వాయుః॥ యీబ్రహ్మప్రణవమే వాయుస్వరూపం శృతి॥ ఓంతదాత్మా॥ యీబ్రహ్మప్రణవమే ఆత్మస్వరూపం॥ శృతి॥ ఓంతత్సత్యం॥ ఈబ్రహ్మప్రణవమే సత్యస్వరూపం॥ శృతి॥ ఓం తత్సర్వం॥ సర్వకారణ స్వరూపమైన బ్రహ్మణవమే॥ శృతి॥ ఓంతత్పుర్ణోర్నమః॥ యీబ్రహ్మప్రవాత్మకమైన తచ్ఛబ్దవాచ్యుడైన ఆత్మస్వరూపుడైన భగవంతుడు సమస్తభూతములయొక్క హృదయగుహలయందుండువాడున్ను॥ శృతి॥ అంతశ్చరతిభూతేషు॥ గుహాయాం విశ్వ మూర్తిషు॥ శ్రీశైల కుహరములయందుండు వాడున్ను అంతర్ బాహ్యహృదయములయందుండువాడును, సర్వమూర్తిత్రయాత్మకుండై॥ శృతి॥ త్వంయజ్ఞస్త్వం వషట్కార స్త్వమింద్రస్త్వగ్ం॥ రుద్రస్త్వం॥ విష్ణుస్త్వం॥ బ్రహ్మస్త్వం ప్రజాపతిః॥ యజ్ఞస్వరూపుడై వషట్కారస్వరూపుడైన యింద్రుడై రుద్రుడై విష్ణుడై బ్రహ్మస్వరూపుడై ప్రజలపాలించుచున్నాడని సర్వజగస్వరూపుడైయున్న పరమాత్మ సర్వాంతర్యామియైయిట్లుండెను॥. శృతి॥ త్వంతదాప॥ ఆపోజ్యోతీరసోమృతంబ్రహ్మ॥ భూర్భువస్సువరోం॥ ఇత్యాదిశృత్యర్థతః॥ స్వయంప్రకాశమానంబైన పరమాత్మయైన నీవు॥ శృతి॥ వన్ మధ్యే కురుచాత్మానం॥ ఉత్తరగీత॥ తనయందు హృదయాకాశమధ్యమందు ఆపోజ్యోతిస్వరూపంబై అమృతస్వరూపుడై మృతిలేనివాడై బ్రహ్మస్వరూపుడై భూలోక భువర్లోకరూపుడై - బ్రహ్మప్రణవమేకాక్షరస్వరూపుడై॥ వేదశృతి॥ తద్విష్ణోః పరమంపదంసదాపశ్యంతి సూరయః దివీవచక్షురాతతమ్॥ యని ఇత్యాదిశృత్యర్థః॥ బ్రహ్మవిద్వరిష్టులైన విద్వాంసులకు జ్ఞానదృష్టిచేత అనగ అంతరదృష్టిచేత పరమపదమైన యీమోక్షపదము విష్ణుపదము అంతరిక్షమందున్న నాటక దీపమువలెతానుసాక్షిగ నెల్లప్పుడు సర్వప్రపంచకము చూచుచున్న దృష్టియై సవస్తాత్రయసాక్షియై ప్రస్తానత్ర

యములకు విలక్షణమైన తాను-శృష్టిస్థితిలయములకు విలక్షణమై విరాట్టుస్వరూపుడైన పరమాత్మయొక్క యేమోక్షపదమై తెగలదో, అట్టిపరమపదమును బొందుదురు. యదార్థస్వరూపమైన సత్యస్వరూపుడు శ్రేష్ఠమైనవాడు విశ్వాకారుడు విశ్వమే నేత్రిముగలవాడు ప్రపంచాకారముగలవాడు ఊర్ధ్వరేతస్తుడైన పరబ్రహ్మస్వరూపుడు నైనపరమాత్మ యీపరమాత్మే తాను- తానే- సర్వాంతర్యామైన పరిపూర్ణుడు లింగదేహరహితుడు. యీలింగదేహరహితమే హృదయగ్రంధిరహితము జీవన్ముక్తి. యీజంగమస్థావరాంతకమైన ప్రపంచమునవేకమేవ॥ తానొక్కడైయీప్రపంచస్వరూపమైనపరమాత్మ॥ శృతి॥ సర్వగం సముస్తుయిరు అద్వైతం॥ అద్వితీయంబైనదియు సదా॥ యెల్లప్పుడుభిన్నం॥భేదములేనిదై సదా యెల్లప్పుడు వర్తతే ఉన్నది. శృతి॥ యీసర్వచరాచరజంగమస్థావరాంతకమైన సర్వప్రపంచకము శృతి॥ ఈశావ్యాశోపనిషత్॥ యథాజలేబుద్బుదః ఉత్పద్యంతే విలయంతేచ తథా వృత్తివాంఛ ప్రమాదేన ఉత్పద్యంతే విలీయంతే సంశయః నాస్తి- కింకరిష్యామి॥ భావార్ధః॥ కింకరిష్యామి ఏమిచేయగలను, యథా-ఎట్లు, జలే- నీళ్ళయందు, బుద్బుదః- నీటిబుగ్గలు, ఉత్పద్యంతే-పుట్టుచున్నవై, విలయంతేచ - కలసిపోవుచున్నవో, తథా- ఆప్రకారము, వృత్తివాంఛ- సంసారవ్యాపారముగలవారు, ప్రమాదేన- మరుపుచేత, ఉత్పద్యంతే-పుట్టుచున్నారు, విలీయంతే-చచ్చుచున్నారు సంశయః-సంశయము, నాస్తి-లేదు. బ్రహ్మోపనిషత్॥ సర్వారాఖ్యాం మేత్ సూక్ష్మాత్ సూక్ష్మతరం ఎక్ పరం మనోబుద్ధీంద్రియాతీతం అకలంకః జగత్ పతిః॥ భావార్ధము॥ నామరూపాత్మకమైనది లేనిదియు. సూక్ష్మముకన్న సూక్ష్మమైనదియు నవగ పరమాణువుకన్నా నణువైనదియు పరమశ్రేష్ఠమైనదియు మనస్సు బుద్ధి ఇంద్రియములు దీనికన్న నధికరించినదియు కళంకము లేనిదియు నైన పరమాత్మ ప్రపంచమునకు ప్రభువు. ఆపరబ్రహ్మము నేత్రేంద్రియములకు గోచరముగావున దానికి చలనమెట్లుకలుగును. నీవును చరాచరాత్మకప్రపంచమెట్లు పరబ్రహ్మముగదువు. మనుశృతి॥ జలే కటుత్వంచ గాత్వంచ మృదుత్వంచ-యథా తద్వత్ ప్రకృతే పురుషః అభిన్నం మే ప్రతిభాతిభవతి॥

భావార్థము॥ ప్రతిభాతి తెలియవచ్చుచున్నది. మే-నాకు, భిన్నం-యభేదముగా, ప్రకృతే-ప్రకృతికంటె అనగ పరమాత్మకన్న, పురుషః-పురుషుడు

జలే-నీళ్ళయందు, కటుత్వంచ-కారమగుటయు, గౌళ్యంచ-గౌళ్యమును, మృదుత్వంచ- మెత్తనితనమును, యథా- ఏప్రికారమో, తద్వత్- ఆప్రికారమే యనగ కారముతోగూడిన జలము చల్లదనముతోగూడిన జలము మెత్తనితనముతోగూడిన జలము యెట్లుశుద్ధజలముకన్న భిన్నముగాదో యట్లే ప్రికృతికన్నా యనగ పరమాత్మకన్నా పురుషుడు జీవాత్మ భిన్నముగాదని వేదశృత్యోపనిషత్తులు ఘోషించుచున్నవి.

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత్ర రహాగశాస్త్రము.

ఆత్మారామాయణము.

సీతాదేవి ఆంజనేయులవారికి, శ్రీరామహృదయమనే, ఆత్మారామాయణమునకు అంతరార్థము బోధించుట.

అయోధ్యాపట్టణమనే భూమిమధ్యస్థానమందు సచ్చిదానందాపరోక్షసాక్షాత్కారమనే పరబ్రహ్మను దశరథుడుగలడు. అతనికి ముగ్గురుభార్యలుగలరు. అగ్నిహంశమైన కృష్ణవర్ణమైన తమోగుణమైన క్రియాశక్తియనే కైకయును పృధివిహంశమైన రక్తవర్ణమైన రజోగుణమైన యిశ్ఛాశక్తియనే సుమిత్రయును ఆకాశాంశమైన సునీలమైన యనగ శ్వేతవర్ణమైన జ్ఞానశక్తియనే కౌసల్యాదేవియును యీముష్వరుభార్యలుకలరు. ఈముష్వరిలో నాకాశాంశంబైన సునీలవర్ణమైన జ్ఞానశక్తియనే కౌసల్యాదేవి పద్మకోశంబనే జఠరగర్భమందు బ్రహ్మస్వరూపుడైన నిష్కళాస్వరూపుడైన ఆత్మారాముండనే శ్వాసనిశ్వాసరూపంబైన 2,600 దల హంసలచేతకూడిన మనస్సనే శ్రీరామమూర్తిన్ని శ్వేతవర్ణమైన జలతత్వమైన బుద్ధియనే శత్రుఘ్నుడున్ను కౌసల్యాదేవి హృదయగర్భమందు జన్మించిరి. అగ్నిహంశమైన కృష్ణవర్ణమైన తమోగుణమైన క్రియాశక్తియనే కైక జఠరగర్భమునందు చిత్తమనే భరతుడు జన్మించెను. పృధివిహంశమైన రక్తవర్ణమైన రజోగుణమైన యిచ్ఛాశక్తియనే సూమిత్రి జఠరగర్భమందు అహంకారమనే లక్ష్మణుడు జన్మించెను. ఇది అంతఃకరణచతుష్టయము. అట్టి పరబ్రహ్మమనే దశరథుని కుమారుడు శ్రీరామమూర్తి ఆబ్రహ్మముతానై ఆకళితానై శ్రీరామమూర్తియై యవతరించెను. ఆపరబ్రహ్మమైన శ్రీరామమూర్తి తన్ను తామరచి శ్రుతి॥ బ్రహ్మణోరవ్యక్తః అవ్యక్తాన్మహాతః మహాతో అహంకారః అహంకారాత్ పంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యః పంచభూతాని- పంచభూతేభ్యోనిఖిలం జగత్ ॥ ఇత్యాది వేదశ్రుతిప్రమాణంబులు చెప్పుచున్నవి. ఈయర్థమును అధ్యాత్మతత్వపరముగా దెలియవలెను.

అవ్యక్తః॥ తెలివి మరచినవాడైన తన్ను తా మరచినవాడై తాను పర బ్రహ్మమునవే జ్ఞానం మరచినవాడై అవగ అవ్యక్తమనే ఆకాశాంశంబైన సుసీ లహంసయనే హంసయనే మనస్సనే బిందువనే జ్ఞాత 25 దో వాడై పంచవిం శతితత్వాత్మకుడై సర్వేంద్రియసమన్వితమై గీతాభాష్యే॥ క్షేత్రజ్ఞంచాపి మాంవిద్ధి సర్వక్షేత్రేషుభారతః॥ యని చెప్పియున్నది. వ్యావహారికజీవుడు జీవకళాస్వరూపుడైన క్షేత్రజ్ఞుడైన జ్ఞాతయనేజీవుడు వ్యావహారికజ్ఞానమనే బాల్యావస్థచేత సస్వరూపజ్ఞానమును మరచి తన్ను తా మరచి॥ శృతి॥ ఇశ్చా మాత్రప్రభుస్సృష్టిః॥ కామిగాక మోక్షకామికాడు యనునట్లు దేహేంద్రియ ప్రపంచంబునందు యభిమానముంచి అధోముఖుడై, భజగోవిందశ్లోకం॥ పునరపిజననం పునరపిమరణం పునరపిజననీ జఠరేశైనం యిహసంసారే బహు దుస్తారే కృపయాపారే పాహిమురారే॥ యనునట్లు పంచవింశతితత్వాత్మకుండై దేహేంద్రియప్రపంచంబునందు నభిమానముంచి జీవజ్ఞప్తి తానని భ్రమించి యిరువదియొదవవాడైన॥ శృతి॥ ప్రజ్ఞానం బ్రహ్మమని ప్రజ్ఞానస్వస్వరూపమైన ఆకాశాంశంబైన శ్రవణమనే వశిష్టోపదేశంబుచేత॥ శృతి॥ గురోర్ముఖేన జ్ఞాత వ్యం అన్యథానోఫలభ్యతే॥ యనునట్లు మరల తెలివితెచ్చుకొని తన్ను తా తెలసి తాను జీవవ్యవహారికప్రపంచంబు తా గానని అంతర్బాహేంద్రియము లను నిగ్రహించి వైరాగ్యమనే ప్రత్యగాత్ముండైన లక్ష్మణమూర్తిని వెంటబె ట్టుకొని హంసోహమనే విశ్వామిత్రునితో బయలుదేరి షడాధారములనే పర్వ తములను గడచి రేచకమనే ధనుస్సు చేతబట్టి కుంభకమనే జ్ఞానాగ్నియనే తీక్షణబాణము నెక్కుబెట్టి దానిచేత యనాదియైన ఆవరణమనే విక్షేపశక్తి యనే తాటకిని వధించి యింద్రియమిత్రుండైన మారీచుని ఆనందమనే సము ద్రములో ముంచివేసి అంతర్బాహేంద్రియములనే బాహుప్రముఖులనే కరకు రక్కసుల ఖండించి దురభిమానమును విడచి అహల్యను గాలితో దన్ని మహా పవిత్రమైన తననిజరూపమును జేసి సహస్రారపురమనే ఏకాంతమనే మిథిలా పురము ప్రవేశించి శృతి॥ సర్వంఖల్విదంబ్రహ్మ సత్యజ్ఞానమనంతంబ్రహ్మ॥ మనే జనకుని దర్శించి యిహమూత్రార్థవిరాగమనే అనగ విరక్తియనే శివధన స్సు విరచివేసి త్రిగుణాత్మికమైన ముక్తికాంతయనే సీతాదేవిని వివాహము జేసుకొని ప్రతిబింబించిన మదమనే పరశురాముని భంగపరచి దహరాకాశ మనే సాకేతపురమనే మోక్షము ప్రవేశించి తాను జీవుడుగాడని నిశ్చయించు

కొని జీవభ్రాంతిని విడచి కేవలపరబ్రహ్మానందమనే పట్టాభిషేకమును వహిం పంబూని యిచ్ఛాశక్తియైన చుప్పనాతివలన చపలత్వము సంభవింపగ పరబ్రహ్మమనే దశరథుని యెడబాసి దహరాకాశమనే మోక్షమనే అయోధ్యను వదలి ముక్తికాంతయనే సీతను వైరాగ్యమనే లక్ష్మణమూర్తితో నమవ బయలుదేరి చలచిత్తమనే గంగయమునలనే సరయూనది దాటి ధీనిధియైన గుహుని యాదరణవడసి విక్షేపమనే మహారణ్యమునుదాటి త్రికూటమనే చిత్రకూటమున నిల్పి అహంకారమనే విరాధుని గూల్చి యుచ్ఛ్వాసనిశ్వాసములనే కాకాసురుని కటాక్షించి మనోసంకల్పమనే కన్నుగ్రుచ్చి నిర్వికల్పమనే కన్ను యిచ్చి జీవకళయనే రేతస్సనే నగస్త్యుని నాశ్రయించి ధైర్యమనే అస్త్రమును పరిగ్రహించి కామమనే విరూపియనే జీవభ్రాంతిని నిర్మూలముజేసి అవస్థాత్రియములనే ఆగామిసంచితములనే ఖరదూషణులనుఖండించి యిచ్ఛామాత్రుండైన మారీచు వాదింపగ పృథివిహంసయైన రక్తవర్ణమైన రాజసమనే రావణుడు మాయయనే డంబమనే సన్యాశివేషముతో వచ్చి మాయాశబళిత బ్రహ్మమై॥ శృతి॥ మామాసామాయా అనుశృత్యర్థః॥ యః-యేదైతేగలదో, సః-అది, మ-లేనిది, రావణుడు మాయయనే డంబమనే సన్యాశివేషముతో వచ్చి త్రిగుణాత్మకమై ప్రకృతియనే ముక్తికాంతయనే సీతాదేవిని నపహరించుకొనిపోగా నిష్కళాస్వరూపుండైన బ్రహ్మతేజోమూర్యాకారంబైన పరబ్రహ్మమనే ఆత్మారాముడు మాయామానుష్యంబు ధరించి సుఖదుఃఖములకు హేతువై దుఃఖమాగంతుకము సుఖము స్వాభావికమని విజృంభించి ఇచ్ఛామాత్రుండైన మారీచు వాదింపగ నతనిని గీటడంచి త్రిగుణాత్మకమైన అనాది మూలప్రకృతియనే ముక్తికాంతయనే సీతాదేవిని నపహరించుకొనిపోగా యమోఘమనే యావరణవిక్షేపమనే మహారణ్యములో విచ్చలవిడిగా దిరుగుచు ధీనిధియైన వివేకమనే జటాయువును విమలత్వమనే జీవన్ముక్తినొందించి చింతయనే కదంబుని వధియించి నమృతస్వరూపిణియైన జ్ఞానస్వరూపమైన శబరిని గాంచి చతుర్విధసుశ్రూషలు చేయుచు నంతఃకరణపూర్వకముగా పూజించి మనోలయము నొందించి బ్రహ్మైక్యానందమును పొంది వివేకజ్ఞానమనే సుగ్రీవాశ్రంబనే భ్రూమధ్యస్థానమనే ఋష్యమూకంబు ప్రవేశించి అజ్ఞానజడమైన వాలిని ద్రుంచి త్రిగుణాత్మకమైన ముక్తికాంతయనే సీతాదేవియొక్క నిజాంశమును తెలసి హంసస్వరూపుండైన హనుమంతుని బుద్ధికొల్పగ సంసా

రత్రియమనే మహాసముద్రమును లంఘించి సంకల్పములనే మనోయింద్రియములను లంకిణి ద్రుంచి అరిషడ్వర్గములనే రాక్షసులను మట్టుబెట్టి చతుర్వింశతియైన ప్రారబ్ధమనే యశోకవనము పాడుచేసి ముక్తికాంతయనే సీతను గని పెట్టి యుచ్ఛ్వాసనిశ్వాసరూపుఁడైన హంసస్వరూపుండనే హనుమంతుడు త్రిగుణశక్తియైన సీతాదేవిని గ్రహించి ఆత్మారామునియొక్క నిజస్వరూపమైన ముద్రికనిచ్చి శ్రీయాత్మారామునియొక్క నిజవృత్తాంతము నిజరూపమును బోధించి త్రిగుణాత్మికయొక్క సీతాదేవియొక్క ఆజ్ఞ దెలుసుకొని యాగామి సంచితప్రారబ్ధములైన చతుర్వింశతితత్వములనే లంకాపట్టణమంతయు పాడుజేసి హంసస్వరూపుఁడైన అంజనీదేవికుమారుఁడు గమనాగమనములుగలవాఁడైన హనుమంతుఁడు వాయువేగ మనోవేగంబున ఆత్మారామపరబ్రహ్మముయొక్క సత్తామాత్రంబైన యావరణవిక్షేపరూపంబైన లంకాపట్టణమంతయు దగ్ధము జేసి సర్వేంద్రియసమన్వితమైన ప్రారబ్ధమనే యశోకవనమంతయు పాడుజేసి అలయక సప్తవార్ధులు నావలి కీవలి కొక్కరీతిగా గలయగదాటి ఆత్మారామపరబ్రహ్మమైన శ్రీరామమూర్తి సన్నిధికిజేరి త్రిగుణాత్మికమైన ముక్తికాంతయనే సీతాదేవియొక్క నిజవృత్తాంతమంతయు వినిపించి ఆత్మారాముండు తా విజృంభించి మరల దెలివిదెచ్చుకొని యజ్ఞానజడమైన జంబుమాలిని నురుముజేసి సంశయమనే నక్షుని శిక్షించి కూటస్థుండైన విపరీతమనే యింద్రజిత్తుని దిరస్కరించి జీవభ్రాంతియనే పాశమును ద్రుంచి దశేంద్రియములనే తలలుగ రాజసమనే రావణుని నెదిరించి తిరస్కరించి ప్రకాశించే జ్ఞానాగ్నిని ప్రజ్వలింపజేసి ప్రారబ్ధమనే లంకను దగ్ధముజేసి జననమరణప్రవాహరూపకమైన సంసారమనే మహాసముద్రమనే వారధిగట్టి నిశ్చలత్వమనే సేతువును గట్టి మనోమారుతములను యేకముజేసి సప్తవారధులు నొక్కపెట్టునదాటి సప్తపర్వతంబులను గచ్చనకాయలవలె నొక్కపెట్టున నెగరవేసితెచ్చి సేతువును గట్టి సత్వదార్ఢ్యమైన విభీషణునిచేబట్టి యవిద్యయనే యింద్రజిత్తుని నెదిరించి తననిజస్వరూపమును దెలియక సందేహమనే నాగపాశములో జిక్కి సద్రూపుండైన గరుత్మంతుచే విడుదలనొంది శ్రవణేంద్రియమనే తామసమనే కుంభకర్ణుని సంహరించి అంతర్లక్ష్యమైన వైరాగ్యమనే లక్ష్మణుఁడు జ్ఞానాస్త్రమనే లక్ష్మణుఁడు మూర్ఛిల్లగ హంసస్వరూపమైన హనుమంతుని ప్రోత్సాహపరచి పునరావృత్తియనే సంజీవిపర్వతమును దెప్పించి వైరాగ్యజ్ఞానమైన

మూర్ఛదేల్చి చిత్పదార్థమైన యింద్రజిత్తును శోకమడచి యాగామిసంచిత ప్రారబ్ధమనే మూలబలమంతయు యోగజ్ఞాన బ్రహ్మాస్త్రముచే నిర్మూలముజేసి షడ్గుణములను నసురులను నాశనముజేసి సద్వాసనలచే అంతరారాముడైన శ్రీరామమూర్తియొక్క పరమభక్తులైన కపిసైన్యములను సంతరించి రేచకమనే బాణము నెక్కుబెట్టి దశేంద్రియములనే పదితలలుగల రావణుని నెదిరించి హృదయగ్రంథియనే లింగదేహమనే అమృతకళలను ఛేదించి దశేంద్రియములనె పదితలలుగల రావణుని సంహరించి ఆత్మారాముండు యింద్రియనిగ్రహుండై ఆరూఢనిర్వికల్పసమాధిపరుండై పరిశుద్ధతత్త్వాత్మకుండై సహస్రారమందు బ్రహ్మానందమనే అయోధ్యాపురము ప్రవేశించి తాను జీవభ్రాంతిరహితుండై పరబ్రహ్మమనే దశరథుడే తానై స్వయంప్రకాశాత్ముడై ఆత్మారామును హృదయాకాశమందు కోటిసూర్యులు కోటిచంద్రులుకు మించి యఖండతేజోమయాకారమై ప్రకాశించుచున్న యంతరారాముడైన శ్రీరామమూర్తి వామభాగమందు జ్యోతిర్మయాకారమైన త్రిగుణాత్మికమైన సీతాదేవిన్ని ఆత్మారాముడైన శ్రీరామమూర్తివారి పాదకమలములయందు యిడాపింగళ నాడులయందు సంచరించే హంసస్వరూపుడైన వాయుపుత్రుండైన మనస్సనే హనుమంతుడున్ను యిరువైయొక్కవెయ్యి ఆరువందల హంసలను గమనాగమనములను బంధించి యెక్కుబెట్టి కుంభించినవాడు లక్ష్మణుడును మనోమారుతదృక్కుల నెక్కుబెట్టినవాడు లక్ష్మణుడు.

సూర్యచంద్రనాడులనే యుచ్ఛ్వాసనిశ్వాసములనే వింజామరలచేవిసరుచున్నవాడు భరతుడున్ను యనుపమోజ్వలమైన రత్నసింహాసనమున సమరగ చిత్కళాసమూహములచేత ప్రకాశించుచున్న సహస్రారమనే రత్నపీఠమధ్యమునందు ఆత్మారాముడు సర్వేంద్రియసమన్వితుడై మునిసమూహములచేత ఆత్మారాముడైన శ్రీరామమూర్తి పట్టాభిషిక్తుడైయుండ నంత—

1. ఆత్మారాముడు శ్రీరాముడు శృతి॥ నిరాకారనిరంజన నిష్కళంక ఏకోనారాయణాత్పరం॥ అఖండతేజోమయాకారంబైన నిర్గుణ సాక్షాత్కారంబైన శ్రీరామపరబ్రహ్మంబు సహస్రారమందు.

2. త్రిగుణాత్మికయా యనిశము జగములబుట్టింప బెంప సమయింపంగ తగుమూలప్రకృతి జ్యోతిర్మయాకారంబైన కళాస్వరూపం అకారఉకారమకారాత్మకమైన ప్రణవస్వరూపం సీతాదేవియనియు భ్రూమధ్యమందున చెప్పబడినది.

3. వాయువహాంశమైన హంసస్వరూపుండైన హనుమంతుడు వాయువేగ మనోవేగములచేకూడిన మనస్సనే అంజనీకుమారుడు ఆంజనేయులు సుషుమ్న నాళము.

4 విష్ణుహంశమైన యనగ ఆపరబ్రహ్మంబుయొక్క హంశమైన సునీలమైన బిందుకళస్వరూపుడైన దృక్కుస్వరూపుడు లక్ష్మణుడు బ్రహ్మరంధ్రము. 5. అగ్నిహంశమైన కృష్ణవర్ణమైన త్రినేత్రము భరతుడు. 6. వాయువహాంశమైన నీలవర్ణమైన శత్రుఘ్నుడు. 7. సుషుప్త్యవస్థయే యజ్ఞానజడమైన కుంభకర్ణుడు. 8. పృథివిహాంశమైన రక్తవర్ణమైన జాంబవంతుడు. 9. రావణుడు దశేంద్రియము లనే పదితలలుగలవాడు రావణుడు. 10. అశ్వహంశమైన శ్వేతవర్ణమైనవాడే సుగ్రీవుడు. 11 విష్ణుహంశమైన స్ఫటికవర్ణమయిన విభీషణుడు. 12. సూక్ష్మకళాస్వరూపుడైన సునీలహంశ యింద్రజిత్తు. 13. వశిష్ఠమహాఋషి జగద్గురుస్వరూపంబైన శ్రీమన్నారాయణ మహాదేవగురుడు- పరబ్రహ్మము. తత్ పదార్థమైన అనగ ఆత్మారామపరబ్రహ్మమైన త్వం- నీవు, దత్తాత్రేయగోరక్షసంవాదమందు యీ అధ్యాత్మరామాయణము యొక్క యంతరాభిప్రాయము శృతిప్రమాణములు చెప్పుచున్నవి. ఏకనిరంతరసర్వం శివం భవసి యదిచ తథాఇదం వియదాదిః మృగతోయసమం తవ భవతి- బహుధా శృతయఃప్రవదంతి అంతఃహి తత్ ఉపమేయం ఉపమాచకథంవదామి త్వం ఏకనిరంతరసర్వసివం భవతి యదిచ త్వం నీవు అహం అవిభక్తః విభక్తః విహీనపదం భవతి త్వం- అహం కార్యఃకారణః విహీనపదః భవతి తన- యజనం కథం తపనంచ కథం యట్లు యిత్యాదిశృతిప్రమాణములు చెప్పుచున్నవి.

భావార్థం యెట్లనిన, ఏకనిరంతరసర్వశివం- కేవలుండు నిత్యుండు ప్రపంచస్వరూపుండు నిత్యమంగళస్వరూపుండైన, ఆత్మాః- ఆత్మారామపరబ్రహ్మము, భవతి యదిచ- అగుదువైన, తథా- అప్పుడు, ఇదం- ఈ, వియదాదిః- ఆకాశము మొదలైన పంచమహాభూతాత్మకమైన ప్రపంచము, మృగతోయసమం- యెండమావులయందు నీళ్ళవలె, తవ- నీకు, భవతి-అగుచున్నది. అనగ సర్వచరాచరప్రపంచము ఆత్మారామపరబ్రహ్మమునందు యీ ప్రపంచము—దత్తాత్రేయోపనిషత్తు॥ మృగతృష్ణజలంపీత్వాతృప్తిశ్చేదస్త్విదం జగత్॥ యెండమావులయందు జలములవలెను లేనిదే వున్నట్టుగ తోచినది.

యీ ప్రపంచము మిథ్యారూపకము. బృహదారణ్యోపనిషత్తు॥ యద్దృశ్యభా
వనాన్నాస్తి దృశ్యమేవతద్విసశ్యతి॥ సర్వదృశ్యమాననామరూప ప్రపంచము
తయు లేనిదే యున్నట్లుగ పరమానందమయుడైన సర్వచరాచరపరిపూర్ణు
డు అవ్యయుడయిన శ్రీ ఆత్మారామపరబ్రహ్మమునందు యీత్రిగుణాత్మకమైన
నామరూపసర్వచరాచర ప్రపంచమైన మూలప్రకృతి ఆత్మారామపరబ్రహ్మ
మందు ఆరోపింపబడినది—యెండమావులయందు జలముతోచినభంగి—బ
హుదా- పెక్కుతెరంగుల, శృతయః- వేదములు, ప్రవదంతి- చెప్పుచున్నవి.
అట్లుండగ, అతఃహి- అందువలననే, తత్ పదార్థం- ఆత్మారామపరబ్రహము,
ఉపమేయం మరియొకవస్తువతో సరిపోల్చునది గానివాడు, ఉపమేయం-ఉపమాన
ఉపమేయములకుతగినవాడుగాడు. అతీతుడు విలక్షణుడయిన రెండవయర్థము.
అనగ తనతో ఆత్మారామపరబ్రహ్మముతో సమానమైన వస్తువు మరియొ
కటిలేదని, వదామి శృతయః వేదములుచెప్పుచున్నవి. కథం-యట్లు, త్వమేవ-
నీవే, ఏకం నిరంతరసర్వశివం- తాను వక్కడయి ఏకమేవాద్వియంబ్రహ్మ
ము కేవల ఆత్మారామపరమాత్మస్వరూపమై, నిత్యమంగళప్రదాయకుండు
సుఖదుఃఖములు లేనివాడు అమృతుడు నశించనివాడు, అవ్యయః-వ్యయములేని
వాడు, నజాయతే- పుట్టనివాడు, భవసియదిచ- అగుచువేని త్వమేవ- తాను,
ఆపరమాత్మ, అవిభక్తః విభక్తః విహీనపదం- భాగము అభాగము అనగ
భాగముగానిదియు అనగ జీవాత్మ పరమాత్మల అనుభేదము లేనిది, భవతి-అగు
చున్నది. త్వమేవ- నీవు నిశ్చయముగ, కార్యః కారణ విహీనపదం- కార్యో
పాధియైన జీవుడు కారణోపాధియైన యీశ్వరుడు యీరెంటికి విలక్షణుడై,
భవతి-అగుచున్నావు. తవ- నీకు, హి- ఏ కారణమువలన, అవిలః- విశాలము
ను విశాల అవిశాలమును, నాస్తి లేవు, సర్వనిరంతర సర్వగతం- ఎల్లప్పుడును
సమస్తచరాచరంబుల బొందియుండియు. నసగ సర్వాంతర్యామియు శృతి॥ అ
ణోరణీయాం మహతోమహీయాం॥ సర్వభూతాంతర్యామియై, నిరంతరం స
ర్వ శివం- యెల్లప్పుడున్ను నిత్యస్వరూపమై సర్వమంగళకరమైన పరమాత్మ
యనగ యఖండతేజోమయస్వప్రకాశంబైన సర్వమంగళకరమైన శ్రీ శోభా
యుక్తమైన స్వయంప్రకాశమానంబైన, సః- ఆత్మారామపరబ్రహ్మమునకు,
దినరాత్రిభేదః నిరాకరణం- పగలురాత్రి భేదముగలదియు లేనిదియు వెలు
గు చీకటి యీరెండునుగాని వాడైన- ఉదితానుదిత నిరాకరణం ఆత్మారా

మపరబ్రహ్మము పుట్టుట పుట్టులేకపోవుట అనగ నజాయతె నమ్రియతె- పుట్టుకవృద్ధిలయములు రెండున్ను గలవాడున్ను, నిరాకరణం- పైరెండున్ను నిరాకరించినవాడున్ను గానివాడును లేనివాడున్ను, నిరాకరణాం- నిరాకరించినవాడయిన, జ్వలతియది- ప్రకాశించుచున్నట్టి అస్తితె, రవిచంద్రమసోః- సూర్యచంద్రులయొక్క, జ్వలనశ్చ- ప్రకాశము, కధం- ఎట్లు, భవతి- కలుగుచున్నది. స్వయంప్రకాశః- స్వయంప్రకాశమానంబైన, అఖండః- అఖండంబైన, సః- పరమాత్మఅయియుండగ సూర్యచంద్రులను యెట్లుప్రకాశింపచేసును. అనగ సూర్యనాడి చంద్రనాడి యనె రెండునాడులను తనయొక్క అనగ బలము చేత పరమాత్మయొక్క ఆత్మబలముచేత ప్రకాశింపబడుచున్నది—కావున తాను తనకుతానే ప్రకాశింపబడును. కేవలఆత్మారామ పరబ్రహ్మము భవేద్యది-అగుదువేని, గతకామ వికామవిభేదః- యిహాముత్రార్థఫలభోగవిరాగము గలవాడయు, భవతి- అగుచున్నాడు. బహిరంతర్భిదశ్చ- బయులు లోపలు యీరెంటియొక్క భిన్నమును, భేదః- భేదముగలవాడై అనగ విభేదః- భేదము లేనివాడై, అస్థి-వుండెను. ఇతి-అనియు, యది- చెప్పబడినట్లయితే, ఏకం- తాన ద్వితీయుడై యున్న, తె- నీకు, జ్ఞానావాశిష్ఠం వెదక వేద్య నిరాకరణాం తెలివియు గ్రహించేదియు అనగ యెరుకయు ఆత్మానాత్మవివేకజ్ఞానము అనగ ప్రజ్ఞానము వేద్య గ్రహణశక్తియు తన్నుతాదెలియుతగిన దానిని త్వమేహం త్వాం- నీవె, హం- నేనే, భేదాభేదనిరాకరణాం- భేదాభేదములను నిరాకరించి అనగ శృతి॥ నేతి నేతీతి నేతీతి వైశృతిః శేషితంపూర్ణముచ్యతె॥ పంచభూత పంచేంద్రియ జ్ఞానేంద్రియా పంచకోశ పంచవాయువులున్ను॥ శంకరోవాచ॥ అవస్థాపంచకం॥ నాహం దేహో నేంద్రియాణ్యాంతరంగం నాహంకారః ప్రాణవర్గో నబుద్ధిః ధారాపత్యక్షేత్రవిత్తాదిదూరః సాక్షీ నిత్యః ప్రత్యగాత్మాశివోహం॥

ఈ పైచెప్పిన పంచవింశతితత్వములు తాగాక వేరైనవిధము ఇది గాదు అదికాదని సర్వముతాగాదని గడద్రోచి అనగ తన్నుతాదెలసి మిగిలిన శేషపదార్థం పరబ్రహ్మపదార్థముగా తానుతానె ఆపరబ్రహ్మమెతానై సర్వవిషయేంద్రియాతీతుడై సర్వముతానై సర్వముతాగాక సత్యం యదార్థమయినది యని యోగినః- యోగులు, వదంతి- చెప్పుచున్నారు.

అట్టి ఆత్మారామపరబ్రహ్మమును బ్రహ్మణోరవ్యవః యనుశృతి॥ శ్రీ యుపనిషత్॥ మహదాదిజగత్సర్వం నకించిత్ప్రతిభాతిమె బ్రహ్మైవ కేవలం

సర్వం కథం వర్ణాశ్రమస్థితిః" భావార్థః॥ మహదాదిజగత్సర్వం- అవ్యక్తమైన మూలజ్ఞప్తికళామాత్రశరీరం అనాది అవ్యక్త మహత్తత్త్వము మొదలు ప్రపంచమంతయు, మే-తనకు నాకు వేరుగ, కించిత్తు-కొంచెమైనను, నప్రతిభాతి-ప్రకాశింపదు. సర్వం- సమస్తమైన ప్రపంచము, కేవలం- కేవలుండగు, బ్రహ్మైవ- ఆత్మారామపరబ్రహ్మమె, వర్ణాశ్రమస్థితిః- జాతులయొక్కయు నాశ్రమములయొక్కయు, స్థితిః- ఉనికి, కథం- యెట్లు కలుగుచున్నది. మహదాదిసమస్తప్రపంచమంతయును కొంచెమైనను నాకు వేరుగాదోచ లేదు. అంతయు కేవలుండయిన ఆత్మారామపరబ్రహ్మమె గావున వర్ణాశ్రమములయొక్క యునికి అనగ సంబంధం యెట్లుకలుగుచున్నది కలుగదనుట. అవ్యక్తనామరూపాత్మకమైన ప్రపంచమునకును ఆత్మారామ పరబ్రహ్మమునకును అభేదః- భేదములేదు, అని వేదవేదాంతోపనిషత్తులు ఘోషించుచున్నవి. ఋభుగీత॥ నిరాలంబం అశూన్యంచ వ్యోమాదిపంచకం శూన్యం సర్వదా సర్వం ఏకః నిరంతరం॥ భావార్థః —

నిరాలంబం- అధీనముకానిదియు లేనిదియు అనగ ఒకవస్తువుపోకూడుట ఒకవస్తువతానుకాకపోవుట, అశూన్యంచ- ఆత్మారామపరబ్రహ్మము శూన్యముగానిదియు నైన వ్యోమాదిపంచకం ఆకాశపంచకం అనగ ఆకాశ్ వాయువుః వాయువోర్ రగ్నిః॥

ఆపః ఆపఃపృథివ్యాదిజగత్-ఆకాశపంచకమహదాదిభూతములు, శూన్యం-అశరీరమైన పరబ్రహ్మము శరీరములేని పరబ్రహ్మము, సర్వదా-సమస్తవిధములచేత, సర్వం-యీ, విశ్వరూపం-జగద్రూపం-తత్సర్వం॥ అనిన్ని ఆలంబనములేనిదియు ఆవరణలేనిదియు అంతట నిండునదియు నగుపరమాత్మ పృథివ్యాపస్తేజోవాయురాకాశాత్ యీపంచమహాభూతములున్ను అశరీరం సర్వదాత్ శరీరరహితంసదా॥ గీతావచనమ్॥ ఆత్మారామపరబ్రహ్మము అనేకపెక్కు తెరంగులనుండు విశ్వమంతయు సర్వాంతర్యామియై పరిపూర్ణంబై నిత్యమై కేవలంబైయున్నది. తానైన కేవలాత్మ రామపరబ్రహ్మము రామపదవాచ్యుడు ఆదినారాయణుండైన పరమాత్మ అతనికిన్ని తనకున్ను అనగ ఘటాకాశసమ్యజ్ఞానమైన సర్వేంద్రియసమన్వితమైన విశ్వాకారుడు విశ్వమయుండైన ఘటాకాశమనే జీవాత్మకున్ను మహాకాశమైన ఆత్మారామపరబ్రహ్మమున్నకున్ను ఆత్మారై- ఆత్మార్థమునందు శ్రీశంకరభాష్యమునందు॥ దేహో

దేవాలయఃప్రోక్తో జీవో దేవసనాతనః॥ అనునట్లు జీవాత్మకు దేహమే ఆలయం ఆవరణ ఘటము. ఈజీవునకు దేహమే ఘటము. ఈజీవాత్మే దేవుడు. ఆత్మానం పరమాత్మ అయితే ఘటాకాశంబైన జీవునకున్ను అనగ తనకున్ను ఆత్మానం-పరమాత్మస్వరూపమైన మహాకాశమునకున్ను తానైన ఆత్మారామపరబ్రహ్మమునకున్ను, అభేదం- భేదము లేదని త్రిభాష్యకారకుడైన శ్రీశంకరులవారు వుపనిషత్ భాష్యే॥ ఘటే భిన్నం ఘటాకాశం స్వలీనం కథం భేదవర్జితం భవతి మనసా సార్ధం శివంచత్వమేవ భేదం నప్రతిభాతి నఘటేనఘటాకాశోనదేహేనచ జీవకః కేవలం బ్రహ్మసంవిద్ధి వేద్య వేదకవర్జితం॥ ఘనఘటాకాశ మహాకాశాంశమగు తానే జీవాత్మ యీజీవాత్మే పరమాత్మ యీపరమాత్మే తాను తాను తానైన తత్వం బ్రహ్మతత్వం విచారించగ తన్ను తా దెలియగ భావార్థః॥ ఘటె-ఘటమునందు, అనగ దేహం భిన్నం- భిన్నమైన,ఘటాకాశం-ఘటాకాశము, స్వలీనం-తనయందు అనగ ఆత్మారామపరబ్రహ్మమునందు లీనము నొందిన మహాకాశం, కథం-యెట్లు, భేదవర్జితం-భేదము లేనిదియు,భవతి-అగుచున్నదో,మనసా-మనస్సుతో,సార్ధం-కూడికొనియుండు జీవాత్మయు, శివంచ మంగళస్వరూపుండైన,ఆత్మానం-ఆత్మారామపరబ్రహ్మమునకును, మే-నాకున్ను, భేదం-భేదము గలదిగా,నప్రతిభాతి-తోచలేదు, కథం-యెట్లు, ఘటేన-ఘటముచేత,ఘటాకాశః-ఘటాకాశము న లేదో, తథా-అట్లు, దేహేనచ దేహముచేతను, జీవకః-జీవాత్మ, న లేదు, వేదవేదకవర్జితం- తెలియదగినదియు తెలుపువదియు ననువాసిచేత యీరెటిచేత దలపబడిన, కేవలం అద్వితీయుండగు-బ్రహ్మ బ్రహ్మము,స విద్ధి-చక్కగా నెరుగుము. తన్ను దా దెలియుము అనగ జీవబ్రహ్మ భేదము లేని పరతత్వస్వరూపుడవు దేహము లేనివాడు పుట్టుక లేనివాడు నశించనివాడు అయ్యుండగ భేదమెట్లుగలుగును.

కుండ నొక్కచోటనుంచిన మొదల అందు ప్రతిబింబించియుండు ఆకాశమగు ఘటాకాశమునకును మహాకాశమునకును నెట్లు భేదము లేదో యట్లే మనస్సుతోగూడిన అనగ ఆత్మారామపరబ్రహ్మమునందు అవ్యక్తంబనే అనాది మూలజ్ఞప్తిమైన జీవజ్ఞప్తిమైన సీతాదేవి మూలప్రకృతి మనస్సుతోగూడియుండు జీవాత్మకును పరమాత్మకును భేదము లేదు. ఎట్లనిన ఘటముతోడి సంబంధముగాని ఘటమువలన గలుగుటగాని యింకను నేవిధమైన సంబంధము ఘటాకాశమునకు లేదో అదెట్లనగా ఆకాశము సమస్తప్రపంచము నిండియున్నది.

కాబట్టి మనము కుండబెట్టినచో కుండయందుగాన్పడు ఆకాశము ఘటాకాశము ఘటము పగిలినవెంబడినే ఘటాకాశము మహాకాశమగుచున్నది.

సర్వేంద్రియ అంతరేంద్రియ బాహ్యవ్యవహార వ్యాపకుండైన ఆత్మారామపరబ్రహ్మముకు దేహములోటి యేవిధమైన సంబాధము లేదు. దేహము నశించినను జీవాత్మకు నాశనము లేదు. తనకు నాశనము లేదు. కాబట్టి శ్రుతి॥ జ్ఞానేనష్టేయమహోశ్క్యపశ్చాజ్ఞానం పరిత్యజేత్॥ అనునట్లు జ్ఞాతృ జ్ఞేయములు లేని కేవలుండగు పరమాత్మ అనగ ఆత్మారామపరబ్రహ్మము నెరుగును. కాబట్టి బృహదారణ్యోపనిషత్తు॥ వేదాః లోకాః న సురాః న యజ్ఞాః న వర్ణాశ్రమా బ్రహ్మచర్యగార్హస్థ్య వానప్రస్థసన్యాసతురీయః॥ న జాతికులె న ధూమ్రమార్గః న దీప్తిమార్గః న పరమార్థ తత్వమేవ బ్రహ్మైక్యరూపం॥ ఇత్యాది భావార్థః॥ వేదాః-నాల్గు వేదములు, న-కాదు, లోకాః- పదునాలుగు లోకములును,న కాదు,సురాః-ముప్పదిమూరుకోట్లదేవతలు, న-కాదు,యజ్ఞాః-దేవయజ్ఞము పితృయజ్ఞము మానుషయజ్ఞము, న-కాదు, వర్ణాశ్రమా-బ్రహ్మక్షత్రియవిట్ఛూద్రులనే నాలుగువర్ణములును బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థసన్యాసతురీయములను అయిదాశ్రమములను,న-కాదు, జాతికులే- తెగవంశము,న-కాదు,ధూమ్రమార్గః-ప్రకాశమార్గము, న-కాదు, పరమార్థతత్వమేవ-మోక్షార్థమునకునైన జ్ఞానమే, బ్రహ్మైక్యరూపం- ఆత్మారామపరబ్రహ్మము యొక్క కేవలనిజస్వరూపము కాబట్టి నాలుగువేదములు ఆత్మారామపరబ్రహ్మరూపముకాదు. పదునాలుగుభువనములు బ్రహ్మముగాదు. ముప్పదిమూడుకోట్లదేవతలు బ్రహ్మముగాదు. దేవమానుష పితృయజ్ఞములు బ్రహ్మకాదు. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులును బ్రహ్మకాదు. బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థసన్యాసతురీయాశ్రమములు బ్రహ్మగాదు. తెగలు బ్రహ్మకాదు. వంశము బ్రహ్మకాదు. చీకటిత్రోవ అనగ అజ్ఞానమార్గముగాదు. ప్రకాశమార్గము అనగ జ్ఞానమార్గముగాదు. మోక్షసామ్రాజ్యము.

గద్య.

ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర గురువరకరుణాకటాక్షవీక్షణాయత్తచిత్తచైతన్యజగజ్జేగీయమానప్రకర్షితాత్మికతనై సచ్చిదానందగుణగణాతీత వేదవేదాంగ మంత్రమంత్రార్థ శ్రీమద్గురుపాదుకాపూర్ణదీక్షోపక్షదక్షత్వ శుద్ధనిర్గుణ నిజబోధపరాయణాపారీణ పారాయణధురీణ అజ్జరపు సూర్యనారా

యణాఖ్యవిరాజమాన ప్రభాశితప్రజ్ఞాప్రకర్షితప్రథితనై వేమూ
రివంశపయఃపారావార రాకాసుధాకరస్య కౌండిన్యసగో
త్రవీరయభాగమాంబాగర్భ కనిష్ఠజనితహరితసగోత్ర
సౌభాగ్యవతీ సామ్రాజ్యభోజ్య విద్యోపాసనావర
ప్రసాదకవనాకవిత కాట్రపులపల్లి సూర్యనా
రాయణయోగినీ ప్రణీతంబగు శ్రీమహఋ
షినిఘంటితయోగశాస్త్రబ్రహ్మవిద్యా
యాం లింగదేహయోగము

ఆత్మారామాయణము

ఏకాదశమప్రకరణము

సమాప్తము.

శ్రీ మహాఋషి నిఘంటిత రహాగశాస్త్రము.

ద్వాదశ ప్రకరణము.

మనోసూత్రము.

—॥ వైవస్వతమనువు ఇక్ష్వాకునకు మనోసూత్రము బోధించుట. ॥—

మంగళప్రదమగు పూర్వపండితులకును, పరమేశ్వరునిభక్తికిని, యోగసిద్ధికిని, కైలాసమునందుండు ప్రమదాదిగణములకును పరమాత్మైక్యానుసంధానోపదేశము చేసిన గురువర్యులకును నమస్కారములు —

మోక్షసంపదానంద నిశ్చయమెరింగి యనుష్ఠించునట్టి మహాయోగులకు భూలోకములోని జనులు ముక్తినొందుటకొరకై పునరావృత్తిరహితమైన మోక్షసామ్రాజ్యమార్గము నుద్ధరించిరి. సంసారబంధమును విడిచి అతిశీఘ్రమున ముక్తిపథమును కరతలామలకముగ నొందజేయును. శరీరమునందు ఆత్మయుండువరకును వాడు యెచ్చటనుండినను సుఖమైనను దుఃఖమైనను మోక్షమునైనను అనుభవించినను వీనికన్నిటికి మనస్సే కారణమైయున్నది. కావున శృతి॥ మనమేవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః॥ అనిచెప్పబడియున్నది. అనగ బంధమునకును బంధవిముక్తిమైన మోక్షమునకును మనస్సే కారణము. మనంబే స్థూలసూక్ష్మముల్ మాతృమానమేయముల్ మనంబే కామరాగరోషమత్సరాదివృత్తులున్ మనంబే సర్వధర్మముల్ మనంబే బంధమోక్షముల్ మనంబే దృశ్యమంతయున్ గ్రమంబుచే నెరింగినన్— యిట్టిసంకల్పవికల్పములచేత కూడినమనస్సునందుండు యిహపరకోరికలను మొదలైన సమస్తములైన కోరికలును వదలినవారికి తప్ప తదితరులకు మోక్షము గలుగదు. వైరాగ్యములేనివారు కొండగుహయందును సముద్రములయందునను పడిన ప్పటికిన్ని భూలోకమెల్ల తిరిగి అచ్చటచ్చటగల దివ్యక్షేత్రములలో స్నానము జేసినను పుణ్యక్షేత్రములలోని అర్చావతారవిగ్రహములను దర్శించినను ముక్తి లభించదు. కావుననే శృ॥ తీర్థానితోయరూపాణి దేవాఃపాషాణమృణ్మ

యాః॥ అనిచెప్పబడియున్నది. శృతి॥ సర్వం బ్రహ్మమయం॥ అనగ వైరాగ్యనకు మాత్రమె ముక్తిలభించును. నాలుగువేదములును ఆరువేదాంగములును అరువదిరువదినాలుగు కళలును చదివినప్పటికిన్ని బ్రహ్మపదమును బొందరు.

కావుననే ఇహలోకసంబంధమును వదలి పరమాత్మతత్వవిచారణ చేయుచు రాజయోగియై మౌనమునువహించినవారే పరబ్రహ్మైక్యమును బొందుదురు. శృతి॥ మౌనం నిర్వాసనంచతత్ మౌనాన్ముక్తిః॥ యని యున్నది. శృతి॥ విద్యాంతం బ్రహ్మవిద్యాంతం వార్తికాంతమగోచరం సాంప్రదాయరహస్యంచమౌనం నిర్వాశనంచతత్॥ మహాఋషులున్ను మహాయోగులున్ను లోకులందరున్ను మాయలోజిక్కియున్నారని దెలసి పరబ్రహ్మముయొక్క నిశ్చయమును తెలియుటకు ఆత్మ విచారణచేయవలయుననియును ఆత్మవిచారణచేతనే ముక్తిగలుగుననియును కాబట్టి ఆత్మనుయెరుగవలయుననియును ఇదితప్ప అనాదిగానుండు మూలకందమైన కర్మనుగూర్చి విచారించే ప్రయోజనము లేదనియును మరియు దానిని దెలుసుకొనుటకును యెవ్వరికిని సాధ్యముకాదనియును బోధించెను. కావుననే శృతి॥ మాయాంవిద్యాచస్వయమేభవతి॥ అని చెప్పబడుచున్నది.

దేహమనే అశ్వద్ధవృక్షమనే ప్రకృతియనే చెట్టుశాఖయొక్క ఆదియును అంత్యమును తెలసికొనుటకు బ్రహ్మదేవునకునైనను శక్యముకాదు. ఆ వృక్షము కొమ్మలు గీ॥ ఊర్ధ్వమూలమధఃశాఖా అశ్వత్థం ప్రాహురవ్యయాం చందాంశి యశ్వపర్ణానియస్థం వేదసవేదవిత్॥ ప్రకృతియనే అశ్వత్థవృక్షముయొక్క కర్మవాసనయును ఆకుయొక్కచాటునందు ననగ ఇంద్రియములచాటున సకలమైనబ్రహ్మవిష్ణురుద్రాది లోకంబులన్నియు యున్నవి. కాబట్టి యే బ్రహ్మదులందరును చచ్చిచచ్చి పుట్టుచున్నారు. అట్టిచావుపుట్టుకలకు హేతుర్భూతముగానుండు ప్రకృతినిదెలసినయెడల పోగడవచ్చును గాబట్టి శృతి॥ మామాదురత్యయా। గీత లు చెప్పుచున్నవి.

ధృతిస్మృతి॥ వ్యాసోనారాయణోహరిః॥ యున్నదిగాబట్టి వ్యాసులవారి వంటి మహాయోగి అనగ తన్నుతాదెలసిన మహాయోగి తన్నెవరుపిలచినను బల్కకుండును. తిరుగపిలచినను వున్నాను లేననియైనను చెప్పకవూరకుండును. తెలిసితెలియకయుండును. ఇలనిర్వాసనుని సాటియెంచగలరే తన్నుయెవ్వరుతలచినప్పటికిన్ని తనువుదాగాదనియుండును; అట్టియోగి సదా బ్రహ్మ

క్యసంధానము చేయుచుండును. ఈరీతిగానుండు యోగి సాక్షాత్ పరమశి వుడుగా యెచ్చోట గనబడుచుండును. వేదశృతి॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే శివశ్యహృదయంగుః విష్ణుః యిత్యాదిప్రమాణములు చెప్ప బడుచున్నవి.

శృతి॥ వుదాసీనవదాసీనో గుణైర్యోనవిచాల్యతే॥ అని యున్నది. బ్రహ్మదేవుడు కడుపునందు బంగారముగలవాడగుటచే రోగియయ్యెను. పరమశివుడు బిక్షమెత్తుచు తిరుగుచున్నాడు. విష్ణువు సకలభోగములనను భవించుచున్నాడు. దక్షిణామూర్తి మహాయోగపురుషుడాయె. అర్ధనారీశ్వ రుండు కామాతురుండాయెను. మహాయోగులకు యిట్టిరూపములు గలవుగా బట్టి అట్టిమహాయోగీశ్వరులైనవారు లోకంబున నెవ్వరును లేరు. అట్టి మహా యోగులకు పైనజెప్పిన రూపములు గలిగినదెట్లనగ బంగారుపుచ్చకాయల ను పండించి దానితో కడుపునింపించికొన్నవాడును సన్యాసియై బిక్షమెత్తిన వాడును యువరాజుగా నుండి సకలభోగముల ననుభవించినవాడు మహాత్ము డై యోగసిద్ధిని బొందినవాడు గాబట్టి యింద్రియములకు వశుడై సర్వవిష యములలో దగిలినవాడైనను మనస్సునందు ఆవిషయములను గూర్చి సదా చింతింపక మహాత్ములవలె చింతింపక మహాత్ములుసంచరించుటకు విషయాభి లాషకు కారణములైన సంసారములను విషయములని దెలసికొని దానిని జ యించుటకు సాదనమహాత్ములైన యోగపురుషులకే తెలుసు. సచ్చిదానంద స్వరూపుండైన పరమాత్మ సర్వదా బ్రహ్మతేజస్సుతోగూడి శాశ్వతుండై యుండును. ముప్పదిరెండు మహాదానంబులను జేసి పుణ్యమును సంపాదించి ఆపుణ్యబలముచేత మనస్సును దీర్ఘవిచారణచేసి మహాదానాదులన్నియు పర మపదప్రాప్తికి సాధనముగావనియు దానాదులన్నియు యిష్టప్రకారములయిన ఫలములన్నియు యిచ్చునవి యనియు దెలిసికొని ఆమీాదజ్ఞానదీపమును నమ్మి పునర్జన్మాదులకు హేతువులైన కామాదివైరులను యణగద్రొక్కుచు॥ కా మక్రోధంచ లోభంచ దేహేతిష్ఠతి తస్కరః జ్ఞానరత్నాపహారేణతస్మాత్ జాగ్రతజాగ్రతః॥ కావున శృతి॥ జ్ఞానదేవతుకైవల్యం॥ యని చెప్పుచున్నవి. మా నవశరీరముతో గూడిన భూలోకమందున్నప్పుడే యిహలోకసౌఖ్యమునకు కా వలసిన ప్రయత్నమునకుగాని పరలోకసుఖములకు గావలసిన ప్రయత్నములు గాని చేసికొన్నయెడల జరామరణముగలిగినప్పుడు పుట్టిగిట్టుచుండును. మహా

ప్రళయకాలము వరకైనను ప్రయత్నముచేసి పరమాత్మైక్యముఁగోరుము. లేనియెడల ఈనరజన్మము వ్యర్థమగును గాబట్టి కొందరు తెలివిలేక దేవుడు ఎక్కడనో యున్నాడనియును కొల్వైయున్నాడనియు జెప్పెదరు. దేవుడు హంసస్వరూపుడై సత్వగుణమనెడు తేరుతోడ వాహనమనెడు షడ్చక్రములమీదుగ నెక్కి శరీరమందే సంచరించుచున్నాడు. కావున శృతి। దేవీహంస్యాగణమయీ॥ యని యున్నది. కాబట్టి చీకటిలోగల వస్తువును దెలిసికొనువరకును దీపముకావలయునుగాని ఆవస్తువు దొరికినమీదట దీపముయొక్కరలేదో ఆప్రకారమె పరమాత్మసమాగమనముగలిగిన మీదట దేహములతోపని లేదు. పరమాత్మతత్వమును బోధించు గురువులయొక్క చరణములను బట్టి వానిని కోపాదులైన కుక్కలు గురువగుతనకు సద్గతినిజూపు గురువులయొక్క పాదమును విడచినవానిని కుక్కయనే కోపమునకు బాధగల్గి తన్నుతాను దూషించుకొనును. కావున కుక్కయైన కోపమును సంపూర్ణముగా మ్రింగినవాడు—మహాత్ముడు. అహంకారవిసర్జయేత్॥ అహంకారమును విడిచి వెయ్యవలెను. కాబట్టి ఆత్మవిచారణచేసి సర్వంఖల్విదంబ్రహ్మ యనుటను యెరిగినందుచేత సర్వముతానుతానైన వాడే. జీవాత్మయె పరమాత్మయని తెలసినందువలన అజ్ఞానముచేత దేహసూన్యుడాయెను. కాబట్టి జీవునికంటె ఆత్మ యనునది వేరొక్కటి కలదని తెలసి మోహబుద్ధిని వదలును. మోహము వదలినమీదట జీవాత్మపరమాత్మ భేదములు దెలియును. నశ్వరమైన యీగులినవశరీరము యెన్నెన్నివిధములు నుపచరించినను ఒకనాటికి క్రిందపడిపోవును. కాబట్టి శాశ్వతమైన సుఖమునొందుటకొరకు అణవ కార్మిక మాయిక మాయయేకతిరోధానములనెడు పంచములైన మురికిని బోవునట్లుగా చేసికొని భేదబుద్ధి బోగొట్టినయెడల మోక్షముగల్గును. పిల్లియైనది ఎలుకనుబట్టినట్లు అంతటితో తృప్తిబొందక కోడిఁగూడా బట్టుటకు ప్రయత్నించును. ఈప్రయత్నమెల్లను నేననెడు మమత అహంకారముచేతనే గలుగుచున్నది. అనగా కొంచెము తెలుసుకొని యూరకుండక మరిమరిప్రయత్నముచేయవలెను. సర్వవిషయములను యెరుగవలయునని యర్థము. కాబట్టి యీలోకంబున గల మనుష్యులు పసువులు మొదలగునవన్నియును బ్రహ్మమని తెలిసినయెడల యెంతమాత్రమును దుఃఖములేక మోక్షమును జెందునుగావుననే సర్వంఖల్విదం బ్రహ్మం బని చెప్పబడినది.

గీతాభాష్యే॥ తెనుగుపద్యం॥ మరియుదధిఘృతము మాసులం దనలంబు కాయసుమములందు సౌరభంబు తిలలతైలమట్లు దేజరిల్లు జీవాత్మసాక్షివేశ-- పెరుగునందు నేయియును, కట్టెయందు నిప్పును పుష్పములయందు వాసనయును, నువ్వులయందు నూనెయును ఏప్రకారము అడగియున్నదో ఆప్రకారమే మానవశరీరమునందు జీవాత్మ ప్రకాశించుచున్నాడు. ఎట్లనగ. కట్టెను కట్టెనుజేర్చి యజ్ఞమందు అగ్నిప్రజ్వరిల్లజేయుటకు అరణిని- తరుమనట్లు తరువగా తరువగా—అగ్నికల్గును క్రృష్ణశ్రృతి। దారుమధ్య సజ్ఞోరురుజ్వాలప్రొమొక్షసా చారుహృద్గతాంకురం విరాజితేయథాకథా జ్ఞానమ-దవాస్వయందభేదకో విధర్యశం గోపహూపకం స్వరూపప్రకం గుహుంభజే॥ యిట్లుచెప్పియుండగ తన్నుతాతర్చుటకు కారణంబు యెట్లనిన, పెరుగునుతరువగ తరువగ నెయ్యిగలుగును. ఆప్రకారమె శరీరమునుగూర్చి విచారింపగ విచారింపగ నిశ్చలతత్వమె పరబ్రహ్మము తానని దెలియును—(శ్రీ)రామహృదయం॥ సివజీవైక్య సమాధియందు విలస్యచిన్మాత్రతత్వంబు దానవలీలంగని ప్రాణ్ణస్త్రై పిదప మాయాసంశృతింజెందినన్ దవ్వులన్ నేర్చునె యోగి, పాలుపెర్గైదచ్ఛాగయానవనీతం బికచల్లలో గలయునే నానాప్రకారంబులన్॥ యనునట్లు తనయందు తానేతరచవలయును. శరీరమునందు ప్రకాశించుజీవాత్మ యిట్టివాడని తన్నుతాదెలియునందాక దేవుడు మరొకడున్నాడని భ్రమలుగలుగ మున్నవి. ఇట్లువిచారించి జీవాత్మ పరమాత్మస్థితి దెలిసికొన్నవాడు తా దేవుడని తన్నుతాదెలిసిన మహాయోగులైనట్టివారికి మోక్షము సులభముగా సిద్ధించును. భూమిలోపల చాలాకాలము బ్రతికియుండియు పరమాత్మయిట్టిదని తన్నుతా దెలిసికొనని మూఢుడు చచ్చుటకును పుట్టుటకును జన్మమెత్తినట్లు తలంచును. యెరుకయను పరమాత్మను మరచిపోవుటకు కారణమెయ్యదియో అది యేపరమాత్మలీనమగు స్థలమే పరబ్రహ్మస్థానము.

శృతి॥ రాజనాజేశ్వరీయోగం చక్షోరోర్వమధ్యేస్థితం గుహ్యా అంగుష్ఠపరమాత్మకం తదర్ధంచాపిలసర్వార్ధం తస్మాగ్రేసూక్ష్మకం ధృవం- మంత్రిపుష్పం పద్మకోశప్రతీకాశం హృదయంచాప్యధోముఖం అధోనిష్ఠ్యావితస్త్యాంతు నాభ్యాముపరితిష్ఠతి, హృదయంతద్విజానీయాద్విశ్వస్యాయతనం మహాత్॥ నాభికమలమధ్యే జ్యోతిరానందరూపం, హృదయకమలమధ్యే, సూర్యబింబానరూపం, భృగియుగళమధ్యే హంసమార్గానరూపం, సగళమిదమయం స్థూల

సూక్ష్మాదిరూపం, సహితరపరం పాతుమాంబ్రహ్మరూపు॥

అని ఈప్రకారము తనయందు తాను, తనుదాదెలిసి సమరజ్ఞానభావ ననంతతంబు గలుగ వరము ప్రసాదింపవలయుదేవా యనియు తనయందు నిఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబుగా జరుపువాడు యనిభాగవత వార్యోక్తియున్నది. మానుయందు అగ్నిమరగియుండనగునుగాని, అగ్నియందు మ్రానుమణగియుండుటకు శక్యముగాదు. సంసారియైనవాడు (రాజయోగి) మ్రానియందు అగ్నియున్నయట్లు- లోకములనగుచు తానుండియు కనబడకుండును. మేఘము కప్పినయెడల, సూర్యుని కనుబడక జేయును, చిత్తము అడ్డమైనయెడల సమాధిని జేరుచును. గురువు చెప్పిన విషయములును "ధరణిలోపల నానారుతత్వములకు నవ్వలైయున్నతత్వంబు నెవ్వడెరుగు శిసివృష గురురూపమున వచ్చిచెప్పకున్నె" యిట్లు చెప్పుచున్నవిగాన జ్ఞప్తిదెచ్చుకొనుటకు ప్రతిబంధకములైన మెరుపులు నష్టమైనయెడల మోక్షము గలుగకుండును. సత్వగుణముతోగూడి వర్తించువానికి గురువుతనంతట వచ్చి బోధించును. శృతి॥ హరుడుగురుడై, వచ్చును (యెట్లనగ) నేను నీకొరకునై మేను దాల్చికుని పూనివచ్చినవాడ పరముదెల్పుటకు మేనుతోనున్నట్టు మరితోచువాడ, యీమేను నాకెప్పుడూ లేదన్న నీవుం దేవరకే మేనూనాకుండూనోయన్నా యని ద్విపదార్థములు అచల గ్రంథం చెప్పుచున్నది. కాబట్టి అట్లులేకసామాన్యులు యెన్నాళ్ళువెతకినను సద్గురువును తెలిసికొనజాలరు. లోకమున సర్వమును దెలిసిన మహానుభావులు గలరు గాని అతడు అందరికిని కన్నులకు కనబడడు. అవాఙ్మానసగోచరుండైన వాడు బ్రహ్మజ్ఞాని అకర్తయై నిష్కామకర్మఫలమును బొందక నిష్కర్ముడై సంసారమందు దగిలినవాడైనను- ఆలుబిడ్డ లాదిగాగలవారియెడల, విశేషము, ప్రీతినుంచి సదావారిక్షేమమునే గోరుచు తనగతిని తలంచకుండుట తగదు. ఎప్పుడును సంసారములోనుండువాడు, అన్నివిషయములను విషయములనంటినట్లు చూచుచుండవలయును. సర్వమునెఱింగిన వేదాంతవేత్తలు విషయసుఖములందు దగులకయుండురు. ఆకర్తలకును జ్ఞానాపూర్ణుడు బాహ్యచేష్టల మనస్సంకల్పుడై చేయునేమైనం బ్రాకృతమట్లు వానిగని తానాచేష్టలే చేయగ బో నల్పజ్ఞుడు వంచనఁ నాది దలంపుల్ మానకాపూర్ణుడుఁ నేనంచుఁ ఫలమేమిజేయుడు- నిశ్చితలేకుండినఁ అట్లుండును. ప్రతివచనమునందును, బోధించునట్టి విషయమునందును,

గుహా మొదలగు అంధకారములందును, సకలలోకములను, బోధాచార్యుండైన గురువేయాధారమై యుండునుగావున, మంత్రమంత్రార్థమంత్రాభిధానదేవత స్వరూపంబులను నీకు దాపకేను. యెఱుగదగు గురి తనకంటె యెద్దిలేదు ఏమి చెప్పుదు శ్రీమహాగురునిమహిమ ఇట్లనే వచనములచేత గురుమహిమనుగూర్చి గొనియాడబడియున్నదిగాబట్టి- పుణ్యకార్యముగాని అకార్యము లోనగూర్చువారికి తెలియనేరదు. ధర్మమును దెలసిన సర్వజ్ఞమూర్తియైన యోగి యగువాడు తెలుపవలయును.

భార్యయందును బిడ్డలయందును ధనమునందును విశేషముగా కోరిక గలిగి మోహసముద్రమున మునింగినవారికి పరమపదముగలుగనేరదు. లోకమునందలి సకలాభిలాషలును వదలి మహానుభావుని కృపచేత, శృతి॥ గురోః కృపాః ప్రసాదన మోక్షసంపదలభించును. సద్గురుకృపలేనివాడు యెన్నాళ్ళు యెన్నిగ్రంథములు చదివినను శృతి॥ అనంతశాస్త్రం- బహువేదితవ్యం అల్పశ్చకాలో బహవశ్చవిఘ్నాః యత్సారభూతంతదుపాశితవ్యం హంసోయథా క్షీరయిహాంబు మిశ్రమః॥ అనంతశాస్త్రసారాంశమును అనుభవమును, హంసవలె యనుభవము గ్రహించవలయును. వ్యర్థమగుదు. అదిసద్గతిగలుగజేయదు. సద్గురువును దైవమని భావించి ప్రకటించును. కావుననే, గురుగీత॥ గురురేకో జగత్సర్వం బ్రహ్మవిష్ణుశివాత్మకం గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మైశ్రీగురువేన్నమః గురోఃపరతరంనాస్తి నగురోరధికం॥ ఇత్యాది శృతులు చెప్పుచున్నవి.

యోగధ్యానాదులు జేయువాడు స్వస్థచిత్తుడై మౌనము నాశ్రయించియుండునప్పుడు పరులుచూచి తన్ను వెఱ్ఱివాడనియు పెండ్లాము బిడ్డలకు కూడుగుడ్డ యిచ్చుటకు చేతకానివాడనియు నిట్లు దూషింతురే యనే సిగ్గుతో గూడి సంసారబంధములో దగులుకొన్నవానికి ఆనందముకలుగదు. గురువుయొద్ద శుశ్రూషాదులు చేయకగాని సిగ్గుబోదు. పరులదూషణను లక్ష్యపెట్టక గురువుకడకు నేగి సద్విషయములను దెలుసుకొన్నవాడు శాశ్వతసుఖము యనుభవించుచుండును. కాబట్టి శృతి॥ పుత్రదారాదిసంసారో యోగాభ్యాసస్యవిఘ్నకృత్॥ అని యున్నది.

ఈలోకంబున తల్లియు, భార్యయు స్త్రీలే గనుక వీరిద్దరికిని భేదంబు లేదు. తల్లిని తండ్రి వరించును. భార్యను తాను వరించును. తల్లి ఆలు వీరిద్దరును వారొక్కొక్కరికి భార్యలేయైరి. తల్లివలన తానుగల్గి దుఃఖముగలుగు

చుండుటచేత తనభార్యవలన గలుగువారును దుఃఖమును పొందును కదాయని తెలసి సంగమములేకుండుటకు ప్రయత్నించువాడే తత్వజ్ఞానియనబడును. కావుననే శృతి॥ జన్మదుఃఖం జరాదుఃఖం జాయాదుఃఖం పునఃపునః సంసారసాగరందుఃఖం తస్మాత్ జాగ్రతజాగ్రతః॥

దుఃఖం ఆగంతుకము సుఖము స్వాభావికము గావున ఆశయెందాకయున్నదో అంతదాక కర్మబంధమును యవలంబించినవాడే సర్వదుఃఖములను వదలి మోక్షమునొందును. కావుననే శృతి॥ ఆశయాపరమందుఃఖం నిరాశాః పరమంసుఖః, ఆశాబద్ధతేలోకే కర్మణాబహుచింతయే॥ అనిచెప్పబడియున్నది.

పరమాత్మయందలి నాదమును విన్నట్టు యోగి కోరికలయందు దగులుకొనడు.

ఆత్మయందలి కళలే తత్వము బ్రహ్మము యనబడును. మహదహంకారబీజభూతముల ప్రకృతియను పరాశక్తిబిందువు యనంబడును. బిందువునందు బుట్టిన చతుర్విధవాక్కుల ధ్వనిసమూహము నాదమనబడును. క్షేత్రజ్ఞుడు చైతన్యుడు జీవుడు యను నామధేయంబులు కళలు యనంబడును. వీని కతీతమైనది బ్రహ్మమని చెప్పబడును. శృతి॥ బిందునాదుకళాతీతం యస్థంవేదసవేదవిత్॥ చెప్పబడియున్నది.

వస్తువుండేచోటు వెతకినయెడల కనబడునేగాని వస్తువులేనిచోటు వెదకినయెడల యేమియు కనబడదు. మరియు వెదకినను ప్రయోజనములేదు. ఇంతేగాక నిజముగా వస్తువుండేయెడల దానిని దెలిసికొనుటకు పాతాళాంజనము మొదలగునవి సాధనములు అవస్యములేదు. అప్రకారమే నిజముగా పరమాత్మను దెలియజేయు యోగికి శిష్యుడు శుశ్రూషచేయనక్కరలేదు. వస్తుతత్వమెరింగిన మహాత్ముడు తానే శిష్యునకు కనంబడి బొందును.

గురువుయొద్ద బ్రహ్మమును యెరిగినప్పటికిన్ని శాశ్వతమైన మోక్షము గలుగదు. ఎందుచేతననగా తనకు తెలియునని పరులు తన్ను బొగడుటదలచి నేను బ్రహ్మము నెరిగితినని చెప్పుకొనుటచేత గురుబోధము వ్యర్థమగును. కాబట్టి బ్రహ్మమును దెలిసినయోగి తనలోనె భావించుచు పరులకు దెల్పకుండును. శృతి॥ మనసా మనఆలోక్యస్వయంవిద్ధ్యంతియోగినః॥ అని చెప్పబడియున్నది.

చెట్టునందు అగ్నియున్నను అది ఆచెట్టునకు తెలియదు. ఆప్రకార మే మనుష్యులలోను యోగియగువాఁడుండును. ఆయోగిని సామాన్యులగువా రు తెలిసికొనఁజాలరు.

శరీరమనే అండంబునందు మహాకాశమను అపరిభిన్నాకాశమున్నది. దానిని విభజనముజేసి ఆకాశమువలె తాను మిథ్యాభూతమని తెలిసికొన్న మీఁదట అది మహదానందమును కలుగజేయును. ఆమార్గమున బోవునట్టి వానికి నిశ్శబ్దము నిష్ప్రపంచము సత్యము అక్షరము అను బ్రహ్మ మనబడు ను. శ్రుతి॥ శరీరం వ్యాపకం వ్యోమం॥ యనియు, ఆకాశోహ్యావకాశశ్చ ఆ కాశవ్యాపితంచయత్॥ ఆకాశస్యగుణశ్శబ్దో నిశ్శబ్దో బ్రహ్మముచ్యతే॥ అని యున్నది.

కొందరుగురువులు శాస్త్రమునుచదివి, సామవేదమందు అహం బ్రహ్మా స్మి మొదలగు వాక్యములను నుచ్చరించినను ఆబ్రహ్మముయొక్క ఉనికి దెలి యకున్నయెడల ప్రయోజనము గలుగదు. అట్టివాచాబ్రహ్మమును బోధించు శాస్త్రగురువులు లక్షణములు సకలతత్వార్థములు నెరిగిన పరమాచార్యునకు దెలియునుగాని సామాన్యులకు దెలియక మోసపోవుదురు. గురువులుచెప్పిన పరమరహస్యవాక్యమును మనస్సుచే చింతించి, తెలిసికొనవలెను.. అట్లు చింతించి తెలసినజ్యోతి మనంబునందు లీనమగును. ఇట్లు లీనమైన జ్యోతికి కారణభూతుండెవడో వానినిచక్కగ దెలసుకొనినవానిని, ఆపరమాత్మను భావించుచుండును. వాడు మహావేదాంత వేద్యుడగును. శ్రుతి॥ అనాహతస్య శబ్దస్యయోధ్వనిః- నాదశ్యాంతర్గతంజ్యోతి జ్యోతిరంతర్గతంమనః- తన్మనో విలయంయాతి- తద్విష్ణోం పరమఃపదం॥-

తానేబ్రహ్మమని తెలియకయు, సర్వమును బ్రహ్మమయంబని తెలసి కొనకయు లోకంబులో గనంబడు రాళ్ళు- రప్పలు- మొదలగునవి మాత్రమే దైవమని తలంచుచు నుండువాడు గుళ్ళుకట్టించినను దేవతార్చనలు చేసినను మాత్రమే ఫలంబుగలుగుననని, యెంచియుండును. ఇట్లు తలంచుట జ్ఞానంబు కరతలామలకంబగును. అంతవరకేయని తెలియవలయును. జ్ఞానియైనవాడు ధర్మకర్మములు తనకు ప్రయోజనము నొసంగునవి కావనియును అధర్మకర్మ ములు మరలమరల పునర్జన్మము కలుగజేయుననియును, దెలసి సదా అహం బ్రహ్మాస్మి భావన చేయుచుండును. కావుననే—అహం బ్రహ్మేతి మాంధ్యా

మె దేకాగ్రమనసాసకృత్॥ యని యున్నది.

కావున, సర్వకాలము సర్వత్ర వ్యాపించియుండు పరబ్రహ్మమును మనస్సున చింతించువాడు ముక్తిని పొందును. కాబట్టియే, సామవేదము॥ అహం బ్రహ్మాస్మి॥ యతంమోక్షధ్యేయం మహాత్మభిః॥ యని యున్నది.

ఆలుబిడ్డలనెడి సంసారమనెడు అంధకారములో బడియుండక జన్మమునెత్తినదానికి ప్రయోజనమేదో దానిని దెలుసుకొని మహదహంకారంబైన మాయాసంసారమునువీడి, యీమహానుభావులు కనబడుటయరుదుగానున్నది- కాబట్టి- యోగియనువాడు యితరులకు వెర్రివానివలెను సోమరివలెను గనబడును. అట్టియోగిని జ్ఞానముగలవారు యోగము దెలసినవారు- తమలోదాము తర్కించిచూచిరేని- యతడే ఆపరబ్రహ్మమె తానని ఆయోగియు తమవంటి యోగియనిగాని, లేక ఆతడును పరమాత్మయనిగానిదెలసి ఋగ్వేదము॥ అయమాత్మాబ్రహ్మ॥ యని యెరుంగుదురు. హఠయోగమును సాధించువాడు వజ్రోలు మొదలగు కొన్నిటిని- యోగసాధనము నిమిత్తము చేయును. ఇట్టి వజ్రోలి సహస్రోలి అమరోలి మొదలగువానికి యువతి ఆవస్యకమై యున్నది- ఇవి అన్నియు యోగసమాధివిషయములను- చక్కగ నెరింగిన మహాత్మునకు అవస్యకములేదు. ఇట్టి మహాత్మునకు కుండలీయోగము చక్కగ దెలసియును కుండలిని నిద్రమేల్కొనజేయునట్లు చేయుశక్తిగలయోగీశ్వరుని శరీరమునందే వానియందె తనయందే ముక్తికాంత సంగమము గలుగును. కావున, వజ్రోలి మొదలగువానినిమిత్తము పరకాంతతోగూడి సాంగత్యము చేయవలసినపని- లేదనియును కావుననే శృతి॥ సర్వేషాం యోగ తంత్రాణం తథాధారోహికుండలీ॥ యని చెప్పబడియున్నది.

మానవుడు యోగసిద్ధినొంది తన ఆగామిసంచితప్రారబ్ధములైన సకల దుష్కృతకర్మలనెల్ల జ్ఞానాగ్నిచే దహింపచేసి తనలో వెలుంగు పరమాత్మను దర్శించుటయె మోక్షమనబడును. కాబట్టియె, శృతి॥ బ్రహ్మహత్యా సహస్రాణి వీరహత్యా శతానిచ కశ్చిత్ ధ్యానయోగస్తు దహత్యగ్నిర్షివేదనం॥ యని చెప్పబడియున్నది.

కాబట్టి అజ్ఞానమనే నరకము నీకు హేతువని తెలిపియు ఆ యజ్ఞానమునకు కారణమైన మాయను విడువకుందురు. ఇంద్రాదులుసహితము భోగములకు ఆశించి అప్పుడప్పుడు నిలుకడతప్పి తిరుగుచున్నారు. అందరును మా

యను దొలగజేసికొని ప్రవర్తించినయెడల మహాయోగీశ్వరుండైన పరమ శివునకే తావు లేకపోవును. పురుషులచే మోక్షలక్షణము వినుచుండు దేవతలు కూడా ఆశలో దగిలి దుఃఖించెదరవియును మృత్యుంజయుండైన పరమేశ్వరుడే మహాయోగీశ్వరుండని తెలియవలయును. కావుననే శ్రుతి॥ మాయాంతు ప్రకృతి విద్యాన్మాయినస్తు మహేశ్వరం తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్॥ యని చెప్పబడియున్నది.

అజ్ఞానమువలన గల్గిన ప్రకృతిసంబంధము అనాదిమూల మాయకర్మకు కారణము. అనాదికర్మ యిట్టిదని తెలిసినయెడల అజ్ఞానము నాశనమగును. అజ్ఞానము తొలగినమీదట పరమాత్మతత్వము బోధమగును. కావుననే శ్రుతి॥ యింద్రోమాయాభిః పురురూపయీయతే॥ యని చెప్పబడియున్నది. శ్రుతి॥ మూలాభావ ఇదం జ్ఞాతుం నశరీరం నకిమస్తి॥ పరమగురుకటాక్షము చేత నవద్వారములతో సంబంధించిన అసహ్యాకరమైన శరీరము నసించి సర్వజీవులయందు ప్రకాశించు పరమాత్మతో నైక్యమై యెచ్చోటను ప్రకాశించుచుండును. కావున, శ్రుతి॥ సర్వంఖల్విదం బ్రహ్మ॥ యనియున్నది. కోపము నివర్తియైనయెడల శత్రువులు కలుగరు. శత్రుత్వము నివర్తియైనయెడల ఆశలన్నియు నివర్తియగును. ఆశలులేనియెడల పునర్జన్మములు గలుగవు. నీవు నేను యనుభేదము తీరినయెడల కర్మసంబంధములు వీడును. సత్వరజస్తమో గుణములయందు మగ్నుడుగాక యున్నయెడల మోక్షము సిద్ధించును. కావున శ్రుతి॥ సత్వం రజస్తమ ఇతిగుణాః ప్రకృతిసంభవాః॥ యని యున్నది. ప్రకృతి మాయసంబంధమైన గుణములు నశించుటవలన ముక్తికలుగును. కర్మేంద్రియములను జయించి జ్ఞానేంద్రియములను తనవశములో నుంచుకొని దృఢనిశ్చయుండై పరమవస్తువును తెలిసికొన్నప్పటికిని తనశరీరమున వెలుంగు పరబ్రహ్మమును దెలసికొనినవాడు జ్ఞానియె కాడు. కావునను, శ్రుతి। హృదయం నిర్మలం కృత్వాచిత్త శూన్యమనామయం అహమేకం సర్వమితినై తత్పశ్యేత్పరం సుఖీ। యని యున్నది. కాబట్టి మానసము వహింపకగాని ప్రణవమంత్రసిద్ధిగలుగదు. ప్రణవమునందలి సకలనాదములు లయము కానియెడల మనస్సు స్థిరపడదు. మనస్సును అటుయిటు బోనీయనియెడల మోక్షము దొరకదు. కావున శ్రుతి॥ ఓంకారధ్వని నాదేన వాయుసంహారణాత్మకం నిరాలంబసముదిస్యతత్రినాదోలయం గతః॥ యున్నది. కాబట్టి భూచరీముద్రిలచే పరమాత్మ

ను వీక్షించుచుండు యోగికి సర్వము సమత్వముగా నుండును. లోకమంతయు బ్రహ్మమయముగా నుండును. అట్టి యోగి పరమాత్మను తెలియగలడు. యోగీశ్వరులైనవారు అంతర్లక్ష్య బహిర్లక్ష్యములను శాంభవి షణ్ముఖి ఖేచరీ ముద్రిల లక్షణములను జక్కగా నెరింగి తనలో తేజరిల్లుచుండు పరబ్రహ్మమును దర్శనముచేతురు. కావున శ్రుతి॥ యత్రయత్రమనోయాతితత్రలయంగతః॥ యని చెప్పబడియున్నది. కామము, క్రోధము లోభము, మోహము, మదము, మాత్సర్యము యను యరిషడ్వర్గముల నంతయు మిగులక ఛేదించి కామాదులను మనస్సునకు దెచ్చుకొనక సకలప్రపంచమునం దెచ్చట నిండియుండు పరమాత్ముని సదా చింతించుచు ఒక్కడైన పరమాత్మను దెలియుట కొరకు ప్రయత్నించి పరమాత్మను దెలియువాడె సమాధిపరుడు యగును. శ్రుతి॥ శివఏధ్యేయః శివంకరః॥ యనియును, శ్రుతి॥ ఏకోహ హ వైనారాయణ ఇదమగ్రమాశీత్॥ యని చెప్పబడియున్నది. కావున సుషుప్తిలో జాగ్రతగలిగి చూచినయెడల పరమాత్మయొక్క స్థితి తెలియును. సుషుప్తియందు జాగ్రతగనుండువారే మహాత్ములు. మరియు మాయకు లోబడక ప్రవర్తించువారికి బ్రహ్మవిద్య బోధమగుననియును భావము గావున శ్రుతి॥ యోజాగ్రత్సుషుప్తస్థోయస్య జాగ్రన్నవిద్యతె యస్యనిర్వాసనాబోధః సజీవన్ముక్త ఉచ్యతె॥ యని చెప్పబడియున్నది. ప్రపంచమును గూర్చి చింతించినప్పటికిన్ని చింతింపకయునప్పటికిన్ని మిథ్యగానే యుండును. శూన్యమైనది మిథ్యయైనది ప్రపంచమును గూర్చి విచారించినయెడల ప్రపంచస్థితి చక్కగా దెలియును. అట్లు దలంపక నిశ్చలచిత్తుడై యుండినను అనగ సంశయములు లేక సర్వము పరమాత్మ మయమని తలంచినను తాను బ్రహ్మమై ప్రకాశించుచుండును. కావున శ్రుతి॥ ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయం సర్వశూన్యం నిరాభాసం సమాధితస్యలక్షణం త్రిశూన్యం యోవిజానీయాత్ సద్యోముచ్యేత బంధనాత్॥ అని చెప్పబడియున్నది. హృదయముయొక్క మధ్యమందు ప్రకాశించు శాశ్వతుడైన వానినిగూర్చి చిత్తైకాగ్రత్తతో వీక్షించినయెడల అందు గనబడువాడె పరమాత్మయగును. అట్లు చూడక పరమాత్మను ధ్యానించు స్థలము యట్టిదని తెలిసికొనక పరమాత్మను గూర్చి చింతించువానికి పరబ్రహ్మము గనబడదు. కావున శ్రుతి॥ తథా సర్వగతోదేహీ, దేహ మధ్యేవ్యవస్థితః మనిస్తాదేహినాందేహో మనోమధ్యేవ్యవస్థితః॥ అని

చెప్పబడియున్నది. శరీరమును ధనమును, శాశ్వతము గాదని పరులకు బోధించి తాను వాచా చెప్పినట్లు నడుచుకొనుచుండు యోగి గుడ్డపేలికనైనను నెరుగకుండును. అనగ దేనిని గోరడు గావున శృతి॥ అస్థిరం జీవనంలోకె అస్థిరం యవ్వనంధనం అస్థిరం దారపుత్రాది ధర్మకీర్తిద్వయం స్థిరమ్॥ భూలోకంబునం గల భార్యాభర్తలలో భార్య చేసిన పాపమంతయు భర్తకు చెందుననియు భర్తచేసినపుణ్యములో సగము భార్యకు చెందుననియు, శ్మృతికారులు చెప్పుచున్నారు. భర్త చేసినపాపముమాత్రము భార్యకు యెందుకై చెందదో తెలియకున్నది. అనగ యెప్పటికిని స్త్రీసహవాసము స్త్రీసంగమును చెడ్డదని నిరూపణచేయబడెను. కావున శృతి॥ రాజారాష్ట్రకృతం పాపం రాజాపాపం పురోహితః భర్తాచస్త్రీకృతం పాపం శిష్యపాపంగురోంపి। అని చెప్పబడియున్నది.

సాంఖ్యాదిదర్శనములయందును శైవవైష్ణవశాక్తేయగాణాపత్యసౌరకాపాలికము లనెడు ఆరుమతములయందును బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రు లనెడు భేదబుద్ధిగలిగి ఆయూరువర్ణములవారు ఆయాధర్మములనే చేయవలయు ననుటయందును బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ సన్యాసములనెడు ఆశ్రమములు క్రమక్రమముగాని అభ్యసించి తరించవలయు ననుటయందును బుద్ధిని బ్రవేశింపజేయువాడు పరమాత్మను తెలియడు. అనగ పరమాత్మ విషయమునందు బుద్ధిని బ్రవేసింపజేయువాడు పైనచెప్పిన వృథాకాయకష్టములయందును సొచ్చి చెడిపోవడని భావము. కావున శృతి। అనంతశాస్త్రం బహువేదితవ్యం అల్పశ్చకాలో బహవశ్చవిఘ్నః యాత్సారభూతం తదుపాసితవ్యం॥ హంసోయథాక్షీరమివాంబుమిశ్రిమః॥ యని చెప్పబడియున్నది. గంగాయమునాసరస్వతు లనెడు యిడాపింగళాసుషుమ్నా నాడుల మార్గమునకు సమీపము నందలి భ్రూమధ్యస్థానమున వెలుంగుచుండు పరంజ్యోతిని సామాన్యులు తెలిసికొనలేరు. ఆజ్యోతిని సదా చూచుచుండినయెడల మోక్షము సిద్ధించును. కావున శృతి॥ యిడాపింగళయోర్మధ్యే సుషుమ్నా సూక్ష్మరూపిణీ సర్వప్రతిష్ఠితం తస్మిన్ సర్వగం సర్వతోముఖం॥ యని చెప్పబడియున్నది. కాబట్టి నాలుగువేదములును షట్శాస్త్రములును అరువది నాలుగు కళలును చదువుటయందు మనస్సును పోనియక శాశ్వతమైన మహాతత్వమును దెలిసికొని ప్రథమమున యెట్టి అక్షరమైన ఓంకారమును జపించు

వానికి నిరతిశయానందశాశ్వతపదవి సిద్ధించును. కావున శ్రుతి॥ ఓమిత్యే కాక్షరం బ్రహ్మ ఓంకారప్రభవో వేదాః॥ అని ఇత్యాదిప్రమాణములు ప్రసిద్ధంబులై యున్నవి గాబట్టి బ్రహ్మమను పదార్థమును సర్వస్థలములయందు నిండియుండుటచేత తనయందు యున్నాడని కూడా తన్ను దా దెలియవలెను. ఆబ్రహ్మమునకు తానొకటి కలదని తలంచరాదు. అది బట్టబయలుగానే యున్నది. శ్రుతి॥ అయం వ్యర్థబాహ్యకోపినభవతి। తన్ను తామెఱిగిన యెడల తానె బ్రహ్మమని తోచును. కావున శ్రుతి॥ అహం బ్రహ్మాస్మి మాంత్రోయం సర్వపాప వినాశి ఏత్ అహం బ్రహ్మాస్మి మంత్రోయం సర్వకర్మ జన్మవినాశ ఏత్॥ వేదవాక్యము ప్రసిద్ధమైనది. ఇంతియెగాక బైలనగా శూన్యమని అర్థము గాబట్టి శ్రుత్యోపనిషత్॥ ఊర్ధ్వశూన్యమధః శూన్యం మధ్యశూన్యం యదాత్మనః సర్వశూన్య తదాత్మేతి సమాధితస్యలక్షణం॥ చెప్పబడి యున్నది కాబట్టి సర్వప్రపంచమును అణువుయందు నణగియుండును. అణువు తనలోనె యిమిడియుండును. ఈవిషయమును బాగుగా దెలిసి చింతించువాడు ముక్తినొందును. శ్రుతి। అణోరణీయాంమహతోమహీయాం॥ యని చెప్పబడి యున్నది. వెన్నను చేతపట్టుకొని దానిని కరగించినయెడల నెయ్యి యగునట్లే జ్ఞానము లేనివారు సర్వత్ర వ్యాపించియుండు పరబ్రహ్మము తనయందున యున్నాడని మూఢులు తెలియకున్నారు. కావున శ్రుతి॥ యథాజం జలేక్షిప్తం క్షీరేక్షీరం ఘృతేఘృతం అవిశేషోభవత్తద్వ జీవాత్మ పరమాత్మనోః॥ అని చెప్పబడియున్నది. ఏది శూన్యమైనదో ఆశూన్యమునందె ఇమిడియుండునో లేని సామాన్యజనులు బ్రహ్మము నెరుంగుటకొరకు శక్తి చాలక మరల మరల భూమిలో పుట్టి పరితపించుచున్నారు.

విచారించగ, శూన్యమందుండు శూన్యవస్తువే బ్రహ్మమని తెలియును. గావున, శ్రుతి॥ ఆకాశోహ్యవకాశశ్చ॥ ఆకాశవ్యాపితంచయత్। ఆకాశస్య గుణశబ్దో నిశ్శబ్దో బ్రహ్మముచ్యతే॥ ఇత్యాదినిర్వచనశ్రుతులు చెప్పబడి యున్నవి. కాబట్టి, ఈజన్మము ఏకారణముచే గలిగెనని విచారించినయెడల ప్రపంచసృష్టిమొదలు తాను వుండినట్లు తెలియును. ఈలాటిది జన్మకారణము. ఆత్మగానేయున్నది. అనగ, పరమాత్మతో నైక్యమగుటకును ఆత్మయె ఆధారమని భావము. మరియు జన్మకుకారణము కర్మయనియును అది అనాది యనియును చెప్పబడియుండుటచేత దానినెరుగుటకు శక్తిచాలదని తాత్పర్య

ము. కావున, శ్రుతి॥ కర్మబ్రహ్మోద్భవంవిధి॥ ఇత్యాదిప్రమాణములు చెప్పబడియున్నవి. కాబట్టి- శూన్యమైనచోటనే జన్మకు కారణమైయున్నది. ఆ శూన్యస్థితిని తెలిసికొన్నయెడల జన్మమునకు కారణబాధము నివర్తియగును. ఇట్టిలక్షణమును చక్కగా దెలసినవానికి- ఆశూన్యమునందే మోక్షము సిద్ధించును. కావున, శ్రుతి॥ శూన్యభావితభాతాత్మాపుణ్యపాపై ప్రముచ్యతే॥ అని చెప్పబడియున్నది. కాబట్టి- మానవుని శరీరమనే గృహమందునుగల దారేషణ ధనేషణ పుత్రేషణములయొక్క ఆశలను నిర్మూలముచేసి నిశ్చలచిత్తుడై యుండువాడే మహాత్ముండగును. కావున, శ్రుతి॥ యదావినియతం చిత్తం మాత్మన్యేవావతిష్ఠతే నిస్పృహస్సర్వకామేభ్యోయుక్త ఇత్యుచ్యతే తదా॥ అని చెప్పబడినది. గాబట్టి-ఏదిచూచుటకు తగియుండునో అనగ దేనివలన, ప్రకాశమానమైన ప్రపంచమును దెలసికొనుటకు మూలకారణమో- అట్టి పరమాత్మ ఆకాశమును తెలియును.

అనగ సహస్రారచక్రంబునందు, ప్రకాశించుచు పరమాత్ముడున్నాడని భావము ఇట్లు చూపుదు. సహస్రారచక్రమునందు ప్రకాశించువాడు మనస్సునందు వసించియున్నాడు. ఈ అర్థము పురుషసూక్తమువలన, తేటపడగలదు. శ్రుతి॥ తస్యాశ్శిఖాయామధ్యే పరమాత్మావ్యవస్థితః॥ భ్రువోస్థానే అధః పద్మం ద్విదళంతత్రశోభితం॥ సహస్రదళమధ్యే బ్రిమార్గాన రూపం భవతి- నిశ్చయః॥ ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. కాబట్టి- శ్రుతి॥ మనస్థం॥ మనమధ్యస్థం॥ మనవర్జితం॥ మనసామన ఆలోక్యస్వయంవిధ్యం యోగినః॥ అని చెప్పబడియున్నది. కాబట్టి, అనేకవిధములుగా చింతించుటకు యేదికారణముగనుండునో దానిని విచారించి ముందుగ దెలిసికొనినపిమ్మట చంచలచిత్తముతో పలుచింతలను జేయక, నిశ్చలచిత్తుడైయుండి- ఏదితలంపునకు కారణమో ఆతలంపె పరమతత్వమైన పరమాత్మయని యెరుంగుము. కావున, శ్రుతి॥ సంకల్పప్రభవాన్॥ కామాన్ త్యక్త్వా సర్వానశేషతః। మనసైవేంద్రియగ్రామం వినియమ్య॥ సమంతతః॥ ఇట్లు చెప్పబడినవి- కాబట్టి- బాహ్యప్రపంచమున తానుపుట్టినతర్వాత తనకు గల్గిన దారపుత్రాదులు మొదలగు సంసారపాశబంధములను ఇచ్ఛోటనే దానిని నిజముగా నివర్తి చేయవలయును. ఇట్లు బాహ్యమందు- తనజీవదశలో నున్నప్పుడు తనతో సంబంధించిన దారాది సంబంధమును త్యజించినయెడల మోక్షము సిద్ధించును. కావున, శ్రుతి॥ సంసా

రమేవనిస్సారం॥ దృష్ట్వాసారదిదృక్షయా॥ ప్రివ్రజంత్యకృతోద్వాహాం॥ పరం వైరాగ్యమాశ్రితాః॥ ఇట్లు చెప్పబడియున్నది. కాబట్టి- శింసుమారచక్రము వలె- మనస్సు స్థిరముగానిల్వక తిరుగుచుండును. అట్లు తిరుగుచుండుటే మనస్సును స్థిరముగా నిల్పినయెడల నిశ్చయము తేటపడగలదు. కావున, శృతి॥ అహంబ్రహ్మేతి యాంద్యాయే దేశకాగ్రమనసానకృత్॥ ఇట్లు చెప్పబడినది- యోగియైనవాడు యెవరేమిచెప్పినను వినువానివలెనే తలయూచునుగాని వాడామాటలను చెవిలోనె వేసికొనడు. మరియు వాడు అన్నిటిని చూచినట్లు తోచునుగాని తనజ్ఞప్తియందుంచుకొనడు- ఇట్టిమహాత్ముడు మనుజశ్రేష్ఠుల చేత నుతింపబడుచుండును. పక్షులలోపల కాకి హీనజాతియని చెప్పబడును. కాకినాంపక్షి ఛండాలిః॥ యతీనాం కోపచండాలిః॥ యని చెప్పియున్నది. అట్టి కాకి సంభోగమును చూచినయెడల మృతిగలుగునని యెవరున్నుచూడరు. కావున- మనస్సు స్థిరపరుచుకొని చూచినయెడల జీవబ్రహ్మైక్యము గల్గును. పురుషుడు తన ధర్మపత్నిని బొందునప్పుడు తదేకతత్పరుడైయుండునో ఆలాగుననుండినయెడల తనలోనుండు పరమాత్మ గోచరమగును- శృతి॥ పద్మకోశః ప్రతికాశం హృదయం చాప్యధోముఖం॥ అధోనిష్ట్యావితస్త్యాంతునాభ్యాముపరితిష్ఠతి॥ హృదయం తద్విజానీయాద్విశ్వస్యాయతనం మహాత్॥

కాబట్టి, అంధకారమైన జఠర కుహరమందుండిబుట్టి అజ్ఞానులచేత నావరింపబడిన అంధకార సంసారమునంబడి యెందుకై పరితపించవలయును- జన్మదుఃఖమును తెలసినయడల సకల ప్రపంచమును బోధమగును.

పరమలోభికి కంకణములును బొక్కినోటివానికి కర్రచేతచేసిన కృత్రిమదంతములును గలిగియు నెట్లు ప్రకాశించుటలేదో యట్లు శూరులు కానివారికి మీసములు గడ్డములు నుండియు ప్రయోజనములేదు. ఇట్టివారిగడ్డము మేకపోతుగడ్డము తోడను యిట్టివారి మీసము రొయ్యయొక్క మీసము తోడను సమానముగా నుండును- తేనె చక్కెర మామిడిపండు యీ మొదలగువాని భక్షించకగాని దానిరుచి కనబడదు. స్త్రీనిమాత్రము చూచినప్పుడే- దానియందుగల మోహము తెలియదు. అనగ, స్త్రీనిచూచినప్పుడే మోహము గలుగునని భావము- ఆత్మయున్నదోలేదోయను విషయమును నిర్ధారణజెసి తెలుసుకొనుటకు శక్తిలేక, మంత్రములచేతను యంత్రముల చేతను, మోక్షము కలుగుననెడు తలంపుచేత మంత్రయంత్రాదులయందు

మరుబుకొని మోక్షమునొందక వృథాగా చచ్చిపోవుదురు. శ్రుతి॥ పునరపిజననం పునరపిమరణం। పునరపిజననీజఠరె శయనం। యిహసంసారె బహుదుస్తారె। కృపయాపారె పాహిమురారే॥ —భజగోవిందశ్లోకములయందు చెప్పబడియున్నది. కాబట్టి- జన్మమునకు కారణమవును గావున —

ఈతనేర్వనివారెల్లను మిక్కిలిలోతైన బావిలోబడి చచ్చిపోదురు. ఈతనేర్చినవారు బావిలోబడి సూర్నముగారు —దీనిరహస్యార్థమేమనగ సంసారకూపమునుండి తరించుటకు మార్గము నెరింగిన వారెప్పుడును సంసృతిలోబడి తగులుకొనరు —శ్రుతి॥ కిమత్రిబహునోక్తేనశాస్త్రకోటిశతైర। పిదుర్లభచిత్తవిశ్రాంతి। ర్వినాగురుపరాపరా॥ శ్రుతి ప్రమాణము చెప్పుచున్నది. అనంతకోటిశాస్త్రములు చదివినను చిత్తవిశ్రాంతిగలుగుట దుర్లభంగావున, గీత॥ పరతస్మాత్తుభావోన్యోవ్యక్తో వ్యక్తాత్సనాతనః। యస్సర్వేషుభూతేషు నశ్యత్సునవినశ్యతి॥ అని గీతావచనం చెప్పుచున్నది. అని క్షేత్రజ్ఞవిచారములో క్షేత్రజ్ఞుండనెడువాడు జీవుడనిచెప్పబడును. సాంఖ్యశాస్త్రమున పురుషుడని చెప్పబడుచున్నది గావున సమస్తక్షరాక్షర, చరాచర సృష్టియొక్కయుత్పత్తిస్థితి సంహారములయొక్కయు విచారించినచో సాంఖ్యమతానుసారముగ తుదకు ప్రకృతిపురుషులను నీరెండుతత్వములె స్వతంత్రములు. ఈరెండును అనాదులై మూలతత్వములుగ సిద్ధములైనవి. పురుషుడు అనగ క్షేత్రమును గుర్తెరిగే వ్యవహారికజీవజ్ఞప్తియనె పురుషుడు. తనదుఃఖములయన్నింటిని బోగొట్టుకొని మోక్షమునొందుటకు ప్రకృతికిన్ని తనకున్ను భేదమును కైవల్యమును తెలిసికొని త్రిగుణాతీతుడుకావలయునను విషయములో పూర్వోక్తములగు రెండు ప్రకరణములకు అనగ ప్రకృతిపురుషులకు (ఫలితార్థము) ప్రకృతిపురుషులకు సంయోగమైనపిదప ప్రకృతి పురుషునియెదుట తననాట్యము నెటుల ప్రదర్శించుచున్నదను విషయములలో సాంఖ్యులపద్ధతికంటె సర్వాచీన (నవీన) సృష్టికర్తలు కొంచము వేరుగ చెప్పుచున్నారు. కావున యైనను యీవిషయములో శాస్త్రాంతరమునకు సంబంధించినదిగాని వేదాంతశాస్త్రమునకు సంబంధించినదిగాదు యని యెరింగి మనము యీవిషయములో వాదముచేయుచు కాలమును గడపరాదు. కావున పిండబ్రహ్మాండములకు మూలమగు క్షేత్రతత్వమెద్ది మనుష్యుడు తద్రూపుడు యెట్లగును యని నిశ్చయించుటకది (ఆవేదాంతశాస్త్రము) వర్తిల్లెను. కాని తనయెదుట మరియొకశాస్త్రము ప్ర

వర్తింపనీయదు. సింహమెదుట నక్కవలెను వేదాంతశాస్త్రముయెదుట యితరశాస్త్రములు మౌనమువహించును గావుననే,

శృతి॥ తావద్గర్జంతి శాస్త్రాణి జంబుకావిపినే యథా నగర్జతి మహాశక్తిః యావద్ వేదాంతకేసరీ॥ అనియున్నది.

ఒకవేదాంతభాష్యకారులచే వేదాంతయదార్థము యిటుల వర్ణింపబడినది. ప్రకృతిపురుషవిచారణచేసి పిదప సిద్ధుడగు ద్రష్ట పురుషుడు, ఆత్మయు తురాతురసృష్టియొక్క విచారణచేసినపిదప సిద్ధించుసత్వరజస్తమోగుణాత్మకమగు నవ్యక్తప్రకృతియు నను నీరెండును స్వతంత్రములగుటచే జగత్తుయొక్క మూలము నీతీరున రెండువిధములుగ నంగీకరించుట న్యాయమని సాంఖ్యులు చెప్పియున్నారు గాని యింతకంటె దూరముగ విచారించి సాంఖ్యమతానుసారముగ అవిభక్తమును విభక్తపదార్థముల కన్నిటికి నవిభక్తమగు వ్యక్తమగు మూలతత్వమునగు నొకటి శృతి॥ అవిభక్తం విభక్తేషు। అనున్యాయముగనున్నదనియును అవిభక్తపదార్థముయొక్క స్వాభావికమగు జ్ఞానక్రియయే సృష్టికంతకును మూలమనియును అజ్ఞానముయొక్క సహాయ్యముచేతనే సృష్టియందున్న యనేకపదార్థములు నొకఅవ్యక్తప్రకృతియందు సమావేశముజేయవచ్చుననియు అజ్ఞానక్రియచేతనె ప్రకృతియనియును మొట్టమొదట మనుష్యులసంఖ్యలు కాకపోవుటచే ప్రకృతియందున్న యహంకారగుణమునెడు యుపాధిభేదముచే నీయసంఖ్యత్వము వారియందుత్పన్నమగునటుల గాన్పించుచున్నదని చెప్పవలసివచ్చును. ఇంతియేకాక స్వతంత్రుడగు క్షేత్రజ్ఞుండైన పురుషునకు స్వతంత్రమగు ప్రకృతితోగలిగిన సంయోగము, సత్యమా మిధ్యయా యను మరియొక ప్రశ్న పీలుపడును. సత్యమని యందుమేని యెప్పుడును వదలిపోవుటకు శక్యముగాకపోవును గాన సాంఖ్యమతానుసారముగ నాత్మకు ముక్తియేనాడును లభింపదు. మరియు మిధ్యయని అందుమేని పురుషునిసంయోగకారణమున ప్రకృతితనవ్యాపారము తనయెదుట చేయుటకు నారంభించునని చెప్పుట నిర్మూలమగును.

శృతి॥ నిర్మూలమెతథ్యానశరీరంనాస్తికేవలం॥ అనిశృతిచెప్పుచున్నది. ఆవుదూడకొరకు పాలిచ్చునటుల ప్రకృతిపురుషునియందు లాభముకొరకు యెప్పుడును నాట్యముచేయుచున్నదను దృష్టాంతము సహితము యుక్తియుక్తముగ లేదు. కారణమేమియనగ గోగర్భమునందుండి దూడపుట్టుటచే దూడ

యందు గోప్పునకు బీతియుంకునటుల ప్రకృతిపురుషునియందు ప్రేమయున్న దని చెప్పుట సాధ్యముకానేరదు. భారతశాంతిపర్వమునందు ప్రకృతిపురుషు లిరువురును సాంఖ్యశాస్త్రానుసారముగ మొదటినుండియు అత్యంతభిన్నులు మెటులననగా ప్రకృతిజడముగను పురుషుడు సచేతనుడుగను నున్నాడు. సృష్ట్యారంభమునందు యీరెండుపదార్థములు అత్యంతభిన్నములు, స్వతంత్రము లు నగునేని వానిలోనొకదాని ప్రవృత్తి రెండవదాని లాభార్థమేంకావలయు ను ఇదిప్రకృతికి స్వభావమని యుపాదించుట సరియగు సమాధానముగానేర దు. స్వభావమని చెప్పితిమేని మహాపండితులయొక్క ద్వైతమేల తప్పగును గాన మూలప్రకృతియొక్క గుణములు వృద్ధిబొందుచు దానిలోనే స్వయముగ చూచునదియు స్వయముగను సైతము విచారించునదియు నగు చైతన్యశక్తి యుత్పన్నమగును. అనగ ఇదదాని స్వభావమైయున్నదని పండితులుచెప్పుచు న్నారు గదా. కాని యీమతము నంగీకరింపక సాంఖ్యశాస్త్రము ద్రష్ట చూ చువాడు వేరనియు దృశ్యసృష్టి వేరనియు కొంతభేదముచెప్పినచో యేన్యాయ ముచేత యీభేదముత్పన్నమగునో ఆన్యాయముచే తరువాతసైతమింక కొంచె మేలయధికముగ నుపయోగింపకూడదు దృశ్యసృష్టి నెవరెంతపరీక్షించినను నేత్రముల మజ్ఞాతంతువులని దీధర్మములున్నవని నిశ్చయించినను నిశ్చయిం చువాడు మరలభిన్నుడైయే యున్నాడు. చూచెడుపురుషుడు దృశ్యసృష్టికం టె నీవిధముగ వేరైనపిదప నీచూచువాడెవడని మనముకొంతవిచారింపవలసి యున్నది.

దృశ్యసృష్టియొక్క సత్యస్వరూపము మనయింద్రియములకు గనబడు నట్లున్నదా లేక కనబడుదానికంటె భిన్నముగనున్నదా యనిమనము విచారిం పవలసినయెడల దానికేమైనను మార్గముకలదా లేదా యను నీప్రశ్నకెప్పు డును సమాధానముచెప్పుట శక్యముకానేరదు. కావున ప్రకృతిపురుషులనను రెండుతత్వములు ఆదినుండిభిన్నములు స్వతంత్రములుగ నున్నవని యంగీక రించుట యుక్తముగ నున్నది. అనిసాంఖ్యులు చెప్పుచున్నారు గావున మరి యు నొకఆదిభౌతికశాస్త్రపద్ధతిచేతనే విచారించితిమేని సాంఖ్యమతము యుక్తి విరుద్ధముగనున్నదనుటకు సాధ్యముకానేరదు. కారణమేమియనగ సృష్టిలోని యితరపదార్థములు మనయింద్రియములకు గానుపించునుగాన వానిగుణధర్మ ములనెట్లు పరీక్షించుచున్నాడో యటువలెనే చూచువాడు వేదాంతులో ఆ

త్మయని చెప్పబడువాడు చూడువానియొక్క యింద్రియములకు తనయింద్రియములకు గోచరముకానేరదో యింద్రియాతీతమో దానిని మానసేంద్రియములతో నెట్లు తెలుసుకోగలము. ద్వితీయధ్యాయములో 23 వ శ్లోకమునందు

॥నైనం ఛిదంతి శస్త్రాణి నైనం దహతి పావకః నచైనం క్లేదయన్త్యాపో నశోషయతిమారుతః॥ యని చెప్పియున్నది. ఆత్మ సృష్టియందున్న యితర పదార్థములవలె తేజస్సు ఉదకము మొదలగు పల్చవిపదార్థముల సంయోగముచేత ద్రవత్వమును జెందదు. పదునైన కత్తులు దానిని నరకలేవు. నిప్పు దీనిని కాల్పలేవు. గాలి దీనిని శుష్కింపజేయలేదు. సృష్టియందున్న పదార్థములను బరీక్షించుటలో నాదిభౌతికశాస్త్ర వేత్తలకున్న యుక్తులన్నియు నీవిషయములో నుపయోగింపవని సారాంశము గాని ఆత్మని యెట్లు పరీక్షింపలయు నను ప్రశ్నకఠినముగ దోచును కొంతవిచారించితిమేని దానియందేమీకాఠిన్యమున్నటుల గాన్పింపదు. సాంఖ్యశాస్త్రమునందు మాత్రము పురుషుడు నిర్గుణుడుగ స్వతంత్రుడుగ నున్నాడని యెట్లు నిశ్చయింపబడినది. తన యంతఃకరణమునందలి యనుభవముచేతను చేయబడినదా లేక మరియొక విధము అటులే ప్రకృతిపురుషుల సత్యరూపమును నిజరూపమును నిర్ణయించుట సైతమేల చేయగూడదు.

అధిభౌతిక శాస్త్రములకు అధ్యాత్మికశాస్త్రములకు యున్న ఘనమైన భేదమిదే. అధిభౌతిక శాస్త్రములయొక్క విషయముయింద్రియగోచరములగుచున్నది. అధ్యాత్మశాస్త్రవిషయ మింద్రియాతీతములు (అనగ) కేవల స్వసంవేద్యములు, తమయంతట తామె తెలిసికొనదగినవి. శృతి॥ ఆత్మ స్వసంవేద్యః॥ మయినయడల ప్రకృత్తి పురుషునకు దాని జ్ఞానమెట్లు కలుగునో అట్లు కానిమ్ము; అధ్యాత్మశాస్త్రముయొక్క యావశ్యకతయేమి యని యెవరైన నడుగుదురు. ప్రతి మనుజుని మనస్సు గాని యంతఃకరణము గాని ఏకరీతిగ శుద్ధముగ నుండనేని, యీప్రశ్న యోగ్యమైనది యగును. ప్రతిమనుజుని మనశ్శుద్ధియైనను లేక శక్తియైనను యేహేతువుచే నొకవిధముగ నుండదని మనకు ననుభవ గోచరమగునో ఆహేతువచే నెవరి మనస్వత్యంతశుద్ధముగను పవిత్రముగను విశాలముగ నున్నదో వారి ప్రతీనినే యనుభవమునే యీవిషమును మనము ప్రమాణముగ నంగీకరింపవలయును. ఏమియుచు లేకయేనా కటులతోచుచున్నది. లేక నీకిటులతోచును. వితండవాదముపెంచుటచేనేమియు

లాభము లేదు. యుక్తివాదము బొత్తిగ వదలుమని వేదాంతము చెప్పదురు. వేదాంతశాస్త్రము యుక్తికంటె స్వానుభవమునకు అనుకూలమగును. అతిప్రతీతియే మిక్కిలి గొప్పదని యంగీకరింతురు. ఈయనుభవము ననుకూలమగు యుక్తినే వేదాంతశాస్త్రము నొప్పుకొనును; శ్రీశంకరాచార్యులవారు వేదాంతసూత్రభాష్యములలో యీసిద్ధాంతము నుడివిరి; గాన నధ్యాత్మశాస్త్ర మునభ్యసించువారీవిషయమును దప్పక తెలుసుకొనవలయును. తన్నుతా దెలియుటకొరకు, సర్వవేదాంతశాస్త్రములు ఏర్పడినవి.

కాబట్టి భగవద్గీతయందు వ్యక్తావ్యక్తవిచారణయందు॥ ఉత్తమపురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః యోలోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః॥ యీరెంటికంటెను యీప్రకృతి పురుషులకంటెను భిన్నుడగు పురుషుడగు ఉత్తయుత్తముడు పరమాత్మ యనుపేరు గలవాడు నవ్యయుడు సర్వశక్తి గలవాడు నగును మరియు నతడె మూడులోకములను వ్యాపించి అనస్త్రాయమందు గూడా వ్యాపించి వానిని రక్షించుచున్నాడని చెప్పబడినది. ఈపురుషుడు క్షరాక్షరములకు వ్యక్తావ్యక్తములగు రెంటికంటెను పరముగ నున్నవాడు యగుటచే అతనికి పురుషోత్తముడని పేరు సార్థకమైనది. ఇది గీతాభిప్రాయం చెప్పబడుచున్నది.

మహాభారత శాంతి పర్వతమందు—

ఆత్మక్షేత్రజ్ఞః ఇత్యుక్తః సంయుక్తః ప్రాకృతైర్గుణైః తైరేవతుఃవిర్ముక్త పరమాత్మేత్యుదాహృతః॥ ఆత్మదేహమందు బనుడగునేని, యతనిని, క్షేత్రజ్ఞుడు జీవాత్మయని చెప్పుదురు. ఆజీవాత్మయే ప్రాకృతములగు ప్రకృతి యొక్క లేక, దేహముయొక్క గుణములయందుండి ముక్తుడగునే, పరమాత్మయనబడును. భృగువు భరద్వాజునకు చెప్పెను. క్షరాక్షరసృష్టిజీవుడు లేక సాంఖ్యశాస్త్రానుసారముగ నవ్యక్తమగు ప్రకృతియు, పురుషుడు నను నీరెంటికిని పరమునందు ఒకపరమాత్మయే యుండుటచే నొకప్పుడు క్షరాక్షరములకు పరముగనందురు. భగవద్గీత॥ క్షరాక్షరాభ్యాం విలక్షణః॥ నొకప్పుడు జీవుడగు, లేక జీవాత్మను, పురుషునకు, నీరెంటికి పరముగనున్నాడనియు యొక్క పరమాత్మకే ద్విధలక్షణము లేక వ్యాఖ్యానము చెప్పుచున్నది. ఈ యభిప్రాయమును, మనస్సునం దుంచుకొని, కాళిదాసుసైతము, పురుషుని లాభముకొరకు ప్రవర్తించు ప్రకృతినినీవేయని సహజముగ నుదాశీనుడవగు

టచే, నాప్రకృత్తిని చూచుపురుషుడును నీవే॥ త్వమేవాహం త్వమేవాహం నసంశయః॥ అని పరమేశ్వరుని, కుమారసంభవములో వర్ణించినాడు ఇదియు నుంగాక అటువలెనే, భగవద్గీతలలో భగవంతుడును, గీత॥ మమయోనిర్మ హద్బ్రహ్మ॥ ప్రకృతి నాకుయోని లేక నాస్వరూపములలో నొకటి యనియు, జీవము లేక, యాత్మయనునది నాయంశముగనే యున్నదనియు జెప్పెను మరియు గీత॥ భూమిరాపో, నలో, వాయుః, ఖం మనోబుద్ధిరేవచ, అహంకార ఇతీయంతోభినాప్రకృతిరష్టధా॥ గీతావచనము॥

పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము, అని ప్రకృతి యెనిమిదివిధములుగనున్నది యనియు, శ్లో॥ అపరేయమితస్త్వన్యాం॥ సర్వజగత్తు నెవరిచే ధరింపడెనో అట్టిజీవము నాయొక్క రెండవప్రకృత్తిగానున్న దని భగవంతుడు చెప్పియున్నాడు. కాని, సత్యమగు జ్ఞేయమేదికలదో అది, ప్రకృతియు, పురుషుడు, జ్ఞానము, జ్ఞాత యనునిరువురు కంటెను బరముననేయున్నది. అదియె పరమపురుషుడని, గీతలలో చెప్పుచున్నది కాని, వేదాంతదృష్టిచే పరబ్రహ్మమే యక్షరము ఎప్పుడు నాశనము నొందనిది అగుటచేత ప్రకృతి, పురుష, పరమేశ్వరుడును యీముగ్గురినే అధ్యాత్మశాస్త్రమునందు జగత్తు జీవుడు పరమాత్మడిటో పరబ్రహ్మమనిగ్రమముగ చెప్పుచున్నారు. కావున గీతలయొక్కయు, యుపనిషత్తులయొక్కయు అర్థం వొక్కటియే తాత్పర్యానుభవము యొక్కటియే యగుటచే గీతాభాష్యములయందున్న విచారమంతయు, పూర్వము యుపనిషత్తులలోనుండినదేయనియు దెలియుబడుచున్నది.

ప్రకృతి పురుషు లిరువురకంటె, పరమందున్న పురుషోత్తముని పరమపురుషుని, పరమాత్మను, పరబ్రహ్మమును వర్ణించి భగవద్గీతలందు వ్యక్తము, అవ్యక్తము నేత్రముల, కానసించునని కాపించదని దానికి రెండుస్వరూపములుగా మొదలుచెప్పబడినవి. పూర్వమందు చెప్పబడిన దానివలెనే తనవ్యక్తరూపము, మాయికమగుటచే దానికి పరముందున్నఅవ్యక్తమే యింద్రియములకు గోచరముగాని స్వరూపమే ముఖ్యముగనున్నది. భగవంతుడు జెప్పియున్నాడు. గీతాభాష్యే॥ అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతె మామబుద్ధయః పరంభావమజానంతోమమావ్యయమనుత్తమం॥ నేను వ్యక్తుడను అనగ యింద్రియములకు గోచరుడను నైనను మూర్ఖులు నన్నువ్యక్తు

డని, యెన్నుచున్నారు. మరియు వ్యక్తమునకు పరముగనున్న శ్రేష్టమున వ్యయమునగు నాస్వరూపమని యెఱుంగలేరు. అనిచెప్పి తరువాత తరువాతశ్లోకములో నేను నాయొక్క యోగమాయచే ఆచ్ఛాదితుడనగుటచే మూర్ఖులు నన్నెరుంగలేరు, యని భగవంతుడు ఏడవఅధ్యాయములో చెప్పియున్నారు. శాంతి॥ భా॥ మాయాహ్యేషామయాసృష్టాయన్మాంపశ్యసినారద సర్వగుణైర్యుక్తం, నైవం, త్వం, జ్ఞాతుమర్హసి॥ శాంతి। 33౬-౪౪. నీవు చూచుచున్న నా రూపమంతయు నాచే నిర్మితమైన మాయ. కావునని సర్వభూతగుణములతో నేను కూడినవాడనని యెఱుంగుమని యిట్లు భగవంతుడు చెప్పియున్నాడు. శ్వేతాశ్వతరోపనిషత్తునందు। మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్। అనగ మాయయన ప్రకృతి (సాంఖ్యులది) యగును. మరియు నామాయకు నధిపతి పరమేశ్వరుడు అగుటచే నతడే తన మాయయగుటచే ప్రపంచము నిర్మించుచున్నాడు గావున బ్రహ్మము సత్తునుగాదు అసత్తును గాదు. ఋగ్వేదమందు ॥అణోరణీయాం మహతోమహీయాన్॥ అణువుకంటె చిన్నది మహత్తుకంటె మహత్తు॥ కఠోపనిషత్తు। తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే। అది చలించనిది చలించునది. అది దూరమునందును సమీపమునందును నున్నది. సర్వేంద్రియ గుణాభాసుడైనను సర్వేంద్రియ వివర్జితుడనియును జెప్పియున్నది. మరియునితరములగు నుపనిషత్తులలోను ॥యతోవాచో నివర్తంతే॥ అప్రాప్యమనసాసహ॥ తైత్తిరీయమందు ॥అదేశ్యం॥ అదృశ్యం॥ అగ్రాహ్యం॥ ముండకోపనిషత్తునందు॥ నచక్షుషాగృహ్యతే॥ నాపివాచా॥ ముండకోపనిషత్తు। నేత్రములకు గోచరింపనిదియు వాక్కులతో చెప్పనలవిగానిదియు కఠోపనిషత్తునందు॥ అశబ్దమస్పర్శ మరూప మవ్యయం తథారసం నిత్యమగంధవచ్చయత్ అనాద్యనంతం మహతః పరంధ్రువం నిచాయ్యతన్మృత్యుముఖాత్ప్రముచ్యతే॥ యిట్లు చెప్పబడినది. పంచమహాభూతములయే శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, అను నైదుగుణములు లేనివాడును అనాదిభూతుడు,అనంతుడు,అవ్యయుడును పరబ్రహ్మముయొక్క నిర్గుణం అచింత్యము అగు స్వరూపము చెప్పబడినది. సూత్రభాష్యమందు గూడ చూడవలెను. మహాభారతమునందు శాంతియందు ఇట్లు మహానారాయణీయమందు గూడ చెప్పియున్నది. భగవంతుడు తన నిజస్వరూపము అదృశ్యము అఘ్రేయము, అస్పృశ్యము, నిర్గుణము, నిష్కళము. నిరవయము; అజము ని

త్యము శాశ్వతము నిష్క్రియముగ నున్నదని నారదునకు వాసుదేవపరమాత్మ చెప్పుచున్నారు. తానే సృష్టిస్థితిలయములను జేయు త్రిగుణాతీతుడగు పరమేశ్వరుడుగ నున్నాడనియు చెప్పియున్నాడు. మహాభారమునందు॥ సత్యం నామాన్యయం నిత్యం అవికాంతథైవచ॥ శాంతి చెప్పబడియున్నది. ఏది అవ్యయమును (అనగ) ఎప్పుడును నాశనము నొందనిది మరియు నవికారియు నిత్యమును అనగ, యెప్పుడును స్థిరముగ నుండునదిగ నవికారియు దేనియొక్క స్వరూపము నెప్పుడును మారనిదినగునో అదియే సత్యము సత్యలక్షణము చెప్పబడియున్నది. శ్రు॥ యస్సర్వేషు భూతేషు నశ్యత్సునవినశ్యతి॥ అనగ సర్వపదార్థములును సర్వపదార్థములయొక్క నామరూపాత్మకమగు శరీరమును నాశనమునొందినను నేపదార్థము లేకపోవునది కాదో అదియే అక్షరమగు బ్రహ్మమగును. భారతము నారాయణీయమునందు గీ॥ భాగవతమునందు యుపనిషత్తులయందును కూడా యిట్లే చెప్పబడియున్నది. ఎట్లనిన భూతగ్రామశరీరేషు అను పాఠభేదముతోను చెప్పబడినది. నామరూపాత్మకమగు జగత్తు మిథ్యయనియు బ్రహ్మ సత్యమనియు వేదాంతశాస్త్రములు చెప్పుటకు నర్థమిదియే. బృహదారణ్యోపనిషత్తు॥ తిదేవదమృతం సత్యేనచ్ఛన్నం అయమమృతం॥ సత్యము చెప్పబడినది యని చెప్పి యమృతసత్యశబ్దములకు వెంటనే బృహప్రాణోవాఅమృతం నామరూపే సత్యం భ్యాయమయం ప్రాణచ్ఛన్నం॥ అనగ ప్రాణమనునది అమృతము నామరూపము లనునది సత్యము యీనామరూపములను సత్యముచే బ్రాణమాచ్ఛాదింపబడినదని వ్యాఖ్యానము చేయబడినది. ప్రాణమనగ ప్రాణరూపపరబ్రహ్మ మని యిచ్చట నర్థము చెప్పబడును. మొదట నుపనిషత్తులలో దేనిని మిథ్య యనియు సత్యమనియు చెప్పుచున్నారో దానికే పూర్వమందు అనుక్రమముగ సత్యము అమృతము యను పేరులుండును. దీనివలన గానుపించుచున్నది. మరియు ఋగ్వేదములో॥ ఏకం సద్విప్రాబహుదావదంతి॥ మొట్టమొదట నొకటియు నిత్యము సత్-అనుదానికే విప్రులు జ్ఞానులు పలుపేరులతో వాడెదరు పిలుతురు. మరియు బ్రహ్మాత్మకమగుటచే అది బాధకమగుటచే అకారణమగుటచే. శ్రుతి॥ యత్రహిద్వైతమివ భవతితదితరఇతరంపశ్యతి జిఘ్రతి శృణోతి విజానాతి యత్రతస్యసర్వమాత్మైవాభూత్ తత్కేనకం పశ్యేత్ జిఘ్రేత్ శృణుయాత్ విజానీయాత్ విజ్ఞానాతారమరే కేనవిజానీయాత్ ఏతావదరేఖల్వమృతత్వమితి॥ అనగ

చూచువాడును చూడబడుపదార్థము అనుద్వైత మెంతవరకు నుండునో అంత
వరకు నొకడు యితరులని చూచుచున్నాడు వాసన జూచుచున్నాడు వినుచున్నా
డు తెలుసుకొనుచున్నాడు. కాని యివియన్నియు ఆత్మమయము లన్నప్పుడు
స్వపరభేదములేనప్పుడు దానివి దెలుసుకొను మరివకపదార్థము యెచ్చోట
నుండి తీసుకొనిరాగలమని యాజ్ఞవల్క్యము బృహదారణ్యము పంచదసి
యీపదార్థమును స్థిరపరచిరి. కావున మరణకాలమునందు బ్రహ్మైక్యాను
భవంబు అవస్యమని సంభవింపవలయును. లేనిచో మోక్షము సంభవింపదని
నిశ్చయించిరి. ఈయభిప్రాయముచేతనే అంతకాలమునందు అనన్యభావము
చేత తన్ను తాదెలుసుకున్న మనుజులకు ముక్తి కరతలామలకమని చెప్పుదు
రని తరువాత గీతభాష్య సూత్రభాష్యము యందు చెప్పబడియున్నది. ఈ
సిద్ధాంతమురీతిని జన్మమంతయు దురాచారమునందే గడపినవాడుసైతము మర
ణసమయమున పరమేశ్వరు నెరుంగునేని ముక్తుడగునని వచింపవలసివచ్చును.

మరియు ననేకులు దీనిని యుక్తమనియు సమ్మతింపరు కాని కొంచెము
ఆలోచించితిమేని దీనియందేమియు దప్పులేదని తోచుచున్నది. జన్మమంతయు
దురాచారమందు గడపిన వానికి కేవలము మరణకాలమునందే సుబుద్ధియు
బ్రహ్మజ్ఞానమును బుట్టుటకుపీలులేదు. ఇతరవిషయములయందువలెనే బ్రహ్మ
నిష్ఠను సంపాదించుటయందును, మనస్సున కభ్యాసముండవలయును. మరియు,
నీజన్మమునందొక పర్యాయమైనను బ్రహ్మైక్యానుభవము గలవానికి కేవల
ము మరణకాలమునందే అది యొక్కసారి ప్రాప్తమగుట మిక్కిలి దుర్ఘటము.
వేయేల శక్యముగాదు. కావున, ప్రతిమనుజునిచేతను మనస్సు నిర్విషయముగ
జేసుకొను నభ్యాసము నిత్యము ఆచరణలో నుంచబడనేని యొంతకాలమున
కు నాస్థితి స్థిరముగనుండుటకు నాటంకముండదు కాన, మనుజుడు తుదకు
ముక్తుడగుననియు, త్రిభాష్యములు మరియొక్క గొప్పవిషయమును జెప్పు
చున్నవి. ఎట్లనిన పూర్వసంస్కారములు మొదలగు కారణములవలన మూల
మున నెవనికైనను కేవల మరణసమయమునందు హఠాత్తుగా జ్ఞానము సంప్రా
ప్తము కావచ్చునని శాస్త్రమునందలి సారాంశము. ఇట్టి యుదాహరణము
లక్షకొకటిగానియుండవచ్చును కాని, అది యంతదుర్లభము. దుర్లభమను
విచారము దూరమునునుంచి యిట్టిస్థితి ప్రాప్తమగునేని పిదప నేమియగునని
ప్రస్తుతము మనము విచారణచేయవలసియున్నది. మరణసమయమునందైన

యిట్టిజ్ఞాన ముత్పన్నమగుటచే పురుషుని యనారబ్ధకార్య సంచితమీా జన్మయం దలి భోగము మరణకాలమునందు సమాప్తమగును. కావున అతనికి యేకర్మ యును భోగింపవలసిన నవసరములేదు. సర్వకర్మలనుండి విముక్తబడినవాడు (అనగ) సంసారచక్రమునందుండి ముక్తుడవునని చెప్పనక్కర లేదు.

ఈసిద్ధాంతమె శృతి॥ అపిచేత్ సుదురాచారోభజతేమామనన్యభాక్॥ మిక్కిలి దురాచారుడైనను మనుష్యుడు అనన్యభావముచేత పరమేశ్వరుని సేవించెనేని ముక్తుడగును. గీతలయందు చెప్పబడియున్నది. కావున, అనన్య భావము. అనగ, మరియు జగత్తుయందున్న యితరధర్మములయందులో సైత ము ఆవిషయము అంగీకరింపబడినది అనన్యభావము పరమేశ్వరునియందు॥ చిత్తవృత్తి పూర్ణముగ లయముజేయుట బ్రహ్మైక్యానుభవంబు నొందుట మనోలయమౌట చిత్తవిశ్రాంతిగలుగుట యనునదియే జీవపరమాత్మ అభేద మె యనన్యభావమని- అమనస్కరాజయోగమని బ్రహ్మాత్మైక్యమని- సాంఖ్యు లు అద్వైతులు అమనస్కులు, గీతాభాష్యములు యుపనిషద్భాష్యములు మొదలైన వేదాంతగ్రంథములు చెప్పుచున్నవి. కావున, చిత్తవృత్తిని మరి యొకచోటనుంచి నోటినుంచి రామరామయని పేలుట కాదనిమాత్రమె యిచ్చట బాగుగ గమనింపవలసినవిషయము. అనారబ్ధముల సంచితము లన్నిం టిని నొకపర్యాయమే క్షయింపజేయునట్టి మహత్వముగలది. పరమేశ్వరజ్ఞాన మని సారాంశము. ఈయవస్థ యెప్పుడు ప్రాప్తమైనను యిష్టమేకాని యీ ప్రాప్తిలో సైతము పూర్వమునందు ప్రాప్తమైనది స్థిరముగ నుండుటగాని పూ ర్వమున ప్రాప్తముగాని కాకపోయినను తుద కంతకాలమువరకునైనను ప్రా ప్తమగుటగాని యత్యంతావశ్యకము. అట్లులేనియెడల మరణసమయమునందే వాసన మిగిలియుండినను దానివలన నేతిరిగి జన్మించుట తప్పదనియు పునర్జన్మ తప్పనియెడల మోక్ష మంతరించుననియు శాస్త్రకారులచే సిద్ధాంతం చేయ బడుచున్నది. కావున, కర్మబంధమననేమి కర్మక్షయమనగ దేనిని చేర్కొను చున్నారు. అది దేనిచే నెప్పుడగునను విషయములు చెప్పుచున్నవి. ఇప్పుడు కర్మక్షయమయినవారికిని కర్మబంధము వదలనివారికిని మరణానంతరమునందు ను వైదిక ధర్మానుసారముగ నెట్టిగతి ప్రాప్తమగునో ప్రసంగానుసారముగా నిచ్చో కొంతవిచారించి ప్రకరణమును సమాప్తిజేయుదము. ఈవిషయమున సైతము యుపనిషత్తులయందు బహుమూరు చర్చలు చేయబడినవి. కావున,

యింద్రాదిదేవతలయొక్క స్తుతితో ఋగ్వేదసూత్రములన్నియు నిండి యున్నవి. వానియం దొక్కకచోటను ఓదేవా నాకుసంతతిని సమృద్ధిచేయుము. మాకును అయుర్దాయ మిమ్ము మన్నును మాసంతతిని మాసూనులను మాపశువులను హింసచేయకుముని ప్రార్థింపబడినది. ఈయజ్ఞయాగాదులు వేదత్రయమునందును విహితములగుటచే నీమార్గమునకు త్రయీధర్మమని ప్రాచీననామములు గావున కామ్యకర్మములుచేయుచు కామ్యధర్మములనుచేయుచు కామ్యఫలము ననుభవించుచు జననమరణ ప్రవాహముల నోలలాడుచూ యుందురు. బృహదారణ్యే॥ నతస్య ప్రాణాఉత్క్రామంతి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి॥ అతని ప్రాణము లెక్కడకినేగవు. అతడు నిత్యబ్రహ్మభూతుడగుటచే బ్రహ్మమందే లయమును బొందుచున్నాడని బృహదారణ్యమునందు యాజ్ఞవల్క్యుడు జనకునకుచెప్పిరి. ఇట్టిపురుషుడు అత్రబ్రహ్మస మశ్నుతే॥ యెచ్చోట నున్నవాడచ్చోటనేయుండి బ్రహ్మానుభవము ననుభవించుచున్నాడు. బృహదారణ్యము కఠోపనిషత్తునందు నీరీతిగనే చెప్పబడినది. నీశ్రుతి ఆధారముచేతనే మోక్షముకొరకు గ్రామాంతరమున కేగవలసిన యవసరములేదని శివగీతలు వక్కాణించుచున్నవి. బ్రహ్మయొక చోటయందుండునదియు వేరొకచోట నుండనిదియు ననిచెప్పుటకు సాధ్యముగాదు. ఛాందోగ్యోపనిషత్తునందు ముండకోపనిషత్తునందు కాని యెప్పుడైనను సంపూర్ణముగ బ్రహ్మప్రాప్తి కలుగుటకు కారణము పూర్ణజ్ఞానియగు యాపురుషుడు వుత్తరాయణము సూర్యలోకము మొదలగు మార్గములచేత యేలయేగవలయును. బ్రహ్మవేద బ్రహ్మైవభవతి॥ బ్రహ్మము నెరిఁగినవారు యిహలోకమునందె బ్రహ్మమగును. భాష్యే॥ అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనాం॥ ద్వైతభావమునువదలి యాత్మస్వరూపము తెలిసికొనినవారు ప్రారబ్ధక్షయార్థమై దేహపాతమును నిరీక్షించవలసివచ్చినను మోక్షప్రాప్తికి యెక్కడకు పోవలసిన నవసరము లేదు. కావున బ్రహ్మ నిర్వాణ రూపమగు మోక్షమెప్పుడును వారియెదుట సిద్ధముగనే యుండును. గీత భాష్యే॥ ఇహైవ తైర్జితస్సర్గో యేషాంసామ్యేస్థితం మనః॥ యని చెప్పుచున్నవి ఎవనిమనస్సునందు సర్వభూతాంతర్గతమగు బ్రహ్మైక్యరూపసామ్యము ప్రతిబింబితమైనదో దేవయానమార్గాపేక్షనుండకొనక యెక్కడనుండిన నక్కడనేయుండి జననమరణాదికమును జయించుచున్నాడో లేక శ్రుతి॥ భూతపృథగ్భావమేకస్థమనుపశ్యతి॥ అనియు సర్వభూతములయం

దున్న నానాత్వము నశించి యవియంతయు నతనికి నేకస్థముగ పరమేశ్వరరూ
పముగ, గాన్పింప నారంభమాయెనో యతడు శ్రుతి॥ బ్రహ్మైవసన్ బ్రహ్మాత్యేతి। బ్రహ్మ
మే యగుచున్నాడని, పరమజ్ఞానియగు పురుషుడు వర్ణింపబడెను. భాష్య॥ ప్రా
జ్ఞస్యమూర్ఖస్యచకార్యయోగేసమత్వమపేక్ష్యతేనతుర్బుద్ధిః॥ యనునట్లు జ్ఞానికి,
మూర్ఖునకు కర్మలు, సంభవించుననేని, దైవ మొక్క రీతిగ నేయుండును. బుద్ధి
మాత్రము వేరుగనుండును. అనగ బ్రాహ్మణాదిసాతగ్రంధములయందు ప్రతి
గృహస్థుడు, బ్రాహ్మణుడైనను, లేక క్షత్రియుడైనను, అగ్నిహోత్రముచే
యుచు జ్యోతిష్టోమాదియజ్ఞయాగములను, తనతన యధికారానుసారముగ
జేయవలయునని యాజ్ఞయం దుండుటచేత వివాహమాడి, ప్రతిమనుజుడును
వంశవృద్ధిజేయుటకుసైత మతనికి గర్తవ్యమని స్పష్టముగ వచనములున్నవి.
ఉదాహరణముశ్రుతి॥వేతద్వైజరామర్యసత్రంయదగ్నిహోత్రం॥అగ్నిహోత్రరూ
పమునగు నీసత్రము నడిపింపవలయును. శ్రుతి॥ బ్రాహ్మణమువందు। ప్రజాతం
తుంమావ్యవచ్ఛేత్సీః॥ వంశవిచ్ఛేదనమును జేయకుము, వంశమును సూత్రమును
దెంపకుము, అనియున్నది. తైత్తిరీయమందు లేక ఈశావాస్యమిదంసర్వం॥
జగత్తునందున్నదంతయు పరమేశ్వరునిచే నధిష్ఠింపబడినది. అనగ నాదిగాదు
అతనిదియని తెలిసికొనవలయును. మరియు నిష్కామబుద్ధిచే యవలయును.
దక్షస్మృతి॥ బ్రహ్మవిదాప్నోతిపరం. బ్రహ్మజ్ఞానముచే మోక్షము లభించును॥
యమస్మృతి॥ నాన్యఃపంథావిద్యతేఽయనాయ॥ జ్ఞానముతప్ప మోక్షప్రాప్తికి
రెండవమార్గములేదు. శ్వేతాశ్వరోపనిషత్తు॥ పూర్వేవిద్వాంసః ప్రజాంనకామ
యంతే కిం ప్రజయాకరిష్యామోయేషాంనోయమాత్మాయంలోక ఇతి తే హస్మ పుత్రైషణాయాశ్చవిత్తైషణాయాశ్చలోకైషణాయాశ్చవ్యుత్థాయాథభి
క్షాచర్యం చరంతి। ప్రాచీనులగు జ్ఞానులకు పుత్రాదులయొక్క యిచ్ఛలేమి
చే, నే హేతువుచే సర్వలోకములును మాయాత్మయేయైనవో, యాహేతువు
చేతనే మాకు, రెండవది యేలకావలయును, గాబట్టి యారీతిగనే విరక్తుడైన
పురుషునికిమోక్షంలభించుచున్నది. బృహస్పతిస్మృతి॥వివేకీసర్వదాముక్తఃకుర్వ
తోనాస్తికర్తృతాం॥ భాష్యే॥ అలేపవాదామాశ్రిత్య(శ్రీ)కృష్ణజనకాయథా॥
ఇట్లుచెప్పుచున్నవి గావున పూర్ణముగ బ్రహ్మజ్ఞానియైనను, సర్వకర్మలను జే
యుచు (శ్రీ)కృష్ణజనక దశరధరామబ్రహ్మతులాధారధర్మవ్యాధుడు యీమొ
దలైనవారు రాజయోగానుసంధానులై నిష్కామకర్మాచరణచేయుచున కర్త
యు నలిప్తులు సర్వదాముక్తులుగనే యున్నారు. శ్రుతి॥ వచనమునందు చెప్ప

బడుచున్నది. మనువు యిక్ష్వాకులు మొదలగు కర్మయోగుల పరంపర జెప్పిన పిదప శంఖలితస్మృతి॥ ఏవం జ్ఞాత్వాకృతం కర్మపూర్వైరపిముముక్షుభిః॥ దీని నెరింగి జనకాదిజ్ఞానులు కర్మకొనర్చిరి. పారాస్మృతి॥ పూర్వైరపిముముక్షుభిః॥ అనిచెప్పియుండుటచేత జనకుడేకాక యీప్రకారముగ ననేకులు కర్మకొనర్చిరి గనుకను దాహరణములు, యోగవాసిష్ఠమునందును భాగవతమునందును, కూడా జెప్పబడినవి. జనకాదులకు పూర్ణబ్రహ్మజ్ఞానము లేదని యెవరైనను శంకింపవచ్చునా లేదా, అయినను వీరందరు జీవన్ముక్తులుగనే యున్నారని యోగవాశిష్ఠమునందును పైవ్రాసిన స్మృతులయందును జెప్పబడియున్నది. మరియు యోగవాశిష్ఠమునందెగాక మహాభారతమునందును వ్యాసులవారు తనపుత్రుడగు, శుకునికి మోక్షధర్మములనుపూర్ణముగ దెలసికొనుటకైతుదకుబ్బుద్ధిచేత జనకునియొద్ద కంపినట్లులయున్నది. మహాభారతమునందు శాంతియందు మరియు, యోగవాసిష్ఠమునందునుకూడ యీతీరుననే యుపనిషత్తులయందు స్మృతులయందు నశ్వపతియను కేకయరాజు యుద్దాలకఋషికిని ఛాందగోపనిషత్తునందు మరియు కాశీరాజగునజాతశత్రువు గార్గ్యుడగు బాలాకికిని బృహదారణ్యమందు బ్రహ్మజ్ఞానము దెలిపినట్లుల కథలున్నవి. అట్లుల నశ్వపతి లేక జనకుడు రాజ్యారంభము మొదలుకొని కర్మత్యాగరూపసన్యాసము గైకొనినట్లు నెక్కడను వర్ణింపబడలేదు. దీనికి విపరీతముగ జనకసులభాసంవాదమున జనకుడు నేను ముక్తసంగుడనై యాసక్తినుంచక రాజ్యముచేయుచున్నాను. మరియు నా యొక్క హస్తముగంధముచే బూయబడినను రెండవహస్తము శస్త్రముచేఖండింపబడినను నాకు సుఖదుఃఖములు సమానములుగనే యున్నవని యీ మొదలగు తనస్థితిని మహాభారతము శాంతియందు పిదప సులభతో నిట్లనియె. మహాభారతే॥ శాంతిపర్వణి 320-36॥ మోక్షేహి త్రివిధాన్నిష్ఠాదృష్టాన్యైర్మోక్షవిత్తమైః॥ జ్ఞానలోకోత్తరం యచ్చసర్వత్యాగశ్చకర్మణాత్॥ జ్ఞాననిష్ఠాం వదన్త్యేకే మోక్షశాస్త్రవిదోజనాః॥ కర్మనిష్ఠాంతథైవాన్యేయతయ సూక్ష్మదర్శినః॥ ప్రహాయోభయమప్యేవం జ్ఞానం కర్మచ కేవలమ్॥ తృతీయేయం సమాఖ్యాతానిష్ఠా తేన మహాత్మన॥ మోక్షప్రాప్తికొరకు మూడువిధములగు నిష్ఠలను మోక్షశాస్త్రవేత్తలు నుడువుచున్నారు. జ్ఞానమును సంపాదించి సర్వకర్మలను వదలుట దీనినె కొందరు మోక్షశాస్త్రజ్ఞులు జ్ఞాననిష్ఠయని చెప్పుదురు. అటులే యితరమగు సూక్ష్మదర్శులగు జనులు కర్మనిష్ఠను జెప్పుదురు. కాని

జ్ఞానము కేవలకర్మయను రెండునిష్ఠలను వదలి యీమూడవదగు అనగ జ్ఞానముచే నాసక్తి బోగొట్టికొని కర్మనుజేయు నిష్ఠయె నాకు ఆనుహాత్మలచే అనగ అస్మత్ గురు పంచశిఖ ఆచార్యునిచే వక్కాణింపబడినది. యాజ్ఞవల్క్య స్మృతి॥ యదిదం వేదవచనం కురుకర్మత్యజేతిచ॥ విష్ణుస్మృతి। కాందిశం విశ యాంయాంతిగాంచగచ్ఛంతి కర్మణా॥ అనగ వేదము కర్మలను వదులుమనియు చెప్పుచున్నది మరియు కాని విద్యచే అనగ కర్మవిహీనమగు జ్ఞానముచేతను కేవల కర్మచేతను నేమిగతి లభించును. ఇది నాకు జెప్పుము. కావున అని వ్యాసులవారి నడిగినపిదప వతనికి నుత్తరమిచ్చుచు శ్రీవ్యాసులవారు భారతం శాం. తి॥ కర్మణాబధ్యతె జంతుః విద్యయాచపరిముచ్యతే తస్మాత్కర్మన కుర్వంతి యతయః పారదర్శనః॥ అని యిట్లు భారతశాంతిపర్వమందు చెప్పుచున్నది- యెద్దియనిన కర్మచే ప్రాణము బంధింపబడును. మరియు విద్యచే ముక్తుండగును. కావున నెవరు పారదర్శులగుదురు. పారంగతులగు యతులు లేక సన్యాసులలో వారు కర్మలను జేయరు అని నుడివిరి. ఈశ్లోకముయొక్క ప్రథమచరణము వెనుకటిప్రకరణమున నాచే చర్చింపబడినది. శృతి॥ కర్మణాబధ్యతె జంతుః విద్యయాచపరిముచ్యతె॥ ఈసిద్ధాంతవిషయమై నేమియు వాదములేదు. కర్మణాబధ్యతె అనగ జడము లేక యచేతనమగుకర్మ మెవరిని బంధింపజేయదు. మరియు వదలివేయదు. మనుజుడు ఫలాశచే గాని తన యాశక్తిచేగాని కర్మయందు బద్ధుడైనవాడు యీయాసక్తి వదలిపోయిన యెడల నతడు బాహేంద్రియములచే గర్మచేసినను ముక్తుడే యగునని తెలుపునట్లు యచ్చోట చూపింపబడినది. ఈఅర్థమునే మనస్సున నుంచుకొని అధ్యాత్మరామాయణే। రామచంద్రుడు లక్ష్మణునకు శృతి। ప్రవాహపతితం కార్యం కుర్వన్నపినలిప్యతే బాహ్యే సర్వత్రకర్తృత్వమావహన్నపిరాఘవ॥ అని యున్నది. కావున కర్మమయమగు సంసారముయొక్క ప్రవాహములో బడిన మనుజుడు బాహ్యములు సర్వప్రకారములు నగు కర్మలను చేసినను అలిప్తుడు గనె సంబంధములేనివానివలె యుంటున్నాడని చెప్పెను. జ్ఞానమునకు కామ్య కర్మమును విరోధమున్నను నిష్కామకర్మమునకు జ్ఞానమునకు నేమియు విరోధముండనేరదని తాత్పర్యము. ఈహేతువుచేతనే ॥భాష్యే॥ తస్మాత్కర్మన కుర్వంతి॥ యని యున్నది. కావున కర్మలను జేయరు యనువాక్యమునకు మారుగ అశ్వమేధపర్వమందు॥ తస్మాత్కర్మసు నిస్నేహాయే కేచిత్పారదర్శినః॥

అని యున్నది. పారదర్శియగు పురుషుడు కర్మలయందు ఆసక్తియుంచడు అని వాక్యములుండుటచే తత్పూర్వమున అశ్వమేధపర్వం॥ కుర్వతే హేతుకర్మాణి శ్రద్ధధానా విపశ్చితః అనాశీర్యోగసంయుక్తాస్తే ధీరాః సాధుదర్శనః॥ అని చెప్పి యున్నది. విజ్ఞానులు శ్రద్ధతో ఫలాశనుంచక కర్మయోగమార్గము నవలంబించి కర్మలను జేయుచున్నారో వారే సాధుదర్శులై బాగుగ నెరింగిన వారుగ యున్నారు. కర్మయోగమార్గము బాగుగ ప్రతిపాదింపబడినది గావున భారత॥ శాంతి॥ ఏషాపూర్వతరావృత్తిః బ్రాహ్మణస్యవిధీయతే జ్ఞానవానేవకర్మాణి కుర్వన్సర్వత్ర సిధ్యతి॥ జ్ఞానవంతుండై సర్వకర్మలను జేయుచునే సిద్ధిని సంపాదించుట బ్రాహ్మణునకు పూర్వముకంటె పూర్వమగును. పూర్వతరవృత్తిగ నున్నది. అని వ్యాసులవారు శుకునకు, రెండుపర్యాయములు స్పష్టముగ జెప్పినారు. జ్ఞానవానేన యనుపదముచే జ్ఞానప్రాప్తియైనపిదప జ్ఞానయుక్తములగు కర్మలె యిచ్చోట విపరీతములే యని స్పష్టముగనే యున్నది. రెండు పక్షములందున్న యీవచనములను నిష్పక్షపాతబుద్ధితో శాంతముగ విచారించితిమేని కర్మణాబధ్యతేజంతుః॥ యీవాదక్రమముచే తస్మాత్కర్మనకుర్వంతి॥ కావున కర్మలను జేయరు. ఈకర్మత్యాగపరమగు ననుమానమొక్కటియే యున్నది. అందుచేత తస్మాత్కర్మసు నిస్పృహాః। కావున కర్మలయందు ఆసక్తిని యుంచరు. ఈవత్తుకామబుద్ధిచే కర్మలను జేయుట రెండవయనుమానము సైతము అంతయోగ్యతగలదియే యని సిద్ధమగుచున్నది. ఈరీతిగ యీరెండు అనుమానములును కల్పించుటలేదు. స్పష్టముగ వ్యాసులవారును యీ అర్థమునే వ్రాసిరి గావున—

కర్మపాశములో మనస్సు మగ్నమగుటచే బ్రహ్మానందము లభింపకపోవును గావున, కుమారసంభవము॥ వికారహేతౌసతివిక్రియంతే యేషాంనచేతాంసితఏవధీరాః॥ యనియున్నది. ఏకారణముచేత వికారముత్పన్నమగునో యాకారణము లేక, యీవిషయము కన్నులయెదుటనుండినను యెవరియొక్క యంతఃకరణము మోహవికారము జెందదో యాపురుషులె ధైర్యశాలురని చెప్పవలయును. అని కాళిదాసు చెప్పినటులనను, కర్మలు జేయునప్పుడును మనోనిగ్రహము పూర్ణముగ గలిగినదా, లేదా, యితరులకును స్వయముగ గర్తకును దెలియగలదు గావున నీపక్షమునందుసైతము శాస్త్రముచే ప్రాప్తమైన అనగ, ప్రవాహపతితమగు కర్మలను జేయవలయుననియే స్థిరమగుచున్నది. భాష్య

మంటు॥ నహికశ్చిత్ క్షణమపిజాతుతిష్ఠత్యకర్మకృత్॥ ఈజగత్తు క్షణమాత్రిమైననెవఁడును కర్మలేనిదియు యుండనేరదు. శ్రుతి॥ నైష్కర్మ్యానచలోకేస్మిన్మహూర్తమపిలభ్యతే॥ అశ్వమేధపర్వణి॥ యీలోకమందు యెవనికి క్షణమాత్రిమైనను కర్మ వదలిపోదని, భాష్యములలో చెప్పబడినది. మనుజులేకాక, సూర్యచంద్రాదులుకూడఁ యొక్కతీరుననే కర్మచేయుచున్నారు. కావున, విశేషము చెప్పనేల కర్మయనగ, సృష్టి సృష్టియనగ కర్మయని నిశ్చయముగుటచేత సృష్టియను ఘటియంత్రమునకు లేక, కర్మకు క్షణమాత్రిమైనను విశ్రాంతి లేదని మనము ప్రత్యక్షప్రమాణముగా చూచుచునేయున్నాము. కావున అత్రిస్మృతి॥ యఃక్రియావాన్ సపండితః॥ ఎవఁడు క్రియావంతుడో వాడె పండితుడగును. ముక్తికొరకు గర్మము వదలుటగాని, ప్రపంచవ్యవహారమునకు సృష్టికోసరముగాదుకావున-

ఉత్తరగీత॥ జ్ఞానామృతేనతృప్తస్య, కృతకృత్యస్యయోగినః॥ నచాస్తికించి కర్తవ్యమస్తిచేన్న సతత్వవిత్॥ యనియు జ్ఞానామృతముచే తృప్తిబొందిన కృతకృత్యుడగు పురుషునకు కర్తవ్యముగునని వసిష్ఠమేమియు నుండదు. మరియు నుండెనేని, వాడు తత్వవేత్త(జ్ఞాని)కాడనియుత్తరగీతయందు ౧-౨౩ చెప్పబడినది. కర్మలను వదలుట జ్ఞానికితప్పదని యెవరు శంకించుట యుక్తముకాదు. సనత్సుజాతీయమునందు యున్నది. అలంకారముగనే యుండును. అలంకారోహ్యాయమస్మాకంయద్బ్రహ్మాత్మావగతౌ సత్యాంసర్వకర్తవ్యతాహానిః॥ నూంత్రిభాష్య శాంతి॥యని శ్రీశంకరాచార్యులవారు చెప్పియున్నారు. అయిన, తస్యకార్యంనవిద్యతే॥ జ్ఞానముకలిగినపిదప కర్తృత్వమేమియు నుండదు. లేక, సర్వవైదికకర్మలతోను నతనికిప్రయోజనమేమియు నుండదు మరియు గీతాభాష్యే॥ శ్రుతి॥ యోగారూఢస్యతస్యైవశమహకారణముచ్యతే॥ యోగారూఢుడగునేని యతనికి శమనమనునదియే కారణమగును. ఇటుల వచనములున్నవి. ఇంతియె కాక,శ్లో॥సర్వారంభపరిత్యాగీ॥సర్వోద్యోగములనువదలివేయువాడును,మరియు అనికేతః॥ అనగా యిల్లులేనివాడు మొదలైనవిశేషణములు సైతము జ్ఞానినుద్దేశించి గీతలయందు యోచింపబడినవి. దీనిగుండా జ్ఞానముకలిగినపిదప తమంతటనే కర్మలువదలునని చెప్పుట భగవద్గీతలకు మాన్యమని యనేకుల యభిప్రాయమైయున్నది. జ్ఞాని సర్వకర్మలు నిష్కామబుద్ధిచే చేయుచుండుటయే నతనికి మోక్షప్రాప్తికలుగును. కావున, జ్ఞానప్రాప్తిగలిగినపిదప నిరపేక్షబుద్ధి

తో కర్మ ఆచరణచేయవలయును గావున నిష్కామకర్మయే ముక్తిసాధకము. జ్ఞాని తాననుట అహమనుట నెరుంగడు. ఏవస్తువును నాది, మనదియని చెప్ప బడుసుఖదుఃఖజ్ఞానములేనివాడుగనుండును అను పద్యములో స్పష్టపరచినారు కాని బ్రహ్మజ్ఞానముచే, నాది, మరియు, నేను, యనుసీబుద్ధివదలిపోయినను యీరెండుశబ్దములకు బ్రతినిధిగ జగత్తుమరియు, జగత్తుయొక్క భక్తిదృష్టితో మాటలాడవలసివచ్చెనేని పరమేశ్వరుడు, మరియు, పరమేశ్వరునియొక్క శబ్దము ఆస్థానము వచ్చునని మరచిపోకూడదు. జగత్తునందు ప్రతిసామాన్యమనుష్యుడును తన సర్వవ్యవహారములను పరమేశ్వరార్పణముగ చేయుటచేత నాయొక్కలేక, నాకొరకు, ననియేచేయుచున్నాడు నిర్మలబుద్ధితో జ్ఞాని వ్యవహరించుటయే జ్ఞానికిని, నజ్ఞానికిని నున్నభేదము. యోగారూఢుడగు పురుషునకు పిదప శమము కారణమగును. జ్ఞాని ఫలాశాత్యాగపరముగనే చేయవలయు. ఫలాశనువదలిజ్ఞాని చాతుర్వర్ణాదిసర్వకర్మలను యథాశాస్త్రీయముగ, జేయుచునే యుండవలయును. దానిని శిద్ధింపజేయుటకు స్వకీయముగ నుండునదేగాక భగవంతుడు జనకాదులదగు రెండవదృష్టాంతరమును జూపించెను. జనకుడు యొకకర్మయోగి. అతని స్వార్థబుద్ధి యంతమట్టుకు వదలిపోవునో అనగ, తన రాజధాని తగలబడిపోవుచున్నను అందులో తనదిపోవుచున్నదేదియు లేదని శృతి॥ మిధిలాయాం ప్రదీప్తాయాంనమె దహ్యతికించన॥ శాంతిపర్వమందు అతడు స్వయముగనేచెప్పెను. కాని యీరీతిని సామర్థ్యముగాని యందును లేకపోయినను రాజ్యముయొక్క నిఖిల వ్యవహారములును తానేలచేయుచున్నానని కారణమును జెప్పుచు జనకుడు స్వయముగ భారతే దేవేభ్యశ్చపితృభ్యశ్చభూతేభ్యోతిథిభిఃసహ ఇత్యర్థం సర్వఏవైతే సమారంభం భవంతివైః॥ దేవతలు పితరులు సర్వభూతములు అనగ, ప్రాణులు మరియు నతిథి వీరికొరకు నీ సర్వవ్యవహారములు నడుచుచున్నవి. నాకొరకుగాదు. భారతే॥ అశ్వమేధమందుకూడా స్వార్థమై కర్తవ్య వశిష్టము లేకపోయినను లేక నేవస్తువును బొందవలయునను వాసనలేకపోయినను జనక శ్రీకృష్ణులవలె జగత్తునకు కళ్యాణముజేయుటకు ప్రవృత్తులుకారేని యీజగత్తునకు వుత్సన్నమగును. ఉత్సీదేయురిమేలోకాః॥ అని చెప్పనక్కరలేదు. యోగవాశిష్ఠమునందు వశిష్ఠులవారు, యావల్లోకపరామర్శోనిరూఢో నాస్తియోగినః॥ తావద్రూఢసమాధిత్వం నభవత్యేవనిర్మలమ్॥ అని యోగవాశిష్ఠం చెప్పియున్నదనగ యెంతవర

కు లోకులను పరామర్శించుట అనగ లోకసంగ్రహమనుపని కొంచెమైనను మిగిలియున్నదో యంతపర్యంతము యోగారూఢుడగు పురుషునియొక్క స్థితి నిర్దోషముగ నున్నదని యెప్పుడును చెప్పుటకు సాధ్యముకాదని చెప్పిరి. అతడు తనసమాధియందె మగ్నుడగునేని యొకవిధముగ సామర్థ్యమును జూచుకొను వాడేయగును. బ్రహ్మసూత్రం॥ యావదధికారమవస్థితి రాధికారిణాం॥ అని యున్నది. అని వేదాంతసూత్రములలో చెప్పబడినది. వేదాంతసూత్రకారులు యీయుపపత్తియు గొప్పయధికారముగలవారికే వర్తించునని యనేకులు చెప్పుచున్నారు. మరియు నీసూత్రముయొక్క భాష్యమునందు చెప్పబడినది గావున లేకఫలాశను మనస్సులోనుంచుకొనక లోకసంగ్రహమును జేయుటయు కేవలకర్తవ్యబుద్ధి చేయుటచేతనే భాష్యే॥ లోకసంగ్రహమే వాపి సంపశన్॥ లోకసంగ్రహమునిమిత్తమైనను సంపశ్య॥ నీవు కర్మలను జేయవలయును. అని గీతలయందు చెప్పబడిన కారణమిదియే. లోకసంగ్రహమను కర్తవ్యము గొప్పదియేయని గీతలయందు భగవంతుడు అర్జునునకు జేసిన యుపదేశము శ్రీశంకరాచార్యులవారు కలియుగమున స్థాపనజేసియున్నారు. రఘువంశమునందు, శైశవేభ్యస్తవిద్యానాం యౌవ్వనేవిషయైషిణాం వార్ధకేమునివృత్తీనా యోగేనాంతేతనుత్యజామ్॥ అని రఘువంశమునందు చెప్పబడెను. బాల్యమున విద్యాభ్యాసము జేయువారును బ్రహ్మచర్యమున యౌవనమునందు విషయోపభోగరూపమైన గృహస్థాశ్రమధర్మము నాచరించువారును నుత్తరవయస్సున మునివృత్తితో నుండువారును లేక వానప్రస్థాశ్రమమున నుండువారును తుదకు పాతంజల యోగముచే సన్యాసధర్మానుసారముగ ప్రాణమును బ్రహ్మాండమందున్న యాత్మయొద్దకుబంపి శరీరమును వదలిపెట్టువారని సూర్యవంశపురాజులయొక్క మార్గము వర్ణించెను. అటులే మహాభారతమునందున్న శుకప్రశ్నమునందున్నది. గావున, సంచితములో ఏకర్మలు ప్రారబ్ధమైనవో వానిని భోగించిదక్కిన నివృత్తి కలుగనేరదు. ప్రారబ్ధకర్మాణాంభోగాదేవ క్షయః॥ చేతిలోనుండు బాణము నొకసారి వదలితిమేని యయ్యది యెటులచేతిలోనికి రానేరదో దానిపాటున్నంతవరకది యెటుల పోవలయునో యటులను కుంభకారుని చక్రము యొక్కసారి త్రిప్పబడినయెడల నయావేగసమాప్తి యగువరకును తిరుగుచునే యుండునటులను ప్రారబ్ధమనగ ఏకర్మఫలములు భోగించుటకు ప్రారబ్ధమైనదో యాకర్మలు ఆరంభమైనది సమాప్త

ము కావలయును. ఇదితప్ప మరియొకటేదియు లేదు కాని యీప్రారబ్ధకార్యము యొక్క గతియట్లు కానేరదు. జ్ఞానముచే నీప్రారబ్ధకర్మల నన్నింటిని నశింపజే య నగు ప్రారబ్ధ అనారబ్ధకార్యములలో నిట్టిభేదముండుటచే జ్ఞాని జ్ఞానము కలి గిన పిదప నైసర్గికరీతిగ మరణపర్యంతమును అనగ దేహముతోనే ప్రారబ్ధమైన కర్మముగియుపర్యంతమును శాంతముగ వేచియుండవలయును. అట్లుచేయక హఠముచే దేహత్యాగము సేయునేని జ్ఞానముచే యతని ప్రారబ్ధకర్మక్షయము అయినను అతని హఠమూలమున దేహారంభమగు ప్రారబ్ధకర్మయొక్క భోగము అపూర్తిగా నున్నదో దానిని భోగించుట కొరకు పునర్జన్మమెత్తవలసి వచ్చున నియు మోక్ష ప్రతిబంధము సహితము వేరుగ చెప్పనక్కరలేదని మహాభార తె శాంతిపర్వణి 29-17 దానియందు చెప్పబడిన శ్లోకం కదా చిత్సుకృతం తాతకూటస్థమివతిష్ఠతి మజ్జమానస్య సంసారేయావ దుఃఖాద్విముచ్యతే॥ కా వున మానవుడు సంసారదుఃఖమునుండి విముక్తుడగు వరకు నెప్పుడైనను దా నొనర్చిన పుణ్యము తన ఫలము నతనికి యిచ్చుటకు మార్గము వేచుచు స్థిరము గ నుండును అని భారతమునందున్న పరాశరగీతలలో చెప్పంబడియున్నది.

అటులే సంచితపాపకర్మలు సైతము తమఫలము నిచ్చువరకు నిలచి యేయుండునని యూహింపవచ్చును. సంచితకర్మోపభోగమొక జన్మమునం దే సమాప్తి జెందకపోవుటచే నీసంచితకర్మలలో అనారబ్ధకార్యము లని కొ న్ని తప్పక మిగిలియేయుండును. మరియు నీజన్మమునందు చేయబడు కర్మల న్నియు పూర్వోక్తమగు యుక్తిచే జేయబడినను మిగిలిన అనారబ్ధకార్యసంచి తములను భోగించుటకు మరల జన్మమెత్తక తప్పదు. కావున పూర్వోక్తమగు మీమాంసకుల యొక్క సులభమగు మోక్షయుక్తి యసత్యమును భ్రాంతి మూలకము నని వేదాంతుల సిద్ధాంతము. ఏయుపనిషత్తునందును కర్మబాధ మునుండి వదలించుకొనుటకు నీమార్గము చెప్పబడలేదు. కేవలము తర్కబల ముమీదనే నిలువబెట్టబడినది. ఆతర్కమైనను తుదవరకు స్థిరముగ నుండనేర దు. కర్మచే కర్మనుండి ముక్తుడగుటను ఆశబొందుట గ్రుడ్డివానికి గ్రుడ్డివాడు దారిజూపి తరింపజేయు ననునాశవలె వ్యర్థమని సారాంశము యటులె యగు గాక. మీమాంసకులు యీయుక్తిని స్వీకరింపక యాగ్రహముచే నిఖల కర్మ లను త్యజించి నిరుద్యోగిగ గూర్చుండుటచె గర్మబంధములు వదలిపోవునని వచించితిమేని యీరీతిగ నుండగానేరదు గాన కారణమేమి యనగ అనార

బ్ధములగు కర్మఫలము ననుభవింప దగిన యిప్పటికిని కొన్ని మిగిలియుండుట యే కాక కర్మను వదలివేయుట యనునాగ్రహము స్వస్థముగ కూర్చుండుట నిద్రించును తామసమగు కర్మలే గాన యికను సత్వగుణకర్మబుద్ధిగలవాడు శ్రుతి॥ కింకర్మ కిమకర్మేతి కవయో ప్యత్ర మోహితాః॥ కావున నిట్టి సమయములయందు బ్రహ్మవిదులు యెప్పుడును కొంచమో గొప్పయో సార్థకబుద్ధితో కార్యములను జేయుచున్న వారిపాండిత్యమును గాని, తన ఆత్మానాత్మ విచారణను గాని యెన్నివిధముల విశ్వసింపక బ్రహ్మనిష్ఠావస్థను జేరునట్టియు పరమార్థమైనట్టియు బ్రహ్మజ్ఞానుడనే సాధువుయొక్క పరిశుద్ధబుద్ధినే తుదకు శరణుజొచ్చి యాగురువుయొక్క నిశ్చయమునే ననుసరించి బ్రహ్మనిష్ఠ యాచరింపవలయును.

సమాప్తము.

శ్లోకములు.

1 భావాభావ ప్రత్యయహీనం పరమేకం
సత్తామాత్రం సర్వమరూపం సఖబోధ్యం
శుద్ధం బుద్ధం శాంత మనంతం నిగమాంతం
తం నారాయణాఖ్యం శిద్ధం శేషం పరమం పరమీడే.

2. గ్రాహ్య గ్రాహ్య విహీన మనతర్క్యం సంపూర్ణం
శబ్దాతీతం శివనిర్వాచ్యం నిరవంద్యం
హేయాహేయ ప్రత్యయ శూన్యం హిదమిద్ధం
తం నారాయణాఖ్యం శిద్ధం శేషం పరమం పరమీడే.

3. ముక్తాముక్త ద్వైతనివృత్తం మునివంద్యం
బాహ్యా బాహ్యాద్వయ నిర్ముక్తం పరతత్వం
సర్వాభావం సర్వవికాసం హ్యవితర్క్యం
తం నారాయణాఖ్య శిద్ధం శేషం పరమం పరమీడే.

4. పూర్ణాత్పూర్ణం పూరుషమమలం పురుతీర్థం
వేదాతీతం వేద్య మనాఖ్యం నిర్విషయం
జ్ఞాత్వ జ్ఞాన జ్ఞేయ విభేదం త్వవికారం
తం నారాయణాఖ్యం శేషం పరమం పరమీడే.

5. అధ్యారోప వికారవిదూరం దుస్సాధ్యం
బోధాతీతం స్థిమిత మగమ్యం సద్గమ్యం
భక్త్యా గుర్వాజ్ఞ లభ్య మనాదిం సుఖరూపం
తం నారాయణాఖ్యం శేషం పటిమం పరమీడే.

6. శ్రీనారాయణాఖ్యం స్తోత్రం
యపఃఠేద్సతతం నరః
తద్భావం సవిజానీయా సద్యోముక్తిర్న సంశయః।

శాంతిమంత్రమ్ కఠోపనిషది.

ఓమ్ భద్రం కర్ణేభిశ్శృణుయామ దేవాః
భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః
స్థిరైః రఙ్గైస్తుష్టు వాగ్ సస్తనూభిః
వశ్యేమ దేవహితం యధాయుః స్వస్తినః
ఇంద్రోవృద్ధ శ్రవాః స్వస్తినస్థా
పూషా విశ్వదేవాః
స్వస్తినస్తార్క్ష్యో అరిష్ట నేమిః
స్వస్తినో బృహస్పతిదదాతు।

ఓం శ్శాంతి శ్శాంతిః.

1. ఓమ్ సహనావతతు
సహనౌభునక్తు
సహవీర్యం
కరవావహై
తేజస్వినావధీతమస్తు
మావిద్విషావహై॥

ఓమ్ శ్శాంతి శ్శాంతిః.
ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

కేనోపనిషది

శాంతిమంత్రమ్

అప్యాయస్తు మమాం గాని క్ప్రాణశ్చక్షుశ్శ్రోత్ర మథో బలమింద్రియాణి చసర్వాణి సర్వంబ్రహ్మౌపనిషదం మమా బ్రహ్మనిరాకరోదనిరాకరణమ స్త్వని రాకరణం మె అస్తుతదాత్మ నిరతేయ ఉపనిషత్సుధర్మాస్తె మయిసన్తు తేమైసన్తు.

ఓమ్ శాంతి శ్శాంతిః.

ఓమ్ తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

గద్య. ఇతి శ్రీభీమనిరంజన నిగమాగోచర కరుణాకటాక్ష వీక్షణాయుక్తచిత్త
చైతన్య జగజ్జేగీయమాన ప్రకర్షితాత్మికస్సై సచ్చిదానంద గుణగణాతీత
వేదవేదాంగ మంత్రిమంత్రార్థ శ్రీమద్గురుపాదుకాపూర్ణదీక్షా
పక్ష దక్షత్వశుద్ధ నిర్గుణ నిజబోధపారాయణా పారీణ పారాయ
ణాధురీణ అజ్జరపు సూర్యనారాయణాఖ్య విరాజమానప్రభా
శిత ప్రజ్ఞాప్రకర్షిత ప్రబోధితస్సై వేమూరివంశపయః
పారావారరాకాసుధాకరస్య కౌండిన్యసగోత్ర
వీరయభాగమాంబాగర్భకనిష్ఠిజనిత హారితస
గోత్ర సౌభాగ్యవతి సామ్రాజ్యభోజ్య వి
ద్యోపాసనావరప్రసాద కవనాకవిత
కాట్రపులపల్లి సూర్యనారాయణ
యోగినీప్రణీతంబగు శ్రీమహా
ఋషినిఘంటిత యోగశాస్త్ర
బ్రహ్మ విద్యాయాం
కేనోసూత్రము
ద్వాదశప్రకరణము
సమాప్తము.